పరమైన, మతపరమైన, అనుభవపరమైన పక్షపాతం నాలోనే ఉందని తెలిసికొని ఆశ్చర్యపడ్డాను. చాలాసార్లు కేవలము నా సొంత కోణాలను దృఢపరచుకొనేందుకు బైబిలును చదివేవాడ్ని. నా సొంత అభద్రతలను అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి మాత్రమే ఇది ఉపయోగపడేది. ఇలా చేశానని నాకు తలంపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎన్నటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షిపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించుట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావీణ్య తను పొందగలిగాను. నేను ఏవి చెప్పాలనుకొన్నానో వాటిని చెప్పనీయకుండా నన్ను అడ్డుకొనేవేవో గుర్తించినప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగలిగాను. వాటినుండి పూర్తిగా విడుదల పొందలేదు గాని కొంత సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యాతే అర్థవంతంగా బైబిలు చదవడానికి అతి చెడ్డ విరోధి! నేను బైబిలు చదివేటప్పుడు నాకున్నకొన్ని పూర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవుకూడా,ఒక పాఠకునిగా నాతో పాటు పరిశీలించి, తెలుసు కోవచ్చు.

## I. పూర్వోహాలు

A. ఒక సత్య దేవుడు స్వయంగా తన్నుతాను తెలియజేసికొన్న ఒకే ఒక దైవావేశ గ్రంథం బైబిలు అన్నది నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్రాత్మక నేపథ్యములో, ఒక మానవ గ్రంధకర్త ద్వారా చెప్పబడిన అసలు దైవ గ్రంధకర్త (ఆత్మ) యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించబడాలి.

B. బైబిలు ఒక సామాన్యమైన వ్యక్తికి – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తానే అనుగుణ్యపరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు. దేవుడు సత్యాన్ని దాచుకోలేదు – మనకు విపులంగా అర్థం కావాలని ఆశించాడు. కనుక తన కాలపు కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు. బైబిలును మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని భావము మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో అర్థం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

C. బైబిలు మొత్తానికి ఒకే సమాచారము, ఒకే ఉద్దేశము ఉందని నా నమ్మకము. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే సంధించుకొనదు. కాబట్టే బైబిలుకు మంచి వ్యాఖ్యత ఎవరని అడిగితే అది - బైబిలే.

D. అసలైన మరియు దైవావేశిత గ్రంధకర్త ఇచ్చ ప్రకారం బైబిలు వాక్యాలన్నిటికీ ఒకే అర్థము ఉందని నా నమ్మకము. అసలు గ్రంధకర్త ఉద్దేశము ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్థం కానప్పటికీ, చాలా సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:

1. సందేశాన్ని వ్యక్తము చేయడానికి ఎన్నుకొనిన పద్ధతి (సాహిత్యానికి సంబంధించిన పద్ధతి)
2. లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భము
3. గ్రంధము మొత్తములో ఉన్న సాహిత్య సందర్భముతో పాటు ఒక్కొక్క సాహిత్య భాగము
4. ప్రతి వాచిక భాగము, సందేశమంతటితో ఏకీభవించునట్లుగా మూలగ్రంధ రూపకల్పన
5. సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ నిర్మాణము
6. సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలము
7. గ్రంధములోని సమాంతర భాగాలు

గ్రంథంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన విషయాలు మన గురిగా ఉండాలి. బైబిలును అర్థవంతముగా చదవడానికి నేను అనుసరించిన పద్ధతిని వివరించడానికి మునుపు, విభిన్నరకాల వ్యాఖ్యానాలకు కారణమైన యుక్తముకాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వివరిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలిపెట్టాలి:

## II. యుక్తముకాని పద్ధతులు

A. బైబిలు లోని సాహిత్య సందర్భానుచిత గ్రంధాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి పదాలను సయితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశాలతో సంబంధము లేని వివరణలను కూడా సత్యాలనే చెప్పడము. దీనినే మామూలాగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.

B. గ్రంధాల చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులు ఏవైతే మూల గ్రంధానికి కొద్దో గొప్పో లేక అసలు పూర్తిగా బలపరచకుండా ఉంటాయో వాటిని పొందుపరచడం.

C. గ్రంధాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, ఇదేదో ఈ దినపు ఆధునిక క్రైస్తవుల కొరకు వ్రాయబడిన పట్టణ ప్రాతఃకాల వార్తాపత్రిక లాగా చదవడం.

D. పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను, దృష్టాంతాల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉద్దేశముతోగాని, అసలు ఆదిమ శ్రోతలతో గాని సంబంధం లేని తత్వ/వేదాంత జ్ఞానముతో సందేశాన్ని ఇవ్వడము.

E. ఒకని సొంత మతపద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంథకర్త ఉద్దేశాలకు సంభందించి ఉండవో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి, మార్చి వేయడము. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు బైబిలును తనకు అనుకూలముగా మార్చుకొని చదివినప్పుడు. దీనినే మామూలుగా "రీడర్ రెస్పాన్స్" ("గ్రంధం-నాకు -తోచినట్లు" వ్యాఖ్యానము) అని సూచిస్తారు.

మానవ వ్రాతమూలకాన్నిటిలో, సమాచారాలలో సంబంధమున్న కనీసపు అంతర్భాగాలను మూడు కనుగొనవచ్చు:




గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలురకాల చదివే పద్ధతుల కొరకు వాడేవారు. అయితే దైవావేశిమైన బైబిలును ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, సవరించిన క్రింది రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:




వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రికరింప బడింది: మూల గ్రంథకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) "రీడర్ రెస్పాన్స్ " వ్యాఖ్యానము (ఏమి నాకు అర్థమైనదో అది). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మనము ఎప్పుడూ మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, సూచనలు లేనట్లయితే తనిఖీ చేసుకోవడం

ఎలా? ఇక్కడే నేను వీలైనంత విలువైన వ్యాఖ్యనాన్ని ఇవ్వడానికి, గ్రంథకర్త యొక్క ఉద్దేశము మరియు మూలగ్రంధ విధానము నాకు సూచనలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం వెలుగులో స్థిరంగా కొనసాగడానికి, పరిశీలించుకోవడానికి, అర్థవంతముగా బైబిలు చదవడానికి, వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి?

## III. అర్థవంతముగా బైబిలు చదవడానికి వీలైన పద్ధతులు

ఈ సందర్భములో ఒకే రకమైన వాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని బైబిలులోని అన్ని వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్థం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేకమైన పుస్తకాలను అర్థం చేసికోవడానికి చదవవలసిన మంచి పుస్తకం ఏదంటే How To Read The Bible For All Its Worth, by Gordon Fee and Douglas Stuart, published by Zondervan (*హౌటు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, ముద్రణ: జొన్డెర్వాన్).

మొదట నా విధానము పాఠకుడు పరిశుద్ధాత్మచే వెలిగింపబడుట పైన కేంద్రీకరించాను. ఇలా వెలిగింపబడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వారా జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ అంశాన్ని, పాఠకుని ప్రముఖులుగా ఉంచుతుందే గాని, అధమముగా కాదు. ఇది పాఠకుని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: "బైబిలు వ్యాఖ్యానాలకే పరిమితమైపోయింది" అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైన సందర్భము ఉండాలన్నదే నా విన్నపము. మనము గ్రంథములోని వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను బలపరచుకోవాలి. కనీస పరిశీలకు ఐదు విధానాలు ఉన్నాయి:

1. అసలు గ్రంధకర్త యొక్క
   a. చారిత్రాత్మక నేపధ్యము
   b. సాహిత్య సందర్భము
2. అసలు గ్రంధకర్త యొక్క ఎన్నిక యొక్క
   a. వ్యాకరణ నిర్మాణములు (శబ్దప్రయోగము)
   b. సమకాలీన పద ప్రయోగం
   c. సాహిత్యప్రక్రియ
3. అనుగుణమును గురించిన మన అవగాహన
   a. తగిన సమాంతర వాక్యభాగాలు
   b. సిద్ధాంతాల మధ్య సంబంధము (వైరుధ్యము)

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనమే అందించకలిగి ఉండాలి. మన విశ్వాసానికి, కార్యాలకు బైబిలు ఒకటే మనకున్న మూలాధారము. విచారకర విషయమేమిటంటే ఇది ఏమైతే బోధిస్తున్నదో లేక నొక్కిచెప్పుతున్నదో దానినే తరచుగా క్రైస్తవులు అంగీకరించరు. బైబిలు దైవావేశిత గ్రంధమని ఆరోపించుటకొనుట చేత స్వాపజయము, తరువాత ఇది ఏమైతే బోధిస్తుందో లేక ఏదైతే దీనికి అవసరమై ఉందో అది విశ్వాసులు అంగీకరింపకపోవడము! వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

A. మొదటి పఠనావలయం

1. పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. మరొక విభిన్న తర్జుమాతో మళ్ళీ చదువు, ఈసారి వీలైతే విభిన్న సిద్ధాంతము ఉన్న తర్జుమాలో చదువు
    a. పద పదానికి (NKJV, NASB, NRSV)
    b. చలనశీలతతో సరిసమానమైన (TEV, JV)
    c. వ్యాఖ్యానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
2. పుస్తకమంతటిలో ఉన్న మూల ఉద్దేశము కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.
3. (వీలైతే) ఇతివృత్తాన్ని లేదా మూల ఉద్దేశాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరాగ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని వేరుచేయండి.
4. ప్రధానమైన సాహిత్యాన్ని గుర్తించు
    a. పాతనిబంధన గ్రంధం
        (1) హీబ్రూ వివరణాత్మకము
        (2) హీబ్రూ కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)
        (3) హీబ్రూ ప్రవచనాలు (గధ్యము, పధ్యము)
        (4) ధర్మశాస్త్ర సాంకేతికాలు
    b. క్రొత్త నిబంధన
        (1) వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తులుల కార్యాలు)
        (2) ఉపమానాలు (సువార్తలు)
        (3) ఉత్తరాలు/పత్రికలు
        (4) అంత్యకాల సాహిత్యాలు

B. రెండవ పఠన వలయం

1. మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కొరకు వెతకండి.
2. ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటిలో ఉన్న ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.
3. మీ ఉద్దేశానికి సంబంధించిన వాక్యాలను పరిశీలించి విశద పరచుకోండి.

C. మూడవ పఠన వలయం

1. మళ్ళీ మరొకసారి పుస్తక మొత్తాన్ని చదవండి, వ్రాయబడిన బైబిలు గ్రంధములో నుండే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.
2. బైబిలు గ్రంధములో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాల పట్టిక తయారు చేయండి.
    a. గ్రంధకర్త
    b. కాలము
    c. పొందినవారు
    d. వ్రాయడానికి గల ప్రత్యేక కారణం
    e. వ్రాయడానికి గల ఉద్దేశానికి సంబంధించిన సంస్కృతిక కోణాలు
    f. చారిత్రాత్మక ప్రజలు మరియు సంఘటనల సూచనలు

3. బైబిలులో ఏ  భాగానైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపొందించుకో.  ఇవి చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు.  ఇది అసలు గ్రంథకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింపచేస్తుంది.
4. నీవు అధ్యయన ఉపకరణాలను ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

D. నాల్గవ పఠన వలయం

1. ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విభిన్న తర్జుమాలో మరొకసారి చదవండి
    a. పదానికి పదం (NKJV, NASB, NRSV)
    b. చలనశీలతకు సరిసమానమైన (TEV, JV)
    c. భావానువాదం (లివింగ్ బైబిలు, యాంప్లిఫైడ్ బైబిలు)
2. సాహిత్యము లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి
    a. మళ్ళీ మళ్ళీ వచ్చిన వచనాలు, ఎఫెసి1:6,12,13
    b. మళ్ళీ మళ్ళీ వచ్చిన వ్యాకరణ నిర్మాణాలు, రోమా 8:31
    c. విభేదించు కొనే అంశాలు
3. క్రింద ఇవ్వబడిన అంశాలను గుర్తించండి
    a. ప్రాముఖ్యమైన షరతులు
    b. అసాదారణ షరతులు
    c. ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు
    d. విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు
4. పొంతన ఉన్న సమాంతర విషయాలు కొరకు చూడండి
    a. వీటిని ఉపయోగించి నీ అంశము మీద స్పష్టంగా బొధించగలిగిన విషయాలు చూడండి
        (1) "సిస్టమాటిక్ థియాలజీ" పుస్తకాలు
        (2) అన్వయింప బడిన బైబిళ్ళు
        (3) పదాల పట్టికలు
    b. నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయోమో చూడు.  బైబిలు సత్యాలు చాలా తార్కిక పరమైన జతలుగా ఉంటాయి.  బైబిలు యొక్క బిగువును పూర్తిగా అర్ధం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిలు మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్ధం కొరకు వెతకాలి.
    c. ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకములో ఉన్న సమంతరాల కొరకు చూడంది.  బైబిలు తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త,  ఒకే ఆత్మ.
5. చారిత్రాత్మక పరిస్థితులను మరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.
    a. అధ్యయన బైబిళ్ళు
    b. బైబిలు యొక్క  సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.
    c. బైబిలు ఉపోద్ఘాతాలు

d. బైబిలు వ్యాఖ్యానాలు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుటకు గతము మరియు వర్తమాన విశ్వసించిన సమాజాన్ని ఆహ్వానించు).

## IV. బైబిలు వ్యాఖ్యానాన్ని అన్వయించుకోవడం

ఈ సమయంలో అన్వయింపు వైపు తిరుగుదాము. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్థం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ  జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి.  నేను బైబిలు యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిలు అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని ఈ రోజులకు అన్వర్తించుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాలము మరియు తర్కము ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి.  దాని కాలములో బైబిలు ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తించుకోలేము. బైబిలు వాక్యాలు అర్థం కాకపోతే అవి ఎప్పటికి అర్థం కావు.

పేరాగ్రాఫ్ స్థాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3) నీ నడిపింపు.  దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో ఉండకూడదు.  సందర్భాలను బట్టి పదాలకు అర్థం ఉంటుంది;  అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థము యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకూడిన దైవావేశిత వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపింపును కేవలము మనము అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపబడడమంటే దైవావేశితము పొందడమని <u>కాదు</u>. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంథకర్త ఉద్దేశానికి మనలను మనము అప్పచెప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తము రచన యొక్క సహజ ఉద్దేశానికి సంబంధించి దరఖాస్తు ఉండాలి.  ప్రత్యేక సాహిత్య భాగాలు మరియు పేరాగ్రాఫ్ స్థాయిలు, ఆలోచనల యొక్క ఉత్పత్తి.

మన దైనందిక వ్యవహారములు మన బైబిలు వ్యాఖ్యానము కాకూడదు,  బైబిలునే మాట్లాడనివ్వాలి.  ఇలా చేయాలంటే మనము అంశము యొక్క సూత్రాల వైపునకు లాగబడాలి.  అంశము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ.  దురదృష్టవశాత్తు చాలాసార్లు మన సిద్దంతాలు కేవలం "మన" సిద్ధాంతాలే -  పాఠ్యము యొక్క సిద్దంతాలు కావడము లేదు.

బైబిలుని అన్వయించు కొనేటప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిలు వాచనానికి ఒకే ఒక భావమే అర్థవంతమైనది.  అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో ఆదే భావమై ఉండాలి. ఈ ఒక్క భావము నుండే అవసరమైన అనేక అర్థాలు ఉత్పత్తి అవుతాయి. అన్యయించుకొనే వారి అవసరాలను ఆధారం చేసికొని అర్థాలు ఉన్నా అవి అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

## V. ఆత్మ వైపుగా వ్యాఖ్యానము

ఇప్పటివరకు నేను వాఖ్యనము మరియు అన్వర్తింపులలో చేరిక ఉండే తర్కము మరియు పాఠ్య అనుసరణలను గురించి తర్కించాను. ఇప్పుడు ఆత్మ వైపుగా ఉన్న వ్యాఖ్యానమును గురించి క్లుప్తంగా వివరిస్తాను.

A. ఆత్మ సహాయము కొరకు ప్రార్థించండి (1 కొరింధి. 1:26-2:16).

B. వ్యక్తిగత క్షమాపణ మరియు తెలిసి మరింత ఆశ కలగాలని ప్రార్థించండి (చూ. కీర్త. 19:7-14; 42:1; 119:1 సగము).చేసిన పాపముల పరిహారము కొరకు ప్రార్థించండి (చూ. 1 యోహాను 1:9)

C. దేవుని గురించి తెలిసుకోవడానికి

D. వెంటనే మీ సొంత జీవితానికి ఏ నూతన దృక్పధాన్నైనా అన్వయింపజేసికోండి .

E. వినయముగా ఉండి నేర్చుకోవాలనే తపన కలిగి ఉండండి.

తర్క విధానాన్ని మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాన్ని రెంటిని సమతుల్యము చేయడము చాల కష్టం. ఈ రెంటిని సమతౌల్యము చేయడానికి క్రింద ఇవ్వబడిన ఉదాహరణలు నాకు సహాయపడ్డాయి:

A. James W. Sire, Scripture Twisting (జేమ్స్ డబ్ల్యు. సైర్, *స్క్రిప్చర్ ట్విస్టింగ్*), పేజీలు.17-18 నుంచి:

“దేవుని ప్రజల మనసులకు వెలిగింపు వస్తుంది – కేవలము ఒక ఆత్మ కార్యమే కాదు. బైబిలుపరమైన క్రైస్తవ్యములో గురు తరగతులు ఉండవు, వెలిగించము గాని ఉండదు, సరియైన వ్యాఖ్యానము తీసికొని వచ్చే ప్రజలు ఉండరు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి, ఆత్మ నడిపింపు కలిగి ఉంటే వారు దానిని ఒక హోదాగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్ధ్యాలు ఉన్నా, వ్యాఖ్యానించడానికి బైబిలే అధికారి. దాని ద్వారానే ఒకరు నేర్చుకోవాలి, తీర్మానించాలి ప్రతిపాదించాలి. సంగ్రహించి చెప్పాలంటే బైబిలంతటి మీద నాకు కలిగిన ఊహ ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు పరచిన సత్యము. అది మాట్లాడే విషయాలకు అదే చివరి అధికారి. ఇదేమి అర్థము కాని ఒక అద్భుతము కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్ధమవుతుంది.”

B. Kierkegaard, found in Bernard Ramm, Protestant Biblical Interpretation (బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, *ప్రొటెస్టంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్*) పే. 75:

కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిలు చదవాలంటే అందులోని వ్యాకరణము, చరిత్ర అర్ధం చేసికోవడం చాలా అవసరము. “బైబిలును ఒక దేవుని పలుకులా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బొటని వేలిపైన లేచి – ఆత్రుతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిలును ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక ఒక పాఠ్య పుస్తకంలాగా, లేక ఒక ఆచారముగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు.”

C. H. H. Rowley in The Relevance of the Bible (హెచ్. హెచ్. రోలె *ది రెలెవెన్సె ఆఫ్ ది బైబిల్*) పే. 19 లో చెప్పినట్లు:

“కేవలం జ్ఞానంతో బైబిలుని అర్ధం చేసికొన్నంత మాత్రాన అందులోని సంపదనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవని కాదు గాని పూర్తి అర్ధానికి అవి మాత్రమే సరిపోవు. ఆ ఆత్మ సంబంధ అవగాహనకు మేధస్సుకు మించిన మరికొంత ఏదో అవసరమై ఉంది. ఆత్మ విషయాలను గ్రహించడానికి ఆత్మే అవసరమై ఉంది. బైబిలు విద్యార్థులు ఆత్మ విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగి ఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆత్రుత కలిగి వాళ్ళను వారు దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి. గ్రంధాలన్నిటిలోని అత్యున్నత సంపదను స్వాధీనపరచుకోవాలి.”

## VI. ఈ వ్యాఖ్యానము యొక్క పద్ధతి

*అధ్యయన వ్యాఖ్యాన శిక్షకుడు* ఈ క్రింది పద్ధతుల ద్వారా మీ వ్యాఖ్యాన విధానాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపొందించ బడినది:

A. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబడ్డాయి. “చదివే ప్రక్రియ #3” చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.

B. ప్రతి అధ్యాయ ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి. విద్యా విభాగాలు ఎలా నిర్మించబడ్డాయో చూడడానికి ఇవి మీకు సహాయం చేస్తాయి.

C. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేక అధునిక తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:

1. ది యునైటెడ్ బైబిలు సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (UBS[4])
2. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు, 1995 అధునిక (NASB)
3. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV)
4. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ (NRSV)
5. టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV)
6. ది జెరూసలెం బైబిలు (JB)

పేరాగ్రాఫ్ విభజనలు దైవపేశంతో జరిగినవి కావు. అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునిక తర్జుమాలను పోల్చి, అసలు గ్రంథకర్త ఉద్దేశాన్ని విశ్లేషించగలిగాము. ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగి ఉంది. దీనిని "విషయ వాక్యము" లేక "మూల వాక్యము యొక్క కేంద్రము" అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైన వ్యాఖ్యానించినా, బోధించినా, ఉపన్యసించినా ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్, దాని చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల ముఖ్యము. దైవావేశుడైన అసలు గ్రంథకర్త అంశము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.

D. బాబ్ యొక్క వ్యాఖ్యాన నోట్స్ వాక్యము వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:

1. సాహిత్య విషయాలు
2. చారిత్రాత్మక, సాంస్కృతిక దృక్పధాలు
3. వ్యాకరణ సమాచారము
4. పదముల ధ్యానము
5. సంభందించిన సమాంతర వాక్యాలు

E. కొన్ని ముఖ్య వ్యాఖ్యాన సందర్భాలలో, అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:

1. The New King James Version (NKJV) (ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (NKJV), ఇవి "టెక్సుస్ రేసెప్టుస్" చేతివ్రాత విషయాలను అనుసరించింది.
2. The New Revised Standard Version (NRSV) (ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి వాక్యం పునర్విమర్శ
3. The Today's English Version (TEV) (ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (TEV), ఇది అమెరికన్ బైబిలు సొసైటి నుంచి క్రియాశీలక సరియైన తర్జుమ.
4. The Jerusalem Bible (JB) (ది జెరూసలెం బైబిలు (జె బి), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమా.

F. ఎవరైతే గ్రీకు భాషను చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించడానికి ఇది సహాయ పడుతుంది.

1. చేతివ్రాతల తేడాలు
2. పదాల అర్థాలకు ప్రత్యామ్నాయాలు
3. మరియు కట్టడాలు మరియు వ్యాకరణ సమస్యలు
4. సంధిగ్ధమైన విషయాలు

ఈ సమస్యలను ఇంగ్లీష్ తర్జుమాలు పరిష్కరించనప్పటికీ, అవి మరింత ఎక్కువగా మరియు లోతుగా చదవడానికి ఉంచబడ్డాయి.

G. ప్రతి అధ్యాయ ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయాలలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాన్ని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

# యెషయా గ్రంథమునకు పరిచయము

I. ప్రారంభ వ్యాఖ్యలు

A. క్రీ.ని. లో మిగిలిన పా.ని. ప్రవక్తల అన్నిటికంటె కంటె యెషయా గ్రంథము ఎక్కువ సార్లు (411 సార్లు కంటె ఎక్కువ) ఉదహరించబడింది.  విప్లవాత్మక విశ్వజనీన ఏకదేవతారాధన మరియు సృష్టియంతటికి కొరకు విమోచన అనేవి తన ప్రణాళిక సందేశాలలో ఒకటి.

1. ఒక దేవుడు
2. ఒక లోకము
3. ఒక విశ్వాసము

B. యెషయా అద్భుతమైన మెస్సయపరమై విషయాలు చెప్పాడు.

1. క్రొత్త యుగము యొక్క ప్రత్యేకమైన పిల్లలు, యెషయా 7-14 అధ్యాయాలు
2. సేవక కీర్తనలు, యెషయా 41:1-4; 42:1-9; 49:1-7; 50:4-11; 52:13-53: 12 (యెషయా 61:1-3 ను కూడా సూచించవచ్చు)
3. రాబోవు మెస్సయకు సంబంధించిన రాజ్యము (క్రొత్త యుగము), యెషయా 56-66 అధ్యాయాలు. ఆదికాండము 3 లో పతనమైన లోకమే చివరి లోకము కాదు!

C. E. J. Young, తన *An Introduction to the OT* (యన్ ఇంట్రొడక్షన్ టు ది ఒటి) లో ఇలా అన్నాడు:

1. ''యెషయా గ్రంథము పా.ని. ప్రవచనాలలో అన్నిటికంటె గొప్పదని భేషరతుగా చెప్పబడింది,''  పే. 168.
2. ''ఇశ్రాయేలీ ప్రవచనాలన్నిటిలో కన్నా, దేవుని మనస్సును మరియు యుగాల కొరకు తన ప్రణాళికలను యెషయా గ్రంథములోలో పూర్తిగా అర్థం చేసికోగలము'', పే. 171.
3. ''ఆత్మ సంబంధిత అంతర్దృష్టిలలో ఆయన పా.ని. మొత్తాన్ని అసమానమైనదిగా చేశాడు,'' పే. 172.

II. గ్రంథము యొక్క పేరు

A. ఈ గ్రంథము దీని ప్రవచన ప్రతినిధి పేరుతో ప్రసిద్ధమై ఉంది.

B. దీని పేరుకు అర్థము ''యెహోవా యొక్క రక్షణ'' లేక ''యెహోవా కాపాడును''.  హెబ్రీ పేరులు ఏవైతే ''iah'' తో ముగించబడతాయో, అవి యెహోవాకు ప్రాస్వపేర్లు, ఇంగ్లీషులో కూడా చాలా పేర్లు ''j'' మరియు ఒక అచ్చులతో ప్రారంభమైతే, అది యెహోషువా మరియు యావేలుకు ఉదాహరణలుగా ఉన్నాయి.

III. కానసైజేషన్

A. వెనుకటి ప్రవక్తల యొక్క నాలుగు గ్రంథపు చుట్టలలో ఇది మొదటిది.

1. యెషయా
2. యిర్మియా
3. యెహెజ్కేలు
4. పండ్రెండుగురు (చిన్న ప్రవక్తలు)

B. ఇది ఇశ్రాయేలీయుల పవిత్ర రచనలన్నిటిలో మొదటిగా మరియు పూర్తిగా ఆమోదింపబడింది.

## IV. సాహిత్య ప్రక్రియ

A. యెషయా యొక్క సాహిత్య నైపుణ్యాలు పా.ని. ప్రవక్తలందరిని మించిపోయాయి. ఆయన పదవిన్యాసాలు మరియు పద్యకావ్యాలు మహనీయము మరియు నిస్పక్షపాతముగా ఉంది. ఈ గ్రంధమంతా ఎక్కువుగా హెబ్రీ సాహిత్యము ఉంది (అనుబంధం ఒకటి చూడుము)

B. ఒక్కసారిగా యెషయా గ్రంధానంతా చదవడం కష్టం. గ్రంధానంతటిని సంగ్రహించడం కూడా కష్టమే. దీనికి కారణం యెషయా కేవలం గ్రంధకర్త లేక సంపాదకుడు మాత్రమే కాదు, ఆయన ఒక బోధకుడు కూడా. ఈ గ్రంధములో ఆయన చాలా కాలంగా చెప్తున్న సందేశాలు కూడా నమోదు చేయబడ్డాయి. ఇవన్ని కలగలిపి వ్రాయబడ్డాయి, కొన్నిసార్లు

1. సిద్ధాంతాల ద్వారా
2. కాలవృత్తాంతాల ద్వారా
3. ఇశ్రాయేలీయులకు సంభవించిన సంఘటనల ద్వారా
4. మన సంస్కృతికి చాలా భిన్నంగా ఉన్న ప్రాచీన తూర్పు సమీప సంస్కృతి విధానాల ద్వారా
5. కీలకమైన పదాలు మరియు పదవిన్యాసాలు (ఎక్కువసార్లు) ద్వారా

## V. గ్రంధకర్తృత్వము

A. గ్రంధకర్తృత్వమును గురించిన యూదుల దృక్పధాలు

1. తల్మాడు యొక్క *Baba Bathra* 15a యెషయా, సామెతలు, ప్రసంగి, పరమగీతాలును హెజ్కియా మరియు ఆయన పరివారము వ్రాసినారు (అది., సవరింపు లేక కూర్పు) అని చెపుతున్నది.
2. దాదాపు క్రీ. పూ. 185 లో Ben Sirah ద్వారా వ్రాయబడిన *Ecclesiasticus* 48:17-25 ‘‘ఆమోజు కుమారుడైన యెషయా’’ ఈ గ్రంధాన్ని వ్రాసాడు అని చెపున్నది (యెషయా 1:1; 12:1; 13:1).
3. రాజులకు వచ్చిన విధంగానే 2 దిన. 32:32 (2 రాజులు 18:19-20:19 ఈ వ్యక్తిని గురించి చెపుతున్నది) దీనిని యెషయా యొక్క దర్శనానికి జతచేసింది.
    a. ఈయన యెరూషలేములోని ఒక సంపన్న గౌరవప్రదమైన కుటుంబము నుండి వచ్చాడు, ఒకవేళ ఈయన ఉజ్జియా రాజుకు దాయాదు అయ్యే అవకాశము కూడా ఉంది.
        (1) కొంతమంది ‘‘iah’’ (పేర్లకు చివరిగా) దీనికి ఒక ఆధారంగా చెపుతున్నారు, ఇది యెహోవాకు ఒక హ్రస్వనామము, ప్రత్యేకించి యూదా రాజవంశములో దాదాపు అందరికి దీనిని ఉపయోగించేవారు
        (2) రాజైన ఉజ్జియాతో యెషయాకు ఉన్న ప్రవేశసౌలభ్యం కూడా తనతో ఆయనకున్న కుటుంబ సంబంధాన్ని బలపరుస్తున్నది
        (3) తల్మాడు, ‘‘Meg.’’ 10b చూడుము
    b. ఈయన ఒక ప్రవక్తిని వివాహము చేసికొన్నాడు (యెషయా 8:3).
        (1) మొదటి కుమారుడు, ‘‘షీర్ జాషుబ్,’’ అర్థము ‘‘శేషించినవారు తిరిగి వచ్చెదరు’’

(2) రెండవ కుమారుడు, ''మహేరు షాలాల్ హాష్ బజ్'' (యెషయా 8:3), అర్థము ''నాశనము చేయుటకు త్వరపడుము, కొల్లగొట్టుటకు వేగిరపడుము''.

c. పా.ని. లోని మిగిలిన పెద్ద ప్రవచన పరిచర్యల కంటె యెషయాలో ఎక్కువ ప్రవచన పరిచర్య ఉంది. ఆయన యూదాలో యోనాతాను (క్రీ. శ. 742-735) నుండి హెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన నుండి వచ్చిన దేవుని ప్రతినిధిగా ఉండినాడు, ఇంకా బహుశా మనేష్షే (క్రీ. పూ. 687-642) పరిపాలన వలరకు కూడా ఉండిన అవకాశముంది; బహుశా మనష్షే క్రీ. పూ. 696 నుండి సహ రాజప్రతినిధిగా ఉండి ఉండచ్చు.

d. ఒకవేళ 2 దిన.26:22 యెషయాను సూచిస్తున్నట్లైతే, అప్పుడు ఆయన ఒక అధికారిక లేఖకుడుగా మరియు రాజు యొక్క రాచరిక వృత్తాంతాల సంరక్షకుడుగా ఉండేవాడు.

e. పరంపరలు మనెష్షే పరిపాలనలో (చూ. హెబ్రీ. 11:37) ఆయన ఒక దూలము లోపల రెండుగా కోయబడ్డాడు (చూ. *Assumption of Isaiah* (అజమ్షన్ ఆఫ్ ఐజియా) అని చెపుతున్నాయి.

4. దాదాపు క్రీ. శ. 110 లో Moses ben Samuel Ibn Gekatilla, యెషయా 1-39 యెషయాదే కాని యెషయా 40-66 అధ్యాయాలు రెండవ దేవాలయ కాలములో వ్రాయబడింది (పర్షియా కాలము, క్రీ. పూ. 538-430) అని చెపుతున్నాడు.

5. Gekatilla నాయకత్వాన్ని అనుసరించి మరియు నిరాకరించిన, లేక కనీసం ప్రశ్నించిన Ibn Ezra (క్రీ.శ. 1092-1167) 40-66 అధ్యాయాలు ఎనిమిదవ శతాబ్దపు యెషయాకుసంబంధించినవి అంటున్నాడు.

B. ఆధునిక పాండిత్య గ్రంధకర్తృత్వము యొక్క దృక్పధాలు

1. ఒక మంచి చారిత్రాత్మక సంగ్రహము R. K. Harrison యొక్క *Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ. టి), Eerdmans, 1969 లో చూడగలము.

2. ఇద్దరు గ్రంధకర్తలను ఉద్ఘాటించడానికి గల సాంకేతిక కారణాలు . R. Driver యొక్క *Introduction to the Literature of the OT* (ఇంట్రోడక్షన్ టు ది లిటరేచర్ ఆఫ్ ది ఒ. టి), పునర్ముద్రణ 1972 లో చూడగలము.

3. ఏ గ్రీకు లేక హెబ్రీ (LXX) చేతిప్రతులు ఎప్పుడు గాని యెషయా 1-39 మరియు 40-66 ల మధ్య విభజన చూపుతున్నట్లు కనుగొనబడలేదు.

   a. Dead Sea Scrolls (డెడ్ సీ స్క్రోల్స్) లో యెషయా 33 చివరిలో రెండు వరుసల ఖాళీ ఉంది. ఇది ఇక్కడ విభజన ఉన్నట్లు తెలిపింది కాని యెషయా 39 లో ఉన్నట్లు తెలుపలేదు.

   b. యెషయా 1-33 మరియు 34-66 చూడడానికి సమాంతర నిర్మాణాలుగా ఉన్నాయి. హెబ్రీ ప్రవక్తలలో గ్రంధకర్త యొక్క కాలము మరియు తరువాత రాబోవు కాలాలను ఆధారము చేసికొని ఈ ద్వంద్వ నిర్మాణము ఉండడము సర్వసహజము (చూ. యెహెజ్కేలు, దానియేలు, మరియు జకర్యా).

4. ఆధునిక పాండిత్యానికి దీనికి ఎంతమంది గ్రంధకర్తలు లేక ఈ గ్రంధాన్ని ఎక్కడ విభజించాలి అన్న విషయంలో ఏకాభిప్రాయం లేదు.

C. యెషయా యొక్క ఏకత్వానికిగల కొన్ని కారణాలు

1. పా.ని. లో ఎక్కడ కనిపించని ఇరవై ఐదు పదాలు యెషయా రెండు భాగాలలో కనుగొనగలము (NIV, యెషయాకు పరిచయము, పే. 1014).

2. ''ఇశ్రాయేలీయుల పరిశుద్ధుడు'' అనే బిరుదు యెషయా 1-39 లో 13 సార్లు, యెషయా 40:66 లో 14 సార్లు మరియు ఇతర పా.ని. గ్రంధాలలో కేవలము ఆరు సార్లు మాత్రమే ఉంది.
3. యేసు, యెహాను 12:38,40 లో యెషయా 53:1 మరియు 6:10 నుండి సూచించి, ఈ రెండు యెషయాకు ఆపాదించాడు.
4. యెషయా 40-66 లోని వాక్యభాగాలు మత్తయి 3:3; 8:17; 12:17; లూకా 3:4; 4:17; యోహాను 1:23; అ.కా. 8:28; మరియు రోమా 10:16-20 లు యెషయాకు అపాదింపబడ్డాయి.
5. గ్రంథములోని 39వ. అధ్యాయం దగ్గర విభజన ఉన్నట్లు చేతివ్రాత ప్రతుల ఆధారాలు లేవు (MT, DSS, లేక LXX).
6. క్రీ. పూ. 6వ. శతాబ్దంలో చారిత్రాత్మకంగా ఏ గొప్ప ప్రవక్తగాని (ద్వితీ-యెషయా) ప్రస్తావించబడలేదు *Introduction to the OT* (ఇంట్రోడక్షన్ టు ది ఒ.టి) లో R. K. Harrison ఈ విషయం మీద ఇలా వ్యాఖ్యానించాడు:

> ''పంతొమ్మిదవ శతాబ్ద ఆఖరులో సాహిత్యశైలులు నుండి అనేక వాగ్వివాదాలు విరివిగా వాడుకలో ఉండేవి, అయితే ప్రాచీన తూర్పుసమీప భాషల అధిక విస్తృత జ్ఞాన వెలుగులో ఇప్పుడు తక్కువ ప్రాముఖ్యతను సంతరించుకొన్నట్లు భావింపబడుతున్నది. ఇదే విషయాత్మకము యొక్క శైలుల పరిగణలు Graf-Wellhausen సాహిత్య పరిశీలక సిద్ధాంత అనుచరులకు గొప్ప అపీలు అయింది, ఈయన బైబిలుపరమైన గ్రంధకర్తను ఆరోపించుటకు ఏదైతే చెప్పబడిందో అదంతా కూడా అసంబధితాలుగా ఉన్నట్లు చూశాడు మరియు సరిగ్గా ఆ రచనాసామగ్రి యొక్క భాగాలు నిరాకరించాయి ఎందుకంటే ప్రతి అధ్యాయంలోని సాహిత్య భాగాలు మరియు భాషాపదజాలము పోలికలు కలిగి లేవు. చూడడానికి ఆది పరిశోధకులకు ఇలా జరగలేదు, ఆయనకు ఆరోపించిన విషయాలన్నిటిని జాగ్రత్తగా అధ్యయనం యొక్క ఫలితంగా పురాతన గ్రంధకర్తల శైలి యొక్క కొన్ని అంశాలకు రావడానికి మాత్రమే వీలుకలిగింది, మరియు ఆ తరువాత నిరాకరింపబడిన భాగము లేక రచనా సామగ్రి అంతా కేవలము కొంత నిర్దుష్ట బాహ్య నియంత్రణ ఆధారంగా సక్రమమైనవని ప్రకటింపబడ్డాయి'' (పే. 776).

D. యెషయా గ్రంధానికి అనేకమంది గ్రంధకర్తలున్నారని చెప్పడానికి కొన్ని కారణాలు
1. యెషయా 40-66లో ''యెషయా'' పేరు ప్రస్తావించబడలేదు.
2. యెషయా 40-66, యెషయా యొక్క చారిత్రాత్మక పరిస్థితికి సరైన అమరిక లేదు
3. యెషయా ఉదాహరణలు ఈ కింది వాటి యొక్క మిశ్రమాలుగా ఉన్నట్లున్నాయి:
    a. అష్షూరు యొక్క దాడి, బహిర్కరణ మరియు తీర్పు
    b. బబులోను యొక్క దాడి, బహిష్కరణ మరియు తీర్పు
4. వివిధ గ్రందకర్తృత్వాలను సిద్ధాంతీకరణ చేయడానికి గల కొన్ని కారణాలు.
    a. చారిత్రాత్మక పరిస్థితి యొక్క మార్పు
        (1) యూదా పూర్వ దాడి, యెషయా 1-39
        (2) ప్రవాసితము, యెషయా 40-55
        (3) యూదా అనంతర ప్రవాసితము, యెషయా 56-66

(4) యెషయా 1-39 లో దేవాలయము ఎన్నడూ పడద్రోయబడలేదు అయితే యెషయా 40-66లో ఇది అప్పటికే పడద్రోయబడినట్లు కనిపిస్తుంది. గ్రంధకర్త ప్రవాసితుడూ ఉన్నట్లనిపిస్తున్నది.

b. దేవుని యొక్క ఎన్నికను తెలియజేయడానికి మారిన పదములు

(1) మెస్సయకు సంబంధించిన శిశువు

(2) శ్రమనొందే సేవకుడు

(3) ఇశ్రాయేలీయులు ఈ కింది వలె చెప్పబడ్డారు

i. భార్య, యెషయా 50:1

ii. యెహోవా పరిచారకులు, యెషయా 54:17

5. ఆధునిక సాంప్రదాయక పండితులు

a. యెషయా 56-66 ను గురించిన E. J. Young యొక్క వ్యాఖ్య సహాయపడుతుంది, ''మరొక అవకాశము ఏమిటంటే, ఈ భాగమునకు సంబంధించిన ప్రధాన సిద్ధాంతాలు యెషయా శిష్యబృందము నుండి వివిధ ప్రవక్తల ఆత్మనడిపింపు, సవరణ-సేకరణ ప్రవచనాలు'' (పే. 188).

b. R. K. Harrison యొక్క వ్యాఖ్య, ''ప్రస్తుతం దృష్టికరించబడిన గ్రంధకర్త యెషయా, ఇప్పటికీ ఉన్న ఇతర ప్రధాన ప్రవచనల రచనల వలె, అప్పుడప్పుడు చెప్పబడిన నీతికావ్య సంకలనాలను ప్రదర్శిస్తున్నాయి, మరియు ఇలాంటి కార్యము పా.ని. ఇతర ప్రధాన ప్రవచనాల నుండి వేరైన ఆధరణ యోగ్యతను పొందవు. ఇలా చూచినప్పుడు, వివిధ శైలిలు లేక సాహిత్య వ్యక్తీకరణలు ఈ సమీకరణల ద్వారా వెంటనే నిష్ఫలము చేయబడుతాయి, ఎందుకంటే నీతిసంకలనలు గ్రంధకర్త యొక్క వివిధ కాలాలలో తన సృజనాత్మక క్రియల మొత్తము ప్రదర్శనలను బేషరతుగా తీసికొనబడ్డాయి. ఈ పనిని ఈ పదము యొక్క మంచి భావము ఒక నీతిసంకలనము వలె విమోచనను వివరించుటకు ప్రవచనము యొక్క ప్రారంభ వచనము ద్వారా అమర్చినబడింది. ఇది పని కొరకు సిద్ధం చేస్తున్నది, మరియు ప్రత్యేకించి ఆమోజు కుమారుడైన యెషయా ఉజ్జియా, యోనాతాను, ఆహాజు, యెహిజ్కియా కాలములోని యూదా మరియు యెరూషలేమును గురించిన దర్శనాలు పొందిన బలయుపాటు విషయాలను గురించి మాట్లాడుతున్నాయి. అన్ని నీతిసంకలనాల వలె గ్రంధము కేవలము లభ్యమై ఉన్న చెప్పబడిన ప్రవచనాలు మరియు ప్రసంగాలు కలిగి ఉందని తేటగా రూఢి అవుతున్నది, మరియు ఈ గ్రంధములో ఉన్న దానికంటె ఎక్కువ విషయం యెషయా ఇచ్చి ఉండే అవకాశముంది. ఒక నీతిసంకలనము వలె ఉన్న ప్రవచన లక్షణాలు యెషయా 2:1 మరియు 13:1 లో పైవిలాసముల ద్వారా చూపించబడ్డాయి, ఇవి పూర్వము చెప్పబడి, సేకరించబడ్డ ప్రవచనాల ప్రదర్శనద్వారా ప్రదర్శించబడ్డాయి లేక చూపించబడ్డాయి,'' (పే. 780).

6. యెషయా 40:66 యొక్క సాహిత్యశైలి యెషయా 1-39 కంటె భిన్నముగా ఉంది.

E. గ్రంధకర్తృత్వమును గురించిన ముగింపు వ్యాఖ్యలు

1. పా.ని. గ్రంధమైన యెషయా ఎలా ప్రస్తుత నిర్మాణము (చూ. DSS మరియు MT) రూపుదాల్చుకొందో అన్న దాని మీద దైవ పండితులలో ఇప్పటికీ అభిప్రాయభేదాలు ఉన్నాయి. దీని ముఖ్య ఉద్ఘాటన యెహోవా యొక్క లక్షణాలు మరియు ఉద్దేశ్యాల బయలుపాట్లలో ఆత్మప్రేరణ మరియు విశ్వసనీయతల మీద ఉంచాలి.

2. యెషయా ద్వారా దేవుని యొక్క విశ్వసనీయ బయలుపాట్లను నిరాకరించే ఏలాంటి పూర్వ ఊహలు ఉన్నా వాటిని మనము త్రోసిపుచ్చాలి. ఇందులో ముందుగానే తెలియజెప్పే ప్రవచనము యొక్క పూర్వఊహాజనిత నిరాకరణ మరియు పా.ని.నను ప్రత్యేకించి మానవుల, సమకాలీనాల, చారిత్రిక సంఘటనలకు తగ్గించము అనే విషయాలు కూడా కలసి ఉన్నాయి.

## VI. కాలము

A. యెషయా ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తలలో ఒక భాగమై ఉన్నాడు

1. జరోబాము II పరిపాలనా కాలములో (క్రీ. పూ. 786-640) ఉత్తర రాజ్యము (ఇశ్రాయేలు) లో ఉండిన యోనా, ఆమోసు, హోషియా.
2. దక్షణ రాజ్యము (యూదా) లో ఉండిన యెషయా మరియు మీకా

B. ఆయన క్రీ. పూ. 760 లలో జన్మించాడు, మరియు ఉజ్జియి మరణించిన (6:1) క్రీ. పూ. 742 ప్రాంతంలో ఆయన ప్రవచనకార్యాలయానికి పిలువబడ్డాడు. అజారియా అని కూడా ఉజ్జియా పిలువబడ్డాడు (క్రీ. పూ. 783-742).

C. ఉజ్జియా పరిపాలన ముగింపు కాలము (క్రీ. పూ. 783-742) నుండి యోతాను (క్రీ. పూ. 742-735), ఆహాజు (735-715), యెహెజ్కియా (క్రీ. పూ. 715-687) పరిపాలన కాలాలలో మరియు మనేష్షా (క్రీ. పూ. 687-642) పరిపాలన కాలములో యెషయాకు దీర్ఘకాల పరిచర్య ఉండేది ఎందుకంటే ఆయన యెషయా 37:38 లోని సన్హెరీబు యొక్క మరణాన్ని ప్రవచించాడు/నమోదుచేశాడు (అది., క్రీ. పూ. 681)

D. R. K. Harrison అనేక యూదా రాజులు పరిపాలన కాలాలలో అనేక సంవత్సరాలుగా చేసిన ప్రవక్త యొక్క నీతిసంకలనల యొక్క రచనలు మరియు ప్రసంగాల కలయికు ఈ గ్రంధము అని చెప్పాడు. ఇది చివరికి ప్రవక్త మరణించిన తరువాత దాదాపు క్రీ. పూ. 630 లో కూర్చబడి, సవరించబడింది అని చెప్పాడు.

## VII. ఎనిమిదవ శతాబ్ద ప్రవక్తల చారిత్రాత్మక పరిస్థితులు

A. బైబిలుకు సంబంధించిన విషయాలు ఈ క్రింది వాటిలో కనుగొనగలము

1. 2 రాజులు 14:3-17:6
2. 2 దిన. 25-28
3. ఆమోసు
4. యోనా
5. హోషియా
6. యెషయా
7. మీకా

B. హోషియాలో దేవుని ప్రజల మధ్య ఉండిన విగ్రహారాధన పరిస్థితి యొక్క సామాన్య సంక్షిప్తము కనుగొలగము.

1. యెషయా 2:16, ‘‘ఇక ఏమాత్రము నన్ను బాలి అని పిలువరు’’
2. యెషయా 4:12-16, ‘‘. . .కుమార్తెలు వేశ్యతో ఆడుకొందురు’’
3. యెషయా 4:17, ‘‘ఎఫ్రాయీము విగ్రహాలతో కలిశాడు; ఆయనను ఒంటరిగా ఉంచండి’’
4. యెషయా 13:2 ‘‘మానవుడు ఈనడాన్ని ముద్దుపెట్టుకొన్నాడు!’’ (ఆచార సంస్కరణ)

C. సాంఘిక పరిస్థితి

1. ఇది ఇశ్రాయేలు మరియు యూదా రెండింటి ఆర్థికాభివృద్ధి మరియు సైనిక విస్తరణ కాలము. ఏది ఏమైనా, ఈ ఈ అభివృద్ధి కేవలము సంపన్న వర్గాలకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండినది. పేదలు నిరాకరింపబడి, అవమానింపబడ్డారు. ఇది దాదాపు చూడడానికి కేవలము ''ధనము మరియు అధికారము'' మాత్రమే వారి దేవుళ్ళుగా మారాయి!
2. ఇశ్రాయేలీయుల మరియు యూదా ఇద్దరి సాంఘిక స్థిరత్వము మరియు సంపన్నత అనేక కారణాలకు సంబంధించి ఉన్నాయి.
   a. ఉత్తరాన యెరొబాము II (క్రీ. పూ. 783-742) మరియు దక్షణాన ఉజ్జియా (క్రీ. పూ. 783-742) దీర్ఘకాల మరియు సంమృద్ధియైన పరిపాలనలు
   b. క్రీ. పూ. 802 లో అదాద్ నిరారి III చేత సిరియా యొక్క అష్షూరుల అపజయము.
   c. ఇశ్రాయేలీయులు మరియు యూదాల మధ్య ఘర్షణలు లేకపోవడం
   d. పాలస్తీన యొక్క ఉత్తరము నుండి దక్షణాన్ని కలుపు భూభాగము మీద ఉన్న వాణిజ్య రహదారి మీద వేసిన పన్ను మరియు స్వలాభార్జనలు, సంపన్న వర్గాల దుబార వ్యయాలు ఉన్నప్పటికి, శీఘ్ర ఆర్థికాభివృద్ధికి కారణమైంది
3. యెరొబాము II పరిపాలనాకాలములోని ''Ostraca of Samaria,'' సొలేమోను వలె ఒక కార్యనిర్వాహక సంస్థవలె గుర్తించబడింది. ఇది ''కలిగి ఉండడము'' మరియు ''కలిగి ఉండకపోవడం'' మధ్య ఉన్న నిడివిలను నిర్ధారించినట్లు అనిపిస్తున్నది.
4. ''సాంఘిక న్యాయము యొక్క ప్రవక్త'' అని పిలువబడిన ఆమోసు నందు సంపన్న అవినీతి స్పష్టంగా వర్ణింపబడింది. ధర్మాసనానికి లంచము మరియు వాణిజ్య అబద్ధ తూకాలు రెండూ ఇశ్రాయేలు మరియు యూదా ఇద్దరిలో దుర్వినియోగానికి కనిపించే సర్వసాధారణ ఉదాహరణలు.

D. మతపరమైన పరిస్థితులు

1. ఈ కాలములో బయటికి కనిపించే మత కార్యకాలాపాలు ఎక్కువుగా ఉండి, నిజమైన అసలైన విశ్వాసం తక్కువగా ఉండేది. కనానీయుల సంతాన సాఫల్య సంస్కృతులు ఇశ్రాయేలీయులు మతములోనికి చొచ్చుకొనిపోయి ఉండేది. ప్రజలు విగ్రహారాధికులగా ఉండి దానిని వారు యెహోవావాదం అని పిలిచేవారు. దేవుని ప్రజల రాజకీయ మైత్రి వారిని అన్యమత ఆరాధన మరియు కార్యాలలో పాల్గొనేటట్టు చేసింది.
2. ఇశ్రాయేలీయులు విగ్రహారాధన 2 రాజులు 17:7-18 లో చెప్పబడింది.
   a. 2 రాజులు 17:8 లో వారు కనానీయుల ఆరాధన కార్యాలను పాటించారు.
      (1) సంతానసాఫల్య ఆరాధన (చూ. లేవీ. 18:22-23)
         a) ఉన్నత స్థానాలు, 2 రాజులు 17:9,10,11
         b) పవిత్ర స్థంభాలు (బాల్), 2 రాజులు 17:10,16
         c) Asherim, 2 రాజులు 17:16, ఇవి బాల్ యొక్క స్త్రీ సహవాసికి ఒక కొయ్య చిహ్నాలు. అవి చెక్కినవి అయినా లేక బ్రతికున్న చెట్లుగాని కావచ్చు.
      (2) సోదె చెప్పుట, 2 రాజులు 17:17. ఇది లేవీకాండము మరియు ద్వితీయోపదేశ కాండము 18 లలో ఖండింపబడింది.

b. 2 రాజులు 17:16 లో వారు యెహోవాకు గుర్తుగా రెండు బంగారు దూడలను ఆరాధిస్తూనే ఉన్నారు, ఇది యెరొబాము I చేత దాను మరియు బేతేలు నందు పెట్టించాడు (1 రాజులు 12:28-29).

c. 2 రాజులు 17:16 లో వారు బబులోను యొక్క నక్షత్రసంబంధ దేవతలు: సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు మరియు తోకచుక్కలను ఆరాధించారు.

d. 2 రాజులు 17:18 లో వారు ఫోనేషియా సాఫల్య అగ్ని దేవుడు, *Molech* ను వారి పిల్లలను బలి ఇచ్చి ఆరాధించారు (చూ. లేవీ. 18:21; 20:2-5). ఈ ఆచరణ *molech* అని పిలువబడింది; ఇది దేవుని పేరు కాదు.

3. బా'ల్ వాదము (చూ. W. F. Albright యొక్క *Archaeology and the Religion of Israel* [ఆర్కియాలజీ అండ్ ది రెలిజియన్ ఆఫ్ ఇశ్రాయేల్], పే. 82సగం)

a. మనకున్న మంచి పురావస్తుశాస్త్ర సంబంధిత ఆధారము "Ba'al Epic from Ugarit."

(1) ఇది బా'ల్ ఒక సమాయానుగుణ మరణించే మరియు లేచే దేవతగా వర్ణించింది. ఆయన *Mot* చేత ఓడింపబడి, పాతాళములోనికి మాత్రమే పరిమితము చేయబడ్డాడు. భూమిమీది జీవితము ఆపివేయబడింది. అయితే స్త్రీ దేవత (*Anat*) చేత సహాయము చేయబడి, ఆయన లేచి ప్రతి వసంతములో ఓడించాడు. ఆయన సంతానసాఫల్య దేవుడు, ఇంద్రజాల అనుకరణ ద్వారా ఆరాధింపబడేవాడు.

(2) ఆయన హదాదు అని కూడా తెలియబడ్డాడు.

b. కనానీయుల దేవతాగణాలలో *El* ఒక ప్రధాన దేవత, అయితే బా'ల్ యొక్క ప్రసిద్ధిత వాని స్థానాన్ని కైవశం చేసికొంది.

c. ఇశ్రాయేలీయులు తైరు యొక్క కుమార్తె యొక్క రాజు అయిన జెజెబేలు ద్వారా తైరియనుల బా'ల్ వాదము చేత ఎక్కువగా ప్రభావితము చేయబడ్డారు. ఆమె ఆయన కుమారుడు, ఆహాబు కొరకు ఓమ్రి ద్వారా ఎన్నుకొనబడింది.

d. ఇశ్రాయేలు బా'ల్ దేవత స్థానిక ఉన్నత స్థలాలలో ఆరాధింపబడేవాడు. ఆయన ఒక ఎత్తబడిన రాయి ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన సహవాసి, అషేరా ఒక చెక్కబడిన కొయ్యద్వారా గుర్తింపబడింది, అది ఒక చెట్టు జీవితానికి చిహ్నాము.

4. విగ్రహారాధనకు అనేక ఆధారాలు మరియు రకాలు ప్రస్తావించబడ్డాయి.

a. దాను మరియు బేతేలు లోని బంగారు దూడలు యెహోవాను ఆరాధించడానికి యెరొబాము I ద్వారా పెట్టబడ్డాయి.

b. స్థానిక ఉన్నత స్థలాలలో ఉన్న తైరియను సాఫల్య దేవుడు మరియు దేవత ఆరాధింపబడ్డాయి

c. ఆ రోజులలో రాజకీయ మైత్రిలో విగ్రహారాధన మిళితమై ఉండవలసిన అవసరము ఉండేది.

E. పాలస్తీనాను ప్రభావితము చేసిన ఎనిమిదవ శతాబ్ధ కాలములోని అష్షూరు మరియ బబులోను దాడుల యొక్క సంక్షిప్త సంగ్రహము.

1. అష్షూరు యొక్క టిగ్రీస్-యూఫ్రాటీస్ స్రాంమ్రాజ్య ఆరంభ సమయంలో ఐదుగురు ఎనిమిదవ శతాబ్ధ ప్రవక్తలు చురుకుగా ఉండినారు. దేవుడు ఈ క్రూరమైన రాజ్యాన్ని తన ప్రజలకు, ప్రత్యేకించి ఇశ్రాయేలీయులకు తీర్పు తీర్చడానికి ఉపయోగించుకొన్నాడు.

a. ఈ ప్రత్యేక సంఘటన "Syro-Ephramatic League" (క్రీ. పూ. 735) వలె తెలియబడిన యోర్దాను రాజకీయ మరియు మిలటరీ పొత్తు నిర్మాణము యొక్క ఒక సంధి. అష్షూరుకు విరోధంగా తమతో చేరమని యూదాను సిరియా మరియు ఇశ్రాయేలు బలవంతము చేశాయి. బదులుగా ఆహాజు అష్షూరు సహాయము కొరకు ఒక ఉత్తరము పంపాడు. మొదటి సాంమ్రాజ్య తలంపు ఉన్న అష్షూరు రాజు, Tiglath-Pileser III (క్రీ. పూ. 745-727) మిలటరీ సవాలుకు స్పంధించి, సిరియాను ఆక్రమించాడు.

b. ఆ తరువాత, అష్షూరు యొక్క కీలుబొమ్మ రాజు, హోషయా (క్రీ.పూ. 732-722), ఐగుప్తుకు సానుభూతితో ఇశ్రాయేలులో కూడా తిరుగుబాటు చేశారు. షాల్మానేజరు V (క్రీ. పూ. 727-72) ఇశ్రాయేలు మీద మళ్ళీ దాడి చేశాడు. ఆయన ఇశ్రాయేలు జయించబడక పూర్వమే మరణించాడు కాని ఆయన వారసుడు, సర్గోను II (క్రీ.పూ. 722-705) ఇశ్రాయేలు ముఖ్యపట్టణము సమారియాను క్రీ.పూ. 722 లో లోబరచుకొన్నాడు. అష్షూరు 27,000 మందికి పైగా ఇశ్రాయేలీయులను ఈ సందర్భములో, మునుసు క్రీ.పూ. 732 లో Tiglath-Pileser వెళ్ళగొట్టినట్లు, వెళ్ళగొట్టింది.

2. ఆహాజు మరిణము (క్రీ. పూ. 735-715) తరువాత యోర్దాను దేశాలు మరియు ఐగుప్తు అష్షూరుకు విరోధంగా సంధికలిపాయి (క్రీ.పూ. 714-711). ఇది "Ashdod Rebellion." గా పిలువబడింది. అష్షూరు మళ్ళీ దాడి చేసినప్పుడు అనేక యోర్దాను పట్టణాలు నాశనము చేయబడ్డాయి. ఈ పొత్తులను ప్రారంభంలో యెహిజ్కియా బలపరచినాడు కాని తరువాత తన మద్దతును ఉపసంహరించుకొన్నాడు.

3. ఏదిఏమైనా, అష్షూరు శక్తివంతమైన రాజు, సర్గోను II క్రీ. పూ. 705 లో మరణాన్ని అనుకూలపరచుకొని, అష్షూరు సాంమ్రాజ్యమంతటా ఉన్న అనేక తిరుగుబాటుదారులంతా కలసి మరొక పొత్తు చేసికొన్నారు.

a. ఈ తిరుగుబాటులో హిజ్కియా పూర్తిగా పాల్గొన్నాడు. ఈ సవాలు వెలుగులో సన్హెరీబు (క్రీ.పూ. 705-681) పాలస్తీనాను ఆక్రమించి (క్రీ. పూ. 701) యెరూషలేము పట్టణము సమీపంలో బస ఏర్పాటు చేసుకొన్నాడు (2 రాజులు 18-19; యెషయా 36-39), అయితే తన సైన్యము ఆశ్చర్యరీతిగా దేవుని చేత నాశనము చేయబడింది.

b. పాలస్తీనాను సన్హెరీబు ఎన్ని సార్లు ముట్టడి చేశాడు అనే దాని మీద పండిత వర్గాలలో కొన్ని ప్రశ్నలు మిగిలిపోయి ఉన్నాయి (ఉదా. క్రీ.శ. 701 లో ఒక దాడి అనేది John Bright యొక్క అభిప్రాయము కాగా, మరొక దాడి క్రీ. శ. 688లో జరిగి ఉండచ్చు, చూ. *The History of Israel,* పే. 270).

c. అష్షూరు స్వాధీనములో హిజ్కియా తప్పింపబడ్డాడు అయితే బబులోను ప్రాతినిధ్యానికి తన యూదా యొక్క నిధుల ప్రతిష్ఠకరమైన ప్రదర్శన కారణాన, యెషయా బబులోనుకు యూదా పతనాన్ని ప్రవచించాడు (యెషయా 39:1-8). క్రీ. పూ. 587-586 లో నెబుకద్నేజరుకు లోపడిపోయింది.

4. యెషయా ప్రత్యేకంగా మెదో-పెర్షియన్ పరిపాలకుడు, Cyrus II క్రింద దేవుని ప్రజలు పునర్నిర్మింపబడుతారని ప్రవచించాడు (యెషయా 41:2-4; 44:28; 45:1; 56:11). నెనెవే (అష్షూరు ముఖ్యపట్టణము) బబులోనుకు క్రీ. పూ. 612లో లోపడిపోయింది కాని క్రీ.పూ. 539 లో బబులోను పట్టణము కైసరు సైన్యానికి లోబడిపోయింది. కైసరు బహిష్కరణలో ఉన్న ప్రజలంతా, యూదులతో సహా, వారి స్వస్థలానికి తిరిగా రావాలని ఆదేశాన్ని జారీ చేశారు. ఆయన ఇంకా చివరికి తన ఖజానా నుండి జాతుల దేవాలయాలను పునర్నిర్మించుకోడానికి నిధులను కూడా ఇచ్చాడు. ఆయన ఒక మూఢనమ్మకాలు గల వ్యక్తి మరియు అన్ని దేవుళ్ళు తనకు మేలు చేయాలని ఆశించేవాడు.

## VIII. సాహిత్య భాగాలు

A. క్లుప్త రూపురేఖ

1. యెషయా 1-39 అధ్యాయాలు, ప్రవక్త మరియు ఆయన కాలము
2. యెషయా 40-66 అధ్యాయాలు, (లేక బహుశా యెషయా 40-55 మరియు యెషయా 56-66 కావచ్చు), క్రొత్త యుగము

B. యెషయా 1-39 అధ్యాయాలు, యెషయా కాలములోని చారిత్రాత్మక పరిస్థితి (పూర్వ-సంచారము)

1. యెషయా 1-6 అధ్యాయాలు, ఉజ్జియా మరియు యోతాము క్రింద
2. యెషయా 7-14 అధ్యాయాలు, ఆహాజు రాజు క్రింద
3. యెషయా 15:39 అధ్యాయాలు, హిజ్కియా రాజు క్రింద (యెషయా 36-39 అధ్యాయాలు 2 రాజులు 18:13-20:19 కి సమాంతరాలు)

C. యెషయా 40-66, ప్రవాసిత మరియు పూర్వ-ప్రవాసిత కాలము రాబోవు రాజ్యము యొక్క రకాలుగా ఉన్నాయి

1. యెషయా 1-39 అధ్యాయాల వలె, యెషయా యొక్క బోధలు మరియు స్పష్టంగా మౌఖిక వివరణలు కాగా, యెషయా 40-55 ఒక క్రొత్త పరిస్థితిని ప్రతిబింబిస్తున్నది. దేవుని తీర్పు వచ్చింది మరియు పునరుద్దీకరణ ఇక్కడ ప్రధాన సిద్ధాంతము. ఇక్కడ ఈ అధ్యాయాలు వ్రాసిన దానికంటె చెప్పబడింది తక్కువే అనే శైలీశాస్త్ర సంజ్ఞ కూడా ఉంది.
2. యెషయా 1-39 అధ్యాయలు స్పష్టంగా ఒక రకంగా అష్షూరు బెదిరింపు మరియు బబులోను బెదిరింపులను, ప్రత్యేకించి యెషయా 13:14,21 మరియు 39 తెలుపుతున్నాయి. యెషయా 40-55 పారసీకుల కాలము మరియు వాగ్దానభూమికి దేవుని ప్రజల పునరుద్ధరణలతో వ్యవహరిస్తున్నది.
3. ఆ తరువాత వస్తున్న, యెషయా 56:66, అంత్యకాల అధ్యాయాలు, యెహోవా యొక్క విశ్వజనీనత ఏకదేవాతారాధన ప్రాపంచిక ఆరాధనకు ఛాయగా ప్రాచీన తూర్పు సమీపాల చారిత్రిక సాదృశ్యాలుగా ఇవి ఉపయోగించబడ్డాయి.

D. యెషయాను సంగ్రహించి చెప్పడానికి ఉన్న సమస్య

1. ఆధునిక పండితులు చాలామంది ఈ గ్రంథాన్ని కనీసం రెండు భాగాలుగా విభజించారు: యెషయా 1-39 అధ్యాయాలు మరియు 40:66 అధ్యాయాలు. DDS పాఠ్యభాగంలో ఉన్న మధ్య నిడివిని బట్టి Harrison: 1-33 మరియు 34-66 గా విభజించాడు. యెషయా 33 మరియు 34 అధ్యాయాల మధ్య ఉన్న DDS స్పష్టమైన విభజన యెషయా తన అనుచరులను బట్టి రెండు పుస్తకాలుగా విభజింపబడిందనే ప్రతిపాదనకు బలాన్ని చేకూర్చింది. W. H. Brownlee ఈ రెండు పుస్తక భాగాలు నిర్మాణములో ఒకదానికి ఒకటి అద్దంవలె ఉన్నాయని ప్రతిపాదిస్తున్నాడు.

| **సంపుటము 1** | | **సంపుటము 2** |
|---|---|---|
| యెషయా 1-5 | నాశనము మరియు పునరుద్ధరణ | 34-35 అధ్యాయాలు |
| యెషయా 6-8 | భౌగోళిక విషయాలు | 36-40 అధ్యాయాలు |

| | | |
|---|---|---|
| యెషయా 9-12 | దైవ ప్రతినిధుల ఆశీర్వాదము మరియు తీర్పు | 41-45 అధ్యాయాలు |
| యెషయా 13-23 | అన్య శక్తులకు విరోధంగా దైవవాణి | 46-48 అధ్యాయాలు |
| యెషయా 24-27 | విశ్వవ్యాప్త విమోచన మరియు ఇశ్రాయేలీయుల విడుదల | 49-55 అధ్యాయాలు |
| యెషయా 28-31 | నీతితో కూడిన ప్రసంగాలు | 56-59 అధ్యాయాలు |
| యెషయా 32-33 | జాతి యొక్క పునరుద్ధరణ | 60-66 అధ్యాయాలు |

**2.** కొన్ని రూపరేఖలు చారిత్రిక పరిస్థితుల మీద గురి ఉంచాయి, మిగిలినవి మెస్సయకు సంబంధించిన విషయాల మీద గురి ఉంచాయి

| **NIV** | | **Leupold** |
|---|---|---|
| యెషయా 7-12 | యూదాకు విరోధంగా అరేమియను మరియు ఇశ్రాయేలీ ద్వారా సందర్భ ప్రవచనాలు | ''ఇమ్మానుయేలు గ్రంథము'' "Immanuel Book" |
| యెషయా 28-33 | ''ఆరు విపత్తులు: ఐదు ఇశ్రాయేలీయుల అవిశ్వాసము మీద; ఒకటి అష్షూరు మీద'' | ''సీయోను యొక్క గ్రంథము'' "The Book of Zion" (మూలరాయి) |

**3.** సాహిత్య భాగాల అనిశ్చిత యొక్క కొన్ని ఉదాహరణలు (యెషయా 1-12)

a. E. J. Young, పేజీలు. 211-214 ద్వారా యెషయా 1-12 యొక్క రూపురేఖ

(1) యెషయా 1:1-12:6 యూదా మరియు యెరూషలేమును గురించిన ప్రవచనాలు

a) యెషయా 1:1-31 గొప్ప నిందారోపణ

b) యెషయా 2:1-4:6 ప్రజల మీద మెష్షయ యొక్క పరిపాలన మరియు తీర్పు

c) యెషయా 5:1-30 యూదా యొక్క దోషాల ప్రాభల్యత

d) యెషయా 6:1-13 యెషయా యొక్క ప్రభువు దర్శనము

e) యెషయా 7:1-12:6 ఆహాజు పరిపాలనలో చెప్పబడిన ప్రవచనాలు

b. R. K. Harrison, పే. 764 ద్వారా చేయబడిన రూపురేఖ

(1) యూదా నాశనము మరియు పునరుద్ధరణను గురించిన ప్రవచనాలు, యెషయా 1-5

(2) యెషయా పిలుపు; భౌగోళికానికి సంబంధించిన విషయాలు, యెషయా 6-8

(3) ప్రస్తుత లోక సామ్రాజ్యాలు మరియు వారి పాత్రలు, యెషయా 9-12

c. NIV Study Bible, పే. 1016 చే చేయబడిన 1-12 అధ్యాయాల యొక్క రూపురేఖ

(1) యెషయా 1-6

a) పరిచయము: నిబంధనను త్రోసిపుచ్చినందుకు యూదాకు విరోధంగా ఆరోపణలు, యెషయా 1

b) యూదా మరియు యెరూషలేము యొక్క భౌష్యత్తు శిక్షణ మరియు మహిమ, యెషయా 2-4

i. యెరూషలేము యొక్క భౌష్యత్తు ఆశీర్వాదము (యెషయా 2:1-5)

ii. ప్రభువు యొక్క యూదా శిక్షణ (యెషయా 2:6-4:1)

iii. సీయోను యొక్క పునరుద్ధరణ (యెషయా 4:2-6)

c) జాతి యొక్క తీర్పు మరియు ప్రవాసము (యెషయా 5)

d) యెషయా యొక్క ప్రత్యేక కార్యావర్గము (యెషయా 6)

(2) యెషయా 7-12

a) అరేమియనుల మరియు ఇశ్రాయేలీయుల పొత్తు విషయమై బయపడకుడి అని ఆహాజు హెచ్చరిక (యెషయా 7)

b) యెషయా కుమారుడు మరియు దావీదు కుమారుడు (యెషయా 8:1-9:7)

c) ఇశ్రాయేలీయులకు విరోధంగా తీర్పు (యెషయా 9:8-10:4)

d) అష్షూరు సాంమ్రాజ్యము మరియు దావీదు సంబంధిత రాజ్యము (యెషయా 10:5-12:6)

i. అష్షూరు నాశనము (యెషయా 10:5-34)

ii. దావీదుసంబంధిత రాజు మరియు ఆయన రాజ్యము యొక్క నిర్మాణము (యెషయా 11)

iii. విడుదల కొరకు ఆనంద గీతాలు (యెషయా 12)

IX. ప్రధాన సత్యాలు

A. యెషయా దావీదుసంబంధ నిబంధనకు యూదాను ప్రవాహితము చేశాడు (2 సమూయేలు 7), అయితే ఆయన అబ్రహాము నిబంధన యొక్క అసలు ఉద్దేశ్య వైపుకు కూడా తిరిగి వెళ్ళాడు (ఆది. 12:1-3), ఇది దేవుడు లోకాన్ని ఎన్నుకొనుటకు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (అది., నిర్గ. 19:5-6). యెహోవా యొక్క విశ్వజనీన పరిపాల ఉండే విధానము చూస్తే ఎంత ఆశ్చర్యము. దేవుడు కేవలము ఇశ్రాయేలీయులను మాత్రమే పునరుద్ధరించలేదు కాని లోకమంతటికీ దేవుడు తన విమోచన ప్రణాళికను విస్తరింపజేస్తాడు!

B. యెషయా ప్రత్యేకించి తన కాలములోని మరియు భౌష్యత్తు కాలములోని సంఘటనల కదలికలను ప్రత్యేకించాడు, ఇవి దేవుని యొక్క మెస్సయ ద్వారా (అలాగే మీకా ద్వారా) దావీదు యొక్క రాజ్య పునరుద్ధరణకు దారి తీసే అంశాలను ప్రవచించాడు. ఈ రాజ్యము పరశుద్ధమైనది మరియు విశ్వవ్యాప్తమైనది (మీకా ద్వారా కూడా). ఇవి రెండు యెషయా యొక్క ఏకదేవత్వము, పరిశుద్ధము, విమోచన దేవుని అంశాలు.

C. యెషయా స్పష్టంగా దేవుని ప్రజలు లోకసంబంధ, పతన, మానవ సాధనముల నిరుపయోగాన్ని స్పష్టంగా చూపాడు. విడుదల కేవలము యెహోవానుండి మాత్రమే కలుగుతుంది!

D. యెషయా దేవుని విమోచన ప్రణాళిక యొక్క మూడు శక్తివంతమైన లక్షణాలను బయలుపరచాడు.

1. రాబోవు మెస్సయ
2. శ్రమనొందే సేవకుడుగా ఉన్న మెస్సయ
3. మెస్సయ యొక్క విశ్వవ్యాప్త పరిపాలన

# యెషయా 1

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు*

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని ప్రజల తిరుగుబాటు | | పై విలాసము | | పేరు |
| 1:1-3 | 1:1 | 1:1 | 1:1 | 1:1 |
| (2-3) | యూదా యొక్క దుర్మార్గత | దైవవాక్కుల మొదటి శీర్షిక | దేవుడు తన ప్రజలను | కృతజ్ఞతలేని ప్రజలకు |
| | | | గద్దించుట | విరోధముగా |
| | 1:2-4 | 1:2-31 | 1:2-3 | 1:2-9 |
| | (2-3) | (2-3) | | (2-9) |
| 1:4 | | | 1:4-6 | |
| (4) | (4) | (4) | | |
| 1:5-6 | 1:5-9 | | | |
| (5-6) | (5-6) | (5-6) | | |
| 1:7-9 | | | 1:7-9 | |
| (7-9) | (7-9) | (7-9) | | |
| సంమృద్ధిగల దేవుడు | | | | కపటప్రవర్తనకు విరోధంగా |
| 1:10-15 | 1:10-17 | | 1:10-14 | 1:10-20 |
| (10-15) | (10-11) | (10-17) | | (10) |
| | (12-15) | | | |
| | | | 1:15-17 | |
| | | | | (11-17) |
| 1:16-17 | | | | |
| (16-17) | (16-17) | | | |
| కారణమవుదాము | | | | |
| 1:18-20 | 1:18-20 | | 1:18-20 | |
| (18-20) | (18-20) | (18-20) | | (18-20) |
| సీయోను పాడైపోయింది, | భ్రష్టమైపోయిన పట్టణము | | పాపముతో నిండిన | యెరూషలేము యొక్క |
| విడిపించబడాలి | | | పట్టణము | విలాపము |
| 1:21-23 | 1:21-23 | | 1:21-23 | 1:21-28 |
| (21-23) | (21-23) | (21-23) | | (21) |
| | | | | (22-23) |
| 1:24-26 | 1:24-31 | | 1:24-26 | |
| (24-26) | (24-26) | (24-26) | | (24) |
| | | | | (25) |
| | | | | (26) |
| 1:27-31 | | | 1:27-28 | |
| (27-31) | (27-31) | (27-31) | | (27-28) |
| | | | | పవిత్ర వృక్షాలకు విరోధంగా |
| | | | 1:29-31 | 1:29-31 |
| | | | | (29-31) |

*దైవపేశాలు కానప్పటికి, అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అర్థంచేసుకొని అనుసరించడానికి పేరాగ్రాఫ్లు కీలకము. అధునిక తర్జుమాలు అన్నీ పేరాగ్రాఫ్లుగా విభజించి సంక్షిప్తపరచ బడ్డాయి. ప్రతి పేరాగ్రాఫుకు ఒక కేంద్ర భావము, సత్యము, ఆలోచన ఉంటాయి. ప్రతి భాషాంతరము అంశాలను వాటి వాటి సొంత విధానాలలో సంపూటి కరించుకొన్నాయి. అంశాన్ని నీవు చదివేటప్పుడు, తర్జుమలాలలో ఏది నీ ఉద్దేశ అర్థానికి సరిపోగలదో ప్రశ్నించుకో.

ప్రతి అధ్యాయములోని అంశాలను (పేరాగ్రాఫ్లు) గుర్తించడానికి మొదట బైబిలును తప్పనిసరిగా చదివాలి. తరువాత మన అవగాహనను ఇతర ఆధునిక తర్జుమాలతో పోల్చుకొని చూడాలి. ఎప్పుడైతే అసలు గ్రంథకర్త యొక్క తలంపును తన తార్కిక మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్థము చేసికొంటామో అప్పుడే బైబిల్ని మనము నిజంగా అర్థము చేసికొన్నట్లు. అసలు గ్రంథకర్త ఒకడు మాత్రమే దైవాపేశితుడైనాడు కనుక – మార్చడానికి గాని లేక సవరించడానికి గాని పాఠకులకు అధికారము లేదు. దైవాపేశితాలైన సత్యాలను వారి అనుదిన జీవితాలకు ఆపాదించు కోవలసిన బాధ్యత బైబిలు పాఠకులకు ఉంది.

**సాంకేతిక పదాల, అబ్రివేషన్స్ (పొట్టి పదాలు) అన్నీ పూర్తిగా కింద ఇవ్వబడిన పత్రాలలో ఇవ్వబడ్డాయి, గమనించండి.**

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. ప్రవక్తలు వారి సందేశాన్ని చెప్పడానికి ప్రత్యేకించి మూడు ప్రమాణిక సాదృశ్యపరమైన సాహిత్య నిర్మాణాలను ఉపయోగించారు.
   1. న్యాయస్థాన సంబంధితము (చూ. యెషయా 2,18 వచనాలు)
   2. అంతక్రియల ప్రలాపగీతము (చూ. 24-26 వచనాలు)
   3. మౌఖిక వాగ్దానము

B. 6వ. అధ్యాయంలో యెషయా యొక్క పిలుపు నమోదు చేయబడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. యెషయా 1:1 లో కేవలం క్లుప్త ఉపోద్ఘాతం ఇవ్వబడింది. అయినా, ఈ క్లుప్త ఉపోద్ఘాతం యెషయా యొక్క పరిచర్య కాలము మరియు దాని కాలపరిమితిని గురించి తెలిపింది. స్పష్టంగా కేవలం యెషయా దర్శనాలు, పద్యాలు, బయలుపాట్లు ప్రత్యేకమైన కొన్ని మాత్రమే నమోదుచేయబడ్డాయి, అవి తన పరిచర్య చివరి అంకములోనివి కావచ్చు లేక తన మరణము తరువాత తన అనుచరులవి కాచ్చు. R. K. Harrison ఈ పుస్తకాన్ని ఒక నీతివాక్యాల సంకలనముగా పిలిచాడు.

C. బహుశా 1వ. అధ్యాయం మొత్తం పుస్తకానికి ఒక సంగ్రహ అధ్యాయం కావచ్చు. ఇవే సిద్ధాంతాలు మళ్ళీ మళ్ళీ యెషయా రచనలలో పునరావృతమవుతాయి. ఎక్కువ ప్రధానమైనది ఈ కింది యూదా యొక్క పాపముల దర్శనాలు
   1. బుద్ధిపూర్వక నిబంధన నిరాకరణ
   2. సాంప్రదాయవాదం మరియు ఆరాధనా క్రమాల మీద నమ్మకము
   3. సాంఘిక అసమానతలు
   4. విగ్రహారాధన

ఒకవేళ దేవుడు తన వాక్యానికి విశ్వసనీయుడుగా ఉంటాడో లేదో అనడానికి లేవీకాండము 26 మరియు ద్వితీయోపదేశకాండము 28 ల యొక్క పర్యవసానాలను భరించవలసి ఉంటుంది. బుద్ధిపూర్వక పాపము యొక్క పర్యావసానాలు యెహోవా యొక్క ప్రేమ, జాగ్రత, కాపుదల వాగ్దానాలంత వాస్తవము. అవి ఒక నిబంధనకు రెండు అంచులు!

గుర్తించుకోండి, తీర్పు యొక్క ఉద్దేశ్యము పతనానికి ముందు ఏదేవు వనంలో ఉండినలాంటి దేవునితో సన్నిహిత సహవాసాన్ని పునరుద్ధరించడమే, పతనానికి ముందు ఉండిన దేవుని పోలిక మరియు స్వరూపము పాడైపోయింది!

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 1:1-3**

**1 ఉజ్జియా యోతాము ఆహాజు హిజ్కియాయను యూదారాజుల దినములలో యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడగు యెషయాకు కలిగిన దర్శనము.**

**2 యెహోవా మాటలాడుచున్నాడు,**
**ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవియొగ్గుము;**
**నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని,**
**వారు నామీద తిరుగబడియున్నారు.**
**3 ఎద్దు తన కామందు నెరుగును,**
**గాడిద సొంతవాని దొడ్డి తెలిసికొనును,**
**ఇశ్రాయేలుకు తెలివిలేదు,**
**నా జనులు యోచింపరు.**

**1:1 "దర్శనము"** ఈ పదము (BDB 302) ''బయలుపాటు సందేశము'' అనే భావంతో ఉపయోగింపబడింది (చూ. యెషయా 29:7; మీకా 3:6). ''దర్శనాలు'' మరియు ''కలలు'' అనే పదాలు యెషయా 29:7 లో సమాంతర పదాలు (చూ. దాని. 7:1). సహజంగా కలలు రాత్రులందు, దర్శనాలు పగలు మరియు రాత్రులందు వస్తాయి. ఇవి దేవుడు సాదృశ్యాలు, జాతీయతలు, భౌతిక గుర్తులు ద్వారా తన ప్రత్యేక బయలుపాట్లను తెలియజెప్పడానికి ఒక ప్రత్యామ్నాయ మనస్సాక్షి స్థితిలోనికి తీసికొని వెళ్ళడంలా ఉన్నాయి. ఈ సత్యాలు దేవునివే కాని మానవుని కావు. బహుశా యెషయా ఈ సందేశాలను రూపొందించి ఉండచ్చు కాని అంశాలు మాత్రము దేవుని నుండి వచ్చినవే! ఆత్మేప్రేరణను గురించి వివరించడము కష్టము కాని ఫలితాలు మాత్రమే దైవితము, అధికారపూర్వక సందేశము.

ఇక్కడ, ఈ ప్రారంభ వచనములో, ఈ పదము యెషయా యొక్క సందేశాలకు పెట్టబడిన ఒక పేరు వలె ఉపయోగింపబడింది (చూ. యెషయా 2:1; 13:1; ఆమోసు 1:1; మీకా 1:1; హబ. 1:1).

▣ **"యెషయా"** ఈ పేరు (BDB 447) కు అర్థము ''యెహోవా కాపాడును'' లేక ''రక్షణ యోహోవాదే'' (ఇక్కడ క్రియ లేదు). హెబ్రీ పేరు చివరిలో ''iah'' వస్తే ఇది రాజత్వమును తెలియపరచి, మరియు దేవుని నిబంధనపేరు యెహోవాను సూచిస్తున్నది (నిర్గ. 3:14).

ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు (SPECIAL TOPIC: THE NAMES FOR DEITY)

**ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు**

A. *El* (BDB 42, KB 48)

1. దైవానికి జాతీయ పురాతన పదము యొక్క అసలు అర్థము ఏంటో తెలియదు. అయితే చాలా మంది పండితులు ఇది ''స్థిరంగా ఉన్న'' లేక అకాడియన్ ''శక్తిమంతమైన'' అనే అర్థానిచ్చే అకాడియన్ మూలము నుండి వచ్చిందని నమ్ముతారు (చూ. ఆ.కా. 17:1; సంఖ్యా. 23:19; ద్వితీ. 7:21; కీర్త. 50:1).
2. కనానీయుల దేవతాగణములో ఉన్నత దేవుని పేరు *El* (రాస్ శమ్రా పాఠ్యాలు)
3. బైబిల్లో *El* అనే పదం ఇతర పదాలతో కలిపబడలేదు. ఈ కలయికలు దేవుని లక్షణాలను చెప్పుటకు విధానాలుగా మారాయి.
    a. *El-Elyon* (ఉన్నతమైన దేవుడు, BDB 42& 751 II), ఆ.కా. 14:18-22; ద్వితీ. 32:8; యెషయా 14:14
    b. *El-Roi* (''చూస్తున్న దేవుడు'' లేక తన్ను తాను బయలుపరచుకొనే దేవుడు,'' BDB 42 & 909), ఆ.కా. 16:13
    c. *El-Shaddai* (''సర్వశక్తిగల దేవుడు'' లేక ''సర్వకనికరముగల దేవుడు'' లేక ''పర్వతాల దేవుడు'' BDB 42 & 994), ఆ.కా. 17:1; 35:11; 43:14; 49:25; నిర్గ. 6:3
    d. *El-Olam* (నిత్యుడైన దేవుడు, BDB 42 &761), ఆ.కా. 21:33. ఈ పదము వేదాంత పరంగా దేవుడు దావీదుకు చేసిన వాగ్దానముతో జతచేయబడింది, II సమూ. 7:13,16
**1:18-20 "రండి మన వివాదము తీర్చుకొందము"** ప్రవక్త ఒక ''కోర్టు దృశ్యాము'' యొక్క సాహిత్య సాదృశ్యాన్ని (అది., యెహోవా తన ప్రజలతో విడాకులు తీసికొంటున్నాడు) ఒక వ్యక్తిగత బాధ్యత మరియు దాన్ని పర్యవసానాల సందేశాన్ని అందించడానికి ఉపయోగించాడు! ఈ న్యాయస్థాన ప్రక్రియ కొనసాగుతూనే ఉంది.

ఒకవేళ తన ప్రజలు మారుమనస్సు పొంది, విధేయించినట్లైతే యెహోవా వారిని క్షమించిడానికి సిద్ధంగా ఉన్నాడు! ఒకవేళ వారు నిరాకరిస్తే, నిబంధన అవిధేయత పర్యవసానాలు వస్తాయి (చూ. లేవీకాండము 26; ద్వితీయోపదేశ కాండము 28).

యూదా కొరకు దేవుని యొక్క ఆహ్వానము దైవిక న్యాయాధిపతి సంబాషణకు రెండు క్రియలు తెలియపరచబడ్డాయి.

1. రండి (అసలు అర్థం, ''నడవండి,'' ''వెళ్ళండి''), BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము
2. మన వివాదము తీర్చుకొందుము, BDB 406, KB 410, *Niphal* ఉద్బోధకము, చూ. యోబు 23:7

వారు తగిన విధంగా స్పందించిన (అది., సమ్మతి మరియు విధేయత, 19వ. వచనము) ఫలితాన్ని (మొదట ''యెడల'' పదము, 19వ. వచనము) గమనించండి.

1. పాపములు క్షమించపబడ్డాయి (కెంపువలె ఎఱ్ఱనివైనను తెల్లని వగును)
2. పాపములు క్షమించబడ్డాయి (ఎఱ్ఱనివైనను హిమము వలె తెల్లనివగును)
3. **భూమి యొక్క మంచిపదార్థములను అనుభవింతురు**

వారు తిరస్కరిస్తే (BDB 549, KB 540, *Piel* అసంపూర్ణము) ఫలితము (2వ. ''యెడల'' పదము) మరియు తిరుగబడితే ((BDB 598, KB 632, *Qal* సంపూర్ణము) ఫలితాన్ని గమనించండి. వారు కబళింపబడుతారు ((BDB 37, KB 46, *Qal* సకర్మక అసంపూర్ణము).

సర్వశక్తిమంతుడైన దేవుడు తన నిబంధన ప్రజలను తగిన విధంగా స్పందించమని పిలుపును ఇవ్వడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తున్నది. ఇదే ముందుగా నిర్ణయించడం మరియు ఐచ్చిక స్వేచ్ఛ యొక్క మర్మము. రెండు కూడా వాస్తవాలే. అవి దేవునిచే ప్రారంభించబడన నిబంధన సంబంధము మరియు తన ప్రజల భాగమైన ఆవశ్యక స్పందన యొక్క ప్రాథమిక మౌళిఖాన్ని రూపొందిస్తున్నాయి. ఆదికాండము 1-2 యొక్క లోన సహవాసము విమోచింపబడ్డ, నిబంధన సంబంధాలలో పునరుద్ధరింపబడింది. పతనము యొక్క ప్రభావము తల్లక్రిందులైంది (సమయం లోపలే). 1:19 లోని ప్రత్యేక అంశము: నిబంధన చూడుము.

▣ **"మీ పాపములు కెంపువలె ఎఱ్ఱనివైనను"** గుర్తుంచుకోండి, పూర్వకాలములో అద్దకము చేయబడిన వస్తువులు రంగు మారదు (అది., వారికి అప్పటిలో బ్లీచ్ లేదు). దేవుని క్షమాపణ (మరియు జ్ఞాపకము చేసికోకపోవడం) ఒక అద్భుతమైన విషయం అయినా సాధ్యమైన విషయమే (చూ. కీర్త. 103:11-14; యెషయా 38:17; 43:25; 44:22; మీకా 7:19)! ఆయన ఒకసారి క్షమిస్తే, మళ్ళీ జ్ఞాపకము తెచ్చుకోడు! ఆహా!

పాపములకు సాదృశ్యమైన **ఎరుపు రంగు** ఇంతకు మునుపు 15వ. వచనములోని ''మీ చేతులు రక్తముతో నిండి ఉన్నవి'' నుండి వచ్చి ఉండచ్చు.

**1:19** ఇక్కడ 19వ. వచనము ''మీరు విధేయించి నా మాట వినిన యెడల మంచి పదార్థములు'' (అసలు అర్థం ''భూమి మీద మంచి పదార్థములు భుజింతురు''; క్రియ [BDB 37, KB 46, *Qal* అసంపూర్ణ], దేవుని చిత్తము కొరకు ఉంది) మరియు ఇదే క్రియ 20వ. వచనములో ''కభళింపబడుట'' గా తర్జుమా చేయబడింది (*Qal* సకర్మక అసంపూర్ణము లేక *Pual* అసంపూర్ణము), వారు మారుమనస్సు మరియు విధేయించనట్లైతేల మధ్య పదవిన్యాసమ ఉంది. ఇక్కడ నిబంధన ఆశీర్వాదాలు మరియు బాధ్యలు మరియు వారు సంబంధించినట్లు అనే విషయాలు ఉన్నాయి (చూ. లేవీకాండము 26; ద్వితీయోపదేశకాండము 27-29)!

▣ **"మీరు సమ్మతించి విధేయించిన యెడల"** గుర్తుంచుకోండి, పా.ని. లోని నిబంధనలు షరతులు కలిగి మరియు షరతులు లేకుండా, రెండు ఉన్నాయి. దేవుని వాగ్ధానాల మేరకు అవి షరతులు లేనివి, అయితే అవి మానవాళి సమాధానాల మీద షరతు కలిగి ఉన్నాయి (చూ. లూకా 6:46; యాకోబు 2:14-26).

▣

**ప్రత్యేక అంశము: ఒడంబడిక** (SPECIAL TOPIC: COVENANT)

**ప్రత్యేక అంశము: ఒడంబడిక**

ఒడంబడిక అనే ఈ పా.ని. పదమైన *berith* (BDB 136, KB 157) ను నిర్వచించడము అంత సులభమేమి కాదు. హీబ్రూలో దీనికి సరిపోయిన క్రియాపదము లేదు. శబ్దానికి సంబంధించిన నిర్వచనానికి చేసిన ప్రయత్నాలన్ని సరిగా లేవని నిరూపించబడ్డాయి. మంచి అంచనా ఏమెటంటే ''కత్తిరించుటకు'' (BDB 144), ఇది నిబంధనలతో చేరికై ఉన్న జంతు బలిని తెలియజేస్తున్నది (చూ. ఆది. 15:10,17). ఏది ఏమైనా దీనికున్న కీలకమైన స్థానాన్ని బట్టి పండితులు దీని ప్రయోజనాత్మక అర్థాన్ని నిర్ణయించుటకు పరిశోధించవలసి వచ్చింది.

తన మానవ సృష్టితో ఉన్న ఒకే ఒక సత్య దేవుని యొక్క (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము) వ్యవహారానికి సాధనముగా ఈ ఒడంబడిక ఉంది. ఒడంబడిక, సంధి, లేక అంగీకారము యొక్క సంకల్పము బైబిలు ఆవిష్కరణను అర్థము చేసికొనడానకి ఎంతో కీలకము. ఒడంబడిక సంకల్పములో దేవుని సౌరభౌమత్వము మరియు మానవ స్వేచ్ఛా ఇష్టాల మధ్య ఉన్న ఉద్రిక్తను స్పష్టముగా చూడవచ్చు. కొన్ని ఒడంబడికలు మాత్రము ప్రత్యేకించి దేవుని లక్షణాలను, కార్యాలను అధారము చేసికొని ఉన్నాయి.

1. సృష్టి (చూ. ఆదికాండము 1-2)
2. నోవాహు పరి రక్షణ మరియు వాగ్ధానము (చూ. ఆదికాండము 6-9)
3. అబ్రహాము పిలుపు (చూ. ఆదికాండము 12)
4. అబ్రహాముతో నిబంధన (చూ. ఆదికాండము 15)

ఏది ఎట్లున్నా, ప్రతి స్పందనను అడగడమే ఒడంబడిక యొక్క సహజలక్షణము.

1. విశ్వాసముచే ఏదేను వన మధ్యలో ఉన్న పండు తినకుండా ఆదాము దేవునికి విధేయించాలి
2. విశ్వాసము చేత అబ్రహాము కుటుంబాన్ని విడిచి, దేవుని అనుసరించి, రాబోవు తరాలమీద నమ్మిక ఉంచాలి

3. విశ్వాసము చేత నోవాహు నీళ్ళులేని చోట బ్రహ్మాండమైన నౌక నిర్మించి జంతువులనన్నింటిని సమీకరించాలి
4. విశ్వాసము చేత మోషే ఇశ్రాయేలీయులనందరిని ఐగుప్తు నుండి సీనాయి పర్వతానికి తీసుకొచ్చి ఆశీర్వాదాలు మరియు శాపాలతో కూడిన సాంఘిక, మత ప్రత్యేక మార్గదర్శకాలను తీసికోవాలి (చూ. ద్వితీయోపదేశకాండము 27-28)

ఇదే ఉద్రిక్తత మానవాళితో దేవునికున్న సంబంధాల విషయమై ''క్రొత్త ఒడంబడిక'' (చూ. యిర్మీయా 31:31-34; హెబ్రీ. 7:22; 8:6,8,13; 9:15; 12:24). ను సంబోధించులో చోటు చేసికొంది. యెహెజ్కేలు 36:27-37 తో యెహిజ్కేలు 18 (యెహోవా యొక్క కార్యము) ను పోల్చిచూచినప్పుడు ఈ ఉద్రిక్తత స్పష్టముగా కనిపిస్తుంది. ఒడంబడిక దేవుని కృపాకార్యము మీద ఆధారపడినదా లేక మానవ పరిపాలిత ప్రతిస్పందన పైన ఆధారపడినదా? క్రొత్త పాత నిబంధనలలో ఉన్న దహించే సమస్య ఇది. రెండింటి గురి ఒకటే:

1. ఆదికాండము 3లో పతనమైన దేవుని సహవాసాన్ని పునరుద్ధరణ
2. దేవుని లక్షణాలను కలిగి ఉన్న నీతి మంతులైన ప్రజలను నిర్మించడము.

అంగీకారము అనే మానవ క్రియను సాధనముగా చేసి యిర్మయా 31:31-31లో ఉన్న క్రొత్త ఒడంబడికర ఈ ఉద్రిక్తతను తీసేసింది. బాహ్య ధర్మశాస్త్రానికి బదులు ఆంతర్య ఆశ దేవుని ధర్మశాస్త్రముగా మారింది. దైవిక, నీతిమంతులైన ప్రజలయొక్క గురి ఎప్పటిలాగే ఉంది కాని పద్ధతి మారింది. పతనమైన మానవాళి దేవుని స్వరూపాన్ని ప్రతిబింబించుటకు వారంతట వారు సరిపోరని నిరూపింపబడింది. సమస్య దేవుని ఒడంబడిక కాదు కాని మానవుని పాప స్వభావము, బలహీనత (చూ. ఆదికాండము 3; రోమా 7; గలతీ. 3).

పా.ని. లోని నిబద్ధత మరియు నిబద్ధత లేని ఒడంబడికల మధ్య ఉన్న ఉద్రిక్తతలు క్రొ.ని.లోనూ అలాగే ఉన్నాయి. యేసు క్రీస్తు పూర్తిగావించిన పనిని బట్టి రక్షణ పూర్తిగా ఉచితము అయితే మానవునికి పశ్చాత్తాపము, విశ్వాసము అవసరమై ఉన్నాయి (ప్రధమంగానూ, కొనసాగింపులోనూ, ప్రత్యేక అంశము: క్రొ.ని యందు విశ్వాసము చూడుము). యేసు విశ్వాసులతో తన క్రొత్త సంబంధాన్ని ''ఒక క్రొత్త నిబంధన'' అని పిలుస్తున్నాడు (చూ. మత్తయి. 26:28; మార్కు 14:24; లూకా 22:20; 1 కొరింథీ. 11:25). ఇది రెండు విధాలైన తప్పని సరైన పరిశుద్ధతను (ప్రక్షాళన) మరియు ఆమోదాన్నిసూచించే వ్యాఖ్యలు గాను చట్టబద్ధమైన ప్రకటన మరియు క్రీస్తు సారూప్యములోనికి పిలుపుగాను (చూ. మత్తయి. 5:48; రోమా 8:29-30; 2 Cor. 3:18; 7:1; గలతీ. 4:19; ఎఫెసీ. 1:4; 4:13; 1 థెస్స. 3:13; 4:3,7; 5:23; 1 పేతురు 1:15), మరియు స్వీకరణకు ఒక సూచనకరమైనే వ్యాఖ్య (రోమీయులకు 4) మరియు పరిశుద్ధతకు ఒక ప్రార్ధనార్ధక (మత్తయి 5:48) పిలుపుగా ఉంది! విశ్వాసులు వారి సొంత పనులను ద్వారా రక్షింపబడరు, అయితే విధేయించడమును బట్టి రక్షింపబడుదురు (ఎఫెసీ. 2:8-10; 2 కొరింథీ. 3:5-6). దైవిక జీవితము రక్షింపబడినందులకు ఋజువు, రక్షణకు సాధనము కాదు (అది., యాకోబు మరియు 1 యోహాను). ఏది ఎట్లున్న, నిత్యజీవితానికి గమనింపదగ్గ లక్షణాలు ఉంటాయి! హీబ్రూలో ఈ ఉద్రిక్తతను స్పష్టముగా చూడవచ్చు (ప్రత్యేక అంశము: మతత్యాగము చూడుము).

Copyright © 2014 Bible Lessons International

**1:20 ''యెహోవా యీలాగుననే సెలవిచ్చియున్నాడు''** దేవుని వాక్యము ఒట్టిదిగా వెళ్ళదు (చూ. యెషయా 24:3; 25:8; 40:8; 55:10-11; మత్తయి 5:18; 24:35; లూకా 16:17)!

1. మారని దేవుని లక్షణాలు
2. దేవుని కనికరమైన స్వభావము
3. తన వాగ్ధానాల యొక్క విశ్వసనీయత
4. తన బయలుపాటు యొక్క నిశ్చియిత

**NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 1:21-23**

**21అయ్యో, నమ్మకమైన నగరము వేశ్య ఆయెనే!**

**అది న్యాయముతో నిండియుండెను**

**నీతి దానిలో నివసించెను**

**ఇప్పుడైతే నరహంతకులు దానిలో కాపురమున్నారు.**

**[22]నీ వెండి మష్టాయెను,**

**నీ ద్రాక్షారసము నీళ్లతో కలిసి  చెడిపోయెను.**

**[23]నీ అధికారులు ద్రోహులు దొంగల సహవాసులు**

**వారందరు లంచము కోరుదురు**

**బహుమానములకొరకు  కనిపెట్టుదురు**

**తండ్రిలేనివారిపక్షమున న్యాయము తీర్చరు,**

**విధవ రాండ్ర వ్యాజ్యెము విచారించరు**

**1:21-23** ఈ పాఠ్యభాగము యెహోవా తన నామమును నివసింపజేసిన యెషయా కాలములోని ప్రత్యేక స్థలము యెరూషలేమును గురించి చెపుతున్నది (ద్వితీ. 12:5,11,14).  ఇది అవిశ్వాసిగా మారి, నిబంధన ఒడంబడికలను నెరవేర్చలేక పోయింది (చూ. 23వ. వచనము).  ఈ భాగము హెబ్రీయుల విలాప పద్యాలు లేక తాళాలకు పెట్టింది పేరుగా ఉంది, ఇది మరొక సహజ ప్రవచన సాహిత్య సాధనము (అది., అంతిమక్రియల ప్రలాప గీతాలు).

దాని నిబంధన ఉలంఘులను గమనించండి

1. హంతకులు (చూ. నిర్గ. 20:13, కుట్రపన్ని, కావాలనే ప్రాణాలు తీసేవారు, BDB 953, KB 1283, చూ. యిర్మీయా 7:9; హోషియా 4:2)
2. తిరుగుబాటుచేసే నాయకులు
3. దొంగలతో చేతులుకలుపుతున్న నాయకులు
4. లంచగొండిదారులు (చూ. 5:23; నిర్గ. 23:6,8; ద్వితీ. 16:19; 1 సమూ. 8:3; కీర్త. 26:10; ఆమోసు 5:12; మీకా 3:11; 7:3)
5. పారితోషకాలు లాగుకొనిపోయేవారు
6. అనాథులను ఆదరించని వారు
7. విధవరాండ్రకు సహాయపడిని వారు (చూ. నిర్గ. 22:21-24; యిర్మీయా 5:28; 7:6; 22:3; యెహె. 22:7; జకర్యా 7:10)

ఇవి ద్వితీయోపదేశకాండములో సంగ్రహించి చెప్పిన మోషే నిబంధన యొక్క ఉల్లంఘాలు.  ఈ సందర్భములో యూదా తన విగ్రహారాధనను బట్టి కాక నిబంధన ఉల్లంఘనల విషయమై ఖండింబడడాన్ని గమనించండి (కనానీయుల సాఫల్యత ఆరాధనను తెలియజేస్తున్న 21వ. వచనములోని ''వేశ్య'' అనే పదము తప్ప).

**1:21 "నమ్మకమైన"** 7:4-9లోని ప్రత్యేక అంశము: పా.ని. లోని విశ్వాసము, ఆధారపడడం, నమ్మకము మరియు విశ్వసనీయత చూడుము.

**1:22** ఇవి యూదా యొక్క అవినీతి మోసాలకు చెప్పబడిన రెండు సాదృశ్యాలు.  మొదటిట్లో అది స్వచ్ఛంగా ఉండేది, కాని ఆ తరువాత ఇది తన సొంత ప్రాధాన్యతలు మరియు కార్యాల ద్వారా మోసపూరితమైపోయింది.

▣

**NASB** **''మద్యపానము''**

**NKJV, NRSV,**
**TEV, NJB** **''ద్రాక్షరసము''**

ఇది ద్రాక్షరసానికి ఉపయోగించే సహజ పదము కాదు (కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము). ఈ ఏకవచన స్త్రీలింగము ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది. అకాడియను లోని మూలపదముతో సహజాత సంబంధమును బట్టి ఇది బహుశా బీరు, నీళ్ళు కలిపి పలుచన చేసిన బీరును సూచిస్తుండవచ్చు (పాడుచేసిన).

**ప్రత్యేక అంశము: మద్యము, మద్యపానము పట్ల బైబిలు వైఖిరి (**SPECIAL TOPIC: BIBLICAL ATTITUDES TOWARD ALCOHOL AND ALCOHOL ABUSE)

**ప్రత్యేక అంశము: మద్యము, మద్యపానము పట్ల బైబిలు వైఖిరి**

I. బైబిలు షరతులు

A. పాత నిబంధన

1. *Yayin* – ఇది ద్రాక్షారసమునకు (BDB 406), 141 సార్లు వాడబడిన ఒక సామాన్య పదము. ఇది హీబ్రూ మూలమునుండి రాలేదు గనుక దీని శబ్ద లక్షణము ఏంటో ఖచ్చితముగా చెప్పలేము. దీని అర్థము పులియబెట్టిన పళ్ళ రసమని, మామూలుగా ద్రాక్షాపళ్ళ రసము. ఇదే రకమైన వాక్యభాగాలు ఆ.కా. 9:21; నిర్గ. 29:40; సంఖ్యా. 15:5,10 లలో కూడా ఉన్నాయి.
2. *Tirosh* – ఇది ''క్రొత్త ద్రాక్షారసము'' (BDB 440). తూర్పు ప్రాంతాల సమీపములో వాతావరణ కారణాన రసాన్ని తీసిన ఆరు గంటలకే పులియబెట్టడము ప్రారంభిస్తారు. పులియబెట్టే క్రమము లోనే ఈ పదము వైన్ ను సూచిస్తుంది. కొన్ని ఇలాంటి వాక్యభాగాలు ద్వితీ. 12:17; 18:4; యెషయా 62:8-9; హోషేయా 4:11 లలో చూడవచ్చు.
3. *Asis* – ఇది స్పష్టమైన మత్తు పానీయము (''తియ్యటి వైన్'', BDB 779, ఉదా. యోవేలు 1:5; యెషయా 49:26).
4. *Sekar* – ఇది ''ఘాటైన మత్తుపానీయము'' (BDB 1016). ''తాగుడు'' లేక ''తాగుబోతు'' లో హీబ్రూ మూలార్థము వాడబడింది. మరంత ఎక్కువ మత్తుగా ఉండడానికి దీనిని మరేదో కలపబడింది. *yayin* లాంటిదే ఇది (చూ. సామె. 20:1; 31:6; యెషయా 28:7).

B. క్రొత్తనిబంధన

1. *Oinos* – *yayin* కు గ్రీకు సమాంతర పదము ఇది
2. *Neos oinos* (క్రొత్త ద్రాక్షరసము) – *tirosh* కు గ్రీకు సమాంతర పదము ఇది (చూ. మార్కు 2:22).
3. *Gleuchos vinos* (తియ్యటి ద్రాక్షరసము, *asis*) – పులియబెట్టేటప్పుడు తొలి దశలు (చూ. అ.కా. 2:13).

II. బైబిలుసంబంధిత ప్రయోగాలు

A. పాతనిబంధన

1. ద్రాక్షారసము దేవుడిచ్చిన కానుక (ఆ.కా. 27:28; కీర్త. 104: 14-15; విలా. 9:7; హోషేయా 2:8-9; యోవేలు 2:24; ఆమోసు 9:13; జకర్యా 10:7).
2. ఇది బలియర్పణలో ఒక భాగము (నిర్గ. 29:40; లేవీ. 23:13; సంఖ్యా. 15:7,10; 28:14; ద్వితీ. 14:26; న్యాయ. 9:13).
3. మందుగా వాడబడిన ద్రాక్షారసము (2 సమూ. 16:2; సామె. 31:6-7).
4. ద్రాక్షారసము నిజమైన సమస్య కాగలదు (నోవాహు – ఆ.కా. 9:21; లోతు – ఆ.కా. 19:33,35; సమ్సోను – న్యాయ. 16:19; నాబాలు – 1 సమూ. 25:36; ఊరియా – 2 సమూ. 11:13; అమ్నోను – 2 సమూ. 13:28;

ఏలా – 1 రాజులు 16:9; బెన్హదదు – 1 రాజులు 20:12; పరిపాలకులు – ఆమోసు 6:6; మరియు స్త్రీలు – ఆమోసు 4).

5. ద్రాక్షారసము వెక్కిరింతల పాలుచేయును (సామె. 20:1; 23:29-35; 31:4-5; యెషయా 5:11,22; 19:14; 28:7-8; హోషియా 4:11).
6. కొన్ని రకాల ద్రాక్షారసము నిషేదించబడినది (విధిని నిర్వహిస్తున్న యాజకులకు, లేవీ. 10:9; యెహెజ్కేలు 44:21; నజరేయులకు, సంఖ్యా. 6; పరిపాలకులకు, సామె. 31:4-5; యెషయా 56:11-12; హోషియా 7:5).
7. పరలోకములో ద్రాక్షరసము వాడబడుతుంది (ఆమోసు 9:13; యోవేలు 3:18; జకర్యా 9:17).

B. బైబిలాంతరము

1. పరిమితమైన ద్రాక్షరసము చాలా సహాయకారి (విలా. 31:27-30).
2. ''మందులన్నిటి కంటే ద్రాక్షరసము ఉన్నతమైనది, ద్రాక్షరసము లేనప్పుడు మందుల అవసరత ఉంటుంది'' (BB 58b) అని రబ్బీలు అంటారు.

C. క్రొత్తనిబంధన

1. యేసు చాలా నీళ్ళను ద్రాక్షారసముగా మార్చాడు (యోహాను 2:1-11)
2. యేసు ద్రాక్షరసాన్ని త్రాగాడు (మత్తయి 11:18-19; లూకా 7:33-34; 22:17 సగం).
3. పెంతుకోస్తు దినమున పేతురు ''క్రొత్త ద్రాక్షరసము'' త్రాగి మత్తుడైయ్యాడని నిందించబడ్డాడు (అ.కా. 2:13).
4. ద్రాక్షారసము మందుగా వాడబడినది (మార్కు 15:23; లూకా 10:34; 1 తిమోతి 5:23).
5. నాయకులు దుర్వినియోగము చేయకూడదు. దీని అర్ధము పూర్తిగా మద్యము ఆపేయాలని కాదు (1 తిమోతి 3:3,8; తీతు 1:7; 2:3; 1 పేతురు 4:3).
6. పరలోకములొ ద్రాక్షరసము వాడబడుతుంది (మత్తయి 22:1 సగం; ప్రకటన 19:9).
7. మద్యపానము శోచనీయము (మత్తయి 24:49; లూకా 12:45; 21:34; 1 కొరింథీ. 5:11-13; 6:10; గలతీ. 5:21; 1 పేతురు 4:3; రోమా 13:13-14).

III. ఆధ్యాత్మిక సిద్ధాంతాల అంతర్దృష్టి

A. న్యాయశాస్త్రముతోని ఉద్రిక్తత

1. ద్రాక్షారసము దేవుడిచ్చిన కానుక
2. త్రాగుబోతుతనము ఒక పెద్ద సమస్య
3. కొన్ని ఆచారాలలో ఉన్న విశ్వాసులు సువార్త నిమిత్తము వారి స్వేచ్ఛను పరిమితము చేసికోవసి వస్తుంది (మత్తయి 15:1-20; మార్కు 7:1-23; 1 కొరింథీయులకు 8-10; రోమా 14).

B. ఇవ్వబడిన హద్దులను మీరాలనుకొనే నైజము

1. మంచి వాటికన్నిటికి దేవుడే ఆధారము
   a. ఆహారము - మార్కు 7:19; లూకా 11:44; 1 కొరింథీ. 10:25-26
   b. అన్ని పవిత్రమైనవి - రోమా. 14:14,20; 1 తిమోతి 4:4
   c. అన్ని న్యాయమైనవి – 1 కొరింథీ. 6:12; 10:23
   d. అన్ని స్వచ్ఛమైనవి – తీతు 1:15

2. దేవుడిచ్చిన పరిమితులను దాటి పడిపోయిన లోకము దేవుని బహుమానాలన్ని దుర్వినియోగపరచింది.

C. అక్రమము మనలో ఉంది, వస్తువులలో కాదు. భౌతిక సృష్టిలో దుష్టత్వము లేదు (చూ. పైనున్న B. 1 చూడుము).

IV. మొదటి శతాబ్ధములోని యూదుల ఆచారాలు, పులియబెట్టు విధానాలు

A. దాదాపు ద్రాక్షపళ్ళు వత్తిన 6 గంటల వెంటనే పులియబెట్టడము ప్రారంభమవుతుంది.

B. పైభాగాన కొంత నురుగు వస్తే (పులిసినట్లు గుర్తు) ద్రాక్షరాసము పదవ వంతు (Ma aseroth 1:7) తయారైనట్లు యూదా ఆచారము చెప్పుతుంది. దీనిని ''క్రొత్త ద్రాక్షారసము'' లేక ''తియ్యటి ద్రాక్షారసము'' అని పిలుస్తారు.

C. ఒక వారము తరువాత పులిసే ప్రాధమిక దశ పూర్తి అవుతుంది.

D. పులిసే రెండవ పూర్తవడానికి 40 రోజులు అవుతుంది. ఈ స్థాయిలో దీనిని ''పాత ద్రాక్షారసము''గా పరిగణిస్తారు. ధీనిని బలిపీఠము దగ్గర ఇవ్వవచ్చు (Edhuyyoth 6:1).

E. మడ్డితోనే నిలువ ఉంచిన ద్రాక్షారసము (పాత ద్రాక్షారసము) మంచిదని అనుకొంటారు, కాని దీనిని ఉపయోగించక ముందు బాగా వడగట్టాలి.

F. మంచి ద్రాక్షారనముగా పరిగణించడానికి సహజముగా ఒక సంవత్సరము పులియబెట్టాలి. మూడు సంవత్సరాల తరువాత దీనిని ఎంతకాలమైనా సురక్షితంగా నిలువ ఉంచవచ్చు. దీనిని ''పాతద్రాక్షరసము'' అని పిలిచేవారు మరియు దీనిని నీటిలో కలుపుకొని ఉపయోగించుకోవాలి.

G. ఒక 100 సంవత్సారాల నుండే సూక్ష్మక్రియనాశన క్రియ వాతావరణము మరియు రసాయినిక సంకలితముల ద్వారా పులియనీయకుండా చేయగలిగారు. పురాతన ప్రపంచములో సహజముగా పులవడాన్ని ఆపలేని పరిస్థితి ఉండేది.

V. ముగింపు వ్యాఖ్యలు

A. యేసును, మొదటి శతాబ్ధ యూదతత్వము/క్రైస్తవ ఆచారాలను తక్కువ చేయనీయకుండా నీ అనుభవాన్ని, మత సిద్ధాంతాలను, బైబిలు విశ్లేషణలను జాగ్రత్త చేసికో. అవి పూర్తి అవరోధాలు కావు అన్నది స్పష్టము.

B. సాంఘికంగా మద్యపానము సేవించుటను నేను సమర్ధించుట లేదు. అయితే చాలా మంది ఈ విషయములో బైబిలు చెప్పినదాన్ని ఎక్కువచేసి చెప్పారు. ఇప్పుడైతే ఆచార/మత శాఖల పక్షపాతముగా ఉన్నత నీతి ఉంటుందని ఆరోపిస్తున్నారు.

C. నావరకైతే, రోమా 14, 1 కొరింథీ. 8-10 తోటి విశ్వాసుల మీద ఉన్న ప్రేమ, మర్యాదల ఆధారితముగా మన ఆచారలలో సువార్త వ్యాపించాలనే అంతదృష్టిని, మార్గదర్శకత్వాన్ని ఇచ్చాయి. అంతేగాని వ్యక్తిగత స్వేచ్ఛ లేక నిర్ణయముతో కూడిన విమర్శలతో కాదు. ఒకవేళ బైబిలు ఒకటే విశ్వాసానికి, ఆచరణకు ఆధారమైతే, బహుశా మనమందరము ఈ విషయమై తిరిగి ఆలోచించవలసి ఉంది.

D. ఒకవేళ దేవుని చిత్తమైనట్లు పూర్తిగా దీనిని విడిచిపెట్టితే, మనము యేసును గురించి ఏమి భావిస్తున్నాము అలాగే ఆధునిక ఆచారాలతో క్రమముగా ద్రాక్షారసాన్ని సేవించే వారి విషయము ఏమని భావిస్తున్నాము (ఉదా: ఐగుప్తు, ఇశ్రాయేలు, అర్జెంటైనా).

Copyright © 2014 Bible Lessons International

**1:23**
**NASB, NKJV,**
**LXX, Peshitha ''పారితోషకాలు''**

**NRSV, TEV,**

**REB** **''బహుమానాలు''**

**NJB** **''కానుకలు''**

ఈ పదము (BDB 1024) పా.ని. లో ఇక్కడ మాత్రమే వచ్చింది. దీని అర్ధము ''పారితోషకము'' లేక ''లంచము'' (మునుపటి వాక్యములో ఇది లంచానికి [BDB 1005] కు సమానముగా ఉంది) అని BDB చెపుతున్నది. ప్రధాన మూలార్థము బహుశా (1) *shalom* (BDB 1024), ''శాంతి'', ''ఆరోగ్యము'', ''పూర్ణత్వము,'' లేక (2) ''బదుగా ఇవ్వడం'' (BDB 1024, చూ. 59:18; NIDOTTE, వా. 4, పే. 143) కు సంబంధించి ఉండచ్చు. యెరూషలేములో కేవలము దుష్టులకు, సంపన్నులకు, సమాజములో బలమున్న వారికి మాత్రమే సమాధానము ఉండేది.

**NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 1:24-26**

**24కావున ప్రభువును ఇశ్రాయేలుయొక్క బలిష్ఠుడను**
**సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగున అనుకొనుచున్నాడు**
**ఆహా, నా శత్రువులనుగూర్చి నేనికను ఆయాసపడను**
**నా విరోధులమీద నేను పగ తీర్చుకొందును.**
**25నా హస్తము నీమీద పెట్టి క్షారము వేసి**
**నీ మష్టును నిర్మలము చేసి**
**నీలో కలిపిన తగరమంతయు తీసి వేసెదను.**
**26మొదటనుండినట్లు నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను**
**ఆదిలోనుండినట్లు నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను**
**అప్పుడు నీతిగల పట్టణమనియు**
**నమ్మకమైన నగరమనియు నీకు పేరు పెట్టబడును.**

**1:24-26** దుష్టుల నాయకత్వానికి తీర్పు ఇచ్చిన తరువాత తన ప్రజలను (చూ. 26వ. వచనము) పునరుద్ధరించడానికి యెహోవా యొక్క ప్రణాళికలను గురించి మాట్లాడుతున్నాడు.

1. **''నా శత్రువులనుగూర్చి నేనికను ఆయాసపడను,''** వ. 24, BDB 636, KB 688, *Niphal* అసంపూర్ణము ఒక ఉద్బోదక భావముతో ఉపయోగించబడినది
2. ''నా శత్రువుల మీద నేను పగతీర్చుకొందును'' వ. 24, BDB 667, KB 721, *Niphal* ఉద్బోధకము
3. ''నా హస్తము నీమీద పెట్టి'', వ. 25, BDB 996, KB 1427, *Hiphil* ఉద్బోధకము
4. ''క్షారము వేసి నీ మష్టును నిర్మలము చేసి'' వ. 25, BDB 864, KB 1057, *Qal* అసంపూర్ణము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగింపబడింది
5. ''నీలో కలిపిన తగరమంతయు తీసివేసెదను'' వ. 25, BDB 693, KB 747, *Hiphil* ఉద్బోధకము
6. ''నీకు న్యాయాధిపతులను మరల ఇచ్చెదను'' వ. 26, BDB 996, KB 1427 *Hiphil* ఉద్బోధకము
7. ''నీకు ఆలోచనకర్తలను మరల నియమించెదను'' వ. 26 (#6 లాగే, ఒక క్రియ, రెండు విశేషణలు; వీటిని ప్రవాసకాలానికి సంబంధింపజేసికోవాలి)

తీర్పుయొక్క ఉద్దేశము పునరుద్ధరింపచేయడానికే, గమనించండి (చూ. వ. 27).

**1:24** 24వ. వచనములోని రెండు దైవము యొక్క పేర్లు గమనించండి!

1. -2. ప్రభువు, సైన్యములకు అధిపతి (*adon,* యెహోవా, చూ. కీర్త. 110:1; NIDOTTE, వా. 4, పేజీలు 1297-1298)
3. ఇశ్రాయేలీయుల సర్వశక్తిమంతుడు (చూ. ఆకా. 49:24; కీర్త. 132:2,5; యెషయా 49:26; 60:16)

**1:25-26 "నీ. . .నీకు"** ఈ రెండు వచనాలు యూదా మరియు యెరూషలేము రెండు ముఖ్యపట్టణాలు, అవి ఆర్ధిక, మిలటరీ, మతశక్తుల గొప్పతనము కలిగి ఉన్నప్పటికిని, యెహోవా వాటి అవిశ్వాస్యతలను చెప్పడాన్నికి స్త్రీలింగాన్ని ఉపయోగించాయి.

19 మరియు 20 వచనాలు ఇదే క్రియను భిన్నంగా ఉపయోగించినట్లే, 25 మరియు 26 వచనాలుకూడా అలాగే ఉపయోగించాయి

1. నా హస్తమును నీ మీద పెట్టి, BDB 996, KB 1427, *Hiphil* ఉద్బోధకము
2. నేను పునరుద్ధరింపజేసెదను, BDB 996, KB 1427, *Hiphil* ఉద్బోధకము

ఇది పదము 27వ. వచనములో ''తిరిగివచ్చిన దాని'' (BDB 996, KB 1427, *Qal* సకర్మక అసమాపక క్రియ) అనే పదము దేవుని న్యాయాన్ని మరియు నీతిని పొందిన వాటిని గురించి చెప్పడానికి ఉపయోగింపబడింది.

**1:26 "నమ్మకమైన నగరము"** ఇది 21వ. వచనము యొక్క లేనివి ఉన్నట్లు చెప్పుతున్న వ్యంగ్యార్ధ పదమా? యెరూషలేము ఇప్పుడు ''ఒక వేశ్య'' కాదు, పునరుద్ధరింపబడిన ఒక నమ్మకమైన స్త్రీ (అది., ''పట్టణము'' స్త్రీలింగము). చివరికి ఇది తన పేరుకు తగిన విధంగా యాధార్ధమైనదిగాను, దేవునికి నమ్మకమైనది గాను, ఆయన నిబంధనకు నమ్మకమైనది గాను, ఒకరికొకరు నమ్మకమైనవారుగాను ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 1:27-31**

**27సీయోనుకు న్యాయము చేతను**
**తిరిగి వచ్చిన దాని నివాసులకు నీతిచేతను విమోచనము కలుగును.**
**28అతిక్రమము చేయువారును పాపులును నిశ్శేషముగా నాశనమగుదురు**
**యెహోవాను విసర్జించువారు లయమగుదురు.**
**29మీరు ఇచ్ఛయించిన మస్తకివృక్షమునుగూర్చి వారు సిగ్గుపడుదురు**
**మీకు సంతోషకరములైన తోటలనుగూర్చి మీ ముఖములు ఎఱ్ఱబారును**
**30మీరు ఆకులు వాడు మస్తకివృక్షమువలెను**
**నీరులేని తోటవలెను అగుదురు.**
**31బలవంతులు నారపీచువలె నుందురు,**
**వారి పని అగ్నికణమువలె నుండును**
**ఆర్పువాడెవడును లేక**
**వారును వారి పనియు బొత్తిగా కాలిపోవును.**

**1:27-28** సమాంతరాన్ని గమనించండి

1. 27వ. వచనము, పునరుద్ధరింపబడిన పట్టణము యొక్క ప్రజలు (26వ. వచనము, 3 మరియు 4 వరుసలు) ''న్యాయము'' మరియు ''నీతి'' కు పెట్టింది పేరుగా ఉంటారు
2. 28వ. వచనము, పశ్చాత్తాపము పొందడానికి నిరాకరించిన వారు (తిరగడానికి) ''నాశనమగుదురు'' మరియు ''లయమగుదురు''.

కాబట్టి, 27 మరియు 28 వచనాల మధ్య సమాంతరము ఉంది అయితే వీటి మధ్య విరుద్ధ సమాంతరము ఉంది.

ఇక్కడ 27వ. వచనము గురించిన ఒక ప్రశ్న ఉంది. ఇది దేవుడు ఏమి చేస్తున్నాడు మరియు ఏమి చేయబోతాడు అనే దాన్ని గురించి చెపుతున్నదా లేక నిబంధన విశ్వాసులైన ప్రజలను గురించి మాట్లాడుతున్నదా? సమాధానము ''అవును''. నశించి ఉన్న ప్రజలకు నీతిమంతులైన ప్రజలు తన స్వభావలక్షణాలను ప్రతిబింబించాలని దేవుడు ఆశిస్తున్నాడు. ఈ లక్షణాలు విశేషణము (దేవుడు) మరియు కర్తసంబంధితము (విశ్వాసులు).

**1:29** ఈ వచనము యూదా యొక్క విగ్రహారాధనను గురించి వివరిస్తున్నది. ఇది ఈ క్రింది వాటిని సూచిస్తున్నది

1. స్థానిక పుణ్యస్థలాలలోని *Ba'al, Asherah* ఆరాధన (అది., *Asherah* ఒక బ్రతికుండే చెట్టు లేక చెక్కిన చెక్క ద్వారా దృష్టించబడింది, చూ. 57:5, అలాగే ఇది *Molech* కు చిన్నపిల్లలను బలి ఇచ్చేదాన్ని కూడా ప్రస్తావించింది)
2. పవిత్ర వృక్షాలకు పూజించడం (స్థానిక దేవుళ్ళు, చూ. 65:3; 66:17)
3. పవిత్ర తోటలను పూజించడం, తరచూ ఇది విగ్రహారాధనకు ఒక రహస్య స్థలమునకు సంబంధము కలిగి ఉంటుంది. ANE సాహిత్యములో దేవాలయాలు మరియు ప్రత్యేక తోటలు తరచూ ఒకదానితో ఒకటి సంబంధము కలిగి ఉండేవి.

ఈ పేరాగ్రాఫ్ (27-31 వచనాలు) యూదా సమాజములోని సంపన్న వర్గాల యొక్క విచ్చలివిడి తనము మరియు భౌతికవాదాలను సూచిస్తున్నదని దీనికి చేర్చక తప్పదు. 29వ. వచనములోని ఉదాహరణలు ఆస్తులకు ప్రధాన్యతను (అది., పేదలు, నిరాకరించబడ్డ, బలహీనుల యెడల యెహోవా యొక్క ప్రత్యేకమైన ప్రేమను నిరాకరించుట) సూచిస్తున్నాయి గాని, విగ్రహారాధనను కాదు (అది., యెహోవా యొక్క ప్రత్యేకతను నిరాకరించడం).

అధ్యాయాన్ని చదివి, నిన్ను గురించి నీవు నిర్ణయము తీసికో! వీటిలో ఏదైనా సరే, అది అన్యజనులకు యెహోవా స్వభావలక్షణాలను ప్రతిబింబించే విషయమై తప్పిపోయినట్లే!

**1:30 'వాడిపోవుట''** ఈ క్రియ (BDB 615, KB 663, *Qal* సకర్మక అసమాపక క్రియ) మానవ ఉనికి యొక్క ఆవిరైపోయే లక్షణం కొరకు సాదృశ్యముగా ఉపయోగింపబడింది (చూ. 34:4; 64:6; కీర్త. 90:5-6)

**1:31** అగ్ని తరచూ తీర్పు లేక శుభ్రతకు సంబంధము కలిగి ఉంటుంది (అది., 6:13; యిర్మీయా 4:4; 7:2; ఆమోసు 5:6).

**ప్రత్యేక అంశము: అగ్ని (BDB 77, KB 92) (**SPECIAL TOPIC: FIRE)

**ప్రత్యేక అంశము: అగ్ని (BDB 77, KB 92)**

లేఖనాలలో అగ్నికి ఇటు సానుకూల అటు వ్యతిరేక రెండు అర్థాలు ఉన్నాయి.

A. సానుకూల అర్థాలు

1. వెచ్చదనమిస్తుంది (చూ. యెషయా 44:15; యోహాను 18:18)
2. కాంతినిస్తుంది (చూ. యెషయా 50:11; మత్తయి 25:1-13)
3. వండుతుంది (చూ. నిర్గ. 12:9; యెషయా 44:15-16; యోహాను 21:9)
4. శుభ్రపరుస్తుంది (చూ. సంఖ్యా. 31:22-23; సామె. 17:3; యెషయా 1:25: 6:6-8; యిర్మీయా 6:29; మలాకీ 3:2-3)
5. పరిశుద్ధత (చూ. ఆ.కా. 15:17; నిర్గ. 3:2; 10:18; యెహెజ్కేలు 1:27; హెబ్రూ. 12:29)
6. దేవుని యొక్క నాయకత్వము (చూ. నిర్గ. 13:21; సంఖ్యా. 14:14; 1 రాజులు 18:24)
7. దేవుని యొక్క సాధికారత (అధికారమిచ్చుట) (చూ. అ.కా. 2:3)
8. దేవుని కాపుదల (చూ. జకర్యా 2:5)

B. వ్యతిరేక అర్థాలు

1. కాల్చును (చూ. యెహోషువా 6:24; 8:8; 11:11; మత్తయి 22:7)
2. నాశనము చేయును (చూ. ఆ.కా. 19:24; లేవీ. 10:1-2)
3. కోపము (చూ. సంఖ్యా. 21:28; యెషయా 10:16; జకర్యా 12:6)
4. శిక్ష (చూ. ఆ.కా. 38:24; లేవీ. 20:14; 21:9; యెహోషువా 7:15)
5. మరణాంతర అబద్ధ చిహ్నము (చూ. ప్రకటన 13:13)

C. పాపము పట్ల దేవుని ఉగ్రత అగ్ని సాదృశ్యము ద్వారా తెలుపుబడింది

1. ఆయన కోపము కాల్చివేస్తుంది (చూ. హోషియా 8:5; జఫెన్యా 3:8)
2. ఆయన అగ్నిని కురిపిస్తాడు (చూ. నెహెమ్యా 1:6)
3. నిత్యాగ్ని (యిర్మయా 15:14; 17:4)
4. మరణాంతర తీర్పు (చూ. మత్తయి 3:10: 13:40; యోహాను 15:6; 2 థెస్స. 17; 2 పేతురు 3:7-10; ప్రకటన 8:7; 16:8; 20:14-15)

D. అగ్ని తరచూ దైవప్రత్యక్షతలో కనిపిస్తుంది

1. ఆది. 15:17
2. నిర్గ. 3:2
3. నిర్గ. 19:18
4. కీర్త. 18:7-15; 29:7
5. యెహె. 1:4,27; 10:2
6. హెబ్రీ. 1:7; 12:29

E. బైబిలులోని చాలా సాదృశ్యాల వలె (పులిసిన పిండి, సింహము) సందర్భాన్ని బట్టి అగ్ని ఒక ఆశీర్వాదముగా కాని లేక ఒక శాపముగాను ఉండగలదు.

Copyright © 2014 Bible Lessons International

▣

| | |
|---|---|
| **NASB** | **"బలవంతులు"** |
| **NKJV, NRSV, NJB** | **"బలము"** |
| **LXX, Peshitta** | **"వారి బలము"** |
| **REB** | **"బలమైన వృక్షము"** |
| **JB** | **"గొప్ప పేరుప్రశిష్టలున్న వారు"** |

ఈ విశేషణము (BDB 340) ఇక్కడ మరియు ఆమోసు 2:9 లో మాత్రమే ఉపయోగింపబడింది, సందర్భాన్ని బట్టి ఈ రెండు కూడా వృక్షాలకు సంబంధించి ఉన్నాయి (చూ. 29,30 వచనాలు). బహుశా REB సరైనదిగా ఉంది. ఇది కొయ్య, చెట్లు, లేక తోట చేరిక ఉన్న విగ్రహారాధనను ఇది సూచిస్తున్నది.

▣ **"కణము"** ఈ పదము (BDB 654), దీని చెప్పే విధానమును బట్టి సహజంగా ''రాసుకొనుట'' (చూ. 33:9,15) అనే అర్థాన్నిస్తున్నది,

అయితే నామవాచకము పా.ని. కేవలము ఒకసారి మాత్రమే, గోగునార నుండి తీసిని దారము/తాడు (ఈడ్చుకుపోవు)ను సూచిస్తున్నది (చూ. న్యాయా. 16:9).

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యూదా కొరకు ఎంతకాలము యెషయా ప్రధాన ప్రవక్తగా సేవచేశాడు?
2. ఇలాంటి మానవీకరణ పదాలతో దేవుని ఎందుకు మాట్లాడాడు?
3. బలియర్పణలతో దేవుడు విసిగిపోయాడా?
4. పా.ని. మరియు క్రొ.ని. లలో రక్షణ విషయంలో ఒక వ్యక్తి యొక్క బాధ్యతను నిర్వచించండి?

# యెషయా 2

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని ప్రపంచవ్యాప్త పాలన | దేవుని యొక్క భౌష్యత్తు గృహము | రెండవ పైవిలాసము | నిత్య సమాధానము | నిత్య సమాధానము |
| 2:1 | 2:1-4 | 2:1<br>క్రొత్త నిరీక్షణ | 2:1-5 | 2:1-5 |
| 2:2-4 | | 2:2-4 | | |
| (2-4) | (2-4) | (2-4) | (2-3) | (2-3) |
| | | | (4) | (4) |
| | | ప్రభువు దినము | | |
| 2:5-11 | 2:5-9 | 2:5-22 | | (5) |
| (5-11) | (5) | (5-22) | అహంకారము నాశనము చేయబడును | యెహోవా ఔన్నత్యము యొక్క ప్రకాశము |
| | (6-9) | | 2:6-8 | 2:6-22 |
| | | | | (6-8) |
| | | | 2:9 | (9-10) |
| | 2:10-11 | | 2:10-18 | |
| | (10-11) | | | |
| పరిగణకుతగ్గ రాకడ యొక్క దినము | | | | (11-16) |
| 2:12-22 | 2:12-22 | | | |
| (12-22) | (12-18) | | | |
| | | | | (17) |
| | | | | (18-19) |
| | (19) | | 2:19-21 | |
| | (20-21) | | | |
| | | | | (21) |
| | (22) | | 2:22 | (22) |

## **చదివే చక్రం మూడు** (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 1:1 లాగానే 2వ. అధ్యాయం కూడా మరొక పరిచయ వచనముతో ప్రారంభమవుతున్నది. ఈ క్రింది వాటి ఆధారముగా యెషయా యొక్క ప్రసంగాలను/దర్శనాలను/సందేశాలను సంపాదకీయం లేక సమకూర్చువారు అన్నిటిని ఒకటి చేశారు

1. వృత్తాంత క్రమాలు (ఏ రాజు క్రింద)
2. అంశము
3. ఊతపదాలు
4. తెలియని సాహిత్య ప్రణాళిక
5. అనేక యెషయా సందేశాల వ్రాయబడిన ప్రతులు

The Jewish Study Bible, పే. 787 లోని నోట్ చూడుము.

B. ప్రవక్త యొక్క సందేశాలకు ఈ అధ్యాయం ఒక ప్రత్యేకం.

1. తన ఒడంబడిక ప్రజల ద్వారా అన్యజనులందరికి నిరీక్షణ (2-4 వచనాలు)
2. నిబంధన నిరాకరణకు మరియు చెడుతనానికి తీర్పు (5-22 వచనాలు)

C. నీతిమంతులు, పరిశుద్ధులైన తన నిబంధన ప్రజలు అన్యజనులు విశ్వాసము మరియు నీతిలో తనకు స్పందించులాగున వారు యెహోవా లక్షణాలను అన్యజనులకు ప్రతిబింబించాలని యెహోవా కోరుకొంటున్నాడు (చూ. 45:22; 49:6; 60:3; 66:18,23).

D. ఈ పద్యకావ్యాల భాగాలలలో (దర్శనాలు), వివరాలు ఇవ్వబడలేదు లేక ఏక నిఘంటు అర్థాలు కాని లేవు కాని సమాంతరవాదం, పదవిన్యాసాలు, భిన్నత్వాల యొక్క మొత్తము మీది విధానాలు ఉన్నాయి, గమనించండి! పద్యం మొత్తము అంతా ఒక ప్రధాన సత్యాన్ని చెప్పడానికి ఉద్దేశింపబడింది! కేవలము నీకు అనుకూలమైన సిద్ధాంతాలు, పదాలు లేక సత్యాలను తీసికొని ఎన్నుకొనే విషయంలోగాని లేక ప్రాథమికంగా నీ క్రమ సిద్ధాంతానికి సరిపోయే వాక్యాలను తీసికొనే విషయమై జాగ్రత్త వహించు. యెషయాని మాత్రమే చెప్పనీయండి!

E. యెరూషలేము యొక్క ప్రత్యేకించబడిన సిద్ధాంతమును బట్టి (తీర్పుచేయబడడం మరియు ఆశీర్వదించబడడం), 2-4 అధ్యాయాలు ఒక సాహిత్య భాగాన్ని నిర్మించాయి.

F. నేను ప్రవచన మరియు అంత్యకాల పదజాలాలను అర్థము చేసికొనుటకు నాకు బాగా సహాయపడిన పుస్తకం D. Brent Sandy చే వ్రాయబడిన *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic*, (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రిథికింగ్ ది లాగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రోఫసీ అండ్ అపోకలిప్టిక్), IVP, ISBN 0-83-8-2653-X.

## క్లుప్త రూపురేఖ

A. ఉపమానపరమైన గీతము, 1-6 వచనాలు

B. వక్రోక్తిపరమైన వాఖ్యానము, 7వ. వచనము

C. యెహోవా తీర్పు యొక్క ఫలరూపకాలు, 8:30 వచానాలు

1. వరుస విపత్తులు, 8-23 వచనాలు

2. తీర్పు, 24-30 వచనాలు

a. ప్రకృతి సిద్ధము, 25వ. వచనము

b. దాడిచేయువాడు, 26-30 వచనాలు

**పదము మరియు పదబంధాల అధ్యయం**

| |
|---|
| **NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 2:1** |
| **[1]యూదాను గూర్చియు యెరూషలేమును గూర్చియు ఆమోజు కుమారుడైన యెషయాకు దర్శనమువలన కలిగిన దేవోక్తి.** |

**2:1** "యెషయా యొక్క సందేశము ఒక ఇలా ఎందుకు వివరించబడిందో సరిగా తెలియదు

1. దర్శనము, 1:1; 29:7 (BDB 302, చూ. మీకా 3:6)

2. ఆయన చూచెను, 1:1; 2:1; 13:1; 26:11; 33:17; 48:6; 57:8 (చూ. మీకా 1:1)

ఇది బయలుపాటు యొక్క రహస్యము. ఇది వివిధ బైబిలు గ్రంధకర్తలకు వివిధ విధాలుగా తెలియపర్చపడింది (దర్శనాలు, కలలు, దివ్యజ్ఞానాలు, పదాలు మొ.). దేవుని సందేశాన్ని చెప్పడానికి మరియు నిర్మించడానికి ఒక్కొక్క బైబిలు వ్రాసినవారికి (గ్రంధకర్తకు, సంపాదికానికి, కూర్పరులకు) ఎంత స్వేచ్ఛ ఉండినదో ఆధునికలకు అర్థము కాదు. వారు నిస్సందేహంగా వారి సొంత భాషాప్రావీణ్యాతను మరియు పదజాలాలలను ఉపయోగించారు. బయలుపాటు ఏ విధంగా పనిచేస్తుందని పూర్తిగా మరియు పూర్తి వరకు అర్థము కాకపోయినా, అందులోని అంశము ప్రధానమై ఉంది! ఇవి చారిత్రాత్మకంగా పరిమితిచేయబడ్డ వ్యక్తిద్వారా, ఒక ప్రత్యేక కాలంలో, ఒక ప్రత్యేక సమూహానికి ఇవ్వబడిన దేవుని సందేశాలు ఇవి, అయినప్పుటికి ఇవి అన్ని సమయాలలో అందరు ప్రజలకు సరిపోయాయి! సరైన వ్యాఖ్యానానికి దైవప్రేరితుడైన అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశాన్ని వాఖ్యానానికి గురిగా ఉంచుకోవడం కీలమై ఉంది (ఒక అర్థము అయితే అనేక ప్రాముఖ్యతలు/అన్వయింపులు).

| |
|---|
| **NASB (సవరించబడిన) వాక్యము: యెషయా 2:2:4** |
| **[2]అంత్యదినములలో<br>పర్వతములపైన యెహోవా మందిర పర్వతము<br>పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును<br>ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు<br>[3]ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము<br>యెరూషలేములోనుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును.<br>జనములు గుంపులు గుంపులుగా వచ్చి<br>యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వత మునకు మనము వెళ్లుదము రండి<br>ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును<br>మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు.<br>[4]ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును** |

| |
|---|
| **అనేక జనములకు తీర్పుతీర్చును**<br>**వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు జనముమీదికి జనము ఖడ్గమెత్తక యుండును**<br>**యుద్ధముచేయ నేర్చుకొనుట ఇక మానివేయును.** |

**2:2-4** ఈ క్లుప్త పేరాగ్రాఫు పా.ని. కోణములో నిబంధన ప్రజల యొక్క స్థానము మరియు ఉద్దేశాన్ని సంగ్రహిస్తున్నది (మలాకీ 4:1-5 లాగా). వారు అన్యులకు వెలుగుగా ఉండాలి (చూ. 51:4,5; లూకా 24:47)! 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

**2:2 "అంత్యదినములలో"** ఈ వచనము ప్రత్యేకించి ఈ బైబిలు రచయిత యొక్క భౌష్యత్తు దితంగాన్ని సూచిస్తున్నది (G. B. Caird, *The Language and Imagery of the Bible*, 14 వ. అధ్యాయం, "The Language of Eschatology," (ది లాంగ్వేజ్ ఆఫ్ ఎస్కటాలజి) పేజీలు. 243-271). ఇది దేవుని యొక్క ఉద్దేశాలు పరిపూర్తి అయ్యే కాలాన్ని సూచిస్తున్నది.

1. మెస్సయకు సంబంధించిన రాజ్యము, ఆది. 49:1 (ప్రత్యేకించి 49:10); సంఖ్యా 24:14-25 (ప్రత్యేకించి 24:17); యెషయా 2:2; యిర్మియా 48:47; 49:39; యెహె. 38:8,16
2. ఇశ్రాయేలు యొక్క తిరుగుబాటు, ద్వితీ. 31:29
3. పశ్చాత్తాపము మరియు విశ్వాసముతో ఇశ్రాయేలు తిరిగి యెహోవా వద్దకు తిరిగి రావడం, ద్వితీ. 4:30; హోషియా 3:5; యిర్మియా 23:19-22 (ప్రత్యేకించి 23:20)
4. అంత్యకాలములో నిబంధన ప్రజల మీద దాడి, యెహె. 38:16; దాని. 2:28; 10:14 (వీలైతే కీర్తనలు 2 కూడా)
5. ప్రవాసము, ఆమోసు 4:2

కేవలము సందర్భము మాత్రమే ఏ సమయము అనేదాన్ని చెప్పగలదు. నీ సిద్ధాంతాల పద్ధతులతో జాగ్రత్తగా ఉండు!

**ప్రత్యేక అంశము: ఈ యుగము మరియు రాబోవు యుగము (**SPECIAL TOPIC: THIS AGE AND THE AGE TO COME)

**ప్రత్యేక అంశము: ఈ యుగము మరియు రాబోవు యుగము**

పా.ని. ప్రవక్తలు భౌష్యత్తును ఒక వర్తమాన పొడిగింపుగా చూశారు. వారి దృష్ట్యా భౌష్యత్తు అంటే ఇశ్రాయేలీయుల భౌగోళిక పునరుద్ధరణ. ఏదిఏట్లైన వారు దీనిని ఒక క్రొత్త దినముగా కూడా చూశారు (చూ. యెషయా 65:17; 66:22). అబ్రహాము సంతతి వలన యెహోవా మూర్ఖముగా తృణీకరింపబడుతూనే (బహిష్కరింపబడిన తరువాత కూడా) యూదా నిబంధనల మద్య చివరికాండ సాహిత్యము (అది., 1 Enoch, VI Ezra, II Baruch) లో ఒక క్రొత్త రూపావళి అభివృద్ధి చెందింది. రెండు యుగాల మద్య తేడాలను ఈ వ్రాతలు ప్రారంభించాయి: ఇప్పుడున్న దుష్ట యుగము సాతాను ఆధిక్యతతోను, మెస్సయ చేత ప్రారంభించబోయే రాబోయే నీతి యుగము ఆత్మ ఆధికారముతోను (ఎక్కువసార్లు బల-శక్తుల యోధుడు) ఉంటాయి.

ఈ క్రైస్తవ వేదాంత పరిధి (మరణానంతర జీవన సిద్ధాంతము) లో స్పష్టమైన అభివృద్ధి ఉంది. వేద పండితులు ధీనిని ''అభివృద్ధి దైవ ప్రకటన'' అని పిలిచారు. క్రమ నిజాలు కలిగిన ఈ రెండు క్రొత్త యుగాలను క్రొ.ని. బలపరిచింది (లౌకిక ద్వైత్వవాదము).

| **యేసు** | | **పౌలు** | | **హెబ్రీయులు (పౌల)** | |
|---|---|---|---|---|---|
| | మత్తయి 12:32, 13:22, 39 | | రోమా 12:2 | | హెబ్రీ. 1:2; 6:5, 11:3 |
| | మార్కు 10:30 | | 1 కొరింథీ. 1:20; 2:6,8; 3:18 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | లూకా 16:8;18:30; 20:34-35 | | 2 కొరింథీ. 4:4 | | |
| | | | గలతీ 1:4 | | |
| | | | ఎఫెసీ. 1:21; 2:1,7; 6:12 | | |
| | | | 1 తిమోతి 6:17 | | |
| | | | 2 తిమోతి 4:10 | | |
| | | | 1 పేతురు1:156 | | |
| | | | తీతు 2:12 | | |

క్రొ.ని. థియాలజీలో ఈ రెండు యూదా యుగాలు అతి వ్యాప్తముగా ఉన్నాయి ఎందుకంటే యేసు యొక్క రెండు రాకడలు అహస్మాత్తు గాను మరయు భావి కథనాన్ని పటించుకొనక పోవడం. పా.ని. లోని క్రొత్త యుగ ప్రారంభానకి సంబంధించిన ప్రవచనాలను యేసు యొక్క రూపాంతరము నెరవేర్చింది (దానియేలు 2:44-45). ఏదిఏమైనా పా.ని. కూడా ఆయన రాకడలను తీర్పరిగాను, జయించువాడుగాను చూసింది, అయినా ఆయన మొదట శ్రమనొందు సేవకునిగా (చూ. యెషయా 53; జకర్యా 12:10), దీనునిగాను, సాత్వికునిగాను వచ్చాడు. పా.ని. ప్రవచించినట్లు (చూ. ప్రకటన 19) ఆయన అధికారముతో తిరిగి వస్తాడు. ఈ రెండు-స్థాయిల నెరవేర్పు, ప్రస్తుత రాజ్యము (ప్రారంభము), అయితే భౌష్యత్తు రాజ్యాలకు (పూర్తిగా తీరలేదు) కారణమవుతుంది. ఇది ఇప్పటికే ఉన్న క్రొ.ని. ఉద్రిక్తత అయితే ఇంకా రాలేదు!

Copyright © 2014 Bible Lessons International

▣ **''యెహోవా మందిర పర్వతము''** ఇది మోరేటు పర్వతము మీద ఉన్న దేవాలయాన్ని సూచిస్తున్నది. ఇది యెహోవా యొక్క కేంద్రీయ స్థలముగా ఉండేది (ఆయన తన నామము యొక్క నివాస స్థలముగా దీనిని చేశాడు, చూ. ద్వితీ. 12:5,11,14,18,21,26; 14:25; 15:20; 16:2,6,11,15; 17:8,10; 18:6; 26:2; 31:11).

The NIV Study Bible (పేజీలు 962-3) యెషయాలో చివరి రోజులలో అన్ని ప్రాంతాల ప్రజల చేరుకొనే ప్రభువు యొక్క పర్వత సిద్ధాంతము యెషయా గ్రంధములో ఎంత ప్రాముఖ్యముగా ఉందో విశ్లేషించినది (చూ. 11:9; 27:13; 56:7; 57:13; 65:25; 65:20).

ఒక విధంగా ఈ సీయోను పర్వతము యొక్క ఔన్నత్యము (అది., యెరూషలేము, యెహోవా యొక్క దేవాలయ స్థలము) కనానీయుల ఇతిహాసాలలో వర్ణింపబడి ఉంది (చూ. NIDOTTE, వా. 4, పేజీలు 1314-1321). కనానీయులు వారి దేవుళ్ళు ఉత్తర దిక్కున ఉన్న సభా పర్వతము మీద నివసిస్తాడని భావించేవారు (చూ. యెషయా 14:13), అయితే కీర్తన 48:2 ఈ ఊహాభావాన్ని సీయోను పర్వతానికి మార్చింది. కనానీయుల దేవుళ్ళు అందరికంటె యెహోవా ఉన్నతుడు!

ఇదే భావమైన దేవాలయము లేక పట్టణము ఎత్తబడి ఉండడము మెసొపొటేమీయుల సాహిత్యంలో కూడా కనుగొనగలము (చూ. The Weidner Chronicle, అష్షూరీయుల ఫలకాలు, మర్దుక్ ప్రవచనము). కాబట్టి యెషయాకు ఈ అంశమేమీ ప్రత్యేకము కాదు.

▣ అబ్రహాము సంతానానికి యెహోవా బయలుపాటు యొక్క ముఖ్య స్థలమునకు ఉపయోగింపబడిన సాదృశ్యపరమైన పదజాలాలను గమనించండి.

1. ''పర్వతాల శిఖరము,'' అది., నిజమైన బయలుపాటు యొక్క స్థలము
2. ''కొండల మీద ఎత్తబడిన,'' శ్రేష్టతకు మరియు ప్రత్యేకతకు గుర్తు
3. ''సమస్త అన్యజనులు అందులోనికి వచ్చెదరు'', ఎప్పటికి యెహోవా గురి ఇదే, చూ. ఆకా. 3:15; 12:3; నిర్గ, 19:5-6; కీర్త. 22:27; 66:1-4; 86:8-10; యెషయా 12:4-5; 25:6-9; 42:6-12; 45:22-23; 49:5-6; 51:4-5; 56:6-8; 60:1-3; 66:32; మీకా 4:1-4; మలాకీ 1:11; యోహాను 3:16; 4:42; 1 తిమోతి 2:4; తీతు 2:11; 2 పేతురు 3:9; 1 యోహాను 2:1; 4:14! ఇదే ఏకదేవతారాధనకు ఒక సహజసిద్ధమైన ఫలితము.

[**ప్రత్యేక అంశము: అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి? (**Special Topic: WHY ARE THE END-TIME EVENTS SO CONTROVERSIAL )]

## ప్రత్యేక అంశము: అంత్యకాల సంఘటనలు ఎందుకింత వివాదాస్పదమైనాయి?

అనేక సంవత్సరాల నా పరలోక శాస్త్రము యొక్క అధ్యయనం తరువాత నేను తెలిసికొన్నదేమిటంటే, చాలా మంది క్రైస్తవులుకు ఒక పద్ధతి ప్రకారమైన, అభివృద్ధి చెందిన అంత్యకాలవృత్తాంతాలు లేవు, లేదా పెంపొందించుకోవాలనే ఆశ లేదు. కొంతమంది ఎవరైతే దీనిమీద మనసు ఉంచారో లేక ఈ క్రైస్తవత్వములో పండిపోయి ఉన్నారో వారు సిద్ధాంతపరమైన, మేధస్సుపరమైన, లేక మతశాఖల కారణాల వలన దీనిపైన మనస్సు ఉంచారు. ఈ క్రైస్తవులు ఇది ఎలా సమాప్తమవుతుందో అనే విషయాల మీద నలుగగొట్టబడి, ఏదో రకంగా సువార్త యొక్క అత్యవసరత కోల్పోయారు! విశ్వాసులు దేవుని యొక్క మరణాంతరపరమైన (అంత్యకాల) ప్రక్రియకు గురికారు, అయితే వారు సువార్త ఆదేశాలలో పాల్గొనలేదు (చూ. మత్తయి 28:19-20; లూకా 24:46-17; అ.కా. 1:8). చాలామంది విశ్వాసులు క్రీస్తు రెండవరాకడను మరియు దేవుని అంత్యకాల పరిసమాప్తి యొక్క వాగ్దానాలను నొక్కిచెపుతారు. అనేక బైబిలుపరమైన విరుద్ధ వైపరీత్యాల నుండి వచ్చిన ఈ ఐహిక పరిసమాప్తి ఎలా అర్థము చేసికోవాలన్న దానిపై విశ్లేషణాత్మక సమస్యలు తలెత్తాయి (ప్రత్యేక అంశము: లేఖనాలలోని వ్యతిరేకతలు చూడుము).

1. పాత ఒడంబడిక ప్రవచన నమూలు మరియు క్రొత్త ఒడంబడిక అపోస్తుల నమూనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత
2. బైబిలు యొక్క ఏకదేవాతారధన (అందరికి ఒకే దేవుడు) మరియు ఇశ్రాయేలీయులను ఎన్నుకోవడం (ఒక ప్రత్యేక జనాగం) ల మధ్య ఉన్న ఉద్రిక్తత
3. బైబిలుపరమైన షరతులు కోణములోని ఒడంబడికలు మరియు వాగ్దానాలు ("ఇలా అయితే. . .అప్పుడు") మరియు పతనమైన మానవాళి విమోచనకు దేవుని షరతులు లేని విశ్వసనీయతల మధ్యనున్న ఉద్రిక్తత
4. తూర్పుసమీప సాహిత్యప్రక్రియలు మరియు ఆధునిక ప్రాశ్చాత్య సాహిత్య నమూనాల మధ్య ఉన్న ఉద్రిక్తత
5. దేవుని యొక్క రాజ్యము వచ్చింది, ఇంకా రాబోతున్న అనే విషయాల మధ్య ఉన్న ఉద్రిక్తత
6. క్రీస్తు త్వరగా రానున్నాడు మరియు మొదట కొన్ని సంఘటనలు జరగాలి అనే విశ్వాసాల మధ్య ఉద్రిక్తత.

ఒక్కొక్కటిగా ఈ ఉద్రక్తలను గురించి చర్చిద్దాము.

**మొదటి ఉద్రిక్తత** (పా.ని. జాతి, దేశ, మరియు భౌగోళిక తరగతులు వర్సెస్ ప్రపంచమంతా ఉన్న విశ్వాసులు)

పా.ని. ప్రవక్తలు పాలస్తీన కేంద్రాయముగా యెరూషలేములోని యూదా రాజ్యము పునర్నించబడి, భూజనులందరూ అక్కడ సమకూడి దావీదు వంశ పరిపాలకుని స్తుతించి, సేవచేస్తారు అని ప్రవచించారు కానీ యేసు గానీ లేక మరే ఇతర అపోస్తులులు గానీ ఈ అజెండా మీద గురి పెట్టలేదు. పా.ని. దైవావేశిత గ్రంధము కాదా (చూ. మత్తయి 5:17-10)? క్రొ.ని. గ్రంధకర్తలు కీలకమైన అంత్యాకాల సంఘటనలను వదిలేశారా?

ప్రపంచ అంతము గురించిన సమాచారము పొందడానికి కొరకు అనేక ఆధారాలు ఉన్నాయి.

1. పా.ని. ప్రవక్తలు (యెషయా, మీకా, మలాకీ)
2. పా.ని. అంత్యకాల గ్రంధకర్తలు (చూ. యెహెజ్కేలు 37-39; దానియేలు 7-12; జకర్యా)
3. నిబంధనల మధ్యాకాల, ప్రసిద్ధికాని యూదా అంత్యకాల గ్రంధకర్తలు (I ఈనోకు వలె, ఇది యూదాలో సూచించబడింది)
4. స్వయాన యేసే (చూ. మత్తయి 24; మార్కు 13; లూకా 21)
5. పౌలు రచనలు (చూ. 1 కొరింథీయులకు 15; 2 కొరింథీయులకు 5; 1 థెస్సలోనీయకులకు 4-5; 2 థెస్సలోనీయకులకు 2)
6. యోహాను రచనలు (1 యోహాను మరియు ప్రకటన గ్రంధము)

ఇవన్నీ స్పష్టంగా అంత్యకాల ప్రక్రియను బోధిస్తున్నాయా (సంఘటనలు, కాలక్రమము, వ్యక్తులు)? ఒకవేళ బోధించకపోతే, ఎందుకు? అవన్నీ దైవావేశితాలు కావా (యూదాతత్వ నిబంధనమధ్యకా రచనలు తప్ప)?

ఆత్మ పా.ని. గ్రంధకర్తలకు వారు అర్థము చేసికోగలిగిన పదాలతో మరియు వర్గాలతో సత్యాలను బయలుపరచింది. ఏదిఏమైనా, వృద్ధిక్రమానుసార బయలుపాటుల ద్వారా పరిశుద్ధాత్మ ఈ పా.ని. పరలోకశాస్త్ర అంశాలను ఒక అంతర్జాతీయ అవకాశంగా విస్తురపరచింది ("క్రీస్తు యొక్క మర్మము," చూ. ఎఫెసీ. 2:11-3:13). ఇక్కడ కొన్ని సంబంధిత ఉదాహరణలు ఇవ్వబడ్డాయి:

1. పా.ని.లో యెరూషలేము పట్టణము దేవుని ప్రజలకు సాదృశ్యముగా చెప్పబడింది (సీయోను), అయితే క్రొ.ని. లోనికి ఇది ఒక మారుమనస్సు పొందివారు, విశ్వసించే మానవులందకి దేవుని అంగీకారాన్ని తెలియపరచే పదము వలె ప్రదర్శించబడింది (ప్రకటన 21-22 లోని ''కొత్త యెరూషలేము''). దేవుని నూతన ప్రజల (విశ్వసించే యూదులు మరియు అన్యులు) లోనికి శాబ్దిక, భౌతిక పట్టణము సిద్ధాంతపరమైన విస్తరణ, ఆ.కా. 3:15 లోని పతనమైన మానవాళి విమోచనకు దేవుని వాగ్ధానము ఒక నీలినీడగా ఉంది. అబ్రహాము ఇచ్చిన పిలుపులో కూడా అన్యులు ఇమిడి ఉన్నారు (చూ. ఆది. 12:3; నిర్గ. 19:5). ప్రత్యేక అంశము: యెహోవా నిత్యవిమోచన ప్రణాళిక చూడుము.
2. పా.ని.లో చుట్టుప్రక్కలున్న పురాతన తూర్పుసమీక జనములు దేవుని ప్రజల శత్రువులుగా ఉన్నారు, అయితే క్రొ.ని. వారు అవిశ్వాస, దేవునివిరోధ, సాతానుతరుపున ప్రేరేపింపబడిన వారందరూ విరోధులుగా విస్తరింపబడ్డారు. యుద్ధము ఒక భౌగోళిక, ప్రాంతీయ ఘర్షణ నుండి విశ్వవ్యాప్త, జగత్సంబంధానికి కదలిపోయింది (చూ. కొలస్సీయులకు వ్రాసిన పత్రిక).
3. పా.ని.లో ఎంతో ప్రాముఖ్యమైనదిగా ఉన్న వాగ్ధాన దేశము (ఆదికాండము యొక్క పితృక్రమానుగత వాగ్ధానాలు, చూ. ఆది. 12:7; 13:15; 15:7,15,16; 7:8) ఇప్పుడు భూమి అంతటికి మారింది. కొత్త యెరూషలేము తిరిగి సృష్టించబడ్డ భూమికి దిగి వచ్చింది, కానీ ప్రత్యేకించి కేవలము తూర్పు సమీపానికి మాత్రమే కాదు (చూ. ప్రకటన 21-22).
4. విస్తరించబడినవిగా ఉన్న మరికొన్ని పా.ని. అంశాలకు కొన్ని ఉదాహరణలు ఏవంటే
    a. అబ్రహాము సంతానము ఇప్పుడు ఆత్మీయ సున్నతి పొందినవారు (చూ. రోమా 2:28-29)
    b. నిబంధన ప్రజలలో ఇప్పుడు అన్యులు కూడా కలిశారు (చూ. హోషేయా 1:10; 2:23 వచనాలు రోమా. 9:24-26లో, అలాగే లేవీ. 26:12; నిర్గ. 29:45 వచనాలు 2 కొరింథీ. 6:16-18లో మరియు నిర్గ. 19:5; ద్వితీ. 14:2 వచనాలు తీతు 2:14లో సూచించబడ్డాయి)
    c. దేవాలయము ఇప్పుడు యేసు (చూ. మత్తయి 26:61; 27:40; యోహాను 2:19-21) మరియు తన ద్వారా స్థానిక సంఘాలు (చూ. 1 కొరింథీ. 3:16) లేక వ్యక్తిగత విశ్వాసి (చూ. 1 కొరింథీ. 6:19)
    d. చివరికి ఇశ్రాయేలు మరియు దాని లక్షణాలుగా చెప్పబడిన పా.ని. పదాలు కూడా ఇప్పుడు దేవుని ప్రజలందరినీ సూచిస్తున్నాయి (అది., ''ఇశ్రాయేలు,'' చూ. రోమా 9:6; గలతీ. 6:16, అది., ''యాజకరాజ్యము,'' చూ. 1 పేతురు 2:5, 9-10; ప్రక. 1:6)

ప్రవచనాత్మక నమూనాలు నెరవేర్చబడ్డాయి, విస్తరించబడ్డాయి మరియు ఇప్పుడు మరింత చేరిక అయ్యాయి. యేసు మరియు అపోస్తుల గ్రంధకర్తలు అంత్యకాలాన్ని పా.ని. ప్రవక్తలు ప్రదర్శించిన విధానములో ప్రదర్శించలేదు (చూ. Martin Wyngaarden, *The Future of The Kingdom in Prophecy and Fulfillment*, ది ఫ్యూచర్ ఆఫ్ ది కింగ్డమ్ ఇన్ ప్రొఫెసీ అండ్ ఫెల్ఫిల్మెంట్). ఆధునిక విశ్లేషకులు ఎవరైతే పా.ని. నమూలాను అక్షరాక్షరము లేక నిర్ణాయకంగా చేస్తున్నారో వారు ప్రకటన గ్రంధాన్ని సరిగ్గా యూదుల గ్రంధముగా త్రిప్పి, పరమాణూకరించబడిన, స్పష్టతలేని యేసు మరియు పౌలు వచనాలను దానికి సరిపడే అర్ధానికి బలవంతపెట్టుతున్నారు! క్రొ.ని. గ్రంధకర్తలు పా.ని. ప్రవక్తలను ఖండించకూడదు, కానీ వారి అంతిమ అంతర్జాతీయ భావాలను చూపించగలగాలి. యేసు లేక పౌలు యొక్క మరణానంతర జీవశాస్త్రానికి క్రమబద్ధమైన, తాత్విత పద్ధతులు లేవు. వారి ఉద్దేశ్యాలు ప్రాధమికంగా విమోచన లేక గురుసంబంధితాలు.

ఏది ఏమైనా, క్రొ.ని. లోకూడా ఉద్రిక్తత చోటుచేసికొని ఉంది. మరణానంతర జీవినచరిత్రకు సంబంధించిన సంఘటనలలో స్పష్టమైన ద్రైహికాలు లేవు. అనేక విధాలుగా ప్రకటన గ్రంధము యేసు భోదలకు బదులు పా.ని.ఊహాభావాలను ఆశ్చర్యరీతిగా ఉపయోగించుకొంది (చూ. మత్తయి 24; మార్కు 13)! ఇది యెహెజ్కేలు, దానియేలు, జకర్యా ప్రారంభించిన సాహిత్యప్రక్రియలు అనుసరించింది, అయితే ఇవి బాగా నిబంధనమధ్యకాలములో ఎక్కువగా అభివృద్ధి చెందాయి (యూదా అంత్యకాల సాహిత్యము). ఇది బహుశా పాత మరియు కొత్త ఒడంబడికలను కలపడానికి యోహాను విధానము కావచ్చు. ఇది తరతరాలు మానవుని తిరుగుబాటు విధానము మరియు విమోచించుటకు దేవుని అంకితభావమును తెలియజేస్తున్నది! కానీ ఇది పా.ని. భాష, వ్యక్తులు, సంఘటనలను ఉపయోగించుకొన్నప్పటికి, ఇది వాటిని మొదటి శతాబ్ద రోము వెలుగులో తిరిగి విశ్లేషించింది (చూ. ప్రకటన 17).

**రెండవ ఉద్రిక్తత** (ఏకదేవాతారాధన వర్సెస్ ప్రజలను ఎన్నుకొనుట)

బైబిలుపరమైన ఉద్ఘాటన ఒక వ్యక్తి, ఒక ఆత్మ, ఒక సృష్టికర్త-విమోచకుడైన దేవుని మీద ఉంది (చూ. నిర్గ. 8:10; యెషయా 44:24; 45:5-7,14,18,21-22; 46:9; యిర్మియా 10:6-7). పా.ని. తన కాలములో ఏకదేవత్వము మీద ప్రత్యేకత కలిగి ఉండినది (ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము). దేవుని ఏకత్వము పా.ని. బయలుపాటు యొక్క గుండె (చూ. ద్వితీ. 6:4). సృష్టి తన పోలిక మరియు స్వరూపములో చేయబడిన మానవాళి మరియు దేవుని సహవాసమునకు ఒక వేదికగా ఉద్దేశింపబడింది (చూ. ఆ.కా. 1:26-27). ఏదిఏమైనా, మానవాళి తిరగబడింది, దేవుని ప్రేమకు, నాయకత్వానికి, ఉద్దేశ్యానికి

విరోధంగా పాపము చేసింది (చూ. ఆదికాండము 3). దేవుని ప్రేమ మరియు ఉద్దేశ్యాలు స్థిరమైనవి మరియు యదార్థమైనవి కాబట్టి ఆయన పతనమైన మానవాళిని విమోచించడానికి వాగ్దానము చేశాడు (చూ. ఆ.కా. 3:15)!

ఎప్పుడైతే దేవుడు మానవాళిని చేరడానికి ఒక వ్యక్తి, ఒక కుటుంబము, ఒక జాతిని ఎన్నుకొన్నాడో అప్పుడే ఉద్రిక్తత బయలుదేరింది. దేవుడు అబ్రహామును మరియు యూదులను యాజకరాజ్యముగా (చూ. నిర్గ. 19:4-6) ఎన్నుకోవడమును బట్టి సేవకు బదులు గర్వము, చేరికకు బదులు మినహాయింపులకు కారణమైంది. అబ్రహాముకు దేవుడిచ్చిన పిలుపులో మానవాళి అందరి ఆశీర్వాదము ఉద్దేశింపబడి ఉంది (చూ. ఆ.కా. 12:3). పా.ని.లోని ఎన్నికలు పరిచర్యకే గాని రక్షణకు కాదు అనే విషయం గుర్తుంచుకోవాలి, ఉద్ఘాటించాలి. ఇశ్రాయేలీయులందరూ దేవునితో సరిగా లేదు, కేవలము వారి జన్మహక్కును బట్టి ఎప్పుడూ నిత్యపరమైన రక్షణ పొందలేదు (చూ. యోహాను 8:31-59; మత్తయి 3:9), అయితే వ్యక్తిగత విశ్వాసము మరియు విధేయతను బట్టి మాత్రమే రక్షింపబడ్డారు (చూ. ఆ.కా. 15:6 వచనాలు రోమా 4:3,9,22; గలతీ. 3:6లో సూచించబడ్డాయి. ఇశ్రాయేలీయులు వారి కర్తవ్యాన్ని పోగొట్టుకొన్నారు (ఇప్పుడు సంఘము యాజకసమూహముగా ఉంది, చూ. ప్రక. 1:6; 1 పేతురు 2:5,9) ఇంకా ఆదేశము ఆధిక్యతగా, పరిచర్య ప్రత్యేకతగా మారిపోయాయి! దేవుడు అందరినీ ఎన్నుకోవడానికి ఒకనిని ఎన్నుకొన్నాడు!

**మూడవ ఉద్రిక్తత** (షరతులున్న ఒడంబడికలు వర్సెస్ షరతులులేని ఒడంబడికలు)

షరతులు మరియు షరతులు లేని ఒడంబడికల మధ్య సిద్ధాంతపరమైన ఉద్రిక్తత లేక వైరుధ్యము ఉంది. దేవుని విమోచన ఉద్దేశ్యము/ప్రణాళిక నిస్సందేహంగా షరతులు లేనిది (చూ. ఆ.కా. 15:12-21). అయినా ఆదేశించిన మానవ స్పందన ఎప్పుడూ షరతులుతో కూడినదే (చూ. ఆ.కా. 15:12-21). ఏదిఏమైనా, తప్పనిసరియైన మానవ స్పందన ఎప్పటికి షరతులతో కూడినదే!

''అయితే. . .అప్పుడు'' అనే విధానము పా.ని. మరియు క్రొ.ని. రెంటిలోనూ కనిపిస్తుంది. దేవుడు నమ్మకమైన వాడు; మానవుడు కాదు. ఈ ఉద్రిక్తత ఎక్కువ ఆందోళనకు గురి చేసింది. విశ్లేషకులు ఒకే ఒక ''సందిగ్ధత శృంగం'' మీద గురి ఉంచాలను కొన్నారు, దేవుని విశ్వసనీయత లేక మానవ ప్రయత్నము, దేవుని సర్వాధిపత్యము లేక మానవుని స్వతంత్ర చిత్తము. రెండుకూడా బైబిలుపరమైనవే మరియు అవసరమైనవే. ప్రత్యేక అంశము: ఎన్నుకొనుట/ముందుగా నిర్ణయించుట మరియు సిద్ధాంతపరమైన సమతౌల్యత యొక్క అవసరత చూడుము.

ఇది మరణానంతర జీవన శాస్త్రానికి, ఇశ్రాయేలీయులకు దేవుని పా.ని. వాగ్దానాలకు సంబంధించి ఉంది. దేవుడు వాగ్దానమిస్తే, అది నెరవేర్చబడుతుంది! దేవుడు తన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నాడు; తన పేరుప్రతిష్టలు ఇందులో ఇమిడి ఉన్నాయి (చూ. యెహె. 36:22-38). దేవుని షరతులు లేని మరియు షరతులు ఉన్న ఒడంబడికలు క్రీస్తులో నెరవేరాయి (చూ. యెషయా 53), ఇశ్రాయేలీయులలో కాదు! దేవుని అత్యున్నతమైన విశ్వాస్యత మారుమనస్సు పొంది, విశ్వసించే వారందరిని విమోచిస్తుంది, అంతేకానీ నీ తండ్రి/తల్లి ఎవరు అనే దానిని బట్టి కాదు! దేవుని ఒడంబడికలకు, వాగ్దానాలకు యేసే కీలకము, ఇశ్రాయేలీయులు కాదు. ఒకవేళ బైబిలులో ఏదైనా సిద్ధాంతపరమైన బ్రాకెట్టు ఉంటే సంఘానికి కాదు, ఇశ్రాయేలీయులకే ఉంటుంది (చూ. అపోస్తులుల కార్యములు 7 మరియు గలతీయులకు 3).

ప్రపంచానికి సువార్త ప్రకటించే కర్తవ్యము సంఘానికి ఇవ్వబడింది (చూ. మత్తయి 28:19-20; లూకా 24:47; అ.కా. 1:8). ఇది ఇప్పటికి షరతులు కలిగిన ఒడంబడికే! దీని అర్థము దేవుడు పూర్తిగా యూదులను తృణీకరించాడని కాదు (చూ. రోమా 9-11). విశ్వసించిన ఇశ్రాయేలీయులకు అంత్యకాలములో స్థానము మరియు ఉద్దేశ్యము ఉండచ్చు (చూ. జకర్యా 12:10).

**నాల్గవ ఉద్రిక్తత** (తూర్పు సమీప సాహిత్య నమూనాలు వర్సెస్ ప్రాశ్చాత్య సమూనాలు)

బైబిలును సర్గిగా విశ్లేషించడానికి సాహిత్యప్రక్రిక చాలా క్లిష్టమైన విషయము (Fee and Stuart, *How To Read the Bible For All Its Worth* [హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్] చూడుము). సంఘాలు ప్రాశ్చాత్య (గ్రీకు) సంస్కృతి వాతావరణంలో అభివృద్ధి చెందాయి. తూర్పు ప్రాంత సాహిత్యాలు, ఆధునిక ప్రాశ్యాత్య సంస్కృతి యొక్క సాహిత్య నమూనాల కంటె మరింత ఉపమాన విశిష్టతమై, అలంకారికమై, సంకలితసంఖ్యాపరంగా ఉంటాయి (ప్రత్యేక అంశము: తూర్పుప్రాంతీయ సాహిత్యము (బైబిలు వ్యతిరేకతలు) చూడుము). ఇది సంక్షిప్త ప్రతిపాదన సత్యాల మీద కంటె ప్రజలు, సంఘర్షణలు, సంఘటనల మీద ఎక్కువ గురి ఉంచుతుంది. క్రైస్తవులు బైబిలుపరమైన ప్రవచనాలను (పా.ని. మరియు క్రొ.ని. రెండు) విశ్లేషించడానికి వారి చరిత్ర మరియు సాహిత్య నమూనాలను ఉపయోగించడానికి అపరాధభావం కలిగి ఉంటారు. ప్రతి తరము మరియు భౌగోళికపరమైన తత్వము ప్రకటన గ్రంధాన్ని విశ్లేసించడానికి దాని సంస్కృతి, చరిత్ర, కల్పనకథలను ఉపయోగించుకొంటాయి. వాటిలో ప్రతి ఒక్కటి తప్పే! బైబిలుపరమైన ప్రవచనాలు ఆధునిక ప్రాశ్చాత్య సంస్కృతి గురి కలిగి ఉన్నాయని ఆలోచించడము అహంకారమవుతుంది!

అసలు, దైవావేశిత గ్రంధకర్త రచించడానికి ఎన్నుకొన్న సాహిత్యప్రక్రియ పాఠకుని సాహిత్య ఒప్పందముతో కూడినదై ఉంది (బ్రూస్ కోర్లే). ప్రకటన గ్రంధము

చారిత్రాత్మక కథనం కాదు. ఇది ఉత్తరము (1-3 అధ్యాయాలు), ప్రవచనము, మరెక్కువగా అంత్యకాల సాహిత్యాల మిశ్రమమై ఉంది. అసలు గ్రంధకర్త ఉద్దేశించిన దానికంటె బైబిలును తక్కువచేసి చెప్పడం ఎంత తప్పో ఎక్కువ చేసి చెప్పడము కూడా అంతే తప్పు అవుతుంది! విశ్లేషకుల అహంకారము మరియు పిడివాదము ప్రకటన గ్రంధములాంటి దానికి మరింత అక్రమమై ఉంది.

ప్రకటన విశ్లేషణల మీద సంఘాలు ఎన్నటికీ సమ్మతింపవు. కొన్ని ప్రత్యేక భాగము/లు మాత్రమే కాకుండా బైబిల మొత్తాన్ని విని, వ్యవహరించాలనేది నా ఆలోచన. బైబిలు యొక్క తూర్పుప్రాంత మనస్తత్వము సత్యాన్ని ఉద్రిక్తపూరిత ద్వందపదాలతో ప్రదర్శిస్తుంది. ప్రతిపాదిక సత్యము పట్ల ప్రాశ్చాత్య వైఖిరి పనికిరానదని కాదు, అయితే అసమతౌల్యము! రాబోవు తరముల విశ్వాసులకు వీలుగా దీని మార్పులను దృష్టించి, ప్రకటన గ్రంధాన్ని విశ్లేషించునపుడు దాని జరిలత్వ అంశాలను కొన్ని తొలగించగించుటకు వీలవుతుందని నా ఆలోచన. ప్రకటన గ్రంధము తన సొంత కాలము మరియు తన సొంత సాహిత్యప్రక్రియలలో విశ్లేషంపబడాలని చాలామంది వ్యాఖ్యానాకులకు స్పష్టమే. ప్రకటన గ్రంధానికి చారత్రాత్మక సమీకరణ మొదటి పాఠకుడు ఏమి పొందాడో, ఏమి కలిగి ఉండినాడో, అర్ధమై ఉండినదో వాటితో తప్పని సరిగా వ్యవహరించాలి. చాలా విధాల అధునిక విశ్లేషకులు ఈ గ్రంధములోని అనేక చిహ్నాల అర్ధాలను పోగొట్టుకొన్నారు. ప్రకటన గ్రంధము యొక్క పాధమిక ఉద్దేశ్యము హింసకు గురి అవుతున్న విశ్వాసులను ఓదార్చడమే. ఇది పరిస్థితుల మీద దేవునికున్న ఆధీనతను (పా.ని. ప్రవక్తలకు చూపినట్లు) తెలియజేస్తున్నది; ఇది చరిత్ర దాని నియమిత గమ్యస్థానము, తీర్పు లేక ధన్యతల వైపునకు కదులుతూ ఉందని తెలియజేస్తున్నది (పా.ని. ప్రవక్తలకు చేసినదానివలె). ఇది మొదటి శతాబ్ద యూదా అంత్యకాల పదాలైన దేవుని ప్రేమ, ప్రత్యక్షత, శక్తి మరియు సర్వోన్నతలను ఉద్ఘాటించి చెప్పుతున్నది!

ఇదే సిద్ధాంతపరమైన విధానాలలో ప్రతి యుగ విశ్వాసులకు ఇది పనిచేస్తున్నది. మంచి చెడుల మధ్యన జరిగే విశ్వజనీన పోరాటాన్ని వర్ణిస్తున్నది. మొదటి శతాబ్ద వివరాలు మనకు కొన్ని అందకపోయి ఉండచ్చు, కానీ శక్తివంతమైన, ఆధరణ కలిగించే సత్యాలను మనము పోగొట్టుకోలేదు. ఆధునిక ప్చాశ్చాత్య విశ్లేషకులు ప్రకటన గ్రంధ వివరాలను వారి సమాకాలీక చరిత్రకు, పద్దతులలోనికి బలవంతంగా లాగున్నంత వరకు తప్పుడు విశ్లేషణలు కొనాగుతూనే ఉంటాయి!

చివరి తరములోని విశ్వాసలు కొరకు గ్రంధము యొక్క వివరాలు కొట్టొచ్చినట్లు అక్షరాక్షరంగా మారే అవకాశము ఎంతైనా ఉంది (క్రీస్తు యొక్క జన్మము, జీవితము మరియు మరణమునకు సంబంధించి పా.ని. ఇలానే చేసింది) వారు దేవుని విరోద నాయకుని (చూ. 2 థెస్సలోనీకయులకు 2) మరియు సంస్కృతుల దాడులను ఎదుర్కోవలసి వస్తుంది. యేసు (చూ. మత్తయి 24; మార్కు 13; మరియు లూకా 21) మరియు పౌలు (చూ. 1 కొరింథీయులకు 15; 1 థెస్సలోనీకయులకు 4-5; మరియు 2 థెస్సలోనీకయులకు 2) మాటలాడే వరకు ఈ అక్షరాక్షర నెరవేర్పులు ఎవరికి గాని తెలియవు. అవి చారిత్రాత్మక ఆధారాలుగా కూడా మారాయి. ఊహించడము, కల్పించడము, పిడివాదము లాంటివన్ని సరైనవి కావు. అంత్యకాల సాహిత్యాలు ఇలాంటి వాటికి తెరతీస్తాయి. చారిత్రాత్మక వృత్తాంతాలను సయితము దాటిపోగల ఊహాగానాలు మరియు చిహ్నాలను వాడినందకు దేవుని ధన్యవాదాలు! దేవుడు ఆధీనముచేసికొని ఉన్నాడు; ఆయన పరిపాలిస్తాడు; ఆయన వస్తాడు!

చాలామంది ఆధునిక విశ్లేషకలు సాహిత్య ప్రక్రియను వదిలేస్తుంటారు! ఆధునికి ప్రాశ్చాత్య విశ్లేషకులు తరచూ స్పష్టమైన, తర్కబద్ధమైన సిద్ధాంతాల కొరకు వెతుకుతుంటారు, వారు అస్పష్టమైన, సాంకేతికమైన, నాటకీయ ప్రక్రియలతో ఉన్న యూదా అంత్యకాల సాహిత్యాలతో ఇమడలేరు. ఈ సత్యము Ralph P. Martin తన *New Testament* Interpretation (న్యూ *టెస్టమెంట్ ఇంటర్ప్రెటేషన్*) గ్రంధములోని ''Approaches to New Testament Exegesis అప్రోచ్చస్ టు న్యూ టెస్టమెంట్ ఎక్సేజెసిస్,'' శీర్షికలో వివరించాడు, ఈ గ్రంధము I. Howard Marshall చేత ఈ కింది విధంగా సంపాదకీయం చేయబడింది:

> ''ఈ రచన యొక్క నాటకీయ నాణ్యతను మరియు మత సత్యాన్ని తెలియజేయడానికి ఒక వాహనం వలె ఉపయోగింపబడిన భాషా విధానాన్ని మనము గుర్తించేతప్ప, అంత్యకాల సాహిత్యాన్ని మనము అర్థం చేసికోవడంలో సరిదిద్దుకోలేని తప్పును చేసినవారమవుతాము మరియు అనుభవాత్మక సంఘటనలు మరియు చరిత్ర దాచివుంచిన సమాచారాలను వివరాలను చెప్పే అక్షరాక్షర పాఠ్యపుస్తకమైనట్లు వాటి దర్శనాలను తప్పుగా విశ్లేషించువారవుతాము. అలా చేయడానికి ప్రయత్నములో విశ్లేషణలో ఏర్పడే అనేక సమస్యలకు లోనవుతాము. మరింత తీవ్రంగా ఇది వక్రీకరణ యొక్క అంత్యకాల అగత్య అర్థానికి దారి తీసి, ఒక క్రీస్తు యందు దేవుని సర్వాదిపత్యము యొక్క పురాణీకణ భాషలోని నాటకీయ ఉద్ఘాటన వలె ఉన్న క్రొత్త నిబంధన యొక్క గొప్ప విలువను పోగొట్టుతుంది, మరియు బలము మరియు ప్రేమ మిశ్రమముగా ఉన్న వైరుధ్యమైన తన పాలనను పోగొట్టుతుంది (చూ. 5:5,6; సింహమే గొఱ్ఱపిల్ల)'' (పే. 235).

W. Randolph తన గ్రంధమైన *Biblical Interpretations*(బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్) ఇలా చెపుతున్నది:

> ''బైబిలులోని ఏ ఇతర సాహిత్యప్రక్రియ ఇంత ఉద్రేకపూర్వకంగా చదవబడలేదు, ముఖ్యంగా దానియేలు మరియు ప్రకటన గ్రంధము. దీని ప్రాధమిక సాహిత్య నిర్మాణాలు, రూపకల్పన, ఉద్దశ్యాలను అపార్థము చేసికొనుట ద్వారా దీని సాహిత్యము తప్పుడు విశ్లేషణలకు గురి అయింది.

త్వరలో జరుగుబోతుంది అనే దీని బయలుపాటు ఆరోపణను బట్టి, అంత్యకాల సాహిత్యము భౌష్యత్తుకు ఒక రోడ్డు మాప్ మరియు బ్లూప్రింట్ వలె చూడబడింది. దీనివలన దీనిని గ్రంధకర్త యొక్క కోణముకంటె పాఠకుని సమకాలీన కోణములో చూస్తున్నాడు. అంత్యకాల సాహిత్య (ముఖ్యముగా ప్రకటన గ్రంధము) తప్పు సమీకరణాలు ఈ పనిని సమీకాలీన సంఘటనలు కూడా పాఠ్యము యొక్క చిహ్నాలుగా ఉన్నాయని గుర్తిస్తున్నారు. . .మొదట, విశ్లేషకుడు అంత్యకాల సాహిత్యము తన సందేశాన్ని ప్రతీకవాదంతో తెలియజెప్పుతున్నదని గుర్తించాలి. ఒక చిహ్నాము సాదృశ్యమైనప్పుడు దానిని అక్షరాక్షరంగా విశ్లేషించడము తప్పు విశ్లేషణ అవుతుంది. సంఘటనలు అంత్యకాలసాహిత్యాలా లేక చారిత్రాత్మకాలా అనేది విషయము కాదు. సంఘటనలు చారిత్రాత్మకాలు కావచ్చు; అవి యాధార్థంగా జరిగి ఉండచ్చు కూడా, జరగబోవచ్చు కూడా, అయితే గ్రంధకర్త ఊహాభావాలు మరియు ఆదిమూలాల ద్వారా సంఘటనలు మరియు అర్థాలను ప్రదర్శిస్తున్నాడు'' (పే. 137).

Wilhost మరియు Longman III, *Dictionary of Biblical Imagery* (డిక్షనరీ ఆఫ్ బిబ్లికల్ ఇమేజరీ), Ryken ద్వారా సంపాదకీయం చేయబడింది:

''ఈ సాహిత్యం ద్వారా ఈ కాలములోని పాఠకులు తరచూ అయోమయానికి గురి అవుతున్నారు. ఊహించని ఊహాభావం మరియు ఈ ప్రపంచములో ఉండబోము అనే అనుభవాలు కలవరపరచి, మిగిలిన లేఖనాలతో ఇమడలేకపోతున్నాయి. ఈ సాహిత్యాన్ని ఉన్నది ఉన్నట్లుగా తీసికొన్న అనేక మంది పాఠకులు దిక్కుతోచక 'ఏది ఎప్పుడైనా జరగని'' అని నిర్ణయించుకొన్నారు, అందుచేత అంత్యకాల సాహిత్య సందేశము యొక్క ఉద్దేశము తప్పిపోతున్నది'' (పే. 35)

**ఐదవ ఉద్రిక్తత** (దేవుని రాజ్యము వచ్చింది అయినా రాబోతుంది)

దేవుని రాజ్యము వచ్చే ఉన్నది, భౌష్యత్తులో రాబోతుంది. ఈ సిద్ధాంతపరమైన వైరుధ్యము మరణాంతర జీవనశాస్త్రం వైపు గురిపెట్టేట్టు చేస్తున్నది. ఒకవేళ ఒకడు పా.ని. లోని ఇశ్రాయేలీయుల ప్రవచనాలన్నీ అక్షరాక్షర నెరవేర్పులుగా ఎదురుచూచినట్లైతే, అప్పుడు రాజ్యము పునరుద్దరింబడిన ఇశ్రాయేలీయుల రాజ్యముగా మారేది. ఇది భౌగోళిక ప్రాంతము మరియు ఒక సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను పొందేది! 5వ. అధ్యాయంలోని సంఘము యొక్క రహస్య పారవశ్య అవసరతకు ఇది ఆవశ్యకం అయ్యేది, మిగిలిన అధ్యాయాలన్నీ ఇశ్రాయేలీయులకు సంబంధించి ఉండేవి (అయితే ప్రక. 22:16 నోట్స్).

ఏదిఏమైనా, ఒకవేళ గురి వాగ్దానము చేయబడ్డ పా.ని. మెస్సయ ప్రారంభించిన రాజ్యము మీద అయితే, అప్పుడు ఇది క్రీస్తు మొదటి రాకడను ప్రదర్శిస్తుంది, మరియు అప్పుడు ఈ గురి క్రీస్తు యొక్క మానవావతారము, జీవితము, బోదలు, మరణము పునరుత్థానముల మీద ఉంటుంది. ప్రస్తుత రక్షణ మీదనే సిద్ధాంత ఉద్ఘాటన. దేవుని రాజ్యము వచ్చింది, పా.ని. క్రీస్తులో నెరవేరింది, అయన కేవలము తన వెయ్యేండ్ల పరపాలన లోని కొంతమందికే గాక అందరికీ తన రక్షణ అందిస్తున్నాడు!

బైబిలు రెండు రాకడలను గురించి మాట్లాడుతున్నది వాస్తవమే, అయితే దేన్నిపైన ఉద్ఘాటన ఎక్కువగా ఉంది? నాకైతే ఎక్కవ పా.ని. ప్రవచనాలు మొదటి రాకడ, మెస్సయకు సంబంధించిన రాజ్యము (చూ. దానియేలు 2) మీద గురిపెట్టాయి. అనేక విధాలుగా ఇది దేవుని నిత్యపరిపాలకు సాదృశ్యమై ఉంది (చూ. దానియేలు 7). పా.ని.లో దేవుని నిత్యపరిపాలన మీద గురి ఉండినది, అయితే ఈ పరిపాలన యొక్క ప్రత్యక్షత యొక్క సాంకేతికత మెస్సయ యొక్క పరిచర్యగా ఉంది (చూ. 1 కొరింథీ. 15:25-27). ఏది సత్యము అనేది ప్రశ్న కాదు; రెండు సత్యాలే, అయితే ఉద్ఘాటన ఎక్కడుంది? కొంతమంది విశ్లేషకులు ఎక్కువగా మెస్సయ్య యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచారు అంటారు (చూ. ప్రకటన గ్రంధము 20 కు ఇవ్వబడిన సందర్భానుచిత అంత్దృష్టి), కాబట్టి వారు తండ్రి నిత్య పరిపాలన మీద ఉన్న బైబిలు పరమైన గురిని కోల్పోతున్నారు. క్రీస్తు పరిపాలన ప్రాధమిక సంఘటన. క్రీస్తు రెండు రాకడలు పా.ని. లో స్పష్టముగా లేవు గనుక, రెండుకూడా మెస్సయ యొక్క తాత్కాలిక పరిపాలనుగా ఉన్నాయి!

యేసు యొక్క బోధలకు మరియు ఉపదేశాలకు కేంద్రము దేవుని రాజ్యము. ఇది ఇప్పుడు (రక్షణ మరియు పరిచర్య), మరియు భౌష్యత్తు (పారవశ్యములో మరియు శక్తిలో). ఒకవేళ ప్రకటన గ్రంధము మెస్సయ యొక్క వెయ్యేండ్ల పరిపాలన మీద గురి ఉంచి ఉండినట్లైతే (చూ. ప్రకటన 20) ఇది ప్రాధమికమే తప్ప, అంతిమము కాదు (చూ. ప్రకటన 21-22). పా.ని. నుండి చూస్తే, తాత్కాలిక పరిపాలన అవసరమైనట్లు స్పష్టముగా లేదు, అయితే వాస్తవానికి, దానియేలు 7వ. అధ్యాయంలోని మెస్సయ పరిపాలన నిత్యపరిపాలన, వెయ్యేండ్ల పాలన కాదు.

**ఆరవ ఉద్రిక్తత** (క్రీస్తు త్వరగా వచ్చుట వర్సెస్ అలస్య *Parousia*)

చాలామంది విశ్వసులు యేసు త్వరగా వస్తున్నాడు, అకస్మాత్తుగా, అనుకోని విధంగా వస్తున్నాడు అని బోధింపబడ్డారు (చూ. మత్తయి 10:23; 24:27,34,44; మార్కు 9:1; 13:30; ప్రక. 1:1,3; 2:16; 3:11; 22:7,10,12,20). అయితే ప్రతి తరములోని విశ్వాసుల ఎదురుచూపు ఇప్పటివరకు తప్పు! యేసు యొక్క త్వరిత (వెంటనే) తిరిగి వచ్చుట ప్రతి తరానికి ఒక బలమైన నిరీక్షణ వాగ్దానము, అయితే వాస్తవమైంది ఒక్కరికే (మరియు ఆ ఒక్కరు హింసబడుతున్న ఒకరు). ఒకవేళ ఆయన ఆలస్యము చేస్తే, విశ్వాసులు ఆయన రేపు వస్తున్నట్లు జీవించాలి, అయితే ప్రధాన ఆజ్ఞ (చూ. మత్తయి 28:19-20)

కొరకు ప్రణాళిలు వేసికొని, పనిచేయాలి.

సువార్తలలోని కొన్ని వాక్యభాగాలు మరియు 1 మరియు 2 థెస్సలోనీకయులకు ఆలస్యమైయ్యే రెండవరాకడ (*Parousia*)ను ఆధారము చేసికొని ఉన్నాయి. దానికి ముందు కొన్ని చారిత్మాక సంఘటనలు జరగాలి:

1. విశ్వవ్యాప్త సువార్త పరిచర్య (చూ. మత్తయి 24:14; మార్కు 13:10)
2. ''పాపమనుష్యడు'' బయలుపాటు (చూ. మత్తయి 24:15; 2 థెస్సలోనీకయులకు 2; ప్రకటన 13)
3. గొప్ప శ్రమలు (చూ. మత్తయి 24:21,24; ప్రకటన 13)

ఇక్కడ తీవ్రమైన అస్పష్టత నెలకొని ఉంది (చూ. మత్తయి 24:42-51; మార్కు 13:32-36)! ప్రతిరోజు నీ చివరి రోజుగా జీవించు అయితే ముందు ముందు సువార్త పరిచర్యకు ప్రణాళిక వేసికొని సిద్ధపడు!

**నిలకడ మరియు సమతౌల్యత**

వివిధ పాఠశాలల యొక్క ఆధునిక పరలోకశాస్త్రము యొక్క విశ్లేషణలలో అర్ధసత్యాలు ఉన్నాయి. కొన్ని పాఠ్యభాగాలను వారు బాగా వివరించి, విశ్లేస్తున్నారు. అయితే సమస్య అంతా నిలకడ మరియు సమతౌల్యతలో ఉంది. తరచూ పూర్వోహాల నిశ్చాతాలు ఉంటాయి, అవి బైబిలు పరమైన పాఠ్యభాగాలను ఇప్పటికే నిర్ధారించుకొన్న సిద్ధాంత చట్రాలతో నింపుతాయి. ఇది ఒక కుటుంబ ఆల్బమ్ లాంటిది. ఫోటోలు వాస్తవమే కానీ క్రమంగా ఉండవు, ఇప్పటి సందర్భానికి తార్కిక క్రమము అని చెప్పచ్చు. కొన్ని ఫోటోలు ఆల్బమ్ లోనుండి ఊడి వచ్చేసి ఉంటాయి, ఆ తరువాత వచ్చిన కుంటుబ సభ్యులకు వాటిని ఏ వరుసలో ఉంచాలో అర్థము కాదు. ప్రకటన గ్రంధ విశ్లేషణకు ప్రధానమైంది అసలు గ్రంధకర్త తన ఎన్నుకొన్న సాహిత్య ప్రక్రియలో బయలుపరచిన ఉద్దేశ్యము. చాలామంది విశ్లేషకులు క్రొ.ని. ఇతర సాహిత్య ప్రక్రియల నుండి వారి వాఖ్యాన పరికరాలను మరియు పద్ధతులను తీసికొని ప్రకటన వ్యాఖ్యానం లోనికి వెళ్ళుతుంటారు. వారు సిద్ధాంతపరమైన నిర్మాణలను మరియు ప్రకటన కార్యాలను ఒక ఉదాహరణగా చేయడానికి యేసు మరియు పౌలు బోధలను తీసికొనడానికి బదులు పా.ని. మీద దృష్టి ఉంచుతారు.

ప్రకటన గ్రంధము మీద నా వ్యాఖ్యానాన్ని కొంత భయముతోను, వణకుతోను ప్రారంభిస్తున్నానని ఒప్పుకొంటున్నాను, ప్రక. 22:18-19 లోన ఉన్న శాపాన్ని బట్టి కాదు కానీ, ఈ గ్రంధము యొక్క విశ్లేషణలు దేవుని ప్రజల మధ్యలో ఏర్పరచిన మరియు ఏర్పరస్తూ ఉన్న వివాదాలు దీనికి కారణం. దేవుని బయలుపాటు నా కెంతో ఇష్టము. మనుష్యులందరూ అబద్ధికులైప్పుడు ఇది సత్యమై ఉంది (చూ. రోమా 3:4)! దయయుంచి ఈ వ్యాఖ్యానాన్ని మేధస్సుకు మేతగా తీసికోండి గాని నిర్ణయాత్మకంగా పరిగణించవచ్చు, ఒక దారి గుర్తులగా తీసికొండి గానీ దారి సూచకులగా తీసికోకండి, ''ఒకవేళ అయితే''గా తీసికోండిగాని, ''ప్రభువు ఇలా అన్నాడు'' అని కాదు. నా సొంత బలహీనతలను, పక్షపాతవైఖిరిని, సిద్ధాంత ప్రక్రియలను ముఖాముఖిగా ఎదర్కొన్నాను. ఇతర విశ్లేషకులను కూడా చూశాను. ప్రజలందరూ వారికి ఏమి కావాలనుకొంటున్నారో దానినే వారు ప్రకటన గ్రంధములో చూస్తున్నారు. సాహిత్యము తనకు తానే నిందించుకొంటున్నది! అయినా, ఇది బైబిలులో ఉద్దేశపూర్వకంగానే ఉంచబడింది. ముగింపు ''మాట''గా ఉంచబడిన దీని స్థానము యాదృచ్చికం కాదు. ప్రతి తరములోని తన పిల్లలకు దేవుడిచ్చిన సందేశము ఇందులో ఉంది. మనము అర్థము చేసికోవాలని దేవుడు కోరుకొంటున్నాడు! మనమందరమూ చేతులు కలుపుదాము, క్యాంపులు చేయడానికి కాదు; సత్యాలుగా అనిపించేవి, బహుశా అనేవి, ఉండచ్చు అనే వాటిమీద కాకుండా స్పష్టమైన మరియు ముఖ్యమైన వాటిని ఉద్ఘాటించుదాము. దేవుడు మనకందరికి సహాయము చేస్తాడు!

Copyright © 2014 Bible Lessons International

▣ **''సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు''** ఈ క్రియ (BDB 625, KB 676, *Qal* **సంపూర్ణము)** ఇది ఒక నీటి బుగ్గ వలె ఎప్పటికీ పారే నీటి ప్రవాహము వలె ఉంది. ఇది సాదృశ్యంగా యెహోవా దగ్గరకు నిరంతరము వస్తున్న జన ప్రవాహము వలె చెప్పబడింది.

**2:3** అన్యజనుల యొక్క ప్రాధేయతలను గమనించండి

1. ''రండి,'' BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము
2. ''యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదుము'', BDB 748, KB 828, *Qal* ప్రార్థనార్థకము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగింపబడింది
3. ''ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును'', BDB 434, KB 436, *Hiphil* ప్రార్థనార్థకము ఒక జుస్సీవు

భావముతో చెప్పబడింది

4. ''మనము ఆయన త్రోవలలో నడుతము'', BDB 229, KB 246, *Qal* ఉద్బోధకము.
5. ''సీయోను నుండి ధర్మశాస్త్రము (ఉపదేశములు) బయలువెళ్ళును'' BDB 422, KB 425, *Qal* అసంపూర్ణము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగింపబడింది.

▣ **''ఆయన త్రోవలు''** ఈ పదము (BDB 73) యెషయా గ్రంధములో అనేకసార్లు ఇది ఉపయోగింపబడింది (చూ. 2:3; 3:12; 26:7,8; 30:11; 33:8; 40:18; 41:3) మరియు ప్రాముఖ్యముగా సామెతలలో (చూ. 1:19; 2:8,13,15,19,20; 3:6; 4:14,18; 5:6; 8:20; 9:15; 10:17; 12:28; 15:10,19,24; 17:23; 22:25). సాదృశ్యంగా ఇది దేవుని యొక్క ఉపదేశాలలో నడిచే విశ్వాస మరియు విధేయతగల జీవనశైలిని తెలియజేస్తున్నది (చూ. నిర్గ. 16:4; యెషయా 30:20; 42:24; యిర్మీయా 9:12; 26:4; 32:23; 44:10,23; యిర్మీయా 7:12). జీవన విధానానికి మరియు విశ్వాస జీవితానికి సాదృశ్యమైన ఈ బిరుదు ''మార్గము'' తోనే ఆది క్రై.ని. సంఘము పిలువబడింది (చూ. యోహాను 14:6; అ.కా. 9:2; 19:9,23; 22:4; 24:14,22; 18:25-26).

▣ **''సీయోను''** యెరూషలేము (రోము లాగా) ఏడుకొండల మీద కట్టబడింది. సీయోను (BDB 851, అర్థము తెలియదు) అసలు కనానీయుల పట్టణమైన జెబసు లేక షాలేము కట్టబడిన కొండ ఇది (చూ. 1 రాజులు. 8:1; 2 దిన. 5:2). పోను పోను యెరూషలేము పెరిగే కొద్దీ ఇది మొత్తము పట్టణము మరియు దేవాలయానికి సూచించబడింది (చూ. 3వ. వచనము, 6 మరియు 7 వరుసలు; యిర్మీయా 50:28:51:10).

**2:4 ''ఆయన తీర్పుతీర్చును. . .నిర్ణయాలు తీసికొనును''** ఈ రెండు క్రియలు (BDB 1047, KB 1622 మరియు BDB 406, KB 410) ఒక జ్ఞానియైన పరిపాలకుని తర్కణలు మరియు నిర్ణయాలను తెలుపుతున్నాయి. యెహోవా మరియు ఆయన మెస్సయ తిరుగులేని జ్ఞానముగల పరిపాలకులు!

▣ ప్రభువు యొక్క సన్నిధి మరియు బోధలు దేవుని ప్రజల మీద అన్యజనులు చేసే దాడులను ఆపివేస్తాయి (చూ. కీర్తన 2; యెహెజ్కేలు 38-39). వారు శాంతిని వెంబడిస్తారు (చూ. 9:6-7; 11:6-9; 57:19; హోషియా 2:18; జకర్యా 9:10).

▣ **''తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను''** ఇది సమాధానానికి ఒక భాషీయము. దీనికి వ్యతిరేక పదము యోవేలు 3:10 లో ఉపయోగింపబడింది.

**NASB (సవరించబడిన) వాక్యము: 2:5:11**

**5యాకోబు వంశస్థులారా, రండి మనము యెహోవా వెలుగులో నడుచుకొందము.**
**6యాకోబు వంశమగు ఈ జనము తూర్పున నుండిన**
**జనుల సంప్రదాయములతో నిండుకొనియున్నారు**
**వారు ఫిలిష్తీయులవలెమంత్ర ప్రయోగము చేయుదురు**
**అన్యులతో సహవాసము చేయుదురు గనుక నీవు వారిని విసర్జించి యున్నావు.**
**7వారి దేశము వెండి బంగారములతో నిండియున్నది**
**వారి ఆస్తి సంపాద్యమునకు మితిలేదు**
**వారి దేశము గుఱ్ఱములతో నిండియున్నది**
**వారి రథ ములకు మితిలేదు.**
**8వారి దేశము విగ్రహములతో నిండియున్నది**

వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసిన దానికి నమస్కారము చేయుదురు
[9] అల్పులు అణగద్రొక్కబడుదురు
ఘనులు తగ్గింప బడుదురు
కాబట్టి వారిని క్షమింపకుము.
[10]యెహోవా భీకరసన్నిధినుండియు ఆయన ప్రభావ మహాత్మ్యమునుండియు
బండ బీటలోనికి దూరుము
మంటిలో దాగి యుండుము.
[11]నరుల అహంకారదృష్టి తగ్గింపబడును
మనుష్యుల గర్వము అణగద్రొక్కబడును
ఆ దినమున యెహోవా మాత్రమే ఘనత వహించును.

**2:5** 3వ. వచనము (అన్యజనులు) మరియు 5వ. వచనము (ఇశ్రాయేలీయులు) మధ్య సమాంతరాన్ని గుర్తించండి. జీవన శైలి దేవునితో వ్యక్తిగత నమ్మకమైన సంబంధానికి ఋజువు. మానవులు సత్యాన్ని తెలిసికోవాలి, సత్యములో నడవాలి, దానిని ఇతరులతో పంచుకోవాలి! అన్యజనులు దీనిని ఇశ్రాయేలీయుల నుండి నేర్చుకోవాలి, కాని అలా జరగలేదు!

''యెహోవా యొక్క వెలుగు'' ఒక నిజమైన బయలుపాటు (చూ. 60:1-2,19-20). అంధకారములోని ఆకాశజ్యోతులను ఆరాధించడము అబద్ధ బయలుపాటు. ఈ వచనము బహుశా బబులోనీయుల నక్షత్రమండల ఆరాధనకు నిరాకరణగా ఉంది (చూ. 6వ. వచనము). యెహోవా మరియు తన మెస్సయ అన్యజనులకు నిజమైన బయలుపాటు (చూ. 9:2; 42:6; 49:6; 51:4; 53:11).

**2:6-9** ఈ వచనాలు తన సొంత నిబంధన ప్రజలను యెహోవా ఎందుకు విడనాడినాడో (BDB 643, KB 695, *Qal* సంపూర్ణము) తెలియజేస్తున్నాయి.

1. వారు తూర్పు జనుల ప్రభావముతో నిండి ఉన్నారు, 6వ. వచనము
2. వారు ఫిలిష్తీయులవలెమంత్ర ప్రయోగము (BDB 778 II) **చేయుదురు,** 6 వ. వచనము.
3. అన్యులతో సహవాసము చేయుదురు, 6వ. వచనము
4. వారు ధనవంతులు, వారి సైన్యము బలమైనది (వారి నమ్మకము వీటి మీద ఉంచిఉన్నారు), 7వ. వచనము (మూడుసార్లు ఉపయోగింపబడిన ''నింపబడిన'' (BDB 567, KB 583, 7 మరియు 8 వచనాలలోని *Niphal* ప్రార్థనార్థకము) పదము చూడుము.
5. వారు విగ్రహారాధికులు, 8వ. వచనము (చూ. 17:8; 37:19; 40:19; 44:17).
6. వారు అల్పులను ఆలక్ష్యము చేసెదరు, 9వ. వచనము (చూ. 11,17; వచనాలు; ఇది 8వ. వచనము లాంటిదే కావచ్చు, మరియు ఇది విగ్రహారాధనను సూచిస్తున్నది, చూ. NKJV)

ఇలాంటి ప్రజల దగ్గర నుండి ఇక అన్యజనులు ఏమి నేర్చుకొంటారు?!

పైన #6 (9వ.) గురించి అయితే, NASB మరియు NKJV లు దీనిని నిబంధన ప్రజలు ఎలా వ్యవహరిస్తున్నారని మరో వరుస వివరణగా తర్జుమా చేయగా, NRSV మరియు TEV దీనిని ఒక సంగ్రహవాక్యముగా గాను మరియు చివరి వరుస వారిని క్షమించకూడదనే ప్రార్థన (Peshitta) లేక వారిని క్షమించనని యెహోవా చెప్పిన వ్యాఖ్య వలె (LXX) గాను తర్జుమా చేసాయి.

**2:6**
**NASB, NRSV ''తూర్పు నుండి''**

**NKJV** **“తూర్పుప్రాంతీయ పద్ధతులు”**

**TEV, JPSOA** **“తూర్పు నుండి”**

**Peshitta** **“పూర్వ కాలపు”**

**REB** **“వర్తకులు”**

*UBS Hebrew OT Text Project* “తూర్పు నుండి” లేక “పూర్వకాలము నుండి” (ఈ నామవాచకానికి ఈ రెండు వీలుగల అర్థాలు కలిగి ఉన్నాయి, BDB 869) పదాలకు “B” రేటింగ్ (కొంత సందేహము) ఇచ్చింది. NEB మరియు REB దీనికి ఒక అచ్చు కలిపి “వర్తకులు” అనే అర్థాన్ని కలుగజేసింది. ఇది ఇశ్రాయేలీయుల విశ్వాసాన్ని పాడుచేసిన తూర్పు నుండి వచ్చిన మత ప్రభావమును సూచిస్తున్నట్లుంది (అది., సిరియా, అష్షూరు, బబులోను).

▣ **“మంత్ర ప్రయోగము చేయువారు”** ఒకవేళ ఇది పై వరుసకు ఖచ్చితమైన సమాంతరమైతే, అపుడు ఇది “సోదిచెప్పువారు” వలె “మంత్రప్రయోగము చేయువారు” కి నామవాచక సమాంతరముగా ఉంది (చూ. లేవీ. 19:26; ద్వితీ. 18:9-12), ఇది MT నుండి అనుకోకుండా విడిచిపెట్టబడింది. MT ప్రాచీనమైనది కాదు లేక చాలా మునుపటి హెబ్రీ పాఠ్యము కాదు. దీనికీ పాఠ్యపరమైన సమస్యలున్నాయి! ఏదిఏమైనా, ఇలాంటి రకమైన సమస్యలు ప్రధాన సిద్ధాంతాలను ప్రభావితము చేయలేవు, గుర్తుంచుకోండి.

▣

**NASB** **“వారు పరదేశీయుల పిల్లలతో వ్యవహారము నడిపారు”**

**NKJV** **“వారు పరదేశీ పిల్లలతో ఉండడానికి ఇష్టపడ్డారు”**

**NRSV** **“వారు పరదేశస్థులతో చేతులుకలిపారు”**

**TEV** **“వారు పరదేశీ సాంప్రదాయాలను అనుసరించారు”**

**NJB** **“పరదేశీయులతో వ్యాప్తకమయ్యారు”**

**LXX** **“వారికి చాలామంది పరదేశపు పిల్లలు పుట్టారు”**

**Peshitta** **“వారు అనేకమంది అన్యదేశీయ పిల్లలను పెంచారు”**

**REB** **“పరదేశీయుల పిల్లలు ప్రతిచోటా ఉండినారు”**

**JPSOA** **“వారు అన్యల సాంప్రదాయాలతో నిండిపోయారు”**

MT లో “పిల్లలు” అనే పదము లేదు. క్రియ (1) “వారు చేతులు కలిపారు” ((BDB 706 I, KB 765, *Hiphil* అసంపూర్ణము) లేక (2) “నిండిన” (BDB 974, cf. NIDOTTE, వా. 3, పే. 1769) స్పష్టంగా లేదు. ఇది ఈ కింది వాటిని సూచించగలదు

1. ఒక వాణిజ్య వ్యవహారము
2. ఒక రాజకీయ పొత్తు
3. ఒక స్నేహము
4. పరదేశీయ సాంప్రదాయాల యొక్క దృఢీకరణము

ఈ వాక్యములో స్పష్టంగా ఇశ్రాయేలీయులకున్న ప్రత్యేకమైన విశ్వాసము సరిపెట్టుకోబడింది!

**2:7** ఈ యూదా నాయకత్వము యొక్క వివరణ నేరుగా ద్వితీ. 17:16-17 లకు వ్యతిరేకముగా ఉంది. మానవులు ఎవరికైతే శక్తిసామర్థ్యాలు ఉన్నయో వారు వాటి మీద ఆధారపడుతారు (చూ. 31:1), అయితే 22వ. వచనము (చూ. 31:3) భౌతికము మరియు మానవ శక్తిసామర్థ్యాలను నమ్మకోవడం అపజయానికి కారణమవుతాయని తెలియజేస్తున్నది!

**2:9 “మానవులు. . .మానవులు”**

1. *Adam*, BDB 9, చూ. ఆకా. 1:26; 6:1,5,6,7; 9:5,6
2. *Ish*, BDB 35, ఆకా. 2:23; సంఖ్యా. 23:19

▣

**NASB, JKJV, NRSV, TEV** **"వారిని క్షమించకండి"**

**NJB, NIV** **"వారిని మళ్ళీలేవనెత్తకండి"**

**LXX** **"వారిని క్షమించకండి"**

**REB** **"వ్యాఖ్యానము వలె విడిచిపెట్టబడింది, చూ. Dead Sea Scroll మరియు JB ఫూట్ నోట్)**

క్రియ (BDB 669, KB 724, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది) కు ''పైకి లేపుట'' లేక ''ఎత్తుకొనుట'' అనే అర్థాన్ని కలిగి ఉంది. ఇక్కడ దీనికి ''తీసికొని వెళ్ళిపోవుట'' అనే భావము ఉంది (అది., వారి పాపములను తీసివేయుట). బహుశా యెషయా, తనకు తానే ఆశ్చర్యపడడము కావచ్చు.

**2:10-11** ఈ రెండు వచనాలు ఈ నిబంధన ఉల్లంఘన ప్రజలకు యెహోవా యొక్క సలహాను తెలియజేస్తున్నాయి (10a వ. వచనము).

1. కొండగుహలలో దూరుదురు, BDB 97, KB 112, *Qal* ప్రార్థనార్థకము (అది., ఇది 19-21 వచనాలకు సంబంధించినది, చూ. ప్రక. 6:15-17)
2. నేల బొరియలలో దూరుదురు, BDB 380, KB 377, *Niphal* ప్రార్థనార్థకము

వారి ఈ క్రింది వాటినుండి దాగుకొంటారు (వ. 10b)

1. ప్రభువు భీకర సన్నిధి నుండి, చూ. 19,21 వచనాలు
2. తన ప్రభావ మహాత్స్యము నుండి (చూ. 11c, 19,21 వచనాలు; 2 థెస్స. 1:9)

దీనికి ఫలితాలు (11వ. వచనము, 17వ. వచనములో సమాంతరము గమనించుము)

1. మానవునిలోని గర్వము భంగపరచబడుతుంది, BDB 1050, KB 1631, *Qal* సంపూర్ణము (9వ. వచనానికి వ్యక్తిరేకము)
2. మానవుని ఔన్నత్యము తగ్గించబడుతుందవి, BDB 1005, KB 1458, *Qal* సంపూర్ణము (9వ. వచనానికి వ్యతిరేకము, చూ. 13:11:23:9; 2 కొరింథీ. 10:5)
3. ఆ దినము దేవుడు ఒక్కడే హెచ్చింపబడుతాడు, BDB 960, KB 1305, *Niphal* సంపూర్ణము (17వ. వచనములోని మరియు 19c మరియు 21b వచనాలలోని యెహోవా యొక్క ''భయము'' మరియు ''ఔన్నత్యము'' ల యొక్క సమాంతరాన్ని గమనించండి.

కొంతమంది వ్యాఖ్యాతలు 10వ. వచనము నీతిమంతులు దుష్టుల మీదకి రాబోవు దేవుని తీర్పు నుండి నీతిమంతులను తప్పించుకోమని ప్రోత్సహించుతున్నట్లు భావించారు (చూ. NIDOTTE, వా. 2, పే. 377), అయితే ఈ సందర్భములో (అది., 19-21 వచనాలు) ఇది నిబంధనను ఉల్లంఘించేవారిని సూచిస్తున్నది.

**2:11 "ఆ దినమున"** ఇది 2a వచనములోని చివరి దినాలను సూచిస్తున్నది. ఆమోసు గ్రంథములో ఇది ఒక ప్రధాన సిద్ధాంతముగా మారింది. యెషయాలోని సిద్ధాంతము 12వ. వచనములో పునఃప్రారంభమైంది (చూ. 2:20; 3:17; 5:30; 28:5-6; ఆమోసు 2:16; 8:9; హోషియా. 2:18).

జీవముగల సృష్టి (మానవులు మరియు దూతలు) దాని సృష్టికర్త యెదుట నిలబడి, ఆయన ఇచ్చిన గృహనిర్వాహత్వపు వరమును గురించి లెక్క అప్పజెప్పవలసి ఉంది. యెహోవా నీతి, నియమాలు గల దేవుడు: సృష్టి నీతి న్యాయాలు గలది. మానవులు దేవుని నియమాలను ఉల్లఘించకూడదు, అలా ఉల్లంఘించన తమను తామే ఉల్లంఘించుకొను వారగుదురు. ఈ పతన లోకంలో ఈ నియమాలు మన కాపుదలకు ఇవ్వబడ్డాయి, అయితే మానవులు వాటిని కట్టడలుగా, వ్యక్తిగత స్వేచ్ఛ పోగొట్టుకొన్నట్లుగా భావిస్తున్నారు. ఒక దినము ప్రతి జీవమున్న సృష్టి, మానవులు మరియు దూతలు, దేవుని యెదుల లెక్కఅప్పజెప్పవలసి ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 2:12-22**

12అహంకారాతిశయముగల ప్రతిదానికిని
ఔన్నత్యము గల ప్రతిదానికిని
విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు
అవి అణగద్రొక్కబడును.
13ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములకన్నిటికిని బాషాను సిందూర వృక్షములకన్నిటికిని
14ఉన్నతపర్వతములకన్నిటికిని
ఎత్తయిన మెట్లకన్నిటికిని
15ఉన్నతమైన ప్రతిగోపురమునకును
బురుజులుగల ప్రతి కోటకును
16తర్షీషు ఓడలకన్నిటికిని
రమ్యమైన విచిత్ర వస్తువుల కన్నిటికిని
ఆ దినము నియమింపబడియున్నది.
17అప్పుడు నరుల అహంకారము అణగద్రొక్కబడును
మనుష్యుల గర్వము తగ్గింపబడును
ఆ దినమున యెహోవామాత్రమే ఘనత వహించును.
18విగ్రహములు బొత్తిగా నశించిపోవును.
19యెహోవా భూమిని గజగజ వణకింప లేచునప్పుడు
ఆయన భీకర సన్నిధినుండియు
ఆయన ప్రభావ మాహాత్మ్యమునుండియు
మనుష్యులు కొండల గుహలలో దూరుదురు
నేల బొరియలలో దూరుదురు.
20ఆ దినమున యెహోవా భూమిని గజగజ వణకింప లేచునప్పుడు
ఆయన భీకర సన్నిధినుండియు ఆయన ప్రభావ మాహాత్మ్యమునుండియు
కొండల గుహలలోను బండబీటలలోను
21దూరవలెనన్న ఆశతో నరులు తాము పూజించుటకై చేయించుకొనిన
వెండి విగ్రహములను సువర్ణ విగ్రహములను
ఎలుకలకును గబ్బిలములకును పారవేయుదురు.
22తన నాసికారంధ్రములలో ప్రాణముకలిగిన నరుని లక్ష్యపెట్టకుము;
వానిని ఏవిషయములో ఎన్నిక చేయవచ్చును?

**2:12-13** అహంకార మరియు గర్విష్టులైన మానవులను మరియు అన్యులను గురించి చెప్పడానికి పలుమార్లు ఉపయోగింపబడుతున్న పదాలను గమనించండి.

1. ‘‘గర్విష్ఠులైన ప్రతిఒక్కరు’’ (BDB 144)
2. ‘‘మరియు అహంకారము’’ (BDB 926, KB 1202, *Qal* సకర్మక అసమాపక క్రియ (ఇదే నిర్మాణము 13,14 లో గమనించగలరు), 12వ. వచనము.
3. ‘‘ప్రతి ఒక్కరు ఎవరైతే ఎత్తబడ్డారో’’ (BDB 669, KB 724, *Niphal* సకర్మక అసమాపక క్రియ (ఇదే నిర్మాణము 13,14 లో గమనించండి), 12వ. వచనము
4. ‘‘ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములకన్నిటికిని’’, 13వ. వచనము (మానవులకు మరియు అన్యులకు ఒక సాదృశ్యము)

**2:12 "విమర్శించు దినమొకటి సైన్యములకధిపతియగు యెహోవా నియమించియున్నాడు"** ఇది హెబ్రీ పాఠ్యము ప్రకారము లేదు. MT లో ‘‘సైన్యములకధిపతియగు యెహోవా దినము’’ (చూ. NKJV) అని ఉంది. NASB తర్జుమా దీనిని 1:18 వచనానికి తిరిగి జతకలుపుతున్నది.

**2:12-16** అనేక సార్లు ఉపయోగింపబడిన ‘‘విరోధముగా’’ (BDB 752) గమనించండి.

1. గర్వము మరియు అహంకారముగల ప్రతిఒక్కరికి విరోధంగా, 12వ. వచనము
2. పైకెత్తబడిన వారికి విరోధంగా, 12వ. వచనము
3. ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములకన్నిటికిని, 13వ. వచనము
4. బాషాను సింధూర వృక్షములన్నిటికిని (వీరు కూడా అహంకారులు మరియు ఎత్తబడిన వారు), 13వ. వచనము
5. అహంకారముగల కొండలన్నిటికి విరోధముగా, 14వ. వచనము
6. పైకెత్తబడిన కొండలన్నిటికి విరోధంగా, 14వ. వచనము
7. ఎత్తైన గోపురములన్నిటికి విరోధంగా, 15వ. వచనము
8. ప్రతి రక్షణ కోటకు విరోధంగీ, 15వ. వచనము
9. తార్షీషులోని అన్ని ఓడలకు విరోధంగా, 16వ. వచనము
10. రమ్యమైన విచిత్రవస్తువులన్నిటికి, 16వ. వచనము (ఈ పదము ‘‘విచిత్రవస్తువులు’’ [BDB 967] కేవలము ఇక్కడమాత్రమే ఉపయోగింపబడింది, దాని అర్ధము తెలియదు; చూడడానికి ఇది 16a వచనములోని ‘‘తర్షీషు యొక్క ఓడలు’’ కు సమాంతరముగా ఉన్నట్లుంది.

ప్రభువు గర్విష్టులకు విరోధంగా ఉన్నాడు (చూ. 11 మరియు 17 వచనాలు).

**2:13** విగ్రహారాధనకు వృక్షాలు (1:29) మరియు తోటలు (1:29-30) సూచనగా ఉన్న కారణాన యెహోవా వాటిని కాల్చివేయును, ఈ అహంకారముగల వృక్షాల ప్రస్తావన ఈ కింది వాటిని గురించి చెప్పబడిందా అని ఒకడు ఆశ్చర్యమపడవచ్చు

1. గర్విష్ఠులు మరియు అహంకారులైన అన్యులు
2. వృక్షాలు/కొయ్యలుకు సంబంధించిన విగ్రహారాధన

పొడవాటి సందర్భమును బట్టి (అది., విరోధంగా వరుసలు) మొదటి ఎన్నిక బాగా సరిపోతుంది. మానవుని యొక్క గర్వము 17వ. వచనములో సంగ్రహించబడింది (ఇది బహుశా ఈ గ్రంధము మొత్తము యొక్క సారాంశము).

**2:16 "తర్షీషు యొక్క ఓడలు"** 23:1 లోని నోట్ చూడుము.

**2:17** ఇది 11వ. వచనములోని భావానికి సమాంతరముగా ఉంది, ఇది చెడ్డ నాయకులు మరియు సంపన్న సమాజాలు పేదలు మరియు తక్కువవారికి చేస్తున్న దానికి విరోధంగా ఉంది. చాలా మంది ఈ వచనాన్ని ఈ పుస్తకము మొత్తము యొక్క సారాంశముగా చూస్తున్నారు!

**2:18** విగ్రహారాధన పూర్తిగా ఆపివేయబడుతుంది (చూ. 21:9) ఎందుకంటే వాటిని ఆరాధించుము ''నిష్ప్రయోజకము'' (చూ. 30:22; 31:7; 40:18-20; 44:9-20; 46:5-7)!

**2:19 "యెహోవా భూమిని గజగజ వణకింప లేచునప్పుడు"** మొదటి వక్కాణము ''లేచుట'' (BDB 877, KB 1086, *Qal* ద్వార్థత్వపదము) ఈ కింది వాటిని తెలియజేస్తున్నాయి

1. దృశ్యములో కనిపించుట, నిర్గ. 1:8; ద్వితీ. 5:7; 2 రాజులు 23:25
2. కార్యము కొరకు పైకిలేచుట (తన సింహాసనము నుండి), సంఖ్యా. 10:35; 2 దిన. 6:41; యోబు 31:14; కీర్త. 76:9; 132:8

రెండవ మౌలిఖము ''అదిరిపడుట'' (BDB 791, KB 888, *Qal* ద్వాతర్థపద నిర్మాణము) తన సృష్టికర్త వచ్చునప్పుడు భౌతిక సృష్టిని తెలియజెప్పుతున్నది (చూ. 13:13; 24:1,19,20; కీర్త. 18:7; 68:7-8; హగ్గయి 2:6). యెహోవా ఆశీర్వించుటకు గాని లేక తీర్పు తీర్చడానికి గాని వచ్చును. ఈ సందర్భములో తీర్పు తీర్చడానికి!

**2:20-21** 10వ. వచనము లోని మొదటి వరసను స్పష్టీకరిచండానికి, మానవులు దేవుని నుండి ఈ క్రింది చోటులలో దాగుకొంటారు

1. రాతి గుహలలో (చూ. 21వ. వచనము)
2. నేల బొరియలలో

వారి విలువైన విగ్రహాలను వదిలించుకోడానికి వారు ప్రయత్నిస్తారు

1. అడ్డుకట్టలను వదిలించుకొంటారు (పదము యొక్క అర్థము తెలియదు). LXX లె ''నిరర్థకము'' అని ఉంది; REB లో ''పేడపురుగులు'' అని; JPSOA లో ''రెక్కల నక్కలు'' [ఒకరకమైన గొబ్బిళం, కాబట్టి, తదుపరి పద్యకావ్య వరుసకు సమానము]. చూడడానికి ఇది ''త్రవ్వుటకు'' అనే క్రియకు సంబంధించనట్లుంది [BDB 343])
2. గొబ్బిలాలను తరిమి వేయుటకు

ఈ రెండు వచనాలకు వరుస ద్వాతర్థ నిర్మాణము.

1. ఆరాధించుటకు (అసలు అర్థము, ''మోకరించుట''), BDB 1005, KB 295, *Hishtaphel* ద్వాతర్థ నిర్మాణము
2. పేడపురుగులకు (అసలు అర్థము, ''త్రవ్వుటకు''), BDB 343, KB 340, *Qal* ద్వాతర్థ నిర్మాణము
3. లోపలికి వెళ్ళుటకు, BDB 97, KB 112, *Qal* ద్వాతర్థ నిర్మాణము
4. లేచుట, BDB 877, KB 1086, *Qal* ద్వాతర్థ నిర్మాణము, 19వ. వచన నిర్మాణము లాగే (5వ. వరుస)
5. వణకుట (అసలు అర్థము ''భయపడుటకు'', BDB 791, KB 888, *Qal* ద్వాతర్థ నిర్మాణము, 19వ. వచన నిర్మాణము వలె (5వ. వరుస)

IVP *Bible Background Commentary* లో ఇలా ఉంది మూడవ యుగ ''Enheduanna యొక్క సమ్మేరియను Inanna దేవత యొక్క కీర్తన దేవతలు వాటి దేవత యొక్క సన్నిది భయానుండి గొబ్బిళాల వలె వాటి గుహలను ఎగిరిపోతారని ఉంది (పే. 588). దీని అర్థము విగ్రహాలను పురుగులు (పేడపురుగులు) తీసికొని వెళ్ళిపోతాయని లేక యెహోవా రాకడ నుండి ఆశ్రమము కొరకు జంతువల బొరియలు వెతుకుతారని అర్థము, ఎందుకంటే అవి వాటంతట అవి కదలలేవు.

**2:22** మానవ జీవితాన్ని గౌరవించమని యెహోవా ఆజ్ఞాపిస్తున్నాడు (''విరమణ'', BDB 292, KB 292, *Qal* ప్రార్థనార్థకము) ఎందుకంటే, ఇది దేవుని బహుమానమైన జీవితము (''ఊపిరి'', *ruah*). మానవాళి బహు తాత్కాలికము (చూ. కీర్త. 144:3-4). ఈ సత్యాన్ని నాస్తిక మానవతావాదం తప్పని సరిగా వినాలి!

# యెషయా 3

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుడు నాయకులను తీసివేయును | యూదా దేశము మరియు యెరూషలేము మీద తీర్పు | యెరూషలేము నందు అరాజకత్వము | యెరూషలేములో గడబిడి | యెరూషలేము నందు అరాజకత్వము |
| 3:1-12 | 3:1-9 | 3:1-15 | 3:1-5 | 3:1-15 |
| (1b-12) | (1-3) | (1-5) | | (1-15) |
| | (4-5) | | | |
| | (6-7) | (6-8) | 3:6 | |
| | | | 3:7 | |
| | (8-9) | | 3:8-9 | |
| | | (9-12) | | |
| | 3:10-12 | | 3:10-11 | |
| | (10-12) | | | |
| | | | 3:12a | |
| | | | 3:12b | |
| దేవుడు తీర్పుతీర్చుతాడు | అన్యాయము మరియు విలాసవంతము నాశనముచేయబడ్డాయి | | ప్రభువు తన ప్రజలకు తీర్పుచేస్తాడు | |
| 3:13-15 | 3:13-4:1 | | 3:13-15 | |
| (13-15) | (13-15) | (13-15) | | |
| యూదా దేశపు స్త్రీలు నిందింపబడ్డారు | | యెరూషలేము యొక్క స్త్రీల గర్వభంగము | యెరూషలేము స్త్రీలకు ఒక హెచ్చరిక | యెరూషలేము స్త్రీలు |
| 3:16-26 | | 3:16-4:1 | 3:16-17 | 3:16-17 |
| (16-17) | (16-17) | (16-17) | | (16-17) |
| | (18-23) | | 3:18-23 | 3:18-23 |
| (24-26) | (24-26) | (24b-4:1) | 3:24 | 3:24 |
| | | | | (24) |
| | | | | యెరూషలేములో దురవస్థ |
| | | | 3:25-4:1 | 3:25-4:1 |
| | (4:1) | | | (25) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యము: 3:1-12**

1ఆలకించుడి ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా
పోషణమును పోషణాధారమును
అన్నోదకముల ఆధారమంతయు పోషణమంతయు
2శూరులను యోధులను న్యాయాధిపతులను ప్రవక్తలను
3సోదెకాండ్రను పెద్దలను పంచాదశాధిపతులను
ఘనత వహించినవారిని మంత్రులను శిల్పశాస్త్రములను ఎరిగినవారిని
మాంత్రికులను యెరూషలేములోనుండియు యూదాదేశములో నుండియు తీసివేయును.
4బాలకులను వారికి అధిపతులనుగా నియమించెదను
వారు బాలచేష్టలుచేసి జనులను ఏలెదరు.
5ప్రజలలో ఒకడిట్లును మరియొకడట్లును
ప్రతివాడు తన పొరుగువానిని ఒత్తుడు చేయును.
పెద్దవానిపైని బాలుడును ఘనునిపైని నీచుడును గర్వించి తిరస్కారముగా నడుచును.
6ఒకడు తన తండ్రియింట తన సహోదరుని పట్టుకొని నీకు వస్త్రము కలదు
నీవు మామీద అధిపతివై యుండువు
ఈ పాడుస్థలము నీ వశముండనిమ్మనును
7అతడు ఆ దినమున కేకవేసి నేను సంరక్షణ కర్తనుగా ఉండనొల్లను
నాయింట ఆహారమేమియు లేదు వస్త్రమేమియు లేదు
నన్ను జనాధిపతిగా నియమింపరాదనును.
8యెరూషలేము పాడైపోయెను
యూదా నాశన మాయెను
యెహోవా మహిమగల దృష్టికి తిరుగుబాటు చేయునంతగా
వారి మాటలును క్రియలును ఆయనకు ప్రతికూలముగా ఉన్నవి.
9వారి ముఖలక్షణమే వారిమీద సాక్ష్యమిచ్చును.
తమ పాపమును మరుగుచేయక సొదొమవారివలె దాని బయలుపరచుదురు.
తమకు తామే వారు కీడుచేసికొని యున్నారు
వారికి శ్రమ మేలు కలుగునని నీతిమంతులతో చెప్పుము
వారు తమ క్రియల ఫలము అనుభవింతురు.
11దుష్టులకు శ్రమ, వారి క్రియల ఫలము వారికి కలుగును.
12నా ప్రజలవిషయమై నేనేమందును?

**బాలురు వారిని బాధపెట్టుచున్నారు**

**స్త్రీలు వారిని  ఏలుచున్నారు.**

**నా ప్రజలారా, మీ నాయకులు త్రోవను తప్పించు  వారు.**

**3:1** మూడవ అధ్యాయం యెరూషలేము మరియు యూదా మీద యెహోవా యొక్క తీర్పును గురించిన ప్రవక్త యొక్క ప్రవచనము కొనసాగిస్తున్నది.

▣ **''ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా''** ఇశ్రాయేలీ దేవునికి ఈ బిరుదు యెషయాలో ఇంతకు మునుపు అనేక సార్లు ఉపయోగింపబడింది (చూ. 1:24; 3:1; 10:16,33; 19:4).  పూర్తి నోట్ కొరకు 1:24 మరియు 1:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **''తీసివేయును''** *Hiphil* జాతికి సంబంధించిన ఈ క్రియ (BDB 693, KB 747, *Hiphil* అసమాపక క్రియ) కు ''తీసివేయు'' లేక ''తీసికొని వెళ్ళు'' అనే అర్థము ఉన్నది.

1. యెహోవా ఇశ్రాయేలు రోగములను కుదుర్చును, నిర్గ. 23:25; ద్వితీ. 7:15
2. ఇశ్రాయేలు శాపగ్రస్థమైన ఒకదానిని వారి వద్దనుండి తొలగించాలి (అది., ఆకాను యొక్క పాపము), యెహో. 7:13
3. ఇశ్రాయేలు అన్యదేవతలను వారి వద్దనుండి తొలగించాలి , న్యాయా. 10:16
4. సౌలు కర్ణపిశాచము గలవారిని చిల్లంగివారిని దేశములో నుండి వెళ్లగొట్టి యుండెను, 1 సమూ. 28:3
5. వ్యక్తులు ఆయన న్యాయవిధులను త్రోసిపుచ్చకూడదు, 2 సమూ. 22:23; కీర్త. 18:23)

అయితే గమనించండి, యూదా యొక్క ఆధారాన్ని, బలాన్ని మరియు విగ్రహారాధికులైన నాయకత్వాన్ని తీసివేయువాడు యెహోవాయే.

1. ఆహారము అనుగ్రహించు (అసలు అర్థము ''అధికార వర్గము'' BDB 1044) 1వ. వచనము
2. పానీయము అనుగ్రహించువాడు (అసలు అర్థం, అధికారవర్గము'') 1వ. వచనము
3. శూరులను, 2వ. వచనము
4. యోధులను, 2వ. వచనము
5. న్యాయాధిపతులను, 2వ. వచనము
6. ప్రవక్తలను, 2వ. వచనము, చూ. 9:14-15; 28:7; 29:10
7. సోదిచెప్పువాళ్ళను, 2వ. వచనము
8. పెద్దలను, 2వ. వచనము, చూ. 9:14-16
9. పంచాధిపతులను, 3వ. వచనము
10. ఘనత వహించిన వారిని, 3వ. వచనము
11. మంత్రులను, 3వ. వచనము
12. శిల్పశాస్త్రులను, 3వ. వచనము, చూ. 40:20 (విగ్రహాలు తయారుచేయువారు)
13. మాంత్రికులను, 3వ. వచనము

గర్తుంచుకోండి, తీర్పు యెహోవాదే, ప్రేమించే తండ్రి, తన పిల్లలను క్రమశిక్షలో ఉంచును, కాబట్టి వారు బలంగా, స్థిరంగా, సంతోషంగా అన్యులకు వెలుగుగాను ఉందురు.  యూదా పట్ల ఆయన ప్రత్యేక జాగ్రత్త ఆయన ప్రేమ మరియు జాగురతకు గుర్తు. వారిని వారి పాపములకు వదిలిపెట్టనంతగా ఆయన వారిని ప్రేమించాడు!

**ప్రత్యేక అంశము: యెషయా గ్రంథములోని తీర్పు, తీర్పుతీర్చడము, న్యాయము** (SPECIAL TOPIC: JUDGE, JUDGMENT, and JUSTICE IN ISAIAH)

**ప్రత్యేక అంశము: యెషయా గ్రంథములోని తీర్పు, తీర్పుతీర్చడము, న్యాయము**

పా.ని.లో విస్తృతముగా ఉపయోగించబడిన పదము ఇది (BDB 1047) NIDOTTE, వా. 4, పే. 214, దీని వ్యాప్తిని, ప్రాముఖ్యతను చిత్రీకరించింది.

1. పెంటాటెచ్, 13%, మానవ న్యాయాధిపతులు
2. చారిత్రిక గ్రంధాలు, 34%, మానవ నాయకులు
3. జ్ఞాన సాహిత్యము, 22%, దైవ కార్యము
4. ప్రవక్తలు, 31%, ఎక్కువ దైవ కార్యము

క్రింద ఇవ్వబడిన పట్టికను గమనించండి

| యెహోవా ఒక న్యాయాధిపతిగా | మెస్సయ ఒక న్యాయాధిపతిగా | ఇశ్రాయేలీయుల యొక్క ఆదర్శ న్యాయాధిపతులు | ఇశ్రాయేలీయుల యొక్క వాస్తవ నాయాధిపతులు |
|---|---|---|---|
| 2:4 | 9:7 | 1: 7,21,23 | 3:2 |
| 3:14 | 11:3 4 | 26:8 | 5:7 |
| 4:4 | 16:5 | 56:1 | 10: |
| 5:16 | 32:1 | 58:2,8 | 59:4,9,11,14, 5 |
| 28:6,17,26 | 40:14 | | |
| 30:18 | 42:1,3,4 | | |
| 33 5,22 | 51:4,5 | | |
| 61:8 | 53:8 | | |
| 66:16 | | | |

యెహోవా లక్షణాలను ఇశ్రాయేలీయులు తమ జాతికి ప్రతిబింబించుకొనవలసి ఉండినది. అది చేయలేకపోయింది కనుక, యెహోవా తనను తాను ప్రపంచానికి బయలుపరచుకొనేందుకు ''మాదిరి'' ఇశ్రాయేలీని తీసికొనిరావలిసి వచ్చింది (అది., ఆ మెస్సయ, నజరేయుడైన యేసు, క్రీస్తు, చూ. యెషయా 52:11-53:12)!

Copyright © 2014 Bible Lessons International

▣

**NASB** **"అనుగ్రహము మరియు ఆధారము రెండూను"**

**NKJV** **"నిలువ మరియు గిడ్డంగి"**

**NRSV** **"ఆధారము మరియు ఆధారితము"**

**TEV** **"ప్రజలు ఆధారపడే ప్రతి ఒక్కటి మరియు ప్రతి ఒక్కరు"**

**NJB** **"ఆధారాలు మరియు అనుగ్రహాలు"**

**LXX** **"శూరులు మరియు స్త్రీ శూరులు"**

**Peshitta** **"పోషణము మరియు పోషణార్థమును"**

**REB** **"ప్రతి ఆధారమంతయు పోషణయంతయు"**

MT లో ఉన్న משען ల యొక్క పుంలింగ మరియు స్త్రీలింగ రూపకాలను BDB ‘‘పోషణము మరియు పోషణాధారము’’ వలె నిర్వచించింది (చూ. 2 సమూ. 22:19). లేవీకాండములో 26:26 లో ఇది ‘‘ఆహారానికి ఆధారము’’ వలె ఉంది.

**3:3**

**NASB** **‘‘శిల్పశాస్త్రములను ఎరిగినవారు’’**

**NKJV, NRSV, REB** **‘‘నైపుణ్యతగల శిల్పకళాకారులు’’**

**TEV** **‘‘సంఘటనలను అధుపులో ఉంచుకోడానికి మంత్రాలను ఉపయోగించే ప్రతి ఒక్కరు’’**

**NJB** **‘‘మాంత్రికులు’’**

**LXX** **‘‘జ్ఞానముగల శ్రోతలు’’**

**Peshitta** **‘‘యుక్తిగల మంత్రులు’’**

సర్వనామమునకు (BDB 538) అర్థము ‘‘గుసగుసలాడుట’’ లేక ‘‘మంత్రించుట’’. వాస్తవానికి ఇది పాము మంత్రాన్ని సూచిస్తున్నది (చూ. కీర్త. 58:6; ప్రసంగి 10:11; యిర్మియా 8:17). రాను రాను ఇది సరళముగా మాటలాడుటకు ఉపయోగింపబడింది (చూ. 26:16; 2 సమూ. 12:19; కీర్త. 41:8).

ఇదే పదము 3:20 లో యూదా స్త్రీలు ధరించే తాయెత్తులకు ఉపయోగింపబడింది. ఇది ఇశ్రాయేలు మరియు యూదా ప్రజలకు నిషేదించబడిన ఇంద్రజాల సంస్కరణలు మరియు మంత్రాలును సూచిస్తున్నది.

**3:4** యూదావారి యొక్క ఉన్నత స్థాయిలలో సయితము పెద్దల నాయకత్వము (స్వయాన యెహోవా ద్వారా) తీసివేయబడుతుంది. నిష్ప్రయోజన మరియు తెలివిలేని యౌవ్వన ప్రజలు నడిపిస్తారు (చూ. ప్రసంగి 10:16).

**▣**

**NASB** **‘‘పిల్లలు’’**

**NKJV, NRSV** **‘‘శిశువు’’**

**NJB** **‘‘బిడ్డలు’’**

**LXX, Peshitta** **‘‘వెక్కిరించువారు’’**

MT עלולים (BDB 760, ‘‘కొంటెతనము’’ చూ. ద్వితీ. 22:14,17; కీర్త. 141:4) మరియు עוללים (BDB 760, “పిల్లలు,” చూ. కీర్త. 8:3) సవరణకు మధ్య ఉన్న వ్యత్యాసము ఉంది. రెండుకూడా సందర్భానికి సరిపోతాయి.

**3:5-6** అణగద్రొక్కబడుతున్న మరియు దూషింపబడుతున్న వారు వివరించబడ్డారు

1. ఒకరినొకరు అణగద్రొక్కుకోవడము
2. పొరగువారి ద్వారా అణగద్రొక్కబడడం
3. వంశపారంపర్య ఒత్తిడులు
4. సాంఘిక పరమైన ఒత్తిడులు
5. కుటుంబ ఒత్తిడులు

**3:7-12** కుటుంబ పెద్దగా ఉండుటకు కుటుంబము ఎన్నుకొన్న వ్యక్తి ప్రస్తుత విపత్తు మరియు యెహోవాకు విరోధముగా కుటుంబము (అది., యూదా) యొక్క తిరుగుబాటును బట్టి (యూదా గాయపడింది [1:6], కేవలము దేవుడు మాత్రమే స్వస్థపరచగలడు [30:26]) ఆ స్థానాన్ని స్వీకరించడానికి నిరాకరించాడు.

1. యెహోవాకు ప్రతికూలముగా వారి మాటలు, 8వ. వచనము
2. యెహోవాకు ప్రతికూలముగా వారి క్రియలు, 8వ. వచనము
3. యెహోవా మహిమగల దృష్టికి వారు తిరుగుబాటు చేయుదురు, 8వ. వచనము
4. వారి పక్షపాత బుద్ధి వారి ముఖములో కనిపిస్తున్నది, 9వ. వచనము
5. సొదొమ వారివలె వారి పాపము బయలుపరతురు, 9వ. వచనము
6. తమకు తామే వారు కీడుచేసికొని ఉన్నారు, 9వ. వచనము
7. వారు తమ క్రియల ఫలము అనుభవింతురు, 10-11 వచనాలు
    a. నీతిమంతులు
    b. దుష్టులు
8. వారు యౌవ్వన నాయకులచే అణగద్రొక్కబడుదురు (చూ. 4వ.వ), 12వ. వచనము
9. వారు స్త్రీల ద్వారా ఏలబడుదురు, 12వ. వచనము
10. వారి నాయకులు వారి మార్గములను తప్పింతురు, 12వ. వచనము
11. వారి త్రోవల జాడ (అది., ప్రణాళికలు మరియు గమ్యాలు) చెరిపివేయబడింది, 12వ. వచనము

తిరుగుబాటు దారుల ఈ పర్యావసానాలు ద్వితీ. 28:15-68 వచనాలను ప్రతిబింబిస్తున్నాయి.

JPSOA 10 మరియు 11 వచనాలును బ్రాకెట్లలో ఉంచింది.

**3:8**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"తన మహిమాన్విత సన్నిధి"** |
| **NKJV** | **"తన మహిమ దృష్టి"** |
| **TEV** | **"దేవుడు స్వయాన తానే"** |
| **LXX** | **"తన మహిమాన్విత వీక్షణ"** |
| **Peshitta** | **"తన మహిమ యొక్క ఔన్నత్యము"** |
| **REB** | **"ఆయన మహిమ"** |

MT చాలా దగ్గరగా NJKV ని అనుసరించింది. ''కన్నులు'' దేవుని యొక్క సన్నిధిని ప్రదర్శిస్తున్నది.

''మహిమ'' (*kabod*, BDB 458) మామూల పదమైనప్పటికి, సెమేటికు పరిధి యొక్క విస్తృత చాలా ఉంది.

**ప్రత్యేక అంశము: మహిమ (*doxa*)** (Special Topic: GLORY (doxa))

**ప్రత్యేక అంశము: మహిమ (*doxa*)**

బైబిలు విధానాలలో ''మహిమ''ను నిర్వచించడం కష్టము. LXX దాదాపు ఇరవై హెబ్రీ పదాలను తర్జుమా చేయుటకు *doxa* ను ఉపయోగించుకొంది. క్రొ.ని. అంతటా ఇది అనేక విధాలనుగా అనేక సార్లు ఉపయోగింపబడింది. ఇది దేవుడు, యేసు మానవులు మరియు మెస్సకు సంబంధించిన రాజ్యముకు అన్వర్తించబడింది.

పా.ని. లో ''మహిమ'' (*kabod*, BDB 458, KB 455-458) కు మామూలుగా వాడబడే హీబ్రూ పదం రెండు తూనికలకు (''బరువుగా ఉన్న'' KB 455) సంబంధించిన వాణిజ్య పదము. బరువుగా ఉన్నది విలువైనది లేక నికరమైనది. తరుచుగా దేవుని మహత్యమును తెలిపే పదానికి ఇది మరింత వెలుగునిస్తుంది (చూ. నిర్గ. 19:16-18; 24:17; 33:18; యెషయా 60:1-2). ఆయన ఒక్కడే యోగ్యుడు, గౌరవార్హుడు (చూ. కీర్త. 24:7-10; 66:2; 79:9) . పతనమైన మానవజాతి నమ్మకొనదగిన మెరుగైన వాడు, ఆయన తనను తాను మేఘము, చేయి, లేక

పొగతో ధరించుకొని ఉంటాడు (చూ. నిర్గ. 16:7,10; 33:17-23; యెషయా 6:5). యెహోవా కేవలము క్రీస్తుద్వారానే నిజముగా తెలియపరచ బడుతాడు (చూ. యోహాను 1:18; 6:46; 12:45; 14:8-11; కొలస్సీ. 1:15; 1 తిమోతి 6:16; హెబ్రీ. 1:3; 1 యోహాను 4:12).

*Kabod* యొక్క పూర్తి వివరణకు ప్రత్యేక అంశము: మహిమ (పా.ని.) చూడుము. విశ్వాసుల యొక్క మహిమ వారు సువార్తను అర్థము చేసికొని దేవుని మహిమ పరచాలి, వారిని వారు కాదు (చూ. 1 కొరింథీ. 1:29-31; యిర్మీయా 9:23-24). పూర్తి వివరణాత్మక తర్కము కొరకు NIDOTTE, వా. 2, పే. 577-587 చూడుము.

Copyright © 2014 Bible Lessons International

**3:9 "వారి ముఖలక్షణమే వారిమీద సాక్ష్యమిచ్చును"** Aramaic Targums లో ''తీర్పులో వారి పక్షపాతము (న్యాయపరమైన దూషణ మరియు లంచగొండితనము) వారిని నిందిస్తున్నది'' అని ఉంది. ఇది బహుశా 8వ. వచనములో ప్రస్తావించిన యెహోవా కన్నులు వర్సెస్ 9వ. వచనములోని యూదావారి పాపపు చూపుల మీద ఉన్న పదవిన్యాసము కావచ్చు.

▣ **"తమ పాపమును మరుగుచేయక సొదొమవారివలె దాని బయలుపరచుదురు"** మత్తీ 1:10 వచనము వలె యెషయా యూదాసమాజము యొక్క పాపములను సొదొమువారి (చూ. ఆదికాండము 19) పాపములతో పోల్చిచెపుతున్నాడు. ఈ యూదా నాయకులు (మరియు వారి కుంటుంబాల) వారి గర్వాన్ని, సంపదను, బలహీనులు మరియు సమాజములో బలములేని వారి మీద దాడులను బాహాటంగా విఱ్ఱవీగుతున్నారు.

సొదొమ అహంకారముతో నిండుకొని ఉండినది (యెహె. 16:50) యెహోవా వారిని నాశనము చేశారు, అలాగే ఇప్పుడు యూదా ఉంది (16వ. వచనము) వారు కూడా నాశనము చేయబడుతారు (16-50 వచనాలు, విషయము గర్విష్ఠులైన స్త్రీల నుండి గర్విష్ఠు యెరూషలేము వైపునకు కదిలింది).

▣ **"తమకు తామే వారు కీడుచేసికొని యున్నారు"** వారేమి విత్తుతున్నారో దానినే కోసుకొంటారు (చూ. 10-11 వచనాలు). ఇది ఆత్మపరమైన సూత్రము. దేవుడు నీతి నియమాలు కలవాడు కనుక తన సృష్టికూడా అలాగే ఉండాలి. మానవులు తమకు తామే దేవుని యొక్క స్థాయిలను పాడుచేసికొంటున్నారు. మనము ఏమి విత్తుతామో దానిని కోసుకొంటాము. ఇది విశ్వాసులు (అయితే ఇది రక్షణకు అన్వర్తించదు) మరియు అవిశ్వాసుల విషయంలోనూ సత్యమే (చూ. యోబు 34:11; కీర్త. 28:4; 62:12; సామె. 24:12; ప్రసంగి. 12:14; యిర్మీయా. 17:10; 32:19; మత్తయి. 16:27; 25:31-46; రోమా. 2:6; 14:12; I కొరింథీ. 3:8; 2 కొరింథీ. 5:10; గలతీ. 6:7-10; 2 తిమోతి 4:14; 1 పేతురు. 1:17; ప్రక. 2:23; 20:12; 22:12).

**3:12**

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV** | **"బాలురు వారిని బాధపెట్టుచున్నారు స్త్రీలు వారిని ఏలుచున్నారు"** |
| **TEV** | **"వడ్డీవ్యాపారులు నా ప్రజలను బాధపెట్టుచున్నారు మరియు వారి ఋణదాతలు వారిని మోసము చేస్తున్నారు"** |
| **NJB** | **"బాధపెట్టువారు వారి మీదకి లేచి ఉన్నారు, అన్యాయస్థులు వారిని ఏలుచున్నారు"** |
| **LXX** | **"దోచుకొనువాడు నిన్ను ఖాళీచేయును, అన్యాయస్థులు నిన్ను ఏలును"** |
| **Peshitta** | **"యువరాజులు నా ప్రజలను బయటికి పారవేయును, స్త్రీలు వారిని ఏలుదురు"** |
| **REB** | **"వడ్డీవ్యాపారుల నా ప్రజలను దిగంబరులను చేయును, అక్రమ వడ్డీవ్యాపారుల వారి మీద అజమాయిషీ చేయుదురు"** |
| **JPSOA** | **"నాప్రజల పరిపాలకులు చిన్న బిడ్డలు, ఇది స్త్రీలచే నడపబడెను"** |

MT లో ''నా ప్రజలు, వారిని బాధపెట్టేవారు, పిల్లలు మరియు స్త్రీలు వారిని ఏలుదురు'' అని ఉంది. స్పష్టంగా TEV, NJB, REB లు LXX ను అనుసరించాయి (''స్త్రీలు'' נשׁים, BDB 61 ని ''ఋణదాతలు [1] BDB 673 I, చూ. 24:2; נשׁא యొక్క సకర్మ అసమాపక బహువాచనము, చూ. 24:2 లేక [2] BDB 674 I, נשׁה యొక్క సకర్మక అసమాపక బహువచనము, చూ. నిర్గ. 22:25).

ఈ వచనాలు బహుశా ఈ కింది వాటిని గురించి కావచ్చు

1. అక్షరాక్షరంగా
   a. చిన్నబిడ్డ రాజు
   b. వీరు చేత నియంత్రింపబడుతున్నారు
      (1) ఒక బలమైన ''తల్లిరాణి''
      (2) చిన్నబిడ్డ రాజు యొక్క భార్యలు
      (3) న్యాయస్థానంలో స్త్రీలు
2. బలహీన మరియు అనుభవము లేని నాయకత్వానికి ఒక సాదృశ్యము

▣

**NASB, NRSV** **''తారుమారు''**

**NKJV** **''నాశనము''**

**NJB** ''చెరిపివేయు''

**LXX** **''పెడత్రోవపట్టించే''**

**Peshitta** **''ఆటంకము కలిగించు''**

**REB** **''పాడుచేయుటకు''**

ఈ క్రియ (BDB 118, KB 134, *Piel* సంపూర్ణము) కు అర్థము ''చుట్టుముట్టుట'' లేక ''మ్రింగివేయుట'' (చూ. నిర్గ. 15:12; సంఖ్యా. 16:30,32,34; 26:10; ద్వితీ. 11:6). *Piel* జాతిలో కూడా ఇది ''మ్రింగివేయుట'' అనే తెలియజేస్తున్నది, కాని ఇది నాశనానికి లేక ఏదైనా కలవరబడిన దానికి సాదృశ్యముగా కూడా ఉపయోగింపబడింది (చూ. 9:16; 19:3; 28:7).

ఇప్పటికీ పండితవర్గం ఒకటి, రెండు లేక మూడు హెబ్రీ మూలపదాలు/సహజాతాలు ఈ మూడు (בלע) అక్షరాలకు సరిపోయే అవకాశాలు ఏమైనా ఉన్నాయోమోనని తర్కించుకొంటున్నారు.

**NASB (సవరించబడిన) వాక్యము: 3:13-15**

**13వారు నీ త్రోవల జాడను చెరిపివేయుదురు.**
**యెహోవా వాదించుటకు నిలువబడియున్నాడు**
**జనములను విమర్శించుటకు లేచియున్నాడు**
**14యెహోవా తన జనుల పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చుచున్నాడు.**
**మీరే ద్రాక్షలతోటను తినివేసితిరి**
**మీరు దోచుకొనిన దరిద్రుల సొమ్ము మీ యిండ్లలోనే యున్నది**
**15నా ప్రజలను నలుగగొట్టి మీరేమి చేయుదురు?**
**బీదల ముఖములను నూరి మీరేమి చేయుదురు?**
**అని ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.**

**3:13-15** యెహోవా తన ప్రజల నాయకులతో (పెద్దలు మరియు రాజులు) వివాదానికి (అది., కోర్టు వాతావరణము, చూ. 1:2) దిగుతున్నాడు. వారు తన సమాజాన్ని నాశనము చేశారు (అది., ''ద్రాక్షతోట,'' 14వ. వచనము). వారు పేదలు, నిస్సాయకులు, సమాజములో బలములేని వారి బలహీనతలను వాడుకొన్నారు.

వారు న్యాయవ్యవస్థను వారి ప్రయోజనాలకు అక్రమమంగా (చూ. 9వ. వచనము) వాడుకొన్నారు, ఇప్పుడు యెహోవా ఎదుట తీర్పుకు నిలబడవలసి వచ్చింది.

మోషే నిబంధన యొక్క అవశ్యకాలు విషయమై ఇశ్రాయేలు/యూదా లెక్కఅప్పజెప్పుటకు ప్రవక్తలు నిర్వహించుచున్నారు, విధేయతకు పర్యవసాలు ఉన్నాయి మరియు అవిధేయతకు పర్యవసానాలు ఉన్నాయి!

**3:13**
**NASB, NKJV,**
**TEV, NJB,**
**LXX, Peshitta,**
**REB** **''ప్రజలు''**

**NRSV** **''జాతులు''**

ఏకవచనము LXX నుండి వచ్చింది, Peshitta అనుసరించింది. MT లో బహువచనము ఉంది. ఈ సందర్భానికి ఏకవచనము సరిపోతున్నది ఎందుకంటే ప్రవక్త యూదాను ఉద్దేశించాడు (అది., 14వ. వచనము). యెషయాలో ఇతర సందర్భాలలో ''అన్యులు'', ''జాతులు'' అని ఉపయోగింపబడింది. సందర్భము, సందర్భము, సందర్భము! MT విడ్డూరంగా లేదు! సందర్భమే చివరి మార్గదర్శి అవ్వాలి!

## NASB (సవరించబడిన) వాక్యము: 3:16-26

**16మరియు యెహోవా సెలవిచ్చినదేదనగా సీయోను కుమార్తెలు గర్విష్ఠురాండ్రై**
**మెడచాచి నడచుచు ఓర చూపులు చూచుచు కులుకుతో నడచుచు,**
**తమ కాళ్లగజ్జలను మ్రోగించుచున్నారు;**
**17కాబట్టి ప్రభువు సీయోను కుమార్తెల నడినెత్తి బోడి చేయును**
**యెహోవా వారి మానమును బయలుపరచును.**

**18ఆ దినమున యెహోవా గల్లుగల్లుమను వారి పాద భూషణములను సూర్యబింబ భూషణములను చంద్రవంకలను భూషణములను**
**19కర్ణభూషణములను కడియములను నాణమైన ముసుకులను 20కుల్లాయీలను కాళ్ల గొలుసులను ఒడ్డాణములను పరిమళ ద్రవ్యపు**
**బరిణలను 21రక్షరేకులను ఉంగరములను ముక్కుకమ్మలను 22ఉత్సవ వస్త్రములను ఉత్తరీయములను పైటలను సంచులను 23చేతి**
**అద్దములను సన్నపునారతో చేసిన ముసుకులను పాగాలను శాలువులను తీసివేయును.**

**24అప్పుడు పరిమళ ద్రవ్యమునకు ప్రతిగా మురుగుడును**
**నడికట్టుకు ప్రతిగా త్రాడును అల్లిన జడకు ప్రతిగా బోడితలయు**
**ప్రశస్తమైన పైవస్త్రమునకు ప్రతిగా గోనెపట్టయు**
**అందమునకు ప్రతిగా వాతయును ఉండును.**
**25ఖడ్గముచేత మనుష్యులు కూలుదురు**
**యుద్ధమున నీ బలాఢ్యులు పడుదురు**
**26పట్టణపు గుమ్మములు బాధపడి దుఃఖించును**
**ఆమె ఏమియు లేనిదై నేల కూర్చుండును.**

**3:16-26** యెహోవా సంపన్నవంతులు, పేరున్న నాయకత్వపు భార్యలను మరియు కుమార్తెలను ఖండిస్తున్నాడు.

1. గర్వపు నడత ( ''తలపైకెత్తి'', లేక ''మెడచాచి'')
2. ఓరచూపులు (అది., రంగులు వేసికొన్న కళ్ళు)
3. కులుకుతో నడచుచు (అది., చిన్నబిడ్డవలె వేగంగా, చిన్ని చిన్ని అడుగులు)
4. ఆకర్షణీయమైన కాళ్ళ గజ్జల సంగీతము

యెహోవా వీటిని చేయబోతున్నాడు (బైబిలుకు విరోధము)

1. నడినెత్తి పొక్కులతో బోడిచేయును (ఇక్కడ మాత్రమే, BDB 705, KB 764)
2. **వారి పాద భూషణములను లాగివేయులు**
3. **వారి ఉత్సవ వస్త్రములను తీసివేయును**
4. **వారి పరిమళ ద్రవ్యాలను మరియు అలంకారాలను తీసివేయును**
5. **వారి ప్రియులను భర్తలను చంపును**

The Jewish Study Bible, 18-24 వచనాలలో అనేక విషయాలు స్పష్టింగా లేవు అని ప్రస్తావించిన JPSOA యొక్క తర్జుమాను మరియు ఫూట్ నోట్స్ ను ఉపయోగించినది. ఇవి బహుశా అందానికి సంబంధించిన ప్రత్యేక వస్తువులను లేక విగ్రహారాధన గుర్తులను సూచిస్తుండవచ్చు. వాటిని పురుషులు మరియు స్త్రీలు ఇద్దరూ ధరించేవారు.

**3:16**

**NASB, NJB** **''గాజులను గలగలమని మ్రోగిస్తున్నారు''**

**NKJV, Peshitta** **''ఘల్లు ఘల్లుమనిపిస్తున్నారు''**

**NRSV** **''గల గలమని పించుట''**

**TEV** **''కాళ్ళ గజ్జెల ఘల్లుమనిపించుట''**

క్రియ (BDB 747, KB 824, *Piel* అసంపూర్ణము) ఒక వ్యక్తి నడుస్తున్నప్పుడు వచ్చే కాళ్ళ గజ్జల శబ్దాన్ని తెలియజేస్తున్నది (అది., ఆకర్షించడానికి). మూలార్థము కేవలము ఇక్కడ మరియు సామె. 7:22 లో మాత్రమే కనుగొనగలము.

**3:17**

**NASB, NJB, REB** **''వారి నుదిటిని బోడి చేయుట''**

**NKJV** **''వారి రహస్య అవయవాలను చూపించు''**

**NRSV, Peshitta** **''వారి రహస్య అవయవాలను నగ్నము చేయుట''**

**TEV** **''వారి తలలను గొణిగి, బోడిగా ఉంచుట''**

**LXX** **''వారి ఆకారాలను బయటపెట్టుట''**

MT ఈ కింది అర్థాలను ఇచ్చే అరుదైన పదాన్ని (BDB 834) ఉపయోగించింది

1. ఒరలు (తలుపుకు), 1 రాజులు 7:50
2. మర్మాంగాలు (స్త్రీల యొక్క సంతాన భాగాలు), యెషయా 3:17 (?)

ఇక్కడ ఒక Akkadian మూలము (KB 983) ఉంది, అర్థము ''నుదురు'', దీనిని కూడా పరిగణించవచ్చు. ఈ గర్విష్టి, ప్రసస్త వస్త్రములు, సంపన్నతను చూపించుకొనేవారు అణుకువ కలిగి ఉండాలి!

**3:18 "తల కడియాలు"** IVP *Biblical Background Commentary* (ఐవిపి బిబ్లికల్ బాక్ గ్రౌండ్ కామెంటరీ) ఇవి ''సూర్యబింభ భూషణములు'' ను సూచిస్తున్నాయని చెపుతున్నది. కాబట్టి ''చంద్రవంకల భూషణములు'' చంద్ర ఆరాధానను ప్రతిబింబిస్తున్నట్లు, ఇవి సూర్య ఆరాధనను తెలియజేస్తున్నాయి.

▣ **"చంద్రవంకలను భూషణములు"** ఇది (BDB 962) చంద్రుడి ఆరాధనకు చిహ్నామై ఉంది.

1. సైనిక ఒంటెల మీద, న్యాయా. 8:21
2. మిద్యానీయుల రాజుల మీద, న్యాయా. 8:26
3. సంపన్న వంతులైన యూదా స్త్రీల మీద, యెషయా 3:18

వారి విచ్చలవిడి విగ్రహారాధనకు ఇది మరొక ఉదాహరణ!

**ప్రత్యేక అంశము: చంద్రుని పూజించుట (**Special Topics: Moon Worship)

**ప్రత్యేక అంశము: చంద్రుని పూజించుట**

చంద్రుని ఆరాధించడము *Sumer* (తెలియబడిన మొదటి నాగరికత) నుండి ప్రారంభమైన పురాతన తూర్పు ప్రాంత సమీపములో సర్వదా వ్యాపించిన పురాణము. పురాణ కోణములో ఒక పురుషుడు మరియు స్త్రీ ఇద్దరూ ఉంటారు. మొదట ఈ చంద్ర దేవుడు *Ninlil* అనే ధాన్య దేవతను *Enlil* అనే ఆకాశ దేవుడు బలత్కారము చేయుట వలన జన్మిస్తాడు. *Enlil* చేసిన పనిని బట్టి ఆయనను దేవతగళము నుండి తరిమేసి, పాతాళములోనికి త్రోసిపేయబడ్డాడు. అయితే ఎప్పుడైతే *Ninlil* తాను గర్భవతినని తెలిసికొంటుందో, అప్పుడు ఆమె ఆయనతో చేరిపోయింది. పుట్టిన బిడ్డ *Sin* ప్రతిరాత్రి ఆకాశమును ఎక్కడానికి అనుమతించబడ్డాడు.

చంద్ర ఆరాధన దాని వివిధ స్థాయిలను బట్టి రూపించబడింది:

1. క్రొత్త చంద్రుడు – *Asimbabbar*
2. అర్ధచంద్రుడు – *Sin*
3. పౌర్ణమి చంద్రుడు – *Nanaa* (*En-su* నుండి సుమేరియన్ ''వెలిగింపబడుట'', ''జ్ఞాన ప్రభువు'')

ప్రముఖంగా వీటి పేర్ల అర్థము ''తెలివి ప్రభువు'' (అది., *Su'en* Akkadian) లేక ''వెలిగింపబడుట'' (*Nanaa*, Sumerian). వీరు కల్దీయుల ఉర్ లో ఆరాధించబడేవారు. ఈ పట్టణమే తరచూ ననారు పట్టణముగా పిలువబడింది. పట్టణములో స్థాపించబడిన జిగారాట్స్ లో సంతాన జంటలు (i.e., *En'su* మరియు సహవాసి *Ningal*) ఆరాధించబడ్డారు (పై భాగము చదునుగా ఉండే పిరమిడ్లు). ఈ దంపతులకు మొదటి సంతానము సూర్వ దేవుడు (*Shamash*), తురువాత *Ereshkigal* (పాతాళమునకు రాణి) మరియు *Inanna* (పరాలోక/ఆకాశపు రాణి).

ఆచారము ANE అంతటా వ్యాపించింది, అయితే ఆరాధించే ముఖ్యమైన ప్రాంతాలు

1. ఉర్
2. హారాను
3. తేమా
4. కానాను
5. మెక్కా

ప్రధానంగా ఈ పురాణము నక్షత్రమండల ఆరాధన సంతాన పాఫల్యముతో మిశ్రమై ఉంటుంది.

పా.ని. నక్షత్రమండల ఆరాధనను (చూ. ద్వితీ. 4:19; 17:3; 2 రాజులు 21:3,5; 23:5; యిర్మీయా 8:2; 19:13; జఫన్యా 1:5) మరియు

సంతానసాఫల్య ఆరాధన (అది., *Ba'al* మరియు *Asherah*, యుగారిట్ పద్యాలు). హెబ్రీయులు, నిజానికి దేశసంచారులు, చంద్ర ఆరాధను వ్యతిరేకించే విషయములో చాలా జాగ్రత్త పడతారు ఎందుకంటే, రాత్రులలో ప్రయాణించే దేశసంచార ప్రజలకు చంద్ర ఆరాధన సర్వసాధారణము, అయితే వ్యవసాయకులకు, స్థిరపడిన వారికి సూర్య ఆరాధన సర్వసాధారణము. చివరకు దేశసంచారకులు స్థిరపడిన తరువాత నక్షత్ర ఆరాధన సమస్యగా మారింది.

Copyright © 2014 Bible Lessons International

**3:20 "పరిమళ ద్రవ్యపు బరిణలు"** ''బరిణలు'' అని తర్జుమాచేయబడిన ఈ పదము (BDB 108) నిజానికి ''ఇల్లులు''గా ఉంది. The Tyndale పా.ని. విశ్లేషకులు, J. Alec Motyer బహుశా ఇది ''పేరుప్రశిష్టలు'' గలవారిని సూచించవచ్చునేమో అని భావిస్తున్నాడు (పే. 58). ఆధునికులమైన మనకు ANE యొక్క సాంప్రదాయాలను గురించిన వివరాలు తెలియనవి ఎన్నో ఉన్నాయి, తరచూ మన వాఖ్యానాలు, ఊహాభావాలు సహజాతకాలు మరియు సందర్భాలను మీద ఆధారపడి ఉంటాయి. ఈ వివరాలేవీ మనము ప్రధాన అంశాన్ని మరియు సిద్ధాంతపరమైన అంశాలను అర్థము చేసికొనుటకు ప్రాధాన్యతలు కావు. ఇవి చాలావరకు ఆసక్తికరంగా ఉన్నాయి కాని శ్లోకాన్ని లేక పేరాగ్రాఫ్ యొక్క కేంద్రీయ సత్యాన్ని అర్థము చేసికోడానికి ఇవేమి ప్రధానమైనవి కావు. సూక్ష్మాంశముల మీద గురి ఉంచకండి.

**3:24 "నడికట్టుకు ప్రతిగా త్రాడును"** చూడడానికి ఇది అష్షూరు ద్వారా ఖైధీలనందరిని ఒకటిగా బంధించి, ప్రవాసమునకు కవాతు వెళ్ళునట్లు సూచిస్తున్నట్లుంది.

▣

| | |
|---|---|
| **NASB, NKJV** | **"అందమునకు ప్రతిగా వాతయును"** |
| **NRSV, TEV** | **"అందమునకు ప్రతిగా అవమానమును"** |
| **NJB, REB** | **"అదమునకు ప్రతిగా వాతలను"** |
| **Peshitta** | **"వారి అందము నాశనము చేయబడునట్లు"** |
| **LXX** | **-----వదిలివేయబడింది----** |

MT లో ''అందమునకు ప్రతిగా వాతపెట్టుట'' అని ఉంది. 'వాతపెట్టుట'' అనే పదము BDB 464 (కాలుట, గీసుకొనుట, వాత) నుండి వచ్చింది. NRSV మరియు TEV లోని ''అవమానము'' అనే పదము MT లో లేదు, కాని DDS (1QIsa.) నుండి వచ్చిన యెషయా చుట్టలో కనుగొనబడింది.

**3:26** నష్టాలను బట్టి ఏడ్చుతున్నట్లుగా యెరూషలేము (''ఆమె'', స్త్రీలింగము, 25,26 వచనాలు) మానవీకరణ చేయబడింది. సీయోను ఉత్సవ వస్త్రాలు యెషయా 61:3 లో పునరుద్ధరించబడ్డాయి, అలాగే జకర్యా 3:4 ను కూడా గమనించుము (కేవలము 22 వచనము మరియు జకర్యా 3:4 మాత్రలమే ఇదే అరుదైన పదము ఉత్సవ వస్త్రాలను తెలియపరచాయి).

# యెషయా 4

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| శేషించినవారి సిద్ధపాటు | సీయోను పునఃప్రారంభము | యెరూషలేము యొక్క పునరుద్ధరణ | యెరూషలేము పునరుద్ధరించబడుతుంది | యెహోవా యొక్క అంకురము |
| 4:1<br>4:2-6 | 4:2<br>(2)<br>4:3-6 | 4:2-6 | 4:2-6 | 4:2-6<br>(2-6) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 4:1**

**[1]ఆ దినమున ఏడుగురు స్త్రీలు ఒక్క పురుషుని పట్టు కొని "మేము మా అన్నమే తిందుము మా వస్త్రములే కట్టుకొందుము, నీ పేరుమాత్రము మాకు పెట్టి మా నింద తీసివేయు మని చెప్పుదురు!"**

**4:1-4** JPSOA తర్జుమా పాఠ్యభాగాన్ని రెండు పద్య భాగాలుగా ఒక గద్యభాగంగా విభజించింది.

1. 1b-3 వచనాలు
2. 4 వచనము
3. 5-6 వచనాలు గద్యభాగము వలె

మిగిలిన చాలా భాషాంతరాలు 3:16-4:1 అధ్యాయంతో 4:1 ని తీసికొన్నాయి. అవి కూడా ఈ వచనాలను గద్యము వలె నిర్మించలేదు. NKJV 2వ. వచనము మరియు NJB 2-6 వచనాలను ఒక పొడవాటి గద్యభాగ వాక్యంగా ఉంచుకొన్నాయి (JB 2-3 మరియు 4-6 దగ్గర పద్యభాగ విభజనను కలిగిఉంది), అయితే మిగిలిన చాలా వాటిలో గద్యమువలె ఉంది. ఒక పాఠ్యము గద్యంగా లేక పద్యంగా మరియు ఇంకా సహజ/అంశము విభజింపు జరిగితే తెలిసికొనుట ఎత కష్టమో ఇది తెలియజెప్పుతున్నది. ఆధునిక అధ్యాయ మరియు వచన బిభజన విషయంలో జాగ్రత్త వహించండి! అవి ఆత్మప్రేరణతో చేయబడినవి కావు!

**4:1** ఈ వచనము 3:6తో సంబంధము కలిగి ఉన్నట్లు కనిపిస్తున్నది (వివిధ క్రియలు, (BDB 1074 మరియు 4:1, BDB 304, అయితే రెంటికి అర్థము ''గట్టిగా పట్టుకొనుటకు''). ఖచ్చితంగా ఇది మెస్సయ యుగానికి సంబంధించి ఉండచ్చు (అది. 4:2, ''చిగురు''). హెబ్రీ పద్యభాగము ''ఇది అని నిర్ధారించడం'' కష్టము. తరచూ ఇది పదము మరియు అలాంటి క్రియల మీద ఉన్న ఒక విన్యాసముగా ఉంది.

▣ **''ఏడుగురు స్త్రీలు''** ఆదికాండము 1 వ. అధ్యాయానికి సంబంధించినదిగా ఏడు అనేది యూదుల భావంలో ఒక సంపూర్ణ సంఖ్య. కాబట్టి ఇది, 3:25-26 వలె, యెరూషలేము/యూదా నివాసులందరిని సూచిస్తున్నది.

▣ **''పట్టుకొని''** ఈ క్రియ (BDB 304, KB 302, *Hiphil* పరిపూర్ణము) ఒకడు మరొకని మీద లేక ఒక దాని మీద పూర్తి ఆజమాయిషీ కలిగి ఉండడాన్ని తెలియజేస్తున్నది (అది., ద్వితీ. 22:25; 25:11; 1 సమూ. 15:27; 2 సమూ. 1:11; 1 రాజులు 1:50; 2 రాజులు 2:12; 4:27; సామె. 7:13; 26:17; జకర్యా 8:23).

▣ **''నీ పేరుమాత్రము మాకు పెట్టి''** పేరు ఒక వ్యక్తి మరియు తన లక్షణాలనుకు ఒక గుర్తుగా ఉంది. ఈ కార్యము యొక్క ఉద్దేశము తదుపరి వచనము ''మానింద తీసివేయుము'' (BDB 62, KB 74, *Qal* ప్రార్థనార్థకము). ఎవరు దీని చేస్తారు?

1. 3:10 లోని నీతిమంతులు
2. 4:2-6 లోని మెస్సయ ''చిగురు''

▣ **''మా నింద తీసివేయుము''** ఈ నామవాచకము (BDB 357) ఈ కింది వాటిని సూచించవచ్చు

1. వారి పాపము మరియు యెహోవాకు విరోధముగా వారి తిరుగుబాటుకు చిహ్నముగా ఉంది
2. యుద్ధములో పురుషులందరూ మరణించుట చేత పిల్లలు లేకుండా వారికి కలిగిన వైధవ్యము (NASB Study Bible, పే. 965, NIDOTTE, వా. 2, పే. 75)

యెషయా 54:4 కు పై రెండు సరిపోతాయి ఎందుకంటే ''వైధవ్యము'' యెహోవా చేత పరిత్యాగానికి కూడా సూచించబడింది (అది., న్యాయసంబంధమైన సాదృశ్యము).

**NASB (సవరించబడిన) వాక్యము: 4:2-6**

**[2]ఆ దినమున యెహోవా చిగురు మహిమయు భూషణమునగును. ఇశ్రాయేలులో తప్పించుకొనినవారికి భూమిపంట అతిశయాస్పదముగాను శుభలక్షణము గాను ఉండును. [3]సీయోనులో శేషించినవారికి యెరూషలేములో నిలువబడినవానికి అనగా జీవముపొందుటకై యెరూషలేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు. [4]తీర్పుతీర్చు ఆత్మవలనను దహించు ఆత్మవలనను ప్రభువు సీయోను కూమార్తెలకున్న కల్మషమును కడిగివేయు నప్పుడు యెరూషలేమునకు తగిలిన రక్తమును దాని మధ్యనుండి తీసివేసి దాని శుద్ధిచేయునప్పుడు [5]సీయోనుకొండలోని ప్రతి నివాసస్థలముమీదను దాని ఉత్సవ సంఘములమీదను పగలు మేఘధూమములను రాత్రి అగ్నిజ్వాలా ప్రకాశమును యెహోవా కలుగజేయును. [6]మహిమ అంతటిమీద వితానముండును పగలు ఎండకు నీడగాను గాలివానకు ఆశ్రయముగాను చాటుగాను పర్ణశాల యొకటి యుండును.**

**4:2 "ఆ దినమున"** ఇది యెహోవా తన ప్రజల దగ్గరకు వచ్చే (ఆశీర్వదించుటకు లేక తీర్పుతీర్చుటకు) భౌష్యత్తు కాలమును సూచిస్తున్నది (చూ. 2:2,11,12,20; 3:7,18; 4:1,2). యెషయాలో ఇది పలుమార్లు వస్తున్న సారాంశము. ఇది యెషయా మనస్సులోని ఈ కింది వాటిని చెప్పుతున్నవేమో నిర్ధారించడం కష్టము

1. పర్షియా కాలములో జరూబబేలు మరియు యెహోషువా ద్వారా ప్రవాసము పునరుద్ధరింపబడుట (అది., ఎజ్రా మరియు నెహెమ్యా)
2. సెల్యూసిడు కాలములో మెక్కాబీస్ ద్వారా పునరుద్ధరణ
3. యేసు మొదటి రాకడ (క్రొత్తయుగానికి ప్రారంభము)
4. యేసు రెండవరాకడ (క్రొత్త యుగము యొక్క పరిసమాప్తి)

ఇక్కడ ఎలా ప్రవక్త విప్లవాత్మక పూర్తి తీర్పు నుండి ఒక విప్లవాత్మక పూర్తి క్షమాపణ మరియు పునరుద్ధరణకు జారుకొన్నాడో, గమనించండి! ఇది ప్రవచన సాహిత్యానికి ఉన్న ప్రత్యేకత. ఒకటి లేకుండా మరొకటి చెప్పబడదు! ఎప్పుడూ తీర్పు యొక్క గురి పునరుద్ధరణమే.

▣ **"యెహోవా చిగురు"** ఈ బిరుదును వివరించడానికి (BDB 855, తర్గమ్ దీనిని మెస్సయగా విశ్లేషించినది) దానియేలు మరియు జకర్యాల మీద నేనిచ్చిన వ్యాఖ్యానమును సూచిస్తాను, అక్కడ ఈ పదముకూడా ఉపయోగింపబడింది (అయితే ఒక గమనిక కొరకు, సాంకేతిక అర్థము కొరకు ఒక పదము మరియు వచనమునకు ఉపయోగించేటప్పుడు మనము జాగ్రత్త వహించాలి - సందర్భము, సందర్భము, సందర్భము కీలకమై ఉంది). ఈ పదము బహుశా కాలక్రమేపి ఎవరైతే ప్రత్యేకింపబడిన దేవుని సమృద్ధిని పునరుద్ధరించుకొన్న ఒక దేవుని సేవకుని యొక్క విస్తారతకు సూచననుండి పెంపొందింది (అది., ఒక మొలకు, ఒక చిగురు).

జకర్యా మీద నేను ఇచ్చిన వాఖ్యానము లోని నోట్స్ నేను పంచుకొంటాను.

> **జకర్యా 3:8 "ఒక చిగురు"** ఇది బహుశా ''మొలక'' (BDB 855) కావచ్చు. ఇది మెస్సయకు ఉన్న మరొక పేరు (చూ. 6:12; యెషయా. 4:2; 11:1; 53:2; యిర్మియా. 23:5; 33:15). దాని. 4:15 లోని పూర్తి వివరణ మరియు ప్రత్యేక అంశము: నజరేయుడైన యేసు చూడుము.
>
> ఈ పేరు 6:12 లో దావీదు వంశపు రాజుకు గుర్తుగా జరూబబేలుకు ఉపయోగింపబడింది. ఈ సందర్భములో మెస్సయకు యాజకత్వాన్ని ఉద్ఘాటిస్తూ ఇక్కడ ఉపయోగింపబడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. రెండు కోణాలు విమోచకుడు (యాజకత్వము, చూ. యెషయా 53) మరియు నిర్వాహత్వపు నాయకుడు (రాచరికము, చూ. యెషయా 9:6-7) రెండు జకర్యా గ్రంథములో కలిపిచెప్పబడ్డాయి (చూ. 4వ. అధ్యాయం).
>
> **జకర్యా 6:12 "చిగురు"** ఈ పదము (BDB 855) నకు అర్థము ''మొలక'' (చూ. 3:8; 6:12; యెషయా. 4:2; 11:1; 53:2; యిర్మియా. 23:5; 33:15). ఇది మెస్సయకు ఇవ్వబడిన పేరు. జకర్యాలో ఇది ఒక రకమైన మెస్సయగా జరూబబేలును సూచించింది (చూ. Ibn Ezra మరియు Rashi). జరూబబేలు అనే పేరు అకాడియను లో ''బబులోను మొలక'' అని అర్థమిస్తున్నది. ఇది బహుశా ఆయన క్రీ.పూ. 516లో దేవాలయాన్ని పునర్నించాడు గనుకు ఆయన పేరుకు ఇది ఒక విన్యాసము కావచ్చు, అయితే ఇది నిజానికి అంతిమంగా యేసును సూచిస్తున్నది. ఈ పేరు మరియు కలిసిపోయే క్రియ (''మొలకెత్తును'', *Qal* ప్రార్థనార్థకము) ఒకటిగా ఈ వచనములో కనిపిస్తున్నాయి.

**ప్రత్యేక విషయము: నజరేయుడైన యేసు** (Special Topic: Jesus the Nazarne)

**ప్రత్యేక విషయము: నజరేయుడైన యేసు**

యేసు సూచింపబడడానికి క్రొ.ని. యేసుకు ప్రత్యేక హోదాగా విభిన్న గ్రీకు పదాలు ఉపయోగించింది.

A. క్రొ.ని. పదాలు

1. నజరేతు - గలలియలోని ఒక పట్టణము (చూ. లూకా 1:26; 2:4,39,51; 4:16; అ.కా. 10:38). ఈ పట్టణము పురాతన అధారాలలో వ్రాయబడలేదు కాని ఆ తరువాత క్రొత్తగా వచ్చిన వ్రాతలలో కనిపించింది. యేసును నజరేయుడు అని చెప్పడం ఒక గొప్ప కొరకు కాదు (యోహాను 1:46). యూదుల వ్యతిరేకతకు గుర్తుగా ఈ పేరును శిలువపై ఉంచారు.

2. *Nazarēnos* - భోగోళిక ప్రాంతానికి సూచనగా దీనిని వాడి ఉండచ్చు (చూ. లూకా 4:34; 24:19).

3. *Nazōraios* - ఒక పట్టణానికి సూచన కావచ్చు, అలాగే హెబ్రీయుల మెస్సయికి సంబంధించిన ''శాఖ''కు ఒక పదజాలము కావచ్చు (*netzer*, చూ. యెషయా 4:2; 11:1; 53:2; యిర్మీయా 23:5; 33:15; జకర్యా 3:8; 6:12; క్రొ.ని.లో ప్రకటన 22:16). లూకా దీనిని యేసు కొరకు 18:37మరియు అ.కా. 2:22; 3:6; 4:10; 6:14; 22:8; 24:5; 26:9 లలో వాడాడు.

4. #3 *nāzir* (BDB 634, KB 684) కు సంబంధించినది. దీని అర్థము మ్రొక్కుబడి చొప్పున ప్రతిష్ఠచేయబడిన వాడు.

B. క్రొ.ని.లో లేని చారిత్రాత్మక ప్రయోగాలు. ఈ పేరుకు ఇతర చారిత్రాత్మక ప్రయోగాలు ఉన్నాయి.

1. ఇది యూదుల (ముందు-క్రైస్తవుడు) వంశ సమూహాన్ని (*అరామిక్ nāsōrayyā*)ను సూచిస్తున్నది.

2. యూదుల మద్యలో క్రీస్తు విశ్వాసులను తెలపడానికి ఇది ఉపయోగింపబడింది (చూ. అ.కా.24:5,14; 28:22, *nosri*).

3. సిరియా (ఆరామిక్) సంఘు విశ్వాసులను గూర్చి చెప్పడానికి క్రమముగా వాడే పదమిది. గ్రీకు సంఘాలలోని విశ్వాసులను పిలవడానికి ''క్రైస్తవుడు'' అనే పదం వాడేవారు.

4. యెరూషలేము పడగొట్టబడిన తరువాత సంఘానికి, సమాజమందిరానికి తేడా చూపడానికి పరిసయ్యులు జమియాను పునర్మించుకొన్నారు. క్రైస్తవులకున్న శాపాన్ని చెప్పడానికి ''పద్దెనిమిదవ బెనిడిక్షన్''లలో *Berakoth* 28b-29a లో విశ్వాసులను ''నజరేయులు'' అని వాడారు.

> ''నజరేయులు మరియు వారి వంశము క్షణములో కనిపించకుండా పోదురు గాక; వారు జీవ గ్రంథమునుండి తుడిచివేయబడి, మరల విశ్వాసుల జాబితాలో వ్రాయబడకుందురు గాక.''

5. Justin Martyr, *Dial*. 126:1, ద్వారా వాడబడింది. ఆయన యెషయా యొక్క *netzer* అయిన యేసు అని వాడాడు.

C. గ్రంథకర్త యొక్క అభిప్రాయము

యెహోషువాకు హీబ్రూలో విభిన్న అర్థాలున్నట్లు దీనిని గురించి నాకు తెలిసి ఉండినప్పటికి, ఈ పదానికి ఇన్ని అర్థాలు ఉండడము నాకు ఆశ్చర్యము కలిగించింది. ఈ క్రింది విషయాలను బట్టి దీనిని ఖచ్చితమైన అర్థము ఇదే అని చెప్పలేక పోతున్నాను:

1. మెస్సయ పదము ''చిగురు'' (*netzer*) లేక అలాంటి పదమే *nāzir* తో దీనికి గల సన్నిహిత సంబంధము (ఒకడు మ్రొక్కుబడితో ప్రాయశ్చిత్తము చేయబడడము)
2. గలలియా ప్రాంత అన్యులు వ్యతిరేక వాక్యముతో గల కలయిక
3. గలలియాలోని నజరేతుతో కొంచెమైనా లేక పూర్తిగా సంబంధము లేకపోవు శబ్దార్థము
4. మరణానంతర కోణములో ఇది దయ్యము నోటినుండి వచ్చినదాన్ని బట్టి (అది., ''మమ్మును నాశనము చేయుటకు వచ్చితివా?'').

ఈ పదాన్ని సమూహాల గురించి బైబిలుపరంగా పూర్తిగా అధ్యయనం చేయుటకు, Colin Brown (ed.), *New International Dictionary of New Testament Theology* (*న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియాలజీ*), *వా. 2*, *పే.346* లేక Raymond E. Brown,

*Birth of the Messiah* (బర్త ఆఫ్ ది మెస్సయ) *209-213, 223-225* పే.లు చదువుము.

Copyright © 2014 Bible Lessons International

▣ యెహోవా యొక్క ''చిగురు'' (NKJV, NRSV, JB) వివరణ

1. భూషణము, BDB 840, చూ. యిర్మీయా 3:19 (తరచూ దాని. 8:9; 11:16,41 లలో వాగ్దాన దేశమునకు ఉపయోగింపబడింది)
2. మహిమాన్వితము, BDB 458, అర్ధము ''అధికము'', ''గౌరవము'', మరియు ''మహిమ'' (''మహిమ'', BDB 802, అలాగే ఈ వచనములో కూడా)

ఈ రెండు పదాలు తరచూ ఒకటిగా కలిపి వాడబడ్డాయి (చూ. 13:19; 28:1,4,5),

కొన్ని తర్జుమాల ఈ వచనాన్ని పునరుద్ధరణ కాలంలో మొక్కల పెరుగుదలకు ఒక సూచనగా తీసికొన్నాయి (LXX, Peshitta, TEV, NJB, REB, NET Bible). ఒక భావంలో మెస్సయ మరియు పునరుద్ధరణ కాలము నిఘంటువుపరంగా ఒకదానికొకటి కలిసి ఉన్నాయి (2వ. వచనము యొక్క మొదటి భాగము; రెండవ భాగము ఫలవంతమైన వాగ్ధాన భూమి).

▣ **''ఇశ్రాయేలులో తప్పించుకొనినవారికి''** యెషయా తరచూ వారిని ప్రస్తావించి, వారిని గురించి వివరించాడు (చూ. 10:20; 37:31,32), 1:9లోని ప్రత్యేక అంశము చూడుము), అయితే ఆయన ఏ గుంపును ఉద్దేశిస్తున్నాడు? 2వ. వచనములోని ప్రారంభ విశ్లేషణను చూడుము.

లేఖనాల నిజమైన గ్రంధకర్త ఆత్మయై ఉన్నాడు. ప్రవచనాలలో మరియు అంత్యకాల పాఠ్యభాగాలలో మానవ గ్రంధకర్తలకు వారి సొంత సందేశాల పట్ల వారికే పూర్తి అవగాహన మరియు పూర్తి విస్తరణ తెలియదు. దీనిని బట్టి ఈ పాఠ్యభాగాలకు అనేక అర్థాలు ఉంటాయని నేననుకొంటున్నాను (అది., Sensus Plenier). అయితే కాలక్రమేణ అభివృద్ధి చెందుతున్న బయలుపాటులు, ఉద్దేశించిన పూర్తి అర్థాన్ని కలుగజేస్తాయి. తరచూ రాబోవు వివిధ నెరవేర్పులు ఆత్మయొక్క సందేశ ఉద్దేశాలకు సంబంధము కలుపుతాయి (అది., 7:14). ఏదిఏమైనా, సరైన వ్యాఖ్యానాలు మరియు ఎలాంటి బైబిలుపరమైన వాక్యమును మరియు ఎలాంటి సాహిత్యరకాన్ని ప్రారంభించే ఒక స్థలముగా ''గ్రంధకర్త ఉద్దేశ్యము'' తో ప్రారంభమవుతాయి.

**4:3** ఈ వచనము బహుశా యిర్మీయా కాలములోని యూదుల ఎవరైతే ప్రవాసములో లేరో, వారు వారిని ఒక యెహోవా యొక్క ఇష్టమైన ప్రజలుగా చూసికొనడానికి కారణమై ఉండచ్చు, అయితే యెహెజ్కేలు ఇది ఇలా కాదు అని తెలుపుతున్నాడు. ప్రాధమికంగా యెహోవా ఎవరైతే తిరిగి వచ్చారో వారితో వ్యవహరిస్తాడు (చూ. ఎజ్రా మరియు నెహెమ్యా).

▣ **''యెరూషలేములో దాఖలైన ప్రతివానికి''** ఇక్కడ రెండు విశేషణాత్మక సమస్యలు ఉన్నాయి.

1. ఇది యూదా ముఖ్యపట్టణమైన యెరూషలేమును సూచిస్తున్నదా లేక క్రొత్తయుగానికి చిహ్నమైన ''క్రొత్త యెరూషలేము' సూచిస్తున్నదా (చూ. ప్రకటన 21)? ఇది ఒక చరిత్రాత్మకమా లేక అంత్యకాలసంబంధితమా?
2. జీవగ్రంధము (కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము)

**ప్రత్యేక విషయము: దేవుని రెండు గ్రంధాలు** (SPECIAL TOPIC: THE TWO BOOKS OF GOD)

## ప్రత్యేక విషయము: దేవుని రెండు గ్రంధాలు

A. దేవుడు తనను తాను రెండు విధాలుగా బయలుపరచుకొన్నాడు.

1. ప్రకృతి (అది., సృష్టి, చూ. కీర్త. 19:1-6, ఇది ''ప్రకృతిసిద్ధమైన బయలుపాటు'' అని పిలువబడింది)

2. దేవుని లేఖనము (చూ. కీర్త. 19:7-14, ఇది ''ప్రత్యేక బయలుపాటు'' అని పిలువబడింది)

ఇందుచేతనే అంత్యమంగా సామాన్యశాస్త్రము మరియు విశ్వాసమునకు మధ్య వివాదముందని నేననుకోను, ఉన్న సత్యమంతా దేవుని సత్యమే. దయయుంచి ఆదికాండము 1-11 లోని నా వ్యాఖ్యానము ఉచితంగా www.freebiblecommentary.org ఆన్ లైన్ లో చూడుము.

B. దాని. 7:10; ప్రక. 20:12 లలో రెండు గ్రంథాలు చెప్పబడ్డాయి

1. ''కార్యాల గ్రంథము'' అవి మంచివైనా, చెడ్డవైనా మానవులు చేసే ప్రతి పని నమోదై ఉన్న గ్రంథము. ఒక విధంగా ఇది దేవుని జ్ఞాపకానికి ఒక సాదృశ్యము మరియు ఆ దినము మానవులందరూ వారికి బహుమానముగా ఇవ్వబడిన జీవిత గృహనిర్వాహత్వమును గురించి వారి సృష్టికర్తకు లెక్క అప్పజెప్పవలసి ఉంది.

   a. కీర్తనలు 56:8; 139:16
   b. యెషయా 65:6
   c. మలాకీ 3:16
   d. ప్రక. 20:12-13

2. ''జీవ గ్రంథము'' ఈ గ్రంథము ఎవరికైతే యెహోవా/యేసుతో గల విశ్వాసము/మారుమనస్సు/విధేయతా సంబంధాలు ఉన్నాయో వారిని జాబితా చేసింది. ఎవరైతే విమోచింపబడ్డారో, పరలోక నిబద్ధులో వారు దేవుని జ్ఞాపములో ఉన్నట్లు ఇది ఒక సాదృశ్యము.

   a. నిర్గమకాండము 32:32-33
   b. కీర్తన 69-28
   c. యెషయా 4:3
   d. దానియేలు 12:1
   e. ఫిలిప్పీయులు 4:3
   f. హెబ్రీయులకు 12:23
   g. ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12,15; 21:27
   h. ఇంకా 1 Enoch 47:3; 81:1-2; 103:2; 108:3 లో కూడా ప్రస్తావించబడింది

ఈ గ్రంధాలు తన వాక్యము యెడల దేవుని విశ్వాస్యతను తెలియజేస్తున్నది. ఎవరైతే తిరగబడి, నిరాకరిస్తారో, వారని గుర్తించుకొంటారు; ఎవరైతే మారుమనస్సు పొంది, విశ్వసించి, విధేయించి, పరిచర్య చేసి, ఓర్పు కలిగి ఉంటారో, ఆయన మరచిపోతాడు (చూ. కీర్త. 103:11-13; యెషయా. 1:18; 38:17; 43:25; 44:22; మీకా 7:19). ఇక్కడ దేవుని యొక్క మారని, కనికరముగల, లక్షణము, వాగ్దానాలు, అనుగ్రహాలలోని గొప్ప అభయము మరియు నమ్మకాలు ఉన్నాయి. దేవుడు విశ్వసనీయుడు! ఆయన తనను గురించి తాను బయలుపరచుకొన్నవి నమ్మతగినవి!

Copyright © 2014 Bible Lessons International

**4:4** ఈ వచనము ఆత్మ శుభ్రతకు రెండు సాదృశ్యాలను కలిగి ఉంది.

1. కడిగి వేయుట

   a. శుద్ధిచేయడం, BDB 934, KB 122, *Qal* సంపూర్ణత
   b. కల్మషము కడిగివేయు (అసలు అర్థం, ''పిండివేయు''), BDB 188, KB 216, *Hiphil* అసంపూర్ణము (బలియర్పణ శబ్దార్థము ఉంది, చూ. 2 దిన. 4:6; యెహె. 40:38)

2. అగ్ని

a. ఆత్మ యొక్క తీర్పు ద్వారా, చూ. 28:6

b. ఆత్మ యొక్క దహనము ద్వారా, చూ. 1:31; 9:19 (1:31 లోని ప్రత్యేక అంశము: అగ్ని చూడుము)

''ఆత్మ'' (*ruah*)ను యెహోవా తీర్పు యొక్క భీకరమైన, నాశనము చేయు గాలి వలె అర్థము చేసికొనవలెను. యూదా వారి బుద్ధిపూర్వక తిరుగుబాటు కొరకు తీర్పుతీర్చబడాలి, శుద్ధిచేయబడాలి.

▣ **''కల్మషము''** ఇది పాపము కొరకు ఉపయోగింపబడిన ఒక బలమైన పదము (BDB 844)

1. యెషయా 28:8 లో మనుష్యుల వాంతి
2. యెషయా 36:12 లో మనుష్యుల మలవిసర్జన (చూ. ద్వితీ. 23:14; యెహె. 4:12)

▣ **''సీయోను కుమార్తెలు''** ఇది 3:16-20 లో యెరూషలేము కొరకు ఉపయోగించిన ఒక సాదృశ్యము. ఇది ''యెరూషలేము''నకు సమాంతరముగా ఉంది.

▣ **''రక్తమును. . .తీసివేసి''** ఇది (BDB 196) ప్రణాళికబద్ధంగా ప్రాణం తీయుటకు సాదృశ్యముగా ఉంది. ఇక్కడ బహుశా ఇది పేదలు మరియు సాంఘికముగా అణగద్రొక్కబడిన వారిని స్వార్థానికి ఉపయోగించుకోడాన్ని సూచించవచ్చు (అది., ఆమె మధ్యనుండి)

**4:5** ఇది నిర్గమము మరియు అరణ్యసంచార కాలములలో యెహోవా వ్యక్తిగత ప్రత్యక్షత మరియు జాగురతకు ఒక చారిత్రాత్మక ఉదాహరణ. ఇది *Shekinah* మహిమామేఘాన్ని సూచిస్తున్నది (అది., నిర్గ. 13:21,22; 40:38; సంఖ్యా. 9:15-23; కీర్త. 78:14; 99:7; 105:39). ఆయన (లేక ఆయన దూత) మరల తన ప్రజలను వ్యక్తిగతంగా నడిపించి, వారి అవసరాలన్ని సమృద్ధిగా అనుగ్రహిస్తాడు.

▣ **''యెహోవా కలుగజేయును''** ఈ క్రియ (BDB 135, KB 153, *Qal* సంపూర్ణము) కేవలము దేవుని సృష్టిక్రియకు మాత్రమే ఉపయోగింపబడింది (చూ. ఆకా. 1:1)

▣ **''ఆశ్రయము''** ఈ పదము **(**BDB 342 I) వీటిని సూచించవచ్చు

1. *Shekinah* మేఘము వలె ఒక రక్షణ కప్పు (నిర్గమము మరియు అరణ్యసంచార కాలములో వలె ప్రజలందరి మీద)
2. వివాహ ముసుకు (చూ. కీర్త. 19:5; యోవేలు 2:16)

కొంతమంది దీనిని 4:1 లో నిరాశకు గురియై యున్న స్త్రీలకు ఒక వివాహ సాదృశ్యానికి సంబంధము కలపగా, వ్యాఖ్యాతలు మరికొందరు గుడారము మరియు యెరూషలేములోని దేవాలయ పునరుద్ధరణకు సంబంధము కలిపారు, ఇది ఒక వివాహ సాదృశ్యములో యెహోవా/మెస్సయ మరియు ఆయన ప్రజలు కలయికను తెలియజేస్తున్నది (చూ. 5:1; హోషయా 1-3; ఎఫెసీ. 5:21-33).

**4:6** యెహోవా యొక్క కాపుదలను చెప్పడానికి అనేక సాదృశ్యాలు కలపబడ్డాయి (ఎండ మరియు తుఫాను నుండి)

1. కప్పు, BDB 697**,** చూ. 1:8; కీర్త. 27:5; 31:20; ఇదే అంశము 32:2 లో కూడా ఉంది
2. ఆశ్రమము, BDB 340
   a. నామవాచకము, యెషయా 25:4
   b. క్రియ, యెషయా 14:23; 57:13
   c. కీర్తనలు, 14:6**;** 46:1**;** 61:4**;** 62:7,8**;** 71:7**;** 73:28**;** 91:2,9**;** 94:22**;** 142:5
3. యెషయాలోని ఇతర పాఠ్యభాగాల నుండి, ఒక ''రక్షణ'', BDB 731**,** చూ**.** 17:10**;** 27:5

తరచూ ఈ సాదృశ్యాలు యెహోవాకు ఈ కింది వానివలె ఉన్నాయి

1. కాపుదల చేసే ఒక తల్లి లేక పక్షి (అది., వాని రెక్కల క్రింద ఆశ్రమము)
2. ఎత్తైన కోట లేక బలమైన దుర్గము (చూ. కీర్త. 18-1)

విశ్వాసులు వారి నిబంధన దేవుని కాపుదల మరియు దగ్గరి జాగురత మీద నమ్మిక ఉంచగలరు! మనము కేవలము మారుమనస్సు పొందితే, విశ్వసించితే, పరిచర్య చేస్తే, ఓర్పుగా ఉంటే ఆయన మనతో మన కొరకు ఉన్నాడు. నిబంధనకు వాగ్ధానాలు (ప్రయోజనాలు) మరియు బాధ్యతలు (విధులు) ఉన్నాయి. రెండింటికి పర్యవసానాలు ఉంటాయి!

# యెషయా 5

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ద్రాక్షతోట ఉపమానము | దేవుని యొక్క నిరాశ ద్రాక్షతోట | ద్రాక్షతోట గీతము | ఒక ద్రాక్షతోట గీతము | ద్రాక్షతోట యొక్క గీతము |
| 5:1-2 | 5:1-7 | 5:1-2 | 5:1-2 | 5:1-4 |
| (1-2) | (1b-2) | (1-2) | (1-2) | (1-4) |
| 5:3-6 | | 5:3-4 | 5:3-4 | |
| (3-6) | (3-6) | (3-4) | | |
| | | 5:5-6 | 5:5-6 | 5:5-7 |
| | | (5:6) | | (5-7) |
| 5:7 | | 5:7-10 | 5:7 | |
| (7) | (7) | (7-10) | (7) | |
| దుష్టులకు శత్రువులు | దుర్మార్గుల మీద తటస్థించే తీర్పు | | ప్రజలు చేసే దుర్మార్గత | శాపాలు |
| 5:8-12 | 5:8-10 | | 5:8-10 | 5:8-10 |
| (8-12) | (8-10) | | | (8-10) |
| | 5:11-12 | 5:11-13 | 5:11-14 | 5:11-14 |
| | (11-12) | (11:13) | | (11-14) |
| 5:13-17 | 5:13-17 | | | |
| (13-17) | (13-17) | | | |
| | | 5:14-17 | | |
| | | (14-17) | | |
| | | | 5:15-17 | 5:15-17 |
| | | | | (15-17) |
| 5:18-23 | 5:18-19 | 5:18-24 | 5:18-19 | 5:18-19 |
| (18-23) | 18:19) | (18-24) | | (18-19) |
| | 5:20 | | 5:20 | 5:20 |
| | (20) | | | (20) |
| | 5:21 | | 5:21 | 5:21 |
| | (21) | | | (21) |
| | 5:22-23 | | 5:22-25 | 5:22-24 |
| | (22-23) | | | (22-24) |
| 5:24-25 | 5:24-25a | | | యెహోవా యొక్క కోపము |
| (24-25) | (24:25a) | | | |
| | 5:25b | 5:25-30 | | 5:25 |
| | (25b) | (25:30) | | (25) |
| | | | | దోపిడిదారులకు యెహోవా సమను |
| 5:26-30 | 5:26-30 | | 5:26-29 | 5:26 |
| (26-30) | (26-30) | | | (26) |
| | | | | 5:27 |
| | | | | (27) |
| | | | | 5:28 |
| | | | | (28) |
| | | | | 529 |
| | | | | (29) |
| | | | 5:30 | 5:30 |
| | | | | (30) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పూర్వపరాల అధ్యయనం

A. ఈ అధ్యాయం యొక్క చారిత్రిక సందర్భాన్ని తెలుసుకోవడం కష్టం. దీనిని యెషయా పరిచర్యలోని ఏ భాగానికైనా అన్వర్తింపచేసికొనవచ్చును. ఆధునికులకు ప్రవచన గ్రంధాలు ఎలా కూర్చబడ్డాయో తెలియదు.

B. చూడడానికి ఈ జానపదగేయం యూదా యొక్క తెగలు గుమికూడినప్పుడు పాడేపాటగా ఉంది. అయితే దీనిని దేవాలయములో పాడేవారో లేక మార్కెటు స్థలాలలో పాడేవారో మనకు తెలియదు.

C. గుర్తించుకోవలసిన ముఖ్యవిషయం ఏమిటంటే, ఆధిక్యత బాధ్యను తెచ్చిపెట్టుతుంది (లూకా 12:48).

D. క్రొ.ని.లో జానపద సాదృశ్యాలు పలుచోట్ల కనిపిస్తాయి (చూ. మత్తయి. 21:33-46; మార్కు 12:1-2; లూకా 20:9-19).

E. యెషయా యొక్క ప్రవచన పరిచర్య కాలములో ఎక్కువభాగం యూదా ఉన్నత విజయవంతమైన మరియు సంపన్న దేశముగా ఉండేదని గుర్తించుకోవాలి. ఈ సంపన్నత ఆత్మసంబంధ బలహీనత మరియు దేవుని మీద మరియు ఆయన నిబంధన వాగ్దానాలు మరియు ఆవశ్యకాల మీద కాకుండా మానవ శక్తిసామర్థ్యాల మీద ఆధారాపడేట్టు చేసింది.

### సంక్షిప్త రూపురేఖ

A. ఉపమాన గీతిక, 1-6 వచనాలు
B. నిందాస్తుతి వ్యాఖ్యానము, 7వ. వచనము
C. ఫలిభరితమైన యెహోవా తీర్పు, 8-30 వచనాలు
   1. వరుస విపత్తులు, 8-23 వచనాలు
   2. తీర్పు, 24-30 వచనాలు

a. ప్రకృతి సిద్ధము, 25వ. వచనము

b. దండెత్తివచ్చువాడు, 26-30 వచనాలు

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యము: 5:1-2**

**[1]నా ప్రియునిగూర్చి పాడెదను వినుడి**
**అతని ద్రాక్షతోటనుబట్టి నాకిష్టుడైనవానిగూర్చి పాడెదను వినుడి.**
**సత్తువ భూమిగల కొండమీద నా ప్రియునికొక ద్రాక్షతోట యుండెను**
**[2]ఆయన దానిని బాగుగా త్రవ్వి రాళ్లను ఏరి**
**అందులో శ్రేష్ఠమైన ద్రాక్షతీగెలను నాటించెను**
**దాని మధ్యను బురుజు ఒకటి వేయించి ద్రాక్ష తొట్టిని తొలిపించెను.**
**ద్రాక్షపండ్లు ఫలింపవలెనని యెదురు చూచుచుండెను**
**గాని అది కారుద్రాక్షలు కాచెను.**

**5:1 "పాడెదను"** ఈ పరిచయ క్రియ **(**BDB **1010**, KB **1479**, *Qal* ఉద్బోధకము) 26:1 మరియు 42:10 వచనాలలో కూడా ఉపయోగించబడింది. నామవాచకము కూడా 1వ. వచనములో కనిపిస్తుంది. తరచూ పాటలు సంఘటనలకు గుర్తుగా ఉపయోగించబడ్డాయి (**cf.** నిర్గ**.** 15:1**;** సంఖ్యా**.** 21:17**;** న్యాయా**.** 5:1**;** 1 సమూ**.** 18:6).

ఇక్కడ పాట బాటసారులు ఆగి, వినేటట్లు వారిని ఆకర్షించడానికి ఉపయోగింపబడ్డాయి.

▣ **"ఇష్టుడు. . . ప్రియుడు"** హెబ్రీలో ఇవి రెండు విభిన్న పదాలు. మొదటిది (BDB 391) **సహజంగా** ఒక కుటుంబ సభ్యుని పద్యకావ్యములో ఉపయోగింపబడేది. రెండవది (BDB 187) పరమగీతాలలో ఒక ప్రేమికుని కొరకు ఉపయోగించబడింది. ఇక్కడ ఇది యజమాని ప్రత్యేకంగా ఆశిస్తున్న ఒక ప్రత్యేక స్నేహితుని సూచిస్తున్నది. ఇది యూదా వ్యవసాయ సమాజానికి ఇది సరైన హేతువుగా ఉంది.

▣ **"ద్రాక్షతోట"** ద్రాక్షతీగ (లేక ద్రాక్షతోట) ఇశ్రాయేలీ జాతికి ఒక గుర్తుగా ఉంది (అది., నిర్గ**.** 15:17**;** కీర్త**.** 80:8**;** యిర్మీయా**.** 2:21**;** 12:10) అలాగే ఒలీవ వృక్షము మరియు పావురము కూడా. ప్రవక్తల ద్వారా యూదా ఒకేఒక నిజమైన ''దేవుని ప్రజలు'' గా పరిగణింపబడింది.

▣ **"సత్తువ భూమిగల కొండమీద"** ''కొండ''కు అక్షరాక్షర అర్థం ''కొమ్ము'' (BDB 901), ఒంటరి కొండ సూర్యకాంతి కొరకు మరియు వర్షము ఇంకిపోవడానికి వీలుగా ఉన్న భావముతో ఉపయోగింపబడింది. సరైన ''కొండ'' ''మంచి'' ద్రాక్షతీగెలను నాటడానికి, మంచి కోతను కోయడానికి సరిగ్గా సిద్ధపరచబడి ఉంటుంది!

''సారవంతము'' నకు విశేషణము అక్షరాక్షరంగా ''నూనె కుమారుడు'' లేక ''కొవ్వు కుమారుడు'' (BDB 1032), ఇది సారవంతమునకు మరియు విస్తారతకు ఒక సాదృశ్యముగా ఉంది (చూ. 28:1,4).

**5:2** 2-5 వచనాలలోని క్రియ (BDB 793, KB 889) మీద ఒక పదవిన్యాసము ఉంది, ఇది ఏడు సార్లు ఉపయోగింపబడింది. ఇది ఇలా తర్జుమా చేయబడింది

1. వేయించెను, 2 వచనము (రెండుసార్లు)
2. చేసెను, 4వ. వచనము (రెండుసార్లు), తన ద్రాక్షతోటకు దేవుడు చేయునది

3. వేయించెను, 4వ. వచనము (రెండసార్లు)

4. చేసెను, 5వ. వచనము, దేవుడు తన తిరుగుబాటుదారులకు, అవిశ్వాస ద్రాక్షతోటకు చేయునది

▣ **"ఆయన దానిని బాగుగా త్రవ్వి రాళ్లను ఏరి"** మొదటి క్రియ (BDB 740, KB 810, *Piel* అసంపూర్ణము) పా.ని. లో కేవలం ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. KJV లో ''కంచెవేయించి'' అని ఉంది. హెబ్రీ పదానికి ఇది సరైన పద తర్జుమా కాదని నేను భావించా, సందర్భానికి ఇది బాగా సరిపోతున్నది. పాలస్తీనాలో రాళ్ళ పొలములో రాళ్ళు ఏరినప్పుడు ఆ రాళ్ళను ఒక కంచెలా వేసేవారు. తరచూ ద్రాక్షతోటలు చుట్టూ రాతి గోడలు ఉన్న తవ్విన కాలువల ద్వారా (LXX, Peshitta, Valgate) కాపుదల చేయబడుతాయి (ఇంకా మొదటి క్రియ యొక్క అర్థము కూడా). ఖచ్చితంగా ఇక్కడ యెషయా పందిరివేసే మెళుకువలను వివరిస్తున్న అవకాశముంది. రాళ్ళు పొలాన్ని చదును చేయడానికి ఉపయోగింపబడేవి.

అలాగే రాళ్ళు కుప్పలుగా చేర్చి ద్రాక్షపళ్ళ గుత్తులను నేలకు పైగా ఉంచడానికి ఉపయోగించే అవకాశము కూడా ఉంది **(**James Freeman, *Manners and Customs of the Bible* [మేనర్స్ అండ్ కస్టమ్స్ ఆఫ్ ది బైబిల్]**,** పేజీలు**.** 360-363).

▣ **"శ్రేష్ఠమైన ద్రాక్షతీగెలను"** ఇది ''sorek'' (BDB 977 I, చూ. యిర్మియా. 2:21). అని పిలువబడే తళతళ మెరిసే ఎరుపురంగు ద్రాక్షలను సూచిస్తున్నది. ఈ ద్రాక్షపండ్లకు ఈ పేరు పాలస్తీనా లోని ఒక లోయలోనుండి వచ్చింది (చూ. న్యాయా. 16:4). అవి యిర్మియా 2:21 లో చాలా ఖరీదైన అరుదైన రకమైన ద్రాక్షాలుగా చెప్పబడ్డాయి. ఈ ద్రాక్షతీగల రకాలను మెస్సయాకు సంబంధించిన వాక్యభాగాలలో కూడా చెప్పబడ్డాయి (చూ. ఆది. 49:11).

▣ **"బురుజు"** ఇది (BDB 153, ''కావలివాడు నిలచే బురుజు'' పొలములో నుండి తీసివేసిన రాళ్ళతో కట్టేవారు) రక్షణ కొరకు మరియు కేవలము మొక్కలు నాటేటప్పుడు మరియు సెప్టంబరులో కోతకాలములో మాత్రమే ఉపయోగించేవారు (1:8లో చెప్పబడిన ''బూతు'' అనే పదమువలె ఇది కూడా ఉద్దేశింపబడింది). ఇదే పదము ఒక సైనిక బురుజును కూడా సూచిస్తుంది (చూ. యెషయా 2:15). సందర్భము, సందర్భము, సందర్భము**!**

▣ **"ద్రాక్ష తొట్టిని తొలిపించెను"** ఇది రాతి ఉపరితలము మీద ఒక సన్నటి మానవ నిర్మితమైన గుండము, స్త్రీలు ద్రాక్షలను కాళ్ళతో త్రొక్కడానికి వీలుగా ఉంటుంది, ఆతరువాత ఆ రాతిలోని ఒక మార్గము ద్వారా పెద్ద గుండములోనికి ద్రాక్షరసము పారుతుంది, అక్కడ అది నిలువచేయబడుతుంది.

▣

| | |
|---|---|
| **NASB** | **"నిష్ప్రయోజనమైంది"** |
| **NKJV, NRSV, NJB, REB** | **"కారుద్రాక్షలు"** |
| **TEV, JB** | **"ప్రతి ద్రాక్ష పులుపు"** |
| **LXX** | **"ముల్లులు"** |

హబ్రీ పదము ఈ కింది వాటిని సూచించగలదు

1. దుర్గంధమైన లేక హానికరమైన కలుపు**,** ఏకవచనము, చూ. యోబు 31:40

2. దుర్గంధమైనవి, నిష్ప్రయోజనమైనవి, బహువచనము

మూలార్థము ఈ క్రింది వాటి దుర్గంధవాసనను సూచిస్తున్నది

1. శవాలు, యెషయా 34:3 (చూ. 5:25); యావేలు 2:20; ఆమోసు 4:10

2. మిడతలు, యోవేలు 2:20 (చనిపోయిన సైన్యానికి సాదృశ్యము)

ఈ సందర్భములో MT ''కారుద్రాక్షాలు'' లను సూచించింది, అవి తియ్యగా, పుష్టిగా లేక, పుల్లగా ద్రాక్షరసానికి పనికి రాకుండా ఉంటాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 5:3-6**

**3 కావున యెరూషలేము నివాసులారా, యూదావారలారా,**

**నా ద్రాక్షతోట విషయము నాకు న్యాయము తీర్చ వలెనని మిమ్ము వేడుకొనుచున్నాను.**

**4 నేను నా ద్రాక్షతోటకు చేసినదానికంటె మరేమి దానికి చేయగలను?**

**అది ద్రాక్షపండ్లు కాయునని నేను కనిపెట్టినపుడు అది కారుద్రాక్షలు కాయుటకు కారణమేమి?**

**5 ఆలోచించుడి, నేను నా ద్రాక్షతోటకు చేయబోవు కార్యమును మీకు తెలియజెప్పెదను**

**నేను అది మేసివేయబడునట్లు దాని కంచెను కొట్టి వేసెదను.**

**అది త్రొక్కబడునట్లు దాని గోడను పడగొట్టి దాని పాడుచేసెదను**

**6 అది శుద్ధిచేయబడదు**

**పారతో త్రవ్వబడదు దానిలో గచ్చపొదలును**

**బలురక్కసి చెట్లును బలిసి యుండును**

**దానిమీద వర్షింపవలదని మేఘములకు ఆజ్ఞ నిచ్చెదను.**

**5:3** ప్రవక్త శ్రోతలను ఒక నిర్ణయానికి వచ్చేట్లు చేస్తున్నాడు. ఉపమాన సాహిత్యరకంలో ఉండే విషయమే ఇది. వారిని వారే తీర్పుతీర్చుకొంటారు!

''తీర్పు'' (BDB 1047, KB 1622) అనే క్రియ *Qal* ప్రార్థనార్థకములో ఉంది మరియు ఇది మత్తయి 21:40 కి సమానముగా ఉంది.

**5:4** ఈ ప్రశ్న ఉపమాన పాటకు గుండె వలె ఉంది. దేవుడు ప్రతిది తన ప్రజల కొరకు చేశాడు, అయితే వారు అయనను తృణీకరించారు.

**5:5-6** యెహోవా తరపున ప్రవక్త మాట్లాడుతూ, తనను నిరాశపరచిన ద్రాక్షతోటకు (అది., యూదావారికి) ఏమి చేయబోతున్నాడో తెలియజేస్తున్నాడు (BDB 393, KB 390, *Hiphil* ఉద్బోధకము).

1. దాని కంచెను కొట్టివేయును, ఫలితంగా అది జంతువులచే తినివేయబడును
2. దాని గోడను పడగొట్టి పాడుచేయును, ఫలితంగా ద్రాక్షలు నేలకు త్రొక్కివేయబడును
3. అది శుద్ధిచేయబడదు, ఫలితంగా గచ్చెపొదలను మరియు బలురక్కసి చెట్లును బయలుదేరును (చూ. 7:23,25; 9:18; 27:4)
4. వర్షము పంపబడదు, ఫలితంగా అది ఎండిపోయి, చనిపోవును (చూ. ద్వితీ. 28:23-24)

**5:6 ''దాని పాడుచేసెదను''** క్రియ (BDB 1011, KB 1483) *Qal* ప్రార్థనార్థకములో ఉన్నది. యెహోవా తన ద్రాక్షతోటను ''నిష్ప్రయోజనము'' (BDB 144) చేయును. ఈ పదము ఇక్కడ మాత్రమే ఉంది. ఇది ''ముగింపు'' లేక ''నాశనము'' అనే అర్థాన్ని ఇవ్వగలదు. యెహోవా యొక్క తీర్పు యావత్తు మరియు అంత్యమము (చూ. 30వ. వచనము). 7-12 అధ్యాయాలను బట్టి దేవునికి స్తోత్రము! క్రొత్తదినము (40-45 అధ్యాయాలు), క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి (56-66 అధ్యాయాలు) ఉండబోతాయి.

▣ **''దానిమీద వర్షింపవలదని మేఘములకు ఆజ్ఞ నిచ్చెదను''** ప్రకృతి మానవాళి యొక్క పాపము ద్వారా ప్రభావితము చేయబడుతున్నది, చేయబడుతుంది (చూ. ఆది. 3:17-19 మరియు రోమా 8:19-26). దేవుని ఆశీర్వాదానికి గాని లేక శాపానికి గాని ఇది ఉపయోగపడుతుంది (అది., లేవీ. 26:4; ద్వితీ. 11:14; 28:12; ఆమోసు 4:7; జకర్యా. 14:17).

**NASB (సవరించబడిన) వాక్యము: 5:7**

> **[7]ఇశ్రాయేలు వంశము సైన్యములకధిపతియగు యెహోవా**
> **ద్రాక్షతోట యూదా మనుష్యులు ఆయన కిష్టమైన వనము.**
> **ఆయన న్యాయము కావలెనని చూడగా బలా త్కారము కనబడెను**
> **నీతి కావలెనని చూడగా రోదనము వినబడెను.**

**5:7 "ఇశ్రాయేలు వంశము"** ఈ వచనములోని పదము యూదాను సూచిస్తున్నప్పటికి, ఈ పదము సహజంగా క్రీ.పూ. 922 లో జరిగిన రాజకీయ తెగదింపుల మునుపు యూదులందరూ ఒక్కటిగా ఉన్న సమయాన్ని సూచిస్తున్నట్లుంది, దేవుని ప్రజల చరిత్రలో ఈ సమయమందు వారి రాజ్యము ఇశ్రాయేలీయులు, ఎఫ్రాయిము లేక సమరియా అనే పది ఉత్తర జాతులుగా మరయు యూదా అనే పశ్చిమ జాతులుగా విడిపోయాయి. ఈ ఉత్తల జాతులైన యూదాలో బెంజమేను, సిమ్యోను మరియు లేవీయులు/యాజకులులలో చాలామంది కలిసి ఉన్నారు.

▣ **"న్యాయము. . .బలా త్కారము. . . నీతి. . . రోదనము"** ఇది హెబ్రీ భాషలో రెండు వివిధ శబ్దాలు, ఇంగ్లీషు తర్జుమాలో ఈ శబ్దాలను తిరిగి తీసికొనిరాలేము: מִשְׁפָּט, మిషాపాట్ (Mishpat) (న్యాయము) వర్సెస్ מִשְׂפָּח, మిస్పాచ్ (Mispach) (రక్తము కారుట, BDB 705) మరియు צְדָקָה, జెడాఖా (Zedakah) (నీతి) వర్సెస్ צְעָקָה, జీఖా (Zeakah) రోదన. మరొక బైబిలుపరమైన ఎదురుచూపుల తారుమారు.

**NASB (సవరించబడిన) వాక్యము: 5:8-12**

> **[8]స్థలము మిగులకుండ**
> **మీరు మాత్రమే దేశములో నివసించునట్లు**
> **ఇంటికి ఇల్లు కలుపుకొని పొలమునకు పొలము చేర్చుకొను మీకు శ్రమ.**
> **[9]నేను చెవులార వినునట్లు సైన్యములకధిపతియగు యెహోవా స్పష్టముగా ఈ మాట నాతో సెల విచ్చెను.**
> **నిజముగా గొప్పవియు దివ్యమైనవియునైన యిండ్లు అనేకములు నివాసులులేక పాడైపోవును.**
> **[10]పది ఎకరముల ద్రాక్షతోట ఒక కుంచెడు రస మిచ్చును**
> **తూమెడుగింజల పంట ఒక పడి యగును.**
> **[11]మద్యము త్రాగుదమని వేకువనే లేచి ద్రాక్షారసము**
> **తమకు మంట పుట్టించు వరకు చాల రాత్రివరకు పానముచేయువారికి శ్రమ.**
> **[12]వారు సితారా స్వరమండల తంబుర సన్నాయిలను వాయించుచు**
> **ద్రాక్షారసము త్రాగుచు విందు చేయుదురుగాని**
> **యెహోవా పని యోచింపరు ఆయన హస్తకృత్యములను లక్ష్యపెట్టరు.**

**5:8**

| | |
|---|---|
| **NASB, NKJV, NJB, REB** | "శ్రమ" |
| **NRSV, JPSOA** | "అయ్యో" |
| **TEV** | "మీరు నాశనము చేయబడ్డారు" |

ఇవ్వబడిన జాబితాలో ''విపత్తులు'' (BDB 222) ఆరున్నాయా లేక ఏడున్నాయా అనే దానిమీద విశ్లేషకులలో కొంత తర్కము ఉంది. ఇది అసలు హెబ్రీ పదము ''విపత్తు'' (BDB 17, విచారాన్ని సూచిస్తుంది, చూ. 3:9,11; 6:5; 24:16) కాదు. BDB నుండి ఈ తర్జుమా ''అయ్యో'', ''అకటా'', లేక ''హా'' గా ఉంది (చూ. 1:4; 10:1, 5; 17:12; 28:1). ప్రస్తుత పరిస్థితి లేక పర్యావసానము వలన ఉన్న బాధ లేక అసంతృప్తిని ఇది తెలియజేస్తున్నది.

వారు దేవుని నిబంధన నుండి తప్పిపోవుట వలన యూదా మీదకి వచ్చిన తీర్పు యొక్క పర్యవసానాలు అవి ప్రారంభించాయి. అవి ప్రధానంగా అవి యూదా సమాజములోని పాపముల జాబితాగా ఉన్నాయి.

▣ **''ఇంటికి ఇల్లు కలుపుకొని పొలమునకు పొలము చేర్చుకొను''** ఇది స్వార్ధపరులైన భూస్వాములను సూచిస్తున్నది, వారు పేదల మీద దాడిచేసి వారి పూర్వికుల భూములను లాగుకొన్నారు (అది., యెహోషువా ద్వారా భూపంపకము), వారు ఇలా వారి భూములను అంతకంతకు ఎక్కువ చేసికొన్నారు (చూ. యిర్మీయా. 22:13-17; మీకా 2:2). మోషే ధర్మశాస్త్రము ''ఏబదియవ సంవత్సరము'' (చూ. లేవీ. 25:8-55; సంఖ్యా. 36:4) శాసనము ద్వారా కేటాయించిన భూములను కాపాడింది. ప్రతి ఐదు సంత్సరములకు ఒకసారి భూమి దాని సొంత కుటుంబ తెగకు తిరిగి అప్పజెప్పాలి. ఇశ్రాయేలీయుల దీని పాటింపు విషయమై పా.ని. లో ఎక్కడా వ్రాయబడనప్పటికిని, ఇది మాత్రము దేవుని చిత్తమై ఉండేది.

**5:9** 9వ. వచనము యొక్క ప్రారంభము చాలి నిర్ధాయకమై, క్రియాపదం లేనిదై ఉంది, దీని అసలు అర్ధం, నేను వినినట్లు, సైన్యములకు అధిపతియగు యెహోవా''. ఇది మౌళిక దైవ బయలుపాటు యొక్క స్పష్టమైన ప్రతీక (చూ. 22:14)! ఇది యెషయా యొక్క సందేశము కాని, లేక యెషయా యొక్క భావోద్వేగముగాని కాదు! యెహోవా తన ప్రవక్త ద్వారా మూర్ఖులైన తన ప్రజలకు అరచి చెపుతున్నాడు.

ఇది ఆమోసు 5:11 మరియు మీకా 6:15 లోని తీర్పులాంటిదే. ధనవంతుల ఆశలు మరియు సమాజము యొక్క దోపిడితనాలు కార్యరూపం దాల్చవు. వారి దుష్ట లాభాలును వారు ఆనందింపబోరు! మనమేమి విత్తుతామో దానినే కోసుకొంటాము (3:10-11 లోని నోట్ చూడుము).

**5:10 ''పది ఎకరముల ద్రాక్షతోట''** ''ఎకరాలు'' అసలు అర్ధము ''ఒక జంట'' లేక ''ఒక జత'' (BDB 855, చూ. 1 సమూ. 14:14), ఇది వ్యవసాయము కొరకు జంట ఎద్దులను తెలియజేస్తున్నది. ఒక ''కాడి'' అంటే ఒక ఎద్దు ఒక రోజులో ఎంత దున్నగలదో అంత భూమి.

▣ **''ఒక కుంచెడు రస మిచ్చును''** ''కుంచెడు'' (BDB 144 II) హెబ్రీలో ఒక నీరు కొలమానము, ఇది ఎనిమిది నుండి పది గాలన్లకు (అయిదు బుడ్లు) సమానము. ఈ సందర్భములో ఫలితములేని అపహరించబడ్డ భూమికి ఇది సాదృశ్యముగా ఉంది.

[ప్రత్యేక అంశము: పురాతన తూర్పు ప్రాంత బరువులు మరియు తూనికలు (కొలతశాస్త్రము) (Special Topics: ANCIENT NEAR EASTERN WEIGHTS AND VOLUMES)]

### ప్రత్యేక అంశము: పురాతన తూర్పు ప్రాంత బరువులు మరియు తూనికలు (కొలతశాస్త్రము)

పురాతన వ్యవసాయ ఆర్థికరంగములో ఉపయోగించిన బరువులు, తూనికలు వాణిజ్యములో కీలకముగా ఉండేవి. ఒకరితో మరొకరు వ్యవహరించేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని యూదులను బైబిలు విజ్ఞప్తిచేసింది (చూ. లేవీ. 19:35-36; ద్వితీ. 25:13-16; సామె. 11:1; 16:11; 20:10). నిజమైన సమస్య కేవలము నిజాయితీ మాత్రమే కాదు, పాలస్తీనాలో ఉపయోగించిన అప్రమాణిక విధానాలు, పద్ధతులు. అక్కడ రెండు రకాల బరువులు ఉన్నట్లు తెలుస్తుంది; ప్రత్తి మొత్తానికి ఒకటి ''తేలిక'', మరోకటి ''బరువు'' (The Interpreter's Dictionary of

the Bible [*ది ఇంటర్ప్రెటర్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్*], వా. 4, పే. 831). అలాగే ఐగుప్తు యొక్క దశాంశపద్ధతి (10 ఆధారిత) మెసొపొటేమియా యొక్క షాష్టికపద్ధతి (6 ఆధారిత)తో కలిసి ఉండినది.

ఉపయోగింపబడిన చాలా ''పరిమాణాలు'' మరియు ''మొత్తాలు'' మానవ శారీరక అవయవాలు, జంతువులు మోసే బరువులు, వ్యవసాయ మనిముట్లును ఆధారచేసికొని ఉండేవి, ఇవేవీ సరైన ప్రమాణికాలు కావు. కాబట్టి పట్టికలు కేవలము అంచనాలు మరియు ప్రయోగికము. బరువులను మరియు తూనికలను ఒక హేతుబద్ధక పట్టీలలో తెలియజేయడము సుళువు.

I. మామూలుగా ఘనఫలము ఉపయోగించేవారు

A. ఘన తూనికలు

1. హోమర్, Homer (BDB 330, బహుశా ఒక ''గాడిద బరువు'', BDB 331), ఉ.దా. లేవీ. 27:16; హోషియా 3:2
2. లెటెక్ Letekh (లేక లెతెక్ lethech, BDB 547, బహుశా ఇది హోషియా 3:2లో నీలినీడగా కనిపిస్తుంది)
3. ఎఫా Ephah (BDB 35), ఉ.దా. నిర్గ. 16:36; లేవీ. 19:36; యెహెజ్కేలు 45:10-11,13,24
4. సె'యె Se'ah (BDB 684), ఉ.దా. ఆ.కా. 18:6; 1 సమూ. 25:18; 1 రాజులు 18:32; 2 రాజులు 7:1,16,18
5. ఒమెర్ Omer (BDB 771 II, బహుశా ''ఒక పన [వదిలిపెట్టేసిన ఒక పంట వరుస]కావచ్చు, BDB 771 I), ఉ.దా. నిర్గ. 16:16,22,36; లేవీ. 23:10-15
6. ఇస్సారన్ Issaron (BDB 798, ''ఎఫా ephah లో ఒక పదవభాగము''), ఉ.దా. నిర్గ. 29:40; లేవీ. 14:21; సంఖ్యా. 15:4; 28:5,13
7. క్వాప్ Qav (లేక కాబ్ Kab, BDB 866), చూ. 2 రాజులు 6:25

B. ద్రవ తూనికలు

1. కోర్ Kor (BDB 499), ఉదా., యెహెజ్కేలు 45:14 (ఇది శుష్క తూనికగా కూడా చెప్పవచ్చు, చూ. 2 దిన. 2:10; 27:5)
2. బాత్ Bath (BDB 144 II), ఉదా., 1 రాజులు 7:26,38; 2 దిన. 2:10; 4:5; యెషయా 5:10; యెహెజ్కేలు 45:10-11,14
3. హిన్ Hin (BDB 228), ఉదా., నిర్గ. 29:40; లేవీ. 19:36; యెహెజ్కేలు 45:24
4. లాగ్ Log (BDB 528), ఉదా., లేవీ. 14:10,12,15,21,24

C. పట్టిక (రోలెండ్ డివాక్స్ Roland deVau, *Ancient Israel* (ఏన్షియంట్ ఇశ్రాయేల్), వా. 1, పే. 201 మరియు *Encyclopedia Judaica* [ఎన్సైక్లోపీడియా జెదైకా], వా. 16, 379 పే. నుండి తీసికొనబడింది)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| హోమర్ (ఘనము) = కోర్ (ద్రవము లేక ఘనము) | 1 | | | | | | |
| ఎఫా (ఘనము) = బాత్ (ద్రవము) | 10 | 1 | | | | | |
| సె'యె (ఘనము) | 30 | 3 | 1 | | | | |
| హిన్ (ద్రవము) | 60 | 6 | 2 | 1 | | | |
| ఒమెర్/ఇస్సార్ (ఘనము) | 100 | 10 | - | - | 1 | | |
| క్వాప్/కాబ్ (ఘనము) | 180 | 18 | 6 | 3 | - | 1 | |
| లాగ్ (ద్రవము) | 720 | 72 | 24 | 12 | - | 4 | 1 |

II. మామూలాగా బరువు పద్ధతులు ఉపయోగపడేవి

A. సహజముగా ఎక్కవగా ఉపయోగించబడినవి మూడు, తలాంతు, షెకెలు, గెరా

1. పా.ని.లో ఉన్న పెద్ద బరువు తలాంతు, నిర్గమకాండము 38:25-26 ప్రకారము ఒక తలాంతు 3,000 షెకెళ్ళకు సమానము (అది., ''గుండ్రని బరువు,'' BDB 503)
2. షెకెలు అనే పదము (BDB 1053, ''బరువు'') మామూలుగా ఊహాజనితము, పాఠ్యములో చెప్పబడలేదు. పా.ని. లో ప్రస్తావించబడిన అనేక షెకెలు విలువలు కలవు.
   a. ''వాణిజ్య ప్రమాణము'' (NASB లో ఆ.కా. 23:16)
   b. ''గర్భగుడి యొక్క షెకెలు'' (NASB లో నిర్గ. 30:13)
   c. ''రాజుల బరువు ద్వారా'' (NASB 2 సమూ. 14:26), ఇంకా ఎలిఫటైన్ పపరీలో ''రాచరిక బరువు'' అని కూడా పిలువబడింది.
3. గెరా (BDB 176 II) 20 కలిసి ఒక షెకెల్ గా విలువ కట్టబడింది (చూ. నిర్గ. 30:13; లేవీ. 27:25; సంఖ్యా 3:47; 18:16; యెహెజ్కేలు 45:12). ఈ నిష్పత్తులు మెసొపొటేమియా మరియు ఐగుప్తుకు తేడాలుగా ఉన్నాయి. ఇశ్రాయేలీయులు ఎక్కువగా కనాను (యుగారిట్) విలువలను అనుసరించింది.
4. మినా (BDB 584) 50 లేక 60 షెకెళ్ళగా విలువకట్టబడింది. ఈ పదము ఎక్కువగా ఆ తరువాత పా.ని. పుస్తకాలలో ఉపయోగించబడింది (అది., యెహెజ్కేలు 45:12; ఎజ్రా 2:69; నెహెమ్యా 7:70-71). యెహెజ్కేలు 60 కి 1 నిష్పత్తి వాడగా, కనాను 50కి 1 నిష్పత్తి ఉపయోగించాడు.
5. బెకా (BDB 132, ''షెకెలులో అర్ధము'', చూ. ఆ.కా. 24:22) పా.ని.లో ఒక్కసారి మాత్రమే వాడబడింది (చూ. ఆ.కా. 24:22; నిర్గ. 38:26) మరియు షెకెలులో ఒకటన్నరగా విలువకట్టబడింది. దీని పేరుకు ''విభజించు'' అనే అర్థము ఉన్నది.

B. చార్టు

1. పెంటాటెచ్ ఆధారముగా

| | | | | | |
|---|---|---|---|---|---|
| తలాంతు | 1 | | | | |
| మినా | 60 | 1 | | | |
| షకెల్ | 3,000 | 50 | 1 | | |
| బెకా | 6,000 | 100 | 2 | 1 | |
| గెరా | 60,000 | 1,000 | 20 | 10 | 1 |

2. యెహెజ్కేలు ఆధారితముగా

| | | | | | |
|---|---|---|---|---|---|
| తలాంతు | 1 | | | | |
| మినా | 60 | 12 | | | |
| షెకెలు | 3,600 | 60 | 1 | | |
| బెకా | 7,200 | 120 | 2 | 1 | |
| గెరా | 72,000 | 1200 | 20 | 10 | 1 |

Copyright © 2014 Bible Lessons International

▣ **“తూమెడుగింజల పంట ఒక పడి యగును”** ఆక్రమిత భూమి యొక్క నిష్ఫలతకు ఇది మరొక ఆశ్చర్యకరమైన సాదృశ్యము. ఒక హోమెరులో పది ఎఫాసులు ఉంటాయని యెహె. 45:11 లో మనము తెలిసికొన్నాము; కాబట్టి వ్యవసాయదారుడు ఒక వంద పౌడ్స్ మొక్కలు నాటితే కేవలము పది మాత్రమే కోసుకొంటాడు.

**5:11 “మద్యము త్రాగుదమని పేకువనే లేచి ద్రాక్షారసము తమకు మంట పుట్టించు వరకు చాల రాత్రివరకు పానముచేయువారికి శ్రమ”** ఉదయము నుండి రాత్రి వరకు అల్లరితోకూడిన విలాసాభిలాషలో మరొకటి చెప్పబడింది. బైబిలు ద్రాక్షరసాన్ని ఖండించుటలేదు కాని దాని దుర్వినియోగాన్ని ఖండిస్తున్నదని గట్టిగానే చెప్పాలి. యెషయా 28 లో ఇదే సాదృశ్య మత్తుపానీయము ఉపయోగింపబడింది. ఈ అంశాన్ని గురించిన ఇతర ఘాటైన సందేశాలు సామె. 20:1 మరియు 23:29-35 లలో చెప్పబడింది. ఏది ఏమైనా, కీర్త. 104:1-4 యొక్క మిగిలి భాగాన్ని మనము కలుపుకోవాలి. ‘‘మత్తుపానీయము’’ (BDB 1016) ఒక హెబ్రీ పదము, ఇది ద్రాక్షరసానికి మత్తునిచ్చేందుకు కలిపే ఇతర ధాన్యాలను గురించి చెపుతున్నది. 1:22 లోని ప్రత్యేక అంశము: మద్యము మరియు మద్యపానీయము చూడుము.

**5:12 “త్రాగుచు విందు చేయుదురు”** ఆ రోజులలో సాంస్కృతిక వినోదాలు అంటే ఇలాగే చేయబడేవి. ఇది సంపన్నులు ఈ లోకభోగాలకు వారిని వారు అప్పజెప్పుకొన్నారని చిత్రీకరిస్తున్నది.

▣ **“యెహోవా పని యోచింపరు ఆయన హస్తకృత్యములను లక్ష్యపెట్టరు”** దేవుని చిత్తాన్ని విని, అర్థము చేసికోడానికి దేవుని నిబంధన ప్రజల యొక్క నిరాకరణ మళ్ళీ మళ్ళీ చెప్పబడుతున్న అంశము (చూ. 1:2-3,10a; 5:12,13,24; 6:9-10; 30:9). దేవుడు వారికి ఆత్మసంబంధ చెవులు, కళ్ళు ఇచ్చాడు (చూ. ద్వితీ. 29:4), అయితే వారి సమూహిక గ్రుడ్డితనము మరియు చెవిటితనము దేవుడు వారి గ్రహణశక్తిని తీసివేయడానికి కారణమయ్యాయి (చూ. యెషయా 6:9-10; 29:9-10).

ఈ వచనాల యొక్క విశాదమేమిటంటే, యెషయా కాలములోని యూదావారు వారి నిబంధన దేవుని అనుగ్రహాల మీద కాకుండా వారి సొంత ఆధారాలు మరియు ప్రణాళికల మీద ఆధారపడి ఉండడమే. 24d,e వచనాలను ద్వితీ. 8:11-20తో పోల్చిచూడాలి.

**NASB (సవరించబడిన) వాక్యము: 5:13-17**

**13కావున నా ప్రజలు జ్ఞానము లేకయే చెరపట్టబడి పోవుచున్నారు**
**వారిలో ఘనులైనవారు నిరాహారులుగా నున్నారు**
**సామాన్యులు దప్పిచేత జ్వరపీడితులగుదురు.**
**14అందుచేతనే పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరచుచున్నది**
**వారిలో ఘనులును సామాన్యులును ఘోషచేయువారును హర్షించువారును పడిపోవుదురు.**
**15అల్పులు అణగద్రొక్క బడుదురు ఘనులు తగ్గింపబడుదురు**
**గర్విష్ఠుల చూపు తగ్గును**
**16సైన్యములకధిపతియగు యెహోవాయే తీర్పు తీర్చి మహిమపరచబడును**
**పరిశుద్ధుడైన దేవుడు నీతినిబట్టి తన్ను పరిశుద్ధ పరచుకొనును.**
**17అది మేతబీడుగా నుండును గొఱ్ఱపిల్లలు అచ్చట మేయును**
**గర్వించినవారి బీడు భూమిని విదేశీయులైన కాపరులు అనుభవింతురు.**

**5:13-17** యూదా సంపన్నుల, దోపిడి పౌరులకు ఏమి జరగబోతున్నదనే పట్టిక ఇవ్వబడింది.

1. చెరపట్టబడుదురు, 13వ. వచనము

2. నిరాహారులుగా చేయబడుదురు, 13వ. వచనము
3. దాహముగొందురు, 13వ. వచనము
4. పాతాళముచేత మ్రింగబడుదురు, 14వ. వచనము
5. తగ్గింపబడుదురు, 15వ. వచనము
6. అణగద్రొక్కబడుదురు, 15వ. వచనము (రెండుసార్లు)
7. సంపన్నుల గర్వాన్ని విదేశీయులు తిందురు, 17వ. వచనము

**5:13 "కావున నా ప్రజలు జ్ఞానము లేకయే చెరపట్టబడి పోవుచున్నారు"** ఇది ఒక స్పష్టమైన చెరపట్టబడబోయే ప్రవచనము. ఇది ఉత్తరాన ఉన్న పది తెగల అష్షూరువారి (క్రీ. పూ. 722) చెరపట్టబడడాన్ని సూచిస్తున్నదా లేక పశ్చిమాన ఉన్న మూడు తెగల యూదావారి (అది., 605, 597, 586, 582) యొక్క బబులోనీయుల చెరను సూచిస్తున్నదా అన్న దానిమీద ఊహాగానాలు ఉన్నాయి. వెనువెంటనే వస్తున్న సందర్భము ఏదైన ఒకటి అని తెలుపుతన్నది (యెషయాలో ఇది సర్వసాధారణము, బహుశా ఉద్దేశ్యపూర్వకంగానే ఇలా వ్రాయబడి ఉండచ్చు). యెషయా 7:18 మరియు 10:5సగం లో అష్షూరు ప్రత్యేకించి ప్రస్తావించబడింది. బహుశా 13:1-14:27 కూడా బబులోను పట్టణాన్ని నాశనము చేసి, అష్షూరు రాజు ''బబులోను రాజు'' అనే బిరుదును పొందిన అష్షూరును సూచించవచ్చు.

వాగ్దాన దేశమునుండి చెరపట్టబడమనే విషయం ప్రస్తావించబడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. కనాను అబ్రహాము యొక్క సంతానానికి వాగ్దానము చేయబడింది. ఇప్పుడు పితురులతో ఉండిన ఒడంబడిక కొట్టివేయబడింది ఎందుకంటే నిబంధన ఆవశ్యకాలకు యూదావారి అవిధేయతే కారణం. వారు ఇందులో ఆనందించారు, వాగ్దానాలను గట్టిగా పట్టుకొన్నారు కాని దానికి చేయవలసిన పనులు వారు త్రోసిపుచ్చారు (చూ. యిర్మియా 7).

సిద్ధాంతపంరగా ఇది ఆదికాండము 2 (మానవాళితో దేవుని యొక్క ఒక ప్రత్యేక సహవాసము) కు సమానముగా ఉంది (ఆదాము మరియు హవ్వల యొక్క తెలిసి చేసిన తిరుగుబాటు). మానవాళి ఏదేను తోటనుండి తరిమివేయబడ్డారు (చూ. ఆకా. 3:24). ఇది ఊహించనది మరియు ఆశ్చకరమైనది! అలాగే నిర్గమము యొక్క బయలుపాటు కూడా. దేవునిచే ఇవ్వబడిన శాశ్వత వాగ్దానం మానవ పాపముచే ప్రభావితము కాబడడం ఎంత విడ్డూరం. ఇదే విధంగా యిర్మియా 31:31-34 మరియు యెహె. 36:22-38 లోని ''క్రొత్త నిబంధన'' ఒక ఆశ్చర్యపరచే బయలుపాటై ఉంది. శాశ్వతమైన నిబంధనలు వాటిని పాటించుటలో వారి వంతును చేయలేకపోయినదాన్ని బట్టి అవి మార్చబడ్డాయి. కాబట్టి, ఈ కింది వాటిని ఆధారము చేసికొని దేవునితో ఒక క్రొత్త సంబంధాన్ని నిర్మించుకోవలసి వచ్చింది

1. దేవుని క్రియాశీలత (క్రొత్త హృదయము, క్రొత్త మనస్సు)
2. మానవాళి దేవుని ఆత్మకు లోబడి చేయగల శక్తి

ఇప్పటికీ దేవునికి పతనమైన మరియు ఆవశ్యకమై ఉన్న ఈ లోకానికి (అన్యులకు) తన లక్షణాలను ప్రతిబింబించడానికి నీతిమంతులైన ప్రజలు అవసరమై ఉన్నారు. ఆ ''నీతి'' యొక్క ఉద్దేశ్యము మార్చబడింది. మానవ శక్తిసామర్థ్యాలు సరిపోవని నిరూపించబడింది (చూ. గలతీయులకు 3). మానవ అసమర్థతను తెలియజేయడానికి పా.ని. ఉద్దేశింపబడింది!

▣ **''జ్ఞానము లేకయే''** ఇది తెలియక చేసింది కాదు కావాలనే నిరాకరించిన విషయం (చూ. యెషయా 1:3; హోషియా 4:6,14). బయలుపరచబడిన దేవుని చిత్తానికి (అది., మోషే ధర్మశాస్త్రము) విరోధంగా యూదా తిరగుబాటుచేసింది. ఇవ్వబడిన మార్గాన్ని స్పష్టంగా అది తప్పింది!

**5:14 "పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరచుచున్నది"** ''Sheol'' (పాతాళము) అనేది హెబ్రీ పదము (BDB 982), ''మరణించిన వారి లోకము'' ను సూచించుచున్నది. ఇక్కడ ఇది ఒక జంతువు అపరిమితమైన ఆకలిగా ఉన్నట్లు వ్యక్తీకరించబడింది (చూ. సామె. 1:12; 27:20; హబ. 2:5).

[ప్రత్యేక అంశము: చనిపోయినవారు ఎక్కడుంటారు? (SPECIAL TOPIC: WHERE ARE THE DEAD?)]

**ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు? (*SHEOL/HADES, GEHENNA, TARTARUS*)**

I. పాతనిబంధన

A. మానవులందరు *Sheol* వెళ్ళతారు (ఇక్కడ సజాతీయ మూలపదాలు మరియు శబ్దలక్షణములో స్పష్టత లేదు, BDB 982, KB 1368). యెషయా మరియు ప్రసంగి గ్రంథాలలో ఇది మరణాన్ని లేక సమాధిని సూచిస్తున్నది. పా.ని.లో ఇది లీలగా, ఎరిగి ఉన్నట్లు ఉంది కాని ఆనందము లేని బ్రతుకు (చూ. యోబు 10:21-22; 38; 17) లా ఉంది.

B. *Sheol* లక్షణాలు

1. దేవుని తీర్పుతో సంబంధించి ఉంది (అగ్ని), ద్వితీ. 32:22
2. గేట్లు కలిగి ఉన్న చెరశాల, యోబు 38:17; కీర్త. 9:13; 107:18
3. తిరిగి రాలేని ఒక స్థలము, యోబు 7:9 (మరణము కొరకు ఉన్న ఒక అకాడియను బిరుదు)
4. చీకటి యొక్క ఒక స్థలము/ప్రదేశము, యోబు 10:21-22; 17:13; 18:18
5. ఒక నిశబ్ద స్థలము, కీర్త. 28:1; 31:17; 94:17; 115:17; యెషయా 47:5
6. తీర్పు దినమునకు ముందే ఉన్న శిక్షకు సంబంధించి ఉంది, కీర్త. 18:4-5
7. దేవుడు కూడా ఉండబోతున్న *abaddon* (నాశనము; ప్రత్యేక అంశము: *Abaddon. . .Apollyon*)నకు సంబంధించి ఉంది, యోబు 26:6; కీర్త. 139:8; ఆమోసు 9:2
8. ''గుంత'' (సమాధి)కి సంబంధించి ఉంది, కీర్త. 16:10; 88:3-4; యెషయా 14:15; యెహెజ్కేలు 31:15-17
9. *Sheol* లోనికి దుష్టులు దిగిపోయి నివసిస్తారు, సంఖ్యా. 16:30,33; యోబు 7:9; కీర్త. 55:15
10. తరచుగా పెద్ద నోరు కలిగిన జంతువుతో అవతారమియ్యబడింది, సంఖ్యా. 16:30; సామె. 1:12; యెషయా 5:14; హబకక్కూ 2:5
11. అక్కడ ప్రజలు *Repha'im* (అది., ప్రేతాత్మలు) గా పిలువబడుతారు, యోబు 26:5; సామె. 2:18; 21:16; 26:14; యెషయా 14:9-11)
12. ఏదిఏమైనా, యెహోవా ఇక్కడ కూడా ప్రత్యక్షమై ఉన్నాడు, యోబు 26:6; కీర్త. 139:8; సామె. 15:11

II. క్రొత్తనిబంధన

A. హీబ్రూ భాషలోని *Sheol* గ్రీకు భాషలో *Hades* (కనిపించని లోకము) గా తర్జుమా చేయబడినది

B. *Hades* లక్షణాలు (దాదాపు *Sheol లాంటిదే*)

1. చావుకు సూచించబడినది, మత్తయి 16:18
2. చావుకు సంబంధించబడింది, ప్రకటన 1:18; 6:8; 20:13-14
3. తరచుగా శాశ్వత శిక్షా స్థలముకు సాదృశ్యముగా వాడబడినది (*Gehenna*), మత్తయి 11:23 (పా.ని. ఉదాహరణ); లూకా 10:15; 16:23-24
4. తరచుగా సమాధికి సాదృశ్యముగా వాడబడినది, లూకా 16:23

C. ఒకవేళ ఇలా విభజింపబడింది (రబ్బీలు)

1. నీతి భాగము *Paradise* గా పిలువబడింది (నిజానికి దీనికి మరొక పేరు పరలోకము, చూ. 2 కొరింథీ. 12:4; ప్రకటన 2:7), లూకా 23:43

2. దుష్ట భాగము *Tartarus* గా పిలువబడింది, 2 పేతురు 2:4, ఇది *Hades* కంటె క్రింద ఉంచబడింది, ఇక్కడ దుష్ట దేవదూతలను ఉంచుతారు (చూ. ఆదికాండము 6; 1 ఈనోకు). ఇది ''పాతాళము'' తో కలపబడి ఉంది, లూకా 8:31; రోమా 10:7; ప్రక. 9:1-2,11; 11:7; 17:18; 20:1,3

D. *Gehenna*

1. ''హిన్నోమ్ కుమారుల యొక్క లోయ'' అనే పా.ని. వాక్యాన్ని ప్రతిబింబిస్తున్నది (యెరూషలేము దక్షిణము). ఈ స్థలములో ఫోనీషియా అగ్ని దేవుడు, *Molech* (BDB 574, KB 591), చిన్న పిల్లలను బలి ఇచ్చుట ద్వారా ఆరాధించేవారు (చూ. 2 రాజులు 16:3; 21:5; 2 దిన. 28:3; 33:6). ఇది లేవీ. 18:21; 20:2-5లో నిషేదించబడింది.
2. యిర్మీయా ఈ స్థలాన్ని అన్యుల ఆరాధన స్థలము నుండి యెహోవా యొక్క తీర్పు స్థలముగా మార్చాడు (చూ. యిర్మీయా 7:32; 19:6-7). 1 ఈనోకు 90:26-27 మరియు సిబ్. 1:103లో ఇది అగ్నిమయమయిన నిత్య తీర్పుగా మారింది.
3. యేసు కాలములోని యూదులు చిన్న పిల్లల బలి ఆరాధనలో వారి పూర్వీకుల పాల్గొన్నందుకు చాలా పరితాపము నొందారు. అందుచేత వారు ఈ స్థలాన్ని యెరూషలేము యొక్క చెత్త గుంటగా మార్చారు. యేసు నిత్య తీర్పు కొరకు చెప్పిన చాలా దృష్టాంతాలు ఈ భూబాగము నుండే వచ్చాయి (అగ్ని, పొగ, పురుగులు, ధుర్గంధము, చూ. మార్కు 9:44,46). *Gehenna* అనే పదము యేసు ద్వారా మాత్రమే వాడబడింది (ఒక్క యాకోబు 3:6 లో తప్ప).
4. *Gehenna* పదము యేసు చేత ప్రయోగము
   a. అగ్ని, మత్తయి 5:22; 18:9; మార్కు 9:43
   b. శాశ్వతమైన, మార్కు 9:48 (మత్తయి 25:46)
   c. నాశనకరమైన స్థలము (ఆత్మ, శరీరము రెండు కూడా), మత్తయి 10:28
   d. *Sheol* కు సమానము, మత్తయి 5:29-30; 18:9
   e. దుష్టులను ''నరక పుత్రులు'' అని వర్ణించుట, మత్తయి 23:15
   f. న్యాయ శిక్ష యొక్క ఫలితము, మత్తయి 23:33; లూకా 12:5
   g. *Gehenna* అనే భావన రెండవ మరణానికి(చూ. ప్రకటన 2:11; 20:6,14) లేక అగ్ని సరస్సుకు చూ. మత్తయి 13:42,50; ప్రకటన 19:20; 20:10,14-15; 21:8) సమానమై ఉంది. ఈ అగ్ని సరస్సు మానవులకు (*Sheol* నుండి) దుష్ట దూతలు (*Tartarus* నుండి, 2 పేతురు 2:4; యూదా 6 వచనము లేక అబీస్, చూ. లూకా 8:31; ప్రకటన 9:1-11; 20:1,3) శాశ్వత నివాసముగా మారే అవకాశముంది.
   h. ఇది మానవుల కొరకు కాదు కాని సాతాను, దాని దూతల కొరకు ఏర్పరచ బడింది, మత్తయి 25:41

E. *Sheol, Hades,* మరియు *Gehenna* మూడు కూడా ఒకదానినొకటి ఆవరించి ఉన్నదాన్ని బట్టి ఈ క్రింది వాటికి వీలుంది

1. వాస్తవానికి మానవులందరు *Sheol/Hades* కు వెళ్ళారు
2. అక్కడి వారి అనుభవము (మంచి/చెడు) తీర్పు దినము తరువాత కూడా పొడిగింపబడుతుంది అయితే దుర్మార్గులు మాత్రము ఆ స్థలములోనే ఉండిపోతారు (అందుకే KJV *hades* (సమాధి) ని *gehenna* (నరకము) గా తర్జుమా చేసింది.

3. క్రొ.ని. లో తీర్పుకు ముందు ఉండే యాతన కేవలము లూకా 16:19-31లో చెప్పబడిన ఉపమానములో మాత్రమే ప్రస్తావించబడింది (లాజరు, ధనికుడు). *Sheol* ఇప్పటి శిక్షా స్థలముగా కూడా వివరింపబడింది (చూ. ద్వితీ. 32:22; కీర్త. 18:1-5). అయినా ఉపమానముల ద్వారా మత సిద్ధాంతములను నిర్మించలేము.

III. మరణానికి పునరుత్థానానికి మధ్య ఉన్న స్థితి

A. క్రొ.ని. ''ఆత్మ చావదు'' అనే విషయాన్ని బోధించుట లేదు, పురాతన అనేక దృక్పధాలు జీవితము అయిపోయిన తరువాత విషయాన్ని ఇలాగే దృష్టీకరిస్తున్నాయి.

1. వారి భౌతిక జీవితాలకు మునుపే మానవ ఆత్మలు ఉన్నాయి
2. భౌతిక మరణానికి ముందు వెనుక మానవ ఆత్మలు నిత్యము
3. తరచుగా భౌతిక శరీరము ఒక జైలుగా, మరణము తిరిగి ముందు బ్రతుకు స్థితిలోనికి విడుదలగా చూడబడుతుంది

B. క్రొ.ని. మరణము పునరుత్థానమునకున్న మధ్య శరీరాలు లేని స్థితిగా చెప్పుతున్నది

1. యేసు శరీరము ఆత్మ మధ్య ఉన్న విభజనను గురించి మాట్లాడుతున్నాడు, మత్తయి 10:28
2. అబ్రహాము ఇప్పుడు శరీరము కలిగి ఉండవచ్చు, మార్కు 12:26-27; లూకా 16:23
3. రూపాంతర సమయాన మోషే, ఏలియాకు భౌతిక శరీరాలు ఉండినవి, మత్తయి 17
4. రెండవ రాకడ సమయాన ఆత్మలు మొదట క్రీస్తుతో పాటు నూతన శరీరాలు పొందుతాయని పౌలు నొక్కి చెప్పుతున్నాడు, 1 థెస్స. 4:13-18
5. పునరుత్థాన దినమందు విశ్వాసులు వారి క్రొత్త ఆధ్యాత్మక శరీరాలను పొందుతారని పౌలు ఉద్ఘాటించుచున్నాడు, 1 కొరింథీ. 15:23,52
6. విశ్వాసులు మరణించినప్పుడు క్రీస్తుతో ఉంటారు, *Hades* కు వెళ్ళరని పౌలు గట్టిగా చెప్పుతున్నాడు, 2 కొరంథీ. 5:6,8; ఫిలిప్పీ. 1:23. యేసు మరణమును జయించి పరలోకములో తనతో ఉండుటకు యేసు విశ్వాసులను తీసికెళ్ళాడు, 1 పేతురు 3:18-22.

IV. పరలోకము

A. బైబిల్లో ఈ పదాన్ని మూడు భావాలతో వాడారు.

1. భూమి పైభాగాములో ఉన్న వాతావరణము, ఆ.కా. 1:1,8; యెషయా 42:5; 45:18
2. వెలిగింపబడిన ఆకాశము, ఆ.కా. 1:14; ద్వితీ. 10:14; కీర్త. 148:4; హీబ్రూ. 4:14; 7:26
3. దేవుని సింహాస స్థలము, ద్వితీ. 10:14; 1 రాజులు 8:27; కీర్త. 148: 4; ఎఫెసీ. 4:10; హీబ్రూ. 9:24 (మూడవ ఆకాశము, 2 కొరింథీ. 12:2)

B. మరణాంతర జీవితాన్ని గురించి బైబిలు ఎక్కువుగా బయలుపరచలేదు, పడిపోయిన మానవులకు దీనిని అర్థము చేసికొనే సామర్థ్యము లేదేమోనని బహుశా దీనికి కారణము కావచ్చు (చూ. 1 కొరింథీ. 2:9).

C. పరలోకము అనేది ఒక స్థలము (చూ. యోహాను 14:2-3), ఒక వ్యక్తి (చూ. కొరింథీ. 5:6,8). బహుశా పరలోకము మళ్ళీ నిర్మించబడ్డ ఏదేను వనము కావచ్చు (ఆ.కా. 1-2; ప్రకటన 21-22). భూమి శుభ్రము చేయబడి, మళ్ళీ పునర్నింపబడుతుంది (చూ. అ.కా. 3:21; రోమా 8:21; 2 పేతురు 3:10). క్రీస్తులో దేవుని స్వరూపము (ఆ.కా. 1:26-27) మళ్ళీ నిర్మింపబడుతుంది. ఇప్పుడు మళ్ళీ ఏదేను వనము యొక్క సన్నిహిత సహవాసమునకు అవకాశము కలిగింది. అయినా, బహుశా ఇది వాస్తవము కాక కేవలము ఉపమానాలంకారము కావచ్చు (ప్రకటన 21:9-27లో పరలోకము

చాలా విస్తారమైనదిగా, ఒక పట్టణముగా ఉంది). భౌతిక శరీరము, ఆత్మీక శరీరానికి మధ్య ఉన్న తేడాను ఒక పెరిగిన మొక్క యొక్క విత్తనముగా 1 కొరింథీ. 15 వ అధ్యాయము వివరిస్తున్నది. మళ్ళీ, 1 కొరింథీ. 2:9(ఇది యెషయా 64:4 మరియు 65:17 నుండి తీసికొనబడినది) ఒక గొప్ప వాగ్దానము, నిరీక్షణ! మనము ఆయనను కలిసికొన్నప్పుడు మానము ఆయన వలె ఉంటామని నాకు తెలుసు (చూ. 1 యోహాను 3:2).

V. సహాయపడే ఆధారాలు

A. William Hendriksen, The Bible On the Life Hereafter (ది బైబిల ఆన్ ది లైఫ్ హియర్ ఆఫ్టర్)

B. B. Maurice Rawlings, Beyond Death's Door (బియాండ్ డెత్స్ డోర్)

Copyright © 2014 Bible Lessons International

▣ **"వారిలో ఘనులును సామాన్యులును ఘోషచేయువారును హర్షించువారును పడిపోవుదురు"** అనుకొన్నదానికి పూర్తి విరుద్ధముగా జరిగిందని ఇది తెలయజేస్తున్నది!

**5:15 "అల్పులు అణగద్రొక్క బడుదురు ఘనులు తగ్గింపబడుదురు"** ఇది సమాజమంతటి మీద ఇవ్వబడే తీర్పును సూచిస్తున్నది (చూ. 2:9,12,17). ఇక్కడ హెబ్రీ పదములోని మనుష్యుడు, *adam* (NASB, సమాన్యమనుషులు) మరియు *Isshah* (NASB, ముఖ్యమైన మనుష్యులు") లకు మధ్య వాక్యపరమైన వ్యత్యాసము లేనట్లు కనిపిస్తున్నది.

▣ **"గర్విష్ఠుల చూపు తగ్గును"** లేఖనాలంతట ఇది మళ్ళీ మళ్ళీ వస్తున్న అంశము, 20 మరియు 21 లో వెలుగు మరియు చీకటి సాదృశ్యాల ద్వారా కొంత తేడాతో మళ్ళీ వచ్చింది.

**5:16 "సైన్యములకధిపతియగు యెహోవాయే తీర్పు తీర్చి మహిమపరచబడును"** దేవుని బయలుపరచడానికి అబ్రహాము సంతానము పిలువబడింది. స్థిరమైన మరియు అధికమైన సామాజముగా ఉండడానికి వారు ఆయనను వారి విశ్వాస్యత చేత బయలుపరచాలి లేక దేవుని తీర్పుకు వారు గురి అయ్యేటట్లు వారు ఆయనను వారి అవిధేయతచేత బయలుపరచాలి. విశ్వాసులు సాక్ష్యముగా ఉన్నారు (చూ. మత్తయి 5:13-16). అయితే ప్రశ్న ఏమిటంటే, ఎలాంటి సాక్ష్యాన్ని మనము కలిగి ఉన్నాము?

▣ **"పరిశుద్ధుడైన దేవుడు నీతినిబట్టి తన్ను పరిశుద్ధ పరచుకొనును"** ఇది మునుపటి పద్యకావ్య వరసకు పర్యాయపద సమాంతర సంబంధాన్ని కలిగి ఉంది. హెబ్రీ పద్యకావ్యము దాని సమాంతరపదాల వెలుగులో వ్యాఖ్యానింపబడాలి!

**5:17 "అది మేతబీడుగా నుండును గొఱ్ఱపిల్లలు అచ్చట మేయును గర్వించినవారి బీడు భూమిని విదేశీయులైన కాపరులు అనుభవింతురు"** మునుపటి వాక్యానికి మరియు ఈ వచనానికి సరిగ్గా సంబంధమేమిటో అనే విషయమై వ్యాఖ్యాతల మధ్య చాలా తర్కణలు ఉన్నాయి. కొంతమంది ఇలా అంటున్నారు

1. దేశములో మిగిలి ఉన్నవారి పట్ల దేవుని శ్రద్ధను ఇది సూచిస్తున్నది
2. సంపన్నులైన భూస్వాముల మీద దేవుని తీర్పును ఇది సూచిస్తున్నది
3. నిర్గమము తరువాత శేషించిన యూదులను ఇది సూచిస్తున్నది
4. నిర్గమము తరువాత దాని పౌరులు యూదా యొక్క పరిసరాలలో పునర్నివాసులైన అన్యులను ఇది సూచిస్తున్నది

నాకైతే తరువాత వెంటనే వస్తున్న తీర్పు సందర్భము సంపన్నుల నాశనము మరియు తీర్పు మరియు వారు అన్యాయముగా ఆక్రమించి భూమిని నాశనము చేయుట అని అనిపిస్తున్నది. ఇప్పుడిది అందరికి సంబంధించిన ప్రదేశము!

**NASB (సవరించబడిన) వాక్యము: 5:18-23**

**[18]భక్తిహీనతయను త్రాళ్లతో దోషమును లాగుకొను వారికి శ్రమ.**

**బండిమోకులచేత పాపమును లాగుకొనువారికి శ్రమ వారు ఇట్లనుకొనుచున్నారు**

**[19]ఆయనను త్వరపడనిమ్ము మేము ఆయన కార్యమును చూచునట్లు**

**ఆయనను దానిని వెంటనే చేయనిమ్ము**

**ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుని ఆలోచన మాకు తెలియబడునట్లు అది మా యెదుట కనబడనిమ్ము**

**[20]కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని**

**చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ.**

**చేదు తీపి అనియు తీపి చేదనియు ఎంచుకొనువారికి శ్రమ.**

**[21]తమ దృష్టికి తాము జ్ఞానులనియు**

**తమ యెన్నికలో తాము బుద్ధిమంతులనియు తలంచు కొనువారికి శ్రమ.**

**[22]ద్రాక్షారసము త్రాగుటలో ప్రఖ్యాతినొందిన వారికిని**

**మద్యము కలుపుటలో తెగువగలవారికిని శ్రమ.**

**[23]వారు లంచము పుచ్చుకొని దుష్టుడు నీతిమంతుడని తీర్పు తీర్చుదురు**

**నీతిమంతుల నీతిని దుర్నీతిగా కనబడచేయుదురు.**

**5:18-23** ''విపత్తు'' తో కూడిన మరొక పద్యము, దుష్టుల మీదికి ఇవి ఈ కింది వాటిని బట్టి వచ్చాయి

1. 18వ. వచనము, వారు చెడును ఒక జంతువు దాని కట్టివేసిన స్థలములో తిరుగునట్లు, తిప్పుతున్నారు
2. 19వ. వచనము, తన నిబంధన వాగ్దానాలను (నిబంధన ఆవశ్యకాలను పట్టించుకొనకుండా) త్వరగా నెరవేర్చమని వారు యెహోవాను కోరుతున్నారు.
3. 20వ. వచనము, ఇది బహుశా 19వ. వచనానికి సంబంధించినదై ఉండచ్చు. వారు కోరుకొన్నట్లు దేవుడు పనిచేయకపోతే, ఆయన క్రియలను వారు చెడ్డవని, చీకటివని, చేదువని పిలుస్తారు
4. 21వ. వచనము, వారు దేవుని జ్ఞానము తప్పని, వారి సొంతది సత్యమైనదని వారు భావిస్తారు (19-20 వచనాలు)
5. 22వ. వచనము, వారు త్రాగుబోతులు
6. 23వ. వచనము, వారి అనుకొన్నదాన్ని పొందుటకు వారు లంచాలు ఇస్తారు

ఇవ్వన్ని అహంకారముతో కూడుకొన్న యుక్తులు!

**5:18-19 ''భక్తిహీనతయను త్రాళ్లతో దోషమును లాగుకొను వారికి శ్రమ. బండిమోకులచేత పాపమును లాగుకొనువారికి శ్రమ''** హెబ్రీలో స్పష్టంగా లేదు. ఇది చూడడానికి బహుశా నేను కార్యరూప హేతువాదుల అని చెప్పిన ప్రజలను సూచిస్తుండవచ్చు. వారు దేవుని మనుగడను సిద్ధాంతపరంగా ఒప్పుకొంటారు కాని ఈ జ్ఞానములో నడవాడానికి నిరాకరిస్తారు. వారు దేవుడు లేనట్లే వారు నివసించి, చివరికి ఆయన మనగడను గురించి కూడా కుత్సితముగా మాట్లాడుతారు (చూ. 19వ. వచనము). ఏ విధంగానైనా వారి పాపములోనే వారు నిలిచి ఉంటారు! వారి స్వార్థపూరిత జీవినవిధానాలకు వారు కట్టబడి/పట్టబడి ఉంటారు!

**5:19** ఈ వచనములో అనేక ఆదేశాలు ఉన్నాయి.

1. ఆయనను త్వరపడనిమ్ము, BDB 554, KB 553, *Piel* అసంపూర్ణము, ఒక జస్సీవ్ భావముతో ఉపయోగింపబడింది

2. ఆయనను వెంటనే చేయనిమ్ము, BDB 301, KB 300, *Hiphil* ఉద్బోధకము
3. ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుని ఆలోచన, BDB 897, KB 1132, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవ్ భావముతో ఉపయోగింపబడింది (''ఇశ్రాయేలు యొక్క పరిశుద్ధుడు'' అనేది యెషయాలో దేవునికి ఇవ్వబడిన ఒక సహజ బిరుదు; 1:4 లోని నోట్ చూడుము)
4. మా యెదుట కనబడనిమ్ము, BDB 97, KB 112, *Qal* ఉద్బోధకము
5. మాకు తెలియబడునట్లు, BDB 393, KB 390, *Qal* ఉద్బోధకము

సందర్భానుసారంగా ఈ వచనము 12 వ. వచనానికి సంబంధము కలిగి ఉంది! నిజంగా దేవుని చిత్తాన్ని మరియు ఉద్దేశ్యాన్ని అర్థంచేసికోవాలని వారిక లేదు ఎందుకంటే వారు వారి సొంత చిత్తము మరియు ఉద్దేశ్యాల మీద స్థిరపడిపోయారు. పతనము యొక్క (ఆదికాండము 3) ఫలితాలు కొనసాగుతూనే ఉన్నాయి!

పైన #1 మరియు #2 మీద NASB Study Bible ఒక ఆసక్తికరమైన విశ్లేషణ చేసింది.

> ''హెబ్రీ పదాలు 'త్వరపడు' మరియు 'వెంటనే' అనేవి ''Maher-shalal-hash-baz' అనే పేరుకు మొదటి మరియు మూడవ అంశానికి సంబంధించి ఉన్నాయి ('దోపిడికి త్వరపడు, కొల్లగొట్టడానికి వేగిరపడు' 8:1,3 చూడుము), తన పాపుల యొక్క వ్యంగ్య ఎత్తిపొడుపులకు ఆయన సమాధానమిస్తుండవచ్చు'' (పే. 967).

**5:20 "కీడు మేలనియు మేలు కీడనియు. . . ఎంచుకొను వారికి శ్రమ"** చాలా మంది ఇది ఇశ్రాయేలు న్యాయాధిపతులను సూచిస్తున్నట్లు చెపుతన్నారు. అది 18-23 వచనాలకు సరిపోతున్నప్పటికి, నాకైతే మొత్తము మీద ఇది సమాజానంతటిని సూచిస్తున్నదిని, కేవలము ఒక న్యాయాధిపతులు గుంపుకు మాత్రమే కాదని అనిపిస్తున్నది. మన వెలుగు చీకటిగా మారినప్పుడు ఎలాంటి తీవ్రమైన విశాదభరితమైన దుర్ఘటనలు చోటుచేసికొంటాయనుటకు ఇది ఒక తీవ్రమైన ఉదాహరణ (చూ. మత్తయి 6:22-23). ఆదికాండము 3 యొక్క పతనము దేవుని యొక్క న్యాయము, నీతి, యాదార్థతలో పోలికలో చేయబడిన సృష్టి యొక్క నీతి దిక్సూచి దెబ్బతింది!

**5:21 "తమ దృష్టికి తాము జ్ఞానులనియు తమ యెన్నికలో తాము బుద్ధిమంతులనియు తలంచు కొనువారికి శ్రమ"** ఇది మరొకసారి గర్వముతో చేసే పాపాన్ని సూచిస్తున్నది (అది., 3వ. అధ్యాయం యొక్క ఫలితము). యిర్మియా 9:23-24 బహుశా ఇందులోని ఒక అద్భుతమైన వాక్యభాగము కావచ్చు. నిజమైన జ్ఞానము దేవుని ఎరుగుట మరియు ఆయన మీద నమ్మకము ఉంచుటయే! మానవులు వారి సొంత పాపము మరియు వారి సొంత లాభములతో పొరలుకప్పబడి ఉన్నారు (చూ. సామె. 26:5,12,16; 28:11).

**5:22 "ద్రాక్షారసము త్రాగుటలో ప్రఖ్యాతినొందిన. . . వారికిని శ్రమ"** యెషయా ఇక్కడ వ్యంగ్యపదాన్ని ప్రయోగిస్తున్నాడు, ఎందుకంటే సహజంగా ''హీరోలు'' అనే పదము ''యుద్ధశూరులు'' ను సూచిస్తుంది, అయితే ఈ సందర్భములో ఇది ''త్రాగుబోతులు'' ను సూచిస్తున్నది కాని మిలటరీ సాహసకృత్యాన్ని కాదు.

▣ **"మద్యము కలుపుటలో"** ఇది దేనిని (BDB 1016) సూచిస్తున్నదనుటలో కొంత సందేహము నెలకొని ఉంది.

1. ద్రాక్షరసాన్ని నీటితో కలుపుట, 1:22; గ్రీకులు మరియు రోమీయులు చేయునట్లు, అయితే యెషయా ఇక్కడ చెడు ద్రాక్షరసాన్ని సూచిస్తున్నాడు, మామూలు త్రాగే ద్రాక్షారసాన్ని కాదు
2. పాత ఘాటైన ద్రాక్షరసాన్ని క్రొత్త ద్రాక్షరసముతో కలుపుట
3. ద్రాక్షరసము ఇతర శభ్రపరచిన పండ్ల లేక తేనె మద్యముతో కలుపుట, ఇది మరింత మత్తునిస్తుంది (ఈ రోజుల్లో దొరుకుతున్నట్లు, వారికి ఎక్కువ మోతాదు మత్తును కలిగించే పులిసిన పానీయాలు ఉండేవి కావు)

ఇది క్రియారూపములో ఉన్న ఒక నామవాచకము ''త్రాగుబోతుగా మారడం''. లేఖనాలలో త్రాగుబోతుతనం తరచూ ఖండింపబడింది (చూ. 5:11,22; 28:7; 56:12; సామె. 20:1; 23:29-35; మీకా 2:11). ఇది చివరికి యెహోవా తీర్పుకు ఒక సాదృశ్యముగా కూడా ఉపయోగింపబడింది కూడా (చూ. కీర్త. 75:8). 1:22 లోని ప్రత్యేక అంశము చూడుము).

**5:23 "లంచము పుచ్చుకొని దుష్టుడు నీతిమంతుడని తీర్పు తీర్చుదురు"** పద్యములో ఈ స్థలములోనే విశ్లేషకులు ఏడవ విపత్తు లేకపోవడాన్ని గురించి తర్కించుకొంటున్నారు. విశ్లేషణాత్మక ప్రశ్న ఏమిటంటే, అసలు ఇక్కడ ఏడవ విపత్తులు (పరిపూర్ణ సంఖ్య) ఉన్నాయా లేక ఆరు మాత్రమేనా (మానవ అసంపూర్ణతకు ఒక సంఖ్య).

యెషయా 1:23; 10:1-2 లో లంచగొండితనము ఎప్పుడూ ఖండింపబడుతున్నది (చూ. నిర్గ. 23:8; ద్వితీ. 10:17; 16:19; సామె. 17:23; మీకా 3:11; 7:3).

**NASB (సవరించబడిన) వాక్యము: 5:24-25**

**24సైన్యములకధిపతియగు యెహోవాయొక్క ధర్మ శాస్త్రమును నిర్లక్ష్యపెట్టుదురు**
**ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుని వాక్కును తృణీక రించుదురు.**
**కాబట్టి అగ్నిజ్వాల కొయ్యకాలును కాల్చివేయునట్లు**
**ఎండిన గడ్డి మంటలో భస్మమగునట్లు**
**వారి వేరు కుళ్లి పోవును వారి పువ్వు ధూళివలె పైకి ఎగిరిపోవును.**
**25దానిని బట్టి యెహోవా కోపము ఆయన ప్రజలమీద మండుచున్నది.**
**ఆయన వారిమీదికి తన బాహువు చాచి**
**వారిని కొట్టగా పర్వతములు వణకుచున్నవి.**
**వీధులమధ్యను వారి కళేబరములు పెంటవలె పడి యున్నవి.**
**ఇంతగా జరిగినను ఆయన కోపము చల్లారలేదు ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.**

**5:24** తీర్పుకు, శుభ్రతకు అగ్ని ఒక సాదృశ్యముగా చెప్పబడింది (అది., పొట్టు మరియు చెత్త చిదుగలను త్వరగా, పూర్తిగా ఇది కాల్చివేస్తుంది, చూ. 33:11; 47:14; యావేలు 2:5; మత్తయి 4:1). 1:31 లోని ప్రత్యేక అంశము: అగ్ని చూడుము.

▣ **"వారి వేరు కుళ్లి పోవును వారి పువ్వు ధూళివలె పైకి ఎగిరిపోవును"** పూర్తి నాశనాన్ని చెప్పడానికి ఇది ఒక హెబ్రీ సాదృశ్యము.

▣ **"సైన్యములకధిపతియగు యెహోవాయొక్క ధర్మ శాస్త్రమును నిర్లక్ష్యపెట్టుదురు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుని వాక్కును తృణీక రించుదురు"** తీర్పుకు తేవడానికి ఇది ఒక కారణము. వారి దేవుని నిబంధనను యూదాప్రజలు బుద్ధిపూర్వకంగా, ఉద్దేశ్యపూర్వకంగానే నిరాకరించారు (ప్రత్యేకించి 19వ. వచనము). దేవునికి ఇవ్వబడిన రెండు పేర్లు గమనించండి. 1:1 లోని ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము.

**5:25 "దానినిబట్టి యెహోవా కోపము ఆయన ప్రజలమీద మండుచున్నది"** దేవుని ఇంటివారితో తీర్పు ప్రారంభమవుతుంది. ఆయన ప్రేమలాగా దేవుని కోపము ఒక బైబిలుపరమైన సిద్ధాంతము! గొప్ప కాంతి ప్రత్యక్షతలో సహితము కోపము రగులుకొంటుంది (చూ. లూకా 12:48).

▣ **''పర్వతములు వణకుచున్నవి''** చాలా మంది ఇది ఉజ్జియ కాలములో నమోదైన భయంకరమైన భూకంపాన్ని సూచిస్తున్నట్లు భావించారు (చూ. ఆమోసు 1:1; జకర్యా 14:5). ఏది ఏమైనా, ఇది ఒక దివ్యజ్ఞానం యొక్క అతిశయోక్తి కావచ్చు. తన సృష్టికర్త వచ్చినప్పుడు ప్రకృతి వణకుతుంది. పా.ని. లో ఈ ఊహాభావము సర్వసాధారణము (అది., 64:3; నిర్గ. 19:18; యిర్మీయా 4:24; యావేలు 2:10; నోవహు 1:5).

▣ **''వీధులమధ్యను వారి కళేబరములు పెంటవలె పడి యున్నవి''** పా.ని. ప్రజలు పాతిపెట్టని, కంపుకొట్టి, బయటకు కనిపించే లేక జంతువులచే తినివేయబడుతున్న కళేబరాలకు ఆశ్చర్యపడేవారు (అది., యెహె. 39:4,17-20; నెహూము 3:3). సరైన విధంగా చేసే భూస్థాపన మరణాంతర ఆనందమును ప్రభావితము చేస్తుంది. పాతిపెట్టకపోవడం అనేది ఒక శాపము మరియు భయంకరమైనదిగా ఉండేది (చూ. 1 సమూ. 31:8-13).

**ప్రత్యేక అంశము: భూస్థాపిత ఆచారాలు** (Special Topics: Grieving Rites)

## ప్రత్యేక అంశము: భూస్థాపిత ఆచారాలు

I. మెసపటోమియ
 A. మరణాంతర జీవితము ఆనందముగా ఉండడానికి భూస్థపితము చాలా ముఖ్యము.
 B. ''భూమి శవాలను పొందకుండును గాక'' అనేది మెసపలోమియ శాపానికి ఒక ఉదాహరణ.

II. పాతనిబంధన
 A. సరియైన పద్ధతులతో సమాధి చేయడము చాలా అవసరము (చూ. ప్రసంగి 6:3)
 B. దీనిని త్వరగా పూర్తిచేయాలి (చూ. ఆదికాండము 23 అద్యాయములో శారా మరియు ఆ.కా. 35:19లో రాహేలు మరియు ద్వితీ. 21:23 గమనించుము).
 C. సరిగా పాతిపెట్టక పోవడము నిరాకరణకు మరియు పాపానికి ఒక గుర్తు.
  1. ద్వితీయోపదేశ కాండము 28:26
  2. యెషయా 14:20
  3. యిర్మీయా 8:2; 22:19
 D. వీలైతే సమాధి కుటుంబ సొంత భూమిలో ఇంటికి దగ్గర ప్రాంతములో సమాధి చేసేవారు (అది., పితురులతో నిద్రించుట).
 E. ఐగుప్తులో లాగా ఇక్కడ శవాలను చాలాకాలము ఉంచే ఆచారము లేదు. మానవుడు మట్టినుండి వచ్చాడు మట్టికి తిరిగి వెళ్ళిపోతాడు (ఉదా. ఆ.కా. 3:19; కీర్త. 103:14; 104:29). అలాగే ప్రత్యేక అంశము: సంస్కారక్రియలు చూడుము.
 F. రబ్బీల యూదాతత్వములో మృతదేహాల విషయములో ఒకవైపు సరైన గౌరవాన్ని అదే సమయములో ఖర్మక్రియలు నిర్వహణను సమానముగా చేయడము కష్టము.

III. క్రొత్తనిబంధన
 A. మరణించిన వెంటనే పాతి పెట్టాలి, సహజముగా ఇరవై నాలుగు గంటల లోపే. యూదులు మూడు రోజులు సమాధిని గమనిస్తూ ఉంటారు ఎందుకంటే ఆత్మ ఈ మూడు రోజులు లోపన తన శరీరములోనికి తిరిగి వస్తుందని వారు నమ్ముతారు (చూ. యోహాను 19:39)
 B. సమాధి చేయుటలో శుభ్రము చేయడము, గుడ్డలతో చుట్టటము, సుగంధ ద్రవ్యాలు రాయడము వంటివి ఉంటాయి (చూ.

యోహాను 11:44; 19:39-40)

C. పాలస్తీనా మొదటి శతాబ్ధములో యూదులకు లేక క్రైస్తవులకు సమాధి చేసే పద్ధతులు (లేక సమాధిలో ఇలాంటి వస్తువులను ఉంచాలనే) నియమాలు ఏమీ లేవు.

**NASB (సవరించబడిన) వాక్యము: 5:26-30**

**[26]ఆయన దూరముగానున్న జనములను పిలుచుటకు**
**ధ్వజము నెత్తును భూమ్యంతమునుండి వారిని రప్పించుటకు**
**ఈల గొట్టును అదిగో వారు త్వరపడి వేగముగా వచ్చుచున్నారు.**
**[27]వారిలో అలసినవాడైనను తొట్రిల్లువాడైనను లేడు.**
**వారిలో ఎవడును నిద్రపోడు కునుకడు**
**వారి నడికట్టు విడిపోదు**
**వారి పాదరక్షలవారు తెగిపోదు.**
**[28]వారి బాణములు వాడిగలవి వారి విండ్లన్నియు ఎక్కు పెట్టబడియున్నవి**
**వారి గుఱ్ఱముల డెక్కలు చెకుముకిరాళ్లతో సమాన ములు వారి రథచక్రములు సుడిగాలి తిరిగినట్లు తిరుగును**
**[29]ఆడుసింహము గర్జించినట్లు వారు గర్జించుదురు**
**కొదమసింహము గర్జించినట్లు గర్జనచేయుచు వేటను పట్టుకొని అడ్డమేమియు లేకుండ దానిని ఎత్తుకొని పోవుదురు**
**విడిపింపగలవాడెవడును ఉండడు.**
**[30]వారు ఆ దినమున సముద్రఘోషవలె జనముమీద గర్జనచేయుదురు**
**ఒకడు భూమివైపు చూడగా అంధకారమును బాధయు కనబడును**
**అంతట ఆ దేశముమీది వెలుగు మేఘములచేత చీకటి యగును.**

**5:26 "ఆయన దూరముగానున్న జనములను పిలుచుటకు ధ్వజము నెత్తును"** ఒక ''ధ్వజము'' (BDB 651) సైన్యాలు ఒకరితో ఒకరు సంభాషించుకోడానికి ఒక విధానమై ఉంది (చూ. 11:12; 18:3; 30:17; 31:9; 49:22). సందర్భాన్ని బట్టి సానుకూల పదంగాను (పునరుద్ధరణ) లేక వ్యతిరేకపదంగా గాను (దాడి) ఉండగలదు. ఈ సందర్భములో ఇది ముట్టడించువారు వస్తున్నారు అని సంకేతము ఇస్తున్నది!

ఇది ఈ క్రింది కారణాలను బట్టి ఎంతో ప్రాముఖ్యమైన వాక్యభాగమై ఉంది: (1) గుర్తించుకోండి, దేవుడు చరిత్రకు, చరిత్రంతటికి, అలాగే ప్రకృతికి నిర్దేశకుడై ఉన్నాడు; (2) దేవుడు అన్యజాతులకు ధ్వజము పైకెత్తి ఉన్నాడు, గమనించండి. చాలామంది ఈ వచనాన్ని ద్వితీ. 28:49-57 కు ఒక ఉదాహరణగా ఉన్నట్లు భావిస్తున్నాడు.

యెషయా గ్రంధములోపట ఇది అన్యులను కలుపుకొని సూచిస్తున్నట్లుగా కనిపిస్తున్నది (చూ. యెషయా 1:2-4; 11:9,10,11; 27:13; 49:22; 56:7; 62:10; 66:19)!

''అన్యులు'' అనే పదము మెస్సోరెటిక్ పాఠ్యంలో బహువచనము, *goyim* గా ఉంది. చాలా ఆధునికి తర్జుమాలు దీనిని ఏకవచనంగా మార్చాయి, ఏది ఏమైనా, బహువచనము బహుశా అనేక దేశాల సైనికులతో ఏర్పడిన కిరాయిసైనికుల దాడిని సూచించవచ్చు. అష్షూరు మరియు బబులోను దేశాలు ఓడింపబడిన సైన్యాలను బలవంతంగా తమ సైన్యసమూహంలో చేర్చుకోనేవారు.

▣ **"వారిని రప్పించుటకు ఈల గొట్టును"** యెహోవా అన్యులను పాపముతో నిండిన తన సొంత ప్రజలతో ఘర్షణకు పిలవడానికి ఒక సాదృశ్యమై ఉంది (చూ. 7:18)

ఇదే మూలార్థానికి (BDB 1056) విసుకు, ఆశ్చర్యము, లేక యెగతాళి లకు గుర్తు వలె ''ముద్దు''ను సూచిస్తున్నది.

▣ **''భూమ్యంతమునుండి''** ఇది ఒక అతిశయోక్తికి సంబంధించిన వచనము. స్థానిక ప్రదేశాలనుండి క్రమంగా జరుగున్న వ్యాపారము మరియు రాజకీయాలకు సంబంధించిన దేశమును గురించి తెలియజేస్తున్నది. ఇది ద్వితీ. 28:49 యొక్క నిబంధన శాపాన్ని ప్రతిబింబిస్తున్నది.

**5:27-30** ఈ శ్లోకము అజేయమైన దండెత్తే ఒక సైన్యాన్ని వివరిస్తున్నది. ఈ వివరణ యెషయా 40:29-31 లోని విశ్వాసులైన ఇశ్రాయేలును వివరించడానికి ఉపయోగించిన ఇదే రకమైన పదాలను అనుసరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. దేవుడు తన సొంత నిబంధన ప్రజలకు విరోధముగా ఉన్నాడు! ఆయన వారిమీద దాడి చేస్తున్న అన్యుల శత్రువుల తరుపున యుద్ధమాడుతున్నాడు (చూ. హబకక్కూ 1-2).

**5:28 ''సుడిగాలి తిరిగినట్లు''** ఈ పదము (BDB 693) నాశనము చేసే ఒక తుఫానును సూచిస్తున్నది.

1. అక్షరాక్షరంగా, యెషయా 17:13; 21:1; Job 21:18; 37:9; Ps. 83:15
2. సాదృశ్యముగా, యెషయా 29:6; యిర్మియా 4:12-13
    a. యెహోవా రథము యొక్క, యెషయా 66:15; యిర్మియా 4:13
    b. యెహోవా పంపిన ఆక్రమణదారులు, యెషయా 5:28

**5:29 ''విడిపింపగలవాడెవడును ఉండడు''** ఈ అసమాపక క్రియ (BDB 664, KB 717, *Hiphil* అసమాపక క్రియ) కు అర్థము ''నాకి వేయుట'' లేక ''విడుదల'' (చూ. 42:22; 43:13; 47:14; హోషయా. 5:14; మీకా 5:8). యెహోవా కార్యాలు ఖచ్చితంగా జరుగుతాయి. ఏదికాని లేక ఎవరుగాని తన చిత్తాన్ని అడ్డుకొనలేరు (అది., తీర్పు లేక రక్షణ).

**5:30b,c** యెహోవా యొక్క వెలుగు దేశము చీకటి మరియు విషాద దేశంగా మారిపోయింది. అన్యుల సైన్యము దేవుడు ఇచ్చిన విజయంను బట్టి వేడుకచేసికొంది! అనుకొన్నదానికి ఇది ఎంత విరుద్ధము!!!

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యెషయా సత్యాన్ని తెలియజేయడానికి ఎందుకు ఈ పద్ధతిని (జానపద గేయము) ఎన్నుకొన్నాడు?
2. క్రియాశీలక, ఐహిక తీర్పుకు మరియు నిష్క్రియాశీలక ఐహిక తీర్పులకు మధ్యనున్న తేడా ఏమిటి? (చూ. రోమీయులకు 1:24,28)
3. ఈ ఉపమానక గీతము యొక్క ముఖ్య సారాంశము ఏమిటి? మన కాలానికి దీనిని ఎలా ఉపయోగించకొనవచ్చు;
4. 8-23 వచనాలలో ఉదహరించబడిన పాపముల పట్టికను చేయండి.
5. 26 వచనాల సగం ఏ దేశాన్ని మరియు ఎందుకు సూచిస్తున్నది?

# యెషయా 6

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| యెషయా దర్శనము | ప్రవక్తగా యెషయాకు పిలుపు | యెషయా పిలుపు | ప్రవక్తగా ఉండుటకు యెషయాకు దేవుని పిలుపు | యెషయా పిలుపు |
| 6:1-5 | 6:1-5 | 6:1-5 | 6:1-3 | 6:1-3 |
| (3b) | (3b) | (3b) | (3b) | (3b) |
| | | | 6:4 | 6:4-5 |
| (5b) | (5b) | | 6:5 | (5b) |
| 6:6-7 | 6:6-7 | 6:6-13 | 6:6-7 | 6:6-10 |
| | (7b) | | | (7b) |
| యెషయా కార్యవర్గము | | | | |
| 6:8-13 | 6:8 | | 6-8a | |
| | (8b) | | 6:8b | (8b) |
| | | | (8b) | |
| | 6:9-10 | | 6:9-10 | |
| (9b-10) | (9b) | (9b-13) | | |
| | (10) | | | (9b-10) |
| | 6:11-13 | | 6:11a | 6:11-13 |
| (11b-13) | (11b-13) | | | |
| | | | 6:11b-13a | |
| | | | 6:13b | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. పరిచర్య కొరకు యెషయా యొక్క పిలుపు 1వ. అధ్యాయంలో కాక 6వ. అధ్యాయంలో ఎందుకు సంభవించినది అనే ప్రశ్న ఎప్పుడూ తలెత్తుతున్నది.

   1. పా.ని. పుస్తకాలు క్రమపరచిన విధానం అధునికులకు, ముఖ్యంగా ప్రాశ్చాతులకు అర్థము కాదు. తరచూ అవి ఒక క్రమపద్ధతిలో పెట్టబడలేదు, ఇది ప్రాశ్చాత్య ఆధునిక వ్యాఖ్యాతలను ఆశ్చర్యపరుస్తుంది. అవి ప్రాతిపదికాపూర్వకంగా ఉన్నాయి కాని, శ్లోకస్థాయిలలో పదవిన్యాసాలు లేక సమాంతరత్వాలలో ఉన్నాయి.
   2. ఖచ్చితంగా 1-5 అధ్యాయాలు గ్రంధము మొత్తము యొక్క విషయానికి సహజ పరిచయముగా ఉండే వీలుంది. అన్ని కాకపోయినా, చాలా వరకు ప్రధాన సిద్ధాంతాలు పరిచయము చేయబడ్డాయి.
      a. నిబంధన ప్రజల పాపము
      b. అవిధేయత యొక్క పర్యవసానాలు
      c. ప్రత్యేకంగా వస్తున్న వాని ద్వారా పునరుద్ధరణ
      d. నీతి యొక్క క్రొత్త దినము
      e. ప్రత్యేక వాతావరణంలో (ఏదోను పునర్నిర్మాణము) దేవుని విశ్వవ్యాప్తక పరిపాలన

B. 6వ. అధ్యాయం ఇక్కడ పొందుపరచడానికి The Jewish Study Bible (పే. 796) ఒక ఆసక్తికరమైన విశ్లేషణ నిచ్చింది. 6వ. అధ్యాయం యెషయా యొక్క పరచర్య ప్రారంభము కాదని, అది ఇవ్వబడిన మరొక క్రొత్త బాధ్యతేనని ఫూట్ నోట్ లో నొక్కి చెపుతున్నది. 1-5 అధ్యాయాలలో యూదాను మారుమనస్సు పొందమని ప్రవక్త పిలుపునిస్తున్నాడు, అయితే 6:9-10 బయులపాటు తరువాత ఆయన తన ప్రవచాలన్నిటిలో (7-66) లో కూడా మారుమనస్సు పొందమని పిలుపునివ్వలేదు. తీర్పు తధ్యము, తప్పించుకోలేము. క్రొత్త దినములో ఒక నిరీక్షణ ఉంది కాని ఈ నిరీక్షణ కేవలము భౌష్యత్తుకు సంబంధించినది.

C. 6వ. అధ్యాయం నిబంధన ప్రజల అవిధేయత మీద యెహోవా ఘోరమైన, పూర్తి తీర్పును బయలుపరచగా, 12వ. అధ్యాయం క్రొత్త దినము యొక్క నిరీక్షన మరియు పునరుద్ధరణను బయలుపర్చుతున్నది. కార్యవర్గ విధులు కూడా పునఃప్రారంభమయ్యాయి (చూ. 12:4-5). ప్రవక్త ఇచ్చిన సందేశము యొక్క లక్షణము యొక్క సిద్ధాంతపరమైన ఉద్రిక్తత ఇది. అవి మోషే నిబంధనను అమలుచేశాయి

   1. అవిధేయతకు పర్యవసానాలు మరియు
   2. విధేయతకు వాగ్ధానాలు

**సంక్షిప్త రూపురేఖ**

A. ఉన్నవిధంగానే యెషయా దేవునిని చూశాడు. 1-4 వచనాలు

B. ఉన్నవిధంగానే యెషయా తనను తాను చూసుకొన్నాడు, 5వ. వచనము

C. ఉన్న విధంగానే యెషయా తన సమాజాన్ని చేశాడు. 5వ. వచనము

D. సేవచేయడానికి యెషయా శుద్ధిచేయబడ్డాడు, 6-7 వచనాలు

E. యెషయా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాడు, 9-13 వచనాలు

**NASB (సవరించబడిన) వాక్యము: 6:1-5**

**[1]రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున అత్యు న్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండగా నేను చూచితిని; ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను. [2]ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్క లుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖ మును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురు చుండెను. [3]వారుసైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి. [4]వారి కంఠస్వరమువలన గడప కమ్ముల పునాదులు కదలుచు మందిరము ధూమము చేత నిండగా**

**[5]నేను అయ్యో, నేను అపవిత్రమైన పెద వులు గలవాడను;**
**అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించు వాడను;**
**నేను నశించితిని;**
**రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్ను లార చూచితిననుకొంటిని.**

**6:1 ‘‘రాజైన ఉజ్జియా’’** యూదా రాజులలో ఉజ్జియా (క్రీ.పూ. 792-740) ఒక దైవభక్తుడైన రాజు (చూ. 2 రాజులు 15:3; 2 దిన. 26:4-5). యెషయా మరియు ఉజ్జియాలు ఒకరికొకరు బంధువులుగా ఉండే అవకాశము ఉంది (పేర్లకు చివర ‘‘iah [అయ్యా] అనేది ఒక రాచరిక ముగింపు). ఉజ్జియా ధూపాన్ని అర్పించి (దీనిని కేవలము లేవీ యాజకులు మాత్రమే చేయాలి) కుష్ఠువ్యాధి జబ్బుతో దేవుని చేత కొట్టబడ్డాడు (చూ. 2 రాజులు. 15:5; 2 దిన. 26:16-23).

ఉజ్జియా 2 రాజులు 15లో అజర్యా అని 2 దినవృత్తాంతములు 26 లో ఉజ్జియా అని పిలువబడ్డాడు. ఉజ్జియా (యెహోవా నా బలము) అనేది సింహాసనము యొక్క పేరు లేక మనము 2 దిన. 26:17 నుండి తెలిసికొన్నట్లు ప్రధానా యాజకుడు కూడా అజర్యా అని పిలువడుతాడు కనుక ఈ గజిబిజిని తొలగించుటకు 2 దినవృత్తాంతములు ఉజ్జియాను ఉపయోగించింది. ఆయన క్రీ. పూ. 740లో మరణించడం యెషయా మరియు యూదాకు కూడా అంధకారమైన దినం. తన పరిపాలనలో యూదా సుస్థిరముగా ఉండేది.

▣ **‘‘నేను ప్రభువును చూచితిని’’** దేవునిని చూడడం అంటే మారణించడమే అనే ఒక సహజ నమ్మకం ఉండేది (చూ. ఆకా. 16:13; నిర్గ. 33:20; 1 రాజులు 19:13; యెషయా 6:5; యోహాను 1:18; 6:46; 1 తిమోతి 6:16). ఇది చాలా బాధాకరమైన సమయము! చూడడానికి యెషయా దేవుని ముఖాన్ని కాకుండా, ఆయన సింహాసాన్ని, వస్త్రాలను మాత్రమే చూచినట్లుంది (చూ. యోహాను 12:41).

దేవుని కనిపించగలడు అని చెప్పడానికి కొన్ని పా.ని. వాక్యాలు ఉన్నాయి.

1. మోషే, నిర్గ. 33:11; సంఖ్యా. 12:8; ద్వితీ. 34:10
2. మోషే, అహరోను, నాదాబు, అబిహు మరియు డెబ్బదిమంది పెద్దలు, నిర్గ. 24:10-11

పరిశుద్ధుడైన దేవుని ప్రత్యక్షతలో పాపియైన మానవుని యొక్క పరిస్థితి ఏమిటి అన్నదే ప్రశ్న. ఇది సన్నిహిత వ్యక్తిగత సహవాసానికి సంబంధించిన ప్రశ్న. చూడడము అనేది కాదు కీలము, దేవుడు ప్రారంభించిన సంబంధము అనేదే కీలకము!

▣ ‘‘ప్రభువు’’ ఇది *adonai* (BDB 10, 1:1 లోని ప్రత్యేక అంశము చూడుము) అనే హెబ్రీ పదమునుండి తర్జుమా చేయబడింది. కొన్ని ప్రాచీన హెబ్రీ చేతిప్రతులలో ‘‘యెహోవా (YHWH)’’ అని ఉంది.

▣ **"సింహాసనము"** 1 రాజులు. 22:19; కీర్త. 103:19 లలో పరలోక రాజ్యము యొక్క దర్శనములో మొదట సింహాసనము మీద ఆసీనుడైనట్లు కనుగొనబడింది తరువాత యెషయా 66:1 లో ఉంది. యెహెజ్కేలు 1 మరియు 10 లో యెహోవా సింహాసనము కదిలే సింహాస రథముగా ఉంది (అది., యెరూషలేము దేవాలయమునుండి దూరంగా).

ఇది ANE మానవరూపీకరణ భాషగా ఉంది (చూ. 5వ. వచనము; ప్రక. 4:2,3; 20:11; N. T. Wright, *The Language and Imagery of the Bible* [ది లాంగ్వేజ్ అండ్ ఇమాజరీ ఆఫ్ ది బైబిల్] పేజీలు. 172-182 చూడుము)

**ప్రత్యేక అంశము: దేవుడు మానవుని వలె చెప్పబడుట (SPECIAL TOPIC: GOD DESCRIBED AS A HUMAN (anthropomorphic language)**

**ప్రత్యేక అంశము: దేవుడు మానవునిగా మానవావతార భాషలో చిత్రీకరించబడుట**

I. పా.ని.లో ఈ రకమైన భాష (దేవుడు మానవ భాషలో చెప్పబడుట) అతి సహజము (కొన్ని ఉదాహరణలు)

A. భౌతిక శరీర భాగాలు

1. కళ్ళు – 1:4,31; 6:8; నిర్గ. 33:17; సంఖ్యా. 14:14; ద్వితీ. 11:12; జకర్యా 4:10
2. చేతులు – నిర్గ. 15:17; సంఖ్యా. 11:23; ద్వితీ. 2:15
3. బాహువు – నిర్గ. 6:6; 15:16; సంఖ్యా. 11:23; ద్వితీ. 4:34; 5:15
4. చెవులు – సంఖ్యా. 11:18; 1 సమూ. 8:21; 2 రాజులు 19:16; కీర్త. 5:1; 10:17; 18:6
5. ముఖము – నిర్గ. 33:11; లేవీ. 20:3,5,6; సంఖ్యా. 6:25; 12:8; ద్వితీ. 31:17; 32:20; 34:10)
6. వేళ్లు – నిర్త. 819; 31:18; ద్వితీ. 9:10; కీర్త. 8:3
7. స్వరము – ఆది. 3:8,10; నిర్త. 15:26; 19:19; ద్వితీ. 26:17; 27:10
8. పాదములు – నిర్గ. 24:10; యెహెజ్కేలు 43:7
9. మానవ రూపము – నిర్గ. 24: 9-11; కీర్త. 47; యెషయా 6:1; యెహెజ్కేలు 1:26
10. ప్రభువు యొక్క దేవదూత – ఆది. 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16; నిర్గ. 3:4,13-21; 14:19; న్యాయా. 2:1; 6:22-23; 13:3-22

B. భౌతిక కార్యాలు (ఉదాహరణలు చూడుము)

1. సృష్టి యొక్క యాంత్రీకరణ కొరకు మాట్లాడుట – ఆ.కా. 1:3,6,9,11,14,20,24,26
2. ఏదేను వనములో నడుచుట (నడినట్లు అనిపించుట) – ఆ.కా. 3:8; 18:33; హబ. 3:15
3. నోవహు ఓడ తలుపులు మూసివేయుట - ఆకా. 7:16
4. బలియర్పణలను వాసన చూచుట – ఆ.కా. 8:21; లేవీ. 26:31; ఆమోసు 5:21
5. క్రిందకు దిగి వచ్చుట – ఆ.కా. 11:5; 18:21; నిర్గ. 3:8; 19:11,18,20
6. మోషేను పాతిపెట్టుట – ద్వితీ. 34:6

C. మానవ ఉద్రేకాలు (కొన్ని ఉదాహరణలు)

1. బాధపడుట/పశ్చాత్తాపపడుట – ఆ.కా. 6:6,7; నిర్గ. 32:14; న్యాయా. 2:18; 1 సమూ. 15:29,35; ఆమోసు 7:3.6
2. కోపము – నిర్గ. 4:14; 15:7; సంఖ్యా. 11:10; 12:9; 22:22; 25:3,4; 32:10,13,14; ద్వితీ. 6:5; 7:4; 29:20
3. అసూయ – నిర్గ. 20:5; 34:14; ద్వితీ. 4:24; 5:9; 6:15; 32:16,21; యెహోషువా 24:19

4. అసహ్యించుకొనుట/ఏవగించుకొనుట – లేవీ. 20:23; 26:30; ద్వితీ. 32:19

D. కుటుంబ పదజాలము (కొన్ని ఉదాహరణలు)

1. తండ్రి

a. ఇశ్రాయేలీయుల యొక్క – నిర్గ. 4:22; ద్వితీ. 14:1; యెషయా 1:2; 63:16; 64:8; యిర్మీయా 31:9; హోషేయా 11:1

b. రాజుల యొక్క – 2 సమూ. 7:11-16; కీర్త. 2:7

c. తండ్రిలా వ్యవహరించి సాదృశ్యాలు – ద్వితీ. 1:31; 8:5; 32:6-14; కీర్త. 27:10; సామె. 3:12; యిర్మీయా 3:4,22; 31:20; హోషేయా 11:1-4; మలాకీ. 3:17

2. తల్లిదండ్రులు – హోషేయా 11:1-4

3. తల్లి – కీర్త. 27:10; యెషయా 49:15; 66:9-13 (పాలిచ్చు తల్లి వలె)

4. నమ్మకమైన యువ ప్రేమికుడు – హోషేయా 1-3

II. ఈ రకమైన భాషను ఉపయోగించడానికి గల కారణాలు

A. మానవాళికి తనను తాను బయలుపరుచుకోవడము దేవునికి ఆవసరమై ఉంది. సర్వవ్యాప్తముగా దేవుడు ఒక మానవ రూపమెత్తిన పురుషుడు అని చెప్పడానికి కారణము దేవుడు ఆత్మయై ఉన్నాడు!

B. పతనమైన మానవాళికి తనను తాను బయలుపరుచుకోవడానికి మానవ జీవితములోని ముఖ్యముగా ఉన్న అర్థవంతమైన దృక్పధాలను తీసికొంటాడు (తండ్రి, తల్లి, ప్రేమికుడు)

C. అవసరమైన సమయాలలో (ఆ.కా. 3:8), దేవుడు కేవలము భౌతిక శరీరానికి పరిమితమవ్వడానికి ఇష్టపడడు (చూ. నిర్గమకాండము 20; ద్వితీయోపదేశకాండము 5)

D. ఉన్నతమైన మానవావతారము యేసు అవతారము! దేవుడు భౌతికంగా, తాకడానికి వీలుగా మారాడు (చూ. 1 యోహాను 1:1-3). దేవుని సందేశము దేవుని వాక్యముగా మారింది (చూ. యోహాను 1:1-18).

III. దీనిని గురించిన మంచి తర్కణకొరకు G. B. Caird, *The Language and Imagery of the Bible* (ది లాంగ్వేజ్ అండ్ ఇమేజనరీ ఆఫ్ ది బైబిల్), 10వ. అధ్యాయం, *The International Standard Bible Encyclopaedia* (ది ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా) లోని "Anthropomorphism," పేజీలు. 152-154 చూడుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **"ఆయన చొక్కాయి అంచులు"** రాజుల అంగీలు చాలా పొడవుగా ఉండేవి. యెషయా దేవునిని తన కాలములోని ప్రజలవలె ఉంటాడన్నట్లు చూశాడు. ఆయన పరలోక దేవాలయములో ఉండెను (చూ. హెబ్రీ. 9:11,24; ప్రకటన 5-6).

ఈ పొడవాటి జారేడే అంగీని చాలా మంది విశ్లేషకులు దేవుని ముఖకవళికలను కప్పడానికి ఒక విధానము అని పరిగణిస్తారు (4వ. వచనములోని పొగ వలె). ఇది అరణ్యసంచాల కాలములో *Shekinah* మహిమ మేఘమువలె కప్పుటకు పనిచేసింది.

**6:2 "సెరాపులు"** ఈ కింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: సెరాపులు (BDB 977 II, KB 1360, #4)** (SPECIAL TOPIC: SERAPHIM (BDB 977 II, KB 1360, #4))

**ప్రత్యేక అంశము: సెరాపులు (BDB 977 II, KB 1360, #4)**

A. బైబిలులో యెషయా 6:2,6 లో మాత్రమే ఇవి ప్రస్తావించబడ్డాయి.

B. ఇవి దూతల యొక్క ప్రత్యేక క్రమాలగా ఉన్నట్లుంది. వాటి పేర్లకు ''కాల్చివేయునవి'' (BDB 977 II) అనే అర్థముంది. ఇది ''కాల్చుటకు'' (BDB 976) అనే మూలపదం నుండి వచ్చింది.

C. ప్రకటన 4:8 లో ఇది సెరూపులు మరియు కెరూబుల రెండు కలయికతో ఉపయోగింపబడింది. ''క్రూరమృగము'' కెరూబువలె ఉంది, దీనికి రెండు రెక్కలున్నాయి (నిర్గ. 25:19) లేక నాలుగు రెక్కలున్నాయి (యెహె. 1:6-14), అయితే ప్రకటనలో వాటి ఆరు రెక్కలుండి *Seraphim* యొక్క స్థానాన్ని ఆక్రమించాయి.

D. బహుశా ఇవి ఈ క్రింది వాటికి సంబంధించి ఉండచ్చు

1. ''ఎగిరే సర్పాలు'' సంఖ్యా. 21:8; ద్వితీ. 8:15; యెషయా. 14:29; 30:6 (BDB 977 I మరియు BDB 733)
2. ఐగుప్తు పదము *serref* (''కాపలాకాచే రాబంధు,'' సింహము మరియు గద్ద కలియిక)
3. Tut-ankh-amon సింహాసనమును నుండి తీసికొనబడిన ''రెక్కలుగల పాములు'' (ANEP 415-417)
4. మరొక హెబ్రీ మూలపదము (BDB 978), అర్థము ''ముఖ్యమైన'' అరాబికులో ఇది "*sharafa*," పిలువబడింది, అర్థము ''ప్రఖ్యాతిగాంచుటకు'' (2 PER, వా. 5, పే. 349)

E. యూదా సాంప్రదాయంలో ఇది ''కాంతి'' తో సంబంధింపబడింది.

F. దేవుడు మనకు బయలుపరచకూడదు అనుకొన్న అనేక ఆత్మసంబంధ అంశాలు ఉన్నాయి. వీటి విషయంలో జాగ్రత్త వహించండి (1) ఊహాకల్పన; (2) తార్కిక సిద్ధాంతాలు; మరియు (3) అన్య పురాణాలతో కలుపుకోవడం!

**6:2 ''ఆరు రెక్కలు''** వాటి రెక్కులు ఎందుకు ఉపయోగపడుతాయో అన్నది ఆశ్చర్యకరమైన విషయం

1. కళ్ళను కప్పుకోడానికి. దేవుని మహిమ సింహాసన దూతలకంటె మిన్నమైన ప్రకాశముతో ఉంటుంది
2. కాళ్ళను కప్పుకోడానికి. దైవజ్ఞానాన్ని అక్షరాక్షర విషయాలుగా లేక జీవులుగా మార్చే విషయమై జాగ్రత్తవహించంది. సహజంగా పాదాలు జనేంద్రయాలకు మృధూక్తి (చూ. 7:20; నిర్గ. 4:25; న్యాయా. 3:24; రూతు 3:4,7,8,14; I సమూ. 24:3), అయితే ఇక్కడ మత్తయి 22:30 ను బట్టి ఇది కాకపోవచ్చు. బహుగా ఇది ఇక్కడ పరిశుద్ధుని సన్నిధిలో ఒక విధేయతకు గుర్తు కావచ్చు (చూ. నిర్గ. 3:5).
3. దేవుని పిలుపుకు త్వరగా ఎగిరి పోవుటకు (చూ. 6వ. వచనము)

**6:3 ''పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు''** యెషయా గ్రంధములో పరిశుద్ధత ముఖ్యమైన సారాంశమై ఉంది.

1. קדוש, విశేషణము, BDB 872, ''పరిశుద్ధత'', ''పవిత్రత''
   a. ఈ కిందివాటి పరిశుద్ధత
      (1) దేవుడు, 5:16; 6:3 (మూడుసార్లు)
      (2) ఆయన నామము, 40:25; 49:7; 57:15
      (3) ఆయన నివాసస్థలము, 57:15
      (4) ఆయన సబ్బాతు, 58:13
2. קדש, క్రియ, BDB 872, ''ప్రత్యేకింపబడినది,'' ''ప్రతిష్ఠపరచబడినది''
   a. దేవుని యొక్క స్వభావలక్షణము, 5:16; 29:23

b. దేవుడు, 8:13; 65:5

c. దేవుని దూతలు, 13:3

d. దేవుని నామము, 29:23

e. పండుగ, 30:29

f. పతిష్ఠపరచబడిన మానవులు, 66:17

3. שׁדֶקֹ, నామవాచకము, BDB 871, ''ప్రత్యేకపరచబడినది,'' ''పవిత్రపరచబడినది''

a. పరిశుద్ధ విత్తనము, 6:13

b. పరిశుద్ధ పర్వతము, 11:9; 27:13; 56:7; 57:13; 65:11,25; 66:20

c. ప్రత్యేకపరచబడినది, 23:18

d. పరిశుద్ధతకు ఒక విధానము, 35:8

e. ఆశ్రయము, 43:28; 62:9; 64:11

f. పరిశుద్ధ పట్టణము, 48:2; 52:1

g. పరిశుద్ధుడు, 49:7

h. పరిశుద్ధ హస్తము, 52:10

i. పరిశుద్ధ దినము, 58:13

j. పరిశుద్ధ జనులు, 62:12

k. పరిశుద్ధాత్మ, 63:10,11

l. దేవుని సింహాసనము, 63:15

m. పరిశుద్ధ స్థలము, 63:18

n. పరిశుద్ధ పట్టణాలు, 64:10

మూడుసార్లు చెప్పబడడము హెబ్రీ యొక్క అత్యున్నత స్థితిని తెలియజేస్తున్నది (చూ. యిర్మీయా 7:4; యెహె. 21:27).

**ప్రత్యేక అంశము: పరిశుద్ధత (SPECIAL TOPIC: HOLY)**

**ప్రత్యేక అంశము: పరిశుద్ధత**

I. పాతనిబంధన

A. *kadosh* (BDB 872, KB 1072) అనే ఈ పదము ఎక్కడి నుండి వచ్చింది అని ఖచ్చితముగా చెప్పలేము, కానానీయుల (అది., Ugaritic) నుండి వచ్చి ఉండే వీలుంది. దీని మూల పదములోని కొంత భాగము (*kd)* యొక్క అర్థము ''విభజించుటకు''. ''దేవుని ఉపయోగము కొరకు ప్రత్యేకపరచ బడిన (కనానీయుల సాంప్రదాయము నుండి, చూ. ద్వితీ. 7:6; 14:2,21; 26:19)'' అనే సహజ నిర్వచన మూలము ఉంది.

B. వస్తువులలో, స్థలాలలో, కాలాలలో, వ్యక్తులలో ఉన్న దేవుని ప్రత్యక్షతకు ఇది సంబంధించి ఉంది. ఇది ఆదికాండములో ఉపయోగించబడలేదు కాని నిర్గమకాండము, లేవీకాండము, సంఖ్యాకాండములలో ఉపయోగించబడింది.

C. ప్రవచన సాహిత్యములో (ప్రత్యేకించి యెషయా, హోషియాలలో) వ్యక్తిగత మూలకము మునుపు కనిపించింది, అయితే ముందు ఉద్ఘాటనకు రాలేదు (ప్రత్యేక అంశము: పరిశుద్ధుడు చూడుము). దేవుని స్వభావమును పేర్కొనడానికి ఇది ఒక మార్గమైంది (చూ. యెషయా 6:3). దేవుడు పరిశుద్ధుడు. ఆయన తత్వము పరిశుద్ధత అని ఆయన పేరును

తెలుపుతున్న ఉంది. తన ప్రజలు ఎవరైతే ఆయన లక్షణాలను ఆవసరత కలిగిన లోకానికి బయలుపరుస్తారో వారు పరిశుద్ధులు (విశ్వాసముతో ఒడంబడికను వారు విధేయించినట్లైతే).

1. విశేషణము, BDB 872 קָדוֹשׁ, ''పరిశుద్ధత'', ''ప్రవిత్రత'' ఈ కింది వాటికి ఉపయోగించారు
   a. దేవుడు, యెషయా 5:16; 6:3 (మూడుసార్లు); ప్రత్యేక అంశము: పరిశుద్ధుడు చూడుము
   b. తన నామము, యెషయా 40:25; 49:7; 57:15
   c. తన నివాసము, యెషయా 57:15
   d. తన సబ్బాతు, యెషయా 58:13
2. క్రియాపదము, BDB 872 קָדַשׁ, ''ప్రత్యేకపరచుట'' ''పరిశుద్ధపరచుట''
   a. దేవుని యొక్క లక్షణము, యెషయా 5:16; 29:23
   b. దేవుడు, యెషయా 8:13; 65:5
   c. దేవదూతలు, యెషయా 13:3
   d. దేవుని నామము, యెషయా 29:23
   e. పండుగ, యెషయా 30:29
   f. పరిశుద్ధపరచబడిన మానవులు, యెషయా 66:17
3. నామవాచకము, BDB 871 קֹדֶשׁ, ''వేరుపరచుట,'' ''పవిత్రత''
   a. పరిశుద్ధమైన చిగురు, యెషయా 6:13
   b. పరిశుద్ధ పర్వతము, యెషయా 11:9; 27:13; 56:7; 57:13; 65:11,25; 66:20
   c. ప్రత్యేకముగా ఉంచుట, యెషయా 23:18
   d. పరిశుద్ధతకు ఒక మార్గము, యెషయా 35:8
   e. ఆశ్రయము, యెషయా 43:28; 62:9; 64:11
   f. పరిశుద్ధ పట్టణము, యెషయా 48:2; 52:1
   g. పరిశుద్ధుడు, యెషయా 49:7 (ప్రత్యేక అంశము: పరిశుద్ధుడు చూడుము)
   h. పరిశుద్ధ హస్తము, యెషయా 52:10
   i. పరిశుద్ధ దినము, యెషయా 58:13
   j. పరిశుద్ధ జనాంగము, యెషయా 62:12
   k. పరిశుద్ధాత్మ, 63:10,11
   l. దేవుని సింహాసనము, యెషయా 63:15
   m. పరిశుద్ధ స్థలము, యెషయా 63:18
   n. పరిశుద్ధ పట్టణాలు, యెషయా 64:10

D. ఆధ్యాత్మిక అంశాలైన ఒడంబడిక, న్యాయము, అవసరమైన లక్షణాల నుండి దేవుని కరుణను మరియు ప్రేమను వేరుచేయలేము. అపరిశుద్ధత, పతనము, తిరుగుబాటు ఉన్న మానవుల పట్ల ఇక్కడ దేవునిలో ఒక ఉద్రిక్తత నెలకొని ఉంది. దేవుని ''కరుణ, మరియు దేవుని ''పరిశుద్ధత''కు మధ్య ఉన్న సంబంధాలపై Robert B. Girdlestone చే వ్రాయబడిన *Synonyms of the Old Testament* (*సినోనిమస్ ఆఫ్ ది ఒల్డ్ టెస్టమెంట్*) 112-113లో ఆసక్తికరమైన మంచి అంశము ఒకటుంది.

II. క్రొత్తనిబంధన

A. క్రొత్తనిబంధన గ్రంధకర్తలు (ఒక లూకా తప్ప) హెబ్రీయుల తలంపులు కలిగిన వారు, అయితే కొయిన్ గ్రీకు ద్వారా ప్రభావితులైనారు (సప్త్యూజింట్). ఇది పా.ని. గ్రీకు తర్జుమా, వారి పదజాలమును నియంత్రించే క్లాసికల్ గ్రీకు సాహిత్యము, తలంపు లేక మతము కాదు.

B. యేసు పరిశుద్ధుడు ఎందుకంటే ఆయన దేవుని వాడు, దేవుని లాంటి వాడు (చూ. లూకా 1:35; 4:34; అ.కా. 3:14; 4:27,30). ఆయన పరిశుద్ధుడు మరియు నీతిమంతుడు (చూ. అ.కా. 3:14; 22:14). యేసు పరిశుద్ధుడు ఎందుకంటే ఆయన పాపము లేని వాడు (చూ. యోహాను 8:46; 1 కొరింథీ. 5:21; హెబ్రూ. 4:15; 7:26; 1 పేతురు 1:19; 2:22; 1 యోహాను 3:5).

C. దేవుడు పరిశుద్ధుడు (చూ. యోహాను 17:11; 1 పేతురు 1:15-16; ప్రక. 4:8; 6:10) కనుక తన పిల్లలు కూడా పరిశుద్ధులుగా ఉండాలి (చూ. లేవీ. 11:44-45; 19:2; 20:7,26; మత్తయి 5:48; 1 పేతురు 1:16). యేసు పరిశుద్ధుడుగా ఉన్నాడు కనుక తన అనుచరులు కూడా పరిశుద్ధులుగా ఉండాలి (చూ. రోమా 8:28-29; 2 కొరింథీ. 3:18; గలతీ 4:19; ఎఫెసీ. 1:4; 1 థెస్స. 3:13; 4:3; 1 పేతురు 1:15). క్రీస్తు సారూప్యములో (పరిశుద్ధత) సేవ చేయాడానికి క్రైస్తవులు రక్షించబడ్డారు.

Copyright © 2012 Bible Lessons International

▣ **"సైన్యములకధిపతియగు యెహోవా"** దీని అసలు అర్ధము ''పరలోక సైన్యాలకు నాయకుడు''. 1:9లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"సర్వలోకము"** ఇది ఏకదేవత్వము యొక్క అంతర్భావం. దేవుడు ఎప్పుడూ మానవులకందరికి దేవుడై ఉంటాడు (చూ ఆది. 1:26,27; 3:15; 12:3; నిర్గ. 19:5,6; సంఖ్యా. 14:21; కీర్త. 2:8; 22:27-28; 59:13; 72:8,19; యెషయా. 45:21-22; 49:6; 52:10; మీకా 5:4). యెషయా యొక్క సిద్ధాంతము సార్వజనీనకము (అది., 12:5; 24:14-16; 42:10-12). 2:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

**6:4 "వారి కంఠస్వరమువలన"** ఇది దేవుని స్వరమును సూచిస్తున్నది (చూ. 8వ. వచనము) లేక ఈ సందర్భములో, సెరూపుల స్వరము (అది., 3వ. వచనము యొక్క ''పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు,''

▣ **"ధూపము చేత నిండగా"** క్రియ (BDB 569, KB 583, *Niphal* అసంపూర్ణము) యెహె. 10:4 లో కూడా ఉపయోగింపబడింది. ఇది సంఖ్యా. 14:21; కీర్త. 72:19; మరియు హబ. 2:14 లను ప్రతిబింబిస్తున్నది. ఇది వీటిలో ఏదో ఒక దానిని సూచిస్తున్నది (1) దేవుని తీర్పుకు ఒక గుర్తు; (2) *Shekinah* మేఘానికి ఒక సూచన, ఇది గుర్తుగా ఉంది కాని దేవుని ప్రత్యక్షతను దాచి ఉంచింది (చూ. నిర్గ. 40:34); లేక (3) దేవుడు కనబడుకుండునట్లు ధూపపీఠము నుండి వచ్చే పొగ.

**6:5 "అయ్యో, నేను, నేను నశించితిని"** ఈ క్రియ (BDB 198 II, KB 225, *Niphal* సంపూర్ణము) ఎవరిదైన లేక దేనినైనా నాశనాన్ని (అది., నిశబ్దత'') సూచిస్తున్నది.

1. పట్టణాలు యొక్క
   a. మోయాబు యొక్క, యెషయా 15:1
   b. ఫిలిష్తియా, యిర్మియా 47:5
2. ప్రజల యొక్క
   a. ఇశ్రాయేలు, హోషియా 4:6

b. యెరూషలేము, జఫన్యా 1:11

c. ఎదోము, ఒబద్యా 5వ. వచనము

3. రాజుల యొక్క

a. ఇశ్రాయేలు, హోషియా 10:7,15

b. ఐగుప్తు, యెహె. 32:2

4. జంతువులు సాదృశ్యము క్రింద ఉన్న మానవులు, కీర్త. 49:13,21

5. యెషయా యొక్క, ఎందుకంటే ఆయన యెహోవాను చూచెను, యెషయా 6:5

తనకు తక్కువైన నీతి మరియు తీర్పుకు సరైన విధంగా స్పంధించాలే బైబిలుపరమైన ఆవశ్యకము వలన దేవుని పరిశుద్ధత యెషయాకు తెలియపర్చబడెను! కృప కీలకము, అయితే గురి పరిశుద్ధతగా ఉంది (చూ. చూ. లేవీ. 11:44-45; 19:2; 20:7,26; ద్వితీ. 18:13; మత్తయి 5:48)! ఒకసారి దేవునితో భేటీ అయిన తరువాత వ్యక్తి మునుపటిలా ఉండడు, అయినప్పటికి, సరిగ్గా ఇదే తన ప్రజలు చేశారు.

▣ **"అపవిత్రమైన పెదవులు"** మానవులు మాటలు వారి హృదయాన్ని తెలియజేస్తాయి (చూ. మత్తయి 15:18; మార్కు 7:20,23). ఇది యెషయా 29:13 (మత్తయి 15:8-9) మరియు యెహె. 33:30-32 లను ప్రతిబింస్తున్నది.

యెషయా తన సొంత పాపమును (అది., వ్యక్తిగతమైన, నిబంధన బాధ్యత, చూ. యెహెజ్కేలు 18 మరియు 36) మరియు తన సమాజము యొక్క పాపమును (సామూహిక బాధ్యత) తెలిసికొన్నాడు. రెండూ వాస్తవాలే మరియు ఈ రెంటికి పర్యవసానాలు మరియు ప్రయోజనాలు ఉన్నాయి! దేవుని ప్రజలు అన్యులకు ఆయన స్వభావలక్షణాలను ప్రతిబింబించాలి, అయితే అన్యులచేతనే వారు పాడుచేయబడ్డారు. బహుశా ''హృదయ శుద్ధిగలవారు దేవుని చూచెదరు'' కావచ్చు (చూ. మత్తయి 5:8), అయితే ఆయన వారిలో ఒకడు కాదని, లేక నిబంధన ప్రజలలో ఒకడు కాదని యెషయాకు తెలుసు. ఇది ''షరతుగల నిబంధనల'' యొక్క ''ఒక'' ఉద్రిక్తత మరియు ''షరతులు లేని నిబంధన'' కొరకు ఒక నిరీక్షణ దైవభక్తిగత ప్రజలలో ఒక అంశము కాబోతున్నది (చూ. యెహె. 36:22-38).

▣ **"యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని"** 1వ. వచనములోని నోట్ చూడుము.

▣ **"రాజు"** నిబంధన ప్రజలకు నిజమైన రాజు అయిన యెహోవాకు యూదా రాజులు ప్రాతినిధ్యము వహించారు (అది., నిర్గ. 15:18; సంఖ్యా. 23:21; న్యాయా. 8:23; 1 సమూ. 8:7; 12:12; 1 రాజులు. 22:19; యిర్మియా. 46:18; 48:15; 51:57).

**NASB (సవరించబడిన) వాక్యము: 6:6-13**

**6అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి 7ఇది నీ పెదవులకు తగిలెను గనుక నీ పాప మునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను.**
**8అప్పుడునేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేనుచిత్తగించుము నేనున్నాను నన్ను పంపు మనగా**

**9ఆయననీవు పోయి యీ జనులతో ఇట్లనుము**
**మీరు నిత్యము వినుచుందురు గాని గ్రహింపకుందురు;**
**నిత్యము చూచుచుందురు గాని తెలిసికొనకుందురు.**
**10వారు కన్నులతో చూచి,**
**చెవులతో విని,**
**హృదయముతో గ్రహించి,**

**మనస్సు మార్చుకొని**
**స్వస్థత పొందక పోవునట్లు ఈ జనుల హృదయము క్రొవ్వచేసి**
**వారి చెవులు మంద పరచి**
**వారి కన్నులు మూయించుమని చెప్పెను. [11]ప్రభువా, ఎన్నాళ్ల వరకని నేనడుగగా**
**ఆయననివాసులు లేక పట్టణములును,**
**మనుష్యులు లేక యిండ్లును**
**పాడగు వరకును దేశము బొత్తిగా బీడగువరకును**
**[12]యెహోవా మనుష్యులను దూరముగా తీసికొని**
**పోయినందున దేశములో నిర్జనమైన స్థలములు విస్తారమగువరకును ఆలాగున జరుగును.**
**[13]దానిలో పదియవ భాగము మాత్రము విడువ బడినను**
**అదియును నాశనమగును.**
**సిందూర మస్తకి వృక్షములు నరకబడిన తరువాత**
**అది మిగిలియుండు మొద్దువలె నుండును;**
**అట్టి మొద్దునుండి పరిశుద్ధమైన చిగురు పుట్టును.**

**6:6** ఈ వచనము చాలా వివరణాత్మక ఊహాభావము. యెషయా దేవుని నివాసస్థలమైన పరలోక దేవాలయమును గురించి దర్శనము పొందాడు. ఏది వాస్తవమో ఏది ఊహాభావమో తెలిసికోవడం ఎప్పుడూ చాలా కష్టముగా ఉంది! మనము ఆత్మసంబంధ లోకాన్ని ఒక మంచుతెరల ద్వారా చూస్తాము. ఇలాంటి పాఠ్యభాగాల నుండి పరలోకమును గురించి ఒక వివరణాత్మక అవగాహనను పెంపొందించుకొనకూడదు. ఒక సహజ అభిప్రాయము/సత్యము కీలకమై ఉంది.

ఆశ్చర్యపరచే విషయమేమిటంటే, పతన మానవులతో దేవుడు తన బయలుపాటును ప్రారంభించడమే. ఆయన తనను నిరాకరించిన తన ప్రజలకు వీటిని బయలుపరచాడు (1) తనను తాను; (2) తన ప్రణాళికలు; మరియు (3) వాటి కొనసాగింపు, అలాగే భౌష్యత్తు (చూ. 6:9-13). యూదా వినడానికి చూడడానికి నిరాకరించింది కాని యెషయా తన పాపమును ఒప్పుకొని, శుద్ధిచేసికొని సిద్ధంగా ఉన్నాడు (చూ. 8వ. వచనము).

▣ **"బలిపీఠము"** ఇది (BDB 258) చూడడానికి వీటిలో దేనినైనా సూచిస్తున్నది (1) తెర ముందు ఉన్న ధూప పీఠము లేక (2) పరిశుద్ధ స్థలము ముందున్న బలిపీఠము. ఇది యెషయా నోరు తాకడం అంటే ఇది ఆచార సాంప్రదాయాల శుద్ధికి గుర్తు.

**6:7 "నా నోటికి దాని తగిలించి"** శుద్ధిచేయడానికి మరియు సిద్ధపరచడానికి ఈ పద్ధతి యిర్మీయా 1:9 మరియు దాని. 10:16 లాగే ఉంది. ఏదిఏమైనా, యెహెజ్కేలు ఒక చేతిప్రతి యొక్క చుట్టను తినమని చెప్పబడ్డాడు (చూ. యెహె. 2:8-10; 3:3), ఇది యిర్మీయా 15:16 మరియు ప్రక. 10:8-11 లాగే ఉంది. ఈ సాదృశ్యాలన్ని ఇతరులకు సత్యాన్ని చెప్పలాగా, దేవుని వాక్యాన్ని అంతరీకరణ చేస్తున్నాయి.

▣ **"నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను"** క్రియ (BDB 693, KB 747, *Qal* సంపూర్ణము) నకు అర్థము "ప్రక్కకు తిరగడము" లేక "తీసివేయుట." ఇక్కడ ఇది "క్షమించబడుట" కు సమాంతరము (అక్షరాక్షరము, "కప్పబడ్డ", "ప్రాయశ్చిత్తీకరణ కొరకు", BDB 497, KB 493, *Pual* అసంపూర్ణము, చూ. 22:14; 27:9; 28:18). యెహోవాతో భేటీ తరువాత యెషయా మారిపోయాడు. గతము చురుకుగా వ్యవహరించబడింది, భౌష్యత్తు తేడాగా ఉండబోతుంది. ఇది యెహోవా తరుపున మాట్లాడిన సెరాపులు ద్వారా ప్రకటింపబడింది! ఇది కృపమీద ఉన్న ఒక గొప్ప వాక్యభాగము, మరణము నుండి లేచిన క్రీస్తుతో దమస్కులో దారిలో పౌలుకు జరిగిన దాని వలె ఉంది (చూ. అ.కా. 9).

ఈ వాక్యభాగంలో పూర్తి మరియు సంపూర్ణ క్షమాపణ మరియు ప్రాయశ్చిత్తానికి కాలసిన విధానము స్పష్టంగా చెప్పబడలేదు కాని 53:5-6 లో శ్రమనొందే సేవకుడైన మెస్సయ యొక్క ప్రధాన పాత్ర, మరియు ''ప్రతిగా, ప్రత్యామ్నాయ బలి'' యొక్క అంశము బయలుపరచబడింది (అది., ఆది. 3:15; మార్కు 10:45; రోమా 5:12-21; 2 కొరింథీ. 5:21).

**6:8 ''మా నిమిత్తము ఎవడు పోవును''** ''మా'' అనే పదము బహువచనాన్ని తెలియజేస్తున్నది (పా.ని. లో అనేక స్థలాలలో ఈ బహువచనాన్ని చూడుగలము, చూ. ఆది. 1:26; 9:6; ద్వితీ. 6:4-5; కీర్త. 110, *Elohim* నామము యొక్క బహువచన బిరుదువలె, ఆది. 1:1; 5:1). Philo మరియు Eben Ezra ఇది ''ఔన్నత్యము యొక్క బహువచనము'' అని అన్నారు; ఇతరులు ఇది ''పరలోక సైన్యము'' (అది., Rashi, చూ. 1 రాజులు 22:19-23; యోబు 1:6-12; 2:1-6) అని ఆరోపించారు. ఇది బహుశా త్రియేకదేవుని యొక్క ఛాయా అంశాన్ని సూచిస్తుండవచ్చు.

[ప్రత్యేక అంశము: త్రియేకత్వము (SPECIAL TOPIC: THE TRINITY)]

**ప్రత్యేక అంశము: త్రియేకత్వము**

ఒక్క సందర్భములోనే త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు నిర్వహిస్తున్న పనులను గమనింపుము. ''త్రిత్వము'' అనే పదము ప్రథమంగా టెర్టూల్యలియన్ ద్వారా కల్పించబడింది. ఇది బైబిలు పదము కాదు కాని ఈ భావము మాత్రము అంతటా వ్యాప్తిచెందింది.

A. సువార్తలు
   1. మత్తయి 3: 16-17; 28:19
   2. యోహాను 14:26
B. అపోస్తుల కార్యాలు – అ.కా. 2:32-33, 38-39
C. పౌలు
   1. రోమా 1:4-5; 5:1,5; 8:1-4,8-10
   2. 1 కొరింథీ. 2:8-10; 12:4-6
   3. 2 కొరింథీ. 1:21; 13:14
   4. గలతీ. 4:4-6
   5. ఎఫెసీ. 1:3-14,17;2:18; 3:14-17; 4:4-6
   6. I థెస్స. 1:2-5
   7. 2 థెస్స. 2:13
   8. తీతు 3:4-6
D. పేతురు – I పేతురు 1:2
E. యూదా – 20-21 వచనాలు

పా.ని. లో దేవుని యొక్క బహువచనము సూచాయగా చెప్పబడింది.

A. దేవుని కొరకు బహువచనాల వాడకం
   1. *Elohim* పేరు బహువచనము (ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము), అయితే ఇది దేవుని కొరకు వాడనప్పుడు ఏకవచన క్రియగా వాడబడినది
   2. ఆ.కా. 1:26-27; 3:22; 11:7 లో ''మనము''
B. ప్రభువు యొక్క దూత దైవానికి ప్రతీకగా ఉండినది

1. ఆ.కా. 16:7-13; 22:11-15; 31:11, 13; 48:15-16
2. నిర్గ. 3:2,4; 13:21; 14:19
3. న్యాయాధిపతులు 2:1; 6:22-23; 13:3-22
4. జకర్యా 3:1-2

C. దేవుడు మరియు ఆయన ఆత్మ వేరు, ఆ.కా. 1:1-2; కీర్త. 104:30; యెషయా 63:9-11; యెహె. 37:13-14
D. దేవుడు (యెహోవా) మరియు మెస్సియ (యాడోస్) వేరు, కీర్త. 45:6-7; 110:1; జకర్యా 2:8-11; 10:9-12
E. మెస్సియ మరియు ఆత్మ వేరు, జకర్యా 12:10
F. యెషయా 48:16; 61:1లో ముగ్గురిని ప్రస్తావించారు

యేసుని దైవత్వము మరియు ఆత్మ యొక్క వ్యక్తిత్వము నిబద్ధత కలిగిన, ఏకేశ్వరవాదులైన ఆది విశ్వాసులను సమస్యలకు గురిచేసింది.

1. Tertullian (టెర్ట్యూలియన్) – తండ్రి కంటె కుమారుని తక్కువ చేశాడు
2. Origen (ఒరిజన్) – కుమారుని మరియు ఆత్మయొక్క దైవత్వ లక్షణాలను క్రింది వారిగా చేశాడు
3. Arius (ఏరియన్) – కుమారునికి మరియు ఆత్మకు దైవత్వాన్ని ఆపాదించలేదు
4. Monarchianism (రాజరికము) – ఏక దేవునిగా తండ్రి, కుమారుడు తరువాత పరిశుద్ధాత్మ వారత్వం నందు నమ్మక ఉంచాడు.

బైబిలు అంశాలు ఇచ్చిన సమాచారాన్ని బట్టి ఈ త్రిత్వము చారిత్రాత్మకంగా పెంపొందించబడింది

1. యేసు యొక్క సంపూర్ణ దైవత్వము తండ్రికి ఉన్నదానితో సమానమైనదని క్రీ.శ. 325లో కౌన్సిల్ ఆఫ్ నైసియాచే నిర్ధారించబడింది
2. ఆత్మ యొక్క దైవత్వము మరియు వ్యక్తిత్వము తండ్రి మరియు కుమారునికున్న దానితో సమానమని కౌన్సిల్ ఆఫ్ కాంస్టంటినోబుల్ ద్వారా నిర్ధారించబడింది (క్రీ.శ. 381).
3. Augustine (అగస్టస్) వ్రాసిన *De Trinitate* (*ది ట్రినిటేట్*) నందు త్రిత్వమును గూర్చిన పూర్తి సిద్ధాంతము ఇవ్వబడినది.

ఇక్కడ నిజముగా మర్మముంది. అయితే క్రొ.ని. లో చూడడానికి ఒక్క దైవ లక్షణములో ముగ్గరి వ్యక్తిత్వ ప్రత్యక్షతలు ఉన్నట్లుంది.

Copyright © 2012 Bible Lessons International

▣ **"నేనున్నాను"** ఇది లభ్యత కొరకు ఉపయోగించే ఒక సహజ భాషీయము (చూ. ఆది. 22:1,7,11; 27:1; 31:11; 46:2; నిర్గ. 3:4; 1 సమూ. 3:4,5,6,8,16; 22:12; 2 సమూ. 1:7).

▣ **"నన్ను పంపుము"** ''పంపుము'' (BDB 1018, KB 1511) అనే క్రియ *Qal* ప్రార్థనార్థకము ఒక ప్రార్థన విన్నపము వలె ఉపయోగింపబడింది. ఇది యెహోవా యొక్క ప్రశ్నకు యెషయా సమాధానము. తన సౌలభ్యతను ఇది స్పష్టంగా బయలుపరచుతున్నది.

ఈ హెబ్రీ భావము ''దైవము చేత పంపబడడం'' అనేది యోహాను సువార్తలోని యేసు ''పంపబడిన వాడు'' అనేది మరియు లోకములోనికి తన ''పంపబడినవారు'' అనేవి ఒక టైపొటాజికలుగా ఉన్నాయో అని ఒకడు ఆశ్చర్యపడవచ్చు (చూ. యోహాను 17:18; 20:21). తన తిరుగుబాటు సృష్టికి దేవుడు చేరుతున్నాడు! నేను ఈ మధ్య ఒక క్రొత్త క్రైస్తవ పాట విన్నాను, అది ఇలా ఉంది, ''దేవుడు తన కుమారుని పంపాడు, ఆయన ఇప్పటికి తన పిల్లలను పంపుతున్నాడు.'' దేవుని గురించి మరియు తన ప్రజలను గురించి బలమైన మాటలు!

**6:9-10** యెహోవా తన ఉద్దేశ్యాన్ని యెషయా పరిచర్యకు బయలుపరిచినట్లే, ఆయన తన సందేశమునకు యూదావారి మీద తన సమాధానమును కూడా బయలుపరచాడు.

1. పోయి, 9వ. వచనము, BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము

2. ఇట్లనుము, 9వ. వచనము, BDB 55, KB 65, *Qal* సంపూర్ణము
3. వినుచుందురు, 9వ. వచనము, *Qal* ప్రార్ధనార్ధకము మరియు BDB 1033, KB 1570 యొక్క *Qal* భావరూపక సంపూర్ణము
4. కాని గ్రహింపకుందురు, 9వ.వచనము, BDB 106, KB 122, *Qal* అసంపూర్ణము ఒక జస్సివు భావముతో ఉపయోగింపబడింది, చూ. 1:3; 5:21; 10:13; 29:14
5. నిత్యము చూచుచుందురు. 9వ. వచనము, *Qal* ప్రార్ధనార్ధకము మరియు BDB 906, KB 1157 యొక్క *Qal* భావరూపక సంపూర్ణము
6. కాని తెలిసికొనకుందురు, 9వ. వచనము, BDB 393, KB 380, *Qal* పరిపూర్ణము జస్సివు భావముతో ఉపయోగింపబడింది
7. ఈ జనుల హృదయము మొద్దేబారి ( అక్షరాక్షరము, ''క్రొవ్వచేసి''), 10వ. వచనము, BDB 1031, KB 1566, *Hiphil* ప్రార్ధనార్ధకము
8. వారి చెవులు మంద పరచి, 10వ. వచనము, BDB 457, KB 455, *Hiphil* ప్రార్ధనార్ధకము
9. వారి కన్నులు మూయించి, 10వ. వచనము, BDB 1044, KB 1612, *Hiphil* ప్రార్ధనార్ధకము

ఈ ప్రార్ధనార్ధకాలు పర్యవసానాల ద్వారా అనుసరించబడ్డాయి (మునుపు ఉపయోగింపబడ్డ క్రియల ''చూడు'', ''విను'' మరియు ''గ్రహించు'' యొక్క అసంపూర్ణాలు). వారు స్పంధించరని, రక్షింపబడరని దేవునికి తెలుసు (ఆయనకున్న భౌష్యత్తు జ్ఞానాన్ని బట్టి కావచ్చు లేక ఇప్పటికే ఉన్న వారు మూర్ఖత్వపు హృదయాలు/మనస్సులను కఠినపరచడం వలన కావచ్చు).

1. వారు మారుమనస్సు పొందకపోవునట్లు, BDB 996, KB 1427, *Qal* నిషేధింపబడిన సంపూర్ణము
2. వారు స్వస్థతనొందకుండునట్లు, BDB 950, KB 1272, *Qal* నిషేధింపబడిన సంపూర్ణము

యెషయా బోధిస్తే కొంతమంది స్పందించినా, ఎక్కువమంది తన ప్రజలు/తన సమాజము స్పందించరు (చూ. రోమా. 1:24,26,28; ఎఫెసీ. 4:19) లేక స్పందించలేక పోతారు (చూ. 29 :9,10; ద్వితీ. 29:4; మత్తయి. 13:13; రోమా. 11:8)! యెషయా ఇక్కడ సువార్త పరిచారకుడు కాడు, కాని నిబంధన అవిధేయత/పర్యవసానాల యొక్క ప్రవక్తగా ఉన్నాడు (చూ. మత్తయి 13:13; మార్కు 4:12; లూకా 8:10). ఆయన సందేశము భౌష్యత్తు నిరీక్షణ కొరకు, తన కాలానికి కాదు!

**6:10 ''మసక''** ఇది (BDB 1044, KB 1612) ''కన్నీటితో మసక కప్పిన'' అనే అసలు అర్ధాన్ని కలిగి ఉంది (చూ. 29:9; 32:3).

▣ **''మారుమనస్సు''** పా.ని. లో ఈ పదము (BDB 996, KB 1427) ''క్రియ మార్చుకోవడం'' అని అర్ధము. క్రొ.ని. లో దీని అర్ధము ''మనస్సు మార్చుకోవడం''. రెండు భావాలు చేరికై ఉన్నాయి!

**ప్రత్యేక అంశము: పాతనిబంధనలోని పశ్చాత్తాపము (SPECIAL TOPIC: REPENTANCE IN THE OLD TESTMENT)**

## ప్రత్యేక అంశము: పాతనిబంధనలోని పశ్చాత్తాపము

ఈ అంశము అతిప్రధానమైనది కానీ నిర్వచించడానికి చాలా కష్టము. మనలో చాలా మందికి తెలిసిన నిర్వచనాలు మతశాఖల అనుబంధితమైనవే. ఏదిఏమైనా, సహజంగా ఒక ''ఉంచబడిన'' మతసిద్ధాంతపరమైన నిర్వచనాలు అనేక హీబ్రూ (మరియు గ్రీకు) పదాలపై కనిపించబడుచున్నాయి, అయితే ఇవి ప్రత్యేకించి ఈ ''ఉంచబడిన'' నిర్వచనాన్ని చెప్పలేదు. క్రొ.ని. గ్రంధకర్తలు (ఒక లూకా తప్ప) అందరూ కొయినే గ్రీకు పదాలను ఉపయోగించే హెబ్రీ భావాలున్న వారని గుర్తించుకోండి, కాబట్టి హీబ్రూ పదాలతోనే ప్రారంభించాలి, వాటిలో ప్రాధమికంగా రెండు ఉన్నాయి.

1. *nacham* ( BDB 636, KB 688)

2. *shub* ( BDB 996, KB 1427)

మొదట *nacham* లోతుగా శ్వాసపీల్చడము అనే అసలైన అర్థముతో ఉండినట్లు తెలుస్తున్నది, ఇది చాలా భావాలతో ఉపయోగించబడింది.

a. ''విశ్రాంతి'' లేక ''ఆదరణ'' (ఉదా. ఆ.కా. 5:29; 24:67; 27:42; 37:35; 38:12; 50:2; తరచుగా పేరులకు ఉపయోగించబడింది, చూ. 2 రాజులు 15:14; 1 దిన. 4:19; నెహెమ్యా 1:1; 7:7; నెహూము 1:1)

b. ''దుఃఖించుట'' (ఉదా. ఆ.కా. 6:6,7)

c. ''మనసు మార్చుకొనుట'' (ఉదా. నిర్గ. 13:17; 32:12,14; సంఖ్యా. 23:19)

d. ''కనికరము'' (ఉదా. ద్వితీ. 32:36)

ఇవన్నీ కూడా తీవ్ర ఉద్రేకాలతో ఉండటము గమనించండి! లోతైన ఉద్రేకాలు క్రియచేయడానికి నడిపించాయి, ఇదే ఇక్కడ కీలకము. ఈ క్రియాశీలక మార్పు సహజముగా మరో వ్యక్తి వైపుకు నడిపిస్తాయి, దేవుని వైపుకు కూడా నడిపిస్తాయి. ఈ ప్రవర్తనలోని మార్పు మరియు దేవుని వైపుకు క్రియ ఈ పదానికి అంత మతసిద్ధాంత పరమైన ప్రాముఖ్యను కలిగిస్తున్నది. అయితే ఇక్కడ కొంచెము జాగ్రత్త పడాలి. దేవుడు ''పశ్చాత్తాప''పడమన్నాడు (చూ. ఆ.కా. 6:6,7; నిర్గ. 32:14; న్యాయ. 2:18; 1 సమూ. 15:11,35; కీర్త. 106:45), అయితే ఇది పాపము లేక తప్పు చేయడానిబట్టి వచ్చే దుఃఖము కాకూడదు, ఇది దేవుని యొక్క కనికరాన్ని, శ్రద్ధను చూపించేవిధముగా ఉండాలి (చూ. సంఖ్యా. 23:19; 1 సమూ. 15:29; కీర్త. 110:4; యిర్మీయా 4:27-28; యెహెజ్కేలు 24:14). ఒకవేళ నిజముగా పాపి అతని/ఆమె/వారి పాపములనుండి తరిగి దేవుని వైపుకు తిరిగితే వారి పాపము మరియు తిరుగుబాటుకు రావసిన శిక్షనుండి వారు మన్నింపబడుతారు. ఇది జీవితము యొక్క పునరుద్ధరణ.

రెండవ పదము, *shub*, అర్థము ''తిరుగుటకు'' (నుండి తిరుగుల, వెనుకకు తిరుగుట, వైపుకు తిరుగుట) *shub* అనే క్రియకు (BDB 996, KB 1427) ప్రధానంగా ''వెనుకకు తిరుగుట'' లేక ''తిరుగుట'' అనే అర్థము ఉంది. ఇది ఈ విధంగా ఉపయోగించవచ్చు

1. దేవుని నుండి తిరిగి వెళ్ళిపోవడం, సంఖ్యా. 14:43; యెహో. 22:16,18,23,29; న్యాయా. 2:19; 8:33; 1 సమూ. 15:11; 1 రాజులు 9:6; యిర్మీయా 3:19; 8:4
2. దేవుని వైపుకు తిరగడం, 1 రాజులు 8:33,48; 2 దిన. 7:14; 15:4; 30:9; కీర్త. 51:13; 116:7; యెషయా 6:10; 10:21,22; 31:6; యిర్మీయా 3:7,12,14,22; 4:1; 5:3; హోషేయా 3:5; 5:4; 6:1; 7:10,16; 11:5; 14:1,2; ఆమోసు 4:6,8-11 (ప్రత్యేకించి యిర్మీయా 7 మరియు ఆమోసు 4)
3. యెహోవా ముందుగానే యెషయాతో యూదా పశ్చాత్తాపము పొందదని చెప్పాడు (చూ. యెషయా 6:10), అయితే గ్రంథములో ఇది మొదటిసారి కాదు, ఆయన తిరిగి రండని పిలుస్తూనే ఉన్నాడు.

పశ్చాత్తాపము అనేది కేవలము భావావేశముతో కూడినది కాదు ఎందకంటే ఇది దేవునితో ఒక వైఖరిగా ఉంది. ఇది జీవితం నుండి ఆయనకు స్వీయ పునశ్చరణ. ఇది మారడానికి మరియు మారి ఉన్నడానికి ఒక ఆమోదాన్ని తెలియజేస్తున్నది. ఇది పూర్తిగా పాపమును ఆపివేయడమని కాదు, అయితే తెలిసిచేసే తిరుగుబాటుకు ఒక అనుదిన ఆపుదల! ఇది ఆదికాండము 3 లో స్వార్థము వలన వచ్చిన పతనానికి ఒక తిరుగుముఖం. ఇది చెడిపోయిన వ్యవహారమైనప్పటికి, దేవుని స్వరూపము మరియు పోలిక (ఆకా. 1:26-27) మళ్ళీ పునరుద్ధరింపబడింది! పతనమానవుల ద్వారా దేవునితో సహవాసము మళ్ళీ వీలైంది.

పా.ని. లో మారుమనస్సు ప్రధానంగా ''క్రియలను మార్చుకొనుట'' అని అర్థాన్నిస్తుండగా, క్రొ.ని. లో ''పశ్చాత్తాపము'' ప్రధానంగా

''మనస్సును మార్చుకోవడం'' అనే అర్థానిస్తున్నది. (ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము (క్రొ.ని) చూడుము). నిజమైన బైబిలుపరమైన పశ్చాత్తాపానికి రెండు కూడా అవసరమై ఉన్నాయి. అలాగే పశ్చాత్తాపము అనేది ఒక ప్రారంభ క్రియ మరియు ఒక కొనసాగే క్రియ రెండూ. ప్రారంభ క్రియ మార్కు 1:15; అ.కా. 3:16 మరియు 19; 20:21 చూడగలిగితే, కొనసాగే పశ్చాత్తాపము 1 యోహాను 1:9; ప్రకటన 2 మరియు 3 లలో చూడగలము. పశ్చాత్తాపము అనేది ఒక ఐచ్ఛికం కాదు (చూ. లూకా 13:3,5)!

అవసరమై రెండు నిబంధన ఏర్పాటులు ''పశ్చాత్తాపము'' మరియు ''విశ్వాసము'' అన్నది వాస్తవము (ఉదా. మత్తయి 3:2; 4:17; మార్కు 1:4,15; 2:17; లూకా 3:3,8; 5:32; 13:3,5; 15:7; 17:3), అయితే *nacham* ఒకని పాపమును గుర్తించినప్పుడు కలిగే తీవ్రమైన అనుభూతిని, దాని నుండి వైదొలిగే దానిని సూచిస్తే, *shub* పాపము నుండి దేవుని వైపుకు తిరగడాన్ని సూచిస్తున్నది (ఆమోసు 4:6-11 ఈ రెండు ఆత్మ సంబంధ క్రియలకు ఒక ఉదాహరణ, ''నీవు నా వైపుకు తిరగలేదు'' [ఐదు సార్లు] మరియు ఆమోసు 5:4,6,14, ''నన్ను వెదకు. . .ప్రభువును వెదకు. . .మంచిని వెదకు, చెడును కాదు'').

పశ్చాత్తాపమునకున్న గొప్ప శక్తికి మొదటి ఉదాహరణ బెత్షెబతో దావీదు యొక్క పాపము (చూ. 2 సమూ. 12; కీర్త. 32:51). దావీదుకు, ఆయన కుటుంబానికి, ఇశ్రాయేలీయులకు దాన్ని పరిణామాలు కొనసాగినప్పటికి, దావీదు దేవునితో సహవాసమును తిరిగి నిర్మించుకొన్నాడు! చివరికి దుష్టుడైన మనష్షే పశ్చాత్తాపము వలన ఆయన పాపములు క్షమించబడ్డాయి (చూ. 2 దిన. 33:12-13).

ఈ రెండు వచనాలు కీర్త. 90:13లో సమాంతరముగా ప్రయోగించబడ్డాయి. పాపమును గుర్తించవలసి ఉంది, ఒక ఉద్దేశానుసారముగా, వ్యక్తిగతముగా దానినుండి తిరగవలసి ఉంది, దానితో పాటు దేవునిని, ఆయన నీతిని వెదకడానికి ఆశ కలిగి ఉండాలి (చూ. యెషయా 1:16-20). పశ్చాత్తాపము అనేది ఒక ఆత్మపరిశీలన విధానము, ఒక వ్యక్తిగతమైనది, ఒక నీతికి సంబంధించినది. ఇటు దేవునితో ఒక క్రొత్త సంబంధాన్ని ప్రారంభించడానికి మరియు అటు ఆ క్రొత్త సంబంధాన్ని కొనసాగించడానికి ఈ మూడు కూడా అవసరము. విచారముతో కూడిన లోతైన ఉద్రేకము దేవునికి మరియు దేవుని కొరకు ఒక విధేయించిన ఆరాధనలోనికి మారాలి!

Copyright © 2014 Bible Lessons International

**6:11 ''ఎన్నాళ్ల వరకు''** ఇది దేవుని సందేశాన్ని ఎంతకాలము నుండి తృణీకరిస్తున్నారనే దానిని సూచిస్తున్నది.

**6:12 ''మనుష్యులను దూరముగా తీసికొని పోయినందున''** ఇది ప్రవాసితాన్ని సూచిస్తున్నది, అయితే అష్షూరు ఉత్తర తెగలను తీసికొనిపోవడమా లేక బబులోను దక్షిణ తెగలను తీసికొనిపోవడమా అనేది తెలియదు (బహుశా కావాలనే ఈ అస్పష్టతను వ్రాసి ఉండచ్చు).

**6:13 ''దానిలో పదియవ భాగము మాత్రము విడువ బడినను''** 1:9 లోని ప్రత్యేక అంశము: శేషించినవారు, మూడు భావాలు చూడుము. అలాగే (1) యెషయా కుమారుడు, షెయార్యాషూబు, 7:3, అర్థము ''శేషించినవారు తిరిగి వచ్చెదరు''ను గమనించుము అలాగే (2) 10:20-22 లోని తర్కణను గమనించుము.

▣ **''అదియును నాశనమగును''** 13వ. వచనము b మరియు c వరుసలను రెండు విధాలుగా అర్థము చేసికొనవచ్చును.

1. అక్షరాక్షర సందర్భము – గొప్ప వృక్షము సాదృశ్యముగా చెప్పబడిన దేవుని ప్రజలు నరకివేయబడి, కాల్చబడుతురు అయితే మొద్దులో జీవముండును. అందులోనుండి చిగురు వచ్చును (అది., మెస్సయ లేక మెస్సయ యొక్క సమాజము, చూ. 4:2; 11:1; 53:2; యిర్మీయా. 23:5; 33:15; జకర్యా. 3:8; 6:12). అయితే భౌష్యత్తు సమస్యలు అలాగే ఉంటాయి (అది., కాలిపోవుట)
2. చారిత్రాత్మకంగా, ఆచారపరంగా – కానానీయుల సంతాన సాఫల్య విగ్రహాలు (అది., *Asherah*) పూర్తిగా కాల్చివేయబడుతాయి. ఒకనాటికి దేవుని ప్రజలు విగ్రహారాధననుండి స్వతంత్రులవుతారు!

▣ **“అది మిగిలియుండు మొద్దువలె నుండును”** 13 వచనములో పా.ని. ఇక్కడ మాత్రమే ఉపయోగించిన రెండు పదాలు ఉన్నాయి, ఇవి ప్రధానమైన పదాలు!

1. ‘‘పడగొట్టబడినను,’’ BDB 1021 I, ఇదే మూలపదము దేవాలములోని ముఖద్వారానికి ఉపయోగింపబడింది (చూ. 1 దిన. 26:16). ఈ మూలపదానికి ప్రధాన అర్థము ‘‘విసరివేయుటకు,’’ ‘‘విడిచిపెట్టుటకు’’, లేక ‘‘పారవేయుటకు.’’
2. ‘‘మొద్దు’’ BDB 663, మామూలుగా ఇది పవిత్ర రాతి స్థంభాల కొరకు ఉపయోగిస్తారు
    a. పితరులు మరియు మోషే చేత
    b. కనానీయుల సంతానసాఫ్యల్యత ఆరాధికులు (అది., *Ba'al*)

▣ **“మొద్దునుండి పరిశుద్ధమైన చిగురు పుట్టును”** ఇది, లూకా 4:2 వలె, మెస్సయ గూఢార్థము కలిగి ఉంది. యెషయా 11:1 లోని నోట్ చూడుము. LXX లో ఈ వచనము వదిలివేయబడింది.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వ్యాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఉజ్జియా మరణము యెషయాను ఎందుకింత ప్రభావితము చేసింది?
2. యెషయా ఏమి చూశాడు?
3. యెషయా సందేశము ఎందుకు నిరాకరించబడింది?
4. మన కాలంతో యెషయా కాలాన్ని ఎలా పోల్చిచూడగలం?

# యెషయా 7

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| యెరూషలేముకు విరోధంగా యుద్ధము | యెషయా రాజైన ఆహాజు వద్దకు పంపబడుట | యెషయా మరియు సిరి ఎఫ్రామియుల యుద్ధము (7:1-8:15) | రాజైన ఆహాజుకు ఒక సందేశము | యెషయా జోక్యము |
| 7:1-2 | 7:1-2 | 7:1-2 | 7:1<br>7:2 | 7:1-2 |
| 7:3-9 | 7:3-9<br>(7b-9) | 7:3-9<br>(7b-9) | 7:3-6<br>7:7-9a<br>7-9b | 7:3-9<br>(7b-9) |
| బాలుడైన ఇమ్మానుయేలు | ఇమ్మానుయేలు ప్రవచనము | ఇమ్మానుయేలు గుర్తు | ఇమ్మానుయేలు గుర్తు | యెషయా మళ్ళీ జోక్యంచేసికొనుట |
| 7:10-17 | 7:10-17 | 7:10-17 | 7:10-11 | 7:10-12<br>(11) |
| | | | 7:12<br>7:13-16<br>7:17 | (13b-17)<br>ఒక దండయాత్ర యొక్క భావికథనం |
| 7:18-20 | 7:18-22<br>(18-19)<br>(20) | 7:18-19<br><br>7:20 | 7:18-19<br><br>7:20 | 7:18-25<br>(18-25) |
| 7:21-22 | (21-22) | 7:21-22 | 7:21-22 | |
| 7:23-25 | 7:23-25<br>(23-24)<br>(25) | 7:23-25 | 7:23-25 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## పూర్వపర్వము యొక్క అధ్యయనం

A. ఈ సాహిత్య భాగం (7-12 అధ్యాయాలు) తరచూ ''ఇమ్మానుయేలు గ్రంధము'' అని పిలువబడింది, ఎందుకంటే దేవుని ప్రజలను విమోచించి, పునరుద్ధరించడానికి క్రొత్త యుగము యొక్క అద్భుతమైన బాలుడు జన్మిస్తాడనే స్థిరమైన సారాంశము దీనికి కారణం.

B. ఈ వాక్యభాగ నిర్మాణము దాదాపు క్రీ.పూ. 735-733 లోని సిరి-ఎఫ్రామీయుల యుద్ధము యొక్క చారిత్రాత్మ సంఘటనలో మరియు Tiglath-Pileser III (*Pul* [పూలు]అని కూడా పిలువబడ్డాడు) పాలనలో అష్షూరు చేత జరిగిన సిరియా మరియు పాలస్తీన ముట్టడితో ఏర్పడి ఉంది.

1. 7:10:4 అధ్యాయాలు దాదాపు క్రీ.పూ. 735 ప్రాంతంలోనివి (Tiglath-Pileser III కాలంలో, క్రీ.పూ. 745-729).
2. 10:5-34 అధ్యాయాలు దాదాపు క్రీ.పూ. 701 కాలంలోనివి (సన్హెరీబు కాలంలోనివి, క్రీ.పూ. 705-681)
3. 11:1-12 అధ్యాయాలు మెస్సయకు సంబంధించిన ఛాయలు కలిగి ఉన్నాయి

C. ఈ పూర్తి భాగమంతా ఒక చారిత్రాత్మక సంఘటనలకు గుర్తుగా పిల్లలతో వ్యవహరిస్తున్నాయి

1. యెషయా యొక్క మొదటి బాలుడు (షెయార్యాషూబు), 7:3
2. ఆహాజుకు ఒక గుర్తుగా ఒక బాలుడు, 7:14-16
3. యెషయా యొక్క రెండువ బాలుడు (మహేరు షాలాల్, హాష్ బజ్), 8:1,3
4. ఒక బాలుడు వలె మెస్సయ, 7:14; 9:6-7, 11:1-5
5. క్రొత్తయుగములోని పిల్లలు, 11:6-9

D. కింద ఇవ్వబడిన చారిత్రాత్మక సంఘటనల సమాంతరాలను చదవండి

1. 7-10:4 అధ్యాయాలు చదవండి 2 రాజులు 16 మరియు 2 దినవృత్తాంతములు 28
2. 10:5-34 అధ్యాయాలు 2 రాజులు 18:17-20, 2 దినవృత్తాంతములు 32:9-24

E. రాజైన ఆహాజు చూపించిన అవిశ్వాస్యతకు మరియు తన కుమారుడు, రాజైన హిజ్కియా చూపించిన విశ్వాసానికి మధ్య వ్యత్యాసము ఉంది (చూ. 37:14-20,30). గుర్తుంచుకోండి, లేఖనాలలోని ముఖ్య సూత్రధారి దేవుడే! ఆయన తన ప్రజలతో ఉన్నాడని కోరుకొన్నాడు (అది., ఇమ్మానుయేలు) కాని వారి విశ్వాసము/నమ్మకము కీలకమై ఉంది!

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 7:1-2**

**1 యూదా రాజైన ఉజ్జియా మనుమడును యోతాము కుమారుడునైన ఆహాజు దినములలో సిరియా రాజైన రెజీనును ఇశ్రాయేలు రాజును రెమల్యా కుమారుడునైన పెకహును యుద్ధము చేయవలెనని యెరూషలేముమీదికి వచ్చిరి గాని అది వారివలన కాకపోయెను**
**2 అప్పుడుసిరియనులు ఎఫ్రాయిమీయులను తోడు చేసికొనిరని దావీదు వంశస్థులకు తెలుపబడగా, గాలికి అడవి చెట్లు కదలినట్లు వారి హృదయమును వారి జనుల హృదయమును కదిలెను.**

**7:1 "ఆహాజు దినములలో"** ఆహాజు క్రీ.పూ. 735-715 మధ్య కాలంలో పరిపాలించాడు. ఈ అధ్యాయం యొక్క వాతావరణం సిరియా మరియు ఇశ్రాయేలు ఇద్దరూ యూదా మీదకి దండెత్తువచ్చుట ఎందుకంటే యూదా అష్షూరు మీదికి దండెత్తడానికి వారితో యూదా సైనిక పొత్తుకు రాలేదు.

▣ **"పెకహు"** ఈయన ఉత్తర పది తెగల సింహాసాన్ని అన్యాయంగా ఆక్రమించుకొన్నాడు (అది., ఆయన పరిపాలన కాలాలు, Bright, 737-732; Young, 736-730; NIV Study Bible, 752-732). "విభజింపబడ్డ ఏకరాజాధిపత్యం రాజులు" అనుబంధం నాలుగు, #3 లోని చార్టు చూడుము.

**7:2 "దావీదు వంశస్థులకు తెలుపబడగా"** ఇది మొత్తం రాజకుటుంబానికి ఇవ్వబడిన నివేదికను లేక న్యాయస్థానంలో జనులు ఇచ్చిన నివేదికను సూచిస్తున్నది.

▣

| | |
|---|---|
| **NASB** | **"మకాం చేసిరి"** |
| **NKJV** | **"వ్యూహం ఏర్పరచుకొన్నారు"** |
| **NRSV** | **"దానితో పొత్తు పెట్టుకొన్నారు"** |
| **TEV** | **"అప్పటికే వారు అక్కడ ఉన్నారు"** |
| **NJB** | **"అక్కడ ఆగి ఉన్నారు"** |
| **LXX** | **"కుట్రపన్ని ఉన్నారు"** |
| **Peshitta** | **"కక్షలో చేరినారు"** |
| **REB** | **"పొత్తు పెట్టుకొన్నారు"** |

క్రియ (BDB 628, KB 679, *Qal* పరిపూర్ణత)కు అర్థము "విశ్రాంతి." ఈ సందర్భంలో ఇది మధ్యలో స్థిరంగా బసను వేసుకొనుట అనే అర్థాన్ని కలిగి ఉంది. ఇది సరియా బలమైనదని, రాజకీయ సఖ్యతలో ఆధిపత్యాన్ని కలిగి ఉన్నట్లు తెలియజేస్తున్నది.

ఇదే క్రియ 19వ. వచనములో దండెత్తిన పెద్ద సైన్యమును చెప్పడానికి ఉపయోగించబడింది.

▣ **"వారి హృదయమును వారి జనుల హృదయమును కదిలెను"** ఇది రాజవంశముకు లేక నివేదికను వినిన యెరూషలేము వాసులను సూచిస్తున్నది.

▣ **"గాలికి అడవి చెట్లు కదలినట్లు"** ఇక్కడ "అల్లాడుట" లేక "తూలుట" అనే పదాలు రెండుసార్లు ఉపయోగింపబడింది (BDB 631, KB 681, *Qal* ప్రార్థనార్థకము మరియు *Qal* భావరూప నిర్మాణము). సహజంగా తీవ్రత ఒక ప్రార్థనార్థక క్రియ మరియు ఒక భావరూప సంపూర్ణత వాక్యము, కాని ఇక్కడ ఇది మళ్ళీ చెప్పబడిన క్రియ మరియు భావరూపము ఒకే నిర్మాణములో ఉంది.

యూదా మరియు దాని నాయకత్వం భయపడింది. వారికి యెహోవా ప్రత్యక్షత మరియు వాగ్దానాల మీద ఆధారపడే నమ్మకము లేదు!

**NASB (సవరించబడిన) వాక్యము: 7:3-9**

**[3]అప్పుడు యెహోవా యెషయాతో ఈలాగు సెల విచ్చెనుఆహాజు నెదుర్కొనుటకు నీవును నీ కుమారుడైన షెయార్యాషూబును చాకిరేవు మార్గమున పై కోనేటి కాలువకడకు పోయి అతనితో ఈలాగు చెప్పుము [4]భద్రముసుమీ, నిమ్మళించుము; పొగ రాజుచున్న యీ రెండు కొరకంచు కొనలకు, అనగా రెజీనును, సిరియనులు, రెమల్యా కుమారుడును అనువారి కోపాగ్నికి జడియకుము, నీ గుండె అవియనీయకుము. [5]సిరియాయు, ఎఫ్రాయిమును, రెమల్యా కుమారుడును నీకు కీడుచేయవలెనని ఆలోచించుచు [6]మనము యూదా దేశముమీదికి పోయి దాని**

**జనులను భయపెట్టి దాని ప్రాకారములను పడగొట్టి టాబెయేలను వాని కుమారుని దానికి రాజుగా నియమించె దము రండని చెప్పుకొనిరి. [7]అయితే ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ఆ మాట నిలువదు, జరుగదు. [8]దమస్కు సిరియాకు రాజధాని; దమస్కునకు రెజీనురాజు; అరువదియయిదు సంవత్సరములు కాకమునుపు ఎఫ్రాయిము జనము కాకుండ నాశనమగును. [9]షోమ్రోను ఎఫ్రాయిమునకు రాజధాని; షోమ్రోనునకు రెమల్యా కుమారుడు రాజు; మీరు నమ్మకుండినయెడల స్థిరపడక యుందురు.**

**7:3 ''యెషయా''** ఆయన పేరు రెండు నామవాచకాల మిశ్రమము, ''రక్షణ'' మరియు ''యెహోవా''. అర్ధంచేసికోబడ్డ మరియు తెలియపరచబడిన అర్థము, ఒక క్రియ యొక్క ఊహాభావము, ''యెహోవా రక్షణయై ఉన్నాడు,'' ''యెహోవా రక్షణ తెస్తాడు,'' మొదలుగున్నవి.

▣ **''షెయార్యాషూబు''** ఈయన యెషయా మొదటి కుమారుడు. ఆయన పేరుకు 10:20-23 యొక్క ''శేషించిన వాడు తిరిగివస్తాడు'' అనే అర్థముంది. రాజును కలిసికొనుటకు ఆయన కుమారుని తీసికొని వెళ్ళుము అని యెషయాతో చెప్పుట అనేది తన పేరుకు తగిన విధంగా కలుసుకొనుట అనేదానికి సరిపోయింది. ఇది ఈ కింది వాటిని సూచించవచ్చు

1. కేవలము దాడి చేసిన సైన్యములో కొంతభాగమే బ్రతికి ఇంటికి వచ్చారు
2. విశ్వాసములేని కొంతమంది యూదాజనాంగము మాత్రమే బ్రతుకుదురు. యెషయా ''శేషించిన విశ్వాసులు'' అనే భావమున్న పదాన్ని తరచూ ఉపయోగించాడు. 1:9లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **''చాకిరేవు మార్గమున పై కోనేటి కాలువకడకు పోయి''** ఇది దాడి సమయంలో యెరూషలేముకు నీటిని సరఫరాచేసే గిహోను నీటిబుగ్గకు సంబంధము కలిగి ఉంది. ఈ నీటిబుగ్గ యూదా రాజుల పట్టాభిషేకములో కూడా ఉపయోగిస్తారు. ఆహాజు దాడి చేయడానికి సిద్ధబాట్లును పరీక్షిస్తున్నాడు. ఆయన తన బలగాన్ని సరిచూచుకొంటున్నాడు!

**7:4-9** యెషయా ద్వారా ఆహాజుకు దేవుడిచ్చిన సందేశము ఇది. మొదటి భాగము ఆహాజును సంబోధిస్తున్నది.

1. భద్రము సుమీ, BDB 1036, KB 1581, *Niphal* ప్రార్ధనార్ధకము
2. నిమ్మళించుము, BDB 1036, KB 1581, *Niphal* ప్రార్ధనార్ధకము
3. **జడియకుము,** BDB 431, KB 432, *Qal* ప్రార్ధనార్ధకము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది
4. **నీ గుండె అవియనీయకుము,** BDB 939, KB 1236, *Qal* ప్రార్ధనార్ధకము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది

సిరియా మరియు ఇశ్రాయేలీయుల దాడి యొక్క పన్నాగాలే ఆహాజు భయానికి కారణము (5వ. వచనము)

1. మనము యూదా దేశముమీదికి పోయి, BDB 748, KB 828, *Qal* ప్రార్ధనార్ధకము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది
2. దాని జనులను భయపెట్టి, (NASB మార్జిన్), BDB 880, KB 1089, *Hiphil* ప్రార్ధనార్ధకము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగించబడింది
3. దాని ప్రాకారములను పడగొట్టి, BDB 131, KB 149, *Hiphil* ప్రార్ధనార్ధకము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగించబడింది
4. టాబెయేలను వాని కుమారుని దానికి రాజుగా నియమించెదము, BDB 573, KB 590, *Hiphil* ప్రార్ధనార్ధకము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగించబడింది

యెహోవా తన ప్రణాళికలను 7వ. వచనములో వివరించాడు.

1. ఆ మాట నిలువదు, BDB 877, KB 1086, *Qal* అసంపూర్ణ వాక్యము
2. ఆ మాట జరగదు, BDB 224, KB 243, *Qal* అసంపూర్ణ వాక్యము

యెహోవా చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు, మానవ సైన్యాన్ని కాదు, లేక సిరియా/ఇశ్రాయేలు లేక అష్షూరును కాదు. ఏదిఏమైనా, యూదా నాయకత్వము తరుపున అవసరత ఉంది-వారు యెహోవా మాటను విశ్వసించాలి/నమ్మాలి (9వ. వచనము)!

1. నమ్మకము, BDB 52, KB 63, *Hiphil* అసంపూర్ణము, బహువచనము (రాచరిక న్యాయస్థానము మరియు నాయకత్వము, చూ. 13, 14 వచనాలు)
2. పోగొట్టుకొన కుండ (అక్షరాక్షర. నిర్ధారణయై''), BDB 52, KB 63, *Niphal*, అసంపూర్ణము, బహువచనము

אמן మీద ఉన్న అర్థము యొక్క ఇదే విన్యాసము 2 కొరింథీ. 20:20 లో చూడగలము. ఇదే క్రియ 2 సమూ. 7:16 లో దావదు రాచకత్వము యొక్క శాశ్వతముకు సంబంధించి ఉపయోగింపబడింది. నిబంధన అనుబంధములో యెహోవా తన నిబంధన భాగస్తులు తనను విశ్వసించడానికి/ఆధారపడడానికి నిరాకరించిన చర్యతీసికొనకూడదని అనుకొన్నాడు (చూ. 30:15). 22:25 లోని ''విశ్వాసము'' మీద ఉన్న ప్రత్యేక అంశాన్ని చూడుము.

▣ **''పొగ రాజుచున్న యీ రెండు కొరకంచు కొనలకు''** ఈ రెండు దండయాత్రలు శీఘ్రమే ''ఉన్నవి'' అన్నట్లు వర్ణింపబడ్డాయి. సిరియా (అది., దమస్కు) క్రీ.పూ. 732లో అష్షూరు వారికి లొంగిపోవడం మరియు క్రీ. పూ. 722 లో ఇశ్రాయేలు (అది., సమరియా) లొంగిపోయాయి. ఈ 8వ. వచనములోని ఈ సంఖ్య (65 సంవత్సరములు) ఈ కాలములోని చరిత్రగురించిన సమాచారాన్ని మన ప్రస్తుత చారిత్రతో పొందుపరచుకోలేము.

**7:6**

| | |
|---|---|
| **NASB** | **''దాని గోడలలో చీలికను. . . చేద్దాం''** |
| **NKJV** | **''దాని ప్రాకారములో సందును చేద్దాం''** |
| **NRSV** | **''దానిని జయిద్దాం''** |
| **NJB** | **''దానిని నాశనము చేద్దాం''** |
| **Peshitta** | **''దానిని పగులగొట్టుదాం''** |
| **REB** | **''దాని శక్తిని పగులగొట్టుదాం''** |

ఈ క్రియ (BDB 131, KB 149, *Hiphil* అసంపూర్ణము ఒక ఉద్భాధక భావముతో ఉపయోగింపబడింది) ప్రధానంగా ''కొట్టి తెరువుము'' లేక ''ద్వారా తెరువుము'' అనే అర్థాన్ని కలిగి ఉంది (చూ. 2 రాజులు 3:26).

▣ ''టాబెయేలు'' (BDB 370) అనేది అష్షూరీయుల పేరు. దీనికి పేరెన్నికగల రెండు ఉపయోగాలున్నాయి: (1) గిలాదులోని ఒక జాతి ప్రజలు లేక (2) తూరు యొక్క రాజు పేరు (టొ-బే-యిలు, LXX టబీలు, Ethba'al అని కూడా తెలియబడింది); ఏదిఏమైనా, MT దీనికి హల్లులను చేర్చి, దీని ''టబీలు'' గా మార్చింది, హెబ్రీలో దీనికి ''దేనికి పనికి రాని'' అనే అర్థముంది. పా.ని. పేర్లు గ్రంధకర్త వ్యక్తి యొక్క స్వభావము దృష్టికోణమునుబట్టి మార్చివేయడం సహజం. అయినా ఈ సందర్భంలో ఇది యూదావారిలో అష్షూరీయులను బలపరచే తెలియని వ్యక్తిని సూచిస్తున్నది.

**7:7 ''అయితే ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు ఆ మాట నిలువదు, జరుగదు''** ఈ వాక్యభాగంలో జాతులన్నిటి మీద మరియు చరిత్రయంతటి మీద దేవుని ఆధీనత మరియు సారభౌమత్వమును బోధించే అనేక వచనాలలో ఇది ఒకటి (చూ. 17, 18 & 20 వచనాలు). అలాగే 8:10 మరియు 28:18 లను కూడా గమనింపుము.

**7:8 ''(అరువదియయిదు సంవత్సరములు కాకమునుపు)''** కాలము యొక్క విధానము అర్థం చేసికోవడం కష్టం. ఇది బహుశా ఎస్సారహద్దోను ఇశ్రాయేలు దేశము నుండి దేశబహిష్కరణ మరియు తిరిగి స్థిరపడడాన్ని పూర్తిచేయుటకు సంబంధించి ఉంది (చూ. 2 రాజులు

17:24; ఎజ్రా 4:2). ఇది వీటికి మంచి ఉదాహరణగా ఉంది (1) పా.ని. లోని భౌష్యత్తువాకు యొక్క ప్రవచనము యొక్క గజిబిజి; (2) ఒక కూర్పుతో యెషయా పాఠ్యభాగాన్ని సవరించిన ఆ తరువాత వచ్చిన లేఖకుడు; లేక (3) రెండూను.

NIV యెషయా పదవిన్యాసాన్ని ఇలా తెలియజేసింది ‘‘నీ విశ్వాసములో నీవు స్థిరంగా ఉండకపోతే, నీవు పూర్తిగా నిలబడలేవు’’.

**7:9 "మీరు నమ్మకుండిన యెడల"** 22:25 లోని ప్రత్యేక అంశము: పా.ని. లోని విశ్వాసము, నమ్మకము, ఆధారపడుట, విశ్వాస్యతను చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 7:10-17**

**[10]యెహోవా ఇంకను ఆహాజునకు ఈలాగు సెలవిచ్చెను [11]నీ దేవుడైన యెహోవావలన సూచన నడుగుము. అది పాతాళమంత లోతైనను సరే ఊర్థ్వలోకమంత ఎత్తయినను సరే. [12]ఆహాజు నేను అడుగను యెహోవాను శోధింప నని చెప్పగా [13]అతడుఈలాగు చెప్పెను, దావీదు వంశస్థులారా, వినుడి; మనుష్యులను విసికించుట చాలదను కొని నా దేవుని కూడ విసికింతురా? [14]కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును. [15]కీడును విసర్జించుటకును మేలును కోరు కొనుటకును అతనికి తెలివి వచ్చునప్పుడు అతడు పెరుగు, తేనెను తినును. [16]కీడును విసర్జించుటకును మేలును కోరు కొనుటకును ఆ బాలునికి తెలివిరాక మునుపు నిన్ను భయపెట్టు ఆ యిద్దరు రాజుల దేశము పాడుచేయ బడును. [17]యెహోవా నీ మీదికిని నీ జనము మీదికిని నీ పితరుల కుటుంబపువారి మీదికిని శ్రమ దినములను, ఎఫ్రా యిము యూదానుండి తొలగిన దినము మొదలుకొని నేటి వరకు రాని దినములను రప్పించును; ఆయన అష్షూరు రాజును నీమీదికి రప్పించును.**

**7:11** 11వ. వచనము యొక్క హెబ్రీ వాక్యాన్ని రెండు విధాలుగా అర్థము చేసికొనవచ్చు.

1. ‘‘అడుగుము’’ అనే క్రియ యొక్క రెండు ఉపయోగాలు (BDB 981, KB 1371, *Qal* ప్రార్థనార్థకము), చూ. NKJV, Peshitta
2. క్రియ ( הלאשׁ) యొక్కక ఒక ఉపయోగము మరియు *Sheol* (הלאשׁ BDB 982) యొక్క ఒక ప్రయోగము, చూ.
   NASB, Vulgate, TEV, NJB, REB (LXX లో "లోతు" అని ఉంది)

హెబ్రీ పాఠ్యము మీద USB ప్రాథమిక నివేదిక రెండు ‘‘అడగడాలు’’ (ప్రార్థనార్థకాలు)కు ‘‘B’’ రేటింగు ఇచ్చింది (అది., కొంత సందేహాస్పదము). రెండూ కూడా వెంటనే వస్తున్న సందర్భానికి సరిపోతున్నాయి. ఇక్కడ మళ్ళీ వాడబడిన పదాలు ఏవో తెలియదు కాని పద్యభాతం (లేక పేరాగ్రాఫు) యొక్క ముఖ్య ఉద్దేశ్యము, వివరంగా కాకపోయినా, మనకు దేవుని యొక్క బయలుపాటు యొక్క సరైన అర్థానికి కీలకమై ఉంది. ఇతరులకంటె దీనిని మరి ఎక్కువుగా అర్థం చేసికోవాలనుకొంటే అది దేవుని నుండి వచ్చింది కాదు!

ఆశ్చర్యరీతిగా, కలవరబడ్డ తన సేవకుడు తన వాక్యమును నమ్మడానికి దేవుడు సహాయము చేయడానికి ఇష్టపడుతున్నాడు. ఆయన తన నిబంధన ప్రజలకు సంకేతకాలు ఇస్తున్నాడు (చూ. 37:30; 38:7,8; 55:13). ఇలాంటి భౌతిక నిర్ధారణలు అందరు విశ్వాసులకు లభ్యము కావు లేక వాగ్దానము చేయబడలేదు (చూ. మత్తయి. 12:38-39; 16:1,4; మార్కు 8:11-12; 13:4; లూకా 11:16,29; యోహాను 2:18; 4:48; 6:30; 1 కొరింథీ. 1:22). సూచనలు మరియు/లేక అద్భుత క్రియ తరచూ సాతాను కుయుక్తిలు (చూ. మత్తయి. 7:21-22; 24:24; మార్కు 13:22)!

▣ **"నీ దేవుడైన యెహోవా వలన"** ‘‘నీ దేవుడు’’ వర్సెస్ ‘‘నా దేవుడు’’ అనే వాటి మధ్య ఉన్న విన్యాసాన్ని గమనించడం ఆసక్తికరంగా ఉంది. ఏది ఏమైనా, చాలామంది పా.ని. వ్యక్తుల విశ్వాసము ఇతరులతో మాట్లాడేటప్పుడు ‘‘మీ దేవుడు’’ అని ఉపయోగింపబడింది. ఇది సిద్ధాంతపరమైన ఏ ఉద్దేశ్యములేని ఒక భాషీయపదము.

▣ **''అది పాతాళమంత లోతైనను సరే ఊర్ధ్వలోకమంత ఎత్తయినను సరే''** ప్రవక్త ఆహాజును దేవుని యొక్క విశ్వాస్యతకు ఏ విధమైన సూచకాన్ని, అది భూమి మీద గాని, భూమి క్రిందగాని, ఆకాశములోగాని ఎక్కడైనా సరే అడగమని నొక్కిచెప్పుతున్నాడు. దేవుడు ఆహాజు తనను తాను స్పష్టంగా బయలుపరచుకొనుటకు సిద్ధంగా ఉన్నాడు.

*Sheol* మీద తర్కణకు 5:14 లోని ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడున్నారు? చూడుము.

**7:12 ''ఆహాజు నేను అడుగను యెహోవాను శోధింప నని చెప్పగా''** చూడడానికి ఇది చాలా విలువైన మాటగా ఉంది ఎందుకంటే దేవుని ప్రజలు దేవుని ''శోధించ''(BDB 650, KB 702) కూడదు అని ఉంది (చూ. నిర్గ. 17:2,7; సంఖ్యా. 14:22; ద్వితీ. 6:16; కీర్త. 78:18,41,56; 95:9; 106:14). అయినా, ఈ రాజు యొక్క ఉద్దేశ్యము ఇప్పటికే దేవుని సహాయాన్ని కాకుండా అష్షూరు సహాయాన్ని కోరాలని నిర్ణయించుకొని ఉన్నాడు. ఇది దేవుని గౌరవించడం కాదు. దేవుడు తనకు తానుగా దావీదు వంశ రాజుకు ఆయన వాక్యము, కాపుదల మరియు అనుగ్రహాన్ని నిర్ధారించుకొనుటకు అవకాశమిచ్చాడు, కాని ఆయన ఉపయోగించుకొనలేదు!

**7:13 ''వినుడి''** ఈ క్రియ (BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము, బహువచనము) యెషయా గ్రంథములో చాలా తరచుగా ఉపయోగింపబడింది అయితే ఇక్కడ మాత్రమే ''ఇమ్మానుయేలు యొక్క గ్రంథము'' లో ఉంది (అది., 7-12 అధ్యాయాలు). వినాలని విధేయించాలని దేవుడు కోరుకొంటున్నాడు!

▣ ''దావీదు వంశస్థులారా'' ఈ సందర్భములో ఈ వచనములో, ఇది సమూహికంగా చెప్పబడి, ఆహాజును ఒక దావీదు వంశములోని ఒక ప్రతినిధిగా సూచిస్తున్నాడు (చూ. చూ. 2 సమూయేలు 7).

▣ **''విసికించుట చాలదను కొని''** ఇది హెబ్రీ జాతీయపదం (BDB 589, చూ. సంఖ్యా. 16:13; యెహో. 22:17; యెహి. 16:20; 34:18). ప్రజలు దేవుని మరియు ఆయన బయలుపరచిన తన చిత్తాన్ని (మోషే ధర్మశాస్త్రము) ఒక స్వల్పమైన, ప్రాముఖ్యత లేని విషయంగా పరిగణించారు.

▣ **''విసికింతురా''** ఈ క్రియ (BDB 521, KB 512) రెండుసార్లు ఉపయోగింపబడింది.

1. ఒకసారి మానవులను సూచిస్తూ (*Hiphil* భావరూపక నిర్మాణము)
2. ఒకసారి దేవుని సూచిస్తూ (*Hiphil* అసంపూర్ణము)

ప్రజల మధ్యలో ఆహాజు యెహోవా ప్రతినిధిగా (చూ. 2 సమూ. 7) తన కర్తవ్యాన్ని సరిగా నిర్వహించలేదు.

**7:14 ''కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును''** ఈ సూచన (BDB 761) ప్రాథమికంగా ఆహాజు కాలానికి అన్వర్తించుకోవాలి (ప్రత్యే. 15-16 వచనాలు)!

▣ **''కన్యక''** ఇక్కడున్న హెబ్రీ పదము *almah* (BDB 761). ఈ పదము వివాహమునకు సిద్ధంగా ఉన్న ఒక పడుచు స్త్రీకి ఉపయోగింపబడింది (చూ. ఆది. 43:24; నిర్గ. 2:8; సామె. 30:19). ఇది లైంగికంగా పరిపక్వత పొందిన స్త్రీని తెలియజేస్తున్నది. హెబ్రీలో కన్యకకు మరో పదము ఉంది, *bethulah* (BDB 143), దీనిని 23:4,12; 37:22; 47:1; 62:5 లో యెషయా ఉపయోగించాడు. ప్రాచీనభాషాంతరము దీనిని గ్రీకు పదము ''కన్యక'' గా తర్జుమా చేసింది. ఈ పదాలు శబ్దార్థంలో కలిసిపోయి, ఇశ్రాయేలీ సాంస్కృతిసాంప్రదాయాలలో కన్యకలుగా పరిగణించబడ్డాయి. ఏది ఏమైనా, ఇద్దరు కన్యకలకు జన్మించారు అని నేను భావించను, ఒకరికే! ఆహాజు కాలములోని ఒక సహజ గుర్తు వలె మరియు యేసు కాలములోని (మత్తయి. 1:18-23; లూకా 1:26-38) ఒక (''ఒక'' [the] MT) కన్యక ఒకేవిధమైన భావాలు ఉన్నాయి. ఇది ఒక బహువిధ ప్రవచన నెరవేర్పుగా ఉంది!

క్రొ.ని. దీనిని గట్టిగా ఉద్ఘాటించక పోవడానికి కారణం (ఇది కేవలము జన్మను గురించిన రెండు వృత్తాంతాలలోనే ఉంది [అది., మత్తయి 1:23; లూకా 1:31,34]) మరియు అపోస్తుల కార్యాల ప్రసంగాలలో లేక ఏ అపోస్తులుని పత్రికలలో గాని చెప్పకపోవడానికి కారణం బహుశా గ్రీకు-రోమా మతవిధానాలలో దేవుళ్ళు మరియు మానవుల లైంగిక సంగమాల వలన సంతానము కలగడం సర్వసాధారణంగా ఉండేది కాబట్టి చెప్పబడలేదు అని నేను అనుకొంటున్నాను.

పాపము పురుషుని వీర్యము ద్వారా ప్రవేశిస్తుందని, కాబట్టి కన్యకు జన్మించడము అనేదాన్ని ఒక సిద్ధాంతానికి ఆధారం చేసికోవడం, నా అభిప్రాయంలో ఒక మూర్ఖత్వము! వాస్తవానికి గొడ్రాండుగా ఉండిన మన పితరుల భార్యలు కేవలము దేవుని చొరవ వలన సంతానము కలిగారు అనేదానికి ఇది సమానముగా ఉంది. మెస్సయ దేవుని ఆధీనములో ఉన్నాడు! మెస్సయ ప్రదర్శించబడ్డ క్రొ.ని. లో బయలుపరచబడిన ఇంకా గొప్ప సత్యమేమిటంటే, ఆయన స్పష్టంగా మానవరూపమెత్తిన దేవుడుగా ఉన్నాడు (చూ. యోహాను 1:1; 5:18; 10:33; 14:9-11; ఫిలిప్పీ. 2:6)! అందచేత కన్యక జన్మము అవసరమైంది!

▣

| | |
|---|---|
| **NASB** | **''కుమారుని కని కుమారురనితో ఉండును''** |
| **NKJV, Peshitta** | **''గర్భవతియై కుమారుని కనును''** |
| **NRSV** | **''కుమారుని కని, బిడ్డతో ఉన్నది''** |
| **TEV** | **''గర్భముతో ఉన్న ఆమె కుమారుని కనును''** |
| **NJB, REB** | **''ఒక కుమారునికి జన్మనిచ్చి, బిడ్డతోతో ఉన్నది''** |
| **LXX** | **'' ఒక కుమారుని కని, బిడ్డతో ఉండును''** |

విశేషణము (BDB 248) సహజంగా ఎవరైనా ఇప్పటికే గర్భవతిగా ఉన్న వ్యక్తిని తెలియజేస్తుంది, కాని ఇక్కడ కొంత గజిబిజి ఉంది, అలాగే తర్జుమాలలో కూడా ఇలాగే ఉంది.

ఇది యెషయా కాలంలోని ఒక స్త్రీని సూచిస్తున్నది; ఈమె రాజుయొక్క భార్య కావచ్చు (అది., హెజ్కియా జన్మము) లేక ప్రవక్త భార్య, లేక అవరణములోని ఒక యౌవ్వన స్త్రీ కావచ్చు, తెలియదు అయితే దావీదు వంశస్థుడు అనే సందర్భానికి హెజ్కియా (ఆహాజు కుమారుడు) సరిగ్గా సరిపోతుంది.

▣ **''ఇమ్మానుయేలు''** ఈ పేరు (BDB 769) కు అర్థము ''దేవుడు మనతో ఉన్నాడు'' (చూ. 8:8,10). యెషయా కాలంలో చాలామంది పిల్లలు దేవునితో చేరిక కలిగిన పేర్లు పెట్టబడేవారు. బాలుని పేరు ఒక సూచకము, తనకు ఇవ్వబడిన ఒక ప్రత్యేక పేరు కాదు! ఈ ప్రజలు ఒక మానవాతీత, కన్యకకు జన్మించిన, మానవరూపమెత్తిన, అస్వభావికమైన బాలుడ్ని ఊహించలేదు! ఇది ఒక పా.ని. సత్యము కాదు, ఒక క్రమాభివృద్ధిగా బయలుపరచబడుతున్న క్రొ.ని. సత్యమై ఉంది!

7:15-16 ఈ వచనాలు సమాంతరాలుగా ఉన్నాయి (మూడు రెండుసార్లు చెప్పబడిన క్రియాపదాలు). ఈ సమాంతర పదాలు హెబ్రీ సాహిత్య శైలి యొక్క లక్షణము (రెండు కూడా సాహిత్యభాగం మరియు ఒక పేరాగ్రాఫు మరియు వచన స్థాయిలో ఉన్నాయి).

**7:15 ''అతడు పెరుగు, తేనెను తినును''** ఈ వచనానికి సంబంధించి ఇక్కడ రెండు సిద్ధాంతాలు ఉన్నాయి: దీని అర్థము ఆయన గొప్ప సంపన్నత ఉన్నప్పుడు రావచ్చును (అది., నిర్గ. 3:8) లేక దానికి విరుద్ధంగా ఆయన బాగా కరువుగా ఉన్నప్పుడు రావచ్చును (చూ. 21:22 వచనాలు).

▣ **''కీడును విసర్జించుటకును మేలును కోరు కొనుటకును ఆ బాలునికి తెలివిరాక మునుపు''** చూడడానికి ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నట్లుంది

1. ‘‘లెక్కఅప్పజెప్పే యుగము’’ (అది., మతపరమైన శిక్షణ యొక్క ఫలితము)
2. ఏది నిషేధించబడిందో ఏది సరైనదో తెలిసిన ఒక యవ్వన బాలుడు కాబోతాడు అన్నట్లు. ఆ తరువాత యూదా జీవితములో ఇది దాదాపు సహజంగా పదమూడు సంవత్సరాల వయస్సుగా ఉంటుంది (అది., *Bar-Mitzvah*). ఏదిఏమైనా, 8:4 చాలా ముందుగా చెప్పబడింది!

**7:16 "నిన్ను భయపెట్టు ఆ యిద్దరు రాజుల దేశము పాడుచేయబడును"** ఇది సిరియా (చూ. ఆమోసు 1:3-5) మరియు ఇశ్రాయేలు (చూ. 17:3) అష్షూరు ద్వారా ఓడింపబడి, దేశబహిష్కరణ కాబడేదానిని సూచిస్తున్నది. ఇశ్రాయేలు ముఖ్యపట్టణము, సమరియా, క్రీ.పూ. 722 లో ఒక పెద్ద ముట్టడి తరువాత అష్షూరుకు లొంగిపోయింది. ఈ తెగలలో ఎక్కువమంది మళ్ళీ కనానుకు తిరిగిరాలేదు, అయితే ఎక్కడైతే వారు బహిష్కరించబడ్డారో అక్కడే ప్రజలతో కలిసిపోయారు (అది., మెదియా).

**7:17 "యెహోవా నీ మీదికిని"** ఇశ్రాయేలు జాతి యొక్క ప్రతి చారిత్రాత్మక విపత్తు యెహోవా తన ఉద్దేశమేరకు తన ఆధీనమునుండే వస్తుందనుటకు ఇది మంచి ఉదాహరణ.

**NASB (సవరించబడిన) వాక్యము: 7:18-19**

**[18]ఆ దినమున ఐగుప్తు నదుల అంతమందున్న జోరీగలను, అష్షూరుదేశములోని కందిరీగలను యెహోవా ఈలగొట్టి పిలుచును. [19]అవి అన్నియు వచ్చి మెట్టల లోయలలోను బండల సందులలోను ముండ్ల పొదలన్నిటిలోను గడ్డి బీళ్లన్నిటిలోను దిగి నిలుచును.**

**7:18 "ఆ దినమున"** ‘‘ఆ దినము’’ అనేది ప్రభువు తన వాగ్దానాలను నెరవేర్చే దినమై ఉంది (చూ. 18,20,21,23). ఇది ఒక దగ్గరలో ఉన్న భౌష్యత్తు కాలాన్ని (సిరియా మరియు ఇశ్రాయేలు పతనము, చూ. 16వ. వచనము) లేక ఒక అంత్యకాలము, అంత్యకాల వాతావరణమును (అది., మెస్సయసంబంధిత యుగము, కన్యకకు పుట్టిన సత్య యుగము) సూచించగలదు.

▣ **"ఈల"** 5:26 లోని నోట్ చూడుము.

▣ **"ఐగుప్తు"** దేవుని ప్రజలు ఇప్పటికి సారవంత వర్ధమాన సాంమ్రాజ్యాలు మరియు నైలునదిల మధ్య ఆదిక్యత పోరాటంలో చిక్కుబడి ఉన్నారు. ఐగుప్తు హోషియా 7:11; 8:13; 9:3, 6; 11:5, 11; 12:1 లో సూచించబడింది.

**7:19 "అవి అన్నియు వచ్చి మెట్టల లోయలలోను బండల సందులలోను ముండ్ల పొదలన్నిటిలోను గడ్డి బీళ్లన్నిటిలోను దిగి నిలుచును"** చివరికి వాగ్దానదేశములోని మారుమూల స్థలాలను సయితము ఆక్రమించే పెద్ద దండెత్తే సైన్యాన్ని వివరించుటకు వరుస సాదృశ్యము ఇది.

**NASB (సవరించబడిన) వాక్యము: 7:20**

**[20]ఆ దినమున యెహోవా నది (యూఫ్రటీసు) అద్దరి నుండి కూలికి వచ్చు మంగలకత్తిచేతను, అనగా అష్షూరు రాజు చేతను తలవెండ్రుకలను కాళ్లవెండ్రుకలను క్షౌరము చేయించును, అది గడ్డముకూడను గీచివేయును.**

**7:20 "ఆ దినమున యెహోవా. . .తలవెంట్రుకులను క్షౌరము చేయును"** ఇది చూడడానికి అష్షూరు తనకు సహాయము చేయడానికి ఆహాజు కప్పమును సూచిస్తున్నట్లుంది, 2 రాజులు 16:7-9. తల మరియు గడ్డము క్షౌరము చేయుట ఒక అవమానానికి మరియు విచారానికి చిహ్నము (చూ. 2 సమూ. 10:4-5; 1 దిన. 19:4; యిర్మియా 48:37).

ఈ వచనము ‘‘కాళ్ళ వెంట్రుకలు’’ యౌవ్వన పురుషుల కనిపించే వెంట్రుకలకు సంబంధించినట్లు కనిపిస్తున్నది (చూ. 6:2; న్యాయా. 3:24; 1 సమూ. 24:3), ఇది ఒక అవమానాన్ని తెలియజేస్తున్నది.

అనేక స్థలాలలో కనిపిస్తున్న ‘‘కాళ్ళు’’ (BDB 919) అనే హెబ్రీ పదము ఈ కింది వాటిని సూచిస్తుంది

1. మగ జననేంద్రియాలు, నిర్గ. 4:25; న్యాయా. 3:24; రూతు 3:4,7; 1 సమూ. 24:3
2. స్త్రీ జననేంద్రియాలు, ద్వితీ. 28:57; యెహె. 16:25
3. దూతగళ జీవులుకూడా కావచ్చు, సెరూపులు, యెషయా 6:2; కెరూబులు, యెహె. 1:23

యెషయా 36:12 లో మూత్రము ఒక ‘‘కాళ్ళ నీళ్ళు’’ (NIDOTTE, వా. 3, పే. 1048).

**NASB (సవరించబడిన) వాక్యము: 7:21-22**

**[21]ఆ దినమున ఒకడు ఒక చిన్న ఆవును రెండు గొఱ్ఱె లను పెంచుకొనగా [22]అవి సమృద్ధిగా పాలిచ్చినందున అతడు పెరుగు తినును; ఏలయనగా ఈ దేశములో విడువ బడిన వారందరును పెరుగు తేనెలను తిందురు.**

**7:21** ఇది 15వ. వచనము వలె ఒక సమృద్ధిని సూచిస్తున్నదా లేక ఒక లేమిడిని సూచిస్తున్నదా అనే దానిమీద ఎంతో తర్కణ ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 7:23-25**

**[23]ఆ దినమున వెయ్యి వెండి నాణముల విలువగల వెయ్యి ద్రాక్షచెట్లుండు ప్రతి స్థలమున గచ్చపొదలును బలు రక్కసి చెట్లును పెరుగును. [24]ఈ దేశమంతయు గచ్చ పొదలతోను బలురక్కసి చెట్లతోను నిండియుండును గనుక బాణములను విండ్లను చేత పట్టుకొని జనులు అక్క డికి పోవుదురు. [25]పారచేత త్రవ్వబడుచుండిన కొండ లన్నిటిలోనున్న బలురక్కసి చెట్ల భయముచేతను గచ్చ పొదల భయముచేతను జనులు అక్కడికి పోరు; అది యెడ్లను తోలుటకును గొఱ్ఱెలు త్రొక్కుటకును ఉప యోగమగును.**

**7:24-25** ప్రజలు అక్కడ లేకపోవడం వలన పెద్దసంఖ్యలో క్రూరమృగముల వాగ్దానభూమిని ఆక్రమించుకోడాన్ని ఇది సూచిస్తున్నది (ఇవి రెండూ ద్వితీయోపదేశకాండము 28 లోని నిబంధన శాపాలకు సంబందించినవి).

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యూదా ప్రజలు మెస్సయను ఒక దేవుని అవతారముగా ఎదురుచూశారా?
2. యెషయా 7:14 ఆహాజు కాలములోని ఒక కన్యక యొక్క జన్మను ప్రవచించిందా?
3. ఈ అధ్యాయాలలో పిల్లల పేర్లు ఎందుకంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొని ఉన్నాయి?

# యెషయా 8

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దమస్కు మరియు సమరియా పతనము | అష్షూరు దేశము మీద దండెత్తబోతుంది | మహేరు షాలాల్, హాష్ బజ్ యొక్క గుర్తు | యెషయా కుమారుడు ప్రజలకు ఒక గుర్తువలె | యెషయాకు ఒక కుమారుడుని పుట్టక |
| 8:1-4 | 8:1-4 | 8:1-4 | 8:1-2 | 8:1-2 |
| | | | 8:3 | 8:3-4 |
| | | | అష్షూరు చక్రవర్తి వస్తున్నాడు | షిలోహు మరియు యూఫ్రటీసు |
| 8:5-8 | 8:5-8 | 8:5-8 | 8:5-8a | 8:5-10 |
| (5b-8) | | | | |
| శేషించిన విశ్వాసులు | (6-8) | | | |
| | | | 8:8b | |
| 8:9-10 | 8:9-10 | 8:9-10 | 8:9-10 | |
| (9-10) | (9-10) | (9-10) | | (9-10) |
| | దేవునికి భయపడు, ఆయన వాక్యమును లక్ష్యపెట్టుము | సాక్ష్యము మరియు ఉపదేశము | ప్రవక్తను ప్రభువు హెచ్చరించుట | యెషయా యొక్క లక్ష్యము |
| 8:11-15 | 8:11-15 | 8:11-15 | 8:11-15 | 8:11-20 |
| | | | | (11-20) |
| (12-15) | (12-15) | | మరణించినవారిని సంప్రదించే విషయమై హెచ్చరిక | |
| 8:16-18 | 8:16-18 | 8:16-22 | 8:16-17 | |
| | (16-18) | | | |
| | | | 8:18 | |
| 8:19-22 | 8:19-22 | | 8:19 | |
| | | | 8:20 | |
| | | | శ్రమల కాలము | అంధకారములో సంచారం |
| | | | 8:21-9:1a | 8:21-23a |
| | | | | (21-23a) |
| | | | | విడుదల |
| | | | | 8:23b-9:6 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ అధ్యాయం చరణాల ద్వారా పద్యకావ్య ప్రవచనాన్ని రూపురేఖగా చేయడం ఎంత కష్టమో అనేదాన్ని ఉదహరిస్తున్నది. ఈ చరణాలు ఎలా నిర్మించబడ్డాయో చెప్పలేము. అవి ఎవరిని గురించి మాట్లాడుతున్నాయో చెప్పలేము కూడా!

B. ఇలాంటి అధ్యాయాలలో ప్రతి చరణంలోని ప్రధాన సత్యాన్ని కనుగొనడానికి ప్రయత్నించడమే మంచిది. తరువాత ఏమైన మళ్ళీ మళ్ళీ చెప్పబడిన కీలక పదాలు లేక అంశాలు ఉన్నాయో చూడాలి. వివరాలను పిడివాదంలోకి నెట్టే విషయంలో లేక సిద్ధాంతాల క్రమపద్ధతుల విషయంలో జాగ్రత్తపడండి. హెబ్రీ పద్యకావ్యము అస్పష్టతకు పెట్టింది పేరు. అనుబంధము ఒకటి చూడుము.

C. అస్పష్టత హెబ్రీ పద్యకావ్యము మరియు ప్రవచనము యొక్క లక్షణము. వాఖ్యాన వివిరాలు రసవత్తరాన్ని (పదవిన్యాసాలు, సమాంతరత్వాలు) చంపేస్తుంది మరియు సూక్ష్మాంశాల అర్థాన్ని తరచూ పోగొట్టుతుంది. ప్రధమమందు ఈ చరణాలు వేరు వేరుగా ఉండేవి. వినడానికి వీలుగా రూపొందించబడి ఉండేవి! వెను వెంటనే భావోద్వేగానికి లోనైనట్లు చేయడానికి అవి ఉద్దేశింపబడినవి! కేవలము సమయము, ప్రార్థన, క్రమంగా జరిగే బయలుపాట్లు మాత్రమే సత్యాన్ని స్పష్టపరచగలవు!

D. 6-8 అధ్యాయాలలో అనేక ఏకవచన సర్వనామాలు ఉన్నాయి. యెహోవా తరచూ ప్రవక్తను ఉద్దేశించి మరియు ఆయన తరచూ ఒక సమూహమువలె గుంపులను ఉద్దేశించి మాట్లాడాడు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 8:1-4**

**[1]మరియు యెహోవా నీవు గొప్పపలక తీసికొని మహేరు షాలాల్, హాష్ బజ్, అను మాటలు సామాన్య మైన అక్షరములతో దానిమీద వ్రాయుము. [2]నా నిమిత్తము నమ్మకమైన సాక్ష్యము పలుకుటకు యాజకుడైన ఊరియాను యెబెరెక్యాయు కుమారుడైన జెకర్యాను సాక్షులనుగా పెట్టెదనని నాతో చెప్పగా [3]నేను ప్రవక్త్రి యొద్దకు పోతిని; ఆమె గర్భవతియై కుమారుని కనగా యెహోవా అతనికి మహేరు షాలాల్ హాష్ బజ్ అను పేరు పెట్టుము. [4]ఈ బాలుడునాయనా అమ్మా అని అననేరక మునుపు అష్షూరురాజును అతని వారును దమస్కు యొక్క ఐశ్వర్యమును షోమ్రోను దోపుడు సొమ్మును ఎత్తికొని పోవుదురనెను.**

**8:1-4** యెషయా యొక్క రెండవ కుమారుడు (చూ. 3వ. వచనము) యూదా యొక్క ముఖ్య ముట్టడిదారుడైన (అది., సిరో-ఎఫ్రామీ యుద్ధము), సిరియా (దమస్కు యొక్క ముఖ్యపట్టణము) యొక్క నాశనానికి ఒక ప్రవచనముగా ఉన్నాడు. క్రీ. పూ. 732 లో దమస్కు

అష్షూరు చేత ముట్టడించబడింది మరియు అందులోని ప్రజలు బహిష్కరించబడ్డారు. ఒక విధంగా యెషయా యొక్క రెండువ కుమారుడు 7:14-16 లోని వాగ్దాన పుత్రునికి సమాంతరముగా ఉన్నాడు.

**8:1 ''నీవు గొప్పపలక తీసికొని. . . దానిమీద వ్రాయుము''** యెహోవా యెషయాకు రెండు ఆదేశాలను ఇచ్చాడు.

1. ''తీసికొనుము'', BDB 542, KB 534, *Qal* ప్రార్థనార్థకము
2. ''వ్రాయుము'', BDB 507, KB 503, *Qal* ప్రార్థనార్థకము, తరచూ ఇది చెక్కడానికి ఉపయోగించే పరికరానికి ఉపయోగింపబడింది, చూ. నిర్గ. 32:4,16

యెహోవా బయలుపరచునది సమకాలీనానికి వ్రాయాలి, అలాగే భౌష్యత్తు కాల పాఠకులకు కూడా, దీనికి ఒక ''పెద్ద'' పలక లేక మట్టి పలక లేక ముద్ర అవసరమై ఉంది (చూ. 30:8), గమనించండి. ఎలాంటి పదార్థముతో ఇది చేయబడందో హెబ్రీ పదము (BDB 163) తెలపలేదు (3:23 వచనములోని దీని ప్రయోగము గమనించండి, ఇక్కడ ఇది మడచుట్టూర వేసికొనే తాయతులులాంటి కడ్డీలను సూచిస్తుండవచ్చు, చూ. JB ఫుట్ నోట్, పే. 1155, మరియు IVP Bible Background Commentary [బైబిలు బ్యాగ్రౌన్డ్ కామెంటరీ], పే. 594). చెప్పబడిన సందేశము పెద్దదో లేక పెద్ద అక్షరాలతో వ్రాయబడిన కేవలము ఒక వాక్యమో మనకు స్పష్టంగా తెలియదు!

▣

| | |
|---|---|
| **NASB** | **''సామాన్యమైన అక్షరములతో''** |
| **NKJV, LXX** | **''ఒక వ్యక్తి యొక్క కలముతో''** |
| **NRSV, REB, JPSOA** | **''మామూలు అక్షరాలతో''** |
| **TEV** | **''పెద్ద అక్షరాలతో''** |
| **NJB** | **''ఒక సామాన్య రాసేశైలితో''** |
| **Peshitta** | **''మామూలుగా దాని మీద''** |

ఇది ఖచ్చితంగా ఒక అస్పష్టమైన వచనము ఎందుకంటే, ఒక నిర్జీవ వస్తువుకు ''వ్యక్తి'' (BDB 60) అనే పదము కేవలము ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది. యెహోవా తన సందేశము వ్రాయబడాలని కోరుకొన్నాడు, ఎందుకంటే తన ప్రజలందరూ సులభముగా అర్థము చేసికోవాలని ఆయన ఆశపడ్డాడు.

▣

| | |
|---|---|
| **NASB** | **''దాడిచేయుటకు తొందరపడుము, కొల్లగొట్టుటకు వేగిరపడుము''** |
| **NKJV, NRSV** | **''మహేరు షాలాల్, హాష్ బజ్''** |
| **TEV** | **''త్వరగా కొల్లగొట్టు, వేగిరమే దాడిచేయి''** |
| **Peshitta** | **''త్వరగా ముట్టడిచేయుటకు, మరియు నాశనాన్ని నమోదుచేయుటకు''** |
| **JB footnote** | **''త్వరగా-నాశనము-వేగమే-ముట్టడి''** |
| **REB footnote** | **''నాశనము చేయడానికి త్వరపడు, ముట్టడిచేయడానికి తొందరపడు''** |

ఇది యెషయా రెండవకుమారుని పేరు ''మహేరు షాలాల్, హాష్ బజ్'' (చూ. 3వ. వచనము). 5:19 లోని రెండు క్రియాపదాలు వ్యంగ్య వాఖ్యలుగా ఉన్నాయి. ఇది బహుశా యూదయ గర్వానికి యెహోవా ప్రతిస్పంధన కాబోలు. దీనికి (యెషయా యొక్క అందిరి కుమారులకు ఉన్నట్లు) తన కాలములోని ప్రజలకు ఉన్న ఒక ప్రవచన అర్థము. ఇది చూడడానికి ఆహాజు అవిశ్వాసాన్ని బట్టి అష్షూరు యొక్క దాడిని సూచిస్తుండవచ్చు. ఈ దాడి యూదా అలాగే సిరియా మరియు ఇశ్రాయేలు దాడులను అణగద్రొక్కింది.

హబ. 1:6-8 లో ఇదే రెండు క్రియాపదాలు యూదా యొక్క బబులోను ముట్టడిని తెలియజేశాయి.

**8:2**

| | |
|---|---|
| **NASB** | **''నా నిమిత్తము నేను తీసికొంటాను''** |
| **NKJV** | **''నా కొరకు నేను తీసికొంటాను''** |
| **NRSV** | **''నా కొరకు ధృవీకరించు''** |
| **NJB** | **''తీసికొనుము''** |
| **LXX** | **''నన్ను చేయనీ''** |
| **Peshitta** | **''నాకు నేను తీసికొన్నాను''** |
| **JB** | **''నన్ను కనుక్కో''** |
| **REB** | **''నా కొరకు నేను సాక్షమిచ్చుచున్నాను''** |
| **JPSOA** | **''పిలుపు''** |

MT లో ఈ క్రియ ''సాక్షిగా ఉండుటకు'' (BDB 729, KB 795, *Hiphil* ఉద్బోధకము) అని ఉంది. Dead Sea చుట్టలు, LXX, మరియు Peshitta ఈ క్రియను ఒక ప్రార్థనార్థకంగా మార్చి మరియు NRSV, REB లచేత అనుసరించబడ్డాయి. ఈ సందర్భములో దేవుడు తన సందేశాన్ని దృఢపరచుటకు (చూ. ద్వితీ. 4:26; 30:19; 31:28) ఇద్దరు నమ్మకమైన సాక్ష్యాలు కొరకు చూస్తున్నాడు (అది., ఆకాశము మరియు భూమి, 1:2 లోని నోట్ చూడుము).

మొదటి సాక్షి పేరు ''యాజకుడైన ఉరియా,'' 2 రాజులు 16:10-16 లో చెప్పబడింది (ఇది మసకగా చెప్పబడింది). మరొక సాక్ష్యము (బెరక్యా కుమారుడైన జకర్యా) అని 2వ. దినవృత్తాంతములు 26 లోని ఉజ్జియా కాలములోని జకర్యాను ఇది సూచించేవరకు తెలయలేదు.

NIDOTTE, వా. 3, పే. 336, ఇది యెషయానే, తన కుమారునికి పేరు పెట్టే సమయంలో ఇద్దరు సాక్షులు కావాలనుకొంటున్నాడని తెలియజేస్తున్నది.

**8:3**

| | |
|---|---|
| **NASB** | **''నేను పోతిని''** |
| **NKJV, NRSV, LXX** | **''నేను వెళ్లితిని''** |
| **NJB** | **''నేను సంపర్కము చేస్తిని''** |
| **REB** | **''నేను పడుకొంటిని''** |

క్రియ (BDB 897, KB 1132, *Qal* అసంపూర్ణము) లైంగిక సంబంధాన్ని తెలియజేస్తున్నది (చూ. ఆది. 20:4; లేవీ, 18:6,14,19; ద్వితీ. 22:14; యెహె. 18:6).

మళ్ళీ 7:14 లో ''ఎవరు'' గర్భవతిగా ఉండిరి అనే ప్రశ్న తలెత్తున్నది. ఇక్కడ రెండు ముఖ్య అవకాశాలు ఉన్నాయి.

1. ప్రత్యేక బాలుడు ఒక దావీదు వంశస్థుడైన రాజును ప్రతిబింబిస్తున్నది మరియు కాబట్టి బహుశఆ హిజ్కియా, ఆహాజు కుమారుడు కావచ్చు
2. యెషయా బహుశా ఆహాజుకు సంబంధించినవాడు కావచ్చు, ఒకవేళ అయితే, తన కుమారుడు కూడా దావీదు వంశ రాజు కావచ్చు. 8:3 నుండి 7:14 వరకు ఉన్న సామీప్యత యెషయా రెండువ కుమారుడు ''దగ్గర పదము'' నెరవేర్పు కాగలదు.

▣ **''ప్రవక్తి''** ఇది స్పష్టంగా యెషయా యొక్క భార్యను సూచిస్తున్నది. ఆమె (1) కూడా ఒక ప్రవక్త (BDB 612, స్త్రీలింగ ఏకవచనము) లేక (2) ఒక ప్రవక్తను వివాహమాడింది.

**ప్రత్యేక అంశము: బైబిలులో చెప్పబడిన స్త్రీలు (**Special Topic: WOMEN IN THE BIBLE )

**ప్రత్యేక అంశము: బైబిలులో చెప్పబడిన స్త్రీలు**

I. పాత నిబంధన

A. ఆచాపరంగా స్త్రీలు ఒక ఆస్తిగా పరిగణింపబడుతారు

1. ఆస్తుల జాబితాలో కలుపబడింది (నిర్గ. 20:17)
2. దానిస స్త్రీలను ఎలా చూసుకోవాలి (నిర్గ. 21:7-11)
3. సాంఘిక బాధ్యతలు కలిగిఉన్న పురుషుడు ద్వారా స్త్రీల యొక్క వాగ్దాలను రద్దుచేయబడుట (సంఖ్యా. 30)
4. స్త్రీలు యుద్ధాలను పాడుచేసే వారుగా (ద్వితీ. 20:10-14; 21:10-14)

B. ఆచరాణాత్మకముగా చూస్తే వారికి అన్యోన్యత ఉంది

1. పురుషుడు మరియు స్త్రీ ఇద్దరు దేవుని పోలికలో చేయబడ్డారు (ఆదికాండము 1:26-27)
2. తల్లిదండ్రులను గౌరవించుము (నిర్గమకాండము 20:12 [ద్వితీ. 5:16])
3. తల్లి మరియు తండ్రి మీద గురుత్వము కలిగి ఉండుట (లేవీకాండము 19:3; 20:9)
4. పురుషులు మరియు స్త్రీలు నాజీరులు కావచ్చు (సంఖ్యాకాండము 6:1-2)
5. కుమార్తెలకు స్వాస్థ్యములో భాగముంది (సంఖ్యాకాండము 27:1-11)
6. ఒడంబడికలో బాగస్థులైన ప్రజలు (ద్వితయోపదేశకాండము 29:10-12)
7. తండ్రి మరియు తల్లి బోధలను గమనించుకొనుము (సామెతలు 1:8; 6:20)
8. హేమాను యొక్క కుమారులు, కుమార్తెలు (లేవీ కుటుంబము) దేవాలయములో సంగీతము వాయించేవారు (I దిన. 25:5-6)
9. కుమారులు మరియు కుమార్తెలు క్రొత్తయుగములో ప్రవచించెదరు (యావేలు 2:28-29)

C. స్త్రీలు నాయకత్వము వహించిరి

1. మోషే సహోదరి, మిర్యాము ప్రవక్తి అని పిలవబడెను (నిర్గ. 15:20-21 అలాగే మీకా 6:4 గమనించుము)
2. సన్నిధి గుడారము లోని వస్తువులను కుట్టడానికి స్త్రీలకు దేవుడు నైపుణ్యము ఇచ్చాడు (నిర్గ. 35:25-26)
3. ఒక స్త్రీ, దెబోరా, కూడా ఒక ప్రవక్త (చూ. న్యాయ. 4:4), అమె జాతులందరిని నడిపించింది (న్యాయ. 4:4-5; 5:7)
4. హుల్దా ఒక ప్రవక్త, రాజైన యోషీయా క్రొత్తగా కనుగొనబడిన పుస్తకము “Book of the Law” ఆమె దగ్గర చదివించి, విశ్లేషించుకొన్నాడు (2 రాజులు 22:14; 2 దిన. 34:22-27)
5. ఎస్తేరు రాణి, దైవభక్తి గలిగిన స్త్రీ, పర్షియాలోని యూదులను కాపాడింది.

II. క్రొత్తనిబంధన

A. ఆచారపరంగా యూదాతత్వములోను, గ్రీకు-రోమా ప్రపంచములలో కొన్ని హక్కులు తప్ప రెండవ తరగతి పౌరులుగా పరిగణింపబడేవారు (ఒక్క మాసిదోనియాలో తప్ప)

B. నాయకత్వపు పాత్రలో స్త్రీలు

1. ఎలిజబెతు, మరియమ్మ, దైవభక్తి గల స్త్రీలు దేవునికి లభించారు (లూకా 1-2)
2. దైవభక్తిపరురాలైన అన్న, దేవాలయములో పరిచర్య చేసింది (లూకా 2:36)
3. లూదియ, ఇంటి సంఘములో విశ్వాసి, నాయకురాలు (అ.కా. 16:14
4. ఫిలిప్పు యొక్క నలుగురు కన్యక కుమార్తెలు ప్రవక్తలు (అ.కా. 21:8-9)
5. ఫోయెబె, సిన్క్రియా సంఘములో మత పెద్ద (రోమా 16:1)
6. ప్రిస్క (ప్రిస్కిల్ల), పౌలుతో తోటి పనికత్తె, అపొల్లొ యొక్క ఉపాధ్యరాలు (అ.కా. 18:26; రోమా 16:3)
7. మరియ, త్రిఫోన, త్రిఫోస, పెర్సిస్, జూలియా, నెరియస్ సహోదరి, ఇంకా చాలామంది పౌలు సహ పనివారు (రోమా 16:6-16)
8. జెనియా (KJV), అపోస్తుల స్త్రీ కావచ్చు (రోమా 16:7)
9. యూదియా మరియు సుంటికి. పౌలు సహపనివారు (ఫిలిప్పీ. 4:2-3)

III. ఒక ఆధునిక విశ్వాసి ప్రసరించే బైబిలు ఉదాహరణలను ఎలా సమతౌల్యపరచుకోగలదు?

A. కేవలము అసలు సందర్భాలకు తగినట్లు ఉన్న చరిత్రను లేక ఆచారాల నిత్య సత్యాలను అన్ని యుగాల సంఘాలకు, విశ్వాసులుకు విలువనిచ్చే విధముగా ఒకడు ఎలా వర్తింపచేసి నిర్ణయించగలడు?

1. ప్రేరణ గలిగిన అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశాన్ని మనము ప్రాముఖ్యమైనదిగా పరిగణించాలి. బైబిలు ఒక దేవుని వాక్యము, ఇది ఒకటే విశ్వాసానికి, ఆచరణకు ఆధారము.
2. చారిత్రాత్మక-నిబద్ధతతో ప్రేరణ కలిగిన విషయాలతో మనము వ్యవహరించాలి.
   a. ఇశ్రాయేలీయుల ఆరాధన (అది., ఆచారాలు, ఆరాధనా క్రమాలు) (చూ. అ.కా. 15; గలతీ. 3)
   b. మొదటి యుగ యూదాతత్వము
   c. 1 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో పౌలు చెప్పిన చారిత్రిక-నియంత్రణ వాఖ్యలు
      (1) రోమాలో ఉన్న అన్యమతస్థుల యొక్క చట్ట విధానము (1 కొరింథీ. 6)
      (2) బానిసగానే ఉండిపోవడము (1 కొరింథీ. 7:20-24)
      (3) బ్రహ్మచార్యము (1 కొరింథీ. 7:1-35)
      (4) కన్య పడుచులు (1 కొరింథీ. 7:36-38)
      (5) విగ్రహాలకు అర్పించిన ఆహారము (1 కొరింథీ. 8; 10:23-33)
      (6) ప్రభురాత్రి భోజనములోని విలువలేని కార్యాలు (1 కొరింథీ. 11)
3. దేవుడు సంపూర్తిగా, స్పష్టముగా ఒక ప్రత్యేకమైన సంస్కృతికి, ఒక ప్రత్యేక దినమునకు తనను తాను బయలుపరచుకొన్నాడు. మనము బయలుపాటును తీవ్రముగా పరిగణింపవలసి ఉంది, కానీ ప్రతి చారిత్రిక ఇమిదడిక దృక్పధాలను కాదు. దేవుని వాక్యాలు మానవ మాటను ఉపయోగించి వ్రాయబడినవి, ఇది ఒక ప్రత్యక సంస్కృతికి, కాలానికి ఉద్దేశింపబడినవి.

B. బైబిలు విశ్లేషణ అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశము కొరకు వెతకాలి. అతని కాలానికి ఆయన ఏమి చెప్ప తలంచాడు? సరియైన విశ్లేషణకు ఇదే ప్రాధమికమైనది, కీలకమైనది. అటు తరువాత దీనిని మన రోజులకు అన్వర్తించుకోవాలి. స్త్రీల యొక్క నాయకత్వపు విషయములో ఇదే సమస్య (నిజమైన సమస్య ఈ పదాన్ని విశ్లేషించడమే. పాస్టర్లు కంటే ఎక్కువ మంది నాయకులుగా ఉండినారా? పెద్దలు, ఆడ ప్రవక్తలు నాయకులుగా ఉండినారా?) 1 కొరింథీ. 14:34-35 మరియు 1

తిమోతి 2:9-15లో పౌలు స్పష్టముగా బహిరంగ ఆరాధనలో స్త్రీలు నాయకత్వాన్ని వహించకూడదని నొక్కిపలికాడు! అయితే దానిని ఇప్పటి రోజులకు అన్వర్తించడమెలా? దేవుని వాక్యానికి, చిత్తానికి పౌలు సంస్కృతి అయినా, నా సంస్కృతి అయినా మౌనము వహించడము నాకిష్టము లేదు. పౌలు రోజులు బహుశా ఆంక్షలు కలిగి ఉన్న రోజులు కావచ్చు, బహుశా నా రోజులు ఆంక్షలులేని, తెరచి ఉంచిన రోజులు కావచ్చు. ఆనాటి పౌలు మాటలు, భోదనలు కేవలము మొదటి యుగ, ప్రాంతీక పరిస్థితుల సత్యాలు, నియమాలు అని చెప్పడానికి నాకు చాలి ఇబ్బందిగా ఉంది. నా ఆలోచనలను, సంస్కృతులను ప్రయోగించి ప్రేరణ కలిగి ఉండిన గ్రంధకర్తతో విభేదించడానికి నేనెవరిని?!

ఏది ఏమైనా, బైబిలు స్త్రీల నాయకత్వాన్ని ఉదాహరిస్తున్నప్పుడు నేనేమి చేయాలి (పౌలు వ్రాతలు కూడా, చూ. రోమా 16)? దీనికి మంచి ఉదాహరణ 1 కొరింథీ. 11-14లో బహిరంగ ఆరాధనను గురించి పౌలు చేసిన తర్కణ. 11:5లో తలమీద ముసుకు వేసికొని స్త్రీలు బహిరంగ ఆరాధనలో, ప్రార్థనలలో పాల్గొనుటకు అనుమతి ఇచ్చినట్లు కనిపిస్తున్నది, అయినా 14:34-35లో స్త్రీలు మౌనమాగా ఉండాలని కోరాడు! అక్కడ స్త్రీ మత పెద్దలు (చూ. రోమా. 16:1), ప్రవక్తలు (చూ. అ.కా. 21:9) ఉండినారు. ఈ విభిన్న అంశాలే నన్ను కొరింథీ, ఎఫెసీ లో ఉన్న మొదటి యుగమునకు సంబంధించిన పౌలు యొక్క వ్యాఖ్యలను గుర్తించడానికి స్వేచ్ఛనిచ్చింది (స్త్రీకి సంబంధించిన హద్దుల మీద). ఈ రెండు సంఘాలలో క్రొత్తగా కనుగొనబడ్డ స్త్రీ స్వేచ్ఛను పాటించడానికి సమస్యలు తలెత్తాయి (చూ. Bruce Winter, *Corinth After Paul Left* [*ఆఫ్టర్ పాల్ లెఫ్ట్ కొరింథ్*]), ఇది సమాజములో క్రీస్తును ప్రకటించడానికి సంఘానికి ఏర్పడ్డ సమస్యలకు కారణమైంది. సువార్త మరింత ప్రభావితముగా ఉండడానికి వారి స్వేచ్ఛను కొంత తగ్గించవలసి ఉండినది.

సువార్తను ఉచ్చరించడానికి, అందించడానికి, నాయకత్వము వహించడానికి స్త్రీల శిక్షణలను పరిమితము చేసినట్లైతే సువార్త వ్యాప్తి మితమైపోయి ఉండొచ్చు! బాహాటంగా ఆరాధించడానికి ఉన్న ముఖ్య ఉద్దేశ్యమేమిటి? ఇది పరిచర్య, శిష్యత్వము కాదా? స్త్రీల నాయకత్వాన్ని బట్టి దేవుడు హెచ్చింపబడడా? సంతోషపడడా? మొత్తము మీద బైబిలు ''ఔను'' అని చెపుతున్నట్లుంది!

నా రోజులు పౌలు రోజులకు వ్యతిరేకము. నా రోజులలో ఒకవేళ నేను పౌలు ఆధీనము కావాలనుకొంటున్నాను; నా సిద్ధాంతము ప్రముఖ్యముగా పౌలు విధానము. ఆధునిక స్త్రీ సమానత్వ వాదముతో నేను అత్యధికముగా ప్రభావితుడిని కాతలచుకోలేదు. ఏదిఏమైనా, బానిసత్వము, జాతితత్వము, మత దురాభిమానము, స్త్రీ వివక్షా దృక్పదం లాగా సంఘాలు బైబిలు సత్యాలకు స్పందిచడానికి ఆలస్యము చేస్తున్నాయని నేననుకొంటున్నాను. అలాగే ఆధునిక ప్రపంచములో స్త్రీ దురాచారాలు పట్ల స్పందించాడనికి ఆలస్మము చేస్తున్నాయి. బానిసత్వాన్ని, స్త్రీని దేవుడు క్రీస్తులో విముక్తి చేశాడు. వాటిని సంస్కృతి-కట్టడలతే మళ్ళీ కదిలించడానికి నేను సాహసించను.

మరో విషయము: ఒక విశ్లషకునిగా నాకు కొరింథీ భంగపరచపడ్డ సంఘమని నాకు తెలుసు. ప్రజాకర్షణ బహుమానాలు బహూకరించబడ్డాయి, విర్రవీగబడ్డాయి. స్త్రీలు ఇందులో పట్టబడి ఉండవచ్చు. ఎఫెసీ సంఘము అబద్ధ బోధకులచే ప్రభావితము చేయబడినది అని నేను నమ్ముతున్నాను. వారు దీనిని అనుకూలముగా తీసికొని ఎఫెసీ గృహ సంఘాలలో స్త్రీలను న్యాయ ప్రతినిధులగా ఉపయోగించుకొన్నారు.

C. మరింత ఎక్కువగా దీనిని గురించి చదవడానికి సలహాలు

Gordon Fee and Doug Stuart వ్రాసిన *How to Read the Bible For All Its Worth* (*హౌ టు రీడ్ ది బైబిలు ఫర్ ఆల్ ఇట్స్ వోర్థ్*) (61-77 పేజీలు)

Gordon Fee వ్రాసిన *Gospel and Spirit: Issues in New Testament Hermeneutics* (*గాస్పెల్ అండ్ స్పిరిట్: ఇష్యూస్ ఇన్ న్యూ టెస్టమెంట్ హెర్మెనాటిక్స్*)

Walter C. Kaiser, Peter H. Davids, F. F. Bruce, and Manfred T. Branch వ్రాసిన *Hard Sayings of the Bible* [*హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిలు*] (613-616; 665-667 పేజీలు).

**8:4** ఇది 7:15-16 (మరియు 4వ. వ) యొక్క కాల పరిధి మరియు సందేశానికి సమాంతరముగా ఉన్నట్లు కనిపిస్తున్నది. అష్షూరు చేత జరిగిన ఈ సంఘటనను యెషయా కుమారుని పేరు చిత్రిస్తున్నది (చూ. 10:5-7).

**NASB (సవరించబడిన) వాక్యము: 8:5-8**

**5మరియు యెహోవా ఇంకను నాతో ఈలాగు సెల విచ్చెను**
**6ఈ జనులు మెల్లగా పారు షిలోహు నీళ్లు వద్దని చెప్పి**
**రెజీనునుబట్టియు రెమల్యా కుమారునిబట్టియు సంతోషించుచున్నారు.**
**7కాగా ప్రభువు బలమైన యూఫ్రటీసునది విస్తార జలములను, అనగా అష్షూరు రాజును అతని దండంతటిని వారిమీదికి రప్పించును;**
**అవి దాని కాలువలన్నిటిపైగా పొంగి ఒడ్డు లన్నిటిమీదను పొర్లి పారును.**
**8అవి యూదా దేశములోనికి వచ్చి పొర్లి ప్రవహించును;**
**అవి కుతికల లోతగును.**
**ఇమ్మానుయేలూ, పక్షి తన రెక్కలు విప్పునప్పటివలె దాని రెక్కల వ్యాపకము నీ దేశ వైశాల్య మంతటను వ్యాపించును.**

**8:5-6** ఈ చరణం అష్షూరు ద్వారా సిరియా మరియు ఇశ్రాయేలుకు యెహోవా తీర్పు యొక్క సందేశాన్ని కొనసాగిస్తున్నది, అయితే ఇది ఇంకా యూదా పొందబోయే ఘోరమైన ఫలితాలను కూడా ఇది జతచేసింది (అది., యెరూషలేము విడిచిపెట్టబడింది, చూ. 8b). ఇది నాశనము చేయబడదు కాని కేవలము అలా వదిలిపెట్టివేయబడింది.

**8:6 "ఈ జనులు"** ఇది ఎవరిని సూచిస్తున్నది?

1. ఇశ్రాయేలు
2. యూదా

సమాధానము 6b వచనములో ఉంది. యూదా రెజీనులో ఉత్సహించుట లేదు కాని ఇశ్రాయేలు (''రెమెల్యా కుమారుడు) ఆయనతో రాజకీయ మరియు సైనిక ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాడు (చూ. 7:4-5,8,9). కాబట్టి, 7వ. వచనము కేవలము దమస్కును మాత్రమే కాక (చూ. 7:20) సమరియ (అది., ఇశ్రాయేలు) నాశనాన్ని సూచిస్తున్నది. ఇది యూదా లోపల ఉన్న సంధిలో చేరడానికి నిరాకరించిన గుంపును కూడా సూచించే అవకాశముంది.

Motyer, Tyndale Old Testament Commentary Series (టిండేల్ ఓల్డ్ టెస్టమెంట్ కామెంటరీ సెరీస్) నందు (పే. 81) ''ఈ జనులు'' అనేది ఈ కింది వాటిని సూచించవచ్చు అని నోట్ ఇచ్చింది

1. యూదా, 28:14
2. ఒక విదేశీ బలము, 23:13
3. ఇశ్రాయేలు, 9:16 (మరియు ఇక్కడ)

▣ **"మెల్లగా పారు షిలోహు నీళ్లు"** ఇది ఒక యెరూషలేము తూర్పున ఉన్న ఎండిపోయిన కాలువ, ఇది గిహోను ఊటబుగ్గనుండి నీటిని పట్టణానికి సరఫరా చేసేది (చూ. 2 రాజులు 20:20; 2 దిన. 32:30). ఇది వీటికి గుతుగా ఉంది (1) యెహోవా యొక్క నిర్లక్ష్యం చేసిన కార్యాలు లేక వాక్యాలు (చూ. 5:24; 30:12) లేక (2) ముట్టడి కాలంలో దావీదు, యూదా యొక్క స్థావరమైన యెరూషలేముకు యెహోవా అనుగ్రహము.

▣ **''రెజీనునుబట్టియు రెమల్యా కుమారునిబట్టియు సంతోషించుచున్నారు''** దావీదు సింహాసాన్ని ఓడించిడానికి పన్నిన పన్నాగములో సిరియా ఒక భాగము (చూ. 7:6). ఇశ్రాయేలు తన నమ్మకాన్ని రాజకీయ మరియు సైనిక పొత్తుల మీద ఉంచుకోవలసి వచ్చింది.

▣ **''సంతోషము''** ఈ పదము (BDB 965) నకు అర్థము ''ఆనందించుట'' లేక ''ఉత్సహించుట'', ఈ సందర్భానికి సరిపోదు. బహుశా పద్యకావ్యానికి సరిపోయేటట్లు ఉపయోగించారు కాని, నిఘంటువు అర్థముతో కాదు. 6వ. వచనములోని ''తృణీకరణ'' మరియు 6వ. వచనములోని ''ఆనందము'' రెండు క్రియలు ఒకే శబ్దాన్ని ఇస్తున్నాయి. ఈ ప్రవచనము గట్టిగా చదవవలసి ఉంది. ఇది ఎవరిసూచిస్తున్నది అనే దాని మీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి.

1. దమస్కు యొక్క సంతోషము
2. అష్షూరుతో అహాజు యొక్క పొత్తును నిరాకరించిన యూదాజనుల ఒక గుంపు
3. అవి సంతోషించక, భయములో ''కరుగు'' తున్నది (దిద్దుబాటు)
4. సిరయా మరియు ఇశ్రాయేల యొక్క ఆక్రమణలో అష్షూరును బట్టి యూదా సంతోషము

స్పష్టంగా ఈ సందర్భము ఎవరిని సూచిస్తున్నదో తెలియటలేదు.

**8:7 ''ప్రభువు. . . రప్పించును''** యెహోవా చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు (చూ. 5:26; 7:7,18; 10:5; 13:2-3). చరిత్ర యాదృఛ్చికం కాదు కాని ఇది మీమాంసపై ఉంది. దీనికి గమ్యస్థానము ఉంది. చరిత్ర మానవ పాపము మరియు దేవుని యొక్క ఉద్దేశముల చేత కదులుతుంది!

▣ **''యూఫ్రటీసునది విస్తార జలములను''** మెసెపొటోమియాలోని రెండు ముఖ్య నదులలో ఇది ఒకటి. టిగ్రీసు మరియు ఎఫ్రాటీసు నదులు ఒక సారవంతమైన భూమిని పర్షియా ఖాతము నుండి లెబనానులోని మధ్యధరా కోస్తా వరకు నిర్మించింది. మెసొపొటేమియా (అది., అష్షూరు మరియు బబులోను) సామ్రాజ్యాన్ని కనానను నుండి ఒక ఎడారి వేరుచేసింది. కాబట్టి సైన్యాలు ఎఫ్రటీస్ నదిజలాల మీదుగా ప్రయాణించి, లెబనాను మరియు కనాను కోస్తాప్రాంతాలకు వెళ్ళేవి. భౌగోళిక దారులు చెడుకు దిశవలె ఉన్న ''ఉత్తరము'' యొక్క బైబిలుపరమైన ఊహాభావానికి ఆధారమయ్యాయి.

**8:8** ఈ వచనము కానానును స్వాధీనము చేసికొన్న అష్షూరు యొక్క పర్యవసానాలను తెలియజేస్తున్నది. యూదా ఒక దేశముగా కొనసాగుతుంది కాని, అయితే కేవలము దిక్కులేనిదిగా ఉంటుంది. ఆహాజు యెషయా మాట వినలేదు, ఆయన యెహోవా వాగ్దానాలను విశ్వసించలేదు.

▣ **''పక్షి తన రెక్కలు విప్పునప్పటివలె దాని రెక్కల వ్యాపకము నీ దేశ వైశాల్య మంతటను వ్యాపించును''** NASB, NRSV, NJB, REB దీనిని అష్షూరు ద్వారా నాశనము చేయబడిన దానికి జతకలిపింది (''ముగింపు'' కొరకు ''రెక్కలు'' సాదృశ్యముగా ఉపయోగింపబడ్డాయి, చూ. NIDOTTE, వా. 2, పే. 670, కాబట్టి ఇది దేశము మొత్తము యొక్క ఆక్రమణను తెలియజేస్తున్నది), అయితే TEV మరియు JPSOA సాదృశ్య మార్పను (అది., అష్షూరు దాడిని చెప్పడానికి ఉండిన తుఫాను నుండి) పక్షి యొక్క రెక్కలు చాపుటకు (BDB 642 నిర్మాణము BDB 489, చూ. 8:8; కీర్త. 17:8; 36:7; 57:1; 61:1,4; 63:7; 91:1,4) 7:14 లోని దేవుని వాగ్దాన ప్రత్యేక బాలుడుకు సంబంధింపజేసింది; అలాగే 9-10 వచనాలను గమనించండి!

వాగ్దానము షరతున్న నిబంధనకు సంబంధించి ఉందని గమనించగలము, ఇది విశ్వాసము మరియు విధేయతను కోరుతున్నది. విశ్వాసము లేకుండా, యెరూషలేము యొక్క దైవ కాపుదల తప్పడు సందేశాన్ని ఇస్తుంది (ఈ కాలములోని ప్రజలు ఇశ్రాయేలు దేశము

పునరుద్ధరింపబడిన దేవుని కార్యము వలె అనుకొంటున్నట్లు, అయితే సమస్య ఏమిటంటే ఈ దేశము విశ్వాసముగా లేదు లేక విశ్వాసజీవిత నిబంధన ప్రజలు కాకపోవడం)! ఇప్పటి ఇశ్రాయేలు ఒక లౌకిక రాజ్యము!

▣ **"ఇమ్మానుయేలూ"** ఇక్కడ ఇవ్వబడిన పేరు చూడడానికి ఆ కాలములో దావీదు వంశ రాజును (అది., ఆహాజు) ను సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది. బహుశా ఇది 7:14 లోని బాలుడు హిజ్కియా అనడానికి ఒక పార్శ్య ఋజువు కావచ్చు. చివరికి ఇది యేసును సూచిస్తున్నది అయితే యెషయాలో ఇది ఒక సమకాలీన, సహజసిద్ధంగా మగబిడ్డ గర్భధారణను సూచించింది (అది., 7:15-16)

**NASB (సవరించబడిన) వాక్యము: 8:9-10**

**9 జనులారా, రేగుడి మీరు ఓడిపోవుదురు;**
**దూరదేశస్థులారా, మీరందరు ఆలకించుడి**
**మీరు నడుము కట్టుకొనినను ఓడిపోవుదురు**
**నడుము కట్టుకొనినను ఓడిపోవుదురు.**
**10 ఆలోచన చేసికొనినను అది వ్యర్థమగును**
**మాట పలికినను అది నిలువదు.**
**దేవుడు మాతోనున్నాడు.**

**8:9-10** 1970 యొక్క NASB 9-15 వచనాలను ఒక చరణం అని అనుకొంది, అయితే 1995 యొక్క NASB సవరించి 9-10 వచనాలను ఒక చరణంగా చేసింది (నేను సరిగాసే అనుకొన్నాను, చూ. NKJV, NRSV, Peshitta).

యెహోవా కూలికి వచ్చిని సైనికుల దాడులను ఉద్దేశించి మాట్లాడాడు.

1. ఓడిపోవుదురు, 9వ. వచనము, BDB 949, KB 1270, *Qal* ప్రార్థనార్థకము
2. చెదిరిపోవుదురు, 9వ. వచనము, BDB 369, KB 365, *Qal* ప్రార్థనార్థకము, చూ. 7:8; 30:31; 1 సమూ. 2:10; యిర్మీయా 48:1,2; 49:37; 50:2; 51:56
3. చెవియొగ్గుము, 9వ. వచనము, BDB 24, KB 27, *Hiphil* ప్రార్థనార్థకము
4. -5. నడుముకట్టుకొనుట (రెండుసార్లు), 9వ. వచనము, BDB 25, KB 28, *Hithpael* ప్రార్థనార్థకము
6. చెదిరిపోవుదురు, #2 లాగాసే
7. ఆలోచన చేసికొనినను, 10వ. వచనము, BDB 734, KB 801, *Qal* ప్రార్థనార్థకము
8. మాట పలికినను, 10వ. వచనము, BDB 180, KB 210, *Piel* ప్రార్థనార్థకము

దండెత్తు వారి ప్రతి కార్యానికి దేవునికి ఒక అడ్డుకొనే ప్రణాళిక ఉంది. వారి ప్రతి దుష్టత్వము నిష్ప్రయోజనమవుతుంది. గుర్తుంచుకోండి, మొదటి తన ప్రజల పాపమును బట్టి దేవుడే దండెత్తమని వారికి పిలుపునిచ్చాడు కాని ఇప్పుడు తీర్పు తీర్చిన తరువాత దేవుడు మళ్ళీ తన ప్రజలను వారి ద్వారా తన చిత్తాన్ని పూర్తిచేయుటకు, విమోచిస్తున్నాడు. 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

**8:10 "ఆలోచన చేసికొనినను"** ఈ పదము (BDB 734) మానవ పన్నాగాల కొరకు ఉపయోగింపబడింది. తరచూ ఈ ప్రణాళికలు యెహోవా ప్రణాళికలకు భిన్నంగా, ఒక్కొసారి వ్యతిరేకంగా ఉంటాయి (చూ. 14:24-27; సామె. 19-21). దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చుతాడు (చూ. 46:10; 55:8-11; కీర్త. 33:11). దేవునికి సలహాచెప్పువారు అవసరంలేదు, ఆయన వారి కొరకు చూడడు కూడా (40:13). ఆయన ప్రణాళికలు ఖచ్చితం మరియు శాశ్వతం! మానవులందరి యెడల ఆయనకు విమోచన ప్రణాళిక ఉంది (1:3 లోని ప్రత్యేక అంశము చూడుము).

▣ **‘‘దేవుడు మాతోనున్నాడు’’** ఇది 7:14; 8:8 లోని ‘‘ఇమ్మానుయేలు’’ అనే పేరు యొక్క అర్థము. ఇక్కడ ఇది ఆహాజును సూచిస్తున్నది (దావీదు వంశపు రాజు).

**NASB (సవరించబడిన) వాక్యము: 8:11-15**

**11ఈ జనులమార్గమున నడువకూడదని యెహోవా బహు బలముగా నాతో చెప్పియున్నాడు; నన్ను గద్దించి యీ మాట సెలవిచ్చెను**

**12ఈ ప్రజలు బంధుకట్టు అని చెప్పునదంతయు బంధుకట్టు అనుకొనకుడి**

**వారు భయపడుదానికి భయపడకుడి**

**దానివలన దిగులు పడకుడి.**

**13సైన్యములకధిపతియగు యెహోవాయే పరిశుద్ధుడనుకొనుడి**

**మీరు భయపడవలసినవాడు ఆయనే,**

**ఆయన కోసరమే దిగులుపడవలెను అప్పుడాయన మీకు పరిశుద్ధస్థలముగా నుండును.**

**14అయితే ఆయన ఇశ్రాయేలుయొక్క రెండు కుటుంబ ములకు తగులు**

**రాయిగాను అభ్యంతరము కలిగించు బండగాను ఉండును**

**యెరూషలేము నివాసులకు బోనుగాను చిక్కువలగాను ఉండును**

**15అనేకులు వాటికి తగిలి తొట్రిల్లుచు**

**పడి కాళ్లు చేతులు విరిగి**

**చిక్కుబడి పట్టబడుదురు.**

8:11-15 ఈ చరణం ఈ కింది వాటికి సంబంధించిన మరొక సందేశము

1. తన సొంత పాపులైన ప్రజల మీద యెహోవా తీర్పు
2. యెహోవా ప్రవక్త దేవుని ఆలోచనలను ఆలోచించి, చెపుతున్నాడు, అంతేకాని తన సమకాలికుల లేక సమాజపు ఆలోచనలను కాదు

ఈ చరణం 7:9లోని ఆహాజుకు ఇచ్చిన సందేశాన్ని ప్రతిబింబిస్తున్నది, ఇప్పుడు అది సమాజం మొత్తాన్ని విస్తరించి చెప్పబడుతున్నది. ఇది విశ్వాసము/నిరీక్షణగా ఉన్న తీర్పు యొక్క సందేశము!

**8:11**
**NASB** **‘‘శక్తిమంతమైన’’**

**NKJV, LXX** **‘‘బాహుబలము’’**

‘‘హస్తము’’ (BDB 388) తరచూ ఈ లోకంలో దేవుని కార్యాలను గురించి మాట్లాడడానికి ఒక మానవీకరణ భావముతో (6:1 లోని ప్రత్యేక అంశము చూడుము) ఉపయోగింపబడింది.

1. బయలుపాటు యొక్క ప్రత్యేక సాదృశ్యము, యెషయా. 8:11; యిర్మియా. 15:17; యెహె. 1:3; 3:14,22; 8:1; 33:22; 37:1; 40:1
2. ఐగుప్తు నుండి విడిదులకు ఒక సాదృశ్యము, నిర్గ. 3:20; 6:1; 13:3; 14:31
3. ప్రమాణానికి మరియు/లేక తీర్పుకు సాదృశ్యము
    a. తన చేతిని ఊపుట, 19:16; జకర్యా 2:9
    b. తన చేతిని పైకి ఎత్తుట, 26:11; 49:22; ద్వితీ. 32:40; యెహె. 20:5
    c. తన చేతిని చాచుట, 14:26-27; నిర్గ. 7:5; యిర్మియా. 6:12

4. సృష్టి కొరకు ఒక సాదృశ్యము, 19:25; 45:11-12; 48:13; 60:21; 64:8

▣ **"ఈ జనులమార్గమున నడువకూడదని"** 11వ. వచనము యెషయాను ఉద్దేశించి చెప్పినది అయితే 12వ. వచనము బహువచనముగా ఉంది. ''నడుచుట'' అనేది ఒక జీవనశైలికి సాదృశ్యము (అది., కీర్త. 1:6). దేవుని ప్రజలు (అబ్రహాము నిబంధన వాగ్దనము యొక్క) దేవుని ప్రజలుగా లేరు (మోషే నిబంధన విధేయతలో). వారు అన్యజనులకు ఒక మోసకరమైన సాక్ష్యముగా మారారు (చూ. యెహె. 36:22-38).

క్రొత్త దినమందు, ప్రత్యేక బాలుని దినమందు, ఒక క్రొత్త విధానము అందుబాటులోనికి వస్తుంది (చూ. 57:14; 62:10). బాప్తస్మమిచ్చు యోహాను తన పరిచర్యలో చూచిన అంశము ఇదే (అది., మార్గము సిద్ధపరచడం, చూ. యెషయా. 40:3; మత్తయి. 3:3; మార్కు 1:3; లూకా 3:4-6).

**8:12** ఇది 7:2 ను సూచిస్తున్నది. వారు సిరి-ఎఫ్రాయిమిటి పొత్తును గురించి విన్నారు, భయపడ్డారు!

ఇది ఇంకా అష్షూరీయులతో ఆహాజు యొక్క పొత్తు విధానాన్ని యెషయా అసమ్మతినికూడా సూచించే అవకాశముంది. ప్రవక్త ఒక సమస్యాత్మక లేక మరీ చెడ్డవానిగా, ఒక రాజద్రోహిగా పరిగణింపబడి ఉండచ్చు!

**8:13** వారు భయపడవలసింది/భీతిచెందవలసింది సైన్యములకధిపతుయగు యెహోవాయే. ఆయన సైనిక బలానికి సరైన నాయకుడు (చూ. 41:10,13,14; 43:1,5; 44:2; 54:4). ఆయనే సంఘటనలను సరిగ్గా తన ఆధీనంలో ఉంచుకొని ఉన్నాడు (చూ. 7:7,18,20).

వీటిలో క్రియాపదము లేదు

1. ఆయన మీ భయముగా ఉంటాడు (BDB 432, లేక ''. . . ఉండనీయుడి'')
2. ఆయన మీ భీతిగా ఉంటాడు (BDB 791, లేక ''. . . ఉండనీయుడి'')

ఇది వచనాన్ని తీవ్రతరం చేస్తున్నది. ఇక్కడ సముచితమైన (చూ. కీర్త. 76:12; మలాకీ. 2:5) మరియు సముచితముకాని భయము ఉంది (చూ. లూకా 12:4; యోహాను 12:43)! యెహోవాకు భయపడడం జ్ఞానం (చూ. సామె. 1:7) మరియు విశ్వసనీయత; మనుష్యుల అధికారానికి భయబడడం యెహోవా యొక్క ప్రత్యక్షత మరియు వాగ్ధానాల యెడల నమ్మకం లేకపోవడమే!

**8:14-15** యెహోవా తన సొంత నిబంధన ప్రజల నిరాకరణకు రెండు తీర్పుల యొక్క సాదృశ్యాలతో ప్రతిస్పంధిస్తున్నాడు.

1. రాళ్ళతో కట్టబడిన (యెహోవా ఆశ్రయమై ఉన్నాడు, చూ. యెహె. 11:16) ఒక ఆశ్రయము (చూ. యెహె. 11:16)
2. జంతువుల ఉరి లేక ఉచ్చు

తన ప్రజలు, ఇశ్రాయేలు (ఇశ్రాయేలు వంశస్థులు ఇద్దరూ), ఆశ్రయము యొక్క రాళ్ళ మీద తడబడుచున్నారు (BDB 505, KB 502, *Qal* సంపూర్ణము). ఈ సాదృశ్యమే పోను పోను నిరాకరించిన మూలరాయి (మెస్సయ) వలె మారింది. కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

తన ప్రజల, యూదాలో చాలామంది, ఒక రాయి లేక ఒక ఉచ్చు (అది గుంత) లేక ఒక ఉరిలో (చూ. 28:13) పడి (BDB 656, KB 709, *Qal* సంపూర్ణము) నాశనమవుతారు (చూ. 24:18)! అయినా, కొంతమంది (అది., శేషించిన విశ్వాసులు) ఆయన యందు విశ్వాసముంచుతారు (చూ. 16-18 వచనాలు).

[ప్రత్యేక అంశమ: మూలరాయి (SPECIAL TOPIC: CORNERSTONE)]

**ప్రత్యేక అంశము: "రాయి" (BDB 6, KB 7) "మూలరాయి" (BDB 819, KB 944)**

I. పా.ని. ప్రయోగాలు

A. మంచి పునాదిని నిర్మించే ఈ గట్టి మన్నిక కలిగిన రాయి యెహోవాను గురించి వివరించుటకు (చూ. యోబు 38:6; కీర్త.

18:2 ‘‘రాయి’’ (BDB 700, 849) కి రెండు పదాలను ఉపయోగించింది) ఉపయోగింపబడింది.

B. ఆ తరువాత ఇది మెస్సయ పేరుగా మారింది (చూ. ఆ.కా. 49:24; కీర్త. 118:22; యెషయా 28:16).

C. మెస్సయ ద్వారా యెహోవా నుండి వచ్చే తీర్పుకు ప్రతినిధిగా మారింది (చూ. యెషయా 8:16 [BDB 6 నిర్మాణము BDB 103]; దానియేలు 2:34-35,44-45 [BDB 1078]).

D. ఇది కట్టడ దృష్టాంతముగా పెంపొందింది (ప్రత్యేకించి యెషయా 28:16)

1. మిగిలిన కట్టడనంతా నిలిపి, మూలలను సరిచేయుటకు మొట్టమొదట పెట్టే పునాది రాయిని ‘‘మూలరాయి’’ అని అంటారు.

2. ఇది ఇంకా గోడలను పట్టిపెట్టి ఉంచుటకు ఉంచే చివరి రాయిని కూడా సూచిస్తుంది (చూ. జకర్యా 4:7; ఎఫెసీ. 2:29,21), దీనిని హీబ్రూ భాష *rosh* (అది., తల) నుండి వచ్చిన ‘‘ముఖ్యరాయి’’ అని పిలుస్తారు

3. ఇది గోడల భారాన్నంతా పట్టిపెట్టి ఉంచుటకు ముఖద్వార ఆర్చి మధ్య భాగములో ఉంచే ‘‘కీలక రాయి’’ని సూచిస్తున్నది

II. క్రొ.ని. లోని ప్రయోగములు

A. యేసు తనకు తాను ఉదాహరించుకొనుటకు కీర్తనలు 118ని అనేక పర్యాయములు సూచించాడు (చూ. మత్తయి 21:41-46; మార్కు 12:10-11; లూకా 20:17)

B. అవిశ్వాసత, తరుగుబాటు కలిగిన ఇశ్రాయేలీయులను యెహోవా తిరస్కరించిన విషయానికి పౌలు కీర్తనలు 118ని ఉపయోగించాడు (చూ. రోమా 9:33)

C. పౌలు క్రీస్తును ఉదహరించుటకు ఎఫెసీ. 2:20-22లో ‘‘మూలరాయి’’ అన్న భావాన్ని ఉపయోగించాడు

D. I పేతురు 2:1-10లో పేతురు యేసు కొరకు దీనిని ఉపయోగించాడు. యేసు మూలరాయి మరియు విశ్వాసులు సజీవ రాళ్ళు (విశ్వాసులు దేవాలయాల వలె, చూ. I కొరింథీ. 6:19), ఆయన మీద కట్టబడుదురు (యేసు క్రొత్త దేవాలయము, చూ. మార్కు 14:58; మత్తయి 12:6; యోహాను 2:19-20). యూదులు యేసును మెస్సయగా తృణీకరించినప్పుడే వారి నిరీక్షణ పునాదిని త్రోసిపుచ్చారు.

III. ఆధ్యాత్మిక వాఙ్మూలములు

A. దావీదు/సొలోమోను కు దేవాలయము కట్టుటకు యెహోవా అనుమతించాడు. వారు తన ఒప్పందాలకు కట్టుబడి ఉంటే వారిని ఆశీర్వదించి, వారికి తోడుగా ఉంటానని ఆయన వారితో చెప్పాడు (చూ. 2 సమూయేలు 7), అయితే వారు దేవాలయముగా లేకపోతే శిధిలమైపోతారు (చూ. 1 రాజులు 9:1-9)!

B. రబ్బీయుల యూదాతత్వం కట్టడలు, సాంప్రదాయాల పైన కేంద్రీకరించారు కాని, వ్యక్తిగత విశ్వాసాన్ని నిర్లక్ష్యం చేశారు (చూ. యిర్మీయా 31:31-34; యెహెజ్కేలు 36:22-38). దేవుడు, తన స్వరూపములో సృజింపబడిన వారినుంచి దినవారి, వ్యక్తిగత దేవునితో సంబంధము కొరకు ఎదురు చూస్తాడు (చూ. ఆ.కా. 1:26-27). మత్తయి 5:20లో నేరుగా యూదాతత్వంతో చేసినట్లు లూకా 20:17-18లో భయాన్ని రేకెత్తించే న్యాయతీర్పు పదాలు ఉన్నాయి.

C. యేసు తన శరీరాన్ని ఉదహరించడానికి దేవాలయ భావాన్ని ఉపయోగించాడు (చూ. యోహాను 2:19-22). యెహోవాతో సంబంధము కలిగి ఉండడానికి మెస్సయ అయిన యేసు మీద వ్యక్తిగత విశ్వాసము కీలకము అనే భావాన్ని ఇది కొనసాగించి, విస్తృత పరుస్తున్నది (యోహాను 14:6; I యోహాను 5:10-12).

D. రక్షణ, మానవజాతిలో పాడైపోయిన దేవుని స్వరూపాన్ని తిరిగి నిర్మించుకొనుటకు ఉద్దేశింపబడింది (ఆ.కా. 1:26-27 మరియు 3 వ అధ్యాయము) కాబట్టి దేవునితో సహవాసము చేయుటకు వీలు కలిగింది. క్రైస్తవత్వం యొక్క గమ్యము

ఇప్పుడు క్రీస్తువలె ఉండుట. విశ్వాసులు సజీవ రాళ్ళుగా మారాలి (చిన్ని దేవాలయాలు కట్టబడి/క్రీస్తుకు మాదిరి).

E. యేసు మన విశ్వాసానికి పునాది మరియు మన విశ్వాసానికి ముఖ్యరాయి (ఆల్ఫా మరియు ఒమెగా). అయినా తొట్రిల్లే మరియు ప్రతికూల రాళ్ళు (యెషయా 28:16) ఉంటాయి. ఆయనను పోగొట్టుకొంటే, సర్వాన్ని పోగొట్టుకొన్నట్లే. మద్యలో ఉండే అవకాశాము లేదు!

Copyright © 2014 Bible Lessons International

**8:16-18** ఈ చరణం అధ్యాయం యొక్క ప్రారంభానికి జతచేయబడింది (చూ. 1-2 వచనాలు). ఈ ప్రవచన సందేశాలు యెహోవా యొక్క విశ్వసనీయమైన అనుచరుల కొరకు (ప్రతి యుగములోని). ఎప్పుడు/ఎల్లప్పుడు విశ్వాస అనుచరుల గుంపులు (BDB 541) ఉంటాయి. యెషయా తరచూ ఈ పదము (చూ. 8:16; 50:4 [రెండుసార్లు]; 54:13), యొక్క గూఢార్థమును (అది., శిష్యులు) ఉపయోగించాడు, మామూలుగా ఇది ''బోధించు'', శిక్షణ ఇచ్చు,'' ''నేర్చుకొనుట'' అనేట్లు తర్జుమా చేయబడింది.

మరప్పుడు 19-22 వచనాలు ఎవరిని గురించి చెపుతున్నాయి? ఇది వీరిని సూచించవచ్చు (1) విశ్వాసం లేని యూదాప్రజలు (అది., దక్షిణ రాజ్యము) లేక (2) విశ్వాసం లేని ఇశ్రాయేలీయులు (అది., ఉత్తర రాజ్యము).

**8:16** యెషయా ఇవి చేయబడాలి

1. కట్టాలి, BDB 864, KB 1058, *Qal* ప్రార్థనార్థకము
2. ముద్రించాలి, BDB 367, KB 364, *Qal* ప్రార్థనార్థకము (అది., బయటి అంచులో మైనపుముద్ర వేయాలి)

ఇవి బద్రపరచడానికి మరియు కాపుదలకు సాదృశ్యాలు!

**8:17** దైవ శిక్ష సమయంలో యెషయా శేషించి విశ్వాసుల తరుపున మాట్లాడుతున్నాడు. వారు ''వేచి'' ఉంటారు (BDB 314, KB 313, *Piel* సంపూర్ణము), ఇది ''నిరీక్షణ,'' ''ఓర్పుతో వేచిఉండు,'' లేక ''ఆశకలిగి ఉండు,'' అనే అర్థాలు కలిగి ఉంది, సహజంగా దేవుని కొరకు వేచిఉండు/నిరీక్షన కలిగి ఉండు అనే అర్థముతో ఉపయోగింపబడింది (8:17; 25:9; 26:8; 33:2; 40:31; 51:5; 60:9; 64:4; జఫన్యా. 3:8). విశ్వాసము ఓర్పు మరియు శ్రమలలో నిరీక్షణ, కొనసాగుట ద్వారా వ్యక్తము చేయబడుతుంది.

▣ **''తన ముఖమును మరుగుచేసి కొను యెహోవాను''** ఇది తెగిపోయిన సంబంధానికి సాదృశ్యముగా ఉంది (చూ. ద్వితీ. 31:17-18).

▣ **''ఆయనకొరకు నేను కనిపెట్టుచున్నాను''** ఈ క్రియ (BDB 875, KB 1082, *Piel* సంపూర్ణము) మిక్కిలి ఆశతో ఎదరుచూడడాన్ని తెలియజేస్తున్నది.

1. 5:2,7 లో యెహోవా కొరకు ఉపయోగింపబడింది
2. 25:9; 33:2; 60:9 లో తన శిష్యుల కొరకు ఉపయోగింపబడింది

ఇది విశ్వాసము యొక్క అంతర్గిక వ్యక్తిగతసంబంధాన్ని నొక్కి చెపుతున్నది. ఇది దేవుని ఆశీర్వాదము కాదు కాని ఇది అంత్యమంగా విశ్వాసులు కోరుకొనే తన ప్రత్యక్షత! ఇదే ''ఇమ్మానుయేలు'' అనే పేరు తెలియజేస్తున్నది.

**8:18** ఇది ఈ సందర్భములో ఎనిమిదవ శతాబ్ధములోని యెషయాను సూచించింది కాని తుదకు ఇది యేసుకు అన్వర్తింపబడుతుంది (చూ. హెబ్రీ. 2:13).

▣ **''సీయోను కొండమీద నివసించు''** వాస్తవానికి యెహోవా పరలోకంలో నివసిస్తున్నాడు కాని నిబంధన మందసము ఆయన పాదపీఠముగా ఉంది (అది., చూ. 1 దిన. 28:2; కీర్త. 99:5; 132:7, ఆకాశము మరియు భూమి కలిసే స్థలము).

**NASB (సవరించబడిన) వాక్యము: 8:19-22**

[19]వారు మిమ్మును చూచికర్ణపిశాచిగలవారియొద్దకును కిచకిచలాడి గొణుగు మంత్రజ్ఞులయొద్దకును వెళ్లి విచారించు డని చెప్పునప్పుడు జనులు తమ దేవునియొద్దనే విచారింప వద్దా? సజీవులపక్షముగా చచ్చిన వారియొద్దకు వెళ్ల దగునా? [20]ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచా రించుడి; ఈ వాక్యప్రకారము వారు బోధించనియెడల వారికి అరుణోదయము కలుగదు. [21]అట్టివారు ఇబ్బంది పడుచు ఆకలిగొని దేశసంచారము చేయుదురు. ఆకలి గొనుచు వారు కోపపడి తమ రాజు పేరను తమ దేవుని పేరను శాపములు పలుకుచు మీద చూతురు; [22]భూమి తట్టు తేరి చూడగా బాధలును అంధకారమును దుస్సహ మైన వేదనయు కలుగును; వారు గాఢాంధకారములోనికి తోలివేయబడెదరు.

**8:19-22** ఈ గద్యభాగ పేరగ్రాఫు అవిష్టులు మరియు మాంత్రికుల దగ్గరి వెళ్ళే అబద్ధ విశ్వాసులకు మరియు యెహోవాను నమ్మి ఆయనను వెతకు నిజమైన విశ్వాసులకు మధ్య తేడాను తెలియజేస్తున్నది. అవిష్టులు మరియు మాంత్రికులు విరోధంగా నిషేధాన్ని ద్వితీ. 18:9-11 మరియు లేవీ. 20:26, 31 లలో చూడగలము.

**8:19 "విచారించు"** ఈ క్రియ (BDB 205, KB 233) ఈ వచనములో రెండుసార్లు ఉపయోగింపబడింది.

1. అబద్ధ దేవుళ్ళను (క్షుద్రవిద్యలు) వెతకు, సంప్రదించు, విచారించు, *Qal* ప్రార్థనార్థకము
2. యెహోవాను వెదకు, సంప్రదించు, విచారించు, *Qal* అసంపూర్ణము

11:10లో ఇదే క్రియాపదము యెష్షయి వేరుచిగురు నొద్దకు వచ్చు అన్యుల కొరకు ఉపయోగింపబడింది (అది., దావీదు వంశ మెస్సయ).

8:11 లో యెహోవా హస్తము యెషయా మీద ఉన్నది అయితే ఈ అబద్ధ ప్రవక్తలు వారి సొంత ఊహభావాలనుండి లేక దయ్యాల ప్రభావాలనుండి పలుకుతున్నారు. సత్యము మాట్లాడేవారికి మరియు అబద్ధము మాట్లాడే వారికి మధ్య ఎంత తేడా. అయినా అబద్ధ ఉపదేశకులనే పతనమానవులు వెంబడిస్తారు!

▣ చుట్టుప్రక్కల ఉన్న అన్యుల నుండి దేవుని ప్రజలు సమీకృతులైన గూఢవిద్యల ఆచారాలు పట్టిక ఇవ్వబడింది గమనించండి.

1. అవిష్టులు, దీని అసమాపక క్రియల (BDB 981, KB 1371) ప్రధాన అర్థము ''అడుగు'' లేక ''విచారించు''. ఇక్కడ ఆత్మతో సంప్రదించడాన్ని సూచిస్తున్నది (ఉదా. యెహోవా, యెహో. 19:14 లేక విగ్రహాలు, హోషియా 4:12)

   మొదటి నామవాచకము ''అవిష్టము'' (BDB 15) నిర్వచించడానికి చాలా కష్టమైన పదము. కొంతమంది దీనిని లేవీ. 19:31; 20:6,27 లో వీటికి ఉపయోగించబడినట్లు చూశారు (1) ఆత్మలను వశపరచుకోడానికి తవ్విన గుంత లేక సమాధి, (2) ''తండ్రి'' యొక్క నిర్మాణము, ఇది పూర్వికుల ఆరాధనను సూచిస్తున్నది. ఇది LXX యెషయా 8:19 లో ''కర్ణపిచాచి'' గా తర్జుమాచేయబడింది. దీని వలన మరియు యెషయా 29:4 కొంతమంది దీని అర్థము ''కిచకిచలాడుటకు'' లేక ''గుసగుసలాడుటకు'' అనే అర్థముగా భావించారు. ఇది ''గొంతుమార్చి మాట్లాడడము'' ను తెలియజేస్తున్నది. ఏదిఏమైనా, 1 సమూ. 28:7-9 నుండి ఇది పిలువడానికి సామర్థ్యము లేక భూమిలోని ఎవరితోనైనా మాట్లాడుట లేక మరణించినవారితో మాట్లాడుట లేక భూమిక్రింద ఉన్న ఆత్మలతో మాట్లాడుటకు, అది., ప్రేతవిద్య, సంబంధించి ఉంది.

   రెండవ నామవాచకము, ''ఆత్మలను వశపరచుకొన్నవారు'' (BDB 396) అనేది ''తెలుసుకొనుటకు'' అనే హెబ్రీ పదనిర్మాణము. ఇది ఆత్మలను గురించిన జ్ఞానము కలిగి ఉన్నారో లేక ఆత్మ లోకంలో ఎవరికైతే జ్ఞానముందో వారితో సంబంధము కలిగి ఉన్నారో వారిని సూచిస్తున్నది (చూ. యెషయా 8:19; 19:3).

2. మాంత్రికులు, ఈ పదము (BDB 396) మగవారు, ఎవరైతే ఆత్మలతో పరిచయముండి, మరణించినవారితో మాట్లాడుతున్నారో వారిని గురించి చెపుతున్నది (19:3; లేవీ. 19:31; 20:6,27; ద్వితీ. 18:11; 1 సమూ. 28:3,9; 2 రాజులు. 21:6; 23:24
   a. వారు గుసగుసలాడుతారు, BDB 861, KB 1050, *Pilpel* అసమాపక క్రియ, చూ. 29:4

b. వారు గొణుగుతారు, BDB 211, KB 237, *Hiphil* అసమాపక క్రియ

**8:20 "ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును"** NRSV మరియు REB తర్జుమాలు దీనిని 19వ. వచన ప్రారంభానికి ముగింపువలె తర్జుమాచేశాయి. దేవుని ప్రజలు సత్యము మరియు జీవితము కొరకు ఆయనను (అది., 19:3; 31:1) మరియు ఆయన వాక్యాన్ని వెతకాలి కాని ప్రేతాత్మలను కాదు!

అయితే అబద్ధ మాటగాళ్ళకు సత్యము తెలియదు ఎందుకంటే వారికి వెలుగు లేదు (''అరుణోదయకాలము,'' చూ. 47:12-13). తన ప్రక్తలకు దేవుడు తన సందేశాన్ని, తన వ్రాయబడిన నమోదును అనుగ్రహించి ఉన్నాడు (చూ. 8:1,2,16).

**8:21 "వారు"** వాస్తవానికి 21 మరియు 22 వచనాలు అన్ని ఏకవచనములో ఉన్నాయి, చూ. NJB. ఇది నిబంధన ప్రజలను సూచిస్తున్నది. వారు జ్ఞానాన్ని అబద్ధ మతాలలో వెతుకుతున్నారు, మరియు ఆ దేవుళ్లు సంపదను ఎందుకు ఇవ్వలేకపోతున్నారో ఆశ్చర్యపోతున్నారు. ధనసంపద ద్వితియోపదేశకాండము 27-28 లోని నిబంధన వాగ్దానాలలో ఒకటి అయితే ఇది నిబంధన ధారావాహానికి విడదీయలేని సంబంధము కలిగి ఉంది!

చివరిలో (అది., వ్యవసాయ తర్పు ఫలితాలు, చూ. 22 వచనము; 5:13-17) వారు పౌర నాయకులు మరియు వారి అబద్ధ దేవుళ్ళను గురించి చెడుగా మాట్లాడుతారు (చూ. NRSV మరియు REB, ఇది LXX ని అనుసరిస్తున్నది).

చెడు మాట్లాడడం నిర్గ. 22:28 మరియు లేవీ. 24:15-16 నుండి తీసికొనబడిన ఉదాహరణ కాగలదు. అదే అయితే, ఇది నిబంధన ఉల్లంఘనకు మరొక ఉదాహరణ అవుతుంది. నావరకైతే, 19-20 వచనాల సందర్భము దీనిని అబద్ధ దేవుళ్ళతో కలుపుతున్నది.

**8:22** ఈ వచనము 9వ. అధ్యాయంతో నడుస్తుంది. సందర్భము మసక/చీకటి మరియు వెలుగుల మధ్య ఉన్న ఒక విన్యాసము. 5:30 లోని సమాంతరాన్ని గమనించండి. ఇది యెహోవా యొక్క సృష్టి ప్రారంభ ఉద్దేశానికి వ్యతిరేకముగా ఉంది (చూ. యిర్మియా 4:23-26,27-28).

# యెషయా 9

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సమాధానకర్త యొక్క జననం మరియు పాలన | వాగ్ధాన కుమారుని ప్రభుత్వం | మధ్యంతర వచనము | శ్రమకాలము (8:21-8:1) | విమోచనము (8:23b-10:4) |
| 9:1-7 | 9:1-7<br>(1-2) | 9:1 | 9:1a | 9:1-2<br>(1-2) |
| | | మెస్సయసంబంధిత రాజు | భౌష్యత్తు రాజు | |
| (2-7) | | 9:2-7<br>(2-7) | 9:1b-7<br>(2-7) | |
| | (3-5) | | | 3:9<br>(3)<br>9:4<br>(4)<br>9:5-6<br>(5-6) |
| | (6-7) | | ప్రభువు ఇశ్రాయేలును శిక్షిస్తాడు | ఉత్తర రాజ్య శాసనాలు<br>(9:7-10:4)<br>9:7-11<br>(7-11) |
| ఇశ్రాయేలు గర్వానికి దేవుని కోపము | సమరియ యొక్క శిక్ష | ఎఫ్రాయూము యొక్క తీర్పు, యూదాకు ఒక పాఠము<br>(9:8-10:4) | | |
| 9:8-12<br>(8-12) | 9:8-12<br>(8-12a)<br>(12b) | 9:8-12<br>(8-12) | 9:8-10 | |
| | | | 9:11-12 | |
| | | | | 9:12-16<br>(12-16) |
| 9:13-17<br>(13-17) | 9:13-17<br>(13-17) | 9:13-17<br>(13-17) | 9:13-17 | |
| | | | | 9:17-20<br>(17-20) |
| 9:18-21<br>(18-21) | 9:18-21<br>(18-21a) | 9:18-21<br>(18-21) | 9:18-10:4 | |

## **చదివే చక్రం మూడు** (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 9వ. అధ్యాయం ఒక బలమైన పరస్పర వైపరీత్యము, కాని పదవిన్యాసాల ద్వారా 8:19-22 లకు కలపబడి ఉంది (అది., అంధకారము, చీకటి వర్సెస్ వెలుగు).

B. పదముల మీద ఉన్న విన్యాసాలను గమనించండి
   1. చీకటి (BDB 365), 5:20; 8:22; 9:2; 29:18; 42:7; 45:3,7,19; 47:5; 49:9; 58:10; 59:9; 60:2
   2. అంధకారము (BDB 734), 8:22; 9:1
   3. గాడాంధకారము (BDB 66), 8:22; 58:10; 59:9
   4. మహిమగలదానిగా చేయుచున్నాడు (BDB 457, KB 455, *Hiphil* పరిపూర్ణము), 9:1
   5. ''గొప్ప వెలుగు'' (BDB 21, విశేషణము, 152), 9:2 (రెండుసార్లు)
   6. ''గాఢాంధకారము'' (BDB 853), 9:2; యోబులో తరచూ; కీర్త. 23:4; 44:19; 107:10,14; యిర్మియా.2:6; 13:16; ఆమోసు 5:8
   7. వారిమీద వెలుగు ప్రకాశించును (BDB 618, KB 667, *Qal* సంపూర్ణము), 9:2

   ఇవి తీర్పు మరియు పునరుద్ధరణకు బలమైన సాదృశ్యాలు. దేవుడు వెలుగై ఉన్నాడు (చూ. 1 యోహాను 1:5,7; 2:8,9,10; ప్రకటన. 21:22-25)!

C. ఈ అధ్యాయంలో అనేక సంపూర్ణ క్రియలున్నాయి, ఇవి పూర్తిచేయబడిన కార్యాన్ని తెలియజేస్తున్నాయి. ఇది ఒక గత సంఘటననుగాని లేక ఒక భౌష్యత్తు ఘటనను గాని సూచించగలదు. ఉద్దేశ్యపూర్వక అస్పష్టత బహువిధ ప్రవచనాల నెరవేర్పులకు సరిపోతుంది. ఇది ఒక ప్రస్తుత విపత్తు మరియు ఒక భౌష్యత్తు విపత్తు; ఒక ప్రస్తుత ప్రవచన గురి మరియు ఒక భౌష్యత్తు ప్రవచన గురి (అది., 7:14).

D. చరణాలు ఒకదాని నుండి మరొకదానికి ఊగిసలాడడం ప్రవచన సాహిత్యంలో సర్వసాధారణం
   1. తీర్పు నుండి నిరీక్షణకు
   2. చీకటి నుండి వెలుగుకు

   దేవుని వాక్యానికి ప్రయోజనాలు మరియు పర్యవసానాలు ఉంటాయి. ఒకదాని మీదనే గురి ఉంచకుండా జాగ్రత్తపడండి!

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 9:1-7**

[1]అయినను వేదనపొందిన దేశముమీద మబ్బు నిలువ లేదు  పూర్వకాలమున ఆయన జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును అవమానపరచెను అంత్యకాలమున ఆయన సముద్రప్రాంతమును, అనగా యొర్దాను అద్దరిని అన్యజనుల గలిలయ ప్రదేశమును మహిమగలదానిగా చేయుచున్నాడు.

[2]చీకటిలో నడుచు జనులు
గొప్ప వెలుగును చూచు చున్నారు
మరణచ్ఛాయగల దేశనివాసుల
మీద వెలుగు ప్రకా శించును.
[3]నీవు జనమును విస్తరింపజేయుచున్నావు
వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు
కోతకాలమున మనుష్యులు సంతోషించునట్లు
దోపుడుసొమ్ము పంచుకొనువారు సంతోషించునట్లు
వారు నీ సన్నిధిని సంతోషించుచున్నారు.
[4]మిద్యాను దినమున జరిగినట్లు వాని బరువు కాడిని  నీవు విరిచియున్నావు
వాని మెడను కట్టుకఱ్ఱను వాని తోలువాని కొరడాలను  విరిచియున్నావు.
[5]యుద్ధపుసందడిచేయు యోధులందరి జోళ్లును
రక్తములో పొరలింపబడిన వస్త్రములును అగ్నిలో వేయబడి దహింపబడును.
[6]ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను
ఆయన భుజముమీద రాజ్యభారముండును.
ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి
సమాధానకర్తయగు అధిపతి అని  అతనికి పేరు పెట్టబడును.
[7]ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమ మును కలుగునట్లు
సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును  నియమించును
న్యాయమువలనను నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు
అతడు సింహాసనాసీనుడై రాజ్యపరిపాలన చేయును.
సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తికలిగి దీనిని  నెరవేర్చును.

**9:1 ''మబ్బు నిలువ లేదు''** MT నందు 8వ. అధ్యాయానికి ఇరువది మూడు వచనాలు ఉన్నాయి అయితే LXX 23వ . వచనాన్ని 9వ. అధ్యాయంలో 1 వ. వచనంగా చేసింది.

''మబ్బు'' (BDB 734) అనేపదం 8:22 మరియు 8:23 (9:1) లో మాత్రమే కనిపిస్తుంది.  ఇది ఈ వాక్యభాగాలను ఒకటిగా కలుపుతున్నది.  ప్రవచనాలు ఎక్కడ ప్రారంభమవుతున్నాయి ఎక్కడ ఆగుతున్నాయని చెప్పడం కష్టము.  ఆధునికి అధ్యాయాలు, వచనాలు, పెద్ద అక్షరాలు, పేరాగ్రాఫుల విషయంలో జాగ్రత్తపడండి ఎందుకంటే అవి తప్పుడు సిద్ధాంతాలకు కారణమయ్యే అవకాశముంది.  సంపాదకుడు (లేక స్వయాన యెషయానే లేక ఎవరైనా తన శిష్యుడు) తన ప్రసంగాలను, దైవవాక్కులను మరియు పద్యాలను ఒక సంకలనము లోనికి తెచ్చాడు.  తరచూ కేవలము అనుబంధాలు మాత్రము పదవిన్యాసాలు, చారిత్రాత్మక కూర్పు, లేక అంత్యాకాల వాక్యాలుగా ఉన్నాయి.

''లేదు'' అనే పదము ఈ విధంగా అర్థచేసికోవచ్చు (1) ఒక వ్యతిరేకభావంతో (ఒకవేళ ఇలా అయితే, ఈ వచనము ముందు సందర్భాన్ని ముగిస్తున్నది లేక (2) ఒకడు ''మరికొన్ని'' అని జతచేస్తే (NASB), అప్పుడు ఇది సానుకూల పదముగా ఉండి, తదుపరి వాక్యాన్ని ప్రారంభిస్తున్నది.

▣ **''అయినను వేదనపొందిన''** సర్వనామము ''ఆమె'' (ఇంగ్లీషులో) బహుశా ''దేశము'' (BDB 75, ארץ) ను సూచించవచ్చు. ఇశ్రాయేలీయుల ఉత్తర జాతులు రెండు ప్రత్యేకించి చెప్పబడ్డాయి కాబట్టి ఇది బహుశా (1) ఉత్తర తెగలు లేక (2) ఒక మొత్తంగా నిబంధన ప్రజలను సూచించవచ్చు.

**9:1,3 ''ఆయన. . .ఆయనయ. . .నీవు. . .నీవు''** NASB తర్జుమాదారులు ఈ సర్వనామాలను పెద్ద అక్షారాలతో వ్రాశారు ఎందుకంటే వారు వాళ్ళని దేవుని కార్యాన్ని చేస్తున్న వారిగా పరిగణించారు.

▣ **''జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును''** 8:19-22 మరియు 9:1సగం ల మధ్య తీవ్రమైన వైరుధ్యము నెలకొని ఉంది. చూడడానికి ఈ ఉత్తర రెండు తెగల స్థావరాలు క్రీ.పూ. 732 లో TiglathPileser III చేత చాలా శ్రమలను అనుభవించాయి (అది., *Pul*, చూ. 2 రాజులు 15:29). ఈ ప్రాతం నుండి ఏమాత్రము మంచి వస్తుందని ఎవరూ ఊహించలేదు. ఇది యేసుకాలములో ఆయన గలలీయ పరిచర్య నెరవేర్పుకు వేదకను సిద్ధంచేసింది (''కాని తరువాత దానిని ఆయన మహిమపరచుతాడు,'' చూ. మత్తయి 4:12-17).

మెసొపొటేమియా మరియు కనాను మధ్య ఎడారి ఉండడాన్ని బట్టి, సైన్యము ఎఫ్రోటీసు నది ఆధారంతో కోస్తా ప్రాంతాన్ని చేరుకోవాలి. అంటే, వారు ఉత్తరము నుండి దాడి చేశారు. కాబట్టి జెబూలూను మరియు నఫ్తాలి (దాను పట్టణముతో పాటు) మొదట బాధపడే దేశాలు.

▣ **''అన్యజనుల గలిలయ ప్రదేశమును''** దీని అసలు అర్థం ''చుట్టూర ఉన్న దేశాలు'' (BDB 165 II నిర్మాణము BDB 156). జయించిన అనేకమంది ప్రజలను ఇక్కడ పునర్నివాసము చేసింది. ఇక్కడ అన్యులు అనే పదము దేశము కొరకుఉపయోగించే సాధారణ పదము, *goy* (BDB 156, చూ. 9:3). కొన్నిసార్లు ఈ పదము ఇశ్రాయేలుకు కూడా ఉపయోగింపబడింది (చూ. ఆది. 12:2; 18:18; నిర్గ. 19:6; యెషయా 1:4).

యేసు కాలములో ఇది (1) గలలీయుల యూదాదేశము లేక (2) అన్యులను సూచించింది, ఇది మెస్సయ యొక్క రాబోవు పరచర్య యొక్క విశ్వవ్యాప్తకాన్ని తెలియజేస్తున్నది, కాబట్టి యెషయా యొక్క అన్ని దేశాలను చేర్చుకొనే ఉద్ఘాటనకు సరిపోతున్నది.

**9:2 ''గొప్ప వెలుగును చూచు చున్నారు''** యెహోవా ప్రత్యక్షతకు వెలుగు ఒక సాదృశ్యము (చూ. ద్వితీ. 33:2; హబ. 3:3; ప్రక. 21:22-24). ఇక్కడ వెలుగు (BDB 21) సువార్తకు సాదృశ్యముగా చెప్పబడింది (చూ. యెషయా. 42:6; 49:6; 51:4; 60:1,3). మెస్సయ ఈ ''not-so-kosher'' గలలీయులకు పరిచర్య చేస్తాడని ఎవరూ ఊహించలేదు. ఈ వచనము యేసు పరిచర్యలో ఈ వచనము ఒక ఆశ్చర్యకరమైన ప్రవచనము! ఎవరూ ''Galilee of the Gentiles" (అన్య గలలీయులు) లకు మొదట ''సువార్త'' చేరుతుందని భావించలేదు!

**9:3 ''నీవు జనమును విస్తరింపజేయుచున్నావు''** ఇది (క్రియ, BDB 915, KB 1176, *Hiphil* సంపూర్ణము) అబ్రహాము సంతానాన్ని అభివృద్ధి చేయడానికి పితరులకు ఇచ్చిన ఆది వాగ్ధానాన్ని సూచించవచ్చు.

1. ఆకాశ నక్షత్రాలు (చూ. ఆది. 15:5; 26:4; ద్వితీ. 10:22; 28:62)
2. సముద్ర ఇసుక రేణువులు (చూ. ఆది. 22:17; 32:12)
3. భూరేణువులు (చూ. ఆది. 13:16; 28:14; సంఖ్యా. 23:10)

▣ **''నీవు. . .వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు''** హెబ్రీ MT (Kethiv) ''లేదు'' (BDB 518) అనే పదము కలిగి ఉంది, అయితే NASB దీనిని ''వారియొక్క'' అని తర్జుమాచేసింది. MT సంపాదకులు మార్జునులో (Qere) లో ఇది ''ఆతను'' గా మార్చబడాలి అని ప్రతిపాదించింది (వారు దీనిని పదునాలుగు ఇతర స్థలాలలో కూడా చేశారు). LXX లో కూడా ''అతని యొక్క'' అని ఉంది.

నామవాచకము ''సంతోషము'' (BDB 970) ఈ వచనములో రెండుసార్లు కనిపిస్తున్నది (ఇంకా 17వ. వచనములో కూడా), దీనికి సంబంధించిన క్రియ ''ఆనందము'' (BDB 162, KB 189, *Qal* అసంపూర్ణము). ఈ క్రియారూపక ''సంతోషము'' (BDB 970, KB 1333, *Qal* సంపూర్ణము) ఈ వచనములో వచ్చింది. స్పష్టంగా యెషయా ఈ భావాన్ని పెంపొందిస్తున్నాడు!

వారు దేవుని సన్నిదిని బట్టి సంతోషిస్తున్నారు. నిబంధన దేవుడు తన ప్రజలతో ఉన్నాడు (అది., ఇమ్మానుయేలు). వారు సంతోషము రెండు సాదృశ్యాలతో చెప్పబడింది.

1. కోతకాలము
2. దోపిడి సొమ్ము పంచుకొనిన వారు

**9:4-5** యెహోవా ప్రత్యక్ష్యమై ఉన్నాడు కనుక (3వ. వ), ఆయన వారి తరుపున యుద్ధమాడుతాడు (అది., పవిత్రయుద్ధం).

1. వాని బరువు కాడిని నీవు విరిచియున్నావు (అది., అన్యదేశాల అధికారమునుండి విడుదల, చూ. యిర్మీయా 28:2; యెహె. 34:27)
2. **కొరడాలను విరిచియున్నావు**
3. కట్టుకఱ్ఱను విరిచియున్నావు (కొరడా మరియు కఱ్ఱ విదేశీ రాజులు మరియు వారి ఆధీనతకు చిహ్నాలుగా ఉన్నాయి, చూ. 10:27)

ఇది క్రియ ''విరుచుట'' మూడింటికి అన్వర్తింపవచ్చు, BDB 369, KB 365, *Hiphil* సంపూర్ణము, చూ. 7:8; 8:9 (మూడుసార్లు)

దేవునిచే శక్తినొందిన ప్రతినిధి (అది., గిద్యోను) మిద్యానీయులను ఓడించినట్లు, కాబట్టి ఇప్పుడు దేవుడు ఎన్నుకొన్న పరికరము, బబులోను, కనాను యొక్క అష్షూరీయుల అధికారాన్ని నాశనము చేస్తుంది. లోక చరిత్ర దేవుని ఆధీనములో ఉంది మరియు అబ్రహాము సంతానము (అది., రాబోవు మెస్సయ) కనుక ప్రత్యేకించి కనాను విషయంలో జాగురత కలిగి ఉన్నాడు.

▣ **''మిద్యాను దినమున జరిగినట్లు''** 10:26 మరియు న్యాయాధిపతులు 6-8 చూడుము.

**9:5** నిబంధన ప్రజల శత్రువులు ఓడింపబడి, వారి వస్త్రాలు (అది., బూట్లు మరియు అంగీలు) మంటవేసికోడానికి ఇంధనముగా ఉపయోగింపబడుతాయి. ఇది పూర్తి, సంపూర్ణ విజయానికి సాదృశ్యము. అనేక వాక్యభాగాలు అన్యసైన్యాల మిలటరీ ఆయుధాల నాశనాన్ని గురించి చెప్పాయి ఎందుకంటే తన ప్రజలు వారు స్వాధీనపరచుకొన్ని ఆయుధాల మీద కాకుండా, తన ప్రజల యొక్క నమ్మకము మరియు కాపుదల ఆయన యందు మరియు ఆయన వాగ్ధానాల మీద ఉన్నాయి (చూ. కీర్త. 46:9; 76:3; హోషియా 2:18).

మళ్ళీ జయించే దైవిక యోధుడు మళ్ళీ తన ప్రజల కొరకు పోరాడుతున్నాడు. 4వ. వచనము దీనికి సరైన ఉదాహరణ!

**9:6-7** NKJV ఈ రెండు వచనాల తీసిపేసి వేరే పేరాగ్రఫు చేసింది.

6వ. వచనము ప్రత్యేక బాలుడు, ఇమ్మానుయేలును గురించి చెపుతున్నది.

1. **ఆయన భుజముమీద రాజ్యభారముండును**; ప్రత్యేక శిశువు, దావీదు వంశము యొక్క నీతి యొక్క నిరీక్షణ (చూ. 2 సమూ. 7) కనిపించడానికి తిరిగి వస్తున్నాడు
2. ఆయన పేరు (తన దేవుని యొక్క స్వభావ లక్షణము)
   a. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త, ఇది దైవ ప్రణాళికను తెలియజేస్తున్నది, చూ. 14:26,27; 19:17
   b. బలవంతుడైన దేవుడు, చూ. 10:21

c. నిత్యుడగు తండ్రి

d. సమాధానకర్తయగు అధిపతి, **మీకా 5:5**

మొదటి పేరు రెండు వేర్వేరు పేర్లు కావచ్చు, అయితే ఆతరువాత ఉన్న పేర్లు రెండు పదాల కలయికలుగా ఉన్నాయి. అయిదంతలు పేర్లు ఐగుప్తులో ప్రస్తుతము పాటిస్తున్న దానిని ప్రతిబింబిస్తున్నది, ఇక్కడ క్రొత్త ఫరోకు తన అభిషేకసమయంలో ఐదు సింహాసన పేర్లు ఇవ్వబడుతాయి.

ఇక్కడ నాలుగు మిశ్రమ పేర్లు ఉన్నాయి. బహుశా ఇవి రాజుగా అభిషేకించేటప్పుడు శిశువు యొక్క క్రొత పేర్లు కావచ్చు. 7:14 మరియు 8:8-10 లోని ఇమ్మానుయేలు అనుపదము, అలాగే 9:6 లోని ''బలవంతుడైన దేవుడు'' అనే పదము స్వతసిద్ధంగా దైవాన్ని తెలియజేయుట లేదుకాని, ఒక ఆదర్శ రాజును ప్రతిబింబిస్తున్నాయి. దేవుని లక్షణాలను ప్రతిబింబించే పేర్లు నమ్మకంగా దావీదు వంశపు రాజు లక్షణాలుగా ఉన్నాయి. ఈ పేర్లు వీటితో వ్యవహరిస్తున్నాయని మనము గుర్తించుకోవాలి (1) పరిపాలన నిర్వాహణలో, (2) సైనిక బలము, (3) గురు సంబంధిత సంరక్షణ, (4) పరిపాలన యొక్క నాణ్యత. మెస్సయ దైవము కూడా ప్రత్యేకించి కాకపోయినా, దాని. 7:14; యిర్మియా 32:18 లలో చెప్పబడ్డాడు. యెహోవా మానవావతారమెత్తి, మెస్సయగా వస్తాడని యూదులు భావించలేదు ఎందుకంటే ఇశ్రాయేలీయులకు మాత్రమే ప్రత్యేకమైన ఏకదేవత్వము కారణం! యేసు యొక్క దైవత్వము మరియు ఆత్మ యొక్క మూర్తిమంతము ఏకదేవత్వానికి నిజమైన సమస్యలు (అది., నిర్గ. 8:10; 9:14; ద్వితీ. 4:35,39; యెషయా. 40:18,25; 46:5). కేవలం ''ప్రగతిశీలక బయలుపాటు'' ఈ సత్యాన్ని ఉపదేశిస్తుంది (యోహాను 1:1-14; ఫిలిప్పీ. 2:6; హెబ్రీ. 1:2-3). ఒకవేళ క్రొ.ని. సత్యమైతే, అపుడు పా.ని. ఏకదేవత్వము కొంత వ్యత్యాసాన్ని కలిగి ఉందని చెప్పచ్చు (అది., ముగ్గురు నిత్య వ్యక్తుల ప్రత్యక్షలతో ఒక దేవుని భావము). పా.ని. యొక్క అతిశయోక్తి భాష వాస్తవం అయింది! కాని భౌగోళికపరమైన మరియు ఇశ్రాయేలీ జాతిని గురించిన పా.ని. ప్రవచనాల యొక్క వాస్తవ నెరవేర్పులు ''దేశాలను'' కలుపుకొనే విశ్వవ్యాప్తకమైనాయి. 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము. ఆదికాండము 3:15 వచనాలు యోహాను 3:16; 4:42; 1 తిమోతి. 2:4; తీతు 2:11; 2 పేతురు. 3:9; 1 యోహాను 2:1; 4:14 లలో సఫలమై మరియు సంగ్రహించబడ్డాయి.

7వ. వచనము ఆయన పరిపాలనను తెలియజేస్తున్నాయి

1. శాశ్వతమైన మరియు విశ్వవ్యాప్త పరిపాలన (చూ. మీకా 5:4)
2. శాశ్వతమైన మరియు విశ్వవ్యాప్త సమాధానము (చూ. మీకా 5:5a)
3. దావీదు సింహాసనము నుండి పరిపాలించును (చూ. 16:5; 2 సమూయేలు 7)
4. నిరంతరము నీతి న్యాయాలను కాపాడును (ఈ రెండు నామవాచకాలు తరచూ కలిపి వాడబడుతాయి, చూ. 32:16; 33:5; 59:14)
5. యెహోవా యొక్క ఆశ దీని వాస్తవికత యొక్క భరోసా

7వ. వచనము ఖచ్చితంగా ఒక నిత్య పరిపాలనవలె అనిపిస్తున్నది (చూ. దాని. 2:44; 4:3,34; 6:26; 7:13-14,27; యెహె. 37:25; మీకా. 4:7; 5:4; 2 పేతురు 1:11), కాని ఒక పరిమితి చేయబడ్డ వెయ్యేళ్ళపాలన మాత్రమే కాదు (ప్రకటన గ్రంధము మీద నా వాఖ్యానము ''కీలక పరిచయము'' మరియు 20వ. అధ్యాయానికి పరిచయము www.freebiblecommentary.org చూడుము). ఈ వాగ్దానం ఆత్మ యొక్క క్రొత్తయుగము యొక్క భావమై ఉంది! పతనానికి పూర్తిగా మరియు మొత్తంగా వ్యతిరేకము. దేవుని యొక్క ఆదర్శానికి పునఃస్థాపన (అది., ఏదేను వనము యొక్క సహవాసము).

**NASB (సవరించబడిన) వాక్యము: 9:8-12**

**8ప్రభువు యాకోబు విషయమై వర్తమానము పంపగా**

**అది ఇశ్రాయేలువరకు దిగివచ్చియున్నది.**

**9అది ఎఫ్రాయిముకును షోమ్రోను నివాసులకును**

**ప్రజల కందరికి తెలియవలసియున్నది.**

**[10]వారుఇటికలతో కట్టినది పడిపోయెను చెక్కిన రాళ్లతో కట్టుదము రండి;**

**రావికఱ్ఱతో కట్టినది నరకబడెను,**

**వాటికి మారుగా దేవదారు కఱ్ఱను వేయుదము రండని అతిశయపడి గర్వముతో చెప్పుకొనుచున్నారు.**

**[11]యెహోవా వానిమీదికి రెజీనునకు విరోధులైన వారిని హెచ్చించుచు**

**వాని శత్రువులను రేపుచున్నాడు.**

**[12]తూర్పున సిరియాయు పడమట ఫిలిష్తీయులును నోరు తెరచి**

**ఇశ్రాయేలును మింగివేయవలెనని యున్నారు**

**ఈలాగు జరిగినను ఆయన కోపము చల్లారలేదు.**

**ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.**

9:8-12దేవుడు ఉత్తర తెగలకు స్పష్టమైన సందేశాన్ని పంపుతున్నాడు. వారు దానిని విన్నారు మరియు అర్థం చేసికొన్నాడు (చూ. 9a వచనము), అయినా వారి స్పందన అంగీకరింపబడలేదు.

1. వారు గర్వంతో (BDB 144) మరియు అహంకారముతో చెప్పారు (BDB 152)
    a. దేవుని తీర్పు తరువాత వారు తిరిగి కట్టారు, మరింత మెరుగుగా, 10వ. వచనము
    b. దేవుని తీర్పు తరువాత వారు మళ్ళీ నాటారు, మరింత మెరుగుగా, 10వ. వచనము
2. యెహోవా లేచును (BDB 960, KB 1305, *Piel* అసంపూర్ణము) మరియు కదిలించును (BDB 1127, *Pilpel* అసంపూర్ణము, కేలము ఇక్కడ మరియు 19:2లో మాత్రమే)
    a. సిరియా
    b. ఫిలిష్తీయులు
3. అయినా యెహోవా ఇంకా కదిలింపబడ్డాడు (చూ. 12,17,21 వచనాలు)
    a. ఆయన కోపము తగ్గిపోలేదు
    b. ఆయన హస్తము ఇంకా చాపబడి ఉంది

**9:8-9 "ఇశ్రాయేలు. . .ఎఫ్రాయిము. . .సమారియా"** ఈ మూడు పేర్లు క్రీ.పూ. 922 లో చెదిరిపోయిన తరువాత ఉత్తర పది జాతులను తెలుపుతున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 9:13-17**

**[13]అయినను జనులు తమ్ము కొట్టినవానితట్టు తిరుగుట లేదు**

**సైన్యములకధిపతియగు యెహోవాను వెదకరు.**

**[14]కావున యెహోవా ఇశ్రాయేలులోనుండి తలను తోకను**

**తాటికమ్మను రెల్లును ఒక్క దినమున కొట్టివేయును.**

**[15]పెద్దలును ఘనులును తల;**

**కల్లలాడు ప్రవక్తలు తోక.**

**[16]ఈ జనుల నాయకులు త్రోవ తప్పించువారు**

**వారిని వెంబడించువారు వారిచేత మింగివేయబడుదురు.**

**[17]వారందరును భక్తిహీనులును దుర్మార్గులునై యున్నారు**

**ప్రతి నోరు దుర్భాషలాడును**

**కాబట్టి ప్రభువు వారి యౌవనస్థులను చూచి సంతోషింపడు**

**వారిలో తలిదండ్రులు లేనివారియందైనను వారి విధవరాండ్రయందైనను జాలిపడడు.**

**ఈలాగు జరిగినను ఆయన కోపము చల్లారలేదు**

**ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.**

**9:13-17** ఇశ్రాయేలీయుల స్పందన లేకపోవడమే యెహోవా కోపము కొనసాగడానికి కారణము.

1. వారు వెనుతిరిగి రాలేదు (అది., మారుమనస్సు, అక్షరాక్షరం ''తిరుగు'', BDB 996, KB 1427, *Qal* పరిపూర్ణము)
2. వారు సైన్యములకధిపతియగు యెహోవాను వెదకుటలేదు (BDB 205, KB 233, *Qal* సంపూర్ణము)

కాబట్టి, వారు పూర్తిగా (తల [''పెద్దలు''] మరియు తోక [ప్రవక్తలు] కత్తిరింపబడ్డారు) నాశనము చేయబడ్డారు! వారు ప్రజలను తప్పుదారిలో నడిపించుచున్నారు, కాబట్టి వారు తారుమారులో ఉన్నారు (అసలు అర్థం. ''పైపై జ్ఞానము,'' BDB 118, KB 134, *Pual* అసమాపక క్రియ). ఈ రకమైన నాయకుని యేసు మత్తయి 15:14; 23:16,24 లో సూచించాడు. మీ వెలుగు చీకటిగా మారినప్పుడు, మీ చీకటి ఎంత గొప్పదో కదా! ఆయనకు దాని మీద ఏ మాత్రము జాలి లేదు (NRSV, MT, ''దానిమీద ఆనందించుట'')

1. యౌవ్వనస్తులు (17వ. వచనము)
2. అనాథులు (17వ. వచనము)
3. విధవరాండ్రు (17వ. వచనము)

సహజంగా యెహోవా వీటిని అడ్డుకొంటారు (అది., ద్వితీ. 10:18), అయితే ఇక్కడ వారు ఇతర తిరుగుబాటు చేస్తున్న దేవుని ప్రజలతో పాటు తీర్పుకు లోనవుతున్నారు!

ఎందుకంటే వారందరూ

1. దైవభీతిలేదు (BDB 338)
2. చెడుచేయువారు (BDB 949, KB 1269, *Hiphil* అసమాపక క్రియ)
3. బుద్ధిలేని మాటలు మాట్లాడుతున్నారు (BDB 615)

8-12 వచనాలు 12c,d; 17e,f మరియు 21c,d లలో పలుమార్లు వస్తున్న వచనము ద్వారా ఐక్యపరచబడింది. ఇంకా వాక్యము 10:4 లో కూడా కొనసాగుటను గమనించగలరు, ఇక్కడ ఈ వాక్యము మళ్ళీ చెప్పబడింది. ఎక్కువ అధ్యాయం మరియు వచన విభజనల మీద ఆధారపడే విషయంలో జాగ్రత్త వహించగలరు. అవి అసలు కావు, దైవప్రేరితాలు కావు!

**9:16**

| | |
|---|---|
| **NASB** | **''తారుమారు చేయబడ్డారు''** |
| **NKJV** | **''నాశనము చేయబడ్డారు''** |
| **NRSV** | **''తారుమారులో ఉంచబడ్డారు''** |
| **TEV** | **''వారిని పూర్తిగా తారుమారుచేశారు''** |
| **NJB** | **''మింగివేయబడ్డారు''** |
| **LXX** | **''వారిని కబళించుము''** |
| **Peshtta** | **''తక్కువ చేయబడుటకు''** |

**REB** **''చుట్టుముట్టబడుట''**

ఈ హెబ్రీ మూలపదానికి (BDB 118, KB 134) ప్రధానంగా ''కిందికి మ్రింగివేయుట'', ''మింగివేయుట'', అనే అర్థాలు ఉన్నాయి (చూ. 25:7,8; 28:4; 49:19), కాని ఇక్కడ వేరే మూలార్థాలుకూడా ఉండే వీలుంది

1. ప్రకటించుటకు (KB 135 II, చూ. సామె. 19:28)
2. మితిమీరిన ద్రాక్షాతో (NASB) తారుమారు చేయుటకు (KB 135 III, చూ. 3:12; 19:3; 28:7)

''తారుమారు'' అనేది సమాంతరతకు సరిగ్గా సరిపోతుంది! గుర్తుంచుకోండి, సందర్భము, సందర్భము, సందర్భము అర్థాన్ని నిర్ణయిస్తుంది, నిఘంటువులు కావు!

**9:17 "వారిలో తలిదండ్రులు లేనివారియందైనను వారి విధవరాండ్రయందైనను జాలిపడడు"** దేవుడు వెనుకకు తిరుగుటకు ఇది తిరుగులేని చిహ్నము. ఇది ద్వితీయోపదేశకాండములోని దేవుని వాగ్దానాలకు సరిగ్గా వ్యతిరేకముగా ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 9:18-21**

**[18]భక్తిహీనత అగ్నివలె మండుచున్నది**
**అది గచ్చపొదలను బలురక్కసి చెట్లను కాల్చి**
**అడవి పొదలలో రాజును**
**అవి దట్టమైన పొగవలె చుట్టుకొనుచు పైకి ఎగయును.**
**[19]సైన్యముల కధిపతియగు యెహోవా ఉగ్రతవలన దేశము కాలిపోయెను.**
**జనులును అగ్నికి కట్టెలవలె నున్నారు**
**వారిలో ఒకనినొకడు కరుణింపడు.**
**[20]కుడిప్రక్కన ఉన్నదాని పట్టుకొందురు**
**గాని ఇంకను ఆకలిగొని యుందురు;**
**ఎడమప్రక్కన ఉన్నదాని భక్షించుదురు గాని ఇంకను తృప్తిపొందక యుందురు**
**వారిలో ప్రతివాడు తన బాహువును భక్షించును**
**[21]మనష్షే ఎఫ్రాయిమును ఎఫ్రాయిము మనష్షేను భక్షించును**
**వీరిద్దరు ఏకీభవించి యూదామీద పడుదురు.**
**ఈలాగు జరిగినను ఆయన కోపము చల్లారలేదు**
**ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.**

**9:18-21** ఈ వచనాలు ఉత్తర తెగల మీద యెహోవా యొక్క తీర్పును తెలియజేస్తున్నాయి. తీర్పు ఒక అగ్నివలె చెప్పబడి అది దేశాలను కాల్చివేయుచున్నది. 1:31 లోని ప్రత్యేక అంశము: అగ్ని చూడుము. చివరికి ప్రజలే అగ్నికి ఇందనమైనారు!

చెడుజనులు ఇలా చెప్పబడ్డారు

1. తన సహోదరుని ఎవడును విడిచిపెట్టడు
2. దొంగిలిస్తారు కాని ఇంకా ఆకలిగానే ఉంటారు
3. తింటారు కానీ ఇంకా తృప్తిపడరు (చివరికి వారి సొంత శరీరాలను కూడా, చూ. యిర్మియా 19:9; Targums దీనిని ''తోటి'' అని తర్జుమా చేసింది మరియు JPSOA లో ''వారి సొంత సజాతిని'' అని ఉంది)

దేవుని నిబంధన ప్రజలు ఒకనికి మరొకడు విరోధముగా ఉన్నారు!

**9:18 "భక్తిహీనత అగ్నివలె మండుచున్నది"** అగ్ని అనే పదము సానుకూలంగాను లేక వ్యతిరేకంగాను ఉపయోగించబడడం ఆసక్తికరంగా ఉంది.

1. ఇక్కడ వ్యతిరేకంగా ఉపయోగింపబడింది (భక్తిహీనత)
2. 62:1, సానుకూల పదం (రక్షణ)

సందర్భము, సందర్భము, సందర్భము అర్థాన్ని నిర్ణయిస్తుంది. బైబిలుపరమైన పదాల యొక్క సరిపెట్టుకొనే నిర్వచనాల విషయమై జాగ్రత్తపడుడి!

# యెషయా 10

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| అష్షూరు దేవుని యొక్క పరికరము | సమరియా యొక్క శిక్ష (9:8-10-4) | ఎఫ్రాయిము తీర్పు యూదాకు ఒక పాఠము (9:8-10:4) | ఇశ్రాయేలును ప్రభువు శిక్షించును (9:8-10:4) | ఉత్తర రాజ్యము యొక్క దైవపరీక్ష (9:7-10:4) |
| 10:1-4 | 10:1-4 | 10:1-4 | 10:1-4 | 10:1-4 |
| (1-4) | (1-4) | (1-4) | | |
| | అహంకారియైన అష్షూరుకు కూడా తీర్పు | అయ్యో, అష్షూరు | అష్షూరు చక్రవర్తి దేవునికి పరికరము వలె | అష్షూరు రాజుకు విరోధంగా |
| 10:5-11 | 10:5-11 | 10:5-11 | 10:5-6 | 10:5-11 |
| (5-11) | (5-11) | (5-11) | | (5-11) |
| | | | 10:7-11 | |
| 10:12-14 | 10:12-14 | 10:12-14 | 10:12 | 10:12-14 |
| (13:14) | (13:14) | (13:14) | 10:13-14 | (13:14) |
| 10:15-19 | 10:15-19 | 10:15-19 | 10:15 | 10:15-19 |
| (15-19) | (15-19) | (15-19) | | (15-19) |
| | | | 10:16-19 | |
| శేషించినవారు తిరిగి వచ్చెదరు | తిరిగి వస్తున్న శేషించిన ఇశ్రాయేలు | కేవలము శేషించన వారు మాత్రమే తిరిగివచ్చుట | కొంతమంది మాత్రము తిరగి వచ్చెదరు | శేషించిన కొంతమంది |
| 10:21-23 | 10:21-23 | 10:21-23 | 10:21-23 | 10:21-23 |
| | (20-23) | | | (20-23) |
| (21-22) | | | | |
| | | వాగ్దాన దైవవాక్కు | ప్రభువు అష్షూరును శిక్షిస్తాడు | దేవునియందు నమ్మిక |
| 10:24-27 | 10:24-27 | 10:24-27a | 10:24-27 | 10:24-27 |
| | | | | (24b-27) |
| | (27) | అష్షూరీయుల చేరిక | | |
| | | 10:27b-32 (27b-32) | దండెత్తువారి దాడులు | దాడి |
| 10:28-32 | 10:28-32 | యెహోవా, ఆటవికుడు, అష్షూరును నరికివేయును | 10:28-32 | 10:28-34 |
| (28-32) | (28-32) | | | (28-34) |
| 10:33-34 | 10:33-34 | 10:33-34 | 10:33-34 | |
| (33-34) | (33-34) | (33-34) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 10:1-4**

**[1]విధవరాండ్రు తమకు దోపుడుసొమ్ముగా ఉండవలెననియు**
**[2]తలిదండ్రులులేనివారిని కొల్ల పెట్టుకొనవలెననియు కోరి**
**న్యాయవిమర్శ జరిగింపకుండ దరిద్రులను తొలగించుటకును**
**నా ప్రజలలోని బీదల న్యాయమును తప్పించుటకును**
**అన్యాయపు విధులను విధించువారికిని బాధకరమైన శాసనములను వ్రాయించువారికిని శ్రమ.**
**[3]దర్శనదినమున దూరమునుండి వచ్చు ప్రళయదినమున మీరేమి చేయుదురు?**
**సహాయమునొందుటకు ఎవరియొద్దకు పారిపోవుదురు?**
**మీ ఐశ్వర్యమును ఎక్కడ దాచుకొందురు?**
**[4]వారు చెరపట్టబడినవారి క్రింద దాగుకొనుచున్నారు**
**హతులైనవారి క్రింద కూలుచున్నారు**
**ఈలాగు జరిగినను యెహోవా కోపము చల్లారలేదు**
**ఆయన బాహువు ఇంకను చాపబడియున్నది.**

**10:1 "శ్రమ"** ఈ ఆశ్చర్యార్థకం (BDB 222) యెషయా (మరియు యిర్మియా) లోతరచూ ఉపయోగించబడింది. ఇది ఇలా తర్జుమా చేయబడింది (NASB 1995 సవరించిన)

1. ''ఇంకాకూడా'', 1:4; 17:12
2. ''అయ్యో,'' 1:24
3. ''శ్రమ,'' 5:8,11,18,20,21,22; 10:1,5; 18:1; 28:1; 29:1,5; 30:1; 31:1; 33:1; 45:9,10; 55:1 (అది., దైవవాక్కులు)
4. ''ఓయి,''55:1; 10:5 కూడా కాగల వీలుంది

ఇది కోపము మరియు బాధ లేక ఒక నోటీసును తెలియజేస్తున్నది (అది., పైన #4). ఇక్కడ మరొక ఆశ్చర్యార్థకం ఉంది (BDB 17), ఇది మామూలుగా ''శ్రమ'' గా తర్జుమా చేయబడింది, ఇది బాధ లేక విచారాన్ని తెలియజేస్తుంది (చూ. 3:9,11; 6:5; 24:16 మరియు యిర్మియాలో 8 సార్లు).

▣ 1a మరియు b యొక్క సమాంతరాలు పౌరనాయకులు (అది., ఎవరైతే చెడు శాసనాలను విధిస్తారో వారు) మరియు న్యాయాధిపతులు (ఎవరైతే ఎప్పుడూ అన్యాయమైన నిర్ణయాలను చెపుతారో వారు, చూ. 5:23) ఒకటిగా కలిపాయి. ఇశ్రాయేలీ నాయకత్వం బుద్ధిపూర్వకంగానే పేదలు, సామాజికంగా వెలివేయబడినవారు, సమాజములో పలుకుబడిలేని ప్రజలను గురించి శ్రద్ధ తీసికొనే విషయమైన మోషే నిబంధనను ఉల్లంఘించారు (చూ. వ. 2; 1:17,23; 3:14,15; 11:4; ద్వితీ. 16:19; 24:17; 27:19; సామె. 17:23; 18:5; ఆమోసు 4:1; 5:12).

**10:2** విషయాలు తల్లక్రిందులైనాయి, ఎవరినైతే యెహోవా కాపాడాలని చూశాడో (అది., విధవరాండ్రు మరియు దిక్కలేనివారు) కొల్లగొట్టబడ్డారు, దోచుకోబడ్డారు!

**10:3** ఈ దోపిడిదారుల తలరాత విషయంలో అనేక వరుస ప్రశ్నలు తలెత్తున్నాయి! ఒక దినము, అది తాత్కాలికంగానో లేక అంత్యకాలములోనో, సృష్టికర్త, తన పోలికలో మరియు స్వరూపములో సృష్టించిన జీవరాసులన్నిటిని పిలిచి, వారికి ఇచ్చిన జీవితం అనే బహుమానము యొక్క గృహనిర్వాహత్వము విషయమై లెక్క అప్పజెప్పమని అడుగుతాడు (చూ. 4వ. వచనము). యెహోవా ఒక నీతి, న్యాయము, కనికరము గల దేవుడు, తన నిబంధన ప్రజలలో సహితం ఇవే ఉండాలని ఆశిస్తాడు, ఎందుకంటే వీరిద్వారా ''అన్యులు'' తనను తెలిసికొని, తన దగ్గరకు రావాలని కోరుకొంటాడు! ఇశ్రాయేలు తప్పుడు సందేశాన్ని పంపుతున్నారు!

**10:4 "ఆయన బాహువు ఇంకను చాపబడి ఉన్నది"** ఈ సాహిత్య భాగంలో ఇది పలుమార్లు వస్తున్న వచనము (చూ. 9:12,17,21). ఇది దేవుని కఠినమైన తీర్పును తెలియపర్చడానికి ఒక మానవీకరణ (6:1లోని ప్రత్యేక అంశము చూడుము) విధానము.

**NASB (సవరించబడిన) వాక్యము: 10:5-11**

**5 అష్షూరీయులకు శ్రమ**
**వారు నా కోపమునకు సాధనమైన దండము నా దుడ్డుకఱ్ఱ నా ఉగ్రత వారిచేతిలో ఉన్నది.**
**6 భక్తిహీనులగు జనములమీదికి నేను వారిని పంపెదను**
**దోపుడుసొమ్ము దోచుకొనుటకును**
**కొల్లపెట్టుటకును వీధులను త్రొక్కించుటకును**
**నా ఉగ్రతకు పాత్రులగు జనులనుగూర్చి వారి కాజ్ఞాపించెదను.**
**7 అయితే అతడు ఆలాగనుకొనడు అది అతని ఆలోచనకాదు;**
**నాశనము చేయవలెననియు**
**చాల జనములను నిర్మూలము చేయవలెననియు**
**అతని ఆలోచన.**
**8 అతడిట్లనుకొనుచున్నాడు నా యధిపతులందరు మహారాజులు కారా?**
**9 కల్నో కర్కెమీషువలె నుండలేదా?**
**హమాతు అర్పాదువలె నుండలేదా?**
**షోమ్రోను దమస్కువలె నుండలేదా?**
**10 విగ్రహములను పూజించు రాజ్యములు నా చేతికి చిక్కినవి గదా?**
**వాటి విగ్రహములు యెరూషలేము షోమ్రోనుల విగ్రహములకంటె ఎక్కువైనవి గదా?**
**11 షోమ్రోనునకును దాని విగ్రహములకును నేను చేసినట్లు**
**యెరూషలేమునకును దాని విగ్రహములకును చేయక పోదునా అనెను.**

**10:5-19** అష్షూరు దేశము మీద దేవుని యొక్క చర్య మీద ఉన్న సాహిత్య భాగము ఇది. ఇది ఒక అతి క్రూరమైన ANE అధికారము. చెరపట్టబడిన ప్రజల గుంపుల పట్ల అతిదారుణం ఇది. దేవుడు దైవభీతిలేని అన్య రాజ్యాలను తన ఉద్దేశాన్ని నెరవేర్చుడాడనికి ఉపయోగించుకొంటాడు (చూ. హబ. 1:12-17 లాగా 5b; 6b వచనాలు బబులోనీయుల బహిష్కరణను ఉపయోగించుకోమని దేవుని అడిగినట్లు). దేవుని తన ఇచ్చినదానిని చేయడానికి చెడును ఉపయోగించుకొంటాడు! ఆయన వారిని అలా చేయలేదు (అది., సాతాను, దయ్యాలు, పడిపోయిన దూతలు, దుష్ట నాయకులు) కాని మరింత మంచి కోసం వారిని నడిపిస్తాడు (చూ. యోబు 12:23; కీర్త.47:7-8; 66:7; దాని. 2:21; అ.కా. 17:26, అది., ఆయన విశ్వజనీన విమోచన ప్రణాళిక, 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము).

ఏదిఏమైనా, దుష్టులు వారి క్రియలను బట్టి ఫలితాలను అనుభవిస్తారు. ఒక నాటికి వారు కూడా తీర్పుతీర్చబడుతారు (చూ. ద్వితీ. 32:34-43; యెషయా. 14:24-27; 30:27-33; 31:5-9). అష్షూరు ఇతరులకు ఏమి చేసిందో, బబులోని (చూ. 13:5) దానికి అది చేస్తుంది!

**10:5 "అష్షూరీయులకు శ్రమ వారు నా కోపమునకు సాధనమైన దండము నా దుడ్డుకఱ్ఱ నా ఉగ్రత వారిచేతిలో ఉన్నది"** తన తిరుగుబాటు ప్రజలను శిక్షించడానికి అతిక్రూరమైన అష్షూరు దేవుని ఒక సాధనమై ఉంది (చూ. 7:17; 8:7). ఏదిఏమైనా, వారి క్రియలకు వారే బాధ్యత వహించాలి (చూ. 10:24-27). అష్షూరు యొక్క గర్వాన్ని 8-11,12 లో చూడుగలము.

**10:6 "భక్తిహీనులగు జనములు. . . నా ఉగ్రతకు పాత్రులగు జనులు"** అయ్యో, ఇది ఇశ్రాయేలీయ జాతిని గురించి సూచిస్తున్నదా (చూ. 9:17,19)! ఇదే వచనము 19:17; 32:6 లో ఇశ్రాయేలు కొరకు ఉపయోగింపబడింది. ఏమి వక్రోతి, నిబంధన ప్రజలు ''భక్తిహీనులు'' అని పిలువబడి, నీతి విషయంలో ''భక్తిహీనులు'' అయిన అష్షూరుతో సమానము చేయబడింది!

▣ **"దోపుడుసొమ్ము దోచుకొనుటకును కొల్లపెట్టుటకును"** 21వ.వచనము వలె, ''శేషించినవారు తిరిగి వచ్చెదరు'', యెషయా యొక్క మొదటి కుమారుని పేరును ప్రతిబింబిస్తున్నది (చూ. 7:3), ఇది తన రెండువ కుమారుని సాంకేతిక పేరును ప్రతిబింబిస్తున్నది (చూ. 8:1,3).

**10:7 "అయితే అతడు ఆలాగనుకొనడు అది అతని ఆలోచనకాదు"** యెహోవా తన ఉద్దేశాల కొరకు తన కార్యాలను నడిపిస్తున్నాడని అష్షూరుకు తెలియదు. అష్షూరు కేవలము మరిన్ని దాడులు చేయబడానికి మాత్రమే ఉంది.

ఇశ్రాయేలుకు విరోధంగా అష్షూరు రాజుపట్ల దేవుని సంకల్పము ఈ కింది వరుస *Qal* భావరూపక నిర్మాణాలలో బయలుపరచబడ్డాయి.

1. దోచుకొనుము (BDB 1021, KB 1531)
2. కొల్లగొట్టుము (BDB 102, KB 117)
3. త్రొక్కించుము (క్రియపరమైన BDB 962, KB 1321, నామవాచకము BDB 942)

అష్షూరు రాజు యొక్క ఉద్దేశము 7c,d వచనాలలో రెండు *Hiphil* భావరూపక నిర్మాణాలలో చెప్పబడ్డాయి.

1. నాశనము చేయుటకు (BDB 1029, KB 1552)
2. నిర్మూలము చేయుటకు (BDB 503, KB 500)

**10:8-11** అష్షూరు రాజు యొక్క అలోచనలు (అది., ''డంబాలు'', TEV) ఈ కింది వచనాలలో బయలుపరచబడ్డాయి

1. తన యధిపతులందరు మహారాజులు (NRSV, TEV, NJB, REB, Peshitta), **v. 8**
2. తన (Tiglath-Pileser II లేక క్రీ. పూ. 701 లోని సన్హెరీబు కావచ్చు) సైన్యము అనేక ఇతర ఎఫ్రా ఆవలి పట్టణాలు మరియు దేశాలను, వారి దేవుళ్లతో పాటు ఓడించాయి, 9వ. వచనము

a. కల్నో (లేక కాల్నే) ఉత్తర సిరియాలోని పట్టణము (చూ. ఆమోసు 6:2) క్రీ.పూ. 742లో చేతికి చిక్కింది (ఈ తారీఖు కాలాలన్ని కేవలం అంచనా వేయబడినవి మాత్రమే)

b. కార్చేమిషు, ఎఫ్రాటీ యొక్క ప్రధానకేంద్రము దగ్గర ఉన్న హిత్తీయుల యొక్క ప్రధాన పట్టణము, క్రీ. పూ. 738లో అష్షూరీయులతో పొత్తు కుదుర్చుకొంది.

c. హమాతు, ఓరంటసు నది మీద ఉన్న ఇశ్రాయేలీయుల ఉత్తర సరిహద్దు మీద ఉన్న పట్టణము, క్రీ. పూ. 738 లో చేతికి చిక్కింది

d. అర్పాదు, సిరియా వాయవ్యలోని పట్టణము, క్రీ.పూ. 741లో చేతికి చిక్కింది

e. సమరియా (ఇశ్రాయేలు ముఖ్యపట్టణము) క్రీ.పూ. 722 లో సర్గోను II చేతికి చక్కింది

f. దమస్కు (సిరియా ముఖ్యపట్టణము) క్రీ. పూ. 732 లో చేతికి చిక్కింది

3. 11వ. వచనములో సమరియా దొరికినట్లే, ఆయన యెరూషలేమును మరియు దాని ''విగ్రహాలు''ను నాశనము చేయడానికి బెదిరించాడు. ఆయనకు ''విగ్రహాలు''కు (చూ. 2:8) మరియు యెహోవా యొక్క సత్యఆరాధనకు మధ్య ఉన్న వ్యత్యాసమేమిటో తెలియదు.

అష్షూరీయుల దాడిని గురించి చెప్పన దాని మీద ఒక మాట. ANE యొక్క మార్గములో పరంపరాగత దాడులును అనుసరిస్తున్న స్థలాల పేర్లు మెసొపొటేమియా సామ్రాజ్యము నుండి ఉన్నాయి. ఎడారి ఉన్నదాని వలన, వారు ఎఫ్రా నది గుండా దక్షణవైపుగా కోస్తా మైదానములోని వెళ్ళాలి. ఏ అష్షూరీయుల దాడి సెన్నసరిబు కారణాన్న సమస్యాత్మకంగా మారిందో చెప్పడం కష్టము, ఆయన యెరూషలేమును ముట్టడించడానికి వచ్చాడు, నిజానికి ఆయన క్రీ. పూ. 701 లో పట్టణ దక్షణ వైపునుండి వచ్చాడు. చెప్పబడిన లొంగిపోయిన పట్టణాలు Tiglath-Pileser III (అది., Pul) పరిపాలనలో జరిగింది. కాబట్టి మార్గము ఉత్తర ముట్టడిదారుడ వలె చెప్పబడుతున్నది ''ఊహాజనితము'' అని నేను భావిస్తున్నాను.

**10:11 "విగ్రహములు"** ఇది ఒక అసక్తికరమైన పదము (BDB 47). దీని అసలు అర్థము తెలియదు, కాని ఇది *Elohim* వలె పలకబడుతున్నది, అందుచేత పండితులు ఇది బలహీన మరియు ఉనికిలో లేని విగ్రహాలను సూచిస్తున్నదని భావించారు (చూ. NIDOTTE, వా. 1, పే. 411). ఏకదేవత్వము ఇశ్రాయేలీయుల విశ్వాసము యొక్క ప్రత్యేకత. అనేక ఆత్మలు ఉన్నాయి కాని నిజమైన దేవుడు ఒక్కడే (చూ. ద్వితీ. 4:35,39; 6:8; 32:39; యెషయా. 43:9-11; 45:21-22; యిర్మీయా. 2:11; 5:7,10; రోమా. 3:30; 1 కొరింథీ. 8:4,6; 1 తిమోతి 2:5; యాకోబు 2:19). విగ్రహాలు పేటిని సూచించవు, కేవలం అవి పతన మానవుల అబద్ధ నిరీక్షణలు మరియు భయాలు(మూఢనమ్మకాలు), వారు భౌతికాల కంటె మించినవి ఏవో వాస్తవాలు ఉన్నాయని అనుకొంటున్నారు, అయితే ఆత్మసంబంధ సత్యాన్ని అవగాహన చేసికొనలేక పోతున్నారు (అది., బయలుపాటు).

**NASB (సవరించబడిన) వాక్యము: 10:12-14**

**12 కావున సీయోను కొండమీదను యెరూషలేము మీదను ప్రభువు తన కార్యమంతయు నెరవేర్చిన తరువాత నేను అష్షూరురాజుయొక్క హృదయగర్వమువలని ఫలమునుబట్టియు అతని కన్నుల అహంకారపు చూపులనుబట్టియు అతని శిక్షింతును.**

**13 అతడు నేను వివేకిని**
**నా బాహుబలముచేతను నాబుద్ధిచేతను ఆలాగుచేసితిని**
**నేను జనముల సరిహద్దులను మార్చి**
**వారి ఖజానాలను దోచుకొంటిని**
**మహా బలిష్ఠుడనై సింహాసనాసీనులను త్రోసివేసితిని**

[14]పక్షిగూటిలో ఒకడు చెయ్యివేసినట్టు జనముల ఆస్తి నా చేత చిక్కెను.
ఒకడు విడువబడిన గుడ్లను ఏరుకొనునప్పుడు
రెక్కను ఆడించునదియైనను నోరు తెరచునదియైనను కిచకిచలాడునదియైనను లేకపోవునట్లు
నిరభ్యంతరముగా నేను సర్వలోకమును ఏరుకొను చున్నానని అనుకొనును.

**10:12-14** అష్షూరు మరియు దాని విజయాలను యెహోవా తన ఆధీనములో ఉంచుకొని ఉన్నానని చెపుతున్నాడు. ఈ కింది వాటిని బట్టి అష్షూరు రాజుకు ఆయన తీర్పు తీర్చును (12వ. వచనము)

1. హృదయగర్వము
2. తన కన్నుల అహంకారము

అష్షూరీయుల రాజు యొక్క గర్వము సొంత స్తుతి (12-14 వచనాలు) శీర్షికలలో చూపబడింది, ఇది సరిగ్గా ఆ కాలములోని అష్షూరీయుల దస్తావేజులలో ఉన్నట్లే ఉంది (*The IVP Bible Background Commentary OT* [ది IVP బైబిలు బాక్ర్గౌండ్ కామెంటరీ పా.ని ], పే. 599 చూడుము)

1. నా బాహుబలము చేత
2. నా వివేకము చేత

ఒకడు పక్షిగూడును దొంగిలించినట్లు, ఆయన యూఫ్రాటీసు దక్షిణ ఒడ్డు మీద ఉన్న దేశాలను దోచుకొన్నాడు!

**10:13**
**NASB** **''పరాక్రమశాలి వలె''**
**NKJV** **''సాహసముగల వాని వలె''**
**NRSV, TEV, REB** **''ఎద్దు వలె''**
**NJB** **''హీరోవలె''**

విశేషణము యొక్క (BDB 7) ప్రధాన అర్థము ''బలమైన'' వీటిని సూచిస్తున్నది

1. బలమైన/సాహసముగల మనిషి, యోబు 24:22; 34:20; యిర్మియా. 46:15; విలా. 1:15
2. పట్టుదలగల మనస్సు, యెషయా 46:12
3. దూతలు, కీర్త. 78:25
4. జంతువులు
   a. ఎద్దులు, యెషయా 10:13 బహుశా ఎద్దును సూచించవచ్చు ఎందుకంటే అష్షూరుకు రెక్కలున్న ఎద్దు గుర్తుగా ఉంది (అది., అష్షూరు ముఖద్వారానికి ఇరువైపుల, చూ. కీర్త. 22:13; 68:30; యెషయా. 34:7)
   b. గుఱ్ఱాలు, న్యాయా. 5:22; యిర్మియా 8:16; 47:3; 50:11

**10:14** బైబిలు తరచుగా దేవుని యొక్క కాపుదల మరియు జాగురతకు పక్షిని సాదృశ్యముగా చెపుతున్నది (చూ. నిర్గ. 19:4; ద్వితీ. 32:11; రూతు 2:12; యెషయా. 31:5; మత్తయి. 23:37; లూకా 13:34), అయితే ఇక్కడ ఇది తల్లక్రిందులైంది! దేవుడు తన కాపుదలను తీసివేశాడు!

## NASB (సవరించబడిన) వాక్యము: 10:15-19

[15]గొడ్డలి తనతో నరుకువాని చూచి అతిశయపడునా?
రంపము తనతో కోయువానిమీద పొగడుకొనునా?

**కోల తన్నెత్తువానిని ఆడించినట్లును దండము కఱ్ఱకానివానిని ఎత్తినట్లును ఉండును గదా?**

**[16]ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా బలిసిన అష్షూరీయులమీదికి క్షయరోగము పంపును**

**వారిక్రింద అగ్నిజ్వాలలుగల కొరవికట్టి రాజును.**

**[17]ఇశ్రాయేలుయొక్క వెలుగు అగ్నియును అతని పరిశుద్ధ దేవుడు జ్వాలయునగును;**

**అది అష్షూరుయొక్క బలురక్కసిచెట్లకును గచ్చ పొదలకును అంటుకొని ఒక్కదినమున వాటిని మింగివేయును.**

**[18]ఒకడు వ్యాధిగ్రస్తుడై క్షీణించిపోవునట్లుగా**

**శరీర ప్రాణములతోకూడ అతని అడవికిని అతని ఫలభరితమైన పొలములకును కలిగిన మహిమను అది నాశనము చేయును.**

**[19]అతని అడవిచెట్ల శేషము కొంచెమగును**

**బాలుడు వాటిని లెక్క పెట్టవచ్చును.**

**10:15-19** యెహోవా అహంకారముగల అష్షూరు రాజును ప్రశ్నలు అడగడం ద్వారా స్పందించాడు.

1. గొడ్డలికి శక్తి ఉందా లేక గొడ్డలి ఉపయోగించువానిలో శక్తి ఉందా?
2. రంపములో శక్తి ఉందా లేక రంపముతో కోయువానికి శక్తి ఉందా?
3. దుడ్డుకర్రలో శక్తి ఉందా లేక దుడ్డుకర్రను ఊపువానిలో శక్తి ఉందా?
4. రాజదండములో శక్తి ఉందా లేక రాజదండము పైకెత్తువానిలో శక్తి ఉందా?

యెహోవా ఆయనను మరియు తన సైన్యాన్ని తీర్పుతీర్చుతాడు (17వ. వచనము). ఇది (1) Tiglath-Pileser III లేక (2) ప్రత్యేకించి సన్హెరీబు (క్రీ.పూ. 701) లను సూచిస్తున్నది, వీరు యెషయా 36-38; 2 రాజులు. 18:17-21:11; 2 దిన. 32:9-24లలో ప్రస్తావించబడ్డారు, అష్షూరురాజు మరియు తన మిలటరీ నాయకుల గర్వానికి ప్రతిస్పందనగా యెరూషలేము గోడలకు ముందు 185,000 సైనికులు మరణించారు (#2 సరిగా సరిపోతుంది, కాని ఇది Tiglath-Pileser III సమరియాను ఆక్రమించిన తరువాత శతాబ్దాలు గడిచిన తరువాత కాని ఇది జరగలేదు). ఇశ్రాయేలు దేవునికి మరియు అన్యుల విగ్రహాలకు మధ్య తేడా ఉంది!

**10:16** చరిత్రను యెహోవా తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. ఇది ఏకదేవత్వము యొక్క ప్రధాన పూర్వసిద్ధాంతము ఒక దేవునితో కలపబడింది. ఆయన తన సృష్టిలో ఉన్నాడు, పనిచేస్తున్నాడు. పా.ని. లో కారణత్వము అంతా యెహోవాకే ఆపాదింపబడింది (చూ. ద్వితీ. 32:29; యోబు 5:18; యెషయా. 45:7; హోషియా. 6:1; ఆమోసే 3:6). ఇది ఏకదేవత్వాన్ని నొక్కి చెప్పడానికి ఒక విధానమై ఉంది. సరిగ్గా ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఆయన కార్యము చేస్తాడో తెలియదు, అయితే ఇక్కడ

1. ఒక నిత్య విమోచన ప్రణాళిక
2. ఒక నిబంధన ప్రజలు
3. ఒక రాబోవు మెస్సయ
4. ‘‘అన్యుల’’ కొరకు ఒక హృదయము

చరిత్ర ఒక చక్రీయము కాదు, ఇది ఒక లక్ష్యాత్మకవాదం!

**10:17** వెలుగు (9:2 లోని నోట్ చూడుము) మరియు అగ్ని దేవునికి చిహ్నలు (చూ. 9:19; 29:6; 30:27; 31:9; 33:11-12,14). 1:31 లోని ప్రత్యేక అంశము: అగ్ని చూడుము.

**10:18 ''శరీరప్రాణములు''** మానవాళి భౌతిక అంశము మరియు ప్రాణధారము రెండూ కలిగి ఉన్నాడు. మనము, మానవులముగా ఈ భూమి మీద జీవితానికి సిద్ధపడాలి మరియు అలాగే శరీరములేని దేవునితో సహవాసానికి సిద్ధపడాలి! మనము శాశ్వత జీవరాసులమై ఉండి, భూమి మీద జీవితాన్ని జంతువులతో పంచుకొంటున్నాము!

> **NASB (సవరించబడిన) వాక్యము: 10:20-23**
>
> **[20]ఆ దినమున ఇశ్రాయేలు శేషమును యాకోబు కుటుంబికులలో తప్పించుకొనినవారును తమ్మును హతము చేసినవానిని ఇకను ఆశ్రయింపక సత్యమునుబట్టి ఇశ్రాయేలీయుల పరిశుద్ధదేవుడైన యెహోవాను నిజముగా ఆశ్రయించెదరు.**
>
> **[21]శేషము తిరుగును, యాకోబు శేషము బలవంతుడగు దేవునివైపు తిరుగును.**
>
> **[22]నీ జనులైన ఇశ్రాయేలు సముద్రపు ఇసుకవలె ఉండి నను దానిలో శేషమే తిరుగును,**
> **సమూలనాశనము నిర్ణయింపబడెను.**
> **నీతి ప్రవాహమువలె వచ్చును**
>
> **[23]ఏలయనగా తాను నిర్ణయించిన సమూలనాశనము ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా సర్వలోకమున కలుగజేయును.**

**10:20-23** ఈ పేరాగ్రాఫు రెండు సిద్ధాంత సత్యాల మీద గురి ఉంచింది

1. అబ్రహాము సంతానముతో తన సంకల్పాన్ని పూర్తిచేయుటకు శేషించిన విశ్వాసులను (''నిజంగా యెహోవా మీద ఆధారపడిన వారు'' BDB 1043, KB 1612, *Niphal* సంపూర్ణము) యెహోవా కాపాడి, పునరుద్ధరిస్తాడు.
2. ''ఆ దినమున'' అనేది విమోచన దినమును సూచిస్తున్నది. ఈ వాగ్ధానము పర్షియా లేక మెక్కాబీసు లేక అంత్యకాలములో ఎక్కడ నెరవేరుతుందో ఎవరికి రూఢిగా తెలియదు. ఈ గ్రంధములోని ప్రవచ సాహిత్యరకాలను మరియు అంత్య ముగింపులను అర్థము చేసికొనుటకు బాగా సహాయపడిన పుస్తకము D. Brent Sandy, *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic* (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హూక్స్: రిథింకింగ్ ది లాగ్వేంజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రోఫెసీ అండ్ అపోకలిప్టిక్).

**10:20 ''తమ్మును హతము చేసినవానిని ఇకను ఆశ్రయింపక''** ఆహాజు సహాయము కొరకు యెహోవా కాక అష్షూరును నమ్ముకొన్నాడు/ఆధారపడ్డాడు, కానీ భౌష్యత్తులో అలా జరగదు. వారు (అది., నిబంధన ప్రజలు) కేవలము యెహోవా మీద మాత్రమే ఆధారపడతారు!

**10:21 ''శేషము తిరుగును''** ఈ శేషము యాకోబు మరియు ఇశ్రాయేలు నుండి వచ్చినవలె చెప్పబడింది. ఈ సందర్భములో ఇది క్రీ. పూ. 922లో విడిపోయిన ఉత్తర పది తెగలను సూచించాలి మరియు వారు క్రీ. పూ. అష్షూరు చేత దేశబహిష్కరణ చేయబడ్డారు. వారిలో కొంతమంది క్రీ.పూ. 538 లో కైసరు శాశనము తరువాత జెరూబబేలు మరియు యెహోషువా తో యెరూషలేమునకు తిరిగి వచ్చారు. ఆ శాసనము ప్రవాసములో ఉన్న ప్రజల జాతులన్ని వారి వారి సొంత ప్రాంతాలకు సమ్మతించింది. 1:9 లోని ప్రత్యేక అంశము: శేషము, మూడు భావాలు చూడుము. ఈ వచనము యెషయా యొక్క మొదటి కుమారుడు (మహేరు షాలాల్) పేరును భాషాంతరము చేస్తున్నది, ఇతను తన తండ్రితో ఆహాజురాజును కలవడానికి వెళాడు (చూ. 7:1-3).

▣ **''బలవంతుడగు దేవుడు''** 9:6 లో మెస్సయ కొరకు కూడా ఇదే బిరుదు ఉపయోగింపబడింది. ఇది ఈ రెండు స్థలాలలోనే ఉపయోగింపబడింది.

**10:22 "సముద్రపు ఇసుకవలె ఉండినను"** ఇది అనేక సంతానమున వాగ్ధానమునకు ఒక సూచకముగా ఉంది, అబ్రహాము నిబంధనలో ఇది ప్రధాన భాగము (చూ. ఆకా. 22:17; 32:12).

పితరులకు యెహోవా అనేకమంది సంతాన వాగ్ధానము ఇలా ఉంటారని

1. నక్షత్రముల వలె
2. రేణువుల వలె
3. ఇసుక వలె

చెప్పి ఉండగా నిబంధన అవిధేత వలన మరియు వ్యక్తిగత నమ్మకము లేకపోవుట వలన (చూ. వ. 20) కొంతమందే తిరిగి రావడం (21-22 వచనాలు) ఎంత విచారకరమైన విషయం. ఇక్కడ ఆశీర్వదించాలనే దేవుని ఇష్టము మరియు పతన మానవుని సామర్ధ్యముల విధేయతాసంబంధము ఉంది!

▣ **"సమూలనాశనము నిర్ణయింపబడెను. నీతి ప్రవాహమువలె వచ్చును"** ఇశ్రాయేలు తీర్పు

1. యెహోవా చేత నిర్ణయింపబడుతుంది, 22వ. వచనము
2. యెహోవా చేత చేయబడుతుంది, 23వ. వచనము

ఈ రెండు వాక్యాలు కూడా (NASB 1995) ఇదే క్రియను తర్జుమా చేశాయి (BDB 358, KB 356, చూ. 28:22; దాని. 9:26,27; 11:36). దేవుడు తన ప్రజలకు తీర్పుచేస్తాడు (22వ. వచనము). 23 వ. వచనము (1) దీనికి సమానముగా ఉంది లేక (2) భూమంతటికి యెహోవా తీర్పు తీర్చుతాడు (LXX, Peshitta, NRSV. పౌలు రోమా. 9:27-28 లో LXX ను ఉదహరించాడు). సందర్భము #1 కి సరిగా సరిపోతున్నది. యెహోవా చేస్తానని చెప్పాడు; చేసి చూపించాడు!

## NASB (సవరించబడిన) వాక్యము: 10:24-27

**[24]ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు సీయోనులో నివసించుచున్న నా జనులారా, ఐగుప్తీయులు చేసినట్లు అష్షూరు కఱ్ఱతో నిన్ను కొట్టి నీమీద తన దండము ఎత్తినను వానికి భయపడకుము. ఇకను కొద్ది కాలమైన తరువాత నా కోపము చల్లారును [25]వారిని నాశనము చేయుటకు నా ఉగ్రత తిరుగును. [26]ఓరేబు బండయొద్ద మిద్యానును హతము చేసినట్లు సైన్యములకధిపతియగు యెహోవా తన కొరడాలను వానిమీద ఆడించును. ఆయన దండము సముద్రమువరకు వచ్చును ఐగుప్తీయులు దండమెత్తినట్లు ఆయన దాని నెత్తును. [27]ఆ దినమున నీ భుజముమీదనుండి అతని బరువు తీసి వేయబడును. నీ మెడమీదనుండి అతని కాడి కొట్టివేయబడును నీవు బలిసినందున ఆ కాడి విరుగగొట్టబడును.**

**10:24-27** ఈ పేరాగ్రఫ్ మళ్ళీ యెహోవా యొక్క నీతిన్యాయాలను నొక్కి చెపుతున్నది, ఇది దుష్టుల మీద తర్పును ఇది ప్రతిబింబిస్తున్నది.

1. యెహోవా యొక్క నీతి కోపాన్ని ఇశ్రాయేలు రుచి చూచింది (చూ. 22వ. వచనము)
2. అష్షూరు (చూ. యెషయా 37:26-28)
3. నిర్గమకాలంలో ఐగుప్తు మీదా ఆయన కోపము వలె (చూ. నిర్గ. 14:16,27)
4. మిద్యామీనుకు విరోధంగా గిద్యోను చేసినదానివలె (న్యాయధిపతులు 6-8)

27వ. వచనములో చెప్పబడిన యెహోవా కార్యాలు, గతము మరియు భౌష్యత్తుకు సంబంధించినవైనా, 9:4 లోని మెస్సయ ద్వారా తన కార్యాలకు సమానముగా ఉన్నాయి, ఇవే మీద్యామీనులకు విరోధంగా చేసిన యుద్ధమునకు చెప్పబడ్డాయి (శత్రవును పూర్తిగా యెహోవా ఓడించిన దానికి ఒక భాషీయపదం, చూ. 9:4; కీర్త. 83:9-11).

**10:24 ''అష్షూరీయులకు భయపడకుము''** ఈ క్రియ (BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము) ఒక జస్సీవు వలె ఉపయోగింపబడింది. వారి మీదికి తీర్పును తెస్తున్న యెహోవాకు భయపడుము'' అని ఇది తెలియజేస్తున్నది (25-27 వచనాలు).

**10:26 ''ఓరేబు బండ''** తిరోగమిస్తున్న మిగిలిన మిద్యామీయులను తుదముట్టించుటకు తనకు సహాయము చేయుట కొరకు గిద్యోను ఎఫ్రామీయులకు సమను పంపాడు. వారిలో ఇద్దరు నాయకలు పట్టుబడి చంపబడ్డారు (చూ. న్యాయా. 7:24-25). ఇది జరిగిన స్థలమునకు మిద్యామీయుల నాయకులు, ఓరేబు మరియు జీబు యొక్క పేర్లు పెట్టబడ్డాయి. ఎక్కడ జరిగిందో స్పష్టంగా తెలియదు.

**10:27**

**NASB** **''బలుపు వలన కాడి పగిలిపోవును''**

**NKJV** **''అభిషేకించిన నూనెను బట్టి కాడి నాశనము చేయబడెను''**

**LXX, REB** **''నీ బుజముల నుండి కాడి పగలగొట్టబడును''**

**Peshitta** **''నీ బలయును బట్టి కాడి నీ మెడ నుండి నాశనము చేయబడును''**

ఈ కింది తర్జుమాలను బట్టి నీవు ప్రతిపాదనలను చూడవచ్చు.

1. ''బలుపును బట్టి'' LXX, REB అనే వచనాన్ని తీసివేయవచ్చు
2. మెస్సయకు సూచించవచ్చు, NKJV (అది., అభిషేకింపబడిన)
3. 16 వచానానికి వ్యతిరేకముగా ఉన్న బలము మరియు పెరుగుదల (చూ. ద్వితీ. 32:15) కు ఒక సూచనవలె Peshitta పరిగణించింది.

7-12 అధ్యాయాలు క్రొత్త యుగములోని ప్రత్యేక పిల్లలకు, మెస్సయను కూడా కలుపుకొని, సంబంధించి ఉన్నాయి కాబట్టి నాకు NKJV యొక్క అవగాహన నచ్చింది, అదే ఇంతపెద్ద సాహిత్య భాగానికి మంచి అర్థాన్ని ఇచ్చింది.

**NASB (సవరించబడిన) వాక్యము: 10:28-32**

**28అష్షూరీయులు ఆయాతు మీద పడుచున్నారు**
**మిగ్రోను మార్గముగా పోవుచున్నారు**
**మిక్మషులో తమ సామగ్రి ఉంచుచున్నారు**
**29వారు కొండసందు దాటి వచ్చుచున్నారు**
**రామా వణకుచున్నది గెబలో బసచేతము రండని అనుచున్నారు**
**సౌలు గిబ్యా నివాసులు పారిపోవుదురు.**
**30గల్లీములారా, బిగ్గరగా కేకలువేయుడి**
**లాయిషా, ఆలకింపుము అయ్యయ్యో, అనాతోతు**
**31మద్మేనా జనులు పారిపోవుదురు**
**గిబానివాసులు పారిపోదురు.**
**32ఈ దినమే దండు నోబులో దిగును**
**ఈ దినమే సీయోను కుమారి పర్వతమను యెరూషలేము కొండమీద వారు తమ చెయ్యి ఆడించుదురు.**

**10:28-32** H. C. Leupold, *Exposition of Isaiah*, వా. 1, పే. 40లో ఈ చరణాన్ని(శ్లోకము) ఇలా వివరించాడు ''దాదాపు సీయోనును చేజికించుకొన్న అష్షూరీయుల ప్రణాళిక కొనసాగింపు Bulletin-from-the-Front యొక్క పదాలలో వివరించబడింది''. అష్షూరీయుల అద్దె సైనికులు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న అనేక భౌగోళికపరమైన ప్రాంతాలు ప్రస్తావించబడ్డాయి.

▣ **''అనాతోతు''** ఇది యెరికోకు దగ్గరగా ఉన్న ఆయి. చెప్పబడిన ప్రాంతాలను బట్టి ఉత్తరవైపు నుండి యెరూషలేము మీదికి అష్షూరీయుల దండయాత్ర కదలికను తెలిసికొనవచ్చును.

**10:30 ''బిగ్గరగా కేకలు వేయుము. . .ఆలకింపుము''** ఇవి రెండూ ప్రార్థనార్థకాలుగా ఉన్నవి.

1. BDB 843, KB 1007, *Qal* ప్రార్థనార్థకము
2. BDB 904, KB 1151, *Hiphil* ప్రార్థనార్థకము

ఇది 28-32 వచనాల యొక్క విధానాన్ని ఆపుతున్నది. ఒకవేళ చరణము ''మొదటి వరుస పిర్యాదులు,'' అయితే అపుడు 30వ. వచనము ప్రవక్త యొక్క వ్యాఖ్యానమేకాని, అష్షూరీయ వార్తావహుని సందేశము కాదు.

▣

| | |
|---|---|
| **NASB** | **''దిక్కుమాలిన అనాతోతు''** |
| **NKJV** | **''అయ్యో అనాతోతు''** |
| **NRSV** | **''దానికి సమాధానమివ్వు, ఓ అనాతోతు''** |
| **TEV** | **''అనాతతో ప్రజలారా, సమాధానమివ్వండి''** |
| **NJB, REB** | **''అనాతోతు వింటుంది''** |
| **Peshitta** | **''ఓ అనాతోతు, సామాధానమివ్వు''** |

ఇది ఈ క్రిందివాటిలో ఏదైనా కావచ్చు

1. ''సమాధానము'' క్రియ, BDB 772, *Qal* ప్రార్థనార్థకము
2. ''అయ్యో,'' విశేషణము, BDB 776

ఈ రెంటికి ఒకే అచ్చులు ఉన్నాయి. UBS Hebrew Text Project #2 కు ''C'' రేటింగు (పరిగణింపబడిన సందేహము) ఇచ్చింది. నిస్సందేహకంగా ''అయ్యో'' మరియు ''అనాతోతు'' లు పదవిన్యాలుగా ఉన్నాయి (NASB Study Bible, పే. 974).

**10:32** పద్యభాగ రెండవ వరుస యూదా దేవుడు మరియు ఆయన ప్రజల పట్ల అష్షూరీయుల తిరస్కారాన్ని తెలియజేస్తున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 10:33-34**

**33చూడుడి ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా భీకరముగా కొమ్మలను తెగగొట్టగా**
**మిక్కిలి యెత్తుగల చెట్లు నరకబడును**
**ఉన్నతమైనవి పడిపోవును.**
**34ఆయన అడవి పొదలను ఇనుపకత్తితో కొట్టివేయును**
**లెబానోను బలవంతుడైన యొకనిచేత కూలిపోవును.**

**10:33-34** 33-34 వచనాలు ఎవరిని ''తెగగొట్ట'' తుంది అనేది నిర్వచించడం కష్టము. చూడడానికి ఇది 16-19 మరియు 11:1 వచనాల మధ్య ఒక సాహిత్య జోడింపుగా ఉంది. యెషయా తరచూ అరణ్య ఊహాభావాన్ని ఉపయోగిస్తుంటాడు. యెషయా యొక్క చేతివ్రాత చుట్టలను

కూర్చువారు ఎవరైనా సరే వారు యెషయా యొక్క నమోదు చేయబడిన ప్రవచన సందేశాలను ఒకటిగా కలుపుటకు పదవిన్యాసాలను మరియు సూత్రాలను ఉపయోగించారు. సాహిత్యభాగము మరియు చరణాల ప్రధాన సత్యము ఈ కింది వాటికంటె ముఖ్యమైనదిని మనము ఎప్పుడూ గుర్తుంచుకోవాలి

1. వివరాలు
2. ప్రతి సాహిత్య నిర్మాణ భాగము యొక్క అసలైన చారిత్మాత్మక పరిస్థితి

బైబిలును మరింత ఎక్కువగా తెలిసికోవాలనే మన ఆశ మనలను బైబిలును అసందర్భముగా, అక్షరాక్షరముగా పరిగణించేట్లు చేస్తాయి, అవి లేఖనాల సాహిత్య తత్వాన్ని మరియు ముఖ్యంగా ప్రవచాన్ని పాడుచేస్తాయి!

బహుశా ఇది 16-19 వచానాల యొక్క విస్తరణ వివరణ అని నేను భావిస్తున్నాను. ఈ ఊహాభావమే అరణ్య నాశనము, ఇది అష్షూరీయుల సైనము మరియు దాని నాయకత్వానికి గుర్తుగా ఉంది.

**10:33** ఈ వచనము యొక్క రెండవ భాగములో పా.ని.లో ఇక్కడ మాత్రమే కనుగొనబడిన పదాలు చాలా ఉన్నాయి. అందుచేతనే ఈ పేరాగ్రఫు (గద్యభాగం) లేక చరణం (పద్యభాగం) యొక్క ప్రధాన సత్యము కీలకమై ఉంది. ప్రధాన సత్యము లేక ఊహాభావము కీలకమై ఉంది కాని ప్రతిదాని యొక్క వివరణ కాదు.

**10:34**

| | |
|---|---|
| **NASB, JKJV** | **"బలవంతుడైన వాని చేత"** |
| **NRSV** | **"దాని అద్భుతమైన చెట్లు అన్నిటితో పాటు"** |
| **TEV** | **"నాణ్యమైన చెట్లు"** |
| **NJB** | **"బలమైనవాని యొక్క"** |
| **LXX** | **"దాని ఉన్నతమైన వాటతో పాటు"** |
| **REB** | **"దాని ప్రసిద్ధ చెట్లతో పాటు"** |

ఈ వచనము కింది వాటిని సూచిస్తున్నది

1. దేవుడు (చూ. వ. 33a; వ. 34a)
2. లెబనాను యొక్క పొడవైన చెట్లు (చూ. వ. 33b,c; LXX)

# యెషయా 11

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| చిగురు యొక్క నీతి పాలన | యెష్షయి సంతతి పరిపాలన | మెస్సీయసంబంధిత రాజు | సమాధానకరమైన రాజ్యము | దావీదు వంశము |
| 11:1-9<br>(1-9) | 11:1-5<br>(1-5) | 11:1-3a<br>(1-3a) | 11:1 | 11:1-4<br>(1-4) |
| | | | 11:1-5<br>(2-5) | |
| | | 11:3b<br>(3b) | | |
| | | 11:4-9<br>(4-9) | | |
| | | | | 11:5<br>(5) |
| | 11:6-9<br>(6-9) | | 11:6-9<br>(6-9) | 11:6-9<br>(6-9) |
| | | మెస్సీయ యుగము | వెళ్ళగొట్టబడిన ప్రజలు తిరిగి వత్తురు | చెదిరిపోవడం నుండి తిరిగివచ్చుట |
| 11:10<br>(10) | 11:10<br>(10) | 11:10 | 11:10-16 | 11:10-16<br>(10-16) |
| శేషము పునరుద్ధరింపడుట | | | | |
| 11:11-16<br>(11-16) | 11:11<br>(11) | 11:11-16 | | |
| | 11:12-16<br>(12-16) | (12-16) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## పూర్వపరాల అధ్యయనం

A. 11వ. అధ్యాయం, 33-34 వచనాలు 10వ. అధ్యాయానికి పూర్తి వ్యతిరేకముగా ఉన్నాయి, ఇది అష్షూరు పతనాన్ని వివరిస్తున్నది (చూ. 10:15-19).

B. అష్షూరు ఒక అరణ్యము వలె నరికివేయబడగా, మెస్సయ యెష్షయి మొద్దునుండి చిగురించును. యెషయా తరచూ చెట్ల ఊహాభావాలను ఉపయోగిస్తున్నాడు.

C. 2 సమూయేలు 7 లోని దావీదు యొక్క వంశ వాగ్ధానాలను యెషయా 11 ప్రతిబింబింపచేస్తున్నది.

D. ఇదే ఊహాభావమైన అంత్యకాల సమయము 2:2-4; 9:1-7 లో కూడా వివరించబడింది. 11వ. అధ్యాయం, 10వ. వచనం మెస్సయ పరిపాలన యొక్క విస్తరణను ఎలా ఒకడు చూస్తాడో అనే దానినిబట్టి 1-9 లేక 11:16 ఉంటాయి (అది., వాగ్ధాన దేశము మాత్రమే పునరుద్ధరింపబడుతుందా లేక భూమి అంతానా).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 11:1-5**

**1యెష్షయి మొద్దునుండి చిగురు పుట్టును**
**వాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును**
**2యెహోవా ఆత్మ జ్ఞానవివేకములకు ఆధారమగు**
**ఆత్మ ఆలోచన బలములకు ఆధారమగు**
**ఆత్మ తెలివిని యెహోవాయెడల భయభక్తులను పుట్టించు**
**ఆత్మ అతనిమీద నిలుచును**
**3యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును.**
**4కంటి చూపునుబట్టి అతడు తీర్పుతీర్చడు**
**తాను వినుదానినిబట్టి విమర్శచేయడు**
**నీతినిబట్టి బీదలకు తీర్పుతీర్చును**
**భూనివాసులలో దీనులైనవారికి యథార్థముగావిమర్శ చేయును**
**తన వాగ్దండము చేత లోకమును కొట్టును**
**తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును**
**5అతని నడుమునకు నీతియు**
**అతని తుంట్లకు సత్యమును నడికట్టుగా ఉండును.**

**11:1 "చిగురు"** ఈ అరుదైన పదము పా.ని. ఇక్కడ మాత్రమే కనుగొనగలము, (''మొలక,'' ''కొమ్మ'', లేక ''చిగురు'' సామె. 14:3, BDB 310, KB 307 లో ''కర్ర''గా తర్జుమా చేయబడింది) ఇది స్పష్టంగా ఎండిపోయిన మొద్దునుండి (అది., దేశభ్రష్టుడైన యూదా) వచ్చిన

మానవాతీత దావీదు వంశస్థుడు ఒక కొత్తరాజుగా రాబోతున్న ఒకనిని సూచిస్తున్నది (చూ. 6:13; 2 సమూ. 7; ప్రక. 22:16)! ఈ ఊహాభావం (అయితే వేరే హెబ్రీ పదం) మళ్ళీ యెషయా యొక్క 52:13-53:12లో శ్రమించే సేవక గీతాలలో కనిపిస్తున్నది (అది., 2వ. వచనము).

''మొద్దు'' మీద The Jewish Study Bible (పే. 807) ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యానం ఇచ్చింది.

> ''ఒకవేళ 'మొద్దు'' అనేది సరైన తర్జుమా అయితే, అప్పుడు దావీదు రాజ్యరికము ముగింపు కొస్తుందని (వచ్చిందని) ఆ వాక్యము చెపుతున్నట్లు భావించవచ్చు; ఈ పాఠకము ప్రాముఖ్యంగా యెషయా భావమైన దావీదు వంశరాజుల నిత్య పరిపాలన నుండి తప్పిపోతున్నది (చూ. 2 సమూ. 7:8-16; కీర్త. 89:20-37). అయితే హెబ్రీ 'geza' నరికివేయబడిన చెట్టు యొక్క మొద్దును మాత్రమే కాకుండా జీవించి ఉన్న చెట్టు యొక్క కాండమును కూడా సూచిస్తున్నది.''

''మొద్దు'' ఈ అర్థాన్ని 40:24లో ఉంటే తప్ప లేను నిర్ధారించలేను.

▣ **''యెష్షయి మొద్దు నుండి''** యెష్షయి దావీదు రాజు యొక్క తండ్రి. ఈ భౌష్యత్తు వంశము 10 వ. వచనము; 9:7; 16:5 లో చెప్పబడింది. పా.ని. అభిషిక్తుడు, రాబోతున్న ప్రత్యేకమైన వాని వంశావళిని ఇచ్చింది

1. యూదా తెగనుండి, ఆది. 49:8-12, ప్రత్యేకంగా. 10వ. వచనము మరియు ప్రక. 5:5
2. యెష్షయి వంశము నుండి, 2 సమూయేలు 7

క్రొత యుగము యొక్క ప్రత్యేక శిశువు ఇప్పుడు ఒక ప్రత్యేకమైన పరిపాలకునిగా ఉన్నాడు. ఆయన స్వభావమే క్రొత్త యుగము యొక్క లక్షణ స్వభావము అవుతుంది (చూ. యిర్మీయా 23:5).

▣ **''వాని వేరులనుండి అంకురము ఎదిగి''** నామవాచకము ''కొమ్మ'', ''మొలక'', ''చిగురు'' (BDB 666, చూ. 14:19; 60:21; దాని. 11:7) ''కొమ్మ'' లేక ''అంకురము'' నకు సమాంతరముగా ఉంది (BDB 855, చూ. 4:2; 61:11). క్రొత్త అభివృద్ధి వస్తుంది! 4:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **''ఫలించును''** MT లో ''ఫలములను కాయును'' (פרה, BDB 826, KB 963, *Qal* ప్రార్థనార్థకము, Dead Sea Scrolls, NASB) అనే క్రియను కలిగి ఉంది అయితే అనేక ప్రాచీన మరియు ఆధునిక భాషాంతరాలు ఇలాంటి క్రియ, פרח (BDB 827) నే భావించుకొన్నాయి.

1. NKJV, NRSV, Peshitta, ''బయటికి పెరుగును''
2. NJB, ''పెరుగును''
3. LXX, Targums, ''బయటికి వచ్చును''
4. REB, ''నుండి మొలకెత్తును''
5. JPSOA, ''మొలకెత్తును''

రెండవది సమాంతరతకు సరిగ్గా సరిపోతుంది!

**11:2 ''ఆత్మ''** చాలామంది దీనిని ప్రక. 1:4లోని ఏడు ఆత్మలకు సంబంధింపచేయుటకు ప్రయత్నించారు. నాకైతే ఇది సందేహాత్మకమే. MT ఆరు లక్షణాలను మాత్రమే జాబితాలో ఉంచింది అయితే LXX 2వ. వచనంలో ''భయము'' అనేదాన్ని స్థలములో ఏడవది, ''భక్తి'' అని మార్చి, తరువాత 3వ. వచనంలో ''భయము''ను జతచేసింది. ఏది ఏమైనా, ఇది యెషయా 9:6లోని బిరుదులకు సంబంధించి, దేవుని చేత అంతర్దృష్టి, నిర్వహణ మరియు భక్తి గుణాలచే రాజు పూర్తిగా సిద్ధపరచబడినట్లు తెలియపర్చుతున్నది. దావీదుకు ఆయన చేసినట్లు, ప్రభువు ఆత్మ ఆయనలో నివసిస్తున్నది (చూ. 1 సమూ. 16:13).

పా.ని.లో ఆత్మ యొక్క వ్యక్తిత్వము పూర్తిగా బయలుపరచబడలేదు. పా.ని. లో దాదాపు ''ప్రభువు దూత'' వలె తన ఉద్దేశాలను పూర్తిచేయడానికి యెహోవా వ్యక్తిగత ప్రభావితము చేయునదిగా ఆత్మ చెప్పబడింది. క్రొ.ని. తన పూర్తి వ్యక్తిత్వము మరియు దైవత్వాన్ని

బయలుపరచేంత వరకు ఇది పూర్తిగా చెప్పబడలేదు. 6:8 లోని ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము. 32:15-20 లోని ప్రత్యేక అంశము: ఆత్మ యొక్క వ్యక్తిత్వము చూడుము.

ఈ పదముతో ఉన్న మరొక సమస్య ఏమిటంటే, ఇది మానవ లక్షణాలను సూచించగలదు, అలాగే దేవుని కార్యాలను కూడా సూచించగలదు.

▣ **''అతనిమీద నిలుచును''** *Qal* సంపూర్ణములో ఉన్న క్రియ (BDB 628, KB 679) స్థిరపడిపోయిన పరిస్థితిని తెలియజేస్తున్నది. ఇది నివస్తున్నది మరియు అక్కడే ఉండిపోతున్నది. ఇదే సత్యము వివిధ విధాలుగా 42:1; 59:21; 61:1; మత్తయి. 3:16; లూకా 4:18 లో కూడా చెప్పబడింది.

▣ **''ఆత్మ యొక్క. . .''** ప్రధానంగా ఇక్కడ మూడు వర్గాల తలాంతులు ఉన్నాయి.

1. తెలివికి సంబంధించినవి
    a. జ్ఞానము, BDB 315 (10:13కు వ్యతిరేకము)
    b. అవగాహన, BDB 108 (ద్వితీ. 4:6 లోని మొదటి జతను చూడుము)
2. సమర్ధవంతమైన నిర్వహణ (చూ. 9:6-7)
    a. ఆలోచన, BDB 420
    b. బలము, BDB 150

    (సైనిక బలముచేత సమాధానముగా పరిపాలించుట, చూ. 2 రాజులు 18:20)
3. వ్యక్తిగత భయభక్తులు
    a. ప్రభువు యొక్క జ్ఞానము, BDB 395
    b. ప్రభువు యొక్క భయము, BDB 432 (చూ. 3వ. వచనము)

ఇదే రకమైన వివరణ 2:2-4; 9:6-7; 42:1-4 లలో కూడా కనుగొనగలము. ఇది నీతి, న్యాయము, సమాధానాల సమయముగా ఉంటుంది.

**11:3 ''ఇంపైన సువాసనగా ఉండును''** దీని అసలు అర్థము ''లోపలికి పీల్చుకొనుట'' (BDB 926, KB 1195, *Hiphil* భావరూపక నిర్మాణము). ఇది అర్పణ యొక్క రంజింపచేయు వాసన లేక పైకి దేవుని దగ్గరకు లేస్తున్న సామ్రాణి పొగ కొరకు ఉపయోగింపబడింది (అది., ఆది. 8:21).

▣ **''యెహోవా యెడల భయభక్తులు''** ఈ పదము ''భయము'' (BDB 432) దేవుని యెడల భక్తిపూర్వక గౌరవాన్ని తెలియజేస్తున్నది. అది నిబంధన ప్రజలు పాపము నుండి దూరముగా ఉండుటకు ఉద్దేశింపబడింది (చూ. నిర్గ. 20:20; ద్వితీ. 4:10; 6:24). రాజైన దావీదు యెహోవాకు భయపడి ఉండినాడు (చూ. 2 సమూ. 23:3). ఈ మెస్సయ, క్రొత్త దావీదు, ''నిజమైన ఇశ్రాయేలు'' ఎలా ఉండాలనే దానికి ఈ భయభక్తి విషయంలో సరిగ్గా ఉదాహరణగా ఉన్నాడు. సామెతలకు ఇది ఎలా పరిచయ నిర్మాణమైందో గమనించండి (చూ. 1:7; మరియు 2:5 ను గమనించుము; 14:26,27)!

▣ **''కంటి చూపునుబట్టి అతడు తీర్పుతీర్చడు''** ఆత్మ వరాలను బట్టి ఈ ప్రత్యేక దావీదు వంశపు రాజు అబద్ధ సాక్ష్యముతో మోసగింపబడక సత్యాన్ని వేరుచేసి చూడగలడు. ఆయన ఒక సరైన నీతి రాజుగా ఉండబోతాడు. ఇశ్రాయేలు రాజులు నీతికి కొరకు అంతమ స్థావరంగా ఉంటారు.

**11:4** క్రొత్త యుగములో పేదరికము మరియు అన్యాయాలు కూడా కొనసాగుతుంటాయా అని ఆశ్చర్యపోతున్నారా? ఇలాంటి అక్షరాక్షరవాదం మనలను గజిబిజి చేస్తుంది. ఈ వచనము పాలకుని యొక్క స్వభావానే గాని, వెయ్యేడ్ల సమాజాన్ని వివరించడానికి కాదు! ఇది దేవుని

నిబంధన బయలుపాటు యొక్క ఆదర్శాల అనుగుణ్యాన్ని తీసికొని వస్తాడని చూపడానికి ఉద్దేశింపబడింది. ఆయన యెహోవా యొక్క లక్షణాన్ని స్వయాన ప్రతిబింబించి, దానిని మానవ సంబంధాలలోనికి ప్రదర్శిస్తాడు!

▣ **"నీతి"** 1:4 లోని ప్రత్యేక అంశము చూడుము

▣ **"తన వాగ్దండము చేత"** ఇది ప్రక. 1:16; 2:16 లో ఉపయోగింపబడ్డ వచనము వలె అనిపిస్తున్నది, ఇది ''నా నోటి ఖడ్గము'' అని పలకబడిన వాక్యము యొక్క శక్తిని గురించి మాట్లాడుతున్నది (చూ. ఆదికాండము 1; యోహాను 1). పద్యములోని చివరి రెండు వరుసలు పాలకుని యొక్క ప్రభావిత శక్తిని గురించి మాట్లాడుతున్నాయి (చూ. 2c వవచనము).

**11:5** రాబోతున్న దావీదు వంశపు పాలకుని లక్షణాలను చెప్పడానికి వస్త్రాలు ఒక సాదృశ్యంగా చెప్పబడ్డాయి. ఆ తరువాత పౌలు ఆత్మ పోరాటము కొరకు విశ్వాసి యొక్క ఏర్పాట్లను గురించి చెప్పడానికి దీనిని ఉపయోగిస్తాడు (చూ. ఎఫెసీ. 6:14).

**NASB (సవరించబడిన) వాక్యము: 11:6-9**

**6తోడేలు గొఱ్ఱపిల్లయొద్ద వాసముచేయును**
**చిఱుతపులి మేకపిల్లయొద్ద పండుకొనును**
**దూడయు కొదమసింహమును పెంచబడిన కోడెయు కూడుకొనగా**
**బాలుడు వాటిని తోలును.**
**7ఆవులు ఎలుగులు కూడి మేయును**
**వాటి పిల్లలు ఒక్క చోటనే పండుకొనును**
**ఎద్దు మేయునట్లు సింహము గడ్డి మేయును.**
**8పాలుకుడుచుపిల్ల నాగుపాము పుట్టయొద్ద ఆట్లా డును**
**మిడినాగు పుట్టమీద పాలువిడిచిన పిల్ల తన చెయ్యి చాచును.**
**9నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు నాశముచేయదు**
**సముద్రము జలముతో నిండియున్నట్టు**
**లోకము యెహోవానుగూర్చిన జ్ఞానముతో నిండి యుండును.**

**11:6-9** ఇది మెస్సయకు సంబంధించిన యుగానికి ఒక దృశ్యమై ఉంది, ఇది ఆదికాండము 1 పదాలలో వివరించబడి, ప్రకటన 22 నందు ఉపయోగించబడింది. మానవాళి పాపమును బట్టి ప్రకృతి ప్రభావితము చేయబడింది, ఆదికాండము 3. అదే విధంగా ఇది మెస్సయ యొక్క రక్షణను బట్టి ప్రభావితము చేయబడుతుంది కూడా (చూ. రోమా 8:19-25). క్రొత్త యుగము యొక్క చిన్ని బాలుని మీద మళ్ళీ ఇవ్వబడిన వక్కాణాన్ని గమనించండి.

మానవులు మరియు జంతువులకు మధ్య ఉన్న సహవాసాన్ని ఏదేను వనము ప్రతిబింబిస్తున్నది. ఈ భూతలాన్ని నింపిన జంతువులతో మానవులకు చాలా సహజసంబంధాలు ఉన్నాయి. అవి కూడా దేవునితో సహవాసము కలిగి ఉండడానికే సృష్టించబడ్డాయి (చూ. యోబు 38:39; 40:34) అలాగే మనము కూడా! బైబిలు దేవుడు, మానవులు, జంతువులు ఏదేనుతోట వాతావరణముతో ప్రారంభమై (ఆదికాండము 1-2) ఇది దేవుడు, మానవులు మరియు ఈ యెషయా వాక్యభాగాలలో జంతువులతో ముగించబడింది (చూ. యెషయా 65:15; హోషియా 2:18; ప్రకటన 21-22). మన పెంపుడు జంతువులు పరలోకంలో ఉంటాయని వ్యక్తిగతంగా నేను అనుకోను గాని, జంతువులు నిత్యత్వములో ఒక

భాగముగా ఉంటాయని మాత్రము భావిస్తాను! జీవితానికి అవి ఒక అద్భుతీయతను జతచేశాయి. అవి కేవలం పతనం తరువాతే ఆహారం మరియు అవసారులుగా మారాయి!

అంత్యాకాల సంబంధిత వాక్యభాగాలతో ఇమిడి ఉన్న స్వాభావిక గజిబిజిని గురించిన మరొక అంశము ఏమిటంటే, ప్రస్తావించబడిన వ్యక్తుల వయస్సులు. చిన్ని పిల్లలు (6వ. వచనము) మరియు శిశువులు (7వ. వచనము) భౌతిక జననానాలు కొనసాగుతున్నయని తెలుపుతున్నాయి. ఇది ప్రస్తుత జీవితానికి భూసంబంధ వాతావరణము పూర్తిగా సాదృశ్యమై ఉందని ఊహించబడుతున్నది (చూ. మత్తయి 24:38; లూకా 17:27). ఏది ఏమైనా క్రొత్తయుగంలో లైంగిక కార్యాలు ఉండబోవని యేసు నొక్కిచెప్పాడు (చూ. మత్తయి 22:29-30). మరణాంతరము మానవులు వివిధ వయస్సులలో ఉంటారా? వారు ముసలివారు అవతారా? పునరుద్ధరింపబడ్డ నీతి యొక్క పరిమిత భూనివాస కాలంలో (అది., వెయ్యేండ్లపాలన) అలాగే భౌష్యత్తు ఊహాజనిత పరిస్థితిలో సర్వసమ్మతము చేయడానికి వాఖ్యానకులు ఈ ప్రశ్నలను కలిగి ఉన్నారు. కొంతమంది పరలోకములో ఒక గుంపు మరియు భూమిమీద ఒక గుంపు ఉంటుందని సమ్మతింపజేశారు. నేనైతే ఒకేఒక, బాహాటమైన రెండవ రాకడ మరియు వెంటనే దేవునితో సహవాసము ఉంటుందని భావిస్తాను. ఒకవేళ ఇదే సత్యమైతే, పా.ని. మరియు క్రొ.ని. దేవుని ఆత్మసంబంధిత రాజ్యమునకు సంబంధించిన నివాసము వలె చూడబడాలి. దయయుంచి నేను ప్రకటన, దానియేలు, జకర్యాల మీద www.freebiblecommentary.org లో ఉచితంగా ఇవ్వబడిన నా వాఖ్యానాలు చూడండి.

ఈ క్రొత్తదినము యొక్క విశ్వవ్యాప్త సమాధానము ఆదర్శపూర్వక, ప్రాంతల పరంగా, అందరిని కలుపుకొనే పదాలతో వివరించబడింది. ఈ ఈ క్రొత్తయుగము తనంతట తాను ఎప్పుడు ప్రదర్శింపబడుతుంది?

1. జెరూబబేలు మరియు యెహోషువా నాయకత్వంలో బహిష్కరణ నుండి తిరిగి రావడం (అది., ఎజ్రా మరియు నెహెమ్యా)
2. మెక్కాబీను కాలము (బైబిళ్ల మధ్యకాలం)
3. యేసు జీవితకాలంలో (సువార్తలు) దేవుని రాజ్యము యొక్క ప్రారంభము
4. వెయ్యేండ్ల పాలన (ప్రక. 20:1-10 మాత్రమే)
5. నిత్యరాజ్యము (చూ. దాని. 7:14)

వీటిలో ప్రతిది ఒక క్రొత్త అవకాశముగా చూడబడింది కాని సమస్యలతో ఉన్నాయి (#1-4). ఇక్కడే వివిధ క్రమబద్ధమైన (మతశాఖలు) సిద్ధాంతాలు గజిబిజి వాక్యాలను తీసికొని , వాటిని ''సిద్ధాంత జాలకము''గా మార్చి, అందులోంచే అన్ని వాక్యాలు దృష్టించబడుతున్నాయి. వాగ్దానాలు వాస్తవం. అయితే కాల చట్రాలు మరియు వివరణలు స్పష్టంగా లేవు.

దీనితో వ్యవహరించే ఒక ప్రశ్న ఏమిటంటే, ''భూసంధ తోట (అది., ఏదేను) పునరుద్ధరణను ఎంత ఉన్నది ఉన్నట్లు తీసికోవాలి (ఆదికాండము 1-3 మరియు ప్రకటన 21-22)''? ఇది (1) భూమిని గురిగా తీసికొందా; (2) విశ్వానంతా గురిగా తీసికొందా; లేక (3) కాలాతీత ఆత్మసంబంధిత రాజ్యాన్ని, మరొక వాస్తవ కోణముగా తీసికొందా (చూ. యోహాను 4:21-24; 18:36)?

**11:6**
**NASB, JKJV,**
**NRSV** **''మరియు క్రొవ్వబెట్టిన గొఱ్ఱెపిల్ల''**
**REV, REB** **''ఒకటిగా పెంచబడును''**
**NJB** **''క్రొవ్విన-జంతుమృగము''**

LXX మరియు Peshitta లు ''ఎద్దు'' అని కలిపి, ఇంకా ''ఒక్కటికగా పెంచబడును'' అనే క్రియను జతచేశాయి. MT లో ''క్రొవ్వబెట్టిన'' అని ఉంది కాని క్రియలేదు. సవరణతో ''మరియు క్రొవ్వబెట్టిన''( ומריא) అనేది ''పెంచబడును'' (ימרו) మార్చవచ్చును. UBS Hebrew Text Project ఈ క్రియకు ఒక ''C'' రేటింగు (పరిగణింపగల సందేహము) ఇచ్చింది. సమాంతరత్వముతో పద్యములోని మొదటి రెండు మరియు నాల్గవ వరుస క్రియలను కలిగి ఉన్నాయి, మూడవ వరసలో కూడా ఒకటి ఉన్నట్లు అనుకోవచ్చు. యెషయా యొక్క Dead Sea Scroll మరియు ప్రాచీన భాషాంతరములకు ''పోషించు'' అనే క్రియాపదము ఉంది.

క్రొవ్వబెట్టిన అనే పదానికి బలియర్పణల శబ్దార్థము ఉండచ్చు (చూ. 1:11; ఆమోసు 5:22).

**11:9 "నా పరిశుద్ధ పర్వతము"** ఇది యెరూషలేమును కాని లేక సీనాయిని గాని సూచించడం లేదు కాని 9b సమాంతర వచనము చూపుతున్న భూమియందంతటను సూచిస్తున్నది. అలాగే మెస్సయ యొక్క స్వభావలక్షణాలు ఇప్పుడు మానవులందరికి ప్రభావితముగా తెలియజెప్పబడడాన్ని గమనించండి (చూ. ఆకా. 1:26-27; 3:15). ఆయన ఆదర్శ నిబంధన వ్యక్తి!

**NASB (సవరించబడిన) వాక్యము: 11:10**

**10 ఆ దినమున**
**ప్రజలకు ధ్వజముగా నిలుచుచుండు యెష్షయి వేరు చిగురునొద్ద**
**జనములు విచారణ చేయును ఆయన విశ్రమస్థలము ప్రభావము గలదగును.**

**11:10** 4, 9, మరియు 10 లాంటి వచనాలు రెండు ఈ క్రింది విధానాలలో ఏ ఒకగానైనా అర్థము చేసికొనవచ్చును.

1. యెహోవా తన ప్రజలను కనానులో పునరుద్ధరిస్తాడు, లోకము వారిని గుర్తిస్తుంది.
2. దావీదువంశపు విశ్వవ్యాప్త పరిపాలన యొక్క ఉద్ఘాటన పతనము వలన పాడైపోయిన మానవాళి యొక్క దేవుని పోలిక మరియు స్వరూపము యొక్క పునరుద్ధరణ అయిన ఆది. 3:15 యొక్క వాగ్దానాన్ని నెరవేర్చింది.

ఈ యెషయాలోని పాఠ్యభాగాలన్ని చివరికి ఇశ్రాయేలీయుల కొరకేనా లేక లోకమును గురించా? అవి ఉన్నవి ఉన్నట్లు తీసికోతగినవా , సాంకేతికపరమైన చిహ్నాలా లేక బహువిధ నెరవేర్పులా? ఇక్కడే ఒకని లేఖనాలు మొత్తముమీద ఉన్న దృష్టికోణము వాక్యభాగాలను క్రమబద్ధం చేయడానికి (మెరుదల కొరకు కాని లేక పాడుచేయుటకు కాని) ప్రారంభమవుతుంది. అందరి వలె నాకు కూడా పక్షపాత ధోరణి ఉంది! నాకు అలాంటి ధోరణి ఉన్న అంశాలను పట్టిక చేయడానికి ప్రత్యేక అంశము: బాబ్ యొక్క సువార్త పక్షపాత ధోరణిలో ప్రయత్నించాను. దీనిని మీరు 1:3 లో చదవగలరు. పాఠ్యభాగాలు మరియు సందర్భాలు అలాగే అన్ని పాఠ్యభాగాల మీద ఒక్కసారిగా విశ్వాసముకలిగి ఉండడము కష్టము! ఇలా ఎవరు సమర్థవంతంగా చేయలేరు!

**NASB (సవరించబడిన) వాక్యము: 11:11-16**

**11 ఆ దినమున శేషించు తన ప్రజల శేషమును**
**అష్షూరులోనుండియు ఐగుప్తులోనుండియు పత్రోసులోనుండియు కూషులోనుండియు ఏలాములోనుండియు షీనారులోనుండియు**
**హమాతులో నుండియు**
**సముద్రద్వీపములలోనుండియు**
**విడిపించి రప్పించుటకు**
**యెహోవా రెండవమారు తన చెయ్యి చాచును**
**12 జనములను పిలుచుటకు ఆయన యొక ధ్వజము నిలువ బెట్టును**
**భ్రష్టులైపోయిన ఇశ్రాయేలీయులను పోగుచేయును**
**భూమియొక్క నాలుగు దిగంతములనుండి**
**చెదరి పోయిన యూదా వారిని సమకూర్చును.**
**13 ఎఫ్రాయిమునకున్న మత్సరము పోవును**
**యూదా విరోధులు నిర్మూలమగుదురు**

ఎఫ్రాయిము యూదాయందు మత్సరపడడు
యూదా ఎఫ్రాయిమును బాధింపడు
14 వారు ఫిలిష్తీయుల భుజముమీద ఎక్కుదురు
పడమటివైపుకు పరుగెత్తిపోవుదురు
ఏకీభవించి తూర్పువారిని దోచుకొందురు
ఎదోమును మోయాబును ఆక్రమించుకొందురు
అమ్మోనీయులు వారికి లోబడుదురు
15 మరియు యెహోవా ఐగుప్తు సముద్రముయొక్క అఖాతమును నిర్మూలము చేయును
వేడిమిగల తన ఊపిరిని ఊదును
యూఫ్రటీసు నది మీద తన చెయ్యి ఆడించును
ఏడు కాలువలుగా దాని చీలగొట్టును
పాదరక్షలు తడువకుండ మనుష్యులు దాటునట్లు దాని చేయును.
16 కావున ఐగుప్తుదేశమునుండి ఇశ్రాయేలు వచ్చిన దినమున
వారికి దారి కలిగినట్లు అష్షూరునుండి వచ్చు
ఆయన ప్రజల శేషమునకు రాజమార్గముండును

**11:11** ఈ వచనము దేవునిచే పరివర్తనాకాల దైవఘటనను గురించి మాట్లాడుతున్నది (చూ. 2:2,11,12,20; 3:7,18; 4:1,2; 7:17,18,20; 9:14; 10:3,17,20,27). ఇక్కడ ఇది పునరుద్ధరణ దినము! ANE యంతటా చెదిరిపోయిన నిబంధన ప్రజలు (అది., ఈ సందర్భములో ఉత్తర పది తెగలు) వారి స్వస్థలానికి రాబోతున్నారు (యెహోవా విశ్వాసములోనికి వస్తున్నారనుటకు ఒక గుర్తు).

అయినా, మిగిలిన సాహిత్య భాగము (7-12 అధ్యాయాలు) ఒక విశ్వవ్యాప్త పరిస్థితిని కలిగి ఉంది (చూ. 2:2-4; 9:1-7)!

▣ **"తన చెయ్యిచాచును"** ఇది చరిత్ర పరిధిలో దైవము యొక్క కార్యానికి ఒక మానవీకరణ భాషీయము. ఆదికాండము 1 లో దేవుడు మాట్లాడాడు, కార్యాలు జరిగాయి అయితే ఇక్కడ ఆయన తన చేయిని చాపాడు (చూ. వ. 15; 1:25; 5:25; 8:11; 9:12,17,21; 10:4, మొ.).

**11:12 "భూమియొక్క నాలుగు దిగంతములనుండి"** మొత్తము భూమిని చెప్పడానికి నాలుగు ఒక సాంకేతిక సంఖ్య.

ప్రత్యేక అంశము: దైవ గ్రంధములోని సాంకేతిక సంఖ్యలు (Special Topics: SYMBOLIC NUMBERS IN SCRIPTURE )

**ప్రత్యేక అంశము: దైవ గ్రంధములోని సాంకేతిక సంఖ్యలు**

A. కొన్ని సంఖ్యలు చిహ్నాలుగాను, సంఖ్యలుగాను ప్రయోగింపబడ్డాయి.
1. ఒకటి – దేవుడు (ఉ.దా., ద్వితీ. 6:4; ఎఫెసీ. 4:4-6)
2. నాలుగు – భూమి మొత్తము (నాలుగు మూలలు, నాలుగు గాలులు)
3. ఆరు – మానవుని దుర్నీతి (7 కంటే ఒకటి తక్కువ, ఉదా. ప్రకటన 13:18)
4. ఏడు – దేవుని సంపూర్ణత (ఏడు రోజులలో సృష్టి). ప్రకటన గ్రంధములోని గుర్తుల ప్రయోగాలను గమనించండి.
   a. ఏడు దీపస్థంభాలు, ప్రక. 1:12,20; 2:1

b. ఏడు నక్షత్రాలు, ప్రక.1:16,20; 2:1

c. ఏడు సంఘాలు, ప్రక.1:20

d. ఏడు దేవుని ఆత్మలు, ప్రక. 3:1; 4:5; 5:6

e. ఏడు దీపాలు, ప్రక.4:5

f. ఏడు ముద్రలు, ప్రక.5:1,5

g. ఏడు కొమ్ములు మరియు ఏడు నేత్రాలు, ప్రక.5:6

h. ఏడు దూతలు, ప్రక.8:2,6; 15:1,6,7,8; 16:1; 17:1

i. ఏడు బూరలు, ప్రక.8:2,6

j. ఏడు ఉరుములు, ప్రక.10:3,4

k. ఏడు వేలు, ప్రక.11:13

l. ఏడు తలలు, ప్రక.13:1; 17:3,7,9

m. ఏడు తెగులు, ప్రక.15:1,6,8; 21:9

n. ఏడు గిన్నెలు, ప్రక.15:7, 21:9

o. ఏడు రాజులు, ప్రక.17:10

5. పది – ఒక సంపూర్ణత

a. సువార్తలలోని వినియోగము

(1) మత్తయి 20:24; 25:1,28

(2) మార్కు 10:41

(3) లూకా 14:31; 15:8; 17:12,17; 19:13,16,17,24,25

b. ప్రకటన గ్రంథములోని వినియోగము

(1) 2:10, పది దినముల శ్రమలు

(2) 12:3; 17:3,7,12,16, పది కొమ్ములు

(3) 13:1, పది కిరీటాలు

c. ప్రకటన గ్రంథములోని 10 హెచ్చింపులు:

(1) 144,000 = 12x12x1000, చూ. 7:4; 14:1,3

(2) 1,000 = 10x10x10, చూ. 20:2,3,6

6. పండ్రెండు – మానవ సంస్థలు

a. పండ్రెండుగురు యాకోబు కుమారులు (ఇశ్రాయేలీయుల పండ్రెండు జాతులు, ఆ.కా. 35:22; 49:28

b. పండ్రెండు స్థంభాలు, నిర్గ. 24:4

c. ప్రధాన యాజకుని కవచముపై ఉన్న ఏడు రత్నాలు, నిర్గ. 28:21; 39:14

d. పరిశుద్ధ స్థలములోని బల్ల కొరకు ఏడు రొట్టెలు (ఏడు తెగలకు దేవుని సిద్ధపాటు), లేవీ. 24:5; నిర్గ. 25:30

e. ఏడుగురు గూఢచారులు, ద్వితీ. 1:23

f. పండ్రెండు రాళ్ళు మోసే వస్తువులు, యెహో. 4:2,3,4,8,9,20

g. పండ్రెండు అపోస్తులులు, మత్తయి 10:1

h. ప్రకటన గ్రంథములోని వినియోగము

(1) పండ్రెండు వేల ముద్రలు, ప్రక.7:5-8

(2) పండ్రెండు నక్షత్రాలు, ప్రక.12:1

(3) పండ్రెండు సింహద్వారాలు, పండ్రెండు దూతలు, పండ్రెండు తెగలు, ప్రక.21:12

(4) పండ్రెండు మూల రాళ్ళు, పండ్రెండు మంది అపోస్తులులు, ప్రక.21:14

(5) పండ్రెండు వేల చదరంగ విస్తారము గల క్రొత్త యెరూషలేము, ప్రక.21:16

(6) పండ్రెండు ముత్యములతో చేసిన పండ్రెండు తలుపులు, ప్రక.21:21

(7) పండ్రెండు రకాల ఫలాలు కలిగిన జీవ వృక్షము, ప్రక.22:2

7. నలుబది – కాలము కొరకైన సంఖ్య

a. కొన్ని సందర్భాలలో ఉన్న సంఖ్య ఉన్నట్లే విలువ (నిర్గమము మరియు అరణ్యసంచారము, ఉదా. నిర్గ. 16:35), ద్వితీ. 2:7; 8:2

b. ఉన్న సంఖ్య ఉన్నట్లే విలువ లేక చిహ్నము కావచ్చు

(1) ఉప్పెన, అ.కా. 7:4,17; 8:6

(2) సీనాయి పర్వతము మీద మోషే, నిర్గ. 24:18; 34:28; ద్వితీ. 9:9,11,18,25

(3) మోషే జీవితము యొక్క భాగాలు

a) ఐగుప్తులో నలుబది సంవత్సరాలు

b) ఎడారిలో నలుబది సంవత్సరాలు

c) ఇశ్రాయేలీయులను నడిపించిన నలుబది సంవత్సరాలు

(4) యేసు ఉపవాసముండిన నలుబది దినములు, మత్తయి 4:2; మార్కు 1:13; లూకా 4:2

c. ఈ సంఖ్య బైబిలు నందు ఎన్ని పర్యాయములు కనిపించినది అన్నది కూడా ప్రాముఖ్యమైనట్లు గమనించండి (కాంకర్డెన్స్ ప్రకారము)

8. డెబ్బది – ప్రజల కొరకు సంపూర్ణ సంఖ్య

a. ఇశ్రాయేలీయ ప్రజలు, నిర్గ. 1:5

b. డెబ్బది మంది పెద్దలు, నిర్గ. 24:1,9

c. మరణాంతర జీవితము, దానియేలు 9:2,24

d. కార్య బృందము, లూకా 10:1,17

e. క్షమాపణ (70x7), మత్తయి 18:22

B. ఇందుకు సంబంధించిన కొన్ని మంచి పుస్తకాలు

1. John J. Davis, *Biblical Numerology* (జాన్ జె. డేవిస్ వ్రాసిన బిబ్లికల్ న్యూమరాలజీ)

2. D. Brent Sandy, *Plowshares and Pruning Hooks* (డి. బ్రెన్ట్ సాండి వ్రాసిన ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్)

**11:13 "ఎఫ్రాయిము యూదాయందు మత్సరపడడు యూదా ఎఫ్రాయిమును బాధింపడు"** క్రొత్త యుగములో ఐక్యత ఒక కీలకమైన అంశము, గమనించండి, గతంలో వలె దేవుని ప్రజలలో ఉండిన విభజనలు కాదు.

**11:14** ఈ వచనము ఆశ్చర్యకరంగా ఉంది! యెషయా పగతీర్చుకోవలని ఉన్న ఐక్య ఇశ్రాయేలును గురించి ప్రవచించుచున్నాడా లేక ''అన్యుజనులు'' యెహోవా దగ్గరకు సమాధానముగా రావడానికి వారు ఒక మార్గము అనే బయలుపాటా ఇది (చూ. 2:2-4)?

▣ **''తూర్పువారిని''** ఈ వచనము సందర్భాన్ని బట్టి అనేక వివిధ ప్రజల గుంపులను సూచించగలదు (చూ. ఆది. 29:1; న్యాయా. 6:3,33; 7:12; 8:10; 1 రాజులు. 4:30; యోబు 1:3; యెషయా. 11:14; యిర్మియా. 49:28; యెహె. 25:4,10).

**11:15** నిబంధన ప్రజల యొక్క పరంపరాలుగా ఉన్న శత్రువులు ఘోరంగా ఓడింపబడుతారు.

▣

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV** | **''అఖాతమును పాడుచేయును''** |
| **TEV, NJB** | **''ఎండిపోవును''** |
| **LXX** | **''నిర్మానుష్యము చేయును''** |
| **Peshitta** | **''పూర్తిగా ఎండిపోవును''** |
| **REB** | **''విభజింపబడును''** |

MT ని NASB అనుసరిస్తున్నది (םירחהו, BDB 355, KB 353, *Hiphil* సంపూర్ణము), UBS Hebrew Text Project దీనికి ''B'' రేటింగు (కొంత సందేహము) ఇచ్చింది. మరొక పాఠకము (בירחהו, BDB 351, KB 349). NEB మరియు REB ప్రతిపాదించిన మూలార్థాన్ని కలిగి ఉన్నాయి (םרח, KB 354 II, *Hiphil* సంపూర్ణము), అర్థము ''చెదరగొట్టు'' లేక ''విభజించు'' (చూ. నిర్గ. 14:16). ఇది ఒక క్రొత్త నిర్గమానికి ఒక నీలినీడ (చూ. 11వ. వచనము)!

**11:16 ''దారి కలుగునట్లు''** 19:23 లోని పూర్తి నోట్స్ చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 9 మరియు 11 అధ్యాయాలు ఉపయోగించిన బాలుని బిరుదులు తన దైవము యొక్క ఉద్ఘాటన ఉందా?
2. 7 మరియు 10:4 నుండి 34 వరకు ఉన్న అధ్యాయాల చారిత్రిక పూర్వపరాన్ని వివరించండి.
3. పరలోకములో ప్రకృతి కూడా భాగము కానున్నదా?

# యెషయా 12

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| కృతజ్ఞతలు చెల్లింపబడెను | ఒక స్తుతి కీర్తన | రెండు పాటలు | కృతజ్ఞతాస్తుతుల కీర్తన | కీర్తన |
| 12:1-6<br>(1-6) | 12:1-2<br>(1-2) | 12:1-2<br>(1-2) | 12:1-3<br>(1-3) | 12:1-2<br>(1-2) |
| | 12:3<br>(3) | 12:3-4<br>(3b-4) | | 12:3-6<br>(3-6) |
| | 12:4-6<br>(4b-6) | | 12:4-6<br>(4b-6) | |
| | | 12:5-6<br>(5-6) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ (లేక ఇవి) స్తుతి కీర్తనలు ''ఇమ్మానుయేలు యొక్క గ్రంథము'' (అది., 7-12 అధ్యాయాలు) ముగిస్తున్నాయి.

B. ''ఆ దినమున'' అనే ప్రారంభ వచనము 4వ. వచనములో తిరిగి వచ్చింది కనుక కొంతమంది (JB, NASB Study Bible) ఇక్కడ రెండు కీర్తనలు ఉన్నయని తలంచారు.
   1. 1-3 వచనాలు, నిర్గ. 15:1-17; కీర్తన 118
   2. 4-6 వచనాలు, కీర్త. 165:1; 148:13

C. ఇది నిర్గమకాండము 15వ. అధ్యాయం (మోషే కీర్తన) మరియు కీర్తన 118 ల వంటిదే. గొప్ప విజయము మరియు విడుదల సమయాలలో తరచూ ఇశ్రాయేలీయులు వారి దేవునికి స్తుతికీర్తనలు రచించేవారు.

**NASB (సవరించబడిన) వాక్యము: 12:1-6**

**[1]ఆ దినమున మీరీలాగందురు**
**"యెహోవా, నీవు నామీద కోపపడితివి**
**నీ కోపము చల్లారెను నిన్ను స్తుతించుచున్నాను**
**నీవు నన్ను ఆదరించి యున్నావు.**
**[2]ఇదిగో నా రక్షణకు కారణభూతుడగు దేవుడు,**
**నేను భయపడక ఆయనను నమ్ముకొనుచున్నాను**
**యెహోవా యెహోవాయే నాకు బలము**
**ఆయనే నా కీర్తనకాస్పదము**
**ఆయన నాకు రక్షణాధారమాయెను"**
**[3]కావున మీరు ఆనందపడి రక్షణాధారములైన బావులలోనుండి నీళ్లు చేదుకొందురు**
**ఆ దినమున మీరీలాగందురు**
**[4]"యెహోవాను స్తుతించుడి ఆయన నామమును ప్రకటించుడి**
**జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి**
**ఆయన నామము ఘనమైనదని జ్ఞాపకమునకు తెచ్చు కొనుడి.**
**[5]యెహోవానుగూర్చి కీర్తన పాడుడి**
**ఆయన తన మహాత్మ్యమును వెల్లడిపరచెను**
**భూమియందంతటను ఇది తెలియబడును.**
**[6]సీయోను నివాసీ, ఉత్సాహధ్వని బిగ్గరగా చేయుము**
**నీ మధ్యనున్న ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుడు ఘనుడై యున్నాడు.**

**12:1 "మీరీలాగందురు"** క్రియ (BDB 55, KB 65, *Qal* సంపూర్ణము) ఒక ఇశ్రాయేలీయ వ్యక్తి (ఏకవచనము) స్థిరపడిపోయిన ప్రవర్తనను తెలియజేస్తున్నది. ఇది దాదాపుగా నిర్గ. 15:1-17 లో ఉన్న విజయోత్సవ పాటవలె ఉంది. ఇది కూడా యెహోవా యొక్క విడుదల కొరకు పాడిన స్తుతి కీర్తనే. ఒక వ్యక్తి నిబంధన సమాజము తరుపున మాట్లాడుతున్నాడు.

ఈ సంక్షిప్త పద్యము ఇక్కడే ఉంచడానికిగల కారణం ఇది 11:11-16 లో ప్రస్తావించబడిన ప్రవాసమునుండి తిరిగివచ్చుటతో జతచేయబడి ఉంది. దీనికి అన్యులు యెహోవాను తెలిసికొని, ఆయన వద్దకు వచ్చే సిద్ధాంతపరమైన గురిని కూడా ఇది కలిగి ఉంది (చూ. 2:2-4; 11:10; 12:4-6).

▣ **"ఆ దినమున"** చరిత్రలో యెహోవా యొక్క కార్యము కొరకు ఉన్న ఒక జాతీయపదము, ఇది ఐహికంగా కావచ్చు లేక మరణానంతరం కావచ్చు. ఇది రాబోవు లెక్క అప్పజెప్పవలసిన సమయం. కొంతమందికి ఇది ఆనందము మరియు విజయోత్సవ సమయం కాగా, మరికొందరికి ఇది ఒక తీర్పు మరియు త్రోసివేసే సమయం! నిబంధన అవిధేయత కాలాన్ని మరియు నిత్యత్వాన్ని ప్రభావతం చేస్తుంది!

ఈ వచనం 1 మరియు 4 వ. వచనాలలో కనిపించుటచేత, ఈ అధ్యాయానికి రెండు స్తుతి కీర్తనలు ఉండే వీలుంది (చూ. JB).

▣ **"నిన్ను స్తుతించుచున్నాను"** క్రియ (BDB 392, KB 389 II, *Hiphil* అసంపూర్ణము ఒక ఉద్బాధకంగా ఉపయోగింపబడింది), ప్రధాన అర్థము ''విసరివేయుటకు'' లేక ''విడిచిపేయుట''. ఏదిఏమైనా, ప్రత్యేకించి కీర్తనలలో, *Hiphil* జాతిలో ఇది ''ఒప్పుకొనుటకు'' లేక ''స్తుతించుటకు'' అని తెలియజేస్తున్నది. ఇది యెషయాలో 12:1,4; 25:1; 38:18,19 వచనాలలో కనిపిస్తుంది.

▣ **"యెహోవా"** 1:1 లోని ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము.

▣ **"నీవు నామీద కోపపడితివి"** ఇది తన నిబంధన ప్రేమ రెండుసార్లు ఉల్లంఘించుట చేత యెహోవా యొక్క ప్రతిచర్యను ప్రతిబింబిస్తున్నది (చూ. 40:1-2; 54:8; ఇంకా మిగిలినవి చాలా). చాలా మంది బైబిలు పాఠకులకు దేవుని కోపాన్ని అర్థంచేసికోవడం కష్టము. నాకైతే ద్వితీ. 5:9 వచనాన్ని 5:10 తో పోల్చుకోవడం ఎంతో సహాయపడింది. దేవుని కోపాన్ని తల్లిదండ్రులు పిల్లకు ఇచ్చే శిక్షణగా అర్థంచేసికోవడమే సరైంది (చూ. హెబ్రీ. 125-13).

▣ **"నీ కోపము చల్లారెను"** ఈ క్రియ (BDB 996, KB 1427, *Qal* జస్సీవు) మానవులకు ఉపయోగింపడేటప్పుడు మామూలుగా ''మారుమనస్సు'' వలె తర్జుమా చేయబడింది. మరో విధంగా యెహోవా తన నిబంధన ప్రజలను బట్టి (అది., హోషయా 11:8-9) మనసు మార్చుకొన్నాడు (అది., తన మనస్సును మరియు కార్యాలను మార్చుకొన్నాడు). పా.ని. లో ఇది వారి మారుమనస్సుతో ప్రతేకించి సంబంధము కలపబడి తరచూ వాడబడింది. ఏదిఏమైనా, క్రొ.ని.లో (మరియు క్రొత్త ఒడంబడిక, యిర్మియా 31:31-34; యెహెజ్కేలు 36:22-38) పతనమైన మానవాళి క్రియాశీలత/నిర్ధారణ/సంస్కరణలకు వేరుగా ఆయన కృప మరియు కనికరాల ద్వారా ఇది ఒక ప్రేరణగా ఉంది!

▣ **"నీవు నన్ను ఆదరించి యున్నావు"** ఈ క్రియ (BDB 636, KB 688, *Piel* అసంపూర్ణము) నకు అర్థము ''ఆధరణ,'' లేక ''ఓదార్పు'' (చూ. 22:4; 40:1; 51:3,12,19; 61:2; 66:13). తీర్పు తరువాత ఆదరణ వస్తుంది; శిక్షింపబడిన తరువాత సహవాసము పునరుద్ధరింపబడుతుంది! యెహోవా యొక్క మారని తన కనికర స్వభావములోనే తరుగుబాటుదారులకు మరియు పాపులకు నిరీక్షణ ఉంది (చూ. మలాకీ 3:6).

**12:2 "నా రక్షణకు కారణభూతుడగు దేవుడు"** ఈ పద్యవరుసలో వచనాన్ని తీవ్రీకరించుటకు క్రియ ఇవ్వబడలేదు. ''రక్షణ'' (BDB 447) అనే పదము కొరకు 33:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ఆయనను నమ్ముకొనుచున్నాను"** ఈ క్రియ (BDB 105, KB 120, *Qal* అసంపూర్ణము) ఏదైతే స్థిరంగా ఉందో (అది., ఆధారపడతగ్గ) లేక ''ముందర సాగిలపడుటకు'' అనే అర్థాన్ని కలిగి ఉంది. ఈ క్రియ దేవుని మీద నమ్మకంగా ఆధారపడడాన్ని తెలియజేస్తున్నది (చూ. 26:3,4; Ps. 78:22).

▣ **"నేను భయపడక"** ఈ క్రియ (BDB 808, KB 922, *Qal* అసంపూర్ణము) నమ్మికకు వ్యతిరేకమైన పదము (చూ. ద్వితీ. 28:66; యెషయా 44:8,11). వారు యెహోవాను నమ్మియున్నారు కనుక తన కోపానికి భయపడవలసిన అవసరం లేదు కాని వారు ఆయన నిబంధ ప్రేమ మరియు ప్రమాణాల మీద ఆధారపడవలసి ఉంది (చూ. 1 యోహాను 4:17-18)!

▣ **"యెహోవా యెహోవాయే"** ఇది దైవము యొక్క రెండు పేర్ల సంబంధితాలు.

1. יה, BDB 219 యెహోవా కొరకు సంక్షపముగా సంగ్రహము (చూ. నిర్గ. 17:16; కీర్త. 118:14; యెష. 26:4; 38:11)
2. יהוה, BDB 217 (యెహోవా)

''ఉన్నవాడు'' అనే క్రియాపదము నుండి దేవుని యొక్క నిబంధన పేర్లకు సంబంధించిన సిద్ధాంతాల పూర్తి తర్కణ కొరకు 1:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నాకు బలము ఆయనే నా కీర్తనకాస్పదము"** 12:2a లాగే ఈ రెండు నామవాచకాలకు క్రియ లేకుండా ఉంది, ఇది మెసోరిటికు పండితులచే గుర్తింపబడింది.

1. బలము, BDB 738, 49:5 లోని ''సేవకుడు'' ను మరియు కీర్త. 81:1 లోని ఇశ్రాయేలు యొక్క స్తుతిని వివరిస్తున్నది.
2. కీర్తన, BDB 274 I; ఇదే రెండు నామవాచకాలు నిర్గ. 15:2 అలాగే కీర్త. 118:14 లలోని మోషే విజయగీతాలలో కనిసిస్తాయి

రెండవ నామవాచకము, זמרה యొక్క అర్థము స్పష్టంగా తెలియదు (BDB 275 II).

1. పాట, NASB, NKJV, NJB, Peshitta (BDB 274 I, KB 274 I)
2. బలము, NRSV, TEV, JPSOA (KB 274 II)
3. LXX లో ''నా మహిమ మరియు నా స్తుతి'' అని ఉంది
4. REB లో ''నా ఆశ్రయము మరియు నా రక్షణ'' అని ఉంది
5. ఇక్కడున్న ఇది నిర్మాణము (זמרת) వలె ఆది. 43:11 లో ఉంది, అక్కడ అది ''భూమి యొక్క మంచి ఫలాలు'' అని తర్జుమాచేయబడింది.

▣ 1వ. వరుస చూడడానికి ఏదో ఒకదానిని నొక్కిచెప్పుతుండగా 4వ. వరుస దాని పెరుగుదలను చూస్తుండము ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. హెబ్రీ పద్యకావ్యము గజిబిజిగా ఉంటుంది. హెబ్రీ పద్యకావ్యము మీద ఇవ్వబడిన ప్రారంభ శీర్షికలు చూడుము.

**12:3** క్రియకు రెండు సాదృశ్యాలు ఉన్నాయి.

1. దేవుని యొక్క బహుమానమైన జీవనాధార నీరు, వ్యవసాయము మరియు పశుసంపద మీద ఆధారపడిన వారికి ఎంతో ముఖ్యము. మంచినీరు ఒక దేవుని ఆశీర్వాదముగా పరిగణింపబడింది (చూ. ద్వితీయోపదేశకాండము 27-29).
2. దేవుని యొక్క బహుమానాలకు సంపూర్ణ ఆధారాలు రక్షణ/విమోచనల వలె చెపుతున్నది (చూ. 48:18; కీర్త. 36:9; యిర్మియా 2:13; 17:13).

▣ **"నీవు"** 1-2 వచనాల యొక్క ఏకవచనము అందరి అనందము యొక్క బహువచనమునకు మార్చబడింది (చూ. 4-6 వచనాలు).

**12:4-6** ఈ వచనాలు దేవుని యొక్క ఆనందపూరిత, కృతజ్ఞతగల ప్రజలు (చూ. 6b వచనము) ఈ కింది వాటిని చేయాలి, చేస్తే ఎందుకు చేయాలి అనే పట్టికను చేశాయి (5b; 6b వచనాలు)

1. స్తుతించుడి, BDB 392, KB 389, *Hiphil* ప్రార్థనార్థకము, చూ.1వ. వచనము (ఆరాధన సన్నివేశము)
2. ఆయన నామమును ప్రకటించుడి, BDB 894, KB 1128, *Qal* ప్రార్థనార్థకము (ఆరాధన సన్నివేశము)
3. జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి, BDB 393, KB 390, HIphil ప్రార్థనార్థకము
4. ఆయన నామము ఘనమైనదని జ్ఞాపకమునకు తెచ్చుకొనుడి, BDB 269, KB 269, *Hiphil* ప్రార్థనార్థకము
5. యెహోవానుగూర్చి కీర్తన పాడుడి, BDB 274 I, KB 273, *Piel* ప్రార్థనార్థకము (అది., ఆరాధన సన్నివేశము)
6. భూమియందంతటను ఇది తెలియబడును, *Kethiv* (ఇది వ్రాయబడెను) BDB 393, KB 390, *Pual* అసమాపక క్రియ; *Qere* (ఇది చదవబడెను) BDB 393, KB 390, *Hophal* అసమాపక క్రియ (Owens, *Analytical Key* లో *Hiphil* అసమాపక క్రియ)
7. బిగ్గరగా చేయుము, BDB 843, KB 1007, *Qal* ప్రార్థనార్థకము, చూ. 54:1
8. ఉత్సాహధ్వని, BDB 943, KB 1247, *Qal* ప్రార్థనార్థకము, చూ. 54:1

సువార్త పరిచర్య ఆదేశము మళ్ళీ ఇవ్వబడడం గమనించండి (చూ. 2:2-4; 51:4-5).

**12:4 "ఆయన నామమును ప్రకటించుడి"** ఈ వచనము ఆరాధన సన్నివేశములో పాలిభాగస్తులు కావడాన్ని తెలియజేస్తున్నది (చూ. ఆది. 4:26; 12:8; 21:33; 26:25; నిర్గ. 34:5-7; రోమా. 10:9-13). పేరు ఆయన వ్యక్తిత్వాన్ని, ఆయన స్వభావలక్షణాన్ని ప్రదర్శిస్తున్నది! ఆయనను పిలుచుట చేత ఆయన అవసరత మరియు ఆయన వలె మనము ఉండాలనే ఆశ మరియు ఆయనను సంతోషపరచాలని మనము ఎరిగినట్లు అర్థము. ఈ వచనము సహవాసము కొరకు మనకున్న ఆశను తెలియజేస్తున్నది (చూ. యెషయా. 43:1; 45:3,4)!

NIDOTTE, వా. 4; పే. 150, యెహోవా యొక్క పేరుకు సంబంధించిన మంచి జాబితా ఒకటి ఉంది.

| | |
|---|---|
| 1. ఇది స్తుతింపతగినది, యావేలు2:26 | 6. ఇది ప్రకటింపతగినది, యెషయా 12:4 |
| 2. ఇది ప్రేమింపతగినది, కీర్త. 5:11 | 7. ఇది దానిమీద ఆధారపడ తగినది, మీకా 4:5 |
| 3. ఇది నిర్ధారించుటకుతగి ఉన్నది, కీర్త. 22:22 | 8. ఇది దూషింపతగినది, యెషయా 52:5 |
| 4. ఇది భయపడ తగినది, మలాకీ 4:2 | 9. ఇది మాలిన్యము చేయతగినది, యిర్మీయా 34:6 |
| 5. ఇది పేచియుండతగినది, కీర్త. 52:9 | 10. ఇది అపవిత్రపరచ తగినది, యెహె. 36:21-23 |

దేవుని ప్రజలు ఆయనను ప్రతికూలముగాను లేక వ్యతిరేకముగాను ప్రతిబింబించగలరు, ఏది ఏమైనా మనము ఆయనను ప్రతిబింబిస్తాము (చూ. మత్తయి 5:13-16)!

**12:5 "భూమియందంతటను ఇది తెలియబడును"** తన పోలిక చొప్పున మరియు స్వరూపములో చేయబడిన మానవులందరూ (చూ. ఆది. 1:26, 27); స్వయాన తనతోనే సహవాసము చేయడానికి సృష్టింపబడిన వారు (చూ. ఆది. 3:8), తిరిగి తమ సృష్టికర్తతో సన్నిహిత, అనుదిన విశ్వాస సంబంధాలు కలిగి ఉండాలనేదే యెహోవా యొక్క గురిగా ఉంది! ఇదే బయలుపాటు యొక్క గురి కూడా (చూ. యెషయా 2:2-4; 25:6-9; 42:6-12; 45:22-23; 49:5-6; 51:4-5; 56:6-8; 60:1-3; 66:23; కీర్త. 22:27; 66:24; 86:8-10; మీకా 4:1-4; మలాకీ 1:11; యోహాను 3:16; 4:42; 1 తిమోతి. 2:4; తీతు 2:11; 2 పేతురు. 3:9; 1 యోహాను 2:1; 4:14).

**12:6** ఈ వచనము యెరూషలేము దేవాలయములో సరిపోతుంది. నిబంధన మందసము మీద ఉన్న రెండు కెరూబుల రెక్కల మధ్య స్థలంలో యెహోవా పాదపీఠము ఉన్నట్లు చూడబడింది, అది భూమి మరియు ఆకాశము కలిసే చోటుగా భావించబడింది. ఈ వివరణ బాలుని పేరు ''ఇమ్మానుయేలు'' కు సమానముగా ఉంది, అర్థము ''దేవుడు మనతో ఉన్నాడు.'' యెహోవా ప్రత్యక్షత మరియు తనతో వ్యక్తిగత సంబంధము కలిగి ఉండుటకంటె మించిన ఆశీర్వాదము మరొకటి లేదు!

▣ **''ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుడు''** 1:11,24 లోని నోట్స్ చూడుము.

# యెషయా 13

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బబులోను గురించిన ప్రవచనాలు | బబులోను గురించిన ప్రకటన | పరదేశజనులకు విరోధంగా మౌలిఖాలు (13:1-23:18) | దేవుడు బబులోనును శిక్షిస్తాడు | బబులోనుకు విరోధంగా |
| 13:1-5 (2-5) | 13:1 | 13:1 | 13:1 | 13:1 |
| | 13:2-3 (2-3) | 13:2-3 (2-3) | 13:2-3 | 13:2-22 (2-22) |
| ప్రభువు దినమందు తీర్పు | 13:4-5 (4-5) | 13:4-5 (4-5) | 13:4-5 | |
| 13:6-16 (6-16) | 13:6-10 (6-10) | 13:6-22 (6-22) | 13:6-10 | |
| | 13:11-16 (11-16) | | 13:11-13 | |
| బబులోను మాదీయులకు లొంగిపోవుట | | | 13:14-16 | |
| 13:17-22 (17-22) | 13:17-22 (17-22) | | 13:17-22 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాపుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతృష్టి

A. 13వ. ఆధ్యాయం యెషయా గ్రంథములో ఒక క్రొత్త విభజనను చేస్తున్నది, ఈ విభజన 21:17 మరియు 23:1-18 వరకు విస్తరించబడింది. ఈ భాగము చుట్టుప్రక్కలున్న అన్యదేశాల యొక్క తీర్పుతో వ్యవహరిస్తుంది. దీనికిదే ఒక సాహిత్యరకముగా ఉంది. ఇది చాలా వరకు యిర్మియా 26-51; యెహె. 25-32; ఆమోసు 1-2; ఓబద్యా, నహూము, జఫన్యా 2 లాగే ఉంటుంది.

B. యెహోవా తన ప్రవక్త ద్వారా, చిన్నవైనా లేక పెద్దవైనా, చుట్టుప్రక్కలున్న దేశాలను సంభోదిస్తున్నాడు; వారెన్నడు వినని లేక స్పందిచని సందేశాలను ఇస్తున్నాడు. ఇది ఆయన యొక్క విశ్వజనీన సారభౌమాధికారన్ని ప్రదర్శిస్తున్నది (చూ. 2:1-4; 9:7; 11:9)! ఆయన భూమంతటికి రాజు; సృష్టికి ప్రభువై ఉన్నాడు (చూ. LXX ద్వితీ. 32:8)!

C. ప్రస్తావించబడిన దేశాలు ఇవి

1. బబులోను (లేక ''బబులోను యొక్క రాజు'' అనే బబులోనీయుల సింహాసపేరను ఉపయోగించుకొన్న అష్షూరు),13:1-14:23
2. అష్షూరు, 14:24-27
3. ఫిలిష్తియా, 14:28-32
4. మోయాబు, 15:1-16:14
5. సిరియా, 17:1-3
6. ఇశ్రాయేలు, 17:4-14
7. ఇతియోఫియా (కూషు), 18:1-7; 20:1-6
8. ఐగుప్తు, 19:1-25; 20:1-6
9. బబులోను, 21:1-10
10. ఏదోము, 21:11-12
11. అరేబియా, 21:13-17
12. యెరూషలేము, 22:1-25
13. తూరు, 23:1-18

14:24-27 వచనాలలో అష్షూరు తొలగింపబడునట్లుగా నీవు గమనించగలవు. ఇది ఆశ్చర్యముగా ఉంది

1. యెషయా కాలంలో అష్షూరు సమస్యాత్మకంగా ఉన్నపుడు బబులోను మొదట చెప్పబడింది.
2. 21:1-10లో బబులోను మళ్ళీ చెప్పబడింది
3. ఒక క్రొత్త ముఖ్యాంశముగా కాకుండా 14:24-27 లో ఉన్నట్లుండి అష్షూరు ప్రస్తావించబడింది (అది., ''దేవోక్తి'').

సందర్భానుచితముగా ఈ సమస్యతో వ్యవహరించాడానికి ఉన్న ఒక విధానము 13:1-14:27 వచనాల మొత్తాన్ని అష్షూరు దిశగా చూడడమే. అష్షూరు పూర్తిగా క్రీ.పూ. 689 లో బబులోనును జయించుకొని, దాని బిరుదు ''బబులోను రాజు'' ను వీరు పెట్టుకొన్నారు (చూ. 14:4). ఒకవేళ ఇదే వాస్తవమైతే, అప్పుడు క్రొత్త బబులోను కాకుండా (నెబుకద్నెజరు) మునపటి బబులోను (Merodach-baladan) క్రీ.పూ. 729 లో అష్షూరు చేతికి చిక్కబడింది మరియు ముఖ్యపట్టణమైన బబులోను దోచుకోబడి, క్రీ.పూ. 689 లో నాశనము చేయబడింది. NASB Study Bible (పే. 976) 14:24 లో ఒక క్రొత్త ''oracle'' ముఖ్యాంశము లేదని గమనించింది, ఇది 13:1-14:32 నుండి ఒకే సాహిత్యభాగమని తెలియజేస్తున్నది.

ఈ సమీకరణలో ఒక సమస్య ఉంది, అది క్రీ.శ. 539 లో క్రొత్త-బబులోనును ''మోదీయులు'' నాశనము చేసినట్లు 17వ. వచనములో చెప్పబడింది. ఏదిఏమైనా, 660 లో అష్షూరు యొక్క బలహీనతతో, మోదీయ మరియు బబులోను Ashurbanipal పరిపాలనలో క్షీణించిపోయిన సామ్రాజ్యం మీద తిరుగుబాటుకు ఏకమైయ్యారు (IVP Bible Background Commentary, పే. 601). క్రీ. పూ. 612 లో మోదీయ మరియు బబులోను మిశ్రమానికి అష్షూరు ముఖ్యపట్టణము లొంగిపోయింది.

D. పద్యకావ్య భాగాలు ఎలా ఉత్తము పురష (ప్రవక్త దేవుని కొరకు మాట్లాడుట) నుండి ప్రథమ పురుషానికి (ప్రవక్త దేవుని గురించి మాట్లాడుట) ఎలా మారిపోతుందో చెప్పడానికి ఇది మంచి ఉదాహరణ.

1. 1-3 వచనాలు, ఉత్తమ పురుషము
2. 4-10 వచనాలు, ప్రథమ పురుషము
3. 11-16 వచనాలు, ఉత్తమ పురుషము
4. 17-18 వచనాలు, ఉత్తమ పురుషము
5. 19-22 వచనాలు, ప్రథమ పురుషము

అయితే, 13 మరియు 19 వచనాలు ఈ నిర్మాణాన్ని అనుసరించడం ఎంత కష్టమో తెలియజేస్తున్నాయి. నిజానికి ప్రవక్త సందేశాన్ని "పద్యకావ్యంగా" బయలుపరచడానికి ముందుకు వెనుకకు స్వేచ్ఛగా కదులుతున్నాడు (పదవిన్యాసాలు, వరుస మోత, అరుదైన పదాలు, పురుషములను మార్చడం).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 13:1-16**

**1ఆమోజు కుమారుడైన యెషయాకు బబులోనుగూర్చి ప్రత్యక్షమైన దేవోక్తి**

**2జనులు ప్రధానుల ద్వారములలో ప్రవేశించుటకు**
**చెట్లులేని కొండమీద ధ్వజము నిలువబెట్టుడి**
**ఎలుగెత్తి వారిని పిలువుడి సంజ్ఞ చేయుడి.**
**3నాకు ప్రతిష్ఠితులైనవారికి నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను**
**నా కోపము తీర్చుకొనవలెనని**
**నా పరాక్రమశాలురను పిలిపించియున్నాను**
**నా ప్రభావమునుబట్టి హర్షించువారిని పిలిపించి యున్నాను.**
**4బహుజనులఘోషవలె కొండలలోని**
**జనసమూహము వలన కలుగు శబ్దము వినుడి**
**కూడుకొను రాజ్యముల జనములు చేయు అల్లరి శబ్దము వినుడి**
**సైన్యముల కధిపతియగు యెహోవా యుద్ధమునకై**
**తన సేనను వ్యూహక్రమముగా ఏర్పరచుచున్నాడు**
**5సర్వలోకమును పాడుచేయుటకై**
**ఆయన దూరదేశమునుండి ఆకాశ దిగంతముల నుండి**
**యెహోవాయును ఆయన క్రోధము తీర్చు ఆయుధ ములును వచ్చుచున్నారు.**
**6యెహోవా దినము వచ్చుచున్నది ఘోషించుడి**
**అది ప్రళయమువలె సర్వశక్తుడగు దేవుని యొద్దనుండి వచ్చును.**
**7అందుచేత బాహువులన్నియు దుర్బలములగును**
**ప్రతివాని గుండె కరగిపోవును**
**8జనులు విభ్రాంతినొందుదురు**

వేదనలు దుఃఖములు వారికి కలుగును
ప్రసవవేదన పడుదానివలె వారు వేదనపడెదరు
ఒకరినొకరు తేరి చూతురు వారి ముఖములు జ్వాలలవలె ఎఱ్ఱబారును.
[9]యెహోవా దినము వచ్చుచున్నది.
దేశమును పాడుచేయుటకును
పాపులను బొత్తిగా దానిలోనుండకుండ నశింపజేయుటకును
క్రూరమైన ఉగ్రతతోను ప్రచండమైన కోపము తోను అది వచ్చును.
[10]ఆకాశ నక్షత్రములును నక్షత్రరాసులును
తమ వెలుగు ప్రకాశింపనియ్యవు
ఉదయకాలమున సూర్యుని చీకటి కమ్మును
చంద్రుడు ప్రకాశింపడు.
[11]లోకుల చెడుతనమునుబట్టియు
దుష్టుల దోషమునుబట్టియు
నేను వారిని శిక్షింపబోవు చున్నాను
అహంకారుల అతిశయమును మాన్పించెదను
బలాత్కారుల గర్వమును అణచివేసెదను.
[12]బంగారుకంటె మనుష్యులును ఓఫీరు దేశపు సువర్ణముకంటె
నరులును అరుదుగా ఉండ జేసెదను.
[13]సైన్యములకధిపతియగు యెహోవా ఉగ్రతకును
ఆయన కోపాగ్ని దినమునకును
ఆకాశము వణకునట్లును
భూమి తన స్థానము తప్పు నట్లును నేను చేసెదను.
[14]అప్పుడు తరుమబడుచున్న జింకవలెను
పోగుచేయని గొఱ్ఱలవలెను
జనులు తమ తమ స్వజనులతట్టు తిరుగుదురు
తమ తమ స్వదేశములకు పారిపోవుదురు.
[15]పట్టబడిన ప్రతివాడును కత్తివాత కూలును
తరిమి పట్టబడిన ప్రతివాడును కత్తివాత కూలును
[16]వారు చూచుచుండగా వారి పసిపిల్లలు నలుగ గొట్టబడుదురు
వారి యిండ్లు దోచుకొనబడును
వారి భార్యలు చెరుపబడుదురు.

**13:1**
**NASB, NRSV, REB** "దేవోక్తి"

**NKJV** "భారము"

**TEV** **“ఒక సందేశము”**

**NJB** **“ప్రకటన”**

**LXX** **“ఒక దర్శనము”**

**Peshitta** **“ఒక ప్రవచనము”**

ఈ పదము (BDB 672, KB 639) ‘‘భారము’’ లేక ‘‘భరువు’’ అనే అర్థాన్ని ఇస్తుంది. ఇది (BDB 672 III) యెషయా యొక్క ఈ భాగంలో (13-23 అధ్యాయాలు) పదకొండు సార్లు ఇశ్రాయేలు చుట్టుప్రక్కల దేశాలను గురించిన దేవోక్తులను వివరించడానికి ఉపయోగింపబడింది. ఈ పదము సహజంగా ఈ క్రింది వాటిని తెలియజేస్తున్నది

1. ఒక సందేశాన్ని ప్రకటించడానికి స్వరము ఎత్తబడింది
2. ఒక సందేశము ఒకరి ద్వారా గ్రహీతకు పంపబడింది
3. ఒక దైవోక్తి తీర్పుతో భారము కలిసికొని ఉంది.

▣ **“బబులోను”** ఇది దేవుని ప్రజలను ప్రభావితము చేస్తున్న సారవంతమైన వర్ధమాన సామ్రాజ్యము. సారవంత వర్థామానము యొక్క ఈ మొదటి ప్రధాన ప్రపంచ శక్తి ఇశ్రాయేలును ప్రభావితము చేసింది అష్షూరు, తరువాత క్రొత్త బబులోను, తరువాత మాదీయ-పర్షియా. బైబిలులో బబులోను అన్యాయానికి మరియు కౄరత్వానికి చిహ్నముగా ఉపయోగింపబడింది (చూ. I Pet. 5:13; Rev. 14:8; 16:19; 17:5). బబులోను యొక్క పతనము 13:1-14:23 (పాత బబులోను) మరియు 21:1-10 (క్రొత్త బబులోను) లో చెప్పబడింది. సందర్భానుచిత అంత్దృష్టి, C, రెండువ పేరాగ్రఫులోని నోట్ చూడుము.

▣ **“ఆమోజు కుమారుడైన యెషయా”** యెషయా కాలములో ఇశ్రాయేలు మరియు యూదా యొక్క ప్రధాన సమకాలీన శత్రువు అష్షూరు. అయితే ఒక దేవుని ప్రవక్త వలె ఆయన పాత బబులోను, అష్షూరు, క్రొత్త బబులోనుల భౌష్యత్తు పతనాలు మరియు కైజరు చక్రవర్తి ఉద్భవించడం (చూ. 717వ. వచనము; 44:28-45:1) గురించి ముందుగానే చెప్పాడు (‘‘చూశాడు’’, BDB 302, KB 301, *Qal* సంపూర్ణము, చూ. 1:1; 2:1; 13:1; ఆమోసు 1:1; మీకా. 1:1; హబ. 1:1). ఎవరైతే ముందుగా తెలియజేసిన ప్రవచనాన్ని తృణీకరిస్తారో వారు వారి వ్యాఖ్యానాలన్నిటికి ప్రభావితమయ్యే పక్షపాతాన్ని చూపిస్తున్నారు! సందర్భానుచిత అంత్దృష్టి, C, రెండువ పేరాగ్రఫులోని నోట్ చూడుము.

ముందుగా తెలియజేసిన ప్రవచనమే ఒకటియైన మానవాతీత ఆత్మప్రేరిత బైబిలుకు ప్రధానమైన ఆధారము. ఆన్ లైన్ www.freebiblecommentary.org Lakeside Baptist church లోని ‘‘Video Sermons” లలోని “The Trustworthiness of the Old Testament” మరియు “The Trustworthiness of the New Testament” ప్రసంగాలను చూడుము.

**13:2** ఇది గొప్ప సైన్యసమూహము యొక్క కూటమిని తెలియజేస్తున్నది (చూ. 9వ. వచనము). 17వ. వచనము నుండి మనము ఈ సైన్యము (1) అష్షూరు లేక (2) కోరెషు II పాలనలోని మీదోను-పర్షియా చేత దేవుడు ‘‘పాత’’ లేక ‘‘క్రొత్త’’ బబులోనును ఓడించడానికి వీటి సమకూర్చాడని మనము తెలిసికొన్నాము (చూ. 44:28; 45:1).

▣ **“ధ్వజము నిలువబెట్టుడి”** ఇది పూర్వపు సైన్యాలు ఎలా ఒకరితో ఒకరు విషయాలను తెలియజేసికొనేవారో తెలియజేస్తున్నది.

1. సులువుగా కనిపించే స్థలాలలో ధ్వజాలు, పతాకాలు, చూ. 5:26; 31:9; యిర్మియా. 51:12
2. అరుపులు (ఈలలు, చూ. 5:26)
3. చేతి సంజ్ఞలు, చూ. 10:32; 19:16

ఇక్కడ యెహోవా యొక్క చిత్తాన్ని తెలియజేసే వరుస ప్రార్థనార్థకాలు ఉన్నాయి.

1. పైకెత్తుడి, BDB 669, KB 724, *Qal* ప్రార్థనార్థకము

2. నిలువబడుడి, BDB 926, KB 1202, *Hiphil* ప్రార్థనార్థకము
3. ఊపుడి, BDB 631, KB 682, *Hiphil* ప్రార్థనార్థకము, చూ. 10:32; 11:15; 19:16
4. ప్రవేశించుడి, BDB 97, KB 112, *Qal* ప్రార్థనార్థకము, అయితే ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది (NEB హల్లులను మార్చి ''పెద్దలారా, మీ ఖడ్గములను తీయుడి'' అని కలిగి ఉంది)

**13:3 ''నాకు ప్రతిష్ఠితులైనవారికి నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను''** దేవుడు చరిత్రను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు! ఈ మాదీయ యోధులు నీతి లేక మతభావాలలో ప్రతిష్ఠచేయబడినవారు కారు. చాలావరకు వారు ఆయన ఆదేశాల చొప్పున పనిచేయడానికి తెలియబడని దేవుని సేవకులు ''ఏర్పరచబడిన'' (''ప్రతిష్ఠపరచబడినవారు,'' BDB 872, KB 1073, *Pual* అసమాపక క్రియ). ఇదే భావము కోరెషు 44:28లో ''నా మంద కాపరి'' అని; 45:1 లో ''నా అభిషిక్తుడు'' అని పిలుచుటలో కూడా ఉంది.

JPSOA నుండి తీసికొనబడిన The Jewish Study Bible ఫుట్ నోట్ ''నా ప్రతిష్ఠంపబడిన వాడు'' (అది., నా పరిశుద్ధపరచబడిన వాడు) గా చూసింది, ఇది అతిథులు తమకు తామే సిద్ధపరచుకొనమని అడగబడే బలియర్పణ భోజనమును సూచించునట్లు ఉంది (పే. 809).

ఈ పద్యానికి మరొక వీలు ఏమిటంటే ''యెహోవాదే యుద్ధము'' అనే పదజాలమును తెలియపరుస్తున్నట్లు చూడడం, అలాగే అయితే, అప్పుడు ఇవి బహుశా దేవదూతలను సూచిస్తుండవచ్చు (చూ. యెహోషువా 5:13-15).

**13:4** ఇది యుద్ధము మరియు యుద్ధ విజయాల శబ్దాలను తెలియజేస్తున్నది!

**13:5** యెహోవా కనానులోని తన ప్రజలను శిక్షించడానికి సారవంతవర్ధమాన దేశాలనుండి భారీ ఎత్తున సైన్యాలను రప్పించాడు (చూ. 5:26; 7:18).

▣

| | |
|---|---|
| **NASB** | **''సుదూర దిగంతాలు''** |
| **NKJV, Peshitta** | **''ఆకాశ అంచు''** |
| **NRSV** | **''ఆకాశాల అంచులు''** |
| **TEV** | **''భూమి అంచు''** |
| **NJB** | **''దిగంగాలకు దూరంగా''** |
| **LXX** | **''ఆకాశ పునాదుల లోతుల నుండి''** |

NRSV చాలా అక్షరాక్షరంగా ఉంది. ఇది సూర్యుడు ఎక్కడ ఉదయిస్తాడో తెలుపుతున్నది, కాబట్టి, తూర్పు దిశ, అదే మెసొపొటేమియా బలగాలు యొక్క స్థావరాలు ఉన్న దిశను తెలియజేస్తున్నది.

**13:6 ''ఘోష''** ఈ పదము (BDB 410, KB 413, *Hiphil* ప్రార్థనార్థకము) పెద్దగా అరవడాన్ని, ఘోషించడాన్ని సూచిస్తున్నది. ప్రాశ్చాత్యుల కంటె తూర్పు దేశాలకు దుఃఖించే భావోద్వేగాలకు ఎక్కువ విలువ ఉంటుంది. ఈ పదము తరచూ యెషయాలో ఉపయోగింపబడింది (చూ. 13:6; 14:31; 15:2,3; 16:7 [రెండుసార్లు]; 23:1,6,14; 52:5; 65:14) మరియు యిర్మీయాలో కూడా (చూ. 4:8; 25:34; 47:2; 48:20,31,39; 49:3; 51:8).

▣ **''యెహోవా దినము వచ్చుచున్నది''** సృష్టికర్త దేవుడు నీతి, న్యాయాలుగల దేవుడు. ఆయన తన లక్షణాల వెలుగులో తన సృష్టి మరియు జీవరాసులను సమీపిస్తాడు. కొన్నిసార్లు ఆయన ప్రమాణాలు మరియు ఆశీర్వాదాలతో సమీపిస్తాడు, అయితే మరికొన్నిసార్లు (ఇక్కడవలె) ఆయన తీర్పుతో సమీపిస్తాడు (చూ. ద్వితీయోపదేశ కాండము 27-29). మనస్సాక్షిగల ప్రతి జీవి ఐహిక సంబంధంగా మరియు మరణాంతర సంబంధంగా వారికి జీవితాన్ని అనుగ్రహించిన ఆయనకు లెక్క అప్పజెప్పవలసి ఉంది (చూ. 25:31-46; ప్రక. 20:11-15)!

▣ **''సర్వశక్తిమంతుడు''** ఇది హెబ్రీ బిరుదు *Shaddai*. ఇది యెహోవా కొరకు పితృక్రమానుగత పేరు (చూ. నిర్గ. 6:3). 1:1 లోని ప్రత్యేక అంశము: దైవానికి ఉన్న పేర్లు చూడుము. ''నాశనానికి'' (שׁד, BDB 99) మరియు ''సర్వశక్తిమంతుడు'' (שׁדי, BDB 994)లకు మధ్య ఉన్న పదవిన్యాసము ఉంది. యావేలు 1:15 తో ఉన్న సంబంధాన్ని గమనించండి.

**13:7-8** యెహోవా యొక్క సమీపింపు కొన్ని భయంతో కూడిన స్పందనలకు కారణమవుతుంది.

1. ''ఏడ్పు'' 6వ. వచనము
2. **''బాహువులన్నియు దుర్బలములగును'', 7వ. వచనము, చూ. యెహె. 7:17; 21:7**
3. ''ప్రతివాని గుండె కరగిపోవును'', 7వ. వచనము, చూ. 19:1; నెహెమ్యా 2:10
4. ''వారు విభ్రాంతినొందుదురు'', 8వ. వచనము
5. ''వేదనలు దుఃఖములు వారికి కలుగును'' 8వ. వచనము
6. ''ప్రసవవేదన పడుదానివలె వారు వేదనపడెదరు'' 8వ. వచనము, చూ. 21:3; 26:17; 66:7
7. ''ఒకరినొకరు తేరి చూతురు'', 8వ. వచనము
8. ''వారి ముఖములు జ్వాలలవలె ఎఱ్ఱబారును'', 8వ. వచనము

**13:9** ఈ వచనము యెహోవా యొక్క దినము పాపులకు సంబంధించినదైనట్లుగా చెపుతున్నది (చూ. 10వ. వచనము).

బీడుపోయిన మరియు నిర్మానుష్యమైన భూములు తన సృష్టిపట్ల దేవుని చిత్తానికి సరిగ్గా వ్యతిరేకముగా ఉంది (చూ. ఆదికాండము 1-2).

**13:10** తన భౌతిక సృష్టిని యెహోవా సమీపిస్తే అది ప్రకృతిలో కదలికలకు కారణమవుతుంది. ఈ ప్రతిస్పందనలు తరచూ ఒక అంత్యకాలాన్ని సూచిస్తున్నాయి కాని నిజానికి అవి కేవలం పా.ని. ప్రవక్తలకు సాదృశ్యాలు మాత్రమే మరియు అవి కేవలం బైబిళ్ళ మధ్యకాలము మరియు క్రొ.ని. అంత్యకాలానికి తిరుగుతున్నాయి.

1. ఆకాశ నక్షత్రములును నక్షత్రరాసులును తమ వెలుగు ప్రకాశింపనియ్యవు (పూర్వికులు ఇది జీవితాన్ని నిర్దేశించే దేవతలుగా భావిస్తారు) 10వ. వచనము.
2. సూర్యుని చీకటి కమ్మును చంద్రుడు ప్రకాశింపడు, 13వ. వచనము
3. ఆకాశము వణకునట్లును, 13వ. వచనము
4. భూమి తన స్థానము తప్పునట్లును, 13వ. వచనము

ఆకాశాలు. దేవుని నివాస స్థలము, అంధకారంగా మరియు భయానకంగా మారును (చూ. యెహె. 32:7; యావేలు 2:10,31; 3:15; మత్తయి 24:29; ప్రక. 6:12-13). అయితే క్రొత్త కాంతి వస్తుంది (చూ. 2:5; 9:2; 60:1-3,19-20).

**13:11 ''లోకులు''** ఇది (BDB 385) ארץ కొరకు ఒక పద్యానికి సంబంధించిన పర్యాయపదము (అది., ''దేశము,'' ''భూమి,'' చూ. 14:21; 24:4; 34:1). ఇది స్పష్టంగా ఒక అతిశయోక్తి (లేక కాకపోవచ్చు, చూ. 24:4; 34:1), అయితే ఇది సృష్టికర్త మరియు ఈ భూమియొక్క నిర్వాహకుడైన యెహోవా యొక్క సిద్ధాంతపరమైన భావాన్ని తెలియజేస్తున్నది!

మానవులు ఎలా చెప్పబడ్డారో చిత్రింపబడ్డారో గమనించండి.

1. చెడుతనము
2. దుష్టుల దోషము
3. అహంకారుల అతిశయము
4. బలత్కారుల గర్వము

ఇవే లక్షణాలు నిబంధన ప్రజలకు 2:9,11,17; 5:15 లో నిబంధన ప్రజలకు చెప్పబడ్డాయి! పతనము యొక్క అపాయకరమైన కీటకాలు ప్రతిచోట ఉన్నాయి (ఇంకా ఆది. 6:11; 8:21 కూడా గమనించుము)!

**13:12 ''ఓఫీరు''** ఇది భౌగోళికంగా దక్షిణ అరేబియాను సూచిస్తున్నది. ఇక్కడ ఈ ఉదాహరణ తీర్పుకాలమున ప్రాణముతో ఉన్న మానవులు చాలా తక్కువుగా ఉంటారని చెపుతున్నది.

**13:14-16** ఇది దండెత్తువారి భయానకానికి విశదమైన వివరణ.

1. తరుమబడుచున్న జింకవలెను
2. కాపరిలేని గొఱ్ఱెలవలెను
3. తమ కుటుంబము మరియు స్వదేశములకు పారిపోవుదురు
4. పట్టబడిన ప్రతివాడును కత్తివాత కూలును
5. తరిమి పట్టబడిన ప్రతివాడును కత్తివాత కూలును
6. వారు చూచుచుండగా వారి పసిపిల్లలు నలుగ గొట్టబడుదురు, వ. 18; 2 రాజులు. 8:12; 15:16; హోషియా. 13:16; నెహెమ్యా. 3:10
7. యిండ్లు దోచుకొనబడును
8. భార్యలు చెరుపబడుదురు (NASB), చూ. ద్వితీ. 28:30

దాడిచేత తీర్పు అనేది భయంకరమైన అనుభవము. ఈ యుద్ధంలాంటి దేశాలు ఇలాంటి వ్యవహారాన్ని ఇస్తాయి మరియు ఇలాంటి వ్యవహారాన్ని పొందుతాయి (చూ. కీర్త. 137:8-9)! ఈ హింసాత్మక సైన్యాల ఘోరమైన అతిదుష్టత్వము అష్షూరు వారిదిగా ఉండేది.

**13:16** ఈ MT యొక్క ఫూట్ నోట్ ''బలత్కారము'' (BDB 993, KB 1415, *Niphal* ప్రార్ధనార్ధకము, చూ. ద్వితీ. 28:30; యిర్మియా. 3:2; జకర్యా 14:2) అనే క్రియ ''దానితో ఉంచబడిన'' వలె (*Qere*) చదవబడాలి (BDB 1011, KB 1486, *Niphal* ప్రార్ధనార్ధకము, చూ. LXX; లేవీకాండము 15,20; ద్వితీయోపదేశ కాండము 22,27; మీకా. 7:5).

**NASB (సవరించబడిన) వాక్యము: 13:17-22**

**17వారిమీద పడుటకు నేను మాదీయులను రేపెదను**
**వీరు వెండిని లక్ష్యము చేయరు సువర్ణముకూడ వారికి రమ్యమైనది కాదు**
**18వారి విండ్లు యౌవనస్థులను నలుగగొట్టును**
**గర్భఫలమందు వారు జాలిపడరు**
**పిల్లలను చూచి కరుణింపరు.**
**19అప్పుడు రాజ్యములకు భూషణమును కల్దీయులకు అతిశయాస్పదమును**
**మాహాత్మ్యమునగు బబులోను దేవుడు పాడుచేసిన సొదొమ గొమొఱ్ఱాలవలెనగును.**
**20అది మరెన్నడును నివాసస్థలముగా నుండదు**
**తరతరములకు దానిలో ఎవడును కాపురముండడు**
**అరబీయులలో ఒకడైనను అక్కడ తన గుడారము వేయడు**
**గొఱ్ఱలకాపరులు తమ మందలను అక్కడ పరుండ నియ్యరు**
**21నక్కలు అక్కడ పండుకొనును**

**గురువోతులు వారి యిండ్లలో ఉండును**
**నిప్పుకోళ్లు అక్కడ నివసించును**
**కొండమేకలు అక్కడ గంతులు వేయును**
**[22]వారి నగరులలో నక్కలును**
**వారి సుఖవిలాస మందిరములలో అడవికుక్కలును మొరలిడును**
**ఆ దేశమునకు కాలము సమీపించియున్నది**
**దాని దినములు సంకుచితములు.**

**13:17 "మాదీయులు"** ఇది మరొక అష్షూరు యొక్క ఉత్తర మరియు తూర్పు ప్రాంతాల సారవంత వర్ధమాన దేశాల ప్రధాన బలము. మొదట్లో వారు ''పాత'' బబులోనుతో పొత్తు పెట్టుకొన్నారు అయితే ఆ తరువాత వారు కోరేషు II పరిపాలనలో పర్షియాతో కలిసారు (చూ. 44:28; 45:1; యిర్మియా 51:11).

▣ **"వీరు వెండిని లక్ష్యము చేయరు సువర్ణముకూడ వారికి రమ్యమైనది కాదు"** ఈ సైన్యము చాలా కక్ష సాధింపులో ఉంది కనుక వారిని ఏ విధము చేతనైనా కొనవీలులేదు!

**13:18 "గర్భఫలమందు"** ఇది ఇంకా జన్మించని పిల్లలు మరియు వారి తల్లులు లేక పసికందులను సూచిస్తున్నది.

▣ **"చూచి"** ఇది ఇక్కడ ఒక వ్యక్తి యొక్క ప్రవర్తన/పనులను చెప్పడానికి ఉపయోగింపబడింది (చూ. ద్వితీ. 7:16; 13:8; 19:13; యెహె. 7:4; 16:5; 20:17). ఇక్కడ ఇది దాడిచేయువారికి కనీసం పిల్లలు అనే కనికరముకూడా లేదని తెలియజెప్పుతున్నది. ఈ వరస పద్యభాగము పై వరుస పద్యభాగంలో సమానముగా ఉంది!

మాదీక యోధులకు కనికరము లేక జాలి ఏ మాత్రమే లేదు (యిర్మియా. 6:23; 21:7; 50:42).

**13:19** బబులోను సంస్కృతి మరియు భోగము తిరిగి పునరుద్ధరింపబడింది (అది., దానియేలు 4 యొక్క క్రొత్త బబులోను), అయితే అదంతా పోగొట్టబడి, నాశనము చేయబడుతుంది! ఏదిఏమైనా, ఇది అష్షూరు కాలములోని బబులోనును సూచిస్తున్నట్లైతే, ఇది సన్హెరీబు చేత క్రీ.పూ. 689 లో పూర్తిగా నాశనము చేయబడింది.

▣ **"కల్దీయులకు"** ఇది దక్షిణ బబులోనులోని జాతి యొక్క పేరు మరియు ఇది ఆ తరువాత వచ్చిన క్రొత్త బబులోను (అది., నెబునద్నెజరు) కు ఒక పర్యాయపదముగా తరుచూ ఉపయోగింపబడింది. మిగిలిన శబ్దార్థాల కొరకు దాని. 1:24 చూడుము.

▣ **"సొదొమ గొమొఱ్ఱాలు" ఇవి** చాలా దుర్మార్గమైన పట్టణాలుగా ఉండేవి, వీటిని దేవుడు అగ్ని మరియు తారు చేత నాశనము చేశాడు (చూ. ఆది. 19:24-28; ద్వితీ. 29:23).

**13:20-22** ఇది ఒక అతిశయోక్తికి సంబంధించిన భాష (చూ. ఉర్ మీద సమేరీయుల విలాపము మరియు పాత ఐగుప్తీయ రాజ్యము మీద Nefertiti విలాపము చూడుడి). ఈ పట్టణము Merodach-baladan యొక్క కాలములో అష్షూరు చేతికి చిక్కి పూర్తిగా నాశనముకావించబడింది. ఈ పట్టణము క్రీ. పూ. 539 లో మాదీయ-పర్షియా విస్తారమైన నాశనము కాకుండా చేతికి చిక్కింది.

ఒక ఆధునిక ప్రాశ్చాత్య వ్యక్తిగా నాకు తూర్పు ప్రవచనము మరియు అంత్యకాల సాహిత్యాలను అర్థము చేసికొనుటకు బాగా సహాయబడిన పుస్తకము D. Brent Sandy యొక్క *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic.*

**13:20** ఇది ఎంతగా నాశనము చేయబడిందంటే

1. తరతరాలు ఇందులో నివసింపలేవు
2. అరబ్బీయులు ఇందులో బసచేయలేరు
3. పశువులు ఇందులో మేయలేవు
4. కట్టడాలలో కేవలము క్రూరమృగాలు మాత్రమే నివసింపగలవు (వీలైతే దయ్యాలు కూడా, 21-22 వచనాలు; 34:13-15; ప్రక. 18:2)
5. ఎప్పటికి దీనికి ఒక జాతీయ గుర్తింపు రాదు

ఇది ''పాత'' బబులోను కంటె ''క్రొత్త'' బబులోనుకు సరిగా సరిపోతుంది. మాదీయులు Merodach-baladan తో పొత్తు వదులుకొని, క్రీ.పూ. 689 లో ముఖ్యపట్టణమైన బబులోనును నాశనము చేయుటకు అష్షూరుతో చేతులు కలిపింది.

# యెషయా 14

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలీయుల ఎత్తిపోడుపు | యాకోబు మీద కనికరము | ప్రవాసము నుండి తిరిగి వచ్చుట | ప్రవాసము నుండి తిరిగి వచ్చుట | బహిష్కరణ ముగింపు |
| 14:1-2 | 14:1-2 | 14:1-2 | 14:1-2 | 14:1-2 |
| | బబులోను రాజు యొక్క పతనము | ‘‘బలవంతుల పతనము ఎలా ఉంది’’ | బబులోను రాజు మరణించిన వారి లోకములో ఉండుట | బబులోను రాజు యొక్క మరణము |
| 14:3-23 (3-21) | 14:3-4a | 14:3-11 | 14:3-4a | 14:3-8 |
| | 14:4b-8 (4b-8) | (4b-11) | 14:4b-8 | (4b-8) |
| | 14:9-11 (9-11) | | 14:9-11 | 14:9-15 (9-15) |
| | లూసీఫరు యొక్కపతనము | | | |
| | 14:12-15 (12-15) | 14:12-20a (12-20a) | 14:12-15 | |
| | 14:16-17 (16-17 | | 14:16-17 | 14:16-21 (16-21) |
| | 14:18-21 (18-21) | | 14:18-21 | |
| | బబులోను నాశనము చేయబడింది | 14:20b-21 (20b-21) | దేవుడు బబులోనును నాశనము చేస్తాడు | |
| | 14:22-23 (22-23) | 14:22-23 | 14:22-23 | 14:22-23 |
| అష్షూరు మీద తీర్పు | అష్షూరు నాశనము | అష్షూరుకు విరోధంగా | దేవుడు అష్షూరును నాశనం చేస్తాడు | అష్షూరుకు విరోధంగా |
| 14:24-27 | 14:24-27 (24-27) | 14:24-27 (24-27) | 14:24-27 | 14:24 (24)<br>14:25 (25)<br>14:26 (26)<br>14:27 (27) |
| | ఫిలిష్తియా నాశనము చేయబడెను | ఫిలిస్తీయాకు విరోధంగా | దేవుడు ఫిలిష్తియాను నాశనము చేయును | ఫిలిష్తియాకు విరోధంగా |
| 14:28 | 14:28-31 | 14:28-31 | 14:28 | 14:28 |
| ఫిలిష్తియా మీద తీర్పు | | | | |
| 14:29-32 (29-32) | (29-31) | (29-31) | 14:29-30 | 14:29 (29) |
| | | | | 14:30-31 (30-31) |
| | | | 14:31 | |
| | 14:32 (32) | 14:32 (32) | 14:32 | 14:32 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 14:12-21 వచనాలు సాతానుకు సంబంధించి ఉన్నాయనే విషయంలో చాలా వాదాలు ఉన్నాయి నాకైతే ఇది మనము యెషయా గ్రంధము యొక్క చారిత్రాత్మక సందర్భము మరియు ప్రత్యేకింపబడిన సాహిత్య వ్యాఖ్యలు తీవ్రముగా పరిగణలోనికి తీసికోవాలి అని మరియు నిజానికి ఇది బబులోను రాజును (లేక Ashurbanipal తరువాత అష్షూరు రాజులను) సూచిస్తున్నదని అనిపిస్తుంది. ఏదిఏమైనా, అన్ని జీవమున్న జీవరాసుల వలె, బబులోను రాజు యొక్క సమస్య, గర్వము. మనము ఒకసారి ఆది. 3:5 కు వెళ్ళినట్లైతే, ఈ కోరిక దేవుని వలె ఉండాలనే విధంగా కనిపిస్తున్నది. పాపము కేవలము దూతల గణాలకు మాత్రమే కాదు, భౌతిక ప్రపంచానికి కూడా ప్రభావితమైంది (చూ. దానియేలు 4; 11:36; యెహె. 28:13సగం; 2 థెస్స. 2:4). నాకకైతే బైబిలులోని ''బబులోను'' దైవభక్తిలేని ఒక మానవ ప్రభుత్వము వలె కనిపిస్తున్నది (చూ. ప్రక. 14:8; 16:19; 17:5; 18:2,10,21). రాజు ఒక రకమైన దుష్ట నాయకత్వము కలిగి ఉన్నాడు. పా.ని. లోని దుష్ట లోక నాయకుల వెనుక వారి అన్య దేవతలు నిలుచొని ఉన్నారు (చూ. దాని. 10:13-20). క్రొ.ని. లో సాతాను అనే వ్యక్తిగత దుష్టబలము ఒకటి ఉందని తెలుసుకొన్నాము. ఈ అధ్యాయములోని సాతాను వలె ఉన్న పూర్తి గుర్తింపు బహూశా ఈ కింది వాటి చేత ప్రభావతము అయి ఉండచ్చు

   1. 12వ. వచనాన్ని Jerome యొక్క *Vulgate* "Lucifer" (లూసీఫర్) గా తర్జుమాచేయబడింది
   2. Tertulian and Gregory the Great ఈ వాక్యభాగాన్ని లూకా 10:18 కి సంబంధింపచేసింది
   3. ఈ వాక్యభాగము Dante యొక్క *Inferno* కు మరియు Milton యొక్క *Paradise Lost,* రెంటికి ఒక పూర్వాధారంగా ఉపయోగింపబడింది.

B. కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

ప్రత్యేక అంశము: సాతాను (SPECIAL TOPIC: SATAN)

### ప్రత్యేక అంశము: సాతాను

అనేక కారణాలను బట్టి ఈ అంశము వివరించడానికి చాలా కష్టమై ఉంది.

1. మంచికి ప్రధాన శత్రువు అని పా.ని. చెప్పుటలేదు అయితే యెహోవా యొక్క సేవకుడు (A. B. Davidson, *OT Theology* [ఓ. టి థియోలజీ], పేజీలు. 300-306 చూడుము), మానవ జాతికి ప్రత్యాయము అలాగే మానవజాతిపై అవినీతి ఆరోపణలు చేసేవాడు. పా.ని. లో ఒకే ఒక దేవుడు (ప్రత్యేక అంశము: ఏక దేవత్వము చూడుము), ఒకే శక్త, ఒకే కారకుడు – యెహోవా.
2. దేవునికి వ్యక్తిగత ప్రధాన విరోధి అనే ఈ ఆలోచన బైబిళ్ళ మధ్యకాలము (నాన్-కనోనికల్) అయిన పర్షియా ద్వమత (*జోరోస్ట్రియనిజమ్*) ప్రభావము నుండి వచ్చింది. ఇది తిరిగి రబ్బియుల యూదాతత్వాన్ని ఈసేన్ సమాజాన్ని (అది., మృత సముద్ర వ్రాత చుట్టలు) బాగా ప్రభావితము చేశాయి.
3. పా.ని.లోని సూత్రాలను క్రొ.ని. ఆశ్చర్యరీతిగా శుద్ధముగా అభివృద్ధి పరచుకొంది, అయితే ఎంపిక ఉన్న భాగాలను చేసికొంది.

బైబిలు ఆధ్యాత్మిక విధానము (ప్రతి పుస్తకము లేక గ్రంధకర్త లేక తరగతి అభ్యసించి మరియు ప్రత్యేకంగా వేరుపరచుకొని)లో ఎవరైనా దుష్టత్వాన్ని గురించి అధ్యయనము చేయ సాగితే అప్పుడు దుష్టుని గురించిన విభిన్న కోణాలు బయలు పరచబడుతాయి.

ఒకవేళ ఎవరైనా చెడును గురించి బైబిలు కాకుండా లేక బైబిలేతర ప్రాపంచిక లేక తూర్పు మతాల నుండి అధ్యయనము చేయ పూనుకొంటే, పర్షియా ద్వమత మరియు గ్రీకో-రోమన్ ఆత్మతత్వాల యందు అభివృద్ధి చెందిన పా.ని చాలా వరకు మసకబారి పోతుంది.

ఒకవేళ ఎవరైనా, దైవిక లేఖనాధికరమునకు తనను అప్పజెప్పుకొనుటకు ముందుగా నిర్ణయించుకొంటే అప్పుడు క్రొ.ని. అభివృద్ధి క్రమముగా బయలుపరచబడుతుంది. క్రైస్తవులు ఈ అంశములో యూదుల సాంప్రదాయాలు లేక పడమటి సాహిత్యానికి (Dante, Milton) ముందు ముందు లోనవకుండా కాపాడుకోవాలి. ఈ బయలుపాటులో కొంత మర్మము మరియు సంధిగ్ధత నెలకొని ఉంది. దేవుడు దుష్టుని (ప్రత్యేక అంశము: లూసీఫర్ చూడుము) యొక్క మొదలు, అభివృద్ధి, ఉద్దేశము మొదలగు విషయాలను గురించి బయలు పరచాలనుకోలేదు గాని, దాన్ని ఓటమిని గురించి బయలుపరచాడు!

పా.ని.లోని ''సాతాను'' లేక ''అపవాది'' (BDB 966, KB 1317)) అనే పదము రెండు వేర్వేరు గుంపులకు సంబంధించినదిగా ఉంది.

1. మానవ ఆరోపకులు (చూ. I సమూ. 29:4; 2 సమూ. 19:22; I రాజులు 11:14,20,29; కీర్త. 109:6)
2. దేవదూతల ఆరోపకులు (చూ. సంఖ్యా. 22:22-23; యోబు 1:2; జకర్యా 3:1)
3. దెయ్యాల ఆరోపకులు (చూ. 1 దిన. 21:1; 1 రాజులు 22:21; జకర్యా 13:2)

ఆదికాండము 3వ అధ్యాయములో ఉన్న సర్పము, నింబంధల మధ్యకాలము తరువాతే సాతానుగా గుర్తింపబడినది (చూ. Book of Wisdom [*బుక్ ఆఫ్ విజడమ్*] 2.23-24; *II ఇనోక్* 31:3), ఆ తరువాత కూడా ఇది రబ్బీల ఎన్నిక పైన ఆధారపడింది (చూ. *Sot 9b* మరియు *Sanh. 29a*). ఆకా. 6వ అధ్యాయములో ఉన్న ''దేవుని కుమారులు'' *I ఇనోక్* 54:6 నందు దేవ దూతలుగా మారారు. ఆధ్యాత్మిక ఖచ్చితత్వాన్ని నొక్కిచెప్పడానికి నేను దీనిని ప్రస్తావించలేదు గాని, ఇది ఎలా పెంపొందించబడిందని చెప్పడానికి ప్రస్తావించాను. పా.ని.లోని ఈ చర్యలు క్రొ.ని. నందు దూతలకు, దుష్టుని అవతార లక్షణము అయింది (చూ. I కొరింథీ. 11:3; ప్రకటన 12:9).

పా.ని.న నుండి అవతామెత్తిన దుష్టని మూలాన్ని నిర్థారించడం కష్టము, అసాధ్యము (అది నీవు ఎంచుకొన్న కోణాన్ని ఉంటుంది). దీనికున్న ఒక కారణము ఇశ్రాయేలు 7:14; యెషయా 45:7; ఆమోసు 3:6). ఈ కారణవాదాలన్ని యెహోవాకు తన అద్వితీయత మరయు ప్రాముఖ్యతను చూపించడానికే (చూ. యెషయా 43:11; 44:6,8,24; 45:5-6, 14,18,21,22).

దీనికి సంబధించిన సమాచారానికి అధారాలు: (1) యోబు 1-2లో సాతాను ''దేవుని కుమారులు'' లో ఒకనిగా (దూతలు) లేక (2) యెషయా 14 మరియు యెహెజ్కేలు 28 లలో గర్వముగల తూర్పు రాజులు (బాబిలోను మరియు తైరు)లను సాతాను కున్న గర్వముతో ఉదహరించారు ( చూ. I తిమోతి 3:6). ఈ విషయంలో నాకు కలబోతకలిగిన భావోద్వేగాలు ఉన్నాయి. యెహెజ్కేలు ఏదేను వనము యొక్క దృష్టాంతాలనున వాడాడు. సాతాను వలె అని తైరురాజును మాత్రమే కాదు (చూ. యెహెజ్కేలు 28:12-16), ఐగుప్తు రాజును కూడా మంచి చెడుల జ్ఞానమిచ్చు చెట్టుతో పోల్చాడు (యెహెజ్కేలు 31). ఏది ఏమైనా, యెషయా 14, ముఖ్యముగా 12-14 వ వచనాలలో గర్వమువలన దూతల తిరుగుబాటును చేసినట్లు కనిపిస్తున్నది. ఒకవేళ్ దేవుడు దీని మూలాన్ని, స్వభావాన్ని బయలు పరచాలనుకొని ఉంటే, తూచాయగా

తెలియజేయడానికి మంచి విధానము మరియు మంచి చోటుగా ఉంది. స్వల్పమైన, స్పష్టతలేని విభిన్న నిబంధనలు, గ్రంధకర్తలు, పుస్తకాలు, తీసుకొని ఏదో ఒక దైవిక చిక్కు ముడులలో పడకుండా మనలను మనము కాపాడుకోవాలి.

పర్షయా ద్విదేవత్వము మరియు భూతాలపై ఉన్న ఊహాగానలు రబ్బి యూదాతత్వాన్ని చెప్పలేనంతగా ప్రభావితం చేసిందని తెలియజేసిన Alfred Edersheim వ్రాసిన ((*The Life and Times of Jesus the Messiah ది లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ ది మెస్సయ,* వా. 2, అనుబంధం XIII [పేజీలు. 748-763] మరియు XVI [పేజీలు. 770-776]) లతో నేను ఏకీభవిస్తాను. ఇక్కడ సమాచారాన్ని సేకరించడానికి రబ్బిలు మంచి ఆధారము కాదు. యేసు ఈ విషయాలపై సమాజమందిరాలలో బోధించ్చునప్పడు విప్లవాత్మకంగా విభేదించాడు. ఇది యెహోవా విరోధి అన్న అంశము బహుశా ఇరానీ ద్విదేవత్వములో ఉండిన ఇద్దరు ముఖ్య దేవుళ్లైన *Ahkiman* మరియు *Ormaza* నుండి వచ్చి ఉండచ్చు. అటు పిమ్మట బైబిలులోని ద్విదేవతలుగా యెహోవా మరియు సాతాను అన్న ఆలోచనను రబ్బిలు అభివృద్ధి చేసి ఉండచ్చు.

రబ్బిలకున్నంత విస్తృత వివరణ కాకపోయినా, దుష్టుని అవతార క్రమము క్రొత్త నిబంధనలో రూఢిగా బయలు పరచబడింది. ఈ తేడాకు మంచి ఉదాహరణ ''పరలోక యుద్ధము''. సాతాను పడద్రోయబడడం న్యాయముగా అవసరమే, అయినా దానికి సంబంధించిన వివరాలు ఇవ్వబడలేదు (ప్రత్యేక అంశము: సాతాను మరియు తన అనుచరులు పడద్రోయబడుట). ఏదైతే ఇవ్వబడిందో అది కూడా చివరి పుస్తకాలలో (చూ. ప్రకటన 12:4,7,12-13) ముసుకు వేయబడింది. యేసునందు సాతాను ఓడింపబడి, లోకము లోనికి బహిష్కరింపబడినప్పటికి, వాడు ఇంకా యెహోవా సేవకునిగా పని చేస్తున్నాడు (మత్తయి 4:1; లూకా 22:31; I కొరింథీ. 5:5; I తిమోతి 1:20).

ఈ విషయం అవగాహనలో మన ఆసక్తిని కొంత తగ్గించుకోవాలి. ఇక్కడ వ్యక్తిగత దుష్టత్వము మరియు శోధనలు మనలను కొంత బలవంతము చేసినప్పటికి, దేవుడు ఇప్పటికి ఒక్కడే మరియు మన ఎన్నికలకు మనమే బాధ్యులమై ఉన్నాము. రక్షణకు మునుపు, ఆ తరువాత కూడా ఆధ్యాత్మిక యుద్ధము ఉంటుంది. విజయం కేవలము త్రియేక దేవునిలోనూ మరియు ఆయన ద్వారా వచ్చి, నిలిచి ఉంటుంది. దుష్టుడు ఓడింపబడి త్రోసివేయబడుతాడు!

C. నేనైతే, వ్యక్తిగతగా యెషయా 14 మరియు యెహెజ్కేలు 28 వాక్యాలను ఒక దూతగణాల శోధకుని జననము మరియు మరణములకు బైబిలుపరమైన ఆధారాలుగా ఉపయోగించడానికి ఏ మాత్రము సముఖముగా లేను. మన ఆతృతలు వాక్యాలను తప్పుగా ఉపయోగించడానికి నడిపిస్తాయని నేను అనుకొంటాను. మనము ఎంతో ఆతృత కలిగి ఉన్న విషయాలకు బైబిలు మౌనం వహించి ఉంది. క్రమబద్ధమైన సిద్ధాంతాలు వివరణలతో ప్రారంభించబడాలి! ఆత్మసంబంధిత అంశాలు అనేక విధాలుగా ఉద్దేశ్యపూర్వకంగానే మసకపరచబడి, రహస్యంగా ఉంచబడ్డాయి.

D. ఇదే విధమైన వాక్యభాగాల కొరకు www.freebiblecommentary.org, "Old Testment Studies," యెహెజ్కేలు 28లో వ్రాయబడిన వ్యాఖ్యానాన్ని చూడండి.

E. ఈ పద్యము ''యెషయా కాలంలోని అష్షూరు ఏకచత్రాధిపతి, బహుశా సర్గోను II కావచ్చు, యొక్క నీచమైన మరణమును గురించి చెప్పబడింది, ఆయన 705లో యుద్ధంలో చంపబడ్డాడు. అయితే దాని తరువాత ఈ బబులోనీయుల ఏకచత్రాధిపతి యొక్క మరణము ముందుగానే ఊహించబడిందని తిరిగి వ్యాఖ్యానింపబడింది'' అని The Jewish Study Bible (p. 812) చెపుతున్నది. యెషయా (లేక ఒక అనుచరుడు) కాని వరుసగా యెహోవా చేత నాశనము చేయబడిన అహంకారులైన తూర్పు రాజులను గురించిన మునుపు ఉండిన పద్యాన్ని గాని లేక దాని ఊహాభావాన్ని గాని ఉపయోగించుకొని ఉండచ్చునని నేను భావిస్తున్నాను.

F. అన్ని చారిత్రాత్మక ఉదాహరణలన్ని ఈ ప్రవచనములో ఒక్కటిగా సమకూర్చడం చాలా కష్టమైన విషయం. గర్తుంచుకోండి, హెబ్రీ ప్రవచనము ఒక చారిత్రాత్మక ''సూచికము'' తప్ప, వివరణాత్మక రోడ్డు పటము కాదు. ప్రాశ్చాత్యులు ఊహాభావాన్ని, సందిగ్ధతను, అతిశయోక్తిని అపార్ధము చేసికొంటారు! D. Brent Sandy, *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic* (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హూక్స్: రిథింకింగ్ ది లాగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రొఫెసీ అండ్ అపోకలిప్టిక్) చూడుము.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యము: 14:1-2**

**[1]ఏలయనగా యెహోవా యాకోబునందు జాలిపడును ఇంకను ఇశ్రాయేలును ఏర్పరచుకొనును వారిని స్వదేశములో నివసింపజేయును పరదేశులు వారిని కలిసికొందురు వారు యాకోబు కుటుంబమును హత్తుకొనియుందురు [2]జనములు వారిని తీసికొనివచ్చి వారి స్వదేశమున వారిని ప్రవేశపెట్టుదురు ఇశ్రాయేలు వంశస్థులు యెహోవా దేశములోవారిని దాసులనుగాను పనికత్తెలనుగాను స్వాధీనపరచు కొందురు వారు తమ్మును చెరలో పెట్టినవారిని చెరలో పెట్టి**

**14:1 "యెహోవా. . .జాలిపడును"** ఈ క్రియ (BDB 933, KB 1216, *Piel* అసంపూర్ణము, చూ. 49:13,15; 54:7-8) ఆయన ''ఎన్నుకొన్నట్లు'' తన నిబంధన ప్రజలతో యెహోవాకు ఉన్న ప్రత్యేక సంబంధాన్ని తెలియజేస్తున్నది (BDB 103, KB 119, *Qal* సంపూర్ణము, చూ. 41:8,9; 44:1; 49:7). 9:17 లో ఇశ్రాయేలు దేవునికి తన నిబంధన ప్రజల మీద కనికరము లేదు (చూ. హోషియా 1-3); 13:18లో మాదీయులకు బబులోను మీద కనికరము లేదు, అయితే అబ్రహాము వంశముతో యెహోవా తన ప్రత్యేక సంబంధాన్ని పునరుద్ధరించుకొన్నాడు!

తన నిబంధన ప్రజల అవిధేయతను బట్టి వారిని శిక్షించుటకు యెహోవా మెసొపొటేమియా బలాన్ని ఉపయోగించుకొన్న తరువాత, ఆయన ఒక ''క్రొత్త బహిష్కరణ'' మరియు ఒక ''క్రొత్త విజయము''ను ప్రేరేపించబోతున్నాడు!

▣ **"యాకోబు. . .ఇశ్రాయేలు"** ఈ రెండు పదాలు మళ్ళీ ఒక్కటైన తరువాత ఉత్తర పది తెగలు మరియు దక్షిణ పది తెగలు రెంటికీ ఉపయోగించబడి ఉండచ్చు.

14:1-2 **"పరదేశులు వారిని కలిసికొందురు వారు యాకోబు కుటుంబమును. . . మరియు జనములను హత్తుకొనియుందురు " 1-2 వచనాలను** వ్యాఖ్యానించడానికి రెండు ఎన్నికలు ఉన్నాయి: (1) 1 మరియు 2 వచనాలు ఒకటిగా కలిసి సాగి, ఒకే గుంపును గురించి చెపుతున్నాయి (అది., పరదేశులు. . .ప్రజలు) లేక (2) 1వ. వచనము యూదేతరుల ఆశీర్వాదాలను గురించి చెప్పి (అది., పరదేశులు) మరియు 2వ. వచనము వారి సేవకుల వలె ఓడింపబడిన ఇశ్రాయేలు శత్రువులను గురించి మాట్లాడుతున్నాయి.

అన్యుల యెడల యెహోవా యొక్క వైఖిరి మరియు కార్యాలను యెషయా మరియు మీకాలో సమతౌల్యము చేయబడం కష్టము.

1. ఆయన వారిని ప్రేమించాడు, మరియు తన నిబంధన ప్రజలతో వారిని కలుపుకొన్నాడు (చూ. 2:2-4; 11:10, 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము)
2. ఆయన వారికి తీర్పుతీర్చి, వారిని బానిసత్వంలో ఉంచాడు (అది., 60:10; 61:5)

ఒక విధంగా రెండూ సత్యాలే! తరచూ ఇదే వాక్యభాగంలో, ఈ రెండు అంతిమాల మధ్య ప్రవక్తలు వెనుకకు ముందుకు ఊగిసలాడారు. #1వ. ఎన్నిక ఆదికాండము 1-3, 12 లను ప్రతిబింబిస్తుండగా, #2 వ. ఎన్నిక కనానులో ఇశ్రాయేలు చరిత్రను ప్రతిబింబిస్తున్నది.

యెషయాలో అన్యులు నిబంధన ప్రజల దేశములోనికి (అది., కనాను) తిరిగి వచ్చి వారిలో ఒకరై యెహోవాను ఆరాధించారు (చూ. 49:22; 60:4-9,10-14; 66:20). బహుశా ఇది ''క్రొత్త నిర్గమము''ను ప్రతిబింబించవచ్చు. చాలామంది పరదేశీ ప్రజలు ఐగుప్తును వదలి, దారిలో (అరణ్యసంచారము మరియు విజయాలు) ఇశ్రాయేలు మరియు ఇతరులను కలిసికొన్నారు. బహుశా ఇది 2వ. వచనము యొక్క ఊహాభావాన్ని ప్రతిబింబిస్తున్నట్లుంది. అదే అయితే, పై #2 యొక్క సమస్యను ఇది పరిష్కరించినట్లే.

**14:3** 2 వ. వచనము (ఇశ్రాయేలు శత్రువుల యొక్క బానిసత్వము) మరియు 3వ. వచనము (ఇప్పుడు తీరిపోయిన ఇశ్రాయేలు బానిసత్వము) మధ్య ''పాత్రలు తల్లక్రిందులైనాయి. ''పాత్రలు తల్లక్రిందు''లు అయ్యే పన్నాగం పా.ని. లో సర్వసాధారణం. అబ్రహాము సంతాన యొక్క ఎన్నిక పట్ల యెహోవా అనుకోని విధంగా వ్యవహరిస్తున్నాడు (చూ. ఆదికాండము 12, 15, 17). ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపించడానికి ఉద్దేశానికి కారణం అది ఆయనకు ఇష్టమని కాదు కాని, తన పోలికలో సృష్టించబడిన (ఆది. 1:26-27) మానవాళి అందరిని కొరకు ఆయనకున్న నిత్య విమోచన ప్రణాళిక (చూ. ఆది. 3:15; 12:3) ఇందుకు కారణము.

యెషయాలో మామూలుగా ఉన్నట్లే, ఇక్కడ ప్రస్వకాలిక గురి మరియు దీర్ఘకాలిక గురి ఉన్నాయి. ప్రవక్త ఈ రెండు దిగాంతాలను కలుపుతున్నాడు. దీనికి ఒక మంచి ఉదాహరణ బహుశా 13వ. అధ్యాయం కావచ్చు, ఇక్కడ బబులోను మరియు క్రొత్త బబులోను యొక్క రెండు తీర్పులు ఏకమైనాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 14:3-27**

**3 తమ్మును బాధించినవారిని ఏలుదురు. 4 నీ బాధను నీ ప్రయాసమును నీచేత చేయింపబడిన కఠినదాస్యమును కొట్టివేసి యెహోవా నిన్ను విశ్రమింపజేయు దినమున నీవు బబులోనురాజును గూర్చి అపహాస్యపు గీతము ఎత్తి యీలాగున పాడుదువు**

**''బాధించినవారు ఎట్లు నశించిపోయిరి?**
**రేగుచుండిన పట్టణము ఎట్లు నాశనమాయెను?**
**5 దుష్టుల దుడ్డుకఱ్ఱను**
**మానని హత్యచేత జనములను క్రూరముగా కొట్టిన ఏలికల రాజదండమును**
**యెహోవా విరుగగొట్టియున్నాడు.**
**6 వారు ఆగ్రహపడి మానని బలాత్కారముచేత జనములను లోపరచిరి.**
**7 భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది**
**జనములు పాడసాగుదురు.**
**నీవు పండుకొనినప్పటినుండి నరుకువాడెవడును**
**మా మీదికి రాలేదని**
**8 నిన్నుగూర్చి తమాలవృక్షములు లెబానోను దేవదారువృక్షములు హర్షించును**
**9 నీవు ప్రవేశించుచుండగానే నిన్ను ఎదుర్కొనుటకై క్రింద పాతాళము నీ విషయమై కలవరపడుచున్నది.**
**అది నిన్ను చూచి ప్రేతలను రేపుచున్నది**
**భూమిలో పుట్టిన సమస్త శూరులను జనముల రాజుల నందరినివారి వారి సింహాసనములమీదనుండి లేపుచున్నది**
**10 వారందరు నిన్ను చూచినీవును మావలె బలహీనుడ వైతివా?**
**నీవును మాబోటివాడవైతివా? అందురు.**
**11 నీ మహాత్మ్యమును నీ స్వరమండలముల స్వరమును పాతాళమున పడవేయబడెను.**
**నీ క్రింద పురుగులు వ్యాపించును కీటకములు నిన్ను కప్పును.**

[12]తేజోనక్షత్రమా, వేకువచుక్కా,
నీవెట్లు ఆకాశమునుండి పడితివి?
జనములను పడగొట్టిన నీవు నేలమట్టమువరకు ఎట్లు నరకబడితివి?
[13]నేను ఆకాశమున కెక్కిపోయెదను
దేవుని నక్షత్రములకు పైగా నా సింహాసనమును హెచ్చింతును
ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును
[14]మేఘమండలముమీది కెక్కుదును
మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా?
[15]నీవు పాతాళమునకు నరకములో ఒక మూలకు త్రోయబడితివే.
[16]నిన్ను చూచువారు నిన్ను నిదానించి చూచుచు ఇట్లు తలపోయుదురు
[17]భూమిని కంపింపజేసి రాజ్యములను వణకించినవాడు ఇతడేనా?
లోకమును అడవిగాచేసి దాని పట్టణములను పాడు చేసినవాడు ఇతడేనా?
తాను చెరపట్టినవారిని తమ నివాసస్థలమునకు పో నియ్యనివాడు ఇతడేనా?
[18]జనముల రాజులందరు ఘనత వహించినవారై తమ తమ నగరులయందు నిద్రించుచున్నారు.
[19]నీవు సమాధి పొందక పారవేయబడిన కొమ్మవలె నున్నావు.
ఖడ్గముచేత పొడువబడి చచ్చినవారి శవములతో కప్ప బడినవాడవైతివి త్రొక్కబడిన పీనుగువలెనైతివి
బిలముయొక్క రాళ్లయొద్దకు దిగుచున్నవానివలెనున్నావు
[20]నీవు నీ దేశమును పాడుచేసి నీ ప్రజలను హతమార్చితివి
నీవు సమాధిలో వారితోకూడ కలిసియుండవు
దుష్టుల సంతానము ఎన్నడును జ్ఞాపకమునకు తేబడదు.
[21]వారు పెరిగి భూమిని స్వతంత్రించుకొని పట్టణములతో లోకమును నింపకుండునట్లు
తమ పితరుల దోషమునుబట్టి అతని కుమారులను వధిం చుటకు దొడ్డి సిద్ధపరచుడి.
[22]సైన్యములకధిపతియగు యెహోవా వాక్కు ఇదే నేను వారిమీదికి లేచి బబులోనునుండి నామమును శేషమును కుమారుని మనుమని కొట్టి
వేసెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు. [23]నేను దానిని తుంబోడికి స్వాధీనముగాను నీటి మడు గులగాను చేయుదును. నాశనమను
చీపురుకట్టతో దాని తుడిచివేసెదను అని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు. [24]సైన్యములకధిపతియగు యెహోవా
ప్రమాణ పూర్వకముగా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను ఉద్దేశించినట్లు నిశ్చయముగా జరుగును నేను యోచించినట్లు స్థిరపడును. [25]నా
దేశములో అష్షూరును సంహరించెదను నా పర్వతములమీద వాని నలుగద్రొక్కెదను వాని కాడి నా జనులమీదనుండి తొలగిపోవును వాని
భారము వారి భుజముమీదనుండి తొలగింప బడును. [26]సర్వలోకమునుగూర్చి నేను చేసిన ఆలోచన ఇదే జనములందరిమీద చాపబడిన
బాహువు ఇదే. [27]సైన్యములకధిపతియగు యెహోవా దాని నియమించి యున్నాడు రద్దుపరచగలవాడెవడు? బాహువు చాచినవాడు ఆయనే
దాని త్రిప్పగలవాడెవడు?

**14:4 ''అపహాస్యపు''** ఇది హెబ్రీ జ్ఞాన సాహిత్య పదము *mashal* (BDB 605), మామూలుగా ఈ పదము ''సామెత'' అని తర్జుమా చేయబడుతుంది. అయినా 3:21 లోని పద్య నిర్మాణము దహనక్రియల కొలమానంలో ఉంది (అది., 47 అధ్యాయం మరియు విలాపవాక్యములు).

▣ **''బబులోనురాజును గూర్చి''** ఈ పేరు ఎవరిని గురించినదో తెలియదు. దయయుంచి 13వ. అధ్యాయంయొక్క ''సందర్భానుచిత అంతర్దృష్టి,'' C, రెండవ పేరాగ్రాఫు చదువుము. 14:24 వచనము ఎలాంటి ''దైవోక్తి'' విధానము లేకుండా, అష్షూరు నేరుగా చెప్పబడిందో గమనించండి. క్రీ.పూ. 689లో అష్షూరుకు బబులోను పట్టణము చేజిక్కిన తరువాత, అష్షూరీయుల రాజులు సింహాసానానికి ఇవ్వబడిన అదనపు బిరుదు ''బబులోను రాజు'' ను తీసికొన్నారు.

▣

| | |
|---|---|
| **NASB** | **"కోపోద్రేకము అంతమాయెను"** |
| **NKJV** | **"బంగారు పట్టణము అంతమాయెను"** |
| **NRSV** | **"తన అహంకారము అంతమాయెను"** |
| **NJB** | **"గర్వము ఎలా పోయింది"** |
| **LXX** | **"పైఅధికారి ఎలా అంతమయ్యాడు"** |

MT లో מדהבה అనే పదము ఉంది అయితే ఇది పా.ని.లో ఇక్కడ మాత్రమే ఉంది. ఒకవేళ ד (d) ר (r) మార్చబడితే, యెషయా యొక్క చేతిపత్రాల చుట్ట Dead Sea Scrolls వలె, అప్పుడు מרהבה (BDB 923) ''అహంకారము'' గా లేక ''గర్వము''గా మారుతుంది. UBS Hebrew Text Project ఈ పాఠకానికి "C'' (అది., పరిగణింపబతగిన సందేహము) రేటింగు ఇచ్చింది.

NKJV బంగారును సూచిస్తున్నది అరామికు మూలపదాన్ని అనుసరించింది. ఏ ఇతర ప్రధాన తర్జుమాల దీనిని అనుసరించలేదు.

**14:5 "యెహోవా కలిగి ఉన్నాడు"** మానవుని వెనుక ఉన్న చరిత్రను యెహోవా ఆధీనము చేసికొని ఉన్నాడు (చూ. 22-23,24). ఎవరికైతే విశ్వాసము లేదో వారికి ఆయన కనిపించకపోవచ్చు కాని ఆయన రాబోవు మెస్సయ (మొదటి రాకడ) కొరకు మరియు నీతి యుగము యొక్క లక్ష్యప్రాప్తి (రెండవ రాకడ) కొరకు చరిత్రను నడిపించుచున్నాడు. 1:3 లోని ప్రత్యేక అంశమును చూడుము.

▣ దుడ్డుకర్ర (BDB 641) మరియు రాజదండము (BDB 986) రాజ్యాధికారానికి గుర్తులు (చూ. 6వ. వచనము). అవి 10:5 లో అష్షూరు యొక్క ఉపయోగార్థమై యెహోవా ఉపయోగించాడు.

**14:7 "భూలోకమంతయు నిమ్మళించి విశ్రమించుచున్నది"** ''విశ్రాంతి'' (BDB 628, KB 679, *Qal* సంపూర్ణము) దాడి కాలము నుండి కొంత విశ్రాంతి సమయాన్ని సూచిస్తున్నది. ఇదే క్రియ 3వ. వచనములో (*Hiphil* భావరూపక నిర్మాణము) నిబంధన ప్రజల యొక్క విశ్రాంతి/సమాధానమును సూచిస్తున్నది. ఇక్కడ ఇది ANE మొత్తాన్ని సూచిస్తున్నది (అది.,'' భూదిగాంతములు'').

మెసొపొటేమియా శక్తుల పతనము విశ్రాంతికి, నిమ్మళానికి మరియు ANE అంతటికి ఆనందాన్ని కలుగజేసింది. దౌర్జన్యము చేయువాడు ఓడింపబడ్డాడు (చూ. 8వ. వచనము).

▣ **"జనములు పాడసాగుదురు"** యెషయా తరచూ విడుదల యొక్క ఆనందాన్ని గురించి మాట్లాడుతున్నాడు (చూ. 44:23; 49:13; 52:9; 54:1).

ఇక్కడ దీనికి మరణాంతర ఆనంద పరిస్థితి ఉంది (అది., ''భూమియంతట''). మానవాళి విశ్రాంతిగా, సమాధానంగా, విస్తారంగా, ఆనందంగా ఉండాలిని యెహోవా ఉద్దేశించి ఉన్నాడు (చూ. ఆదికాండము 1-2)!

**14:8 "నరుకువాడెవడును మా మీదికి రాలేదని"** ఇది ఈ కింది వాటిలో ఒకదానిని సూచిస్తున్నది.

1. బబులోను తన సొంత కట్టడ ప్రాజెక్టులకు అనేక చెట్లను ఎగుమతి చేసికొంది.
2. శత్రువు తన దాడికి ఉపయోగించకోడానికి ఎలాంటి చెట్లకొయ్యలను కొట్టరు (అక్షరాక్షరం)
3. దేశము సమాధానముతో వర్ధిల్లుతుంది (సాంకేతికంగా)

**14:9 "పాతాళము"** షియోలు పతనమైన రాజులకు ఒక ఆహ్వాన బృందము సిద్ధపరచబడినట్లుగా వ్యక్తీకరణ చేయబడింది. ఇది (BDB 982) చనిపోయిన వారిని ఉంచే స్థలముగా సూచించబడింది. పా.ని. కాల జీవితంలో మరణాంతరము ఒక స్పృహతో ఉనికిలో ఉన్నట్లు చెప్పబడింది కాని అయితే అప్పుడ అక్కడ ఆనందము ఉండదు; ప్రజలు వారి మునుపటి మసక రూపాలతో నిశబ్దములో సమానత్వముగా ఉండడానికి నడిపింపబడుతారు (చూ.10-11 వచనాలు, యోబు 3:17-19; 10:21-22; 21:23-26). 5:14 లోని ప్రత్యేక అంశము: మరణించిన వారు ఎక్కడ ఉంటారు? చూడుము.

▣

**NASB** **"ప్రేతాత్మలు"**

**NKJV** **"మరణించినవారు"**

**NRSV** **"ఛాయలు"**

**TEV, NJB** **"దయ్యాలు"**

**LXX** **"పరాక్రమశాలులు"**

**REB** **"మరణించిన ప్రాచీనులు"**

ఈ పదము (BDB 952 I, cf. 26:19) పద్యభాగములో ఈ కింది వాటికి ఉపయోగింపబడింది

1. మరణించిన రాజులు, TEV, NJB
2. మరణించిన యోధులు, LXX
3. మరణించిన పూర్వికులు, REB
4. మరణించిన సామాన్యులు, NASB, NKJV

చారిత్రాత్మక పాఠ్యాలలో ఇది *Rephaim* ను సూచిస్తున్నది, భారీకాయులతో సహవాసముగల ఒక మానవ గుంపు ఇది.

**ప్రత్యేక అంశము: ఆదికాండము 6 లోని దేవుని యొక్క కుమారులు (**Special Topic: SONS OF GOD IN GENESIS 6 (Terms Used for Tall Powerful Warriors))

**ప్రత్యేక అంశము: ఆదికాండము 6 లోని దేవుని యొక్క కుమారులు**

ఈ పొడవాటి/పెద్ద/బలవంతులైన ప్రజలు అనేక పేర్లతో పిలువబడ్డారు:

1. *Nephilim* (రాక్షసులు, BDB 658, KB 709) – ఆ.కా. 6:4; (ప్రత్యేక అంశము: ఆదికాండము 6 లోని దేవుని కుమారులు చూడుము), సంఖ్యా. 13:33
2. *Rephaim* (రాక్షసులు, BDB 952 II, KB 1274) – ఆ.కా. 14:5; ద్వితీ. 2:11,20; 3:11,13; యెహోషువా 12:4; 13:12; 2 సమూ. 21:16,18,20,22; 1 దిన. 20:4,6,8.
3. *Zamzummin* (BDB 273) *zuzim* (BDB 265, KB 266) – ఆ.కా. 14:5; ద్వితీ. 2:20
4. *Emim* (BDB 34) – ఆ.కా. 14:5; ద్వితీ. 2:10-11
5. *Anakim* (Anak కుమారులు, పొడవాటి మెడలుకల వారు, BDB 778 I, KB 859 II) – సంఖ్యా 13:33; ద్వితీ. 1:28; 2:10-11,21; 9:2; యెహోషువా 11:21-22; 14:12,15; 15:14; న్యాయా. 1:20

పొడవాటి మనుష్యుల గుంపులను ఆది. 14:5 ఎలా ప్రస్తావించిందో గమనించండి (చూ. LXX, Vulgate). *Rephain* అనే పదము *Sheol* లో నివసించే వారి కొరకు కూడా ఉపయోగింపబడింది (చూ. యోబు 26:5; కీర్త. 88:10-11; యెషయా 26:14,19).

Copyright © 2014 Bible Lessons International

▣

**NASB, NRSV "భూమి యొక్క నాయకులు"**

**NKJV "భూమి యొక్క ప్రధానుడు'**

**TEV "ఎవరైతే బలముకలిగి ఉన్నారో"**

**NJB "లోకపాలకులు"**

దీని అసలు అర్థము ''పొట్లేళ్ళు'' (BDB 800, cf. Ezek. 34:17). ఇది ఒక మంద యొక్క నాయకుని మరియు తరువాత సాదృశ్యంగా మానవ సమాజాన్ని సూచిస్తున్నది.

**14:11** మొదటి రెండు వరుసలు తూర్పు రాజుల యొక్క విలాస మరియు విచ్చలవిడి జీవన శైలిని తెలుపుతున్నాయి. వారు తలదిండ్లు మీద పడుకొని, మెత్తటి పరుపుల మీద నిద్రపోతారు.

చివరి రెండు వరుసలు షియోలు/సమాధిలోని రాజుల క్రొత్త పడకలను తెలుపుతున్నాయి (అది., పురుగులు). చివరికి ఎవరైతే వారిని వారు దేవుళ్ళుగా చెప్పుకొన్నారో వారు కూడా ఒక దినము పురుగుల పరపుమీద పడుకోవలసిందే! మరణము మానవులందరిని సమము చేస్తుంది (చూ. 5:14). ఎంత వైరుధ్యము!

▣ **"పురుగు"** ఇక్కడ ఇది ఉన్నది ఉన్నట్లు మరణానికి ఒక జాతీయపదము వలె ఉపయోగింపబడింది, సాదృశ్యముగా మరణము యొక్క భయముగా మరియు మానవ జీవితము ఒక అస్థిరత్వము అని చెప్పుతున్నది.

**14:12 "నీవెట్లు ఆకాశమునుండి పడితివి"** క్రియ (BDB 656, KB 709, *Qal* సంపూర్ణము) ఒక స్థిరపడిపోయిన స్థితిని తెలుపుతున్నది. ప్రశ్న ఏమిటంటే, ''దీన్ని ఉన్నది ఉన్నట్లు తీసికోవాలా లేక సాదృశ్యముగా తీసికోవాలా?'' క్రియ ఒక భయంకరమైన మరణము కొరకు ఉపయోగింపబడింది (BDB 657, 2a వచనము). యెషయా దీనిని 3:8; 8:15లో ఒక పట్టణము యొక్క నాశనము కొరకు ఉపయోగించాడు. అయితే కలపబడిన ''ఆకాశము నుండి'' అనే పదము విశ్లేషకులు ఇది ఒక దూతల విషయం అని చెప్పడానికి దారితీసింది. అలాగే లూకా 10:18 లో యేసును గురించి ఇలాంటి పదాలే ఉపయోగింపబడ్డాయి.

▣

**NASB "ఓ వేకువ చుక్కా"**

**NKJV, Vulgate "ఓ లూసిఫరూ"**

**NRSV "ఓ దినతారా"**

**TEV "తేజోమయమైన ఉదయతారా"**

**NJB, LXX "దినతారా"**

**REB "తేజోమయమైన ఉదయతారా"**

హెబ్రీ నామవాచక పుంలింగము הילל (BDB 237, KB 245). ఈ పదము పా.ని. లో కేవలం ఇక్కడ మాత్రమే ఉపయోగించబడిందిజ క్రియ మూలము הלל నకు ఈ కింది అర్థాలు ఉన్నాయి

1. ''ప్రకాశము'' బహుశా ఇది ఒక క్రొత్త నెలపొడుపును సూచించవచ్చు
2. ''గర్వించతగ్గ'' లేక ''స్తుతించుటకు'' ఇక్కడనుండే మనము హల్లెలూయ కీర్తనలను (స్తుతి కీర్తనలు) పొందాము

దీని మూలార్థమునకు KB అనేక ఎన్నికలను ప్రస్తావించింది

1. Ugaritic మూలము, *hll* నుండి
2. అరాబికు మూలము, నెలపొడుపు లోని ఒక క్రొత్త చందమామ
3. హెబ్రీ మూలపదము నుండి, స్పష్టంగా తెలియదు, అయితే బహుశా వేకువతార ధృవతార ను సూచించవచ్చు (''ఉదయపు కుమారుడు'')
4. లాటిను నుండి, లూసీఫరు ధృవతార ను సూచిస్తున్నది (అది., అసలు అర్థము, ''వెలుగును ధరించిన'')

మొత్తము మీద ఈ పేరు యొక్క విషయమేమిటంటే, ఈ ఆకాశపు కాంతి త్వరగా వేకువ వెలుగుచేత మింగబడుతుంది. దీని ప్రకాశమానము కేవలము తాత్కాలికమే! అక్కడ క్రొత్త, మరింత ప్రకాశమానమైన, శ్రేష్టమైన వెలుగు రాబోతుంది!

▣ **"నీవు"** 12వ. వచనము యొక్క రాబోవు రెండు వరుసలు స్పష్టంగా అష్షూరు భూరాజును లేక బబులోను రాజును సూచిస్తున్నది (చూ. 16-17 వచనాలు). ఈ పద్యము యొక్క ఊహాభావము (4-21 వచనాలు) కనానీయుల ఇతిహాసము నుండి తీసికొనబడింది (ప్రత్యేకించి, 13-14 వచనాలు), ఇది యుగారిటు పట్టణములో పదిహేను శతాబ్దములోని రాస్ శామ్రా ఫలకల నుండి తెలియబడ్డాయి.

''వేకువ నక్షత్రము'' (*Helal*) మరియు ''ప్రాతఃకాలము'' (*Shabar*) యొక్క రెండుపదాలు కనానీయుల పురాణములోని దేవతల పేర్లు, అవి ఉత్తరములోని పర్వత దేవుళ్ళ పేర్లే వలె ఉన్నాయి (సీయోను పర్వతము, కీర్త. 48:2). అలాగే ''ఉన్నత దేవుడు'' అనే దేవుని పేరు Ugaritic పద్యాలలో సాధారణముగా ఉండి, *Ba'al Shamim* ను సూచిస్తున్నది (''పరలోక ప్రభువు''). కనానీయుల పురాణాలలో Helal, ఒక దిగువ దేవుడు, శక్తిని లాగుకొనుటకు ప్రయత్నించి, ఓడిపోయాడు. ఇది యెషయా యొక్క అహంకారులైన తూర్పు అధికారులు ఉపయోగానికి ఉన్న పూర్వపరము.

ఈ అహంకార, గర్విష్టుడైన తూర్పు సమీప రాజు యొక్క వివరణ 8-11 వచనాల నుండి వ్యాప్తిచెందింది. 12వ. వచనము మాత్రమే వాస్తవానికి Vulgate ను అనుసరించింది, Ugaritic భాషను గురించి అవగాహన లేకపోవుట ఈ సందర్భము ఒక తిరుగుబాటు దూత నాయకుడు వలె సూచించబడింది. సందర్భానుచిత అంతర్దృష్టి, B చూడుము.

**14:13-14** ఈ రెండు వచనాలు గర్విష్టులైన, అహంకార ANE రాజులను తెలియజేస్తున్నాయి.

1. ''నేను. . .ఎక్కపోవుదును'' BDB 748, KB 828, *Qal* అసంపూర్ణము
2. ''నా సింహాసనమును హెచ్చింతును'' BDB 926, KB 1202, *Hiphil* అసంపూర్ణము
3. ''. . .మీద కూర్చొందును'' BDB 442, KB 444, *Qal* అసంపూర్ణము
4. ''. . .మీదికి ఎక్కుదును'' క్రియ #1 వంటిదే
5. ''. . .నన్ను సమానునిగా చేసికొందును'' BDB 197, KB 225, *Hiphil* అసంపూర్ణము

పతనమైన మానవ ఆత్మకు గర్వము మరియు అహంకారము మూలాలు. యెహోవా ఈ మానవ స్వార్థ-దైవత్వచేరికను ప్రత్యేకించి తీర్పులోనికి తెస్తాడు!

**14:13 "దేవుని నక్షత్రములు"** దైవానికి ఉన్న పేరు *El* אל (BDB 42), ANE అంతటా ఇది దేవునికి ఇవ్వబడిన సర్వసాధారణ నామము. ఇది కూడా, Ugarit నుండి కనానీయుల ఇతిహాసమును ప్రతిబింబిస్తున్నట్లుంది.

నక్షత్రాలు మానవుల గమ్యాలను నిర్దేశించే దూతలు/దేవుళ్ళుగా పరిగణింపబడ్డాయి (అది., Ziggurats నుండి వచ్చిన బబులోనీయుల నక్షత్ర ఆరాధన). ఈ వ్యక్తికి భూమి అంతటి మీద సర్వాధికారము కావాలి.

▣ **''ఉత్తరదిక్కుననున్న సభాపర్వతముమీద కూర్చుందును''** ఇది దేవుని నివాస స్థలమునకు ఒక చిహ్నము (చూ. కీర్త. 48:2; యెహె. 28:14). ఇది ఉన్న స్థలము ''ఉత్తర దిక్కునున్న'' అనేది ఒక ఆశ్చర్యకరమైన విషయం. ఉత్తర దిక్కున ఉన్న ఈ పర్వత దేవుళ్ళు కనానీయుల పురాణాలలో, గ్రీకు పర్వత ఒలింపసు వలె ఒక భాగమై ఉంది.

**14:14 ''అత్యున్నతమైన''** ఈ *Elyon*, *עליון* (BDB 751 II), సంఖ్యా. 24:16 వచనములోని బలాము చేత ఉపయోగించబడింది మరియు ఇది *Shaddai* కు సమాంతరముగా ఉంది (అది., సర్వశక్తిమంతుడు, BDB 994). ఇది ద్వితీ. 32:8 లో మోషే మరణానికి పూర్వము తన కీర్తనలలో ఆయన ద్వారా ఉపయోగించబడింది, అలాగే 2 సమూ. 22:14 దావీదు మరియు అనేక కీర్తనలలో కూడా ఉపయోగింపబడింది.

అలాగే ఇది Ras Shamra శిలాఫలకాలలో కనానీయుల ఉన్నత దేవుని కొరకు కూడా ఉపయోగింపబడింది.

**14:15** ఆయన దూరాన (BDB 438) ఉత్తరాన ఉన్న పర్వతాలలోనికి పోవడానికి బదులు *Sheol* అగాధము (BDB 438) లోనికి వెళ్ళతాడు.

*Sheol* అనే పదము (BDB 982, 5:14 లోని ప్రత్యేక అంశము చూడుము) ''గుంత'' అనే పదానికి (BDB 92, యెహె. 31:16) సమాంతరము, ఇది సమాధికి మరొక పేరు (చూ. సామె. 28:17). ఇదే పదము 19వ. వచనములో సమాధి/శవాన్ని ఉంచే గొయ్యి కొరకు ఉపయోగింపబడింది (చూ. 18వ. వచనము).

**14:16-19** ఇది నాల్గవ చరణము; ఇది *Sheol* లో బబులోను రాజు యొక్క శవాన్ని చూస్తున్న వారి ఆశ్చర్యాన్ని సూచిస్తున్నది. ఇది 9-11 వచనాలకు సమాంతరముగా ఉంది.

**14:17** ఈ వచనము అష్షూరు మరియు బబులోను ఇద్దరి యొక్క ఆగ్రహముతో చేస్తున్న దేశబహిష్కరణ కార్యాలను తెలియజేస్తున్నది. ఈ జనసంఖ్య నియంత్రణ పద్ధతులు క్రీ.పూ. 538 లోని కోరెషు II (మాదీయ-పర్షియా) చేత తల్లక్రిందులు చేయబడింది.

**14:19 ''పారవేయబడిన కొమ్మ వలె''** ఇదే పదము (BDB 666) 6:13లో ''మొద్దులోని పరిశుద్ధ విత్తనము'' కొరకు మరియు 11:1 లో యెష్షయి మొద్దునుండి చిగురు కొరకు ఉపయోగింపబడింది, ఇవి రెండూ కూడా నిజమైన రాజు అయిన మెస్సయను సూచిస్తున్నాయి. ANE రాజులు ''పారవేయబడిన కొమ్మలు''!

▣ **''త్రొక్కబడిన పీనుగువలె''** ఇది సరిగా సమాధిచేయబడని ఒక అవమానమును గురించి మాట్లాడుతున్నది (సర్గోను II సరైన ఉదాహరణ కావచ్చు). రాజు ఒక రాచరికి మర్యాదపూర్వక అంత్యక్రియలను పోగొట్టుకొనుట మాత్రమే కాకుండా, పూర్తిగా సమాధి చేయబడడానే పోగొట్టుకొన్నాడు.

''త్రొక్కబడిన'' అనే పదము (BDB 100, KB 115, *Hophal* అసమాపక క్రియ) 25వ. వచనములో కూడా ఉపయోగించబడింది (*Qal* అసంపూర్ణము). ఇది యెహోవా తీర్పుకు ఒక సాదృశ్యము (చూ. 63:6, (చూ. 63:6, *Qal* అసంపూర్ణము మరియు 63:18, *Polel* సంపూర్ణము). కీర్తనలు దీనిని యెహోవా శక్తి మరియు ప్రత్యక్షతల ద్వారా నిబంధన ప్రజలు వారి శత్రువులను మీద విజయము కొరకు ఉపయోగించింది (చూ. కీర్త. 44:5; 60:12; 108:13). అవిధేయ నిబంధన ప్రజలు దేవుని భూమిని త్రొక్కివేస్తారు (చూ. యిర్మీయా 12:10; *Polel* పరిపూర్ణము).

**14:20** అహంకారియైన రాజు కేవలం సరైన భూస్థాపనను పొందకపోవడం మాత్రమే కాకుండా, వంశములో కూడా ఒక వారసుడుగా తన పేరును పోగొట్టున్నాడు. ఆయన మరియు ఆయన కుటుంబ సభ్యులు తీసివేయబడ్డారు. యెహోవా భూమిని నింపాలను కొన్నాడు కాని, అవినీతిపరులతో కాదు.

**14:21** రాజు యొక్క వంశస్థులు వారి తండ్రి పాపమును బట్టి చంపబడుతారు. ఇది నిర్గ. 20:5 ను ప్రతిబింబిస్తున్నది. రాజు మరియు ఆయన దుష్టరాజ్యము సంపన్నము కావడానికి సమ్మతింపబడదు. యెహోవా భూమి నిండాలను కొన్నాడు గాని, అవినీతిపరులతో మాత్రము కాదు.

**14:22-23** ఇది గద్యభాగ ముగింపును చేస్తున్నది. నాకైతే 23వ. వచనము 13:21-22 వచనాలతో సంబంధము కలిగి ఉందని అనిపిస్తున్నది, ఇది ఈ దేశము, ఈ రాజు, తన పట్టణము యొక్క పూర్తి నాశనానికి ఒక సాదృశ్యముగా ఉందనిపిస్తున్నది.

**14:22 "కుమారుడు మరియు మనుమడు"** ఈ రెండు పదాలు (BDB 630 మరియు 645) వంశావళిని సూచిస్తున్నది.

1. మొదటి, ప్రస్తుత సంతానము
2. రెండవ, కుటుంబ వంశవృక్షము లేక వంశావళి

రాబోవు సంతానాన్ని పోగొట్టుకోవడం ఒక పెద్ద అవమానము మరియు శాపముగా ఉండేది (చూ. 47:9). ఇంకా ఇది మరణాంతర జీవితాన్ని కూడా ప్రభావితము చేస్తుందనే భావము కూడా ఉండేది.

**14:23 "నాశనమను చీపురుకట్టతో దాని తుడిచివేసెదను"** యెహోవా ఊడ్చుట చేత ఒక ఇంటిని శుభ్రము చేస్తున్న ఒక భార్య/బడ్డ వలె చిత్రింపబడ్డాడు (BDB 370, KB 367, *Pilpel* సంపూర్ణము). చెత్త అంతా తొలిగించబడింది. ఎంత మంచి ఇంటికి సంబంధించిన సాదృశ్యము అయితే చాలా బలమైన సాదృశ్యము (యెషయా యొక్క శైలి).

**14:24-27** చాలా ఇంగ్లీషు తర్జుమాలు ఇక్కడ పేరాగ్రాఫును విభజించాయి. అయితే గమనించండి, ఇక్కడ "దైవోక్తి" యొక్క గుర్తు లేదు, కాబట్టి ఇది 13:1-14:27 ఒక సాహిత్య భాగమై ఉండి, అష్షూరు నాశనముతో వ్యవహరిస్తున్నది. సందర్భానుచిత అంతర్దృష్టి, C చూడుము.

**14:24** దేవుడు పూర్తిచేస్తాడు అని ఈ వచనము నొక్కిచెపుతున్నది. ఆయన వాక్యము నెరవేరుతుంది (చూ. 46:11; 55:8-9; యోబు 23:13; కీర్త. 33:9; అ.కా. 4:28).

▣ **"సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చు చున్నాడు"** స్వయాన తనకు ఉన్న శక్తి మరియు అధికారాలు ద్వారా తన ఉద్దేశ్యాలను మరియు ప్రణాళికలను యెహోవా చెపుతున్నాడు (చూ 14:24; 45:23; 62:8; ద్వితీ. 1:8,35; 2:14; 4:31; 6:10,18,23; యిర్మీయా 51:14; ఆమోసు 4:2; 8:7) **.**

14:25 "**నా దేశములో అష్షూరును సంహరించెదను"** ఇది హిజ్కియా కాలములో యెరూషలేము యొక్క ముఖద్వారము ఎదుట ఒకే రాత్రి 185,000 సన్హెరిబు సైనికదళాన్ని సంహరించిన తెగులును సూచించవచ్చు (చూ. 2 రాజులు 18:13-19:37, ప్రత్యేకించి 19:35-37; 2 దినవృత్తాంతములు 32).

▣ **"వాని కాడి నా జనులమీదనుండి తొలగిపోవును"** ఇది పలుమార్లు వస్తున్న సారాంశము (చూ. 9:4; 10:27). కాడి లాగే, పరదేశుల అధికార చెలాయింపులకు గుర్తుగా ఉన్న "చేతికర్ర" లేక "దండము" గా ఉంది.

**14:26-27** ఈ అష్షూరు రాజుకు ప్రపంచము మీద ఆధిపత్యము చెలాయించాలనే ప్రణాళిక ఉండినది (26వ. వచనము), అయితే యెహోవాకు ఆయన యెడల మరొక ప్రణాళిక ఉండినది (27వ. వచనము)! యెహోవా ప్రణాళికలో అష్షూరు, బబులోను మరియు పర్షియా దేశాలు పరికరాలుగా ఉండినాయి, మరియు తన చేతినుండి (అది., బలము) తప్పించుకొనగలిగినవాడు ఎవరూ ఉండరు.

**NASB (సవరించబడిన) వాక్యము: 14:28-32**

**[28]రాజైన ఆహాజు మరణమైన సంవత్సరమున వచ్చిన దేవోక్తి**

**[29]ఫిలిష్తియా, నిన్ను కొట్టిన దండము తుత్తునియలుగా విరువబడెనని అంతగా సంతోషింపకుము**

**సర్పబీజమునుండి మిడునాగు పుట్టును దాని ఫలము ఎగురు సర్పము.**

**[30]అప్పుడు అతిబీదలైనవారు భోజనము చేయుదురు**

**దరిద్రులు సురక్షితముగా పండుకొందురు**

**కరవుచేత నీ బీజమును చంపెదను**

**అది నీ శేషమును హతము చేయును.**

**[31]గుమ్మమా, ప్రలాపింపుమీ, పట్టణమా, అంగలార్చుమీ.**

**ఫిలిష్తియా, నీవు బొత్తిగా కరిగిపోయియున్నావు**

**ఉత్తరదిక్కునుండి పొగ లేచుచున్నది**

**వచ్చువారి పటాలములలో వెనుకతీయువాడు ఒకడును లేడు.**

**[32]జనముల దూత కియ్యవలసిన ప్రత్యుత్తరమేది?**

**యెహోవా సీయోనును స్థాపించియున్నాడు**

**ఆయన జనులలో శ్రమనొందినవారు దాని ఆశ్ర యింతురు అని చెప్పవలెను.**

**14:28** 14:28-32 వచనాలలో ''దైవోక్తి'' ప్రస్తావించబడింది, గమనించండి, ఇది ఫిలిష్తియా (అది., ఫిలిష్తీయులు) మీద యెహోవా యొక్క తీర్పుతో వ్యవహరిస్తున్నది, అయితే ఇది 24-27 వచనాలలోని అష్షూరు-దైవోక్తి చరణమునకు కలుపబడలేదు.

▣ **''రాజైన ఆహాజు మరణమైన సంవత్సరమున''** నా పా.ని. ''విభజింపబడిన రాజుల ఏకపత్యాధిపత్యము'' (అనుబంధము, #3) లో ముగ్గురు పండితులు ఆహాజు కొరకు మూడు కాలాలను ప్రతిపాదించారు.

1. John Bright, క్రీ.పూ. 735 – 715
2. E. J. Young, క్రీ.పూ. 736 – 728
3. R. K. Harrison, క్రీ.పూ. 732/732 – 716/715

ఈ కాలాలు (పరిపాలన మరియు సహపరిపాలన, మరణము కావలసిన అవసరము లేదు) నలుగురు ఉద్రేకపూరిత అష్షూరు రాజులకు సరిపోవచ్చు.

1. Tiglath-Pileser III, క్రీ.పూ. 745 – 727
2. Shalmaneser V, క్రీ.పూ. 727 – 722
3. సర్గోను II, క్రీ.పూ. 722 – 705
4. సన్హెరీబు , క్రీ.పూ. 705 – 681 (క్రీ.పూ. 701 లో యెరూషలేము గోడల మందర 185,000 సైనికులు చంపబడ్డారు, చూ. యెషయా 36-39; 2 రాజులు 18-19).

3వ. సంఖ్య, సర్గోను II, ఇంటినుండి దూరముగా ఫిలిష్తియాకు విరోధముగా మిలటరీ బసలో ఉండినప్పుడు, జరిగిన యుద్ధములో మరణించినాడు.

**14:29** ఫిలిష్తియా ఆనందించకూడదని (BDB 970, KB 1333, *Qal* అసంపూర్ణము ఒక జస్సీ భావముతో ఉపయోగింపబడింది) ఆజ్ఞాపించబడింది, ఎందుకంటే దుష్టరాజ్యము ఓడింపబడింది. వారి తాత్కాలిక కాల విమోచన ఎక్కువ కాలము నిలబడలేదు!

▣ 29వ. వచనము యొక్క చివరి రెండు వరుసలు చాలా అస్పష్టంగాను, అనిశ్చిత్తముగాను ఉన్నాయి. అవి విషయాలు చెడునుండి మరింత చెడుకు మారాయని తెలిజేస్తున్నది.

''ఎగురు సర్పము'' అనే ఈ వచనము ''సర్పము'' (BDB 977 I, చూ. 30:6; సంఖ్యా. 21:6) అనే నామవాచకము ప్లస్ ''ఎగురుట'' (BDB 733, KB 800, *Polel* అసమాపక క్రియ) అయి ఉంది, ఇది త్వరత్వరగా కదలడాన్ని తెలియజేస్తున్నది (అది., కొట్టడము, జారడము, దూసుకొని వెళ్ళడము).

**14:30** మొదటి రెండు వరుసలు ఈ కింది వాటి విషయంలో దేవుని శ్రద్ధను సూచిస్తున్నాయి

1. తన నిబంధన ప్రజలు (చూక. 32వ. వచనము)
2. అవసరతలోని ఫిలిష్తీయ సమాజము

**4:31 ''గుమ్మమా, ప్రలాపింపుమీ, పట్టణమా, అంగలార్చుమీ''** ఈ రెండు ప్రార్ధనార్ధకాలు

1. రోదన, BDB 410, KB 413, *Hiphil*
2. ఏడ్పు, BDB 277, KB 277, *Qal*

▣ **''ఫిలిష్తియా, నీవు బొత్తిగా కరిగిపోయియున్నావు''** ఈ క్రియ (BDB 556, KB 555, *Niphal* భావరూపక ఉపపదము) జనాభాను పట్టుకొనుటకు తగ్గిపోతున్న బలాన్ని వివరిస్తున్నది (చూ. నిర్గ. 15:15; యెహో. 2:9,24; 1 సమూ. 14:16).

ఈ వచనము మొత్తము సమాజము యొక్క నాశనాన్ని సూచించడాన్ని గమనించండి (చూ. యిర్మియా 47 మరియు ఆమోసు 1:6-8).

**14:31 ''వెనుకతీయువాడు ఒకడును లేడు''** ఇది ఒక క్రొత్త మెసొపొటేమియా దాడిని తెలియజేస్తున్నది. ఒకడు వెళ్లిపోయాడు (చూ. 29వ. వచనము), అయితే మరొకడు, మరింత దుష్టుడు (చూ. 29c,d) వస్తున్నాడు!

▣ **''ఉత్తర దిక్కునుండి పొగలేచుచున్నది''** సారవంతమైన భూభాగ సాంమ్రాజ్యాలు కానానుకు తూర్పు దిశగా ఉన్నాయి అయితే వారి సైన్యములకు మధ్యలో ఎడారి ఉండుటను బట్టి, వారు ఎఫ్రాటీసును వెంబడి దాని ముఖ్యకేంద్రానికి వారు వెళ్ళి, తరువాత కోస్తా మైదానము వెంబడి దక్షణ దిశగా వారు కదలాలి. కాబట్టి, ''ఉత్తరము'' దాడులకు, చెడుకు, నాశనానికి ఒక భాషీయపదము వలె అయింది.

**1.** ఇక్కడ ఇది అష్షూరును సూచిస్తున్నది
2. యిర్మియా 4:6; 6:1,22; 10:22; 13:20; 15:12; 46:20,24; యెహె. 26:7 లలో ఇది క్రొత్త బబులోనును సూచిస్తున్నది.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన <u>మార్గదర్శిక</u> వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 13-14 అధ్యాయాలు బబులోనును సూచిస్తున్నాయా లేక అష్షూరును సూచిస్తున్నాయా?
2. 13 మరియు 14 అధ్యాయాలు ఒక ప్రత్యేక చారిత్రాత్మక రాజులను గురించి మాట్లాడుతున్నాయా లేక దైవభీతి లేని మానవ ప్రభుత్వానికి ఒక గుర్తువలె ఈ పేరు ఉపయోగింపబడిందా?

3. 14వ. అధ్యాయం సాతానుకు ఒక సూచనగా ఉందా?
4. ఈ అధ్యాయం 13:21-22; 14:23 వచనాలలో దయ్యాలు మరియు జంతువులను గురించి ప్రస్తావించుచున్నదా?
5. ఒక్క వాక్యము సిద్ధాంతపరమైన సత్యాన్ని క్రోడీకరించండి.
6. క్రొ.ని. లో ఈ ప్రవచనము ఎలా ఉపయోగింపబడింది?

# యెషయా 15

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మోయాబు మీద తీర్పు | మోయాబుకు విరోధంగా ప్రకటన | మోయాబుకు విరోధంగా | దేవుడు మోయాబును నాశనం చేస్తాడు | మోయాబు మీద |
| 15:1-9 (1:9) | 15:1-4 (1:4) | 15:1-9 (1:9) | 15:1-9 | 15:1 (1) |
| | | | | 15:2a-d (2a-d) |
| | | | | 15:2e-3 (2e-3) |
| | | | | 15:4-5c (4-5c) |
| | 15:5-9 (5-9) | | | 15:5d-f (5d-f) |
| | | | | 15:6 (6) |
| | | | | 15:7 (7) |
| | | | | 15:8 (8) |
| | | | | 15:9 (9) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

15-16 అధ్యాయాలలో ప్రాంతాలు చెప్పబడ్డాయి

యెషయా Trans-Jordan (యోర్దాను తూర్పు ప్రాంతాము) యొక్క భౌగోళిక ప్రాంతాలతో బాగా పరిచయం ఉన్నవాడు.

A. పట్టణాలు

1. ఆర్మోయాబు 1వ. వచనము

2. కీర్మోయాబు, 1వ. వచనము (కీర్హరెశెతు, 16:7,11)
3. దీబోను, 2, 9 వచనాలు
4. నెబో, 2వ. వచనము
5. మేదెబా, 2వ. వచనము
6. హెష్బోను, 4వ.వ; 16:9
7. ఏలాలేయ, 4వ. వ; 16:9
8. యాహసు, 4వ. వచనము
9. సోయరు, 5వ. వచనము
10. ఎగ్లాత్షాలిషా, 5వ. వ (అసలు అర్థము ''మూడవ ఎగ్లాతు,'' చూ. యిర్మియా 48:34)
11. లూహీతు, 5వ. వచనము
12. హొరొనయీము, 5వ. వచనము
13. ఎగ్లయీము, 8వ. వచనము
14. బెయేరేలీము, 8వ. వచనము
15. దీమోను (DSS, "Dibon"), 9వ. వచనము
16. సెలా, 16:1
17. కీర్హరెశెతు, 16:7,11
18. సిబ్మా, 16:8,9
19. యాజరు, 16:8,9
20. ఆద్మా, (REB 15:9)?

B. నీటివాగులు

1. నిమ్రీము నీటితావులు, 6వ. వచనము
2. అరాబీము నది (బహుశా ''wadi of poplars'' కావచ్చు), 7వ. వచనము
3. దీమోను జలాలు, 9వ. వచనము
4. అర్నోను రేవులు, 16:2

C. ఇవ్వబడిన అనేక పట్టణాలు మరియు నదుల జాబితా పూర్తిగా నాశనము అయిందని తెలపడానికి చెప్పబడ్డాయి. అక్కడ దక్షణ దిశగా లేక యూదాకు కదలిని శరణార్థులు ఉండినారు (చూ. 16:1-4).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 15:1-9**

**1మోయాబును గూర్చిన దేవోక్తి**
**ఒక రాత్రిలో ఆర్మోయాబు పాడై నశించును**
**ఒక్క రాత్రిలో కీర్మోయాబు పాడై నశించును**
**2ఏడ్చుటకు మోయాబీయులు గుడికిని మెట్టమీదనున్న దీబోనుకును వెళ్లుచున్నారు**

నెబో మీదను మేదెబామీదను మోయాబీయులు ప్రలాపించుచున్నారు
వారందరి తలలమీద బోడితనమున్నది
ప్రతివాని గడ్డము గొరిగింపబడి యున్నది
3తమ సంత వీధులలో గోనెపట్ట కట్టుకొందురు
వారి మేడలమీదను వారి విశాలస్థలములలోను వారందరు ప్రలాపించుదురు
కన్నీరు ఒలకపోయుదురు.
4హెష్బోనును ఏలాలేయును మొఱ్ఱపెట్టుచున్నవి
యాహసువరకు వారి స్వరము వినబడుచున్నది
మోయాబీయుల యోధులు కేకలువేయుదురు
మోయాబు ప్రాణము అతనిలో వణకుచున్నది.
5మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది
దాని ప్రధానులు మూడేండ్ల తరిపి దూడవలె సోయరు వరకు పారిపోవుదురు
లూహీతు ఎక్కుడు త్రోవను ఏడ్చుచు ఎక్కుదురు
నశించితిమేయని యెలుగెత్తి కేకలు వేయుచు
హొరొ నయీము త్రోవను పోవుదురు.
6ఏలయనగా నిమ్రీము నీటి తావులు ఎడారులాయెను
అది ఇంకను అడవిగా ఉండును.
గడ్డి యెండిపోయెను, చెట్టు చేమలు వాడబారుచున్నవి
పచ్చనిది ఎక్కడను కనబడదు
7ఒక్కొకడు సంపాదించిన ఆస్తిని తాము కూర్చుకొనిన పదార్థములను
నిరవంజి చెట్లున్న నది అవతలకు వారు మోసికొని పోవుదురు.
8రోదనము మోయాబు సరిహద్దులలో వ్యాపించెను
అంగలార్పు ఎగ్లయీమువరకును బెయేరేలీమువరకును వినబడెను.
9ఏలయనగా దీమోను జలములు రక్తములాయెను.
మరియు నేను దీమోనుమీదికి ఇంకొకబాధను రప్పిం చెదను.
మోయాబీయులలోనుండి తప్పించుకొనిన వారి మీదికిని ఆ దేశములో శేషించినవారి మీదికిని సింహమును రప్పించెదను.

**15:1** యెషయా యొక్క క్రొత్త సందేశము లేక ''దేవోక్తి'' (BDB 672 III) దర్శనాల సందర్భానుచిత చిహ్నాలు 1వ. వచనములో ఎలా కనిపిస్తున్నాయో గమనించండి. 13:1 లోని నోట్ చూడండి (చూ. 14:28; 17:1; 19:1; 21:1,11,13; 22:1; 23:1; 30:6). ఈ పదము దైవము యొక్క బయలుపాటును తెలియజేస్తున్నది.

▣ **''మోయాబు''** ఈయన లోతు నుండి వచ్చిన బంధువులలో ఒకడు, సొదొము నుండి వారి పారిపోయివచ్చిన తరువాత లోతు ఇద్దరి కుమార్తెలలో ఒక కుమార్తెనుండి వచ్చిన వాడు (చూ. ఆదికాండము 19). 11:14 లో యూదా వారి అధికారమునకు చిక్కిపోయిన వారుగా మోబాయు, అమ్మోనీయులు మరియు ఏదోము వారని (యోర్దానుకు అవలివైపు దేశాలు) చెప్పబడింది.

15-16 అధ్యాయాలు మోయాబు యొక్క తీర్పు నుండి వ్యవహరిస్తున్న ఒక సాహిత్య భాగాన్ని రూపొందిస్తున్నాయి (చూ. యిర్మీయా 48; యెహె. 25:8-11; ఆమోసు 2:1-3; జఫన్యా 2:8-11). మోయాబు అనేకసార్లు సంఖ్యాకాండములో ప్రస్తావించబడ్డాడు, ఎందుకంటే, ఇశ్రాయేలీయులు కానానుకు వెళ్ళాలంటే వారి భూభాగము ద్వారానే వెళ్ళవలసి వచ్చింది. మోషే అక్కడే పాతిపెట్టబడ్డాడు (చూ. ద్వితీయోపదేశకాండము 34).

▣ **"ఒక రాత్రిలో"** ఈ వచనము రెండుసార్లు వచ్చింది, మోయాబు పట్టణాలపైకి అకస్మాతుగా మరియు పూర్తిగా రాబోవు తీర్పును ఉద్ఘాటించి చెపుతున్నది.

రెండు క్రియలు ''పాడైపోవును'' (BDB 994, KB 1418) మరియు ''నాశనమగును'' (అసలు అర్థము, ''తీసివేయబడును,'' BDB 198, KB 225) రెండూ కూడా సంపూర్ణాలు, ఇంకా ఇది పూర్తి నాశనాన్ని తెలియజేస్తున్నది. యెషయా ''నాశనము'' అనే క్రియను 6:5లో తనకొరకు ఉపయోగించుకొన్నాడు.

అష్షూరు సైన్యాలు కానాను/పాలస్తీనలాల మీదకి అనేక సార్లు దాడి చేశాయి.

1. క్రీ. పూ. 715 లో సర్గోను II
2. క్రీ. పూ. 711 లో సర్గోను II
3. క్రీ. పూ. 701 లో సన్హెరీబు

▣ **"ఆర్మోయాబు"** ఈ పదము (BDB 786 I) ఒక పట్టణాన్ని (మోయాబీల భాషలో పట్టణానికి ఇది ఒక సర్వసాధారణ పేరు) లేక ఒక ప్రాంతమును సూచించగలదు (అది., ద్వితీ. 2:9,29).

హెబ్రీలో హీకీర్మోయాబు (BDB 885 II) కూడా ''గోడ'' అనే అర్థం కలిగి ఉంది కనుక, ఆర్మోయాబు మరియు హీకీర్మోయాబు రెండుకూడా మోయాబు పట్టణానికి సమాంతర పద్య వరసలుగా ఉన్నాయి.

**15:2 "దీబోను. . .నెబో. . . మేదెబా"** సంఖ్యాకాండములో ఇశ్రాయేలీయులు యోర్దాను కొండ చీలిక యొక్క తూర్పు ప్రక్క నుండి చివరికి కనానుకు చేరుకొంటున్నవలె అరణ్య సంచార కాలమునకు సంబంధించి మోయాబు పట్టణాలు కూడా జాబితా చేయబడ్డాయి,

**15:2-3 "ప్రలాపించుట. . . బోడితనము. . . గడ్డము గొరిగింపబడి యున్నది. . .ప్రలాపము. . .గోనెపట్ట. . . ప్రలాపము"** ఇవి అన్ని ANE యొక్క ప్రలాప ఆచారాలను సూచిస్తున్నాయి (చూ. 22:12; ఎజ్రా 9:3; యోబు 1:20; యిర్మీయా 7:29; 16:6; 41:5; 47:5; 48:37; యెహె. 7:18; 27:31; మీకా 1:16). జనాభా వారి దేవుళ్ళ వైపుకు తిరగడానికి ప్రయత్నిస్తున్నారు (చూ. 2 వచనము); వారు మారుమనస్సు పొందడానికి, సహాయం కొరకు వెతకడానికి ప్రయత్నిస్తున్నారు అయితే జీవము లేని విగ్రహాలనుండి వారికి సహాయం రావడం లేదు!

**ప్రత్యేక అంశము: దుఃఖాన్ని ప్రదర్శించడానికి అవలంబించే ఆచారాలు (**SPECIAL TOPIC: Burial Practices)

**ప్రత్యేక అంశము: దుఃఖాన్ని ప్రదర్శించడానికి అవలంబించే ఆచారాలు**

ఇశ్రాయేలీయులు తమ ప్రియులు ఎవరైనా మరణించినప్పుడు, వ్యక్తిగతముగా పశ్చాత్తాపము పొందినప్పుడు అలాగే సమూహిక నేరాలు జరిగినప్పుడు వివిధ విధాలుగా వారి విచారాన్ని ప్రదర్శించేవారు:

1. పై బట్టను చింపుకొనుట, ఆ.కా. 37:29,34; 44:13; న్యాయా. 11:35; 2 సమూ. 1:11; 3:31; 1 రాజులు 21:27; యోబు 1:20
2. గోనె చుట్టుకొనుట, ఆ.కా. 37:34; 2 సమూ. 3:31; 1 రాజులు 21:27; యిర్మీయా 48:37
3. చెప్పులను విప్పివేయుట, 2 సమూ. 15:30; యెషయా 20:3
4. తలపైన చేతులుంచుట, 2 సమూ. 13:19; యిర్మయా 2:37

5. తలమీద దుమ్మెత్తిపోసుకొనుట, యెహో. 7:6; 1 సమూ. 4:12; నెహెమ్యా 9:1
6. నేలపైన కూర్చొనుట, విలా. 2:10; యెహె. 26:16 (నేలపైన పడుకోవడము, 2 సమూ. 12:16); యెషయా 47:1
7. రొమ్ము బాదుకొనుట, 1 సమూ. 25:1; 2 సమూ. 11:26; నెహెమ్యా 2:7
8. దుఃఖించుట, 1 సమూ. 25:1; 2 సమూ. 11:26
9. శరీరాన్ని కోసుకొనుట, ద్వితీ. 14:1; యిర్మీయా 16:6; 48:37
10. ఉపవాసము, 2 సమూ. 12:16,21-23; 1 రా. 21:27; 1 దిన. 10:12; నెహెమ్యా 1:4
11. ప్రలాప వాక్యాలను ప్రలాపించుట, 2 సమూ. 1:17; 3:31; 2 దిన. 35:25
12. గుండు (వెంట్రుకలను పీకుకోవడము లేక గీసుకోవడము), యిర్మీయా. 48:37
13. గడ్డాన్ని పొట్టిగా కత్తిరించుకొనుట, యిర్మయా 48:37
14. తలను లేక ముఖాన్ని కప్పుకొనుట, 2 సమూ. 15:30; 19:4

ఇవి లోపలి భావోద్వేగాలకు బయటికి కనిపించే గుర్తులు.

Copyright © 2014 Bible Lessons International

**15:4 "హెష్బోను. . . ఏలాలేయు. . . యాహసు"** ఈ పట్టణాలు కూడా యొర్దాను తూర్పు దిశలో ఉండి, మోయాబుకు దగ్గరగా ఉండి, సహజంగా మోయాబుతో (లేక అమ్మోనీయుతో, అది., మెషా రాయి, క్రీ. పూ. 9వ. శతాబ్దము) గుర్తించబడ్డాయి.

▣ **"మొఱ్ఱపెట్టుచున్నవి"** 14:31 లో ఈ క్రియ (BDB 277, KB 277, *Qal* అసంపూర్ణము) దీని *Qal* ప్రార్థనార్థకములో ఉపయోగింపబడింది (ఫిలిష్తియా). ఇక్కడ ఇది మోయాబును, 5వ. వచనములో ఇది యెహోవాను లేక యెషయాను సూచిస్తున్నది. యిర్మీయా 48:20,31 వచనాలలో దీని ప్రయోగాన్ని గమనించండి.

▣

**NASB** **"ఆయుధాలు ధరించిన మనుష్యులు"**

**NKJV, Peshitta** **"ఆయుధాలు ధరించిన సైనికులు"**

**NRSV, LXX, JB** **"సింహాలు"**

**NJB** **"యోధులు"**

**REB** **"పుష్టిగా ఉన్న యోధులు"**

హెబ్రీలో సైనికులకు మరియు సింహాలకు మధ్య తేడా కేవలము పలికే విధానమే, అంతేగాని అక్షర తేడా లేదు.

▣ **"ప్రాణము అతనిలో వణకుచున్నది"** ఈ క్రియ (BDB 438, KB 440, *Qal* సంపూర్ణము) ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది. ''వణకుచున్నది'' అనే పదాన్ని తర్జుమాచేసిన అనేక హెబ్రీ పదాలు ఉన్నాయి. అవి దేవుని యొక్క తీర్పును ఎదుర్కొనుటకు భయము మరియు కార్యసిద్ధి లేకపోవుటను తెలియజేస్తున్నాయి. అవి ''యెహోవా యుద్ధము'' నకు లక్షణాలు. దీనిని ''మొఱ్ఱపెట్టుట'' అనే క్రియవలె ఉన్న పద్యకావ్య కారణాలకు ఎన్నుకొనవచ్చునేమో.

15:5-9 ఈ వచనాలను Jewish Study Bible ఏదోముకు మోయాబీయులు పారిపోతున్నట్లు చూసింది (పే. 815). ఇదే కావచ్చు ఎందుకటే, ఈ పట్టణాలు అన్ని యొర్దాను నది యొక్క తూర్పు లేక దక్షణాలన ఉన్నప్పటికి, సరిగ్గా అవి ఎక్కడ ప్రస్తావించబడ్డాయో తెలియదు.

**15:5 "మోయాబు నిమిత్తము నా హృదయము అరచుచున్నది"** ఈ సందర్భములో ''నా'' అనేది స్వయాన యెహోవాను సూచిస్తున్నది (చూ. 9వ. వచనము). ఇది స్వయాన ప్రవక్త అయినప్పటికిని, చూ. 16:9,11. యెహోవా మోయాబు ప్రజల మొఱ్ఱను ఆలకించి, చలించిపోయాడు. ఇప్పటికి వారు తీర్పును పొందుతారు, అయితే అది ఆలోచన లేకుండా, జాగ్రత్త వహించని దేవుని దగ్గర నుండి వచ్చేది కాదు! వారు చివరికి 16:1-4 లో సహాయము/ఆశ్రయము పొందారు. ఎంత అద్భుతమైన వాక్యము!

ప్రాచీన భాషాంతరము ఈ సూచనను మార్చి ''మోయాబు ప్రాంతము తనలో తాను హృదయంలో మొఱ్ఱపెట్టుకొంది'' (చూ. NJB).

▣

**NASB, NRSV,**
**TEV, NJB,**
**REB "ఎగ్లాత్షాలిషా"**

**NKJV, LXX,**
**Peshitta "మూడేండ్ల తరిపి దూడవలె"**

ఇది ఒక పట్టణము కాని లేక ఒక వచనముకాని కావచ్చు (చూ. యిర్మీయా 48:34).

▣ **"తన అనిశ్చితమైన"** MT లో ''దాని నిరోధాలు'' (BDB 138, בריה నుండి בריחה), అయితే చాలా తర్జుమాలు ఈ పదోచ్చారణను מברה (BDB 138) నుండి ''దాని అనిశ్చితమైన'' గా మార్చింది.

**15:6** పా.ని.లో దేవుడు వాతావరణాన్ని అదుపులో ఉంచికొని ఉన్నాడు (చూ. ద్వితీయోపదేశకాండము 27-29). నిబంధన విధేయతకు ఆయన సమృద్ధిని అనుగ్రహిస్తాడు కాని చెడు, దుష్టత్వము, తిరుగుబాటులకు ఆయన వ్యవసాయ ఉత్పత్తిని ఆపివేస్తాడు. మోయాబు అటు దాడులను (చూ. 9a వచనము) ఇటు ఆహారకొరతను రెంటినీ ఎదుర్కొన్నది.

**15:7** మోయాబు ఐగుప్తు నుండి సిరియా వెళ్ళే ప్రధాన వాణిజ్య రహదారిలో ఉంది. ఇది బాటసారులందరి మీద పన్నులు వసూలు చేసి, సంపన్న రాజ్యమై ఉండినది.

**15:9 "ఒక సింహము"** ఇది బహుశా ఈ కిందివి కావచ్చు

1. ఉన్నది ఉన్నట్లుగా తీసికొంటే, తీర్పు తీర్చడానికి దేవుడు క్యూరమృగాలను ఉపయోగించుకొంటారు (అది., 1 రాజులు 13:24-28; 2 రాజులు 17:25)
2. అష్షూరు సైన్యానికి ఒక చిహ్నము (చూ. 5:29; యిర్మీయా 50:17)
3. యూదా నుండి దాడికి ఒక సాదృశ్యము (చూ. 11:14; యూదా యొక్క సింహము [పాలకుడు]).

JPSOA ప్రాముఖ్యముగా ఈ వచనాన్ని (ప్రత్యేకించి 2-4) సానుకూలపరచడానికి తర్జుమాను మార్చింది (చూ. 5వ. వచనము, ''నా'').

''దీమోను మీద నేను మరింత (నీరు) పోయుదును
మోయాబు శరణార్థుల కొరకు – దాని శేషించిన వారికి - భూమిని - నేను దీనిని తడిపిముద్ద చేశాను (ఫూట్ నోట్ ''కన్నీరు'')''

9వ. వచనము యొక్క LXX, 2-4 వరుసలు కూడా చాలా తేడాగా ఉన్నాయి కాని వ్యతిరేకధోరణిలో నిర్ణయాత్మకాలు.

''రెమ్నాను మీదికి అరబీయులను రప్పించెదను,
మరియు మోయాబు మరియు ఆర్మీయాబు వంశాలను మరియు
ఆద్మీయుల వంశాలను తీసివేసెదను.''

# యెషయా 16

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మోయాబు యొక్క ద్వంశమును గురించిన ప్రవచనము | మోయాబు నాశనము చేయబడెను | మోయాబుకు విరోధంగా (15:1-16:14) | మోయాబు యొక్క నిరాశాజనక స్థితి | మోయాబీల యొక్క అభ్యర్థన |
| 16:1-5 (1-5) | 16:1-2 (1-2) | 16:1-4b (1-4b) | 16:1-2 | 16:1-2 (1-2) |
| | 16:3-5 (3-5) | | 16:3-4b | 16:3-5 (3-5) |
| | | 16:4c-5 (4c-5) | 16:4c-5 | |
| 16:6-12 (6-12) | 16:6-7 (6-7) | 16:6-7 (6-7) | 16:6 | 16:6 (6) మోయాబు యొక్క విచారము |
| | | | 16:7-12 | 16:7-12 (7-12) |
| | 16:8-9 (8-9) | 16:8-11 (8-11) | | |
| | 16:10-11 (10-11) | | | |
| | 16:12 (12) | 16:12 | | |
| 16:13-14 | 16:13-14 | 16:13-14 | 16:13-14 | 16:13-14 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 16:1-5**

**[1]అరణ్యపు తట్టుననున్న సెలనుండి దేశము నేలువానికి తగిన గొఱ్ఱపిల్లలను**

**కప్పముగా సీయోనుకుమార్తె పర్వతమునకు పంపుడి**

**[2]గూటినుండి చెదరి ఇటు అటు ఎగురు పక్షులవలె**

**అర్నోను రేవులయొద్ద మోయాబు కుమార్తెలు కన బడుదురు.**

**[3]ఆలోచన చెప్పుము విమర్శచేయుము.**

**చీకటి కమ్మినట్లు మధ్యాహ్నమున నీ నీడ మా మీద ఉండనియ్యుము.**

**చెదరినవారిని దాచిపెట్టుము పారిపోయినవారిని పట్టియ్యకుము**

**[4]నేను వెలివేసినవారిని నీతో నివసింపనిమ్ము**

**దోచుకొనువారు వారిమీదికి రాకుండునట్లు మోయాబీయులకు ఆశ్రయముగా ఉండుము**

**బలాత్కారులు ఓడిపోయిరి సంహారము మాని పోయెను.**

**అణగద్రొక్కువారు దేశములో లేకుండ నశించిరి.**

**[5]కృపవలన సింహాసనము స్థాపింపబడును**

**సత్యసంపన్నుడై దానిమీద కూర్చుండి తీర్పుతీర్చు నొకడు కలడు**

**దావీదు గుడారములో అతడాసీనుడై న్యాయము విచారించుచు**

**న్యాయము జరిగించుటకై తీవరించును.**

16:1 ఎవరికి, ఎవరినుండి, ఎందుకు అనేవి సందర్భానుచిత ప్రశ్నలు.

1. పారిపోతున్న మోయాబీయులు యెరూషములోని దావీదు వంశ పాలకునికి తన సహాయాన్ని భద్రపరచుకోమని ఒక బలియర్పణ బహుమానాన్ని పంపారు, TEV, NRSV
2. మెస్సయకు ఒక సూచన, చూ. 5వ. వచనము; Peshitta, Vulgate
3. మోయాబులో బ్రతికి ఉన్న వారినికి కూడా తీర్పు మరియు నాశనము కొనసాగుతుందని ఒక సందేశము, చూ. 12వ. వచనము

▣ **''పంపుడి''** క్రియ (BDB 1018, KB 1511) ఒక *Qal* ప్రార్థనార్థకము. ఇది ఒక సాహసోపేతమైన, ఉద్రేకాపూర్వకమైన కార్యాన్ని తెలియజేస్తున్నది.

▣ **''గొఱ్ఱపిల్లలను కప్పముగా''** MT లో ''గొఱ్ఱెలు'' అని మాత్రమే ఉంది (BDB 503 III, బహువచనము, మరియు ''కప్పము వలె'' ప్రస్తావించబడింది). కేవలము NASB మాత్రమే తన తర్జుమాకు ఈ విశేషణాన్ని కలుపుకొంది. బహువచనము వర్సెస్ ఏకవచనము ప్రకారము:

1. బహువచనము, NRSV, REB, JB
2. ఏకవచనము, MT, NJB, NASB, NKJV, TEV

మోయాబు ప్రత్యేకమైన తన గొఱ్ఱెలకు ప్రసిద్ధిగాంచినది (చూ. 2 రాజులు 3:4).

ప్రాచీనమైన భాషాంతరాలకు చాలా రకాలైన తర్జుమాలు ఉన్నాయి.

1. LXX, ''భూమి మీద అల్లుకొంటున్నవలె జంతువులను పంపెదను!''
2. Peshitta, ''భూమి పాలకుడైన కుమారుని నేను పంపెదను''
3. JPSOA, ''భూమి పాలకుని వద్దకు సందేశకుని పంపెదను.''

▣ **''సెల నుండి''** ఈ పదము (BDB 700) యొక్క ప్రధాన అర్థము ''ఎగుడు దిగుడు పర్వతము'' ''కొండ శిఖరము'' (చూ. యిర్మీయా 51:25), అయితే ఇది ఏదోము లోని పట్టణము సెలా లేక పెట్రాగా (BDB 701 II, చూ. 2 రాజులు 14:7; యెషయా 42:11) గుర్తింపబడింది. ఏదిఏమైనా, సెలా ఈ సందర్భానికి సరిగ్గా సరిపోవుట లేదు కాబట్టి ఇది యూదా సరిహద్దులకు దగ్గరగా ఉన్న మరొక బండ యొక్క లక్షణము కావచ్చు. ఇది బహుశా కేవలము ఒక దక్షిణ రహదారిని సూచించవచ్చు.

ఎవరినుండి, ఎవరికి, ఎందుకు అనే వాటికంటె ఎక్కడ నుండి అనేది ఏమంత ప్రాముఖ్యమైన విషయం కాదు.

▣ **''సీయోనుకుమార్తె పర్వతమునకు''** ఇది యెరూషలేములోని యెహోవా యొక్క దేవాలయాన్ని సూచించడానికి ఒక అలంకారిక విధానము. యెహోవాకు బలి అర్పించుటకు గొఱ్ఱెలు ఇవ్వబడ్డాయని దీని అర్థము (చూ. ఎజ్రా 7:17).

**16:2** మోయాబు ఈ కింది వాటివలె వివరించబడింది

1. ఎగురుతున్న/రెక్కలు కొట్టుకొంటున్న పక్షులు, BDB 622 I, KB 672, *Qal* సకర్మక అసమాపక క్రియ
2. చెదిరిపోయిన పక్షిపిల్లలు, BDB 1018, KB 1511, *Pual* అసమాపక క్రియ

ఇది ఇంకా ''మోయాబు కుమార్తెలు'' వలె చెప్పబడింది, కాని ఇది, 14వ. వచనము వలె, బ్రతికి మిగిలి ఉన్న దేశనివాసులందరిని సూచిస్తున్నది.

▣ **''అర్నోను రేవులయొద్ద''** ఆర్నోను నది (ఎండిపోయిన ఎల్ ముజిబ్) మృతసముద్ర తూర్పుదిశన మధ్యలోకి పారుతుంది. ఇది అమ్మోను ఉత్తర దిశ మరియు మోయాబు దక్షిణ దిశ మధ్య ఉన్న భౌగోళిక సరిహద్దు (Zered Brook విస్తరణ [బహుశా ఎండిన ఎల్ హెసే కావచ్చు]).

ఈ రేవులు (అంతర్గత నీటి ప్రవాహాలు) యూదా సరిహద్దులకు దగ్గరలో లేవు, కాని మృతసముద్రానికి అడ్డంగా ఉన్నాయి. బహుశా యూదా సైన్యబలగాలు ఈ రేవులకు అమ్మోను ద్వారా వచ్చి ఉండచ్చు. ఇంకా ఈ వచనము ఒక ఉత్తర దాడెత్తువాని నుండి ఒక దక్షిణ నిర్గమాన్ని కూడా తెలియజేయవచ్చు.

16:3-4 ఈ వచనాలు(1) గొఱ్ఱెల చేరిక కలిగి ఉన్న సందేశము (విన్నపాల వలె ఉపయోగింపబడిన ప్రార్థనార్థకాలు) లేక (2) మోయాబీయులను యూదావారిని అంగీకరించమని యెషయా యొక్క హెచ్చరికలను ఇస్తున్నాయి. నేనైతే #1 దీనికి సరిగా సరిపోతుందని భావిస్తున్నాను.

1. ''సలహా ఇచ్చుట,'' BDB 97, KB 112, *Hiphil* ప్రార్థనార్థకము, పుంలింగ బహువచనముగా వ్రాయబడింది, అయితే స్త్రీలింగమైన ''సలహా'' (BDB 420) తో కుదరడానికి పుంలింగ ఏకవచనముగా చదవాలి
2. ''నిర్ణయము తీసికోడానికి'' BDB 793, KB 889, *Qal* ప్రార్థనార్థకము
3. ''నీ నీడను ఉండనిమ్ము,'' BDB 1011, KB 1483, *Qal* ప్రార్థనార్థకము (చూ. 25:4; 32:2; కీర్త. 91:1)
4. ''చెదిరిన వారిని దాచిపెట్టుము'', BDB 711, KB 771, *Piel* ప్రార్థనార్థకము
5. **''పారిపోయినవారిని పట్టియ్యకుము'',** BDB 162, KB 191, *Piel* ప్రార్థనార్థకము జస్సీవు భావములో ఉపయోగింపబడింది
6. ''నేను వెలివేసినవారిని నీతో నివసింపనిమ్ము,'' BDB 157, KB 184, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది.
7. ''మోయాబీయులకు ఆశ్రయముగా ఉండుము''. BDB 217, KB 241, *Qal* ప్రార్థనార్థకము

మోయాబు పరంపర శత్రువు అయినప్పటికిని, అక్కడ దావీదు వంశస్థులతో దగ్గర సంబంధము ఉంది (అది., రూతు; 1 సమూ. 22:3-5).

**16:3 ''చీకటి కమ్మినట్లు మధ్యాహ్నమున నీ నీడ మా మీద ఉండనియ్యుము''** ఇది కాపుదల కొరకు ఉపయోగించిన సాదృశ్య భాషీయము. బహుశా ఇది అరణ్య సంచార కాలములో ఈ దేశములో ఇశ్రాయేలీయులను వెంబడించిన *Shekinah* (షెకినా) మేఘమునకు ఒక ప్రత్యేక

సూచనము కావచ్చు.  ఇది పగటి కాలంలో ఒక పైన ఒక మేఘము (నీడ మరియు చల్లదనము) మరియు రాత్రికాలంలో ఒక అగ్ని స్థంభము వలె ఉండినది.  ఇది యెహోవా యొక్క వ్యక్తిగత సన్నిధి, అనుగ్రహము, కాపుదలకు ఒక చిహ్నము.

**16:4** మోయాబు యొక్క దాడులకు సంబంధించి ఇక్కడ వరుస కాల పరిస్థితులు ఉన్నాయి, ఆ తరువాతనే యూదా ప్రభుత్వ అధికారము ఈ ప్రాంతానికి విస్తరించబడింది (చూ. 5వ. వచనము)

ఇక్కడ ఆ పరిస్థితులు ఇవ్వబడ్డాయి.

1. దోచుకొనువారు (BDB 568) లేకుండా పోయారు (BDB 67, KB 79, *Qal* సంపూర్ణము)
2. నాశనము (BDB 994, *Qal* సకర్మక క్రియ) అపివేయబడింది (BDB 477 I, KB 476, *Qal* సంపూర్ణము)
3. అణగద్రొక్కువారు (BDB 942, *Qal* సకర్మక క్రియ) దేశము నుండి పూర్తిగా కనిపించక పోయారు (BDB 942, *Qal* సకర్మక క్రియ)

**16:5** ఈ వచనము యూదా నుండి రాబోతున్న ప్రభుత్వాన్ని గురించి తెలుపుతున్నది (చూ. 9:6-7; 11:3-5).

1. కృప నందు ఒక సింహాసనము స్థాపింపబడుతుంది (సంపూర్ణము, BDB 338, కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము)
2. దాని మీద విశ్వాస్యతలో (BDB 54) ఒక న్యాయాధిపతి దావీదు గుడారములో కూర్చొనును (సంపూర్ణము),
3. ఆయన న్యాయాన్ని కోరుకొనును (BDB 1048, చూ. 11:3,4)
4. ఆయన నీతి విషయంలో జాగ్రత్తగా ఉండును (''నీతి,'' BDB 841, చూ. 11:4,5, 1:4 లోని ప్రత్యేక అంశము చూడుము; (జాగ్రత్త,'' BDB 555, మామూలుగా దీని అర్థము ఎందులోనైనా నైపుణ్యముకలిగి ఉండడము, అందును బట్టి త్వరాగా చేయబడడము.  ఇక్కడ ఇది నీతి మీద త్వరాగా పనిచేయబోయే దావీదు వంశపు పరిపాలకుడ్ని తెలియజేస్తున్నది)

Peshitta మురియు Valgate  ఈ సందర్భాన్ని మెస్సకు సంబంధించినదిగా చూడడానికి ఈ వచనము కారణమై ఉంది.

**ప్రత్యేక అంశము: అనుగ్రహము** (***HESED***) (Special Topic: LOVING KINDNESS (*HESED*))

**ప్రత్యేక అంశము: అనుగ్రహము** (***HESED***)

ఈ పదానికి (BDB 338 I, KB 336 II) విస్తృత సెమెటిక్ అవకాశముంది.

A. మానవులకు సంబంధించిన వాడకము
    1. తోటి మనుష్యులమీద దయ (ఉదా., 1 సమూ. 20:14; 2 సమూ. 16:17; 2 దిన. 24:22; యోబు 6:14; కీర్త. 141:5; సామె. 19:22; 20:6)
    2. పేదలు మరియు అవసరములో ఉన్నవారి పట్ల దయ (ఉదా., మలాకీ 6:8)
    3. యెహోవా యెడల ఇశ్రాయేలీయుల వాత్సల్యము (చూ. యిర్మీయా 2:2; హోషియా 6:4)
    4. అడవి పుష్పము యొక్క తాత్కాలిక అందము (చూ. యెషయా 40:6)

B. దేవునికి సంబంధించిన వాడకము
    1. నిబంధన విధేయత మరియు ప్రేమ
        a. ''శత్రువుల మరియు సమస్యలను నుండి విమోచనము'' (ఉదా., ఆకా. 19:19; 39:21; నిర్గ. 15:13; కీర్త. 31:16; 32:10; 33:18,22; 36:7,10; 42:8; 44:26; 66:20; 85:7; 90:14; 94:18; 107:8,15,21,31; 109:21-22; 143:8,12;యిర్మీయా 31:3; ఎజ్రా 27:28; 9:9)
        b. ''ప్రాణము మరియు మరణము నుండి సంరక్షణ'' (ఉదా., యోబు 10:12; కీర్త. 6:4-5;  86:13)

c. ''ఆధ్యాత్మిక జీవితము యొక్క తొలి కదలిక'' (ఉదా., కీర్త. 119:41,76,88,124,149,150)

d. ''పాపము నుండి విమోచన'' (ఉదా., కీర్త. 25:7; 51:1; 130:7-8)

e. ''నిబంధనలను అనుసరించుటలో'' (ఉదా., ద్వితీ. 7:9,12; 2 దిన. 6:14; నెహె. 1:5; 9:32; దాని. 9:4; మీకా 7:20))

2. ఒక దైవ స్వభావమును వివరిస్తున్నది (ఉదా., నిర్గ. 34:6; కీర్త. 86:15; 103:8; నెహె. 9:17; యోవేలు 2:13; యోనా 4:2; మీకా 7:20)

3. దేవుని దయ

a. ''విస్తారము'' (ఉదా., సంఖ్యా. 14:18; నెహెమ్యా 9:17; కీర్త. 86:15; 103:8; 145:8; యోవేలు 2:13; యిర్మియా 4:2)

b. ''విస్తారతలో గొప్పది'' (ఉదా., నిర్గ. 20:6; ద్వితీ. 5:10; 7:9)

c. ''నిరంతరము'' (ఉదా., 1 దిన. 16:34,41; 2 ద్వి. 5:13; 7:3,6; 20:21; ఎజ్రా 3:11; కీర్త. 100:5; 106:1; 107:1; 118:1,2,3,4,29; 136:1-26; 138:8; యిర్మియా. 33:11)

4. దయాకార్యములు (ఉదా., 2 దిన. 6:42; కీర్త. 89:2; యెషయా 55:3; 63:7; విలా. 3:22)

ఈ పదము ఇంగ్లీషు తర్జుమాలలో అనేక విధాలుగా తర్జుమాచేయబడింది. మంచి సంగ్రహ నిర్వచనము ''దేవుని యొక్క తీగలు కలపని నిబంధన విధేయత'' గా నిర్వచించవచ్చు. ఇది క్రొ.ని. ''ప్రేమ'' (*agapaō*) పదమునకు సమానముగా ఉంది. దేవుడు ఆయన ఏమై ఉన్నాడో దానిని బట్టి విశ్వసనీయత మరియు ప్రేమ కలిగి ఉన్నాడు!

Copyright © 2014 Bible Lessons International

**NASB (సవరించబడిన) వాక్యము: 16:6-12**

**6మోయాబీయులు బహు గర్వముగలవారని మేము విని యున్నాము**
**వారి గర్వమును గూర్చియు వారి అహంకార గర్వక్రోధములను గూర్చియు విని యున్నాము.**
**వారు వదరుట వ్యర్థము.**
**7కావున మోయాబీయులు మోయాబునుగూర్చి అంగ లార్చుదురు**
**అందరును అంగలార్చుదురు**
**మోయాబీయులారా కేవలము పాడైయున్న కీర్హరెశెతు ద్రాక్షపండ్ల అడలు దొరకక మీరు మూలుగుదురు.**
**8ఏలయనగా హెష్బోను పొలములు సిబ్మా ద్రాక్షా వల్లులు వాడిపోయెను**
**దాని శ్రేష్ఠమైన ద్రాక్షావల్లులను జనముల అధికారులు అణగద్రొక్కిరి.**
**అవి యాజరువరకు వ్యాపించెను అరణ్యములోనికిప్రాకెను**
**దాని తీగెలు విశాలముగా వ్యాపించి సముద్రమును దాటెను.**
**9అందువలన యాజరు ఏడ్చినట్టు నేను సిబ్మా ద్రాక్షా వల్లుల నిమిత్తము ఏడ్చెదను**
**హెష్బోనూ, ఏలాలే, నా కన్నీళ్లచేత నిన్ను తడిపె దను**
**ఏలయనగా ద్రాక్షతొట్టి త్రొక్కి సంతోషించునట్లు నీ శత్రువులు నీ వేసవికాల ఫలములమీదను నీ కోత మీదను పడి కేకలు వేయుదురు.**
**10ఆనందసంతోషములు ఫలభరితమైన పొలమునుండి మానిపోయెను**
**ద్రాక్షలతోటలో సంగీతము వినబడదు**

**ఉత్సాహ ధ్వని వినబడదు గానుగులలో ద్రాక్షగెలలను త్రొక్కువాడెవడును లేడు**
**ద్రాక్షలతొట్టి త్రొక్కువాని సంతోషపుకేకలు నేను మాన్పించియున్నాను.**
**[11]మోయాబు నిమిత్తము నా గుండె కొట్టుకొనుచున్నది**
**కీర్హరెశు నిమిత్తము నా ఆంత్రములు సితారావలె వాగుచున్నవి.**
**[12]మోయాబీయులు ఉన్నత స్థలమునకు వచ్చి**
**ఆయాస పడి ప్రార్థన చేయుటకు**
**తమ గుడిలో ప్రవేశించునప్పుడు**
**వారికేమియు దొరకకపోవును.**

**16:6** ఇది ఒక క్రొత్త చరణాన్ని ప్రారంభిస్తున్నది. 1-5 వచనాలు యెహోవా ఏమి జరుగుతుందని అనుకొన్నాడో వాటి గురించి, అయితే 6వ. వచనము ఎందుకు అవి జరగలేదో తెలియజేస్తున్నాయి (యిర్మీయా 48:29 తో పోల్చిచూడుము).

1. మోయాబు యొక్క గర్వము
2. మితిమీరిన గర్వము
3. అహకారము
4. గర్వము
5. ఆగ్రహము (BDB 720, "అహంకారము")
6. అబద్ధ, వ్యర్థమైన జంభాలు (BDB 95 III, వృధా, ఊహాభావాల వేశధారణలు, చూ. యోబు 11:3; యిర్మీయా 48:30)

''గర్వము'' (BDB 144) అనే హెబ్రీ పదము నాలుగు సార్లు వివిధ విధానాలలో రెండుసార్లు వచ్చింది. మోయాబు, దాని విగ్రహాల వలె, ఎక్కువ వ్యాజ్యమాడుతుంది, ఎక్కువ మాట్లాడుతుంది కాని ఏమి చేయదు!

**16:7-10 "అందువలన"** ఇక్కడ పర్యావసానాలు ఇవ్వబడ్డాయి.

1. దాని Ba'al దేవతారాధనను బట్టి మోయాబు రోదిస్తుంది (అది., ఎండినద్రాక్ష కేకులు''), 7,12 వచనాలు (వ్యవసాయ కరువుకు ఇది మరొక జాతీయపదము కావచ్చు)
2. పొలాలు వాడిపోవడం మరియు ఫలితాలు రావు, 8-10 వచనాలు (చూ. 15:6)

ఈ సందర్భములో ''ఎండుద్రాక్ష కేకులు'' బహుశా విలావంతమైన జీవనశైలిని సూచించే అవకాశము కూడా కలదు.

**16:10 "ద్రాక్షారసము"** 1:22 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"సంతోషపుకేకలు నేను మాన్పించియున్నాను"** ఇది యెహోవా చేత పంపబడిన దాడిచేస్తున్న వారిని సూచిస్తున్నది, వారు దీని పంటలను మరియు దీని వార్షిక పండుగలను ధ్వంశము చేయును.

''ఆనందము'' తీసివేసే అంశము ఈ వచనము అనేకసార్లు వచ్చింది.

1. అనంద తీసివేయబడెను, BDB 62, KB 74, *Niphal* పరిపూర్ణము
2. సంతోషము తీసివేయబడెను, (#1 లాంటి క్రియగా ఊహించబడింది)
3. సంతోషపుకేకలు (లేక పాటలు) లేవు, BDB 943, KB 1247, Pual అసంపూర్ణము
4. ఉత్సాహ ధ్వని వినబడదు, BDB 929, KB 1206, *Pola* అసంపూర్ణము
5. సంతోషపుకేకలు నేను మాన్పించియున్నాను, BDB 991, KB 1407, *Hiphil* పరిపూర్ణము

**16:11** ఎవరు మాట్లాడుతున్నారు అనేది ప్రశ్న.

1. దేవుడు (נוּע, BDB 588, అది., 63:15; యిర్మీయా. 31:20)
2. ప్రవక్త
3. ఒక వ్యక్తిగా మోయాబు మాట్లాడినట్లు

12వ. వచనాన్ని బట్టి, మోయాబు అనేది (#3) సరైనది కాదు. ఎందుకంటే 13వ. వచనమును బట్టి ఇది #2, యెషయా ప్రవక్త కావచ్చు, అయితే 15:5,9 ను బట్టి, అలాగే 5వ. వచనమలో మెస్సియ గుర్తులను బట్టి, బహుశా ''ఏమి జరగబోతుందో'' అనేదాని మీద దేవుని విచారము కావచ్చు అని నేను భావిస్తున్నాను. దేవుడు తన పోలిక చొప్పున, తనతో సహవాసము చేయడానికి చేయబడిన మానవులను ప్రేమిస్తున్నాడు, అయితే వారు అబద్ధ దేవుళ్ళు, అబద్ధ నిరీక్షణల వైపుకు తిరిగారు!

▣
**NASB, REB ''కిర్హరేషతు''**

**NKJV, NRSV,
TEV, NJB ''కిర్హరెశు''**

NKJV నందు MT ప్రతిబింబిస్తున్నది, అయితే ఇది NASB లో దీని హ్రస్వ నిర్మాణము ఉంది (చూ. 7వ. వచనము; 15:1 లో పట్టణము కేవలము ''కిర్మోయాబు'' వలె సూచించబడింది).

**16:12** ఈ వచనాన్ని రెండ విధాలుగా అర్థం చేసికోవచ్చు.

1. యెరూషలేముకు (5వ. వచనము) మోయాబు కానుకలు (1వ. వచనము) తెస్తున్నది, అయితే దాని అహంకారము వలన ఇది పూర్తిగా యెహోవాను (6వ. వచనము) పొందలేక పోయింది. యెహోవా వారిని గురించి శ్రద్ధ కలిగి ఉన్నాడు (15:5; 16:11).
2. మోయాబు దాని దేవుళ్ళ నుండి సహాయాన్ని ఆశిస్తున్నది (15:2; 16:12), కాని వాళ్ళు స్పంధించడం లేదు.

**NASB (సవరించబడిన) వాక్యము: 16:13-14**

**[13]పూర్వకాలమున యెహోవా మోయాబునుగూర్చి సెలవిచ్చిన వాక్యము ఇదే; అయితే యెహోవా ఇప్పుడీలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు [14]కూలివాని లెక్కప్రకారము మూడేండ్లలోగా మోయాబీయులయొక్క ప్రభావమును వారిగొప్ప వారి సమూహమును అవమానపరచబడును శేషము బహు కొద్దిగా మిగులును అది అతి స్వల్ప ముగా నుండును.**

**16:14** ఇది అహంకారపూరితమైన మోయాబుకు వెంటనే రానున్న (3 సంవత్సరాలు) దాని రాతను గురించి వివరిస్తున్నది!

సమృద్ధికరమైన ప్రజలు, సంపన్నులు, పలుకుబడిగలవారు, పంటలకు బదులు మోయాబు ''బహు కొద్దిగా మిగులును అది అతి స్వల్ప ముగా నుండును''! చరిత్రలో ఈ తల్లక్రిందులైయ్యే పరిస్థితి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది మరియు ఇది పతనమానవులకు ఇశ్రాయేలు దేవుని యందు మాత్రమే స్థిరత్వము మరియు సమాధానము కొరకైన వాగ్దానము మరియు ఆశలను కనుగొనగలము అని ఇది తెలియజేస్తున్నది!

# యెషయా 17

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దమస్కును గురించిన ప్రవచనము | సిరియా మరియు ఇశ్రాయేలును విరోధంగా ప్రకటన | సిరియా-ఎఫ్రాయీయులకు విరోధంగా పొత్తు | దేవుడు సరియా మరియు ఇశ్రాయేలను శిక్షించును | దమస్కు మరియు ఇశ్రాయేలుకు విరోధంగా |
| 17:1-3 (1-3) | 17:1-3 (1-3) | 17:1-3 (1-3) | 17:1-3 | 17:1-3 (1-3) |
| 17:4-11 (4-11) | 17:4-8 (4-8) | 17:4-6 (4-6) | 17:4-6 | 17:4-6 (4-6) |
| | | 17:7-8 | 17:7-8 | 17:7-8 |
| | 17:9 (9) | 17:9 | 17:9 | 17:9-11 (9-11) |
| | 17:10-11 (10-11) | 17:10-11 (10-11) | 17:10-11 | |
| | | | శత్రురాజ్యాలు ఓడింపబడ్డాయి | |
| 17:12-14 (12-14) | 17:12-14 (12-14) | 17:12-14 (12-14) | 17:12-14 | 17:12-14 (12-14) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 17:1-3**

**[1]దమస్కును గూర్చిన దేవోక్తి**

**[2]దమస్కు పట్టణము కాకపోవలసివచ్చెను**

**అది పాడై దిబ్బగానగును**

**అరోయేరు పట్టణములు నిర్మానుష్యములగును**

**అవి గొఱ్ఱల మందలు మేయు తావులగును**

**ఎవడును వాటిని బెదరింపకుండ మందలు అచ్చట పండుకొనును.**

**[3]ఎఫ్రాయిమునకు దుర్గము లేకపోవును**

**దమస్కునకు రాజ్యము లేకుండును**

**ఇశ్రాయేలీయుల ప్రభావమునకు జరిగినట్లు సిరియాలో నుండి శేషించినవారికి జరుగును**

**సైన్యములకధిపతియగు యెహోవా ఈ మాట సెల విచ్చుచున్నాడు.**

**17:1 "దమస్కు"** ఇది ఆరాము/సిరియా ముఖ్యపట్టణము. సిరియా యొక్క దాడి మరియు నాశనము ముందుగా 7:16; 8:4; 10:9 వాక్యాలలో జాడగా చెప్పబడింది. ఇది ఒక పురాతన పట్టణము (చూ. ఆది. 14:15; 15:2) మరియు ఉత్తర మరియు ఈశాన్య వాణిజ్య రహదారి మీద ఉన్న ముఖ్యమైన పట్టణము.

▣ 2 మరియు 3 వరుసల పర్యాయపద సమాంతరాలను గమనించండి. Tiglath-pileser III క్రీ.పూ. 732 లో దమస్కును కొంతభాగము నాశనము చేశాడు. తరువాత ఇది అష్షూరీయుల ముఖ్యపట్టణముగా మళ్ళీ కట్టబడింది. ప్రవచనమంతా అతిశయోక్తిగా ఉంది గమనించండి (D. Brent Sandy, *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic* [ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రిథింకింగ్ ది లాగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రొఫసీ అండ్ అపోకలిప్టిక్ ] చూడుము).

**17:2 "అరోయేరు పట్టణములు"** ఈ వచనము కొంత గజిబిజిగా ఉంది.

1. ఇది ఒక పట్టణము యొక్క పేరు, ప్రాంతము కాదు.
2. అక్కడ అనేక పట్టణాలు ఈ పేరుతో ఉన్నాయి (BDB 792, ఒకవేళ ఇది ఒక ''చెట్లు'' లేక ఒక ''పర్వత శిఖరము,'' ను సూచించవచ్చు, AB, వా. 1, పే. 399). నాలుగింటిలో మూడు ప్రాంతాలు సిరియా దక్షిణదిశలో ఉన్నాయి.
3. LXX ఈ స్థలము పేరు వదిలిపెట్టినది (REB లాగే).
4. Peshitta దీనిని అదోయర్ అని పిలిచింది.

చూడడానికి ఈ అధ్యాయంలో సిరియా మరియు ఇశ్రాయేలు ఒకదానికొకటి జతచేయబడి ఉన్నాయి. అవి అష్షూరుకు విరోధంగా రాజకీయ/సైనిక పొత్తు పెట్టుకొని, యూదాను కూడా కలుపుకోడానికి ప్రయత్నించాయి. ఈ సహపొత్తు సిరో-ఎఫ్రయీల యుద్ధానికి దారి తీసింది, ఇక్కడ ఈ రెండు ఉత్తర దేశాలు యూదా మీద దాడి చేశాయి (చూ. 7:16; 8:4; 10:9).

చాలా సూచనలు ఇశ్రాయేలు/యాకోబు అని పిలువబడే ఉత్తర పది జాతులను సూచిస్తున్నాయి (4వ. వచనము); సమరియా లేక ఎఫ్రాయిము (3వ. వచనము). ఐక్య ఏకచత్రాధిపత్యము కాలములో సిరియా ఇశ్రాయేలు అధికారము క్రింద ఉండినది.

అరోయేరు బహుశా ఆర్నోను నది మీద ఉన్న కోటకు ఒక సూచన కావచ్చు.

▣ 2 మరియు 2 వరుసలు ఈ ప్రాంతము యొక్క పూర్తి నాశనము మరియు జనసంఖ్యలేకపోవడాన్ని వివరిస్తున్నది.

**17:3** ప్రాకాల కోటగోడలు గల సిరియా మరియు ఎఫ్రాయిము పట్టణాలు నామరూపాలు లేకుండా పోతాయి (BDB 991, KB 1407, *Niphal* పరిపూర్ణము). JPSOA ''ఎఫ్రాయిము'' (BDB 68) מאפרים నుండి ארם ''ఆరాము'' (BDB 78) ఒక పార్శ్యభాగ సవరణను బలపరచే ఒక

ఫూట్ నోట్ ను కలిగి ఉన్నది, ఇది నిజమైన సమాంతరత్వము. అయితే ఒకవేళ మొదటి చరణము సిరో-ఎఫ్రామియుల యుద్ధమును గురించినదైతే, అప్పుడు సమాంతరత్వము అప్పటికే అక్కడ ఉన్నది. నేనైతే 3వ.వచనమునకు AB, BA పద్యకావ్య విధానము (వర్ణన), MT లో ఉన్నట్లు ఉందని భావిస్తున్నాను.

▣ **"సిరియా నుండి శేషించిన వారికి"** ఈ వచనము ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. సిరియనుల బలము వలె మిగిలిపోయిన ఒకే ఒక ముఖ్యపట్టణము (ఇది కూడా పడిపోతుంది, 6వ. వ)
2. ముఖ్యపట్టణము పడిపోయినప్పుడు శరణార్థులు కూడా బ్రతకరు

▣ 3వ. వచనము యొక్క చివరి రెండు వరుసలు కొంత సాకారాత్మకంగా కనిపిస్తున్నప్పటికి, అవి అలా లేవు. 3a లో ఎఫ్రాయిము నాశనము చేయబడింది, అప్పుడు దాని విధిని సిరియా పంచుకొంటున్నది (వ్యంగ్యార్థము, ''మహిమ'', చూ. 4వ. వ). ''మహిమ'' ఇశ్రాయేలు ముఖ్యపట్టణము ''సమరియా'' ను సూచించవచ్చు, ఇది క్రీ. పూ. 722 లో సర్గోను II అధికారము క్రింద అష్షూరుకు విస్తరించిన దాడి తరువాత లోబడిపోయింది.

▣ **"సైన్యములకధిపతియగు యెహోవా ఈ మాట సెల విచ్చుచున్నాడు"** చరిత్రను, ముఖ్యంగా తన ఒడంబడిక ప్రజలకు దెబ్బకొట్టే సంఘటనల విషయంలో యెహోవా తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు.

''సైన్యములకధిపతియగు యెహోవా'' అనే బిరుదు కొరకు 1:1 లోని ప్రత్యేక అంశము: దేవుని కొరకు ఉన్న పేర్లు చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 17:4-11**

**4ఆ దినమున యాకోబుయొక్క ప్రభావము క్షీణించి పోవును**
**వాని క్రొవ్విన శరీరము కృశించిపోవును**
**5చేను కోయువాడు దంట్లు పట్టుకొనగా వాని చెయ్యి వెన్నులను కోయునట్లుండును**
**రెఫాయీము లోయలో ఒకడు పరిగె యేరునట్లుండును**
**6అయినను ఒలీవచెట్లు దులుపగా పైకొమ్మ చివరను రెండు మూడు పండ్లు మిగిలియుండునట్లు**
**ఫలభరితమైన చెట్టున వాలు కొమ్మలయందు మూడు నాలుగు పండ్లు మిగిలియుండునట్లు**
**దానిలో పరిగె పండ్లుండునని**
**ఇశ్రాయేలీయుల దేవు డైన యెహోవా సెలవిచ్చుచున్నాడు.**
**7ఆ దినమున వారు తమ చేతులు చేసిన బలిపీఠముల తట్టు చూడరు**
**దేవతాస్తంభములైనను సూర్య దేవతా ప్రతిమలనైనను తమ చేతులు చేసిన దేనినైనను లక్ష్యము చేయరు.**
**8మానవులు తమ్మును సృష్టించిన వానివైపు చూతురు**
**వారి కన్నులు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుని లక్ష్యపెట్టును**
**9ఆ దినమున ఎఫ్రాయిమీయుల బలమైన పట్టణములు**
**ఇశ్రాయేలీయుల భయముచేత అడవిలోను కొండ శిఖరముమీదను**
**జనులు విడిచిపోయిన స్థలముల వలె నగును.**
**ఆ దేశము పాడగును**
**10ఏలయనగా నీవు నీ రక్షణకర్తయగు దేవుని మరచిపోతివి**
**నీ ఆశ్రయదుర్గమైన నీ శైలమును జ్ఞాపకము చేసికొన లేదు**

అందుచేత నీవు రమ్యమైన వనములను నాటుచు వచ్చితివి
వాటిలో అన్యమైన ద్రాక్షావల్లులను నాటితివి
11నీవు నాటిన దినమున దాని చుట్టు కంచె వేసితివి
ప్రొద్దుననే నీవు వేసిన విత్తనములను పుష్పింప జేసితివి
గొప్ప గాయములును మిక్కుటమైన బాధయు కలుగు
దినమున పంట కుప్పలుగా కూర్చబడును.

**17:4 "ఆ దినమున"** రాబోతున్న వాక్యభాగాలను ఎలా పద్య చరణాలుగా విభజించాలో అర్థము కాలేదు. ఈ వచనము ఒక క్రొత్త చరణానికి ప్రారంభమై ఉంది (చూ. 4వ. వ, 7వ. వ, 9వ. వ, 11వ. వ). పద్యకావ్యము మరియు సమున్నత గద్యభాగముల మధ్య తేడాను తెలుసుకోవడం కష్టము (అధ్యాయ ప్రారంభంలోని పేరాగ్రాఫు విభజనలు మరియు పద్యభాగ వరుసలను గమనించండి).

▣
**NASB** **"క్షీణించును"**
**NKJV** **"క్షయమైపోవును"**
**NRSV** **"తగ్గించబడును"**
**TEV** **"ముగింపుకు వచ్చును"**
**NJB** **"కాంతిహీనమగును"**

ఈ క్రియ (BDB 195, KB 223, *Niphal* అసంపూర్ణము) మామూలుగా క్రిందకు వ్రేలాడుతున్న పండు లేక శాఖలను సూచిస్తుంది, అయితే *Niphal* మూలార్థము క్రిందకు తీసికొని రాబడిన లేక క్రింద పెట్టబడిన దానిని సూచిస్తున్నది (చూ. న్యాయా. 6:6). 19:6 మరియు 38:14 లో *Qal* మూలము ఉపయోగించబడింది.

ఇశ్రాయేలీయులను గురించి ఉపయోగింపబడిని అనేక వ్యతిరేక భావాలలో ఇది మొదటిది.

1. ప్రభావము క్షీణించి పోవును, 4వ. వ.
2. వాని క్రొవ్విన శరీరము కృశించిపోవును, 4వ. వ.
3. ఇశ్రాయేలీయులు కూల్చబడుదురు, 5వ. వ.
4. ఒలీవ చెట్టు పై భాగంలో కేవలం కొన్ని ఒలీవ పండ్లు మాత్రమే మిగులును, 6వ. వ.

**17:5 "రెఫాయీము లోయ"** ఇది యెరూషలేముకు నైరుతిమూల ఉన్న ఒక సారవంతమైన లోయను సూచిస్తున్నది, ఇది అనేకసార్లు పా.ని. లో చెప్పబడింది (చూ. 2 సమూ. 5:18,22; 23:13; 1 దిన. 11:15; 14:9; మరియు ఇక్కడ). యెషయా యొక్క ఫలభరిత సఫలత ఊహాభావానికి అడ్డుగోడ యొక్క మూలము వలె చెప్పబడింది (చూ. 4వ.వచనము). ఆయన ఇశ్రాయేలును కాకుండా, యూదా ప్రాంతాన్ని ఉపయోగించాడో తెలియదు.

**17:6** ఒలీవ పండ్లను మొదట చెట్టును ఊపడం లేక కొట్టడం ద్వారా కోసుకొంటారు (చూ. 24:13; ద్వితీ. 24:20). ఎప్పుడూ కొన్ని ఒలీవ పండ్లు రాలకుండా అలాగే ఉండిపోతాయి. వీటిని సహజంగా అలాగే పేదల కొరకు ఉంచేసే వారు (అది., పరిగెలు). యెషయా వీటిని బ్రతికి శేషించిన వారికి ఒక గుర్తుగా ఉపయోగిస్తున్నాడు.

▣ **"రెండు *లేక* మూడు. . .నాలుగు *లేక* ఐదు"** ఒక అనిశ్చిత్త మొత్తాన్ని చెప్పడానికి ఇది ఒక హెబ్రీ భాషీయము.

**17:7-8** ఈ వచనాలు వైపరీత్యాన్ని కలిగిస్తున్నాయి. 7వ. వచనము మారుమనస్సును తెలుపుతుండగా, 8వ. వచనము వారు దేనినుండి మారుమనస్సు పొందారో (అది., విగ్రహారాధన) తెలియజేస్తున్నది. అయితే ఈ వచనాలు ఎవరిని ఉద్దేశించి ఉన్నాయన్నదే ప్రశ్న.

1. ఇశ్రాయేలు
2. ఇశ్రాయేలు మరియు సిరియా
3. ఇశ్రాయేలు, సిరియా మరియు అష్షూరు
4. ANE సంస్కృతినంతా (అది., ''మనుష్యులు,'' אדם).

ఇది 7,9 మరియు 11 అధ్యాయాలకు సమాంతరముగా ఉండడానికి ఉద్దేశింపబడిందా? అలాగే 12-14 (ప్రత్యేకించి 14b) లో ఇవ్వబడిన దేవుని ప్రజల యొక్క విజయ వాగ్దానమును గమనించండి!

**17:7** వచనము యొక్క సమాంతరత్వము ''చేయువాడు'' (అది., భూమ్యాకాశముల సృష్టికర్త లేక ఇశ్రాయేలీయుల సృష్టికర్త, చూ. 51:13) ''ఇశ్రాయేలీ పరిశుద్ధుడు'' (ఈ పేరు ప్రత్యేకించి యెషయా చేతనే ఉపయోగింపబడింది) కు జతకలుపుతున్నది. ఇది ఏకదేవతారాధనకు ఒక నీలినీడగా ఉంది!

**17:8** ''తయారు చేయువాడు'' దేవునికి బదులు వారు వారి సొంత దేవుళ్ళను చేసికొన్నారు (అది., *Ba'als and Asherim,* 3వ. వరుస; 2:8,20; 30:22; 31:7).

**ప్రత్యేక అంశము: తూర్పుసమీపప్రాంతాలలోని పురాతన భూమిపూజలు** (Special Topic: FERTILITY WORSHIP OF THE ANCIENT NEAR EAST)

**ప్రత్యేక అంశము: తూర్పుసమీపప్రాంతాలలోని పురాతన భూమిపూజలు**

I. వీటికిగల కారణాలు
   A. పురాతన మానవులు ఒక వేటగాడు-కూర్చేవాడు వలె ప్రారంభమయ్యారు, అయితే దేశసంచార జీవితం స్థిరనివాసంగా మారింది, పంటలు మరియు పశుమందల అవసరాలు పెరిగాయి.
   B. పురాతన తూర్పు సమీప వాసులు ప్రకృతి బలాల దెబ్బలకు గురి అయ్యేవారు. ప్రధాన మంచినీటి పరిసర ప్రాంతాలలో నాగరికత అభివృద్ధి అయిన తరువాత వారు ప్రకృతి ఋతువు మీద ఆధారపడ్డాడు.
   C. ప్రకృతి యొక్క బలాలు దేవుళ్ళుగా మారారు, వాటిని సంతృప్తి పరచి, ఆధీనపరుకోవలసిన అవసరత ఏర్పడింది.

II. ఎక్కడ మరియు ఎందుకు
   A. భూపూజ మతాలు ఈ క్రింది ప్రాంతాలలో అభివృద్ధి చెందాయి
      1. ఐగుప్తు (నైలు)
      2. మెసొపొటేమియ (టైగ్రిస్ మరియు యుఫ్రాటీస్)
      3. కనాను (యొర్దాను)
   B. పురాతన తూర్పు సమీప భూపూజ ఆచారాల మధ్య మౌలిక ఏకత్వము ఉంది.
   C. మారుతున్న మరియు అనూహ్య ఋతుకాలాలు మరియు వాతావరణ పరిస్థితులు ఆధ్యాత్మిక మరియు భూమిపైన జీవిత ఆధారాలై ఉండగా, మానవ/దైవిక సారూప్యాలను ఉపయోగించి ఇతిహాసాలను అభవృద్ధి చేసికొనేందుకు దారితీసింది.

III. ఎవరు మరియు ఎలా
   A. ఎవరు (దేవుళ్ళు మరియు దేవతలు)
      1. ఐగుప్తు

a. *Isis* ఐసిస్ (స్త్రీ)

b. *Osiris* ఓసిరీస్ (పురుషుడు)

2. మెసొపొటేమియా

a. *Ishtar/Inanna* (ఇస్తార్/ఇనాన్న) (స్త్రీ)

b. *Tammuz/Dumuzi* తముజ్/దుమిజి (పురుషుడు)

3. కనాను

a. *Ba'al* (బాల్) (పురుషుడు)

b. *Asherah, Astarte, Anat* (అషెర, అస్తారెత్, అనత్) (స్త్రీ)

B. ఈ ప్రతి జంట ఒకే విధముగా పౌరాణీకరింపబడ్డాయి

1. ఒకరు చనిపోతారు

2. మరొకరు పునర్నిింపబడుతారు

3. దేవుళ్ళు చనిపోవడము, లేవడాలు అనే ప్రక్రియ ప్రకృతి వార్షిక చక్రాలను అనుకరిస్తాయి.

C. మానవ లైంగిక సంయోగాలను (అది., దేవుళ్ళకు వివాహము) అనుకరణ గారడివిద్య ఒక పంటల, జంతుమందలు, ప్రజలకు ఒక ఫలదీకరణ అభయముగా చూస్తున్నది.

IV. ఇశ్రాయేలీయులు

A. భూపూజ ఆచారాలకు దూరంగా ఉండాలని యెహోవా ప్రజలు (ముఖ్యముగా కనాను) హెచ్చరించబడ్డారు (అది., లేవీకాండము మరియు ద్వితీయోపదేశకాండము).

B. ఈ సంస్కరణలు మానవుల మూఢనమ్మకాలు మరియు లైంగిక వ్యవహారాలకు జతచేయబడిన హంగుల వలన ఎక్కువ ప్రసిద్ధి చెందాయి.

C. యెహోవా యందు వ్యక్తిగత విశ్వాసము, నమ్మకాలకు బదులు సంస్కరణలు లేక ఆచారాలతో కూడిన జీవిత ఆశీర్వాదాలకు విగ్రహారాధన చోటుచేసికొంది.

V. సూచించబడిన పుస్తకాలు

A. W. F. Albright, *Archaeology and the Religion of Israel* (డబ్ల్యూ. ఎఫ్. ఆల్బ్రైట్, ఆర్కియాలజీ అండ్ ది రెలిజియన్ ఆఫ్ ఇశ్రాయేల్)

B. J. H. Breasted, *Development of Religion and Thought in Ancient Egypt* (జె. హెచ్. బ్రెస్టెడ్, డెవెలెప్మెంటు ఆఫ్ రెలిజియన్ అండ్ థాట్ ఇన్ ఏన్షియంట్ ఈజిప్ట్)

C. James G. Frazer (జేమ్స్ జి. ఫ్రేజర్)

1. *Adonis, Attis, Osiris* (అదోనిస్, అట్టిస్, ఒసిరిస్)

2. *Folklore in the Old Testament* (ఫోక్లోర్ ఇన్ ది ఓల్డ్ టెస్టమెంట్)

3. *The Worship of Nature* (ది వర్షిప్ ఆఫ్ ది నేచ్చర్)

D. C. H. Gordon, *Before the Bible* (సి. హెచ్. గోర్డన్, బిఫోర్ ది బైబిల్)

E. S. N. Kramer, *Mythologies of the Ancient World* (ఎస్. ఎన్. క్రామెర్, మైథాలజీస్ ఆఫ్ ది ఏంన్షియంట్ వోలర్డ్)

Copyright © 2014 Bible Lessons International

▣ **''ధూప స్థంభాలు''** ఈ పదము (BDB 329 దీనిని ''సూర్య స్థంభము,'' అని పిలిచింది, అయితే KB329 దీనిని తేలికగా తీసికొని పోగల ''ధూప-పీఠము'' అని పిలిచింది) ఎప్పుడూ వ్యతిరేక ధోరణిలో విగ్రహారాధము యొక్క సందర్భములలో ఉపయోగింపబడింది (చూ. లేవీ. 26:30; 2 దిన. 14:5; 34:4,7; యెషయా. 17:8; 27:9; యెహె. 6:4,6).

**17:9** ఇది ఒక క్రొత్త ఆలోచనను ప్రారంభిస్తున్నట్లుంది. ఇది అతిశయోక్తి వ్యవసాయసంబంధ సాదృశ్యాలలో రాబోవు తీర్పును వివరిస్తున్నది (MT)

1. అరణ్యాలలో విడిచిపెట్టబడిన స్థలాల వలె
2. వాని వదిలి వేసిన శాఖల వలె
3. జనసంచారము లేని భూమి వలె

ఈ వచనము ప్రాచీనభాషాంతరము అనే విధాలుగా తర్జుమాచేసింది, దాని తర్జమాను JB, NRSV, REB (మరియు JPSOA దాని ఫూట్ నోట్స్ దీని విలువను గుర్తించినట్లుంది) అనుసరించాయి. ఈ వచనము (1) ఒక త్వరతగతిని జరిగిన నిర్గమము, అక్కడ అనేక పనికిరాని వస్తువులు వదిలిపేయబడ్డాయి లేక (2) విజయపరంపరలలో ఇశ్రాయేలీయుల చేత జయించబడిన ప్రజల గుంపులు (అది., అమ్మోనీయులు మరియు హివిటీయులు) లను తెలియజేస్తున్నది.

**17:10** ఈ వచనము ప్రత్యేకించి ఇశ్రాయేలీయులను ఉద్దేశించినది మరియు వారి ఒడంబడిక దేవుని ద్వారా వారికి ఇవ్వబడిన తీర్పుకు గల కారణాలు

1. మీ రక్షణకర్తయగు దేవుని మరచిపోయారు (అది., కీర్త. 78:11,42)
2. మీ ఆశ్రయ దుర్గాన్ని జ్ఞాపకము ఉంచుకోలేదు (అది., కీర్త. 18:1-3; 78:35)
3. ఒక కొత్త దేవుని గౌరవార్థమై సువాసనగల మొక్కలను నాటడం (చూ. 1:29-30; 65:3; 66:17, అది., పవిత్ర తోటలు లేక చెట్లు. ఇది బహుశా Adonis/Tammuz, ఒక చెట్టుచేమల దేవుడు, ఆయన వసంతకాలములో ముందుగానే పుష్పాలు నాటబడుతాయి, సూచిస్తున్నది, చూ. AB, వా. 6, పే. 318)

▣ **''నీ రక్షణకర్తయగు దేవుడు''** ఇది ఇశ్రయేలు దేవునికి అనేక సార్లు ఇవ్వబడిన వివరణ (చూ. 12:2; 17:10; 33:2; 45:17; 61:16; 62:10; కీర్త. 65:5; 68:19; 85:4). రక్షణ అనేది తన ప్రజల కొరకు యెహోవా యొక్క ఒడంబడిక ఆశను వ్యతిరేకించిన లేక రద్దుచేసి ఏవిధమైన బలము నుండి లేక ఒత్తిడి నుండి విడుదల చేయడాన్ని తెలియజేస్తున్నది. కేవలము ఇశ్రాయేలీయుల పాపము మాత్రమే వారి నుండి తనను ఆటంకపర్చగలదు, అయినప్పటికిని ఆయన వారి ''రక్షణ కర్తయగు దేవుడు'' గానే ఉన్నాడు (చూ. మీకా 7:7; హబ. 3:13,18).

**17:11** ఇది పైన 10వ. వచనములోని #3 పవిత్ర వనాలను సూచిస్తున్నది.

1. వారి దీనిని జాగ్రత్తగా నాటుతారు
2. వారు చుట్టూ కంచె వేస్తారు
3. వారు దానికి ఎరువు వేస్తారు

ఇది త్వరగా ఆశ్చర్యరీతిగా పెరిగి తిరిగి ఫలితాన్నిస్తుంది, అయితే దీని పర్యవసానము

1. పంటరాశులు
2. జాడ్యము
3. తగ్గని నొప్పి (చూ. యోబు 34:6; యిర్మియా. 15:18; 17:9; 30:12,15; మీకా 1:9)

**NASB (సవరించబడిన) వాక్యము: 17:12-14**

[12]ఓహో బహు జనములు
సముద్రముల ఆర్భాటమువలె ఆర్భటించును.
జనములు ప్రవాహజలముల ఘోషవలె ఘోషించును
[13]జనములు విస్తారజలముల ఘోషవలె ఘోషించును
ఆయన వారిని బెదరించును
వారు దూరముగా పారిపోవుదురు
కొండమీది పొట్టు గాలికి ఎగిరిపోవునట్లు
తుపాను ఎదుట గిరగిర తిరుగు కసువు ఎగిరిపోవునట్లు వారును తరుమబడుదురు.
[14]సాయంకాలమున తల్లడిల్లుదురు
ఉదయము కాకమునుపు లేకపోవుదురు
ఇదే మమ్మును దోచుకొనువారి భాగము,
మా సొమ్ము దొంగిలువారికి పట్టు గతి యిదే.

**17:12-14** ఇది 17వ. అధ్యాయంలోని చివరి చరణము. ఇది సమాంతరత్వము మరియు రెండు మూలార్థాల ప్రయోగానికి పెట్టినపేరు.

1. BDB 242, KB 250, ''గొణుగుట,'' ''మూలుగుట,'' ''గర్జించుట'' లేక ''అట్టహాసంగా ఉండుట''
    a. నామవాచకము, 12వ.వచనము
    b. *Qal* భావరూపక నిర్మాణము, 12వ. వచనము
    c. *Qal* అసంపూర్ణ క్రియ, 12వ. వచనము
2. BDB 980, KB 1367, ''గర్జించుట'', ''ఉపద్రవం,'' ''ఎడతెగనిగోల,'' లేక ''ఫెళఫెళమను ధ్వని''
    a. నామవాచకము (BDB 981), వ. 12
    b. నామవాచకము (BDB 981), వ. 12
    c. *Niphal* అసంపూర్ణ క్రియ, 12వ. వచనము
    d. నామవాచకము (BDB 981), 13వ. వచనము
    e. *Niphal* అసంపూర్ణ క్రియ, 13వ. వచనము
3. సమాంతర ఊహాభావము, 13.వ వచనము
    a. పొట్టువలె, 13వ. వచనము
    b. దూళి వలె, 13వ. వచనము

యెహోవా యొక్క రౌద్రము జనముల అల్లరి కంటె ఎక్కువ శబ్దముగా ఉంటుంది, మరియు వారు దానికి ఫలితంగా పలాయనం చేయబోతున్నారు! ఆయన సృష్టి యొక్క జలముల ఘోషను మళ్ళీ అధికమిస్తున్నాడు (చూ. కీర్త. 29).

4. వ్యతిరేకత
    a. సాయింతరము, ఇదిగో *ఇక్కడ* భయము ఉన్నది
    b. తెల్లవారక ముందే వారు ఇక ఉండరు
5. పర్యాయాలు, 14వ. వచనము
    a. దోపిడి, BDB 1042, KB 1367, *Qal* సకర్మక అసమాపక క్రియ
    b. కొల్లగొట్టుట, BDB 102, KB 117, *Qal* సకర్మక అసమాపక క్రియ

**17:14 "ఉదయము కాకమునుపు లేకపోవుదురు"** ఈ వచనానికి నొక్కిచెప్పడాన్ని తెలియజేయు మౌఖికము లేదు. ఈ వరుస 12-14 వచనాలలోని ఒక పునరుద్ధణ సందర్భాన్ని ఇస్తున్నది. ఈ చరణము కీర్తన 2 లోని భావానికి సమాంతరముగా ఉంది. యెహోవా అన్యదేశాలను పంపాడు (అది., వారి నిబంధన ఉల్లంఘున మరియు విశ్వాసరాహిత్యానికి తన ప్రజలను శిక్షించడానికి) అయితే ఇదే దేశాలను ఆయన శిక్షిసాడు. ఆయనలో తన ప్రజలు క్షేమము! ఈ కుడి ఎడమ 10:33-34 లాంటిదే.

యెషయాలో తరుచుగా దేవుని విడుదల రాబోవు వెలుగుకు జతచేయబడి ఉంటుంది (చూ. 8:22-9:2; 17:14; 29:18; 30:26; 33:2; 42:16; 49:9-10; 58:8,10; 60:1-3,19-20).

▣ **"భాగము"** ఈ పదము (BDB 324) ఒక దేవుని లాటరీ యొక్క ఊహాభావమైన దేవుని చిత్తాన్ని తెలియజేస్తున్నది. ఇది గతి లేక విధి యధేశ్చత అనే అర్థానివ్వడం లేదు కాని సంఘటనలు దేవుని చేతిలో ఉన్నాయనే అర్థానిస్తున్నది (చూ. యిర్మీయా 13:25).

# యెషయా 18

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇతియోపియాకు సందేశము | ఇతియోపియాకు విరోధంగా ప్రకటన | ఇతియోపియా గురించి | దేవుడు ఇతియోపియాను శిక్షిస్తాడు | కూషుకు విరోధంగా |
| 18:1-7 (1-7) | 18:1-2 (1-2) | 18:1-2 (1-2) | 18:1-2 | 18:1-6 (1-6) |
| | 18:3 (3) | 18:3-6 (3-6) | 18:3-6 | |
| | 18:4-6 (4-6) | | | |
| | 18:7 | 18:7 | 18:7 | 18:7 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యము: 18:1-7**

**[1]ఓహో కూషు నదుల అవతల తటతట కొట్టుకొనుచున్న రెక్కలుగల దేశమా!**
**[2]అది సముద్రమార్గముగా**
**జలములమీద జమ్ము పడవలలో రాయబారులను పంపుచున్నది**
**వేగిరపడు దూతలారా, యెత్తయినవారును**
**నునుపైన చర్మముగలవారునగు**
**జనమునొద్దకు దూరములోనున్న భీకరజనమునొద్దకు పోవుడి.**
**నదులు పారుచున్న దేశముగలవారును**
**దౌష్టికులై జనములను త్రొక్కు చుండువారునగు జనము నొద్దకు పోవుడి.**

[3]పర్వతములమీద ఒకడు ధ్వజమెత్తునప్పుడు
లోక నివాసులైన మీరు భూమిమీద కాపురముండు మీరు చూడుడి
బాకా ఊదునప్పుడు ఆలకించుడి.
[4]యెహోవా నాకీలాగు సెలవిచ్చియున్నాడు
ఎండ కాయుచుండగాను వేసవికోతకాలమున మేఘములు మంచు కురియుచుండగాను
నేను నిమ్మళించి నా నివాసస్థలమున కనిపెట్టుచుందును.
[5]కోతకాలము రాకమునుపు పువ్వు వాడిపోయిన తరువాత
ద్రాక్షకాయ ఫలమగుచుండగా
ఆయన పోటకత్తులచేత ద్రాక్షతీగెలను నరికి
వ్యాపించు లతాతంతులను కోసివేయును.
[6]అవి కొండలలోని క్రూరపక్షులకును
భూమిమీదనున్న మృగములకును విడువబడును
వేసవికాలమున క్రూరపక్షులును
శీతకాలమున భూమి మీదనున్న మృగములును వాటిని తినును.
[7]ఆ కాలమున ఎత్తయినవారును
నునుపైనచర్మముగల వారును.
దూరములోనున్న భీకరమైనవారును
నదులు పారు దేశము గలవారునైయున్న దౌష్టికులగు ఆ జనులు
సైన్యములకధిపతియగు యెహోవాకు అర్పణముగా
ఆయన నామమునకు నివాసస్థలముగానుండు సీయోను పర్వతమునకు తేబడుదురు.

**18:1**

**NASB** **"అయ్యో"**

**NKJV, Peshitta** **"ఓ"**

**NRSV, JPSOA** **"ఆహా"**

ఈ ఆశ్చర్యార్థకం (BDB 222) తరచూ ప్రవక్తలలో ఉపయోగించబడింది (చూ. 1:4,24; 5:8,11,18,20,21,22; 10:1,5; 17:12; 18:1; 28:1; 29:1,15; 30:1; 31:1; 33:1; 45:9; 55:1). ఎక్కువగా ఇది దేవుని తీర్పును బట్టి రాబోయే బాధనుకు వచ్చే వ్యతిరేక ప్రతిస్పందనను తెలియజేస్తున్నది. ఏది ఏమైనా, ఇది 18:1; 55:1; యిర్మియా 47:6 లలో వలె ఒక విధంగా సానుభూతి లేక జాలిని తెలియజేస్తున్నది.

▣

**NASB, NRSV** **"తటతట కొట్టుకొను చున్న రెక్కలుగల దేశమా"**

**NKJV** **"శబ్దంచేస్తున్న రెక్కల నీడనున్న దేశమా"**

**TEV** **"రెక్కల శబ్దము వినిపిస్తున్న దేశమా"**

**NJB** **"మిడతల రెక్కల శబ్దము యొక్క దేశము"**

**LXX** **"ఓడల దేశము యొక్క రెక్కలు"**

**Peshitta** **"రెక్కల నీడ యొక్క దేశము"**

**REB** **"నౌకాయానము చేస్తున్న దేశము"** (అరాబికు మరియు అరామికు సంబంధాల నుండి, తర్గమ్స్, LXX)

**JPSOA** **"రెక్కల గాడాంధకార నీడ ఉన్న దేశము"**

ఈ మూలార్థానికి (צלצל, BDB 852) వీలగు అనేక అర్థాలు ఉన్నాయి.

1. 852 I, కీటకాల రెక్కల వలె టపటప కొట్టుకొను, ఘీంకారము చేయు
2. 852 II, గాలిలో ఖడ్గము దూసినప్పుడు వచ్చే శబ్దము (చూ. యోబు 40:7)
3. అవే అచ్చులు కాని వేరే హల్లులు, మిడతల రెక్కల శబ్దము (చూ. ద్వితీ. 28:42)
4. బహువచనము, పరికరము యొక్క సంగీత దెబ్బ (చూ. 2 సమూ. 6:5; 1 దిన. 13:8; కీర్త. 150:5).
5. దానికి సంబంధించిన క్రియ (צלל, BDB 852), ఘల్లుఘల్లుమనుట (చూ. 1 సమూ. 3:11; 2 రాజులు. 21:12; యిర్మీయా. 19:3) లేక అంబులపొద (చూ. హబ. 3:16)
6. 853 II, మునుగు (చూ. నిర్గ. 15:10)
7. 853 III, అంధకారము మగుట (చూ. నెహెమ్యా 13:19; యెహె. 31:3)
8. సంబంధిత క్రియ, צל, నీడ (చూ. యెషయా. 4:6; 16:3; 25:4,5; 30:2,3; 32:2; 34:15; 38:8; 49:2; 51:16 (JPSOA ఈ వచనాన్ని ఇలా తర్జుమా చేసింది)

▣

**NASB, MT,**
**NJB, REB** **"కూషు"**

**NKJV, LXX,**
**Peshitta** **"ఇతియోఫియా"**

**NRSV footnote** **"నబియా"**

ఇది నైలునది యొక్క దక్షణాన ఉన్న మొదటి సెలయేరు ప్రాంత భూమిని సూచిస్తున్నది. ఇది ఆదికాండములో ''కూషు'' గా చెప్పబడింది (BDB 468, చూ. ఆది. 2:13; 10:6,7,8). గ్రీకు కాలములో ఇది ''ఇతియోపియా''గా పిలువబడింది. ఇప్పుడు ఇది సుదాను మరియు ఇప్పటి ఇతియోఫియాలోని కొన్ని భాగాలను కలుపుకొని పిలువబడుతున్నది (TEV footnote, పే. 625).

ఈ సందర్భములో (అది., 19వ. అధ్యాయం), బహుశా ఇది ఐగుప్తు నుబియాను పాలకుల యొక్క 25వ. సామ్రాజ్యాన్ని సూచించవచ్చు (అది.,Pianchia, Shabaka).

ఏది ఏమైనప్పటికి, ఉద్దేశింపబడిన ప్రజలు ''కూషు నదికి ఆవలివైపు'' ఉన్నారు, గమనించండి. బహుశా ఐగుప్తు తనకుతానుగా కిరాయి సిపాయిలు కొరకు చూస్తూ ఉండచ్చు!

**18:2 "జమ్ము పడవలు"** మొదట ఇది నైలు నదిలో ప్రయాణించే పడవ అని అనుకొనవచ్చు కాని ఇదే రకమైన పడవలు టిగ్రీసు మరియు యిప్రాటీసు నదులలో కూడా ఉపయోగింపబడ్డాయి (చూ. James M. Freeman, *Manners and Customs of the Bible* [మేనర్స్ అండ్ కస్టమ్స్ ఆఫ్ ది బైబిల్] పే. 2560)

▣ **"పోవుడి"** ఇది ఒక *Qal* ప్రార్థనార్థకము. ఇది ఎవరిని ఉద్దేశించి చెప్పబడింద?

1. కూషు నుండి వచ్చిన రాయబారులు
2. ఐగుప్తు నుండి వచ్చిన రాయబారులు
3. దక్షణ కూషు నుండి వచ్చిన కిరాయి గుంపుల రాయబారులు
4. అష్షూరు నుండి వచ్చిన రాయబారులు

5. యెహోవా మరియు తన ఒడంబడిక ప్రజలకు విరోధంగా ఉన్న అన్ని మానవ సైన్యాలు

యెషయా ఎప్పుడూ చారిత్రిక సన్నివేశము లేక సంఘటననుండి ఒక అంత్యాకాల సన్నివేశానికి మారుతుంటాడు. తన కాలములోని సంఘటనలు మరియు విపత్తులు చరిత్ర యొక్క అంత్యముగింపు సంఘటనలకు నీటినీడగా ఉన్నాయి. ఈ ధారావాహికము ఒక చరిత్రాత్మక సూచకమని (కాలము, స్థలము, ప్రజలు) నిర్ధారించి చెప్పడం కష్టము. ఉనికిలో ఉన్న సంఘటనల వెనుక విశ్వసంబంధ పర్యావసానాలు మరియు ఉద్దేశాలు క్రియాశీలత కలిగి ఉన్నాయి.

▣ ఈ వచనము జనుల యొక్క లక్షణాలను తెలియజేస్తున్నది

1. సముద్రసంబంధ ప్రజలు (అది., నైలునదిలోని జమ్ము పడవలు, BDB 479 నిర్మాణము BDB 167)
2. పొడవాటి ప్రజలు (BDB 604, KB 645, *Pual* క్రియ, అసలు అర్థం "విస్తరించుటకు")
3. నునుపైన ప్రజలు, BDB 598, KB 634, *Pual* క్రియ (బట్టతలకు ఉపయోగింపబడింది, అయితే మెరుగుబెట్టిన ఖడ్గాలు మరియు ప్రజల చర్మాలు: [1] మరకలు లేవు, REB, TEV, ''నున్నని చర్మముగల'' [2] ఏకరీతిగా ఉన్న రంగు, ''ఇత్తడి,'' NJB; లేక [3] శుభ్రంగా గొరిగిన, ముఖ వెంట్రులుకలు లేని)
4. దూరమునున్న భీకరజనము
5. ఒక బలమైన దేశము (హెబ్రీలో సరిగా చెప్పబడలేదు, అయితే ''క్రొత్త భాష'' కొరకు ఒక జాతీయపదం కావచ్చు)
6. ఒక అణగద్రొక్కబడిన దేశము (హెబ్రీలో తెలియదు)
7. నదులచేత విభజింపబడిన దేశము (హెబ్రీలో తెలయదు, ఈ క్రియ BDB 102, KB 107, *Qal* సంపూర్ణము, ఇది రెండు సార్లు, ఈ అధ్యాయంలో మాత్రమే వచ్చింది. ''విభజన'' అనే తర్జుమా అరామికు మూలపదాన్ని అధారం చేసికొని ఉంది. REB లో ఉన్న ''కొట్టబడెను'' అనేది వార్షిక వరదను సూచిస్తున్నది, ఏదిఏమైనా, ఇది టిగ్రీసు మరియు ఎఫ్రాటీసును సూచించవచ్చు)

2-6 సంఖ్యలు 7వ. వచనములో తిరిగి వచ్చాయి. ఈ వివరణ దక్షణములో నైలునది యొక్క మొదటి సెలయేరు లోని పొడవాటి, నల్లటి, శూరులు లాంటి ప్రజలకు తగినట్లుంది.

ఏది ఏమైనా, ఈ వాక్యాన్ని అష్షూరుకు విరోధంగా సైనిక పొత్తుకొరకు ఐగుప్తు చూస్తున్నట్లు అర్థం చేసికొనవచ్చును. ''పొడవు'' అనే పదము ఈ విధంగా ఎక్కడగాని తర్జుమా చేయబడలేదు. 3వ. వచనము లోని లోకమంత అనే పదము ఈ పద్యాన్ని యెహోవా నుండి వచ్చిన ఒక సందేశము, అది ఆయన తీర్పునుండి ఏ దేశము కాపాడలేదనట్లు మార్చివేస్తున్నది. ఐగుప్తు కాని, లేక ఇంకే ఇతర బలశూరులు కాని యూదాకు సహాయపడలేదు (చూ. 7వ. అధ్యాయం), యెహోవా మాత్రమే కాపాడగలడు.

సందర్భానుచితంగా ప్రశ్న ఏమిటంటే

1. 18వ. అధ్యాయం ఒక ప్రత్యేక పద్యమా?
2. 18వ. అధ్యాయం 17వ. అధ్యాయానికి సంబంధించినదా?
3. 18వ. అధ్యాయం 19వ. అధ్యాయానికి సంబంధించనదా?

▣

| | |
|---|---|
| **NASB** | **''దౌష్టికులై జనములను త్రొక్కు చుండువారునగు జనము''** |
| **NKJV** | **''ఒక శక్తివంతమైన జనాంగము త్రొక్కివేయబడును''** |
| **NRSV** | **''శక్తింతమైన మరియు జయించే జనాంగము''** |
| **TEV** | **''ఒక బలమైన మరియు శక్తిగల జనము''** |
| **JPSOA** | **''వికారంగా, వదరుబోతులా మాట్లాడే జనము''** |

LXX మరియు Peshitta ఈ వాక్యాన్ని ఒక ఓడిపోయిన దేశాన్ని ఉద్దేశించి చెపుతున్నట్లుగా తర్జుమాచేసింది, అయితే ఆధునికి తర్జుమాల అలా తర్జుమా చేయలేదు.

ఈ ప్రజలను గురించి చెప్పడానికి రెండు వివరణాత్మక నామవాచకాలు ఉపయోగించబడ్డాయి

1. ''శక్తిమంతము'' (BDB 876) అనే పదము హెచ్చింపబడింది. ఇది పదాన్ని తీవ్రము చేస్తుండవచ్చు (అది., కవాతు చేస్తున్న వారి సైన్యాల శబ్దము, IVP Bible Background Commentary, పే. 608), లేక JPSOA లాగా, దీనిని వారి భాషా వివరణములోనికి మార్చివేయబడి ఉండచ్చు.
2. రెండవ పదము (BDB 101) అనే పదానికి సాదృశ్యపరమైన జయించుట అనే భావంలో అసలు అర్థము ''త్రొక్కివేయుట'' (NKJV).

**18:3 "లోక నివాసులైన మీరు భూమిమీద కాపురముండు మీరు"** యెషయా ఈ పెద్ద సమూహాన్ని అనేక సార్లు ప్రస్తావించాడు (చూ. 2:2-4; 9:7; 11:10,11-12; 12:4-6; 17:7-8; 26:9). యెహోవా ఒడంబడిక ప్రజలకు జరిగేదే ప్రజలందరి మీద ప్రభావము చూపుతుంది. ఈ పదము విశ్వవ్యాప్తక విమోచన లేక తీర్పును సూచిస్తున్నది (చూ. 13:11; 24:4; 34:1). ఒక విధంగా, ''లోకము'' (BDB 385) అనే పద ప్రయోగము యెహోవా యొక్క విశ్వవ్యాప్త ప్రాముఖ్యత, బలము, ప్రత్యక్షత చూపుతున్నది, అలాగే చుట్టుప్రక్కల దేశాల తీర్పు యొక్క సాహిత్య భాగం తెలిజేసినట్లు ఇది ఉంది. యెహోవా యొక్క కార్యము భూమినంతటిని ప్రభావితం చేస్తుంది. ఆయన సృష్టియంతటికి ప్రభువై ఉన్నాడు!

3వ. వచనాన సందేశాన్ని ఎవరు పంపారు, ఎవరికి పంపారు?

1. కూషు నుండి అష్షూరుకు
2. అష్షూరు విరోధ కూటమి నుండి కూషుకు (NRSV footnote)
3. అష్షూరు విరోధ కూటమి నుండి సిరియా మరియు ఇశ్రాయేలుకు సహకారము కొరకు (REB footnote)
4. సహాయము చేయమని యూదు నుండి వచ్చిన సందేశానికి కూషు సమాధానం (Jewish Study Bible footnote)
5. ఈ మొత్తము సందేశము ఐగుప్తును సూచిస్తున్నదని JB footnote చెపుతున్నది, ఎందుకంటే, ఈ కాలములో ఫరోలు నుబీయులుగా ఉండినారు. కాబట్టి 19 అధ్యాయం యొక్క సాహిత్య భాగమై ఉండచ్చు, 17 వ. అధ్యాయానిది కాదు!
6. అష్షూరు నుండి ప్రపంచానికి
7. ఎవరైతే తన ఉద్దేశాన్ని, తన ప్రజలను ప్రతిఘటిస్తున్నారో వారందరికి యెహోవానుండి వచ్చినది (చూ. కీర్తన 2)

కాబట్టి మళ్ళీ గజిబిజీని చూస్తున్నాము, అయితే హెబ్రీ పద్యకావ్యము యొక్క శక్తివంతమైన ఊహాభావము.

▣ ఇవి ఒక యుద్ధాన్ని తెలపడానికి ఉద్దేశింపబడ్డాయి (అది., ధ్వజము ఎత్తుట, బూర మ్రోగించుట). ఈ గుర్తు ఈ క్రింది వాటికి ఇవ్వబడి ఉండచ్చు

1. తీర్పు (చూ. 5-6 వచనాలు)
2. రక్షణ (చూ. 7వ. వచనము)

ఎంత అద్భుతంగా ఈ చిన్న పద్యము భూమి యొక్క గందరగోళాన్ని వర్సెస్ పరలోకం యొక్క ప్రశాంతతను వర్ణించింది, అలాగే తీర్పుగా కనిపించేది ఎలా ఒక అహ్వానంగా మారింది (అది., 2:2-4; 11:10; 49:6; 51:4-8).

**18:4 "యెహోవా నాకీలాగు సెలవిచ్చియున్నాడు"** యెషయా దైవప్రేరణ కలిగి ఉండినాడు అని చెప్పడానికి ఇది మరొక ప్రత్యేక ఉదాహరణ. తన సందేశము ఆయనది కాదు కాని ఇది యెహోవాది! ఇది బైబిలుకు సంబంధించిన ఒక అధికారానికి సంబంధించిన అంశము! దేవుడు మాట్లాడాడా? మనము అర్థం చేసికోగలమా? దీనిని మనము నమ్మవచ్చా? బైబిలును సంప్రదించిన ప్రతి ఒక్కరు మరియు ఎవరైనా సమాధానము చెప్పవలసిన ప్రధాన ప్రశ్నలు. ఆన్ లైను www.freebiblecommentary.org లో "Biblical Interpretation Seminar," రెండవ

పాఠము లోని "The Trustworthiness of the Old Testament" మరియు "The Trustworthiness of the New Testament" లోని ప్రసంగాలను చూడండి.

▣ 2-4 వరుసలు కూషుకు లేక అష్షూరుకు దేవుడిచ్చిన సందేశాన్ని వివరిస్తున్నాయి. ఆయన నిశ్చితంగా (రెండు ఉద్బోధకాలు) (1) మోరియా పర్వతము నుండి, ఆయన ఇక్కడే దేవాలయములో నిబంధన మందసము మీద కెరూబు రెక్కల మధ్యన నివాసము చేస్తున్నాడు లేక (2) పరలోకానికి ఒక సూచకముగా (చూ. 1 రాజులు 8:39,43,49) మాట్లాడుతున్నాడు. ఆయన ప్రత్యక్షత కాంతివంతముగా ఉంటుంది!

యెషయా గ్రంథములో యెరూషలేము ఎన్నడు తీసికొనబడలేదు. ఈ వచనము బహుశా దాన్ని సిద్ధాంతాన్ని తీసికొని ఉండచ్చు. ప్రపంచము యుద్ధములో ఉండచ్చు (3వ. వ), అయితే యూదా యెహోవా యొక్క రక్షణలో ఉంది (అది., 7:4; 8:8). యూదా సిరియా/ఇశ్రాయేలు లేక ఐగుప్తుతో పొత్తు పెట్టుకోవలసిన అవసరం లేదు. అష్షూరు పూర్తిగా ఓడింపబడుతుంది.

పరలోకములోని యెహోవా యొక్క భద్రత, ప్రశాంతత, సమాధానము భూమి మీద ఉన్న గందరగోళానికి విరుద్ధంగా ఉంది. ఇది క్రొ.ని. లోని ప్రకటన గ్రంథములో ఉన్న సాహిత్య నిర్మాణానికి సమానముగా ఉంది, అక్కడ 2-3 అధ్యాయాలలో భూమి మీద ఉన్న గందరగోళాన్ని గురించి చెపుతున్నాయి, అయితే 4-5 అధ్యాయాలలో పరలోక సింహాసనము నెమ్మది మరియు సమాధానంగా ఉంటుంది! చరిత్ర ఒక ప్రవాహము కాదు కాని దేవుని ద్వారా ముందుగానే నిర్ణయింపబడిన ఒక ముగింపుకు మరియు నిర్వహణకు ఉద్దేశింపబడింది!

**18:5** యెహోవా యొక్క తీర్పు సందేశము వ్యవసాయ సాదృశ్యాల ద్వారా ఇవ్వబడింది, యెషయాలో ఇది సర్వసాధారణము. ఎవరైతే వార్షిక ఆహార పంటల మీద ఆధారపడ్డారో వారికి చాలా పంటకోత నాశనము చేయబడుతుంది.

ఇది త్వరగా రాబోతున్న తీర్పుకు ఒక సాదృశ్యము (చూ. 17:14).

**18:6** మానవజాతి యొక్క మరణము పక్షులకు, క్రూరమృగాలకు విందు కాబోతుంది.

**18:7** శేషించిన ఈ ప్రజలు (లేక వీలైతే అన్యలోకమంతా) మరొక సందేశాన్ని పంపించే సమయము ఒకటి వస్తుంది అయితే ఈ సారి అది భయపెట్టే సందేశంగా కాకుండా యెరూషలేములోని యెహోవాకు ఒక సమర్పణగా ఉంటుంది (చూ. 7వ. వచనము, 6వ. వరుస). ఈ బహుమానము యెహోవా యొక్క నాయకత్వాన్ని మరియు పరిపాలనను గుర్తించడానికి ఒక సాంస్కృతిక/మత గుర్తుగా ఉండబోతుంది. 1-2 లోని శత్రువులు ఇప్పుడు ఆరాధికులు! ఇది 3:15 యొక్క నెరవేర్పు (1:3 లోని ప్రత్యేక అంశము: బాబ్ యొక్క సువార్తపరిచర్య యొక్క పక్షపాతాలు చూడుము). విమోచన ఉద్దేశ్యము అబ్రహాము యొక్క భౌతిక వంశము కంటె విస్తృతమైనది. ఇది ఆయన ఆత్మసంబంధ వంశాన్ని నడిపిస్తుంది (చూ. రోమా 2:28-29)!

▣

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV, REB, LXX** | **"నుండి"** |
| **NJB** | **"తరుపున"** |

MT లో నామవాచకము "ప్రజలు" (BDB 766 I) అని ఉంది, కాని విభక్తిప్రత్యయము లేదు. బహుశా ప్రజలే అర్పణలుగా ఉండచ్చు. DDS మరియు ప్రాచీనభాషాంతరము మరియు Vulgate లలో "నుండి" అనే విభక్తిప్రత్యయము ఉంది.

# యెషయా 19

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఐగుప్తుకు సందేశము | ఐగుప్తుకు విరోధంగా ప్రకటన | ఐగుప్తుకు విరోధంగా | దేవుడు ఐగుప్తును శిక్షిస్తాడు | ఐగుప్తుకు విరోధంగా |
| 19:1-4 (1-4) | 19:1 (1)<br>19:2-4 (2-4) | 19:1-4 (1-4) | 19:1-4 | 19:1-4 (1-4) |
| 19:5-10 (5-10) | 19:5-10 (5-10) | 19:5-10 (5-10) | 19:5-10 | 19:5-15 (5-15) |
| 19:11-15 (11-15) | 19:11-15 (11-15) | 19:11-15 (11-15) | 19:11-15 | |
| | | ఐగుప్తు మరియు అష్షూరల మార్పు | ఐగుప్తు ప్రభువును ఆదాధిస్తుంది | ఐగుప్పు మార్పు |
| 19:16-17 | 19:16-17<br>ఐగుప్తు, అష్షూరు, ఇశ్రాయేలు ధన్యత | 19:16-17 | 19:16-17 | 19:16-23 |
| 19:18 | 19:18 | 19:18 | 19:18 | |
| 19:19-22 | 19:19-22 | 19:19-22 | 19:19-22 | |
| 19:23 | 19:23 | 19:23 | 19:23-25 | |
| 19:24-25 | 19:24-25 | 19:24-25 | | 19:24-25 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక <u>మార్గదర్శిక</u> అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 19:1-4**

**1ఐగుప్తునుగూర్చిన దేవోక్తి**

యెహోవా వేగముగల మేఘము ఎక్కి ఐగుప్తునకు వచ్చుచున్నాడు
ఐగుప్తు విగ్రహములు ఆయన సన్నిధిని కలవరపడును
ఐగుప్తీయుల గుండె కరగుచున్నది
2నేను ఐగుప్తీయులమీదికి ఐగుప్తీయులను రేపెదను
సహోదరులమీదికి సహోదరులు పొరుగువారిమీదికి పొరుగువారు లేచుదురు
పట్టణముతో పట్టణము యుద్ధము చేయును
రాజ్యముతో రాజ్యము యుద్ధము చేయును
3ఐగుప్తీయులయొక్క శౌర్యము నశించును
వారి ఆలోచనశక్తిని నేను మాన్పివేసెదను
కావున వారు విగ్రహములయొద్దకును గొణుగువారి యొద్దకును
కర్ణపిశాచిగలవారియొద్దకును సోదెగాండ్రయొద్దకును విచారింప వెళ్లుదురు.
4నేను ఐగుప్తీయులను క్రూరమైన అధికారికి అప్పగించెదను
బలాత్కారుడైన రాజు వారి నేలును అని ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

**19:1 ''యెహోవా వేగముగల మేఘము ఎక్కి. . .వచ్చుచున్నాడు''** ఇది యెహోవాను ఇలా వివరించడానికి ఉపయోగించిన సాదృశ్య భాష

1. ప్రకృతిని నిర్వహించువాడు
2. ప్రకృతి యొక్క శక్తిని నడిపించువాడు
3. ఆయన రాకడలో వేగవంతం

కీర్త. 18:10; 104:3 చూడుము. ఈ వచనానికి దాని. 7:13 మరియు మత్తయి 26:64; మార్కు 14:62 లోని మెస్సయకు సంబంధించిన అంశాలతో సంబంధముంది.

యెహోవాను గురించి చెప్పే అనేక పా.ని. వచనాలు లాంటివే ANE యొక్క అన్య దేవతలకు లేక పాలకులకు కూడా ఉపయోగింపబడినట్లు మనము చూడుగలము. యుగారిటికు పద్యాకావ్యాలలో మేఘముల మీద వెళ్ళుట *Ba'al* దేవుతకు కూడా ఉపయోగింపబడింది. దేవుని ప్రజలగా చుట్టుప్రక్క అన్య ప్రజల అతిశయోక్తి వాఖ్యలు/ఆరోపణలను వాటిని తెలిసికొని, వారు వాటిని తమ దేవుడు, వారి అవసరాలు నిజంగా నెరవేరుతున్నాయని ఎరిగిన ఏకైన దేవునికి అన్వర్తించుకొన్నారు. ఇది ''రాజులకు రాజైన మరియు ప్రభువులకు ప్రభువైన'' లాంటి వచనాలు, యెహోవాకు ఇవ్వబడిన ఇంకా చాలా బిరుదులు ఆయన విషయంలో వాస్తవమైనాయి.

▣ **''ఐగుప్తునకు వచ్చుచున్నాడు''** యెహోవా సన్నిధి మరొకసారి తీర్పు (1-15 వచనాలు) మరియు ఒక రక్షణ (16-23 వచనాలు) అయి ఉంది. ఈ ద్వంద్వార్థమే హెబ్రీ ప్రవచనమంతా కనిసిస్తుంటుంది. ఈ ''తల్లక్రిందుల'' వలె తెలియబడిన సాహిత్య మెళుకువ ఈ సాహిత్యప్రక్రిను మీద ప్రభలమై ఉంది. ఇది ఒక పెద్ద రచనకు (ఒక వైరుధ్యమువలె) తీసికొనబడిన విపరీత సమానత్వము వలె ఉన్నది.

ఐగుప్తు యెహోవా యొక్క ఆరాధన కొరకు పవిత్రపరచబడడానికి మరియు సిద్ధపరచబడడానికి తీర్పుచేయబడుతుంది. ఆయన యూదాను విమోచించినట్లు దీనిని కూడా విమోచించుటకు రాబోతున్నాడు. తన పోలిక చొప్పున చేయబడిన మానవుల వైపుకు యెహోవా హృదయము వెళ్లుతున్నది (చూ. ఆది. 1:26-27), అంతేకాని ఎదో ఒక ఎన్నుకొనిని మానవాళి వైపునకు మాత్రమే కాదు (అది., ఇశ్రాయేలు). ఒక గొప్ప ఉద్దేశమును పూర్తిచేయడానికి ఆయన అబ్రహాము సంతానాన్ని ఉపయోగించుకొంటున్నాడు (చూ. ఆది. 3:15)!

▣ **''ఐగుప్తు విగ్రహములు''** ఐగుప్తుకు చాలా దేవుళ్ళు ఉన్నారు (నిర్గ. 12:12; సంఖ్యా. 33:4). దాన్ని విగ్రహారాధన మరియు ఆత్మసంబంధితవాదాలు 3వ. వచనములో వర్ణింపబడ్డాయి.

1. విగ్రహములు (BDB 47)
2. మరణించినవారి ఆత్మపిశాచాలు (BDB 31, ఇక్కడ మాత్రమే కనుగొనగలము)
3. కర్ణపిశాచాలు (BDB 15, ''మంత్రగాడు,'' చూ. ద్వితీ. 18:11)
4. ఆత్మలు (BDB 396, ''మాంత్రికుడు,'' ''సుపరిచిత ఆత్మలు,'' చూ. ద్వితీ. 18:11)

8:19 లోని నోట్స్ చూడుము.

ఐగుప్తు యొక్క తెగులు కావాలనే అనేక ఐగుప్తీయుల దేవుళ్ళను ఇశ్రాయేలీయులలో మరియు ఐగుప్తీయులలో ఇద్దరిలో (మిశ్రమ జనసమూహము, చూ. నిర్గ. 12:38) విశ్వాసాన్ని పెంపొందించడానికి హీనపరచబడ్డాయి.

ఈ వాక్యభాగంలో ప్రజలు చనిపోయిన వారితో సంభాషించుటకు తమకు శక్తి ఆత్మల శక్తి లేక సంబంధము (అది., సుపరిచిత ఆత్మలు) కలిగి ఉన్నామని ఆరోపించుకొంటున్నారు (చూ. (చూ. లేవీ. 19:31; 20:6,27; ద్వితీ. 18:11; 1 సమూ. 28:8; 2 రాజులు 21:6; 2 దిన. 33:6; యెషయా 8:19; 19:3). వారు యెహోవాను వదలి భౌష్యత్తును ఆధీనము చేసికోడానికి సమాచారము కొరకు వెతుకుతున్నారు. ఇది ఈ కింది వారి చేత జరుగుతున్నది

1. పతన స్వభావము ఉన్న మానవులు
2. వారిని వారు మోసం చేసికొంటున్న యాజకులు/ప్రవక్తలు
3. దయ్యాల కార్యాలు
4. మన జీవితాలు మరియు ఇతరుల జీవితాల మీద ఆత్మసంబంధ అధికారము కొరకు వెతుకువారు

▣ 1వ. వచనము యొక్క చివరి రెండు వరసలు సమాంతరాలు.

1. ఐగుప్తు విగ్రహాలు కలవరపడుతాయి, BDB 631, KB 681, *Qal* సంపూర్ణము, చూ. 6:4; 7:2 (రెండుసార్లు); 19:1; 24:20 (రెండుసార్లు); 29:9; 37:22
2. ఐగుప్తీయుల గుండె కరగుచున్నది, BDB 587, KB 606, *Niphal* అసంపూర్ణము, చూ. 13:7; యెహో. 2:11; 5:1; 7:5 (i.e., "యెహోవా యుద్ధము" పదజాలము)

**19:2** ఈ కింది వాటికి ఇది సంబంధించి ఉంటుందేమోనని ఒకడు అనుకొనేవీలుంది

1. నబీయుల పాలకుల సైనికదళం ద్వీపకల్ప ప్రాంతంలోని స్థానిక ఐగుప్తీయుల మీదికి పురోగమించుట
2. ఐగుప్తులోని వివిధ పట్టణాల మధ్యన ఉన్న ఘర్షణలు, ప్రతి ఒక్కరు వారి వారి ప్రత్యేక దేవుళ్ళను కలిగి ఉన్నారు

ఒకేలాంటి ప్రజలు మరియు వారి సైన్యాల మధ్య ఉన్న అంతర్గిత ఘర్షణలు ''యెహోవా యుద్ధము'' నకు మరొక ఉదాహరణ (అది., న్యాయా. 7:22; 1 సమూ. 14:20; 2 దిన. 20:23).

▣ **''రేపెదను''** యెషయా నేరుగా యెహోవా తరపున మాట్లాడుతున్నాడు (2,3,4 వచనాలు). యెహోవా ఇది చేస్తాడు

1. ఒకే పౌరుల మధ్యన యుద్ధము, 2వ. వచనము
2. నీతి భ్రష్టత, 3a వ. వచనము
3. ఆలోచన శక్తిని మాన్పివేయును/కుట్రలను భంగము చేయును, 3b వచనాలు
4. అబద్ధ దేవుళ్ల మీద నమ్మకాని కలిగించును, 3,c,d వచనాలు
5. ఒక క్రూరమైన యజమాని వస్తాడు, బలత్కారుడైన రాజు, 4వ. వచనము

▣

**NASB, REB ''నేను ఉసిగొల్పుతాను''**

**NKJV** **"నేను అమర్చుతాను"**

**NRSV, TEV,**
**NJB, LXX**
**Peshitta** **"నేను పురిగొల్పుతాను"**

ఈ క్రియ (BDB 696 I లేక BDB 1127) *Pilpel* మూలములో రెండు సార్లు ఉపయోగింపబడింది (యెషయా 9:11 మరియు ఇక్కడ). ఈ సందర్భములో ఇది ఈ కింది అర్థాలను ఇస్తున్నది

1. కలియబెట్టుట
2. రెచ్చగొట్టుట
3. ఉసిగొల్పుట (ఇతియోపియా మూలపదము)

దీని అరాబియ మూలపదానికి అర్థము "ఇంకిపోవుటకు" (చూ. NIDOTTE, వా. 3, పే. 233).

**19:3 "కలవరపడుట"** ఈ హెబ్రీ మూలపదము (BDB 118 I) నకు సహజార్థము "మ్రింగివేయుటకు". చాలా మంది పండితులు ఇది మూలపదానికి "భ్రమపరచబడుట" లేక "తారుమారు" (BDB 118 III, చూ. 3:12; 9:15; 28:7). (అనే రెండవ అర్థము కూడా ఉన్నట్లు అనుకొంటున్నారు.

**19:4** సందర్భాన్ని బట్టి (చూ. 20:4) ఇది వీటిని సూచించవచ్చు (1) అష్షూరు (చూ. 20వ. అధ్యాయం) లేక (2) నబీయుల దండెత్తువారు (చూ. 18వ. అధ్యాయం). ఇదే పదజాలము యిర్మీయా 46:26; యెహె. 29:19 లలో బబులోను కొరకు ఉపయోగింపబడింది. యెహోవా తన సంకల్పము కొరకు లోక సామ్రాజ్యాలను ఉపయోగించుకొంటాడు.

ఒకవేళ ఇది ప్రాచీన ప్రపంచములో చాలా సర్వసాధారముగా ఉన్న ANE రాచరిక అతిశయోక్తో లేక వాస్తవమో (అది., ఒక బైబిలుపరమైన ప్రాపంచిక ధృక్పదము) నీవు నిర్ణయించాలి. ఆత్మావేశితులైన గ్రంధకర్తలు ANE పదజాలాలను తీసికొని యెహోవాకు అన్వర్తింపజేశారు. దీని దారావాహికత్వము ఒక విశ్వాస అంశము! బైబిలు ఏకైక నిజదేవుని యొక్క ప్రత్యేక, దైవావేశిత, స్వ-బయలుపాటేనా? ఇదే ప్రధాన అంశము! దీనిని ఆన్ లైను www.freebiblecommentary.org లో "Biblical Interpretation Seminar," భాగము (revised Video Seminar 2009, Lesson 3) లెపి "Why I Trust the OT" మరియు "Why I Trust the NT" లోని నా ప్రసంగాలలో చూడండి.

▣ **"నేను విడిపించెదను"** ఈ క్రియ (BDB 698, KB 755, *Piel* సంపూర్ణము) కు అర్థము "అప్పగించుట" (చూ. Targums, LXX, Peshitta). *Piel* ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది. ఆది. 8:2 మరియు కీర్త. 63:12 లలో *Niphal* క్రియ వచ్చింది, ఇక్కడ దీని అర్థము "ఆపబడింది". *Piel* శబ్దార్థము ఒక పాత అరామియ మూలపదమునుండి వచ్చింది. కాబట్టి ఇక్కడ బహుశా రెండు వేర్వేరు మూలపదాలు ఉండి ఉండచ్చు.

## NASB (సవరించబడిన) వాక్యము: 19:5-10

**5సముద్రజలములు ఇంకిపోవును**
**నదియును ఎండి పొడినేల యగును**
**6ఏటి పాయలును కంపుకొట్టును**
**ఐగుప్తు కాలువలు ఇంకి యెండిపోవును**
**రెల్లును తుంగలును వాడిపోవును.**
**7నైలునదీప్రాంతమున దాని తీరముననున్న బీడులును**
**దానియొద్ద విత్తబడిన పైరంతయు**

**ఎండి కొట్టుకొని  పోయి కనబడక పోవును.**

**[8]జాలరులును దుఃఖించెదరు**

**నైలునదిలో గాలములు వేయువారందరు ప్రలాపించెదరు**

**జలములమీద వలలు వేయువారు కృశించిపోవుదురు**

**[9]దువ్వెనతో దువ్వబడు జనుపనారపని చేయువారును**

**తెల్లని బట్టలు నేయువారును సిగ్గుపడుదురు.**

**రాజ్య స్తంభములు పడగొట్టబడును**

**[10]కూలిపని చేయువారందరు**

**మనోవ్యాధి పొందుదురు.**

**19:5-10** ఈ చరణము ఐగుప్తు మీద యెహోవా యొక్క తీర్పును వివరిస్తున్నది.

1. నైలునది నుండి వచ్చే విస్తారమైన నీరు ఎండిపోవును.
2. నది ఎండిపోవుట వలన వారి పశుసంపద చచ్చిపోవును
3. అది లేకపోవడం వలన వ్యవసాయ పంట ఎండిపోవును
4. అది లేకపోవుట వలన మత్స్యపరిశ్రము విలాపించును మరియు క్షీణించును.
5. బట్టల పరిశ్రము లేకుండా పోవును
6. ఐగుప్తీ సమాజము పిండిమరలు మరియు గానుగలు నిలిపివేయడును
7. కూలిపనివారందరూ దుఃఖించెదరు

నీరు లేకపోవడాన్ని తెలియజేయడానికి మూడు సంబంధిత క్రియాపదాలు ఉపయోగింపబడ్డాయి.

1. ''ఎండిపోవును'', BDB 677, KB 732, *Niphal* సంపూర్ణ క్రియ, వ. 5; 41:17;
2. ''ఎండబెట్టబడును,'' BDB 351, KB 349, *Qal* అసంపూర్ణ క్రియ, 5,6 వచనాలు; 11:15; 37:25; 44:27; 50:2; 51:10
3. ''ఎండిపోబడును'', BDB 386, KB 384, *Qal* సంపూర్ణ క్రియ, 5,7 వచనాలు; 15:6; 27:11; 40:7,8,24; 42:15 (రెండుసార్లు); 44:27

పా.ని. లో నీటి మీద దేవుని ఆధీనత (ఆదికాండము 1 లో దేవుని చేత సృష్టించబడని ఒకే ఒక భౌతిక విశేషము) అనేక సార్లు వచ్చినది.

1. పై జలములను క్రింది జలములను వేరు చేసెను, ఆది. 1:7
2. ఆరిన నేల కనబడునట్లు జలములనన్నిటిని ఒకచోటికి చేర్చెను, ఆది. 1:9-10
3. వరదలను పంపెను, ఆది. 7:4,7
4. వరదలను ఆపివేసెను, ఆది. 8:2-3
5. హాగరుకు బావి నీటిని అనుగ్రహించెను, ఆది. 21:19
6. ఎర్రసముద్రమును చీల్చెను, నిర్గ. 14:16,27
7. మారా నీళ్ళను మధురముగా మార్చెను, నిర్గ. 15:22-25
8. అరణ్యములో రాయి నుండి నీటిని రప్పించెను, సంఖ్యా. 20:8,11
9. నిబంధనకు విధేయించినట్లైతే వ్యవసాయ సంపదను అభివృద్ధి చేసెదనని వాగ్దనము చేసెను, ద్వితీయోపదేశ కాండము 27-28
10. యొర్దాను నదిని చీల్చెను, యెహో. 3:14-17; 4:23-24
11. నైలు మరియు దాని ఉపనదులు ఎండిపోయెను, ప్రక. 16:12

12. ఎఫ్రాటీసు నది ఎండును, ప్రక. 16:12
13. నీరు క్రొత్త దేవాలయము నుండి (యెహె. 47:1) యెరూషలేము నుండి (జకర్యా 14:8) మరియు క్రొత్త పరలోక పట్టణము నుండి ప్రవహించును, ప్రక. 22:1

ఎడారి ప్రజలకు ఇవి నిజంగా గొప్ప అద్భుతాలే మరియు దేవుని శక్తికి ఒక ఋజువు ఎందుకంటే నీరు ప్రాణానికి గుర్తుగా చెప్పబడింది. గుర్తుంచుకోండి, నైలు నది ఐగుప్తీయుల ప్రధాన దేవతగా పరిగణింపబడింది (*Re*, సూర్యదేవుడు వలె, చూ. 18 వచనము).

**19:6 "ఏటి పాయలును కంపుకొట్టును"** ఈ క్రియ (BDB 276 II, KB 276, *Hiphil* సంపూర్ణ క్రియ) ఇక్కడ మాత్రమే వచ్చింది. చూడడానికి ఇది ఒక అరాబియ మూలపదమును ప్రతిబింబిస్తున్నది. చనిపోయిన విస్తారమైన పశుసంపద దుర్వాసన గొట్టడం ప్రారంభమైంది!

**19:9**

| | |
|---|---|
| **NASB, NJB** | **"తెల్లటి వస్త్రము"** |
| **NKJV** | **"సన్నని నారబట్ట"** |
| **NRSV, REB** | **"పాలిపోతున్న"** |
| **LXX** | **"నారబట్ట"** |
| **JPSOA** | **"మనస్తాపముపడ్డ"** |

MT లో יוּרִח, "తెల్లటి బట్ట" అని ఉంది (అరామియ సమాంతరపదానికి దాని. 7:9 చూడుము), అయితే సమాంతరము సరిగ్గా וּרוּח, "పాలిపోతున్న" అనేదానికి సరిపోతుంది (చూ. యెషయా 29:22 మరియు ఈ వాక్యము యొక్క DSS). స్పష్టంగా ఇక్కడ "తెల్లటి" (רוּח, BDB 201) బుద్ధిపూర్వకంగా చేసిన పదవిన్యాసము ఉంది.

**19:10**

| | |
|---|---|
| **NASB** | **"స్థంభములు"** |
| **NKJV,JPSOA** | **"దాన్ని పునాదులు"** |
| **NRSV, TEV, NJB** | **"దాన్ని నేతపనివారు"** |

MT (BDB 1011, ఇక్కడ మాత్రమే)లో "పునాది" లేక "నిలిచి ఉండట" (సమాజములో) అని ఉంది, ఇది ఉన్నతవర్గము యొక్క నాయకులను సూచిస్తున్నది. "నేతలు" అనేది రెండవ వరుసలో ఎవరైతే "కూలిపనివారు" అనేదానికి సమాంతరము చేయడానికి చూస్తున్నారో వారి దగ్గర నుండి వచ్చింది (DSS, అరామియ మూలపదము నుండి Targums, "నేతపనివారు". ప్రశ్న ఏమిటంటే, ఈ సమాంతరము ఒక పర్యాయమా (నేతపనివారు) లేక వైరుధ్యమా (ఉన్నత వర్గము మరియు దిగువ వర్గము)? హెబ్రీ వాక్యము అస్పష్టముగానే ఉండిపోయింది (చూ. LXX మరియు Peshitta).

## NASB (సవరించబడిన) వాక్యము: 19:11-15

**[11]ఫరోయొక్క జ్ఞానులైన ఆలోచనకర్తలు**
**సోయను అధిపతులు కేవలము అవివేకులైరి.**
**ఆలోచనశక్తి పశుప్రాయమాయెను**
**నేను జ్ఞాని కుమారుడను పూర్వపురాజుల కుమారుడనని**
**ఫరోతో మీరెట్లు చెప్పుదురు?**
**[12]నీ జ్ఞానులు ఏమైరి?**

**సైన్యములకధిపతియగు యెహోవా ఐగుప్తునుగూర్చి నిర్ణయించినదానిని వారు గ్రహించి**
**నీతో చెప్ప వలెను గదా?**
**13సోయను అధిపతులు అవివేకులైరి**
**నోపు అధిపతులు మోసపోయిరి.**
**ఐగుప్తు గోత్ర నిర్వాహకులు అది మార్గము తప్పునట్లు చేసిరి**
**14యెహోవా ఐగుప్తుమీద మూర్ఖతగల ఆత్మను కుమ్మరించి యున్నాడు**
**మత్తుడు తన వాంతిలో తూలిపడునట్లు ఐగుప్తును**
**తన పని అంతటి విషయమై వారు తూలచేసి యున్నారు**
**15తలయైనను తోకయైనను కొమ్మయైనను రెల్లయినను**
**ఐగుప్తులో పని సాగింపువారెవరును లేరు**

**19:11-15** ఈ చరణము 3వ. వచనము యొక్క విస్తరణగా ఉంది.

1. 11వ. వచనము, ''సోయను అధిపతులు'' (టానీసు, మైదాన ప్రాంతము యొక్క ముఖ్యపట్టణము) కేవలము బుద్ధిహీనులు (BDB 17, యిర్మియా 4:22 లోని యూదా ఉపయోగము)
2. 11వ. వచనము, ''ఫరోయొక్క జ్ఞానులైన ఆలోచనకర్తలు కేవలము అవివేకులైరి'' (అసలు అర్థము, ''పశుప్రాయులు,'' BDB 129 II, KB 146, *Niphal* క్రియ, చూ. యిర్మియా 10:14,21; 51:17)
3. 13వ.వచనము, ''సోయను అధిపతులు అవివేకులైరి'' (BDB 383, KB 381, *Niphal* క్రియ, చూ. యిర్మియా 5:4; 50:36)
4. 13వ. వచనము, ''నోపు (నోపు, మరొక ఐగుప్తు ముఖ్యపట్టణము) అధిపతులు మోసపోయిరి'' (BDB 674, KB 728, *Niphal* సంపూర్ణ క్రియ; *Hiphil* సంపూర్ణ క్రియ ఆది. 3:13 లో ఉపయోగింపబడింది)
5. 13వ. వచనము, ''ఐగుప్తు గోత్ర నిర్వాహకులు అది మార్గము తప్పునట్లు చేసిరి'' (BDB 1073, KB 1766, *Hiphil* పరిపూర్ణ క్రియ, చూ. వ. 14; 3:12; 9:16; యిర్మియా 23:13,32; హోషియా 4:12; మీకా 3:5)
6. 14వ. వచనము, ''మత్తుడు తన వాంతిలో తూలిపడునట్లు ఐగుప్తును. . తూలచేసి యున్నారు'' (#5 లాంటి క్రియే, ఇక్కడ త్రాగుబోతుతనాన్ని తెలియజేస్తున్నది)

**19:11** 4వ. వరుస దానియేలు బబులోనులో పాలిభాగమైనట్లు ఇది ఒక జ్ఞానవంతుల గుంపును ఉంచబడిన ఒక భాషీయముగా ఉంది. ''కుమారుడు'' అనే పదము ''ఒక గుంపులో సభ్యుడు'' వలె పనిచేస్తున్నది.

**19:12** యెహోవా ఒక వ్యంగ్య అలంకారిక ప్రశ్నను అడుగుతున్నాడు. ఇది ఆ తరువాత రెండు ప్రార్థనార్థకాలను (BDB 616, KB 615, మరియు BDB 393, KB 390) ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది (i.e., ". . .చేయనిమ్ము").

వారు జ్ఞానమంతులమని తమకు తాము ఆరోపించుకొంటున్నారు (వ. 11d; 1 రాజులు 4:30; అ.కా. 7:22). వారుకి ప్రణాళికలు ఉన్నాయని ఆరోపించుకొంటున్నారు (3b వచనము), అయితే వారి జ్ఞానము మరియు ప్రణాళికలు యెహోవా యొక్క సంకల్పములో కొట్టవేయబడుతాయి (12వ. వచనము).

**19:13 "గోత్ర నిర్వాహకులు"** ఇక్కడ ''మూలరాయి'' (BDB 819) నాయకులను సూచిస్తున్నది (చూ. న్యాయా. 20:2; 1 సమూ. 14:38).

**19:14**
**NASB, LXX** **''కలిసిపోయిరి''**

**NKJV, Peshitta ''ఒకటైపోయారు''**

**NRSV, JB ''పోయబడిరి''**

**REB, NJB ''తూలబడిరి''**

MT లో ''కలపబడిన'' (מסך, BDB 587, KB 605, *Qal* సంపూర్ణ క్రియ) అనే క్రియ ఉంది, ఇది ఒక మత్తు పానీయమును తెలియజేస్తున్నది (చూ. 5:22). ఏది ఏమైనా, యెషయా 29:10 ని బట్టి క్రియ נסך (''పోయబడిన'' BDB 650, KB 703, *Qal* సంపూర్ణ క్రియ) కాగల అవకాశము ఉంది. ఇది DSSలో కనుగొనబడింది. గజిబిజి మరియు తూలనాడుట అనే సాదృశ్యము ఉండగా ఈ రెండుకూడా త్రాగుబోతుతనాన్ని చూపిస్తున్నాయి.

**19:15** రెండవ వరుసకు అన్ని స్థాయిల సమాజాన్ని తెలియజేసే రెండు భాషీయాలు ఉన్నాయి (చూ. 9:14-15).

1. తల – తోక
2. కొమ్మ – రెల్లు

ఇక్కడ యెహోవా పంపిన (చూ. 14a వచనము) పూర్తి అసమర్థత ఉంది! ఎవరైతే జ్ఞానులమని చెప్పుకొంటున్నారో (చూ. 11d, 12a, 13c వచనాలు) వారు బుద్ధిహీనులని నిరూపించబడ్డారు ఎందుకంటే వారు వీళ్ళను నమ్ముకొన్నారు (1) అబద్ధ దేవుళ్ళు; (2) అబద్ధ మతవాదాలు; మరియు (3) బలహీనమైన ప్రణాళికలు (చూ. 3వ. వచనము)! పౌర మరియు మతసంబంధ ఐగుప్తు నాయకత్వమంతా (చూ. 11-12 వచనాలు) అందరూ కొట్టివేయబడ్డారు, అందరూ దీని కూలిపనివారే (చూ. 8-10 వచనాలు).

## NASB (సవరించబడిన) వాక్యము: 19:16-17

**[16]ఆ దినమున ఐగుప్తీయులు స్త్రీలవంటివారగుదురు. సైన్యములకధిపతియగు యెహోవా వారిపైన తన చెయ్యి ఆడించును ఆడుచుండు ఆయన చెయ్యి చూచి వారు వణకి భయపడుదురు. [17]యూదాదేశము ఐగుప్తునకు భయంకరమగును తమకువిరోధముగా సైన్యములకధిపతియగు యెహోవా ఉద్దేశించినదానినిబట్టి ఒకడు ప్రస్తాపించినయెడల ఐగుప్తీయులు వణకుదురు.**

**19:16-17** ఇది యెహోవా చేయబోతున్న కార్యాలను, ఉద్దేశ్యాలను (వ. 17b, BDB 420) తెలియజేస్తున్నది (అది., ''సైన్యములకధిపతియగు యెహోవా వారిపైన తన చెయ్యి ఆడించును'')

1. ఐగుప్తీయులు స్త్రీలవంటివారగుదురు, 16వ. వచనము
2. వారు వణుకుదురు, 16వ. వచనము (BDB 353, KB 350, *Qal* సంపూర్ణ క్రియ)
3. వారు భయపడుదురు, 16వ. వచనము (BDB 808, KB 922, *Qal* సంపూర్ణ క్రియ)
4. యూదా దేవము ఐగుప్తుకు భయంకరమగును, 17వ. వచనము (క్రియ, *Qal* సంపూర్ణ క్రియ, నామవాచకము, ''భయము,'' BDB 291, అయితే ఇది ఇక్కడ మాత్రమే కనిపిస్తున్నది)
5. వారు వణకుదురు, 17వ. వచనము (BDB 808, KB 922, *Qal* అసంపూర్ణ క్రియ, #3 చూడుము)

**19:16 ''సైన్యములకధిపతియగు యెహోవా''** ''ఆ దినమున'' అనే పదము ఈ చివరి ఐదు చరణాలకు జతచేయబడినట్లు (చూ. 16,18,19,23,24) ఇప్పుడు ఉన్న యెహోవా బిరుదుకూడా జతచేయబడింది (చూ. 16, 17, 18, 20, 25 వచనాలు మరియు 19, 20, 21, 22 వచనాల లోని యెహోవా మాత్రమే అనే పదము). నిబంధన దేవుడు అన్యుల కొరకు అద్భుతమైన విమోచన చరణాలలో చాలా చురుకుగా ఉన్నాడు!

## NASB (సవరించబడిన) వాక్యము: 19:18

**[18]ఆ దినమున కనానుభాషతో మాటలాడుచు యెహోవా వారమని ప్రమాణముచేయు అయిదు పట్టణములు ఐగుప్తుదేశములో ఉండును, వాటిలో ఒకటి నాశనపురము.**

**19:18** ఇది ఒక పేరాగ్రఫుగా ఉంది. ఇది విగ్రహారాధన నుండి యెహోవా యొక్క ఆరాధన యొక్క సంభాషణను తెలియజేస్తున్నది. ''కనాను భాష'' హెబ్రీ (BDB 488 I) ని తెలియజేస్తున్నది. ఇది బహుశా యెషయా 6:5 లేక ఇంకా చెప్పాలంటే ఆది. 11:1 లకు ఒక ఛాయలా ఉంది.

''*వారమని ప్రమాణము చేయు*'' (BDB 989, KB 1396, *Niphal* క్రియ) యూదా దేశము యొక్క దేవునితో ఒక క్రొత్త సంబంధాన్ని తెలియజేస్తున్నది (చూ. 19-22, 23, 24-25 వచనాలు). ఎప్పటికి దేవుని తీర్పు యొక్క ఉద్దేశము ఇదిగానే ఉంటుంది!

▣ **"ఆ దినమున"** ''ఆ దినము'' అనే పదము పదేపదే రావడాన్ని గమనించండి, 16:18, 19, 23, 24 వచనాలు. ఇది ప్రత్యేకింపబడిన భౌష్యత్తు దినాలను చూపిస్తున్నది.

1. తీర్పు మరియు భయములలో ఒకటి, 16:17 వచనాలు
2. మార్పు (చూ. 18, 19-22 వచనాలు) మరియు విశ్వవ్యాప్తక ఆరాధన (23, 24-25) లలో ఒకటి

మళ్ళీ, ANE లోని ప్రస్తుత విపత్తు (చూ. 20 వ. వచనము) ఒక అంత్యకాల సంఘటనను ప్రతిబింబిస్తున్నది. తీర్పుకు ఒక విమోచన సంకల్పము ఉంది (చూ. 22 వ. వచనము). చెడు, తిరుగుబాటు, నిర్లక్ష్యము చివరి పదాలు కావు! విశ్వమంతటికి యెహోవా ఒక నిత్య విమోచన ప్రణాళిక మరియు సంకల్పము కలిగి ఉన్నాడు (చూ. 24b వచనము).

▣ **"ఐదు పట్టణాలు"** ప్రత్యేకించి ఈ సంఖ్యను చెప్పడానికి గల కారణము తెలియదు. ఇది ఒక మార్పును తెలియజేస్తున్నది, కాని పూర్తి ఇది పూర్తి మార్పుకాదు (అది., పదిలో అర్థము, 11:12 లోని ప్రత్యేక అంశము: లేఖనాలలోని సంకేతాలు మరియు సంఖ్యలు చూడుము. ''ఇది ఎవరిని ఉద్దేశించి చెప్పబడింది?'' అనేది సశేషంగా ప్రశ్న.

1. యూదులు స్థిరపడిన పట్టణాలు
2. ఐగుప్తీయుల దేవతల పట్టణాలు

19-22, 23, 24-25 వచనాలను బట్టి నేను #2ను ఎన్నుకొన్నాను. ఈ వాక్యము యూదులను సంబోధించుట లేదు కాని ఐగుప్తీయులను సంబోధిస్తున్నది.

▣

**NASB, NKJV "నాశనపురము"**
**NRSV, TEV,**
**NJB "సూర్యపురము"**

MT యొక్క ''నాశనము'' (BDB 249) ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. క్రియ యొక్క ఇదే మూలపదము (BDB 248) నకు అర్థము ''క్రిందికి విసరివేయుటకు,'' ''నిలుపుట'' లేక ''క్రిందకు చింపుట''. బహుశా ఇది ''సూర్య'' దేవుని (మీద, Heliopolis) పూజించే ఐగుప్తీయుల పట్టణము మీద ఉన్న ఒక పదవిన్యాపముగా ఉండచ్చు.

1. ОΓΠΠ, సూర్యపురము (BDB 357, చూ. DSS, Targums, Vulgate)
2. ОΓΠΠ, నాశనపురము

దీని వలన తెలియవచ్చునది ఏమింటే, *Re* (సూర్యదేవత) దేవాలయము కిందికి పడగొట్టబడింది.

హెబ్రీ పదము ''సూర్యుడు''కు ''నిషేధము'' కు ఉన్నలాంటి అక్షరాలే ఉన్నాయి (అది., నాశనానికి చేసే ఆరాదన). ఇక్కడ బహుశా ద్వంద్వ పదవిన్యాసము ఉండచ్చు.

**NASB (సవరించబడిన) వాక్యము: 19:19-22**

[19]ఆ దినమున ఐగుప్తుదేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక
స్తంభమును ఉండును. [20]అది ఐగుప్తుదేశములో సైన్యములకధిపతియగు యెహో వాకు సూచనగాను సాక్ష్యార్థముగాను ఉండును. బాధకులను
గూర్చి వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన వారి నిమిత్తము శూరుడైన యొక రక్షకుని పంపును అతడు వారిని విమోచించును.
[21]ఐగుప్తీయులు తెలిసికొనునట్లు యెహోవా తన్ను వెల్లడిపరచుకొనును ఆ దినమున ఐగుప్తీయులు యెహోవాను తెలిసి కొందురు వారు బలి
నైవేద్యముల నర్పించి ఆయనను సేవించెదరు యెహోవాకు మ్రొక్కుకొనెదరు తాము చేసికొనిన మ్రొక్కుబడులను చెల్లించెదరు. [22]యెహోవా
వారిని కొట్టును స్వస్థపరచవలెనని ఐగుప్తీయులను కొట్టును వారు యెహోవా వైపు తిరుగగా ఆయన వారి ప్రార్థన నంగీకరించి వారిని
స్వస్థపరచును.

**19:19**

| | |
|---|---|
| **NASB, NKJV, Peshitta** | **''ఐగుప్తుదేశము మధ్యను''** |
| **NRSV, NJB** | **''ఐగుప్తుదేశము యొక్క కేంద్రములో''** |
| **REB** | **''ఐగుప్తు మధ్యస్థానంలో''** |
| **LXX** | **''దాని సరిహద్దులో''** |

యెహో. **3:17; 4:3,9,10,1** లోని ఈ పద ప్రయోగాన్ని ''అంచు'' గా అర్థం చేసికోవాలి కాని ''మధ్య'' అని కాదు. ఇది LXX లోని ''దాన్ని సరిహద్దుల ద్వారా'' అనే దానికి మూలము.

ఇది ఎప్పుడు జరుగుతుంది?

1. క్రీ. పూ. 525 ముందు కొంతకాలంలో, నైలు నదిలోని ద్వీపములో (ఎలిఫాయటైన్, అధునిక అస్వాను, నైలు నది యొక్క మొదటి జలపాతం దగ్గర) యూదా కూలి సిపాయిలో చేత కట్టబడిన ఒక చిన్న యూదా దేవాలయము.
2. దాదాపు క్రీ.పూ. 160 లో యెరూషలేము నుండి వచ్చిన బహిష్కరించబడిన యూదా ప్రధానయాజకుడైన, Onias IV ద్వారా Leontopolis లో కట్టబడిన యూదుల దేవాలయము (యెరూషలేము దేవాలయము తరువాత మాదిరి దేవాలయము) (చూ. Josephus, Antiq. 12.9.7; 13.3.3)
3. ఒక అంత్యకాల సంఘటన

**19:19-20** ఎంత అద్భుతమైనది, అయితే యెహోవా యొక్క భౌతిక సన్నిధి ఐగుప్తులో నిర్మాణమయ్యే సంఘటన ఆశ్చర్యకరమైన విషయము.

**19:20** ఈ క్రమము న్యాయాధిపతుల గ్రంథములో యెహోవా ఎలా ఇశ్రాయేలీయులతో వ్యవహరించాడో అన్నదానితో పోల్చతగినది. దాడి మరియు ఆధీనత (చూ. 4వ.వచనము) యొక్క క్రూరమైన తీర్పు మారుమనస్సు మరియు దేవుని యందు విశ్వాసము మరియు విమోచన యందు తన కార్యమునకు సంసిద్ధత మరియు సమ్మతిని తీసికొని వచ్చాయి. ఐగుప్తు ఆలాంటి ఆత్మసంబంధ తరుణమునకు వచ్చింది, యెహోవా దానికి స్పందించాడు.

ఇశ్రాయేలీ దేవుని యొక్క స్వభావానికి ఈ వాక్యము ఎంత గొప్ప సాక్ష్యము. ఆయన క్షమించిడానికి మరియు తన ప్రజల శత్రువును పూర్తిగా అంగీకరించడానికి సమ్మతించాడు. ఆయన అన్యదేశాలకు నిజమైన దేవుడు, లోక రక్షకుడు (చూ. యోహాను 3:16; తీతు 1:3; 2:10; 3:4).

▣ **''శూరుడైన యొక రక్షకుడు''** ఈ వాక్యములో ఇది 4వ. వచనములోని క్రూరమైన అధికారి మరియు బలత్కారమైన రాజును ఓడించబోయే వానిని సూచిస్తున్నది అయితే చివరికి ఇది మెస్సయ యొక్క చిహ్నము. యెషయాలో ఈ ''రక్షకుడు'' స్వయాన యెహోవాయే, వేరెవ్వరూ

కారు (43:3,11; 45:15,21), అయితే క్రొ.ని. నుండి మనము చూస్తే, ఇది యెహోవా యొక్క ప్రతినిధివలె పనిచేస్తున్న మెస్సయ అని మనము తెలిసికొనగలము (యెషయా 28:16; రోమా. 9:30-33; 10:9-13; 1 పేతురు 2:6-10).

1. ఒక రక్షకుడు, BDB 446, KB 448, *Hiphil* క్రియ
2. ఒక సంరక్షకుడు, BDB 936, KB 1224, *Qal* క్రియ
3. ఒక విమోచకుడు, BDB 664, KB 717, Hiphil సంపూర్ణ క్రియ

**19:21 ''ఐగుప్తీయులు తెలిసికొనునట్లు యెహోవా తన్ను వెల్లడిపరచుకొనును. . .ఐగుప్తీయులు యెహోవాను తెలిసి కొందురు''** ఇది ''ఎరుగుట'' (BDB 393, KB 390) అనే పదము మీద ఉన్న హెబ్రీ పదవిన్యాసము, తెలుసుకొనుట మరియు వ్యక్తిగత సంబంధము, రెంటిని ఇది తెలియజేస్తున్నది.

**ప్రత్యేక అంశము: ఎరుగుట (ప్రధానంగా ద్వితీయోపదేశ కాండమును ఉదాహరణగా ప్రయోగించి) (**SPECIAL TOPIC: KNOW (illustrated from Deuteronomy))

**ప్రత్యేక అంశము: ఎరుగుట (ప్రధానంగా ద్వితీయోపదేశ కాండమును ఉదాహరణగా ప్రయోగించి)**

''ఎరుగుట'' (*yada*, BDB 393, KB 390) అనే హెబ్రీ పదానికి *Qal* నందు అనేక భావాలు ఉన్నాయి

1. మంచిని చెడును అర్థము చేసికొనుటకు – ఆ.కా. 3:22; ద్వితీ. 1:39; యెషయా 7:14-15; యోనా 4:11
2. అర్థముచేసికొని తెలిసికొనుటకు – ద్వితీ. 9:2,3,6; 18:21
3. అనుభవాన్ని బట్టి తెలిసికొనుట – ద్వితీ. 3:19; 4:35; 8:2,3,5; 11:2; 20:20; 31:13; యెహో. 23:14
4. స్వీకరించుటకు – ద్వితీ. 4:39; 11:2; 29:16
5. వ్యక్తిగతముగా తెలిసికొనుట
    a. ఒక వ్యక్తి – ఆ.కా. 29:5; నిర్గ. 1:8; ద్వితీ. 22:2; 33:9; యిర్మీయా 1:5
    b. ఒక దేవుడు – ద్వితీ. 11:28; 13:2,6,13; 28:64; 29:26; 32:17
    c. యెహోవా – ద్వితీ. 4:35,39; 7:9; 29:6; యెషయా 1:3; 56:10-11
    d. లైంగికము – ఆ.కా. 4:1,17,25; 24:16; 38:26
6. ఆపాదించుకొన్న ఒక నైపుణ్యము లేక జ్ఞానము – యెషయా 29:11,12; ఆమోసు 5:16
7. వివేకముతో ఉండడము – ద్వితీ. 29:4; సామెతలు 1:2; 4:1; యెషయా 29:24
8. దేవుని జ్ఞానము
    a. మోషే యొక్క – ద్వితీ. 34:10
    b. ఇశ్రాయేలీయుల యొక్క – ద్వితీ. 31:21,27,29

సిద్ధాంతపరంగా #5 చాలా ముఖ్యమైనది. బైబిలు పరమైన విశ్వాసము అనుదినము, పెరుతున్న దేవునితో ఉన్న సన్నిహిత సంబంధము (ప్రత్యేక అంశము: *Koinōnia* చూడుము). ఇది కేవలం ఒక మతము ఒక్కటే లేక నీతి జీవితము మాత్రమే కాదు. ఇది వ్యక్తిగత విశ్వాస సంబంధము. అందుచేతనే పౌలు ఎఫెసీ. 5:22-6:9లో క్రైస్తవ కుటుంబమును సంఘము కొరకు క్రీస్తు ప్రేమకు ఉదాహరణగా ఉపయోగించాడు.

Copyright © 2014 Bible Lessons International

▣ **''మ్రొక్కుబడులను చెల్లించెదరు''** ఆరాధనా అంశాలు (BDB 712, KB 773, *Qal* సంపూర్ణ క్రియ) ప్రస్తావించబడడాన్ని గమనించండి.

1. బలులు, BDB 257
2. అర్పణలు, BDB 585

3. మ్రొక్కుబడులు, BDB 623, KB 674, *Qal* సంపూర్ణ క్రియ

వారు కేవలం ఆరాధాన సాంప్రదాయక విధులను మాత్రమే కాక, వాటిలోనే (అది., మ్రొక్కుబడులు) బ్రతుకుతున్నారు (BDB 1022, KB 1532, *Piel* సంపూర్ణ క్రియ, అసలు అర్థము. "ప్రదర్శించుట").

**19:22** ఐగుప్తు యెడల యెహోవా చేస్తున్న కార్యాలు ఆయన తన ఒడంబడిక ప్రజలకు చేస్తున్న కార్యాలను అనుకరిస్తున్నాయి.

1. ఆయన వారిని కొట్టును (రెండుసార్లు, BDB 619, KB 669)
2. వారు ఆయనకు మొఱ్ఱపెడుతారు, 20వ. వచనము
3. ఆయన వారిని స్వస్థపరచును (రెండుసార్లు, BDB 950, KB 1272)
4. వారు ఆయన వైపుకు తిరుగుదురు (BDB 996, KB 1427, ఇది మారుమనస్సుకు ఉపయోగించే హెబ్రీ పదము)
5. ఆయన వారికి సమాధమిస్తాడు (BDB 801 I, KB 905, *Niphal* సంపూర్ణ క్రియ, ఆది. 25:21; 2 దిన. 33:13; ఎజ్రా 8:23 లలోని అసంపూర్ణ క్రియను చూడండి.  మారుమనస్సుతో చేసే విన్నపాలను యెహోవా వింటాడు, సమాధనమిస్తాడు).

అయితే, తీర్పు (అది., కొట్టుట) యెహోవాతో ఒక సంబంధము కట్టడానికి (లేక ఇశ్రాయేలును పునరుద్ధరించడానికి) ఉద్దేంపబడిందనే విషయాన్ని గమనించడం మరిచిపోకండి.

## NASB (సవరించబడిన) వాక్యము: 19:23

**[23]ఆ దినమున ఐగుప్తునుండి అష్షూరుకు రాజమార్గ మేర్పడును అష్షూరీయులు ఐగుప్తునకును ఐగుప్తీయులు అష్షూరున కును వచ్చుచు పోవుచునుందురు ఐగుప్తీయులును అష్షూరీయులును యెహోవాను సేవిం చెదరు.**

**19:23** యెహోవాను ఆరాధించడానికి ఇక్క అన్యదేశాల మధ్య ఒక అడ్డంకులులేని పరిస్థితి ఉండినది.  అన్యదేశాలు యెహోవా వద్దకు వస్తాయి! రాజమార్గము అనే పదాన్ని యెషయా పలుమార్లు ఉపయోగించడం ఆసక్తిదాయకం.

1. ప్రవాస యూదులు తిరిగి రావడానికి వారికి రాజమార్గము ఉండును, 11:16; 57:14
2. అన్య ఆరాధకులు రావడానికి వారికి రాజమార్గముండును, 19:23
3. పరిశుద్ధ రాజమార్గము, 26:7; 35:8; 43:19; 49:11; 51:10
4. మెస్సయ యొక్క రాజమార్గము, 40:3; 42:16

## NASB (సవరించబడిన) వాక్యము: 19:24-25

**[24]ఆ దినమున ఐగుప్తు అష్షూరీయులతోకూడ ఇశ్రాయేలు మూడవ జనమై భూమిమీద ఆశీర్వాద కారణముగ నుండును. [25]సైన్యములకధిపతియగు యెహోవా నా జనమైన ఐగుప్తీయులారా, నా చేతుల పనియైన అష్షూరీయులారా, నా స్వాస్థ్యమైన ఇశ్రాయేలీయులారా,మీరు ఆశీర్వదింపబడుదురని చెప్పి వారిని ఆశీర్వదించును.**

**19:25** అసహ్యించుకొనబడిన ఐగుప్తీయులకు మరియు అష్షూరీయులకు ఇప్పుడు ఉపయోగిస్తున్న ఒడంబడిక వచనాలు ఇవి.

దీనిని 45:14-17తో పోల్చి చూడండి.  ఎంత వ్యత్యాసము.  ఈ రెంటిని ఒకటిచేసి చూడడము చాలా కష్టము (అది., అన్యులు ప్రేమింపబడడము, అన్యులు తీర్పుతీర్చబడడం).  నేను 22వ. వచనాన్ని ఇష్టపడుతున్నాను!  నేను 20వ. వచనాన్ని ఇష్టపడుతున్నాను!

# యెషయా 20

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఐగుప్తు మరియు ఇతియోఫియాలను గురించిన ప్రవచనము | ఐగుప్తు మరియు ఇతియోఫియాలకు విరోధంగా గుర్తు | ఐగుప్తుకు విరోధంగా | నగ్న ప్రవక్త యొక్క గుర్తు | అష్డోదుకు సంబంధించిన బంధీ |
| 20:1-6 | 20:1-6 | 20:1-6 | 20:1-6 | 20:1-6 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 20:1-6**

**1అష్షూరు రాజైన సర్గోను తర్తానును పంపగా అతడు... అష్డోదునకు వచ్చిన సంవత్సరమున అష్డోదీయులతో యుద్ధముచేసి వారిని
పట్టుకొనెను. 2ఆ కాలమున యెహోవా ఆమోజు కుమారుడైన యెషయా ద్వారా ఈలాగు సెలవిచ్చెను నీవు పోయి నీ నడుముమీది గోనెపట్ట
విప్పి నీ పాదములనుండి జోళ్లు తీసివేయుము. అతడాలాగు చేసి దిగంబరియై జోళ్లు లేకయే నడచు చుండగా 3యెహోవానా సేవకుడైన
యెషయా ఐగుప్తును గూర్చియు కూషును గూర్చియు సూచనగాను సాదృశ్యముగాను మూడు సంవత్సరములు దిగంబరియై జోడు లేకయే
నడచుచున్న ప్రకారము 4అష్షూరు రాజు చెరపట్టబడిన ఐగుప్తీయులను, తమ దేశమునుండి కొనిపోబడిన కూషీయులను, పిన్నలను
పెద్దలను, దిగంబరు లనుగాను చెప్పులు లేనివారినిగాను పట్టుకొని పోవును. ఐగుప్తీయులకు అవమానమగునట్లు పిరుదులమీది వస్త్ర మును
ఆయన తీసివేసి వారిని కొనిపోవును. 5వారు తాము నమ్ముకొనిన కూషీయులను గూర్చియు,తాము అతి శయకారణముగా ఎంచుకొనిన
ఐగుప్తీయులను గూర్చియు విస్మయమొంది సిగ్గుపడుదురు. 6ఆ దినమున సముద్రతీర నివాసులు అష్షూరు రాజు చేతిలోనుండి విడిపింపబడ**

**వలెనని సహాయముకొరకు మనము పారిపోయి ఆశ్రయించిన వారికి ఈలాగు సంభవించినదే, మనమెట్లు తప్పించుకొనగలమని చెప్పుకొందురు.**

**20:1** ఈ వచనము అష్డాదు పతన వివరణ ద్వారా పాలస్తీనీయుల యొక్క యెహోవా తీర్పు యొక్క చారిత్రాత్మక సన్నివేశాన్ని సరిగ్గా ఆధునికి పాఠకులకు ఇచ్చింది. (ఫిలిష్తియా యొక్క ఐదు ప్రధాన నగరాలు-రాష్ట్రాలు – ఆష్డాదు, అష్కెలోను, గాజా, గాతు, ఎక్రోను). ఒకదాని పతము అన్నిటి యొక్క పతనాన్ని తెలియజేస్తున్నది (14:28-32 లోని మునుపుటి దైవోక్తి).

అవి రెండుసార్లు నాశనము కావించబడ్డాయి (1) అష్షూరు రాజైన సర్గోను II (పా.ని.లో ఇక్కడ మాత్రమే పేరు ప్రత్యేకించి చెప్పబడింది, ఆయన క్రీ. పూ. 722-705 వరకు పాలించాడు). క్రీ. పూ. 713 లో రాజైన అష్డోదు, అజూరి, తిరుగబడ్డారు మరియు క్రీ.పూ. 711 లో సర్గోను II యొక్క సైన్యము ఆ తరుగుబాటును అణచివేసింది (2) క్రీ. పూ. 705-701 లో సన్హెరీబు ద్వారా.

ఏది ఏమైనా, ఈ అధ్యాయం ఫిలిష్తియా యొక్క నాశనాన్ని గురించి ఒక క్రొత్త దైవోక్తిని రూపొందించడం లేదు (లేక ''కోస్తా ప్రాంతాలు'', చూ. 6వ. వచనము) కాని 18వ. అధ్యాయంలో ప్రారంభించబడిన కూషు/ఐగుప్తు మీద ఉండిన తీర్పును కొనసాగిస్తున్నది. అష్డాదు యొక్క అవమానము అనేక చారిత్రాత్మక సందర్భాలలో అష్షూరు సైన్యాల ద్వారా ఐగుప్తీయుల అవమానకరమైన మరియు పరాభవానికి ఒక చాయగా ఉండినది. ఐగుప్తీయ సైన్య భాగాలు యుద్ధములో పట్టుబడి, బహిష్కరించబడ్డాయి.

▣ **''అధికారి''** ఈ పదము (BDB 1077) పర్యవేక్షక అధికారిని తెలియజేస్తున్నది (చూ. 2 రాజులు 18:17 మరియు ఇంకా యెషయా 36:2 ను గమనింపుము, ఇక్కడ 2 రాజులు 18 లో ఈ అధికారి యొక్క పేరు ఉంది, ఆయన బిరుదు కాదు).

**20:2** యెషయా ప్రస్తుత విచారాన్ని తెలియజేసే సంస్కృతికి తగ్గట్టు వస్త్రాలు వేసుకోమని (లేక బట్టలు తీసివేయమనడం) అడగబడ్డాడు (15:2-5 లోని ప్రత్యేక అంశము చూడుము), అయితే ఇది అష్షూరు యొక్క ఓటమి మరియు అనేక అన్యదేశాల బహిష్కరణను బట్టి అవమానమును కూడా తెలియజేస్తున్నది.

1. అష్డోదు (ఫిలిష్తియా)
2. ఐగుప్తు
3. కూషు లేక నుబియనుగా ఉండిన ఐగుప్తు సాంమ్రాజ్యానికి ఒక పర్యాయపదము.

మూడు సంవత్సర కాలంలో అష్డోదుకు ఏమి జరిగిందో (చూ. 3వ. వచనము) అదే ఐగుప్తుకు జరుగుతున్నది.

▣

**NASB, NRSV, Peshitta** **''గోనెపట్ట వదులుచేసి''**

**NKJV** **''గోనెపట్ట తీసివేసి''**

**TEV, LXX** **''గోనెపట్ట. . . తీసివేయము''**

**REB** **''తుండు''**

ఈ సహజ క్రియ (BDB 834, KB 986, *Piel* సంపూర్ణ క్రియ) కు ప్రధానంగా ''తెరచుటకు'' అనే అర్థముంది. కాబట్టి ప్రశ్న ఏమిటంటే ''దీని అర్థము 'వదులుచేయు (దుఃఖము) లేక 'తీసివేయు' (అవమానము)?''

1. ''తీసివేయు,'' NIV, కీర్త. 30:11; NASB లోమ ''వదులుచేయుట,'' అని ఉంది, అయితే యెషయా 52:2; యిర్మీయా 40:4 లో ఇది ''తీసివేయు'' అనే అర్థాన్ని కలిగి ఉంది
2. ''వదలుచేయు'', యెషయా 5:27

సహజంగా పాదములకు జోళ్ళు లేకుండ వలె (చూ. మీకా 1:8), ''గోనెపట్ట'' (BDB 974) ను ధరించడమనేది విచారాన్ని తెలియజేస్తుంది, అయితే యెషయా ఇది యెషయా తన ప్రవక్త కార్యనిర్వాహణను వదిలివేయడానికి కూడా ఒక చిహ్నముగా ఉంది (''వెంట్రుకులు గల అంగీ,''

BDB 12 నిర్మాణము, BDB 972, చూ. మత్తయి 3:4). ఒకవేళ ఇదే వాస్తవమైదే వాక్యము దిగంబరత్వాన్ని గురించి మాట్లాడుట లేదు (అయితే ''నగ్నము,'' BDB 736 బహుశా 2,3,4 వచనాలు కావచ్చు, చూ. ఆది. 2:25). ఏది ఏమైనా కొంతమంది ''నగ్నము'' అంటే కొంతభాగము వస్త్రాలు కలిగి ఉండుట అని ఉపయోగించారు (చూ. 47:1-3; 1 సమూ. 19:24; 2 సమూ. 6:14,20; ఆమోసు 2:16; మీకా 1:8; యోహాను 19:23; 21:7).

**20:3 "సూచనగా"** నామవాచకము, ''సూచన'' (BDB 16), ఈ కింది వాటికి ఉపయోగింపబడింది

1. ఒక సమయాన్నికి గుర్తుగా, ఆది. 1:14
2. ఒక వ్యక్తికి గుర్తుగా, ఆది. 4:15
3. ఒక నిబంధనకు గుర్తుగా, ఆది. 9:12,13,17; 17:11
4. ఒక విశ్వాస ప్రమాణానికి గుర్తుగా, నిర్గ. 3:12
5. దేవుని ప్రాతినిధ్యానికి చెప్పడానికి ఒక సూచక క్రియగా (అది., మోషే), నిర్గ. 4:8 (రెండుసార్లు), 9:17,28,30; 7:3; 8:23, మొ.
6. జాతి యొక్క స్థాయి, సంఖ్యా. 2:2; కీర్త. 74:4
7. ఒక హెచ్చరికగా, సంఖ్యా 16:38; 17:10

యెషయాలో ఇది ఎక్కువుగా ఉపయోగింపబడింది

1. ప్రత్యేక జన్మము, 7:14
2. యెషయా యొక్క పిల్లలు, 8:18
3. ఐగుప్తులోని పీఠము మరియు స్థంభము, 19:20
4. యెషయా యొక్క వస్త్రాధరణ, 20:3
5. పంట, 37:30
6. అష్షూరు నుండి యెరూషలేమును కాపాడడం, 38:7
7. హిజ్కియా యొక్క స్వస్థత, 38:22
8. అబద్ధ సూచనలు, 44:25
9. వ్యవసాయ ఆశీర్వాదాలు, 55:13
10. అన్య దేశాలకు దేవుని పనివారు, 66:19

▣
**NASB** **"ఒక ఆనవాలు"**

**NKJV, Peshitta "ఒక అద్భుతము"**

**NRSV, REB,**
**NJB, LXX "దుశ్శకునం"**

''అద్భుతము'', ''చిహ్నము'', ''దుశ్శకునము'' (BDB 68) అనే పదాలు ''గుర్తు,'' ''చిహ్నము'' (BDB 16) నకు పర్యాయపదాలుగా ఉన్నాయి. ఇది చాలాసార్లు నిర్గమకాండము మరియు ద్వితీయోపదేశకాండము లలో ఉపయోగించబడింది, అయితే యెషయాలో కేవలము రెండుసార్లు మాత్రమే ఉపయోగించబడింది (అది., 8:18 మరియు 20:3).

BDB లో రెండు ముఖ్య ఉపయోగాలు ఉన్నాయి.

1. దేవుని యొక్క శక్తికి ఒక ప్రత్యేక ప్రదర్శనము
2. భౌష్యత్తు సంఘటనలను తెలియజేయడానికి భౌష్యత్తు సంఘటనలు లేక సాంకేతిక కార్యాలకు ఒక సాదృశ్యము (చూ. జకర్యా 3:8).

**20:4** ఈ వచనము బహిష్కరణను తెలియజేస్తున్నది.

1. పడుచువారు మరియు ముసలివాళ్లు తీసికొనిపోబడ్డారు (ఇది జనాభా మొత్తాన్ని చెప్పడానికి ఒక సాదృశ్య ప్రయోగము)
2. దిగంబరత్వము (BDB 736) సిగ్గుకు ఒక జాతీయపదం, అయితే బిగువుగా ఉండే లోపలి చెడ్డీ ఉండడము)
3. పాదరక్షలు లేకుండా (BDB 405, దుఃఖానికి ఒక జాతీయపదం)
4. పిరుదులకు బట్టలు లేకుండా (BDB 1059, ఇది ఇక్కడ మరియు 2 సమూ. 10:4లలో మాత్రమే ఉంది, సిగ్గుకు ఒక భాషీయపదం)
5. సిగ్గు/దిగంబరత్వము (BDB 788, అష్షూరీయుల గోడల మీద ఉన్న చిత్రాలను చూడండి)

యెషయా మూడు సంవత్సరములు ఒక మతపరమైన సత్యము/ప్రవచనాన్ని తెలియజేయడానికి మూడు సంవత్సరములు దిగంబరము/నగ్నము ఉండవలసి వచ్చిన తన సంస్కృతికి ఆశ్చరపడి ఉంటాడని ఈ వచనము స్పష్టంగా తెలియజేస్తున్నది. నిర్గమాన్ని ప్రతిబింబించే ద్వితీయోపదేశకాండములో (చూ. 28-48) దిగంబరత్వము శాపములో ఒక భాగముగా చెప్పబడింది.

**20:5** కూషు/ఐగుప్తు యొక్క తమపై తమకు ఉన్న నమ్మకాన్ని బట్టి (అది., సైన్యము, జ్ఞానము, సంపద, మతము) వారు ఇలా చేయబడుతారు

1. భయపడుతారు, BDB 369, KB 365, *Qal* సంపూర్ణ క్రియ, చూ. 7:8; 8:9 (మూడుసార్లు); 9:4; 20:5; 30:31; 31:4,9; 37:27; 51:6,7
2. సిగ్గునొందుతారు, BDB 101, KB 116, *Qal* సంపూర్ణ క్రియ, చూ. 1:29; 19:9; 20:5; 24:23; 26:11; 29:22; 30:5; 37:27; 41:11; 44:9,11 (రెండుసార్లు); 45:16,17,24; 49:23; 50:7; 54:4; 65:13; 66:5

యెషయా సందేశాలలో ఈ రెండు పదాలు, వ్యతిరేకంగ గాని లేక సానుకూలంగ గాని ప్రధాన భాగాలైనట్లు స్పష్టంగా తెలుస్తున్నది!

**20:6** ఈ వచనము పాలస్తీన యొక్క కొస్తా మైదానములో ఉన్న స్థానికులందరితో బాటు అష్దోదును జతచేస్తున్నది. చూడడానికి అష్షూరు దాడి చేస్తే ఐగుప్తీయులకు సైనిక వాగ్దానము ఒకటి ఉన్నట్లు కనిపిస్తున్నది కాని వారు దాడి చేయబోరు/చేయలేదు కూడా (చూ. 30:7; 31:3).

ఖచ్చితంగా ఈ అధ్యాయం యెషయా హిజ్కియాకు ఐగుప్తుతో ఒక పొత్తు పెట్టుకొనకూడదు అని ఇచ్చిన సందేశము ఒక పెద్ద సహాయంగా ఉంది (చూ. 30:1-5; 31:1-3).

# యెషయా 21

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| బబులోను పట్టుబడుటకు దేవుడు ఆదేశించుట | బబులోను పతనము ప్రకటింపబడెను | బబులోనుకే విరోధంగా | బబులోను పతనము యొక్క దర్శనము | బబులోను పతనము |
| 21:1-10 (1-5) | 21:1-2 (1b-2) | 21:1-10 | 21:1-2a | 21:1-5 (1-5) |
| | | | 21:2b | |
| | 21:3-5 (3-5) | | 21:3-4 | |
| | | | 21:5 | |
| (6-7) | 21:6-9 (6-9) | | 21:6-7 | 21:6-10 (6-10) |
| (8-10) | | | 21:8 | |
| | | | 21:9 | |
| | 21:10 (10) | | 21:10 | |
| ఏదోము మరియు అరేబియాలను గురించిన దైవోక్తి | ఏదోముకు విరోధంగా ప్రకటన | ఏదోమును గురించి | ఏదోమును గురించిన సందేశము | ఏదోము మీద |
| 21:11-12 (11:12) | 21:11-12 (11:12) | 21:11-12 (11b-12) | 21:11 | 21:11 |
| | | | 21:12 | 21:12 |
| | అరేబియాను గురించిన ప్రకటన | అరేబియాను గురించి | ఆరేబియాను గురించిన సందేశము | అరబ్బులకు విరోధంగా |
| 21:13-15 (13-15) | 21:13-15 (13-15) | 21:13-15 (13-15) | 21:13-15 | 21:13b-15 |
| | | | | 21:13b-15 (13b-15) |
| 21:16-17 | 21:16-17 | 21:16-17 | 21:16-17 | 21:16-17 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. యెహోవా తన ప్రవక్త ద్వారా చెప్పిన అనేక దేశాలను ఈ అధ్యాయం జాబితా చేసింది, అన్ని కూడా ''దేవోక్తిని గురించి'' అనే సాహిత్యపరమైన గుర్తుతో చెప్పబడ్డాయి.

B. నేను ఇంతకు మునుపు చెప్పినట్లు ''బబులోను రాజు'' కు చెప్పబడిన దేవోక్తి వాస్తవానికి అష్షూరుతో (అది., 13:1-14:27) వ్యవహరిస్తున్నదని నేను భావిస్తున్నాను. ఈ అధ్యాయం (అది., 1-10) బబులోనును గురించినదిగా ఉంది.
ఇది నెబోనిదసు మరియు నెబుకద్నెజరు యొక్క క్రొత్త బబులోను కాదు అయితే కల్దీయ ప్రజలు టిగ్రీసు మరియు ఎఫ్రాటీసుల ప్రవేశానికి దగ్గరలో ఉన్నారు. వారి ముఖ్యపట్టణము బబులోను మరియు వారి రాజు మెరోదెకు-బాలాదానుగా ఉండబోతారు, ఈ రాజు క్రీ.పూ. 720 లో తిరుగుబాటు చేశాడు, అయితే ఆయన సర్గోను II చేత ఓడింపబడి, చిత్తడినేలలోనికి తప్పించుకొని, క్రీ.పూ. 710లో ఏలాముకు పారిపోయాడు (IVP *Bible Background Commentary*, పే. 611). క్రీ.పూ. 703 లో బబులోను పట్టణము అష్షూరు చేత నాశనము చేయబడి, అష్షూరు రాజు ''బబులోను రాజు'' అనే బిరుదును ధరించాడు.

C. ఈ అధ్యాయం ఇంకా వీటిని గురించి కూడా మాట్లాడుతున్నది
   1. ఏదోము, 11-12 వచనాలు
   2. అరేబియా, 13-17 వచనాలు

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 21:1-10**

**1సముద్రతీరముననున్న అడవిదేశమును గూర్చిన దేవోక్తి**
**దక్షిణదిక్కున సుడిగాలి విసరునట్లు**
**అరణ్యమునుండి భీకరదేశమునుండి అది వచ్చుచున్నది.**
**2కఠినమైనవాటిని చూపుచున్న దర్శనము నాకు అను గ్రహింపబడియున్నది.**
**మోసముచేయువారు మోసము చేయుదురు దోచుకొనువారు దోచుకొందురు**
**ఏలామూ, బయలుదేరుము మాద్యా, ముట్టడివేయుము**
**వారి నిట్టూర్పంతయు మాన్పించుచున్నాను.**
**3కావున నా నడుము బహు నొప్పిగా నున్నది**
**ప్రసవించు స్త్రీ వేదనవంటి వేదన నన్ను పట్టి యున్నది**
**బాధచేత నేను వినలేకుండ నున్నాను**
**విభ్రాంతిచేత నేను చూడలేకుండ నున్నాను.**
**4నా గుండె తటతట కొట్టుకొనుచున్నది**
**మహా భయము నన్ను కలవరపరచుచున్నది**

నా కిష్టమైన సంధ్యవేళ నాకు భీకరమాయెను.

5వారు భోజనపు బల్లను సిద్ధముచేయుదురు

తివాసీలు పరతురు అన్నపానములు పుచ్చుకొందురు.

అధిపతులారా, లేచి కేడెములకు చమురు రాయుడి;

ప్రభువు నాతో ఇట్లనెను

6నీవు వెళ్లి కావలివాని నియమింపుము

అతడు తనకు కనబడుదానిని తెలియజేయవలెను.

7జతజతలుగా వచ్చు రౌతులును

వరుసలుగా వచ్చు గాడిదలును వరుసలుగావచ్చు ఒంటెలును

అతనికి కనబడగా అతడు బహు జాగ్రత్తగా చెవి యొగ్గి నిదానించి చూచును

8సింహము గర్జించునట్లు కేకలు వేసి నా యేలినవాడా,

పగటివేళ నేను నిత్యమును కావలి బురుజుమీద నిలుచుచున్నాను

రాత్రి అంతయు కావలి కాయుచున్నాను

9ఇదిగో జతజతలుగా రౌతుల దండు వచ్చుచున్నది అని చెప్పెను.

బబులోను కూలెను కూలెను

దాని దేవతల విగ్రహములన్నిటిని ఆయన నేలనుపడవేసియున్నాడు

ముక్కముక్కలుగా విరుగగొట్టియున్నాడు అని చెప్పుచు వచ్చెను.

10 నేను నూర్చిన నా ధాన్యమా,

నా కళ్లములో నూర్చ బడినవాడా, ఇశ్రాయేలు దేవుడును

సైన్యములకధిపతియునగు యెహోవావలన నేను వినిన సంగతి నీకు తెలియజెప్పియున్నాను.

**21:1 "సముద్రతీరముననున్న అడవిదేశము"** ఇది బహుశా వీటిని భాషాంతరము చేయుటకు చేసిన ప్రయత్నము కాబోలు (1) బబులోనుకు అష్షూరు పేరు (*Mat + Amil*, చూ. JB footnote) లేక (2) ''సముద్ర ప్రాంతము'' (*Mat tam-tim*), అనే అకాడీయుల బిరుదు కావచ్చు కాని ఇప్పుడు ఇది నాశనముకావించబడి ఉంది, కాబట్టి, ''భూమి'' అనే పదము ''అరణ్యము'' గా మారింది. Peshitta దీనిని ''సముద్ర ఎడారి'' వలె తర్జుమా చేసింది, ఇలా చేయడాన్ని బట్టి బహుశా ఇది టిగ్రీసు మరియు ఎఫ్రాటీసు నదీ ముఖాలను సూచించ ఉండచ్చు. TEV లో కేవలము ''బబులోను'' అని ఉంది. ''అరణ్యము'' (BDB 184) అనే పదము విస్తీర్ణమైన నిర్మానుష్య భూమిని సూచిస్తున్నది.

**21:1-2a** ఈ దైవోక్తి తాను పొందినప్పుడు యెషయా తన లోతైన భావోద్వేగాన్ని తెలియజేయడానికి ప్రయత్నించాడు.

1. దక్షిణదిక్కున సుడిగాలి విసరునట్లు. 1 వ. వచనము
2. అరణ్యమునుండి, 1 వ. వచనము
3. భీకర (BDB 431, KB 432, *Niphal* అసమాపక క్రియ) దేశమునుండి, 1 వ. వచనము
4. కఠినమైన (BDB 904) వాటిని చూపుచున్న దర్శనము, 2వ. వచనము

**21:2b** ఇది బబులోను యొక్క దండెత్తువానిని గురించి చెపుతున్నది (అది. అష్షూరు, చూ. 9 వ. వచనము).

1. ద్రోహము కలది ఎప్పటికీ ద్రోహంతో వ్యవహరిస్తుంది, BDB 93, KB 108 మీద విన్యాసము, రెండు *Qal* సకర్మక క్రియలు, 24:16; 33:1; యిర్మియా. 3:20; 5:11 (దీని NIV తర్జుమా ''విశ్వాసఘాతకుడు,'' REB, ''విశ్వాసఘాతకుడు,'' లేక NRSV, ''రాజద్రోహి'' చారిత్రాత్మకంగా బబులోను రాజు మెరోదాక్-బాలాదనుకు సరిగ్గా సరిపోతున్నది)
2. నాశనము చేయువాడు ఎప్పటికి నాశనం చేస్తాడు, BDB 994, KB 1418 మీద విన్యాసము, రెండు *Qal* సకర్మక అసమాపక క్రియలు, 16:4; 33:1; యిర్మియా 6:26

**21:2c** బబులోను మీద దాడి చేయడానికి దేవుడు రెండు ఉత్తర మెసొపొటేమీయ అధికారాలకు ఆదేశాలు ఇచ్చినాడు.

1. ''బయలుదేరుము'' (BDB 748, KB 828, *Qal* ప్రార్ధనార్ధకము) ఏలాము (BDB 743). ఇది చాలా ఆశ్చర్యకరంగా ఉంది ఎందుకంటే మునుపు ఏలాము అష్షూరు చెరనుండి విడిపింపుకు ఏలాము బబులోనుకు సహాయపడింది.
2. ''ముట్టడివేయుము'' (BDB 848, KB 1015, *Qal* ప్రార్ధనార్ధకము) మాద్యా (BDB 552). ఇది ఉత్తర యూఫ్రటీసు ప్రాంతములోని మరొక జాతి సమూహము.

ఇవి అష్షూరుకు మద్దతు పలకని దేశాల యుద్ధ ఏడ్పులుకాగల అవకాశముంది (అది., ఏలోము, మాద్యా, అని యూదుల విశ్లేషకుడు Ibn ఎజ్రా చెపుతున్నాడు). ఇది ఒకవేళ యెషయా కాలములోని బబులోను అని చెప్పబడితే ఎక్కువ అర్థాన్నిస్తుంది.

**21:2d** NASB లో ''అది చేసిన వేదనకంతటికి నేను ముగింపు పలుకుతాను'' అని ఉంది. MT లో ''దుఃఖానికంతటికి నేను ముగింపు పలుకుతాను'' (BDB 991, KB 1407, *Hiphil* పరిపూర్ణ క్రియ). NASB ''అది చేసిన'' అనే వచనము, MT లో లేదు. ఒకవేళ ఇది ఊహించబడినదైతే, ఈ వరుస క్రొత్త బబులోనుకు సరిగ్గా సరిపోతుందని చెప్పతప్పదు. అ తరువాత చెప్పబడిన సామ్రాజ్యానికి మరింత ఎక్కువ ప్రభావము ఉంది (అది., నెబుకద్నెజరు, చూ. దానియేలు 4).

మళ్ళీ, కొంతమంది (నాతో కలిపి) ఈ చివరి వరుసను బబులోనీయుల రాజు (మెరోదెకు-బాలాదను) లేక అష్షూరు/నెనెవె ''ఓడింపబడుతున్న'' దశగా నడిపించిన ఆయన దేవతలు (మార్దుకు) నుండి వచ్చిన వ్యాఖ్యల వలె చూశారు. ఈ అధ్యాయంలో అనేక మంది వక్తలు ఉన్నందున ఉద్దేశింపబడిన వక్త ఎవరో చెప్పడం కష్టము (ప్రవక్త, యెహోవా, బబులోను రాజు, అనేక మంది కాపాలాదారులు, తెలియజబడిన స్వరాలు).

**21:3-4** ఈ సందేశము వ్యక్తిగతంగా తన మీద ఎంత ప్రభావము చూపిందో ప్రవక్త వివరిస్తున్నాడు. దానియేలు కూడా యెహోవా యొక్క దర్శనాల వలన భౌతిక వ్యాకులమునకు గురియైయ్యాడు (చూ. దానియేలు 7:15,28; 8:27; 10:16-17).

1. నా నడుము బహు నొప్పిగా నున్నది
2. ప్రసవించు స్త్రీ వేదనవంటి వేదన నన్ను పట్టి యున్నది, చూ. 13:8; 26:17
3. బాధచేత నేను వినలేకుండ నున్నాను, చూ. 19:14 (అది., త్రాగుబోతుతనమునకు ఒక భాషీయము)
4. విభ్రాంతిచేత నేను చూడలేకుండ నున్నాను
5. నా గుండె తటతట కొట్టుకొనుచున్నది
6. మహా భయము నన్ను కలవరపరచుచున్నది
7. నా కిష్టమైన సంధ్యవేళ నాకు భీకరమాయెను (''సంధ్యవేళ'' బబులోను యొక్క ఓటమి ఒక బలమైన, ఎక్కువ విస్తరిస్తున్న అష్షూరుకు ఉద్దేశింపబడింది)

ఈ క్రియలన్ని సంపూర్ణ క్రియలు, పూర్తి పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఆయన ఎందుకు ఇంత వ్యధకు గురి అవుతున్నాడు? అష్షూరును ఆపడానికి ఎవరూ లేరు! అది వస్తున్నది!

**21:4** ఈ క్రియాపదాలన్ని 2a వచనము మీద విస్తరించబడ్డాయి (''ఒక కఠిన దర్శనము''). ఇది ఈ దేవోక్తికి యెషయా యొక్క ప్రతిస్పందనను తెలియజేస్తున్నది.

1. నా గుండె తటతట కొట్టుకొనుచున్నది, BDB 1073, KB 1766, *Qal* సంపూర్ణ క్రియ
2. మహా భయము నన్ను కలవరపరచుచున్నది, BDB 129, KB 147, *Piel* సంపూర్ణ క్రియ
3. నా కిష్టమైన సంధ్యవేళ నాకు భీకరమాయెను, BDB 962, KB 1321, *Qal* సంపూర్ణ క్రియ

ప్రశ్న ఏమిటంటే, ''బబులలోను పతనము విషయంలో యెషయా ఎందుకింత వ్యధకు లోనవుతున్నాడు?'' దీనికి బహుశా ఈ క్రింది కారణాలు కావచ్చు

1. ఘోరమైన హింస జరిగింది
2. బబులోను అష్షూరును కొంత అదుపులో ఉంచింది. ఇప్పుడు అష్షూరు తన భూబాగ విస్తరణ విషయంలో స్వేచ్ఛగా ఉంది (Exposition Bible Commentary, వా. 6, పే. 134 చూడుము).

**21:5** ఈ వచనానికి వరుసగా నాలుగు *Qal* భావరూపక సంపూర్ణాలు ఉన్నాయి (అవి ప్రార్థనార్థకాల వలె పనిచేస్తున్నాయి) మరియు తరువాత రెండు *Qal* ప్రార్థనార్థకాలు ఉన్నాయి.

1. భోజనపు బల్లను సిద్ధముచేయుట
2. తివాసీలు పరచుట (కింద ఇవ్వబడిన గమనికి చూడుము)
3. తినుట
4. త్రాగుట

ఇది ఒక విలాసవంతమైన విందును తెలియజేస్తున్నది. కొంతమంది విశ్లేషకులు దీనిని దానియేలు 5 వ. అధ్యాయాన్ని సూచిస్తునట్లు చూస్తున్నారు. అదే అయితే, ఈ అధ్యాయం ఆ తరువాత వచ్చిన క్రొత్త బబులోనును (అది., నెబకద్నెజరు) సూచిస్తున్నది.

విందు మధ్యలో సందేశకుడు వచ్చి వారిని మిలటరీ సిద్ధబాటుకు పిలిచాడు (''నాయకులు'' BDB 978).

1. లేచి, BDB 877, KB 1086, *Qal* ప్రార్థనార్థకము
2. కేడెములకు చమురు రాయండి, BDB 602, KB 643, *Qal* ప్రార్థనార్థకము. ప్రాచీన యోధులు వారి కేడెములను చర్మపు ఒరలలో ఉంచేవారు కాబట్టి అగ్ని బాణాలు సున్నిత చర్మములలోకి పోయి, మంటలు ఆరిపోయేవి, చూ. 2 సమూ. 1:21.

▣

**NASB, NJB** **''వస్త్రము పరచుము''**

**NKJV, Peshitta** **''బురుజు మీద కాపలావానిని ఉంచుట**

**NRSV, TEV**
**REB** **''తివాచీలు పరచుడి''**

**JB** **''దానిని వస్త్రముతో కప్పుము''**

ఈ వచనము నామవాచకాలతో కూడి ఉంది మరియు క్రియామూలపదానికి చాలా దగ్గరసంబంధము కలిగి ఉంది.

1. నామవాచకము, צָפִית (BDB 860 II) ఇక్కడ మాత్రమే ఉంది, కొంతమంది పండితులు దీనిని ''తివాచీ'' వలె చూడగా మరి కొందరు ''కాపలాదారుడు'' (BDB 859, מִצְפֶּה) వలె చూశారు.
2. క్రియాపదము, צָפָה (BDB 860 II, భావరూపక సంపూర్ణము), అర్థము ''ఉంచుట'' లేక ''పైన ఉంచుట''

ANE ప్రజలు దిండులను ఉంచుకొని క్రింద కూర్చుంటారు కనుక ఇది ఈ రకమైన కూర్చొనడం/తినడం సిద్ధబాటును సూచిస్తున్నది (అది. తివాచీలు పరచుట,'' NIDOTTE, వా. 3, పే. 832).

**21:6** గమనించండి, ప్రవక్త యెహోవా మాటల్ని ప్రసారం చేస్తున్నాడు.

1. వెళ్ళుము, BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము
2. కావలివానిని నియమింపుము, BDB 763, KB 840, *Hiphil* ప్రార్థనార్థకము (''కావలివాడు,'' అసలు అర్థము, కాపలాకాయువాడు,'' BDB 859, KB 1044, *Piel* అసమాపక క్రియ)
3. తెలియజేయాలి, BDB 616, KB 665, *Hiphil* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది.

**21:7** ఆయన ఒక ప్రత్యేకమైన మిలటరీ నిర్మాణాన్ని గమనించడానికి ఆదేశింపబడి ఉన్నాడు

1. జతజతలుగా వచ్చు రౌతులును
2. వరుసలుగా వచ్చు గాడిదలును
3. వరుసలుగావచ్చు ఒంటెలును

''రౌతులు'' (BDB 935) అనే పదము రెండు గుఱ్ఱాలతో లాగబడుతున్న రధాలని అర్థం చేసికోవాలి (NKJV, Peshitta). #2 మరియు #3 కొరకు, ఇది కూడా రౌతుల కొరకు ఉద్దేశింపబడినవే (చూ. NRSV, LXX)

ఇలాంటి రకమైన మిలటరీ సంసిద్ధత మరియు నిర్మాణము చూసినప్పుడు, వెంటనే ఆయన తెలియపర్చాలి (''జాగ్రత్త' BDB 904' అనేది రెండుసార్లు ఉపయోగింపబడింది). అష్షూరు వస్తూ ఉన్నది!

**21:8** బురుజు మీద ఉన్న కాపలావాడు ఒక పెద్ద సైనికదళం (అది., సింహము వలె)ను ఈ విధంగా ప్రకటించాలి, ఇప్పటికి వాడు ఏమి చూడలేదు.

MT కష్టంగా ఉంది మరియు DDS నుండి వచ్చిన హెబ్రీ చేతివ్రాతలు కాపలావాడు సింహము వలె అరిచాడు అని దీన్ని వ్రాశాయి, గూఢమైన హెబ్రీ పాఠ్యాన్ని అర్థం చేసికొనుటకు ఇదే సరైన ఎన్నికగా ఉంది.

ఏది ఏమైనా, ''సింహము'' אריה (BDB 71) అనేది ''చూడడం'' ראה (BDB 906) అనేదానికి బదులు ఒక ఎత్తివ్రాసిన వాని పొరపాటు అని చూడడానికి అవకాశం ఉంది, కాబట్టి తర్జుమా ఇలా ఉండాలి, ''అప్పుడు కాపలావానిని చూసిన వాడు'' (కావలివాడు) బిగ్గరగా అరవాలి.

**21:9** అకస్మాత్తుగా మిలటరీ వ్యూహం మరియు సన్నాహం దృష్టిలోనికి వచ్చింది! పాలస్తీనాలో దీని ప్రత్యక్షత మునుపు బబులోను పట్టణము యొక్క పట్టుబడడాన్ని తెలియజేసింది. ఈ లోబడుట ఒక క్రియను రెట్టింపుచేయుటను బట్టి తెలియపర్చబడింది (BDB 656, KB 709, *Qal* సంపూర్ణ క్రియలు), యెషయాలో ఇది సర్వసాధరణం. బబులోను అనేక సార్లు అనేక మంది అష్షూరీయుల రాజులకు చేజిక్కింది.

దాని విగ్రహాలు (చూ. 46-47 అధ్యాయాలు) చెదరిపోయాయి (BDB 990, KB 1402, *Piel* సంపూర్ణము) అని ఉదహరించుట వలన దాని పూర్తి నాశనం తెలియపర్చబడింది. బబులోను ఓడిపోవుటతో మరియు ఎలాము, మాద్యా చురుకుగా లేకపోవడంతో, అష్షూరు తన రాజ్య విస్తరణ వాంఛను మళ్ళీ పునఃప్రారంభించింది!

**21:10** ప్రవక్త అణగద్రొక్కబడుతున్న నిబంధన ప్రజలతో వారి దేవుడు (అది., సైన్యములకధిపతియగు యెహోవా,'' ''ఇశ్రాయేలు దేవుడు'') క్రియ చేస్తున్నాడు అని చెప్పాడు, అయితే ఎలా?

1. బబులోని యొక్క పతనము వారికి విజయం కాదు కాని అష్షూరు వస్తున్నదనుటకు ఒక ఖచ్చితమైన వాగ్దానం.
2. ప్రవక్త ఏ బబులోను గురించి చెపుతున్నాడు? అనేది ప్రశ్న
    a. ఇశ్రాయేలు కాలములోని మెరోదకు-బాలాదాను యొక్క బబులోను
    b. ఇశ్రాయేలు మరియు యిర్మియా కాలములోని నెబుకద్నేజరు యొక్క క్రొత్త బబులోను

ముందుగా తెలియజేస్తున్న ప్రవచనములోని ఒకదాని వాస్తవికత కాదు సమస్య, కాని చారిత్రాత్మక సన్నివేశము సమస్య అయి ఉంది!

ఈ వచనాన్ని మరోవిధంగా వ్యాఖ్యానించడానికి ఒక గమనిక. అష్షూరు నాశనము చేయబోయే వారుగా చెప్పబడిన వారు బబులోనీయులు. మునుపు యెహోవా మోయాబు యొక్క పతనము (చూ. 15:5; 16:11) మరియు బాధింపబడుతున్న ఐగుప్తీయుల ప్రార్థనలను విన్నాడు (చూ. 19:20).

▣ **''నా కళ్లములో నూర్చ బడినవాడా''** ఇది ''నా కళ్ళములో నూర్చబడిన కుమారుడు'' అనే హెబ్రీ భాషీయము. యెషయాలో హెబ్రీ పదము ''కుమారుడు'' అనే దానికి భాషాంతరములో అనేక ప్రయోగాలు ఉన్నాయి.

1. బలిష్టుడైన కుమారుడు, 5:1
2. వేకువ కుమారుడు, 14:12
3. జ్ఞానముగల కుమారుడు, 19:11
4. మనుష్యకుమారుడు, 56:2
5. పరదేశస్తుడైన కుమారుడు, 56:6

**NASB (సవరించబడిన) వాక్యము: 21:11-12**

**11దూమానుగూర్చిన దేవోక్తి**
**కావలివాడా, రాత్రి యెంత వేళైనది?**
**కావలివాడా, రాత్రి యెంత వేళైనది?**
**అని యొకడు శేయీరులోనుండి కేకలు వేసి నన్ను అడుగుచున్నాడు**
**12కావలివాడు ఉదయమునగును రాత్రియునగును**
**మీరు విచారింపగోరినయెడల విచారించుడి**
**మరల రండి అనుచున్నాడు.**

**21:11** ఒక క్రొత్త సందేశము ప్రారంభమవుతున్నది (అది., ''దేవోక్తి'' అనే సాహిత్యపరమైన ప్రయోగము). MT లో ''దూమా'' (BDB 189) అని ఉంది. ఇది ''మౌనము'' (BDB 189) అనే పదము మీద ఉన్న హెబ్రీ పదవిన్యాసము. ఏదోము మౌనముగా ఉండబోతుంది. LXX లో ''ఇదుమియా'' అని ఉంది. ఏదోము అష్షూరుకు విరోధంగా చేసుకొన్న పొత్తులో ఒక భాగము, ఫిలిష్తియా వలె. క్రీ. పూ. 711లో అన్ని కూడా సర్గోను II యొక్క సైన్యముచే అణగద్రొక్కబడ్డాయి.

▣ **''శేయీరు''** ఇది (BDB 973) ఏదోము యొక్క భూభాగాన్ని సూచించగలదు (చూ. ఆది. 32:3; 36:30; సంఖ్యా. 24:18; ద్వితీ. 2:4,8, 12,22,29; న్యాయా. 5:4).

**21:11c-12** ఇది అనేక ప్రార్థనార్థకాలతో కలిసి ఉన్న ఒక నిగూఢమైన చరణము. 6 మరియు 8 వచనాలలో ఉన్నదాని వలె, బురుజు మీద ఉన్న కావలివాడు ఒక తెలియని స్వరముచేత రాత్రి సమయమును గురించి (రెండుసార్లు) అడగబడుతున్నాడు. దీనికి ఇచ్చిన సమాధానం కూడా వింతగా ఉంది.

1. ఉదయము వచ్చును
2. అయితే రాత్రి కూడా వచ్చును
3. మళ్ళీ అడుగుము
4. మళ్ళీ అడుగుము

బహుశా దీని అర్థము, ''ఇవన్నీ ఎప్పుడు జరుగుతాయి?''

**NASB (సవరించబడిన) వాక్యము: 21:13-15**

**[13]అరేబియాను గూర్చిన దేవోక్తి**
**దెదానీయులైన సార్థవాహులారా,**
**సాయంకాలమున మీరు అరబి యెడారిలో దిగవలెను.**
**[14]తేమాదేశనివాసులారా,**
**దప్పిగొన్న వారికి నీళ్లు తెండి**
**పారిపోవుచున్న వారికి ఎదురుగా ఆహారము తీసికొని రండి**
**[15]ఖడ్గ భయముచేతను దూసిన ఖడ్గ భయము చేతను**
**ఎక్కు పెట్టబడిన ధనుస్సుల భయముచేతను**
**క్రూరయుద్ధ భయముచేతను వారు పారిపోవు చున్నారు**

**21:13** అరేబియాకు ఒక క్రొత్త సందేశము ఉంది (''దేవోక్తి'' అనే సాహిత్య సంక్రమణ గుర్తు యొక్క ప్రయోగము). శత్రువు ఎవరో చెప్పడం కష్టము.

1. అష్షూరు (దాడి)
2. కేదారు (పోరయుద్ధము)

''దూమా'' (11 వ. వచనము) మరియు సేయీరు (11 వ. వచనము) రెండూ కూడా అరేబియాలో లేక దగ్గర పేర్లుగా ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

▣ **''ఎడారి''** యెషయా తరచూ ''అరణ్యము'' యొక్క ఊహాభావాన్ని ఉపయోగిస్తున్నాడు. ఈ పదము (BDB 420) నకు ఈ కింది అర్థాలు ఉన్నాయి

1. అరణ్యము
2. దట్టమైన చెట్ల పొదలు

అరేబియా ఒక ఎడారి కనుక రెండవది సరిగా సరిపోతుంది. ఇది దట్టమైన చెట్లతో ఉన్న కొండచరియను సూచించవచ్చు, ఇక్కడ జంతువులు దాగు కొంటాయి. ఇప్పుడు పారిపోయిన వారు, శరణార్థులు, వర్తకుల బాటసారులు (అది., షేబాతో కలసి ఉన్న బోడోయిను ప్రజలైన దేడానీయులు) మిలటరీ దాడుల (చూ. 15వ. వచనము) నుండి దాగు కొంటున్నారు. వారు సహజంగా వాడుకొనే దారులు మరియు విశ్రాంతి స్థలాలు ఉపయోగించలేరు.

**21:14** అరబ్బులు వారి కోసం వారితోపాటు నీరు మరియు ఆహారములను తీసికొని పోవాలని ఆదేశింపబడుతున్నారు (BDB 87, KB 102, *Hiphil* ప్రార్థనార్థకము).

▣ **''తేమా''** ఇది చంద్ర దేవతను ఆరాధించే ప్రధాన ఉత్తర పట్టణము లేక స్థానమై ఉంది. 3:18 లోని ప్రత్యేక అంశము: చంద్రఆరాధన చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 21:16-17**

**[16]ప్రభువు నాకీలాగు సెలవిచ్చియున్నాడుకూలి వారు ఎంచునట్లుగా ఒక యేడాదిలోగానే కేదారు ప్రభావమంతయు నశించిపోవును. [17]కేదారీయుల బలాఢ్యుల విలుకాండ్లలో శేషించు వారు కొద్దివారగుదురు. ఈలాగు జరుగునని ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు.**

**21:16 "ఒక యేడాదిలోగానే . . .నశించిపోవును"** ఇదే ప్రత్యేకించి చెప్పబడిన కాలము యొక్క భాషీయము మునుపు యెషయా 16:14 లో కనుగొనగలము.

▣ **"కేదారు"** ఇది అరేబియాలోని మరొక పెద్ద పట్టణము. ఇది, మరియు సూచనగా అరేబియా సైన్యమంతా, ఓడింపబడుతుంది. క్రీ. పూ. 715 లో సర్గోను II ఈ ప్రాంతం మీద దాడి చేశాడు.

మళ్ళీ, సిద్ధాంతపరమైన వచనము ''ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చియున్నాడు'' అనే పదము ఉపయోగింపబడింది. ANE సంఘటనలన్నిటిని నడిపించి ప్రాచీన సైన్యపు శక్తులు కావు కాని, ఇశ్రాయేలీయుల దేవుడే! ఇదే ఏకదేవత్వము యొక్క ప్రత్యేకత.

# యెషయా 22

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దర్శనపులోయ | యెరూషలేముకు విరోధంగా ప్రకటన | నాశనము కాబోతున్నట్లు యెరూషలేముకు హెచ్చరిక | యెరూషలేమును గురించి సందేశము | యెరూషలేములోని ఆనందానికి విరోధంగా |
| 22:1-11 (1-11) | 22:1-7 (1b-4) | 22:1a | 22:1a | 22:1-4 (1-4) |
| | | 22:1b-4 (1b-4) | 22:1b-2a | |
| | | | 22:2b-5 | |
| | (5-7) | 22:5-8a (5-8a) | | 22:5-11 (5-11) |
| | | | 22:6-8a | |
| | 22:8-11 (8-11) | 22:8b-11 | 22:8b-11 | ) |
| 22:12-14 (12-14) | 22:12-14 (12) (13) (14) | 22:12-14 (12-14) | 22:12-13 | 22:12-14 (12-14) |
| | | | 22:14 | |
| | షెబ్నా మీద తీర్పు | | షబ్నాకు హెచ్చరిక | షబ్నాకు విరోధంగా |
| 22:15-25 (15-23) | 22:15-19 (15b-19) | 22:15-19 | 22:15-19 | 22:15-23 (15-23) |
| | 22:20-25 (20-23) | 22:20-25 | 22:20-23 | |
| | | | 2:24-25 | 22:24-25 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

**పదము మరియు పదబంధాల అధ్యయనం**

**NASB (సవరించబడిన) వాక్యము: 22:1-11**

1 దర్శనపులోయను గూర్చిన దేవోక్తి

2 ఏమివచ్చి నీలోనివారందరు మేడలమీది కెక్కి యున్నారు?

అల్లరితో నిండి కేకలువేయు పురమా,

ఉల్లాసముతో బొబ్బలు పెట్టు దుర్గమా,

నీలో హతులైనవారు ఖడ్గముచేత హతముకాలేదు

యుద్ధములో వధింపబడలేదు.

3 నీ అధిపతులందరు కూడి పారిపోగా

విలుకాండ్లచేత కొట్టబడకుండ పట్టబడినవారైరి.

మీలో దొరికినవారందరు పట్టబడి దూరమునకు పారిపోయిరి

4 నేను సంతాపము కలిగి యేడ్చుచున్నాను

నాకు విముఖులై యుండుడి

నా జనమునకు కలిగిన నాశనమునుగూర్చి నన్ను ఓదార్చుటకు తీవరపడకుడి.

5 దర్శనపు లోయలో సైన్యములకధిపతియు ప్రభువు నగు యెహోవా

అల్లరిదినమొకటి నియమించి యున్నాడు

ఓటమి త్రొక్కుడు కలవరము ఆయన కలుగజేయును

ఆయన ప్రాకారములను పడగొట్టగా కొండవైపు ధ్వని  వినబడును.

6 ఏలాము యోధులను రథములను రౌతులను సమకూర్చి

అంబులపొదిని వహించియున్నది.

కీరు డాలు పై గవిసెన తీసెను

7 అందుచేత అందమైన నీ లోయలనిండ రథములున్నవి

గుఱ్ఱపురౌతులు గవినియొద్ద వ్యూహమేర్పరచుకొను చున్నారు.

8 అప్పుడు యూదానుండి ఆయన ముసుకు తీసివేసెను

ఆ దినమున నీవు అరణ్యగృహమందున్న ఆయుధములను కనిపెట్టితివి.

9 దావీదుపట్టణపు ప్రాకారము చాలామట్టుకు పడిపోయినదని తెలిసికొని

దిగువనున్న కోనేటి  నీళ్లను మీరు సమకూర్చితిరి.

10 యెరూషలేము యిండ్లను లెక్కపెట్టి

ప్రాకారమును  గట్టిచేయుటకు ఇండ్లను పడగొట్టితిరి

11 పాత కోనేటినీళ్లు నిలుచుటకు

ఆ రెండు గోడల మధ్యను చెరువు కట్టితిరి

అయినను దాని చేయించిన వానివైపు మీరు చూచిన

వారు కారు పూర్వకాలమున దాని నిర్మించినవానిని మీరు లక్ష్య పెట్టకపోతిరి.

**22:1 "దేవోక్తి"** ఇది యెహోవా నుండి జాతీయ/జాతి సమూహ దిశగా వచ్చిన ఒక క్రొత్త సందేశాన్నికి ఒక పాఠ్యభాగము యొక్క గుర్తు. ఆశ్చర్యకరంగా చుట్టుప్రక్కల ఉన్న అన్యదేశాల మీద యెహోవా యొక్క తీర్పు మధ్యలో ఆయన యూదాను ప్రస్తావించడం, బహుశా దీనికి కారణం దాని పాపము కావచ్చు, ఇది కూడా కేవలము ఒక *goim* (అన్యదేశము) లాగే ఉంది.

ఖచ్చితంగా ఈ సందేశాలు ప్రత్యేకించబడిన దాడులకు సంబంధినవై ఉండడానికి వీలుంది. వివిధ సంవత్సరాలలో, వివిధ సైన్యాలు మరియు దేశాలు గురి అయ్యాయి. అయితే ఒక ప్రత్యేకమైన చారిత్ర యొక్క పరిస్థితి అని చెప్పడానికి హెబ్రీ పద్యకావ్యము చాలా గజిబిజిగా ఉంటుంది. బహుశా ఆ తరువాత యెషయా సందేశాలకు, చారిత్రాత్మక సంఘటనలను కాక పదవిన్యాసములు లేక కీలక పదాలను ఆధారము చేసికొని కొన్ని కూర్పులు చేర్పులు జరిగి ఉన్న అవకాశముంది.

గుర్తుంచుకోండి, ప్రతి చరణములోని పూర్తి దేవోక్తి యొక్క ముఖ్య అంశము మరియు ప్రధాన సత్యము ప్రవక్త యొక్క (అది. యెహోవా) అర్థానికి ఒక సమీకరణ విధానమై ఉంది, అంతేగాని వివరణలన్నిటికి మరియు అరుదైన పదాల మీద ఎక్కువగా గురి ఉంచడానికి కాదు.

▣ **"దర్శనపులోయ"** 5b లో ఈ వచనము యొక్క ప్రయోగమును బట్టి, ఇది సైన్యములకధిపతియగు యెహోవా చేత పంపబడిన ''అల్లరి దినము''ను సూచిస్తున్నది (యాపేలు 3:14 గమనించుము).

ఆశ్చర్యరీతిగా JB ''దర్శనము'' ను ''హిన్నోము'' గా మార్చింది (చూ. యిర్మియా 7:31-34). LXX లో ''సీయోను లోయ'' అని ఉంది.

**22:1b-2b** ఇవి యెరూషలేములో ఆనందకాలము యొక్క వివరణలు

1. మేడల మీదకి ఎక్కి
2. అల్లరులతో నిండి
3. కేకలు వేయు పురమా
4. ఉల్లాసముతో బొబ్బలు పెట్టు దుర్గమా

JB (footnote) క్రీ. పూ. 705 లేక క్రీ. పూ. 713 లో అష్షూరు మీద హిజ్కియా యొక్క ప్రారంభ విజయాలకు సంబంధింపబడినదిగా ఊహించినది (Jewish Study Bible).

**22:2c-3d** చూడడానికి కొన్ని పట్టణాలు (అది., నాయకులు మరియు సైనికులు) దండెత్తువారి ముందరే పారిపోయినట్లుంది.

1. వారు పట్టబడిరి, కాని యుద్ధములో కాదు
2. వారి నాయకులు కూడా పారి పోయారు, కాని వారు కూడా పట్టబడ్డారు
3. పారిపోయినవారందరూ ప్రవాసములోనికి పంపబడ్డారు

ఈ పద్యభాగంలోని వరుసలను బట్టి చాలామంది ఈ అధ్యాయం క్రీ.పూ. 586 లో సిద్కియా పట్టణము నుండి పారిపోయి పట్టబడినప్పుడు (చూ. 2 రాజులు 25:4-6) నెబుకద్నెజరు బంధింపబడిన దానిని సూచిస్తున్నదని విశ్వసించారు, అయితే నేనైతే దీనిని అష్షూరు యొక్క దాడికి గురైన ఈ కింది వాటిని ఇది సూచిస్తున్నదని అనుకొంటున్నాను:

1. Tiglath-pileser III (యెషయా 7-12)
2. Shalmaneser V (చూ. 2 రాజులు 17)
3. Sennacherib (క్రీ. పూ. 705 మరియు 701, యెషయా 36-39; 2 రాజులు 18-19)

ఈ అధ్యాయం చూడడానికి ప్రత్యేకించి హిజ్కియా యొక్క పరిపాలనకు (క్రీ. పూ. 715-687) సంబంధించినట్లుగా కనిపిస్తున్నది. అయితే యెషయాలో తరచుగా జరుగుతున్నట్లు, ఈ దాడులు సంకీర్ణ దాడుల వలె చెప్పబడ్డాయి. ప్రాధమికంగా యెషయా మతసిద్ధాంతల విషయమై గురి కలిగి ఉండినాడు; చరిత్ర అనేది దేవుని, మానవుని, పాపము, రక్షణలను గురించి సత్యాలను గురించి చెప్పడానికి ఒక సేవకుని వలె ఉండినది.

**22:4** 21:3-4లో చేసినట్లు ప్రవక్త ఇక్కడ కూడా తనను గురించి తాను మాట్లాడుతున్నాడు

1. నాకు విముఖులై యుండుడి, BDB 1043, KB 1609, *Qal* ప్రార్థనార్థకము
2. నేను సంతాపము కలిగి యేడ్చుచున్నాను, BDB 600, KB 638, *Piel* ప్రార్థనార్థకము ఒక ఉద్బోధక భావముతో ఉపయోగింపబడింది.
3. నన్ను ఓదార్చుటకు తీవరపడకుడి, BDB 21, KB 23, *Hiphil* అసంపూర్ణ క్రియ ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది ("ఓదార్చుటకు," BDB 636, KB 688, *Piel* భావరూపక నిర్మాణము)

తన దుఃఖముతో ఏకాంతముగా వ్యవహరించడానికి ప్రవక్త తనను ఒంటరిగా ఉండాలని ఆశిస్తున్నాడు.

▣ **"నా జనములు (కుమార్తె)"** ప్రజలు లేక ఒక ప్రత్యేక జాతి తెగల సమూహానికి ఉపయోగించే ఒక భాషీయపదము (చూ. 1:8; 10:30, 32; 16:1; 23:10-12; 37:22; 47:1,5; 52:5; 62:11). ఇక్కడ ఇది యూదా నిబంధన ప్రజలను సూచిస్తున్నది (అది., ''సీయోను కుమార్తె'').

**22:5** ఈ వచనము యెహోవా యొక్క ''అల్లరి దినము'' ను గురించి తెలుపుతున్నది. ఇది 1-2 వచనాలకు కేవలము వ్యతిరేకముగా ఉంది.

1. బాధ, BDB 223, చూ. ద్వితీ. 28:20
2. లోబరుచుకొనుట, BDB 101, మూడుసార్లు మాత్రమే ఉపయోగింపబడింది, చూ. 18:2,7
3. గజిబిజి, BDB 100, రెండుసార్లు మాత్రమే ఉపయోగింపబడింది, చూ. మీకా 7:4
4. ప్రాకారములను పడగొట్టుట, קרר, BDB 903 II, KB 1148, *Pilpel* అసమాపక క్రియ (ఇక్కడ మాత్రమే ఉంది; కొంతమంది పండితులు దీనికి అరాబికు లేక యుగారిటిక్ మూలార్థము, ''అరచుట,'' ''చిటపటధ్వని,'' లేక ''శబ్దము చేయుట'' (KB 1128 I, קר) అనే మూలముల నుండి వచ్చిందని భావిస్తున్నారు.
5. కొండవైపు ధ్వని (క్రియాపదము లేదు)

▣ **"కొండవైపు"** నామవాచకము (BDB 249) ఏకవచనములో ఉంది మరియు ఇది బహుశా దేవాలయ కొండను సూచించవచ్చు (అది., యెహోవాకు మొఱ్ఱ పెట్టుట).

**22:6-7** ఈ వచనాలు దాడి యొక్క మిలటరీ అంశాలను వివరిస్తున్నాయి. ఏలాము మరియు కీరు (బహుశా మాద్యా , చూ. 21:2; 2 రాజులు 16:9) మెసొపొటేమియా యొక్క ఉత్తర ప్రాంతాలు కావచ్చు. అష్షూరీయుల సైన్యములో దాడికి గురి కాకుండునట్లు అవి కూలిసైన్యాలుగా మారాయి.

**22:6**

| | |
|---|---|
| **NASB** | **"కాల్బలము"** |
| **NKJV** | **"మనుష్యులు"** |
| **REB** | **"అరాము"** |

MT లో ''మనుష్యులు'' (אדם, BDB 9, 31:8 చూడుము, ఇక్కడ ''ఆదాము'' కూడా ఒక మిలటరీ భావంతో చెప్పబడ్డాడు) అని ఉంది, కాని సమాంతరత్వము కొరకు కొంతమంది దీనిని ''అరాము'', ארם గా మర్చారు. ఈ ד వర్సెస్ ר హెబ్రీలో ఉండే సర్వసాధారణ అస్పష్టత.

**22:8 "యూదానుండి ఆయన ముసుకు తీసివేసెను"** ''రక్షణ'' అనే ఈ పదానికి అర్థము ''ముసుగు'' (BDB 697). వారు ఆయన యందు నమ్మిక ఉంచలేదు (చూ. 11c,d వచనాలు) కాబట్టి ఆయన ఆయన తన కాపుదల ప్రత్యక్షతను తీసివేశాడు (అది., ఒక మేఘము, చూ. 4:5;

కీర్త. 105:39). ఇశ్రాయేలీయుల చరిత్ర యంతా ఇదే సమస్య. దేవుని ప్రజలు ఆయనను నమ్మ, విధేయించరు, అందుచేత అక్కడ పర్యావసానాలు ఉంటాయి! ద్వితీయోపదేశ కాండము యొక్క 27-28 శాపాలు వాటిని స్పష్టంగా చూపిస్తున్నాయి.

''రక్షణ'' వాస్తవంగా అజెకా కోటను సూచిస్తున్నది (Jewish Study Bible, footnote, పే. 825).

▣ **''ఆదినమున''** దేవుని యొక్క దర్శన దినమునకు ప్రవక్తలలో సహజంగా ఉపయోగించే బాషీయపదం ఇది (అది., 19:16,18, 19,21,23,24).

▣

**NASB** **''నీవు ఆధార పడితివి''**

**NKJV, NRSV** **''నీవు చూచితివి''**

**NJB** **''నీ చూపును అటువైపు త్రిప్పితివి''**

క్రియ (BDB 613, KB 661, *Hiphil* అసంపూర్ణ క్రియ) వారు యెహోవా యందు కాక వారి యుద్ధ ఆయుధాల మీద ఆధారపడిరని ఇది తెలియజేస్తున్నది.

▣ **''అరణ్యగృహమందున్న'' ఇది** యెరూషలేమందున్న యుద్ధ ఆయుధాల గది యొక్క పేరు (చూ. 1 రాజులు 7:2; 10:17).

**22:9** ఈ చారిత్రాత్మక వాతావరణము హిజ్కియా కాలము వలె కనిపిస్తున్నది. ఆయన ముట్టడులు జరిగే సమయంలో నీటి కోనేరులను (2 రాజులు 20:20) కట్టించాడు (చూ. 11; 7:3; నెహెమ్యా 3:16). అలాగే చూడడానికి హిజ్కియా క్రీ. పూ. 701 లో సన్హెరిబు రాకమునుపు యెరూషలేమును కాపాడడానికి చాలా భౌతిక సిద్ధబాట్లను చేసినట్లుంది, అయితే యెరూషలేమును కాపాడింది అవికావు, యెహోవా మరియు ఆయన గొప్ప సంకల్పమే యెరూషలేమును కాపాడింది (11వ. వచనము).

**22:10** ఈ వచనము యెరూషలేము ప్రాకారాలను ఒక ద్వంద్వ ప్రాకారాలుగా తెలియజెప్పుతున్నట్లుంది (అయితే దీనికి పురావస్తు నిర్ధారణ లేదు). ప్రజలు చాలామంది పట్టణానికి శరణార్థులుగా వచ్చిన వారు ఈ రెండు గోడల మధ్యలో వారి తాత్కాలిక ఇండ్లను కట్టుకొనేవారు. అయితే ఈ ఇండ్లు తొలిగించవలసి వచ్చేది (IVP, Bible Background Commentary, పే. 614 చూడుము).

ఈ పాఠ్యాభాగాన్ని అర్థము చేసికొనుటకు మరొక విధానము, కొన్ని ఇండ్లు ఈ రెండు గోడల మధ్య భాగాన్ని నింపడానికి కొట్టివేయబడ్డాయి. ఇలా చేయడం వలన డాడి పరికరాలు పట్టణ గోడకు కన్నము వేయడానికి కష్టమైంది.

ఇదే ప్రాంతము కొన్ని దిగువ స్థలాలలో నీటితో నింపబడేది (చూ. 11వ. వచనము). ఇది ఈ విధంగా అందజేయబడింది

1. బయట గోడకు రంధ్రము వేసే వారికి ఒక అడ్డు
2. అనేకమంది శరణార్థున్న పట్టణానికి మిగిలిన నీటి సరఫరా

**22:11 ''దాని చేయించిన వానివైపు మీరు చూచిన వారు కారు''** ఇది వాక్యానికి ఒక సిద్ధాంతపరమైన కీలకము. 8b వచనము యొక్క ఇదే క్రియ రెండుసార్లు చెప్పబడంది (ఇక్కడ ఒక *Hiphil* సంపూర్ణము, అసలు అర్థం ''చూచుట''). వారు వారి కోటగోడలు మరియు యుద్ధోపకరణాల మీద ఆధారపడ్డారు కాని వారి నిబంధన దేవుని మీద కాదు!

▣ **''దాని నిర్మించినవానిని మీరు లక్ష్య పెట్టకపోతిరి''** క్రియ (BDB 906, KB 1157) ఒక *Qal* సంపూర్ణ క్రియ అయి ఉంది. దేవుని ప్రజలు వారికి దేవుడు చేసిన ప్రత్యేక ప్రమాణాలను త్రోసిపుచ్చారు. యెషయా ఈ వాగ్దానాలను ఉద్ఘాటించి యెరూషలేము పడిపోదని నొక్కి చెప్పుతున్నాడు.

దేవుడు దానిని పడిపోకుండా చేయడానికి గల కారణము ఆయనకు తన ప్రజలపట్ల ఉన్న ప్రాముఖ్యమైన ఉద్దేశమే (అది., ''ప్రణాళిక,'' అ. అర్థము ''నిర్మాణము,'' BDB 427, KB 428, *Qal* అసమాపక క్రియ, చూ. 37:26; 46:11; యిర్మియా 18:11).

1. లోకానికి యెహోవాను గురించి తెలియజేయడానికి
2. దైవ సమాజానికి ఒక మాదిరిగా ఉండాలని
3. రాబోవు మెస్సయకు ఒక ఏర్పాటు కొరకు

**NASB (సవరించబడిన) వాక్యము: 22:12-14**

**[12]ఆ దినమున ఏడ్చుటకును అంగలార్చుటకును తలబోడి చేసికొనుటకును**
**గోనెపట్ట కట్టుకొనుటకును సైన్యములకధిపతియు ప్రభువునగు యెహోవా మిమ్మును పిలువగా**
**[13]రేపు చచ్చిపోదుము గనుక తిందము త్రాగుదము అని చెప్పి,**
**యెద్దలను వధించుచు గొఱ్ఱెలను కోయుచు**
**మాంసము తినుచు ద్రాక్షారసము త్రాగుచు మీరు**
**[14]సంతోషించి ఉత్సహించుదురు**
**కాగా ప్రభువును సైన్యముల కధిపతియునగు యెహోవా నాకు ప్రత్యక్షుడై**
**నాకు వినబడునట్లు ఇట్లనుచున్నాడు**
**మీరు మరణము కాకుండ ఈ మీ దోషమునకు ప్రాయశ్చిత్తము కలుగదని**
**ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ప్రమాణ పూర్వకముగా సెలవిచ్చుచున్నాడు.**

**22:12-14** ఇది ''ఆ దినమున'' అని ప్రారంభమవుతున్న మరొక చరణము.

12 వ. వచనము యెరూషలేమును సూచిస్తూ విలాప సంస్కృతుల యొక్క జాబితాను చేసింది (15:2-3 లోని ప్రత్యేక అంశము చూడుము)

1. ఏడ్చుట, BDB 113 (క్రియ లేదు)
2. అంగలార్చుట, BDB 704 (క్రియ లేదు)
3. తన బోడిచేసికొనుట, BDB 901 (క్రియ లేదు, గొరుగుకొనుట లేక పీకుకొనుట ద్వారా బోడిచేసికోవడం, చూ. ఎజ్రా 9:3; యోబు 1:20; యిర్మియా 7:29; 16:6; 41:5; 48:37; మీకా 1:16)
4. గోనెపట్ట చుట్టుకొనుట, BDB 291, KB 291, *Qal* భావరూపక నిర్మాణము

వీటికి బదులు యెరూషలేము ఏమి చేస్తున్నదో 13వ. వచనము వివరిస్తున్నది. వారు మారుమనస్సు మరియు ప్రార్ధనలతో యెహోవాను వెతకవలసింది పోయి వారు ఈ కింది వాటిలో చిక్కుకొని ఉన్నారు

1. సంతోషము, BDB 965
2. ఉత్సాహము, BDB 970
3. మామూలుగానే బలులు అర్పిస్తూ, రెండు *Qal* భావరూపక సంపూర్ణ క్రియలు (BDB 246, BDB 133)
4. సహవాస భోజనాలు చేయుచు, BDB 37, *Qal* భావరూపక సంపూర్ణ క్రియలు
5. ద్రాక్షారసము త్రాగుచు, BDB 1059 I, *Qal* భావరూపక సంపూర్ణ క్రియలు

**22:13d** జీవితము పట్ల వారి వైఖరి ఈ వరుస పద్యభాగంలో చెప్పబడింది. ఇది దానియేలు 5 వ. అధ్యాయంలోని బెల్షస్సరు యొక్క విందు విలాసము వలె ఉంది.

ఈ వైఖరి యెహోవాకు యెరూషలేము మరియు తన ప్రజల యెడల (చూ. 5:11-12) ఉన్న ప్రణాళికలను గురించి (BDB 427, KB 428, *Qal* క్రియ, చూ. 11d) వారు అర్థముకాలేదని తెలుపుతున్నది. సమాజ ఉద్దేశము మరియు నిరీక్షణల యొక్క గురి కాకుండా వారు సత్వర వ్యక్తిగత ప్రయోజనాల కొరకు వెతుకుతున్నారు! ఈ వాక్యము సంఘాలకు కూడా అవసరమై ఉన్న వాక్యము!!!

**22:14** యూదా ప్రజల యొక్క అవిశ్వాస్యత వారి మరణాలకు దారి తీసింది. యూదా మీదికి తీర్పు వచ్చింది. యెరూషలేము ఒకటే తప్పించబడింది, అయితే యూదా విధ్వంశం చేయబడుతుంది.

యూదా యెహోవా యొక్క ప్రత్యక్షకాలాన్ని (విమోచించడానికి) పోగొట్టుకొంది, కాబట్టి ఇప్పుడు వారు నాశనము చేయడానికి ఆయన ప్రత్యక్షతను అనుభవించవలసి వస్తున్నది!

▣ **"ఈ మీ దోషమునకు ప్రాయశ్చిత్తము కలుగదని"** ఏ పాపము? నేనైతే ఇది 11c,d లలోని దేవుని మీద ఆధారపడక పోవడం, నమ్మకపోవడం అనే అనుకొంటున్నాను.

**NASB (సవరించబడిన) వాక్యము: 22:15-25**

**15ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**
**గృహ నిర్వాహకుడైన షెబ్నా అను ఈ విచారణకర్తయొద్దకు పోయి అతనితో ఇట్లనుము**
**16ఇక్కడ నీ కేమి పని?**
**ఇక్కడ నీ కెవరున్నారు?**
**నీవిక్కడ సమాధిని తొలిపించుకొననేల?**
**ఎత్తయినస్థలమున సమాధిని తొలిపించుకొనుచున్నాడు**
**శిలలో తనకు నివాసము తొలిపించుకొనుచున్నాడు**
**17ఇదిగో బలాఢ్యుడొకని విసరివేయునట్లు యెహోవా నిన్ను వడిగా విసరివేయును**
**ఆయన నిన్ను గట్టిగా పట్టుకొనును**
**18ఆయన నిన్ను మడిచి యొకడు చెండు వేసినట్టు విశాలమైన దేశములోనికి నిన్ను విసరివేయును.**
**నీ యజమానుని ఇంటివారికి అవమానము తెచ్చిన వాడా,**
**అక్కడనే నీవు మృతిబొందెదవు**
**నీ ఘనమైన రథములు అక్కడనే పడియుండును**
**19నీ స్థితినుండి యెహోవానగు నేను నిన్ను తొలగించెదను**
**నీ ఉద్యోగమునుండి ఆయన నిన్ను త్రోసివేయును.**
**20ఆ దినమున నేను నా సేవకుడును హిల్కీయా కుమా రుడునగు ఎల్యాకీమును పిలిచి**
**21అతనికి నీ చొక్కాయిని తొడిగించి**
**నీ నడికట్టుచేత ఆతని బలపరచి**
**నీ అధికార మును అతనికిచ్చెదను;**
**అతడు యెరూషలేము నివాసుల కును**
**యూదా వంశస్థులకును తండ్రియగును.**
**22నేను దావీదు ఇంటితాళపు అధికారభారమును అతని భుజముమీద ఉంచెదను**
**అతడు తీయగా ఎవడును మూయజాలడు**

**అతడు మూయగా ఎవడును తీయజాలడు**

**[23]దిట్టమైనచోట మేకు కొట్టినట్టు నేను అతని స్థిర పరచెదను**

**అతడు తన పితరులకుటుంబమునకుమాన్యతగల సింహాసనముగా నుండును.**

**[24]గిన్నెలవంటి పాత్రలను బుడ్లవంటి సమస్తమైన చిన్న చెంబులను అనగా అతని పితరుల సంతాన సంబంధులగు పిల్లజల్ల లందరిని అతనిమీద వ్రేలాడించెదరు. [25]సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు సెల విచ్చుచున్నాడు ఆ దినమున దిట్టమైన చోట స్థిరపరచబడిన ఆ మేకు ఊడదీయబడి తెగవేయబడి పడును దానిమీదనున్న భారము నాశనమగును ఈలాగు జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.**

**22:15-19** ఇది రాజైన హిజ్కియా యొక్క కార్యనిర్వాహకుడు, షెబ్నా మీద యెహోవా యొక్క తీర్పును తెలియజేస్తున్నది. షెబ్నాను తీసివేసి ఆయన స్థానంలో ఎల్కాకీమును (చూ. 20-25 వచనాలు) నియమించడానికి గల కారణం తెలియదు, అయితే ఇది తీవ్రముగా ఉన్నది మరియు సందర్భాన్ని బట్టి చూస్తే ఇది ఒక ''స్వార్థబుద్ధిపరత్వము'' గా ఉంది.

షెబ్నా బహుశా 2 రాజులలోని ''షెబ్నాయు'' కావచ్చు, ఆయన ఎల్యాకీము యొక్క జాతికి సంబంధించిన వాడు.

**22:16** ఇవి షబ్నా యొక్క సేవక హక్కును నిలదీస్తున్న వరుస ప్రశ్నలు.

**22:17-19** పాపమునకు ఫలితాలు ఉంటాయి. ప్రత్యేకించి నాయకులు బాధ్యతవహించాలి. యెహోవా తీర్పుకు ఒక వ్యక్తిగత ప్రతినిధిగా చెప్పబడ్డాడు.

1. నిన్ను వడిగా విసరివేయుటకు, 17వ. వచనము, BDB 376, KB 373, *Pipel* అసమాపక క్రియ; మరియు నామవాచకము (BDB 376) కు సంబంధించినది, ''నిన్ను వడిగా విసరివేయును''
2. నిన్ను గట్టిగా పట్టుకొనుటకు, 17వ. వచనము, *Qal* PERFECT మరియు *Qal* BDB 742 II, KB 814 II యొక్క భావరూపక నిర్మాణము
3. ''నిన్ను మడిచి యొకడు చెండు వేసినట్టు విసరివేయును,'' 18వ. వచనము, *Qal* భావరూపక నిర్మాణము మరియు *Qal* ప్రార్థనార్థక క్రియ, అలాగే ఇదే మూలపదము యొక్క ఒక నామవాచకము (BDB 857, KB 1039)
4. ఒక భ్రష్టుడుగా పరదేశములో మరణించెదవు, 18c,d వచనాలు
5. ''నీ స్థితి నుండి నిన్ను తొలగించెదను'', 19 వ. వచనము, BDB 213, KB 239, *Qal* సంపూర్ణ క్రియ
6. ''నిన్ను త్రోసివేయుదును'', 19 వ. వచనము, BDB 248, KB 256, *Qal* అసంపూర్ణ క్రియ

#2 వ దానికి సంబంధించి ఒక అసక్తికరమైన సిద్ధాంతము ఒకటి ఉంది. NIDOTTE, వా. 3, పే. 380-381, మూలార్థము ''పేనును తీసివేసినట్లు'', పూర్తి నాశనానికి ఒక సాదృశ్యము (చూ. యిర్మియా 43:12).

**22:20-25** ఈ వచనాలు షెబ్నా తరువాత వస్తున్న ఎల్యాకీము యెహోవా ఏమి చేయబోతాడో తెలుపుతున్నాయి (చూ. II Kgs. 18:18, 26,37; 19:2; Isa. 22:20; 36:3,11,22; 37:2).

1. యెహోవా వానిని పిలువనంపించును, అ. అర్థము ''పిలుచుట,'' BDB 894, KB 1128, *Qal* సంపూర్ణ క్రియ
2. లోపలి వస్త్రములతో పాటు ఆయనకు యెహోవా బట్టలు తొడిగించును, 21 వ. వచనము, BDB 527, KB 519, *Hiphil* సంపూర్ణ క్రియ
3. యెహోవా నడుముకట్టు చేత ఆయనను బలపరచును, 21 వ. వచనము, #2 నుండి క్రియ తెలియజేయబడింది
4. యెహోవా నీ అధికారమును అతనికి ఇచ్చును, 21 వ. వచనము, BDB 304, KB 302, *Piel* అసంపూర్ణ క్రియ

5. యెహవా దావీదు ఇంటితాళపు అధికారభారమును అతని భుజముమీద ఉంచును, 22 వ. వచనము, BDB 678, KB 733, *Qal* సంపూర్ణ క్రియ
6. యెహోవా మేకు కొట్టినట్టు అతని స్థిర పరచెదను, 23వ. వచనము, BDB 1075, KB 1787, *Qal* సంపూర్ణ క్రియ

**22:21-23** ఆయన ఏమి చేయబోతాడో ఈ వచనాలు వివరిస్తున్నాయి

1. యెరూషలేము నివాసులకు ఆయన తండ్రి అగును
2. అతడు తీయగా ఎవడును మూయజాలడు అతడు మూయగా ఎవడును తీయజాలడు, 22 వ. వచనము
3. అతడు తన పితరులకుటుంబమునకు మాన్యతగల సింహాసనముగా నుండును, 23 వ. వచనము (చూ. 24వ. వచనము)

ఎల్యాకీము యొక్క ఈ వచనాలు ఒక విధంగా మెస్సయాకు సంబంధించి లేక చాయగా ఉన్నాయి. ఇదే చాయ మనము జకర్యాలో జరూబబేలు మరియు యెహోషువాలతో కూడా చూడగలము (చూ. జకర్యా 3-4).

**22:23 "స్థిరపరచబడిన"** కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము, ప్రత్యేకించి II., A., 1., b., (2).

ప్రత్యేక అంశము: పాతనిబంధన యందలి విశ్వాసము, నమ్మకము, ఆధారితము మరియు విశ్వసనీయత (Special Topic: Believe, Trust, Faith, and Faithfulness in the Old Testament )

### ప్రత్యేక అంశము: పాతనిబంధన యందలి విశ్వాసము, నమ్మకము, ఆధారితము మరియు విశ్వసనీయత

I. ప్రారంభ పలుకు

క్రొ.ని.లో ఈ సిద్ధాంతపరమైన ఈ అంశము యొక్క వాడకము చాలా ప్రాముఖ్యము అని చెప్పక తప్పదు. పా.ని. నిర్వచించనంత స్పష్టముగా ఇక్కడ చెప్పబడలేదు. ఇది అక్కడ ఉంది, కానీ కొన్ని ప్రత్యేకించబడిన కీలక వాక్యభాగాలు మరియు వ్యక్తులను గురించి చెప్పునప్పుడు మాత్రమే ప్రదర్శింపబడింది.

పా.ని. మిశ్రమాలు

A. వ్యక్తులు మరియు సమాజము
B. వ్యక్తిగత పోరాటము మరియు ఒడంబడిక విధేయత

విశ్వాసము వ్యక్తిగా పోరాటము మరియు అనుదిన జీవనశైలి! నిఘంటు రీతులలో (అది., పదముల అధ్యయనము) దీనిని వివరించుటకంటే ఒక వ్యక్తిగా దీనిని వివరించడము సులభము. ఈ వ్యక్తిగత కోణాలను ఈ క్రింది వారలో ఉదహరించవచ్చును.

A. అబ్రహాము మరియు ఆయన వంశము
B. దావీదు మరియు ఇశ్రాయేలీయులు

ఈ మనుష్యులు దేవుని కలిసికొని ఎదుర్కొని నందున వారి జీవితాలు శాశ్వతముగా మార్చబడ్డాయి (పరిపూర్ణ జీవితాలుగా కాదు కాని విశ్వాసములో కొనసాగారు). పరీక్ష బలహీనతలను తెలియజేసి, దేవుని కలవడమును బట్టి వారి విశ్వాసము బలపడింది, అయితే నమ్మకమైన సన్నిహిత సంబంధాలు పోను పోను కొనసాగుతూనే ఉండినవి. ఇది పరీక్ష మరియు శుభ్రత, అయితే వారి దైవభక్తి, జీవన శైలికి ఇది ఒక నిరంతర ఋజువు.

II. ప్రధాన మూల పదము యొక్క ఉపయోగము

A. אמן (BDB 52, KB 63)

1. క్రియాపదము

a. *Qal* కాండము – నిలబెట్టుటయు, పోషించుటకు (అది., 2 రాజులు 10:1,5; ఎస్తేరు 2:7, మతేతర

సిద్ధాంత ఉపయోగము)

b. *Niphal* కాండము – రూఢి పరచుటకు లేక స్థిరపరచుటకు, స్థాపిపించుటకు, నిర్ధారించుటకు, విశ్వాసముగా ఉండుటకు లేక విశ్వసనీయత

(1) మానవుని యొక్క, యెషయా 8:2; 53:1; యిర్మయా 40:14

(2) వస్తువు యొక్క, యెషయా 22:23

(3) దేవుని యొక్క, ద్వితీ. 7:9; యెషయా 49:7; యిర్మియా 42:5

c. *Hiphil* కాండము – స్థిరముగా నిలుచుటకు, విశ్వసించుటకు, నమ్ముటకు

(1) అబ్రహాము దేవునిని విశ్వసించాడు, ఆ.కా. 15:6

(2) ఐగుప్తులోని ఇశ్రాయేలీయులు విశ్వసించారు, నిర్గ. 4:31; 14:31 (ద్వితీ. 1:32లో తిరస్కరించబడింది)

(3) ఇశ్రాయేలీయులు దేవుడు మోషే ద్వారా మట్లాడిన దానిని నమ్మారు, నిర్గ. 19:9; కీర్త. 106; 12,24

(4) ఆహాజు దేవుని యందు నమ్మిక ఉంచలేదు, యెషయా 7:9

(5) ఎవరైతే దాని ఆయన యందు విశ్వసించారో, యెషయా 28:16

(6) దేవుని గురించిన సత్యాల విశ్వాసము, యెషయా 43:10-12

2. నామవాచకము (పుంలింగము) – విశ్వసనీయత (అడి., ద్వితీ. 32:20; యెషయా 25:1; 26:2)

3. క్రియావిశేషణము – నిజంగా, వాస్తవంగా, నేను సమ్మతిస్తున్నాను, అలాగే (చూ. ద్వితీ. 27:15-26; 1 రాజు. 1:36; 1 కొరింథీ. 16:36; యెషయా 65:16; యిర్మియా 11:5; 28:6). ఇది పా.ని.లో మరియు క్రొ.ని.లో వాడే ''ఆమెన్'' అనే సాహిత్య సంబంధి.

B. אמת (BDB 54, KB 68) స్త్రీలింగ నామవాచకము, దృఢత్వము, విశ్వసనీయత, సత్యము

1. మానవుని యొక్క, యెషయా 10:20; 42:3; 48:1

2. దేవుని యొక్క, నిర్గ. 34:6; కీర్త. 117:2; యెషయా 38:18,19; 61:8

3. సత్యము యొక్క, ద్వితీ. 32:4; 1 రాజు. 22:16; కీర్త. 33:4; 98:3; 100:5; 119:30; యిర్మియా 9:5; జకర్యా 8:16

C. אמונה (BDB 53, KB 62), దృఢత్వము, నిలకడ, విశ్వసనీయత

1. చేతులు యొక్క, నిర్గ. 17:12

2. కాలము యొక్క, యెషయా 33:6

3. మానవుల యొక్క, యిర్మియా 5:3; 7:28; 9:2

4. దేవుని యొక్క, కీర్త. 40:11; 88:12; 89:1,2,5,8; 119:138

III. ఈ పా.ని. భావము యొక్క పౌలు ఉపయోగము

A. పౌలు దమస్కు దారిలో యేసుతో కలయిక, యెహోవా అంటే తన క్రొత్త అర్ధానికి మరియు పా.ని. అర్ధానికి ఆధారమైంది (చూ. అ.కా. 9; 22; 26.).

B. తన క్రొత్త అవగాహనకు బలము నిచ్చే మూలపదము – ను ఉపయోగించిన రెండు కీలక పా.ని. పాఠ్య భాగాలను ఆయన పా.ని. నుండి కనుగొన్నాడు (אמן).

1. ఆ.కా. 15:6 - దేవుని ద్వారా ప్రారంభించిన అబ్రాము యొక్క దేవుని కలయిక (ఆదికాండము 12). ఇది ఒక

విశ్వాసానికి విదేయతపూర్వక జీవితాన్ని కలుగ జేసింది (ఆదికాండము 12-22). పౌలు దీనిని రోమా 4 మరియు గలతీ. 3లలో ఒక జాడగా చెప్పాడు.

2. యెషయా 28:16 - ఎవరైతే దీని యందు నమ్మిక ఉంచుతారో (అది., దేవుడు పరీక్ష చేసి, స్థిరముగా ఉంచిన మూలరాయి) ఎన్నటికీ

   a. రోమా 9:33, ''అవమానించబడడు'' లేక ''నిరాశపరచబడడు''

   b. రోమా 10:11, పైన ఇవ్వబడిన దానివలె

3. హెబ్రీ. 2:4 – ఎవరైతే విశ్వాసము గల దేవుని తెలిసికొన్నారో వారు విశ్వాసముగా జీవితాలను జీవించాలి (చూ. యిర్మీయా 7:28). పౌలు ఈ పాఠ్యమును రోమా 1:17 మరియు గలతీ. 3:11 లో ఉపయోగించాడు (హెబ్రీ. 10:38ని కూడా గమనించుము).

IV. పా.ని. భావము యొక్క పేతురు ఉపయోగము

A. పేతురు చేర్పులు

1. యెషయా 8:14 – 1 పేతురు 2:8 (అవరోధము)
2. యెషయా 28:16 – 1 పేతురు 2:6 (మూలరాయి)
3. కీర్త. 118:22 – 1 పేతురు 2:7 (తృణీకరించబడిన రాయి)

B. ఆయన ఇశ్రాయేలీయులను గురించి వివరించిన ప్రత్యేక భాష ''ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తైన ప్రజలునై'' ఈ క్రింది వాటినుండి తీసికొన్నాడు:

1. ద్వితీ. 10:15; యెషయా 43:21
2. యెషయా 61:6; 66:21
3. నిర్గ. 19:6; ద్వితీ. 7:6

మరియు దీనిని ఇప్పుడు క్రీస్తులో విశ్వాసముంచిన సంఘముల కొరకు ఉపయోగింపబడుతుంది.

V. భావము యొక్క యోహాను ఉపయోగము

A. దీని క్రొ.ని. ఉపయోగము

''విశ్వాసించడము'' అనే ఈ పదము గ్రీకు *pisteuō* పదము, ఇది ''విశ్వాసము,'' ''నమ్మకము'', లేక ''విశ్వసనీయత''గా కూడా తర్జుమా చేయబడింది. ఉదాహరణకు నామవాచకము యోహాను సువార్తలో కనిపించలేదు, అయితే క్రియ తరచూ ఉపయోగించబడింది. యోహాను 2:23-25లో నజరేయుడైన యేసును ఒక మెస్సయగా జనసమూహము నిజంగా నమ్మిందని చెప్పలేము. కేవలము బాహ్యానికే ''విశ్వాసము''ను ఉపయోగించిన ఇతర ఉదాహరణలు యోహాను 8:31-59 మరియు అ.కా. 8:13, 18:24. నిజమైన బైబిలు విశ్వాసము ప్రారంభ ప్రతిస్పందన కంటే ఎక్కువైనది. ఇది శిష్యరిక విధానమును అనుసరించాలి (చూ. మత్తయి 13:20-22,31-32).

B. విభక్తులతో దీని ఉపయోగము

1. *eis* అంటే ''లోపలికి'' అని అర్థము. ఈ ప్రత్యేక నిర్మాణము విశ్వాసులను యేసులో నమ్మకము/విశ్వాసము ఉంచడానికి ఉద్ఘాటిస్తున్నది.

   a. ఆయన నామములోనికి (యోహాను 1:12; 2:23; 3:18; 1 యోహాను 5:13)

   b. ఆయన లోనికి (యోహాను 2:11; 3:15,18; 4:39; 6:40; 7:5,31,39,48; 8:30; 9:36; 10:42; 11:45,48; 12:37,42; మత్తయి 18:6; అ.కా. 10:43; ఫిలిప్పీ. 1:29; 1 పేతురు 1:8).

c. నా లోనికి (యోహాను 6:35; 7:38; 11:25,26; 12:44,46; 14:1,12; 16:9; 17:20)

d. కుమారుని లోనికి (యోహాను 3:36; 9:35; 1 యోహాను 5:10)

e. యేసు లోనికి (యోహాను 12:11; అ.కా. 19:4; గలతీ. 2:16)

f. కాంతి లోనికి (యోహాను 12:36)

g. దేవుని లోనికి (యోహాను 14:1)

2. *ev* యోహాను 3:15; మార్కు 1:15; అ.కా. 5:14లో వలె ''లోపల'' అని అర్ధము

3. *epi* మత్తయి 27:42; అ.కా. 9:42; 11:17; 16:31; 22:19; రోమా 4:5,24; 9:33; 10:11; 1 తిమోతి 1:16; 1 పేతురు 2:6లో వలె ''లోపల'' లేక ''మీద'' అని అర్ధము.

4. గలతీ. 3:6; అ.కా. 18:8; 27:25; 1 యోహాను 3:23; 5:10 లో వలె విభక్తి లేని ఒక చతుర్థీ విభక్తి

5. *hoti*, దేనిని నమ్మాలి అనే విషయాన్ని తెలియజేసే ''దానిని నమ్ము'' అనే అర్థాన్ని ఇస్తున్నది

a. యేసు దేవుని పరిశుద్ధుడు (యోహాను 6:69)

b. యేసు ఉన్నవాడు అయిఉన్నాడు (యోహాను 8:24

c. యేసు తండ్రాలో ఉన్నాడు, తండ్రి యేసులో ఉన్నాడు (యోహాను 10:38)

d. యేసు ఒక మెస్సయ (యోహాను 11:27; 20:31)

e. యేసు దేవుని కుమారుడు (యోహాను 11:27; 20:31)

f. యేసు తండ్రి చేత పంపబడ్డాడు (యోహాను 11:42; 17:8,21)

g. యేసు తండ్రితో ఉన్నవాడు (యోహాను 14:10-11)

h. యేసు తండ్రి దగ్గరనుండి వచ్చాడు (యోహాను 16:27,30)

i. యేసు తండ్రి ఒడంబడిక పేరైన "నేనై ఉన్నాను" అన్న పేరుతో గుర్తించబడ్డాడు (యోహాను 8:24; 13:19)

j. మనము ఆయనతో నివసిస్తాము (రోమా 6:8)

k. యేసు మరణించి, తిరిగి లేచాడు (1 థెస్స. 4:14)

VI. ముగింపు

A. దైవ మాటలకు/వాగ్ధానాలకు మానవుని ప్రతిస్పంధనే బైబిలు పరమైన విశ్వాసము. ఎప్పుడు దేవుడే ప్రారంభిస్తాడు (అది., యోహానున 6:44,65) అయితే ఈ దైవ సంభాషణలో ఒక భాగముగా మానవులకు ప్రతిస్పంధించ వలసిన అవశ్యకత ఉంది (అది., ప్రత్యేక అంశము: నిబంధన చూడుము)

1. పశ్చాత్తాపము (ప్రత్యేక అంశము: పశ్చాత్తాపము చూడుము)

2. విశ్వాసము/నమ్మకము (ప్రత్యేక అంశాలు చూడుము)

3. విధేయత

4. ఓర్పు (ప్రత్యేక అంశము: ఓర్పు చూడుము)

B. బైబిలు సంబంధిత విశ్వాసము ఈ కింది విధంగా ఉంది

1. ఒక వ్యక్తిగత సంబంధము (ప్రారంభ విశ్వాసము)

2. బైబిలు సత్యము యొక్క ఒక ప్రమాణము (దేవుని బయలుపాటులో విశ్వాసము, అది., దేవుని వాక్యము)

3. ఆ విశ్వాసానికి ఒక క్రమమైన విధేయత కలిగిన ప్రత్యుత్తరము (అనుదిన విశ్వాసము)

బైబిలుపరమైన విశ్వాసము అనేది పరలోకానికి ఒక టిక్కట్టు కాదు కాని ఒక జీవితభీమా కాదు. ఇది ఒక వ్యక్తిగత సంబంధము. సృజించడానికి, దేవుని స్వరూపములో మానవుని చేయడానికి గల కారణము ఇదే (చూ. ఆ.కా. 1:26-27). ''సన్నిహిత సంబంధము'' సారాంశమై ఉంది. దేవుడు సహవాసమును కోరుకొంటున్నాడు గాని ఒక నిర్దేశితమైన మత సిద్ధాంత నిలకడను కాదు! అయితే పరిశుద్ధ దేవునితో సహవాసము కలిగి ఉండడానికి అది పిల్లలు ఒక కుటుంబ లక్షణాలను ప్రదర్శించాలని కోరుకొంటున్నది (పరిశుద్ధత, చూ. లేవీ. 19:2; మత్తయి 5:48; 1 పేతురు 1:15-16). పతనము (చూ. ఆదికాండము 3) సక్రమముగా ప్రతిస్పందిచే మన సామర్థ్యాన్ని పోగొట్టింది. కాబట్టి, దేవుడు మన తరుపున (చూ. యెహెజ్కేలు 36:27-38) ''క్రొత్త హృదయము'' మరియు ''క్రొత్త ఆత్మ'' కలుగజేశాడు. అవి మనలను విశ్వాసము మరియు పశ్చాత్తాపము ద్వారా తనతో సహవాసము మరియు విధేయించునట్లు చేస్తాయి!

ఇవ్వన్ని కూడా ప్రాముఖ్యము. ఈ మూడింటిని పాటించవలసి ఉంది. దేవుని యెరుగుట (హీబ్రూ మరియు గ్రీకు, రెండింటి భావాలు కూడా) మరియు మన జీవితాలలో ఆయన స్వభావలక్షణాలను ప్రతిబింబించుకొనుటే గురి. ఒకనాటికి పరలోకానికి వెళ్ళడము కాదు, ప్రతిరోజు క్రీస్తులాంటి స్వభావ లక్షణాలు కలిగి ఉండడమే గురి!

C. ఫలితము మానవ విశ్వసనీయత (క్రొ.ని.), ఇది దేవునితో సహవాసము కలిగి ఉండడానికి పునాది కాదు (పా.ని.): ఆయన విశ్వసనీయతతో మానవ విశ్వాసము: ఆయన నమ్మకత్వములో మానవుని నమ్మకము. క్రొ.ని. లోని రక్షణ కోణము యొక్క హృదయము మానవులు ప్రాధమికంగా స్పందించి, ఈ స్పందనను దేవుడు క్రీస్తులో ప్రదర్శించి ప్రారంభించిన కృప, కనికరాలలో నిత్యము కొనసాగించుటే. ఆయన ప్రేమించాడు, అయన పంపాడు, ఆయన అనుగ్రహించాడు; మనము విశ్వాసములో, విశ్వసనీయతలో ప్రత్యుత్తరము ఇవ్వాలి (చూ. ఎఫెసీ. 2:8-9 మరియు 10!

అవిశ్వాస ప్రపంచానికి విశ్వాసులైన ప్రజలు నమ్మకమైన దేవుని బయలు పరచి, వారిని ఆయన యందు వ్యక్తిగత విశ్వాసము లోనికి నడిపించాలసేదే ఆయన కోరిక.

Copyright © 2014 Bible Lessons International

**22:25** ఎల్యాకీము సయితము (అది., మేకు వలె స్థిరపరచబడినను) యెహోవా యొక్క పూర్త సహాయముండినను, రాబోవు తీర్పును ఆపలేడు.

1. మేకు ఊడిపోతుంది (BDB 559 I, KB 561, *Qal* అసంపూర్ణ క్రియ)
2. దానిమీది భారము ఊడతీయబడును (BDB 154, KB 180, *Niphal* సంపూర్ణ క్రియ)
3. దానిమీది భారము పడవేయబడును (BDB 656, KB 709, *Qal* సంపూర్ణ క్రియ)
4. దానిమీది భారము తెగదీయబడును (BDB 503, KB 500, *Niphal* సంపూర్ణ క్రియ)

యెహోవా సెలవిచ్చియున్నాడు, తీర్పు వస్తుంది (BDB 180, KB 210, *Piel* సంపూర్ణ క్రియ).

**22:25 ''మేకు''** ఇది (BDB 450) ఈ కింది వాటిని సూచించవచ్చు

1. షెబ్నా
2. ఎల్యాకీము
3. యూదా
4. యెరూషలేము
5. మెస్సయ

ఈ సందర్భానికి #1 లేక #2 సరిపోతాయి, కాని మిగిలినవి యెహోవాయొక్క భౌష్యత్తు ప్రణాళికలుగా ఉన్నాయి (చూ. 11 వ. వచనము).

# యెషయా 23

ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| తూరు యొక్క పతనము | తూరుకు విరోధంగా ప్రకటన | సీదోనును గురించి దేవోక్తి | ఫోనేషియాను గురించిన సందేశము | తూరుకు విరోధంగా |
| 23:1-7 (1-7) | 23:1-7 | 23:1-12 (1-7) | 23:1-3 | 23:1-14 (1b-4) |
| | (1) | | | |
| | (2-3) | | | |
| | (4-5) | | 23:4 | |
| | | | 23-5 | (5-6) |
| | (6-7) | | 23:6-9 | |
| | | | | (7-14) |
| 23:8-11 (8-11) | 23:8-14 (8-9) | (8-12) | | |
| | (10-12) | | 23:10-13 | |
| 23:12 (12) | | | | |
| 23:13-18 | (13) | 23:13-18 | | |
| (14) | (14) | (14) | 23:14 | |
| | 23:15-18 | | 23:15 | 23:15 |
| (16) | (16) | (16) | 23:16 (16) | 23:16 (16) |
| | | | 23:17-18 | 23:17-18 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఫొనేషియా యొక్క నాశనం యెహెజ్కేలు 26-28; ఆమోసు 1:9-10 లకు సమాంతరముగా ఉంది. తూరు (ఫొనేషియా యొక్క ముఖ్యపట్టణము) బలమైన మరియు సంపన్నమైన సముద్రతీరమునున్న దేశము, కాబట్టే వారు దీని విషయమై గర్విస్తూ, స్వ-ఆధారితంగా ఉంటారు.

B. ఇది ఇంత విస్తృతమైన సామ్రాజ్యమగుట చేతనే అనే దేశాలు మరియు భౌగోళికపరమైన ప్రాంతాలు దీని వ్యాపారము పోవుట చేత విలపించాయి.

1. తర్షీషు ఓడలు (అది., దక్షణ మధ్యదరా ప్రాంతము), 1,6,14 వచనాలు
2. సముద్రతీరవాసులు, 2,6, వచనాలు
3. సీదోను వర్తకులు (అది., రెండవ పెద్ద ఫొనేషియా పట్టణము), 2వ. వచనము
4. ఐగుప్తు, 3, 5 వచనాలు
5. కానాను, 11 వ. వచనము
6. కిత్తీము, 12 వ. వచనము

C. తూరు/ఫొనేషియాను సూచించిన ప్రార్ధనార్ధకాలు ఎన్ని ఉన్నవో గమనించండి.

1. అంగలార్చు, 1వ. వచనము, BDB 410, KB 413, *Hiphil* ప్రార్ధనార్ధకము, చూ. 13:6; 14:31; 15:2,3; 16:7 (రెండుసార్లు); 65:14
2. ఊరుకొని ఉండుట (అ. అర్ధము. ''కదలకుండా ఉండుట''), , 2 వ. వచనము, BDB 198, KB 226, *Qal* ప్రార్ధనార్ధకము
3. సిగ్గునొందుము, 4 వ. వచనము, BDB 101, KB 116, *Qal* ప్రార్ధనార్ధకము, చూ. 1:29; 19:9; 20:5; 24:23; 26:11; 29:22; 30:5; 37:27; 41:11; 42:17; 44:9,11; 45:16,17,24; 49:23; 50:7; 54:4; 65:13; 66:5; మీకా 3:7; 7:16
4. వెళ్ళుడి, 6వ. వచనము, BDB 716, KB 778, *Qal* ప్రార్ధనార్ధకము, చూ. 23:2
5. అంగలార్చుట, 6 వ. వచనము, #1 లాగానే
6. దానిమీద ప్రవహించుట (అ. అర్ధము, ''వెళ్ళుట''), 10 వ. వచనము, #4 లాగానే
7. లేచి, 12 వ. వచనము, BDB 877, KB 1086, *Qal* ప్రార్ధనార్ధకము
8. వెళ్ళుడి, 12 వ. వచనము, #4,6 లాగానే
9. అంగలార్చుట, 14 వ. వచనము, #1,5 లాగానే
10. నీ సితార తీసికొని, 16 వ. వచనము, BDB 542, KB 534, *Qal* ప్రార్ధనార్ధకము
11. పట్టణములో తిరుగులాడుము, 16 వ. వచనము, BDB 685, KB 738, *Qal* ప్రార్ధనార్ధకము
12. ఇంపుగా వాయించుము (అ. అర్ధము ''నాణ్యముగా వాయించుము''), 16వ. వచనము, BDB 405, KB 408, *Hiphil* ప్రార్ధనార్ధకము, చూ. 1 సమూ. 16:17; కీర్త. 33:3; యెహెజ్కేలు. 33:32
13. అనేక కీర్తనలు పాడుము, 16వ. వచనము, BDB 915, KB 1176, *Hiphil* ప్రార్ధనార్ధకము

D. యెషయా యొక్క పద్యాలను వ్యాఖ్యానించడానికి అనేక సార్లు వివరాలను మరియు ఉదాహరణలను అర్ధము చేసికోడానికి చారిత్రాత్మక సన్నివేశాలు సహాయంగా ఉంటాయి, అయితే ఈ పద్యాలు అనేక దాడులకు సరిపోతున్నట్లున్నాయి. యెషయా గ్రంధము తన జీవితమంతా కొన్ని భౌష్యత్తు కాలములతో కలిసి ఉన్న సందేశాల సేకరణ. అవి క్రమానుగుణంగా లేకుండా ఈ క్రింది వాటిని ఆధారము చేసికొని ఉన్నాయి

1. సంబంధిత పదాలు
2. సంబంధిత భౌగోళిక ప్రాంతాలు
3. పదవిన్యాసాలు
4. సిద్ధాంతాలు
5. మరి కొన్ని

పా.ని. లోని గ్రంథాలు ఎలా, ఎప్పుడు, లేక ఎవరి ద్వారా చివరికి కూర్చబడ్డాయో/సవరించబడ్డాయో ఆధునికులకు తెలియదు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 23:1-7**

**1తూరునుగూర్చిన దేవోక్తి**

**తర్షీషు ఓడలారా, అంగలార్చుడి**
**తూరు పాడైపోయెను ఇల్లయినను లేదు ప్రవేశమార్గమైనను లేదు**
**కిత్తీయుల దేశమునుండి ఆ సంగతి వారికి వెల్లడి చేయబడెను.**
**2సముద్రతీరవాసులారా, అంగలార్చుడి**
**సముద్రము దాటుచుండు సీదోను వర్తకులు**
**తమ సరకులతో నిన్ను నింపిరి.**
**3షీహోరు నది ధాన్యము నైలునది పంట సముద్రముమీద నీలోనికి తేబడుచుండెను**
**తూరువలన జనములకు లాభము వచ్చెను.**
**4సీదోనూ, సిగ్గుపడుము,**
**సముద్రము సముద్రదుర్గము  మాటలాడుచున్నది**
**నేను ప్రసవవేదనపడనిదానను పిల్లలు కననిదానను**
**యౌవ్వనస్థులను పోషింపనిదానను**
**కన్యకలను పెంచనిదానను.**
**5ఆ వర్తమానము ఐగుప్తీయులు విని**
**తూరును గూర్చి  మిక్కిలి దుఃఖింతురు.**
**6తర్షీషునకు వెళ్లుడి**
**సముద్రతీరవాసులారా, అంగలార్చుడి.**
**7నీకు సంతోషము కలుగజేసిన పట్టణమిదేనా?**
**ప్రాచీన  కాలముననుండిన పట్టణమిదేనా?**
**పరదేశనివాసము చేయుటకు దూరప్రయాణము చేసినదిదేనా?**

**23:1 "తర్షీషు ఓడలారా, అంగలార్చుడి"** ''అంగలార్చుట'' (ילל, BDB 410, KB 413, *Hiphil* ప్రార్థనార్థకము) గట్టిగా బొబ్బరిస్తూ ఏడ్వడాన్ని తెలియజేస్తున్నది. యెషయాలో ఇది చాలా పర్యాయాలు ఉపయోగింపబడింది (చూ. 13:6; 14:31; 15:2,3; 16:7 [రెండుసార్లు]; 23:1,6,14;

52:5; 65:14 మరియు 15:8 లో సంబంధిత పదము [הלל, రెండుసార్లు]). 15:2-3 లోని ప్రత్యేక అంశము: దుఃఖించే సాంప్రదాయాలు చూడుము.

ఇదే వచనము 14 వ. వచనములో కనిపిస్తున్నది, గమనించండి. తరచూ మళ్లీ చెప్పబడిన వచనము ఒక సాహిత్య భాగానికి గుర్తుగా ఉంటుంది, అయితే ఇక్కడ ఆ భావము సరిగా సరిపోదు.

తార్షీషు ఓడలు పెద్ద వాణిజ్య ధాన్యాల వాహనాలు, సహజంగా ఐగుప్తునుండి తీసికొని వస్తాయి. వర్తకులకు అవి ఒక జాతీయం వలె మారాయి (''ఫోనేషియా'' మరియు ''కానాను'' వారికి జరిగినట్లు).

▣ **"తార్షీషు"** ఈ స్థలము యొక్క పేరు (BDB 1077) ఈ కింది వాటిని సూచించవచ్చు

1. అట్లాంటికు వైపున దక్షణ స్పెయిన్ లోని ఒక పట్టణము, ఇది ఒక ఫొనేషీయుల కాలనీ వలె ఉండినది (అది., తార్తెసుస్, 7వ. వచనము)
2. దాదోనీము యొక్క దీవి (చూ. ఆ.కా. 10:4)
3. ఉత్తర ఆఫ్రికా కోస్తాలోని ఒక పట్టణము (కార్తేజు ఫోనేషియాలోని ఒక కాలనీ)
4. దూర నౌకాశ్రయమానికి ఒక సాదృశ్యము
5. ఒక రకమైన పెద్ద వాణిజ్య నౌక సముద్రములో వెళ్ళుట
6. ఒక సముద్రతీర శత్రు దేశము (చూ. 1 రాజులు 10:22)

▣ **"ఇల్లయినను లేదు ప్రవేశమార్గమైనను లేదు"** తూరు పట్టణానికి రెండు విభజనలు ఉన్నాయి.

1. ఇండ్లు మరియు అంగళ్ళు చాలావరకు కోస్తాలోని ముఖ్యభూమి మీద ఉన్నాయి (చూ. యెహో.19:29; 2 సమూ. 24:7)
2. అంతఃపురము, దేవాలయము, కోట కోస్తా ప్రక్కనే దీవిలో (నిజానికి రెండు దీవులు) ఉన్నాయి (చూ. యెహె. 27:32)

క్రీ. పూ. 332 లో అలెగ్జాండరు చక్రవర్తి వచ్చే వరకు ఇది అభేద్యంగా నిర్మాణముగా ఉండేది. ఆయన కోస్తా భాగాన్ని నాశనము చేసి వాటి శిధిలాలతో దీవి కోటకు కాలిబాటగా ఒక కట్టను వేశాడు (చూ. యెహె. 26:3-5).

తర్షీషు ఓడలకు వాటి సరుకులను దించడానికి లేక వేరొక ఓడలను కలసి సరుకులను వాటి స్థావరాలకు తీసికెళ్ళడానికి స్థలము ఉండేది కాదు.

''నౌకాశ్రయము'' కు పాఠ్యభాగ అంశపు సమస్య ఒకటి ఉన్నది. దీని అసలు అర్థము ''లోపలికి రా'' (NJB, "లోపలికి రావడానికి దారి లేదు," BDB 97, KB 112, *Qal* భావరూపక నిర్మాణము), ఇది ఒక నౌకాయానము లేక ఓడరేవును తెలియజేస్తున్నది.

ఇది 14 వ. వచనానికి సమాంతరముగా ఉంది, కాబట్టి NRSV దీనిని ''మీ కోట నాశనచేయబడింది కనుక'' అని తర్జుమా చేసింది.

▣ **"కుప్ర"** MT లో ''కిత్తిము'' (BDB 508) అని ఉంది, బహుశా ఇది కుప్ర దీవి మీద ''కిటియము'' అని పిలువబడే రోమీయ పట్టణము నుండి వచ్చి ఉంటుంది, ఇది వాస్తవానికి ఒక ఫొనేషియా కాలనీ (చూ. 7వ. వచనము).

కొంతమంది ఇక్కడున్నవారు యెలీషా కుమారులలో ఒకడైన యావాను జాతిగా గుర్తిస్తున్నారు (చూ. ఆది. 10:4; యెహె. 27:7).

**23:2 "నిమ్మళించుడి"** ఈ *Qal* ప్రార్థనార్థకము 1 వ. వచనములోని ''అంగలార్చు'' (BDB 198 I) కు సమాంతరముగా ఉంది. యూగారిటు మూలపదాన్ని ఆధారము చేసికొని ఇది వేరే మూలపదము (BDB 199 II) ''విలాపము'' (''అంగలార్చు,'' TEV; ''విలాపము,'' REB) ను ప్రతిబింబిస్తున్నదని ఊహాగానాలు ఉన్నాయి.

▣ **"సీదోను"** ఇది ఫొనేషియా లోని ఒక కొస్తా పట్టణము (చూ. ఆది. 10:19), తూరు ఉత్తర దిశగా దాదాపు ఇరువది ఐదు మైళ్ళ దూరంలో ఉంది. మొదటి ఇది ముఖ్యపట్టణంగా ఉండేది (చూ. యెహో. 13:4,6). దీనికి ఈ పేరు చూడడానికి కనాను పెద్ద కుమారుడు హాము నుండి వచ్చినట్లు కనిపిస్తున్నది (చూ. ఆది. 10:15). తూరు మరియు సీదోను క్రొ.ని. లో తరచూ జంటగా కనిపిస్తుంటాయి, ఇవి రెండు ఫొనేషియా దేశాన్ని సూచిస్తుంటాయి (చూ. మత్తయి. 11:21,22; 15:21; అ.కా. 12:20).

▣

**NASB, NRSV,**
**NJB** **"నీ సందేశకులు సముద్రము దాటియున్నారు"**

**NKJV** **"ఎవరైతే సముద్రమును దాటి యున్నారో వారు నింపబడి ఉన్నారు"**

**TEV** **"నీవు ప్రతినిధులను పంపితివి"**

**JB** **"ఎవరి వస్తువులైతే సముద్రము మీద ప్రయాణించాయో వారు"**

DDS నుండి వచ్చిన యెషయా చుట్టలను NASB అనుసరిస్తున్నది. MT లో "వారు నిన్ను నింపుటకు సముద్రము దాటిరి" (BDB 569, KB 583, *Piel* సంపూర్ణ క్రియ) అని ఉంది. "నీ వార్తావహులు" అనే పదము దీని రూపబేధములో, హెబ్రీ క్రియ "నింపుట" అను పదమునకు సమానముగా ఉంది.

1. క్రియ, מלאוך ("నింపుట", BDB 569, NKJV)
2. నామవాచకము,מלאכיך (వార్తావహుడు," BDB 521, NASB)

**23:3**
**NASB, JB** **"నైలునది పంట"**

**NKJV, NRSV,**
**REB** **"షీహోరు పంట"**

**NJB** **"కాలువ యొక్క పంట"**

**Peshitta** **"నది యొక్క పంటకోత"**

MT లో "షీహోరు పంట, నైలునది కోత" అని ఉంది. షీహోరు (BDB 1009) కు అర్థము "హోరసు యొక్క చెరువు" (KB 1477). ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నది

1. నైలు నది యొక్క తూర్పు కాలువ (BDB 1009)
2. నల్లని (BDB 1007 I) నీటి కాలువ
3. తూర్పు మైదాన ప్రాంతములోని ఒక సరస్సు

ఇది ఈ కింది వాటిలో వేరే విధంగా పలకబడింది

1. యెహో. 13:13; 1 దిన. 13:5, שיחור
2. యిర్మీయా 2:18, שחור
3. యెషయా 23:3, שחר

అయితే అన్ని కూడా ఐగుప్తులోని ఒకే ప్రాంతాన్ని సూచిస్తున్నాయి.

▣ **"జనములకు లాభము వచ్చెను"** యెహె. 27:3-23 చూడుము

23:4 "సిగ్గుపడుము" క్రియ (BDB 101, KB 116, *Qal* ప్రార్థనార్థకము) విగ్రహాల మీద దేవుని తీర్పు కొరకు ఉపయోగింపబడింది (చూ. యిర్మీయా 50:2). ఇక్కడ ఇది ఓడింపబడిన దేశాల అవమానాలను తెలియజేస్తున్నది (1:29; 19:9; 37:27; 41:11). ఒకవేళ ఈ దేశాలు

యెహోవా వైపుకు తిరిగితే ఇవి క్షమాపణ మరియు పునరుద్ధరణను పొందగలవు (చూ. 49:23); తన ప్రజల విషయంలో కూడా ఇది వాస్తవమే (చూ. 29:23; 45:17; 54:4).

▣ సీదోను మానవీకరణము చేయబడింది. NRSV footnotes దీనిని ''పాడుచేయబడిన సీదోను నావికుల (అది., యౌవ్వనస్థులు) లేని సముద్రము వలె దిగంబరముగా ఉంది'' అని చెపుతున్నది.

**23:7** ఇది తూరును వివరిస్తున్నది (చూ. 5 వ. వచనము)

1. ఆనందము కలుగజేసిన పట్టణము (అది., గర్వముతో కూడిన మరియు స్వ-సంతృప్తి, చూ. 22:2; 24:8; 32:13)
2. ప్రాచీన పట్టణము (అది., ప్రాచీనత్వములో వారికున్న గర్వకారణము0
3. పరదేశుల నివాస స్థలము (వారికున్న అంతర్జాతీయ గుర్తుంపు గర్వకారణము)

**NASB (సవరించబడిన) వాక్యము: 23:8-11**

**8దాని వర్తకులు రాజసమానులు దాని వ్యాపారులు భూనివాసులలో**
**ఘనులు కిరీటముల నిచ్చుచుండు తూరుకు ఈలాగు చేయ నెవడు ఉద్దేశించెను?**
**9సర్వసౌందర్య గర్వాతిశయమును అపవిత్రపరచుటకును భూమిమీదనున్న సర్వఘనులను అవమానపరచుటకును**
**సైన్యములకధిపతియగు యెహోవా ఈలాగు చేయ నుద్దేశించెను.**
**10తర్షీషుకుమారీ, నీ దేశమునకిక నడికట్టు లేకపోయెను**
**నైలునది ప్రవహించునట్లు దానిమీద ప్రవహించుము.**
**11ఆయన సముద్రముమీద తన చెయ్యి చాపెను**
**రాజ్యములను కంపింపజేసెను**
**కనానుకోటలను నశింపజేయుటకు యెహోవా దాని  గూర్చి ఆజ్ఞాపించెను.**

**23:8-12** ఈ చరణము ''ప్లాను చేసిన'' అనే క్రియా వాడకము ద్వారా ఐక్యపరచబడింది (అసలు అర్థము ''బుద్ధిపూర్వకంగా'' లేక ''ఉద్దేశింపబడిన,'' BDB 419, KB 421, *Qal* సంపూర్ణము, చూ. 8,9 వచనాలు; 14:24, 26, 27; 19:12,17). చరిత్ర వెనుక జరుగుతున్నది ఒక బుద్ధిపూర్వకమైనది – యెహోవా! ఈ లోక రాజ్యాలు వారి ప్రణాళికలు అవి చేసికొంటాయి (8 వ. వచనము) కాని దేవుని సృష్టి కూడా ఆయన ప్రణాళికలను కలిగి ఉంటాయి (9వ. వచనము).

23:8

**NASB, NRSV** **''కిరీటాలు బహూకరించువాడు''**

**NKJV, Peshitta** **''కిరీటముగల పట్టణము''**

**TEV** **''చక్రవర్తి సంబంధిత పట్టణము''**

**NJB** **''కిరీటాలు ఒసంగువాడు''**

**REB** **''బహూకరింపుల ద్వారా కిరీటాలుగల పట్టణము''**

క్రియ (BDB 742, KB 815, *Hiphil* అసమాపక క్రియ) కు అర్థము ''కిరీటము పెట్టుటకు.'' ఇది ఈ క్రింది వాటిని సూచించవచ్చు

1. కిరీటమును బహూకరించువాడు (NASB, NRSV, NJB, REB)
2. కిరీటమును ధరించువాడు (TEV, NKJV, Peshitta)

**23:10** తర్షీషు యొక్క ప్రత్యర్థి సముద్రతీర సాంమ్రాజ్యము ఫోనేషియా యొక్క నాశనమును బట్టి విస్తరించి, నింపబడడానికి ఆహ్వానింపబడినది.

దీనిని మరొక విధంగా అర్థము చేసికొనడానికి Septuagint లో ఒక వచనము ఉంది, '' ఇంక ఏ మాత్రము కార్తేజి నుండి ఓడలు రాకుండునట్లు; నీ భూమిని దున్నివేయుము''. ఇది ''నీ వాణిజ్యము పోయింది కనుక, తర్షీషు ప్రజలారా, నీ పొలములను దున్నుము,'' అని ఉన్న REB ని అనుసరించింది. నీ వ్యాపార దినములు పోయాయి, స్థిరపడి నీ సొంత భూమిలో వ్యవసాయము చేయుము.

**23:11 ''ఆయన సముద్రముమీద తన చెయ్యి చాపెను''** 14:26 లోని నోట్ చూడుము.

▣ **''రాజ్యములను కంపింపజేసెను''** క్రియ (BDB 919, KB 1182, *Hiphil* సంపూర్ణ క్రియ) అనేక సార్లు యెహోవా ''కంపింపజేయును'' అనే దానికి ఉపయోగింపబడింది.

1. పర్వతాలు, 5:25
2. ఆకాశాలు, 13:13
3. షియోలు, 14:9
4. సముద్రము, 23:11
5. స్వయాన యెహోవాయే, 28:21
6. ఎవరైతే నిర్భయముగా ఉన్నారో వారు, 32:10,11
7. దేశాలు, 64:2

మరియు 37:29 లో ఒకప్పుడు యెహోవాకు విరోధముగా ఉండిన యూదా.

▣ **''కనాను''** ఇది కనానీయుల కోస్తా లోని ఒకే ఒక మంచి కోట/నౌకాయానము వలె ఇది తూరును గాని లేక ఫోనేషియా యొక్క సముద్రతీర రాజ్యమును సూచిస్తున్నట్లు ఒక మార్గము వలె ఇది సూచిస్తుండవచ్చు.

**NASB (సవరించబడిన) వాక్యము: 23:12**

**12 మరియు ఆయన సీదోను కన్యకా, చెరపబడినదానా, నీకికను సంతోషముండదు**
**నీవు లేచి కిత్తీముకు దాటి పొమ్ము అక్కడనైనను నీకు నెమ్మది కలుగదు**

**23:12** ఈ అధ్యాయంలో ఫొనేషియా (NIV) దాని ''సీదోను'' అనే పాత ముఖ్యపట్టణ పేరుతో పిలువబడుతున్నది, ప్రస్తుత క్రొత్త ముఖ్యపట్టణము, ''తూరు''.

▣ **''నీవు లేచి కిత్తీముకు దాటి పొమ్ము అక్కడనైనను నీకు నెమ్మది కలుగదు''** కొంతమంది దీనిని ప్రత్యేకముగా సీదోను రాజు ''Lulli,'' ని సూచిస్తున్నట్లు చూస్తున్నారు, ఆయన క్రీ. పూ. 701 లో అష్షూరు సైన్యము నుండి కిత్తీముకు పారిపోయి వచ్చాడు. ఆయన అక్కడ చంపబడ్డాడు (JB footnote, పే. 1177). ఖచ్చితంగా ఇదే జరిగి ఉంటుంది, కాని ఇందులో స్పష్టత లేదు. హెబ్రీ పద్యకావ్యము అస్పష్టముగా ఉంటుంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 23:13-18**

**13 ఇదిగో కల్దీయుల దేశమును చూడుము వారికను జనముగా ఉండరు అష్షూరీయులు దానిని అడవిమృగములకు నివాసముగా చేసియున్నారు. వారు కోటలు కట్టించి దాని నగరులను పడగొట్టి యున్నారు.**

**[14]తర్షీషు ఓడలారా, అంగలార్చుడి,**

**మీ దుర్గము పాడై పోయెను.**

**[15]ఒక రాజు ఏలుబడిలో జరిగినట్లు తూరు ఆ దినమున డెబ్బది సంవత్సరములు మరవబడును డెబ్బది సంవత్సరములైన తరువాత వేశ్యల కీర్తనలో ఉన్నట్లు జరుగును, ఏమనగా**

**[16]మరవబడిన వేశ్యా, సితారాతీసికొని**

**పట్టణములో తిరుగులాడుము**

**నీవు జ్ఞాపకమునకు వచ్చునట్లు ఇంపుగా వాయించుము**

**అనేక కీర్తనలు పాడుము.**

**[17]డెబ్బది సంవత్సరముల అంతమున యెహోవా తూరును దర్శించును అది వేశ్యజీతమునకు మరల భూమిమీదనున్న సమస్త లోక రాజ్యములతో వ్యభిచారము చేయును. [18]వేశ్యజీతముగా ఉన్నదాని వర్తకలాభము యెహోవాకు ప్రతిష్ఠితమగును అది కూర్చబడదు ధననిధిలో వేయబడదు యెహోవా సన్నిధిని నివసించువారికి సంతుష్టి ఇచ్చు భోజనమునకును ప్రశస్త వస్త్రములకును ఆ పట్టణపు లాభము ఆధారముగా నుండును.**

**23:13 ''కల్దీయుల దేశము''** ఇది అష్షూరు చేత బబులోను నాశనమును (క్రొత్త బబులోను కాదు) సూచిస్తున్నట్లుంది (చూ. 13-14 అధ్యాయాలు). ప్రవక్తల గ్రంధాలలో రెండు ''బబులోనులు'' ప్రస్తావించబడ్డాయి.

1. టిగ్రీసు మరియు యుఫ్రాటీసు నదుల ముఖానికి దగ్గరగా ఉన్న చిన్న కొంత-స్వయంపాలిత ప్రాంతము, ఇది అష్షూరుకు విరోధంగా తిరుగుబాటు చేసి, దాడి చేయబడి, దాని ముఖ్యపట్టణము ''బబులోను'' సర్గోను II చేత నాశనము చేయబడింది (క్రీ. పూ. 722-705). ఆయన ''బబులోను రాజు'' అని పిలువబడే బబులోను సింహాసనమును అధిష్టించాడు. ఆ తరువాత ఇది బబులోను రాజులకు సూచించబడింది
   a. మెరోదకు-బాలదాను, క్రీ. పూ. 721-710 ఒకసారి 703-702 లో మరొక సారి పరిపాలించాడు (ఆయన క్రీ. పూ. 712 లో హిజ్కియా దగ్గరకు వార్తావహులను పంపాడు., చూ. 2 రాజులు. 20:12-21; యెషయా 39)
   b. షామాష్-షము-యుకిము, ఎసారుహద్దోను కుమారుడు, క్రీ. పూ. 681-669 మరియు అష్షూరుబనిపాల్ యొక్క ప్రత్యర్థి సహోదరుడు (క్రీ.పూ. 669-633), ఆయన అష్షూరుకు రాజు చేయబడ్డాడు
2. ఒక క్రొత్త (అది., క్రొత్త) బబులోను క్రీ.పూ. 626 లో నెబూకద్నెజరు II (క్రీ. పూ. 605-562) యొక్క తండ్రి నెబోపోలాసరు (క్రీ. పూ. 626-605) రావడంతో సన్నివేశానికి వచ్చింది. నెబోపోలాసరు క్రీ. పూ. 614 లో అష్షూరు (ఒక అష్షూరీయుల ముఖ్యపట్టణము) పతనానికి మరియు క్రీ. పూ. 612 లో నెనెవే (ప్రధానమైన అష్షూరీయుల ముఖ్యపట్టణము) ఒక పరికరంగా ఉండినాడు (అనుబంధము మూడు యొక్క ''మెసొపొటేమియా యొక్క బలము యొక్క క్లుప్త చారిత్రాత్మక సర్వే'' చూడుము)

▣ **''దానిని''** ఇది దేనిని సూచిస్తున్నది, కల్దీయుల ముఖ్యపట్టణము బబులోనునా లేక సీదోను/తూరునా? ఈ సందర్భములో ఇది క్రీ. శ. 710 లో సర్గోను II చేత నాశనము చేయబడిన బబులోను లేక క్రీ. పూ. 689 లో సన్నెచెరిబు సూచిస్తున్నది. చూడడానికి తూరు బబులోను వలె కనిపిస్తుంది. అష్షూరు, క్రొత్త బబులోను, అలెగ్జాండు చక్రవర్తి వస్తున్నారు!!!

▣ **''అడవిమృగములకు నివాసము''** ఈ పదము (BDB 850 II) ఒకరకమైన ఎడారి క్రూరమృగములను తెలియజేస్తున్నది. దీనికి దయ్యాల నివాసము వలె అని జతచేయబడిన శబ్దార్థము కూడా ఉంది (చూ. NIDOTTE, వా. 3, పే. 79, మరియు NEB, REB తర్జుమాలు).

**23:15 "డెబ్బది సంవత్సరములు"** కాల సూచన ఇక్కడ మరియు 17వ. వచనములో కనిపిస్తున్నది. చూడడానికి ఇది సంపూర్ణ కాలానికి ఒక ఛాయవలె ఉంది (7 x 10 నుండి, 11:12 లోని ప్రత్యేక అంశము: లేఖనాలలోని సాంకేతిక సంఖ్యలు చూడుము). లేఖనాలలో దీనికున్న కొన్ని ప్రయోగాలను గమనించండి.

1. ప్రతీకారము, ఆది. 4:24
2. అబ్రహాము జన్మించినప్పుడు తెరహు యొక్క వయసు, ఆది. 11:26
3. యాకోబు కుటుంబము నుండి డెబ్బది మంది ఐగుప్తుకు వెళ్ళారు, నిర్గ. 1:5
4. అరణ్య సంచార కాలంలో డెబ్బది మంది పెద్దలు, నిర్గ. 24:1,9; సంఖ్యా. 11:16,24,25 (ఇంకా యెహె. 8:11)
5. చంపబడిన అబిమెలాకు యొక్క సహోదురుల సంఖ్య, న్యాయా. 9:56
6. అనుకొనబడే బ్రతకగల కాలము, కీర్త. 90:10 (రెంటింపు అయితే దేవుని నుండి వచ్చిన ప్రత్యేక ఆశీర్వాదము, యోబు 42:16)
7. యెహోవా చంపిన తెగులు 70,000, 2 సమూ. 24:15; 1 దిన. 21:14
8. ఆహాబు యొక్క డెబ్బది మంది కుమారులు, 2 రాజులు 10:1,6,7
9. డెబ్బది సంవత్సరముల తీర్పు
    a. బబులోని లోని యూదా ప్రజలు, యిర్మీయా 25:11; దాని. 9:2; జకర్యా 7:5
    b. తూరు, యెషయా 23:15
10. యేసు డెబ్బది మందిని పంపాడు, లూకా 10:1,17
11. డెబ్బది (70) ఏడు (7) మార్లు క్షమించడం, మత్తయి 18:22

▣ **"ఒక రాజు ఏలుబడిలో జరిగినట్లు"** ఈ వచనము ఊహించిన ఒక ఏకచత్రాధిపతి యొక్క పరిపాలను సూచిస్తున్నది. ఒక మామూలు జీవితానికి డెబ్బది సంవత్సారాలు ఆయుష్షు, అయితే ఇక్కడ ఇది చాలాకాల పరిపాలనను సూచిస్తున్నది, ఇది బహుశా ఒక పూర్ణ సంఖ్య యొక్క సాంకేతిక ప్రవత్తిని తెలియజేస్తున్నది.

**23:17-18** తూరు యొక్క సంపద దేవుని పునరుద్ధరించబడిన ప్రజలకు ప్రవహిస్తుంది (18:7 మరియు 45:14 నోట్ కూడా, ఇవి కూడా ఇదే క్రియలను తెలుపుతున్నాయి). తూరు ఇశ్రాయేలు యొక్క సాక్ష్యానికి స్పందించదు, అన్యదేశముగానే ఉండిపోతుంది (అది., *Ba'al* ఆరాధన).

# యెషయా 24

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| భూమి మీద యెహోవా యొక్క తీర్పు | ఆసన్నమవుతున్న భూమి మీద తీర్పు అమలుచేయుట | ''యెషయా'' ఆవష్కరణము (24-27) విశ్వవ్యాప్తక తీర్పు | ప్రభువు భూమిని శిక్షించుతాడు | యెహోవా యొక్క తీర్పు |
| 24:1-6 | 24:1-13 (1-3) | 24:1-23 (1-3) | 24:1-3 | 24:1-6 (1-6) |
| | (4-6) | (4-13) | 24:4-13 | పాడైపోయిన పట్టణమును గురించిన కీర్తన |
| 24:7-23 (7-23) | (7-13) | | | 24:7-16a (7-16a) |
| | 24:14-20 (14-16) | (14-16) | 24:14-16a | కడపటి యుద్ధము |
| | | | 24:16b-20 | 24:16-23b (16-23b) |
| | (17-18) (19-20) | (17-20) | | |
| | 24:21-23 (21-23) | (21-23) | 24:21-23 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పూర్వరంగము యొక్క అధ్యయనం

A. యెషయా 24-27 ఒక అంత్యకాలమునకు సంబంధించిన ఒక సాహిత్య భాగమును రూపొందిస్తున్నది (అది., లోకము యొక్క తీర్పు). యెషయాలోని ఈ విశేష సాహిత్యప్రక్రియ (ఇది అంత్యకాల సాహిత్యరకము యొక్క పెంపొదలకు ఇది సాహిత్య వేదికను

అమర్చుతున్నది), ఇది దాదాపు ద్వితీయోపదేశకాండము 27-28 వలె, అంత్యకాల ఆశీర్వాదాలు మరియు తీర్పుల అల్లికలుగల ఒక విధానము. యెషయా 24 భూమి మీద దేవుని యొక్క సార్వజనీన తీర్పును గురించి మాట్లాడుతుండగా, 25వ. అధ్యాయం సీయోను పునరుద్ధరణను బట్టి లోకమంతా ఆశీర్వదించబడినట్లు మాట్లాడుతున్నది (చూ. యెషయా 2:2-24).

B. యెషయా 13-23 దేవుని ప్రజలు అనుభవించబోవు చుట్టప్రక్కల ఉన్న అన్యదేశాల మీద దేవుని యొక్క తీర్పును తెలియజేస్తున్నాయి. యెషయా 24-27 ఈ సాహిత్య భాగానికి ఒక స్పష్టమైన ముగింపు నిస్తున్నాయి. ఇలాంటి సాహిత్య ప్రక్రియ ముగింపే 24 మరియు 35 అధ్యాయాలలో మనము చూడగలము.

C. కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: యుగాంతము యొక్క సాహిత్యము (ప్రకటన గ్రంధముయొక్క పరిచయము నుండి)** (SPECIAL TOPIC: APOCALYPTIC LITERATURE (from Intro. to Revelation))

**ప్రత్యేక అంశము: యుగాంతము యొక్క సాహిత్యము (ప్రకటన గ్రంధముయొక్క పరిచయము నుండి)**

ప్రకటన గ్రంధము యూదుల సాహిత్యానికి ఒక ప్రత్యేకత. ఇది మామూలుగా దేవుడు తన ప్రజలను విమోచించుటకు దోషనిర్ధారణ చేసే టప్పుడు ఒత్తిడికి గురవుతున్న సమయాలలో దీనిని ఉపయోగిస్తారు. దేవుడు తన ప్రజలకు విమోచన దయచేసేటప్పుడు చరిత్రను తన అధీనములో ఉంచుకొంటాడు. ఈ రకమైన సాహిత్యము ఎలా చిత్రీకరింపబడుతుండంటే

1. దేవుని విశ్వజనీన సార్వభౌమత్వమును ఖచ్చితముగా తెలియజెప్పునప్పుడు (యేకదేవత్వము మరియు నిర్ధారణవాదం [ప్రతిదానికి కారణముందని చెప్పే వాదము])
2. దేవునికి అపవాదికి మద్యనున్న పోరాటము, ఈ యుగానికి రాబోవు యుగానికి (ద్వంద్వవాదము)
3. రహస్య సంకేత పదాలను ప్రయోగించడము (సహజముగా పా.ని. లేక నిబంధనల మద్య కాలములో యూదుల చివరి కాండ సాహిత్యము నుండి)
4. రంగులు, సంఖ్యలు, జంతువులు కొన్నిసార్లు జంతువులు/మానవులను ఉపయోగించడము
5. దర్శనాలు, కలల ద్వారా దూతగణాల మద్యవర్తిత్వము ఉపయోగించడము, అయితే మామూలుగా దూతగణాల మద్యవర్తిత్వము
6. ప్రధానముగా అంత్యకాలముపై గురి ఉంచడము (క్రొత్తయుగము)
7. కొన్ని ప్రత్యేకమైన గుర్తులను అంత్యకాలము గురించిన సందేశము కొరకు వాడడము, ఇవి నిజముకావు.
8. ఈ రకమైన సాహిత్యానికి కొన్ని ఉదాహరణలు
    a. పాత నిబంధన
        (1) యెషయా 24-27, 56-66
        (2) యెహెజ్కేలు 37-48
        (3) దానియేలు 7-12
        (4) యోవేలు 2:28-3:21
        (5) జకర్యా 1-6, 12-14
    b. క్రొత్త నిబంధన
        (1) మత్తయి 24, మర్కు 13, లూకా 21, మరియు I కొరింథీ. 15 (కొన్ని విధాలుగా)

(2) 2 థెస్స. 2 (చాలా విధాలుగా)

(3) ప్రకటన (4-22 అధ్యాయాలు)

c. ధర్మశాస్త్రబద్ధము కానివి (D. S. Russell వ్రాసిన *The Method and Message of Jewish Apocalyptic* (ది మోథడ్ అండ్ మెసేజ్ ఆఫ్ యపోకలిప్టిక్), 37-38 పేజీల నుండి తీసికొనబడినది)

(1) I Enoch, II Enoch (the Secrets of Enoch) I ఎనోకు, II ఎనోకు (ఎనోకు రహస్యాలు)

(2) The Book of Jubilees (జుబిలీయులు పుస్తకము)

(3) The Sibylline Oracles III, IV, V (III, IV, V సిబిలీ యొక్క దేవోక్తులు)

(4) The Testament of the Twelve Patriarchs (ది టెస్టమెంట్ ఆఫ్ ది ట్వెల్వ్ పేట్రియార్చ్)

(5) సొలొమోను కీర్తనలు

(6) మోషే ప్రతిపాదన

(7) యెషయా ప్రాణత్యాగము

(8) మోషే యొక్క దర్శనము (ఆదాము హవ్వల యొక్క జీవితము)

(9) అబ్రహాము యొక్క ఆవిష్కరణ

(10) అబ్రహాము యొక్క నిబంధన

(11) II Esdras (IV Esdras) (II ఎస్ద్రాస్ (IV ఎస్ద్రాస్)

(12) Baruch II, III (బారుచ్ II, III)

9. ఈ రకమైన సాహిత్యరకములో ద్విత్వ భావము ఉన్నది. ద్వైత్వము, వ్యత్యాసము లేక ఉద్రిక్తత మధ్యలో (యోహాను వ్రాతలలో ఇవి సహజమే) ఈ కొనసాగింపు నిజమే అన్నట్లు ఇది చూస్తున్నది.

a. పరలోకము – భూమి

b. దుష్ట యుగము (చెడు మానవుడు మరియు చెడు దూతలు) – నీతి యొక్క క్రొత్త యుగము (దైవ మానవుడు మరియు దైవ దూతలు)

c. ప్రస్తుత ఉనికి – భౌష్కృత్తు లోని ఉనికి

ఇవన్ని దేవుని తీసుకొని రాబోయే సమాప్తి వైపు కదులుతున్నాయి. దేవుడు ఈ జగతి ఇలా ఉండాలని ఉద్దేశించలేదు. అయినా ఏదేను వనములో ఉండిన సన్నిహిత సంబంధాన్ని పునర్నిర్మించాలని దేవుడు ఈ ఆటను, పనిని, కార్యాన్ని తన చిత్తము చొప్పున కొనసాగిస్తున్నాడు. దేవుని ప్రణాళికకు క్రీస్తు సంఘటన పరీవాహక మధ్యస్థానముగా ఉంది. అయితే రెండు రాకడలు ప్రస్తుత ద్వైత్వవాదాన్ని తీసుకొచ్చాయి.

Copyright © 2014 Bible Lessons International

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 24:1-6**

**[1]ఆలకించుడి యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు ఆయన దాని పాడుగాచేసి కల్లోలపరచుచున్నాడు దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు. [2]ప్రజలకు కలిగినట్టు యాజకులకు కలుగును దాసులకు కలిగినట్లు యజమానులకు కలుగును దాసీలకు కలిగినట్లు వారి యజమానురాండ్రకు కలుగును కొనువారికి కలిగినట్లు అమ్మువారికి కలుగును అప్పిచ్చువారికి కలిగినట్లు అప్పు పుచ్చుకొను వారికి కలుగును వడ్డికిచ్చువారికి కలిగినట్లు వడ్డికి తీసుకొనువారికి కలుగును. [3]దేశము కేవలము వట్టిదిగా చేయబడును అది కేవలము కొల్లసొమ్మగును. యెహోవా ఈలాగు సెలవిచ్చియున్నాడు [4]దేశము వ్యాకులముచేత వాడిపోవుచున్నది లోకము దుఃఖముచేత క్షీణించిపోవుచున్నది భూజనులలో గొప్పవారు క్షీణించిపోవుచున్నారు. [5]లోకనివాసులు ధర్మశాసనములను అతిక్రమించి యున్నారు కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరియున్నారు. దాని నివాసులచేత లోకము అపవిత్రమాయెను. [6]శాపము దేశమును నాశనము చేయుచున్నది దాని నివాసులు శిక్షకు పాత్రులైరి దేశనివాసులు కాలిపోయిరి శేషించిన మనుష్యులు కొద్దిగానే యున్నారు.**

**24:1 "యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు"** 1 మరియు 3 వచనాలు ఒక బలమైన క్రియల వరుసలను భూమి మీద యెహోవా యొక్క తీర్పును తెలపడానికి ఉపయోగించుకొని ఉన్నాయి (ఇక్కడ ''దేశము'' కాదు ఎందుకంటే ఇది ''ప్రపంచము'' నకు సమాంతరముగా ఉంది [BDB 385, చూ. 14:16-17; 34:1; యిర్మీయా. 10:12; 51:15], కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము).

1. వట్టిదిగా చేయుచున్నాడు, 1 వ. వచనము, BDB 132, KB 150, *Qal* సకర్మక క్రియ, చూ. వ. 3; నెహెమ్యా. 2:2
2. పాడుచేసి, 1 వ. వచనము, BDB 118, KB 135, *Qal* సకర్మక క్రియ, చూ. నెహెమ్యా 2:10
3. కల్లోలపరచుచున్నాడు (అ. అర్థము. "మెలికిపెట్టుట," చూ. NRSV), BDB 730, KB 796, *Piel* సంపూర్ణ క్రియ
4. చెదరగొట్టుచున్నాడు, 1 వ. వచనము, BDB 806, KB 918, *Hiphil* సంపూర్ణ క్రియ
5. **కేవలము వట్టిదిగా చేయబడును, 3 వ. వచనము,** BDB 132, KB 150, *Niphal* భావరూపక నిర్మాణము మరియు ఇదే అసంపూర్ణ క్రియ యొక్క మూలపదము ఉన్న తీవ్రతను తెలియజేస్తున్నది.
6. అది కేవలము కొల్లసొమ్మగును, 3 వ. వచనము, BDB 102, KB 117, *Niphal* భావరూపక నిర్మాణము మరియు ఇదే అసంపూర్ణ క్రియ యొక్క మూలపదము ఉన్న తీవ్రతను తెలియజేస్తున్నది. యెహోవా మళ్ళీ మునుపు చెప్పిన సృష్టికి తన బహుమానాలు గురించి మాట్లాడుతున్నాడు (చూ. 5-6 వచనాలు). అసలు సృష్టి యొక్క ఉద్దేశానికి ఇది వైరుధ్యముగా ఉంది, అయితే శేషించిన విశ్వాసులు బ్రతుకుతారు (చూ. 6 వ. వచనము)!

1 మరియు 3 వచనాలు నోవాహు కాలములో భూమి మీదికి (ארץ, BDB 75) యెహోవా ఇచ్చిన తీర్పుకు సమానంగా ఉంది (చూ. ఆదికాండము 6-9; అలాగే 1,10,19,21 లోని దేవుని తీర్పును తప్పించికోడానికి చేసిన ప్రయత్నాలను గమనించండి). లోకాన్ని ఒట్టిది చేయడం అంటే సృష్టి యొక్క ఉద్దేశానికి పూర్తి వ్యతిరేకముగా ఉంది!

**ప్రత్యేక అంశము: నేల, దేశము, భూమి** (*erets*) (Special Topic: LAND, COUNTRY, EARTH)

**ప్రత్యేక అంశము: నేల, దేశము, భూమి** (*erets*)

అన్ని హెబ్రీ పదాల లాగే, ఈ విషయానికి కూడా చెప్పాలనుకొన్న అర్థాన్ని నిర్ణయించడము చాలా కీలకము. బహు కొద్ది హీబ్రూ మూల పదాలలో ప్రతి ఒక్కటి (అది., పురాతన భాషాంతర భాష) విభిన్న అర్థాలు, శబ్దలక్షణాలతో ఉపయోగించడానికి కారణమైనాయి. ఈ మూల పదము (BDB 75, KB 90) ఈ క్రింది అర్థాలను ఇవ్వగలదు.

1. భూగోళము మొత్తము (దీని పరిమాణము మరియు ఆకారము పూర్వికులకు తెలియపోయి నప్పటికి. సహజముగా ఇది ''తెలియబడిన ప్రపంచానకి'' ఉపయోగించబడింది).

a. ఆదికాండము 1-2; 6-9; 10:32; 11:1,4,8,9; 14:19; 18:18,25; 22:18, మొ.

b. నిర్గమకాండము 9:29; 19:5

c. కీర్తనలు 8:1,9; 24:1; 47:2,7; యిర్మీయా 25:26,29,30

d. సామెతలు 8:31

e. యెషయా 2:19,21; 6:3; 11:24,9,12; 12:5

2. భూమి ఆకాశానికి విరోధముగా

a. ఆదికాండము 1:2

b. నిర్గమకాండము 20:4

c. ద్వితీయోపదేశకాండము 5:8; 30:19

d. యెషయా 37:16

3. భూగ్రహములో మానవ నివాసానికి ఒక సాదృశ్యము

a. అదికాండము 6:11; 11:1

b. 1 రాజులు 2:2; 10:24

c. యోబు 37:12

d. కీర్తనలు 33:8; 66:4

4. దేశము లేక సరిహద్దు

a. ఆదికాండము 10:10,11; 11:28,31

b. ప్రత్యేకించి ఇశ్రాయేలు (యెహోవా నుండి ఒక బహుమానము, ఆయన దీనిని సొంతము చేసికొన్నాడు)

5. నేల, చూ. యెహోషువా 7:21

6. పాతాళము (KB 91)

a. నిర్గమకాండము 15:12

b. కీర్తనలు 22:29; 71:20; యిర్మీయా 17:13; యోనా 2:6

7. క్రొత్త ప్రపంచము

a. యెషయా 9:1-7; 65:17; 66:22

b. క్రొ.ని. చూడుము, రోమా 8:19-22; గలతీ. 6:15; 2 పేతురు 3:13; ప్రకటన 21:1,5

గుర్తుంచుకోండి, సందర్భము, సందర్భము, సందర్భము కీలకము. తరచూ సంబంధించిన మూలపదాలు సహాయము చేయగలవు, అయితే అన్నివేళలా ఇవి పనికిరావు.

ఈ పదము వివిధ వచనాలలో ఎలా ఉపయోగింపబడింది అని ఆలోచించడానికి నాకు సహాయపడిన పుస్తకము Bernard Namm, *Christian View of Science and Scripture* (క్రిష్టియన్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్). ఆయన నన్ను స్థానిక జలప్రళయమునకు ఒప్పించాడు (అది., ఆదికాండము 6:9). ఇంగ్లీషు పదాల నిర్వచనాలను బట్టి మీ సిద్ధాంతాలు ఆధారము చేసికొనకొండా జాగ్రత్త పడండి!

Copyright © 2014 Bible Lessons International

▣ **"కల్లోలపరచుచున్నాడు"** భౌతిక పదాలలో భూమి మీద దేవుని యొక్క తీర్పుకు (అ. అర్థము. "మెలికతిప్పుట," BDB 730, KB 796, *Piel* సంపూర్ణము) ఒక సాదృశ్యముగా గాని లేక ఒకడు వంటగదిలోని మురికిని శుభ్రపరచినట్లు దేవుడు భూనివాసులను ఖాళీ చేయడానికి ఒక సాదృశ్యముగా గాని ఉండచ్చు.

▣ **''దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు''** ఇది బాబెలు గోపురము కొరకు ఆదికాండము 10 లో ఉపయోగించిన పదజాలానికి సమానముగా ఉంది. ఇక్కడ ఇది దేశ బహిష్కరణను తెలియజేస్తున్నది.

**24:2** అన్ని సాంఘిక అసమానతలు తొలిగింపడినట్లు ఇది తెలియజేస్తున్నది. ప్రతి ఒక్కరూ తీర్పు చేయబడుతారు (చూ. 4వ. వచనము).

**24:3 ''యెహోవా ఈలాగు సెలవిచ్చియున్నాడు''** ఇది ఖచ్చితంగా జరుగుతుందని ఈ వచనము తెలయజేస్తున్నది, ఎందుకంటే యెహోవా మాట్లాడాడు (BDB 180, KB 210, *Piel* సంపూర్ణము, చూ. 24:3; 25:8; 40:8; 55:10-11). అలాగే ఈ ఉద్దేశ వైరుధ్యము చూడండి, సృష్టి కొరకు పలికిన మాట ఇప్పుడు తీర్పు కొరకు పలుకుతున్నది.

**24:4** భూమిని గురించి ఇవ్వబడిన వివరణను గమనించండి.

1. దుఃఖము – (1) BDB 5 I, KB 6, *Qal* సంపూర్ణము, చూ. యిర్మియా 23:10; భూమి యొక్క మానవీకరణ కొరకు, మరియు 7వ. వచనమును కూడా గమనించుము, లేక (2) BDB 5 II నకు అర్థము ''ఎండిపోవుట'', ఇది 4 మరియు 7 వచనాల సమాంతరానికి సరిగా సరిపోతున్నది (చూ. NRSV, REB)
2. క్షీణించుచున్నది - BDB 615, KB 663, *Qal* సంపూర్ణ క్రియ (రెండుసార్లు)
3. వాడిపోవుచున్నది - BDB 51, KB 63, *Pulal* సంపూర్ణ క్రియ, చూ. 16:8; 33:9
4. అపవిత్రమాయెను - BDB 337, KB 335, *Qal* సంపూర్ణ క్రియ

4 మరియు 5 వచనాలలో అలవాటుబడిన కార్యాన్ని మరియు ఒక పూర్తి కార్యాన్ని తెలియజేసే సంపూర్ణ క్రియలు ఎన్ని ఉన్నయో గమనించండి! ఈ క్రియలు అన్ని కూడా ఒకే విధంగా పలుకుతున్నాయి.

సృష్టికర్తయైన దేవుడు తన సృష్టిలో సర్వశక్తిమంతుడుగా ఉన్నాడు. ఇది ఆయన మరియు తన మానవాళి సంభాషించుకోడానికి ఒక వేదికగా ఉంచబడింది కాని తన జీవరాసులు వారి కార్యాల చేత దీనిని కాలుష్యము మరియు అపవిత్రముగా మార్చారు. ఇది అధికంగా వృద్ధిచెందడానికి సృష్టింపబడింది కాని ఇప్పుడు తీర్పుకు మరియు నిష్ఫలతకు ఇది గురియైది.

▣ **''లోకము''** ఈ హెబ్రీ పదము (BDB 385) తరచూ ''భూమి'' సముదాయముతో ఉపయోగింపబడింది (BDB 75, చూ. యోబు 37:12; కీర్త. 96:13; 98:9; యిర్మియా 10:12; విలా. 4:12, వ. 1 లోని ప్రత్యేక అంశము చూడుము). మిగిలిన అందరి ప్రవక్తల కంటె యెషయా ఈ పదాన్ని ఎక్కువ సార్లు ఉపయోగించాడు (NIDOTTE, వా. 4, పే. 273, cf. 13:11; 24:4; 34:1).

▣ **''భూజనులలో గొప్పవారు క్షీణించిపోవుచున్నారు''** RSV తర్జుమా (కేవలము హల్లుల మార్పులతో) ఈ వచనము పరలోకము మరియు భూమియొక్క (సృష్టియంతటికి) తీర్పుకు సంబంధించినది అని, కేవలము భూమి మీద ఉన్న గొప్పవారికి (అది., ఎత్తు) మాత్రమే కాదు అని తెలియజేసింది.

**24:5 ''దాని నివాసులచేత లోకము అపవిత్రమాయెను''** మానవ పాపమును బట్టి ప్రకృతి బాధపడుతున్నది (చూ. 24:20; ఆది. 3:17-19; సంఖ్యా. 35:33; యిర్మియా 3:1-2,9; రోమా. 8:18-25).

1. వారు ధర్మశాసనములను అతిక్రమించి యున్నారు, BDB 716, KB 778, *Qal* సంపూర్ణము
2. కట్టడలను మార్చియున్నారు, BDB 322, KB 321, *Qal* సంపూర్ణము
3. వారు నిత్యనిబంధనను మీరియున్నారు, BDB 830, KB 974, *Hiphil* సంపూర్ణము

ఇది మోషే ధర్మశాస్త్రమును సూచించక బహుశా (1) కీర్త. 19:1-6 మరియు రోమా 1:19, 20; 2:14-15 లేక (2) నోవహు కాలమును (చూ. 6:5-7,11-12, ప్రత్యేకంగా 9:4-6) గాని సూచిస్తున్నట్లుంది. ఇదే వచనము ''నిత్య నిబంధన'' ఆది. 9:16 లో కూడా ఉంది. ఈ

నిత్యనిబంధన మానవ ప్రాణాన్ని తీయుటకు సంబంధించినదిగా ఉంది (చూ. 26:21). హత్యకు పర్యావసానము ఉంటుంది! ప్రాణము దేవునికి సంబంధించినది. మానవాళి ఫలించి భూమిని నింపాలని దేవుడు కోరుకొంటున్నాడు గాని ఒకరినొకరు చంపుకోడానికి కాదు!

**24:6 "శాపము దేశమును నాశనము చేయుచున్నద"** ఇది ఆదికాండము 3:17-19 లోని శాపానికి దగ్గర సంబంధము కలిగి ఉంది. సిద్ధాంతపరంగా ఇది రోమా 1:18-3:20 వలె పనిచేస్తున్నది; అందరూ పాపము చేసి యున్నారు (నిబంధనను ఉల్లఘించారు, చూ. 5వ. వచనము) మరియు దేవుని రక్షణ అవసరమై ఉన్నారు!

▣

**NASB, JKJV,**
**JB** **"కాలిపోయిరి"**

**NRSV** **"క్షయమైపోయిన"**

**REB** **"క్షయమైన"**

**Peshitta** **"నాశనము చేయబడడానికి"**

**LXX** **"పేదగా ఉండడానికి"**

**DSS** **"మసకబారి పోవుట"** (BDB 301 I, చూ. యెషయా 29:22 నుండి)

MT లో "కాలిపోవుట" అని ఉంది (BDB 359 I, KB 357 లేక 351 I, *Qal* సంపూర్ణ క్రియ). పండితులు మరొక అరబ్బు మూలపదము "తగ్గించుటకు" (KB 351 II) ను ప్రతిపాదించారు, ఇది తరువాత వస్తున్న వచనానికి సరిపోతుంది.

హెబ్రీ పద్యకావ్యము యొక్క గజిబిజికి ఇది మంచి ఉదాహరణగా ఉంది. వ్యాఖ్యాతకు ఇతర మూలపదాలు మరియు సంబంధిత పదాలు లభ్యమై ఉన్నప్పటికిని కేవలము సందర్భమే సురక్షిత మార్గదర్శినిగా ఉంటుంది. MT మొదటిదిగా ఉండిన హెబ్రీ పాఠ్యభాగము కాదు.

▣ **"శేషించిన మనుష్యులు కొద్దిగానే యున్నారు"** ఇది ప్రధానంగా భూమి మీద దేవుని కొంతమందిని వదిలేసే శేషించిన విశ్వాసులు అనే పా.ని. ఆలోచన ఇది. ఇది మత్తయి 7:14 లోని యేసు మాటలకు చాలా దగ్గరగా ఉంది. 1:9 లోని ప్రత్యేక అంశము: శేషించిన వారు, మూడు భావాలు చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 24:7-23**

**[7]క్రొత్త ద్రాక్షారసము అంగలార్చుచున్నది**
**ద్రాక్షావల్లి క్షీణించుచున్నది**
**సంతోషహృదయులందరు నిట్టూర్పు విడుచుచున్నారు.**
**తంబురల సంతోషనాదము నిలిచిపోయెను**
**[8]ఉల్లసించువారి ధ్వని మానిపోయెను**
**సితారాల యింపైన శబ్దము నిలిచిపోయెను.**
**[9]పాటలు పాడుచు మనుష్యులు ద్రాక్షారసము త్రాగరు**
**పానము చేయువారికి మద్యము చేదాయెను**
**[10]నిరాకారమైనపట్టణము నిర్మూలము చేయబడెను**
**ఎవడును ప్రవేశింపకుండ ప్రతి యిల్లు మూయబడి యున్నది.**
**[11]ద్రాక్షారసము లేదని పొలములలో జనులు కేకలు వేయుచున్నారు**
**సంతోషమంతయు అస్తమించెను**

దేశములో ఆనందము లేదు.
[12]పట్టణములో పాడు మాత్రము శేషించెను
గుమ్మములు విరుగగొట్టబడెను.
[13]ఒలీవ చెట్టును దులుపునప్పుడును
ద్రాక్షఫలములకోత తీరినతరువాత పరిగె పండ్లను ఏరు కొనునప్పుడును జరుగునట్లుగా
భూమిమధ్య జనములలో జరుగును.
[14]శేషించినవారు బిగ్గరగా ఉత్సాహధ్వని చేయుదురు
యెహోవా మహాత్మ్యమునుబట్టి సముద్రతీరమున నున్న వారు కేకలువేయుదురు.
[15]అందునుబట్టి తూర్పుదిశనున్నవారలారా,
యెహోవాను ఘనపరచుడి
సముద్ర ద్వీపవాసులారా, ఇశ్రాయేలు దేవుడైన యెహోవా నామమును ఘనపరచుడి.
[16]నీతిమంతునికి స్తోత్రమని భూదిగంతమునుండి సంగీతములు మనకు వినబడెను.
అప్పుడు నేను అయ్యో నాకు క్షమ నేను చెడిపోతిని చెడిపోతిని.
మోసము చేయువారు మోసము చేయుదురు
మోసము చేయువారు బహుగా మోసము చేయుదురు.
[17]భూనివాసీ, నీ మీదికి భయము వచ్చెను
గుంటయు ఉరియు నీకు తటస్థించెను
[18]తూములు పైకి తీయబడియున్నవి
భూమి పునాదులు కంపించుచున్నవి
[19]భూమి బొత్తిగా బద్దలై పోవుచున్నది
భూమి కేవలము తునకలై పోవుచున్నది
భూమి బహుగా దద్దరిల్లుచున్నది
[20]భూమి మత్తునివలె కేవలము తూలుచున్నది
పాకవలె ఇటు అటు ఊగుచున్నది
దాని అపరాధము దానిమీద భారముగా ఉన్నది
అది పడి యికను లేవదు.
భయంకరమైన వర్తమానము విని పారిపోవువాడు గుంటలో పడును
గుంటను తప్పించుకొనువాడు ఉరిలో చిక్కును.
[21]ఆ దినమున యెహోవా ఉన్నత స్థలమందున్న ఉన్నత స్థల సమూహమును
భూమిమీదనున్న భూరాజులను దండించును
[22]చెరపట్టపడినవారు గోతిలో చేర్చబడునట్లుగా వారు చేర్చబడి
చెరసాలలో వేయబడుదురు
బహుదినములైన తరువాత వారు దర్శింపబడుదురు.
[23]చంద్రుడు వెలవెలబోవును

**సూర్యుని ముఖము మారును**

**సైన్యములకధిపతియగు యెహోవా సీయోను కొండ మీదను యెరూషలేములోను రాజగును.**

**పెద్దలయెదుట ఆయన ప్రభావము కనబడును.**

**24:7-14** ఇది వ్యవసాయ సమాజంటా సహజ సాంఘిక కార్యకలాపమును గురించిన సాదృశ్యము, దేవుని తీర్పు కారణాన దీనికి ముగింపు వచ్చింది.

**24:9 "ద్రాక్షావల్లి. . .క్రొత్త ద్రాక్షరసము"** 1:22 లోని ప్రత్యేక అంశము చూడుము.

**24:10 "నిరాకారమైనపట్టణము నిర్మూలము చేయబడెను"** ఈ సాహిత్య భాగమంతా ''ఒక పట్టణము'' మీద విన్యాసమును కలిగి ఉంది. ఈ పట్టణము ఎదో ప్రత్యేకించి చెప్పబడలేదు కనుక దేవునికి వేరుగా పనిచేస్తున్న మానవ సమాజానికంతటికి ఇది చిహ్నముచలె కనిపిస్తున్నది (ఆదికాండము 11 లోని పట్టణము లాగా). ఇది సాదృశ్యంగా వీటి ఉపయోగాలకు సమానంగా ఉంది (1) 1 యోహాను లోని ''లోకము'' మరియు (2) పతనమానవులకందరి కొరకు చెప్పబడిన ప్రకటన 18 వ. అధ్యాయంలోని ''వ్యభిచారియైన బబులోను''. ఈ పట్టణాన్ని యెషయా 25:2,3,12 లో చూడగలము. దేవుని పట్టణానికి ఒక ఛాయను యెషయా 26:1-6 లో కనుగొనగలము (చూ. హెబ్రీ. 11:10,16).

''నిరాకారము'' (BDB 1062) అనే ఈ పదానికి అసలు అర్థము ఆదికాండము 1:2 లో భూమిని గురించి (''నిరాకారము) వివరించడానికి ఉపయోగించిన ''శూన్యము,'' ''నిరర్ధకము,'' ''ఆకారవిహీనము,'' ''గజిబిజి'', లేక ''అవాస్తవ్యము''. ఇది యెషయాలో తరచుగా ఉపయోగింపబడింది (చూ. 24:10; 29:21; 34:11; 40:17,23; 41:29; 44:9; 45:18,19; 49:4; 59:4), అయితే మిగిలిన ప్రవక్త గ్రంథాలన్నిటికి కలిపి ఒకసారి మాత్రమే ఉపయోగింపబడింది (అది. యిర్మీయా 4:23). నోవహుతో దేవుడు తన సృష్టితో వ్యవహరించాడు (ఆదికాండము 6-9), ఇప్పుడు ఆయన మళ్ళీ అదే చేస్తున్నాడు!

26వ. అధ్యాయంలోని D లోని ''రెండు పట్టణాల'' చార్టును చూడుము.

**24:12 "గుమ్మములు విరుగగొట్టబడెను"** క్రియ (BDB 510, KB 507, *Hophal* అసంపూర్ణ క్రియ) ''గుర్తింపబడని పట్టణము'' అనాదిగా ఉంది, దాని గుమ్మములు పాడైపోయాయి! యెహోవాకు విరోధంగా ఎవడు నిలువగలడు?

**24:13 "భూమిమధ్య జనములలో జరుగును"** దీనిని రెండు విధాలుగా విశ్లేషించవచ్చును: (1) దీనిని భూప్రజలకందరికి సూచించవచ్చు (చూ. 1వ. వచనము మరియు యెషయా 11:10) లేక (2) నిర్గమములో చెదరి ఉన్న యూదులకు సూచించవచ్చు (చూ. 11:11 మరియు 24:8). ఈ అంశము మీద నిర్ణయము తీసికోవడం కష్టము అయితే నాకైతే 14,16 మరియు 25:6,7 వచనాలను బట్టి మనము విశ్వజనీనతను గురించి మాట్లాడుకొంటున్నామని అనిపిస్తున్నది (అది., #1) కాబట్టి ఇది యెషయా యొక్క లక్షణమై ఉంది. ఈ విశ్వజనీనత యెషయా 19:18-25 లోని దేవుని యొక్క రాజ్యములో భాగమైన ఐగుప్తు మరియు అష్షూరు రెండింటి యొక్క ఆహ్వానంలో ఇది దీని ప్రత్యేకతను కలిగి ఉంది.

▣ **"ఒలీవ చెట్టును దులుపునప్పుడును ద్రాక్షఫలములకోత తీరినతరువాత పరిగె పండ్లను ఏరు కొనునప్పుడును జరుగునట్లుగా"** ఇది పంటకోత కాలములోని ఒక వ్యవసాయక సాదృశ్యము. ఇక్కడ కొంత మంది మాత్రమే విడువబడుతారు అనే విషయాన్ని ఇది తెలియపర్చుతున్నది (చూ. 6వ. వచనము; మీకా 7:1). 14-16 వచనాలు యెహోవా యందు నమ్మిక ఉంచువారిని సూచించే స్తుతి భాగమై ఉంది. ఇది ఈ సాహిత్య భాగము యొక్క లక్షణము మరియు యెషయాలోని ఈ ప్రత్యేక సాహిత్యప్రక్రియ రకము తీర్పు మధ్యాలో వాగ్దాన ఆశీర్వాదము యొక్క హక్కుగా ఉంది.

**24:14-15 "పడమర . . .తూర్పు"** ''పడమర'' (BDB 410) అనే పదము వాస్తవానికి ఒక ''సముద్రము'' మరియు ఇది మధ్యదరా సముద్రాన్ని సూచిస్తున్నది. ''తూర్పు'' (BDB 410) అనే పదము వాస్తవానికి ''వెలుగు''ను, ఉదయించే సూర్యుని సూచిస్తున్నది. మరొకమారు ఈ రెండు పదాలు పడమరలోని ఐగుప్తును మరియు తూర్పు లోని అష్షూరును సూచిస్తుండవచ్చు (చూ. 19:23-25).

**24:15** The Jewish Study Bible కొన్ని గుంపులు (యెహోవాను నమ్మిన యూదీయుల లేక అన్యులు, 15, 16a; 25:3) తీర్పు ముగించబడినందుకు దేవునికి కృతజ్ఞతలు (14వ. వచనము) తెలియజేయసాగారు, అయితే వారు ఇది ముగించబడలేదని అకస్మాత్తుగా తెలుసుకొన్నారు (చూ. 16b-23).

యెహోవా యొక్క ఔన్నత్యము మరియు మహిమను గుర్తించడమే ప్రథమంగా తనతో ఒక సన్నిహితసంబంధానికి మొదటి గుర్తు (చూ. 12:5; 26:10). తీర్పుతీర్పు శ్రమల కాలంలో సయితం కొందమంది మానవులు (యూదులు మరియు అన్యులు), శేషించిన విశ్వాసులు (చూ. 6 వ. వచనము; 1:9 లోని ప్రత్యేక అంశము చూడుము) వారి విశ్వాసమును నిలబెట్టుకొనువారుగా కనుగొనబడుతారు (చూ. హబ. 2:4).

▣ **"సముద్ర కోస్తాప్రాంత నివాసులు"** LXX లో ఇది ''ద్వీపములు'' అని ఉంది, సహజంగా ఇది యెషయా అన్యులను సూచించే విధము (చూ. 41:5; 42:4,10).

**24:16a** ఇది అన్యవిశ్వాసులను సయితము ఇమిడ్చుకొనే విశ్వజనీన కోణానికి ఇది మరొక సూచనగా ఉంది (చూ. 2:2-4).

▣ **"నీతిమంతునికి"** NASB మరియు NRSV తర్జుమాలు దీనిని ఇశ్రాయేలు యొక్క దేవుడిని తెలియజేయడానికి తీసికొన్నాయి. Peshitta, KJV, ASV లలో ''నీతిమంతుడు'' అని ఉంది, ఇది శేషించిన విశ్వాసులను సూచించడానికి మరొక ఉదాహరణ, ఇది ఇశ్రాయేలీయులను మాత్రమే కాకుండా భూప్రజలను కూడా రక్షించే ప్రక్రియను ఇది తెలియజేస్తున్నది. REB లో ''నీతిగల జనాంగము'' అని ఉంది, ఇది స్పష్టంగా ఇశ్రాయేలీయులకు ప్రత్యేకించబడింది.

**24:16b** ఇక్కడ ఒక విరామము స్పష్టింగా ఉన్నట్లు కనిపిస్తున్నది, పరంపర వచన విభజనలు దీనిని స్పష్టంగా గుర్తించలేదు. 14-16a వచనాల స్తుతి భాగము రాబోవు దేవుని తీర్పుకు సంబంధించిన అంత్యక్రియల ప్రలాప గీతాన్ని ప్రారంభిస్తున్నది (''అయ్యో'' ను గమనింపుము [రెండుసార్లు, అ. అర్థము, ''నా వ్యసనము లేక ''నా వ్యాకులత''] మరియు ''అయ్యో'' ఒక ఆశ్చర్యార్థకం, BDB 17). సందర్భానికి దీని సరైన సంబంధమేమిటో చెప్పలేము. ఒకవేళ ఇది యెషయా యొక్క వ్యక్తిగత వ్యాఖ్య కావచ్చు, తన కాలానికి ఇది సరిపోకపోయి ఉండచ్చు, 14-16a వచనాలు. ఈ వచనము మీద అనేక రకాలైన ఇంగ్లీషు తర్జుమాలు ఉన్నాయి.

ఈ వచనము Septuagint చేత విడిచిపెట్టబడిందని The AB Commentary (పే. 353) గమనించింది మరియు గ్రంథకర్త (Blenkinsop) ''రహస్యము'' అనే పదమునకు అరమియ మూలము ఉందని భావించాడు, ఇది రబ్బీయుల పరంపరము మరియు Peshitta మరియు Vulgate భాషాంతరాలను అనుసరించింది.

**24:16c,d** ఇది చాలా బలమైన పదవిన్యాసము. ఒక పదానికి అనేక ఉపయోగాలు ఉన్నాయి (BDB 93, KB 108), దీనికి అవిశ్వాస, మోసపూరిత ప్రజలను బలంగా, మరొకసారి చెప్పే ఉద్ఘటన ఉంది. గమనించండి

1. మోసము చేయువారు, BDB 93, KB 108, *Qal* సకర్మక క్రియ
2. మోసము చేయుదురు, BDB 93, KB 108, *Qal* సకర్మక క్రియ
3. నామవాచకము, BDB 93 I (చూ. యిర్మియా 12:1)
4. #1 మరొకసారి
5. #2 మరొకసారి

**24:17 "భయము వచ్చెను గుంటయు ఉరియు నీకు తటస్థించెను"** ఇది ఇవే పదాల మీద ఉన్న శబ్దవిన్యాసము. ఈ పదాలన్ని (BDB 808, 809, 809) జంతువులకు పన్నే ఉచ్చులకు ఉపయోగించే పదాలు (చూ. యిర్మియా 48:43,44).

**24:18**

| | |
|---|---|
| **NASB** | **"విపత్తు యొక్క నివేదిక"** |
| **NKJV, Peshitta** | **"భయము యొక్క శబ్దము"** |
| **NRSV** | **"అత్యంతభయము యొక్క శబ్దము"** |
| **NJB** | **"భయము యొక్క అరుపు"** |
| **LXX** | **"భయము"** |
| **REB** | **"భయముతో గడగడలాడుట"** |

MT లో ''అత్యంత భయము యొక్క శబ్దములో'' (BDB 876 నిర్మాణము BDB 808) అని ఉంది. ఇది వీటికి నీలినీడగా ఉంది (1) యుద్ధ శబ్దము (చూ. యెషయా 29:6; యిర్మియా. 4:19,21; యెహె. 1:24), (2) దేవుని స్వరము (చూ. 30:30-31), లేక (3) ఒక నిబంధన భావము (యిర్మియా 3:13,25; 7:23; 11:4,7; 26:13; 38:20)

▣ ''గుంటయు ఉరియు నీకు తటస్థించెను'' ఇది మానవులు జంతువుల వలె ఉరిలో చిక్కుకొనుటకు ఒక సూచనగా ఉంది (చూ. 8:15; 28:13). కేవలము విపత్తులను ఎదుర్కొనుటకే మానవులు దేవుని తీర్పునుండి తప్పించుకొనుటకు ప్రయత్నిస్తారు (చూ. 2:10,19-22).

**24:18c "తూములు పైకి తీయబడియున్నవి"** ఆదికాండము యొక్క వరదలకు ఇది మరొక సూచనము (చూ. 7:11; 8:2). ఆశీర్వాదము ఇవ్వడానికి ఆకాశ తలుపులు తీయబడ్డాయి (అది., వ్యవసాయానికి మరియు జీవరాసుల నీటి కొరకు, చూ. 2వ. రాజులు. 7:2,19; మాలాకీ 3:10) లేక తీర్పు కొరకు తెరవబడుతుంది (అది., విస్తారమైన నీటిని పంపుట, చూ. ఆది. 7:11; 8:2; యెషయా 24:18, లేక నీటిని పంపకుండా పోవడం).

**24:19** భావరూపక నిర్మాణము మరియు కలసిపోయే క్రియకు నుండి సమాంతరత్వాన్ని గమనించండి.

1. బద్దలైపోతున్నది, BDB 949, KB 1270, *Qal* భావరూపక నిర్మాణము మరియు *Hithpoel* సంపూర్ణ క్రియ
2. తునకలై పోతున్నది, BDB 830, KB 975, *Qal* భావరూపక నిర్మాణము మరియు *Hithpoel* సంపూర్ణ క్రియ
3. బహుగా దద్దరిల్లుచున్నది, BDB 556, KB 555, *Qal* భావరూపక నిర్మాణము మరియు *Hithpoel* సంపూర్ణ క్రియ

ఇదే తీవ్రత ఉన్న నిర్మాణము (అది., ఇదే మూలము నుండి వచ్చిన భావరూపక నిర్మాణము మరియు *Qal* భావరూపక నిర్మాణము మరియు *Hithpoel* సంపూర్ణ క్రియ) వ. 20, BDB 631, KB 681, *Qal* భావరూపక నిర్మాణము మరియు *Qal* అసంపూర్ణ క్రియలో కూడా కొనసాగున్నది.

దేవుడు మరియు మానవాళి కలిసికొని, సహవాసము చేయడానికి, అభివృద్ధి మరియు జీవితాలకు సృష్టించబడిన భూమి ఇప్పుడు పాడైపోయింది మరియు నాశనము చేయబడుతుంది

1. నీటి ద్వారా, ఆదికాండము 6-9
2. దేవుని వాక్కుద్వారా, యెషయా 24:3
3. అంత్యకాల ఊహాభావము ద్వారా, యిర్మియా 4:23-28
4. అగ్నిచేత, 2 పేతురు 3:10-11

**24:20** తాగుబోతుతనము (అది., తాగితూలడం, BDB 631, KB 681, ఇదే మూలార్థము యొక్క భావరూపక నిర్మాణము మరియు అసంపూర్ణ క్రియ) పా.ని.లో తీర్పుకు ఒక చిహ్నముగా అనేకసార్లు ఉపయోగింపబడింది (చూ. యెషయా 19:14; 28:7,8; 29:9).

▣ **"మత్తునివలె కేవలము తూలుచున్నది"** ఇది మరొకసారి సాంప్రదాయకంగా పంటకోత కాలంలో ఒకడు పంటను కాపాడానికి తాత్కాలికంగా ఉండడానికి వేసుకొనే ఒక పాకను (BDB 434) సూచిస్తున్నది (చూ. 1:8). 19-20 వచనాలు పాపపు బరువును మోస్తున్న సృష్టిని వివరిస్తున్నాయి (చూ. రోమా 8:18-22).

▣ **"అది పడి ఇకను లేవదు"** నీతిపరంగా కాలుష్యమైపోయిన భూమి మీదికి దేవుని యొక్క తీర్పు యొక్క తీవ్రతను సూచించడానికి ఇది ఒక అతిశయోక్తి పదము. అయితే ఇతర వాక్యాల నుండి ఆయన కనికరము చూపుతాడని మళ్ళీ పునరుద్ధరిస్తాడని మనము తెలిసికొన్నాము! ప్రవచన గ్రంధాలు మరియు అంత్యకాల సాహిత్యాలలోను ఉపయోగించిన అతిశయోక్తి భాష కొరకు D. Brent Sandy, *Plowshares and Pruning Hooks: Rethinking the Language of Biblical Prophecy and Apocalyptic* (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్ హుక్స్: రిథింకింగ్ ది లాగ్వేజ్ ఆఫ్ బిబ్లికల్ ప్రొఫెసీ అండ్ అపోకలిప్టిక్ చూడుము).

**24:21 "ఆ దినమున"** 2:11 లోని నోట్ చూడుము. ఈ అంత్యకాల సంబంధిత సిద్ధాంతము 25:9; 26:1,2,12 లో మళ్ళీ చెప్పబడడం మనం చూడగలం.

▣ **"ఉన్నతస్థలము సమూహము"** అనేకసార్లు పా.ని. లో ఇది బబులోనీయుల నక్షత్ర దేవతలను సూచించింది (చూ. 40:26; 45:12). ఏదిఏమైనా, ఈ సందర్భములో ఇది పా.ని. భావమైన అన్య దేవదూతలను సూచిస్తున్నది (చూ. LXX నందు ద్వితీ. 32:8 మరియు దానియేలు 10). దేవుడు ఆయన మీద తిరుగుబాటు చేసిన మానవాళికి మరియు మానవుల తిరుగుబాటులో సహాయము చేసినలేక సాతాను శోధనకు సహాయపడిన దూతలకు ఇద్దరికి తీర్పు తీర్చుతాడు (G. B. Caird, *The Language and Imagery of the Bible* [ది లాంగ్వేజ్ అండ్ ఇమాజరీ ఆఫ్ ది బైబిల్] పే. 179 చూడుము).

**24:22** గర్వము మరియు అహంకారముగల భూరాజులు (చూ. 10:12; 13:11) మరియు అన్య తిరుగుబాట దూతలు (చూ. ద్వితీ. 32:8 యొక్క LXX మరియు దాని. 10:10-13) ఇద్దరూ తీర్పుచేయబడి, శిక్షింపబడుతారు. ఇది 2 పేతురు 2:4; యూదా, 6వ. వచనము; ప్రక. 20:1-3 లకు చాలా దగ్గరగా ఉంది. ఇది చూడడానికి Sheol (పా.ని.) లేక Tartarus (క్రొ.ని)లకు ఒక సూచనవంటిదిగా ఉంది. 5:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

కొంతమంది పండితులు ''చాలా దినముల తరువాత'' అనేది ప్రక. 20:1-6 లోని వెయ్యేండ్లను సూచిస్తున్నదని గట్టిగా చెపుతున్నారు. ఇది వెయ్యేండ్ల పండితులకు ఒక ప్రత్యేక లక్షణముగా ఉంది, వారు ప్రకటన 20లో ప్రస్తావించిన కాలనిర్ణయానికి ఒక బైబిలు ఆధారము కొరకు ఎంతో ఆశతో వెతుకుతున్నారు. నేను ప్రకటన 20 మీద వ్రాసిన వ్యాఖ్యానాని ఇంటర్నెట్ లో www.freebiblecommentary.org. నందు చూడండి.

▣ **"చెరపట్టబడిన వారు"** ఈ నిర్మాణము (BDB 64) ఇక్కడ మాత్రమే కనుగొనగలము, ఇది DSS, the LXX, మరియు the Aramaic Targums లలో కనిపించలేదు.

**24:23 "చంద్రుడు వెలవెలబోవును సూర్యుని ముఖము మారును"** ఇది ఒక అంత్యకాల భాషీయము, సృష్టికర్త వస్తున్నపుడు భూమి మీద జరిగే జలప్రళయ సంఘటనలను గురించి మాట్లాడుతున్నది. ప్రభువు యొక్క సన్నిధి మానవాళికి ఒక వెలుగుగా మారుతుంది (చూ. యెషయా 30:26; 60:19, 20; ప్రక. 21:23; 22:5).

▣ **''సైన్యములకధిపతియగు యెహోవా సీయోను కొండ మీదను యెరూషలేములోను రాజగును''** ఇక్కడ మళ్ళీ విశ్వవ్యాప్త అంశము ఉంది, లోకజనులందరూ ఉన్న ఏకైన సత్య దేవుని తెలుసుకొనుటకు యెరూషలేమునకు వస్తారు (చూ. యెషయా 2:2-4; 24:23; 25:6-7; 27:6, 13). ఈ ఊహాభావము దానియేలు 2:35,44-45 లలో భూమియందంతట యెహోవా యొక్క పరిపాలన సార్వజనీకరణం చేయబడింది!

▣ **''పెద్దలయెదుట ఆయన ప్రభావము కనబడును''** పెద్దలు (BDB 278) మోషే కాలములోని నాయకులు ((అది., నిర్గ. 3:16,18; 4:29; 12:21, మొ.). ఈ పదము వివిధ జాతులలోని పెద్ద వయస్సు ఉన్నవారిని తెలుపుతున్నది. ఇది పోనుపోను పాలు నాయకత్వానికి ఉపయోగింపబడింది. యెషయా గ్రంధములో పెద్దలు బాధ్యతారహితులు (చూ. 3:2-3; 9:14-16), అయితే ఇక్కడ అంత్యకాల చరిత్రలో వారు యెహోవా మహిమను కలిగి ఉన్నారు (బహుశా ఆరాధనలో మరియు అర్చనలలో, అది., విమోచింపబడిన పెద్దలు). Robert Girdlestone, Synonyms of the Old Testament (సినోనిమస్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్) (పే. 245 లో వారు దేవుని ప్రజలందరికి ప్రతినిధులు అని చెప్పాడు.

**ప్రత్యేక అంశము: పెద్ద (**Special Topic: ELDER)

**ప్రత్యేక అంశము: పెద్ద**

I. పా.ని. ఉపయోగము

A. దేవదూతల గణాలను నిర్మించిన దేవుని దూతల కొరకు ఉపయోగింపబడింది (BDB 278, KB 278, చూ. యెషయా 24:23). ఇదే పదజాలము ప్రకటన గ్రంధములోని దూతల జీవరాసుల కొరకు ఉపయోగింపబడింది (చూ. 4:4,10; 5:5,6,8,11,14; 7:11,13; 11:16; 14:3; 19:4).

B. పా.ని.లోని తెగల నాయకుల కొరకు ఉపయోగింపబడింది (నిర్గ. 3:16; సంఖ్యా. 11:16). ఆ తరువాత క్రొ. ని. లో ఈ పదము యెరూషలేములోని నాయకుల గుంపుకు అన్వయించబడింది, వారు యూదుల న్యాయస్థానము, మహాసభకు చేకూరినవారు (చూ. మత్తయి 21:23; 26:57). యేసు కాలంలో ఈ డెబ్బది మంది సభ్యుల కూటమి ఒక మోసపూరిత యాకత్వము ద్వారా నిర్వహించబడేది (అది., అహరోను వంశము కాదు, రోమా ప్రభువుల నుండి కొనబడింది).

II. క్రొ.ని. ఉపయోగము

A. క్రొ.ని. సంఘములోని స్థానిక నాయకుల కొరకు ఉపయోగించబడింది. ఇది మూడు పర్యాయపదాలలో ఒకటి (పాస్టరు, పై విచారణ చేయువాడు, పెద్ద, చూ. తీతు 1,5,7; అ.కా. 20:17,28). పేతురు మరియ యోహాను ఆ నాయకుల గుంపులో కలవడానికి ఈ పదాన్ని ఉపయోగించారు (చూ. 1 పేతురు 5:1; 2 యోహాను 1; 3 యోహాను 1).

B. 1 పేతురు 1:1 మరియు 5 లలో పెద్ద (*presbuteros*) అనే పదము మీద పదవిన్యాసము ఉంది. ఈ పదము స్పష్టంగా నాయకత్వానికి (చూ. 1వ. వచనము) ఒక బిరుదువలె మరియు వయస్సుకు ఒక హోదా (చూ. 5వ. వచనము) ఉపయోగించబడింది. ఈ పద ప్రయోగము ప్రధానంగా యూదా తెగల నాయకత్వానికి ఇవ్వబడిన పేరుకాగా, ''బిషపు'' లేక ''పై విచారణ చేయువాడు'' (*episcopos*) అనేవి గ్రీకు పట్టణ నాయకత్వానికి పెట్టిన పేర్లు కావడం ఆశ్చర్యాని కలిగిస్తున్నది. 1 పేతురు అన్యవిశ్వాసులను సంబోధించడానికి యూదా పదాలను ఉపయోగించాడు.

పేతురు తనను తాను ఒక ''సహపెద్ద''గా, *presbuteros* ప్లస్ *syn* విభక్తిప్రత్యయము, చెప్పుకొన్నాడు. ఇది ''కలిసి ఒకటిగా ఉండుట'' అనే అర్థాన్ని ఇస్తున్నది. పేతురు తన అపోస్తులత్వ అధికారాన్ని చెప్పుకోలేదు (చూ. 2 యోహాను 1, ఇక్కడ మరో అపోస్తులుడు తనను తాను ''పెద్ద''గా పిలుచుకొంటున్నాడు), కాని స్థానికి నాయకులను ఈ క్రింది వాటి వెలుగులో పనిచేసి, జీవించమని హెచ్చరిస్తున్నాడు

1. క్రీస్తు ఉదాహరణగా

2. తన రాకడ యొక్క సామీప్యము

ఆది సంఘాలు జీతాలు ఇచ్చే నాయకత్వపు స్థాయిలను ఇవ్వలేదు కాని ప్రతి స్థానికి సంఘపు పరిధిలోని దేవునిచే ఇవ్వబడిన పరిచర్య తలాంతులను మరియు నాయకత్వాన్ని గుర్తించింది. ఈ బహూకరణ యొక్క నిర్ధారణ ''పరిపక్వ జ్ఞానము'' సాంప్రదాయ భక్తిశ్రద్ధల కొరకు, ప్రత్యేకించి యూదా విశ్వాసించిన సమాజముతో, సమతౌల్యమై ఉండాలి. అందుచేతనే, పేతురు రెండు రకాల నాయకత్వాన్ని గురించి సంబోధించాడు.

అలాగే ''పెద్దలు'' అనే పదము బహువచనముగా ఉండడాన్ని గమనించండి. ఇది వీటిని సూచించవచ్చు (1) గృహసంఘాల యొక్క నాయకులు (చూ. అ.కా. 20:17) లేక (2) నాయకుల గుంపులలో మధ్య ఉన్న వివిధ ఆత్మసంబంధిత బహుమానాలు (చూ. ఎఫెసీ. 4:11), ఇవి స్పష్టంగా పరిచర్య విశ్వాసులందరికి సంబంధించి ఉన్నదని తెలుపుతున్నది. ఇది ''ఒక యాజకుల రాజ్యము'' అనే అంశానికి సమాంతరముగా ఉంది (చూ. 1 పేతురు 2:5,9).

C. సంఘములో ముసలివారికి ఉపయోగించబడింది, వారు నాయకత్వము వహించక పోయినప్పటికి వారి ఉపయోగించబడింది (I తిమోతి 5:1; తీతు 2:2).

Copyright © 2014 Bible Lessons International

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఎందుచేత 24-27 అధ్యాయాలు అంత్యకాల సాహిత్యాలుగా పిలువబడ్డాయి?
2. ఏ పా.ని. వాక్యాలలో యెషయా తన ఊహాభావాలని తీసికొన్నాడు?
3. 1:26 లోని నమ్మకమైన పట్టణము 24:10 లోని నిరాకారంగా ఉన్న పట్టణానికి సంబంధము కలిగి ఉంది?
4. 14-16a ఎవరు మాట్లాడుతున్నారు మరియు 16b వచనములో ఎవరు మాట్లాడుతున్నారు?
5. ''పరలోక సమూహాలు'' ఎవరు (అ. అర్థము. ''ఎత్తులో పై ఎత్తుగా ఉన్న సమూహము'')?

# యెషయా 25

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని అనుగ్రహాన్ని బట్టి ఆయనకు స్తుతి గీతము | దేవునికి స్తోత్రము | కృతజ్ఞతా కీర్తన | స్తుతి గీతము | కృతజ్ఞతా గీతము |
| 25:1-5<br>(1-5) | 25:1-5<br>(1-5) | 25:1-5<br>(1-5) | 25:1-5<br>(1-5) | 25:1-5<br>(1-5) |
| | | అంత్యకాలమునకు సంబంధించిన మూడవభాగము | దేవుడు ఒక విందును సిద్ధం చేయుట | దేవుని విందు |
| 25:6-12 (6-12) | 25:6-8 (6-8) | 25:6-10a<br>(6-10a) | 25:6-8 | 25:6-8 (6-8) |
| | 25:9-12 (9) | | 25:9 | (9-12) |
| | | శాసనము యొక్క దేవోక్తి | దేవుడు మోయాబును శిక్షించుట | |
| | (10-12) | 25:10b-12<br>(10b-12) | 25:10-12 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. [*]పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. యెహోవా యొక్క విశ్వవ్యాప్తక ప్రేమను గురించి చెప్పబడిన ఎంత అద్భుతమైన అధ్యాయం!

   1. దేవుని విమోచన ప్రణాళిక, 1d వచనం

2. దేవుని ప్రేమను గురించిన అధ్యాయం, 4వ. వచనం

B. ఈ అధ్యాయం ఈ కింది వాటిలో అనేకమైన వాటి యొక్క పా.ని. మూలము

1. యేసు వాఖ్యలు (అది., యోహాను 5:28-29)
2. పౌలు వాఖ్యలు
    a. 1 కొరింథీయులకు 15 లోని పునురుత్థానము, 54 వ. వచనము
    b. 2 కొరింథీ. 3:15-16 మరియు ఎఫెసీ. 4:18 లోని ముసుకు యొక్క ఉద్దేశ్యము

3. ప్రకటన గ్రంథములోని యోహాను ప్రయోగమైన పా.ని. ఊహాభావము
    a. కన్నీటిని తుడిచివేయుట, ప్రక. 7:17; 21:4
    b. లోకపట్టణము నాశనము చేయబడుట (అది., బబులోను, ప్రక. 14:8; 16:19; 18:2)
    c. మెస్సయ యొక్క విందు, ప్రక. 19:9
4. అ.కా. 2:23; 3:18; 4:28; అలాగే లూకా 22:22 లోని నోట్ లోని లూకా యొక్క ముందుగా నిర్ణయించబడిన విమోచన ప్రణాళిక (చూ. యెషయా 2:2-4; 9:6-7; 11:1-10)

C. ఇది పా.ని.లోని అనేక పునరుత్థాన మెరుపులలో ఇది ఒకటి

1. యెషయా 26:19
2. యోబు 14:14; 19:25-27 3.
3. యెహెజ్కలు 37:12-14 4.
4. దానియేలు 12:2

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 25:1-5**

1యెహోవా, నీవే నా దేవుడవు
నేను నిన్ను హెచ్చించెదను నీ నామమును స్తుతించెదను
నీవు అద్భుతములు చేసితివి,
సత్యస్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి
2నీవు పట్టణము దిబ్బగాను
ప్రాకారముగల పట్టణము పాడుగాను
అన్యుల నగరి పట్టణముగా మరల ఉండకుండ నీవు చేసితివి
అది మరల ఎన్నడును కట్టబడకుండ చేసితివి.
3భీకరుల ఊపిరి గోడకు తగిలిన గాలివానవలె ఉండగా
నీవు బీదలకు శరణ్యముగా ఉంటివి
దరిద్రులకు కలిగిన శ్రమలో వారికి శరణ్యముగాను గాలివాన తగులకుండ
ఆశ్రయముగాను వెట్ట తగుల కుండ నీడగాను ఉంటివి.

[4]కాబట్టి బలిష్ఠులైన జనులు నిన్ను ఘనపరచెదరు
భీకరజనముల పట్టణస్థులు నీకు భయపడుదురు.
[5]ఎండిన దేశములో ఎండ వేడిమి అణగిపోవునట్లు నీవు అన్యుల ఘోషను అణచివేసితివి
మేఘచ్ఛాయవలన ఎండ అణచివేయబడునట్లు బలాత్కారుల జయకీర్తన అణచివేయబడును.

**25:1 "యెహోవా, నీవే నా దేవుడవు"** యెషయాలోని ఈ భాగము చాలా వ్యక్తిగతమైనది (చూ. 61:10). యెషయాకు యెహోవా తెలుసు (ఆయన నిబంధన ఆత్మ యొక్క ఒక ఆదర్శవంతమైన ప్రతినిధి) మరియు యెహోవాను ఆయన ఒక స్నేహితుడు, రక్షకుడు, సర్వశక్తిమంతుని వలె అప్పీలు చేసుకొంటున్నాడు!

యెషయా యెహోవాను ఎలో సంబోధిస్తున్నాడో గమనించండి.

1. నేను నిన్ను హెచ్చించెదను, 1వ. వచనము, BDB 926, KB 1202, *Polel* అసంపూర్ణ క్రియ ఒక ఉద్బోధక భావంతో ఉపయోగింపబడింది.
2. నీ నామమును స్తుతించెదను, 1వ. వచనము, BDB 392, KB 389, *Hiphil* అసంపూర్ణ క్రియ ఒక ఉద్బోధక భావంతో ఉపయోగింపబడింది.

ఆయన దేవునిని ఎలా సూచించడాడో గమనించండి

1. నీవు నా దేవుడవు, 1వ. వచనము
2. నీవు అద్భుతకార్యములు చేసితివి, 1వ. వచనము
3. నీ ప్రణాళికలు పూర్ణ విశ్వసనీయముతో చాలా కాలమునకు ముందే చేసి ఉన్నావు, 1వ. వచనము
4. నీవు పట్టణము దిబ్బగా చేసితివి, 2వ.వచనము
5. బలిష్ఠులైన జనులు నిన్ను ఘనపరచెదరు, 3వ.వచనము
6. నీవు బీదలకు శరణ్యముగా ఉంటివి, 4వ.వచనము
7. నీవు అన్యుల ఘోషను అణచివేసితివి, 5వ. వచనము

ఇది ఒక స్తుతి కీర్తన, కీర్తన 145 నకు భిన్నమైనది కాదు. ఇది 24వ. అధ్యాయంలోని విశ్వవ్యాప్త తీర్పుకు సిద్ధాంతపరమైన వ్యతిరేకత కలిగిఉంది.

▣

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV** | **"అద్భుతకార్యాలు"** |
| **TEV** | **"ఆశ్చర్యకార్యాలు"** |
| **NJB** | **"అపురూపాలు"** |

**ప్రత్యేక అంశము: ఆశ్చర్యకార్యాలు (పా.ని.) (Special Topic: WONDERFUL THINGS)**

**ప్రత్యేక అంశము: ఆశ్చర్యకార్యాలు (పా.ని.)**

ఈ పదము (BDB 810, KB 927) మానవులు తమంతట తాము పూర్తిచేయలేని లేక వివరించలేని, ఎవైతే ఆశ్చర్యానికి గురిచేస్తాయో, ఆ కార్యాలను తెలియజేస్తున్నది (చూ. ఆది. 18:14; యిర్మీయా 32:17,27; జకర్యా 8:6).

క్రియాపదము

1. నిర్గమము, నిర్గ. 3:20; 34:10; మీకా 7:15
2. తెగులు, ద్వితీ. 28:59
3. యొర్ధాను నదిని దాటుట, యెహోషువా 3:5
4. గతములోని దేవుని కార్యాలు, న్యాయా. 6:13; 1 దిన. 16:9,12,24; నెహె. 9:17
5. సమ్సోను యొక్క జన్మము, న్యాయా. 13:19
6. యోనాతాను యెడల దావీదు యొక్క ప్రేమ, 2 సమూ. 1:26
7. యోబు 5:9; 9:10; 10:16; 37:5,14; 42:3 లో తరచూ ఉపయోగింపబడింది
8. కీర్తనలలో ముప్పది మూడు సార్లు
9. యెహోవా యొక్క ఆలోచన శక్తి, యెషయా 28:29
10. యెహోవా యొక్క కార్యాలు, యెషయా 29:14 (రెండుసార్లు); యూవేలు 2:26

నామవాచకము

1. నిర్గమము, నిర్గ. 5:11; కీర్త. 77:11,14; 78:12
2. మరణానికి సంబంధించి, కీర్త. 88:10,12
3. ఆకాశము యెహోవా కార్యాలను స్తుతించుట, కీర్త. 89:5
4. యెహోవా యొక్క ధర్మవిధులు, కీర్త. 119:129
5. యెహోవా యొక్క మెస్సయ, యెషయా 9:6
6. యెహోవా యొక్క కార్యాలు, యెషయా 25:1; 29:14
7. అంత్యకాల క్రియలు, దాని. 12:6

బలమైన, విమోచన విధాలలోని దేవుని కార్యాలు తనను తాను తన ఉన్నత సృష్టి (మానవాళి)కి బయలుపరచుచున్నాయి. వారు ఆయనను తెలిసికోవాలని, నమ్మాలని ఆయన కోరుకొంటున్నాడు. ఆయన కార్యాలు ఒక బయలుపాటు, ఆత్మప్రేరణతో నమోదు చేయబడిన ఈ కార్యాలు, మరియు వాటిని అర్థం చేసికోవడమే ఒక వెలిగింపు. లోకము తనను ఎరగాలని యెహోవా ఆశిస్తున్నాడు! కింద చెప్పబడిన ప్రత్యేక అంశాలను చూడుము.

1. ప్రత్యేక అంశము: ఎరుగుట
2. ప్రత్యేక అంశము: ఆత్మప్రేరణ
3. ప్రత్యేక అంశము: వెలిగింపబడుట

Copyright © 2014 Bible Lessons International

▣ **"సత్యస్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి"** దేవుడు పూర్తిగా కాలాన్ని తన అధుపులో ఉంచుకొని ఉన్నాడు. పా.ని. పలుమార్లు కనిపించే సూత్రము ఇది (చూ. యెషయా **14:24,26-27; 23:8,9; 46:10-11).** చరిత్ర ఒక చక్రీయము కాదు, ఇది ఒక లక్ష్యాత్మకమై ఉంది. MT లో ఇక్కడ క్రియ లేదు ("నిర్మాణమైన" అనేది ఊహించబడింది).

హెబ్రీలో తర్జుమా చేయబడిన రెండు "సంపూర్ణ సత్యము" ఒక మూలపదము నుండి తీసికోబడ్డాయి.

1. మొదటిది (אמונה, BDB 53) "గట్టితనము," "నిలకడ," లేక "విశ్వాసం" అనే అర్థాన్ని కలిగి ఉంది. ఇది ఒక స్త్రీలింగ నామవాచకము (చూ. కీర్త. 88:12; 89:1,2,5,8; హోషియా 2:20).
2. రెండవది (אמן, BDB 53) "నమ్మడము," లేక "విశ్వసనీయత" అనే అర్థాన్ని కలిగి ఉంది. ఇది ఒక పుంలింగ నామవాచకము (చూ. 26:2; ద్వితీ. 32:20).

రెండు కలిసి అవి (ఆమెన్ జాతికి సంబంధించిన పదాలు) తన ప్రణాళికలు, వాగ్దానాలు, ఉద్దేశాల యెడల దేవుని యొక్క పూర్తి మరియు సంపూర్ణ విశ్వాస్యతను తెలియజేస్తున్నాయి. (అది., ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6; యెషయా 2:2-4; 19:23-25, 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము).

**25:2 "నీవు పట్టణము దిబ్బగాను"** మరొకసారి ఒక పట్టణము మానవ తిరుగుబాటుకు చిహ్నముగా చెప్పబడింది (చూ. 24:10). ఇది దేవునికి వేరుగా వారి సొంత ప్రయత్నాల ద్వారా తమంతట తాము నిలడబడాలనే ప్రతి మానవ సమాజము యొక్క ప్రతి ముఖ్యపట్టణమునకు మాదిరిగా నిలిచింది. 24:10 లోని నోట్ ను గమనించండి మరియు 26వ. అధ్యాయంలోని చార్టు, పరిచయం D లను చూడండి.

''చెత్తకుప్ప'' (BDB 164) అనే పదము ఒక పట్టణము నాశనము చేయబడిన తరువాత దాని శిథిలాలన్నిటిని కుప్ప వేయడం కొరకు ఉపయోగించబడింది (చూ. 37:26; 2 రాజులు 19:25; యిర్మీయా 9:11; 51:37). రక్షణదుర్గాలు ఉన్న పట్టణాలు ఒకప్పుడు బలమైన దుర్గాలు అయితే ఇప్పుడు అవి రాళ్ళ కుప్పలు!

▣ **"అన్యుల నగరి పట్టణము"** JPSOA దీనిని ''అహంకారుల కోట'' గా సవరించింది (footnote), ఇది JB ద్వారా, *The Bible: An American Translation* (ది బైబిల్: యాన్ అమేరికన్ ట్రాన్సలేషన్), Smith and Goodspeed ద్వారా, మరియు *A Translation of the Old Testament Scriptures From the Original Hebrew* (ఎ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ స్క్రిప్చర్స్ ఫ్రమ్ ది ఒరిజినల్ హెబ్రూ) *Spurrell* ద్వారా అనుసరించబడింది . LXX నందు "దైవభీతిలేని (లేక దుష్ట) జనాంగ పట్టణము" అని ఉంది.

ఇది ఈ కిందివాటి యొక్క మార్పులో చేరిక కలిగి ఉంది

1. MT, זרים, BDB 266 I, KB 267, *Qal* సకర్మక అసమాపక క్రియ, ''పరదేశస్థుడు''
2. זדים, BDB 267, ''గర్విష్ఠి'', ''అహంకారి''

ఇది హెబ్రీబాషలోని ''R'' మరియు ''D'' ల మధ్య ఉన్న అస్పష్టత, ఈ రెండు ఒకలాగే కనిపిస్తాయి.

**25:3 "బలిష్ఠులైన జనులు నిన్ను ఘనపరచెదరు"** ఇది బహుశా అన్యులలోని వివిధ గుంపులను సూచించవచ్చు.

1. 18:2,7 (కూషు)
2. 19:19-25 (ఐగుప్తు మరియు అష్షూరు)
3. 24:14-15 (తూర్పు మరియు దక్షణ అన్యదేశాలు [కోస్తాప్రాంతాలు])

''బలిష్ఠులైన ప్రజలు'' (BDB 766 & 738) అనేది ''దుర్మార్గమైన ప్రజలు'' (BDB 156 & 792, 4d,e మరియు 5 వచనాలకు సమాంతరముగా ఉంది. యెహోవా యొక్క శక్తి ప్రదర్శన (అది., ''ఆశ్చర్యకార్యాలు'' BDB 810, 1వ. వచనము) ఆయన విశ్వానికి ప్రభువని వారు అంగీకరించేలా చేసింది.

▣ ''భీకరజనముల పట్టణస్థులు నీకు భయపడుదురు" ఇక్కడ మరొకసారి ''పట్టణము'' మీద పదవిన్యాసము వచ్చింది, కాని ఇది ఈ తిరుగుబాటు పట్టణాలు సయితము (అది., 24:10; 25:2,3,12; 26:1-6) ఒక దినము దేవుని స్తుతించి, ఆయనకు సేవ చేయబోతాయి. ఆశ్చర్యకరమైనది, అయితే మళ్ళీ చెప్పబడిన యెషయా యొక్క విశ్వజనీనత (అది., 2:2-4; 19:23-25; 24:14-16a; 43:21) మళ్ళీ కనిపిస్తున్నది (దేవునికి స్తోత్రము!).

**25:4** ఇది స్పష్టంగా సాంఘికంగా మరియు మతపరంగా అణగద్రొక్కబడిన వారిపట్ల దేవుని యొక్క శ్రద్ధను గురించి ఒక సూచనగా ఉంది (అది., 4:5-6; 32:2). దేవుడు పేదలను ప్రేమిస్తాడు (చూ. 29:19). యెహోవా పేదలు, అనాదులు, సాంఘికంగా అణగద్రొక్కబడిన వారి పట్ల దేవుడు ఎలా పనిచేస్తున్నాడో గమనించండి.

1. అనాదులకు రక్షణ

2. విపత్తులో ఉన్న వారి అవసరాలకు రక్షణ

3. తుఫాను నుండి ఆశ్రయము, చూ. 4:6; 32:2

4. ఎండ నుండి నీడ

ఇది ''దుష్టుల'' (BDB 792, చూ. 29:5,20) కు చాలా వైరుధ్యముగా ఉంది. సమాజము ఇలా ఉండాలి (అది., నిర్గమకాండము 20; ద్వితీయోపదేశకాండము 5).

అలాగే ఈ అనాదులు మయరియు పేదలు యెహోవాను మరియు ఆయన వాగ్దాన సహాయాన్ని వెతకాలి/నమ్మాలి. దేవుడు పతనమానవులతో ఒక నిబంధన సంబంధముతో పనిచేస్తాడు. ఆయన ఎప్పుడూ ముందడుగు వేస్తాడు, వేదికను స్థిరపర్చతాడు అయితే ఆయన ఇచ్చిన ప్రతిపాదనకు పశ్చాత్తాపము, విశ్వాసము, విధేయత, ఓర్పుల ద్వారా సరైన విధంగా స్పంధించవలసిన బాధ్యత మానవులకు ఉంది (చూ. కీర్త. 50:15; 91:15; 107:6,13). పా.ని. మరియు క్రొ.ని. రెండింటిలో మేలులు అలాగే బాధ్యతలు ఉన్నాయి! 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣

**NASB** **''ఒక గోడకు *తగిలిన* తుఫాను *వాన* లాగా ఉండగా''**

**NKJV, Peshitta** **''గోడకు *తగిలిన* తుఫాను *వలె ఉన్నది*''**

**NRSV** **''శీతకాలములోని వానతుఫాను లాగా''**

**TEV,NJB** **''శీతాకాలములోని తుఫానులాగా''**

**REB** **''మంచు తుఫాను లాగా''**

MT లో ''వర్షపుతుఫాను'' (BDB 281, చూ. 4:6; 28:2; 30:30; 32:2) మరియు "గోడ" (קִיר, BDB 885, చూ. 22:5; 38:2; 59:10). ఇలాంటి పదము ''చలి'' (9&8, NRSV, TEV, NJB, REB, NIDOTTE, వా. 3, 994, 995 పేజీలు, קרר నుండి קר వచ్చింది, BDB 903). The UBS Hebrew Text Project ''గోడ'' అనే పదానికి A రేటింగ్ (ఎక్కువ అవకాశము కలదు) ఇచ్చింది.

**25:5 "**JPSOA హెబ్రీ పాఠ్యము ''పాట'' నుండి ''వానతుఫాను'' కు మార్చింది (చూ. 4 వ. వచనము).

**NASB (సవరించబడిన) వాక్యము: 25:6-12**

6ఈ పర్వతముమీద సైన్యములకధిపతియగు యెహోవా సమస్తజనముల నిమిత్తము క్రొవ్వినవాటితో విందు చేయును
మడ్డిమీదనున్న ద్రాక్షారసముతో విందుచేయును మూలుగుగల క్రొవ్వినవాటితో విందుచేయును
మడ్డిమీది నిర్మలమైన ద్రాక్షారసముతో విందుచేయును.
7సమస్తజనముల ముఖములను కప్పుచున్న ముసుకును సమస్త జనములమీద పరచబడిన తెరను
ఈ పర్వతము మీద ఆయన తీసివేయును
8మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మింగి వేయును.
ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్ప బిందువులను తుడిచివేయును
భూమిమీదనుండి తన జనులనిందను తీసివేయును
ఈలాగున జరుగునని యెహోవా సెలవిచ్చియున్నాడు.
9ఆ దినమున జనులీలాగు నందురు

> ఇదిగో మనలను రక్షించునని మనము కనిపెట్టుకొనియున్న మన దేవుడు
> మనము కనిపెట్టుకొనిన యెహోవా ఈయనే ఆయన రక్షణనుబట్టి సంతోషించి ఉత్సహింతము.
> 10యెహోవా హస్తము ఈ పర్వతముమీద నిలుచును
> పెంటకుప్పలో వరిగడ్డి త్రొక్కబడునట్లు
> మోయాబీయులు తమ చోటనే త్రొక్కబడుదురు.
> 11ఈతగాండ్రు ఈదుటకు తమ చేతులను చాపునట్లు
> వారు దాని మధ్యను తమ చేతులను చాపుదురు
> వారెన్ని తంత్రములు పన్నినను యెహోవా వారి గర్వమును అణచివేయును.
> 12మోయాబూ, నీ ప్రాకారముల పొడపైన కోటలను ఆయన క్రుంగగొట్టును
> వాటిని నేలకు అణగద్రొక్కి ధూళిపాలుచేయును.

**25:6 "ఈ పర్వతముమీద సైన్యములకధిపతియగు యెహోవా సమస్తజనముల నిమిత్తము క్రొవ్వినవాటితో విందు చేయును"** ఇక్కడ సీయోను పర్వతము దేవుని అంత్యకాల కార్యములో ఒక సన్నివేశముగా ఉంది (చూ. 2:2-4; నిర్గ. 24:11; మత్తయి 8:11; లూకా 14:15; 22:16; ప్రక.19:9). ఈ మెస్సయ యొక్క విందు అందరి కొరకు సిద్ధము చేయబడింది (చూ. 27:13; 66:20). దేవుడు శ్రేష్ఠమైన విందును ఇస్తాడు (చూ. యెషయా 55)!

▣ ''ఈ పర్వతము మీద'' ఇది పునరుద్ధరించబడిన సీయోను పర్వతాన్ని (అది., యెరూషలేము) లేక యూదాలోని (చూ. 24:23) మోరేబు పర్వతాన్ని (అది. దేవాలయము) సూచిస్తున్నది. యెరూషలేము ఈ అంత్యకాల సందర్భములో ఈ కింది వాటిని సూచించవచ్చు

1. శబ్దార్థప్రకారం యూదాలోని ఒక పట్టణాని
2. సాంకేతికంగా ఒక క్రొత్త భూమిని (చూ. ప్రక. 21:1-2)

▣ **''ద్రాక్షరసము''** ఇందులోని వివిధ రకాలను గమనించండి.

1. పాత ద్రాక్షరసము, BDB 1038 II, ఇది తయారవ్వడానికి నిలువ ఉంచిన ద్రాక్షరసాన్ని సూచిస్తున్నది
2. శుభ్రపరచిన ద్రాక్షరసము, BDB 279, KB 279, *Pual* అసమాపక క్రియ, ఇది చాలాకాలము నిలువ ఉంచి, శుభ్రపరచి లేక ఒడగట్టిన దానిని సూచిస్తున్నది, ఇది మంచి నాణ్యతకలిగి ఉంటుంది

1:22 లోని ప్రత్యేక అంశము: మద్యపానము మరియు మద్యపానీయము చూడుము.

**25:7 "సమస్తజనముల ముఖములను కప్పుచున్న ముసుకును సమస్త జనములమీద పరచబడిన తెరను ఈ పర్వతము మీద ఆయన తీసివేయును"** ఇది చాలా ప్రాముఖ్యమై ఉంది. దేవుడు మళ్ళీ దేనినో తీసివేయబోతున్నాడు, గమనించండి (శబ్దార్థము, ''ముఖాలు'' [BDB 815], ''కప్పుట'' [BDB 532, KB 523, *Qal* సకర్మక అసమాపక క్రియ], ''ఏదైదో కప్పుతుందో'' [BDB 532, KB 523, *Qal* సకర్మక అసమాపక క్రియ]; దీనికి సమాన శబ్దార్థ వచనము ''ముసుకు'' [BDB 697], ''పరచబడిన'' [BDB 651 II, KB 703, *Qal* సకర్మక అసమాపక క్రియ], లేక అన్యుల నుండి వచ్చిన ''అల్లబడిన'' [BDB 651 II, NASB మార్జినులో గమనిక, NIDOTTE, వా. 3, పే. 253]) వారు ఆయన దగ్గరకు వచ్చునట్లు ఉంది (''సమస్త జనముల మీద'' అనే పదము ''జాతులన్నిటి మీద'' కు సమాంతరముగా ఉంది, ఇవి సార్వత్రిక వచనాలను కలుపుకొని ఉన్నాయి). ''మూసి పెట్టుట'' అనే పదాన్ని మీద అనేక సిద్ధాంతాలు ఉన్నాయి.

1. స్వయాన్న మరణమే (చూ. 8వ. వచనము 7వ. వచనములోని క్రియాపదాన్ని తిరిగి కలిగిఉంది)
2. చనిపోయిన వారి కొరకు విచార సంకేతము (చూ. 2 సమూ. 15:30

3. అవమానానికి ఒక సంకేతము (చూ. 2 సమూ. 19:5; యిర్మీయా 14:3)
4. ఆత్మసంబంధ గుడ్డితనము (చూ. 2 కొరింథీ. 3:15-16; ఎఫెసీ. 4:18)
5. హెబ్రీ మూలార్థము לוט (BDB 532) ఇక్కడ మాత్రమే వచ్చింది. ఇది לט (BDB 532) కు సంబంధము కలిగి ఉంది, దీని అర్థము ''రహస్యము'' (చూ. రూతు 3:7; 1 సమూ. 18:22; 24:4 మరియు ఇది తరచూ విగ్రహారాధానను సూచిస్తున్నది, చూ. నిర్గ. 7:22; 8:7,18).

ఈ ''కప్పివేయుట'' బహుశా పతనమానవాళి యొక్క కన్నులకు గుడ్డితనము కలుగజేసిన అబద్ధ మతాలను సూచించవచ్చు (చూ. రోమా 1:21-32).

**25:8 "మరెన్నడును ఉండకుండ మరణమును ఆయన మింగి వేయును"** ఎంత అద్భుతమైన మాట! ఏదేను అసుల స్థాయిస్థితి మళ్ళీ వచ్చింది (చూ. 65:19-20). పాపులు, ఎదురుతిరిగే మానవులు శాశ్వతంగా విమోచించబడ్డారు! పునరుత్థానము ప్రత్యేకముగా 26:19 లో ప్రస్తావించబడింది (చూ. యోబు 14:14; 19:25-27; యెహె. 37:12-14; దాని. 12:2; 1 కొరింథీయులు 15).

ఆదాము నుండి క్రీస్తు వరకు మరణము రాజ్యమేలింది (చూ. రోమా 5:12-21), అయితే క్రీస్తు పునరుత్థానముతో మరణము ఓడింపబడింది (చూ. హోషేయా 13:14 వచనము 1 కొరింథీ. 15:55-57 లో ఉదహరించబడింది).

పా.ని.లో పాపము చేసే హృదయం మరణిస్తుంది (చూ. యెహె. 18:4,20; రోమా 6:23). మోషేకు సంబంధించిన నిబంధన కార్యప్రదర్శన ఆధారిత నిబంధన (చూ. లేవీ. 18:5; గలతీ. 3:12), అయితే పతనము (చూ. ఆదికాండము 3) మరియు మానవ బలహీనతల చేత ఇది మరణశిక్ష మరియు శాపముగా మారింది (చూ. గలతీ. 3:13; 4:5). యేసు, మెస్సయ, మరణశిక్ష నుండి మనలను రక్షిస్తాడు (చూ. కొలస్సీ. 2:14).

▣ **"ప్రభువైన యెహోవా ప్రతివాని ముఖముమీది బాష్ప బిందువులను తుడిచివేయును"** గమనించండి, ఆయన ఇశ్రాయేలీయుల ఒడంబడిక దేవుడు (శబ్దార్థము, *Adon* YHWH) వారి కన్నీటిని తుడుస్తాడు (BDB 562, KB 567, *Qal* సంపూర్ణ క్రియ, చూ. 43:25; 44:22; కీర్త. 51:1,9). అలాగే గమనించండి ఇది ''అందరి ముఖాలు'' (BDB 481 మరియు BDB 815)!

▣ **"భూమిమీదనుండి తన జనులనిందను తీసివేయును"** దీనికి రెండు అర్థాలు ఉండే వీలుంది.

1. యెజ్కియా 36:22-38 లో ఇది క్రొత్త ఒడంబడికకు సంబంధము కలిగి ఉంది, అన్యజనులలతో ఇశ్రాయేలు యొక్క పేరును రిపేరు చేస్తున్నది
2. ఇది ''తన ప్రజలు'' అనే దానిని ప్రజలందరకు సంబంధింపజేస్తున్నది (చూ. రోమా 2:28-29; రోమా 9:6; మరియు 11:26; ఇంకా గలతీ. 6:16; 1 పేతురు 2:5,9; ప్రక. 1:6ను కూడా గమనించండి). పాపము వలన నింద వచ్చింది. దీని తీసివేయడం అంటే క్షమాపణ మరియు పునరుద్ధరణ. ఇది దేవుని యొక్క విశ్వజనీన విమోచన ప్రణాళిక (1వ. వచనము)!

▣ **"యెహోవా సెలవిచ్చియున్నాడు"** దేవుడు చెప్పాడు కనుక సంఘటనలు తప్పనిసరిగా జరుగుతాయనే విషయం మళ్ళీ వచ్చింది (చూ. 24:3; 30:31; 40:8; 55:10-11).

**25:9 "ఆ దినమున"** ఇది దేవుని ప్రత్యక్షదినమును సూచిస్తున్నది. కొంతమందికి ఇది ఒక తీర్పుదినము; కొంతమందికి ఇది ఒక రక్షణ దినము (చూ. 12:1-4 26:1; 27:1-2). 2:11 లోని నోట్ చూడుము.

▣ **"మన దేవుడు"** ఇది (1) ఇశ్రాయేలీయుల దేవుడు (అది., అబ్రహాము ఒడంబడిక, ఆదికాండము 12,15,17) లేక (2) ఆది. 3:15 లోతన స్వరూపము మరియు పోలిక (చూ. ఆది. 1:26,27) చొప్పున చేయబడిన మానవాళికందరి విమోచనను వాగ్దానము చేసిన సృష్టికర్తయైన దేవునిని సూచించవచ్చు.

▣ **''మనము కనిపెట్టుకొనిన''** ఈ క్రియ (BDB 875, KB 1082, *Piel* సంపూర్ణ క్రియ) రెండుసార్లు వచ్చింది (చూ. 8:17; 26:8; 33:2; 40:31; 49:23; 51:5; 60:9). దీనికి శబ్దార్థము ''ఎదురుచూచుల కొరకు,'' ''ఆధారపడుటకు,'' ''అతృతతో ఎదురుచూచుట కొరకు'' ఉన్నాయి! ఇది ఎక్కువుగా కీర్తనలు మరియు యెషయా గ్రంధాలలో ఉపయోగింపబడింది.

▣**"మనలను రక్షించునని"** సహజంగా పా.ని. లో ఈ క్రియ (BDB 446, KB 448, *Hiphil* అసంపూర్ణ క్రియ) అర్ధము "విమోచించుటకు" (అది., శారీరిక విడుదల, ఆది. 12:12; నిర్గ. 1:17-22; 14:30; యాకోబు 5:20), అయితే ఈ సందర్భములో దీని అర్ధము ఎక్కువుగా క్రో.ని. ఉపయోగార్ధము ''రక్షింపబడిన'' గా ఉంది (అది. మత్తయి 1:21; 18:11; 1 కొరింథీ. 1:21; 9:22; 1 తిమోతి 1:15; 2 తిమోతి 1:9). ఈ ప్రజలు (యూదులు మరియు అన్యులు) పాపము మరియు మరణాలనుండి రక్షింపబడుతారు. 33:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **''సంతోషించి, ఉత్సహింతుము''** ఇవి రెండూ ప్రార్ధనార్ధకాలుగా ఉన్నాయి.

1. BDB 162, KB 189, *Qal* ఉద్భోధకము
2. BDB 970, KB 1333, *Qal* ప్రార్ధనార్ధకము

ఆయన రక్షణ తన సృష్టికి సంతోషానందాలను మళ్ళీ తెస్తున్నది (చూ. 35:1-2,10; 65:18; 66:10).

**25:10-11** ఉద్ఘాటన కొరకు ఇక్కడ వరుస ద్వంద్వపదాలు ఉన్నాయి.

1. త్రొక్కబడుట, 10వ. వచనము, 10వ. వచనము, BDB 190, KB 218
   a. *Niphal* సంపూర్ణత క్రియ
   b. *Niphal* భావరూపక నిర్మాణము
2. తన చేతులను చాచుట, 11వ. వచనము, BDB 831, KB 975
   a. *Piel* సంపూర్ణ క్రియ
   b. *Piel* అసంపూర్ణ క్రియ
3. ఈదుటకు, 11వ. వచనము, BDB 965, KB 1314
   a. *Qal* అసమాపక క్రియ
   b. *Qal* భావరూపక నిర్మాణము

మోయాబు పెంటకుప్పలో ఈదుటకు ప్రయత్నిస్తున్నది (వ. 10, ఈ పదము ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది [דמן, BDB 199]). LXX మరియు Peshitta లు ఈ పాఠకాన్ని అనుసరించలేదు, కాని వాటిలో ''వాటిని నేలకు అణగద్రొక్కి'' అని ఉంది. JPSOA దీనిని యెరూషలేముకు దగ్గరలో ఉన్న ''మద్మేనా'' గా సవరించింది, చూ. 10:31.

**25:10-12** ఇది తిరిగి చుట్టుప్రక్క అన్యదేశాలు, ప్రత్యేకించి మోయాబు తీర్పుకు తిరిగి తీసికొళ్ళుతున్నట్లుంది (JPSOA ''అష్షూరు'' కు సవరణను ప్రతిపాదిస్తున్నది). యెషయా 15-16 లో ఇంతకమునుపు మోయాబు తీర్పుతీర్చబడింది. ఇక్కడ మోయాబు (24-27 అధ్యాయాలలో ప్రత్యేకించి చెప్పబడిన ఒకే ఒక దేశము) ఎదరుతిరిగిన మరియు అహంకార మానవాళికి అంతటకి ఒక గుర్తుగా ఉన్నట్లుంది. మోయాబు, భౌగోళికంగా ఎత్తైన పీఠభూమి మీద ఉండి, చాలా సంపన్న దేశముగా ఉంది ఎందుకంటే దాని వాణిజ్యమును బట్టి, అలాగే దేవునికి వేరుగా మనుష్యుల కార్యసాధనకు ఇది ఒక చిహ్నముగా ఉంది. బహుశా ఇది వీటికి పూర్వపరంగా ఉంది (1) యెషయా 24:10 లోని ''నిరాకార పట్టణము'' లేక (2) యెషయా 26:5లో చెప్పబడిన ''దుర్భేజమైన పట్టణము''.

**25:11 "యెహోవా వారి గర్వమును అణచివేయును"** క్రియ (BDB 1050, KB 1631, *Hiphil* సంపూర్ణ క్రియ, చూ. v. 10) 26:5 లో కూడా ''పట్టణము''ను యెహోవా పడగొట్టడాన్ని సూచించడానికి రెండుసార్లు ఉపయోగించబడింది (చూ. 24:10; 25:2-3). గర్విష్ట మరియు అహంకారులకు యెహోవా ఇచ్చే తీర్పుకు సంబంధించి తరచుగా వాడబడుతున్న క్రియ (చూ. 2:9,11,12,17; 5:15 [రెండుసార్లు]; 10:33; 13:11; 25:11; 29:4; 40:4; 2 సమూ. 22:28; యోబు 40:11; కీర్త. 18:27; సామె. 29:23 గమనించుము).

16:6 లో మోయాబు యొక్క మితిమీరిన గర్వము మరియు 16:14 లో దాని పతనము ప్రస్తావించబడింది.

▣

**NASB, NKJV** **"తన తంత్రముల చేతులు"**

**NRSV** **"వారి చేతుల పోరాటము"**

**TEV** **"వారి చేతులు నిస్సహాయంతో కృంగిపోతాయి"**

**NJB** **"తన చేతులు ఏమి చేసినను"**

**JB** **"ఆయన తన చేతులు చాచును"**

**Peshitta** **"వారి చేతుల చెరుపు"**

JPSOA ''వారి అధికార చిహ్నలతో,'' అనేదానికి సవరణను ప్రతిపాదించింది, ఇది ''దుర్భేధ్యమైన కోటగోడలు'' కు కలుపబడింది, చూ. 12 వ. వచనము.

''తంత్రము'' అనే పదముతో సమస్య ఉంది, ארבות (BDB 70), పా.ని. ఇది ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది, అయితే దీనికి దగ్గర నిర్మాణము מארב (BDB 70) అర్థము ''దొంగదెబ్బ'' లేక ארב (BDB 70) అర్థము ''పొంచి ఉండుట'' లేక ''దొంగదెబ్బ,'' అయితే ఇది ఈ సందర్భానికి సరిపోవుట లేదు.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన <u>మార్గదర్శిక</u> వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంథములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 25:9 మరియు 24:21 లోని ''ఆ దినము'' ల మధ్య ఉన్న తేడా ఏమిటి?
2. 25:10-12 లో మోయాబు ఎందుకు ఒంటరిగా వదిలిపెట్టబడింది?

# యెషయా 26

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని కాపుదలలో ఒక విశ్వాస గీతము | రక్షణగీతము | వియజగీతము | దేవుడు తన ప్రజలకు విజయము చేకూర్చుతాడు | కృతజ్ఞత కీర్తన |
| 26:1-6 (1-6) | 26:1-11 (1b-6) | 26:1-6 (1-6) | 26:1-19 (1-6) | 26:1-6 (1-6) |
| | | అంత్యకాల కీర్తన | | ఒక కీర్తన |
| 26:7-10 (7-10) | (7-9) | 26:7-15 (7-15) | (7-18) | 26:7-19 (7-11) |
| | (10-11) | | | |
| 26:11-19 (11-19) | | | | |
| | 26:12-19 (12-15) | | | (12-15) |
| | (16-18) | 26:16-19 (16-19) | | (16-19) |
| | (19) | | (19) | |
| | రాబోవు తీర్పునుండి ఆశ్రయమును పొందుట | నాల్గవ అంత్యకాల భాగము (26:20-27:1) | తీర్పు మరియు పునరుద్ధరణ | ప్రభువు యొక్క తీర్పు |
| 26:20-21 (20:21) | 26:20-27:1 (20:21) | 26:20-21 (20:21) | 26:20-21 | 26:20-27:1 (20:21) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. గుర్తుంచుకోండి, 24వ. అధ్యాయంలో ప్రారంభమైన సాహిత్యభాగంలో యెషయా 26 మరియు 27 లు ఒక భాగంగా రూపొందించబడ్డాయి.

B. 24-27 అధ్యాయాలు యెషయా 13-23 లో ఉన్న చుట్టుప్రక్కలున్న అన్యప్రజలకు విరోధంగా తీర్పు దేవోక్తుల వరుసలకు యొక్క ముగింపుగా ఉంచిన సాహిత్యభాగము. తీర్పు అనేదే చివరి పదము కాదు! దేవుని కృపాకనికరాలకు ఒక నిత్యత్వము, చేర్చుకోవడం, విమోచన ప్రణాళికలు ఉన్నాయి!

C. ఈ భాగమంతా రెండు పట్టణాల మీద ఉన్న విన్యాసమై ఉంది.

1. ఈ పట్టణాలు కయీను యొక్క పతన మానవ వంశము చేత కట్టబడ్డాయి, వారు పూర్తిగా వారి అవసరాలను వారి సొంత శక్తిసామర్థ్యాలతో తీర్చుకొంటున్నారు (అది., ఆదికాండము 10-11).
2. దేవుడు నివాసము ఉండే మరియు ఆయన విశ్వాస అనుచరులు (అన్యులు మరియు యూదులు) వచ్చి ఆయనను ఆరాధించే (చూ. యెషయా 2:2-4; 19:18-25; హెబ్రీ. 11:10; 12:22; 13:14; ప్రక. 21:1-2) సీయోను పట్టణము (అది., యెరూషలేము దేవాలయములో ఉన్న నిబంధన మందసము మీద ఉన్న రెండు *Cherubim* రెక్కల మీద).

D. పట్టణాలు ప్రజలు గుంపులు/తెగలను తెలియజేస్తున్నాయి.

| మానవపట్టణాలు | దేవుని పట్టణము |
|---|---|
| 1:7,8, కాల్చివేయబడిన యూదయ పట్టణాలు | 1:26, నీతి పట్టణము, విశ్వాసమైన పట్టణము |
| 1:21, విశ్వాసముగా ఉండిన పట్టణము వేశ్య పట్టణముగా మారింది | |
| 6:11, యూదయ పట్టణాలు విద్వంసంచేయబడ్డాయి | |
| 14:17-21 అన్ని పట్టణాలు విధ్వంసంచేయబడ్డాయి | |
| 14:31 పిలిష్తియా పట్టణాలు | 19:18-22, ఐగుప్తు పట్టణాలు దేవుని ఆరాధించాయి |
| 17:1-3,9; సిరియా పట్టణాలు పాడైపోయాయి | 19:23-25, ఐగుప్తు మరియు అష్షూరు పట్టణాలు అన్ని దేవుని ప్రజలుగా మారారు |
| 19:2, ఐగుప్తు పట్టణాలు ఒకదానినొకటి నాశనము చేసికొన్నాయి | |
| 22:2,9; జయోత్సాహ పట్టణము, యెరూషలేము పడిపోయింది | |
| 23, తైరు నాశనమైపోయింది | 25:6-9 దేవుని పర్వతము మీద విందు (అది., పట్టణాలు యెరూషలేమును అణగద్రొక్కాయి) |
| 24:1-25:5, పట్టణాల యొక్క విశ్వవ్యాప్త నాశనము | |
| 25:19-12, మోయాబు మరియు ఆయన అతఃపురము, కోట | 26:1, ఒక బలమైన పట్టణము, యెరూషలేము, పునర్నిర్మించబడడము |
| 26:5, సురక్షిత పట్టణము, బహువా మోయాబు కావచ్చు | |
| 27:10 శత్రు దుర్బేజ్యమైన పట్టణాల పతనము | 45:13, నా పట్టణము (చూ. యెషయా 44:23) |
| 29:1, ‘‘Ariel’’ (యెరూషలేము) | |
| 33:2,19, విజయోత్సామ పట్టణము (యెరూషలేము) | 52:1-6, పరిశుద్ధ పట్టణము |

| | |
|---|---|
| 48:2, పరిశుద్ధ పట్టణము, కేవలము పేరులో మాత్రమే | 60:14, ప్రభువు యొక్క పట్టణము<br>62:12, కదిలింపబడని పట్టణము<br>66:6, పట్టణము నుండి గంభీర స్వరము, దేవాలయము నుండి స్వరము |

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 26:1-6**

1ఆ దినమున యూదాదేశములో జనులు ఈ కీర్తన పాడుదురు
బలమైన పట్టణమొకటి మనకున్నది
రక్షణను దానికి ప్రాకారములుగాను బురుజులుగాను ఆయన నియమించియున్నాడు.
2సత్యము నాచరించు నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారములను తీయుడి.
3ఏవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు.
ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.
4యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము
యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి.
5ఆయన ఉన్నతస్థల నివాసులను ఎత్తయిన దుర్గమును దిగగొట్టువాడు ఆయన వాని పడగొట్టెను
నేలకు దాని పడగొట్టెను ఆయన ధూళిలో దాని కలిపి యున్నాడు
6కాళ్లు, బీదలకాళ్లు, దీనులకాళ్లు,
దాని త్రొక్కు చున్నవి.

**26:1 "ఆ దినమున"** ఇది దేవుడు తన సృష్టిని దర్శించడాన్ని సూచిస్తున్నది. ఈ సందర్శన ఒక ఆశీర్వాదానికైనా కావచ్చు లేక ఒక తీర్పుకైనా కావచ్చు. 2:11 లోని పూర్తి నోట్స్ చూడుము.

▣ ''కీర్తన'' ఈ సాహిత్యభాగంలో అనేక కీర్తనలు ఉన్నాయి (అది., 24-27 అధ్యాయాలు).

1. తీర్పు, 23:15-18
2. తీర్పు, 24:7-11
   ఆరాధన, 24:14-16
3. కృతజ్ఞత మరియు స్తుతి, 25:1,3,6,9
4. అనందించుట, 26:1,19
5. ఆనందించుట, 27:2

ఈ రకమైన సంగీతము/స్తుతి తీర్పుకు గాని లేక ఆశీర్వదించుటకు గాని రాబోవు యెహోవాను ప్రతిబింబిస్తున్నది (చూ. ద్వితీయోపదేశకాండము 27-28).

▣ **''బలమైన పట్టణము ఒకటి మనకున్నది''** 1-6 వచనాలలో ఈ పట్టణము 5వ. వచనములో విడిచిపెట్టబడిన, దేవుని యొక్క పట్టణము, పునరుద్ధరించబడిన యెరూషలేము, ఇది తన భూమినంతా దేవుని పునరుద్ధరింపుకు ఒక చిహ్నముగా ఉంది. పైన ఉన్న పూర్వపరం D చూడుము.

▣ **''రక్షణను దానికి ప్రాకారములుగాను బురుజులుగాను ఆయన నియమించియున్నాడు''** ఈ బురుజులు మట్టితో చేయబడినవి, ఇవి పట్టణ ప్రాకారాలను దాటి రావడానికి దాడి పరికరాలను రానివ్వవు. నామవాచకము యెహోవాను సూచిస్తున్నది.

''భద్రత'' అనే పదము యొక్క మూలార్థము ''రక్షణ'' (BDB 446), 33:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

**26:2 ''నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారములను తీయుడి''** ఇది పరిశుద్ధ పట్టణము మరియు దేవాలయలోనికి ప్రవేశాన్ని సూచిస్తున్నది (చూ. 60:11,18; 62:10).

''జనము'' (BDB 156) అనే పదము సహజంగా ఒక అవమానకరమైన విధానంలో అన్యులను సూచించడానికి ఉపయోగింపబడింది అయితే ఇక్కడ ఇది విశ్వాసవంతమైన యూదా జనాంగాన్ని ఒక సానుకూల శబ్దార్థంతో సూచించబడింది. గుర్తుంచుకోండి, సందర్భము, సందర్భము, సందర్భము!

▣ **''అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు''** 2-4 వచనాలు చూడడానికి హెబ్రీ పదము ''విశ్వాసముగా ఉండుట'' లేక ''ఆధారపడతగ్గ'' పదాల మీద విన్యాసముగా ఉన్నట్లున్నాయి. 22:23 లోని ప్రత్యేక అంశము చూడుము. ఈ వచనము ఈ కింది వాటిద్వారా విశ్వాస కొనసాగింపును ఉద్ఘాటిస్తున్నాయి

1. ''ఉంచుకొనుట'' (BDB 1036, KB 1581) **యొక్క** *Qal* సకర్మక క్రియ
2. ''విశ్వాసము'' (BDB 53) యొక్క బహువచనము

మళ్ళీ, ఇది ఒక వ్యక్తిని సూచిస్తున్నదా లేక ఒక జాతిని ఉద్దేశిస్తున్నదా అనేది చెప్పలేకపోతున్నాము (చూ. NRSV, JB, REB). ఇది కొంత వరకు 24:13 లోని సమస్యలాగా ఉంది (చూ. యెషయా 30:15). దేవుని యొక్క న్యాయతీర్పు మధ్య కూడా నిజమైన ప్రజలు ఆయన యందు నమ్మిక ఉంచి ఉంటారు.

**26:3 ''ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు''** నిబంధన కోణాన్ని గమనించండి.

1. విశ్వాసుల యొక్క మనస్సు యెహోవా మీద ఉంటుంది (BDB 701, KB 759, *Qal* సకర్మక క్రియ అయితే ఒక సకర్మక భావముతో ఉపయోగింపబడింది, చూ. 1 దిన. 29:18).
2. ఆయనను/ఆమెను యెహోవా కాపాడును (BDB 665 I, KB 718, *Qal* అసంపూర్ణము, నిబంధన సంబంధాలకు ఇద్దరు పాలిభాగస్తులు కావాలి, 1:19 లోని ప్రత్యేక అంశము చూడుము)
3. ''పూర్ణశాంతి'' *shalom* (BDB 1022, చూ. DSS) యొక్క రెటింపుగా ఉంది. యెషయాలోని ఈ భాగంలో ఇలా రెంటింపు పదాలు చాలా సహజంగా వస్తున్నాయి.

▣ **''అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు''** ''నమ్మిక'' (BDB 105, KB 120, *Qal* సకర్మక క్రియ) కు అర్థము యెహోవా యందు ''నమ్మకము'' ఉంచడము (చూ. 12:2; 26:4; 36:15; 37:10; 50:10). గమనించండి, తదుపరి రాబోతున్న ఇదే పదము ప్రార్థనార్థకములో ఉంది. దేవునితో కేవలము విధేయత మాత్రమే కాకుండా వ్యక్తిగత సంబంధము కలిగి ఉండాలనే ముఖ్యమైన సిద్ధాంత అంశము ఇది. రెండు కూడా కీలకమైన విషయాలే!

**26:4 "యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి"** క్రియ (BDB 105, KB 120, *Qal* ప్రార్థనార్థకము) 22:23 లోని ప్రత్యేక అంశము చూడుము.

4వ. వచనము యొక్క మొదటి వరుసలోని దేవుని పేరు యెహోవా; రెండవ వరుసలోని సంక్షేపము Yah మరియు YHWH, 1:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

''యుగయుగములు'' (BDB 723 I) అనే పదము మొదట బహువచనము గాను అటుతరువాత ఏకవచనములో ఉంది (నిర్మాణము, చూ. 65:18; కీర్త. 83:18; 92:8). ఈ నిర్మాణము, ''నిరంతరము'' (BDB 761) తో పాటు యెహోవా కొరకు ఉపయోగింపబడింది, ఇది ఈ జీవితము తరువాత కూడా ఆయనతోటి వ్యక్తిగత సంబంధాన్ని తెలియజేస్తున్నది (చూ. 14,19 వచనాలు; కీర్త. 23:6).

▣ **"మనకు ఒక నిత్యాశ్రయదుర్గము ఉంది"** ''బండ'' అనే పదము దేవుని యొక్క మారని లక్షణానికి ఒక సాదృశ్యమై ఉంది (చూ. కీర్త. 18:1, 2; యెషయా 17:10; 30:29; 44:8).

**26:5 "ఉన్నత స్థలనివాసము"** ఇది బహుశా మోయాబు యొక్క గర్వకారణము కావచ్చు (చూ. 25:10-12), ప్రత్యేకించయి 12వ. వచనము. మానవ గర్వము మరియు అహంకారము ఎప్పటికైనా దేవుని తీర్పుకు గురి అవుతాయి.

**26:6** ఇక్కడ యెహోవా తన ప్రజల తరుపున పనిచేస్తున్నాడు. ''త్రొక్కివేయట'' అనే భావము దీనిని 25:10 తో జతకలుపుతున్నది, మోయాబు మీద దేవుని తీర్పువలె ఉంది, అయితే ఈ సందర్భములో ఇది మానవులందరికి, పాపులు, తిరుగబడుతున్న సమాజమంతటికి ఒక గుర్తు వలె ఉంది (ప్రకటనలో ఇలాంటిదే బబులోనుకు కూడా ఉపయోగింపబడింది).

కాళ్ళకు సంబంధించిన వివిధ పదాలను గమనించండి.

1. క్రియ, ''త్రొక్కుట'' (BDB 942, KB 1245, *Qal* అసంపూర్ణము)
2. నామవాచకము, ''కాళ్ళు'' (BDB 919, ఏకవచనము)
3. నామవాచకము, ''కాళ్ళు'' (BDB 919, బహువచనము)
4. నామవాచకము, ''అడుగులు'' (BDB 821)

ఈ అధ్యాయానికి అనేక ద్వంద్వ పదాలు ఉన్నాయి, అవి పెద్ద పెద్ద వాక్యాలను సూచిస్తున్నాయి.

1. సమాధానం, 3వ. వచనము
2. యెహోవా, 4వ. వచనము
3. కాళ్ళు, 6వ. వచనము

24-27 అధ్యాయాలలోని జంట క్రియాపదాలను గుర్తుంచుకోండి.

1. ''క్షీణించిపోవు చున్నది,'' BDB 615, KB 663, *Qal* సంపూర్ణ క్రియ, 24:4
2. ''నిలిచిపోయెను,'' BDB 991, KB 1407, *Qal* సంపూర్ణ క్రియ, 24:8
3. ''మద్యము'' BDB 1059, KB 1667, *Qal* అసంపూర్ణ క్రియ మరియు అసమాపక క్రియ, 24:9
4. ''మోసము,'' BDB 93, KB 108, *Qal* అసమాపకము మరియు సంపూర్ణము (రెండుసార్లు), 24:16
5. ''త్రొక్కబడుట'', BDB 190, KB 218, *Niphal* సంపూర్ణము మరియు భావరూపకము, 25:10
6. ''చేతులుచాపుట'', BDB 831, KB 975, *Piel* సంపూర్ణము మరియు అసంపూర్ణము, 25:11
7. ''ఈదుట,'' BDB 965, KB 1314, *Qal* అసమాపకము మరియు భావరూపక నిర్మాణము, 25:11
8. ''శరణ్యము,'' BDB 105, KB 120, *Qal* సంపూర్ణ అసమాపకము మరియు *Qal* ప్రార్థనార్థకము, 25:3,4
9. ''పడగొట్టెను'', BDB 1050, KB 1631, *Niphal* అసంపూర్ణము (రెండుసార్లు), 26:5

10. ‘‘చూచుట’’, BDB 302, KB 301, *Qal* అసంపూర్ణము (రెండుసార్లు), 26:11
11. ‘‘వృద్ధిచేయుట,’’ BDB 414, KB 418, *Qal* సంపూర్ణము (రెండుసార్లు), 26:15
12. ‘‘ఆయనను చేయనియ్యుము,’’ BDB 793, KB 889, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది (రెండుసార్లు), 27:5
13. ‘‘కొట్టుట’’, BDB 645, KB 697, *Hiphil* అసమాపకము మరియు సంపూర్ణము, 27:7

▣ **‘‘బీదలకాళ్లు, దీనులకాళ్లు’’** అణగద్రొక్కువాడు యెహోవాయే, అయినా కొన్నిసార్లు ఆయన తన ప్రతినిధులను ఉపయోగిస్తాడు (అది., అష్షూరు, బబులోను). ఇక్కడ ఎవరైతే చీదరింపబడుతున్నారో ఆ పేదలు మరియు దీనులు దేవుని ప్రతినిధులుగా ఉన్నారు (చూ. 3:14-15).

**NASB (సవరించబడిన) వాక్యము: 26:7-10**

7నీతిమంతులు పోవుమార్గము సమముగా ఉండును
నీతిమంతుల త్రోవను నీవు సరాళము చేయుచున్నావు.
యెహోవా, నీ తీర్పుల మార్గమున నీవు వచ్చుచున్నావని
8మేము నీకొరకు కనిపెట్టుకొనుచున్నాము
మా ప్రాణము నీ నామమును నీ స్మరణను ఆశించు చున్నది.
9రాత్రివేళ నా ప్రాణము నిన్ను ఆశించుచున్నది
నాలోనున్న ఆత్మ ఆసక్తితో నిన్ను ఆశ్రయించు చున్నది.
నీ తీర్పులు లోకమునకు రాగా లోకనివాసులు నీతిని నేర్చుకొందురు.
10దుష్టులకు దయచూపినను
వారు నీతిని నేర్చుకొనరు
వారు ధర్మక్షేత్రములో నివసించినను
యెహోవా మాహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు.

**26:7 “మార్గము. . .సమము. . . సరాళము”** ఒక రాజు యొక్క రాకకు ఒక మార్గాన్ని సిద్ధంచేయు విధానం మీద ఉన్న ఒక విన్యాసమై ఉన్నది. ఇది సాదృశ్యంగా దేవుని రాకడ కొరకు ఒక ఆత్మసంబంధ సిద్ధపాటుగా ఉపయోగించడమైనది. ఇదే అంశాన్ని బాప్తిస్మమిచ్చు యోహాను తన సొంత పరిచర్య కొరకు ఉపయోగించుకొన్నాడు (చూ. 40:3,4; 42:16; 45:13; మత్తయి 3:3; మార్కు 1:3; లూకా 3:4-6; యోహాను 1:25).

ఒక సమమైన, సరాళమైన మార్గము దైవభక్తిగల జీవినశైలి మరియు నిబంధన విధేయతలైన చక్కటి మార్గాన్ని మనసుకు తెస్తాయి. ఒక నమ్మకమైన విశ్వాసి ఇలా సూచించబడుతాడు

1. దేవుని కొరకు ఆశించే ప్రాణము (వ్యక్తిగత సంబంధము, చూ. 9వ. వచనము)
2. దేవుని కొరకు జీవించే జీవితము (విధేయత, చూ. 8వ. వచనము)

▣

**NASB, NJB** **“ఓ నీతిమంతుడా”**
**NKJV** **“ఓ ఉన్నతమైన నీతిమంతుడా”**
**NRSV, JPSOA** **“ఓ న్యాయవంతుడా”**

బైబిలులో ఇక్కడ ఒకచోట మాత్రమే దేవునికి ఈ పేరు ఉపయోగింపబడింది. కొంతమంది దీనిని ''నీతిమంతుడు'' అనే భావానికి సంబంధించినదిగా చూస్తున్నారు (చూ. 24:16), మరి కొన్ని తర్జుమాలు దీనిని దేవునికొక బిరుదుగా చేశాయి, మరి కొందరు ఇది ఆయన అనుచరులు (LXX, Peshitta, JB, REB) తిరిగి వారు పునరుద్ధరించబడిన యెరూషలేముకు వస్తున్నప్పుడు ఒక మంచి ప్రయాణము వలె చూస్తున్నారు (చూ. 42:16).

**26:8 "మార్గము"** ఈ పదము (శబ్దార్థము, దారి, BDB 73) 7వ. వచనములోని ''మార్గము''నకు ఎలా సంబంధించి ఉందో గమనించండి.

1. 7వ. వచనము, ఉన్నది ఉన్నట్లు తీసికొనే దారి
2. 8వ. వచనము, జీవనశైలి

▣ **"మేము నీకొరకు కనిపెట్టుకొనుచున్నాము"** క్రియ (BDB 875, KB 1082, *Piel* సంపూర్ణము) NASB ద్వారా ఇంగ్లీషు సర్వనామము ''అత్యతగా'' అని తర్జుమా చేయబడింది. మిగిలిన ఇంగ్లీషు తర్జుమాలలో ఇది లేదు. ఇది కష్టపరిస్థితులలో సయితము ఓపికగా దేవుని యందు నమ్మిక/ఆశను కలిగి ఉండడాన్ని ప్రతిబింబిస్తున్నది (చూ. 8:17; 25:9; 33:2).

ప్రత్యేక అంశము: దేవుని బయలుపాటుకు ఉపయోగించబడిన పదాలు (ద్వితీయోపదేశకాండము మరియు కీర్తనల గ్రంధాన్ని ఉపయోగించి) (Special Topic: TERMS FOR GOD'S REVELATION)

**ప్రత్యేక అంశము: దేవుని బయలుపాటుకు ఉపయోగించబడిన పదాలు (ద్వితీయోపదేశకాండము మరియు కీర్తనల గ్రంధాన్ని ఉపయోగించి)**

I. ''కట్టడలు,'' BDB 349, ''ఒక విధి, తీర్పు, లేక నిర్ణయము''
   A. పుంలింగము, חק - ద్వితీ. 4:1,5,6,8,14,40,45; 5:1; 6:1,24; 7:11; 11:32; 16:12; 17:19; 26:17; 27:10; కీర్త. 2:7; 50:16; 81:4; 99:7; 105:10,45; 148:6
   B. స్త్రీలింగము, חקה - ద్వితీ. 6:2; 8:11; 10:13; 11:1; 28:15,45; 30:10,16; కీర్త. 89:31; 119:5, 8,12,16,23,26,33,48,54,64,68,71,80,83,112,124,135,145,155,171

II. ''ధర్మశాస్త్రము'' BDB 435, KB 1710, ''ఉపదేశము''
   ద్వితీ. 1:5; 4:44; 17:11,18,19; 27:3,8,26; 28:58,61; 29:21,29; 30:10; 31:9; కీర్త. 1:2; 19:7; 78:10; 94:12; 105:45; 119:1,18,29,34,44,51,53,55,61,70,72,77,85,92,97,109,113,126,136,142, 150,153,163,165,174

III. ''సాక్ష్యాలు'' BDB 730, KB790, ''దైవిక నియమాలు''
   A. బహువచనము, עדה - ద్వితీ. 4:45; 6:17,20; కీర్త. 25:10; 78:56; 93:5; 99:7;119:22,24,46,59,79,95,119, 125,138,146,152,167,168
   B. עודת లేక עדת - కీర్త. 19:7; 78:5; 81:5; 119:2,14:31,36,88,99,111,129,144,157

IV. ''విధులు'' BDB 824, KB959, ''ఒక విధి''
   - కీర్త. 19:8; 103:18; 111:7; 119:4,15,27,40,45,56,63,69,78,87,93,94,100,104,110,128,134,141, 159,168,173

V. ''ఆజ్ఞలు'' BDB 846, KB 622
   ద్వితీ. 4:2,40; 5:29; 6:1,2,17,25; 8:1,2,11; 10:13; 11:13; 15:5; 26:13,17;

30:11,16; కీర్త. 19:8; 119:6,10,19,21,32,35,47,48,60,66,73,86,96,98,
115,127,131,143, 151,166,176

VI. ‘‘తీర్పులు/నిర్ణయాలు’’ BDB 1048, KB 651, ‘‘ఆదేశాలు’’ లేక ‘‘న్యాయము’’

ద్వితీ. 1:17; 4:1; 5,8,14,45; 7:12; 16:18; 30:16; 33:10,21; కీర్త. 10:5; 18:22;
19:9; 48:11; 89:30; 97:8; 105:5,7; 119:7,13,20,30,39,43,52,62,75,84,102
106,120,137,149,156,160,164; 147:19; 149:9

VII. ‘‘ఆయన విధానాలు’’ BDB 202, KB 231, తన ప్రజల జీవనశైలికి యెహోవా మార్గదర్శకాలు

ద్వితీ. 8:6; 10:12; 11:22,28; 19:9; 26:17; 28:9; 30:16; 32:4; కీర్త. 119:3,5,
37,59

VIII. ‘‘ఆయన పలుకులు’’

A. BDB 182, KB 211 - ద్వితీ. 4:10,12,36; 9:10; 10:4; కీర్త.
119:9,16,17,25,28,42,43,49,57,65,74,81,
89,101,105,107,114,130,139,147,160,161,169

B. BDB 57, KB 67

1. ‘‘వాక్యము’’ - ద్వితీ. 33:9; కీర్త. 119:11,67,103,162,170,172
2. ‘‘వాగ్దానము’’ - కీర్త. 119:38,41,50,58,76,82,116,133,140,148,154
3. ‘‘ఆజ్ఞ’’ - కీర్త. 119:158

ఇవన్ని కూడా ఇశ్రాయేలీయులకు దేవుడు తనను తాను ప్రత్యేకముగా బయలుపరచుకొన్న దానిని సూచిస్తున్నాయి. ప్రాముఖ్యంగా అవన్ని పర్యాయపదాలే. ప్రత్యేక అంశము: దైవప్రేరణ చూడుము.

Copyright © 2014 Bible Lessons International

▣ **‘‘మా ప్రాణము నీ నామమును నీ స్మరణను ఆశించు చున్నది’’** ఇది తన దేవుని కొరకు ఒక ఆరాధికుని వ్యక్తిగత ఆశ (చూ. 9వ. వచనము; 25:9). ‘‘నీ నామము’’ దేవుని యొక్క స్వభావలక్షనాన్ని ప్రదర్శిస్తున్నది (అది. నిర్గ. 3:15:కరీత. 135:13). ‘‘నీ జ్ఞాపకము’’ స్తుతిలో ప్రకటింపబడుతున్న తన విమోచన గొప్పకార్యాలను ప్రదర్శిస్తున్నది.

**26:9** 9వ. వచనములోని మొదటి రెండు వరసలు కీర్తనల వలె ఉన్నాయి. ఆరాధికుడు యెహోవాను ఎంతగానో ఆశిస్తున్నాడు, ఆయనను గురించిన సత్యాలను బట్టి కాక, స్వయాన తననే ఆశిస్తున్నాడు.

1. ఆశించుట, BDB 16, KB 20, *Piel* సంపూర్ణము
2. వెదకుట, BDB 1007, KB 1465, *Piel* అసంపూర్ణము, కీర్త. 63:1; 78:34; హోషియా 5:15

ఇది చాలా బలమైన వ్యక్తిగత భాష. ఇది నాకు కీర్త. 42:1-2 ను గుర్తుచేస్తున్నది. మనము ఆయనను ఎరగడానికి చేయబడ్డాము. ఆయనకు వేరుగా మనము సమాధానాన్ని పొందలేము! మన ఆత్మలు ఆయన పోలిక మరియు స్వరూపములో చేయబడ్డాయి, ఆయననే ఆశిస్తాయి!

▣ ఆ తరువాత రెండు వరుసలు మరియు 10వ. వచనము దేవుని యొక్క ఓర్పును తప్పుగా అర్ధము చేసికొని, ఆయనే దయను అలుసుగా తీసికొన్న దుష్టసమూహాన్ని గురించి మాట్లాడుతున్నాయి (చూ. రోమా 2:4-5). దేవుని ధర్మశాస్త్రము (అది., తీర్పు) అన్య జాతుల తనను తెలిసికోడానికి సహాయపడుతుంది (చూ. 11 వ. వచనము), అయితే ఇశ్రాయేలీయుల యొక్క అవిధేయత బయలుపాటును మూసివేసింది. చివరికి ఇశ్రాయేలీయేలు సయితము వారి వంశ పరంపరలు బట్టి ఆయననే అలుసుగా తీసికొన్నారు (అది., అబ్రహాముకు ఇచ్చిన వాగ్దానము).

విశ్వాసులైన భూనివాసులు విశ్వసనీయతను నేర్చుకొన్నారు (9d వచనము), కాని దుష్టులు నేర్చుకోలేదు (10b వచనము).

▣ **"తీర్పులు"** 3:1 లోని ప్రత్యేక అంశము: యెషయా గ్రంథములోని న్యాయాధిపతి, తీర్పు, న్యాయము చూడుము.

**26:10 "దుష్టులకు దయచూపినను"** ఈ వచనము యెహోవా యొక్క బయలుపాటు ఉద్దేశాన్ని (అది., వారిని మార్చడానికి దుష్టుల దగ్గరకు చేరుట) కార్యాలను తెలియజేస్తున్నది.

1. వారికి దయచూపించును (అది., కనికరము), BDB 335, KB 334, *Hophal* అసంపూర్ణము
2. వారు "ధర్మక్షేత్రములో నివసించుటకు" అనుమతింపబడ్డారు
3. ఆయన వారికి స్పష్టముగా సంకేతము పంపాడు (అది., తన చేతులెత్తి), 11వ. వచనము

యెహోవా తనను తాను బయలుపరచుకొనుటను బట్టి దుష్టుల ప్రతిస్పందన ఏమిటి?

1. వారు నీతిని నేర్చుకొనలేదు, 10వ. వచనము
2. న్యాయముగా ప్రవర్తించలేదు, 10వ. వచనము
3. యెహోవా యొక్క మహాత్యాన్ని ఆలోచించలేదు, 10వ. వచనము
4. తన ప్రజల పట్ల తనకున్న ఆశను చూడలేదు, 11వ. వచనము

**NASB (సవరించబడిన) వాక్యము: 26:11-19**

**11యెహోవా, నీ హస్తమెత్తబడి యున్నదిగాని జనులు దాని చూడనొల్లరు**
**జనులకొరకైన నీ ఆసక్తిని చూచి వారు సిగ్గుపడుదురు**
**నిశ్చయముగా అగ్ని నీ శత్రువులను మింగివేయును.**
**12యెహోవా, నీవు మాకు సమాధానము స్థిరపరచుదువు**
**నిజముగా నీవు మా పక్షముననుండి మా పనులన్నిటిని సఫలపరచుదువు.**
**13యెహోవా, మా దేవా, నీవు గాక వేరు ప్రభువులు మమ్ము నేలిరి**
**ఇప్పుడు నిన్ను బట్టియే నీ నామమును స్మరింతుము**
**14చచ్చినవారు మరల బ్రదుకరు ప్రేతలు మరలలేవరు**
**అందుచేతను నీవు వారిని దండించి నశింపజేసితివి**
**వారికను స్మరణకు రాకుండ నీవు వారిని తుడిచి వేసితివి.**
**15యెహోవా, నీవు జనమును వృద్ధిచేసితివి జనమును వృద్ధిచేసితివి.**
**దేశముయొక్క సరిహద్దులను విశాలపరచి**
**నిన్ను నీవు మహిమపరచుకొంటివి.**
**16యెహోవా, శ్రమలో వారు నిన్ను తలంచుకొనిరి**
**నీ శిక్ష వారిమీద పడినందున**
**వారు విశేషముగా దీన ప్రార్థనలు చేసిరి**
**17యెహోవా, ప్రసూతికాలము సమీపింపగా**
**గర్భవతి వేదనపడి కలిగిన వేదనలచేత మొఱ్ఱపెట్టునట్లు**
**మేము నీ సన్నిధిలో నున్నాము.**

| |
|---|
| [18]మేము గర్భము ధరించి వేదనపడితివి<br>గాలిని కన్నట్టు ఉంటిమి<br>మేము లోకములో రక్షణ కలుగజేయకపోతివి<br>లోకములో నివాసులు పుట్టలేదు.<br>[19]మృతులైన నీవారు బ్రదుకుదురు<br>నావారి శవములు సజీవములగును<br>మంటిలో పడియున్నవారలారా, మేల్కొని ఉత్స హించుడి.<br>నీ మంచు ప్రకాశమానమైన మంచు<br>భూమి తనలోని ప్రేతలను సజీవులనుగా చేయును. |

**26:11 "నీ హస్తమెత్తబడి యున్నది"** ఇది యెహోవా యొక్క గతములో మరియు వర్తమానములోని కార్యాలకు చెప్పబడిన ఒక భాషీయపదము. అవి స్పష్టముగా ఉన్నాయి, అయితే తన ప్రజల యొక్క శత్రువులు వాటిని చూసి, అర్థము చేసికొనలేదు (చూ.10 వచనము; 5:12,25: 8:11; 9:12; 10:4,10; 11:15; 13:2; 14:26-27; 23:11; 25:10; 28:2, మొ.).

▣ **"నిశ్చయముగా అగ్ని నీ శత్రువులను మింగివేయును"** ఇది బహుశా జస్సీవు భావముతో ఉపయోగింపబడిన ఒక అసంపూర్ణమై ఉండచ్చు (అది., నీ శత్రువులను అగ్ని దహించును కాక'').

**26:12** ఇది యెహోవా యొక్క సారభౌమత్వాన్ని గురించిన ఒక బలమైన వాక్యము. తన గొప్ప విమోచన సంకల్పము కొరకు ఆయన ఇశ్రాయేలీయుల తరుపున (చూ. యెహె. 36:22-38) పనిచేస్తున్నాడు!

**26:13 "వేరు ప్రభువులు"** ఇది 2:8; 27:9 లోని అబద్ధ దేవుళ్ళను సూచించే అవకావముంది, అయితే ఇది ఇశ్రాయేలీయులు ఎదుర్కొంటున్న వంశపారంపర్య శత్రువులకు ఒక సూచనగా ఉంది (సిరియా, అష్షూరు, బబులోను).

▣ **"నీవు గాక వేరు ప్రభువులు మమ్ము నేలిరి"** ఈ క్రియ (BDB 127, KB 142, *Qal* సంపూర్ణము) ఈ కింది అర్థాలను ఇవ్వగలదు

1. ఒక భార్యను కాని లేక ఉంపుడుకత్తెను కాని కలిగి ఉండడం, ఆది. 20:3; నిర్గ. 21:3,22; ద్వితీ. 22:22; 24:1
2. అధికారము చెలాయించుట, 26:13; 1 దిన. 4:22

ఇది విగ్రహారాధనను, ప్రత్యేకముగా సంతానసాఫల్య ఆరాధనను సూచించవచ్చు. యెహోవాయే వారి నిజమైన ''యజమాని,'' ''భర్త,'' (చూ. హోషియా. 2:14-20).

▣

| | |
|---|---|
| **NASB** | **"నీ నామమును ఒప్పుకొందుము"** |
| **NKJV** | **"నీ నామమును చెప్పుదుము"** |
| **NRSV** | **"నీ నామమును గుర్తించెదము"** |
| **NJB, REB** | **"మేము నీ నామమును స్తుతించెదము"** |
| **LXX** | **"నీ నామమును మేము పెట్టుకొందుము"** |

క్రియ (BDB 269II, KB 269, *Hiphil* అసంపూర్ణము) అర్థము ''గుర్తుంచుకోవడం''. KB దీని అర్థము ''స్తుతిలో ఒప్పుకొనుటకు'' (అది., కీర్తనలు). ఇది, కాబట్టి, ఇశ్రాయేలు దేవుని యొక్క స్వభావలక్షణాలు మరియు కార్యాలను హెచ్చిస్తున్న ఆరాధన సన్నివేశాన్ని తెలియజేస్తున్నది (సానుకూలంగా, అది., కీర్త. 71:14:16; మరియు వ్యతిరేకంగా, ఇతర దేవుళ్ళను స్తుతించకూడదు'', నిర్గ. 23:13).

ఈయన తన ప్రజలు ఆరాధింపతగ్గ యెహోవా (అది., నీ ద్వారా'') గుర్తించుకోండి.

1. జాతి విముక్తి (చూ. 15వ. వచనము, దేవాలయము)
2. వ్యక్తిగత విమోచన (చూ. 16వ. వచనము, అక్కడకు వెళ్ళడానికి ఆశ)

**26:14 ''చచ్చినవారు మరల బ్రదుకరు ప్రేతలు మరలలేవరు''** చూడడానికి ఇది 13వ. వచనము ''ఇతర యజమానులు'' కు సంబంధించినట్లుంది, వీరు మళ్ళీ ఇశ్రాయేలును ఇబ్బంది పెట్టని పరదేశ రాజులను సూచిస్తున్నది. ఈ వచనము మరణాంతర జీవితమును గురించిన సిద్ధాంతాన్ని, ప్రత్యేకించి దుష్టుల నాశనాన్ని బోధించడానికి చెప్పబడలేదు. బైబిలులో ఒక సహజ పునరుత్థానాన్ని గురించి బోధించే అనేక ఇతర వాక్యాభాగాలు ఉన్నాయి (చూ. దానియేలు 12:2; మత్తయి 25:46; యోహాను 5:28-29; అ.కా. 24:15). ఈ వచనము ఇప్పుడు తీర్పుతీర్చబడుతూ మరణించి ఉన్న రాజులు వ్యక్తిగతంగా తిరగి బ్రతకరు లేక సంకేతికంగా, మరొకసారి దేవుని ప్రజలను బాధించుటకు మరొకాలంలో రారు.

▣

**NASB** **''ప్రేతాత్మలు''**

**NRSV, JPSOA** **''ఛాయలు''**

**TEV, JB** **''దయ్యాలు''**

**NJB** **''నీడలు''**

హెబ్రీ పదము (BDB 952 I) చూడడానికి చనిపోయిన శక్తిహీనులైన, గుంతలో ఉన్న వారికి సంబంధించినట్లుంది (చూ. యోబు 26:5; సామె. 2:18; యెషయా 14:9; 26:19 నందు); ఎవరైతే తిరిగి లేస్తారో ఆ నీతిమంతుల కొరకు ఈ పదము ఉపయోగింపబడింది).

ఇదే మూలపదము (BDB 952 II) దయ్యాల కొరకు ఉపయోగించిన పదాలలో ఒకటిగా ఉంది. 14:9 లోని ప్రత్యేక అంశము చూడుము. రెఫాయిము గొప్ప యోధులు మరియు సాంకేతికంగా బలమైన రాజ్యాల కొరకు ఒక స్థిరపడిన సాదృశ్యముగా మారింది.

**26:15** అబ్రహాము వంశాము పట్ల దేవుని యొక్క నిబంధన సంకల్పముగా ఇది ఉండేది. ఇదే ఊహాభావము తరచూ మరణాంతరములోని విస్తరణగా ఉంది, ఇక్కడ యెరూషలేములో జాతులన్ని వచ్చి యెహోవాను ఆరాధిస్తాయి.

**26:16 ''వారు విశేషముగా దీన ప్రార్థనలు చేసిరి''** తన ప్రజలందరికి ఒకటిగా ఇచ్చిన దేవుని యొక్క తీర్పు క్రింద దేవుని విశ్వాసులు శ్రమపడుతున్నారు. వారు దేవుని దీన స్వరంతో దేవుని యొక్క బరువైన చేతి క్రింద ప్రార్థనలు చేస్తున్నారు.

ఇక్కడ బహుశా ఒక సిద్ధాంతపరమైన పదవిన్యాము ఉండి ఉండచ్చు.

1. ఆరాధికుని ఒక ప్రార్థన (BDB 538 #3)
2. ఇశ్రాయేలు విగ్రహారాధనలో ఒక ఆరాధికుని పాలిభాగము (BDB 538 #1,2, cf. 3:3,20)

గుర్తుంచుకోండి, సందర్భము, సందర్భము, సందర్భము అర్థాన్ని నిర్ణయిస్తుంది!

**26:17 ''గర్భవతి వలె''** తరచూ బైబిలునందు అకస్మాత్తుగా దేవుని తీర్పు వలన కలిగే శ్రమలకు సాదృశ్యముగా జన్మము ఉపయోగింపబడింది. 17-18 వచనాలను కొంతమంది మెస్సయ జన్మముగా విశ్లేసించారు (అది., క్రొత్తయుగము యొక్క పురిటినొప్పులు, చూ. మార్కు 13:8), అయితే ఈ సందర్భము తీర్పును సూచిస్తున్నట్లుంది.

**26:18 ''మేము గర్భము ధరించి వేదనపడితివి౨ గాలిని కన్నట్టు ఉంటిమి మేము లోకములో రక్షణ కలుగజేయకపోతివి౨ లోకములో నివాసులు పుట్టలేదు''** ఈ వచనము ఇశ్రాయేలీయుల తప్పనిసరైన యాజకరాజ్యంగా ఉండవలసిన కార్యభారమునకు ఒక ఉదాహరణగా ఉంది (చూ. నిర్గ. 19:4-6). వీరు అన్యజాతికి ఒక వెలుగుగా ఉండడానికి ఉద్దేశింపబడ్డారు (చూ. యెషయా 42:6; 49:6; 51:4). ఏదిఏమైనప్పటికి, వీరు దేవుని ధర్మశాస్త్రమును ఎన్నడు పాటించలేదు కనుక భూప్రజలందరూ యెహోవా తీర్పును పొందవలసి వచ్చింది. ఇదే దేవుని ఆశ కాదు (చూ. 15వ. వచనము); కాబట్టి, ఇశ్రాయేలీయులు మరియు లోకము యెడల దేవుని ఉద్దేశము భంగపరచబడింది.

యెషయాలో ''గాలి'' (BDB 924) అనే పదానికి అనేక శబ్దార్థాలు ఉన్నాయి.

1. ఊపిరి, 11:4; 25:4; 27:8; 30:28,33; 33:11; 59:19
2. గాలి, 7:2; 11:15; 17:13; 26:18; 32:2; 41:16,29; 57:13; 64:6
3. ఆత్మ
   a. దేవుని ఆత్మ, 11:2 (4 సార్లు); 30:1; 32:15; 34:16; 40:13; 42:1; 44:3; 48:16; 59:21; 61:1; 63:10, 11,14
   b. మానవ ఆత్మ, 4:4; 19:3,14; 26:9; 28:6; 29:10,24; 31:3; 37:7; 38:16: 42:5; 54:6; 57:15 (రెండుసార్లు), 16; 61:3; 65:14; 66:2

ఏదిఏమైనా జ్ఞాన సాహిత్యంలో ఈ పదము అర్థహీనత లేక ఖాళీ అని తెలియజేస్తున్నది (అది., ప్రసంగి 1:14,17; 2:11,17,26; 4:4,6,16; 5:16; 6:9). ఈ రెండువ శబ్దార్థము 26:18 మరియు 41:29 లోని యెషయా ఉపయోగానికి సరిపోతున్నదని నేను భావిస్తున్నాను. అబ్రహాము యొక్క వంశము యెహోవా వద్దకు అన్యులను తీసికొని రాలేక పోయాయి ఎందుకంటే

1. వారి వ్యక్తిగత, ఒక్కొక్కరి యొక్క పతనము
2. వారి జాతి పతనము

అయితే యోహోవా తీసికొని రాగలడు (చూ. 12వ. వచనము)!

18d వచనములోని ''పుట్టుక'' (BDB 656, KB 709, *Qal* అసంపూర్ణము) అనే పదానికి అసలు అర్థము ''వదిలివేయుటకు'' లేక ''పడవేయుటకు'', అయితే సాదృశ్యముగా ఇది జన్మనిచ్చుటకు అని ఉపయోగింపబడింది. అరాబికు మూలపదము యొక్క అర్థము జన్మనిచ్చుటకు; ఇది ప్రాధమికంగా జంతువులకు ఉపయోగింపబడింది (చూ. NIV).

**26:19 ''మృతులైన నీవారు బ్రదుకుదురు నావారి శవములు సజీవములగును''** 19వ. వచనము 14వ. వచనానికి వ్యతిరేకముగా ఉంది. కాబట్టే 14వ. వచనము సిద్ధాంతానికి ఆధారము కాదు. 19వ. వచనానికి 25:8 వచనముతో ఎక్కువ సిద్ధాంతపరమైన సంబంధము కలిగి ఉంది. 26:3 వ. వచనములో మనము చూస్తున్న ప్రశ్న ఒక జాతిని సూచిస్తున్నదో లేక ఒక వ్యక్తిని సూచిస్తూ వ్యవహరిస్తున్నదో తెలియదు. 19b వచనములోని ''వారి'' అనే పదము హెబ్రీలో వాస్తవానికి ''నా యొక్క'' అని. ఇక్కడ మళ్ళీ ఈ విన్యాసము వ్యక్తిగత వర్సెస్ జాతిగా ఉంది. ఈ ఇశ్రాయేలు జాతి పునరుత్థానమునకు యెహెజ్కేలు 37 తో సహజ సంబంధము కలిగి ఉంది.

ఈ వచనములో రెండు ప్రార్థనార్థకాలు ఉన్నాయి, ఇవి మరణించిన వారు (''ఎవరైతే మట్టిలో పడుకొని ఉన్నారో వారు) ఏమి చేయాలో తెలియజేస్తున్నాయి.

1. మేల్కొనండి, BDB 884, KB 1098, *Hiphil* ప్రార్థనార్థకము
2. ఉత్సహించండి, BDB 943, KB 1247, *Piel* ప్రార్థనార్థకము

ANE లో పునరుత్థానము అనేది సహజంగా ఉండే ఒక విషయము వలె ఉంది.

1. యోబు (క్రీ. పూ. 2000 కాలములోని ఏదోము), 14:13-15; 19:25-27
2. ఐగుప్తు మృతదేహాల భద్రత (క్రీ. పూ. 3000 ± ప్రారంభము., ఇరువది ఒకటవ రాజవంశములో సరిచేయబడింది)
3. అయితే మెసొపొటేమియాలో కాదు

మానవులు దేవునితో సహవాసము చేయడానికి సృష్టింపబడి, పాపము మరణానికి కారణమై ఉంటే, అప్పుడు విశ్వాసులు తిరిగి రావడం న్యాయము. రబ్బీలు (అది., పరిసయ్యులు) పునరుత్థానాన్ని నమ్ముతారు (చూ. అ.కా. 23:6; హెబ్రీ. 6:1-2). యేసు పునరుత్థానాన్ని నమ్మాడు (చూ. 22:23-33; లూకా 14:14; యోహాను 11:24-25). పరిలోకము అనే అంశము సహవాసమునకు సంబంధించిన అంశము. Gehenna అనేది విశ్వాసాన్ని మరియు సహవాసాన్ని ఉల్లఘించిన వారు శాశ్వతంగా దూరపరచబడే స్థలము! భౌష్యత్తుకు బైబిలు యొక్క ఊహాభావము పునరుద్ధరించబడిన ఏదేను (చూ. ప్రకటన 21:22).

▣

| | |
|---|---|
| **NASB** | **"ఉదయపు మంచు"** |
| **NKJV** | **"మొక్కల మంచు"** |
| **NRSV, NJB** | **"ప్రకాశవంతమైన మంచు"** |
| **TEV** | **"మెరిసే మంచులాగ ఉన్న"** |
| **REB** | **"మెరిసే కాంతిలాంటి మంచు"** |
| **Peshitta** | **"కాంతి యొక్క మంచు"** |
| **JPSOA** | **"మంచు లేక తాజా పెరుగుదల"** |

దీని అసలు శబ్దార్థము ''కాంతి యొక్క మంచు కొరకు''. ''వెలుగు'' (BDB 21) అనే పదానికి రెండు శబ్దార్థాలు ఉన్నాయి.

1. జీవిత కాంతి వర్సెస్ మరణపు చీకటి (బహువచనము, BDB 21 I, ఎస్తేరు 8:16 కూడా సరిపోతుంది)
2. మొక్క (BDB 21 II, ఆది. 1:11,12)

పాలస్తీనాలో కేవలం రెండు వర్షాకాలాలు మాత్రమే ఉంటాయి. ఈ రెండు కాలాల మధ్యలో పంటలు కేవలం మంచుతోనే బ్రతికి, పెరుగుతాయి. కాబట్టి, ''మంచు'' మరియు ''వెలుగు'' రెండూ జీవము మరియు మరణానికి గుర్తులు!

## NASB (సవరించబడిన) వాక్యము: 26:20-21

**20నా జనమా, ఇదిగో వారి దోషమునుబట్టి భూనివాసులను శిక్షించుటకు**
**యెహోవా తన నివాసములోనుండి వెడలి వచ్చు చున్నాడు**
**భూమి తనమీద చంపబడినవారిని ఇకను కప్పకుండ**
**తాను త్రాగిన రక్తమును బయలుపరచును.**
**21నీవు వెళ్లి నీ అంతఃపురములలో ప్రవేశించుము**
**నీవు వెళ్లి నీ తలుపులు వేసికొనుము**
**ఉగ్రత తీరిపోవువరకు కొంచెముసేపు దాగియుండుము.**

**26:20** దేవుని ప్రజలు పాపము చేశారు. దీనికి తగిన ఫలితము ఉంటుంది. తీర్పు వారి మీదికి రాబోతున్నది అయితే ఇది వెళ్ళిపోయింది.

ఈ వచనములో నాలుగు ప్రార్థనార్థకాలు ఉన్నాయి, అవి విశ్వాసులుకు దేవుని తీర్పు మధ్య కాలంలో ఎలా ఉండాలో చెపుతున్నాయి.

1. వెళ్ళి, BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము
2. ప్రవేశింపుము, BDB 97, KB 112, *Qal* ప్రార్థనార్థకము
3. వేసుకొనుము, BDB 688, KB 742, *Qal* ప్రార్థనార్థకము
4. దాగుకొనుము, BDB 285, KB 285, *Qal* ప్రార్థనార్థకము

అవి పుంలింగాలు కాని విశ్వాసులందరిని ఒకటిగా సూచిస్తున్నాయి.

ఇది నిర్గమకాండము 12 లోని పస్కా అనుభవానికి ఒక చాయగా ఉంది.

1. తలుపులు వేసికొనుము
2. క్రియ, ''దాటి వెళ్ళుట'' (BDB 716) అనేది నిర్గమకాండము 12 (BDB 820) లో ఉపయోగించిన క్రియలాంటిది కాదు, కాని భావమైతే ఒక్కటే

దేవుని తీర్పునుండి విశ్వాసులు రక్షింపబడుతారు.

**26:21 ''యెహోవా తన నివాసములోనుండి వెడలి వచ్చు చున్నాడు''** ఈ వచనము ఇక్కడ మరియు మీకా 1:3 లో మాత్రమే ఉపయోగింపబడింది. బహుశా ఇది ఈ కింది వాటిని సూచిస్తున్నట్లుంది

1. పరలోకము (అది., దేవుని సింహాసనము)
2. దేవాలయము (అది., దేవుని పాదపీఠము)

▣ **''భూమి''** 24-27 అధ్యాయాలు విశ్వవ్యాప్తక తీర్పును గురించి మాట్లాడుతున్నాయి!

# యెషయా 27

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఇశ్రాయేలీయుల విడుదల | రాబోవు తీర్పునుండి<br>ఆశ్రయము పొందుము<br>(26:20-27:1) | నాల్గవ అంత్యకాల భాగము<br>(26:20-27:1) | తీర్పు మరియు<br>పునరుద్ధరణ<br>(26:20-27:13)<br>26:20-27:1 | యెహోవా యొక్క తీర్పు<br>(26:20-27:1) |
| 27:1<br>(1) | (27:1)<br>ఇశ్రాయేలీయుల<br>పునరుద్ధరణ | 27:1<br>నాల్గవ అంత్యకాల పద్యము | | 27:1<br>యెహోవా యొక్క ద్రాక్షతోట |
| 27:2-11 (2-11) | 27:2-11 (2-5) | 27:2-11 (2-5) | 27:2-5 | 27:2-5 (2-3)<br>(4)<br>(5)<br>క్షమాపణ మరియు శిక్ష |
| | (6)<br>(7-11) | (6)<br>(7-11)<br>నిరుత్సాహము మరియు<br>విజయోత్సాహము యొక్క<br>దేవోక్తి ముగింపు | 27:6<br>27:7-9<br>27:10-11) | 27:6-11 (6-11)<br>ఇశ్రాయేలీయుల<br>తిరుగురాకడ |
| 27:12-13 | 27:12-13<br>(12)<br>(13) | 27:12-13 | 27:12<br>27:13 | 27:12-13 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఇది 24వ. అధ్యాయంలో ప్రారంభించబడిన సాహిత్యభాగానికి ముగింపునిచ్చే అధ్యాయం.

B. చివరి రెండు వరుసలు అబ్రహాము యొక్క వంశ ప్రారంభనుండి(చూ. యిర్మీయా 25:29; ఆమోసు 3:2; 1 పేతురు 4:17) అంత్యకాల తీర్పు యొక్క గొప్ప సాదృశ్యపరమైన ముగింపుకు సరిగా సరిపోతున్నాయి, అయితే ఇది మానవులందరికి అన్వయింపబడింది.

C. చివరి వచనము, 5వ. వచనము వలె, అన్యజాతులకన్నిటికి నిరీక్షణను పెంచుతున్నాయి (చూ. 2:2-4; 19:18-23; 25:2-3).

D. ఇది ఒక అద్భుతమైన పద్యకావ్య అధ్యాయం, అయితే దీని సౌధర్యం గజిబిజీ మరియు తారుమారుకు కారణమైంది. గుర్తించుకోండి, పద్యభాగ పదాల వివరణలు లేక ఇతిహాస సూచనలను కాక, చరణము యొక్క అర్ధాన్ని వెతకండి.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 27:1**

1ఆ దినమున యెహోవా గట్టిదై గొప్పదై బలమైన తన ఖడ్గము పట్టుకొనును
తీవ్రసర్పమైన మకరమును
వంకరసర్పమైన మకరమును ఆయన దండించును
సముద్రముమీదనున్న మకరమును సంహరించును.

**27:1 "ఆ దినమున"** 2:11 లోని నోట్ చూడుము.

▣ **"తీవ్రసర్పమైన మకరమును"** మకరము (BDB 531) బహుశా యుగారిటిక్ ఇతిహాసాలలోని సముద్ర జంతువుగా ఉన్నట్లుంది (యోబు 41:19-21) ఇది యోబు 3:8; కీర్త. 104:26; ఆమోసు 9:3 లలో చెప్పబడింది. ఏదిఏమైనా, కొన్నిసార్లు ఇది ఒక దుష్టదేశానికి చిహ్నముగా చెప్పబడింది (చూ. కీర్త. 74:13-14, ఐగుప్తు కావచ్చు). ఇది వారి దేశము నుండి వచ్చు నది వంకరలను సూచిస్తున్నది. కొన్నిసార్లు ఈ పదము ప్రత్యేకించి ''రాహాబు''కు సంబంధము కలుపుతున్నది, ఇలా ఇది ఐగుప్తును సూచించడానికి ఒక విధానమై ఉంది (చూ. కీర్త. 87:4; 89:9-10; మరియు యెషయా 30:7). నాకైతే ఇది ఈ సందర్భములో మనము ఒక పరంపర శత్రువుకు చిహ్నముగా చెప్పబడిన నదిని గురించి, ఐగుప్తు కావచ్చు లేక అష్షూరు కావచ్చు, మాట్లాడుకొంటున్నాము అని అనిపిస్తున్నది (చూ. 12వ. వచనము). ఈ పదము సాదృశ్యపరంగా ఇంత సులభముగా ఉపయోగించడానికి కారణం ఇది ఇంతకమునుపు ఏదో ఒక కనాను ఇతిహాస సాహిత్యములో ఉపయోగింపబడింది (చూ. కీర్త. 74:12-17; G. Archer, *Encyclopedia of Bible Difficulties* (ఎన్సైక్లోపీడియా ఆఫ్ బైబిల్ డిఫికల్టీస్), 239-240 పేజీలు) చూడుము).

ఇక్కడ వీటి మధ్య సమాంతరత్వము ఉంది

1. ఎగురుతున్న సర్పము (BDB 638 I) లేక సముద్ర క్రూరమృగము (NASB footnote)
2. వంకర సముద్ర క్రూరమృగము
3. సముద్రము నివసించే మకరము

ఇదే సూచకము (1) Ugaritic పద్యకావ్యాలు మరియు (2) యెషయా 51:9, ''మకరము'' (BDB 1072). గా కూడా గుర్తించబడిన ''రాహాబు'' ఉపయోగములో కనగొనలము.

చూడడానికి ఈ వచనానికి మరియు సందర్భానికి ఉన్న ఒకేఒక సంబంధము, 11-12 వచనాలు.

1. సృష్టికర్తగా యెహోవా, 11వ. వచనము
2. 12వ. వచనములోని ఎఫ్రాటీసు నదులు మరియు ఐగుప్తు యొక్క చిన్న సెలయేరు
3. అంత్యకాలము ఒక ప్రారంభకాలము వలె (అది., ఆదికాండము 1-2; ప్రకటన 21-22)

స్పష్టంగా చూడడానికి యెషయా చాలా సంవత్సరాలు వ్రాయబడిన రచనల యొక్క కూర్పు మరియు ఈ కూర్పు పదవిన్యాసాలు లేక సూత్రాలను ఆధారము చేసికొని చేయబడ్డాయి, చరిత్ర ఆధారాలతో కాదు.

▣ **''మకరము''** ఈ పదానికి (BDB 1072) అర్థము

1. సర్పము, నిర్గ. 7:9,10,12; ద్వితీ. 32:33; కీర్త. 91:13
2. ఘటసర్పము, నెహ. 2:13; యిర్మియా 51:34
3. సముద్ర/నది క్రూరమృగము, ఆది. 1:21; యోబు 7:12; కీర్త. 74:13; 148:7. ఇది మకరమునకు సమానముగా ఉంది (చూ. కీర్తన 74:13-14). ఇది యషయా 27:1; 51:9,10; యెహె. 29:3; 32:2 లో ఐగుప్తుకు ఒక సాదృశ్యముగా ఉపయోగింపబడింది.

ఈ రెండు నదుల విధానము ప్రాచీన తూర్పు సమీపప్రాంతాల నాగరికతకు జన్మస్థలాలుగా ఉన్నాయి (అది., నైలు మరియు టిగ్రీసు/ఎఫ్రాటీసులు).

టానిను (BDB 1072) వీటితో సమానముగా ఉంది

1. మకరము, కీర్త. 74:13-14; యెషయా 27:1
2. రాహాబు, యెషయా 51:9
3. బాషాను, కీర్త. 68:22; ఆమోసు 9:3 (చూ. NIDOTTE, వా. 3, పే. 87)

**NASB (సవరించబడిన) వాక్యము: 27:2-6**

**2ఆ దినమున**
**మనోహరమగు ఒక ద్రాక్షవనముండును దానిగూర్చి పాడుడి.**
**3యెహోవా అను నేను దానిని కాపుచేయుచున్నాను**
**ప్రతినిమిషమున నేను దానికి నీరు కట్టుచున్నాను**
**ఎవడును దానిమీదికి రాకుండునట్లు దివారాత్రము దాని కాపాడుచున్నాను.**
**4నాయందు క్రోధము లేదు**
**గచ్చపొదలును బలురక్కసి చెట్లును ఒకవేళ నుండిన యెడల యుద్ధము చేయువానివలె**
**నేను వాటిలోనికి వడిగా జొచ్చి తప్పక వాటిని కాల్చివేయుదును.**
**5ఈలాగున జరుగకుండునట్లు జనులు నన్ను ఆశ్రయింప వలెను**
**నాతో సమాధానపడవలెను వారు నాతో సమాధాన పడవలెను.**
**6రాబోవు దినములలోయాకోబు వేరుపారును**
**ఇశ్రాయేలు చిగిర్చి పూయును.**
**వారు భూలోకమును ఫలభరితముగా చేయుదురు.**

**27:2**

**NASB** **"ఒక ద్రాక్షవనము"**

**NKJV** **"ఒక ఎఱ్ఱద్రాక్షవనము"**

**NRSV, TEV** **"ఒక రమ్యమైన ద్రాక్షవనము"**

**NJB, REB** **"ఒక ప్రకాశవంతమైన ద్రాక్షవనము"**

**LXX** **"మంచి ద్రాక్షవనము"**

**JPSOA** **"ఉల్లాసవంతమైన ఒక ద్రాక్షవనము"**

''రమ్యమైన'' అనే దానికి హెబ్రీ పదము חמד (BDB 326), ఇది Biblia Hebraica Stuttgartensia నందు ఉంది, అయితే MT మరియు DSS లలో ר ఉంది కాని ד లేదు. ''ద్రాక్ష'' కు హెబ్రీ పదము חמר (BDB 330). రెండు పదాలకు హల్లులు ఉంచిన స్థలము ఒకటే. UBS Hebrew Text Project ''రమ్యము'' అనే పదానికి ''C'' రేటింగ్ (పరిగణించగల సందేహము) ఇచ్చిందవి.

ద్రాక్షవనము ఇశ్రాయేలీయులకు ఒక చిహ్నము (చూ. 5:1-7; Peshitta), అయితే ఇక్కడ, 24-27 అధ్యాయాల విశ్వవ్యాప్తక స్వభావమును బట్టి, ఇది బహుశా భూమంతటిని సూచించగలదు (చూ. 26:21; JPSOA footnote).

▣ **"పాడుడి"** ఇది ఒక *Piel* ప్రార్థనార్థకము (BDB 777, KB 854). ఇక్కడ ఈ సాహిత్య భాగంలో ప్రస్తావించబడిన అనేక ''పాటలు'' ఉన్నాయి. 26:1b నోట్ చూడుము.

**27:3** యెహోవాకు అబ్రహాము వంశముతో ఒక ప్రత్యేక సంబంధము, ఒక నిబంధన సంబంధము ఉంది. వారు ఆయన ప్రత్యేక ప్రజలు. ఏది ఏమైనా, 6వ. వచనము లోకానికంతటికి ఆయన ఒక విశ్వవ్యాప్తక ప్రణాళికను కలిగి ఉన్నాడు (చూ. ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5).

**27:4-5** ఈ వచనాలలో అనేక ఉద్బోధకాలు మరియు జస్సీవులు ఉన్నాయి.

1. నేను వాటిలోనికి వడిగా జొచ్చి, BDB 832, KB 979, *Qal* ఉద్బోధకము (క్రియ పా.ని. లో ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది)
2. తప్పక వాటిని కాల్చివేయుదును, BDB 428, KB 429, *Hiphil* అసంపూర్ణము ఒక ఉద్బోధక భావంతో ఉపయోగింపబడింది.
3. జనులు నన్ను ఆశ్రయింప వలెను, BDB 304, KB 302, *Hiphil* జస్సీవు
4. వారు నాతో సమాధాన పడవలెను, BDB 793, KB 889, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావంతో రెండుసార్లు ఉపయోగింపబడింది.

3వ. వచనము అబ్రహాము వంశస్థుల యెడల యెహోవా యొక్క అనుగ్రహము మరియు కాపుదలలను వివరిస్తున్నది; 4వ. వచనము వారి శత్రువులను కాపాడుటకు మరియు నాశనము చేయుటకు తన ఇష్టాన్ని తెలియజేస్తున్నది; 5వ. వచనము తన అనుగ్రహాన్ని మరియు కాపుదలను నమ్మడానికి ఇచ్చిన పిలుపు; 6వ. వచనము ఒకనాటికి భూమినంతటిని నింపే తన ఆశీర్వాదము యొక్క ఫలితము (ఆదికాండము 1 లోని దేవుని అసలు ఉద్దేశ్యము).

**27:4**

**NASB** **"ఉగ్రత"**

**NKJV** **"ఆగ్రహము"**

**TEV, JB** **"కోపము"**

**NJB, LXX** **"గోడ"**

**REB** **‘‘ద్రాక్షరసము’’**

**Peshitta** **‘‘కంచె’’**

ఎన్ని ఐచ్ఛికాలు ఉన్నాయో గమనించండి.

1. חמה (BDB 404), ‘‘ఆగ్రహము’’, యెషయాలో సర్వసాధారణమైన పదము
2. חומה (BDB 327), ‘‘గోడ’’, ఈ సాహిత్యభాగంలో అనేకసార్లు ఉపయోగించబడింది, 2:15; 22:10,11; 25:12; 26:1
3. חמר (BDB 330), ‘‘ద్రాక్షరసము’’, అరుదైనది, కేవలం 27:2 మరియు ద్వితీ. 32:14 లో ఉంది

UBS Hebrew Text Project ‘‘ఆగ్రహము’’ నకు “B” రేటింగు (కొంత సందేశము) ఇచ్చింది.

**27:5 “నన్ను ఆశ్రయింప వలెను”** ఇది మానవ స్పంధన దేవుని యొక్క ప్రణాళికలో ఒక భాగమని చూపుతున్నది (యెషయా 1:16-17,18-20). చరిత్రలో దేవుని సర్వశక్తిమంతమునకు మరియు ఆయనకు మానవులు విశ్వాసముతో ప్రతిస్పంధిచాలి అనే వాటి మధ్య బైబిలులో వైరుధ్యము ఉంది. 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము. 5వ. వచనము ఎవరైతే అన్యులు దేవుని యందు నమ్మిక ఉంచారో వారికి దేవుని యొక్క అనుగ్రహము మరియు క్షమాపణను తెలియజేస్తున్నది (చూ. 2:24; 42:6; 45:22; 49:6).

▣ **‘‘నాతో సమాధానపడవలెను’’** ఈ వచనము రెండుసార్లు చెప్పబడింది, ఇది యెషయా గ్రంధము యొక్క ప్రత్యేకత. 26:6 లోని నోట్ చూడుము.

**ఒక** దేవునితో మరియు మెస్సయతో (చూ. 9:6,7; 53:5; రోమా. 5:1; యోహాను 14:27; 16:33; 20:19,21,26) నమ్మకమైన సంబంధములో సమాధానము ఒక కీలక అంశము (చూ. 26:12; 32:17; 52:7; 54:10; 55:12; 57:2,19; 60:17; 66:12; ఫిలిప్పీ. 4:7,9). ఇందులో అన్యులు మధ్య సమాధానము ఇమిడి ఉంది (చూ. 2:4;39:8), అయితే దుష్టులకు సమాధానము ఉండదు (చూ. 48:22; 57:1; 59:18).

ఇక్కడ ఈ పదము యెహోవా మొదట ప్రతిపాదించే ఒక సమాధాన సంధిని తెలిజేస్తున్నది, అయితే విశ్వాసులు దీనిని అంగీకరించి, ఇందులో నివసించాలి.

**27:6 “ఇశ్రాయేలు చిగిర్చి పూయును. వారు భూలోకమును ఫలభరితముగా చేయుదురు”** ఇక్కడ మళ్ళీ అన్ని పర్వతాల కంటె సీయోను పర్వతము ఎత్తైనదిగా పెరిగి, స్థిర ధర్మ లక్షణ శాస్త్ర అడంకులను తొలిగించు ఉహాభావాన్ని తెలియజేస్తున్నది. అప్పుడు లోకమంతా దేవుని ఆరాధించుడానికి యెరూషలేముకు తండోపదండాలుగా వస్తారు (చూ. 2:2-4; 24:23; 25:6,7; 27:13). ఈ విశ్వసనీయత సరిగ్గా 28:18 వచనానికి వ్యతిరేకముగా ఉంది. బహుశా ఫలితంలో 26:9 యొక్క ‘‘హెచ్చింపబడిన వారు’’ పాలిభాగస్తులు కావచ్చు.

**NASB (సవరించబడిన) వాక్యము: 27:7-11**

**7 అతని కొట్టినవారిని ఆయన కొట్టినట్లు ఆయన అతని కొట్టెనా?**
**అతనివలన చంపబడినవారు చంపబడినట్లు అతడు చంపబడెనా?**
**8 నీవు దాని వెళ్లగొట్టినప్పుడు మితముగా దానికి శిక్ష విధించితివి.**
**తూర్పుగాలిని తెప్పించి కఠినమైన తుపాను చేత దాని తొలగించితివి**
**9 కావున యాకోబు దోషమునకు ఈలాగున ప్రాయశ్చిత్తము చేయబడును**
**ఇదంతయు అతని పాపపరిహారమునకు కలుగు ఫలము.**
**ఛిన్నాభిన్నములుగా చేయబడు సున్నపురాళ్లవలె అతడు బలిపీఠపు రాళ్లన్నిటిని కొట్టునప్పుడు**
**దేవతాస్తంభము సూర్యదేవతా ప్రతిమలు ఇకను మరల లేవవు.**

10ప్రాకారముగల పట్టణము నిర్జనమై అడవివలె విడువ బడును
విసర్జింపబడిన నివాసస్థలముగా నుండును
అక్కడదూడలు మేసి పండుకొని
దాని చెట్లకొమ్మలను తినును.
11దానికొమ్మలు ఎండినవై విరిచివేయబడును
స్త్రీలు వచ్చి వాటిని తగలబెట్టుదురు.
వారు బుద్ధిగల జనులు కారు
వారిని సృజించినవాడు వారియందు జాలిపడడు.
వారిని పుట్టించినవాడు వారికి దయచూపడు.

**27:7** ఇది చాలా కష్టమైన వచనము. దేవుడు తన ప్రజలకు తీర్పుతీర్చడానికి ఉపయోగించుకొన్న అన్యదేశాల మీదికి ఆయన తీర్పుతీర్చబోతున్నాడని ఇది తెలియజేస్తున్నది (చూ. 47:6).

పదాలు మరియు వచనాలు వెంట వెంటనే రెండుసార్లు ఉపయోగించడం ఈ సాహిత్యభాగం యొక్క ప్రత్యేకత (26:6 చూడుము). ఇక్కడున్న నామవాచకము מַכָּה (BDB 646, యెహోవా తన సొంత ప్రజల మీదికి తీర్పుతెస్తాడని చెప్పడానికి తరచుగా ఉపయోగింపబడింది, చూ. లేవీ. 26:21; ద్వితీ. 28:61; యిర్మియా 30:12), ''గాయపరచుటకు'' లేక ''సంహరించుటకు'', దీనికి సంబంధించిన క్రియ, נכה (BDB 645, KB 697, *Hiphil* అసమాపకము మరియు *Hiphil* సంపూర్ణము)ను అనుసరించాయి. ఎవైతే శిక్షించుటకు ఉపయోగింపబడ్డాయో అవి, దేవుని ప్రజలను శిక్షించిన దానికంటె మరెక్కువా యెహోవా చేత శిక్షింపబడుతాయి (NET Bible).

**27:8 ''దానిని''** 8వ. వచనములోని ''దానిని'' అనేది దేవుని చేత విడాకులు ఇవ్వబడిన ఇశ్రాయేలీయులను సూచిస్తున్నది (అది., ''సందర్భము'', BDB 936, KB 1224, *Qal* అసంపూర్ణము, చూ. హోషియా 2:2) ఎందుకంటే అది నిబంధనను ఉల్లంఘించింది (చూ. 50:1). కాబట్టి, తన ప్రజలను శిక్షించడానికి దేవుడు పరదేశీ పాలకులను రప్పించాడు (చూ. ద్వితీ. 28:49-57; అది., అష్షూరు, యెషయా 10:5, మరియు బబులోను, యెషయా 14). అయినా దేవుడు వారిని కూడా శిక్షిస్తాడు (చూ. 7; 47:6; 49:25).

▣

| | |
|---|---|
| **NASB** | **''దాని వెళ్ళగొట్టుట ద్వారా''** |
| **NKJV** | **''బందోభస్తునందు''** |
| **NRSV** | **''బహిష్కరించడం ద్వారా''** |
| **NJB** | **''బహిష్కారము ద్వారా''** |
| **LXX** | **''తొలగించు''** |
| **Peshitta** | **''ఆయన కొలిచిన కొలతలలో''** |

MT లో בְּסַאסְּאָה (ఇక్కడ మాత్రమే ఉంది), దీనిని ఇలా అర్థము చేసికొనవచ్చు

1. סְאָה סְאָה, ''ఒక్కొక్క అడుగు'' (BDB 684, KB 738, *Pilpel* భావరూపక నిర్మాణము, Targums మరియు Vulgate)
2. סַאסְאָה, దానిని బయటికి తరిమివేయుట ద్వారా (తదుపరి పేరాగ్రాఫు)

UBS Hebrew Text Project #1 కి ''B'' రేటింగ్ (కొంత సందేహము) ఇచ్చింది, బహుశా దీనికి కారణం పదాలను మరియు వచనాలను ఈ సాహిత్య భాగంలో సహజంగా వాడడాన్ని బట్టి కావచ్చు.

తదుపరి హెబ్రీ పదము נחלשב (BDB 1018, KB 1511, *Piel* భావరూపక నిర్మాణము), దీని అర్థము ''బహిష్కరణలోనికి పంపివేయుట''. పైన ఉన్న అనేక తర్జుమాలు మొదటి క్రియాపదాన్ని అలా వదిలేసి, రెండు క్రియాపదాన్ని తర్జుమా చేశాయి.

▣ **''నీవు దాని వెళ్లగొట్టినప్పుడు''** హెబ్రీ క్రియ (BDB 212, KB 237, *Qal* సంపూర్ణము) అశుభ్రమైన వాటినన్నిటిని తీసివేసి శుభ్రపరచుటను తెలియజేస్తున్నది (వెండిని శుభ్రపరచడం నుండి, చూ. సామె. 25:4).

▣ **''తూర్పుగాలి''** తరచూ ఇది పాలస్తీనా మీద దాడి చేసే మెసొపొటేమియా యొక్క అధికారాన్ని సూచిస్తున్నది (అది., 46:11; యెహె. 17:10; హోషియా 13:15), కాని ఇక్కడ 7వ. వచనాన్ని బట్టి ఈ అర్థాన్ని ఇవ్వడం లేదు. కాబట్టి, ఇది ఖచ్చితంగా దైవము తీర్పుకు ఒక సాదృశ్యముగా చెప్పబడి ఉంటుంది (చూ. నిర్గ. 10:13; కీర్త. 48:7; యిర్మీయా 18:17). కొన్నిసార్లు తూర్పుగాలి దైవము యొక్క ఆశీర్వాద క్రియగా ఉంటుంది (చూ. నిర్గ. 14:21; 15:10; సంఖ్యా. 11:31; NIDOTTE, వా. 3, 871-873 పేజీలు చూడుము).

**27:9** ఇక్కడ మళ్ళీ ఇది ఇశ్రాయేలు/యూదా దేవుని చేతినుండి వారు అనుభవించిన శిక్షను బట్టి వారు క్షమించబడ్డారు అని అనేక మంది చెపుతున్నారు. అయితే ఆగండి, వారు కూడా వారి భూఆరాధన యొక్క శేషాన్ని నాశనము చేశారు (3,4 వరుసలు). ఏదిఏమైనా, దీనిని యెషయా 52:13-53:12 లోని ''శ్రమనొందే సేవకుడు'' అనే అంశముతో వరుసలోనికి తేవాలి. మళ్ళీ, పరిస్థితి కాని/లేక కాదు, ఇది మానవ చరిత్రలో దేవుని కార్యాలను చూడడానికి రెండు వివిధ విధానాలుగా ఉంది. మెస్సయ రక్షణ కొరకు ఉద్దేశింపబడ్డాడు, అయితే ప్రజలు ఆయనకు విశ్వాసము మరియు విశ్వాస్యతతో ఆయనకు స్పంధించాలి.

▣ **''బలిపీఠపురాళ్ళు. . .ప్రతిమలు''** ఇవి కనాను యొక్క మగ మరియు స్త్రీల ఫలసాఫల్య దేవతల యొక్క చిహ్నాలు, ఇవి యెహోవా యొక్క ఆరాధనను ఎంతో సర్వనాశనం చేస్తున్నాయి. అవి నాశనము చేయబడుతాయి! 17:8 లోని ప్రత్యేక అంశమును చూడుము.

▣ **''సున్నపురాళ్ళు''** ఈ పదము (BDB 162) పా.ని. ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది. ఇది సులువుగా పొడి చేయుటకు వీలుగు మెత్తని రాళ్ళును తెలియజేస్తున్నది.

ఇదే పదము దానియేలు 5:5 లో కూడా కనుగొనగలము, అయితే అరామికులో ఇది నెబుకద్నెజరు మనుమడు, బెల్షాజరు యొక్క అతఃపురములో విందుగదిలొ గొడలమీద కొట్టిన గచ్చుసున్నమును సూచిస్తున్నది.

**27:10 ''ప్రాకారముగల పట్టణము నిర్జనమై''** ఇది ''పట్టణము'' అనే పదము మీద ఉన్న విన్యాసము. 24:10 లోని నోట్ చూడుము మరియు 26 అధ్యాయంలోని చార్టు, పరిచయము D చూడుము.

**27:11** విడిచిపెట్టబడిన పచ్చికమైదానము యొక్క ఊహాభావము 10 నుండి 11 వ. వచనము, 1-2 వరుసలలో కొనసాగుతున్న బహిష్కరించబడిన, పాపులైన దేవుని ప్రజలను సూచిస్తున్నది.

ఈ అవిధేయులైన నిబంధన ప్రజలు ఇలా సూచించబడ్డారు:

1. వారు వివేచనగల జనము కాదు, చూ. హోషియా 4:14
2. వారి సృష్టికర్తకు (చూ. 43:1,7; 44:2,21,24; ద్వితీ. 32:18) వారి మీద కనికరము ఉండబోదు
3. వారి సృష్టికర్త వారి యెడల కృపకలిగి ఉండబోడు

**NASB (సవరించబడిన) వాక్యము: 27:12-13**

**[12]ఆ దినమున యూఫ్రటీసు నదీప్రవాహము మొదలు కొని ఐగుప్తునదివరకు యెహోవా తన ధాన్య మును త్రొక్కును. ఇశ్రాయేలీయులారా,**

**మీరు ఒకరినొకరు కలిసికొని కూర్చబడుదురు. [13]ఆ దినమున పెద్ద బూర ఊదబడును అష్షూరుదేశములో నశింప సిద్ధమైనవారును ఐగుప్తుదేశములో వెలివేయబడినవారును,వచ్చెదరు, యెరూషలేములోనున్న పరిశుద్ధపర్వతమున యెహో వాకు నమస్కారము చేయుదురు.**

**27:12-13** ఇది చూడడానికి సాహిత్య వ్యాఖ్యకు ఒక ముగింపును నిర్మిస్తున్నట్లు కనిపిస్తున్నది. 12 వ. వచనము ఒక జాతీయ ఊహాభావాన్ని ఉపయోగించుకొని, తన ప్రజలతో దేవుని యొక్క వ్యవహారాన్ని గురించి (అది., ''త్రొక్కబడి'' BDB 286, KB 285, *Qal* అసంపూర్ణము, ఇది అంత్యకాలములోని పంట అయిన విశ్వాసులు మరియు అవిశ్వాసులను వేరుచేయుట, చూ. 13:36-43; 24:31; 25:32) మాట్లాడుతున్నది. ఇది పా.ని. లో తరచూ కనిపించే వాగ్దానదేశము యొక్క సరిహద్దులను సూచిస్తున్నది (చూ. ఆది. 15:18; 1 రాజులు 8:65; యెహె. 47:15-19). 12వ. వచనము విస్తృతలో అంతర్జాతీయతను కలిగి ఉంది; ఇది దేవుని ప్రజలను మించి అన్యజాతులతో వ్యవహరిస్తున్నది, వారు కూడా విశ్వాసము చేత దేవునికి స్పంధించుటకు ఆహ్వానింపబడుచున్నారు (అది., 2:2-4; 19:18-25).

ఈ చివరి వచనాలు ద్వితీ. 30:1-10 వచనాలలోని అంత్యకాల ఊహాభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి (హోషియా 11:8-11 నోట్).

**27:12 ''నదీ ప్రవాహము మొదలు''** ఈ పదము (BDB 987) నకు రెండు అర్థాలు ఉన్నాయి.

1. నదీప్రవాహము, BDB 987 I, చూ. కీర్త. 69:2,15
2. ధాన్యమును సమకూర్చుకొనుట, BDB 987 II, చూ. 17:5; ఆది. 41:5,6,7,22,23,24,26,27; రూతు 2:2; యోబు 24:24

ఈ అధ్యాయం రెండు భావాలను ఉపయోగించుకొంటున్నది. 1వ. సంఖ్య 1 వ. వచనములోని ఉదాహరణకు సరిపోతున్నది, అయితే 2 సంఖ్య వెనువెంటనే వస్తున్న క్రియ (త్రొక్కుట) కు సరిపోతున్నది మరియు తీర్పు కొరకు సాదృశ్యముగా ఉంది (అది., కోతకాలము).

▣ **''ఐగుప్తు నది''** ఇది wadi El'arish ను సూచిస్తున్నది, ఇది వాగ్ధానదేశమునకు దక్షిణ సరిహద్దుగా ఉంది.

**27:13 ''ఆ దినమున పెద్ద బూర ఊదబడును''** ఇది ఆరాదన లేక ఒక మిలటరీ బూరను ఉదే ఒక సాదృశ్యము (రెండు రకాలు) ఉపయోగించుకొని పలుమార్లు వస్తున్న అంత్యకాల సూత్రము.

1. ఆరాధన, నిర్గ. 19:16,19; లేవీ. 25:9; సంఖ్యా. 10:2,8,10; 1 దిన. 15:24
2. మిలటరీ, సంఖ్యా. 10:9; యెహోషువా 6; న్యాయా. 3:27; 6:34; 7; 1 సమూ. 13:3; 2 సమూ. 2:28
3. అంత్యకాలము సంబంధము, ఇక్కడ మరియు జకర్యా 9:14; మత్తయి 24:31; 1 కొరింథీ. 15:52; 1 థెస్స. 4:16 లు కూడా కావచ్చు.

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయులచే ఉపయోగింపబడిన బూరలు** (SPECIAL TOPIC: HORNS USED BY ISRAEL)

**ప్రత్యేక అంశము: ఇశ్రాయేలీయులచే ఉపయోగింపబడిన బూరలు**

హీబ్రూ భాషకు సంబంధించి బూరలు/బాకాలకు నాలుగు పదాలు ఉపయోగించబడ్డాయి:

1. ''పొట్టేలు కొమ్ము'' (BDB 901, KB 1144) – శబ్దాన్ని చేయడానికి ఒక పరికరముగా మార్చబడింది, చూ. యెహో. 6:5. ఇదే పదము ఆ.కా. 22:13లో అబ్రహాముకు ఇస్సాకు బదులు చెట్టుకు కొమ్ము తగులుకొని ఉండిన పొట్టేలు చెప్పబడినప్పుడు ఉపయోగింపబడింది.
2. ''బూర'' (BDB 1051) – అసీరీయుల పదములో ఇది ఒక అడవి గొఱ్ఱె (ibex) నిర్గ. 19:16,19 లో సీనాయి/హోరేబు నందు ఉపయోగించబడిన కొమ్ము ఇది. #1 మరియు #2 కూడా యెహో. 6:5కు సమానాలు. ఇవి

a. ఆరాధన సమయాలను (చూ. లేవీ 25:9)

b. యుద్ధ సమయాలను (అది.,యెరికో రెండింటికి, చూ. యెహో. 6:4; న్యాయా. 3:27; 6:34; 1 సమూ. 13:3; యిర్మీయా 4:5; హోషయా 5:8).

c. దేవునిచే ఊదబడిన, జకర్యా 9:14 తెలియజేయుటకు ఉపయోగించేవారు

3. ''పొట్టేలు కొమ్ము'' (BDB 385, KB 398 ) – పొట్టేలుకు ఫొనీషియా పదము (చూ. యెహో. 6:4,6,8,13). ఇంకా ఇది సంవత్సర ఉత్సవానికి కూడా దీనిని ఉపయోగిస్తారు (చూ. లేవీ. 25:13,28,40,50,52,54; 27:17,18,23,24).

మొదటి మూడు కూడా తేడాలు లేకుండా ఒకదానికి మరొకటి ఉపయోగించవచ్చు. మిష్నా [RH 3.2] ఏ జంతువు కొమ్మునైనా ఉపయోగించుకొనుటకు అనుమతించింది-గొఱ్ఱె, మేక, జింక, అయితే ఆవు కొమ్మును మాత్రము కాదు)

4. ''బూరలు'' (BDB 348, KB 344 ) – బహుశా ''సాగదీయు'' అనే క్రియనుండి కావచ్చు, ఒక ఒక చక్కని ఎముకను తెలియజేస్తున్నది (జంతువుల కొమ్ములు లాగా ఒంకర ఎముకను కాదు). ఇవి వెండితో చేయబడినవి (ఐగుప్తు రూపురేఖల తరువాత). ఇవి ఈ క్రింది వాటికొరకు ఉపయోగింపబడినవి:

a. ఆరాధన సంస్కారాలతో (చూ. సంఖ్యా. 10:2,8,10; ఎజ్రా 3:10; నెహెమ్యా 12:35,41)

b. మిలిటరీ పనుల కోసము (చూ. సంఖ్యా 10:9; 31:6; హోషియా 5:8)

c. రాజుల కోసము (చూ. 2 రాజులు 11:14)

ఈ లోహ బూరలలో ఒకటి రోములోని తీతు మందసము మీద చెక్కబడింది; అలాగే Josephus వీటిని గురించి *Antiq.* 3.12.6. ల వివరించాడు.

Copyright © 2014 Bible Lessons Internationa

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యెషయా 27:1 లోని మకరము ఎవరు లేక ఏమిటి?
2. యెషయా 27:5 వచనము యెషయా 1:16-17 కు ఎలా సంబంధించి ఉంది?
3. యెరూషలేము కొరకు దేవుని ప్రణాళిక వెలుగులో యెషయా 27:6 ఎందుకంత ప్రాముఖ్యతను కలిగి ఉంది?
4. ఈ సాహిత్యభాగానికంతా యెషయా 27-12 మరియు 13 ఎలా ఉదాహరణగా ఉంది (అది., దేశీయ మరియు అంతర్జాతీయత మధ్య మరియు సమూహిక మరియు వ్యక్తిగత మధ్య ఒక విన్యాసము)

# యెషయా 28

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| | | యూదా మరియు ఎఫ్రాయిమీయులకు సంబంధించిన దేవోక్తులు (28:1-35:10) | | |
| ఎఫ్రాయిమీయులు చెరపట్టబడుట | ఎఫ్రాయిము మరియు యెరూషలేము యొక్క విరోధులు | మతనాయకులకు విరోధంగా | ఉత్తర రాజ్యానికి ఒక హెచ్చరిక | సమరియాకు విరోధంగా |
| 28:1-8 (1-8) | 28:1-4 (1-4) | 28:1-13 (1-4) | 28:1-4 | 28:1-4 (1-4) |
| | 28:5-8 (5-6) | (5-8) | యెషయా మరియు మద్యముతో సొక్కిసోలిన యూదా ప్రవక్తలు | అబద్ధప్రవక్తలకు విరోధంగా |
| | | | 28:5-6 | 28:5-6 (5-6) |
| | (7-8) | | 28:7-8 | 28:7-13 (7-13) |
| 28:9-13 (9-13) | 28:9-10 (9-10) | (9-10) | 28:9-10 | |
| | 28:11-13 (11-13) | (11-13) | 28:11-13 | |
| యూదా హెచ్చరించబడింది | | పౌరనాయకులకు విరోధంగా | సీయోను కొరకు ఒక మూలరాయి | దుష్టసలహాదారులకు విరోధంగా |
| 28:14-22 (14-15) | 28:14-15 (14-15) | 28:14-22 (14-22) | 28:14-17a | 28:14-17a (14-17a) |
| | సీయోనులో ఒక మూలరాయి | | | |
| (16-22) | 28:16-22 (16b-19) | | | |
| | | | 28:17b-21 | 28:17b-22 (17b-22) |
| | (20-22) | | 28:22 | |
| | దేవుని ఉపదేశాలను వినడం | వ్యవసాయదారుల ఉపమానము | దేవుని జ్ఞానము | ఒక ఉపమానము |
| 28:23-29 (23-29) | 28:23-29 (23-26) | 28:23-29 (23-26) | 28:23-29 | 28:23-29 (23-29) |
| | (27-29) | (27-29) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. యూదా రాజైన హెజ్కియా పరిపాలనలో అష్షూరుకు విరోధంగా ఐగుప్తుతో యూదా (తన పరిపాలన యొక్క కాలము కొరకు అనుబంధం నాలుగు, #3 లోని ''విభజింపబడిన ఏకసామ్రాజ్య పరిపాలన రాజులు'' చూడుము) సంధి వ్యవహారాన్ని యెషయా 28:1-33; 24 ఒక భాగాన్ని(ఆరు ''విరోధులు'' చెప్పుట) రూపొందిస్తున్నది. నేను ఈ ముగ్గరి పండితుల కాలాన్ని ఉపయోగించాను: John Bright, 715-687; E. J. Young, 727-699; R. K. Harrison, 716/15687/86). చారిత్రాత్మక పూర్వరంగము స్పష్టంగా క్రీ.పూ. 701 లోని అష్షూరీయుల ఏకచత్రాధిపతి సన్హెరీబు యొక్క దాడి ప్రాంతాలలోనిది (అది., క్రీ.పూ. 705-701 B.C.).

B. యెషయా 28:1-6 అష్షూరుకు ఇశ్రాయేలీయులు పట్టుబడిపోవడంతో వ్యవహరిస్తున్నది. క్రీ.పూ. 722 లో ఇశ్రాయేలీయుల ముఖ్యపట్టణము సమరియా, సర్గోను II కు మూడు సంవత్సరాల బంధీ తరువాత పట్టుబడింది.

C. క్రీ. పూ. 705 లో సర్గోను II మరణించాడు (అనుబంధము మూడు నందు ఇవ్వబడిన ''మెసొపొటేమియా యొక్క అధికారము యొక్క క్లుప్త చారిత్రాత్మక సర్వే చూడుము). చాలా ఆధీన రాజ్యాలు ఈ అవకాశాన్ని అష్షూరుకు విరోధంగా తిరగబడేందుకు అవకాశంగా తీసికొన్నాయి. సన్హెరీబు , ఆటు పిమ్మట వచ్చిన అష్షూరు చక్రవర్తి, క్రీ. పూ. 701 లో యూదాను ఆక్రమించుకొన్నాడు. అష్షూరీయుల పత్రాల ద్వారా మనము యూదాలోని ప్రాకారముగల గ్రామాలను ఆక్రమించుకొని, వాటి తిరుగుబాటను అణగద్రొక్కాడని తెలుసుకొన్నాము.

D. ఈ అధ్యాయం యొక్క క్లుప్త రూపురేఖ
   1. మద్యముతో సొలిపోతున్న ఎఫ్రాయిముకు శ్రమ
   2. యూదా త్రాగుబోతు యాజకులు మరియు ప్రవక్తలకు శ్రమ, 7-13 వచనాలు
   3. యూదా ప్రజానాయకులకు శ్రమ, 14:22 వచనాలు
   4. వ్యవసాయము నుండి తీసికొనబడిన ఒక సాదృశ్యము, 23:29 వచనాలు

**NASB (సవరించబడిన) వాక్యము: 28:1-8**

**[1]త్రాగుబోతులగు ఎఫ్రాయిమీయుల అతిశయ కిరీటమునకు శ్రమ**
**వాడిపోవుచున్న పుష్పమువంటివారి సుందర భూషణమునకు శ్రమ**
**ద్రాక్షారసమువలన కూలిపోయినవారి ఫలవంతమైన లోయ**
**తలమీదనున్న కిరీటమునకు శ్రమ.**
**[2]ఆలకించుడి, బలపరాక్రమములు గలవాడొకడు ప్రభువుకు ఉన్నాడు**
**ప్రచండమైన వడగండ్లును ప్రచండమైన జలముల ప్రవాహమును**
**ప్రచండమైన వరదయు కొట్టివేయునట్లు**
**ఆయన తన బలముచేత పడద్రోయువాడు.**
**[3]త్రాగుబోతులగు ఎఫ్రాయిమీయుల అతిశయ కిరీటము కాళ్లతో త్రొక్కబడును.**
**[4]ఫలవంతమైన లోయ తలమీదనున్న వాడిపోవు పుష్పమువంటిదాని సుందరభూషణము**
**వసంతకాలము రాకమునపు**
**పండిన మొదటి అంజూరపు పండువలె అగును**
**దాని కనుగొనువాడు దాని చూడగానే**
**అది వాని చేతిలో పడినవెంటనే**
**అది మింగివేయబడును.**
**[5]ఆ దినమున సైన్యములకధిపతియగు యెహోవా శేషించిన తన ప్రజలకు తానే భూషణ కిరీటముగా నుండును**
**సౌందర్యముగల మకుటముగా నుండును.**
**[6]ఆయన న్యాయపీఠముమీద కూర్చుండువారికి తీర్పు తీర్చ నేర్పు ఆత్మగాను**
**గుమ్మమునొద్ద యుద్ధమును పారగొట్టువారికి పరాక్రమము పుట్టించువాడుగాను ఉండును.**
**[7]అయితే వీరును ద్రాక్షారసమువలన సొక్కి సోలుదురు మద్యమువలన తత్తరపడుదురు**
**యాజకులేమి ప్రవక్తలేమి అందరును మద్యమువలన సొక్కి సోలుదురు**
**ద్రాక్షారసము వారిని మింగివేయుచున్నది**
**మద్యమువలన తత్తరపడుచున్నారు**
**దర్శనము కలుగునప్పుడు సోలుదురు తీర్పుతీర్చుకాలమున తత్తరపడుదురు.**
**[8]వారి భోజనపు బల్లలన్నియు వాంతితోను కల్మషములతోను నిండియున్నవి అవి లేనిచోటు లేదు.**

**28:1 "శ్రమ"** ఈ పదము (BDB 222) ఈ భాగము మొత్తము యొక్క లక్షణమై ఉంది (ఆరు ''శ్రమలు,'' చూ. 28:1; 29:1,15; 30:1; 31:1; 33:1, 5:8-22 లోని ఆరు శ్రమలకు సమానముగా ఉన్నాయి). ''శ్రమ'' అనే పదము అంత్యక్రియల విషాతగీతము యొక్క పద్య ఛందస్సును ప్రతిబింబిస్తున్నది.

▣ **"త్రాగుబోతులగు ఎఫ్రాయిమీయులు"** 1-4 వచనాలు ఉత్తర పది తెగల మత మరియు రాజకీయ నాయకులకు శిక్షకు సంబంధించిన ప్రవక్త యొక్క మాటలుగా ఉన్నాయి. వారి త్రాగుబోతుతనము యొక్క దురాచారమునకు సంబంధించి వరుస సూచనలు ఉన్నాయి (చూ. 1

(రెండుసార్లు), 3,7 వచనాలు; హోషియా. 7:5). మధ్యపాన దురాచారము తరచూ దైవము యొక్క శిక్షకు దారితీసే ఘోరమైన శిక్షకు సాదృశ్యముగా ఉపయోగింపబడింది. 1:22 లోని ప్రత్యేక అంశము చూడుము.

రెహబాము కాలములో ఐక్యరాజరికము విభజింపబడింది గనుక (దావీదు మరియు సొలోమోను పరిపాలలో), ఉత్తర గుంపుల వాటి పేరులకు ప్రసిద్ధిచెందాయి.

1. ఇశ్రాయేలీయులు (సమూహిక బిరుదు)
2. ఎఫ్రాయిమీయులు (అన్నిటికంటె పెద్ద తెగ)
3. సమరియ (ముఖ్యపట్టణము)

▣

| | |
|---|---|
| **NASB** | **"ఫలవంతమైన లోయ తలమీదనున్న"** |
| **NKJV** | **"పసిరిక బయలు లోయ తలమీదనున్న"** |
| **NRSV, JPSOA** | **"గొప్ప ఆహారముతో పొంగి ఉన్న తలమీద ఉన్న"** |
| **NJB** | **"రసాల లోయ తలమీదనున్న స్థలము"** |
| **Peshitta** | **"సారవంతమైన లోయ ముఖద్వారమందు"** |
| **REB** | **"సుగంధాలలో తమ తలలు ముంచిన వారి తలలమీద"** |

యెషయా యొక్క DSS చేతప్రతులను REB అనుసరించింది.

**28:2 "బలపరాక్రమములు గలవాడొకడు ప్రభువుకు ఉన్నాడు"** ఇది ఇశ్రాయేలీయులను శిక్షించడానికి యెహోవా చేత పంపబడిన (చూ. యెషయా 8:7; 10:5-6) అష్షూరీయుల సామ్రాజ్యాన్ని సూచిస్తున్నది. క్రీ. పూ. 722 లో సర్గోను II చేత మూడు సంవత్సరాలుపాటు చేసిన ముట్టడి తరువాత ముఖ్యపట్టణమైన సమరియా పతనముతో ఉత్తర పది తెగల నాశనము పరిసమాప్తమైంది (చూ. 2 రాజులు 17:6; 18:912). దాని ప్రజలందరూ మిద్యానుకు బహిష్కరించబడ్డారు. వారిలో ఎక్కవ మంది మరెన్నటికి తిరిగి రాలేదు.

యెహోవా యొక్క ప్రతినిధి ఎలా సూచించబడ్డాడో గమనించండి.

1. బలముగలవాడు
2. పరాక్రమవంతుడు
3. ప్రచండమైన వడగండ్లు (చూ. 30:30)
4. ప్రచండమై వరదయు కొట్టివేయునట్లు
5. ప్రచండమైన జలముల ప్రవాహమును (చూ. **8:7-8)**
6. తన చేతిబలము చేత భూమిని పడగొట్టును (అది., యెహోవా పంపాడు)

**28:4** ఇది గొప్ప ధరపలికే మొదటి అంజూరపు ఫలమునకు సంబంధించిన ఒక వ్యవసాయ సాదృశ్యమై ఉంది (హోషియా 9:10; మీకా 7:1). ఈ ఫలాలు త్వరగా తినివేయబడి అయిపోతాయి. ఆలాగునే ఉత్తర పది తెగల సారవంతపు భూమి పరదేశీయులచే పట్టబడి, ఆక్రమించబడుతుంది.

**28:5 "ఆ దినమున"** 2:11 లోని నోట్ చూడుము. యెహోవా ప్రత్యక్షమైయే దినము.

▣ **"సౌందర్యముగల కిరీటము"** ఇది స్పష్టంగా 1వ. వచనములోని ''త్రాగుబోతులైన ఎఫ్రాయిమీయుల గర్వ మకుటము''కు భిన్నముగా ఉంది. ఇది సమరియాను సూచిస్తున్నది, అయితే ఇక్కడ మెస్సయ పరిపాలించే పునరుద్ధరించబడ్డ యెరూషలేమును సూచించవచ్చు (చూ. 16:17 వచనాలు).

▣ **''మకుటము''** ఇది ఒక అరుదైన నామవాచకము (BDB 862), ''కిరీటము'' (BDB 742) నకు సమానముగా ఉంది, సమరియ (1వ. వచనము) మరియు యూదా (62:3) వంశపు రాచరికమునకు ఉపయోగింపబడింది.

దేవుడు నియమించని నాయకులు, చివరికి దావీదు వంస్థులు సయితము తప్పిపోయారు. స్వయాన ఆయనే వారికి రాజుగా ఉండబోతాడు, అలాగే ఉండాలి కూడా (చూ. 1 సమూ. 8:7; 10:19).

▣ **''శేషించిన తన ప్రజలకు''** 1:9 లోని ప్రత్యేక అంశము చూడుము. ఈ వచనము ఇంకా చరణములో ఉండి ఇశ్రాయేలును సూచిస్తున్నది. ఇది బహుశా ఒకనాటికి తిరిగి యెరూషలేముకు రాబోతున్న (కొంతమంది) ఉత్తర తెగలును సూచిస్తుండవచ్చు.

28:6 ఈ వచనము క్రొత్తగా దేవుని చేత నియమింపబడిన దావీదు వంశ నాయకుని గురించి చెపుతున్నది (చూ. 9:1-7; 11:1-5,10).

1. తీర్పు తీర్చ నేర్పు ఆత్మ (ప్రత్యేకించి 11:2)
2. పట్టణమును కాపాడే వారి యొక్క చేర్పు (అది., యెరూషలేము)

**28:7** 6 మరియు 7 వచనాల మధ్య పేరాగ్రాఫు ఉండాలని ప్రతిపాదిస్తున్న JPSOA, TEV, మరియు NJB లతో నేను ఏకీభవిస్తున్నాను. 7-8 వచనాలు యూదా యొక్క ప్రస్తుత త్రాగుబోతు నాయకులను గురించి చెపుతున్నాయి (చూ. 14 వచనము; యిర్మియా 13:12-14, క్రియలలో ఏడు *Qal* సంపూర్ణాలుగా ఉన్నాయి, అవి స్థిరపడిపోయిన స్థితిని తెలుపుతున్నాయి), 1-4 వచనాలు లాగా, ఇవి మత్తులుకాని ఇశ్రాయేలు నాయకులను తెలియజేస్తున్నాయి.

▣

| | |
|---|---|
| **NASB, NRSV, NJB** | **''మద్యమువలన తత్తరపడుదురు''** |
| **NKJV, ASV, LXX** | **''ద్రాక్షరసముచేత సోలిపోయిన''** |
| **TEV** | **''తత్తరపాటులో''** |
| **JB** | **''ద్రాక్షరసముతో మత్తెక్కిన''** |
| **REB** | **''ద్రాక్షసరముతో అయోమయంలో పడ్డ''** |

BDB 118 లోని క్రియ (*Niphal* సంపూర్ణము) కు అర్థం ''క్రిందికి మ్రింగివేయుట'' లేక ''పైకి మ్రింగివేయట'' (చూ. 25:8; అది. 41:7,24; నిర్గ. 7:12; 15:12; సంఖ్యా. 16:30,32,34; 26:10; ద్వితీ. 11:6; యిర్మియా 51:34).

ఏదిఏమైనా, NIDOTTE, వా. 1,పేజీలు. 666-668 మరియు KB 135-136 వీలగు మూడు మూలపదాలను పట్టిక చేసింది.

1. KB 135 I, మ్రింగివేయు, చుట్టుముట్టు
2. KB 136 II, ప్రకటించు, సంభాషించు
3. KB 136 III, *Niphal* తారుమారు; 3:12 లోని *Piel;* 9:16 లోని *Pual*

**28:8 ''బల్లలు''** ఈ పదము (BDB 1020) ఈ కింది వాటిని సూచించవచ్చు

1. రాజు యొక్క బల్ల, చూ. 21:5
2. అధికారి యొక్క బల్ల, చూ. నెహెమ్యా. 5:17
3. ప్రైవేటు విందువిలాసాలు
4. బలియర్పణలు, నిర్గ. 25:23; లేవీ. 24:6; సంఖ్యా. 3:31; 4:7 (మందసములో)

**NASB (సవరించబడిన) వాక్యము: 28:9-22**

9"వాడు ఎవరికి విద్య నేర్పును?

ఎవరికి వర్తమానము తెలియ  జేయును?

తల్లిపాలు విడిచినవారికా?

చన్ను విడిచినవారికా?

10ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ

సూత్రమువెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము

కొంత ఇచ్చట కొంత అచ్చట చెప్పుచున్నాడని వారనుకొందురు.

11నిజమే అలసినవానికి నెమ్మది కలుగజేయుడి

ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి అని చెప్పినవాడు

నత్తివారి పెదవుల చేతను అన్యభాషతోను ఈ జనులతో మాటలాడుచున్నాడు.

12అయినను వారు విననొల్లరైరి.

కావున వారు వెళ్లి వెనుకకు మొగ్గి విరుగబడి చిక్కు బడి పట్టబడునట్లు

13ఆజ్ఞవెంబడి ఆజ్ఞ ఆజ్ఞవెంబడి ఆజ్ఞ

సూత్రమువెంబడి సూత్రము సూత్రమువెంబడి సూత్రము

కొంత ఇచ్చట కొంత అచ్చట

యెహోవా వాక్యము మీకు వచ్చును.

14కాబట్టి యెరూషలేములోనున్న యీ జనులను ఏలు

అపహాసకులారా, యెహోవా వాక్యము వినుడి

15మేము మరణముతో నిబంధన చేసికొంటిమి

పాతాళముతో ఏకమైతివిః ఉపద్రవము ప్రవాహమువలె వడిగా దాటునప్పుడు అది మాయొద్దకు రాదు

అబద్ధములను మాకు ఆశ్రయముగా చేసికొంటిమి మాయక్రింద దాగియున్నాము అని మీరు చెప్పుకొనుచున్నారే.

16ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు

సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే అది పరిశోధింపబడిన రాయి

అమూల్యమైన తలరాయి బహు స్థిరమైన పునాదియైన మూలరాయియైయున్నది

విశ్వసించువాడు కలవరపడడు.

17నేను న్యాయము కొలనూలుగాను

నీతి మట్టపుగుండుగాను పెట్టెదను

వడగండ్లు మీ మాయాశరణ్యమును కొట్టివేయును

దాగియున్నచోటు నీళ్లచేత కొట్టుకొనిపోవును.

18మరణముతో మీరు చేసికొనిన నిబంధన కొట్టివేయ బడును

పాతాళముతో మీరు చేసికొనిన ఒడంబడిక నిలు వదు

ప్రవాహమువలె ఉపద్రవము మీ మీదుగా దాటు నప్పుడు

మీరు దానిచేత త్రొక్కబడిన వారగుదురు

**[19]వచ్చునప్పుడెల్లను అది మిమ్మును ఈడ్చుకొనిపోవును**

**ప్రతి ఉదయము ప్రతి పగలు ప్రతి రాత్రి అది వచ్చును**

**ఇట్టి ప్రకటన గ్రహించుటవలన మహా భయము పుట్టును.**

**[20]పండుకొనుటకు మంచము పొడుగు చాలదు**

**కప్పుకొనుటకు దుప్పటి వెడల్పు చాలదు.**

**[21]నిజముగా తన కార్యమును తన ఆశ్చర్యమైన కార్యమును చేయుటకు**

**అపూర్వమైన తన కార్యము నొనరించుటకు**

**ఆయన పెరాజీము అను కొండమీద లేచినట్లు యెహోవా లేచును**

**గిబియోనులోయలో ఆయన రేగినట్లు రేగును.**

**[22]మీ బంధకములు మరి బిగింపబడకుండునట్లు పరిహాసకులై యుండకుడి**

**భూమియందంతట నాశనము ఖండితముగా నియమింబడెను**

**ప్రభువును సైన్యములకధిపతియునగు యెహోవావలన**

**నేను దాని సమాచారము వింటిని.**

**28:9-10** యెషయా మాటలు (లేక ఆయన ద్వారా యెహోవా మాటలు) వీరి ద్వారా భంగపరచబడ్డాయి (1) మత పెద్దలు లేక (2) 7-8లో ఆయన ఉద్దేశించిన వారు (చూ. 26:9-15; ఆమోసు 7:12; మీకా. 2:6-11).

**28:10,13** ఇది అతి గూఢమైన సూచకము.  ఇందులో צו (BDB 846, హోషేయా 5:11 దీని అర్ధము "ఆజ్ఞ") మరియు קו (BDB 876 II, 17వ. వచనములో దీని అర్ధము "ఒక కొలమానికము") రెండుసార్లు చేరికై ఉంది.  మత త్రాగుబోతు పెద్దలు యెషయా యొక్క సందేశాలను పిల్లచేష్టలు మరియు అర్థంచేసికోడానికి వీలుకానివని నిందించారు (KB 1081 I #2).  11 వ. వచనము యెషయా సందేశానికి వారు ఇచ్చిన సమాధానానికి దేవుని స్పందనై ఉంది.

**28:11-13** తన కాలములోని యెరూషలేము నందు ఉండిన మత ఉన్నతవర్గానికి యెషయా యొక్క సమాధానమిది.

**28:11 ''నత్తివారి పెదవుల చేతను అన్యభాషతోను''** తన ప్రవక్తను నిరాకరించిన వారికి దేవుడిచ్చిన సమాధానము.  సారాంశముగా ఆయన ఇలా అన్నాడు ''ఒకవేళ ఆయన ప్రాథమిక ABC'లను అర్థం చేసికొనుటకు మీకు కష్టమయితే, అష్షూరు వారి భాష వినేంతవరకు వేచి ఉండుడి'' (వ. 13; 33:19; యిర్మియా 5:15).  పౌలు ఈ వాక్యాన్ని 1 కొరింథీ. 14:21 లో ''భాషలతో మాట్లాడుట''ను గురించి చెప్పేటప్పుడు సూచించాడు.

1 కొరింథీయులకు నేనిచ్చిన వ్యాఖ్యానాన్ని www.freebiblecommentary.org ఆన్ లైన్ లో చూడుము.

**28:12 ''నిజమే అలసినవానికి నెమ్మది కలుగజేయుడి ఇదే నెమ్మది ఇదే విశ్రాంతి''** తన ప్రజలు ''విశ్రాంతి'' (BDB 629) గా మరియు సమాధానముగా ఉండాలని యెహోవా ఆశిస్తున్నాడు (చూ. 11:10; 30:15; 32:17,18).  క్రియ (BDB 628, KB 679) ఒక *Hiphil* ప్రార్థనార్ధకములో ఉంది.  ఇది ఒకవేళ వారు యెహోవా వైపు తిరిగితే వారి నిరీక్షణ మరియు పునరుద్ధరణలను గురించిన యెషయా సందేశము, అయితే వారు తిరగలేదు (12b వచనము)!

మత్తయి 11:28-29 లో యేసు వారికి ఇదే పిలుపునిచ్చాడు.

**28:13** యెహోవా వారికిచ్చిన ఒకే ఒక సందేశము యెషయా సందేశము, అయితే వారు దానిని వారి నాశనము కొరకు ఉల్లంఘించారు.

1. వెనుకకు మొగ్గి, BDB 505, KB 502, *Qal* సంపూర్ణము, చూ. 3:8; 59:14
2. విరగబడి, BDB 990, KB 1402, *Niphal* సంపూర్ణము, చూ. 8:15
3. చెక్కుబడి, BDB 430, KB 432, *Niphal* సంపూర్ణము, చూ. 8:15
4. పట్టబడి, BDB 539, KB 530, *Niphal* సంపూర్ణము, చూ. 8:15; 24:18

**28:14 ''వినుము''** ఈ క్రియ (BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము) విధేయించుటకు ఒక పిలుపు మరియు శిక్షకు ఒక పరిచయము, రెండుగాను ఉంది. వారు వినరు (చూ. 28:12,14,22,23 [రెండుసార్లు]; 29:18; 30:9,19,21,30; 32:3, 9; 33:13,15,19; 34:1 [రెండుసార్లు]. ఎన్నొసార్లు చెప్పబడిన సారాంశము-సలహా ఇవ్వడానికి దేవుడు ప్రయత్నించాడు కాని వారు వినడానికి ఇష్టపడలేదు!

''యెహోవా మాటలను అంగీకరించుడి'' అనేది ''తీర్పు దేవోక్తి'' యొక్క సాహిత్య చిహ్నము.

▣ **''అపహాసకులారా''** ఇది ఒక అప్రత్యక్షభుక్తము (''పురుషులు,'' BDB 35 మరియు ''అపహాసము'' BDB 539). వారు చాలాసార్లు సామెతలలో చెప్పబడ్డారు (అది., 1:22; 29:8). ఇది యూదా వారిని మరియు యెరూషలేమును సూచించడము ఎంత ఆశ్చర్యకరము, వీరు అందికి తెలిసిన మరియు ఆధారపడతగ్గ వారిగా ఉండినారు! శ్రమలు నిజమైన నాయకత్వాన్ని లేక దాని సూన్యతను బయట పెట్టుతుంది.

**28:15 ''మేము మరణముతో నిబంధన చేసికొంటిమి''** యెషయా యెరూషలేము యొక్క నాయకుల ఆలోచనలను వ్యంగ్యంగా చిత్రీకరిస్తున్నాడు. ఇది ఒక ఐగుప్తీయులతో యూదా చేసికొన్ని ఒక సంధిని (అది., "నిబంధన," BDB 136, see Special Topic at 1:19 లోని ప్రత్యేక అంశమును మరియు అరుదైన పదము ''ఒడంబడిక'' BDB 302 ను గమనింపుము, చూ. 18వ. వచనము) సూచిస్తున్నది (చూ. 30:1-7). ఇది మోషే ద్వారా ద్వితీ. 30:15-20 లో తన ప్రజలకు జీవమా లేక మరణమా అనే నిర్ణయాన్ని అనుగ్రహించిన దేవుని వాక్యము మీద ఉన్న సిద్ధాంతపరమైన విన్యాసమై ఉంది (www.freebiblecommentary.org. ఆన్ లైన్ నందు ద్వితీయోపదేశకాండములో ఉన్న నోట్స్ చూడండి). ఈ సందర్భములో భూసంబంధ మిలిటరీని ఆశ్రయించడమా లేక దేవుని మీద ఆధారపడడమా అనే నిర్ణయము తీసికొనవలసి ఉంది. వారు మరణాన్ని నిర్ణయించుకొన్నారు.

▣ **''పాతాళము''** ఇది మరణించిన వారిని ఉంచే స్థలమును సూచిస్తున్నది. గ్రీకు పదము ''Hades'' కు ఇది సమాంతర పదముగా ఉంది 5:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣

| | |
|---|---|
| **NASB** | **''ప్రబలమైన ఉపద్రవము''** |
| **NKJV, NRSV** | **''పొంగిప్రవహిస్తున్న ఉపద్రవము''** |
| **NJB** | **''ఉపద్రవము యొక్క వరద''** |
| **JB** | **''నాశనము చేసే కొరడా''** |
| **LXX** | **''ముంచుకొస్తున్న తుఫాను''** |
| **REB** | **''ఎగిసిపడుతున్న వరద''** |

మొదటి పదము ఒక అసమాపక క్రియ (BDB 1009, KB 1474, *Qal* సకర్మకము). రెండవ పదానికి ఎన్నకోతగ్గ కొన్ని అర్థాలు ఉన్నాయి (NIDOTTE, వా. 4, 64-65 పేజీలు)

1. ףטשׁ, BDB 1009, "పొంగిప్రవహించుట," చూ. యెషయా 8:8; 10:22 (అది., దాడి చేస్తున్న సైన్యము)
2. טושׁ, BDB 1002, "ఉపద్రవము," "కొరడా," చూ. 1 రాజులు 12:11,14

▣ **''దాటునప్పుడు''** ఈ క్రియ (BDB 716, KB 778) ఒక *Qal* అసంపూర్ణము (*qere*)గా కాని లేక *Qal* సంపూర్ణము (*kethiv*, చూ. 26:20)గా కాని ఉండచ్చు. క్రియకు అర్థము (దాటి వెళ్ళిపోవుట,'' ''ద్వారా దాటి పోవుట'' లేక ''వెళ్ళిపోవుట''. ఈ సాహిత్యభాగములో యెషయాలో ఇది ముప్పది నాలుగు సార్లు ఉపయోగింపబడింది (అది., 28-35 అధ్యాయాలు, చూ. 28:15,18,19 [రెండుసార్లు]; 29:5; 31:9; 33:8,21; 34:10; 35:8).

▣ **''అబద్ధములను మాకు ఆశ్రయముగా చేసికొంటిమి మాయక్రింద దాగియున్నాము''** దేవుని ప్రజలకు ఎంత ఘోరమైన విషయం: శరీర చేతిని నమ్ముకోవాలనే స్వీయ ప్రేరణ!

1. అబద్ధములు, BDB 469, చూ. వ. 17 (కీర్తనలలో మరియు సామెతలలో ఇది సర్వసాధారణము)
2. మాయ, BDB 1005, చూ. 9:15; 32:7; 44:20; 57:4; 59:3,13 (కీర్తనలు మరియు సామెతలలో సర్వసాధారణము, తరచూ యిర్మీయాలో ఉపయోగింపబడింది)

''ఆశ్రయము'' (BDB 340) అనే క్రియారూపకము దేనిపైన అయినా లేక ఎవరి మీదనైనా ఆధారపడడము లేక నమ్మకము ఉంచడాన్ని తెలియజేస్తున్నది. ఇది తరచూ యెహోవాను ఆశ్రయించుటకు ఉపయోగింపబడింది.

1. యెహోవా ఒక రాయి వలె, ద్వితీ. 32:37; కీర్త. 18:2
2. యెహోవా ఒక తల్లిపక్షి వలె, రూతు 2:12; Ps. 36:7; 57:1; 61:4; 91:4
3. యెహోవా ఒక కేడెము వలె, 2 సమూ. 22:3,31; కీర్త. 18:30; 144:2; సామె. 30:5
4. ఆయన యందు, కీర్త. 2:12; 5:11; 7:1; 11:1; 16:1; 25:20; 31:1,19; 34:8,22; 37:40; 57:1; 64:10; 71:1; 118:8,9; 141:8; యెషయా 57:13; నెహె. 1:7
5. యెహోవా యొక్క దక్షిణహస్తము, కీర్త. 17:7
6. సీయోను, యెషయా 14:32
7. యెహోవా నామము, జఫన్యా 3:12

**28:16** ఈ వచనము ఆశ్చర్యరీతిగా వైఖరిని మార్చింది, శ్రమల మధ్యలో తల్లక్రిందులైన సిద్ధాంతపరమైన ఒక నిరీక్షణ. యెహోవా యొక్క విశ్వవ్యాప్తక విమోచన ప్రణాళిక తనంతట అదే తల్లక్రిందులైంది. మెస్సయ వస్తాడు! ఇది కేవలం ఒకే వచనం, అయితే ఎంత మంచి వచనము!

ఇది మెస్సయ యొక్క వరస బిరుదులు, ఇవి ''అన్వయము'' సాదృశ్యాలు.

1. ''రాయి'' (BDB 6) తరచూ దేవుని కొరకు ఉపయోగింపబడింది; అయినా ''మూలరాయి'' (BDB 819) అనే పదము మెస్సయతో ఒక ప్రత్యేక సంబంధాన్ని కలిగి ఉన్నది (చూ. కీర్త. 118:22; మత్తయి. 21:42, 44: లూకా 20:17; అ.కా. 4:11; రోమా. 9:33; 10:11; ఎఫెసీ. 2:20; 1 పేతురు 2:6-8).
2. ''పరిశోధింపబడుట'' (BDB 103) అనే పదము చెక్కడానికి అనువైన మంచి రాయి కొరకు ఉన్న పదాన్ని ఐగుప్తీయుల పదం నుండి తీసికొనబడింది. దీనికి అర్థము దేవుడు 16d లో ఉన్న వచనాన్ని మూలరాయి మీద చెక్కబోతున్నాడు కావచ్చు. ఈ భావానికి కీలకము ''విశ్వసించుట'' అనే పదము (చూ. ''నమ్మకము'' మీద ఉన్న ఉద్ధటన కొరకు యెషయా 30:15).
3. ''పునాది'' (BDB 414) అనే పదము ఇక్కడ మరియు 2 దిన. 8:16 లలో మాత్రమే కనిపిస్తుంది, ఈ వచనాలలో ఇది సొలోమోను రాజు దేవాలయము కొరకు పునాది వేయడాన్ని సూచించింది. గమనించండి, పునాది గట్టి వేయబడింది (NASB మార్జిన్, ''బాగా వేయబడిన''). హెబ్రీ మరొక ద్వంద్వ పదము ఉంది. ఇక్కడనుండే ''గట్టిగా'' లేక ''బాగా వేయబడిన'' అనే వివరణలు వచ్చాయి.

8:14-15 లోని ప్రత్యేక అంశాలు: మూలరాయి మరియు 22:23 లోని ప్రత్యేక అంశము: పా.ని.లోని విశ్వాసము, నమ్మకము, ఆధారపడడం, విశ్వసనీయత చూడుము.

**28:17 ''న్యాయము''** 3:1 లోని ప్రత్యేక అంశము: న్యాయాధిపతి, న్యాయము, తీర్పు చూడుము.

▣ **''కొలనూలు. . .మట్టము''** ఇవి అడ్డము (BDB 876 II) మరియు నిలువు (BDB 1054) యొక్క ఋజువత్వాన్ని (చూ. 2 రాజులు 21:13) కొలవడానికి ఉపయోగించే విధానాలు.

▣ **''నీతి''** 1:4 లోని ప్రత్యేక అంశము: నీతి చూడుము.

▣ c మరియు d వరుసలు నీళ్ళ మీద మళ్ళీ వచ్చిన పదవిన్యాసాలు (చూ. 27:12). ''మాయాశరణ్యము'' మరియు ''దాగియున్నచోట'' బహుశా దేవాలయములోనే విగ్రహారాధన కార్యాన్ని సూచించవచ్చు (చూ. యెహెజ్కేలు 8 మరియు ద్వితీ. 27:15). యెహోవా రహస్యంగా, చీకటి స్థలాలలో కార్యము చేయడు, మాట్లాడడు కాని బాహాటంగా వెలుగులో చేస్తాడు (చూ. 45:19; 48:16).

**28:18**
**NASB** **''కొట్టివేయబడిన''**
**NKJV, NRSV, JB** **''రద్దుచేయబడిన''**
**TEV** **''అంతంచేయబడిన''**
**NJB** **''విరగగొట్టబడిన''**
**LXX, Peshitta, REB** **''నిలబడదు''**

ఈ హెబ్రీ క్రియ (BDB 877, KB 1086,*Qal* అసంపూర్ణము)కు అర్ధము ''లేచుటకు,'' ''నిలుచుటకు,'' లేక ''పైకి నిలబడుటకు.'' ఇది ఏదైతే జరగదో దాని కొరకు ఉపయోగింపబడిన సాదృశ్యము (చూ. 7:7; 8:10; 28:18; సామె. 15:22). దేవుని చిత్తము మరియు ప్రణాళికలు మానవ ప్రణాళికలను మించి పోతాయి (చూ. 14:24-27; 40:8; 46:10; కీర్త. 35:10-11; సామె. 19:21; యిర్మీయా 44:28)!

**28:19** ఈ వచనము 18వ. వచనము లోని ''ప్రవాహమువలె ఉన్న ఉపద్రవము'' కు సంబంధించినది. ఇది (దండెత్తువాడు, చూ. 2 రాజులు 24:2) మళ్ళీ మళ్ళీ వచ్చిన భయానకమును మరియు తారుమారును తెచ్చిపెడతాడు. ఇలా ఎందుకు జరుగుతుందో వారు అర్థం చేసికోలేరు (50:4 కు వ్యతిరేకము).

**28:20** ఈ సామెత మానవ ప్రణాళిల యొక్క నిష్ఫలతను ప్రతిబింబిస్తున్నది.

**28:21 ''పెరాజీము అను కొండ. . . గిబియోనులోయ''** ఇవి రెండూ ఫిలిష్తీయులతో దావీదు యుద్ధమాడునప్పుడు దేవుని సహాయమును సూచిస్తున్నాయి; ఏదిఏమైనా, ప్రస్తుత పరిస్థితులలో దేవుడు యూదా వైపున లేడు, అష్షూరు వైపు ఉన్నాడు (చూ. 2 సమూ. 5:17-21; 1 దిన. 14:13-17).

▣ **''నిజముగా తన కార్యమును తన ఆశ్చర్యమైన కార్యమును చేయుటకు అపూర్వమైన తన కార్యము నొనరించుటకు''** చాలామంది ఈ దేవుని ఆశ్చర్యకార్యమును తన సొంత ప్రజల యెడల దేవుని తీర్పును సూచించారు; ఏదిఏమైనా, నేనైతే, సందర్భాన్ని బట్టి, ఆశ్చర్యకార్యము దేవుని యొక్క తీర్పు అని భావిస్తున్నాను కాని అయితే ఇది దైవభక్తి లేని అష్షూరు రాజ్యము ద్వారా ఇది చేయబడుతుంది (చూ. హబకక్కూ, NIDOTTE, వా. 1, పే. 775).

**28:22**
**NASB** **''నాశనము ఖండితము''**

**NKJV** **"నాశనము నిర్ణయింపబడింది"**

**NRSV** **"నాశన శాసనము"**

**TEV** **"నాశనము చేయడానికి నిర్ణయము"**

**NJB** **"వెనుకకు తీసికొనకుండా నిర్ణయము"**

**REB** **"నాశనము శాసించబడింది"**

*Qal* జాతిలోని క్రియ (BDB 358, KB 356, *Qal* సంపూర్ణము) "కత్తిరించుటకు," లేక "నిర్ణయించుటకు" లేక "స్థిరపరచుటకు" అని తెలియజేస్తున్నది.

1. మానవ జీవితకాలము, యోబు 14:5
2. భౌష్యత్తు కార్యాలు, యెషయా 10:22-23; దాని. 9:26-27

చారిత్ర తనంతట అది కొనసాగుట లేదు; ఇది నడిపింపబడుతున్నది. దీనికి దైవము యొక్క ప్రణాళిక మరియు ఉద్దేశ్యము ఉంది (అది. పతన మానవాళిని విమోచించడం, చూ. ఆది. 3:15). కింది వాటిలోని వాక్యాలను గమనించండి.

1. లూకా 22:22
2. అపోస్తుల కార్యాలు 2:23
3. అపోస్తుల కార్యాలు 3:18
4. అపోస్తుల కార్యాలు 4:28
5. అపోస్తుల కార్యాలు 13:29

▣ **"భూమియందంతట"** 24-25 అధ్యాయాలలోని విశ్వవ్యాప్తక తీర్పు మళ్ళీ చూడగలము, అయితే దేవునికి కృతజ్ఞతలు, దీనితో పాటు ఇక్కడ విశ్వవ్యాప్తక విమోచన కూడా ఉంది (అది. 16వ. వచనము)!

**NASB (సవరించబడిన) వాక్యము: 28:23-29**

**23చెవియొగ్గి నా మాట వినుడి**
**ఆలకించి నేను పలుకునది వినుడి**
**24దున్నువాడు విత్తుటకు నిత్యము తన పొలముదున్నునా?**
**అతడు దుక్కి పెల్లలు నిత్యము బద్దలగొట్టునా?**
**25అతడు నేల సదునుచేసిన తరువాత**
**నల్ల జీలకఱ్ఱ చల్లును తెల్ల జీలకఱ్ఱ చల్లును**
**గోధుమలు వరుసగా విత్తును యవలను తానేర్పరచిన చేనిలో చల్లును**
**దాని అంచున మిరపమొలకలు వేయును గదా?**
**26వాని దేవుడే తగిన క్రమము వానికి నేర్పియున్నాడు ఆయన వానికి ఆ పని బోధించుచున్నాడు.**
**27సేద్యగాడు నల్ల జీలకఱ్ఱ పదునుగల యంత్రముచేత నూర్చడు**
**బండిచక్రములను జీలకఱ్ఱమీద నడిపింపడు గాని**
**కఱ్ఱచేత నల్ల జీలకఱ్ఱను చువ్వచేత జీలకఱ్ఱను దుళ్ల గొట్టును గదా?**
**28మనుష్యులు గోధుమలు గాలింపగా దాని నలుచుదురా?**
**సేద్యగాడును ఎల్లప్పుడు దాని నూర్చుచుండడు**

**ఎల్లప్పుడును అతడు బండిచక్రమును గుఱ్ఱములను దాని  మీద నడిపించుచుండడు,**

**దాని నలుపడు గదా!**

**[29]జనులు సైన్యములకధిపతియగు యెహోవాచేత దాని నేర్చుకొందురు.**

**ఆశ్చర్యమైన ఆలోచనశక్తియు అధిక బుద్ధియు అనుగ్ర హించువాడు ఆయనే.**

**28:23-29** కొన్ని పంటలను ఎలా విత్తాలి, ఎలా కోయాలి అనే దానిమీద ఉన్న వ్యవసాయ సాదృశ్యము ఇది.  ఇది దేవుడు ఏమి చేస్తున్నాడో అది ఆయనకు తెలుసు అనే సత్యాన్ని ఇది మాట్లాడుతున్నది.  సరైన మరియు ఉద్దేశ్యపూర్వకమైన విధానాలతోనే ఆయన తన ప్రజలతో పనిచేస్తున్నాడు.  ఆయనకు ఒక నిత్య విమోచన ప్రణాళిక ఉంది, మానవ చరిత్రలలో అది తనంతట తాను పనిచేసుకొంటున్నది!

**28:23** ఈ వచనానికి దేవుని నుండి వచ్చిన వరుస ప్రార్థనార్థాకాలు ఉన్నాయి (చూ. 29వ. వచనము), ఇవి తన ప్రవక్తల ద్వారా తన ప్రజలకు ఇవ్వబడ్డాయి.

1. చెవియొగ్గుడి, BDB 24, KB 27, *Hiphil* ప్రార్థనార్ధకము
2. నా స్వరము వినుడి, BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము, చూ. 12,14,22 వచనాలు
3. వినుడి, BDB 904, KB 1151, *Hiphil* ప్రార్థనార్థకము
4. నా మాటలను వినుడి, #2 లాగానే

అయితే వారు అలా చేయలేదు, వారు చేయరు కూడా (చూ. 6:9-10)!

**28:28 "ఎల్లప్పుడు దాని నూర్చుచుండడు"** ఇది ఒక భావరూపక నిరవధికము మరియు ఇదే మూలపదము యొక్క అసంపూర్ణ క్రియ (BDB 190, KB 218), ఉద్ఘాటన కొరకు ఉపయోగింపబడింది.  యెహోవా సరిపోయినంత తీర్పునిస్తాడు, ఎక్కువ కాదు, అలాగని తక్కువ కాదు!

**29:29** నిరీక్షణ, సహాయము మరియు సంతోషము దేవుని వాక్యమును విని, గౌరవించడాన్ని బట్టి కలుగుతాయి!

# యెషయా 29

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| యెరూషలేము హెచ్చరింపబడింది | యెరూషలేముకు శ్రమ | చివరికి యూదా పునరుద్ధరణ | యెరూషమలేము యొక్క దురదృష్టము | యెరూషలేము మీద |
| 29:1-4<br>(1-4) | 29:1-4<br>(1-4) | 29:1-8<br>(1-4) | 29:1-4 | 29:1-12<br>(1-4) |
| 29:5-8<br>(5-8) | 29:5-8<br>(5-8) | (5-8) | 29:5-8 | (5-8) |
| | అవిధేయత యొక్క గుడ్డితనము | ఆత్మసంబంధ అగోచరత్వము | అలక్ష్యము చేయబడ్డ హెచ్చరికలు | |
| 29:9-12<br>(9-10) | 29:9-10<br>(9-10)<br>29:11-12 | 29:9-10<br>(9-10)<br>29:11-12 | 29:9-12 | (9-10)<br>ప్రవచనము |
| 29:13-14<br>(13-14) | 29:13-14<br>(13-14) | 29:13-21<br>(13-14) | 29:13-14 | 29:13-14<br>(13-14) |
| | | | భౌష్యత్తులోని నిరీక్షణ | వెలుగు యొక్క బూరధ్వని |
| 29:15-16<br>(15-16)<br>శిక్ష తరువాత ఆశీర్వాదము | 29:15-16<br>(15-16)<br>భౌష్యత్తు పొందబోయే జ్ఞానము | (15-16) | 29:15-16 | 29:15-24<br>(15-24) |
| 29:17-21<br>(17-21) | 29:17-21<br>(17-21) | (17-21) | 29:17<br>29:18-21 | |
| 29:22-24<br>(22-24) | 29:22-24<br>(22b-24) | 29:22-24<br>(22b-24) | 29:22-24 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. Jewish Study Bible (839-840 పేజీలు) ఈ అధ్యాయాన్ని మూడు వేర్వేరు మరియు ఒక్కొక్క పద్యముగా విభజించింది.

1. 1-8 వచనాలు (''శ్రమ''తో ప్రారంభం)
2. 9-12 వచనాలు
3. 15-24 వచనాలు (''శ్రమ'' తో ప్రారంభం)

B. తన ప్రజల యొక్క సమస్యలను యెహోవా ఆశ్చర్యరీతిగా తల్లక్రిందలు చేయడం పలుమార్లు వస్తున్న సిద్ధాంతం.

1. 3:25-5:6
2. 8:6-8
3. 8:22-9:1

C. ఈ అధ్యాయం యొక్క చారిత్రాత్మక పూర్వపరం క్రీ. పూ. 701 లో యూదాను సన్హెరీబు ఆక్రమించడముగా ఉంది. యెరూషలేము విడిచిపెట్టబడింది (యెషయా యొక్క సిద్ధాంతము) కాని యూదా నాశనము చేయబడింది.

1. యెషయా 36-39
2. 2 రాజులు 18-19
3. 2 దినవృత్తాంతాలు 32

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 29:1-4**

**[1]అరీయేలుకు శ్రమ దావీదు దండు దిగిన అరీయేలు పట్టణమునకు శ్రమ**
**సంవత్సరము వెంబడి సంవత్సరము గడవనీయుడి పండుగలను క్రమముగా జరుగనీయుడి.**
**[2]నేను అరీయేలును బాధింపగా**
**దుఃఖమును విలాపమును కలుగును**
**అందుచేత అది నిజముగా నాకు అగ్నిగుండమగును.**
**[3]నేను నీతో యుద్ధముచేయుచు నీచుట్టు శిబిరము వేయుదును.**
**నీకెదురుగా కోట కట్టి ముట్టడి దిబ్బ వేయుదును.**
**[4]అప్పుడు నీవు అణపబడి నేలనుండి పలుకుచుందువు**
**నీ మాటలు నేలనుండి యొకడు గుసగుసలాడునట్లుండును**
**కర్ణపిశాచి స్వరమువలె నీ స్వరము నేలనుండి వచ్చును**
**నీ పలుకు ధూళిలోనుండి గుసగుసలుగా వినబడును.**

**29:1 "శ్రమ"** 5:8 లోని నోట్ చూడుము

▣ **"అరీయేలు" (**1,2,7 వచనాలు) ఈ పదానికి వీలగు అర్థాలు

1. హీరోలు, చూ. 2 సమూ. 23:20; 1 దిన. 11:22 (BDB72 I, #3)
2. ‘‘దేవుని సింహము’’ (BDB 72 I #1)
3. ‘‘దేవుని అగ్నిగుండం’’ (BDB 72 II)

ఇది 2వ. వచనములో అగ్నిబలిపీఠంగా ఉపయోగింపబడినదాన్ని బట్టి, ఇది దేవుని అగ్నిగుండాన్ని సూచిస్తున్నదిని నును భావిస్తున్నాను, ఇదే 31:9 లో కూడా మనకు స్పష్టంగా కనిపిస్తుంది, దీనిసే యెహెజ్కేలు 43:15-16 కూడా అనుసరించింది. 7వ. వచనాన్ని బట్టి ఇది యెరూషలేముకు ఒక సూచన అని మనము స్పష్టంగా చూడగలము. 28:1-4 ఉత్తర పది తెగల ముఖ్యపట్టణము, సమరియాతో వ్యవహరించునట్లు, మొదటి చరణము (అది. 29:1-4), యూదా, యెరూషలేములతో వ్యవహరిస్తున్నది.

▣ **‘‘సంవత్సరము వెంబడి సంవత్సరము గడవనీయుడి పండుగలను క్రమముగా జరుగనీయుడి’’** 1వ. వచనము యొక్క ఈ రెండవ వరుస 1-4 వచనాలు ఇశ్రాయేలీయుల విందుల స్థలమైన యెరూషలేమును సూచిస్తున్నాయనే కోణాన్ని నొక్కిచెప్పుతున్నది (చూ. నిర్గమకాండము 23; ద్వితీయోపదేశకాండము 16).

1. వెంబడి, BDB 414, KB 418, *Qal* ప్రార్థనార్థకము
2. గడవనీయుడి, BDB 668, KB 722, *Qal* అసంపూర్ణము జస్సీవు భావముతో ఉపయోగింపబడింది.

**29:2-3** దేవుడు తాను స్వయంగా ఎన్నుకొన్న పట్టణమునకు ఏమి చేయబోతున్నాడో ఈ వచనాలు వివరిస్తున్నాయి (అది. యెరూషలేము, ఆయన తన నామమును ఇక్కడే స్థిరపరచాడు, చూ. ద్వితీ. 12:5,11,21; 14:23,24; 16:2,6,11; 26:2).

1. నేను దుఃఖమును తెప్పించెదను, BDB 847, KB 1014, *Hiphil* సంపూర్ణము, చూ. 7వ. వచనము; 51:13 (రెండుసార్లు); ద్వితీ. 28:53, 55,57.
2. అది ఈ విధంగా ఉంటుంది
   a. విచారముతో, BDB 58, cf. 21:2; 35:10; 51:11
   b. దుఃఖముతో, BDB 58, రెండుసార్లు చెప్పడం యెషయా యొక్క ప్రత్యేకత, అలాగే విలా. 2:5 ను కూడా చూడుము.
   c. కాలిపోయిన ఒక అగ్నిగుండము, BDB 72, cf. vv. 1,2,7
3. **నీచుట్టు శిబిరము వేయుదును,** BDB 333, KB 332, *Qal* సంపూర్ణము, చూ. లూకా 19:43,44
4. నీకెదురుగా కోట కట్టుదును, BDB 848 II; KB 1015, *Qal* సంపూర్ణము, చూ. 21:2
5. ముట్టడి దిబ్బ వేయుదు, BDB 877, KB 1086, *Hiphil* సంపూర్ణము, చూ. 23:13

**29:4** ఈ వచనానికి మరణాన్ని గురించిన వరస సాదృశ్యాలు ఉన్నాయి.

1. నీవు అణగద్రొక్కబడుదువు, BDB 1050, KB 1631, *Qal* సంపూర్ణము
2. భూమినుండి నీవు పలుకుదువు, BDB 180, KB 210, *Piel* అసంపూర్ణము
3. ధూళిలోనుండి నీవు సాగిలపడుదువు, BDB 1005, KB 1458, *Niphal* అసంపూర్ణము
4. కర్ణపిశాచి స్వరమువలె నీ స్వరము నేలనుండి వచ్చును, BDB 224, KB 283, *Qal* సంపూర్ణము
5. నీ పలుకు ధూళిలోనుండి గుసగుసలుగా వినబడును, BDB 861, KB 1050, *Pilpel* అసంపూర్ణము

ఈ వాక్యము ద్వితీ. 18:9-12,1 వలె, ప్రేతాత్మలతో వ్యవహరించుట లేదు, కాని యెరూషలేమును గురించి చెప్పడానికి అలంకారిక భాషగా ఉంది, కనురెప్పపాటులో జరిగి విధ్వంశము వలన, దాని మరణించడానికి ముందు దాని దేవునికి భూదూళినుండి బలహీన స్వరముతో మొఱ్ఱపెట్టుకొంటున్నది.

**NASB (సవరించబడిన) వాక్యము: 29:5-8**

> **[5]నీ శత్రువుల సమూహము లెక్కకు ఇసుక రేణువులంత విస్తారముగా నుండును**
> **బాధించువారి సమూహము ఎగిరిపోవు పొట్టువలె నుండును**
> **హఠాత్తుగా ఒక్క నిమిషములోనే యిది సంభవించును.**
> **[6]ఉరుముతోను భూకంపముతోను మహా శబ్దముతోను సుడిగాలి తుపానులతోను**
> **దహించు అగ్ని జ్వాలలతోను సైన్యములకధిపతియగు యెహోవా దాని శిక్షించును.**
> **[7]అరీయేలుతో యుద్ధము చేయు సమస్త జనుల సమూహమును**
> **దానిమీదను దాని కోటమీదను యుద్ధము చేయువారును**
> **దాని బాధపరచువారందరును రాత్రి కన్న స్వప్నము వలె ఉందురు.**
> **[8]ఆకలిగొన్న వాడు కలలో భోజనముచేసి మేల్కొనగా**
> **వాని ప్రాణము తృప్తిపడకపోయినట్లును**
> **దప్పిగొనినవాడు కలలో పానముచేసి మేల్కొనగా**
> **సొమ్మసిల్లినవాని ప్రాణము ఇంకను ఆశగొని యున్నట్లును**
> **సీయోను కొండమీద యుద్ధముచేయు**
> **జనముల సమూహమంతటికి సంభవించును.**

**29:5-6** ఈ వాక్యంలో ఈ రెండు వచనాలు ఎంత విప్లవాత్మకమైన విపరీతాలు. యెరూషలేమును దేవుడు నాశనము చేస్తానని వాగ్దానం చేశాడు ఇప్పుడు దానిని యెషయా 36-37 లోని శత్రువు బంధీ నుండి విడిపిస్తానని ప్రమాణం చేస్తున్నాడు. 6వ. వచనంలో దేవుని గురించి చెప్పడానికి తుఫానును ఒక సాదృశ్యంగా ఉపయోగింపబడింది. ప్రవక్తల గ్రంధాలన్నిటిలో ఇదే పలుమార్లు వస్తున్న సిద్ధాంతం. దీనికంటె బలమైన సాదృశ్యము 30:27-33 లో కనుగొనగలం.

దాడిచేయువారికి యెహోవా (అది. సైన్యములకు అధిపతియగు యెహోవా, 6వ. వచనము) ఏమి చేయబోతున్నాడో గమనించండి.

1. ఇసుకరేణువుల వలె కావడం
2. ఎగిరిపోవు పొట్టువలె మారుదురు
3. హఠాత్తుగా ఒక నిమిషములో ఇది జరుగును (BDB 837, פתע; చూ. 30:13 మరియు פתאם రెండూ, చూ. 47:11; 48:3)
4. ఉరుములతో (BDB 947) శిక్షింపబడును (అసలు అర్థము, ''దానితోటి దర్శించడము,'' BDB 823, KB 955, *Niphal* అసంపూర్ణము)
5. భూకంపములతోటి శిక్షింపబడును (BDB 950)
6. మహా శబ్దముతోటి శిక్షింపబడును (BDB 876, ఇది 33:3 లో ఒక ప్రవచన సందేశము వలె ఉపయోగించబడింది, ఇది 1 థెస్స. 4:16 కు సమానముగా ఉంది)
7. సుడిగాలితో శిక్షింపబడును (BDB 693)
8. తుఫానుతో శిక్షింపబడును (BDB 704)
9. దహించు అగ్ని జ్వాలలతో శిక్షింపడును (BDB 529 అప్రత్యక్షభుక్తము BDB 77; క్రియాపదము, BDB 37, KB 46, *Qal* సకర్మక అసమాపకము)

ఇవి అన్ని శిక్షించడానికి యెహోవా యొక్క రాకడ/ప్రత్యక్షతను వివరిస్తున్నాయి (చూ. 28:2). ఇలాంటి భీకరమైన సాదృశ్యాలు అంత్యకాల భాషీయాలకు ప్రారంభ ఆధారాలు.

**29:5**

| | |
|---|---|
| **NASB, NJB, REB** | **"శత్రువులు"** |
| **NKJV, NRSV** | **"విరోధులు"** |
| **NASB, JRSV (footnote)** | **"అపరిచితులు"** |
| **TEV** | **"పరదేశీయులు"** |
| **Peshitta** | **"బాధించువారు"** |

MT లో ''నీ అపరిచితుల యొక్క'' (זרך, BDB 266, KB 267, *Qal* సకర్మక అసమాపకము) అని ఉంది, అయితే ఇక్కడ ఒక ''R'' (ר) – ''D'' (ד) ల మధ్య తారుమారు అయ్యే అవకాశము కూడా ఉంది. ''మన శత్రువులు'' (זדך) అనే హెబ్రీ పదము Targums నుండి వచ్చింది,

**29:7-8** ఇది పీడకలలకు ఉపయోగింపబడిన సాదృశ్యము (అసలు అర్థము, ''స్వప్నము,'' BDB 321; ''రాత్రియందు వచ్చే దర్శనము,'' BDB 302 అప్రత్యక్షభుక్తము 538) యూదా మరియు అష్షూరులలో దేవుని కార్యము యొక్క ఫలితాన్ని వివరిస్తున్నది. 7వ. వచనము, యూదా మీదికి రాబోవు అష్షూరు యొక్క దాడి ఒక కలవలె వస్తుంది, అయితే 8వ. వచనములో ఈ కల అష్షూరు సైన్యానికి వస్తున్నది (చూ. 2 రాజులు 19:35-37; 2 దినవృత్తాంతములు 32; యెషయా 36-37).

**29:7**

| | |
|---|---|
| **NASB, NRSV** | **"దాని దుర్గము"** |
| **NKJV** | **"దాని కోట"** |
| **NJB** | **"ముట్టడించుట"** |
| **REB** | **"ముట్టడించు కార్యాలు"** |

ఈ రెండు ఎన్నికల యొక్క తేడా "R" మరియు "D" ల తారుమారు

1. దుర్గము, BDB 845 II, ומצדתה
2. ముట్టడి, BDB 849, ומצרתה

UBS Hebrew Text Project #1 దీనికి "C" రేటింగు (పరిగణించతగ్గ సందేహము) ఇచ్చింది.

## NASB (సవరించబడిన) వాక్యము: 29:9-12

**[9]జనులారా, తేరి చూడుడి విస్మయమొందుడి**
**మీ కండ్లను చెడగొట్టుకొనుడి గ్రుడ్డివారగుడి**
**ద్రాక్షారసము లేకయే వారు మత్తులైయున్నారు**
**మద్యపానము చేయకయే తూలుచున్నారు.**
**[10]యెహోవా మీమీద గాఢనిద్రాత్మను కుమ్మరించి యున్నాడు**
**మీకు నేత్రములుగా ఉన్న ప్రవక్తలను చెడగొట్టి యున్నాడు**
**మీకు శిరస్సులుగా ఉన్న దీర్ఘదర్శులకు ముసుకు వేసి యున్నాడు.**
**[11]దీనినంతటిని గూర్చిన ప్రకటన గూఢమైన గ్రంథ వాక్యములవలె ఉన్నది ఒకడునీవు దయచేసి దీని చదువుమని చెప్పి అక్షరములు తెలిసినవానికి వానిని అప్పగించును; అతడు అది నావలన కాదు అది గూఢార్థముగా ఉన్నదని చెప్పును. [12]మరియునీవు దయచేసి దీని చదువుమని చెప్పి అక్షరములు తెలియనివానికి దానిని అప్పగించును అతడు అక్షరములు నాకు తెలియవనును.**

**29:9 "తేరి చూడుడి విస్మయమొందుడి మీ కండ్లను చెడగొట్టుకొనుడి గ్రుడ్డివారగుడి"** ఈ వచనము యొక్క మొదటి రెండు పద్యకావ్యాలకు నాలుగు ప్రార్థనార్థకాలు ఉన్నాయి.

1. తేరుచూడుడి, BDB 554, KB 552, *Hithpalpel* ప్రార్థనార్థకము, పుంలింగ బహువచనము
2. వేచి ఉండుడి, BDB 1069, KB 1744, *Qal* ప్రార్థనార్థకము, పుంలింగ బహువచనము; lit. "విస్మయమొందుడి," చూ. హబ. 1:5

| | |
|---|---|
| NASB | ''వేచి ఉండుడి'' |
| NKJV | ''ఆశ్చర్యపడుడి'' |
| NKJV | ''భ్రమలో ఉండుడి'' |
| NJB | ''దిమ్మతిరిగి ఉండుడి'' |
| LXX, Peshitta | ''విభ్రాంతిలో ఉండుడి'' |

3. కండ్లను చెడగొట్టుకొనుడి, BDB 1044 I, KB 1612, *Hithpalpel* ప్రార్థనార్థకము, పుంలింగ బహువచనము
4. గ్రుడ్డివారగుడి, BDB 1044, KB 1612, *Qal* ప్రార్థనార్థకము, పుంలింగ బహువచనము, చూ. 6:9-10; మీకా 3:6-7

#3 మరియు #4 హెబ్రీ మూలము ''అందులో ఆనందించుట'' (BDB 1044 II) అనే పదము నుండి వచ్చి ఉండే అవకాశముంది, అదే అయితే, ఈ వచనము ఒక వ్యంగ్యముగా చెప్పబడింది.

9వ. వచనములోని మానవ ఇచ్ఛ మరియు 10వ. వచనము లోని దేవుని సర్వశక్తిమంతము మధ్య ఉన్న సమతౌల్యతను గమనించింది. రెండు కూడా సత్యాలే! 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"వారు మత్తులై ఉన్నారు"** ఇది త్రాగుబోతుతనానికి ఉపయోగించే మరొక పదము (BDB 1016, KB 1500, *Qal* సంపూర్ణము), దేవుని యొక్క ప్రజల రాజకీయ మరియు మత నాయకుల మతభ్రష్టత్వాన్ని ఇది తెలియజేస్తున్నది (చూ. 28:1-4, 7-8).

**29:10-12** తన ప్రజల నుండి తన సందేశాన్ని తీసివేయడానికి యెహోవా చేసిన కార్యాలను గమనించండి (చూ. 6:9-10; మీకా. 3:6-7).

1. యెహోవా మీమీద గాఢనిద్రాత్మను (BDB 924 అప్రత్యక్షభుక్తము BDB 922) కుమ్మరించి యున్నాడు (BDB 650, KB 703, *Qal* సంపూర్ణము)
2. మీకు నేత్రములుగా ఉన్న ప్రవక్తలను చెడగొట్టి యున్నాడు (BDB 783, KB 868, *Piel* అసంపూర్ణము)
3. ప్రవక్తల మరియు మతనాయకుల కళ్లను (చూ. 11-12వచనాలు; 6:9-10; 8:16) కప్పి ఉన్నాడు (BDB 491, KB 487, *Piel* సంపూర్ణము, TEV "కళ్ళగంతలు")

10వ. వచనమును పౌలు ఇశ్రాయేలీయులు యేసును ఒక మెస్సయగా విశ్వసించుట/నమ్ముటలో తప్పిపోయారు అని తర్కించే సమయంలో రోమా 11:8 లో ఉపయోగించాడు.

**29:11 "ముద్ర"** ఈ క్రియ (BDB 367, KB 364, *Qal* సకర్మక అసమాపకము) కూడా యెషయా 8:16 లో ఉపయోగించాడు, ఇక్కడ ఇది దేవుని నడిపింపులో ప్రవక్తచేత వ్రాయబడిన బయలుపాటు గ్రంథపుచుట్టను సూచించింది. ''ముద్ర'' అనేది ఈ కింది వాటికి సూచనగా ఉంది

1. యాజమాన్యతను సూచిస్తుంది
2. భద్రతను హామీగా ఉంది

ఇది వీటిచేత వేయబడుతుంది

1. రంగు మైనము (లేక బంకమన్ను)ను చుట్టిన కొనలలో సికాయుంగముతో పంపువాడు ముద్రించి ఉంచుతాడు

2. రెండు రంగు మైనము (లేక బంకమన్ను)ను వాటి మధ్య ఒక దారమును ఉంచి, రెండు పంపువాని యొక్క రింగు లేక చిహ్నముతో ముద్రింపబడుతాయి

8:16 లో యెషయా సందేశాన్ని ముద్రంచమని చెప్పబడినట్లు, దాని. 12:4 లో దానియేలు కూడా చెప్పబడ్డాడు. అయినా, 29:11 లో ఇది కేవలము దేవుదని బయలుపాటును భద్రపరచుకు ఉపయోగించిని ఒక సాదృశ్యము మాత్రమే.

**NASB (సవరించబడిన) వాక్యము: 29:13-14**

**13ప్రభువు ఈలాగు సెలవిచ్చియున్నాడు**
**ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చు చున్నారు**
**పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు గాని**
**తమ హృదయమును నాకు దూరము చేసికొని యున్నారు**
**వారు నాయెడల చూపు భయభక్తులు మానవుల విధు లనుబట్టి వారు నేర్చుకొనినవి.**
**14కాగా నేను మరల ఈ జనులయెడల ఒక ఆశ్చర్య కార్యము జరిగింతును బహు ఆశ్చర్యముగా జరిగింతును**
**వారి జ్ఞానుల జ్ఞానము వ్యర్థమగును**
**వారి బుద్ధిమంతుల బుద్ధి మరుగైపోవును.**

**29:13 ''ఈ ప్రజలు నోటిమాటతో నాయొద్దకు వచ్చు చున్నారు''** ఈ పదము (BDB 620, KB 670, *Niphal* సంపూర్ణము) దేవాలయములో లోకులు చేసే ఆరాధన కార్యాలను గురించి మాట్లాడుతున్నది. ఇది మామూలుగా యాజకుల కొరకు ఉపయోగింపబడింది (అది., నిర్గ. 19:22).

▣ **''పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు''** ఇది ఆచారాలు, ప్రార్థనా పద్ధతులు మాత్రమే ముఖ్యమైన సిద్ధాంతపరమైన వాస్తవాన్ని తెలియజేస్తున్నది, ఇక్కడ జీవనశైలి, ప్రేమ, నీతితో కూడిన వ్యక్తిగతమైన సంబంధము ఉండదు, ఈ ఆచార పద్ధతులు దేవునికి అసహ్యమైననవిగా ఉన్నాయి (చూ. 1:10-15; 58:1-5; యిర్మీయా 7; ఆమోసు 5:21-24; మీకా 6:6-8; మత్తయి. 15:1-20; మార్కు 7:1-23; కొలస్సీ. 2:16-23; 2 తిమోతి 3:5). ఆచారాలు తప్పు కాదు కాని దేవుని మోసము చేయడానికి ఒక వ్యక్తి యొక్క ధోరణి తప్పు.

పైన వరుసలోని పద్యకావ్యము రాబోవు ''పెదవులతో నన్ను ఘనపరచుచున్నారు'' (చూ. యిర్మీయా 12:2) అనే దానికి సమాంతరముగా ఉంది. వారు ఒకటి చెపుతారు, మరొకటి చేస్తారు (చూ. మత్తయి 15:8-9; మార్కు 7:6-7, ఇక్కడున్న ''పలుకులు'' మరియు ''పెదవులు'', మార్కు 7:3,5,9,13 లో ఉదహరించిన ''దేవుని ఆజ్ఞలను విడిచి, మానవుల ఆచారసాంప్రదాయాలను పట్టుకొని ఉన్నారు'' అనేదానికి సమానముగా ఉంది.

**29:14 ''నేను మరల ఈ జనులయెడల ఒక ఆశ్చర్య కార్యము జరిగింతును, బహు ఆశ్చర్యముగా జరిగింతును''** ఇంగ్లీషులో ఈ పదాలు వినడానికి బాగా ఉన్నాయి అయితే ఇవి *Hiphil* భావరూపక అప్రత్యక్షభుక్తాలు; *Hiphil* భావరూపక సంపూర్ణాలు; మరియు నామవాచకాలన్ని ఇదే మూలపదము (BDB 810) నుండి వచ్చాయి, అవి ఈ కింది వాటిన తెలియజేస్తున్నాయి

1. నిర్గ. 3:20; ద్వితీ. 28:59 లోని అసాధారాణమైన తెగులు
2. 9:6; 28:29 లోని అసాధారాణమైన మంత్రాంగము
3. నిర్గ. 34:10; 1 దిన. 16:9,12,24; యెషయా 25:1 లోని ఆశ్చర్యకార్యాలు

ఇది సానుకూలమైన పదమా లేక వ్యతిరేకమైన పదమా అనేది సందర్భము నిర్ణయించాలి. ఇక్కడ ఇది తన సొంత ప్రజల మీదికి యెహోవా తన శ్రమలను పంపిన వ్యతిరేకపదముగా ఉంది. వారి వారి కార్యభారాలను జ్ఞానమంత్రాగము మరియు మత పెద్దలు చేయకపోయినందుకు ఈ శ్రమలు ఉండబోతాయి (చూ. 9-12 వచనాలు)

పౌలు ఈ వచనాన్ని 1 కొరింథీ. 1:19 లో మానవ జ్ఞానము కేవలం అవివేకము అని మాట్లాడేటప్పుడు ఉపయోగించాడు, ప్రత్యేకించి మెస్సయ ఎందుకు శ్రమపడి, మరణించాలి అనేదాన్ని అపార్థము చేసికొన్నప్పుడు ఉపయోగించాడు (అది., సువార్త)

**NASB (సవరించబడిన) వాక్యము: 29:15-16**

**15తమ ఆలోచనలు యెహోవాకు కనబడకుండ లోలో పల వాటిని మరుగుచేయ జూచువారికి శ్రమ.**
**మమ్ము నెవరు చూచెదరు? మా పని యెవరికి తెలియును? అనుకొని**
**చీకటిలో తమ క్రియలు జరిగించువారికి శ్రమ.**
**16అయ్యో, మీరెంత మూర్ఖులు?**
**కుమ్మరికిని మంటికిని భేదములేదని యెంచదగునా?**
**చేయబడిన వస్తువు దాని చేసినవారిగూర్చి ఇతడు నన్ను చేయలేదనవచ్చునా?**
**రూపింపబడిన వస్తువు రూపించినవానిగూర్చి ఇతనికి బుద్ధిలేదనవచ్చునా?**

**29:15 "తమ ఆలోచనలు యెహోవాకు కనబడకుండ"** ఇది వారిని కాపాడుకొనుటకు ఐగుప్తుతో రాజకీయపొత్తు కొరకు యూదా యొక్క నాయకత్వ ప్రణాళికను సూచిస్తున్నది (28:7-22; 30:1-5; 31:1-3). వారు ఐగుప్తును నమ్ముకొన్నారు కాని యెహోవాను కాదు!

▣ **"మమ్ము నెవరు చూచెదరు? మా పని యెవరికి తెలియును?"** ఇది ప్రధానంగా దేవుని వ్యక్తిగత ప్రత్యక్షతను త్రోసిపుచ్చడము. 16వ. వచనము ఈ వ్యాఖ్యలు యొక్క తర్కణ మరియు బుద్ధిహీనతలను తెలియజేస్తున్నాయి.

**29:16 "కుమ్మరి"** దేవుడు ఒక కుమ్మరిగా చెప్పబడడం బైబిలులోని ఒక సర్వసాధారణ సాదృశ్యము (చూ. యెషయా 45:9; 64:8; యిర్మియా 18:4ff; యోబు 10:9). ఇది బాహుశా ఆది. 2:7 లోని మానవ ప్రారంభ సృష్టినుండి పెంపొందింబడిన అవకాశముంది. పౌలు ఈ పాఠ్యభాగాన్ని రోమా 9:20 లో సూచించాడు. రోమీయులకు 9వ. అధ్యాయం దేవుని యొక్క పూర్తి మరియు సంపూర్ణ సర్వశక్తిమంతము యొక్క ఉద్ఘాటనై ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 29:17-21**

**17ఇకను కొద్ది కాలమైన తరువాతనే గదా**
**లెబానోను ప్రదేశము ఫలవంతమైన పొలమగును**
**ఫలవంతమైన పొలము వనమని యెంచబడును.**
**18ఆ దినమున చెవిటివారు గ్రంథవాక్యములు విందురు**
**అంధకారము కలిగినను గాఢాంధకారము కలిగినను గ్రుడ్డివారు కన్నులార చూచెదరు.**
**19యెహోవాయందు దీనులకు కలుగు సంతోషము అధికమగును**
**మనుష్యులలో బీదలు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవునియందు అనందించెదరు.**
**20బలాత్కారులు లేకపోవుదురు**
**పరిహాసకులు నశించెదరు.**
**21కీడుచేయ యత్నించుచు ఒక్క వ్యాజ్యమును బట్టి**
**యితరులను పాపులనుగా చేయుచు**
**గుమ్మములో తమ్మును గద్దించువానిని పట్టుకొనవలెనని ఉరి నొడ్డుచు**

**మాయమాటలచేత నీతిమంతుని పడద్రోయువారు నరకబడుదురు.**

**29:17-21** ఇది రాబోవు మెస్సయ దినాన్ని గురించి చెపుతున్నది.

1. ఇది త్వరగా రాబోతున్నది, 17a వచనము (చూ. 10:24-25)
2. లెబానోను ప్రదేశము ఫలవంతమైన పొలమగును, 17b,c, చూ. 32:15; 35:1-2 (NASB Study Bible, పే. 996, ఇది యెషయా 10:34తో దీనిని కలుపుతున్నది మరియు అష్షూరును సూచించడానికి లెబనోను ఒకరకమైన విధానమని తెలియజేస్తున్నది). సన్హేరీబు లెబనోను అడవిని స్వలాభార్జన కొరకు ఉపయోగించుకొన్నాడు (చూ. 37:24; 2 రాజులు 19:23).
3. చెవిటివారు విందురు, 18a వచనము, చూ. 32:3; 35:5
4. గ్రుడ్డివారు చూతురు, 18b వచనము, చూ. 32:3; 35:5
5. **దీనులకు కలుగు సంతోషము అధికమగును, 19a, చూ. 11:4; 61:1**
6. **మనుష్యులలో బీదలు ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవునియందు అనందించెదరు, 19b, చూ. 3:14-15; 11:4; 14:30,32**
7. బలాత్కారులు లేకపోవుదురు, 20a వచనము
8. పరిహాసకులు నశించెదరు, 20a, చూ. 28:14
9. కీడుచేయ యత్నించువారు నరకబడుదురు, 20b వచనము
10. గుమ్మములో న్యాయము పునరుద్ధరించబడును, 21 వ. వచనము, చూ. 32:7

#3 మరియు #4 యెహోవా బయలుపాటును పొందడానికి మరియు అర్థంచేసికొనడానికి ఇవి ప్రాధానంగా సాదృశ్యాలని గమనించడానికి మరచిపోకండి (చూ. ద్వితీ. 29:4; యెషయా. 5:12,13; 6:9; 30:9).

**29:19 "పరిశుద్ధత"** 6:3లో ప్రత్యక అంశము చూడుము.

### NASB (సవరించబడిన) వాక్యము: 29:22-24

**[22]అందుచేతను అబ్రాహామును విమోచించిన యెహోవా యాకోబు కుటుంబమునుగూర్చి యీలాగు సెల విచ్చుచున్నాడు**

**ఇకమీదట యాకోబు సిగ్గుపడడు ఇకమీదట అతని ముఖము తెల్లబారదు.**

**[23]అతని సంతానపువారు తమ మధ్య నేను చేయు కార్యమును చూచునప్పుడు**

**నా నామమును పరిశుద్ధపరచుదురు**

**యాకోబు పరిశుద్ధదేవుని పరిశుద్ధపరచుదురు**

**ఇశ్రాయేలు దేవునికి భయపడుదురు.**

**[24]చంచల బుద్ధిగలవారు వివేకులగుదురు**

**సణుగువారు ఉపదేశమునకు లోబడుదురు.**

**29:22-24** 5-8 వచనాలు ఒక ఆశాజనకమైన పదముతో యెరూషలేము మీది శిక్ష సందర్భాన్ని విభజించినట్లు, 22:24 వచనాలు కూడా విభజించాయి. ప్రవక్త గ్రంథములో అకస్మాత్తుగా తీర్పు దేవోక్తి మరియు వాగ్దాన దేవోక్తుల మధ్య వైరుధ్యాలు రావడం దీనికున్న ప్రత్యేకత. శిక్ష ఎప్పుడూ పునరుద్ధరణ కొరకే!

ఔను, దేవుడు తన ప్రజలను వారు పాపము చేసినప్పుడు, తన నిబంధనను ఉల్లంఘించనప్పుడు శిక్షిస్తాడు, అయితే ఈ శిక్ష వెనక ఆయనకు ఒక గొప్ప ఉద్దేశము ఉంటుంది (అది., మానవులందరి యెడల నిత్య విమోచన ప్రణాళిక).

నిబంధన దేవుని తెలియపరచడానికి ఉపయోగించన వచనాలు మరియు బిరుదులు గమనించండి.

1. అబ్రహామును విమోచించిన యెహోవా, 22వ. వచనము
2. అతని సంతానము, చేను చేయు కార్యమూ, 23వ. వచనము
3. నా నామము, యాకోబు పరిశుద్ధుడు, 23వ. వచనము
4. ఇశ్రాయేలీయుల దేవుడు, 23వ. వచనము, చూ. 1:4

**29:22** ఎన్నుకోబడిన అబ్రహాము సంతానము యాకోబు యొక్క కుమారుల తెగగా అభివృద్ధి చెందింది. తన శక్తి మరియు నిబంధ ప్రత్యక్షత దినమున వారు ఇలా ఉంటారని యెహోవా వాగ్దానమిస్తున్నాడు

1. సిగ్గుపడడు, BDB 101, KB 116, *Qal* అసంపూర్ణము యెషయా, కీర్తనలు, యిర్మియాలో తరచూ ఉపయోగించబడింది
2. లేక ముఖము తెల్లబారదు, BDB 301, KB 299, *Qal* అసంపూర్ణము, క్రియ ఇక్కడ మాత్రమే ఉంది. ఈ రెండు క్రియలు అవిధేయత ప్రవర్తన మీద వచ్చే నిరాశ మరియు అపరాధాల యొక్క హెబ్రీ భాషీయపదాన్ని సూచిస్తున్నది. దేవుని యొక్క అసంతుష్టిని పాపి అనుభవిస్తాడు!

▣ **''అబ్రహామును విమోచించిన''** ఈ క్రియ (BDB 804, KB 911, *Qal* సంపూర్ణము, కింద ఉన్న ప్రత్యేక అంశమును చూడుము) ఇక్కడ అబ్రహాము కొరకు ఉపయోగించబడింది. దీని అర్థము ఈ కిందివి కావచ్చు

1. బహుదేవతారాధన కుటుంభము నుండి విమోచించబడడము (ఆదికాండము 11)
2. దేవుని నిబంధన భాగస్వామిగా ప్రత్యకముగా ఎన్నుకోవడం (అది. ఆదికాండము 12, 15, 17)
3. విమోచించడానికి ఒక ప్రత్యేక కార్యము
    a. ఫరో నుండి (చూ. ఆది. 12:10-20)
    b. అబిమెలకు నుండి (చూ. ఆదికాండము 20)

యెహోవా ''ఇశ్రాయేలీయుల విమోచకుడు'' అని పిలువబడ్డాడు (చూ. 41:14; 43:14; 48:17; 49:7,26; 54:5,8). ఎన్నుకొనబడిన కుటుంభానికి యెహోవా ఒక ప్రత్యేకించబడిన విమోచకుడు అనే అంవము 22:23 వచనాలలోని సిద్ధాంతపరమైన పీడనము కావచ్చు.

**ప్రత్యేక అంశము: క్రయధనము/విమోచన** (SPECIAL TOPIC: RANSOM/REDEEM)

**ప్రత్యేక అంశము: క్రయధనము/విమోచన**

I. పాత నిబంధన

A. ఇక్కడ ప్రాముఖ్యముగా ఈ విషయాన్ని తెలియజేయడానికి రెండు చట్టపరమైన హీబ్రూ పదాలు ఉన్నాయి.

1. *Ga'al* (BDB 145 I, KB 169 I), దీని అసలు అర్థము ''ఖరీదు చెల్లించడం వలన స్వేచ్ఛ''. ఈ పదానికి *గోయెల్* అనేది చేర్చడం వలన ఒక కుటుంబ సభ్యుడు మధ్యవర్తిగా (బంధు విమోచకుడు) ఉండటం అనే అర్థాన్ని ఇచ్చింది. ఈ తిరిగి కొనుక్కొనే హక్కు, వస్తువులను, జంతువులను, భూమిని (చూ. లేవీ. 25,27), లేక బంధువులను (చూ. రూతు 4:15; యెషయా 29:22), ఆత్మీయముగా యెహోవా ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులను విడిపించడానికి బదిలీ చేయబడింది (చూ. నిర్గ. 6:6; 15:13; కీర్త. 74:2; 77;15; యిర్మియా 31:11). ఆయన ''విమోచకుడు''అయ్యాడు (యోబు 19:25; కీర్త. 19:14; 78:35; సామెతలు 23:11; యెషయా 41:14; 43:14; 44:6,24; 47:4; 48:17; 49:7,26; 54:5,8; 59:20; 60:16; 63:16; యిర్మియా 50:34).

2. *Padah* (BDB 804, KB 911), దీని సహజార్థము ''విడిపించుటకు'' లేక ''కాపాడుటకు''

   a. మొదటి సంతానము యొక్క విమోచన (నిర్గ. 13:13-15 మరియు సంఖ్యా. 18:15-17)

   b. భౌతిక విడుదల, ఆత్మీయ విడుదలకు భిన్నము (కీర్త. 49:7,8,15)

   c. యెహోవా ఇశ్రాయేలీయులను వారి పాపము, తిరుగుబాటు నుండి విడుదల చేస్తాడు (కీర్త. 49:7,8,15).

B. దీనికి సంబంధించిన చాలా విషయాలలో ఆత్మీయ అంశాలు చోటు చేసుకొన్నాయి.

1. ఇందులో అవసరత, దాస్యత, వదలుకొనుట, చెరసాలలో ఉంచబడుట ఉన్నాయి

   a. భౌతికంగా

   b. సామాజికంగా

   c. ఆధ్యాత్మికంగా (చూ. కీర్త. 130:8)

2. స్వేచ్ఛకు, విడుదలకు, తిరిగి పొందడానికి మూల్యము చెల్లించవలసి ఉంది.

   a. ఇశ్రాయేలీయుల రాజ్యము కొరకు (చూ. ద్వితీ. 7:8)

   b. ఒక్కొక్క వ్యక్తి కొరకు (చూ. యోబు 19:25-27; 33:28; యెషయా 53)

3. ఎవరో ఒకరు మధ్యవర్తిగాను, ఉపకారిగాను వ్యవహరించవలసి ఉంది. *గాల్*లో ఈ వ్యక్తి సహజంగా కుటుంబంలో ఉన్న వ్యక్తి లేక బంధువుగాను ఉంటాదని ఉంది *go'el*, BDB 145).

4. యెహోవా ఎప్పుడూ తనను గురించి తాను ఒక కుటుంబ సభ్యునిగా వర్ణించుకొన్నాడు.

   a. తండ్రి

   b. భర్త

   c. సమీప బంధు విమోచకుడు/మన తరుపున పగ తీర్చుకొనే వాడు యెహోవా వ్యక్తిగత మంత్రాంగము ద్వారా విమోచన బద్ర పరచబడినది; మూల్యము చెల్లించబడినది, విడుదల సాధించబడినది!

II. క్రొత్త నిబంధన

A. ఆధ్యాత్మక అంశాలను తెలియజెప్పుటకు ఇక్కడ చాలా వాక్యాలు వాడబడినవి.

1. *Agoraō*(చూ. 1 కొరింథీ. 6:20; 7:23; 2 పేతురు 2:1; ప్రకటన 5:9; 14:3-4). దేనికైనా ఖరీదు చెల్లించే విషయాన్ని తెలిపే ఒక వర్తక, వ్యాపారానికి ఉపయోగించే పదము ఇది. మనము రక్తముతో కొనబడిన ప్రజలము, మన జీవితాలు మన చేతులలో లేవు. మనము క్రీస్తు వారము.

2. *Exagorazō* (చూ. గలతీ. 3:13; 4:5; ఎఫెసీ. 5:16; కొలస్సీ. 4:5). ఇది కూడా వ్యాపారానికి సంబంధించిన పదము. మనకు మారుగా యేసు మన కొరకు చనిపోవడాన్ని ఇది తెలియజేస్తున్నది. ధర్మశాస్తాను సారముగా యేసు ''శాపం''ను భరించాడు (మోషే ధర్మశాస్త్రము. చూ. 2:14-16; కొలస్సీ. 2:14). దీనిని పాపులైన మానవులు పూర్తిచేయలేరు. మనందరి కొరకు (చూ. మార్కు 10:45; II కొరింథీ. 5:21) ఆయన శాపాన్ని భరించాడు (చూ. ద్వితీ. 21:23)! దేవుని ప్రేమ, న్యాయాలు యేసులో, పరిపూర్ణ క్షమాపణ, అంగీకారము, అందుబాటుగా మిళితమై పోయాయి!

3. *Luō*, ''స్వతంత్రులను చేయుటకు''

   a. *Lutron*, ''ఖరీదు చెల్లించుట'' (చూ. మత్తయి 20:28; మార్కు 10:45). తాను ఋణపడని పాపపు-

అప్పును తీర్చి, లోకానికి రక్షకుడై, ఇక్కడికి రావడానికి తన ఉద్దేశ్యాన్ని తెలిపడానికి యేసు స్వయాన తన నోటనుండి పలికిన శక్తిగలిగిన మాటలివి (చూ. యోహాను 1:29).

b. *Lutroō*, ''విడుదల చేయుటకు''

(1) ఇశ్రాయేలీయులను విమోచించుటకు (లూకా 24:21)

(2) ప్రజలను విడిపించి, పవిత్రపరచుటకు తన్నుతానే అర్పించుకొనుట (తీతు 2:14)

(3) పాపరహిత ప్రత్యామ్నాయముగా ఉండటానికి (I పేతురు 1:18-19)

c. *Lutr ōsis*, ''విమోచన,'' ''విడుదల,'' లేక ''విముక్తి''

(1) యేసును గురించి జకర్యా చెప్పిన ప్రవచనము, లూకా 1:68

(2) యేసు కొరకు అన్నా దేవుని స్తుతించడము, లూకా 2:38

(3) మరోసారి అవసరము లేని, ఉన్నతమైన యేసు బలియాగము, హెబ్రీ. 9:12

4. *Apolytrōsis*

a. రెండవ రాకడలోని విమోచన (చూ. అ.కా. 3:19-21)

(1) లూకా 21:28

(2) రోమా 8:23

(3) ఎఫెసీయులకు 1:14; 4:30

(4) హెబ్రీయులకు 9:15

b. క్రీస్తు మరణములోని విడుదల

(1) రోమా 3:24

(2) I కొరింథీయులకు 1:30

(3) ఎఫెసీయులకు 1:7

(4) కొలస్సీయులకు 1:14

5. *Antilytron* (చూ. I తిమోతి 2:6). ఇది యేసు సిలువలో క్రయధనముగా మరణము ద్వారా వచ్చిన విడుదలకు సంబంధమున్న ప్రధాన వాక్యము (తీతు 2:14లో ఉన్నట్లు). ''అందరి కొరకు'' మృతి నొందిన ఆయన అంగీకరింప బడిన ఒకే ఒక బలియాగము (చూ. యోహాను 1:29; 3:16-17; 4:42; I తిమోతి 2:4; 4:10; తీతు 2:11; II పేతురు 3:9; I యోహాను 2:2; 4:14).

B. క్రొ.ని.లో ఉన్న ఆధ్యాత్మిక భావము.

1. మానవులు పాపానికి బానిసలు (చూ. యోహాను 8:34; రోమా 3:10-18; 6:23).
2. మానవుని పాప చెరను గురించి పా.ని. లోని మోషే ధర్మశాస్త్రములో (చూ. గలతీ. 3), యేసుని కొండమీది ప్రసంగములోను (చూ. మత్తయి 5-7) చెప్పబడినది. మానవుని క్రియలు మరణ శిక్షగా మారాయి (చూ. 2:14).
3. పాపము లేని దేవుని గొఱ్ఱె పిల్ల అయిన యేసు, ఇక్కడకు వచ్చి మన స్థానములో మరణించాడు (చూ. 1:29; 2 కొరింథీ. 5:21). దేవునిని మనము సేవించాలి కనుక పాపములో నుండి మనము కొనబడ్డాము (చూ. రోమీయులకు. 6).
4. యెహోవా మరియు యేసు ఇద్దరి కలయికతో వారు మన తరుపున వాదించే ''సమీప బంధు సహోదరుడు,

సమీప బంధువు). ఇది కుటుంబ సాదృశ్యాలను కొనసాగిస్తున్నది (అది., తండ్రి, భర్త, కుమారుడు, సహోదరుడు, దగ్గర బంధువు).

5. విమోచన అంటే సాతానుకు ఖరీదు చెల్లించడము కాదు (మేదీవల్ సిద్ధాంతము), అయితే క్రీస్తులో లభించే దేవుని పూర్తి ప్రేమను బట్టి దేవుని వాక్యముతో, దేవుని న్యాయముతో సమన్వయము కావడమే. శిలువలో సమాధానము స్థాపించబడింది, మానవ తిరుగుబాటు క్షమించబడింది, తిరుగులేని సహవాసముతో మానవునిలోని దేవుని స్వరూపము తిరిగి పని చేయడం ప్రారంభించ బడింది!

6. అయితే ఇంకా భౌష్యత్తు విమోచ విధానము ఉంది (చూ. రోమా 8:23; ఎఫెసీ. 1:14; 4:30). ఇది మన శరీరాలు లేపబడినప్పుడు త్రియేక దేవునితో మనకుండబోయే వ్యక్తిగత సన్నిహత్యముతో ముడిబడివుంది ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము). మన పునరుత్థానపు శరీరాలు ఆయనలాగా ఉండబోతాయి (చూ. I యోహాను 3:2). ఆయనకు భౌతిక శరీరము ఉండినది, అయితే అది అధిక కోణాలను కలిగి ఉండినది. I కొరింథీ. 15:12-19 వచనాలను I కొరింథీ. 15:35-58 వచనాలతో కలిపి నిర్వచించడం కష్టము. మనకు తెలిసినట్లు అక్కడ భౌతిక, ఇహసంబంధ శరీరాలు, అలాగే పరలోక, ఆత్మీయ శరీరాలు ఉన్నాయి. యేసుకు రెండు ఉండినవి!

**29:24** ఈ వచనము 9:12,14 వచనాలకు వ్యతిరేకముగా ఉంది. తనచే పిలువబడిన ప్రజల లేక మత నాయకులు ద్వారా ఆయన బయలుపాట్లు మరియు అవగాహన దేవుని యొక్క ప్రజలకు చేరాలి! ఇదే 6:9-10 వచనాలలోని గ్రుడ్డితనాన్ని మరియు చెవిటితనాన్ని తీసివేయడము అంటే!!

▣
**NASB** **"మనస్సు"**

**NKJV, NRSV,**
**LXX, Peshitta** **"ఆత్మ"**

దీని హెబ్రీ పదము *ruah* ((BDB 924), మానసిక ప్రవృర్తి అనే భావముతో ఉపయోగించబడింది (చూ. నిర్గ. 28:3; ద్వితీ. 34:9; 1 దిన. 28:12; యోబు 20:3; యెహె. 20:32). గర్తుంచుకోండి, సందర్భము, సందర్భము, సందర్భము పదము యొక్క అర్థాన్ని నిర్ణయిస్తుంది!

# యెషయా 30

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఐగుప్తు సంధి విషయంలో యూదా హెచ్చరింపబడుట | ఐగుప్తు మీదున్న నమ్మకము నిరర్థకము | ఐగుప్తుకు పంపిన రాయబారమును గురించి | ఐగుప్తుతో నిష్ప్రయోజన సంధి | ఐగుప్తు రాయబారానికి విరోధంగా |
| 30:1-5 (1-5) | 30:1-5 (1-5) | 30:1-7 (1-5) | 30:1-5 | 30:1-5 (1-5) |
| | | | | రాయబారాన్ని గురించిన మరొక ప్రవచనం |
| 30:6-17 (6-11) | 30:6-7 (6-7) | (6-7) | 30:6-7 | 30:6-7 |
| | తిరుగుబాటుచేయు ప్రజలు | ఐగుప్తుతో యూదా యొక్క రహస్య ఒప్పందం | అవిధేయులైన ప్రజలు | నిబంధన |
| | 30:8-11 (8-11) | 30:8-17 (8-14) | 30:8-11 | 30:8-17 (8-11) |
| (12b-14) | 30:12-17 (12b-14) | | 30:12-14 | (12-14) |
| | | | 30:15-18 | |
| (15b-17) | (15b-17) | (15-17) | | (15-17) |
| దేవుని కనికరముగలవాడు మరియు న్యాయవంతుడు | దేవుడు కనికరముకలిగి ఉంటాడు | భాధింపబడువారికి ఒక నిరీక్షణ | | దేవుడు క్షమిస్తాడు |
| 30:18 (18) | 30:18-22 (18) | 30:18 (18) | దేవుడు తన ప్రజలను ఆశీర్వదించుతాడు | 30:18 (18) |
| 30:19-22 | (19-22) | 30:19-22 | 30:19-26 | 30:19-22 (19-26) |
| 30:23-33 (27-33) | 30:23-26 (23-28) | 30:23-26 | | |
| | అష్షూరు మీదికి శ్రమ | అష్షూరుకు విరోధంగా దేవోక్తి | దేవుని అష్షూరును శిక్షిస్తాడు | అష్షూరుకు విరోధంగా |
| | 30:27-33 (27-28) | 30:27-28 (27-28) | 30:27-29 | 30:27-33 (27-33) |
| | (29-33) | 30:29-33 | | |
| | | | 30:30-33 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ సందర్భము క్రీ. పూ. 705 లో సర్గోను II మరణించిన తరువాత అష్షూరు మీదికి తిరుగుబాటు చేసిన అనేక మందిని సూచిస్తున్నది. అనేక ఆశ్రిత రాజ్యాలు ద్వారా తిగుబాటుదారులు సన్హేరిబు రాజు ద్వారా అణిచివేయబడ్డాయి.

B. హెజ్కికా రాజకీయ/సైన్యపరమైన సంధి కొరకు ఎదుచూసిన ఐగుప్తు ఇదువది ఐదవ రాజ్యవంశము. ఇది షబాకా, కషిట్/నుమియను రాజు ద్వారా నడపబడింది, ఆయన చాలా తీవ్రంగా, యూఫ్రటీస్ ముఖ్య జలాల నుండి ఐగుప్తు సరిహద్దుల వరకు చిన్న రాజ్యాలను అష్షూరుకు విరోధంగా నడిపించే ప్రయత్నం చేశాడు.

C. ఈ సాహిత్య భాగంలో ఆరు శ్రమల దేవోక్తులు ఉన్నాయి (అది., 28-33 అధ్యాయాలు).
   1. ఇశ్రాయేలు ఉత్తర మరియు దక్షణ జాతులకు శ్రమ, 28వ. అధ్యాయం
   2. యెరూషలేముకు శ్రమ, 29:1-14
   3. యెహోవాతో కాక సహాయం కొరకు రాజకీయ పొత్తుల కొరకు చేసే వారికి శ్రమ, 29:15-24
   4. ఐగుప్తు నుండి సహాయం కొరకు వెతికే వారికి శ్రమ, 30వ. అధ్యాయం
   5. ఐగుప్తు నుండి సహాయం కొరకు వెతికే వారికి శ్రమ, 31-32 అధ్యాయాలు
   6. అష్షూరుకు శ్రమ, 33వ. అధ్యాయం

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 30:1-5**

**1 యెహోవా వాక్కు ఇదే లోబడని పిల్లలకు శ్రమ**
**పాపమునకు పాపము కూర్చుకొనునట్లుగా**
**వారు నన్ను అడుగక ఆలోచనచేయుదురు**
**నా ఆత్మ నియమింపని సంధిచేసికొందురు**
**2 వారు నా నోటి మాట విచారణచేయక**
**ఫరోబలముచేత తమ్మును తాము బలపరచుకొనుటకు**
**ఐగుప్తు నీడను శరణుజొచ్చుటకు**
**ఐగుప్తునకు ప్రయా ణము చేయుదురు.**
**3 ఫరోవలన కలుగు బలము మీకు అవమానకరమగును**
**ఐగుప్తునీడను శరణుజొచ్చుటవలన సిగ్గు కలుగును.**
**4 యాకోబువారి అధిపతులు సోయనులో కనబడునప్పుడు**

**వారి రాయబారులు హానేసులో ప్రవేశించునప్పుడు**

**[5]వారందరును తమకు అక్కరకు రాకయే సహాయ మునకైనను ఏ ప్రయోజనమునకైనను పనికిరాక**

**సిగ్గును నిందయు కలుగజేయు ఆ జనుల విషయమై సిగ్గుపడుదురు.**

**30:1 "శ్రమ"** 18:1 లోని నోట్ చూడుము.

▣ **"లోబడని పిల్లలు"** ఈ బిరుదు రెండు సత్యాలను తెలియజేస్తున్నది.

1. వారు "పిల్లలు" (అది., అబ్రహాము సంతానము, వాగ్దాన వారసులు, చూ. రోమా 9:4-5)
2. వారు "లోబడక" ప్రవర్తిస్తాడు (BDB 710, KB 770, *Qal* సకర్మక అసమాపకము, చూ. 1:23), ఇది "తిరుగబడిన" అని తర్జుమాచేయబడింది, అలాగే 65:2 నోట్ చూడుము. ఈ మూల పదము యొక్క ప్రధాన అర్థము "మాటవినని" (చూ. హోషియా 4:16). కీర్త. 78:8 లో ఈ పదము మరియు పర్యాయము (BDB 598) సమానముగా ఉన్నాయి (చూ. ద్వితీ. 1:26,43; 9:7,23,24; 21:18:20; 31:27). ప్రాచీన కాలంలో ఈ ప్రవర్తన దేవుని ప్రజలకు ఉండేది. ఇది పతనము యొక్క శాపములో ఒక భాగము!

గమనించండి, యెషయా వారు "తిరుగుబాటు పిల్లలు" అని వారికి పేరుపెట్టడానికి వారు ఏమి చేసి ఉన్నారో అనే విషయమై పట్టింపు కలిగి ఉన్నాడు.

1. అష్షూరు నుండి తమను తాము కాపాడుకొనుటకు వారి సొంత ప్రణాళికలను వేసికొన్నారు (చూ. 29:15)
2. వారు రాజకీయ పొత్తు ఐగుప్తుతో (చూ. 20:5; 31:3; 36:9) కుదుర్చుకొని (కింది నోట్ గమనించుము) యెహోవా ఆత్మను విడిచిపెట్టారు (ఆయన ప్రత్యక్షతను, వాగ్ధానాలను కాపుదలను, చూ. 28:14-22; 29:15-16)

▣

**NASB, NRSV** **"ఒక సంధి కుదుర్చుకొనుట"**

**NASB మార్జిను** **"పానీయార్పణము"**

**NKJV** **"ప్రణాళికలను కుదుర్చుకొనుట"**

**TEV** **"పొత్తు సంతకాలు"**

**NJB** **"పొత్తుచేసికొనుట"**

**REB** **"అల్లిక పథకాలు"**

**LXX** **"ఒప్పందం చేసికొనుట"**

**Peshitta** **"ద్రాక్షరస సమర్పణార్పణల"**

ఈ హెబ్రీ మూలపదానికి అనేక అర్థాలు ఉన్నాయి.

1. נסך, క్రియ, BDB 650 I *Qal* మూలములోనిది
   a. పోయుట, సాదృశ్యపరంగా, యెషయా 29:10
   b. పోయుట, ఉన్నది ఉన్నట్లు, యెషయా 30:1; హోషియా 9:4
   c. లోహ విగ్రహాలను పోరవేయుట, యెషయా 40:19; 44:10
2. נסך, క్రియ, BDB 651 II అర్థము "అల్లుట," యెషయా 25:7, REB

పానార్పణము (ద్వితీ. 32:38) పొత్త వ్యవహారాలలో ఒక భాగము కానప్పటికి, ఇది మత పద్దతులను బట్టి పురాత ఒప్పందాలలో ఒక భాగమై ఉండేది (చూ. 57:6).

**30:2 “నీడను శరణుజొచ్చుటకు”** ఇవి రెండు పదాలను ప్రతిబింబిస్తున్నాయి (BDB 731, KB 797 మరియు BDB 340, KB 337, రెండూ *Qal* భావరూపక నిర్మాణాలే), సహజంగా ఇవి యెహోవా కొరకు ఉపయోగింపబడేవి, అయితే ఇక్కడ ఇవి ఐగుప్తును గురించి చెప్పడానికి ఉపయోగింపబడ్డాయి.

**ప్రత్యేక అంశము: నీడ (అనేక సంబంధిత పదబంధాలను ఉపయోగించుకొని) (**SPECIAL TOPIC: SHADOW (using several related phrases))

**ప్రత్యేక అంశము: నీడ (అనేక సంబంధిత పదబంధాలను ఉపయోగించుకొని)**

ఇది ఈ క్రిందివాటి కొరకు ఒక హెబ్రీ జాతీయపదము

1. ‘‘నీడ’’ ఒక కాపుదల వలె
   a. యెహోవా యొక్క – యెషయా 16:3-4
   b. ఐగుప్తు యొక్క – యెషయా 30:2-3
   c. యెహోవా యొక్క మెస్సయ యొక్క – విలా. 4:20
2. ‘‘చేతి నీడ’’, మరియు యెహోవా యొక్క కాపుదల - కీర్త. 121:5; యెషయా 49:2; 51:16
3. ‘‘కప్పు యొక్క నీడ’’, కాపుదలకు మరొక జాతీయం - ఆది. 19:8
4. ‘‘అరణ్యసంచార కాలమందు దేవుని ప్రత్యేక మేఘము యొక్క నీడ’’, (అది.,రాత్రి నీడవలె, రాత్రి వెలుగువలె వారిని నడిపించిన) - నిర్గ. 13:21-22; 14:19,20,24; యెషయా 4:6; 25:4-5; 32:1-2
5. ‘‘రెక్కల నీడ’’ – దేవుడు ఒక తల్లిపక్షివలె హెబ్రీ జాతీయం - కీర్త. 17:8; 36:7; 57:1; 61:4; 63:7; 91:1,4 - ద్వితీ. 32:10-11; రూతు 2:12; యెషయా 31:5; మత్తయి 23:37; లూకా 13:34 లోని ఇవే సాదృశ్యాలు)
6. ‘‘చెట్టు నీడ’’
   a. అబిమెలకుతో సంబంధించిన ఉపమానము - న్యాయా. 9:15
   b. గ్రద్ద మరియు ద్రాక్షరసము యొక్క ఉపమానము - యెహె. 17:23
   c. ఐగుప్తు యొక్క ఉపమానము – యెహె. 31:6,17
   d. నెబుకద్నెజరు యొక్క స్వప్నము - దానియేలు 4:12
   e. ఇశ్రాయేలు యొక్క చెర యొక్క ఊహాభావము - హోషియా 14:7

ఎడారి ప్రజలకు నీడ అనేది ఒక బలమైన, ప్రాణరక్షణ సాదృశ్యమై ఉండేది.

Copyright © 2014 Bible Lessons International

▣ **“నన్ను అడుగక”** ఈ యూదావారు స్పష్టంగా క్షుద్ర శక్తులను సంప్రదించి ఉంటారు (చూ. 8:19), యెహోవా ప్రవక్తను మాత్రము కాదు (అసలు అర్థము, ‘‘నా నోటిని అడగక’’, చూ. నిర్గ. 4:16; యెహోషువా 9:14).

**30:3** ఐగుప్తులో ఆశాజనకము లేదు (చూ. 3,5,7వచనాలు; 20:5-6; 36:6). ఆశ్చర్యరీతిగా యూదా మునుపటి కార్య యాజమాన్ని నుండి రక్షణ కొరకు దాన్ని నిబంధన దేవుని విడిచిపెట్టింది! యూదా దీనిని మళ్ళీ యిర్మీయా కాలంలో చేస్తుంది (చూ. యిర్మీయా. 2:13; 42:1822)!

**30:4 “వారి అధిపతులు”** MT లో ‘‘తన’’ అని ఉంది, దీనినే అనేక ఇంగ్లీషు తర్జుమాలు అనుసరించాయి. NASB ఈ ‘‘అధిపతులు’’ ఫరో నాయకులుగా నొక్కి చెపుతున్నది (చూ. 19:11), అయితే ఈ సందర్భములో ఇది ఐగుప్తుతో రాజకీయ/మిలటరీ పొత్తు కొరకు చూస్తున్న హెజ్కియా యొక్క ప్రతినిధులను సూచిస్తున్నది.

▣ **“సోయను. . .హానేసు”** ఇరవై ఐదు రాజవంశస్థుల నుండి ఈ మధ్యనే స్వాతంత్ర్యాన్ని పొందిన రెండు పట్టణాలు ఇవి. ఇవి ఐగుప్తీయుల సైనిక బలాన్ని చూపించాడికి ఉపయోగింపబడేవి.

ప్రస్తాపించబడిన రెండు పట్టణాల నైలు నది యొక్క మైదాన ప్రాంతానికి సంబంధము కలిగి ఉన్నాయి.

1. సోయను అనేది టానిసు లేక అవారిసుగా కూడా తెలియబడ్డాయి (చూ. 13:22; Ps. 78:12,43; Isa. 19:11).
2. హానేసు గురించి మనకు తెలియదు (LXX దీనిని విడిచిపెట్టింది), అయితే బహుశా ఇది దగ్గరలోని కోట తహపనేసుకు సంబంధించిదై ఉండచ్చు (చూ. యిర్మియా. 2:16; 43:7,8,9; 44:1; 46:14). కొంతమంది పండితులు ఈ పేరును Heracleopolis Magna కు సంబంధింపజేస్తున్నారు ఎందుకంటే నుబియను పరిపాలనలో ఇది స్థానిక ముఖ్యపట్టణముగా ఉండేది.

**30:5**

| | |
|---|---|
| **NASB, NKJV** | **“అవమానము”** |
| **NRSV** | **“సిగ్గు”** |
| **TEV** | **“పరితాపము”** |
| **NJB** | **“అసంతృప్తి”** |

ఈ ఇంగ్లీషు తర్జుమాలన్ని మోసొరెటికు పండితుల ఎన్నిక (అది., మార్జినలు పాఠకము) అయిన *Qere* ను ఎన్నుకొన్నాయి (שׁיבה, BDB 101, KB 116, *Hiphil* సంపూర్ణము, నామవాచకము, [BDB 102] ఈ వచనములో తరువాత ఉపయోగింపబడింది). MT పాఠ్యము (*Kethib*) లో ‘‘దుర్గంధానికి కారణం’’ అని ఉంది (שׁאבה, BDB 92, KB 107, *Hiphil* సంపూర్ణము; క్రియ 50:2 లో ఉపయోగింపబడింది, నామవాచకము 34:3 లో ఉంది).

## NASB (సవరించబడిన) వాక్యము: 30:6-17

**6దక్షిణ దేశములోనున్న క్రూరమృగములను గూర్చిన దేవోక్తి**
**సింహీసింహములును పాములును తాపకరమైన మిడునాగులు నున్న**
**మిక్కిలి శ్రమ బాధలుగల దేశముగుండ**
**వారు గాడిదపిల్లల వీపులమీద తమ ఆస్తిని ఒంటెల మూపులమీద**
**తమ ద్రవ్యములను ఎక్కించు కొని**
**తమకు సహాయము చేయలేని జనమునొద్దకు వాటిని తీసికొని పోవుదురు.**
**7ఐగుప్తువలని సహాయము పనికిమాలినది,నిష్ప్రయోజన మైనది**
**అందుచేతను ఏమియు చేయక ఊరకుండు**
**గప్పాల మారి అని దానికి పేరు పెట్టుచున్నాను.**
**8రాబోవు దినములలో చిరకాలమువరకు**
**నిత్యము సాక్ష్యార్థముగా నుండునట్లు నీవు వెళ్లి**
**వారియెదుట పలకమీద దీని వ్రాసి**

గ్రంథములో లిఖింపుము

[9]వారు తిరుగబడు జనులు అబద్ధమాడు పిల్లలు

యెహోవా ధర్మశాస్త్రము విననొల్లని పిల్లలు

[10]దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పు వారును

యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి

మృదువైన మాటలనే మాతో పలుకుడి

మాయాదర్శనములను కనుడి

[11]అడ్డము రాకుండుడి త్రోవనుండి తొలగుడి

ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని సంగతి మా యెదుట ఎత్తకుడి అని భవిష్యద్ జ్ఞానులతో పలుకువారునై యున్నారు.

[12]అందుచేతను ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధదేవుడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు

మీరు ఈ వాక్యమువద్దని త్రోసివేసి

బలాత్కారమును కృత్రిమమును నమ్ముకొని అట్టి వాటిని ఆధారము చేసికొంటిరి గనుక

[13]ఈ దోషము మీకు ఎత్తయిన గోడ నుండి

జోగిపడబోవుచున్న గోడ అండవలె అగును

అది ఒక్క క్షణములోనే హఠాత్తుగా పడిపోవును.

[14]కుమ్మరి కుండ పగులగొట్టబడునట్లు

ఆయన ఏమియు విడిచిపెట్టక దాని పగులగొట్టును

పొయిలోనుండి నిప్పు తీయుటకు గాని

గుంటలోనుండి నీళ్లు తీయుటకు గాని

దానిలో ఒక్క పెంకైనను దొరకదు.

[15]ప్రభువును ఇశ్రాయేలుయొక్క పరిశుద్ధ దేవుడునగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు

మీరు మరలి వచ్చి ఊరకుండుటవలన రక్షింప బడెదరు

మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును.

[16]అయినను మీరు సమ్మతింపక అట్లు కాదు,

మేము గుఱ్ఱములనెక్కి పారిపోవుదుమంటిరి కాగా మీరు పారిపోవలసి వచ్చెను.

మేము వడిగల గుఱ్ఱములను ఎక్కి పోయెదమంటిరే

కాగా మిమ్మును తరుమువారు వడిగలవారుగా నుందురు.

[17]మీరు పర్వతముమీదనుండు కొయ్యవలెను

కొండమీదనుండు జెండావలెను అగువరకు

ఒకని గద్దింపునకు మీలో వెయ్యిమంది పారిపోయెదరు

అయిదుగురి గద్దింపునకు మీరు పారిపోయెదరు.

**30:6-7** ఇది యూదియ మరియు ఐగుప్తీయ అపాయకరమైన ఎడారుల గుండా ఐగుప్తుతో రాజకీయ పొత్తు కుదుర్చుకొనే ప్రయత్నానికి బహుమతులు (అది., 6b,c వచనాలు) తో పంపిన యూదా బాటసారులను తెలియజేస్తున్నది (అది., రాహాబు, BDB 923, 27:1 నోట్ చూడుము).

NASB Study Bible ఒకవేళ ఈ బాటసారులు వేరే దారులలో వెనుకకు వెళ్ళిపోయి ఉండచ్చు, ఎందుకంటే బాటసారలు ప్రధాన దారులన్ని అష్షూరీయుల సైన్యము నిర్బధించి అని ఒక విశ్లేషణ ఇచ్చింది (పే. 997, ఇంకా IVP Bible Background Commentary, పే. 621).

NIDOTTE, వా. 3, పే. 87, ఇది బహుశా నిర్గమము యొక్క తల్లక్రిందును ప్రదర్శించవచ్చునని విశ్లేషించింది. అయితే నేనైతే ఈ సందర్భానికి # ఒకటి (రాజకీయ పొత్తు) సరిపోతుందని అనుకొంటున్నాను. ఉదాహరించడానికి కొన్న విశ్లేషణలను పట్టిక చేశాను.

1. హెబ్రీ పద్యకావ్యము ఎంత గజిబిజి
2. వివిధ పదాలు మరియు వచనాల వెనుక ఎన్న వివిధ అర్థాలను మనము చూడగలము
3. మళ్ళీ చెప్పేదేమిటంటే, చరణము యొక్క ముఖ్య విషయం మరియు సందర్భము మొత్తంతో దానికున్న సంబంధమును చూడాలి, హెబ్రీ పద్యకావ్య విరణలో ఒకని సిద్ధాంతపరమైన దృక్పధంతో చూడకూడదు.

**30:6** దక్షిణాన (BDB 616) ఉన్న ''క్రూరమృగములు'' (BDB 96) పట్టిక చేయబడ్డాయి.

1. ఆడుసింహము, BDB 522
2. సింహము, BDB 539 I
3. రక్తపింజేరి, BDB 821
4. ఎగిరే సర్పము, BDB 977 I ''ఎగురుతున్న'' (BDB 733, KB 800) అనే *Polel* అసమాపకముతో ఉన్నది, 14:29 నోట్ చూడుము.
5. గాడిదలు, BDB 747
6. ఒంటెలు, BDB 168

వరుసలోని 1-4 ప్రయాణములోని అపాయాన్ని మాట్లాడుతుండగా, 5-6 అర్థిక ప్రోత్సాహకాలను మోసుక వెళ్ళుతున్న జంతువును తెలుపుతున్నాయి.

**30:7**
**NASB "నాశనము చేయబడిన రాహాబు"**

**NKJV "Rahab-Hem-Shebeth" ("రాహాబు ఊరకే కూర్చొని ఉంది," ఫూట్ నోట్)**

**NRSV "ఊరకే కూర్చొని ఉన్న రాహాబు"**

**TEV "కాబట్టి నేను ఐగుప్తుకు "హాని చేయని క్యూరమృగము" అని మారుపేరు పెటుతున్నాను**

**NJB "కాబట్టి నేను దానిని "గప్పాల మారి రాహాబు" అని పిలుచుచున్నాను' "**

MT లో ''ఊరకనే కూర్చొని ఉండు రాహాబు'' అని ఉంది. రాహాబు ఐగుప్తును సూచిస్తుంది (పూర్తి నోట్ కొరకు 51:9 చూడుము). UBS Hebrew Text Project ''వారు విరమించారు'' అనే MT పదానికి ''B'' రేటింగు (కొంత సందేహము) ఇచ్చింది. మొత్తం మీద విషయమేమంటే, పాలస్తీన మీదికి అష్షూరు దాడిని ఐగుప్తు ఆపలేదు లేక అషూరుకు విరోధంగా సహాయమైన చేయలేదు. సర్పానికి (రాహాబు, (Rahab, BDB 923, KB 1193) కోరలు లేవు!

**30:8** గ్రంధములో లిఖించడానికి ఇక్కడ రెండు కారణాలు ఉన్నాయి (1) తన ప్రజల తిరుగుబాటు విషయమై దేవునికి వ్రాతపూర్వక ఋజువు కావాలి, వారిని న్యాయస్థానానికి పిలిపించినప్పుడు స్పష్టమైన సాక్ష్యముగా ఇది ఉంటుంది (చూ 8:1; హబ. 2:2) మరియు చరిత్రను తన ఆధీనములో ఉంచుకొనుట ద్వారా తననుతాను మరియు తన ప్రవక్తలను నిర్థారించుకొని తన వాక్యాన్ని ముందు తరాల నమ్మడానికి.

ఈ వచనములో అనేక ఆదేశాలు ఉన్నాయి.

1. వెళ్ళుము, BDB 97, KB 112, *Qal* ప్రార్థనార్థకము

2. వ్రాయుము, BDB 507, KB 503, *Qal* ప్రార్థనార్థకము
3. లిఖించుము, BDB 349, KB 347, *Qal* ప్రార్థనార్థకము
4. నిత్యము సాక్ష్యార్థముగా ఉండుటకు, BDB 224, KB 243, *Qal* జస్సీవు

MT లో ''ఒక సాక్ష్యము'' (BDB 723 I), ''నిత్యము'' (BDB 761, చూ. NKJV, NJB, LXX, Peshitta) అని ఉంది కాని మూలపదము עד కు సహాజార్థము ''స్థిరత్వము'' (అది., ''ఒక కాలపరమితి,'' *'olam* లాంటిదే). తరచూ ఇంగ్లీషు తర్జుమాలు భాషాంతర పరిధిలోని హెబ్రీ పదాలకు పూర్తిగా తగిన పదాలను ప్రతిబింబించలేవు. అందుకనే అనేక ఇంగ్లీషు తర్జుమాలను పోల్చిచూడడం మంచిది.

**30:9 ''వారు తిరుగబడు జనులు అబద్ధమాడు పిల్లలు యెహోవా ధర్మశాస్త్రము విననొల్లని పిల్లలు''** 1 వ. వచనము; 1:2-3; 6:9-10; 29:9-12.

క్రియాపదము ''వినుటకు'' (BDB 1033, KB 1570, *Qal* భావరూపము అప్రత్యక్షభుక్తము) ''చేయడానికి వినడము''అని తెలియజేస్తున్నది (అది., ద్వితీ. 4:1; 6:4). దేవుని బయలుపాట్లకు జీవనశైలి స్పంధన అనే అంశము పా.ని. విశ్వాసానికి గుండెలాంటిది (చూ. ద్వితీ. 29:4). ఈ వచనము స్పష్టంగా చూపుతున్నట్లు, పతన మానవాళికి విధేయత అనేది అనేకసార్లు ఏర్పడుతున్న సమస్య. పా.ని. యొక్క బలహీనత దాని బయలుపాటు కాదు కాని మానవ నిబంధన భాగస్వాములతో సమస్య (చూ. గలతీయులకు 3). ఇక్కడే ''క్రొత్త నిబంధన'' అవరత ఏర్పడింది (చూ. యిర్మియా 31:31-34; యెహె. 36:22-38). మొదటి దాని వలె, క్రొత్తది కూడా దేవునికి మానవునికి మధ్య సంబంధాలను పెంపొందించడానికి <u>మరియు</u> పతన లోకానికి దేవుని లక్షణాలను తెలియజేయడానికి రూపొందించబడింది. రెంటికి కూడా విధేయత కీలకము (చూ. మత్తయి 11:29; లూకా 6:46).

**30:10-11** దైవభీతిలేని యూదావారికి యెహోవాను అనుసరించకూడదు అనేదే కాదు, తన సందేశకుల నుండి కనీసం సందేశాలను వినడం కూడా ఇష్టం లేదు!

1. దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పు
   a. దర్శనము చూచువారు, BDB 906, KB 1157, *Qal* సకర్మక అసమానము
   b. దర్శనము చూడవద్దు, BDB 906, KB 1157, వ్యతిరేక *Qal* అసంపూర్ణము
2. యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి
   a. ప్రవక్తలు, BDB 302
   b. ప్రవచింపకూడదు, BDB 302, KB 301, వ్యతిరేక *Qal* అసంపూర్ణము
3. మృదువైన మాటలనే మాతో పలుకుడి, BDB 180, KB 210, *Piel* ప్రార్థనార్థకము
4. మాయాదర్శనములు, BDB 302, KB 301, *Qal* ప్రార్థనార్థకము. ''మాయ'' (BDB 1122) పదము ఇక్కడ మాత్రమే చూడగలము, వారికి యెహోవా సందేశము తప్ప అన్ని సందేశాలు కావాలి!
5. అడ్డము రాకుండుడి, (అ. అర్థము, ''దారి నుండి తొలుగుడి''), BDB 693, KB 747, *Qal* ప్రార్థనార్థకము
6. త్రోవ నుండి తొలగుడి, BDB 639, KB 692, *Hiphil* ప్రార్థనార్థకము
7. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుని సంగతి మా యెదుట ఎత్తకుడి (అ.అర్థము, ''మా ముందర నుండి తీసివేయుడి''), BDB 991, KB 1407, *Hiphil* ప్రార్థనార్థకము

ఇవి ఘోరమైన మాటలు. యెషయా ఈ విషయాన్ని ఘాటుగా చెప్పడానికి దూషణను ఉపయోగిస్తున్నాడు. ఈ ప్రజలు కేవలం పేరుకు మాత్రమే యెహోవావారు!

**30:10** ''దర్శించువారు'' ఈ పదము (BDB 909) స్పష్టంగా ఒక మామూలు క్రియ ''చూచుటకు'' (BDB 906) అనే పదానికి సంబంధించినది.

[ప్రత్యేక అంశము: ప్రవక్త కొరకు ఉపయోగించిన వివిధ రకాల హెబ్రీ పదాలు (SPECIAL TOPIC: THE DIFFERENT HEBREW TERMS FOR PROPHET)]()

**ప్రత్యేక అంశము: ప్రవక్త కొరకు ఉపయోగించిన వివిధ రకాల హెబ్రీ పదాలు**

బైబిలు సంబంధిత పదాలు

1. *ro'eh* = "దర్శకుడు" (BDB 906, KB 1157) 1 సమూ. 9:9. ఈ సంబంధము *nabi* అనే పదము ఉన్నది ఉన్నట్లు తర్జుమా చేయాడాన్ని తెలియజేస్తున్నది, దీని అర్థము ''ప్రవక్త'' మరియు ఇది ''పిలుచుటకు'' అనే మూలపదము నుండి వచ్చింది. *Ro'eh* సహజ హెబ్రీ పదము ''చూచుటకు'' నుండి వచ్చింది. ఈ వ్యక్తి దేవుని మార్గాలను మరియు ప్రణాళికలను అర్థం చేసికొని, ఏదేని విషయంలో దేవుని చిత్తమేమిటో నిర్ధారించుకొనుటకు సంప్రదింపబడుతాడు.
2. *Hozeh* = ''దర్శకుడు'' (BDB 302, KB 301), 2 సమూ. 24:11; ఆమోసు 7:12. ఇది ప్రాధమికంగా *ro'eh* యొక్క పర్యాయపదము. ఇది అరుదైన హెబ్రీ పదము ''దర్శనము నందు చూడడం'' నుండి వచ్చింది. ఈ అసమాపక క్రియ రూపకము ఎక్కువగా ప్రవక్తలను సూచించడానికి ఉపయోగింపబడింది.
3. *nabi'* = "ప్రవక్త" (BDB 611, KB 661), అకాడియను క్రియ సంబంధితము *nabu* = "పిలుచుటకు" మరియు అరామికు *naba'a* = "ప్రకటించుటకు." పా.ని. లో ఒక ప్రవక్తను సూచించడానికి ఉపయోగించే చాలా సహజమైన పదము ఇది. దాదాపు 300 సార్లు కంటె ఎక్కువ సార్లు ఈ పదము ఉపయోగింపబడింది. సరైన శబ్దార్థమేమిలో మనకు సరిగా తెలియదు కాని ఈ సందర్భానికి ''పిలుచుటకు'' అనే అర్థము బాగా సరిపోతున్నది. దీనిని ఇంకా బాగా అర్థం చేసికోవాలంటే, అహరోను ద్వారా ఫరోతో మోషేకున్న సంబంధాన్ని యెహోవా వివరించినప్పుడు ఉంది (చూ. నిర్గ. 4:10-16; 7:1; ద్వితీ. 5:5). దేవుని తరుపున ఆయన ప్రజలతో మాట్లాడేవాడు ప్రవక్త (చూ. ఆమోసు 3:8; యిర్మియా 1:7,17; యెహె. 3:4).
4. 1 దిన. 29:29 లో ప్రవక్త కార్యభారానికి మూడుపదాలు ఉపయోగింపబడ్డాయి; సమూయేలు - Ro'eh; నాతాను – *Nabi'*; మరియు *గాదు* – *Hozeh*.
5. *'ish ha – 'elohim*, "దేవుని వ్యక్తి," అనే పదము కూడా దేవుని తరపున మాట్లాడే వ్యక్తి సరైన పేరు. ఇది ''ప్రవక్త'' అనే భావంతో పా.ని. లో దాదు 76 సార్లు ఉపయోగింపబడింది.
6. క్రొ.ని. లోని ''ప్రవక్త'' అనే పదము గ్రీకు నుండి వచ్చింది. ఇది ఈ కింది వాటినుండి వచ్చింది
    a. *Pro* దీనికి ''మునుపు'' లేక ''కొరకు'' అనే అర్థము ఉంది
    b. *Phemi*, దీనికి ''మాట్లాడుటకు'' అనే అర్థము ఉంది.

Copyright © 2014 Bible Lessons International

**30:12 "నమ్ముకొని అట్టి వాటిని ఆధారము చేసికొంటిరి గనుక"** ఈ క్రియ (BDB 105, KB 120, *Qal* అసంపూర్ణము) యెషయాలో తరచూ ఉపయోగించబడింది.

1. దేవునియందు నమ్మిక ఉంచుడి, చూ. 12:2; 26:3,4; 36:7,15; 37:10; 50:10 (యెహోవా నామమందు)
2. కృత్రిమమైన వాటియందు నమ్మక
    a. 30:12, బలత్కారము మరిము మోసము
    b. 31:1, ఐగుప్తీయుల సైన్యము
    c. 36:6,9, ఐగుప్తు

d. 42:17, విగ్రహాలు

e. 47:10, దుష్టత్వము

f. 59:4, అయోమయము

3. వ్యక్తులను నమ్ముకొనుట, 36:5,6,9

▣ **''ఆధారము''** ఈ క్రియ (BDB 1043, KB 1612, *Niphal* అసంపూర్ణము) ''నమ్మకము'' నకు సమానముగా ఉంది (చూ. 2దిన. 13:18; 14:11; 16:7,8). ఇది కేవలము *Niphal* జాతిలోనే కనుగొనగలము మరియు యెషయాలో అనేక సార్లు ఉపయోగింపబడింది (చూ. 10-20 [రెండుసార్లు]; 31:1; 50:10). దీని అసలు అర్థము ''ఆధారపడుటకు'' లేక ''ఒకనిని బలపరచుటకు'' (చూ. ఆది. 18:4).

**30:13-14** ఈ రెండు సాదృశ్యాలు రాబోవు నాశనానికి ఉపయోగించబడ్డాయి: (1) అకస్మాతుతుగా కూలిపోతున్న ప్రాకారము మరియు (2) పూర్తిగా కుండను పగులకొట్టుట

**30:15** యూదా దేవునికి ఉన్న పేర్లను గమనించండి

1. ఆదోన్ యెహోవా (ప్రభువైన దేవుడు)
2. ఇశ్రాయేలీయులు పరిశుద్ధుడు, చూ. 11:12 వచనాలు

ఇవి నిబంధన బిరుదులు! (1:1 లోని ప్రత్యేక అంశము చూడుము). వీరు నిబంధన ప్రజలగా ఉన్నారు!

▣ **''పశ్చాత్తాపము మరియు సమాధానమందు మీరు రక్షింపబడుదురు''** 15-17 వచనాలు దేవుని వాగ్దానాలకు రుం స్పంధనలను వివరిస్తున్నాయి. 15వ. వచనము నిజమైన విశ్వాసాన్ని వివరిస్తుండగా (చూ. కీర్త. 118:6-9), 16-17 వచనాలు అబద్ధ విశ్వాసాన్ని గురించి చెపుతున్నాయి.

రక్షణ (BDB 446, KB 448, *Niphal* అసంపూర్ణము) రెండు నామవాచకాలతో చెప్పబడింది.

1. మారుమనస్సు (అ.అర్థము. వెనుకకు తిరుగుట), BDB 1000, KB 1435; ఇది ఇక్కడ మాత్రమే కనిపిస్తున్న అరుదైన పదము. కొంతమంది పండితులు దీనికి మీకా 2:8 తో సంబంధమున్నట్లు చెపుతున్నారు కాని ఇది ఖచ్చితమని చెప్పలేము. దీని ప్రధాన మూలము שׁוב, అర్థము ''వెనుకకు తిరుగుటకు'' మరియు ఈ సందర్భానికి ఇది సరిపోతున్నది.
2. సమాధానము, BDB 629 I, KB 692 II, అర్థము ''నెమ్మది,'', ''ఓర్పు'', ''శాంతము''
    a. యోబు 17:16; ప్రసంగి. 6:5, మరణములో విశ్రాంతి
    b. సామె. 29:9, మూఢునికి నెమ్మది ఉండదు
    c. యెషయా 30:15, బహుశా యుద్ధమునుండి నెమ్మది, ఇది మీకా 2:8, పై #1 ని ఆధారము చేసికొని ఉంది.

నాలోని సువార్తికుడు ఈ ముఖ్యపదాలను, ''రక్షింపబడిన,'' ''పశ్చాత్తాపము'', మరియు ''సమాధానము,'' ఒక సువార్త పదాలుగా మార్చాలని ఉంది, కాని ఇది క్రొ.ని. కాదు! ఇది ఐగుప్తుతో సైనిక ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి యూదా ప్రయత్నానికి సంబంధించిన చరణము. ఇది దేవుని నుండి వైదొలగి, ఆయన మీద ఆధారపడలేదు (చూ. 15d).

▣ **''మీరు ఊరకుండి నమ్ముకొనుటవలన మీకు బలము కలుగును''** ఈ వరుస పై వరుసకు సమానముగా ఉంది, వారితో యెహోవా చెప్పిన దానిలో మూడు పదాలు ఉన్నాయి.

1. పశ్చాత్తాపము, పైన ఇవ్వబడిన దానికి చూడుము
2. విశ్రాంతి, పైన ఇవ్వబడిన దానికి చూడుము
3. నెమ్మది, BDB 1052, KB 1641, *Hiphil* భావరూపక నిశ్చతార్థకము, చూ. 7:4; 32:17

4. నమ్మకము, BDB 105, చూ. 32:17

గుర్తుంచుకోండి, ఇది 7:4 వ. వచనములో ఆహాజుకు యెషయా ''భద్రముసుమీ, నిమ్మళించుము; జడియకుము, నీ గుండె అవియ నీయకుము'' అనే సిద్ధాంతపరమైన పిలుపుకు సమానముగా ఉంది. ఇప్పుడు యెహోవా ఇదే సందేశముతో హిజ్కియాను సంబోధిస్తున్నాడు! నన్ను నమ్ము!

**30:16 ''మిమ్మును తరుమువారు వడిగలవారుగా నుందురు''** యూదా ఐగుప్తునుండి పొందతామనుకొంటున్న సైన్యము మీద నమ్మకము ఉంచుకొంది (చూ. 2:6-7; 31:1). ఏది ఏమైనా, ఆది కిరాయి గుర్రాల దండు యొక్క వేగములో నమ్మిక ఉంచగా, దేవుని తాను ఉపయోగించుకొంటున్న అష్షూరు సైన్యము యొక్క వేగాన్ని ఉపయోగించుకొంటున్నాడు.

**30:17 ''ఒకని గద్దింపునకు మీలో వెయ్యిమంది పారిపోయెదరు''** ఇది యెహోవా యుద్ధము యొక్క పదజాలము (చూ. 26:8; ద్వితీ. 32:30; యెహో. 23:10). ఇది నిర్గమము మరాయు పాలస్తీనా విజయము నుండి తీసికొనబడింది. ఏది ఏమైనా, దేవుడు అష్షూరు వైపున ఉండగా ఇప్పుడు జెండాలు మారిపోయాయి.

**NASB (సవరించబడిన) వాక్యము: 30:18**

**[18]కావున మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యముచేయుచున్నాడు**
**మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలువబడి యున్నాడు**
**యెహోవా న్యాయముతీర్చు దేవుడు**
**ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరు ధన్యులు.**

**30:18 ''మీయందు దయచూపవలెనని యెహోవా ఆలస్యముచేయుచున్నాడు''** యెషయా స్వభావాన్ని తెలియజేస్తున్న ఎంత అద్భుతమైన వచనము (ద్రిగ్భ్రాంతిపరచే తలక్రిందులు).

1. దయచూపాలని ఆలస్యముచేస్తున్నాడు
   a. ఆలస్యము చేస్తున్నాడు (అ. అర్థము ''ఎదురుచూస్తున్నాడు''), BDB 314, KB 313, *Piel* సంపూర్ణము
   b. దయచూపాలని, BDB 335, KB 334, *Qal* భావరూపక నిర్మాణము
2. కరుణింపవలెనని ఆయన నిలుచుని ఉన్నాడు
   a. ఎదురుచూస్తున్నాడు (అ. అర్థము ''నిలుచొని ఉన్నాడు''), BDB 926, KB 1202, *Qal* అసపూర్ణము
   b. కరుణ, BDB 933, KB 1216, *Piel* భావరూపక నిర్మాణము

మానవులు దేవుని స్వభావలక్షణాలయందు నమ్మిక ఉంచాలి. ఎవరైతే ఆయన కొరకు ఎదురు చూస్తున్నారో (అ. అర్థము. ''వేచి ఉండు'' #1 లో ఉన్న క్రియాపదము వంటిదే, అయితే ఇక్కడ *Qal* సకర్మక అసమానక్రియ ఉంది, చూ. 25:9; 26:8; 33:2; కీర్త. 33:20) వారి నందరిని ఆయన ఆశీర్వదించాలని (BDB 80) కోరుకొంటున్నాడు. ఈ ''వేచి ఉండుట'' యెహోవా యొక్క ప్రత్యక్షత, వాగ్దానాలు మరియు ఉద్దేశాలు పట్ల లోక దృష్టి కోణము యొక్క ఒక నమ్మకము మరియు ఓర్పును, విపత్తులు మరియు నిలకడగా లేని స్థితిలో సయితము, తెలియజేస్తున్నది (చూ. 48:9-11; హోషియా 11:8-11)

**NASB (సవరించబడిన) వాక్యము: 30:19-22**

**[19]సీయోనులో యెరూషలేములోనే యొక జనము కాపురముండును. జనమా, నీవిక నేమాత్రము కన్నీళ్లు విడువవు ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును. [20]ప్రభువు నీకు క్లేశాన్నపానముల నిచ్చును**

**ఇకమీదట నీ బోధకులు దాగియుండరు నీవు కన్నులార నీ బోధకులను చూచెదవు [21]మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను ఇదే త్రోవ దీనిలో నడువుడి అని నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును. [22]చెక్కబడిన మీ వెండి ప్రతిమల కప్పును పోతపోసిన మీ బంగారు విగ్రహముల బట్టలను మీరు అపవిత్రపరతురు హేయములని వాటిని పారవేయుదురు. లేచిపొమ్మని దానితో చెప్పుదురు.**

**30:19-22** ముందు ముందు యెహోవా పశ్చాత్తాపము మరియు విశ్వాసముగా ఉన్న యూదాకు ఏమి చేయబోతున్నాడో గమనించండి

1. వారు ఇక మీదట ఏమాత్రము కన్నీరు విడువడు – ఇది ఒక ఉద్ఘాటన. ఇది మూలము యొక్క *Qal* భావరూపక సంపూర్ణము మరియు అసంపూర్ణ క్రియ (BDB 113, KB 129). ఈ క్రొత్త దినము 25:8; 60:20; 61:1-3 లలో కూడా సూచించబడింది.
2. ఆయన నిశ్చయముగా కరుణకలిగి ఉంటాడు – ఇది ఇది మూలము *Qal* భావరూపక సంపూర్ణము మరియు *Qal* అసంపూర్ణ క్రియను ఉపయోగించుకొని ఈ పదాన్ని తీవ్రము చేసింది (BDB 335, KB 334; 18వ. వచనములోని నోట్ చూడుము).
3. ఆయన వారి మొఱ్ఱను వినును - BDB 1033, KB 1570, *Qal* భావరూపక నిర్మాణము.
4. ఆయన ఉత్తరమిచ్చును - BDB 772, KB 851, *Qal* సంపూర్ణము, చూ. 58:9; 65:24 (అది., నిబంధన చురుకైనది మరియు బలమైనది)
5. ఆయన ఇకమీదట దాగి ఉండడు - BDB 489, KB 486, *Niphal* అసంపూర్ణము. ఇది ఇక్కడ మాత్రమే కనిపిస్తున్న అరుదైన పదము. దీని మూలార్థము ''ఒక మూలకు నెట్టివేయబడడ'' (NKJV). NASB ''దాగు'' అనే పదాన్ని అరాబికు మూల పదము ''జతచేయుటకు'' లేక ''కాపాడుటకు'' నుండి తీసికొనబడింది.
6. నీవు కన్నులార నీ బోధకులను చూచెదవు - BDB 906, KB 1157, *Qal* సకర్మక అసమాపక క్రియ.
7. నీ వెనుకనుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును - ఇది 6:9-10 యొక్క విపర్యము మరియు ద్వితీ. 29:4 యొక్క పునరుద్ఘాటన. వారు వినబోయే ''వాక్యము'' (BDB 182) వచనములో మిగిలిన భాగము, ఇవి జీవనశైలి విశ్వాసానికి సాదృశ్యాలుగా ఉన్నాయి.
    a. మార్గము, BDB 202 (అది., నిబంధన జీవితము, చూ. 35:8-9; 42:16; Ps. 25:8-9)
    b. అందులో నడువుము, BDB 229, KB 246, *Qal* ప్రార్థనార్థకము (చూ. లేవీ. 26:3; ద్వితీ. 8:6; 10:12; 11:22; 28:9; 1 రాజులు 6:12; 8:36,61; 2 దిన. 6:16,27; నెహె. 10:29; యెషయా 2:3; యిర్మీయా 6:16; 44:10,23; యెహె. 5:6-7; 11:20; 18:17; 20:13,16,19,21; 33:15; 37:24; దాని. 9:10; మీకా 4:2)
    c. మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను (మార్గములోనే నిలిచి ఉండుటకు సంబంధించిన మరొక సాదృశ్యము)
8. మీ విగ్రహముల నుండి మీరు తిరుగుదురు
    a. వాటిని అపవిత్రపరతురు, BDB 379, KB 375, *Piel* సంపూర్ణము
    b. వాటిపి పారవేయుదురు, BDB 279, KB 280, *Qal* అసంపూర్ణము
    c. ''లేచిపొమ్మని'' వాటితో చెప్పుదురు, BDB 422, KB 425, *Qal* ప్రార్థనార్థకము

యెషయా యెరూషలేము ఎన్నటికి పడదని విషయాన్ని చెప్పడంలో ఒక ప్రత్యేకము అయితే యిర్మీయా ఇది పడిపోతుందని చెపుతున్నాడు. ఇద్దరు కూడా ఇది యెహోవా వైపు తిరిగినట్లైతే తిరిగి కట్టబడుతుందని చెపుతున్నారు!

**30:20** ఈ వచనములో అనేక మంది చెప్పబడ్డారు.

1. ''ప్రభువు'' – ఆదోను

2. ‘‘నీ బోధకుడు’’ (రెండుసార్లు)
3. ‘‘నీవు’’ (అది., యూదావారు, బహువచనము)

‘‘బోధకుడు’’ అనే పదము ఈ కింది వాటిని సూచించవచ్చు

1. యెహోవా (మహనీయత యొక్క బహువచనము, TEV, చూ. 45:15, ‘‘నీవు నీయంతట నీవు దాగి ఉండే దేవుడవు,’’ కాని వేరే క్రియ)
2. మెస్సయ (యెహోవా యొక్క రాయబారి)
3. ప్రవక్తలు/యాజకులు (అది., నిజమైన బయలుపాటు యొక్క పునరుద్ధరణ, చూ. కీర్త. 74:9)

‘‘బోధకుడు’’ అనే పదము (מוֹרֶיךָ, BDB 435)  ఈ కింది విధంగా అర్థము చేసికొనవచ్చు

1. ఏకవచనము, John J. Owens, *Analytical Key to the OT* (అనాలిటికల్ కీ టు ది ఓ.టి), వా. 4, పే. 90, NASB, JPSOA, NRSV, ASV చూడుము
2. బహువచనము, Benjamin Davidson, *Analytical Hebrew and Chaldee Lexicon* (అనాలిటికల్ హెబ్రూ అండ్ చాల్డీ లెక్సికాన్), పే. 475, NKJV, REB చూడుము

నిర్మాణము పైవాటిలో దేనినైనా ప్రతిబింబించవచ్చు (NIDOTTE, వా. 2, పే. 538).

**30:22**

**NASB** **‘‘ఒక అపవిత్రమైనది’’**

**NKJV** **‘‘ఒక అపరిశుద్ధమైనది’’**

**NRSV** **‘‘మురికి బట్టల వలె’’**

**NJB** **‘‘కల్మషమైపోయిన వాటి వలె’’**

**Peshitta** **‘‘బహిష్టు అయిన స్త్రీ యొక్క అపవిత్ర నీరు వలె’’**

ఈ పదము (BDB 188) స్త్రీ తన బహిష్టు కాలములో ఉపయోగించిన బట్టలను తెలియజేస్తున్నది (చూ. లేవీ. 15:33; 20:18). ఇది దూరము ఉంచే ఒక కర్మకాండ అపవిత్ర యొక్క బలమైన సాంప్రదాయక భాషీయముగా ఉండచ్చు (చూ. 64:6).

LXX (REB) ‘‘లేచిపోండి’’ అనే పదాన్ని (BDB 422, KB 425) ‘‘మలము’’ నకు సమానముగా తీసికొన్నాయి, ఇది అపవిత్ర కర్మకాండకు మరొక సాంప్రదాయక భాషీయపదంగా ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 30:23-26**

**[23]నీవు నీ భూమిలో విత్తుటకు నీ గింజలకు కావలసిన వాన ఆయన కురిపించును భూమి రాబడియైన ఆహారద్రవ్యమిచ్చును అది విస్తార సార రసములు కలదై యుండును ఆ దినమున నీ పశువులు విశాలమైన గడ్డిబీళ్లలో మేయును. [24]భూమి సేద్యముచేయు ఎడ్లును లేత గాడిదలును చేట తోను జల్లెడతోను చెరిగి జల్లించి ఉప్పుతో కలిసిన మేత తినును. [25]గోపురములు పడు మహా హత్యదినమున ఉన్నతమైన ప్రతి పర్వతముమీదను ఎత్తయిన ప్రతి కొండమీదను వాగులును నదులును పారును. [26]యెహోవా తన జనుల గాయము కట్టి వారి దెబ్బను బాగుచేయు దినమున చంద్రుని వెన్నెల సూర్యుని ప్రకాశమువలె ఉండును సూర్యుని ప్రకాశము ఏడు దినముల వెలుగు ఒక దినమున ప్రకాశించినట్లుండును.**

**30:23-26** ఇది యెహోవా నిబంధనలో ఒకవేళ నడిచినట్లైతే అబ్రహాము సంతానానికి దేవుని ఇచ్చిన వ్యవసాయ మరియు పశుసంపద వాగ్దానామును తెలియజేస్తున్నది (చూ. లేవీకాండము 26 మరియు ద్వితీయోపదేశకాండము 27-28).

1. సకాలములో వర్షాలు, 23,25, cf. 35:6,7; 41:18; 43:19,20

2. మంచి పంటలు 23వ. వచనము
    a. మంచి (BDB 206)
    b. విస్తారమైన (BDB 1032)
3. పశువులనకు పచ్చటి మైదానాలు, 23వ. వచనము, చూ. 32:2
4. సేధ్యము చేసే పశువులకు మంచి ప్రత్యేకమైన ఆహారము, 24వ. వచనము (BDB 330 పదము ఇక్కడ మాత్రమే ఉంది)
5. శత్రువులు ఓడింపబడుతారు, 25వ. వచనము (''ఎత్తైన ప్ర కొండ మీద''. ఇదే భాషీయ పదము హోషయాలో *Ba'al* దేవతారాధనకు ఉపయోగింపబడింది.
6. ఆరోగ్యానికి మరియు అభవృద్ధికి కావసినంత వెలుగు, 26వ. వచనము, చూ. 60:20-21 (ఏడు సంఖ్య పరిపూర్ణతకు, వెలుగు దేవుని ప్రత్యక్షతకు (అది., తన నామము, 27వ.వచనము) సాదృశ్యాలుగా ఉన్నాయి.

**30:26** ఈ పునరుద్ధరణ ఆశీర్వాదాలు (చూ. 11:6-9, రోమా 8:18-22) ఈ కిందివి జరిగిన తరువాత వస్తాయి

1. గోపురమును పడు మహా హత్యదినము, 25వ.వచనము
2. యెహోవా తన ప్రజల గాయములు కట్టు దినము, 26వ. వచనము
3. యెహోవా తన ప్రజల గాయములను బాగుచేయు దినము, 26వ. వచనము

▣ **''వారి దెబ్బను బాగుచేయును''** ఈ వచనము మరియు ఇలాంటి వచనాలు (అది., ద్వితీ. 32:39; 1 సమూయేలు 2:6; 2 రాజులు 5:7; యోబు 5:18; యెషయా 45:7; యిర్మియా 1:10; 24:6; 31:28; హోషియా 6:1; ఆమోసు 3:6) దేవుని కనికరముగల స్వభావాన్ని ఆధునికుల చేత ప్రశ్నించేట్టు చేసింది. ఇవన్నీ కూడా ఏకదేవత్వాన్ని నొక్కిచెప్పే భాషీయపద విధానాలు (అది., ఒక ఒకే కారణత్వము మాత్రమే). ఆధునిక ప్రాశ్చాత్య ప్రజలు వారి అనుభవంలో మరియు చరిత్రలలో అనేక మంది కారణత్వాలు ఉన్నాయని ఊహిస్తున్నారు. బైబిలు అన్ని వాస్తవిక విధానాలలో దేవుని యొక్క సర్వశక్తింమతాన్ని మాత్రమే నొక్కి చెప్పుతున్నది. ఆయన ఉన్నవాడు, కార్యాము చేస్తున్నది వాడు!

**NASB (సవరించబడిన) వాక్యము: 30:27-33**

**27ఇదిగో కోపముతో మండుచు దట్టముగా లేచు పొగతో కూడినదై**
**యెహోవా నామము దూరమునుండి వచ్చుచున్నది**
**ఆయన పెదవులు ఉగ్రతతో నిండియున్నవి**
**ఆయన నాలుక దహించు అగ్నిజ్వాలవలె ఉన్నది.**
**28ఆయన ఊపిరి కుతికలలోతు వచ్చు ప్రవాహమైన నదివలె ఉన్నది**
**వ్యర్థమైనవాటిని చెదరగొట్టు జల్లెడతో అది జనములను గాలించును**
**త్రోవ తప్పించు కళ్లెము జనుల దవడలలో ఉండును.**
**29రాత్రియందు పండుగ నాచరించునట్లుగా మీరు సంగీతము పాడుదురు.**
**ఇశ్రాయేలునకు ఆశ్రయదుర్గమైన యెహోవాయొక్క పర్వతమునకు**
**పిల్లనగ్రోవి నాదముతో ప్రయాణము చేయువారికి కలుగునట్టి హృదయసంతోషము కలుగును.**
**30యెహోవా తన ప్రభావముగల స్వరమును విని పించును**
**ప్రచండమైన కోపముతోను**
**దహించు జ్వాలతోను పెళపెళయను గాలివాన వడగండ్లతోను**

**తన బాహువు వాలుట జనులకు చూపించును.**

**[31]యెహోవా దండముతో అష్షూరును కొట్టగా**

**అది ఆయన స్వరము విని భీతినొందును.**

**[32]యెహోవా అష్షూరుమీద పడవేయు నియామక దండమువలని**

**ప్రతి దెబ్బ తంబుర సితారాల నాదముతో పడును**

**ఆయన తన బాహువును వానిమీద ఆడించుచు**

**యుద్ధము చేయును.**

**[33]పూర్వమునుండి తోపెతు సిద్ధపరచబడియున్నది**

**అది మొలెకుదేవతకు సిద్ధపరచబడియున్నది**

**లోతుగాను విశాలముగాను ఆయన దాని చేసి యున్నాడు**

**అది అగ్నియు విస్తారకాష్ఠములును కలిగియున్నది**

**గంధక ప్రవాహమువలె యెహోవా ఊపిరి దాని రగులబెట్టును.**

**30:27-33** ఈ చరణము అష్షూరు మీద దేవుని తీర్పును ప్రతిబింబిస్తున్నది, ఇది ఒక తుఫాను వస్తున్నట్లు దివ్యజ్ఞాన భాషీయంతో చెప్పబడింది (నిర్గ. 19:16సగం; న్యాయా. 5:4-5; కీర్త. 18:7సగం; 50:3-5; హబ. 3:3-4).

1. దివ్యజ్ఞానం యొక్క మూలకాలు – 27వ. వచనము, 30a-c, 33e
2. తుఫాను యొక్క మూలకాలు – 28, 30d వచనాలు
3. పునరుద్ధరణ యొక్క మూలకాలు – 29 వచనము
4. తీర్పు యొక్క మూలకాలు – అష్షూరు, 31-33 వచనాలు

**30:27**

**NASB** **''అయన దట్టమైన పొగ''**

**NKJV** **''ఆయన భరవు భారమైనది''**

**NRSV** **''దట్టముగా లేచు పొగతో కూడినదై''**

**NJB** **''ఆయన బెదిరింపు భారము''**

MT లో כבד, BDB 457, KB 451, అప్రత్యక్షభుక్తము BDB 673, ''లేస్తున్న పొగ'' అని ఉంది. మొదటి పదానికి ఈ కింది అర్థాలు కలవు

1. బరువుగా ఉండడము
2. భారముగా ఉండడము
3. ఆయాసకరంగా ఉండడము
4. పూజ్యనీయముగా ఉండడము

రెండవ పదము (משׂאה, BDB 673, KB 640) పా.ని. లో ఇక్కడ మాత్రమే ఉంది. BDB దీని అర్థము ''పైకి లేపబడిన'' (మేఘము) అని చెపుతున్నది. KB దీని అర్థము ''పైకిలేపుట, హెచించుట,'' అని చెపుతున్నది, అయితే ఇది משׂאת అనే సమాంతర పదము కలిగి ఉన్న న్యాయా. 20:38-40 ని కూడా పట్టికకలో చేర్చింది, 38వ. వచనము కాలిపోతున్న పట్టణము నుండి లేచి వస్తున్న పొగను తెలియజేస్తున్నది. 20:27 యొక్క సందర్భము దివ్యజ్ఞానం మరియు తీర్పులలో ఒకటిగా ఉంది కాబట్టి రెండుకూడా దీనిని సరిపోతాయి.

1. హెచ్చించుట, ఒక మేఘాన్ని తెలియజేస్తున్నది (అది., *Shekinah*)

2. దట్టమైన పొగ

**30:28 ''ఆయన ఊపిరి కుతికలలోతు వచ్చు''** ఇదే భాషీయము 8:8లో అష్షూరు దాడికి ఉపయోగింపబడింది. ఇక్కడ ఈ భాషీయము తల్లక్రిందులై మరియు అష్షూరుకు విరోధంగా యూదా వైపు నుండి యెహోవా యుద్ధమాడుతున్నాడు.

**30:29 ''ఇశ్రాయేలునకు ఆశ్రయదుర్గమైన యెహోవాయొక్క పర్వతమునకు''** సమాంతరత్వాన్ని బట్టి ఇవి యెరూషలేమునందలి దేవాలయమునకు భాషీయాలుగా ఉన్నాయి. తరచూ. ''దుర్గము'' స్వయాన యెహోవానే సూచిస్తున్నది (చూ. 17-10; ద్వితీ. 32:4,18,30; I సమూ. 2:2; కీర్త. 18:2,31,46; 28:1; 31:3; 42:9).

**30:30 ''తన స్వరము''** మూలార్థము ''తన స్వరము యొక్క మాహత్యము (BDB 217). దేవుని యొక్క చిత్తము మాట్లాడుట ద్వారా నెరవేరుతుంది (అది., సృష్టి, ఆదికాండము 1). ఆయన స్వరము బలమైనది (చూ. యెషయా 45:23; 55:11; మత్తయి 24:35). యెషయా 11:4 లోని ''తన వాగ్దండము'' వలె యేసు తన నోటి నుండి (చూ. యెషయా. 49:2; ప్రక. 1:16; 2:12,16; 19:15) వచ్చు రెండంచుల ఖడ్గము (చూ. హెబ్రీ. 4:12) అనే ఊహాభావానికి సిద్ధాంతపరమైన సమానత కలిగి ఉంది.

▣ **''వడగండ్లు''** యెహోషువా 10:11 లో దేవుని వీటిని కానానీయులకు ఓడించి ఇశ్రాయేలీయులకు విజయానివ్వడానికి ఉపయోగించాడు (చూ. యెహో. 10:14,42; 23:3,10).

**30:31**

| | |
|---|---|
| **NASB, TEV, NJB** | **''భీతినొందును''** |
| **NKJV** | **''కొట్టి క్రిందవేయబడును''** |
| **NRSV** | **''భీతితోకొట్టబడును''** |
| **JB** | **''పలుమార్లు కొట్టబడును''** |
| **LXX, Peshitta** | **''ఓడింపబడును''** |

క్రియ (BDB 369, KB 365, *Qal* అసంపూర్ణము) నకు అసలు అర్థము ''తునాతునకలై ఉండుట,'' యుద్ధములో ఒక పూర్తి ఓటమిని తెలియజేస్తున్నది, అలాగే ఇది రాబోవు ఓటమిని గురించిన భయంతో తిమురు, ఒళ్ళుతెలియకపోవడాన్ని కూడా తెలియజేస్తున్నది (చూ. 7:8; 8:9 [మూడుసార్లు]; 9:4; 20:5; 30:31; 31:4,9; 37:27; 51:6,7). యెహోవా తన ప్రజల తరుపున అష్షూరుతో యుద్ధము చేయుచున్నాడు. ఇశ్రాయేలీయులు అనుభవించిన భయము, బాధ ఇప్పుడు అష్షూరు అనుభవిస్తున్నది (యెహోవా యొక్క ఉగ్రత దుడ్డుకర్ర, చూ. 10:5).

▣ **''ఆయన దండముతో కొట్టును''** యెషయా 10:5 లో, అష్షూరు ''దేవుని ఉగ్రత దుడ్డుకర్ర'' అని పిలువబడింది, అయితే ఇక్కడ పాత్రలు తల్లక్రిందులైనాయి, దేవుని మళ్ళీ తన సొంత ప్రజల వైపుకు తిరిగి వచ్చాడు. దుడ్డుకర్ర ఇప్పుడు దుడ్డుకర్రవలె అనుభూతిచెందుతున్నది!

30:32 ప్రభువు యొక్క తీర్పు దుడ్డుకర్రతో కొట్టుతున్న భాషీయముతో తెలియపరచబడుతున్నది. తరువాతి రెండు వరుసలు (32c,d వచనాలు) ఈ క్రింది వాటిని చిత్రించవచ్చు

1. ఆనందము యొక్క సంగీత పరికరాలకు ఇచ్చే దెబ్బలు
2. యెహోవా చేత అష్షూరుకు వచ్చిన ఓటమికి యూదా యొక్క ఆనందము (చూ. 32d వచనము).

**30:33 ''తోపెతు''** ఇది ''కాల్చే స్థలము'' (BDB 1075) కొరకు ఉపయోగించే హెబ్రీ పదము. తరచూ ఇది *Molech* దేవుడి ఆరాధనకు సంబంధించి ఉపయోగింపబడింది. ఇక్కడ ఈ సందర్భము ఈ కింది వాటిని తెలియపరచవచ్చు

1. పునరుద్ధరించబడిన తన ప్రజల రాజు చేత యెహోవాకు బలియర్పణలకు సిద్ధపరచిన స్థలము (చూ. 31:9)
2. యెహోవాయే స్వయంగా అష్షూరు రాజుకు సిద్ధపరచిన అంత్యక్రియల చితి (చూ. 31:9)
3. *Molech* కు సూచిస్తున్న ‘‘రాజు’’, ఫోనేషియా అగ్ని దేవుడు (చూ. లేవీ. 18:21)

ఈ సందర్భానికి #2 సరిగ్గా సరిపోతుంది.

# యెషయా 31

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| ఐగుప్తు నుండి కాదు దేవుని నుండి సహాయము | దేవుని యందు నమ్మిక ఉంచని బుద్ధిహీనత | ఐగుప్తుకు విరోధంగా | దేవుని యెరూషలేమును కాపాడుతాడు | ఐగుప్తీయుల ఒడంబడికకు వ్యతిరేకంగా |
| 31:1-3<br>(1-3) | 31:1-3<br>(1-3) | 31:1-3<br>(1-3) | 31:1-3 | 31:1-3<br>(1-3) |
| | దేవుని యెరూషలేమును విడిపిస్తాడు | సెన్నెసరీబుకు విరోధంగా | | అష్షూరుకు వ్యతిరేకంగా |
| 31:4-5<br>(4-5) | 31:4-5<br>(4-5) | 31:4-9<br>(4-5) | 31:4-5 | 31:4-9<br>(4-9) |
| 31:6-9 (6-9) | 31:6-9 (6-9) | (6-9) | 31:6-9 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతర్దృష్టి

A. 31-32 అధ్యాయాలు ఒక సాహిత్య భాగం, అవి 29:15-30:33 లో ఉన్న చారిత్రిక సంఘటనలనే తెలియజేస్తున్నాయి. హిజ్కియా అష్షూరు దురాక్రమణ నుండి తనను తాను కాపాడుకోడానికి ఐగుప్తుతో ఒప్పందానికి ప్రయత్నిస్తున్నాడు. అయితే క్రీ. పూ. 701 లో సెన్హేరిబు యూదామీదికి దండెత్తి నలుబది ప్రాకారములు గల పట్టణాలను నాశనము చేశాడు, అయినా యెరూషలేమును విడిచిపెట్టాడు.

B. Anchor Bible నందు ఒక ఆసక్తికరమైన చార్టు ఉంది, ఇది శ్రమలు మరియు నిరీక్షణల మధ్య ప్రవచనాల ఊగిసలాటల స్వభావాన్ని చూపుతున్నది (పే. 426).

| బెదిరింపు | భరోసా |
|---|---|
| 28:14-15 | 28:16-17 |
| 29:1-4 | 29:5-8 |
| 29:15-16 | 29:17-21 |
| 30:1-17 | 30:29-33 |
| 31:1-3 | 31:4-5, 8-9 |

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 31:1-3**

**1ఇశ్రాయేలు పరిశుద్ధదేవుని లక్ష్యపెట్టకయు యెహోవాయొద్ద విచారింపకయు**
**సహాయము నిమిత్తము ఐగుప్తునకు వెళ్లుచు**
**గుఱ్ఱములను ఆధారము చేసికొని వారి రథములు విస్తారములనియు**
**రౌతులు బలాఢ్యులనియు వారిని ఆశ్రయించువారికి శ్రమ.**
**2అయినను ఆయనయు బుద్ధిమంతుడుగా ఉన్నాడు.**
**మాట తప్పక దుష్టుల యింటివారిమీదను**
**కీడుచేయువారికి తోడ్పడువారిమీదను**
**ఆయన లేచును.**
**3ఐగుప్తీయులు మనుష్యులేగాని దేవుడు కారు**
**ఐగుప్తీయుల గుఱ్ఱములు మాంసమయములే గాని ఆత్మ కావు**
**యెహోవా తన చెయ్యిచాపగా సహాయము చేయు వాడు జోగును**
**సహాయము పొందువాడు పడును**
**వారందరు కూడి నాశనమగుదురు.**

**3:1 "శ్రమ" 28:1; 29:1,15; 30:1; 31:1; 33:1** ప్రారంభమైన ''శ్రమల'' వరుసలో ఇది ఐదవది. ఈ పదము అంత్యక్రియ విషాదగీతిక యొక్క పద్యకావ్య ఛందస్సును పరిచయము చేస్తున్నది. 5:8 లోని నోట్ చూడుము.

▣ **"సహాయము నిమిత్తము ఐగుప్తునకు వెళ్లుచు"** దేవుని ప్రజలు యెహోవా యొక్క బలము, సన్నిధి, వాగ్దానాల ఆధారపడడానికి బదులు రాజకీయ పొత్తుల మీద ఆధారపడడానికి ప్రయత్నిస్తున్నారు (చూ. 28:34).

▣ **"గుఱ్ఱములు. . .రథములు. . .రౌతులు"** అష్షూరీయులు వారి విస్తార గుఱ్ఱపుబలాలలకు ప్రసిద్ధి. ఐగుప్తు దాని అతిపెద్ద రథాల సేనాబలానికి ప్రసిద్ధి. యూదా అష్షూరీయులకు భయపడి, దేవునికి బదులు ఐగుప్తు మీద నమ్మకము ఉంచుకొంది. ఏ యుగపు మానవులైనా, ప్రస్తుత సాంకేతికాన్ని లేక సంఖ్యాపరమైన ఆధిక్యతలకు బదులు కనికరముగల సృష్టికర్త అయిన దేవునిని నమ్మకొన వలసిన అవసరము ఉంది.

▣ **“రథములు”** ఈ చుట్టుప్రక్కల రాజ్యాలకన్నిటికి ఐగుప్తు రథాలను ఎగుమతి చేసింది (చూ. 1 రాజులు 10:29), అయితే అవి కేవలము చదునైన దారులలో మాత్రమే బాగా పనిచేస్తాయి, యూదా కొండ ప్రాంతాలలో సరిగా పనిచేయవు.

▣ **“ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడు. . .యెహోవా”** ఈ రెండు పదాలు నిబంధన దేవునికి అన్వయింపబడుతాయి (చూ. 1:4). మొదటిది ఆయన స్వభావము నీతివలె సూచిస్తున్నది, అయినా దేవుడు పాపులైన మానవులను తన పిల్లలు అని పిలుస్తున్నాడు.

రెండవ పదము దేవుని యొక్క నిబంధన పేరు ‘‘యెహోవా’’ (చూ. నిర్గ. 3:14). 1:1 లోని ప్రత్యేక అంవము: దేవుని పేర్లు చూడుము.

▣ **“లక్ష్యపెట్టక. . .విచారింపక”** ఈ రెండు క్రియలు వ్యతిరేక *Qal* సంపూర్ణాలు, ఒక అలవాటుపడిన స్థితిని తెలుపుతున్నాయి.

1. లక్ష్యపెట్టక (అ. అర్థము. ‘‘ఆశగా తేరి చూడడం’’), BDB 1043, KB 1609, చూ. 17:7,8
2. విచారింపక, BDB 205, KB 233, చూ. 9:13; 55:6; 58:2; 65:10

ఈ క్రియలు ఒక వ్యక్తిగత లోతైన అంశాలను తెలయజేస్తున్నాయి (చూ. దాని. 9:13).

**31:2 “ఆయనయు బుద్ధిమంతుడుగా ఉన్నాడు. . .కీడు తీసికొని వస్తాడు”** NET Bible దీనిని ఐగుప్తు నుండి సహాము కొరకు ఎదురు చూస్తున్న యూదా సలహాదారులను గురించిన ఒక వ్యంగ్య వాఖ్యగా దీనిని పరిగణిస్తున్నది. ఏది ఏమైనా, కేవలము చివరి రెండు వరుసలు మాత్రమే కాక, ఈ వచనమంతా యెహోవాను గురించి మాట్లాడుతున్నది.

▣ **“మాట తప్పక” దేవుడు మాట్లాడిదే ఆయన మాటలు ఆధారపడతగినవి (చూ. యెషయా 45:23; 55:11; యిర్మీయా 44:29).**

▣ **“లేచును”** ఈ క్రియ (BDB 877, KB 1086, *Qal* సంపూర్ణము) యెహోవా తన సింహాసనము నుండి తన ప్రజల తరుపున (చూ. 14:22) లేక తన ప్రజలకు విరోధంగా (చూ. ఆమోసు 7:9) యుద్ధముచేయుటకు లేచివస్తున్నట్లు ఒక మానవీకరణముగా చేయబడి ఉపయోగింపబడింది 6:1 లోని ప్రత్యేక అంశము: దేవుని కొరకు ఉపయోగింపబడిన మానవీకరణ భాషీయము చూడుము.

▣ **“దుష్టుల ఇల్లు. . . కీడుచేయువారు”** ఈ రెండు వచనాలు యూదావారిని (అది., ఎవరైతే సహాయము చేస్తున్నారో,’’ 3e వచనము) మరియు వారి రాజకీయ ఒడంబడికను (అది., ఐగుప్తు, ‘‘సాహాయం చేయువారు,’’ 3d వచనము) సూచిస్తున్నాయి.

**31:3** ఇది మానవాళి అస్థిరత మరియు దేవుని నిత్యత్వము (*El*) ల మధ్య ఉన్న పోలిక. ప్రత్యేకించి ఇక్కడ ఇది నిర్గ. 14:26-31a వచనాలను సూచిస్తున్నది.

ఈ వచనము శరీరముతో దేవుని (*El*) వైరుధ్యాన్ని కూడా స్పష్టంగా తెలుపుతున్నది. దేవుడు ‘‘ఆత్మ’’ అయి ఉన్నాడు (చూ. యెహాను 4:24). ఆయన మానవ రూపమెత్తగలడు (ఈశ్వరావిర్భావం), అయినా ఆయన ఒక ఆత్మ గనుక ఆయన తన సృష్టియంతటా నివసించగలడు (చూ. 1 రాజులు. 8:27; యిర్మీయా. 23:24). ఆయన విధేయించిన, పశ్చాత్తాపము పొందిన విశ్వాసులతో సహవాసము చేయడానికి ఇష్టపడుతాడు (అది., యెషయా 66:1-2).

▣ **“యెహోవా తన చెయ్యిచాపగా”** ఇది దేవుని కార్యాలకు ఒక మానవీకరణ భాషీయము. 6:1 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **“వారందరు కూడి నాశనమగుదురు”** ఈ క్రియ (BDB 477, KB 476, *Qal* అసంపూర్ణము) ఒక పూర్తి నాశనాన్ని మరియు ముగింపును తెలియజేస్తున్నది (చూ. 1:28; 16:4; 29:20). ఏదైతే చూడడానికి బలమైనదిగా మరియు శాశ్వతము అన్నట్లు కనిపిస్తుందో అది ఉండదు! ఇది మానవులు ఒక గడ్డి వలె చంచలత్వాన్ని సంబంధించన ఒక సర్వసాధారణ సామెతకు సమానముగా ఉంది (చూ. యెషయా. 40:6-8; కీర్త. 90:5-6; 103:15; 104:14; యాకోబు 1:10-11; 1 పేతురు 1:24).

**NASB (సవరించబడిన) వాక్యము: 31:4-5**

> 4యెహోవా నాకీలాగు సెలవిచ్చియున్నాడు
> తప్పించుటకై గొఱ్ఱల కాపరుల సమూహము కూడిరాగా
> సింహము కొదమ సింహము వారి శబ్దమునకు భయపడకయు
> వారి కేకలకు అధైర్య పడకయు తనకు దొరికినదానిమీద గర్జించునట్లు
> సైన్యములకధిపతియగు యెహోవా యుద్ధము చేయుటకై సీయోను పర్వతముమీదికిని దాని కొండమీదికిని దిగి వచ్చును.
> 5పక్షులు ఎగురుచు తమ పిల్లలను కాపాడునట్లు సైన్యములకధిపతియగు యెహోవా యెరూషలేమును కాపాడును
> దాని కాపాడుచు విడిపించుచునుండును
> దానికి హానిచేయక తప్పించుచునుండును.

**31:4 "సింహము"** ఈ సాదృశ్యము చూడడానికి దేవుడు తన సొంత ప్రత్యేక స్థలములో (అది., దేవాలము) ఒక బలమైన మరియు దృఢమైనవానిగా వివరిస్తున్నట్లుంది. అదే అయితే, ఇది మొదటి చరణానికి తల్లక్రిందులగా ఉంది (31:1-3).

▣ **"సైన్యములకధిపతి యగు యోహోవా. . .దిగివచ్చుచున్నాడు"** ఈ క్రియ (BDB 432, KB 434, *Qal* అసంపూర్ణము) నకు అర్ధము "దిగివచ్చుట," "క్రిందికి పోవుట," "అవరోహణమవుట". ఇది అనేకసార్లు యెహోవా తన ఆకాశములోని తన నివాస స్థలమును విడిచి భూమి మీదికి వచ్చుటకు ఉపయోగింపబడింది.

1. మానవుల కార్యాలను గమనించి తగిన విధంగా స్పంధించడానికి, ఆది. 11:5,7; 18:21
2. తనను తాను మానవులకు బయలుపరచుకోడానికి, నిర్గ. 3:8; 19:11,18,20; సంఖ్యా. 11:17,25; 12:5 (తన లక్షణాలను పట్టిక చేసిన రెండు ప్రత్యేక స్థలాలు నిర్గ. 34:5,6-7; నెహె. 9:13,17)
3. అనేక కీర్తనలలో యెహోవా లక్షణాలను చెప్పడానికి, 2 సమూ. 22:10; కీర్త. 18:9; 144:5
4. తీర్పుతీర్చడానికి, మీకా 1:3 (#1 లాగా)

ఈ క్రియ ఒక ప్రత్యేకము (అది., దిగివచ్చుట), అయితే ఆకాశము మరియు భూమికి సంబంధించి సూచించినప్పుడు ఇది ఒక సాదృశ్యమై ఉంది (చూ. అ.కా. 1:2,9).

యూదా ఐగుప్తుకు దిగిపోయాయు (1వ.వచనము, ఇదే క్రియ), వారి అవిశ్వాసతలో సయితము యెరూషలేమును కాపాడడానికి యెహోవా దిగి వచ్చాడు. యెషయా ప్రత్యేకంగా యెరూషలేము యొక్క నాశనంగావించలేని స్థితిని నొక్కి చెపుతున్నాడు! అయితే ఆ తరువాతి ప్రవక్తలు తన ఆశాభావమైన యూదా యొక్క మారుమనస్సు మరియు యెహోవా యందు నమ్మకాన్ని పంచుకోలేదు (చూ. యిర్మీయా. 26:18; మీకా 3:11-12; 5:5b-6,7-8).

**31:5 "పక్షలు ఎగురుచు"** ఒక తల్లిపక్షి యొక్క సుకుమారము మరియు సద్భక్తివలె దేవునికి సూచిస్తున్నది ("కాపాడును," BDB 170, KB 199, రెండూ*Hiphil* అసంపూర్ణాలే మరియు నొక్కిచెప్పడానికి ఇదే మూలము యొక్క *Qal* భావరూపక సంపూర్ణము). బైబిలులో పలుమార్లు దేవుడు స్త్రీలింగ సాదృశ్యాలతో చెప్పబడ్డాడు (చూ. ఆది. 1:2; ద్వితీ. 32:11; యెషయా 40:31; హోషియా 11:4; మత్తయి 23:37; లూకా 13:24).

5వ. వచనములో యెహోవా తన ప్రజలకు ఏమి చేయబోతున్నాడో గమనించండి.

1. కాపాడుతాడు, BDB 170, KB 199 *Hiphil* అసంపూర్ణము
2. కాపాడుతాడు, BDB 170, KB 199, *Qal* భావరూపక సంపూర్ణము
3. విడిపిస్తాడు, BDB 664, KB 717, *Hiphil* సంపూర్ణము

4. హానిచేయడు, BDB 820, KB 947, *Qal* భావరూపక సంపూర్ణము
5. తప్పిస్తాడు, BDB 572, KB 589, *Hiphil* సంపూర్ణము

▣ **"ఆయన తప్పిస్తాడు"** ఈ క్రియ (BDB 820, KB 947, *Qal* భావరూపక సంపూర్ణము, చూ. నిర్గ. 12:11-27) మానవ శక్తుల నుండి దేవుని యొక్క కాపుదలను సూచిస్తున్నది. ఇక్కడ మానవ వైపరీత్యాలకు విరోధంగా తన ప్రజలను కాపాడి, విడిపించిన నిర్గమ గ్రంధములోని పస్కా సంఘటకు ఒక సూచనగా ఇది ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 31:6-9**

**[6]ఇశ్రాయేలీయులారా, మీరు ఎవనిమీద విశేషముగా తిరుగుబాటు చేసితిరో ఆయనవైపు తిరుగుడి. [7]మీకు మీరు పాపము కలుగజేసికొని మీ చేతులతో మీరు నిర్మించిన వెండి విగ్రహములను సువర్ణ విగ్రహములను ఆ దినమున మీలో ప్రతివాడును పారవేయును.**

**[8]నరునిది కాని ఖడ్గమువలన అష్షూరీయులు కూలుదురు**
**మనుష్యునిది కాని కత్తిపాలగుదురు.**
**ఖడ్గ మెదుటనుండివారు పారిపోవుదురు**
**[9]వారి పడుచువారు దాసులగుదురు భీతిచేత వారి ఆశ్రయదుర్గము సమసిపోవును**
**వారి అధిపతులు ధ్వజమును చూచి భీతినొంది వెనుక దీయుదురని**
**యెహోవా సెలవిచ్చుచున్నాడు. సీయోనులో ఆయన అగ్నియు యెరూషలేములో ఆయన కొలిమియు ఉన్నవి.**

**31:6 "ఆయనవైపు తిరుగుడి"** క్రియ *shub* (BDB 996, KB 1427, *Qal* ప్రార్ధనార్ధకము) గా ఉంది, ప్రధాన అర్ధము ''తిరిగి వచ్చుట'' లేక ''తిరుగుట''. ఇది ఈ కింది వాటికి ఉపయోగించవచ్చు

1. దేవుని నుండి తిరుగుట, సంఖ్యా. 14:43; యెహో. 22:16,18,23,29; న్యాయా. 2:19; 8:33; 1 సమూ. 15:11; 1 రాజులు 9:6; యిర్మియా 3:19; 8:4
2. దేవుని వైపుకు తిరుగుట, 1 రాజులు 8:33,48; 2 దిన. 15:4; 30:9; కీర్త. 51:13; 116:7; యెషయా. 6:10; 10:21,22; 31:6; యిర్మియా 3:7,12,14,22; 4:1; 5:3; హోషియా 3:5; 5:4; 6:1; 7:10,16; 11:5; 14:1,2; ఆమోసు 4:6,8,9,10,11 (notice ప్రత్యేకించి యిర్మియా 7 మరియు ఆమోసు 4 అధ్యాయాలను గమనించండి)
3. మొదట్లో యెహోవా యెషయాకు యూదా మారుమనస్సు పొందదని/పొందలేదని చెప్పడాడు (చూ. 6:10), అయితే వారిని తన వైపుకు తిరగమని చెప్పడం ఇదేమి మొదటిసారి కాదు.

ఇది దేవుని వైపుకు ఒక వైఖరికాగా, పశ్చాత్తాపము ఒక భావోద్వేగపూరితమైనది కాదు. ఇది తనను తాను ఆయనకు తిరిగి అప్పజెప్పుకోసే జీవితం. ఇది మారడానికి మరియు మార్పించుకోడానికి సముఖతను వ్యక్తం చేయడం. ఇది పూర్తిగా పాపమును విడిచిపెట్టే విషయం కాదు కాని ప్రతిరోజు తెలిసి చేసే తిరగుబాటును ఆపివేసికోవడం! ఆదికాండము 3 లోని స్వార్ధము వలన వచ్చిన పతనానికి భిన్నము. పాడైపోయినప్పటికిని, దేవుని యొక్క పోలిక మరియు స్వభావము (ఆది. 1:26-27) తిరిగి పునరుద్ధింపబడుట! పతనమైన మానవులకు దేవునితో సహవాసము చేయడానికి మళ్ళీ వీలుకలిగింది.

పా.ని. లో పశ్చాత్తాపము ప్రధానంగా ''క్రియలను మార్చుకోవడం'' అయితే, క్రొ.ని. లో ఇది ప్రధానంగా ''మనస్సును మార్చుకోవండము'' గా ఉంది. నిజమైన బైబిలు పశ్చాత్తాపానికి ఇవి రెండూ కూడా అవసరమై ఉన్నాయి. అలాగే ఇది ప్రారంభ పశ్చాత్తాపమే కాదు, కొనసాగించాల్సిన పశ్చాత్తాపమని కూడా గ్రహించవలసిన అవసరము కూడా ఉంది. ప్రారంభ క్రియ మనము మార్కు 1:15; అ.కా. 3:16

మరియు 19; 20:21 చూడగలము, అలాగే కొనసే విధానాన్ని I యోహాను 1:9; ప్రకటన 2 మరియు 3లలో చూడుగలము. 6:10 లోని ప్రత్యేక అంశము: పా.ని. లోని పశ్చాత్తాపము చూడుము.

▣ **"విశేషముగా తిరుగుబాటు"** ఇది యెహోవాకు విరోధంగా యూదా యొక్క తిరుగుబాటును గురించి మాట్లాడుతున్నది.

1. ''విశేషంగా'' BDB 770, KB 847, *Hiphil* సంపూర్ణము, ఈ పదము 30:33 లో అష్షూరు రాజు యొక్క అంత్యక్రియల చితిని చెప్పినప్పుడు ఉపయోగింపబడింది. ఇది పాపమును కూడా హోషేయా 5:2; 9:9 లో చెప్పబడినట్లు వివరిస్తున్నది. ఇది బహుశా ప్రత్యేకించి ఐగుప్తు నుండి సహాయము పొందడానికి యూదా యొక్క ''రహస్య'' ప్రణాళికను సూచిస్తున్నది (చూ. 29:15).
2. ''తిరుగుబాటు,'' BDB 694, ఇక్కడ ఇది మతభ్రష్టత్వాన్ని సూచిస్తున్నది, చూ. ద్వితీ. 13:5; యెషయా 1:5; 31:6; యిర్మియా 28:16; 29:32

▣ **"ఇశ్రాయేలీయులారా"** బైబిలులో ''ఇశ్రాయేలు'' అనే పదము అనేక విషయాలను సూచిస్తుంది: (1) ఇది పితరుడైన యాకోబు మరియు ఆయన సంతానము, (2) ఇది ఉత్తర పది తెగలను సూచించగలదు – ఇంకా వారు సమరియా మరియు ఎఫ్రాయిము అని కూడా పిలువబడ్డారు, లేక (3) ఇది యూదాను సూచించగలదు. ఈ సందర్భములో ఇది #3.

**31:7** ఇశ్రాయేలు తన విశ్వాసాన్ని పరిశీలించుకొని కనానీయుల సంతాన సాఫల్యసంస్కరణలతో కలవడానికి ప్రయత్నిస్తున్నది (17:8 లోని ప్రత్యేక అంశము చూడుము) అలాగే యెహోవాను కూడా ఆరాధించాలనుకొంటున్నది. ఎప్పుడూ ఇది ఒక గ్రహచారము. ఉంటే యెహోవా దేవుడుగా ఉంటాడు లేకపోతే ఆయన ఏమికాడు.

**31:8 "అష్షూరీయులు కూలుదురు"** ఉత్తర పది తెగలకు తీర్పుతీర్చడానికి అష్షూరు యెహోవా యొక్క ఆయుధంగా ఉంది (చూ. యెషయా 10:5), అయితే దైవిభీతిలేని అష్షూరుతో కూడా తగిన విధంగా దేవుడు వ్యవహరిస్తాడు (చూ. 10:12; 14:15; 30:31-33; 37:7). నెనెవే, అష్షూరు ముఖ్యపట్టణము, క్రీ. పూ. 612 లో క్రొత్త బబులోను చేతికి చిక్కింది.

▣ **"మనుష్యునిది కాని కత్తిపాలగుదురు"** యెషయా 36 మరియు 37 అధ్యాయాలు చదవండి, ఇవి సన్హేరీబు పాలనలో యెరూషలేము యొక్క ముట్టడి, బంధీని వివరిస్తున్నది. 37:36 లోని దేవుని అద్భుత విడుదలను గమనించండి (మానవ ఖడ్గముతో కాదు).

▣ **"దాసులగుదురు"** ఓడింపబడిన సైనికులలో బ్రతికిన వారు ఇలా ప్రయోగింపబడుతారు

1. జయించిన సైన్యములో కిరాయి సైన్యముగా చేర్చుకొంటారు
2. బానిసలుగా అమ్మబడుతారు
3. మిలిటరీలో తమ తరుపున ఉండడానికి బలవంతం చేయబడుతారు

జీవించి మిగిలి ఉన్నవారందరూ బలవంతముగా బానిసలవుతారు (చూ. విలా. 1:1). ప్రాచీన ప్రపంచము బానిసత్వము ఓడింపబడిన వారికి లేక అప్పుపడిన వారికి సర్వసాధారణమైన విషయమే.

**31:9 "వారి ఆశ్రయదుర్గము. . .వారి అధిపతులు"** ఇవి హెబ్రీ సమానత్వ సంబంధాలలోనివి కాబట్టి ''ఆశ్రయ దుర్గము'' అనేది అష్షూరు రాజును (లేక దాని దేవుళ్ళలో ఒక దానిని, చూ. ద్వితీ. 32:31,37) మరియు దాని మిలటరీ అధిపతుల (అది., ''అధిపతులు'') ను సూచిస్తున్నది. వారు యెరూషలేము మీద యెహోవా ''పతాకానికి'' భయపడ్డారు (BDB 651, చూ. యెషయా 13:2; యిర్మియా 50:2; 51:12,27) .

▣ **''ఆయన అగ్నియు. . .ఆయన కొలిమియు''** ఇది తీర్పు యొక్క అగ్నిని కాని (30:33 సూచనకు అవకాశమున్నప్పటికి), లేక వెలిగించే అగ్నిని కాని సూచించుట లేదు కాని దేవుని నివాస స్థలము యొక్క అగ్నిస్థలము, అగ్నిగుండమును సూచిస్తున్నది (చూ. ''అరీయేలు,'' 29:1,2,7, ఇది యెరూషలేమును సూచిస్తున్నది).

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. మన ఆధునిక ఆయుధాల పోటీ పరిస్థితులలో 31వ. అధ్యాయము ఎలా సంబంధించి ఉంది?
2. ఉన్నత సాంకేతికము మరియు ఉన్నత బలము ఒక దేశాన్ని కాపాడుగలుగుతుందా?
3. యెహోవా ఎందుకని స్త్రీలింగ పదాలలో చెప్పబడ్డాడు?
4. ప్రశ్చాత్తాపాన్ని వివరించండి. ఇది ఒకసారికి సరేపోయే కార్యమా లేక కొనసాగించవలసిన అనుభవమా? ప్రధానంగా ఇది ఒక ప్రవర్తనా లేక క్రియలను మార్చుకోవడమా?
5. మానవేతర విధానాలతో అష్షూరు ఎలా ఓడింపబడిందో వివరించండి?

# యెషయా 32

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| మహిమాన్వితమైన భౌష్యత్తు | నీతి పాలన | రాబోతున్న న్యాయయుగము | నిజాయితీగల రాజు | ఒక మంచి రాజు |
| 32:1-8 (1-8) | 32:1-8<br>(1-4)<br>(5-8) | 32:1-8 (1-8) | 32:1-8 | 32:1-5 (1-5) |
| | | | | లోభి మరియు ఘనుడు |
| | ప్రసన్నత యొక్క పర్యావసానలు | యూదావారి స్త్రీలకు విరోధంగా ఆనందము | తీర్పు మరియు పునరుద్ధరణ | |
| | | | | యెరూషలేము యొక్క స్త్రీలకు విరోధంగా |
| 32:9-20 (9-20) | 32:9-15 (9-11)<br><br>(12-15) | 32:9-14 (9-14) | 32:9-14 | 32:9-14<br>(9)<br>(10)<br>(11)<br>(12-15)<br>(14) |
| | | ఆత్మ యుగము సృష్టియంతా రూపాంతరము చెందుట చూచును | | ఆత్మపోయబడుట |
| | దేవుని పరిపాలన యొక్క సమాధానము | 32:15-20<br>(15-20) | 32:15-20 | 32:15-20 (15-17) |
| | 32:16-20<br>(16-19) | | | (18-20) |
| | (20) | | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక <u>మార్గదర్శిక</u> అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 31-32 అధ్యాయాలు ఆరు శ్రమలలో ఐదవది (28:1; 29:1,15; 30:1; 31:1; 33:1) ఇది ఐగుప్తు యొక్క ఇరువది ఐదవ వంశ చక్రవర్తియైన నుబియను ఫరోతో రాజకీయ మిలటరీ పొత్తు కుదర్చుకొనుటకు హెజ్కియా యొక్క ప్రయత్నముతో వ్యవహరిస్తున్నది.

B. రక్షణ కొరకు యూదా ఐగుప్తును నమ్ముకొని ఉంది, యెహోవాను కాదు. యెషయా దీనిని దేవుని నిబంధన వాగ్దానాలను మరియు సన్నిధిలో నమ్మకాన్ని/విశ్వాసాన్ని ఉల్లఘించుట వలె పరిగణించుచున్నాడు.

C. ఈ అధ్యాయం యెరూషలేములో ఒక నీతిమంతుడైన రాజు యొక్క భౌష్యత్తు పరిపాలన మీద దృష్టి ఉంచింది (చూ. 1వ. వచనము; 9:67; 11:1-5; మీకా 5:2-5a). హెజ్కియా ఇలా ఉండి ఉండాలి. 37:14-20,30 కనబడుతున్నట్లు ఆయన తన విశ్వాసానికి దగ్గరగా వచ్చాడు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 32:1-8**

**[1]ఆలకించుడి, రాజు నీతినిబట్టి రాజ్యపరిపాలన చేయును**
**అధికారులు న్యాయమునుబట్టి యేలుదురు.**
**[2]మనుష్యుడు గాలికి మరుగైనచోటువలెను గాలివానకు చాటైన చోటువలెను ఉండును**
**ఎండినచోట నీళ్లకాలువలవలెను**
**అలసట పుట్టించు దేశమున గొప్పబండ నీడవలెను ఉండును.**
**[3]చూచువారి కన్నులు మందముగా ఉండవు**
**వినువారి చెవులు ఆలకించును.**
**[4]చంచలుల మనస్సు జ్ఞానము గ్రహించును**
**నత్తివారి నాలుక స్పష్టముగా మాటలాడును.**
**[5]మూఢుడు ఇక ఘనుడని యెంచబడడు కపటి ఉదారుడనబడడు.**
**[6]మూఢులు మూఢవాక్కులు పలుకుదురు**
**భక్తిహీనముగా నడుచుకొందురు**
**యెహోవానుగూర్చి కానిమాటలాడుచు**
**ఆకలిగొనినవారి జీవనాధారము తీసికొనుచు దప్పిగొనినవారికి పానీయము లేకుండ చేయుచు**
**హృదయపూర్వకముగా పాపము చేయుదురు.**
**[7]మోసకారి సాధనములును చెడ్డవి**
**నిరుపేదలు న్యాయవాదన చేసినను**
**కల్లమాటలతో దీనులను నాశనముచేయుటకు**

**వారు దురాలోచనలు చేయుదురు.**

**[8]ఘనులు ఘనకార్యములు కల్పించుదురు**

**వారు ఘనకార్యములనుబట్టి నిలుచుదురు.**

**32:1 "ఒక రాజు. . .అధిపతులు"** 1-8 వచనాలు దైవభక్తిగల రాజు మరియు తన/ఆయన ప్రభుత్వము యొక్క పరిపాలనను ప్రతిబింబిస్తున్నాయి (చూ. 9:6-7; 11:1-5; 16:5; మీకా 5:2-5a). చూడడానికి హెజ్కియా (బహుశా 7:14-15 లోని తక్షణ నెరవేర్పు కావచ్చు) మరియు రాబోవు మెస్సయ (చివరికి నెరవేరబోయేది చూ. 7:14, చూ. మత్తయి 1:23) ఈ వాక్యభాగంలో ఇద్దరూ సూచింపబడులాగున ఉద్దేశపూర్వకంగానే గజిబిజిగా ఉంచినట్లుంది.

**32:2** ''ఎడారి'' సాదృశ్యము ఉన్న ఈ వచనము ఈ దైవభక్తిగల రాజు మరియు ఆయన సహచరుల పాలనను వివరిస్తున్నది.

1. గాలి నుండి ఒక ఆశ్రయము (BDB 285, మూలార్థము "దాగుచోటు," ఈ నిర్మాణము ఇక్కడ మాత్రమే కనుగొనగలము)
2. గాలివానకు (#1 కి సమానము) చాటైన చోటు (BDB 712)
3. ఎండిన చోట నీళ్ళకాలువలు
4. **అలసట పుట్టించు దేశమున గొప్పబండ నీడ** (BDB 853)

ఇవే సాదృశ్యాలు 25:4 లో యెహోవా కొరకు ఉపయోగింపబడ్డాయి. ఇప్పుడు ఇవి దేవుని ప్రజలందరిని లేక కనీసం నాయకత్వాన్నైనా వివరిస్తున్నాయి (అది., ''పరిపాలకులు పరిపాలిస్తారు,'' క్రియ, BDB 979, KB 1362, *Qal* అసంపూర్ణము).

''ప్రతి ఒక్కరు'' (BDB 224, KB 243 *Qal* సంపూర్ణము) అనే క్రియ 1వ. వచనములోని ''అధికారులు''ను లేక యిర్మియా 31:31-34 లోని ''క్రొత్త ఒడంబడిక'' ప్రజలను సూచిస్తుంది.

**32:3-4** ఇది 6:9-10 కి వ్యతిరేకము వలె నిబంధన ప్రజల యొక్క పునరుద్ధరించబడిన ఆత్మ స్థితిని ప్రతిబింబిస్తున్నది (చూ. ద్వితీ. 29:4).

1. వారు చూచెదరు
2. వారు వినెదరు
3. వారు సత్యాన్ని పరిశోధిస్తారు
4. వారు సత్యాన్ని మాట్లాడుతారు (''నత్తిగా మాట్లాడువారు'' BDB 748, ఇక్కడ మాత్రమే వచ్చింది)

**32:5-8 "మూఢుడు. . .కపటి"** ఈ రెండు గుంపులు ఇప్పటికి సమాజములో ఉన్నారు, అయితే వారు ఏమై ఉన్నారో దానినే వారు చూస్తారు (6-7 వచనాలు). 6-7 వచనాలు చూడడానికి ఇద్దరు దుష్టులను చెపుతుండగా, 8వ. వచనము ''సత్యము'' ఘనుడైన వ్యక్తిని గురించి చెపుతున్నది.

1. ''మూఢుడు'' (BDB 614) 6వ. వచనములో చెప్పబడ్డాడు
    a. అర్థంలేని మాటలు మాట్లాడుతాడు
    b. చెడువైపుకు మనస్సును ఉంచుతాడు
        (1) దేవుని యెడల భయభక్తులు లేని కార్యాలుచేస్తాడు
        (2) యెహోవాను గురించి తప్పు మాట్లాడుతాడు
    c. ఆకలిగొన్న వారికి ఆహారము పెట్టడు
    d. దప్పిగొన్నవారికి నీళ్ళు ఇవ్వడు
2. ''కపటి'' (BDB 647), ఇక్కడ మాత్రమే ఉంది, రెండుసార్లు) 7వ. వచనములో వివరించబడింది

a. చెడు ఆయుధాలు కలిగి ఉంటాడు

b. చెడు పథకాలు యోచిస్తాడు

c. బాధింపబడువానిని అపనిందలతో నాశనము చేస్తాడు

d. అవసరములో ఉన్నవారి నిజమైన సాక్ష్యాలను లక్ష్యపెట్టడు

3. ఈ ఘనుడైన వ్యక్తి (BDB 622), 8. వచనము

a. 6 మరియు 7 వచనాలలో ప్రస్తావించిన వారికి భిన్నంగా ఘనమైన ప్రణాళికలు కలిగి ఉంటాడు

b. తన ప్రణాళికలు నిలబడుతాయి, స్థిరపడుతాయి

**NASB (సవరించబడిన) వాక్యము: 32:9-20**

**9సుఖాసక్తిగల స్త్రీలారా, లేచి**
**నా మాట వినుడి**
**నిశ్చింతగానున్న కుమార్తెలారా,**
**నా మాట వినుడి.**
**10నిశ్చింతగల స్త్రీలారా,**
**యిక ఒక సంవత్సరమునకు మీకు తొందర కలుగును**
**ద్రాక్షపంట పోవును పండ్లు ఏరుటకు రావు.**
**11సుఖాసక్తిగల కన్యలారా, వణకుడి**
**నిర్విచారిణులారా, తొందరపడుడి**
**మీ బట్టలు తీసివేసి దిగంబరులై మీ నడుమున గోనె పట్ట కట్టుకొనుడి.**
**12రమ్యమైన పొలము విషయమై ఫలభరితమైన ద్రాక్షా వల్లుల విషయమై వారు రొమ్ము కొట్టుకొందురు.**
**13నా జనుల భూమిలో ఆనందపురములోని ఆనందగృహములన్నిటిలో ముండ్ల తుప్పలును బలురక్కసి చెట్లును పెరుగును.**
**పైనుండి మనమీద ఆత్మ కుమ్మరింపబడువరకు**
**14నగరి విడువబడును జనసమూహముగల పట్టణము విడువబడును**
**కొండయు కాపరుల గోపురమును ఎల్లకాలము గుహలుగా ఉండును**
**15అవి అడవిగాడిదలకు ఇష్టమైనచోట్లుగాను మందలు మేయు భూమిగాను ఉండును**
**అరణ్యము ఫలభరితమైన భూమిగాను**
**ఫలభరిత మైన భూమి వృక్షవనముగానుండును.**
**16అప్పుడు న్యాయము అరణ్యములో నివసించును**
**ఫల భరితమైన భూమిలో నీతి దిగును**
**17నీతి సమాధానము కలుగజేయును**
**నీతివలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును.**
**అప్పుడు నా జనుల విశ్రమ స్థలమునందును ఆశ్రయ స్థానములయందును**
**సుఖకరమైన నివాసముల యందును నివసించెదరు**
**18అయినను అరణ్యము ధ్వంసమగునప్పుడు వడగండ్లు పడును**
**19పట్టణము నిశ్చయముగా కూలిపోవును.**

> [20]సమస్త జలములయొద్దను విత్తనములు చల్లుచు
> ఎద్దులను  గాడిదలను తిరుగనిచ్చు మీరు ధన్యులు.

**32:9-12** ఈ చరణము యెరూషలేమునోని ధనవంతమైన, సంపన్న వంతమైన సమాజములోని స్త్రీలను గురించి చెపుతున్నది (చూ. 3:16-4:1).  వారు ఎలా చెప్పబడ్డారో గమనించండి.

1. సుఖాసక్తిగల స్త్రీలారా లేవండి, 9వ. వచనము, BDB 877, KB 1086, *Qal* ప్రార్థనార్థకము. ఇదే క్రియ మునుపటి వచనములో ''నిలబడి'' లేక ''ఉండి'' అనే భావముతో ఉపయోగింపబడింది, అయితే ఇక్కడ నేను ప్రభువును (లేక తన ప్రవక్త) మాట్లాడేలప్పుడు ''నిలబడండి'' అనే భావంతో ఉపయోగింపబడింది.
2. నా స్వరం వినుడి, 9వ. వచనము, BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము
3. నా మాటకు చెవియొగ్గుడి, 9వ. వచనము,  BDB 24, KB 27, *Hiphil* ప్రార్థనార్థకము (చూ. 28:23).  రెండవ మరియు మూడవ క్రియలు ఎలా సమాంతరంగా ఉన్నాయో గమనించండి, అవి ''సుఖాసక్తిగల స్త్రీలు,'' (చూ. 11వ. వచనము) మరియు ''నిశ్చింతగా ఉన్న కుమార్తెలారా'' మరియు 10, 11 వచనాలలో మళ్ళీ వచ్చిన వివరణాత్మ వచనాలుగా ఉన్నాయి.
4. మీకు తొందర కలుగును, 10వ. వచనము, BDB 919, KB 1182, *Qal* అసంపూర్ణము.  ఈ పదము ''కలవరము'', ''వణకిపోవడం,'' ''వ్యకులతలో ఉండడము'' అనే వాటిని తెలియజేస్తున్నది.  10వ. వచనములోని ''కాల'' మూలకాలను గమనించండి.
    a. ఒక సంవత్సరము మరియు కొన్ని దినముల లోగా
    b. ద్రాక్షపండ్లకోత కాలము అయిపోయిన తరువాత
    c. పండ్లు ఏరుటకు రావు
5. వణకుట, 11వ. వచనము, BDB 353, KB 350, *Qal* ప్రార్థనార్థకము, చూ. 10:29; 19:16; 41:5.  ఇది 10వ. వచనములోని ''తొందరకలుగును'' కు సమానముగా ఉంది (ఆశ్చర్యకరంగా 11వ. వచనములోని ప్రార్థనార్థకాలు అన్ని పుంలింగములో ఉన్నాయి, అయితే ఇది స్త్రీలకు చెప్పబడింది).
6. తొందర పడుడి, 11వ. వచనము, BDB 919, KB 1182, *Qal* ప్రార్థనార్థకము, 10వ. వచనములో ఉన్న క్రియ లాంటిదే.
7. పట్ట, 11వ. వచనము, BDB 832 II, KB 980, *Qal* ప్రార్థనార్థకము.  ఇది బహుశా వీటికి చిహ్నము కావచ్చు (1) దుఃఖము (చూ. యెహె. 26:16) లేక (2) అవమానము (చూ. హోషేయ 2:5).
8. బట్టలు తీసివేసి, 11వ. వచనము, v. 11, BDB 792, KB 889, *Qal* ప్రార్థనార్థకము
9. మీ నడుముకు గోనెపట్ట ధరించుడి, 11వ. వచనము, BDB 291, KB 291, *Qal* ప్రార్థనార్థకము, అలాగే దుఃఖానికి కూడా ఒక చిహ్నము.  15:2-5 లోని ప్రత్యేక అంశము చూడుము.
10. రొమ్ము కొట్టుకొందురు, 12 వ. వచనము, BDB 704, KB 763, *Qal* సకర్మక అసమాపక క్రియ, దుఃఖానికి మరొక చిహ్నము, లూకా 18:13; 23:48).

ఇవన్ని కూడా క్రీ. పూ. 701 లో సన్హేరిబు క్రింద యెరూషలేము యొక్క ముట్టడి కాలానికి సంబంధించినవి.  ముట్టడులు వంచన మరియు అనారోగ్యాల యొక్క బహుఘోరమైన అనుభవాలు.

**32:9,10,11**
**NASB, NKJB,**
**NKSV** **''నిశ్చింతగానున్న కుమార్తెలారా''**
**NJB** **''అతి ఆత్మవిశ్వాసంగల కుమార్తెలారా''**

**REB** **“లెక్కపెట్టని కుమార్తెలారా”**

**LXX** **“నిరీక్షణ ఉన్న కుమార్తెలారా”**

**JPSOA** **“ఆత్మవిశ్వాసంగల స్త్రీలు”**

ఈ హెబ్రీ పదము (BDB 105, KB 120) నకు సహజ అర్థం (‘‘భద్రత’’ లేక ‘‘నమ్మకము,’’ అయినా కొంతమంది పండితులు మరో మూల పదము (BDB 105 II, KB 121) అర్థము ‘‘నేలకు పడుట’’ అనే అర్థాన్ని తీసికొన్నారు (NIDOTTE, వా. 1, పే. 649).

ఈ పదము 32:17 లో కూడా వచ్చింది, ‘‘నమ్మకము’’ లేక ‘‘భద్రత’’,అని తర్జుమా చేయబడింది. ఈ సంపన్న, ఉన్నతవర్గ స్త్రీలకు అతి ఆత్మవిశ్వాసం ఉన్నవారు (NJB).

**32:10 “ఒక సంవత్సరము మరియు కొన్ని రోజుల లోపల”** ఇది ఒక ప్రత్యేక సమయ సూచన (బహుశా కోతకాలానికి సంబంధించి ఉంది) మరియు క్రీ. పూ. 701 లో సన్హేరిబు యొక్క దాడికి సంబంధించనట్లు కనిపిస్తుంది.

**32:12 “మీ రొమ్ములు కొట్టుకొందురు”** ఈ వచనాన్ని అర్థము చేసికోడానికి రెండు విధానాలు ఉన్నాయి.

1. 11వ. వచనములోని దట్టీ ధరించి, అర్ధనగ్న స్త్రీలను సంబంధించినదిగా ఉంది
2. హెబ్రీ ‘‘రొమ్ము’’ (అరుదైన పద్యకావ్య పదము, BDB 994, שד) ‘‘పొలములు’’ (BDB 961, שדי, చూ. 56-9) కి మార్చబడింది, దీనిని JPSOA తన ఫూట్ నోట్ లో ఉంచింది. ఒకవేళ #2 అనుసరించు పక్షంలో ‘‘పొలములు’’, ‘‘ఆనందకరమైన పొలములు,’’ మరియు ‘‘ఫలించే ద్రాక్షావనం’’ వ్యవసాయం క్షీణించవోవుటకు సమానంగా మారుతుంది.
3. పురుషుడు లేక స్త్రీ ఎవరైనా దుఃఖించుటకు ఒక భాషీయపదంగా దీనిని చూడండి (Peshitta)

**32:13 “ఆనంద గృహము”** ఇదే ‘‘ఆనందము’’ (BDB 965) పదము 14వ. వచనములో ‘‘అడవి గాడిదలకు ఆనందము’’ అనేట్లు ఉపయోగింపబడింది. యెషయా

1. ద్వంద్వపదాలు
2. పదవిన్యాసాలు
3. పలుమార్లు చెప్పబడే సాదృశ్యాలు

తన సందేశాన్ని తెలియజేయడానికి ఉపయోగించాడు. యెషయా యొక్క హెబ్రీ పాఠ్యము తర్జుమా చేసినదాని కంటె ఎక్కువ క్రియాశీలకము మరియు కళాత్మకమై ఉంది. ఆయన పద్యరచన పండితుడు. యెషయా గ్రంథము అసలు పద్యకావ్యముగా వ్రాయబడిందా లేక యెషయ దీనిని అలా మరచాడా అని ఆశ్చర్యపడ తప్పుదు. యెహోవా యొక్క బయలుపాట్లన్ని కళాత్మక పద్యకావ్యములో వ్రాయబడలేదు కనుక ఇది యెషయా యొక్క నైపుణ్యమై ఉంది. యెషయా ఎన్నుకొన్న అనేక పదాలు ఒక నిఘంటువు అర్థాలకంటె ఎక్కువగా పదవిన్యాసములుగా ఉన్నాయి. అరుదైన పదాలు ఉపయోగింపబడ్డాయి, ఇవి మామూలు పదాల అర్థాల కంటె ప్రత్యేక అర్థాలను కలిగి ఉన్నాయి. ఇక్కడే ఆధునిక విశ్లేషకులను అయోమయ స్థితిలో పడవేస్తున్నది!

▣ **“ఆనందపురము”** 24:10 నోట్ చూడుము మరియు 26వ. అధ్యాయ పరిచయము 26, D లోని చార్టు చూడుము. దేవుడు ‘‘అన్య ప్రజలను’’ ఆకర్షించడానికి నిబంధన ప్రజలను ప్రత్యేకముగా ఆశీర్వదించాలని ఆశిస్తున్నాడు కాని ఇశ్రాయేలు మరియు యూదా తిరుగుబాటు వలన, విస్తారత మరియు సమాధానానికి బదులు ముళ్ళు మరియు గచ్చెపొదలు వచ్చాయి (చూ. 5:6; 7:23-25; 9:18; 10:17; 27:4; ఆది. 3:18).

**32:14** ఈ వచనము యెరూషలేము యొక్క నాశనాన్ని వివరిస్తున్నది (చూ. 6:11; 64:10), సహజంగా దాని విమోచన కొరకు చేసే యెషయాకు ఇది ఒక అసహజమైన అంశము (చూ. 1:8-9; 8:8; 29:1-8; 37:36-37). యెషయా యెహోవా సన్నిధి అక్కడున్నందున (అది.,

దేవాలయము) యెరూషలేము యొక్క పవిత్రతను గట్టిగా చెప్పాడు, అయితే తరువాత వచ్చిన యిర్మీయా యెహోవా తన నిబంధన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల స్వభావాన్ని దృష్టించి ఈ సిద్ధాంతపరమైన అంశాన్ని జతచేశాడు (ద్వితీయోపదేశకాండము 27-28). యెషయా దేవుని వాక్యాన్ని నమ్మాడు, అయితే దేవుని వాగ్దానాలు తగిన మానవ విశ్వాసము మరియు విధేయతల ద్వారా ఒకటి కావాలి. నిబంధన రెండు మార్గాల వీధి!

నాశనము ఎలా రూపొందించబడిందో గమనించండి.

1. అంతఃపురము నిషేధింపబడింది (అది., దావీదు వంశము త్రోసిపుచ్చబడింది)
2. జనాభాగల పట్టణము విడువబడింది (అది., అబ్రహాము వంశము త్రోసిపుచ్చబడింది)
3. NASB, ''కొండ''
   NJB, ''Ophel'' (BDB 779), పురాతన యెరూషలేము యొక్క ఆగ్నేయ శిఖరం యొక్క ఒక భాగము (లేక పట్టణమంతటికి కొరకు ఒక సాదృశ్యము, ''సీయోను'' వలె). ఇది 2 దిన. 27:3; 33:14; నెహ. 3:26-27; 11:21 లలో చెప్పబడింది.
4. #3 ''పారావాడు నిలుచు స్థలమునకు సమానముగా ఉంది; రెండు కూడా యెరూషలేము యొక్క కోటప్రకారాలు నాశనము చేయబడడాన్ని గురించి తెలుపుతున్నాయి.
5. అడవి గాడిదలకు ఆనందము
6. గొఱ్ఱెలమందలకు పచ్చిక మైదానాలు, రెండూ #5 మరియు #6 కేవలము జంతువు మాత్రమే నివసింపగల నిర్మానుష్య మరియు పాడైన పట్టణాన్ని తెలియజేస్తున్నాయి (చూ. 13:21; 34:13)

ఇక్కడ రెండు సమాంతర క్రియాపదాలు ఉన్నాయి.

1. నిషేదింపబడిన, BDB 643, KB 695, *Pual* సంపూర్ణము, *Pual* ఇక్కడ మాత్రమే ఉంది
2. విడిచిపెట్టుట, BDB 736, KB 806, *Qal* సకర్మము (లేక *Pual*) సంపూర్ణము, చూ. యిర్మీయా. 49:25

▣

**NASB** **''గుహలు''**

**NKJV** **''మృగనివాసము''**

**NRSV** **''బిలము''**

**NJB** **''ఉంచుటకు''**

ఈ పదము (BDB 792)నకు అర్థము ''గుహ'' అయితే ఇక్కడ ఇది, ''ఒక జంతువు యొక్క దాగే స్థలము'' గా ఉంది. యెషయా ఈ పదాన్ని ఎన్నుకోడానికి దీని శబ్దము ఈ కింది వాటికి సమానముగా ఉన్నందుకు కాబోలు

1. ''సమాధి'' (అరబికు మూలపదము), עדר (మరణము మరియు నాశనము యొక్క సందర్భము)
2. ''ఒకడు తన్నుతాను కట్టుకొనుట,'' עדר, 11వ. వచనములో ఉపయోగించిన అరుదైన పదము
3. ''బీడుభూమి'', ערעם అరాబియ మూలము నుండి వచ్చింది (NIDOTTE, వా. 2, పే. 1034)

▣ **''ఎల్లకాలము''** ఇది హెబ్రీ పదము *'olam* కు సంబంధించిన ప్రయోగము. ఈ పదానికి ఎక్కువ భాషాంతర ఉపయోగము కలదు మరియు సందర్భానుసారము దీనిని విశ్లేషించాలి.

**ప్రత్యేక అంశము: నిరంతరము ('*OLAM*) (Special Topic: Forever ('OLAM))**

**ప్రత్యేక అంశము: నిరంతరము (‘*OLAM*)**

హెబ్రీ పదము *'olam*, עולם (BDB 761, KB 798) యొక్క శబ్దార్ధము ఏమిటో సరిగా తెలియదు (NIDOTTE, వా. 3, పే. 345). ఇది అనేక భావాలతో ఉపయోగింపబడింది (సహజంగా సందర్భాన్నిబట్టి అర్థం నిర్ణయించబడుతుంది). కింది ఇవ్వబడినవి కేవలం ఎన్నుకొన్న కొన్ని మాత్రమే.

1. ప్రాచీన అంశాలు
   a. ప్రజలు, ఆకా. 6:4; 1 సమూ. 27:8; యిర్మీయా 5:15; 28:8
   b. స్థలాలు, యెషయా 58:12; 61:4
   c. దేవుడు, కీర్త. 93:2; సామె. 8:23; యెషయా 63:16
   d. వస్తువులు, ఆకా. 49:26; యోబు 22:15; కీర్త. 24:7,9; యెషయా 46:9
   e. కాలము, ద్వితీ. 32:7; యెషయా 51:9; 63:9,11
2. భౌష్యత్తు కాలము
   a. ఒకని యొక్క జీవితము, నిర్గ. 15:17; 1 సమూ. 1:22; 27:12
   b. ఒక రాజు గౌరవార్ధము చేసే అతిశయోక్తి, 1 రాజులు 1:31; కీర్త. 61:7; నెహెమ్యా 2:3
   c. నిరంతరమైన ఉనికి
      (1) కీర్త. 78:69; 104:5; ప్రసంగి 1:4
      (2) పరలోకము, కీర్త. 148:5
   d. దేవుని ఉనికి
      (1) ఆకా. 21:33
      (2) నిర్గ. 15:18
      (3) ద్వితీ. 32:40
      (4) కీర్త. 93:2
      (5) యెషయా 40:28
      (6) యిర్మీయా 10:10
      (7) దాని. 12:7
   e. నిబంధన
      (1) ఆకా. 9:12,16; 17:7,13,19
      (2) నిర్గ. 24:8
      (3) లేవీ. 24:8
      (4) సంఖ్యా. 18:19
      (5) 2 సమూ. 23:5
      (6) కీర్త. 105:10
      (7) యెషయా 24:5; 55:3; 61:8
      (8) యిర్మీయా 32:40; 50:5

f. దావీదుతో ప్రత్యేక నిబంధన

(1) 2 సమూ. 7:13,16,25,29; 22:51; 23:5

(2) 1 రాజులు 2:33,45; 9:5

(3) 2 దిన. 13:5

(4) కీర్త. 18:50; 89:4,28,36,37

(5) యెషయా 9:7; 55:3

g. దేవుని యొక్క మెస్సయ

(1) కీర్త. 45:2; 72:17; 89:35-35; 110:4

(2) యెషయా 9:6

h. దేవుని ధర్మవిధులు

(1) నిర్గ. 29:28; 30:21

(2) లేవీ. 6:18,22; 7:34; 10:15; 24:9

(3) సంఖ్యా. 18:8,11,19

(4) కీర్త. 119:89,160

i. దేవుని వాగ్దానాలు

(1) 2 సమూ. 7:13,16,25; 22:51

(2) 1 రాజులు 9:5

(3) కీర్త. 18:50

(4) యెషయా 40:8

j. అబ్రహాము సంతానము మరియు వాగ్దన దేశము

(1) ఆకా. 13:15; 17:19; 48:4

(2) నిర్గ. 32:13

(3) 1 దిన. 16:17

k. నిబంధన విందులు

(1) నిర్గ. 12:14,17,24

(2) లేవీ. 23:14,21,41

(3) సంఖ్యా. 10:8

l. నిత్యత్వము, నిరంతరము

(1) 1 రాజులు 8:13

(2) కీర్త. 61:7-8; 77:8; 90:2; 103:17; 145:13

(3) యెషయా 26:4; 45:17

(4) దాని. 9:24

m. విశ్వాసులను నిరంతరము చేయమని కీర్తనలు ఏమి చెపుతున్నాయి

(1) కృతజ్ఞతలను సమర్పించుట, కీర్త. 30:12; 79:13

(2) తన సన్నిధిలో లోబడి ఉండుట, కీర్త. 41:12; 61:4,7

(3) ఆయన కనికరాలలో నమ్మిక ఉంచుట, కీర్త. 52:8

(4) దేవుని స్తుతించుట, కీర్త. 52:9

(5) స్తుతి పాడుట, కీర్త. 61:8; 89:1

(6) తన న్యాయాన్ని ప్రకటించుట, కీర్త. 75:7-9

(7) ఆయన నామాన్ని మహిమపరచుట, కీర్త. 86:12; 145:2

(8) ఆయన నామమును స్తుతించుట, కీర్త. 145:1

n. క్రొత్త యుగమును గురించి తెలపడానికి యెషయాలో ఉపయోగింపబడింది

(1) నిత్య నిబంధన, యెషయా 24:5; 55:3; 61:8

(2) నిత్యదుర్గము అయిన యెహోవా, యెషయా 26:4

(3) నిత్యానందము, యెషయా 35:10; 51:11; 61:7

(4) నిత్యదేవుడు, యెషయా 40:28

(5) నిత్యరక్షణ, యెషయా 45:17

(6) నిత్యకృప (Hesed), యెషయా 54:8

(7) నిత్యగుర్తు, యెషయా 55:13

(8) నిత్యనామము, యెషయా 56:5; 63:12,16

(9) నిత్యాకాంతి, యెషయా 60:19,20

దుష్టుల కొరకు నిత్య శిక్ష అనే వ్యతిరేక-నుడివి యెషయా 33:14 లో కనుగొనగలము, ''నిత్యాగ్ని''. దేవుని కోపాన్ని తెలియజేయడానికి యెషయా తరచూ ''అగ్ని'' ను ఉపయోగించాడు (చూ. యెషయా 9:18,19; 10:16; 47:14) కాని కేవలము యెషయా 33:14లో మాత్రమే ఇది ''నిత్యము'' వలె ఉపయోగింపబడింది.

3. కాలము ముందు మరియు వెనుక (''నిత్యత్వము నుండి నిత్యత్వము వరకు'')

a. కీర్త. 41:13 (ప్రభువుకు స్తోత్రములు''

b. కీర్త. 90:2 (దేవుడు తనకు తానే)

c. కీర్త. 103:17 (ప్రభువు యొక్క కృపాకనికరాలు)

గుర్తుంచుకోండి, సందర్భము పదము యొక్క విస్తృత అర్థాన్ని నిర్ణయిస్తుంది. నిత్యనిబంధనలు మరియు వాగ్దానాలు షరతులతో కూడుకొనినవి (అది., యిర్మీయా 7, ప్రత్యేక అంశము: నిబంధన చూడుము). నీ ఆధునిక కాలముయొక్క కోణాన్ని మరియు ఈ ధారావాహిక ప్రతి పా.ని. పద వినియోగము లోనికి ఈ క్రొ.ని. క్రమ సిద్ధాంతాన్ని చదివేటప్పుటు జాగ్రత్త వహించు. పా.ని. వాగ్దానాలను క్రొ.ని. విశ్వవ్యాప్తకము చేస్తున్నది (ప్రత్యేక అంశము: భౌష్యత్తును గురించి పాతనిబంధన ప్రవచనాలు వర్సెస్ క్రొత్త నిబంధన ప్రవచనాలు చూడుము).

Copyright © 2014 Bible Lessons International

**32:15-20** ఈ చరణము ఒక క్రొత్త దినము, యెరూషలేము కొరకు ఒక నీతి దినాన్ని సూచిస్తున్నది.

1. దేవుని నుండి ఆత్మ పోయబడింది. పా.ని. లో యెహోవాకు మరియు ''ఆత్మ''కు మధ్య ఉన్న ఖచ్చితమైన సంబంధాన్ని క్రొ.ని. యొక్క వ్యక్తిగత బయలుపాటుతో చెప్పడం కష్టము. ఆత్మ సహజంగా సృష్టితో కలిసి ఉంటుంది (ఆది. 1:2; యోబు 26:13; కీర్త. 104:29-30; 147:14-18). క్రొత్త సృష్టితో! మీ కోసం ఈ వచనములో ''ఆత్మ యొక్క మూర్తిమంతము'' మీద నా క్రొ.ని. ప్రత్యేక అంశమును జతచేస్తున్నాను.

[**ప్రత్యేక అంశము: పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమంతము** (Special Topic: THE PERSONHOOD OF THE SPIRIT )]()

**ప్రత్యేక అంశము: పరిశుద్ధాత్మ యొక్క మూర్తిమంతము**

పా.ని.లో ''దేవుని యొక్క ఆత్మ'' (అంటే., *ruach*) యెహోవా ఉద్దేశ్యాన్ని నెరవేర్చే ఒక శక్తియై యుంది. అది ఒక వ్యక్తి అని చెప్పడానికి ఆధారము లేదు (అది., పా.ని. ఏక దేవత్వము, ప్రత్యేక అంశము: ఏకదేవత్వము చూడుము). అయితే, క్రొ.ని.లో ఆత్మ యొక్క పూర్తి వ్యక్తిత్వము మరియు లక్షణాలు వ్రాయబడి ఉన్నాయి:

1. ఆయన దూషణకు గురి కాగలడు (చూ. మత్తయి 12:31; మార్కు 3:29)
2. ఆయన బోధిస్తాడు (చూ. లూకా 12:12; యోహాను 14:26)
3. ఆయన సాక్ష్యమై ఉంటాడు (చూ. యోహాను 15:26)
4. ఆయన ఒప్పుకొనేటట్లు చేస్తాడు, నడిపిస్తాడు (చూ. 16:7-15)
5. ఆయన ''ఎవరు'' అని పిలువ బడ్డాడు (అది., hos, చూ. ఎఫెసీ. 1:14)
6. ఆయన దుఃఖపరచ బడుతాడు (చూ. ఎఫెసీ. 4:30)
7. ఆయన ఆర్పబడుతాడు (చూ. I థెస్స. 5:19)
8. ఆయన ఆటంపకపరచబడుతాడు (చూ. అ.కా. 7:51)
9. ఆయన విశ్వాసుల కొరకు వాదిస్తాడు (చూ. యోహాను 14:26; 15:26; 16:7)
10. ఆయన కుమారుని మహిమపరచుతాడు (చూ. యోహాను 16:14)

త్రియేకత్వమును గురించిన వాక్యాలు (ఇక్కడ అనేక మందిలో ముగ్గురు; ప్రత్యేక అంశము: త్రియేకత్వము చూడుము) కూడా ముగ్గరి వ్యక్తులను గురించి మాట్లాడుతున్నాయి.

1. మత్తయి 28:19
2. 2 కొరింథీ. 13:14
3. 1 పేతురు 1:2

గ్రీకు పదము ''ఆత్మ'' (*pneuma*) నపుంసకలింగమైనప్పటికి, ఆత్మను సూచించేటప్పుడు, క్రొ.ని. తరచూ పుంలింగ ప్రద్శక విశ్లేషణమును ఉపయోగించింది (చూ. యోహాను 16:8,13-14).

మానవ చర్యలకు ఆత్మ జత చేయబడింది.

1. అ.కా. 15:28
2. రోమా 8:26
3. 1 కొరింథీ. 12:11
4. ఎఫెసీ. 4:30

అపొస్తుల కార్యముల ఆరంభములో ఆత్మయొక్క పాత్ర తెలియపరచబడింది (యోహాను సువార్తలోవలె). పెంతుకోస్తు పండుగ దినాన్నే ఆత్మ పని ప్రారంభము కాలేదు కాని ఇది ఒక క్రొత్త అధ్యాయానికి ప్రారంభము. యేసుకు పరిశుద్ధాత్మ ఎప్పుడూ ఉండేది. ఆయన బాప్తిస్మము పరిశుద్ధాత్మ పనికి ప్రాంరంభము కాదు కాని, ఇది ఒక క్రొత్త అధ్యాయము. ప్రభావము గలిగిన సువార్త పరిచర్యచేయడానికి లూకా సంఘాలను సిద్ధపరిచాడు. ఇప్పటికి యేసే గురి. ఆత్మ ప్రభావంతంగా ఉన్నదంటే, అది త్రండి ప్రేమ, క్షమాపణ మరియు మనుష్యులను తన స్వరూపానికి సమన్వయ పరచుకొనడమె గురి (ప్రత్యేక అంశము: యెహోవా యొక్క నిత్య విమోచన ప్రణాళిక చూడుము)!

Copyright © 2014 [Bible Lessons International]()

2. ఎడారి ఒక సారవంతమైన భూమిగా . . .ఒక అరణ్యముగా మారింది, 15వ. వచనము. ఇది 12:13 వచనాలకు విరుద్ధము. ఇదే సాదృశ్యము యొక్క సారవంతమును 29:17 లో చూడుము.
3. నీతి. . .న్యాయముల నివాసము, 16వ. వచనము
4. సమాధానము, నెమ్మది, మరియు నిరంతరము ధైర్యము, 17వ. వచనము. దీని అర్థము దాడులు లేవు (చూ. 18వ. వచనము)
5. 19వ. వచనము బహుశా అష్షూరు యొక్క విధ్వంశాన్ని సూచించవచ్చు.
6. 20వ. వచనము మరొక ఆశీర్వాదము, అయితే ఇది కొంత అస్పష్టముగా ఉంది.

**35:15**
**NASB, NKJV,**
**NIV** **"పైనుండి ఆత్మ మన మీద కుమ్మరింపబడువరకు"**
**NRSV, JPSOA** **"ఒక ఆత్మ పైనుండి మన మీద కుమ్మరింపబడువరకు"**
**TEV** **"దేవుడు తన ఆత్మను పంపుతాడు"**
**NJB** **"పైనుండి ఆత్మ మనమీద కుమ్మరింపబడువరకు"**
**REB** **"ఆత్మ పైనుండి మన మీద విస్తారముగా ఉండువరకు"**

హెబ్రీ వాక్యానికి ఉపపదము, సర్వనామము లేక వివరణాత్మక వచనము లేదు (అది., 11:2 లోని ''ప్రభువు యొక్క,'' లేక 44:3; 59:21; యూవేలు 2:28 లోని ''నా యొక్క'') నామవాచకము ''ఆత్మ'' (BDB 924) తో జతచేయబడింది. ఇది ఎవరిని సూచిస్తున్నది అనేది ప్రశ్నగా ఉంది.

1. క్రొత్తయుగము యొక్క ఆత్మ
2. పరిశుద్ధాత్మ
3. దేవుని నుండి వచ్చిన పశ్చాత్తాపము మరియు నమ్మకము యొక్క ఆత్మ

ఈ సందర్భములో ఇది ఒక సమూలమైన విరామం. దేవుని యొక్క ఆత్మను గురించి మాట్లాడే ఇలాంటి వాక్యాలు యెషయా. 44:3; యెహె. 39:29; యూవేలు 2:28-29; జకర్యా. 12:10; అ.కా. 2:1-21. ఇదే క్రియ యెషయా 53:12 లో మెస్సయ యొక్క బలియాగ భావముతో ఉపయోగింపబడింది. ఆత్మ ప్రత్యక్షత వలన కలిగే వరుస ఏడు ఆశీర్వాదాలు ఇక్కడ ఉన్నాయి: (1) ఫలదీకరణ, 92) న్యాయము, (3) నీతి, (4) సమాధానం, (5) నెమ్మది, (6) ధైర్యము, మరియు (7) భద్రత నివాసము.

▣ **"పై నుండి"** ఇది ''పరలోకానికి'' ఒక భాషీయము, ఇది యెహోవా నివాసస్థలముగా ఉంది (చూ. యోబు 16:19; 31:2; Isa. 33:5).

**32:16 "న్యాయము. . .నీతి"** పా.ని. లో ఇవి సహజంగా వచ్చే జంటపదాలు (చూ. 2 సమూ. 8:15; 1 రాజులు 10:9; 1 దిన. 18:14; 2 దిన. 9:8; కీర్త. 99:4; యెషయా 9:7; 32:16; 33:5; 59:14; యిర్మీయా 4:2; 9:24; 22:3,15; 23:5; 33:15; యెహె. 18:5,19, 21,27; 33:14,16,19; 45:9; ఆమోసు 5:7,24). అవి ఏ సమాజంలో అయితే నిబంధన ప్రజలందరూ గౌరవింపబడుతారో, సమానంగా చూడబడుతారో ఆ సమాజాన్ని గురించి తెలుపుతున్నాయి.

**32:17 "సమాధానము"** కింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: సమాధానము (షాలేము) (**Special Topic: Peace)

**ప్రత్యేక అంశము: సమాధానము (షాలోము)**

ఈ హీబ్రూ పదము *shalom* (BDB 1022, KB 1532)నకు సెమెటిక్ తో సంబంధము కలిగి ఉంది.

A. అకాడియన్

1. హానికలిగించకుండా
2. చక్కగా ఉండడము
3. మంచి స్థితిలో ఉండడము

B. యుగారిటిక్ (కనానీయులు)

1. హాని కలిగించకుడా
2. ఆనంద స్థితిలో ఉండడము

C. ఆరాబిక్

1. ఆరోగ్యముగా ఉండడము
2. ఆనంద స్థితిలో ఉండడము

D. ఆరామియ

1. సంపూర్ణముగా ఉండడము
2. ముగింపులో ఉండడము/పూర్తి కావించడము
3. ఒక సమాధాన ముగింపు
4. హానిలేకుండా ఉండడము

E. హీబ్రూ సహజార్ధము

1. సంపూర్ణత
2. దారుఢ్యము
3. సంక్షేమము
4. సమాధానము

ఇప్పుడు *shalom* అనే పదము ఒక హీబ్రూ శుభాకాంక్ష లేక వీడ్కోలు చెప్పే పదము. ఇప్పటికీ ఇది ఒక చెడు లేకుండా మంచి ఉండే ఒక భావాన్ని తెలుపుతున్నది (అది., జీవితముతో సంతృప్తి). మానసిక భద్రత మరియు సంతృప్తిని ఇది తెలియజేస్తున్నది. ''నిబంధన యొక్క సమాధానము'' గురించి పా.ని. ఎలా మాట్లాడుతున్నదో గమనించండి (చూ. సంఖ్యా. 25:12; యెహె. 34:25; 37:26; అలాగే ఆకా. 26:29,31; యెహో. 9:15 లను కూడా గమనించండి). ఇది ఓపికతో కొనసాగించాలి (కీర్త. 34:14; రోమా. 14:19). AB, వా. 5, పే. 206 ''సమాధానము,'' ''సత్యము'', మరియు న్యాయము హెబ్రీ అంశాల సమాంతరాలు (చూ. జకర్యా 8:16-19). యెహోవా ''సమాధానానికి ప్రభువు'' (చూ. న్యాయా. 6:24; రోమా 16:20; 2 కొరింథీ. 13:11; ఫిలిప్పీ. 4:9; 1 థెస్స. 5:23). మెస్సయ ''సమాధానకర్త'' అని పిలువబడతాడు (చూ. యెషయా 9:5). మానవ అనుభవములో సమాధానము, సత్యము మరియు న్యాయము వాస్తవమైనప్పుడు అది క్రొత్త దినము (చూ. యెషయా 60:17; 66:12,22). ఆది. 1:31 యొక్క ''చాలామంచిది'' మళ్ళీ వీలవుతుంది, అవును, ఒక వాగ్దానము (అది., ''ఒక క్రొత్త ఆకాశము మరియు ఒక క్రొత్త భూమి'').

Copyright © 2014 Bible Lessons International

▣ **''నమ్మకము మరియు నిబ్బరము''** ఈ రెండు పదములు (BDB 1052 మరియు BDB 105) 30:15 లో కూడా ఉన్నాయి, ఇవి క్రొత్త యుగము యొక్క న్యాయము, నీతి మరియు సమాధానాలను సూచిస్తున్నాయి (చూ. 1,16 వచనాలు)

**32:19** ఇది చాలా కష్టమైన వచనము, అసందర్భంగా చెప్పబడింది. బహుశా ఇది అష్షూరును సూచించవచ్చు. ''అరణ్యము'' అనే పదము 10:18-19,33,34 లలో అష్షూరుకు ఉపయోగింపబడింది. ''పట్టణము'' అనే పదము 24:10; 25:2,3; 26:5 లలో అష్షూరుకు ఉపయోగింపబడింది.

▣

| | |
|---|---|
| **NASB** | **''వడగండ్లు వచ్చును''** |
| **NKJV** | **''వడగండ్లు పడినను''** |
| **NRSV** | **''పూర్తిగా కనిపించకుండా పోవును''** |
| **TEV** | **''(అయితే వడగండ్లు పడును. . .)''** |
| **NJB** | **''పూర్తిగా నాశనమైనట్లు''** |
| **LXX** | **''ఒకవేళ వడగండ్లు పడినట్లైతే''** |
| **Peshitta** | **''వడగండ్లు క్రిందికి వచ్చును''** |
| **REB** | **''ఏటవాలులో చల్లగా ఉండును''** |
| **JPSOA** | **''ఇంకిపోయి లేకుండా పోవును''** |

ప్రాచీన భాషాంతరాలు MT యొక్క ברדו (తెలియని పద నిర్మాణము) ברד వలె, BDB 135, ''వడగండ్లు'', చూ. 28:2,17 లోని నామవాచకము చూడుము.

REB దీనిని అరాబికు అర్థము ''చల్లబడడము'' (BDB 135) అనే మూలపదము నుండి ఇది వచ్చినట్లు చూస్తున్నది.

NJB మరియు JPSOA లు MT యొక్క మొదటి రెండు పదాలను ఇదే క్రియాపదము ירד, నుండి వచ్చినట్లు పరిగణిస్తున్నాయి.

1. *Qal* సంపూర్ణము
2. *Qal* భావరూపక అప్రత్యక్షభుక్తము

పూర్తి మరియు తుదముట్టకు నాశనాన్ని తెలియజేస్తున్నాయి (''పతనము'').

**32:20** ఈ వచనము కూడా సందర్భాన్ని సరిపోవడం కష్టంగా ఉంది. ఏది ఏమైనా, దేవుని ఆశీర్వాదాల దినములలో పంటలు అధికంగా పండి, పశువులు స్వేచ్ఛగా తిరుగాడుతు, పంటలను ఏమాత్రము పాడు చేయకుండా మేస్తుండేవి అనే భావమే సర్వసమ్మతంగా ఉంది.

# యెషయా 33

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| దేవుని యొక్క తీర్పు | తీవ్రమైన వ్యాకులత యొక్క ప్రార్థన | ఒక ప్రవచనపరమైన జపము | సహాయము కొరకు ప్రార్థన | ఎదురుచూచిన విడుదల |
| 33:1-12 (1-12) | 33:1-4<br>(1)<br>(2-4) | 33:1-24<br>(1)<br>(2-6) | 33:1 | 33:1-16<br>(1-5) |
| | | | 33:2-4 | |
| | 33:5-9<br>(5-6) | | 33:5-6 | |
| | | | | (6) |
| | (7-9) | (7-12) | 33:7-9 | (7-16) |
| | రాబోతున్న సీయోను మీద తీర్పు | | తన విరోధులను యెహోవా హెచ్చరించుట | |
| | 33:10-13<br>(10-13) | | 33:10-13 | |
| 33:13-16<br>(13-16) | | (13-16) | | |
| | 33:14-16<br>(14-16) | | 33:14-16 | |
| | మహనీయమైన రాజు యొక్క దేశము | | మహిమాన్వితమైన భౌష్యత్తు | యెరూషలేముకు తిరిగి వచ్చుట |
| 33:17-24 (17-24) | 33:17-24 (17-19<br>(20-23a) | (17-22) | 33:17-24 | 33:17-24 (17-20) |
| | | | | (23-24) |
| | | (23a) | | |
| | (23b-24) | (23b-24) | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. ఈ అధ్యాయంలో పేరాగ్రాఫులు గజిబిజిగా ఉన్నాయి (ఎందుకంటే ఈ పద్యాల మిశ్రమ వైఖిరి అలాగుంది). చాలా గుంపులు చెప్పబడ్డాయి
    1. అష్షూరీయులు, 1 వ. వచనము
    2. నిబంధన ప్రజలు, 2వ. వచనము
    3. వీధులలో రోదించే శూరులు, 7వ. వచనము
    4. ఏడ్చు చున్న సమాధాన రాయబారులు, 7వ. వచనము
    5. త్రోవన నడుచువారు, 8వ. వచనము
    6. ప్రజలు, 12వ. వచనము
    7. దూరస్థులు, 13వ. వచనము
    8. సమీపస్థులు, 13వ. వచనము
    9. సీయోను లోని పాపులు, 14వ. వచనము
    10. నీతిని అనుసరించి నడుచువారు, 15వ. వచనము
    11. ఆయన. . .అతను, 16వ. వచనము
    12. నీ హృదయము, 18-20 వచనాలు
    13. నీ ఉపకరణములు, 23వ. వచనము
    14. నివసించు జనులు, 24వ. వచనము

    ఈ సమూహాల గుంపులు ఒక్కొక్కటి దేనికి సంబంధించినవో చెప్పడం కష్టం.

B. ఈ అధ్యాయంలో దేవుని యొక్క ఎన్న పేర్లు/బిరుదులు మరియు లక్షనాలు ప్రస్తావించబడ్డాయో గమనించండి.
    1. యెహోవా, 2వ. వచనము
    2. యెహోవా ఘనతనొంది ఉన్నాడు, 5,10 వచనాలు
    3. ఆయన స్థిరముగా ఉండును (అ. అర్థము, ''విశ్వసనీయత''), 6వ. వచనము
    4. రక్షణ బాహుళ్యమును బుద్ధి మరియు జ్ఞానముల సమృద్ధి, 6వ. వచనము
    5. యెహోవా యొక్క భయము, 6వ. వచనము
    6. అలంకరింపబడిన రాజు, 17వ. వచనము
    7. ప్రభావము గల వాడు, 21వ. వచనము
    8. అనేకము, ''యెహోవా. . .ఉన్నాడు,'' 22వ. వచనము

C. ఈ అధ్యాయం తరువాత యెషయా మొదటి భాగము ముగించబడినట్లు ఉంది, ఎందుకంటే DSS చేతివ్రాత చుట్టలలో ఈ అధ్యాయం తరువాత రెంటింపు స్థలము ఇవ్వబడండి కాని 39వ. అధ్యాయం తరువాత కాదు.

D. పద్యము యొక్క క్రమము/ఏర్పాటుకు ''వీలగు'' రూపురేఖ

1. యూదాను శిక్షిండానికి ఉపయోగించుకొన్న అష్షూరుకు దేవుడు తీర్పు ఇచ్చుట, 1వ. వచనము
2. యూదా సహాయము కొరకు ప్రార్థించుట, 2వ. వచనము
3. దేవుని సమాధానము, 3-6, 10:12 వచనాలు
4. యూదా యొక్క ప్రస్తుత పరిస్థితి, 7-9 వచనాలు
5. దైవభక్తిగల జనులు వదిలివేయబడుట, 13-16 వచనాలు
6. అష్షూరీయుల పునర్విమర్శ కాలము, 17-20 వచనాలు
7. నీతిమంతుడైన రాజు యొక్క పరిపాలన, 21:24 వచనాలు

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 33:1-12**

[1]దోచుకొనబడక పోయినను దోచుకొనుచుండు నీకు శ్రమ
నిన్నెవరు వంచింపక పోయినను వంచించుచుండు నీకు శ్రమ
నీవు దోచుకొనుట మానిన తరువాత నీవు దోచుకొన బడెదవు
నీవు వంచించుట ముగించిన తరువాత జనులు నిన్ను వంచించెదరు.
[2]యెహోవా, నీకొరకు కనిపెట్టుచున్నాము మాయందు కరుణించుము
ఉదయకాలమున వారికి బాహువుగాను
ఆపత్కాలమున మాకు రక్షణాధారముగాను ఉండుము.
[3]మహాఘోషణ విని జనములు పారిపోవును
నీవు లేచుటతోనే అన్యజనులు చెదరిపోవుదురు.
[4]చీడపురుగులు కొట్టివేయునట్లు మీ సొమ్ము దోచ బడును
మిడతలు ఎగిరిపడునట్లు శత్రువులు దానిమీద పడుదురు
[5]యెహోవా మహా ఘనత నొందియున్నాడు
ఆయన ఉన్నతస్థలమున నివసించుచు
న్యాయముతోను నీతితోను సీయోనును నింపెను.
[6]నీకాలములో నియమింపబడినది స్థిరముగా నుండును
రక్షణ బాహుళ్యమును బుద్ధిజ్ఞానముల సమృద్ధియు కలుగును
యెహోవా భయము వారికి ఐశ్వర్యము.
[7]వారి శూరులు బయట రోదనము చేయుచున్నారు
సమాధాన రాయబారులు ఘోరముగా ఏడ్చు చున్నారు.
[8]రాజమార్గములు పాడైపోయెను త్రోవను నడచువారు లేకపోయిరి
అష్షూరు నిబంధన మీరెను పట్టణములను అవమాన పరచెను
నరులను తృణీకరించెను.
[9]దేశము దుఃఖించి క్షీణించుచున్నది
లెబానోను సిగ్గుపడి వాడిపోవుచున్నది

**షారోను ఎడారి ఆయెను**

**బాషానును కర్మెలును తమ చెట్ల ఆకులను రాల్చుకొను చున్నవి.**

**[10]యెహోవా ఇట్లనుకొనుచున్నాడు**

**ఇప్పుడే లేచెదను ఇప్పుడే నన్ను గొప్పచేసికొనెదను.**

**ఇప్పుడే నాకు ఘనత తెచ్చుకొనెదను.**

**[11]మీరు పొట్టును గర్భము ధరించి కొయ్యకాలును కందురు.**

**మీ ఊపిరియే అగ్నియైనట్టు మిమ్మును దహించి వేయు చున్నది.**

**[12]జనములు కాలుచున్న సున్నపుబట్టీలవలెను**

**నరకబడి అగ్నిలో కాల్చబడిన ముళ్లవలెను అగును.**

**33:1 "శ్రమ"** 28-33 అధ్యాయాలు ''పతన భాగము'' అని తరచూ పిలవబడుతున్న భాగాన్ని రూపొందిస్తున్నాయి ఎందుకంటే వీటిలో మళ్ళ మళ్ళీ ''శ్రమ'' అనే పదము ఉపయోగింపబడింది (చూ. 28:1; 29:1,15; 30:1; 31:1; 33:1). 5:8 లో ''శ్రమ'' మీద ఇవ్వబడిన నోట్ చూడుము.

▣ **"దోచుకొనుచుండు నీవు"** 21వ. వచనము టిగ్రీసు మరియు ఎఫ్రాటీసు నదుల ఒడ్డుల మీద ఉన్న పట్టణాలను సూచిస్తున్నప్పటిక, 1వ. వచనము అష్షూరును గురించి 3,4,7-9,11-12,17-19,23 వచనాలలో మాట్లాడినట్లు మట్లాడుతున్నది. ఈ అధ్యాయం యెషయా యొక్క ఒక సహజమైన సూత్రాన్ని అనుసరిస్తున్నది.

1. దేవుని ప్రజల యొక్క ప్రస్తుత తిరుగబడే స్వభావము
2. పరదేశ శక్తుల ద్వారా దేవుని తీర్పు
3. ఈ పరదేశ శక్తుల మీద దేవుని యొక్క తీర్పు (ఇక్కడ అష్షూరు)
4. ఒక నీతిమంతుడైన రాజు ద్వారా భౌష్యత్తులో తన ప్రజల యొక్క ఆనందకరమైన స్థితి (చూ. 32:1)

''నాశనము'' (BDB 994, KB 1418 రెండుసార్లు, *Qal* సకర్మక అసమాపక క్రియ, వ్యతిరేక *Qal* సకర్మక అసమాపక క్రియ) మరియు ''విశ్వాసఘాతుకం'' (అ. అర్థము ''స్వార్థపూరిత ప్రవర్తన,'' BDB 93, KB 108 రెండుసార్లు, వ్యతిరేక *Qal* సకర్మక అసమాపక క్రియ) రెండు కూడా 21:2 లో పాత బబులోను యొక్క పతనము గురించి ఉపయోగించబడ్డాయి కూడా. సిద్ధాంతపరమైన భావంలో యెషయా యొక్క అస్పష్టతా విధానం ఉద్దేశపూరితమైనదే. ఆయన బుద్ధిపూర్వకంగానే ఇశ్రాయేలు/యూదా యొక్క గుర్తింపును దురాక్రమణాదారులకు సందేహాస్పదంగా ఉండాడు, కాబట్టి తన పద్యాలు ''బహుళ-నెరవేర్పు'' ప్రవచనాలుగా పనిచేయగలవు. శత్రువులు యెహోవా యొక్క చేతినుండి మరియు ఆయన ఉద్దేశము మేరము వస్తారు పోతారు అయితే యెహోవా స్వయాన యెహోవా మరియు ఆయన నిత్య విమోచన ఉద్దేశాల కొరకు ఉపయోగించుకొంటున్న అబ్రహాము వంశము అలా వచ్చి పోదు, ఇది స్థిరం.

**32:2** యూదా యొక్క ప్రార్థనలోని అంశాలు పట్టిక చేయబడ్డాయి

1. **మాయందు కరుణించుము,** BDB 335, KB 334, *Qal* ప్రార్థనార్థకము, చూ. 30:18,19
2. నీకొరకు కనిపెట్టుచున్నాము, BDB 875 I, KB 1082, *Piel* సంపూర్ణము, చూ. 8:17; 25:9; 26:8; 40:31; 49:23; 51:5; 60:9
3. ప్రతి ఉదయమున మాకు బాహువుగా ఉండుము, (అ. అర్థము. ''హస్తము''), BDB 224, KB 243, *Qal* ప్రార్థనార్థకము
4. ఆపత్కాలమున మాకు రక్షణాధారముగాను ఉండుము (''ఉండుము'' ఊహించబడిన క్రియ)

యూదాకు ఉన్న ఒకే ఒక ఆశాభావము యెహోవాయే (చూ. 59:16; 63:1,5), అష్షూరు కాదు (పొత్తు), ఐగుప్తు కాదు (పొత్తు), కేవలం యెహోవాయే. మానవులు కష్టకాలాలలో మరియు ఏమిచేయాలో తెలియని స్థితిలో భయపడి, నమ్మకాన్ని వదిలేస్తారు. వారికున్న శక్తిసమార్థాలను మరియు ఇతర మానవుల శక్తిసమార్థ్యాలను ఉపయోగించుకొని తమ్మును తాము కాపాడుకోడానికి ప్రయత్నిస్తారు, అయితే ప్రయోజనం ఉండదు!

▣ **"బలము"** దీని మూలార్థము "హస్తము" (BDB 283). అనుదినము దేవుని యొక్క సన్నిధి మరియు ఆయన బలమును గురించి చెప్పడానికి ఉన్న బైబిలుకు సంబంధించిన మానవీకరణ సాదృశ్యము ఇది.

▣ **"రక్షణ"** ఈ పదము (BDB 447) పా.ని. లో ఒక భౌతిక విడుదలకు ఉపయోగింపబడింది (చూ. 12:2 [రెండుసార్లు], 3; 25:9; 26:1,18; 33:6).

**ప్రత్యేక అంశము: రక్షణ (పా.ని. పదము) (**SPECIAL TOPIC: SALVATION (OT Term))

**ప్రత్యేక అంశము: రక్షణ (పా.ని. పదము)**

ఈ పదానికి (BDB 447, KB 446, రెండూ కూడా పుంలింగ మరియు స్త్రీలింగ నామవాచకాలు) చాలా సహజార్థాలు ఉన్నాయి, ప్రధానంగా వాటి అర్థాలు "వెడల్పుగాను మరియు విశాలంగాను ఉండుట లేక "స్వేచ్ఛగా ఉండుట".

1. సంక్షేమము, 2 సమూ. 22:3; యోబు 5:11; కీర్త. 12:5
2. సంక్షేమము, సంపద, యోబు 30:15
3. భౌతిక మరియు ఆధ్యాత్మికాలను రెంటిని ఆవరించే దేవుని రక్షణ
    a. ఆ.కా. 49:18
    b. ద్వితీ. 32: 15
    c. 2 సమూ. 23:5
    d. కీర్త. 3:2,8; 22:1; 35:3; 62:2; 69:29; 70:5; 78:22; 80:3; 89:26; 91:16; 106:4; 140:7
    e. యెషయా 12:2; 33:2; 51:6,8; 52:7,10; 56:1; 59:11; 60:18; 62:1,11
4. యోనా 2:9-10లో భౌతిక మరియు ఆధ్యాత్మిక రక్షణను గురించిన ఆలోచన స్పష్టముగా చెప్పబడింది
5. విజయము, నిర్గ. 14:30; 15:2; 1 సమూ. 14:45; కీర్త. 20:6; 21:5; 44:4-5; 68:19-20; 118:14,15,21; యెషయా 12:2; హబ. 3:8
6. తరచుగా "ఆనందించు" అనేది యెహోవా రక్షణకు సంబంధించి ఉంది, 1 సమూ. 2:1; యెషయా 25:9; 26:1; కీర్త. 9:14; 13:5; 35:9; 118:15,21

రక్షణ అనేది తన మానవ సృష్టితో యెహోవా అసలు ఉద్దేశిత సహవాసము మరియు సమాజాన్ని అమలు చేయడము. ఇందులో వ్యక్తిగత మరియు సాంఘిక సంపూర్ణతలు ఇమిడి ఉన్నాయి!

Copyright © 2014 Bible Lessons International

**33:4** ఈ వచనములో "కొట్టివేయబడునట్లు" (BDB 1021) యెహోవా యొక్క శత్రువులను నాశనమును తెలియజేయుటకు ఒక సాదృశ్యముగా ఉపయోగించబడింది.

"దానిమీద పడుదురు" (BDB 62, KB 74, *Pual* సంపూర్ణము) అనేది కూడా 32:10లో యెరూషలేము మీద తీర్పును చెప్పడానికి ఉపయోగించబడింది. ఇది ఇంకా 24:22 (ఇదే జాతి) లోకమంతటి యొక్క అంత్యకాల తీర్పును తెలియజేస్తున్నది. మానవులు స్వార్థానికి,

దురాశకు, అధికారానికి సమకూడతారు, అయితే దేవుడు తీర్పుకు సమకూర్చుతాడు. క్రొ.ని. అంత్యకాల సమూహాలో ఈ కింది వు ఉంటారని తెలియజేస్తున్నది

1. విమోచింపబడిన వారు, మత్తయి 13:48; 24:31
2. దుష్టులు, మత్తయి 13:40-41

▣ **"మిడుతలు"** ANE లో మిడుదల దాడులు సర్వసహజము. తరచూ అవి దండెత్తుచున్న సైన్యముతో పోల్చుచెప్పబడుతాయి (cf. ద్వితీ. 28:38,42; యావేలు 1:4; 2:25; ఆమోసు 7:1-2). సమస్తాన్ని దేవుడు నిర్దేశిస్తున్నట్లే ఆయనే సైన్యాలను కూడా నడిపిస్తాడు! ఈ మిడుతల అష్షూరు అన్యాయార్జితాలను సమకూర్చుతాయి.

ఈ క్రిములకు అనేక భాషాంతర పదాలు ఉన్నాయి అవి స్పష్టంగా (1) వివిధ జాతులను లేక (2) పెరుదల యొక్క వివిధ స్థాయిలను తెలుపుతున్నాయి.

**35:5 "ఆయన ఉన్నతస్థలమున నివసించుచున్నాడు"** ఇది పరలోకానికి ఒక సాదృశ్యము (చూ. 32:15; యోబు 16:19; 31:2). ANE పరలోకము పైన ఉందని భావిస్తున్నది. ఇశ్రాయేలీయులకు వారి బలియర్పణ ధూపము పైకి దేవుని యొద్దకు వెళ్ళేతుంది కాబట్టి ఆయన పైన ఉంటాడని అర్థము. అలాగే దీనికి వైరుధ్యంగా ''క్రింద'' మరణానికి సాదృశ్యమై ఉన్నట్లు కూడా ఉంది. Sheol క్రింద ఉంది అయితే పరలోకము పైన ఉంది. మన ఆధునిక యుగములో ఈ ప్రత్యేక సాదృశ్యాలు చూడడానికి తప్పుగా అనిపిస్తున్నాయి కాని గుర్తుంచుకోండి అవి ప్రాచీన సాదృశ్యాలు ఉన్నవి ఉన్నట్లుగా తీసికొనడానికి ఉద్దేశింపబడినవి కావు. పా.ని. యొక్క భాషీయము ఒక ఇంద్రియగ్రాహ్య విజ్ఞానశాస్త్రము, అంటే భాష యొక్క వివరణకు మానవ ఐదు ఇంద్రియ గ్రాహ్య విజ్ఞానాలు ఉపయోగించాలి. బైబిలు సామాన్యశాస్త్రానికి వ్యతిరేకము కాదు, ఇది సామాన్యశాస్త్రము కంటె మునుపటిది. ప్రాచీన సాదృశ్యాలను ఉన్నవి ఉన్నట్లుగా పరగణించడము బైబిలు సంబంధిత సంరక్షణావాదమునకు ఒక చిహ్నముకాదు కాని ఆత్మప్రేరణ గ్రంథకర్తల యొక్క అసలు చారిత్రాత్మక ఉద్దేశ అర్థాన్ని పోగొట్టుకొనుట అవుతుంది.

▣ **"న్యాయముతోను నీతితోను"** 32:16 లోని నోట్ చూడుము.

**33:6**

| | |
|---|---|
| **NASB, NKJV, NRSV** | **"నీ కాలములో ఆయన స్థిరముగా నుండును"** |
| **NJB** | **"నీ కాలమంతటిలో నీవు దీనిని లెక్కించగలవు"** |
| **Peshitta** | **"నీ కాలములో విశ్వాసము స్థిరముగా ఉంటుంది"** |
| **REB** | **"దాని బలము నీ చలించని స్థిరత్వములో ఉంటుంది"** |

యెహోవా ''స్థిరత్వము'' తెస్తాడు, అ. అర్థము, ''విశ్వాసము,'' BDB 53, చూ. 25:1. యూదా యొక్క నిరీక్షణ మరియు స్థిరత్వము దాని దేవుని యొక్క విశ్వాస్యత స్వభావమై ఉంది (చూ. ద్వితీ. 32:4; కీర్త. 36:5; 89:1-2,5,24,33,49; 88:11; 92:2; 143:1). 2వ. వచనములోని ప్రార్థనకు ఇది సమాధానము. తన విశ్వసనీయమైన స్వభావమును బట్టి ఆయన తన మూర్ఖజనాంగానికి ఈ కిందివి ఇస్తున్నాడు

1. ఒక సంపద (BDB 340) గా
    a. రక్షణ (BDB 447)
    b. వివేకము (ח నుండి ה కు చివరి అక్షరం మార్చుటతో BDB 315, చూ. 11:2)
    c. జ్ఞానము (BDB 395, cf. 11:2)
2. యెహోవా భయము (BDB 432, భక్తిభావాలతో కూడిన గౌరవము, చూ. 11:2; సామె. 1:7,29; 2:5) వారికి ఐశ్వర్యము (BDB 69, నిండిన ఖజానా యొక్క భావములో, చూ. 1 కొరింథీ. 27:27-28; 2 కొరింథీ. 11:11)

**33:7-9** ఇది తొందరలో తటస్థించబోవు దాడి యొక్క విచారకర స్థితిని ప్రతిబింబిస్తున్నది ఎందుకంటే మంతనాలు ఫలించలేదు (చూ. 2 రాజులు 18:13-16).

**33:7** ఈ రెండు పద్యవరుసలు పర్యాయపదాలు కావు. బైబిలు పండితులు Robert Lowth చేత ప్రభావితము కాబడ్డారు, ఆయన హెబ్రీ సమాంతరత్వాలన్నిటిని మూడు లేక నాలుగు తరగతులుగా సరిపెట్టడానికి ప్రయత్నించాడు. పండితులు ఈనాడు పద్య సమాంతరత్వము యొక్క బహుళత్వాన్ని అర్థము చేసికొన్నారు. ప్రస్తుతానికి రెండవ వరుస ''దేనినో కలిపింది'' లేక ''మించిపోయింది'' అని చెప్పడమే సరైనదిగా ఉంది (Adele Berlin, *The Dynamics of Biblical Parallelism: Revised and Expanded* (ది డైనమిక్ ఆఫ్ బిబ్లికల్ పారాలిజమ్: రివైజ్డ్ అండ్ ఎక్స్పాండెడ్), పే. 64).

రెండు వేర్వేరు గుంపులు చెప్పబడ్డాయి.

1. మొదటి వరుస – యెరూషలేములోని సైనికులు
2. రెండవ వరుస – హిజ్కియా చేత సమాధానము కొరకు ఐగుప్తుకు పంపబడిన రాయబారి (చూ. 8వ. వచనము)

వారు ఇలాంటి/సమానమైనవి చేశారు

- ''మొట్టిపెట్టుట'', BDB 858
- ''విలపించుట'' BDB 113

హెబ్రీ పద్యకావ్యాన్ని విశ్లేషించుటకు సమాంతరవాదము ఒక ప్రధానమైన అంశము, కాని ఇది అనేక రూపాలలో మరియు అనేక సాహిత్య స్థాయిలలో ఉపయోగింపబడడాన్ని మనము గమనించాలి.

**33:7 "శూరులు"** ఇది బహుశా *ariel* మూలపదమునకు సంబంధించి ఉండచ్చు, (NJB, చూ. 29:1,2,7; 31:9).

**33:8**

| | |
|---|---|
| **NASB, NKJV, Peshitta** | **"పట్టణాలు"** |
| **NRSV, DSS** | **"మ్రొక్కుబడులు"** |
| **NJB, RSV** | **"సాక్ష్యము"** |
| **REB** | **"పొత్తులు"** |
| **TEV** | **"ఒడంబడికలు"** |

MT లో ''పట్టణాలు'' (עָרִים, BDB 746) అని ఉంది కాని సమాంతర వాదమును బట్టి, ''సాక్ష్యాలు'' (עֵדִים, BDB 729) సరిగా సరిపోతుంది. ఇది మరొక ''R'' – "D" ల మధ్య అయోమయము. UBS Hebrew Text Project ''సాక్ష్యము'' కు C రేటింగు ఇచ్చింది (అది., సరిగణించతగ్గ సందేహము).

**33:9** ఈ వచనము క్రీ. శ. 701 లో అష్షూరు యెరూషలేము మీదికి దాడిలో ఉన్న సమస్యల కొరకు ఉపయోగించిన వ్యవసాయ సాదృశ్యాలు. యెషయాలో ఈ రకమైన వ్యవసాయక సాదృశ్యాలు సహజము (చూ. 16:8; 24:4,7). యెహోవా వాతావరణాన్ని తన ఉద్దేశాలకు అనుకూలంగా నియంత్రిస్తాడు (చూ. ద్వితీయోపదేశకాండము 27-28). బైబిలులో ''ప్రకృతి'' మరియు ''ప్రకృతిబాహ్యము'' మధ్య తేడాలేదు, ANE లో కూడా ఇలాగే ఉంటుంది. దైవము సన్నిహితంగా తన సృష్టితో కలిసి ఉంటాడు. లేఖనాల మీద సిద్ధాంతపరమైన జాలకాన్ని ఉంచడంలో మీ ఆధునిక మరియు సామాన్యశాస్త్ర కోణము విషయంలో జాగ్రత్త వహించండి!

**33:10-12** 1వ. వచనములో వలె బహుశా ఇవి అష్షూరుకు సంబంధించినవిగా ఉండే వీలుంది.

**33:11-12** ''పొట్టు'' మరియు ''అగ్ని'' అనే ఊహాభావాలు యెషయాలో సహజం (చూ. 1:7; 5:24; 9:18-19; 10:16-19; 26:11; 29:6; 30:27-28; 33:11-14; 47:14, అలాగే యావేలు 2:3). 1:31 లోని ప్రత్యేక అంశము: అగ్ని చూడుము.

యెషయా ఊహాభావాలను మానవ ప్రత్యుత్పత్తి నుండి ఉపయోగించాడు.

1. ఇక్కడ, గర్భధారణ, BDB 247 I, KB 255, *Qal* అసంపూర్ణము, 8:3; 26:18; 59:4,13
2. జన్మనివ్వడము, 9:6; 13:8; 21:3; 23:4; 26:17,18; 39:7; 51:18; 54:1; 59:4; 66:7,9

▣ **"నా ఊపిరి"** ఇది *ruah* (BDB 924) అనే పదము, యెహోవా నాసికారంధ్రములనుండి వచ్చే తీర్పు యొక్క గాలికి ఒక మానవీకరణ సాదృశ్యమువలె ఉపయోగించబడింది (6:1 లోని ప్రత్యేక అంశము చూడుము). తీర్పులో యెహోవా యొక్క వ్యక్తిగత భాగస్వామము (చూ. నిర్గ. 15:18; 2 సమూ. 22:16; కీర్త. 18:15) యొక్క స్పష్టమైన సాదృశ్యము (చూ. 11:4; 30:28; 40:7).

**NASB (సవరించబడిన) వాక్యము: 33:13-16**

**13దూరస్థులారా, ఆలకించుడి నేను చేసినదాని చూడుడి**
**సమీపస్థులారా, నా పరాక్రమమును తెలిసికొనుడి.**
**14సీయోనులోనున్న పాపులు దిగులుపడుచున్నారు**
**వణకు భక్తిహీనులను పట్టెను.**
**మనలో ఎవడు నిత్యము దహించు అగ్నితో నివసింప గలడు?**
**మనలో ఎవడు నిత్యము కాల్చుచున్నవాటితో నివ సించును?**
**15నీతిని అనుసరించి నడచుచు యథార్థముగా మాట లాడుచు**
**నిర్బంధనవలన వచ్చు లాభమును ఉపేక్షించుచు**
**లంచము పుచ్చుకొనకుండ తన చేతులను మలుపుకొని**
**హత్య యను మాట వినకుండ చెవులు మూసికొని**
**చెడుతనము చూడకుండ కన్నులు మూసికొనువాడు**
**ఉన్నతస్థలమున నివసించును.**
**16పర్వతములలోని శిలలు అతనికి కోటయగును**
**తప్పక అతనికి ఆహారము దొరకును**
**అతని నీళ్లు అతనికి శాశ్వతముగా ఉండును.**

**33:13 "దూరస్థులారా. . .సమీపస్థులారా"** ఈ సందర్భములో ఇది అష్షూరులో చెరపట్టబడిన దేవుని ప్రజలు మరియు యూదాలో మిగిలి ఉన్న దేవుని ప్రజలను ఇది సూచిస్తున్నది (చూ. దాని. 9:7). ఏది ఏమైనా, క్రొత్త యుగము యొక్క విశాల దృక్పధ కోణమును బట్టి ఇది అన్యులు మరియు యూదా ప్రజలకు సంబంధించి చెప్పబడి ఉండచ్చు (చూ. 49:1; ఇది అందరిని గురించి జాతీయపదము, చూ. యిర్మియా 25:26).

**33:14 "సీయోనులోనున్న పాపులు దిగులుపడుచున్నారు"** మళ్ళీ దేవుని ప్రజలలో విశ్వాసులు మరియు అవిశ్వాసుల మేళనము గుర్తించబడింది. పాపులు

1. **దిగులుపడుచున్నారు,** BDB 808, KB 922, *Qal* సంపూర్ణము, చూ. నామవాచకము - 2:10,19,21; 24:17,18; క్రియ - 12:2; 19:16,17; 44:8,11; 51:13
2. వణకు భక్తిహీనులను పట్టెను, BDB 28, KB 31, *Qal* సంపూర్ణము, చూ. 13:8; 21:3

''భక్తిహీనులు'' (BDB 338) 32:6లో దైవభక్తి లేని కార్యాలను మరియు యెహోవాకు విరోధంగా మాట్లాడుతున్నట్లు చెప్పబడ్డారు (చూ. 9:17; 10:6).

▣ **''మనలో ఎవడు నిత్యము దహించు అగ్నితో నివసింప గలడు? మనలో ఎవడు నిత్యము కాల్చుచున్నవాటితో నివ సించును''** ఇది తన నీతి మరియు తీర్పుతో జతచేయబడిన అగ్ని సాదృశ్యము ద్వారా చూడబడిన దేవుని యొక్క పరిశుద్ధతను సూచిస్తున్నది (చూ. ద్వితీ. 4:24; 5:24; యెషయా 30:27,30).

''నిత్యము'' (అ. అర్థము ''నిరంతరము'') కొరకు 32:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

**33:15** తన ప్రజలలో చూడబడుతున్నట్లు ఇది యెహోవా లక్షణాన్ని ప్రతిబింబిస్తున్నది.

1. నీతిననుసరించి నడుచుచు
2. యాథార్థంగా మట్లాడుచు
3. నిర్బంధనవలన వచ్చు లాభమును ఉపేక్షించుచు
4. లంచము పుచ్చుకొనకుండ
5. చెడు ఆలోచనలను వినకుండ (అది., హత్యలు)
6. చెడును చూడకుండ

**33:16** నీతిగల జీవితాన్ని జీవించే వ్యక్తి యొక్క జీవితము 15వ. వచనములో చెప్పబడింది

1. ఉన్నత స్థలలములలో నివసిస్తాడు
2. పర్వతములలోని శిలలు అతనికి కోటయగును
3. విస్తారమైన ఆహారము దొరుకును
4. శాశ్వతమైన నీళ్ళు దొరుకును

ఇది ఒక క్రొత్త యుగములోని వ్యక్తిని తెలియజేస్తున్నది. ద్వితీయోపదేశ కాండములోని మాదిరి ఇప్పుడు వాస్తవమైంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 33:17-16**

**[17]అలంకరింపబడిన రాజును నీవు కన్నులార చూచెదవు**
**బహు దూరమునకు వ్యాపించుచున్న దేశము నీకు కనబడును.**
**[18]నీ హృదయము భయంకరమైనవాటినిబట్టి ధ్యానించును.**
**జనసంఖ్య వ్రాయువాడెక్కడ ఉన్నాడు?**
**తూచువాడెక్కడ ఉన్నాడు?**
**బురుజులను లెక్కించువాడెక్కడ ఉన్నాడు?**
**[19]నాగరికములేని ఆ జనమును**
**గ్రహింపలేని గంభీరభాషయు**
**నీకు తెలియని అన్య భాషయు పలుకు**
**ఆ జనమును నీవికను చూడవు.**
**[20]ఉత్సవకాలములలో మనము కూడుకొనుచున్న సీయోను పట్టణమును చూడుము**
**నిమ్మళమైన కాపురముగాను తియ్యబడని గుడారముగాను**

**నీ కన్నులు యెరూష లేమును చూచును**

**దాని మేకులెన్నడును ఊడదీయబడవు**

**దాని త్రాళ్లలో  ఒక్కటియైనను తెగదు.**

**21అచ్చట యెహోవా ప్రభావముగలవాడై మన పక్షముననుండును,**

**అది విశాలమైన నదులును  కాలువలును ఉన్న స్థలముగా ఉండును**

**అందులో తెడ్ల ఓడ యేదియు నడువదు గొప్ప ఓడ అక్కడికి రాదు.**

**22యెహోవా మనకు న్యాయాధిపతి**

**యెహోవా మన శాసనకర్త**

**యెహోవా మన రాజు**

**ఆయన మనలను రక్షించును.**

**23నీ ఓడత్రాళ్లు వదలిపోయెను**

**ఓడవారు తమ కొయ్య అడుగును దిట్టపరచరు**

**చాపను విప్పి పట్టరు**

**కాగా విస్తారమైన దోపుడు సొమ్ము విభాగింపబడును**

**కుంటివారే దోపుడుసొమ్ము పంచుకొందురు.**

**24నాకు దేహములో బాగులేదని అందులో నివసించు వాడెవడును అనడు**

**దానిలో నివసించు జనుల దోషము పరిహరింపబడును.**

**33:17 ‘‘నీవు కన్నులారా చూచెదవు’’** ఈ క్రియ (BDB 302, KB 301) మామూలుగా ఆత్మసంబంధ అంతర్దృష్టిని సూచించడానికి ఉపయోగింపబడింది (చూ. 26:11; 33:17,20; 48:6; Job 23:8-9; Ps. 46:8; 63:2).  మానవులు రెండు రాజ్యాలలో పనిచేయడానికి సృష్టింపబడ్డారు.

1. భౌతిక రాజ్యాము (అది., *nephesh,* ఈ భూమండలము)
2. ఆత్తసంబంధ రాజ్యము (అది., *ruah,*  దేవునితో సహవాసము)

ఆదికాండము 3 రెంటిని పాడుచేసింది!

▣ **‘‘అలంకరింపబడిన రాజును’’**  ఇది, దాదాపు 32:1 లో వలె,  ఉద్దేశపూర్వకంగా ఉంచిన అస్పష్టత, ఇక్కడ ఉన్న సందర్భము హిజ్కియా కాలానికి మరియు 7:14 లోని రాబోవు మెస్సయకు సరిపోయేట్లు ఉంది.

**33:18 ‘‘లెక్కించువాడెక్కడ ఉన్నాడు’’**  ఇది రాబోవు యెరూషలేము మీద దాడిని అన్వేషిస్తున్న అష్షూరీయుల గూఢచారులను సూచిస్తున్నది.

**33:19 ‘‘తెలియని అన్యభాష’’** ఇది అష్షూరీయుల భాషను సూచిస్తున్నది (చూ. 28:11).

**33:20** ఇది యెరూషలేము ఎన్నటికి పడదోయబడదనే యెషయా యొక్క సిద్ధాంతము (చూ. యెషయా 36-37).  ‘‘పట్టణము’’ మీద పూర్తి తర్కణ కొరకు 24:10 లోని నోట్స్ మరియు 26వ. అధ్యాయ పరిచయం D లోని చార్టు చూడుము.  ఈ ప్రవచనాన్ని సందర్భాన్ని బట్టి అర్థం చేసికోవాలి దుకంటే యిర్మియా దినాలలో దేవుడు సరిగ్గా దీనికి వ్యక్తిరేకమైన ప్రవచనాన్ని ఇచ్చాడు.

''ఒక గుడారము'' అనే ఊహాభావం తిరగి వెనుకటి నిర్గమకాండము యొక్క మూసపద్ధతి యొక్క ఉదాహరణగా ఉంది. ఇది ఇంకా మోసుకొని పోవుటకు వీలుగా ఉన్న ''మందసము'' నుకూడా తెలియజేస్తున్నది. ఇదే ఉదాహరణ (అది., గుడారము) విశ్వవ్యాప్తకానికి కూడా 54:2లో కూడా ఉపయోగింపబడింది.

**33:21** ''నదులు మరియు తెడ్ల ఓడలు'' అనే సాదృశ్యము వారి ఐగుప్తు పొత్తు మీద ఉన్న ఒప పదవిన్యాయసము కాబోలు (చూ. 23వ. వచనము). ఐగుప్తుకు బదులు, యెహోవా (ప్రభావమగలవాడు) వారికి అనుగ్రహించువాడు మరియ కపాడువాడు అగును (చూ. 22 వ. వచనము).

**33:22** యెరూషలేము మళ్ళీ గొప్ప రాజు (స్వయాన యెహోవాయే) తన నీతికి ప్రతినిధిగా ప్రదర్శించుకొంటున్నాడు (దావీదుకు సంబంధించిన మెస్సయ).

**33:23** పద్యకావ్యము అస్పష్టము. ఇది బహుశా వీటిని సూచించవచ్చు

1. అష్షూరు యొక్క నాశనము
2. యెరూషలేము యొక్క అధికారము
3. లేక రెండూ

17వ. వచనములో ''నీ కళ్ళు'' మరియు ''వారు వీక్షించుదురు'' అనే రెండపదాలకూ పూర్వ వృత్తాంతలు ఉన్నాయి. చూడడానికి 18వ. వచనము దండెత్తడానికి మరియు ముట్టడి కొరకు అష్షూరు యెరూషలేమును పరిశీలించుటను సూచిస్తున్నది. 19వ. వచనము అష్షూరు ముట్టడిదారులు చేసే ఒక వింతైన భాషా శబ్దాలను సూచిస్తున్నది. అయినా 20వ. వచనములో ఈ పరిస్థితి నిరాటంక యెరూషలేము వాతావరణమైంది. కాబట్టి, 21 మరియు 22 వచనాలు యెరూషలేమును సూచిస్తాయి, 24వ. వచనము కూడా.

కొంతమంది 23వ. వచనములోని ఈ ''దోపిడి'' (BDB 1021) క్రీ.పూ. 701 లో అష్షూరు సైన్యము యెరూషలేము ప్రాకారాలముందర విడిచిపెట్టిన వస్తువులను సంబంధించినట్లు చూస్తున్నారు, క్రీ. పూ. 612 లో జరిగిన దోపిడి కాదు.

**33:24** యెహోవా స్వస్థపరచువాడుగా సూచించబడ్డాడు. 1వ. అధ్యాయంలో దేవుని ప్రజలు జబ్బుపడిన (చూ. 1:5-6) వారుగా సూచించబడ్డారు. అస్వస్థత ''పాపము'', మరియు ''తిరుగుబాటు''కు ఒక సాదృశ్యముగా ఉంది (చూ. కీర్త. 41:4; 103:3; యెషయా. 53:5). పా.ని. లోని ''రక్షణ''' అనే పదము భౌతిక విడుదలను తెలియజేస్తుంది (33:2 లోని ప్రత్యేక అంశము చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన <u>మార్గదర్శిక</u> వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. 32 మరియు 33 అధ్యాయాలు ఎలా 28-31 అధ్యాయాలకు సంబంధించి ఉన్నాయి?
2. ఈ రెండు అధ్యాయాలు మెస్సయను గురించినవా లేక చారిత్రాత్మకములా?
3. 32:15-18 లోని ఆత్మ యొక్క ఆశీర్వాదాలను పట్టిక చేయండి.

4. 33:7-8 వచనాలు చారిత్రాత్మక సందర్భాన్ని తెలియజేయండి.

# యెషయా 34

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| అన్యజనుల యెడల దేవుని ఉగ్రత | అన్యజాతుల మీద తీర్పు | దేవుని శత్రువుల ఘోరమైన ముగింపు | దేవుడు తన శత్రువులను శిక్షిస్తాడు | ఏదోము మీద తీర్పు |
| 34:1-15 (1-15) | 34:1-4 (1-4) | 34:1-17 (1-4) | 34:1-14 | 34:1-17 (1-4) |
| | 34:5-7 (5-7) | (5-7) | 34:5-8 | (5-8) |
| | 34:8-15 (8-12) | (8-17) | | |
| | | | 34:9-15 | (9-11) |
| | | | | (12-17) |
| | (13-15) | | | |
| 34:16-17 (16a-17) | 34:16-17 (16-17) | | 34:16-17 | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. యెషయా 34 మరియు 35 అధ్యాయాలు 24-25 అధ్యాయాల వలె ఉన్నాయి. ఈ రెండూ కూడా తీర్పు మరియు ఆశీర్వాదాల యొక్క మిశ్రమ భాగాలు, ఇవి పొడవైన సాహిత్య భాగానికి ఒక ముగింపుగా ఉన్నాయి.
   1. యెషయా 34 విశ్వవ్యాప్తక తీర్పును చిత్రిత పదాలతో మట్లాడుతున్నది
   2. యెషయా 35 విశ్వవ్యాప్త పునురుద్ధరణలను అందమైన ప్రత్యేక పదాలతో మాట్లాడుతున్నది

B. యెషయా యొక్క Dead Sea Scroll 33 మరియు 34 అధ్యాయాలకు మధ్య రెంటింపు స్థలము ఇవ్వబడింది గనుక ఈ సాహిత్య భాగము (34-35 అధ్యాయాలు మరియు 38-39 అధ్యాయాలు) 40-46 అధ్యాయాల వరకు వెళ్ళే అవకాశము ఉంది (సాహిత్య నిర్మాణము వరకు). 35వ. అధ్యాయం క్రొత్త యుగము యొక్క పునరుద్ధరణ దినముల తర్కణము. అవి ఆదికాండము 3 కు ముందు యెహోవా మానవాళితో ఏమి చేయాలనుకొన్నాడో మరియు అబ్రహాము సంతానము యొక్క అవిధేయతను వివరిస్తున్నాయి.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 34:1-15**

1 రాష్ట్రములారా, నాయొద్దకు వచ్చి వినుడి జనములారా, చెవి యొగ్గి ఆలకించుడి
భూమియు దాని సంపూర్ణతయు లోకమును దానిలో పుట్టినదంతయు వినును గాక.
2 యెహోవా కోపము సమస్త జనములమీదికి వచ్చు చున్నది
వారి సర్వ సైన్యములమీద ఆయన క్రోధము వచ్చు చున్నది
ఆయన వారిని శపించి వధకు అప్పగించెను.
3 వారిలో చంపబడినవారు బయట వేయబడెదరు
వారి శవములు కంపుకొట్టును
వారి రక్తమువలన కొండలు కరగిపోవును.
4 ఆకాశ సైన్యమంతయు క్షీణించును
కాగితపు చుట్టవలె ఆకాశవైశాల్యములు చుట్టబడును.
ద్రాక్షావల్లినుండి ఆకు వాడి రాలునట్లు
అంజూరపుచెట్టునుండి వాడినది రాలునట్లు
వాటి సైన్యమంతయు రాలిపోవును.
5 నిజముగా ఆకాశమందు నా ఖడ్గము మత్తిల్లును
ఎదోముమీద తీర్పుతీర్చుటకు
నేను శపించిన జనముమీద తీర్పుతీర్చుటకు అది దిగును
6 యెహోవా ఖడ్గము రక్తమయమగును
అది క్రొవ్వుచేత కప్పబడును
గొఱ్ఱపిల్లలయొక్కయు మేకలయొక్కయు రక్తము చేతను
పొట్టేళ్ల మూత్రగ్రంథులమీది క్రొవ్వుచేతను కప్ప బడును
ఏలయనగా బొస్రాలో యెహోవా బలి జరిగించును
ఎదోము దేశములో ఆయన మహా సంహారము చేయును.
7 వాటితోకూడ గురుపోతులును వృషభములును కోడె లును దిగిపోవుచున్నవి
ఎదోమీయుల భూమి రక్తముతో నానుచున్నది
వారి మన్ను క్రొవ్వుతో బలిసియున్నది.
8 అది యెహోవా ప్రతిదండనచేయు దినము

**సీయోను వ్యాజ్యెమునుగూర్చిన ప్రతికార సంవత్సరము.**

**[9]ఎదోము కాలువలు కీలగును**

**దాని మన్ను గంధకముగా మార్చబడును**

**దాని భూమి దహించు గంధకముగా ఉండును.**

**[10]అది రేయింబగళ్లు ఆరక యుండును**

**దాని పొగ నిత్యము లేచును**

**అది తరతరములు పాడుగా నుండును**

**ఎన్నడును ఎవడును దానిలో బడి దాటడు**

**[11]గూడబాతులును ఏదుపందులును దాని ఆక్రమించు కొనును**

**గుడ్లగూబయు కాకియు దానిలో నివసించును**

**ఆయన తారుమారు అను కొలనూలును చాచును**

**శూన్యమను గుండును పట్టును.**

**[12]రాజ్యము ప్రకటించుటకు**

**వారి ప్రధానులు అక్కడ లేకపోవుదురు**

**దాని అధిపతులందరు గతమైపోయిరి.**

**[13]ఎదోము నగరులలో ముళ్లచెట్లు పెరుగును**

**దాని దుర్గములలో దురదగొండ్లును గచ్చలును పుట్టును**

**అది అడవికుక్కలకు నివాసస్థలముగాను**

**నిప్పుకోళ్లకు  సాలగాను ఉండును**

**[14]అడవిపిల్లులును నక్కలును అచ్చట కలిసికొనును**

**అచ్చట అడవిమేక తనతోటి జంతువును కనుగొనును**

**అచ్చట చువ్వపిట్ట దిగి**

**విశ్రమస్థలము చూచుకొనును**

**[15]చిత్తగూబ గూడు కట్టుకొనును**

**అచ్చట గుడ్లు పెట్టి పొదిగి నీడలో వాటిని కూర్చును**

**అచ్చటనే తెల్లగద్దలు**

**తమ జాతిపక్షులతో కూడు కొనును.**

**34:1** ఈ వచనములో అనేక ఆదేశాలు ఉన్నాయి.

1. వచ్చి వినుడి, BDB 897 I, KB 1132, *Qal* ప్రార్థనార్థకము
2. చెవియొగ్గుడి, BDB 904, KB 1151, *Hiphil* ప్రార్థనార్థకము
3. ఆలకించుడి, BDB 1033, KB 1570, *Qal* జస్సీవు

విశ్వము యొక్క సార్వభౌముడు తన సృష్టి మరియు దాని తీర్పును గురించి చెపుతున్నాడు.

1. రాష్ట్రములారా, BDB 156, చూ. వ. 2; 43:9
2. జనములారా, BDB 522, చూ. 17:12; 43:9

3. భూమి, BDB 75, చూ. 37:16,20; ఆది. 18:18; 22:18; మీకా 1:2
4. దాని సంపూర్ణతయు, BDB 571, చూ. 6:3
5. లోకము, BDB 385, చూ. 13:11; 24:4
6. దానిలో పుట్టినదంతయు, BDB 481 అప్రత్యక్షభుక్తము BDB 425

స్పష్టంగా ఇది యెషయా కాలములో తెలియబడిన ప్రపంచమునకు సంబంధించిది, అయితే విశ్వానికంతా సంబంధించిన భాషీయములో చెప్పబడింది.

**34:2 "యెహోవా కోపము సమస్త జనములమీదికి వచ్చు చున్నది. . .వారిని ఆయన సంపూర్తిగా నాశనము చేయును"** ''పూర్తిగా నాశనముచేయబడుట'' (BDB 355 I, KB 353, *Hiphil* సంపూర్ణము) యొక్క ఆలోచన ''యెహోవా యుద్ధము'' అనే భావాన్ని సూచిస్తున్నది. యెహోషువాలో యెరికోకు సంబంధించి ఈ భావము ''శాపము క్రింద'' గా తర్జుమా చేయబడింది (వఅది., నాశనము కొరకు యెహోవాకు సమర్పించుట, చూ. యెహోషువా 6:17,18 [మూడుసార్లు]; 7:1 [రెండుసార్లు], 12 [రెండుసార్లు], 13 [రెండుసార్లు], 15).

**34:3** ఈ వచనము 2వ. వచనములోని భావాన్ని సంక్షేమము యొక్క రేఖాచిత్రణ సాదృశ్యముతో విస్తృతము చేస్తున్నది.

1. వారిలో చంపబడినవారు బయట వేయబడెదరు, BDB 1020, KB 1527, *Hophal* అసంపూర్ణము
2. వారి శవములు కంపుకొట్టును (అ. అర్థము. ''పైకి వెళ్ళును'') BDB 748, KB 828, *Qal* అసంపూర్ణము, చూ. ఆమోసు 4:10
3. వారి రక్తమువలన BDB 587, KB 606, *Niphal* సంపూర్ణము) కొండలు కరగిపోవును (అ. అర్థము. ముద్దవును)

ఇది చనిపోయిన వారి శవాలి మరికొంతకాలము అక్కడే ఉన్న ఒక యుద్ధ దృశ్యాన్ని ప్రతిబింబిస్తున్నది. ANE లో సరిగా అంత్యక్రియలు జరపక పోవడం ఒక ఘోరమైన మరియు నిర్దయగా చూడబడి, మరణానంతర జీవితానికి ఇది ప్రభావితమైనట్లు చూడబడుతుంది. ఇది భౌతికంగా మరియు ఆత్మసంబంధంగా పూర్తి ఓటమిని తెలియజేస్తున్నది.

**34:4** ఈ అతిశయోక్తి భాష బైబిలులో సూర్యచంద్రుల భ్రమణము యొక్క లక్షణము పలుమార్లు వస్తున్న సూత్రముగా ఉంది.

1. యెషయా 13:13; 34:4; 51:6
2. యెహెజ్కేలు 32:7,8
3. యోవేలు 2:31
4. మత్తయి 24:29
5. 2 పేతురు 3:10
6. ప్రకటన 6:12-14; 20:11

''పరలోక సమూహాలు'' అనేది ఈ కింది వాటిని సూచించగలదు

1. నక్షత్రమండల దేవతలు (సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు, తోకచుక్కలు, మొ.) సహజంగా బబులోనుకు సంబంధించి ఉండేవి
2. దూతల సైన్యసమూహము (చూ. 24:21-22; యెహోషువా. 5:14-15, ద్వితీ. 32:8 ని ఆధారము చేసికొని LXX లో ఉండి, దానియేలు 10లో ఉదహరించబడింది)

ఈ సందర్భములో ఇది ఆకాశములోని జ్యోతిని సూచిస్తున్నది. ఈ జ్యోతులు వాటి సృష్టికర్త రావడంతో తాకిడికి గురి అయ్యి, కలవరమునకు గురి అవుతాయి! తరచుగా దేవతలుగా చూడబడే ఈ భౌతిక వస్తువులు యెహోవా ఆధీనములో ఉంటాయి!

▣ ''చుట్టవలె చుట్టబడును'' ఈ ఊహాభావము యెహోను ద్వారా ప్రక. 6:14 లో ఉపయోగింపబడింది. ANE లో ఆకాశము ఈ విధంగా భావింపబడింది (1) ఒక గిన్నె వలె భూమి మీద గట్టిగా లాగబడి ఉన్న ఒక చర్మమువలె (చూ. యెషయా 40:22) లేక (2) వేసిన ఒక గుడారము (చూ. కీర్త. 104:2). పాత పద్ధతి ఒక క్రొత్త పద్ధతి చేత మార్చివేయబడుతుంది (చూ. ప్రక. 21:1).

▣

**NASB, NRSV ''వాడిపోవుట''**

**NKJV, TEV ''పడిపోవుట''**

ఈ క్రియ (BDB 615, KB 663) ఈ వచనములో మూడుసార్లు వచ్చింది.

1. *Qal* అసంపూర్ణము
2. *Qal* భావరూపక నిర్మాణము
3. *Qal* సకర్తమక అసమాపకము

ఇది సామాంతర సాహిత్య భాగములైన 24-27 అధ్యాయాలలో కూడా వచ్చింది (చూ. 24:4 [రెండుసార్లు]). సృష్టికర్త రాకడతో వ్యవసాయం కూడా వణుకుతుంది! సృష్టికర్త/న్యాయాధిపతి దగ్గరయ్యే కొద్దీ ఆకాశము మరియు భూమి కదులుతాయి ఎందుకంటే అవి కూడా మానవాళి యొక్క పాపమునకు ప్రభావితమై ఉన్నాయి (చూ. ఆది. 3:17-19; రోమా 8:19-22).

**34:5 ''ఎదోముమీద తీర్పుతీర్చుటకు''** తీర్పు కొరకు యెషయా 25:10-12 లో మోయాబు ఒక్కటే ఉన్నట్లు ఈ సాహిత్య భాగంలో ఏదోము ఒక్కటే ఉంది. ఇక్కడ ఏదోము (మునుపు మోయాబు వలె) దేవునికి వ్యతిరేకంగా ఎదురుతిరిగిన గర్వపు దేశాలన్నిటికి చిహ్నముగా ఉంది.

**34:6-7** ఈ వచనాలు బలియర్పణ యొక్క సాదృశ్యాలను యెహోవా యొక్క తీర్పుకు ఉపయోగిస్తున్నాయి (చూ. BDB 830, f, చూ. యిర్మియా. 50:27; 51:40; యెహె. 39:1720)

1. గొఱ్ఱెల మరియు మేకల రక్తము, 6వ. వచనము
2. పొట్టేలు యొక్క మూత్రపిండాల కొవ్వు, 6వ. వచనము
3. యౌవ్వన ఎద్దులు, 7వ. వచనము

కేవలం పెంపుడు జంతువులే కాక, అడవి ఎద్దు (BDB 910) కూడా బలియర్పణ చేయబడుతుంది.

యెహోవా ఖడ్గము యొక్క ఊహాభావము ద్వితీ. 32:41-42 మరియు యెహె. 21:28-32 లలో కూడా కనుగొనగలము.

▣

**NASB ''కొవ్వుచేత కప్పబడును''**

**NKJV ''పొంగిపొర్లే క్రొవ్వుతో చేయబడింది''**

**NRSV, REB, LXX ''కొవ్వుతో కబళింపబడి ఉంది''**

**NJB ''కొవ్వుతో నున్నగా ఉంది''**

ఈ క్రియ (BDB 206, KB 234, *Hothpael* సంపూర్ణము) ఈ అరుదైన జాతిలో ఇక్కడ మాత్రమే ఉపయోగింపబడింది. ఇది ఒక ప్రతినివర్ధక అంశము, ''యెహోవా ఖడ్గము కొవ్వుచేత కప్పును'' ఇదే క్రియ యొక్క *Pual* అసంపూర్ణము 7వ. వచనములో ''క్రొవ్వుతో బలిసి ఉన్నది'' అని కనుగొనగలము. రెండూ కూడా అనేకమైన బలియర్పణల సంహారింపును గురించి మాట్లాడుతున్నవి (శత్రువుల సైన్యము యొక్క మరణమునకు సాదృశ్యముగా ఉపయోగింపబడింది). జంతువుల కొవ్వుతో నిండిన క్రింది అవయవాలను పీఠము మీద ఉంచేవారు.

**34:8** మనము ఒక ఆధునిక విశ్లేషకులముగా హెబ్రీ పద్యకావ్యము యొక్క మూలము ఈ కింది వాటి విధంగా ఉంటుందని గుర్తుంచుకోవాలి

1. దీని యొక్క పొట్టిపదాల నిర్మాణము
2. దీని యొక్క శబ్దవిన్యాసాలు
3. దీని యొక్క సమాంతరత్వము

ప్రాశ్చాత్యులు గ్రీకు భావాలు, తార్కిక యధార్థ్యవాదులు! ఏది ఏమైనా, ఇది ప్రాచీన తూర్పుప్రాంతీయ పద్యసాహిత్యము. G. B. Caird, *The Language and Imagery of the Bible*, 5వ. అధ్యాయం, "Hebrew Idiom and Hebrew Thought," 107-117 పేజీలు చూడుము. ఆదికాండము 1-2 విషయంలో కూడా ది వాస్తవము. John L. Walton, *The Lost World of Genesis 1* (ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్ 1) చూడుము.

1వ. వరుసలోని ''దినము'' మరియు 2వ. వరుసలోని ''సంవత్సరము''ల యొక్క సమాంతరతకు ఈ వచనము మంచి ఉదాహరణ. ఇది ఊహిక, చారిత్రాత్మక విశ్లేషణ కాదు కాని రాబోతున్న దేవుని తీర్పు మరియు జావాబుదారీతనమునకు ఒక గుర్తింపుగా ఉంది! ఇది ఎంతకాలము ఉండబోతున్నది అనేది సమస్య <u>కాదు</u>.

**34:9 "కీలు. . .గంధకము. . .దహించుగంధకము"** ఇవి (BDB 278, 172, 278/128) ఆది. 19:24 లోని సొదొమ మరియు గొమెర్రాల యొక్క నాశనమును సూచిస్తున్నాయి (అది., మృతసముద్రము యొక్క దక్షిణ చివర).

**34:10** భౌష్యత్తులో ఎంతకాలము ఉంటుందో చెప్పలేని పూర్తి నాశనమును తెలిపే అతిశయోక్తి పదజాలము ఇది (చూ. 1:31; 13:20; 66:24).

''నిరంతరము'' కొరకు రెండు పదాలు ఉపయోగింపబడ్డాయి.

1. 2వ. వరుస, עולם (BDB 761, 32:14 లోని ప్రత్యేక అంశము చూడుము)
2. 4వ. వరుస, נצח (BDB 664, చూ. 2 సమూ. 2:26; యెషయా 13:20; 25:8; 28:28; 33:20; 57:16)

''దాని పొగ నిత్యము లేచును'' అనే వచనము ప్రక. 14:11 మరియు 19:3 లో ఉపయోగింపబడింది. ఇవి చూడడానికి (1) 25:10-12 లోని ''మోయాబు''; (2) ఈ సందర్భములోని ఏదోము; మరియు (3) ప్రకటన గ్రంధములోని ''బబులోను'' అన్ని కూడా బహుశా ''దేవుని పేరుగా మానవ సమాజము పనిచేయడం లేక ఇంకా దేవునికి విరోధంగా తిరగబడడము వంటిదిగా ఉండే అవకాశముంది.

బైబిలు ప్రయోగమైన ''నిరంతరము'' మీద మంచి తర్కణ కొరకు D. Brent Sandy, *Plowshares and Pruning Hooks* (ప్లోషేర్స్ అండ్ ప్రూనింగ్), 98-101 పేజీలు చూడుము.

**34:11-15** ఈ భాగంలో అనేక జంతువులు (ఎక్కువగా పక్షులు) ప్రస్తావించబడ్డాయి. లేవీకాండము 11 వ. అధ్యాయం ప్రకారం అవన్ని కూడా అపవిత్రమైనవే. ఇవే అపవిత్రమైన జంతువులు బబులోను పట్టణము యొక్క శిధిలాలలో చూడగలము (చూ. 13:19-22). ఇక్కడ దీనికి రెండు విశ్లేషణలు ఇవ్వచ్చు: (1) ఈ శిధిలాలు పతన మానవ ప్రయత్నాలు తీర్పుచేయబడుట మరియు దేవునిచేత నాశనము చేయుటను బట్టి అక్కడ కేవలము జంతువులు నివాసము చేయుటకు ఒక చిహ్నము లేక (2) ఈ పట్టణాలు ఇప్పుడు దెయ్యాలకు నివాస స్థలంగా మారాయి (చూ. మత్తయి 12:43). NEB లాంటి ఆధునిక తర్జుమాలు ఈ జంతువులు బహుశా దయ్యాలను సూచిస్తాయి అని చెప్పడానికి స్పష్టమైన పురావస్తుశాఖపరమైన ఆధారాలను చూపిస్తున్నాయి (చూ. ప్రత్యేకించి 14వ. వచనము).

1. NASB ''బొచ్చుమేక''
   NKJV ''అడవిమేక''
   NRSV ''మేక-దెయ్యాలు''
   TEV ''దెయ్యాలు''
   NJB ''వనదేవత''
   REB ''మేకపోతు''

ఈ పదము (BDB 972 III) ఈ కిందివాటిని సూచిస్తున్నది

a. విగ్రహాలు (చూ. 2 దిన. 11:15)

b. దెయ్యాలు (చూ. లేవీ. 17:7)

c. క్రూరమృగములు (చూ. యెషయా 13:21)

2. NASB, TEV ''రాత్రి క్రూరమృగము''

NKJV ''రాత్రి జీవము''

NRSV, NJB ''లిలిత్''

REB ''రాత్రికుండి''

ఈ పదము (BDB 535) ఆ తరువాత యూదావాదములో రాత్రిపేళలో శోధించే స్త్రీ కొరకు ఒక పేరుగా మారింది. ఈ పదము యొక్క మూలము మరియు భావము అకాడియను ఇతిహాసము (KB 528) యొక్క మూడు రాత్రి దెయ్యాలు కావచ్చు. Peshitta దీనిని ఒక ''అరిచే గుడ్లగూబ'' గా గుర్తించింది. ప్రాచీన ప్రజలను ఈ రాత్రి ''పకృతి శబ్దాలు'' తో భయపెట్టేవి.

ప్రత్యేక అంశము: దయ్యము పట్టుట (అపవిత్రాత్మ) (SPECIAL TOPIC: THE DEMONIC (UNCLEAN SPIRIT))

**ప్రత్యేక అంశము: దూతలు మరియు దయ్యాలు**

A. ఆదిమానవులు జీవవాదులు. ప్రకృతి, జంతువులు మరయు ప్రకృతి పదార్థాల ప్రభావాలను బట్టి వారి వ్యక్తిత్వ లక్షణాలు ఉండేవి. వాటితో ఒకనికున్న కలయిక సంబంధాలను బట్టి వాని జీవితము చెప్పబడేది.

B. ఈ విభిన్న అవతారాలే బహుదేవతాత్వము (చాలామంది దేవుళ్ళు)గా మారింది. మామూలుగ ఒకని జీవితానికి పట్టే ఈ దయ్యాలు (*genii*) చిల్లర లేక నకల దేవుళ్ళు (మంచి లేక చెడు)

1. మెసొపొటేమియా, నిరాకారము మరియు ఘర్షణ
2. ఐగుప్తు, క్రమము మరియు కార్యము
3. కానాను, W. F. Albright వ్రాసిన *Archaeology and the Religion of Israel* (ఆర్కియాలజీ అండ్ ది రెలీజియన్ ఆఫ్ ఇశ్రాయేల్), ఐదవ ముద్రణ, 67-92 చూడుము.

C. బహూశా పాత నిబంధనలో ఏకదేవత్వాన్ని బట్టి కాబోలు చిల్లరదేవుళ్ళు, దూతలు లేక దెయ్యాలకు సంబంధించిని విషయాలను ఎక్కువగా పేర్కొనలేదు లేక వ్రాయలేదు (చూ. నిర్గ. 8:18: 9:14; 15:11; ద్వితీ. 4:35,39; 6:4; 33:26; కీర్త. 35:10; 71:19; 86:6; యెషయా 46:9; యిర్మీయా 10:6-7; మీకా 7:18). అన్యదేశాలలో అబద్ధదేవుళ్ళను గురించి ప్రస్తావించడం జరిగింది (*Shedim*, చూ. ద్వితీ. 32:17; కీర్త. 196:37). అందులో కొన్ని పేర్లను కూడా ప్రస్తావించారు.

1. *Se'im* (వోకిరి లేక పెంట్రుకల దెయ్యము, BDB 972 III, KB 1341 III, చూ. లేవీ. 17:7; II దిన. 11:15)
2. *Lilith* (రెచ్చగొట్టే ఒక ఆడ దెయ్యము, BDB 539, KB 528, చూ. యెషయా 34:14)
3. *Mavet* (కానానీయుల పాతాళదేవుని విషయములో చావు కొరకు వాడే *Mot*, BDB 560, KB560 అనే హీబ్రూ పదము, చూ. యెషయా 28:15,18; యిర్మీయా 9:21; మరియు బహుశా ద్వితీ. 28:22)
4. *Resheph* (తెగుళ్ళు, BDB 958, KB 958, చూ. ద్వితీ. 33:29; కీర్త. 78:48; హబకక్కు 3:5)
5. *Dever* (క్రిములు BDB 184, చూ. కీర్త. 91:5-6; హబ. 3:5)
6. *Az'azel* (ఈ పేరు రూఢి కాదు కాని ఎడారి దెయ్యము లేక ఒక స్థలమునకు ఇవ్వబడిన పేరు అయ్యే విలుంది. BDB 736, KB 736, చూ. లేవీ. 16:8,10,26)

(ఈ ఉదాహరణలు *Encyclopaedia Judaica* (ఎన్సైక్లోపీడియా జుడైకా), వా. 5, పే. 1523 నుండి తీసుకోబడినవి)

ఏదిఏమైనా, పా.ని.లో యెహోవా దగ్గర నుండి ద్విదేవత్వానికి గాని లేక దూతగణాలకు గాని స్వతంత్రము లేదు. సాతాను యెహోవా యొక్క సేవకుడే (చూ. యోబు 1:3; జకర్యా 3) గాని స్వతంత్రుడు కాడు, స్వదర్శక శత్రువు (చూ. A. B. Davidson, *A Theology of the Old Testament* (ఎ థియోలజీ ఆఫ్ ది ఓల్డ్ టెస్ట్ మెంట్), పేజీలు. 330-306)

D. బబులోను ప్రజలు చెరపట్టబడినప్పుడు యూదాతత్వము అభివృద్ధి చెందింది (క్రీ.పూ. 586-538). ఇది *Mazda* లేక *Ormazd* అని పిలువబడే ఒక ఉన్నత మంచి దేవుడు మరియు *Ahriman*అని పిలువబడే ఒక చెడును ఎదుర్కొనేవాడు అయిన పర్షియా జోరాస్ట్రియానిజము యొక్క ద్విదేవతావాద అవతారము యొక్క ప్రభావము చేత వచ్చిన మత సిద్ధాంతము. ఇది యెహోవాకు మరియు ఆయన దూతలు, సాతాను మరియు వాని దూతలు లేక దయ్యాల మధ్య యూదాతత్వము బహిష్కరణ ముందు ద్విదేవతా అవతారాలను సమ్మతించింది.

యూదాతత్వ దుష్టుని అవతార సిద్ధాంతము Alfred Edersheim యొక్క *The Life and Times of Jesus the Messiah* [*ది లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీజస్ ది మెస్సయ*], వా. 2, అపెడిక్స్ XIII (పేజీలు 749-863) మరియు XVI (పేజీలు 770-776) లలో వివరింపబడి చక్కగా లిఖింపబడి ఉంది. యూదాతత్వ దుష్ట అవతారము మూడు విధాలుగా ఉంది.

1. సాతాను లేక *Sammael*
2. మానవాళిలోని చెడు ఉద్దేశాలు (*yetzer hara*)
3. మరణదూత

Edersheim వీటి లక్షణాలను ఇలా విభజించాడు

: .1. అపవాది

2. శోధకుడు

3. శిక్షించేవాడు (వాల్యూమ్ 2, పే. 756).

ఇక్కడ బహిష్కరణకు పూర్వము యూదాతత్వము మరియు క్రొ.ని. చెప్పబడిన దుష్టుని గురించిన వివరణల మధ్యన గుర్తింపదగిన ఆధ్యాత్మిక వ్యత్యాసాలు ఉన్నాయి,

E. దురాత్మలు మానవజాతికి మరియు యెహోవాకు విరోధముగా పనిచేయడానికే ఉన్నాయని క్రొత్త నిబంధన, ముఖ్యముగా సువార్తలు బలపరుస్తూ ఉన్నాయి. (యూదా తర్కణలో సాతాను మానవజాతికి విరోధము కాని, దేవుని కాదు). అవి దేవుని చిత్తాన్ని, పరిపాలనను, రాజ్యాన్ని వ్యతిరేకిస్తాయి.

యేసు ఈ పట్టిన దెయ్యాలను ఎదుర్కొని మానవజాతినుండి వెళ్ళగొట్టాడు. ఇవి అపవిత్రాత్మలని (లూకా 4:36; 6:18) లేక (2) దురాత్మలని (లూకా 7:21; 8:2)లని కూడా పిలువబడ్డాయి. అనారోగ్యానికి (భౌతిక మరియు మానసిక) మరియు దెయ్యము పట్టడానికి మధ్య ఉన్న తేడాని యేసు బాగా స్పష్టీకరించాడు. ఈ దురాత్మలను గుర్తించి, వాటిని వెళ్ళగొట్టడము ద్వారా యేసు ఆయన శక్తిని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బయలుపరచాడు. మామూలుగా అవి ఆయనను గుర్తించి, సంభోదించ ప్రయత్నించాయి గాని యేసు వాటి సాక్ష్యాలను త్రోసిపుచ్చి, ఊరకుండమని ఆజ్ఞాపించి, వెళ్ళగొట్టాడు. సాతాను రాజ్యాన్ని ఒడించాడనుటకు దెయ్యాలను వెళ్ళగొట్టడము అనేది ఒక చిహ్నము.

క్రొ.ని.లోని అపోస్తులుల ఉత్తరాలలో ఈ విషయముపై సమాచారము లేకపోవడము ఆశ్చరము కలిగిస్తుంది. ఆత్మవరాల జాబితాలో దెయ్యాలను వెళ్ళగొట్టడమనే వరము చేర్చబడలేదు. రాబోయే ముందు సువార్తికులకు లేక విశ్వాసులకు ఇది ఇవ్వబడిన ఒక విధానము లేక పద్ధతి అని కూడా లేదు.

F. ధురాత్మలు అనేవి నిజము; ధురాత్మలు వ్యక్తిగతము; ధురాత్మలు ఉన్నాయి. వాటి మూలముగాని ఉద్దేశ్యము గాని బయలుపరచబడలేదు. బైబిలు వాటి వాస్తవికతను నొక్కిచెప్పి, వాటి ప్రభావమును తీవ్రముగా అడ్డుకొంది. నిజానికి సాటిలేని ద్వైతవాదము లేదు. దేవుడే సర్వము; దురాత్మ ఓడింపబడి, తీర్పు గావింపబడి, సృష్టినుండి తీసివేయబడుతుంది.

G. దేవుని ప్రజలు దురాత్మను అడ్డుకోవాలి (చూ. యాకోబు 4:7). వీరు దీని అధీనములో ఉండకూడదు (చూ. I యోహాను 5:18). శోధింపబడవచ్చు గాని వాటి సాక్షాలు, ప్రభావాలు నాశనము చేయబడాలి (చూ. ఎఫెసి. 6:10-18). క్రైస్తవ దృష్ట్యా దురాత్మ ఒక బయలుపరచబడిన భాగమే. ఆధునిక క్రైస్తవులకు వీటిని తిరిగి నిర్వచించే అధికారము లేదు (రోడల్ఫ్ బాటల్మేన్ యొక్క లేని సాంప్రదాయము); వ్యక్తిత్వము లేని దురాత్మ (పాల్ తిలిచి యొక్క సాంఘిక నిర్మాణము), పూర్తిగా మానసిక అంశాలతో వివరించే ప్రయత్నము (సిగ్మెండ్ ఫ్రెడ్). దీని ప్రభావము విస్తరించగలదు అయితే ఇది ఓడింపబడినది. విశ్వాసులు క్రీస్తు విజయములో నడవవలసిన అవసరత ఉంది!

Copyright © 2014 Bible Lessons International

**34:11** "పాడుచేయబడుట" (BDB 1062, చూ. 24:10)మరియు "శూన్యము" (BDB 96) అనే పదాలు ఆది. 1:2 లో గ్రహము యొక్క నిరాకార స్థితి కొరకు ఉపయోగింపబడ్డాయి. ఏదోము (అది., తిరుగుబాటు చేసిన జనాంగమంతా) తిరిగి మళ్ళీ అసలు నిరాకరణకు మరియు అయోమయ స్థితికి తేబడుతారు (అది., 13:9-11; యిర్మీయా 4:23-26).

**NASB (సవరించబడిన) వాక్యము: 34:16-17**

**[16]యెహోవా గ్రంథమును పరిశీలించి చదువుకొనుడి**
**ఆ జంతువులలో ఏదియు లేక యుండదు**
**దేని జతపక్షి దానియొద్ద ఉండక మానదు**
**నా నోటనుండి వచ్చిన ఆజ్ఞ యిదే**
**ఆయన నోటి ఊపిరి వాటిని పోగుచేయును.**
**[17]అవి రావలెనని ఆయన చీట్లువేసెను**
**ఆయన కొలనూలు చేత పట్టుకొని వాటికి ఆ దేశమును పంచిపెట్టును.**
**అవి నిత్యము దాని ఆక్రమించుకొనును**
**యుగయుగములు దానిలో నివసించును.**

**34:16 "యెహోవా గ్రంథమును పరిశీలించి చదువుకొనుడి"** ఒక 1వ. వచనము మినహాయించి, ఈ అధ్యాయంలో ఈ వచనానికంటె ముందు ప్రార్థనార్థకాలు లేవు. 1వ. వచనములో యెహోవా వారిని సమీపించుటకు మరియు వినుటకు (రెండు ప్రార్థనార్థకాలు) పిలుస్తున్నాడు, ఇవి అధ్యాయాన్ని ముగిస్తున్న రెండు ప్రార్థనార్థకాలతో జోడుకలిగి ఉన్నాయి (ఒక సహజమైన భాషాంతర సాహిత్య సాంకేతికత).

1. పరిశీలించి, BDB 205, KB 233, *Qal* ప్రార్థనార్థకము
2. చదువుడి, BDB 894, KB 1128, *Qal* ప్రార్థనార్థకము

దేశాలు ఆదికాండము 2వ. అధ్యాయంలో ఇవ్వబడిన అధికారము త్రోసిపుచ్చినాయి, కాబట్టి జంతువులు భూమికి దేవుని ద్వారా కేటాయించడమైంది!

ఈ గ్రంథమును గురించి అనేక అభిప్రాయాలు ఉన్నాయి (BDB 706). కొంతమంది దీనిని ఒక తీర్పు చుట్టగా చూశారు (చూ. 29:11,12; 30:8). మరికొందరు దాని. 7:10; 12:1 మరియు 20:4:15 లలో ప్రస్తావించిన రెండు గ్రంథాలకు ఒక ఛాయవలె ఉందని భావించారు, ఇవి దేవుని జ్ఞాపకానికి ఒక సాదృశ్యాలవలె ఉన్నాయి.

1. ''జీవగ్రంధము''
    a. నిర్గ. 32:32
    b. కీర్త. 69:28
    c. యెషయా 4:3
    d. దాని. 7:10; 12:1
    e. లూకా 10:20
    f. ఫిలిప్పీ. 4:3
    g. హెబ్రీ. 12:23
    h. ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12,15; 21:27
2. కార్యాల/జ్ఞాపకాల గ్రంథము
    a. కీర్త. 56:8; 139:16
    b. యెషయా 65:6
    c. దాని. 7:10
    d. మలాకి 3:16
    e. ప్రక. 20:12-13

▣ **''దానియొద్ద ఉండక మానదు నా నోటనుండి వచ్చిన ఆజ్ఞ యిదే ఆయన నోటి ఊపిరి వాటిని పోగుచేయును''** ఇక్కడ మనకు దేవుని వాక్యము యొక్క శక్తిని సూచిస్తున్న రెండు సాదృశ్యాలు ఉన్నాయి. మొదటిది మిలటరీ సాదృశ్యము కాగా రెండవది సాధారణ పౌరలకు సంబంధించినది. దేవుడు మాట్లాడిదే దానికి ఒక ఉద్దేశముంటుంది (24:3; 25:8; 55:10-11).

▣ **''ఆయన నోటి ఊపిరి వాటిని పోగుచేయును''** గమనికలను మరియు 11:2; 32:15-20 లలోని ప్రత్యేక అంశాలను చూడండి.

11:15 వచనాలలోని జంతువులను/దయ్యాలను దేవుని పోగుచేశాడు.

**34:17** ఇది యెహోషువా 12-19 లోని దేశమును చీట్లు వేసికొని పంచిపెట్టడానికి ఒక సాదృశ్యము (అది., Urim మరియు Thummim). నిబంధన సవరించబడింది మరియు శాశ్వతమైనది అని చెప్పడానికి ఇది ఒక ప్రాచీన పద్ధతి!

# యెషయా 35

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాప్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సీయోను యొక్క ఆనందకర భౌష్యత్తు | సీయోను యొక్క భౌష్యత్తు మహిమ | సీయోను పునరుద్ధరించబడుట | పరిశుద్ధతకు మార్గము | యెరూషలేము యొక్క విజయభేరి |
| 35:1-10 (1-10) | 35:1-7 (1-2) | 35:1-10 (1-2) | 35:1-10 (1-2) | 35:1-10 (1-7) |
| | (3-4) | (3-4) | (3-4) | |
| | (5-7) | (5-7) | (5-7) | |
| | 35:8-10 (8-10) | (8-10) | (8-10) | (8-10) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాప్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాపుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతృష్టి

A. ఈ అధ్యాయం స్పష్టంగా 34వ. అధ్యాయానికి వైపరీత్యము.

B. అయితే ఇది ఎవరిని మరియు ఎప్పుడు ఉద్దేశింపడింది అనేది ప్రశ్న.
   1. ఇది అంత్యకాలములో వాగ్దాన భూమి యొక్క వ్యవసాయ తేజస్సును సూచిస్తున్నదా (అది., నమ్మతున్న యూదా మరియు అన్య విశ్వాసులు)?
   2. ఇది చెరపట్టబడిన అష్షూరీయులు పాలస్తీనాకు (అది., ఇశ్రాయేలు) తిరిగి రావడాన్ని సూచిస్తున్నదా?
   3. కూషు యొక్క శాసనము వలన బబులోను బంధీలు తిరిగి రావడాన్ని సూచిస్తున్నదా (అది., యూదా)?

4. ఇది మెసొపొటేమియా మరియు పాలస్తీన మధ్య ఉన్న ఎడారి దేవుని ప్రజలు తిరిగి పాలస్తీనా రావడానికి ఫలవంతమైన రహదారిగా మారడాన్ని సూచిస్తున్నదా?

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 35:1-10**

[1]అరణ్యమును ఎండిన భూమియు సంతోషించును
అడవి ఉల్లసించి కస్తూరిపుష్పమువలె పూయును
[2]అది బహుగా పూయుచు ఉల్లసించును
ఉల్లసించి సంగీతములు పాడును
లెబానోను సౌందర్యము దానికి కలుగును
కర్మెలు షారోనులకున్న సొగసు దానికుండును
అవి యెహోవా మహిమను
మన దేవుని తేజస్సును చూచును.
[3]సడలిన చేతులను బలపరచుడి
తొట్రిల్లు మోకాళ్లను దృఢపరచుడి.
[4]తత్తరిల్లు హృదయులతో ఇట్లనుడి
భయపడక ధైర్యముగా ఉండుడి
ప్రతిదండన చేయుటకై మీ దేవుడు వచ్చుచున్నాడు
ప్రతిదండనను దేవుడు చేయదగిన ప్రతికారమును ఆయన చేయును
ఆయన వచ్చి తానే మిమ్మును రక్షించును.
[5]గ్రుడ్డివారి కన్నులు తెరవబడును
చెవిటివారి చెవులు విప్పబడును
[6]కుంటివాడు దుప్పివలె గంతులువేయును
మూగవాని నాలుక పాడును
అరణ్యములో నీళ్లు ఉబుకును
అడవిలో కాలువలు పారును
[7]ఎండమావులు మడుగులగును
ఎండిన భూమిలో నీటిబుగ్గలు పుట్టును
నక్కలు పండుకొనినవాటి ఉనికిపట్టులో
జమ్మును తుంగగడ్డియు మేతయు పుట్టును.
[8]అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును
అది పరిశుద్ధ మార్గమనబడును
అది అపవిత్రులు పోకూడని మార్గము
అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును

**మూఢులైనను దానిలో నడచుచు**

**త్రోవను తప్పక యుందురు**

**9అక్కడ సింహముండదు**

**క్రూరజంతువులు దాని ఎక్కవు,**

**అవి అక్కడ కనబడవు విమోచింపబడినవారే అక్కడ నడచుదురు**

**యెహోవా విమోచించినవారు పాటలుపాడుచు**

**తిరిగి  సీయోనునకు వచ్చెదరు**

**10వారి తలలమీద నిత్యానందముండును**

**వారు ఆనందసంతోషములు గలవారై వచ్చెదరు.**

**దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును.**

**35:1 "అరణ్యము"** ఈ పదము నిర్మానుష్యమైన పచ్చటి స్థాలాన్ని సూచిస్తున్నది (BDB 184, చూ. యావేలు 1:19-20).

▣ **"ఎండిన భూమియు"** ఈ పదము (BDB 851) యెండిన, గొడ్డుబోతు భూమిని సూచిస్తున్నది (చూ. 41:18; 53:2; యావేలు 2:20). ''అరణ్యము'' ఒక ఎడారితో జతచేయబడి, ''అరాబా'' తో సమాంతరమై ఉంది, గమనించండి.

▣ **"ఉల్లసించి. . .పూయును"** 1వ. వచనములోని మొదటి రెండు క్రియలు మొక్కలు యొక్క మానవీకరణకు కూడా సమానముగా ఉంది.

1. సంతోషించును, BDB 965, KB 1314, *Qal* సంపూర్ణము (అర్థములో బహుశా జస్సీవు కావచ్చు), ఈ క్రియ 61-66 అధ్యాయాలలో ఎనిమిది సార్లు ఉపయోగింపబడింది.
2. ఉల్లసించును, BDB 162, KB 189, *Qal* జస్సీవు, చూ. వ. 2; 25:9; ఈ క్రియ 61:66 అధ్యాయాలలో నాలుగు సార్లు ఉపయోగించబడింది, చూ. యావేలు 2:21-23

మూడవ క్రియ ''మొగ్గ'' (BDB 897, KB 965, *Qal* అసంపూర్ణము) మొక్కలు ఎలా ఉల్లసిస్తాయో (మానవీకరణము) తెలియజేస్తున్నది. యెషయా తరచూ ప్రకృతి అంశాలను మానవీకరణ చేసి చెపుతుంటాడు.  (చూ. 33:9; 44:23; 55:12, చూ. NASB Study Bible, పే. 1004).

10వ. వచనము మళ్ళీ తిరిగి 51:11 లో చెప్పబడింది.  ఇది క్రొత్తయుగ పునరుద్ధరణకు ఒక చిహ్నముగా ఉంది (చూ. 7:21-25; 27:6; 32:15; 41:8-19; 55:12-13).

▣

| | |
|---|---|
| **NASB, NRSV, Peshitta** | **"కుంకుమపూవు"** |
| **NKJV, JPSOA** | **"రోజాపువ్వు"** |
| **NJB, REB** | **"అస్ఫోదెల్"** |
| **JB** | **"జాజిపువ్వు"** |
| **LXX** | **"కస్తూరిపుష్పము"** |

బైబిలులోని లోని వృక్ష జంతు జాలాలను సరిగ్గా గుర్తించడం (TEV, ''పుష్పాలు'') దాదాపు అసాధ్యమైన అంశము.  రబ్బీలు ఇది (BDB 287) రోజాపువ్వును సూచిస్తున్నదని చెపుతుండగా, లూథరు మరియు కాల్విను ఇది సంపెంగి పూవ్వును సూచిస్తున్నట్లు చెపుతున్నారు. ఎవరి ఊహనైనా అది కేవలం ఊహే!  ఈ అంశాలకు మంచి ఆధారము ''అనువదించేవారి కొరకు సహాయము'' *Fauna and Flora of the Bible*, UBS. శీర్షికలు.

**35:2 "లెబానోను. . . కర్మెలు. . . షారోను"** ఈ మూడు ప్రాంతాలు వాటి వృక్షాదిపత్రములకు ప్రసిద్ధి. ''అమితంగా పూయును'' అనే ఈ వచనము *Qal* భావరూపక సంపూర్ణము మరియు ఇదే మూలపదము యొక్క *Qal* అసంపూర్ణము (BDB 827, KB 965) గా ఉండి, సంపన్న అభివృద్ధి యొక్క తీవ్రతను తెలియజేస్తున్నది.

▣ **"వారు చూచెదరు"** చూడడానికి ఇది మొక్కల మానవీకరణమును కొనసాగిస్తున్నట్లు ఉంది.

**35:3-6** ఈ వచనాలు వివిధ రకాల ప్రజలను ప్రస్తావించుచున్నది.

1. క్షీణమైన (అ. అర్థము ''బలహీనమైన చేతులు'')
2. దుర్బలమైన (అ. అర్థము ''బలహీనమైన మోకాళ్ళు)
3. గుండెదల కలిగిన వారు (అ. అర్థము. ''తొందరపడుతున్న'')
4. గ్రుడ్డివారు (BDB 734)
5. చెవిటివారు (BDB 361)
6. కుంటి వారు (BDB 820)
7. మూగవారు (BDB 48)

ఇంకా ఇది ఈ పునరుద్ధరణ యొక్క క్రొత్త దినమును దేవుడు వారికి ఏమి చేయబోతున్నాడో కూడా తెలియజేస్తున్నది.

1. #1 కొరకు ''ప్రోత్సాహము'' (BDB 304, KB 302, *Piel* ప్రార్థనార్థకము)
2. #2 కొరకు ''బలపరచుట'' (BDB 54, KB 65, *Piel* ప్రార్థనార్థకము)
3. #3 కొరకు
    a. ధైర్యపడుము, BDB 304, KB 302, *Qal* ప్రార్థనార్థకము
    b. భయపడకుము, BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము కాని జస్సీవు భావముతో ఉంది
4. #4 కొరకు, ''కళ్ళు తెరువుము,'' BDB 824, KB 959, *Niphal* అసంపూర్ణము
5. #5 కొరకు ''చెవులు తెరచి వినుట,'' #4 వలె ఒకే క్రియ
6. #6 కొరకు ''జింకవలె గంతులు వేయుము, BDB 194, KB 222, *Piel* అసంపూర్ణము
7. #7 కొరకు ''మూగవాని నాలుగ ఆనందముతో కేకలు వేయును,'' BDB 943, KB 1247, *Qal* అసంపూర్ణము

బాప్తిస్మమిచ్చు యోహాను చెరశాలలో ఉన్నప్పుడు యేసు ఈ సందేశాన్నే ఆయనకు పంపాడు (చూ. మత్తయి 11:4-5; లూకా 7:20-22). యేసు యొక్క పరిచర్యలో క్రొత్తయుగము ప్రతిబింబించింది!

**35:4** తన నిబంధన ప్రజలకు యెహోవా ఏమి వాగ్దానము చేసియున్నాడో గమనించండి.

1. ప్రతీకారము ఆయన వచ్చుచున్నాడు, BDB 668, చూ. 34:8; 59:17; 61:2; 63:4; ద్వితీ. 32:25; యిర్మియా. 50:28
2. తన ప్రతిదండన కూడా వచ్చుచున్నది, BDB 168, చూ. 59:18 (రెండుసార్లు); 66:6, 65:6 కూడా గమనించుము
3. ఆయన వారిని రక్షించును, BDB 446, KB 448, *Hiphil* జస్సీవు, చూ. 25:9; 33:22; 38:20; 45:17; 49:25; 59:1; 63:1,5,9; 64:5

**35:6 "అరణ్యములో నీళ్లు ఉబుకును అడవిలో కాలువలు పారును"** ఈ ప్రకృతి యొక్క సాధర్యము తిరిగి 1, 2 వచనాలకు తిరిగి తీసికెళ్ళుతున్నది. ప్రకృతి అందము మరియు పెరుగుదల యొక్క అద్భుత ప్రదర్శనము దేవుని యొక్క ఆత్మ ప్రత్యక్షతకు ఒక బాహ్య గుర్తు (చూ. 7వ. వచనము).

**35:7 "నక్కలు పండుకొనిన"** Peshitta మరియు KJV ఈ పదాన్ని (BDB 1072) ''రెక్కలగల భయంకర సర్పము'' గా తర్జుమా చేశాయి. Dead Sea Scrolls లో చెప్పబడిన జంతువుల జాబితో చుట్టుప్రక్కల అన్యజనుల విగ్రహాలను సూచిస్తున్నట్లు మనము చూడగలము, కాబట్టి, ఇది బహుశా (1) ఒక నిర్మానుష్య స్థలము లేక (2) దెయ్యాలు నివసించే స్థలముగా గాని సూచిస్తుండవచ్చు (చూ. 34:11-15).

ఈ పద్యకావ్య వరుస యొక్క అసలు అర్థము నక్కల ఎండిపోయిన బిలాలు ఇప్పుడు నీటితో నిండి, తుంగగడ్డి మొలవడానికి సహాయపడుతున్నది.

▣

**NASB** **"దీని దాగు స్థలము"**

**NKJV** **"ఎక్కడైతే అవి పడుకొని ఉన్నాయో"**

**NRSV** **"తుంగ గడ్డి"**

**REB** **"వాటి మృగనివాసాలు"**

MT లో רבצה, BDB 918, ''దీని దాగుచోటు'' అని ఉంది. NRSV దీనిని לבצה కి మార్చింది, (NIDOTTE, వా. 1,పే. 692-693 చూడుము). యెషయా యొక్క DSS చుట్టలో ''ఆయన పడుకొనెను'' నఅ ఉంది.

▣ **"గడ్డి, తుంగ మరియు జమ్ముగా మారును"** గడ్డి తుంగ మరియు జమ్ము అంత పొడవు పెరుగుట అనేది ప్రకృతిలో దేవుని యొక్క ఆశీర్వాదము యొక్క సంపన్న పెరుగుదలకు సాదృశ్యముగా ఉంది.

**35:8 "పరిశుద్ధమార్గము"** యెషయా గ్రంధములో ఇది ఒక సహజ సిద్ధాంతము (చూ. **26:7; 40:3-4; 42:13).** ఇది రాచరిక దర్శనము యొక్క సాదృశ్యము మెస్సయ యొక్క రాకడను చెప్పడానికి కూడా ఉపయోగింపబడింది. బాప్తిస్మమిచ్చు యోహాను ప్రభువ కొరకు మార్గము సిద్ధపరచుటలో ఆయన మలాకీ 4:5 యొక్క ప్రవచనాన్ని నెరవేర్చనానని ఆరోపించుకొన్నాడు. ఇది భౌతిక మార్గము యొక్క సిద్ధబాటుకు ఒక సాదృశ్యము, కాని దీనికి పశ్చాత్తాపమునకు సూచనగల ఆత్మసంబంధ సూచనలు ఉన్నాయి.

**35:9 "అక్కడ సింహముండదు"** క్రూరమృగములు లేకపోవడం లేకక అవి సాధుజంతువులుగా మార్చబడడం దేవుని ఆశీర్వాదమునకు ఒక గుర్తు (చూ. యెషయా 11:6-9). ఇది లేవీ. 26:22 లోని బెదురింపుకు భిన్నముగా కూడా ఉంది.

▣ **"విమోచించిన వారు"** ఈ పదము మొదట దేవునికి మొదటి సంతానాన్ని సమర్పించేదానికి సంబంధించి ఉపయోగింపబడింది (నిర్గ. 13:13,15). ఇక్కడ దీని ప్రాథమిక భావము చెలించవలసని మూల్యము చెల్లించి బానిసత్వమునుండి విడిపించుటగా ఉంది. 9వ. వచనములోని ''విడిపింపబడిన'' (BDB 145 I, KB 169, *Qal* సకర్మక అసమాపకము) మరియు 10వ. వచనము లోని ''విమోచించబడిన'' మధ్య ఉన్న సంబంధము 40:1-3 లో మళ్ళీ చెప్పబడింది. 29:22 లోని ప్రత్యేక అంశము చూడుము.

**35:10 "తిరిగి వచ్చెదరు"** ఈ క్రియ (BDB 996, KB 1427, *Qal* అసంపూర్ణము) అర్థము ''వెనుకకు తిరుగుట'' (అది., పశ్చాత్తాపము లేక దారి మార్చుకొనుట). చాలామంది విశ్లేషకులు దీనిని (మరియు 8వ. వచనాన్ని) బబులోను చెరనుండి తిరిగి వచ్చుటకు ఒక సూచనగా చూశారు (అది., కాబట్టి ఇది 40-66 అధ్యాయాలకు జతచేయబడింది). ఇలా జరిగే వీలు ఖచ్చితంగా ఉంది ఎందుకంటే యెషయా పద్యాకావ్యం ఎప్పుడూ వరుస క్రమంలో వ్రాయబడి ఉండదు. ఇది ''పశ్చాత్తాపము''ను ఒక జీవినశైలి వలె చెప్పిఉండచ్చు (అది., పరిశుద్ధ మార్గము).

▣ **"సీయోను"** ఇది ఆ తరువాత యెరూషలేము పట్టణానికంతటికి పెట్టబడింది (ఏడు కొండల మీద కట్టబడింది), ప్రత్యేకముగా దేవాలయము, ఇది సీయోను పర్వతము మీద కాక, మోరేబు పర్వతము మీద కట్టబడి ఉన్నప్పటికి, దీనికి ఆ పేరు వచ్చింది.

▣ తిరిగి వచ్చినవారు ఇలా సూచించబడ్డారు

1. ప్రభువు విమోచించిన వారు
2. పాటలు పాడుతూ వస్తున్నారు
3. నిత్య సంతోషముతో వస్తున్నారు
4. వారి తలల మీద వీటిని కీరీటముగా ధరించి ఉన్నారు
    a. ఆనందము
    b. ఉత్సాహము
5. విచారము లేదు
6. అవమానము లేదు

▣ **''వారి తలలమీద నిత్యానందముండును''** ''నిరంతరము'' అనే పదము *'olam* (BDB 761) గా ఉంది. 32:14 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **''దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును''** యెషయా 25:8 మరియు ప్రకటన 21:4 చూడుము.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యతే వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. ఈ రకమైన ఆనందము మరియు ఆశీర్వాదము బహిష్కరణ నుండి వచ్చిన తరువాత ఎప్పుడూ రాలేదు, అదే అయితే మరి ఈ అధ్యాయం దేనిని సూచిస్తున్నది?
2. ఈ రెండు పదాల ప్రాముఖ్యమత మరియు తేడాను వివరించండి: ''విమోచింపబడుట'' మరియు ''విడిపించబడుట''.
3. దేవుని యొక్క ప్రత్యక్షత మరియు ఆశీర్వాదానికి గుర్తుగా ప్రకృతి ఎందుకు ఉపయోగింపబడింది?

# యెషయా 36

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| సీయోను యొక్క ఆనందకర భౌష్యత్తు | సీయోను యొక్క భౌష్యత్తు మహిమ | సీయోను పునరుద్ధరించబడుట | పరిశుద్ధతకు మార్గము | యెరూషలేము యొక్క విజయభేరి |
| 35:1-10 (1-10) | 35:1-7 (1-2)<br>(3-4)<br>(5-7)<br>35:8-10 (8-10) | 35:1-10 (1-2)<br>(3-4)<br>(5-7)<br>(8-10) | 35:1-10 (1-2)<br>(3-4)<br>(5-7)<br>(8-10) | 35:1-10 (1-7)<br>(8-10) |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### పూర్వాపర అధ్యయనం (36-39)

A. ఈ అధ్యాయాలు 1-39 (అష్షూరీయుల కాలము) అధ్యాయాలలోని ప్రవక్త యెషయా యొక్క జీవితము మరియు భౌష్యత్తుతో వ్యవహరిస్తున్న యెషయా యొక్క భాగము, 40-46 అధ్యాయాల (బబులోను కాలము మరియు అంత్యకాలము) మధ్య ఒక చారిత్రాత్మక సాహిత్య పరివర్తనను (లేక అనుబంధము, Jewish Study Bible, పే. 853) రూపొందిస్తున్నాయి. ఇలాంటి చారిత్రాత్మక చేర్పు యిర్మీయా 52 లో కూడా ఏర్పడింది, ఇక్కడ 2 రాజులు 24:18-25:30 పునరావృతమైంది.

B. యెషయా లోని ఈ భాగము 38:9-20 తప్ప, 2 రాజులు 18:13-20 వచనాలకు సమానముగా ఉంది; అలాగే 2 దినవృత్తాంతములు 32ను గమనించుము.

C. ఈ భాగము చూడడానికి అష్షూరు మీద (36 మరియు 37 అధ్యాయాలు) ఒక ఉద్ఘాటననుండి బబులోను (38 మరియు 39 అధ్యాయాలు) కు ఒక అవరసమైన పొందికైన పరివర్తనను రూపొందిస్తున్నది.

D. ఇక్కడ అష్షూరు యొక్క సన్హెరీబు యొక్క డిమాండ్లకు మరియు బెదిరింపులకు లోబడుటకు హిజ్కియా తిరస్కరింపుకు మరియు 2 రాజులు 18:14-16 లో హిజ్కియా ఆయనకు కప్పము చెల్లిండాన్ని గురించిన కొంత తర్కణ ఉంది. బహుశా మొదటి హిజ్కియా కప్పము చెల్లించి ఉండచ్చు ఆ తరువాత ఆయన దానిని కట్టడానికి తిరస్కరించి ఉండచ్చు. ఈ రెండు వాక్యభాగాల యొక్క సరైన సంబంధము కేవలము ఊహాభావాలే.

E. ఈ అధ్యాయం మరియు సమాంతరాలకు ''నమ్మకము'' యొక్క కేంద్రీయ ఉపయోగము పా.ని. లోని మిగిలిన ఏ ఇతర వాక్యాలకు లేదు.

1. యెషయా 36:4,5,6 (రెండుసార్లు),7,9,15
2. 2 రాజులు 18:19,20,21 (రెండుసార్లు), 22,24,30; 19:10
3. 2 దినవృత్తాంతములు 32:10

''నమ్మకము'' (בטח) మరియు ''విశ్వాసము'' (אמן, 22:23 లోని ప్రత్యేక అంశము చూడుము) నిబంధనలోని వ్యక్తిగత సంబంధముతో చేరికైన సరైన క్రియాశీలతను అర్ధము చేసికోవడం చాలా కీలకమై ఉంది. ఇది విధేయత కంటె ఎక్కువైనది!

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 36:1-3**

**[1]హిజ్కియా రాజుయొక్క పదునాలుగవ సంవత్సర మున అష్షూరురాజైన సన్హెరీబు యూదా దేశములోని ప్రాకారముగల పట్టణములన్నిటిమీదికి వచ్చి వాటిని పట్టుకొనెను. [2]అంతట అష్షూరు రాజు రబ్షాకేను లాకీషు పట్టణమునుండి యెరూషలేమునందున్న రాజైనహిజ్కియా మీదికి బహు గొప్ప సేనతో పంపెను. వారు చాకి రేవు మార్గమందున్న మెరకకొలను కాలువయొద్ద ప్రవేశింపగా [3]హిల్కీయా కూమారుడును రాజ గృహనిర్వాహ కుడును నైన ఎల్యాకీమును శాస్త్రియగు షెబ్నా యును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడగు యోవాహును వారియొద్దకు పోయిరి.**

**36:1 ''[1]హిజ్కియా రాజుయొక్క పదునాలుగవ సంవత్సరమున''** ఈ యూదా రాజుల పరిపాలన కాలాలు మరియు లౌకిక చరిత్రలతో వారి సంబంధాలను బట్టి చూస్తే ''పదునాలుగు'' అనే పదములో కొంత పాఠ్యభాగ తప్పు ఉందని అనిపిస్తుంది. ఎందుకంటే 2 రాజులు 18:1 హిజ్కియా తన తండ్రితో పాటు క్రీ. పూ. 729 మరియు 715 లో సహ రాజప్రతినిధిగా ఉండి ఆ తరువాత తనంతట తాను క్రీ. పూ. 715 నుండి 686 వరకు రాజుగా ఉండినట్లు చెపుతున్నది, కాబట్టి దీనిని ''హిజ్కియా రాజు యొక్క ఇరువది నాలుగవ సంవత్సరమున'' అని చదవడానికి వీలుంది (చూ. Gleason L. Archer, *Encyclopedia of Bible Difficulties* [ఎన్సైక్లోపీడియా ఆఫ్ బైబిల్ డిఫికల్టీస్] 207,211 పేజీలు; E. J. Young, *Book of Isaiah* [బుక్ ఆఫ్ ఐజియా], 540-542 పేజీలు*; The Expositor's Bible Commentary* [ది ఎక్స్పోజిటార్స్ బైబిల్ కామెంటరీ], వా. 6, పే. 234; J. A. Motyer, *Tyndale OT Commentaries* [టిండేల్ ఓటి కామెంటరీస్], వా. 18, పే. 222).

ఈ సంపుటములోని అనుబంధము నాలుగు, #3 చార్టులో హిజ్కియా యొక్క పరిపాలన కొరకు మూడు వేర్వేరు కాలాలు ఇవ్వబడ్డాయి.

1. John Bright – క్రీ. పూ. 715-687
2. E. J. Young – క్రీ. పూ. 727-699
3. R. K. Harrison
   a. సహపరిపాలన - 729-716/15

b. పరిపాలన - 716/15-687/86

వీరు ముగ్గురు బాగా గౌరవించబడ్డ పండితులు, అయినా వీరి మధ్య తేడాను చూడండి. ఈ పరిపాలన మరియు సహ పరిపాలన కాలాలను మొండిగా నిర్ధారించే విషయంలో జాగ్రత్త వహించండి. పరావస్తుశాస్త్రము నుండి కొత్త సమాచారము ఈ కాలాల స్పష్టంగా తెలుసుకోడానికి సహాయపడుతాయని ఆశిద్దాం!

▣ **''అష్షూరురాజైన సన్హెరీబు యూదా దేశములోని ప్రాకారముగల పట్టణములన్నిటిమీదికి వచ్చి వాటిని పట్టుకొనెను''** అష్షూరీయుల పత్రాల ద్వారా సన్హేరీబు (క్రీ. పూ. 705-681 నుండి పరిపాలించెను) 46 ప్రాకారాలు గల పట్టణాలను జయించాడని ఆరోపించుకొన్నట్లు మనము తెలిసికొన్నాము. సన్హేరీబు పరిపాలన యొక్క అష్షూరీయుల దస్తావేజులను బట్టి క్రీ. పూ. 701 లోని యూదా యొక్క దాడి ఈ వాక్యభాగానికి సరిపోతున్నది.

**36:2** ''**అంతట అష్షూరు రాజు రబ్షాకేను లాకీషును. . .పంపెను''** ఈ పదాన్ని అనేక రకాలుగా అర్థం చేసికొనవచ్చును (BDB 913).

1. ఒక సర్వనామము (NASB, NKJV)
2. ''ముఖ్య నిర్వాహకుడు''
3. ''పర్యవేక్షక అధికారి'' (Peshitta, NIV)
4. ''గవర్నరు'' లేక ''సిబ్బంది యొక్క ముఖ్యాధికారి'' (NKJV footnote)
5. ''ముఖ్య వడ్డించుపరిచారకుడు'' (NJB)

ఆయన వీటిలో దేనికి చెందినవాడైనా, ఆయన అష్షూరీయుల మకాంలలో ఉన్నత స్థాయి అధికారియై (JPSOA footnote) ఉన్నాడు (చూ. 2 రాజులు 18:17).

NIDOTTE, వా. 3, పే. 1029, ఈ కింది అనేక అష్షూరీయుల బిరుదులను పట్టిక చేసింది.

1. Tartān – ఉన్నత కమాండరు, చూ. 2 రాజులు 18:17; యెషయా 20:1
2. Rab sāris – ముఖ్య అధికారి, చూ. 2 రాజులు 18:17
3. Rab sāqēh – పర్యవేక్షణ కమాండరు, చూ. 2 రాజులు 18:17
4. Rab Kisri – సైన్యము యొక్క కమాండరు
5. Rab hanse – యాభైమందికి అధికారి
6. Rab saqu – రాజుకు పాత్రను అందించువాడు
7. Akkadian
   a. Tartan – చూ. పైన ఇవ్వబడిన #1
   b. rabu sa r'si – ముఖ్య నపుంసకుడు లేక మిలటరీ కమాండరు
   c. rab sāqēh – చూ. పై #3
   d. rab saqu – పై #6
8. అరామియ - rb swq – కవాతు యొక్క ముఖ్యఅధికారి

▣ **''లాకీషు''** ఇది అష్షూరీయుల సైన్యము చేత స్వాధీనము చేసికొనబడిన కోస్తా మైదానము మీద ఉండిన ప్రాకార పట్టణాలలో ఒకటి. ఇది షెపెలా లోని యెరూషలేము యొక్క నైరుతి దిశలో దాదాపు ముప్పై మైళ్ళ దూరంలో ఉంది.

▣ **“వారు చాకి రేవు మార్గమందున్న మెరకకొలను కాలువయొద్ద ప్రవేశింపగా”** 7:3లో ఆహాజును యెషయా ఎరుర్కొని అష్షూరును నమ్మవద్దని ప్రాధేయబడిన ప్రాంతము కూడా ఇదే. హిజ్కియా సమాధానము (విశ్వాసము, చూ. 37:14-20,30) ఇచ్చిన ఈ స్థలము వర్సెస్ ఆహాజు యొక్క సమాధానము (అవిశ్వాసము) భౌగోళికంగా ఇదే కావడానికి ఒక ఉద్దేశము ఉండి ఉండచ్చు.

**36:3 “ఎల్యాకీము. . .షెబ్నా . . . యోవాహు”** మనము యెషయా 22:15 మరియు 22:20-24 ను పోల్చిచూచినట్లైతే ఈ ఇద్దరు వారి కార్యనిర్వహణను మార్చుకొన్నట్లున్నారు.

మనము ఐగుప్తీయుల సమాంతరాలను ఉపయోగించగలిగితే ఈ వ్యక్తులు ANE లో వివిధ కార్యదర్శిక అధికారాల స్థాయిలను ప్రదర్శిస్తున్నారు.

1. ఎల్యాకీము
    a. NASB, NKJV, ‘‘గృహాధికారి’’
    b. NRSV, TEV, JPSOA, ‘‘అంతఃపురము యొక్క ఇంచార్జి
    c. REB, ‘‘ఇంటికి సంబంధించిన లెక్కలు చూసేవాడు’’
    d. NJB, ‘‘అంతఃపురము యొక్క యాజమాని’’
2. షెబ్నా
    a. NASB, NKJV, JPSOA, ‘‘లేఖకుడు’’
    b. NRSV, NJB, ‘‘కార్యదర్శి’’
    c. REB, ‘‘సహాయకాధికారి’’
    d. TEV, ‘‘న్యాయస్థాన సెక్రటరీ’’
3. యోవాహు
    a. NASB, NKJV, NRSV, TEV, JPSOA, ‘‘నమోదు చేయువాడు’’
    b. REB, ‘‘రాష్ట్ర సెక్రటరీ’’
    c. NJB, ‘‘వార్తావహుడు’’

**NASB (సవరించబడిన) వాక్యము: 36:4-10**

**[4]అప్పుడు రబ్షాకే వారితో ఇట్లనెనుఈ మాట హిజ్కియాతో తెలియ జెప్పుడి మహారాజైన అష్షూరురాజు సెలవిచ్చినదేమనగా నీవీలాగు చెప్పవలెను. నీవు నమ్ముకొను ఈ ఆశ్ర యాస్పదుడు ఏపాటి ప్రయోజనకారి? [5]యుద్ధవిషయ ములో నీ యోచనయు నీ బలమును వట్టిమాటలే. ఎవని నమ్ముకొని నామీద తిరుగుబాటు చేయుచున్నావు? [6]నలిగిన రెల్లువంటి యీ ఐగుప్తును నీవు నమ్ముకొనుచున్నావు గదా; ఒకడు దానిమీద ఆనుకొన్న యెడల అది వాని చేతికి గుచ్చుకొని దూసిపోవును. ఐగుప్తురాజైన ఫరో అతని నమ్ముకొనువారికందరికి అట్టివాడే. [7]మా దేవుడైన యెహోవాను మేము నమ్ముకొనుచున్నామని మీరు నాతో చెప్పెదరేమో సరే; యెరూషలేమందున్న యీ బలిపీఠము నొద్ద మాత్రమే మీరు నమస్కారము చేయవలెనని యూదావారికిని యెరూషలేమువారికిని ఆజ్ఞ ఇచ్చి, హిజ్కియా యెవని ఉన్నత స్థలములను బలిపీఠములను పడగొట్టెనో ఆయనేగదా యెహోవా. [8]కావున చిత్త గించి అష్షూరు రాజైన నా యేలినవానితో పందెము వేయుము; రెండు వేల గుఱ్ఱములమీద రౌతులను ఎక్కించు టకు నీకు శక్తి యున్న యెడల నేను వాటిని నీకిచ్చెదను. [9]లేనియెడల నా యజమానుని సేవకులలో అత్యల్పుడైన అధిపతియగు ఒకని నీవేలాగు ఎదిరింతువు? రథములను రౌతులను పంపునని ఐగుప్తురాజును నీవు ఆశ్రయించు కొంటివే. [10]యెహోవా సెలవు నొందకయే యీ దేశమును పాడుచేయుటకు నేను వచ్చితినా? లేదుఆ దేశముమీదికి పోయి దాని పాడుచేయుమని యెహోవా నాకు ఆజ్ఞ ఇచ్చెను అని చెప్పెను.**

**36:4** సన్హేరీబు యొక్క ఈ సందేశాన్ని యెరూషలేము గోడల ముందు అందరూ వినబడేలా, భయపడేలా గట్టిగా చదవాలి (చూ. 11-12 వచనాలు)!

ఈ వచనము ''చెప్పుట'' అనే క్రియ యొక్క మూడు వాడకాలను కలిగి ఉంది (BDB 55, KB 65).

1. *Qal* అసంపూర్ణము
2. *Qal* ప్రార్థనార్థకము
3. *Qal* సంపూర్ణము

▣ **''నీవు నమ్ముకొను ఈ ఆశ్ర యాస్పదుడు ఏపాటి ప్రయోజనకారి''** 36 మరియు 37 అధ్యాయాల మిగిలిన భాగానికి ఇది చాలా ప్రాముఖ్యమైన వ్యాఖ్య ఎందుకంటే ''నమ్మకము'' (BDB 105, KB 120, *Qal* సంపూర్ణము, చూ. 12:2; 26:3,4; 31:1; 32:9-11; 36:4,5,6 [రెండుసార్లు],7,9,15; 37:10) అనే హెబ్రీ పదము మీద ఉన్న పదవిన్యాసము ఇది లేక నీవు దేనియందు నమ్మిక ఉంచి ఉన్నావ? అనేది ప్రశ్న. గమనించండి, అష్షూరీయుల తార్కికము వారి అనేక ఇతర అన్యదేవుళ్ళ మీద సాధించిన మిలటరీ విజయాలను ఆధారము చేసికొని ఉంది. మానసిక దాడి చేస్తున్న ఈ వాక్యము యెహోవా తరుపున హిజ్కియా చేస్తున్న కార్యాలను అభ్యంతరపరుస్తున్నట్లు కనిపిస్తున్నాయి, ఇది ఆయన శక్తిని మరియు ప్రజలకు దేవుని మీద నమ్మకాన్ని అభ్యంతరపరచడానికి దారి తీస్తున్నది (చూ. 36:4,5,7,10,15,18; 37:4,6,10,17,20 ప్రత్యేకించి., 23,29). ఇది దాదాపు దానియేలు 3 వలె, యెహోవాయే దేవుడు అని లోకమంతా తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అష్షూరీయుల దేవుళ్ళతో యెహోవా యొక్క ప్రతిఘటనగా ఉంది (చూ. 37:20; 45:6; 2 దిన. 32:7-8).

ఈ ప్రశ్న సాహిత్యభాగానికి ఒక సిద్ధాంతపరమైన ఉద్దేశ్యమై ఉంది.

**36:5**

| | |
|---|---|
| **NASB, NJB** | **''ఒట్టి మాటలు''** |
| **NKJV** | **''ప్రయోజనములేని మాటలు''** |
| **NRSV** | **''కేవలం మాటలే''** |
| **LXX** | **''పైపై మాటలు''** |

LXX తర్జుమా MT తర్జుమాను ఉన్నది ఉన్నట్లు చేసింది (BDB 182 నిర్మాణము BDB 973). ఆలోచించకుడా మాట్లాడే వాడిని గురించిన భాషీయపదము ఇది (చూ. సామె. 14:23).

▣ **''నామీద తిరుగుబాటు చేయుచున్నావు''** ఇది మునుపు హిజ్కియా అష్షూరుకు పన్ను కట్టుతూ ఉండి (cf. II Kgs. 18:7), ఆ తరువాత సన్హేరీబు దండెత్తిన తరువాత ఆయన కట్టడము ప్రారంభించాడనే సత్యాన్ని ఇది స్పష్టంగా సూచిస్తున్నది (చూ. 2 రాజులు. 18:14-16), అయితే మళ్ళీ ఆ తరువాత పన్ను కట్టడానికి రెండవ సారి నిరాకరించాడు.

**36:6 ''నలిగిన రెల్లువంటి యీ ఐగుప్తును నీవు నమ్ముకొనుచున్నావు గదా''** స్పష్టంగా ఐగుప్తుతో సైనికకు హిజ్కియా యొక్క చెడు ఆలోచన పథకాన్ని అష్షూరీయులు రహస్యంగా తెలిసికొన్నట్లున్నారు. యెషయా ఈ పొత్తును మొదట్లో ఖడించాడు (చూ. 30:1-5; 31:1-3).

**36:7 ''హిజ్కియా యెవని ఉన్నత స్థలములను బలిపీఠములను పడగొట్టెనో''** ఇది యెహోవాతో హిజ్కియాకు ఉన్న సంబంధాన్ని ఖండించడానికి ఒక ప్రయత్నము (చూ. 2 రాజులు 18:5). వాదము యొక్క ప్రధానవిషయమేమిటంటే, హిజ్కియా యెహోవా యొక్క స్థానిక ఉన్నతస్థలములను మూయపించాడని యెహోవా కోపముగా ఉన్నాడు (చూ. 2 రాజులు 18:7). ఏది ఏమైనా, ఇది దీనిని అష్షూరీయులు అపార్థము చేసికొన్నారు ఎందుకంటే హిజ్కియా ద్వితీయోపదేశ కాండములో ఆజ్ఞాపించినట్లు సరిగ్గా చేశాడు, యెహోవా ఎన్నుకొన్న చోటులోనే

కేంద్రియముగా ఆరాధన జరగవలసి ఉంది (చూ. ద్వితీ. 12:2-5). ఉన్నత స్థలాలు *Ba'al* మరియు *Asherah* లకు ఆరాధనాస్థలాలుగా ఉన్నాయి (చూ. 2 రాజులు 18:4).

**36:8 "నా యేలినవానితో పందెము వేయుము"** క్రియ (BDB 786, KB 876) ఒక *Hithpael* ప్రార్ధనార్ధకముగా ఉండి, ఒక రాజకీయము యొక్క ప్రతిజ్ఞకు ప్రతిపాదనగా సూచిస్తున్నది (చూ. 2 రాజులు. 18:23; యోబు 17:3; కీర్త. 119:122). సూచన ఏమిటంటే, ''యెహోవాతో నీ ప్రమాణమును వదిలేసి అష్షూరు మీద నమ్మకము ఉంచుకో'' (మరియు సూచకంగా, దాని దేవుళ్ల మీద). ఇది విపరీతముగా ఉంది కాని గుర్తుంచుకోండి, యూదా ఇప్పటికే ఐగుప్తుతో పొత్తుపెట్టుకోడానికి ప్రత్నముచేసి ఉంది (చూ. 6,9 వచనాలు), అంటే ఐగుప్తు దేవతలతో చేరికై ఉంది అని అర్ధము! యూదా ఏకదేవతారాధన పరీక్షకు గురు అవుతున్నది!

▣ **"రెండు వేల గుఱ్ఱములను నీకిత్తును"** ఇది యూదా బలహీన సైన్యము మీద చేసిన వ్యంగ్య మాట. యూదా యొక్క అశ్వబలము మీద లేక ప్రారంభములో అష్షూరు మీద చారిత్రాత్మ సందేహము కొంత ఉంది, కాబట్టి చాలామంది విశ్లేషకులు, ఇది స్పష్టంగా ఆశ్వబలమును సూచిస్తున్నప్పటికిని, ఇది రథములకు ఒక సూచనగా చెప్పుతున్నారు.

**36:9**

| | |
|---|---|
| **NASB, TEV** | **"అధికారి"** |
| **NKJV, NRSV** | **"కాప్టిస్"** |
| **NJB** | **"సైనికులు"** |
| **REB, Peshitta** | **"సేవకులు"** |
| **LXX** | **"గవర్నరు"** |

ఈ పదము (BDB 808, చూ, 2 రాజులు 18:24; NIDOTTE, వా. 3, పే. 603 చూడుము) ఓడింపబడిన ప్రాకారాలు గల యూదా పట్టణాలకు ఈ మధ్యనే నియమింపబడిన గవర్నరును సూచించవచ్చు. ఈ స్థానికి గవర్నమెంటు అధికారులకు ఒక్కొక్కరికి చిన్న మిలటరీ సేనాదళం ఉండేది. స్పష్టంగా లాకీషు ఈ అష్షూరీయుల కార్యనిర్వాహక అధికారి యొక్క ముఖ్యపట్టణముగా మారింది.

కాబట్టి, రబ్షాకేను యొక్క వ్యంగ్య ఆరోపణ అయిన యెరూషలేము తనంతట తాను ప్రాంతీయ, స్థానికి సేన నుండి తప్పించుకొనలేదు అనేది అష్షూరు సైన్యము కంటె చిన్నది.

**36:10 "యెహోవా సెలవు నొందకయే యీ దేశమును పాడుచేయుటకు నేను వచ్చితినా"** ఈ వ్యాఖ్యానం ఈ విషయాలను చెప్పడానికి అష్షూరీయుల చేత చెప్పబడింది (1) వారు యూదా దేవుడిని సంప్రదించలేదు మరియు (2) దేవుడు వారి పక్షమున లేడు! ఇశ్రాయేలీయులకు తీర్పు చెప్పడానికి అష్షూరును ఎన్నుకొన్నాడన్న సంగతి 10:5-7, వారికెలా తెలిసిందో, మనకు తెలియదు. కొంతమంది 37:26కు సంబంధించి ఇది అర్ధ సత్యమే అని భావిస్తున్నారు.

ఈ వచనము తనంతట అదే వ్యతిరేకించుకొంటున్నట్లు కనిపిస్తున్నది

1. ''సంప్రదించలేదు'', అ. అర్ధము, ''దూరంగా ఉండుట'' (BDB 116)
2. ''ప్రభువు నాతో చెప్పెను''

స్పష్టంగా అష్షూరు (అది., సన్హేరీబు) దేవుని చిత్తానికి మరియు ఆయన ప్రజలకు విరోధంగా డంభమైన మాటలు పలుకుతున్నారు!

## NASB (సవరించబడిన) వాక్యము: 36:11-12

**[11]ఎల్యాకీము షెబ్నా యోవాహు అను వారుచిత్తగించుము నీ దాసులమైన మాకు సిరియా భాష తెలియును గనుక దానితో మాట లాడుము, ప్రాకారముమీదనున్న ప్రజల వినికిడిలో యూదుల భాషతో మాటలాడకుమని రబ్షాకేతో అనగా [12]రబ్షాకేఈ మాటలు చెప్పుటకై నా యజ మానుడు నీ యజమానునియొద్దకును నీయొద్దకును నన్ను పంపెనా? తమ మలమును తినునట్లును తమ మూత్రమును త్రాగునట్లును మీతోకూడ ప్రాకారముమీద ఉన్న వారియొద్దకును నన్ను పంపెను గదా అని చెప్పి**

**36:11 "అరామియా. . .యూదియా"** అరామియా (BDB 74) ANE యొక్క అధికారిక భాష మరియు ''యూదియా'' ''హెబ్రీ'' లోని తర్జుమా చేయబడాలి (BDB 397, చూ. 2 రాజులు 18:26,28; 2 దిన. 32:18). ఈ వచనము యొక్క ముఖ్య అంశము హిజ్కియా ప్రతినిధులు అష్షూరీయుల ప్రతినిధిని బెదిరింపులను అర్థంచేసికొనకుండా ఉండడానికి అధికారిక భాషలో మాట్లాడమని అడుగుతున్నారు.

**36:12** ఒక ముట్టడికి సంబంధించిన సమస్యలను గురించి బెదిరింపు ఇది (అది., ఆహారము మరియు నీరు లేకపోవడం, చూ. 2 రాజులు 18:27) ఇది యెరూషలేములో భయము మరియు బాధను కలిగించడానికి చెప్పబడింది. హిజ్కియా యెహోవాయందు నమ్మిక ఉంచి ఉన్నప్పటికి, పౌరులు నమ్మలేదు.

**NASB (సవరించబడిన) వాక్యము: 36:13-20**

**[13]గొప్ప శబ్దముతో యూదాభాషతో ఇట్లనెనుమహారాజైన అష్షూరురాజు సెలవిచ్చిన మాటలు వినుడి. రాజు సెల విచ్చునదేమనగా [14]హిజ్కియాచేత మోసపోకుడి; మిమ్మును విడిపింప శక్తి వానికి చాలదు. [15]యెహోవాను బట్టి మిమ్మును నమ్మించియెహోవా మనలను విడిపించును; ఈ పట్టణము అష్షూరు రాజు చేతిలో చిక్కక పోవునని హిజ్కియా చెప్పుచున్నాడే. [16]హిజ్కియా చెప్పిన మాట మీరంగీకరింపవలదు; అష్షూరురాజు సెలవిచ్చున దేమనగా నాతో సంధి చేసికొని నాయొద్దకు మీరు బయటికి వచ్చినయెడల మీలో ప్రతి మనిషి తన ద్రాక్ష చెట్టు ఫలమును తన అంజూరపు చెట్టు ఫలమును తినుచు తన బావి నీళ్లు త్రాగుచు నుండును. [17]అటుపిమ్మట మీరు చావక బ్రదుకునట్లుగా నేను వచ్చి మీ దేశమువంటి దేశమునకు, అనగా గోధుమలును ద్రాక్షారసమును గల దేశమునకును ఆహారమును ద్రాక్షచెట్లునుగల దేశమునకును మిమ్మును తీసికొని పోదును; యెహోవా మిమ్మును విడిపించునని చెప్పి హిజ్కియా మిమ్మును మోసపుచ్చు చున్నాడు. [18]ఆయా జనముల దేవతలలో ఏదైనను తన దేశమును అష్షూరు రాజు చేతిలోనుండి విడిపించెనా? హమాతు దేవతలేమాయెను? [19]అర్పాదు దేవతలేమాయెను? సెపర్వయీము దేవతలేమాయెను? షోమ్రోను దేశపు దేవత నా చేతిలోనుండి షోమ్రోనును విడిపించెనా? [20]యెహోవా నా చేతిలో నుండి యెరూషలేమును విడిపించు ననుటకు ఈ దేశముల దేవతలలో ఏదైనను తన దేశమును నా చేతిలోనుండి విడిపించినది కలదా? అని చెప్పెను.**

**36:13-16** సన్హేరీబు రబ్షాకేను ద్వారా పంపిన సందేశములో అనేక ప్రార్ధనార్ధకాలు మరియు జస్సివులు ఉపయోగింపబడ్డాయి (బెదిరింపులు మరియు ప్రమాణాలు).

1. వినుము, 13వ. వచనము - BDB 1033, KB 1570, *Qal* ప్రార్ధనార్ధకము
2. హిజ్కియాచేత మోసపోకుడి, 14వ. వచనము - BDB 674, KB 728, వ్యతిరేక *Hiphil* అసంపూర్ణము ఒక జస్సివు భావముతో ఉపయోగింపబడింది, చూ. 37:10; ఇది ఆది. 3:13 లో ఉపయోగించిన క్రియ లాంటిదే!
3. హిజ్కియా యెహోవాను బట్టి మిమ్ములను నమ్మించకుండా చూచుకొనుడి, 15వ. వచనము - BDB 105, KB 120, *Hiphil* అసంపూర్ణము ఒక జస్సివు భావంతో ఉపయోగింపబడింది.
4. హిజ్కియా మాట వినకుడి, 16వ. వచనము - BDB 1033, KB 1570, *Qal* అసంపూర్ణము ఒక జస్సివు భావంతో ఉపయోగింపబడింది.

5. నాతో సంధి చేసికొనుము, 16వ. వచనము - BDB 793, KB 889, *Qal* ప్రార్థనార్థకము
6. నా యొద్దకు మీరు బయటికి రండి, 16వ. వచనము - BDB 422, KB 425, *Qal* ప్రార్థనార్థకము
7. తినుము, 16వ. వచనము - BDB 37, KB 46, *Qal* ప్రార్థనార్థకము
8. తాగుము, 16వ. వచనము - BDB 1059, KB 1667, *Qal* ప్రార్థనార్థకము

**36:17** గమనించండి, సన్హెరీబు యొక్క రెండు ప్రమాణాలు గ్రామాలనుండి వచ్చి ప్రాకారముగల యెరూషలేము పట్టణములో రక్షణ కొరకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి చెప్పబడ్డాయి. ఆయన వారిని వారి సొంత ప్రదేశాలలో ఉండి ఉండమని చెప్పి ఉండచ్చు, అయితే 17వ. వచనము స్పష్టీకరించినట్లు, కొద్దికాలమే ఉండనిచ్చాడు. ఆయన వారి ప్రాణాలను విడిచిపెట్టి ఉండచ్చు, అయితే వారు బహిష్కరణలో ఉన్నారు. ఈ సమయంలో వారు లొంగిపోయినసరే, వారు యూదా దేశము నుండి వారు పారద్రోలబడి ఉండేవారు. ఏది ఏమైనా, అష్షూరు అక్కడికక్కడే ముసలివారిని, యౌవ్వనస్థులను చంపేశాడు!

**36:18 "ఆయా జనముల దేవతలలో ఏదైనను తన దేశమును అష్షూరు రాజు చేతిలోనుండి విడిపించెనా"** ఇక్కడ ఒక సిద్ధాంతపరమైన సవాలు ఉంది. హస్తకవచము క్రిందకు పారవేయబడింది, యెహోవా దానిని పైకి తీస్తాడు!

క్రియ "విడిపింపబడుట" (BDB 664, KB 717) 18-20 వచనాలలో ఐదు సార్లు ఉపయోగింపబడింది. మొదటిది మరియు చివరిది *Hiphil* ప్రార్థనార్థకాలు మరియు మిగతా మూడు *Hiphil* సంపూర్ణాలు.

**36:19 "హమాతు మరియు అర్పాదు దేవతలు"**

1. కేంద్ర సిరియాలో హమాతు ఒక పట్టణము, దీని రాజు అష్షూరు మీద తిరుగుబాటులో పాల్గొని క్రీ. పూ. 720 లో సర్గోను II చేత అణగద్రొక్కబడ్డాడు, దీని జనాభా సమరియాకు పారిపోయింది (చూ. 2 రాజులు 17:24).
2. అర్పాదు ఉత్తర సిరియాలోని ఒక పట్టణము, దీని రాజు అష్షూరు మీద తిరుగుబాటులో పాల్గొని, క్రీ. పూ. 720 లో టిగ్లాత్-ఫిలేసర్ చేత అణగద్రొక్కబడ్డాడు.

వారి దేవుళ్ళ పేర్లు ఏమిటో మనకు సరిగా తెలియదు.

▣ **"సెపర్వయీము దేవతలు"** ఇది బహుశా ఉత్తర బబులోను లోని ఒక పట్టణమై ఉండచ్చు. ఈ ప్రాంతము నుండే సర్గోను II (క్రీ. పూ. 722-705) సమరియాలో స్థిరపడమని బహిష్కృతులను పంపాడు (చూ. 2 రాజులు 17:24). కొంతమంది పండితులు ఇది సమరియాను సూచిస్తున్నట్లు భావిస్తున్నారు (పట్టుబడిన ఇశ్రాయేలు ముఖ్యపట్టణము, క్రీ. పూ. 722).

2 రాజులు 17-31 నుండి వారు పసికందుల బలిద్వారా పూజించే సంతాన సాఫల్య దేవతలు "అద్రమ్మెలెకు మరియు అనెమ్మెలెకు అని తెలిసింది. మొదట చెప్పబడిన పేరు ఆయనను చంపి వేసిన సన్హెరీబు కుమారులలో ఒకని పేరై ఉంది (చూ. 37:38). వారు ఎలా దీనికి సంబంధించి ఉన్నారో మనకు తెలియదు.

▣ **"ఈ దేశముల దేవతలలో ఏదైనను తన దేశమును నా చేతిలోనుండి విడిపించినది కలదా"** ఇది చాలా ఆసక్తిదాయయం ఎందుకంటే సమరియా యొక్క దేవతలు ప్రత్యేకంగా యూదా దేవుతల పట్టికనుండి జాబితాచేయబడ్డారు. వారిద్దరూ యెహోవాను ఆరాధస్తారు, అయితే ఉత్తరమున విగ్రహారాధన చాలా తీవ్రముగా మారింది లేక అష్షూరీయుల సమాచారము చాలా బలహీనంగా ఉండినదో, వారిద్దరూ కూడా యెహోవానే ఆరాధిస్తున్నారన్న విషయం వారికి తెలియదు (చూ. 2 రాజులు 17:5,6,24).

**NASB (సవరించబడిన) వాక్యము: 36:21-22**

**[21]అయితే అతనికి ప్రత్యుత్తర మియ్యవద్దని రాజు సెలవిచ్చి యుండుటచేత వారెంతమాత్రమును ప్రత్యు త్తరమియ్యక ఊరకొనిరి. [22]గృహనిర్వాహకుడును హిల్కీయా కుమా రుడునైన ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నా యును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడగు యోవాహును బట్టలు చింపుకొని హిజ్కియాయొద్దకు వచ్చి రబ్షాకే పలికిన మాటలన్నియు తెలియజెప్పిరి.**

**36:22 "బట్టలు చింపుకొని"** 15:1 లోని ప్రత్యేక అంశము: దుఃఖము యొక్క ఆచారాలు చూడుము.

# యెషయా 37

### ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| హిజ్కియా యెషయా సహాయాన్ని కోరుట | యెషయా విడుదలకు భరోసా ఇచ్చుట | హిజ్కియా యెషయాను సంప్రదించుట | రాజు యెషయా సలహాను అడుగుట | ప్రవక్త అయిన యెషయాను సంప్రదించుట |
| 37:1-4<br>37:5-7 | 37:1-7 | 37:1-4<br>37:5-7 | 37:1-4<br>37:5-7 | 37:1-4<br>35:5-7 |
| | సన్హేరీబు యొక్క బెదిరింపు మరియు హిజ్కియా ప్రార్థన | | అష్షూరీయులు మరొక బెదిరింపు పంపుట | పాత్ర అందించువాడు మళ్ళీ తన యజమాని దగ్గరకు రావడం |
| 37:8-13 | 37:8-13 | 37:8-13 | 37:8-13 | 37:8-9a<br>సన్హేరీబు కార్యాల రెండవ వృత్తాంతము |
| దేవాలయములో హిజ్కియా ప్రార్థన | | | | 37:9b-13 |
| 37:14-20<br>యెషయా ద్వారా దేవుడు సమాధానమిచ్చుట | 37:14-20<br>సన్హేరీబును గురించిన యెహోవా వాక్కు | 37:14-20 | 37:14-20<br>రాజుకు యెషయా సందేశము | 37:14-20<br>యెషయా జోక్యము |
| 37:21-29 (22b-29) | 37:21-29<br>(22b)<br>(23-25)<br>(26-27)<br>(28-29) | 37:21-29 (22b)<br>(23-25)<br>(26-27)<br>(28-29) | 37:21-25<br><br>37:26-27<br>37:28-29 | 37:21-29 (22b-25)<br><br>(26-29)<br>హిజ్కియాకు ఒక సంకేతము |
| 37:30-32 | 37:30-32<br>(30b-32) | 37:30-32 | 37:30-32 | 37:30-32<br>అష్షూరును గురించిన ప్రవచనము |
| 37:33-35<br>అష్షూరీయులు నాశనము చేయబడిరి | 37:33-35<br>(33b-35)<br>సన్హేరీబు యొక్క ఓటమి మరియు మరణము | 37:33-35 | 37:33-35 | 37:33-35 (33b-35)<br>సన్హేరీబు శిక్షింపబడెను |
| 37:36-38 | 37:36-38 | 37:36-38 | 37:36-38 | 37:36<br>37:37-38 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

## *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవాపేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

A. 1-7 వచనాలు 36వ. అధ్యాయంలోని అష్షూరీయుల సందేశానికి హిజ్కియా యొక్క ప్రతిస్పంధన

B. 1-7 మరియు 14-20 వచనాలు వేర్వేరు ప్రతిస్పందనలేమో తెలియదు. చూడడానికి సందర్భానుసారంగా 8-9 వచనాల తరువాత సన్హేరీబు యెరూషలేముకు రెండవ ఉత్తరం పంపినట్లుంది. 14-20 వచనాలు రెండవ ఉత్తరానికి హిజ్కియా సమాధనమైనట్లుంది, ఇది మొదటి దాని వలె ఉంది.

బహుశా 1-7 వచనాలలో హిజ్కియా యెహోవాను మరియు ఐగుప్తును నమ్ముకొని ఉన్నట్లుంది కాని 9వ. వచనము తరువాత ఆయన కేవలము యెహోవాను మాత్రమే నమ్మవలసి వచ్చింది (చూ. 14-20,30).

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 37:1-4**

**[1]హిజ్కియా విని తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని యెహోవా మందిరమునకుపోయి [2]గృహ నిర్వాహకుడగు ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నాను, యాజకులలో పెద్దలను, ఆమోజు కుమారుడును ప్రవక్తయు నైన యెషయాయొద్దకు పంపెను. [3]వీరు గోనెపట్ట కట్టు కొనినవారై అతనియొద్దకు వచ్చి అతనితో ఇట్లనిరి హిజ్కియా సెలవిచ్చునదేమనగాఈ దినము శ్రమయు శిక్షయు దూషణయు గల దినము, పిల్లలు పుట్టవచ్చిరి గాని కనుటకు శక్తి చాలదు. [4]జీవముగల దేవుని దూషించు టకై అష్షూరురాజైన తన యజమానునిచేత పంపబడిన రబ్షాకే పలికిన మాటలు నీ దేవుడైన యెహోవా ఒకవేళ ఆలకించి, నీ దేవుడైన యెహోవాకు వినబడియున్న ఆ మాటలనుబట్టి ఆయన అష్షూరురాజును గద్దించునేమో. కాబట్టి నిలిచిన శేషముకొరకు నీవు హెచ్చుగా ప్రార్థన చేయుము.**

**37:1 "తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని"** ఇవి దుఃఖానికి చిహ్నాము. 15-2-3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"యెహోవా మందిరము"** ఇది యెరూషలేము లోని దేవాలయమును సూచిస్తున్నది. ఆయన సరిగ్గా దేవాలయములోని ఏ ప్రాంతములో ప్రవేశించాడో తెలియదు. కేవలము యాజకులు మరియు లేవీయులు మాత్రము పరిశుద్ధ కట్టడములోనికి పోగలరు. ఏది ఏమైనా, ఇక్కడ ప్రత్యేకించబడిన ఒక ప్రత్యేక స్థలము శ్రేష్ఠులుకు వీలైనంత దగ్గరలో ఉండి పండుగ ఆచార వ్యవహారాలను చూచుటకు వీలు కలిగించే స్థలము ఒకటి ఉంది.

**37:2 "ఎల్యాకీము. . .షెబ్నా"** 36:3,22 లోని నోట్ చూడుము.

**37:3** హిజ్కియా పరిస్థితిని తేటగా వివరించాడు (చూ. 2 రాజులు 19:3).

1. NASB, NRSV, ''విపత్తు దినము'' (BDB 865 I)
   NKJV, ''కష్టదినము''
   NJB, ''శ్రమపడు దినము''
   LXX, ''బాధకరమైన దినము''
2. NASB, NKJV, NRSV, ''గద్దింపు దినము'' (BDB 407)
   NJB, ''శిక్షించు దినము''
   LXX, ''దూషణ దినము''
3. NASB, ''తరస్కార దినము'' (BDB 611)
   NKJV, ''దేవదూషణ దినము''
   NRSV, NJB, ''అవమాన దినము''
   LXX, ''ఒక తిరస్కార దినము''
4. LXX, Peshitta, ''ఒక కోప దినము''
5. ''ప్రసవ సమయము, అయితే కనడానికి శక్తి లేదు''

ఇవన్ని కూడా యెహోవా యొక్క కార్యాలను సూచిస్తున్నయే కాని అష్షూరు కార్యాలను కాదు. సమస్య నిబంధన అవిధేయత మరియు విశ్వాసరాహిత్యము అని హిజ్కియాకు తెలుసు. నిజానికి సమస్య అష్షూరు కాదు, అది కేవలం అవిధేయులైన నిబంధన ప్రజలకు తీర్పు చెప్పడానికి అది ఒక పరికరము మాత్రమే.

**37:4** అష్షూరు అహంకారముతో (చూ. 36:15,18,20) చేస్తున్న దేవదూషణ (అది., "తిరస్కారం," BDB 357, KB 355, *Piel* భావరూపక అప్రత్యక్షభుక్తము, చూ. 17,23,24 వచనాలు) యెహోవా విన్నప్పుడు ఆయన తన నామాన్ని సంరక్షించుకొంటాడని హిజ్కియా నిరీక్షణ కలిగి ఉన్నాడు (అది., యెహె. 36:22-23).

▣ **"నిలిచిన శేషము"** ఈ పదము సందర్భాన్ని బట్టి అనేక భావాలతో ఉపయోగించుకొనవచ్చు. 1:9లోని ప్రత్యేక అంశము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 37:5-7**

**[5]రాజైన హిజ్కియా సేవకులు యెషయా యొద్దకు రాగా [6]యెషయా వారితో ఇట్లనెను మీ యజమానునికి ఈ మాట తెలియజేయుడి; యెహోవా సెలవిచ్చునదేమనగా అష్షూరురాజు సేవకులు నన్ను దూషింపగా నీవు వినిన మాటలకు భయపడవద్దు. [7]అతనిలో ఒక ఆత్మను నేను పుట్టింతును; వదంతి విని తన దేశమునకు వెళ్లిపోవును. అతని దేశమందు ఖడ్గముచేత అతనిని కూలజేయుదును.**

**37:6** హిజ్కిగా పంపిన సేవకులకు యెషయా సరిగ్గా యెహోవా చెప్పినట్లే ఎలా సమాధానమిచ్చి పంపాడో గమనించండి (చూ. 21వ. వచనము)!

▣ **"భయపడవద్దు"** ఈ వాజ్మాలం (BDB 431, KB 432, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది) యెహోవా నాయకులకు ఆయన నుండి పలుమార్లు వస్తున్న సందేశమై ఉంది (చూ. 7:4; 8:12; 10:24; 35:4; 40:9; 41:10,13,14; 43:1,5; 44:2;

51:7; 54:4; ఆది. 15:1; 21:17; 26:24; 46:3; నిర్గ. 20:20; సంఖ్యా. 14:9; ద్వితీ. 1:21,29; 3:2,22; 7:18; 20:1,3; 31:6,8; యెహో. 8:1; 10:8,25; 11:6; న్యాయ. 6:23, మొ.).

**37:7**

| | |
|---|---|
| **NASB, NJB, LXX** | **"ఒక ఆత్మను ఆయనలో పుట్టింతును"** |
| **NKJV** | **"ఆయన మీదకు ఒక ఆత్మను పంపెదను"** |
| **NRSV** | **"నేనే ఆయనలో ఒక ఆత్మను పుట్టింతును"** |
| **TEV** | **"యెహోవా చక్రవర్తిని వినేలా చేస్తాడు"** |
| **REB** | **"ఆయన నీతిని నేను తీసికొని వస్తాను"** |
| **Peshitta** | **"ఆయన మీదికి వడగాలి పంపెదను"** |

MT లో *ruah* (BDB 924) అని ఉంది, అంటే, ఈ సందర్భములో ఇది ఒక అంతర్భావము లేక కృంగిపోతున్న మరియు నిషేధింపబడుతున్న భావము అనే అర్థాన్నిస్తున్నది. ''మహారాజైన'' అష్షూరు రాజు (చూ. 36:4) ఇశ్రాయేలు దేవునిచేత నడిపింపబడుతున్నాడు!

▣ **"వదంతి విని తన దేశమునకు వెళ్లిపోవును"** హిజ్కియా సహాయము కొరకు తన వైపుకు తిరగాడు గనుక (ఆహాజు కోరలేదు) ఇది ఆయనకు యెహోవా ఇచ్చిన సమాధానము. ఆయన సైన్యాన్ని తారుమారు చేసి వారిని ఇంటికి పంపివేయును (చూ. 37వ. వచనము). కొంతమంది 9వ. వచనము ఈ వధంతిని నెరవేర్చలేదా అని ఆశ్చర్యపడవచ్చు, అది అలాగే ఉంది, ఈ సంధ్బములో ఇది ఆయనను తిరిగి బలవంతంగా అష్షూరుకు తిరగి రప్పింది వధంతిని సూచించింది, కేవలం యుద్ధంలో ఐగుప్తులో కలవడం మాత్రమే కాదు.

▣ **"అతని దేశమందు ఖడ్గముచేత అతనిని కూలజేయుదును"** ఈ ప్రవచనము యొక్క చారిత్రాత్మక నెరవేర్పు కొరకు 38వ. వచనము చూడుము.

**NASB (సవరించబడిన) వాక్యము: 37:8-13**

**[9] అంతట కూషురాజైన తిర్హాకా తన మీద యుద్ధము చేయుటకు వచ్చెనని అష్షూరు రాజునకు వినబడి నప్పుడు అతడు హిజ్కియాయొద్దకు దూతలను పంపి యీలాగు ఆజ్ఞ ఇచ్చెను. [10]యూదా రాజగు హిజ్కియాతో ఈలాగు చెప్పుడి యెరూషలేము అష్షూరురాజు చేతికి అప్పగింపబడదని చెప్పి నీవు నమ్ముకొనియున్న నీ దేవునిచేత మోసపోకుము. [11]అష్షూరురాజులు సకలదేశము లను బొత్తిగా నశింపజేసిన సంగతి నీకు వినబడినది గదా; నీవుమాత్రము తప్పించుకొందువా? [12]నా పితరులు నిర్మూ లముచేసిన గోజాను వారు గాని హారానువారు గాని రెజెపులు గాని తెలశ్శారులోనుండిన ఏదెనీయులు గాని తమ దేవతల సహాయమువలన తప్పించుకొనిరా? [13]హమాతు రాజు ఏమాయెను? అర్పాదురాజును సెపర్వయీము హేన ఇవ్వా అను పట్టణముల రాజులును ఏమైరి? అని వ్రాసిరి**

**37:9-11** ఇది మళ్ళీ 36:13-20 వచ్చింది.

**37:9 "కూషురాజైన తిర్హాకా"** ఈ వచనమునకు సంబంధించి కొంత చారిత్రాత్మక సమస్య ఉంది ఎందుకంటే ఈ వ్యక్తి ఐగుప్తు ప్రస్తుత ఫరో యొక్క తమ్ముడైనప్పుటికి, షబాకా మేనల్లుడు, షెబిట్కు క్రీ. పూ. 407/06 – 690 వరకు పరిపాలించాడు. తిర్హాకా ఫరో అయి క్రీ. పూ. 690 – 664 వరకు పాలించాడు. ఈయన ఇతియోపియా యొక్క రాజుగా కూడా తెలియబడ్డాడు (చూ. 2 రాజులు 19:9). ఏది ఏమైనా, ఇది బహుశా

ఒక మిలటరీ పేరు కావచ్చు లేక ఒక కాల గణన దోషం కావచ్చు (ఒకడు ఆ తరువాత వచ్చిన సంఘటనను లేక వ్యక్తికి సంబంధించనది పూర్వము జరిగినట్లు చదవడం). కాబట్టి, ఈ వాక్యములో, తిర్హాకా కేవలం సైన్యముతో పంపబడిన ఫరో యొక్క ప్రతినిధి మాత్రమే.

**37:12-13** ఇక్కడ అష్షూరు మునుపు జయించిన అనేక భౌగోళిక ప్రాంతాలు చెప్పబడ్డాయి.

1. గోజాను – 2 రాజులు. 17:6; 18:11; 2 దిన. 5:26 లలో ఇది మెసొపొటేమియాలోని ఒక నదివలె చెప్పబడింది (అది., ప్రాంతము), ఇక్కడికే రూబేను, గాదు మరియు మనేష్షే యొక్క ప్రాంతాలనుండి బహిష్కరించబడిన ప్రజలను టిగ్లాత్-పిలేసరు III ఉంచాడు, ఆ తరువాత సర్గోను II ఉత్తరదిశలోని పది తెగలలోని అనేకమందిని ఇక్కడకు తెచ్చాడు.
2. హారాను – ఇది అష్షూరులోని ఒక పట్టణము (చూ. ఆది. 12:4; 24:4), ఇది తిరుగుబాటు చేసి, క్రీ. పూ. 763 లో అష్షూరు-దాను చేత నాశనము చేయబడింది.
3. రెజెపు – ఇది అష్షూరులోని మరొక ప్రధానమైన పట్టణము, షెల్మానెజరు III చేత జయింపబడింది (క్రీ. పూ. 858-824). ఇది అనేకసార్లు జయింపబడి ఉండచ్చు, అయితే తెలిసిన సమాచారం కొంత మాత్రమే.
4. తెలశ్శారు – ఇది ఒక పట్టణము లేక ఏదోను రాజ్యము కావచ్చు, ఇది షెల్మానెజరు III చేత జయింపబడింది. ఇది ఎలాము సరిహద్దుకు దగ్గరలో ఉండేది.
5. హమాతు – ఇది ఇశ్రాయేలు సరిహద్దు మీద ఉన్న ఉత్తర సిరియాలోని ఒక పట్టణము. దీనిలోని కొంతమంది పౌలురు ఇశ్రాయేలుకు పంపబడ్డారు.
6. అర్పాదు - ఇది ఉత్తర సిరియాలోని పట్టణము, ఇది ఒక ప్రాంతానికి ముఖ్యపట్టణము లేక ఒక చిన్న రాజ్యము కావచ్చు (Bit-Agusi). ఇది క్రీ. పూ. 740 లో టిగ్లాత్-పిలేసరు III చేత ఓడింపబడింది.
7. లాయీరు – ఇది ఉత్తర బబులోనులోని ఒక పట్టణము, దీని అక్షరాలు ‘‘పట్టణము’’ నకు దగ్గరలో ఉంటాయి (BDB 746, עִיר, NJB, NET Bible).
8. సెపర్వయీము – 36-19 లోని నోట్ చూడుము
9. హేన – ఇది బహుశా మెసొపొటేమియా పైభాగాన ఉన్న పట్టణము కావచ్చు (చూ. ABD, వా. 3, పే. 137).
10. ఇవ్వా – ఇది తెలయని ప్రాంతము. కొంతమంది ఇది #8 మరియు #9కి సంబంధించి, ఒక స్థానికి దేవుని పేరు కలిగి ఉందని భావిస్తున్నారు.

ప్రత్యేకించి ఈ పట్టణాలు ప్రస్తావించడానికి గల ఉద్దేశము (ఇవి బహుశా హిజ్కియాకు తెలిసి ఉండచ్చు లేక సన్హేరీబు జయించిన అష్షూరు నుండి పాలస్తీనాకు వెళ్ళే దారిలో ఉండచ్చు) అష్షూరీయుల మిలటరీని ఎవరుగాని ఆపలేరు అని చెప్పడానికై ఉంటుంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 37:14-20**

**[14]హిజ్కియా దూతలచేతిలోనుండి ఆ ఉత్తరము తీసికొని చదివి యెహోవా మందిరములోనికి పోయి యెహోవా సన్నిధిని దాని విప్పి పరచి [15]యెహోవా సన్నిధిని ఇట్లని ప్రార్థనచేసెను [16]యెహోవా, కెరూబుల మధ్యను నివసించుచున్న ఇశ్రాయేలీయుల దేవా, భూమ్యాకాశములను కలుగజేసిన అద్వితీయ దేవా, నీవు లోకమందున్న సకల రాజ్యములకు దేవుడవై యున్నావు. [17]సైన్యముల కధిపతివగు యెహోవా, చెవి యొగ్గి ఆలకిం చుము; యెహోవా, కన్నులు తెరచి దృష్టించుము; జీవము గల దేవుడవైన నిన్ను దూషించుటకై సన్హెరీబు పంపిన వాని మాటలను చెవినిబెట్టుము. [18]యెహోవా, అష్షూరు రాజులు ఆ జనములను వారి దేశములను పాడు చేసి [19]వారి దేవతలను అగ్నిలో వేసినది నిజమే. ఆ రాజ్యముల దేవతలు నిజమైన దేవుడు కాక మనుష్యులచేత చేయబడిన కఱ్ఱలు రాళ్లు గాని దేవతలు కావు గనుక వారు వారిని నిర్మూలముచేసిరి. [20]యెహోవా, లోకమందున్న నీవే నిజముగా నీవే అద్వితీయ దేవుడవైన యెహోవా వని సమస్త జనులు తెలిసికొనునట్లు అతని చేతిలోనుండి మమ్మును రక్షించుము.**

**37:14** ఇది స్పష్టంగా చారిత్రాత్మక వృత్తాంత తాజా వివరణము. ఇది చాలా రేఖాయుతము మరియు ఖచ్చితమై ఉంది. పాఠకులు హిజ్కియా యెహోవాను దేవాలయ ప్రాంగణములో ఏదో ఒక చోట కలిసికొంటున్నట్లు చూడగలడు (చూ. 1 రాజులు 8:33), ఈ అష్షూరీయుల సందేశాలను ఆయన ముందర చదవడానికి వీలుగా విప్పుతున్నాడు. 4వ. వచనములో హిజ్కియా అష్షూరు రాజు నుండి వచ్చిన సందేశాన్ని రబ్షాకే చదవడం యెహోవా విన్నాడు అని ప్రస్తావించాడు. హిజ్కియా ఇప్పుడు వారి యొక్క అహంకార మరియు దేవదూషణ స్వభావాన్ని గురించి గుర్తుచేయాలనుకొంటున్నాడు!

**37:16** యెహోవాను హిజ్కయా ఏ పేర్లతో మరియు విధానాలతో సూచించాడో గమనించండి.

1. సైన్యములకధిపతియగు యెహోవా
2. ఇశ్రాయేలీయుల దేవుడు (*Elohim*), చూ. యెహో. 7:13,19,20
3. కెరూబుల మధ్యలో నివసించుచున్న, చూ. నిర్గ. 25:22; 1 సమూ. 4:4; 2 సమూ. 6:2; 2 రాజులు 19:15; 1 దిన. 13:6; కీర్త. 80:1; 99:1
4. నీవు దేవుడపై ఉన్నావు (*Elohim*), చూ. ద్వితీ. 10:17
5. నీవు ఒక్కడివే, ఈ పదము (BDB 94) ఇక్కడ ఏకదేవాత్వన్ని మరియు లోకమునంతటిని విమోచించడానికి యెహోవా ఇశ్రాయేలీయులను ఒక పరికరముగా ఎన్నుకోవడాన్ని తెలియజేస్తున్నది.
6. నీవు భూమ్యాకాశములను సృష్టించితివి, 42:5; 45:18; ఆది. 1:1

1:1 లోని ప్రత్యేక అంశము: దేవునికి ఉన్న పేర్లు చూడుము.

**37:17** హిజ్కియా యొక్క ప్రార్థనలో వరుస ప్రార్థనార్థకాలు ఒక భక్తిగౌరముతో కూడిని విన్నపాల కొరకు ఉపయోగించబడ్డాయి.

1. చెవియొగ్గి, BDB 639, KB 692, *Hiphil* ప్రార్థనార్థకము, చూ. దాని. 9:18
2. ఆలకించుము, BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము
3. నీ కన్నులు తెరచి, BDB 824, KB 959, *Qal* ప్రార్థనార్థకము, చూ. దాని. 9:18
4. దృష్టించుము, BDB 906, KB 1157, *Qal* ప్రార్థనార్థకము
5. చెవినబెట్టుము, #2 లాగానే

హిజ్కియా దేవుడిని వినమని, చూడమని సన్హేరీబు యొక్క యొక్క అహంకారిక, దేవదూషణ సందేశానికి ప్రతిస్పంధించమని ఒక మానవీకరణ భాషను ఉపయోగిస్తున్నాడు.

ఇదే క్రియలు 1 రాజులు 8:29,52; 2 దిన. 6:39-40; 7:15 లో దేవాలయాన్ని సమర్పించినప్పుడు సొలొమోను ఉపయోగించాడు.

▣ **''జీవముగల దేవుడు''** ఈ వచనము చాలా మానవీకరణ భాషకలిగి ఉంది (6:1లోని ప్రత్యేక అంశము చూడుము), ఒకవేళ ఆయన మానవుడై ఉంటే ఆయన శరీర భాగాలను ఆరోపితం చేస్తూ ఉంది. పా.ని. దేవుడు ఒక నిత్యము, మరియు నిత్యనివాసిగల ఆత్మగా ప్రదర్శించింది. ''జీవముగల దేవుడు'' అనే పదము నిర్గ. 3:14 లోని యెహోవా పేరు మీద ఉన్న పదవిన్యాసమై ఉంది, అర్థము ''ఉన్నవాడను''.

**37:18** ఖచ్చితంగా సన్హేరీబు యొక్క ఆరోపణలలతో సత్యప్రమాణము ఉంది.

**37:19** 18వ. వచనము యొక్క సత్యము ఎక్కువచేసి చెప్పబడింది, ఎందుకంటే పట్టణ దేవుళ్ళు ఒక విగ్రహాలు వలె చెప్పబడ్డాయి, సత్యమైన, ఏకైక దేవుడిని కాదు! విగ్రహాలు మానవుల చేతితో చేయబడిన బొమ్మలు. అవి యెహోవా చేసినట్లు, చేస్తున్నట్లు, చేయబోతున్నట్లు వినలేవు, చూడలేవు, స్పందించనూ లేవు (అది., 17వ. వచనము)!

**37:20** ఈ వచనానికి రెండు క్రియలు ఉన్నాయి.

1. రక్షించుము, BDB 446, KB 448, *Hiphil* ప్రార్థనార్థకము, చూ. 25:9; 33:22; 35:4. ఇది 40-66 అధ్యాయాలలో నలుబదిసార్లు ఉపయోగించబడింది.
2. తెలుసుకొనునట్లు, BDB 393, KB 390, *Qal* ప్రార్థనార్థకము జస్సీవు భావముతో ఉపయోగింపబడింది. 19:21 లోని ప్రత్యేక అంశము చూడుము.

ఇది చాలా ముఖ్యమైన వచనము మరియు ఇది దేవుని కార్యాల వెనుక ఉన్న ఉన్నత ఉద్దేశ్యాన్ని తెలియజేస్తున్నది. ఇశ్రాయేలీయులు యాజక రాజ్యంగా ఉండడానికి ఉద్దేశింపబడ్డారు (చూ. నిర్గ. 19:5-6). అబ్రహాము ప్రారంభ పిలుపు నుండి (చూ. ఆది. 12:3), లోకమంతటితో వ్యవహరించడము దేవుని ప్రణాళికగా ఉంది (చూ. 45:8,22). 1:3 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"నీవే నిజముగా నీవే అద్వితీయ దేవుడవు"** ఇది ఖచ్చితంగా ప్రాచీన లోకములోని ఇశ్రాయేలీయుల దేవుని యొక్క ప్రత్యేకతను చెప్పడమే. ఆయన ఒక్కడే దేవుడు. ఇంకే దేవుడు లేడు (చూ. 43:11; 45:5,18,21-22). ఇది ఏకదేవత్వము యొక్క సిద్ధాంతపరమైన వాఙ్మూలము!

MT లో ''అద్వితీయ దేవుడు'' అనే వచనము లేదు కాని DSS, LXX లలో ఉంది మరియు ఇది 1 రాజులు 19:19 కి సమానముగా ఉంది.

**NASB (సవరించబడిన) వాక్యము: 37:21-29**

**21అంతట ఆమోజు కుమారుడైన యెషయా హిజ్కియా యొద్దకు ఈ వర్తమానము పంపెను ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చునదేమనగా అష్షూరు రాజైన సన్హెరీబు విషయమందు నీవు నా యెదుట ప్రార్థన చేసితివే.**

**22అతనిగూర్చి యెహోవా సెలవిచ్చుమాట ఏదనగా**
**సీయోను కుమారియైన కన్యక నిన్ను దూషణ చేయు చున్నది**
**ఆమె నిన్ను అపహాస్యము చేయుచున్నది**
**యెరూషలేము కుమారి నిన్ను చూచి తల ఊచు చున్నది.**
**23నీవు ఎవరిని తిరస్కరించితివి?**
**ఎవరిని దూషించితివి?**
**నీవు గర్వించి యెవరిని భయపెట్టితివి?**
**ఇశ్రాయేలీయుల పరిశుద్ధదేవునినే గదా?**
**24నీ దూతలచేత యెహోవాను తిరస్కరించి నీ వీలాగు పలికితివి**
**నా రథముల సముదాయముతో నేను పర్వత శిఖర ముల మీదికిని లెబానోను పార్శ్వములకును ఎక్కియున్నాను**
**ఎత్తుగల దాని దేవదారు వృక్షములను శ్రేష్ఠమైన సరళవృక్షములను నరికివేసియున్నాను**
**వాని దూరపు సరిహద్దులలోనున్న సత్రములలోనికిని కర్మెలు**
**ఫలవంతములగు క్షేత్రమైన అడవి లోనికిని ప్రవేశించియున్నాను.**
**25నేను త్రవ్వి నీళ్లు పానముచేసియున్నాను**
**నా అరకాలిచేత నేను దిట్టమైన స్థలముల నదుల నన్నిటిని ఎండిపోచేసియున్నాను**
**26నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియు**
**పురాతన కాలమందే దీని నిర్ణయించితిననియు**

**నీకు వినబడలేదా?**

**ప్రాకారములుగల పట్టణములను నీవు పాడు దిబ్బ లుగా చేయుట నా వలననే సంభవించినది.**

**[27]కాబట్టి వాటి కాపురస్థులు బలహీనులై జడిసిరి.**

**విభ్రాంతినొంది పొలములోని గడ్డివలెను కాడవేయని చేలవలెను అయిరి.**

**[28]నీవు కూర్చుండుటయు**

**బయలువెళ్లుటయు లోపలికి వచ్చుటయు**

**నామీదవేయు రంకెలును నాకు తెలిసేయున్నవి.**

**[29]నామీద నీవు వేయు రంకెలును**

**నీవు చేసిన కలహమును నా చెవులలో జొచ్చెను**

**నా గాలము నీ ముక్కునకు తగిలించెదను**

**నా కళ్లెము నీ నోటిలో పెట్టి నిన్ను మళ్లించెదను**

**నీవు వచ్చిన మార్గముననే నిన్ను మళ్లించెదను.**

**37:21-24** ఇది హెజ్కియా యొక్క విశ్వాసము మరియు అష్షూరు సందేశానికి యెహోవా ఇచ్చిన సమాధానము, వారు దేవుని ఉద్దేశాన్ని మీరి, అహంకారులు మరియు దేవదూషకులైయ్యారు.

1. 22వ. వచనము, నిన్ను దూషణ చేయు చున్నది (BDB 100, KB 114, *Qal* సంపూర్ణము), ఆమె నిన్ను అపహాస్యము చేయుచున్నది (BDB 541, KB 532, *Qal* సంపూర్ణము), నిన్ను చూచి తల ఊచు చున్నది (BDB 631, KB 681, *Hiphil* సంపూర్ణము)**. యూదా,** ఇక్కడ ఈ కింది విధంగా పిలువబడుతున్నది
   a. సీయోను కుమారియైన కన్యక
   b. యెరూషలేము యొక్క కుమార్తె
   c. Peshitta, TEV, మరియు REB ఈ వచనాన్ని సన్హేరీబు యొక్క తిరోగమనము పట్ల యూదా కార్యాలను సూచిస్తున్నట్లు చూశారు, కాని నేనైతే ఇది యెహోవా ప్రతిస్పందించిన యూదా మీద అష్షూరు యొక్క అహంకారాన్ని సూచిస్తున్నదని భావిస్తున్నాను. ''ఆమె'' అనేది ఎవరిని ఉద్దేశించి చెప్పబడింది అనేది ప్రశ్న. 22a లో ''ఆయన'' అనేది సన్హేరీబు, కాని ''ఆమె'' అనేది ఈ కింది వాటిని సూచించవచ్చు
      a. అష్షూరు
      b. యూదా
2. 23వ. వచనము, ఆమె యూదా యొక్క దేవుడ్ని ప్రతిఘటించింది (అది., ఇశ్రాయేలు పరిశుద్ధుడు)
   a. నిందించడము, BDB 357, KB 355, *Piel* సంపూర్ణము
   b. దేవదూషణ చేయడం, BDB 154, KB 180, *Piel* సంపూర్ణము
   c. నీ స్వరమెత్తితివి, BDB 926, KB 1202, *Hiphil* సంపూర్ణము
   d. గర్వముతో నీ తల ఎత్తితివి, BDB 669, KB 724, *Qal* అసంపూర్ణము, చూ. 10:12
3. 24వ. వచనము, దాన్ని కార్యాలను ప్రశంచింతివి
   a. నా రథముల సముదాయముతో నేను పర్వత శిఖర ముల మీదికిని లెబానోను పార్శ్వములకును ఎక్కియున్నాను
   b. ఎత్తుగల దాని దేవదారు వృక్షములను శ్రేష్ఠమైన సరళవృక్షములను నరికివేసియున్నాను (యెషయా అనేక చెట్ల ఉదాహరణలను ఉపయోగించాడు)

c. ఫలవంతములగు క్షేత్రమైన అడవి లోనికిని ప్రవేశించియున్నాను

24వ. వచనము 14:13 లో చెప్పబడిన బబులోను రాజు (మెరోదక్బలదానును ఇది సూచిస్తున్నదని నేను భావిస్తున్నాను, చూ. 39-1) బహుశా ఇది యొక్క అహంకారానికి సరిసమానముగా ఉంది. ఒకవేళ అదే అయితే, ఇక్కడున్న భాషీయము కూడా కనానీయుల ఇతిహాసాలలోని ఉత్తర పర్వతాల దేవుళ్ళను సూచించవచ్చు, 14:13-14 లలోని నోట్ చూడుము.

**37:21 "నీవు నా యెదుట ప్రార్థన చేసితివే"** హిజ్కియా విశ్వాసము మరియు యెహోవాయందు నమ్మకముతో స్పందించాడు, ఇది తన తండ్రి ఆహాజుకు భిన్నముగా ఉంది. ఇది మధ్యవర్తిత్వపు ప్రార్థన యొక్క సిద్ధాంతపరమైన ప్రాముఖ్యతను తెలుపుతున్నది. నేనైతే దేవుడు తన పిల్లల ప్రార్థనలకు తగిన విధంగా సమాధానమివ్వడానికి తనను తాను తగ్గించుకొంటున్నాడు అని భావిస్తున్నాను. కాబట్టి, మనము పొందలేదు అంటే మనము అడగలేదు అని.

ప్రత్యేక అంశము: మధ్యవర్తిత్వపు ప్రార్థన (SPECIAL TOPIC: INTERCESSORY PRAYER)

**ప్రత్యేక అంశము: మధ్యవర్తిత్వపు ప్రార్థన**

I. ఉపోద్ఘాతము

A. యేసు ఉదాహరణ కారణాన ప్రార్థన ముఖ్యమైనది

1. వ్యక్తిగత ప్రార్థన, మార్కు 1:35; లూకా 3:21; 6:12; 9:29; 22:29-46
2. దేవాలయ పరిశుభ్రత, మత్తయి 21:13; మార్కు 11:17; లూకా 19:46
3. మాదిరి ప్రార్థన, మత్తయి 6:5-13; లూకా 11:2-4

B. మన వ్యక్తిగత, మన సమక్షములో జగ్రత్త గలిగిన దేవుడు, ఇష్టపడే దేవుడు, మన మరయు ఇతరుల తరుపున పనిచేయగల దేవునికి వాస్తవిక నమ్మకాన్ని ప్రార్థనల ద్వారా చూపించడము.

C. అనేక రంగాలలో తన పిల్లల ప్రార్థనలపై పనిచేయడానికి దేవుడు తనకు తాను వ్యక్తిగతముగా పరిమితి చేసుకొంటాడు (చూ. యాకోబు 4:2).

D. ప్రార్థన యొక్క ప్రధాన ఉద్దేశ్యము త్రైక దేవునితో మన సమయము మరియు సహవాసము.

E. ప్రార్థన యొక్క పరిమితి విశ్వాసులకు సంబంధించి ఏదైన, ఎవరైన కావచ్చు. ఒక్క సారి గాని లేక మళ్ళీ మళ్ళీ గాని ఆలోచన లేక అవసరత పొందేవరకు ప్రార్థించవచ్చు.

F. ప్రార్థన అనేక మూలకాలలో చేరిక కాగలదు.

1. త్రైక దేవునికి స్తుతి మరియు ఆరాధన
2. తన మన దగ్గర ఉన్నందుకు, సహవాసము కొరకు ఇస్తున్నందులకు దేవునికి ధన్యవాదాలు
3. గతము, ప్రస్తుతము చేసిన మన రెంటి పాపాల విషయములో పశ్చాత్తాపము
4. జ్ఞాన అవసరతలు లేక ఆశల కొరకు మన విజ్ఞాపన
5. తండ్రి ముందు ఇతరుల అవసరతలకు మధ్యవర్తిత్వము

G. మధ్యవర్తిత్వ ప్రార్థన ఒక అద్భుతము. దేవుడు మనము ఎవరిని గురించి ప్రార్థిస్తామో, వారిని మనకంటే ఎక్కువుగా ప్రేమిస్తాడు, అయితే మనము చేసే ప్రార్థనలు మనలోనే కాదు వారిలో కూడా మార్పు, ప్రతిస్పందన లేక అవసరాల ఫలితాలను తీసికొస్తాయి.

II. బైబిలులోని సాధనలు

A. పాత నిబంధన

1. మధ్యవర్తిత్వ ప్రార్థనకు కొన్ని ఉదాహరణలు:

   a. సొదెమ నగరము కొరకు అబ్రహాము ప్రార్థించడము, ఆ.కా. 18:22

   b. ఇశ్రాయేలీయుల కొరకు మోషే ప్రార్థన

      (1) నిర్గమ కాండము 5:22-23

      (2) నిర్గము కాండము 32:31

      (3) ద్వితీయోపదేశ కాండము 5:5

      (4) ద్వితీయోపదేశ కాండము 9:18,25

   c. ఇశ్రాయేలీయుల కొరకు సమూయేలు ప్రార్థిన

      (1) I సమూయేలు 7:5-6,8-9

      (2) I సమూయేలు 12:16-23

      (3) I సమూయేలు 15:11

   d. కుమారుని కొరకు దావీదు ప్రార్థన, II సమూయేలు 12:16-18

2. దేవుడు మధ్యవర్తుల కొరకు చూస్తున్నాడు, యెషయా 59:16

3. తెలిసి, ఒప్పుకోలు లేని పాపము లేక పశ్చాత్తాపము లేని ప్రవర్తన మన ప్రార్థనలపై ప్రభావము చూపుతాయి

   a. కీర్తనలు 66:18

   b. సామెతలు 28:9

   c. యెషయా 59:1-2; 64:7

B. క్రొత్త నిబంధన

1. కుమారుడు మరియు ఆత్మ యొక్క మధ్యవర్తిత్వ పరిచర్య

   a. యేసు

      (1) రోమీయులకు 8:34

      (2) హీబ్రూ. 7:25

      (3) I యోహాను 2:1

   b. పరిశుద్ధాత్మ, రోమా 8:26-27

2. పౌలు మధ్యర్తిత్వ పరిచర్య

   a. యూదుల కొరకు ప్రార్థన

      (1) రోమీయులకు 9:1 సగం

      (2) రోమీయులకు 10:1

   b. సంఘాల కొరకు ప్రార్థన

      (1) రోమీయులకు 1:9

      (2) ఎఫెసీయులకు 1:16

      (3) పిలిప్పీయులకు 1:3-4,9

      (4) కొలస్సీయులకు 1:3,9

(5) I థెస్సలోనీయులకు 1:2-3

(6) II థెస్సలోనీయులకు 1:11

(7) II తిమోతి 1:3

(8) ఫిలోమోను 4 వ. వచనము

c. సంఘాలను తన కొరకు ప్రార్థించమని పౌలు అడుగుట

(1) రోమీయులకు 15:30

(2) II కొరింథీయులకు 1:11

(3) ఎఫెసీయులకు 6:19

(4) కొలస్సీయులకు 4:3

(5) I థెస్సలోనీయులకు 5:25

(6) II థెస్సలోనీయులకు 3:1

3. సంఘాల మధ్యర్తిత్వ పరిచర్య

a. ఒకరికొరకు మరొకరు చేసే ప్రార్థన

(1) ఎఫెసీయులకు 6:18

(2) I తిమోతి 2:1

(3) యాకోబు 5:16

b. ప్రత్యేక గుంపుల కొరకు అడిగిన ప్రార్థన

(1) మన శత్రువులు, మత్తయి 5:44

(2) క్రైస్తవ పనివారు, హెబ్రీయులకు 13:18

(3) పరిపాలకులు, I తిమోతి 2:2

(4) రోగులు, యాకోబు 5:13-16

(5) భక్తిహీనులు, I యోహాను 5:16

III. సమాధానము పొందే ప్రార్థనకు నిబంధనలు

A. యేసుతోను, ఆత్మతోను మనకున్న సంబంధము

1. ఆయనకు కట్టుబడి ఉండుట, యోహాను 15:7

2. ఆయన నామమందు, యోహాను 14:13,14; 15:16; 16:23-24

3. పరిశుద్ధాత్మ యందు, ఎఫెసీ. 6:18; యూదా 20

4. దేవుని చిత్త ప్రకారము, మత్తయి 6:10; I యోహాను 3:22; 5:14-15

B. ఆశయాలు

1. ఊగిసలాడకుండ, మత్తయి 21:22; యాకోబు 1:6-7

2. అణుకువ మరియు పశ్చాత్తాపము, లూకా 18:9-14

3. దోషాలకొరకు అడగడము, యాకోబు 4:3

4. స్వార్థము కొరకు, యాకోబు 4:2-3

C. ఇతర దృక్పధాలు

1. పట్టుదల
    a. లూకా 18:1-8
    b. కొలస్సీయులకు 4:2
2. అడుగుతూనే ఉండడము
    a. మత్తయి 7:7-8
    b. లూకా 11:5-13
    c. యాకోబు 1:5
3. ఇంటి నుండి పంపివేయబడడం, I పేతురు 3:7
4. తెలిసి చేసిన పాపము నుండి స్వేచ్ఛ
    a. కీర్తనలు 66:16:18
    b. సామెతలు 28:9
    c. యెషయా 59:1-2
    d. యెషయా 64:7

IV. ఆధ్యాత్మక పరమైన ముగింపు

A. ఎంత ఆధిక్యత. ఏమి అవకాశము. ఏమి విధి, బాధ్యత

B. యేసు మన ఉదాహరణ. ఆత్మ మన మార్గదర్శి. తండ్రి ఆతృతగా ఎదురుచూస్తున్నాడు.

C. ఇది నిన్ను, నీ కుటుంబాన్ని, నీ స్నేహితులను, నీ ప్రపంచాన్ని మార్చ గలదు.

Copyright © 2014 Bible Lessons International

**37:22 "నిన్ను చూచి తల ఊచు చున్నది"** ఈ క్రియ (BDB 631, KB 681, *Hiphil* సంపూర్ణము) తిరస్కారానికి గుర్తుగా తల అడ్డంగా ఊపడాన్ని తెలియజేసే ఒక హెబ్రీ భాషియమును తెలియజేస్తున్నది (చూ. 2 రాజులు. 19:21; యోబు 16:4; కీర్త. 22:7; 109:25; విలా. 2:15; మత్తయి 27:39; మార్కు 15:29).

**37:25-29** ఇక్కడనుండి అష్షూరు యొక్క విజయాలనుండి (25వ. వచనము సన్హేరీబు యొక్క అహంకార ఆరోపణలను సూచిస్తున్నప్పటికి, 26వ. వచనము అలా లేదు) యెహోవా యొక్క విజయాల వైపుకు తిరుగుతోంది.

1. 25వ. వచనము, యెహోవా ఆధీనములో ఉన్న నీరు (అది., ప్రాణము, చూ. 11:15; 44:27)
2. 26-27 వచనాలు, తన ప్రజలను శిక్షించడానికి అష్షూరును ఉపయోగించుటకు యెహోవా యొక్క ప్రాచీన ప్రణాళిక (చూ. 10:5). 27వ. వచనము ఇశ్రాయేలీయులు మరియు యూదా యొక్క అవమానము మరియు ఓటమిని సూచిస్తున్నది.
3. 28వ. వచనము, యెహోవా యొక్క భవిష్యద్జ్ఞానము (కీర్తన 139 కి చాలా దగ్గరగా ఉంది)
4. 29వ. వచనము, యెహోవాకు విరోధంగా ఉన్న గర్వానికి తగిన ఫలితాలు
    a. నా గాలము నీ ముక్కుకు తగిలించెదను
    b. నా కళ్ళెము నీ నోటిలో పెట్టెదను (ఇది బహిష్కరణకు ఉదాహరణలు)
    c. నీవు వచ్చిన మార్గముననే నిన్ను మళ్ళించెదను (చూ. 37:37)

**37:26 "నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియు పురాతన కాలమందే దీని నిర్ణయించితిననియు నీకు వినబడలేదా"** కేవలం అష్షూరు విషయంలోనే కాదు, దేవుని ఎప్పుడూ వ్యవహరించుటకు ముందుగానే ఒక ప్రణాళిక కలిగి ఉంటాడు (చూ. 14:24,26; 22:11; 25:1; 46:10-11;

12:5 లో పూర్తి నోట్స్ చూడుము). చరిత్ర ఒక యదృచ్ఛికంగా సరిగే సంఘటన కాదు, ఇది అంత్యకాల పరిసమాప్తి మరియు పునరుద్ధరణకు ఒక లక్ష్యాత్మకంగా సాగుతున్నది.

''పురాతన కాలమందే'' (BDB 935) అనే పదము ఒక కాలాన్ని లేక స్థలాన్ని సూచిస్తున్నది. ఇది ఈ కింది వాటిని కూడా సూచించగలదు

1. చాలా పూర్వపు గతకాలము, ఇక్కడ
2. భౌష్యత్తు జ్ఞానము, చూ. 2 సమూ. 7:19; 1 దిన. 17:17

**37:28 ''నీవు నామీద రంకెలు వేయుచున్నావు''** ఈ క్రియ (BDB 919, KB 1182, *Hithpael* భావరూపక అప్రత్యక్షభుక్తము) 29వ. వచనములో మళ్ళీ వచ్చింది. వ్యక్తిగతమైన విషయాన్ని గమనించండి!

*Hiphil* జాతికి చెందిన ఈ క్రియ భయము లేక వణకు (చూ. 14:16; 23:11) లేక అంత్యకాల సంఘటనల(చూ. 13:13) కొరకు తరచూ ఉపయోగింపబడింది. యెహె. 16:43లో స్వయాన యెహోవాయే దీనిని ఉపయోగించాడు.

**37:29 ''నా గాలము నీ ముక్కుకు తగిలించెదను''** సరిగ్గా ఇదే అష్షూరు ఇతరులకు చేసింది. ఇతర దేశాలకు అది చేసిన క్రూరకృత్యాలను ఇతరులకు భేషజంగా చెప్పుకొని భయపెట్టడానికి ప్రయత్నించింది. ప్రజలందరిని వారి ముక్కులకు, నోటికి, నాలుకకు గాలాలు తగిలించుటచేత గెలవడానికి ప్రయత్నించి, వారి దేశ బహిష్కరణ చేసింది (చూ. 2 రాజులు 19:28). ఇప్పుడు వారికి కూడా దేవుడు ఇదే చేస్తున్నాడు.

**NASB (సవరించబడిన) వాక్యము: 37:30-32**

**[30]మరియు యెషయా చెప్పినదేమనగా హిజ్కియా, నీకిదే సూచనయగును. ఈ సంవత్సరమందు దాని అంతట అదే పండు ధాన్యమును, రెండవ సంవత్సరమందు దానినుండి కలుగు ధాన్యమును మీరు భుజింతురు. మూడవ సంవత్సరమున మీరు విత్తనము విత్తి చేలు కోయుదురు; ద్రాక్షతోటలు నాటి వాటిఫలము ననుభవించుదురు. [31]యూదా వంశములో తప్పించు కొనిన శేషము ఇంకను క్రిందికి వేరు తన్ని మీదికి ఎదిగి ఫలించును. [32]శేషించు వారు యెరూషలేములో నుండి బయలుదేరుదురు, తప్పించు కొనినవారు సీయోను కొండలోనుండి బయలుదేరుదురు; సైన్య ములకధిపతియగు యెహోవా ఆసక్తి దీని నెర వేర్చును.**

**37:30 ''నీకిదే సూచనగును''** ఇది చాలా ముఖ్యమైనది, ఎందుకంటే ఆహాజు వలె (అది., 8:8 c,10c), హిజ్కియా మెస్సయకు సంబంధించిన ప్రతినిధి (అది., 7:14-16). దేవుడు ఇక్కడ (BDB 16) మరియు 38:7 లో సూచన చూపిస్తున్నాడు (7:14 లో ఆహాజుకు చూపినట్లు). ఈ ప్రత్యేకింపబడిన సూచన యూదా యొక్క పూర్తి పునరుద్ధరణ యొక్క మూడు సంవత్సరాల సూచనకు సంబంధించినది. నేను 37:33-35 మరియు 36-38 ఎలా వేరుగా ఉండవలసిన పేరాగ్రఫులు అని తలంచుచున్నానో, అలాగే 37:30-32 కూడా అని అనుకొంటున్నాను.

30వ. వచనమునకు యెహోవా మూడు సంవత్సరాల పునరుద్ధరణ వాగ్దానము వలె వరుస ప్రార్థనార్థకాలు ఉన్నాయి (అది,. ద్వితీయోపదేశకాండము 27-28 యొక్క నిబంధన వాగ్దానాలు).

1. భుజింతురు - BDB 37, KB 46, *Qal* భావరూపక సంపూర్ణము. ఈ రూపకము ఈ వచనములో మళ్ళీ చెప్పబడింది (అది., నిబంధన అయితే MT పండితులు *Qal* ప్రార్థనార్థకమునకు ఒక మార్పును (Qere) ప్రతిపాదించారు, ఇది ఈ వచనములోని మరో ప్రార్థనార్థకానికి సరిగా కలిసిపోతుంది. తేడా చాలా దగ్గరగా ఉంటుంది.
    a. ואכול, MT
    b. ואכלו, మార్పు ప్రతిపాదింపబడింది
2. విత్తుట - BDB 281, KB 282, *Qal* ప్రార్థనార్థకము
3. కోయుట - BDB 894, KB 1126, *Qal* ప్రార్థనార్థకము

4. నాటుట - BDB 642, KB 694, *Qal* ప్రార్థనార్థకము
5. భుజించుట, *Qere*, #1 లోని నోట్ చూడుము.

మరో ఆలోచన, ఈ వాగ్దాన పునరుద్ధరణ ''ఉత్సవ సంవత్సరము'' లేవీ. 25:10 కి సంబంధించి ఉండచ్చు, James M. Freeman, *Manners and Customs of the Bible* (మేనర్స్ అండ్ కస్టమ్స్ ఆఫ్ ది బైబిల్), పే. 96 చూడుము.

**37:31 ''తప్పించుకొన్న శేషము''** 1:9 లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ వ్యవసాయానికి సంబంధించిన సాదృశ్యాలు కొనసాగుతున్నాయి. యూదా ఇలా సూచించబడింది

1. వేరుతన్ని
2. ఫలించును

**37:32** అష్షూరు దాడి నుండి బయటపడినవారు వారి సొంత ప్రణాళికలు మరియు సామర్ధ్యాన్ని బట్టి కాక సైన్యములకధిపతియగు యెహోవా ఆశను బట్టి తప్పించుకొన్నారు (చూ. 9:7; 59:17)! ఆహాజు ప్రణాళిక వేసికొన్నాడు అయితే హిజ్కియా నమ్మకొన్నాడు!

▣ **''యెహోవా యొక్క ఆశ''** ఇది (BDB 888) తన నిబంధన ప్రజల పట్ల యెహోవాకు ఉన్న ప్రత్యేక ప్రేమ మరియు శ్రద్ధలను సూచిస్తున్నది (హోషియా 1-3 లో ఒక విశ్వాసి యైన భార్య). విమోచనలోని తన ఉద్దేశాల కొరకు యెహోవా ఆశగా పనిచేస్తున్నాడు (చూ. 63:15-19, ఇందులో అబ్రహాము సంతానము చేరికై ఉంది, చూ. ఆది. 12:1-3). ఈ వచనానికి 9:7 మరియు 59:17 లోని మెస్సయకు సంబంధించిన గుర్తులు ఉన్నాయి. సందర్భము (1) ఉత్సాహమో లేక (2) అసూయకో మరి ఏ తర్జుమా సరిగ్గా సరిపోతుందో నిర్ణయిస్తుంది. ఈ పదానికి సానుకూలమైన లేక వ్యతిరేకమై శబ్దార్థము కలిగి ఉందో సందర్భము మీద ఆధారపడి ఉంది. ఇక్కడ ఇది ఖచ్చితంగా సానుకూలంగాను మరియు విమెచనగాను ఉంది!

**NASB (సవరించబడిన) వాక్యము: 37:33-35**

**[33]కాబట్టి అష్షూరురాజునుగూర్చి యెహోవా సెలవిచ్చున దేమనగా అతడు ఈ పట్టణములోనికి రాడు; దానిమీద ఒక బాణమైన ప్రయోగింపడు; ఒక కేడెము సైన దానికి కనుపరచడు; దానియెదుట ముట్టడి దిబ్బ కట్టడు. [34]ఈ పట్టణము లోపలికి రాక తాను వచ్చిన మార్గముననే అతడు తిరిగి పోవును; ఇదే యెహోవా వాక్కు. [35]నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును.**

**37:33-34** యెరూషలేము మీద ఎలాంటి దాడి జరగదని చేసిన వాగ్దానమిది. ఈ సమయానికి అష్షరీయుల సైన్యము యెరూషలేము ద్వారము ముందర లేదు, అయితే కొంత దూరంలో ఉన్న షెఫేలా ప్రాకార పట్టణాల మీద దాడి చేస్తున్నది, లచిషు లాగానే.

యెరూషలేము మీద అష్షూరు దాడికి సంబంధించి యెహోవా సమ్మతించినవి, సమ్మతించనవి అనేక విషయాలు ఉన్నాయి.

1. అష్షూరు సైన్యము యెరూషలేముకు దండెత్తడానికి రాదు
2. సైన్యము ఇక్కడికి ఒక బాణము కూడా ఎక్కుపెట్టదు
3. సైన్యము కేడెముతో ఇక్కడికి రాదు
4. సైన్యము దాని యెదుట ముట్టడి దిబ్బ కట్టదు
5. అష్షూరు అది వచ్చిన మార్గముననే అది తిరిగి పోవును

**37:35** అష్షూరు అవమానానికి మరియు తిరోగమానికి గల కారణాలు ఏవంటే

1. యెహోవాయే స్వయంగా పట్టణాన్ని(అది., యుద్ధము చేయువాడె యెహోవాయే ఊహాభావము) కాపాడుతాడు (BDB 170, KB 199, *Qal* సంపూర్ణము)
2. యెహోవా దానిని విమోచిస్తాడు/రక్షిస్తాడు (BDB 446, KB 448, *Hiphil* భావరూపక అప్రత్యక్షభుక్తము)
3. యెహోవా దీనిని ఇలా చేశాడు
    a. స్వయాన తానే (అది., ఆయన నిత్య విమోచన ప్రణాళిక మరియు తన వ్యక్తిగత ప్రతిష్టలు, చూ. యెహె. 36:22-38)
    b. తన సేవకుడు దావీదు కొరకు (9:7; 11:1; 16:5; 22:9,22; 29:1; 38:5; 55:3; 2 సమూయేలు 7)

**NASB (సవరించబడిన) వాక్యము: 37:36-38**

**36అంతట యెహోవా దూత బయలుదేరి అష్షూరువారి దండు పేటలో లక్ష యెనుబదియైదువేలమందిని మొత్తెను; ఉదయమున జనులు లేవగా వారందరును మృతకళేబర ములుగా ఉండిరి. 37అష్షూరురాజైన సన్హెరీబు తిరిగిపోయి నీనెవె పట్టణమునకు వచ్చి నివసించిన తరువాత 38అతడు నిస్రోకు అను తన దేవత మందిరమందు మ్రొక్కు చుండగా అతని కుమారులైన అద్రమ్మెలెకును షెరెజెరును ఖడ్గముతో అతని చంపి ఆరారాతుదేశములోనికి తప్పించు కొనిపోయిరి. అప్పుడు అతని కుమారుడైన ఎసర్హద్దోను అతనికి మారుగా రాజాయెను.**

**37:36 "యెహోవా దూత బయలుదేరి"** ఇది నిర్గమకాండము 11 మరియు 12:23,29 (అలాగే 2 సమూ. 24:16 లోని నోట్ చూడుము) లోని ఐగుప్తు మీదకు వచ్చిన చివరి తెగులు నందు యెహోవాకు ప్రతినిధిగా వచ్చిన ప్రధాన మరణదూతకు సమానముగా ఉంది.

ఇక్కడ ''కఠోర కోతకోయువాడు'' లేదు. యెహోవా జీవము మరణములను తన ఆధీనములో ఉంచుకొని ఉన్నాడు. దేవుడు ఆశించింది ఈ ప్రపంచాన్ని కాదు. మానవ తిరుగుబాటుకు ఫలితము మరణము. దేవుడు తన చిత్తాన్ని యెరిగి, సమ్మతించి, కార్యరూపంలో ఉంచుతాడు. అప్రధానమైనవి మనకు చాలా ముఖ్యము, అవి ప్రాచీన ప్రాపంచిక దృష్టిలో అవి భాగాలు కావు (చూ. మత్తయి 6:25-27; 10:28-31), అప్పుడు అక్కడ అలౌకికానికి మరియు లౌకికానికి మధ్య తేడా ఉండేది కాదు.

**ప్రత్యేక అంశము: దేవుని దూత** (Special Topic: THE ANGEL OF THE LORD)

**ప్రత్యేక అంశము: దేవుని దూత**

పా.ని. లో దైవము మానవ రూపములో తనను తాను శరీరధారిగా ప్రదర్శించుకొన్న విషయం స్పష్టమే. ఈ పాత్రను ఏ వ్యక్తి పోషించాడు అనేది త్రియోకత్వవాదులకున్న ప్రశ్న. తండ్రియైన దేవుడు (యెహోవా) మరియు తన ఆత్మ స్థిరముగా అశరీరులు కనుక ఈ మానవ ప్రదర్శన మానవ రూపానికి ముందు ఉండిన మెస్సయకు ఇది వీలవుతుందననే అభిప్రాయానికి అవకాశముంది.

ఒక దూతను ఎదుర్కొనడము నుండి దేవుడు మానవరూపమెత్తడము అని చెప్పడానికి ప్రయత్నము చేసినప్పుడు ఎదుర్కొనే కష్టాలను ప్రదర్శించడానికి క్రింద ఇవ్వబడిన ఈ జాబితా ఉదాహరణలుగా ఉన్నాయి.

1. ప్రభువదూత ఒక దూతవలె
    a. ఆది. 24:7,40
    b. నిర్గ. 23:20-23; 32:34
    c. సంఖ్యా. 22:22
    d. న్యాయా. 5:23
    e. 2 సమూ. 24:16
    f. 1 దిన. 21:15-30

g. జకర్యా 1:12-13

2. ప్రభువు దూత ఒక దివ్యజ్ఞానము వలె

a. ఆది. 16:7-13; 18:1-19:1; 22:11-15; 31:11,13; 48:15-16

b. నిర్గ. 3:2,4; 14:19 (13:21)

c. న్యాయా. 2:15; 6:22-24; 13:3-23

d. హోషియా 12:3-4

e. జకర్యా. 3:1-5

f. అ.కా. 7:30,35,38

రెండు ఎన్నికల మధ్య తేడాని కేవలం సందర్భము మాత్రమే నిర్ణయించగలదు.

Copyright © 2014 Bible Lessons International

▣ **"అష్షూరువారి దండు పేటలో లక్ష యెనుబదియైదువేలమందిని మొత్తెను"** ఇది యెరూషలేము ద్వారముల ముందర కాదు, కాని దూరములో ఉన్న అష్షూరీయులు బస చేసిన ప్రాంతములో కావచ్చు (చూ. 2 రాజులు 19:35). Herodotus, ఒక ప్రాచీన చరిత్రకారుడు, ఈ తెగులును గురించి వ్రాసి, ఇది ఎలుకులు అని, బహుశా వ్యాధికలిగించే బిళ్ల తెగులు కావచ్చు అని వ్రాశాడు. ఈ తీర్పు సైన్యము మొత్తాన్ని చంపలేదు. ఇదే సంఘటన 31:8 లో నీలినీడగా కనిపిస్తున్నది, ఇక్కడ ఇది యెహోవా ఖడ్గముచేత ఒక మరణము వలె చెప్పబడింది. ఏది ఏమైనా, ఇక్కడ ఇది ఒక తెగులు వలె కనిపిస్తున్నది. గుర్తుంచుకోండి, ఇది ఒక అతిశయోక్తి పద్యకావ్యము, చరిత్ర వృత్తాంతము కాదు. ఆధునిక ప్రాశ్చాత్య పాఠకులు వారి సొంత ప్రాపంచిక కోణమునుబట్టి అనవసరంగా ప్రభావితులవుతులై, వారి ప్రస్తుత చరిత్ర మరియు సాహిత్య అవగాహన ద్వారా వడగట్టి బైబిలును (ప్రాచీన తూర్పుప్రాంతీయ గ్రంధము) చదువుతుంటారు. ఇలా చేయడం ఎప్పుడుగాని తారుమారు మరియు అపార్థాలకు దారి తీస్తుంది!

**37:37 "నీనెవే"** ఇది అష్షూరు ముఖ్యపట్టణము, టిగ్రీసు నది ఒడ్డున ఉండేది.

**37:38 "అతడు నిస్రోకు అను తన దేవత"** ఇది ఒక తెలియని పేరు.

1. దీని LXX తర్జుమా యొక్క అక్షరాలు అష్షూరు పట్టణ దేవునికి దగ్గరగా ఉన్నాయి, ఈ దేవుడు అష్షూరీయుల దేవతాగణానికి నాయకుడు.
2. అలాగే ఇది "Nusku" (BDB 652) యొక్క తప్పుఅక్షరాల కూడిక అనే అవకాశముకూడా కలదు, ఈయన బబులోనీయుల మరియు అష్షూరీయుల వెలుగు మరియు అగ్ని దేవుడు, హారాలనులో చంద్ర దేవునితో (అది., తన కుమారుడు)కలిపి పూజింపబడేవాడు.
3. E. J. Young మర్దకు అనే పేరు కావలసే తప్పుగా వ్రాయబడిందని భావిస్తున్నాడు. James M. Freeman, *Manners and Customs of the Bible* (మానర్స్ అండ్ కస్టమ్స్ ఆఫ్ ది బైబిల్), పే. 182 చూడుము.

చారిత్రాత్మక దస్తావేజులను బట్టి 37 మరియు 38 వచనాలకు మధ్య ఇరువది ఎనిమిది సంవత్సరాల నిడివి ఉండినది అని తెలుసుకొన్నాము. ఈ ప్రవచనము ఉన్నది ఉన్నట్లు క్రీ. పూ. 681 లో, సన్హేరీబు ఇద్దరు కుమారులు ఆయనను హతమార్చి, మూడవ కుమారుడు సింహాసనాన్ని అధిష్టించినప్పుడు నెరవేర్చబడింది.

▣ **"ఎసర్హద్దోను"** ఇది రాజు యొక్క కుమారులలో ఒకడు, ఈయన అష్షూరులో క్రీ. పూ. 681-669 మధ్య కాలంలో పరిపాలించాడు.

# యెషయా 38

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| హిజ్కియా స్వస్థపరచబడెను | హిజ్కియా జీవితం పొడిగింపబడెను | హిజ్కియా అస్వస్థత మరియు స్వస్థత | రాజైన హిజ్కియా అస్వస్థత మరియు బాగుబడుట | హిజ్కియా యొక్క అస్వస్థత మరియు స్వస్థత |
| 38:1-3 | 38:1-3 | 38:1-3 | 38:1<br>38:2-3 | 38:1-3 |
| 38:4-6 | 38:4-8 | 38:4-6 | 38:4-6<br>[38:21-22] | 38:4-6 [38:21-22 మరియు 7-8] |
| 38:7-8 | | 38:7-8 | 38:7-8 | హిజ్కియా యొక్క గీతము |
| 38:9-14<br>(10-14) | 38:9-14<br>(10-14) | 38:9-20<br>(10-15) | 38:9-20<br>(10-15) | 38:9-20<br>(10-15) |
| 38:15-20<br>(15-20) | 38:15-20<br>(15-19)<br>(20) | (16-20) | (16-20) | (16-20) |
| 38:21-22 | 38:21-22 | 38:21-22 | | |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతృష్టి

A. 36-37 అధ్యాయాలు అష్షూరీయుల కాలానికి సంబంధించి ఉండగా, 38-39 అధ్యాయాలు దేవుని ప్రజల మీద బబులోనీయుల ప్రభావము చూపిన కాలన్ని తెలియజేస్తున్నాయి.

B. రెండు విభిన్న ''బబులోను'' లు ఉన్నాయని మనము గుర్తించుకోవాలి

1. హిజ్కియా కాలములోని బెరోదక్బలదాను II (క్రీ.పూ. 721-710, 703-702, చూ. 2 రాజులు 20:12; యెషయా 39:11 (యెషయా 13-14 లో సూచించిన అతను ఇతడే అని నేను భావిస్తున్నాను).
2. నెబోపొలాజరు (క్రీ. పూ. 626-605) మరియు ఆయన కుమారుడు, నెబుకద్నెజరు II (క్రీ. పూ. 605-562) పరిపాలన క్రింద ఉండిన క్రొత్త-బబులోను, వీరు క్రీ. పూ. 586 లో యెరూషలేము నాశనమునకు కారకులు. ఆయన అనేక బహిష్కృతులైన యూదావారికి ఆజ్ఞాపించాడు (క్రీ. పూ. 605, 597, 586, 582)

C. Jewish Study Bible (పే. 858) ''38-39 అధ్యాయాలలో చెప్పబడిన సంఘటనలు నిజానికి 36-37 అధ్యాయాలకంటె ముందే కనీసం పది సంవత్సరములకు ముందే జరిగిన సంఘటనలు'' అని చెపుతున్నది. ఇలా జరగడానికి కారణం బెరోదక్బలదాను II చే అష్షూరు యొక్క ఓటమి.

D. హిజ్కియా యొక్క అస్వస్థత మరియు స్వస్థతలు కూడా 2 రాజులు 20:1-11లో నమోదుచేయబడ్డాయి. ఈయన వ్రాసిన గీతము కీర్తనలు 6 మరియు 118 ఇంకా చెప్పాలంటే యోనా 2 కు సమానముగా ఉంది. హిజ్కియా యొక్క కీర్త 2 రాజులు 20 లో కనిపించలేదు.

## పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 38:1-3**

**[1]ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన రోగము కలుగగా ప్రవక్తయు ఆమోజు కుమారుడునైన యెషయా అతనియొద్దకు వచ్చినీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టు కొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా [2]అతడు తనముఖమును గోడతట్టు త్రిప్పుకొని [3]యెహోవా, యథార్థ హృద యుడనై సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడచు కొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో, కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థింపగా**

**38:1-8** దేవుడు చరిత్రను తన ఆధీనంలో ఉన్నాడు అనడానికి ఇది మంచి ఉదాహరణ, అయినా మన ప్రార్థనలకు చరిత్ర కూడా ప్రభావితమవుతుంది (చూ. 37:21). అయితే గుర్తుంచుకోండి హిజ్కియా యొక్క జీవిత ''పొడిగింపు''లోనే తన దుర్మార్గుడైన కుమారుడు, మనేష్ష జన్మించాడు. ఒక విధంగా హిజ్కియాకు దేవుడు ఇచ్చిన సమాధానం యూదా మీద తీర్పును ఇచ్చింది. మనకు ఏమి జరగబోతుందో తెలియదు కనుక దేవుని చిత్తము కొరకు మనము ప్రార్థించాలి.

**38:3 "జ్ఞాపకము"** క్రియ (BDB 269, KB 269, *Qal* ప్రార్థనార్థకము) ఒక విన్నపము యొక్క ప్రార్థనార్థకము. హిజ్కియా, నెహెమ్యా వలె (చూ. 13:14,22), తన జీవిత శైలి యొక్క విశ్వాసమును వ్రాసుకొనమని దేవుని అడుగుతున్నాడు. బైబిలులో ఉన్న ఆసక్తికరమైన విషయమేమిటంటే, మానవులు వారి పాపములను మరిచి పొమ్మని దేవుని ప్రార్థించడము, దేవుడు వారిని తన వాక్యమును జ్ఞాపకము చేసికొనమని అడగడము.

వ్యక్తి జీవితాలలో తన వాక్యము మరియు వాగ్దానాల నెరవేరబడుటకు విశ్వాసంగా ఉండాలని ఆయనను వేడుకొనుటకు దేవుని జ్ఞాపకాలు ఒక మార్గమై ఉంది.

హిజ్కియా ఏమి చెపుతున్నాడో గమనించండి

1. యథార్థ హృదయుడనై సత్యముతో (''విశ్వసనీయత'', BDB 54) నీ సన్నిధిని నేనెట్లు నడచు కొంటిని (BDB 229, KB 246, *Hithpael* సంపూర్ణము). ''నడుచుకొంటిని'' జీవనశైలియొక్క విశ్వాసానికి ఇది ఒక బైబిలుపరమైన సాదృశ్యము (అది., కీర్త. 26:3; 86:11).

2. యథార్థహృదయముతో నేను దీనిని చేసితిని, ఇది సంపూర్ణ అంకితభావానికి బైబిలు యొక్క సాదృశ్యము
3. నీ దృష్టికి అనుకూలంగా జరిగించితిని.

▣ **"యథార్థ హృదయము"** సహజంగా దావీదు యొక్క పాలన మరియు జీవితానికి సంబంధించిన వాఙ్మలము ఇది (చూ. 1 రాజులు 3:6; 9:4; 11:4; 1 దిన. 28:9); ప్రజలు (1 దిన. 29:9); లేక ఆసా (చూ. 1 రాజులు 15:14). హిజ్కియా యూదా యొక్క దేవుని రాజులలో ఒకడుగా పరిగణింపబడ్డాడు (చూ. 2 రాజులు 18:5-6).

▣ **"కన్నీళ్ళు విడుచుచు"** ప్రశ్న ఏమిటంటే ఎందుకు హిజ్కియా తన మరణాన్ని గురించిన ఆలోచన వలన అంతగా బాధపడ్డాడు: (1) మధ్య వయస్సులోనే చనిపోతున్నాన్న భయము, 10వ. వచనము ప్రకారం లేక (2) తనకు వారసులు లేరని (చూ. 19వ. వచనము; 39:7; 2 రాజులు 21:1). వీటిలో ఏది, లేక రెండూ సత్యాలేనా అనేది చెప్పలేము, ఎందుకంటే చరిత్రలోని ప్రజల యొక్క మానసిక స్థితిని పరిశీలించడానికి విధానము మన దగ్గర లేదు. విచారకరమైన విషయం ఏమిటంటే పొడిగింపబడిన ఈ పదిహేను సంవత్సర కాలంలోనే మనిష్షే జన్మించడము, యూదా మనుపెన్నడూ ఎరుగని దుష్టుడుగా మారి, బబులోను బహిష్కరణకు ప్రధాన బాధ్యతను వహించినాడు.

**NASB (సవరించబడిన) వాక్యము: 38:4-6**

**[4]యెహోవా వాక్కు యెషయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. [5]నీవు తిరిగి హిజ్కియా యొద్దకు పోయి అతనితో ఇట్లనుము నీ పితరుడైన దావీదునకు దేవుడైన యెహోవా నీకు సెలవిచ్చున దేమనగానీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; [6]ఇంక పదిహేను సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను. మరియు ఈ పట్టణమును నేను కాపాడుచు నిన్నును ఈ పట్టణమును అష్షూరురాజు చేతిలో పడకుండ విడిపించెదను.**

**38:4-6** ఆత్మ ప్రేరణ అనేది వివరించడానికి కష్టమైన అంశము. మన విశ్వాసానికి సిద్ధాంతం కీలకమైనది, అయితే అది ఎలా పనిచేస్తుంది అనేదాన్ని చెప్పలేము.

1. దర్శనాలు
2. స్వప్నాలు
3. సూచనలతో కూడిన కార్యాలు
4. నోటి వాఙ్మలాలు
5. సంపాదకుల కార్యాము
6. చివరికి తర్జుమాలు కూడా (అది., తొలి సంఘాల ద్వారా ఉపయోగింపబడిన LXX, అది., యెషయా 7:14)

బైబిలు ఒక ప్రత్యేకమైన గ్రంధమని నేను నమ్ముతున్నాను. ఇది దేవుని యొక్క బయలుపాటు గ్రంధము. ఈ వచనములో. ప్రవక్తల గ్రంధాలలో సర్వసాధారణముగా ఉన్నట్లు, యెహోవా నోటి మాట నుండి ప్రత్యేకించి సందేశము వచ్చింది. దేవుడు తనను తాను తన ఉన్నతమైన సృష్టి, మానవాళికి బయలుపరచుకొన్నాడు.

**38:5 "నీ పితరుడైన దావీదునకు దేవుడైన"** ఈ వ్యాఖ్య తిరిగి వెనుకకు 37:35 వచనానికి మరియు మళ్ళీ ముందుకు 55:3 కు వెళ్ళుతున్నది. దావీదు ఒక ప్రత్యేకమైన రాజుగా మరియు యెహోవా తనకు తన వంశానికి ప్రత్యేక వాగ్దానాలను చేశాడు, 2 సమూయేలు 7; 1 రాజులు 8:24-26. రాబోవు దావీదు వంశము రాజు 9:7; 16:5; 55:3 లో ప్రస్తావించబడ్డాడు.

**38:6** దేవుడు కేవలం హిజ్కియా యొక్క జీవితాన్నే కాదు, యెరూషలేము యొక్క జీవితాన్ని కూడా కాపాడాడు! ''నేను కాపాడుదును'' అనేది యుద్ధము యెహోవాదే అనే పదజాలము. నిబంధన దేవుడు తన నిబంధన ప్రజల తరుపున పనిచేస్తాడు!

**NASB (సవరించబడిన) వాక్యము: 38:7-8**

**[7]యెహోవా తాను పలికిన మాట నెరవేర్చుననుటకు ఇది యెహోవావలన నీకు కలిగిన సూచన; [8]ఆహాజు ఎండ గడియారముమీద సూర్యుని కాంతిచేత దిగిన నీడ మరల పదిమెట్లు ఎక్క జేసెదను. అప్పుడు సూర్యకాంతి దిగిన మెట్లలో అది పది మెట్లు మరల ఎక్కెను.**

**38:7-8 "ఇది యెహోవావలన నీకు కలిగిన సూచన"** ఇక్కడ మళ్ళీ దేవుడు తన జీవితాన్ని కాపాడుతానని ధైర్యపరచడానికి హిజ్కియాకు ఇవ్వబడిన భౌతిక సూచన ఇది (చూ. పూర్తి వృత్తాంతము కొరకు 2 రాజులు 20-9 చూడుము). ఇది వీటికి సంబంధించినవిగా ఉన్నాయి

1. ఎండగడియారము రాజుయొక్క రహస్య గదికి వెళ్లు మెట్ల వలె రూపొందించబడిది
2. ''మెట్లు'' అనే పదానికి అర్థము ఎండగడియారము యొక్క ''కొలమానము'' (చూ. 2 రాజులు 20:9-11, JPSOA తర్జుమా, see James Freeman, *Manners and Customs of the Bible* [మేనర్స్ అండ్ కస్టమ్స్ ఆఫ్ ది బైబిల్], పే. 183)
3. ఒక రకమైన ఖగోళశాస్త్ర అద్భుతము

దేవుడు సరిగ్గా దీనిని ఎలా చేశాడు అనే దాన్ని గురించిన పిడివాదులుగా ఉండే విషయమై జాగ్రత్త పడండి. సర్వశక్తిమంతుడైన దేవుడు తను అనుకొన్నది ఏదైనా ప్రకృతినియమాలననుసరించి ఏదైనా చేయగలడు. ఏది ఏమైనా, ఇది మేఘము యొక్క పొరలో ఎక్కువ వేడిని పుట్టించుట వలన ఈ ప్రకృతి వైపరీత్యాన్ని కొంత వరకు సమానముగా చేయవచ్చు. యెహోషువా 10:12-13 లోని మరొక సూర్య సూచక క్రియ ప్రాథమికంగా భౌతికాన్ని కంటె పద్యకావ్యముగా ఎక్కువ ఉంది. ఎవరైతే సూచకక్రియలను నమ్ముతారో వారు మనకు అర్థంకాన్ని ప్రతిదాన్ని ఒక సూచకక్రియలా భావించే విషయమై జాగ్రత్త పడాలి. చాలాసార్లు దేవుడు మానవాతీత విషయాలను పూర్తిచేయడానికి ప్రకృతిని వాడుకొంటాడు (అది., ఐగుప్తు తెగులు). ప్రాచీన ప్రపంచంలో సహజసిద్ధమైనవి మరియు మానవాతీతమైనవి అనే వాటిమధ్య తేడా లేదు (John L. Walton, *The Lost World of Genesis 1* [ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్ 1] చూడుము).

*NASB (సవరించబడిన) వాక్యము: 38:9-14*

**[9]యూదారాజైన హిజ్కియా రోగియై ఆరోగ్యము పొందిన తరువాత అతడు రచియించినది.**

**[10]నా దినముల మధ్యాహ్నకాలమందు**
**నేను పాతాళ ద్వారమున పోవలసి వచ్చెను.**
**నా ఆయుశ్శేషము పోగొట్టుకొని యున్నాను.**
**[11]యెహోవాను, సజీవుల దేశమున యెహోవాను చూడకపోవుదును.**
**మృతుల లోకనివాసినై ఇకను మనుష్యులను కానక పోవుదునని నేననుకొంటిని.**
**[12]నా నివాసము పెరికివేయబడెను**
**గొఱ్ఱలకాపరి గుడిసెవలె అది నాయొద్దనుండి ఎత్తి కొని పోబడెను.**
**నేయువాడు తన పని చుట్టుకొనునట్లు నేను నా జీవము ముగించుచున్నాను**
**ఆయన నన్ను బద్దెనుండి కత్తిరించుచున్నాడు ఒక దినములోగా నీవు నన్ను సమాప్తిచేయుచున్నావు.**
**[13]ఉదయమగువరకు ఓర్చుకొంటిని**
**సింహము ఎముకలను విరచునట్లు నొప్పిచేత నా యెముకలన్నియు విరువబడెను**
**ఒక దినములోగానే నీవు నన్ను సమాప్తిచేయుదువు**
**[14]మంగలకత్తి పిట్టవలెను ఓదెకొరుకువలెను నేను కిచకిచ లాడితిని**

గువ్వవలె మూల్గితిని
ఉన్నతస్థలముతట్టు చూచి చూచి నాకన్నులు క్షీణించెను
నాకు శ్రమ కలిగెను; యెహోవా, నాకొరకు పూట బడి యుండుము.

**38:10-20** హిజ్కియా చేత వ్రాయబడిన కీర్తన ఇది. ఆయనకు జ్ఞాన సాహిత్యమును గురించి బాగా తెలుసు మరియు ఆయన కీర్తనల ప్రయోగాన్ని పెంపొందించు కొన్నాడు (చూ. దిన. 29:25-30). ఏది ఏమైనా, ఇది దీనికి సమాంతర వాక్యముగా ఉన్న 2 రాజులు 20:1-11 లో కనిపించలేదు.

**38:10**

| | |
|---|---|
| **NASB** | **"నా జీవిత మధ్యకాలమందు"** |
| **NKJV, TEV, REB** | **"నా జీవిత ప్రాతఃకాలమున"** |
| **NRSV** | **"నా దినముల మట్టమధ్యాహ్నములో"** |
| **LXX** | **"నా దినముల ఔన్నత్యము నందు"** |
| **Peshitta** | **"నా దినముల మధ్యకాలములో"** |

MT లో דמי (BDB 198, KB 226 II) అని ఉంది, దీని అర్థము "విరామము," "తాత్కాలికంగా ఆపడం", "విశ్రాంతి", లేక "నిశ్శబ్దము." కొంతమంది పండితులు దీనిని మధ్యాహ్న సమయంలో తీసికొనే విశ్రాంతిని సూచిస్తున్నది. KB 226 I ఇలాంటి రూపకమైన మూలపదము మరొకటి ఉందిని చెపుతున్నది, ఇది "సగము" (NIDOTTE, వా. 1, పే. 972) అనే అర్థాన్నిస్తున్నది. LXX దీనిని "నా ఔన్నత్య దినములు" అని తర్జుమా చేసింది, ఇది ఇలాంటి పాఠకాన్నే భావించింది.

▣ **"పాతాళ ద్వారము"** 5:14 లోని ప్రత్యేక అంశము: మరణించినవారు ఎక్కడ ఉన్నారు చూడుము.
**"మరణము యొక్క ద్వారము"** యోబు 38:17; కీర్త. 9:13; 107:18; మరియు మత్తయి 16:18 లలో ప్రస్తావించబడింది ("Sheol" ఇక్కడ "hades" గా పిలువబడింది. ఇది ఒక చెరశాల వలె మరణానికి ఒక సాదృశ్యముగా ఉంది.

▣ **"నా ఆయుశ్శేషము పోగొట్టుకొని యున్నాను"** ఒకని జీవితము యొక్క ఆయుష్షు దేవుని యొక్క అమోదానికి ఒక గుర్తువలె ఉంటుంది (అది., మోషే, చూ. ద్వితీ. 34:7; యెహోషువా, చూ. యెహో. 24:29). పిల్లలు లేకుండానే ఒకడు చనిపోవడం దేవుని యొక్క తీర్పును తెలియజేస్తున్నది (చూ. కీర్త. 55:23; 89:45,46-48; సామె. 10:27).

**38:11** ప్రాచీన హెబ్రీయులు మరణాన్ని ఒక దేవుని దగ్గరకు మళ్ళీ వెళ్లిపోవడం, సహవాసము చేయడంగా చూడలేదు కాని దీనిని ప్రాణము మరియు దేవుని జీవము వేరైపోవడంగా చూశారు. మరణాంతర జీవితంను గురించి పా.ని. లో చాలా కొద్దిగా ఉంది. ఈ విషయంలో క్రొ.ని. ఎక్కువ సమాచారము ఇచ్చినప్పటికీ కొంత ముసుగుతోనే ఉంది.

▣ **"యెహోవాను. . .యెహోవాను"** MT లో *Yah* (יה, చూ. యెషయా 12:2; 26:4) రెండుసార్లు ఉంది. బహుశా ఇది ఒక్క యెహోవాయే (יהוה) కావచ్చు. DSS లోని యెషయా చుట్టలలో ఒక *Yah* మాత్రమే ఉంది.

▣ **"మృతుల లోకనివాసినై"** ఈ తర్జుమా అనేక ఇంగ్లీషు తర్జుమాలలో కనిపిస్తుంది. MT లో "విరమణ" అనే పదము ఉంది (అది., "మృతుల దేశము," BDB 293 I, חדל); "లోకము" (BDB 317, חלד మార్పుచేసిన కొన్ని హెబ్రీ MSS మరియు అరామిక తర్గమ్స్ నుండి

వచ్చింది). USB యొక్క Hebrew Text Project ఇది ఉద్దేశపూర్వకమైన పదాల విన్యాసము (ఏ. 93), పాఠ్యభాత తారుమారు కాదని భావిస్తున్నది. ''లోకనివాసులు'' అనే వచనము కీర్త. 49:1 లో కూడా ఉంది.

**38:12** హిజ్కియా తన భూలోక జీవితము యొక్క ముగింపును చెప్పడానికి రెండు సాదృశ్యాలను ఉపయోగించాడు.

1. నా నివాసము పెరిగివేయబడెను (చూ. 2 కొరింథీ. 5:1; 2 పేతురు 1:13,14)
2. బద్దెనుండి కత్తిరించుచున్నాడు

MT, דור (BDB 189, KB 217) లోని మొదటి పదాన్ని ఎలా తర్జుమా చేయడం అనేది ఒక ప్రశ్నగా మారింది.

1. నివాసము, అనే నిర్మాణము ఇక్కడ మాత్రమే ఉంది (BDB 190, #4, KB 217 I), NASB, NRSV, NJB, JPSOA, REB
2. వంశము, ఆయుష్కాలము, ఇది మూలపదానికి సహజార్థము BDB 189, KB 217 II), LXX, Peshitta, NKJV, TEV

అలాగే ఇక్కడ క్రియను గురించిన ప్రశ్న కూడా ఉంది (גלה, BDB 162, KB 191). ఇది ఈ క్రింది అర్థాలను ఇవ్వగలదు

1. גלל నుండి ''చుట్టబడెను'', BDB 164 II, *Niphal* సంపూర్ణము, చూ. 34:4 (ఇక్కడ ఈ భావముతోనే ఉపయోగింపబడింది)
2. גלה నుండి ''తొలగించబడెను'', *Niphal* సంపూర్ణము, ఇక్కడ ఒక ప్రత్యేక అర్థముతో ఉంది, సహజంగా దీని అర్థము వీటిలో ఏదైనా కావచ్చు
    a. మూతలేకుండా, బయలుపరచుట
    b. వెళ్ళిపోవుటకు, పంపివేయబడుటకు

చాలా ఇంగ్లీషు తర్జుమారు MT ని అనుసరించి, #2 ఉపయోగించాయి, కాని #1 అయితే ఈ సందర్భానికి సరిగ్గా సిరిపోతుంది.

▣ **''ఒక దినములోగా నీవు నన్ను సమాప్తిచేయుచున్నావు''** ఇది ఒక పూర్తిచేయబడిన కార్యము యొక్క జాతియపద భాష (చూ. యోబు 4:20; Ps. 73:14).

**38:13**

**NASB** **''నా ప్రాణమును నేను తమాయించుకొంటిని''**

**NKJV** **''నేను సమ్మతించుకొంటిని''**

**NRSV, NJB** **''సహాయము కొరకు మొఱ్ఱపెట్టుకొంటిని''**

**TEV** **''నొప్పితో మొఱ్ఱపెట్టుకొంటిని''**

**REB** **''నొప్పితో చిత్రహింస పడ్డాను''**

MT లో ''నేను సముదాయించుకొంటిని'' (అది., నాప్రాణమును నెమ్మదిపరచుకొన్నాను''), שוה, BDB 1000, KB 1436, *Piel* సంపూర్ణము) అని ఉంది, కానీ అనేక అనువాదకులు שוע, BDB 1002, KB 1443 I ఒక మార్పును భావిస్తున్నారు, అంటే ''సహాయము కొరకు మొఱ్ఱపెట్టుకొనుట'', చూ. 58:9, ఇది దీనికి బాగా సరిపోతుంది.

▣ **''సింహము ఎముకలను విరచునట్లు. . .నా యెముకలన్నియు విరువబడెను''** హిజ్కియా మరణము సర్వశక్తిమంతుడైన యెహోవా కార్యము వలె చూడబడింది. పా.ని. ఏకదేవత్వము అన్ని కారణాలకు ఒకేదేవుడు అని సూచిస్తున్నది. పూర్వికులు రెండో అధమమైన వాటిని వేటినని గుర్తించలేదు.

హెబ్రీయులు దేవుని కార్యాలను చెప్పడానికి బలమైన సాదృశ్యాలు, ఇక్కడ ఒక సింహము, ఉపయోగించారు.

**38:14** 13వ. వచనము యెహోవా యొక్క బలమును తెలియజేసినట్లు, 14వ. వచనము హిజ్కియా యొక్క బలహీనతను తెలుపుతున్నది.

1. NASB, NJB, REB – ''కీచుకీచుమనువాడు''

NKJV – ''వదరుబోదు''

TEV – అరచి బొబ్బలుపెట్టువాడు''

ఈ క్రియ (BDB 861, KB 1050, *Pilpel* అసంపూర్ణము) కు అర్థము ''కిచకిచలాడుటకు'', ''మొదట చూచుటకు''. ఇక్కడ మరియు 10:14 లో ఇది పక్షులు కొరకు ఉపయోగింపబడింది, అయితే మిగిలిన స్థలాలలో ఇది అవిష్టుల కొరకు ఉపయోగింపబడింది (చూ. 8:19; 29:4).

2. **''మూలుగుట''** - BDB 211, KB 237, *Qal* అసంపూర్ణము, చూ. 16:7; 59:11; యెహె. 7:16; నెహె. 2:7. ఇది ప్రస్తుత పరిస్థితికి ఒక విచానాన్ని తెలియజేస్తున్నది.
3. ఉన్నతస్థలముతట్టు చూచి చూచి నాకన్నులు క్షీణించెను
   a. ''చూచిక్షీణించుచున్నది'' - BDB 195, KB 223, *Qal* సంపూర్ణము, కీర్త. 79:8 116:6; 142:6 (చూ. NIDOTTE, వా. 1, పే. 951)
   b. ''ఉన్నతస్థలము'' BDB 799, పరలోకానికి ఒక సాదృశ్యము కావచ్చు (చూ. 32:15; 57:15; 58:4)
4. ''హింసింపబడ్డ'' - BDB 799, ఈ నిర్మాణము ఇక్కడ మాత్రమే ఉపయోగించబడింది. 23:12వ. వచనములోని *Pual* క్రియాపద రూపానికి అర్థము ''నలిపివేయబడ్డ''. ఒకవేళ హిజ్కియా కీర్త. 103:6 లేక 146:7 వచనాలను గురించి ఆలోచిస్తున్నాడేమో.

▣ **''యెహోవా''** 16వ. వచనములో ఉన్నట్లు MT లో *adon* (BDB 10), 3,4,5,7,11,20 (రెండుసార్లు), 22 ఉన్నట్లు యెహోవా అని లేదు.

▣ **''నా కొరకు పూటబడి ఉండుము''** ఈ ప్రార్థనార్థకము (BDB 786, KB 876, *Qal* ప్రార్థనార్థకము) తన బలహీనతను ఆధారము చేసికొని ఉన్న హిజ్కియా విన్నపాన్ని తెలియజేస్తున్నది. క్రియకు అర్థము ఒక ప్రతిజ్ఞ (చూ. యోబు 17:3; Ps. 119:122). యెహోవాయే హిజ్కియా యొక్క ఆశ మరియు భరోసా!

**NASB (సవరించబడిన) వాక్యము: 38:15-20**

**15నేనేమందును?**
**ఆయన నాకు మాట ఇచ్చెను ఆయనే నెరవేర్చెను.**
**నాకు కలిగిన వ్యాకులమునుబట్టి నా సంవత్సరములన్నియు నేను మెల్లగా నడచు కొందును.**
**16ప్రభువా, వీటివలన మనుష్యులు జీవించుదురు**
**వీటివలననే నా ఆత్మ జీవించుచున్నది**
**నీవు నన్ను బాగుచేయుదువు**
**నన్ను జీవింపజేయుదువు**
**17మిక్కుటమైన ఆయాసము నాకు నెమ్మది కలు గుటకు కారణమాయెను**
**నీ ప్రేమచేత నా ప్రాణమును నాశనమను గోతి నుండి విడిపించితివి.**
**నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి.**
**18పాతాళమున నీకు స్తుతి కలుగదు**
**మృతి నీకు కృతజ్ఞతా స్తుతి చెల్లింపదు**
**సమాధిలోనికి దిగువారు నీ సత్యమును ఆశ్రయిం చరు.**
**19సజీవులు, సజీవులే గదా నిన్ను స్తుతించుదురు**

**ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించు చున్నాను.**

**తండ్రులు కుమారులకు నీ సత్యమును తెలియజేతురు**

**యెహోవా నన్ను రక్షించువాడు**

[20]**మన జీవితదినములన్నియు**

**యెహోవా మందిరములో తంతివాద్యములు వాయింతుము.**

**38:15-20** ఈ చరణం *Sheol* యొక్క పా.ని. సిద్ధాంతాన్ని బయలుపరచుతున్నది. మరణాంతర జీవితం ఏమంత ఆశాదాయకమైన స్థలము కాదు.

**38:15 "ఆయన నాకు మాట ఇచ్చెను ఆయనే నెరవేర్చెను"** ఇది ఇశ్రాయేలీయుల ఏకదేవత్వ దేవుని యొక్క సర్వశక్తిమంతాన్ని ప్రతిబింబిస్తున్నది. ఆయన మాట్లాడితే చాలు అది జరుగుతుంది (చూ. 55:11)!

**38:16** MT లో రెండవ వరుస కష్టమైనదిగా ఉంది. LXX దీనిని ''నా శ్వాసను నీవు పునరుజ్జీవింప చేశావు'' అని తర్జుమా చేసింది; JPSOA దీనిని ''నా ప్రాణ ఊపిరి పురుజ్జీవింపబడింది'' అని తర్జుమా చేసింది.

**38:17**

| | |
|---|---|
| **NASB** | **"నా ప్రాణమును కాపాడినవాడు"** |
| **NKJV** | **"నీవు ప్రేమతో నా ప్రాణమును విమోచించినావు"** |
| **NRSV** | **"నీవు ప్రాణాన్ని తిరిగి తెప్పించావు"** |
| **NJB** | **"నీవు నా జీవితాన్ని భద్రపరచావు"** |
| **REB, Peshitta** | **"నీవు నన్ను రక్షించినావు"** |

MT లో '''ప్రేమింపబడిన'' (חשק, BDB 365 I, KB 362, *Qal* సంపూర్ణము) అనే క్రియ ఉంది, అయితే ఈ వరుస పద్యకావ్యానికి ఇది సరిగా సరిపోలేదు, కాబట్టి కొంతమంది పండితులు దీనిని ''పట్టుకొని ఉండడము'' అనేట్లు భావిస్తున్నారు, חשך, BDB 362, చూ. యెషయా. 14:6; 54:2; 58:1.

▣ **"నీ వీపు వెనుకతట్టు నా పాపములన్నియు నీవు పారవేసితివి"** ఈ కీర్తన హిజ్కియా *Sheol* నుండి విడుదల చేయబడినప్పుడు తనకు కలిగిన ఉపశమనమును గురించిన కీర్తన. అయినా, యూదా మనస్తత్వములో విపత్తు ఎప్పుడూ పాపముతో జతచేయబడి ఉంటుంది. యెహోవా త్వరగా హిజ్కియా మరణించాలని అనుకొన్నాడో దానికి సంబంధిన విషయము మనకు తెలియదు. ఏదిఏమైనా, ఇది దేవుడు క్షమిస్తాడు, మరిచిపోతాడనడానికి ఇది ఒక అద్భుతమైన మాట. దయయుంచి కీర్తన 103:11-14; యెషయా 1:18; 43:2-5; 44:22; యిర్మీయా 31:34; మరియు మీకా 7:19 వాక్యాలను పోల్చి చూడండి.

దేవుడు క్షమించినచో ఆయన మరచిపోతాడు – అనేది చాలా ముఖ్యమైన సత్యము! చాలామంది విశ్వాసులు బైబిలు వాగ్దానాలను ఆధారము చేసికొని దేవుడు క్షమిస్తాడు అని నమ్ముతారు, కాని వారు దేవుని యొక్క మరచిపోవుటను గురించిన పూర్తి ఆనందానుభవమును పొందలేక పోతున్నారు!

**ప్రత్యేక అంశము: పా.ని. లోని క్షమాపణ** (SPECIAL TOPIC: FORGIVENESS IN THE OT)

**ప్రత్యేక అంశము: పా.ని. లోని క్షమాపణ**

మానవుని పాపము మరియు తిరుగుబాటును క్షమించడానికి దేవుని క్షమాపణ కొరకు ఉపయోగింపబడిన హెబ్రీ పదాలు మరియు

జాతీయాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

1. ''క్షమాపణ'', ''మన్నింపు'', סלח - BDB 699, KB 757, అది., నిర్గ. 34:9; లేవీ. 4:20, 26, 31, 35; 5:10, 13, 16, 18; 6:7; 19:22; న్యాయా. 14:20; 15:25-28; 30:5,8,12; 1 రాజులు 8:30, 34, 36, 39, 50; కీర్త. 25:11; 103:3; యెషయా 55:7; దాని. 9:19; ఆమోసు 7:2 (ఈ పదము ఎప్పుడూ దేవుని కొరకు మాత్రమే ఉపయోగింపబడింది, మానవుల కొరకు కాదు)
2. ''తుడిచివేయుట,'' ''కడిగివేయుట,'' נשא (అనేక అర్థాలతో ఉండి సహజంగా వాడుకలో ఉన్న పదము) - BDB 669, KB 724, అది., నిర్గ. 23:21; 32:32; 34:7; సంఖ్యా. 14:18; యెహోషువా 24:19; కీర్త. 25:18; 32:1,5; 85:2; 99:8; మీకా 7:18
3. ''కప్పుట,'' ''ప్రాయశ్చిత్తము,'' כפר - BDB 497, KB 493, అది., లేవీకాండములో చాలాసార్లు వచ్చిన పదము; కీర్త. 65:3; 78:38; 79:9; యెషయా 6:7; 22:14; యిర్మీయా 18:23; యెహె. 16:63; దాని. 9:24
4. ''తుడిచేపారవేయుట,'' ''కడిగిపారేయుట,'' מחה - BDB 562, KB 567, అది., నెహెమ్యా 4:5; కీర్త. 51:1,9; యెషయా 43:25; 44:22; యిర్మీయా 18:23
5. ''స్వస్థపరచుట,'' רפא - BDB 950, KB 1272, అది., 2 దిన. 7:14; కీర్త. 41:4; 103:3; యెషయా 6:10; 57:18; యిర్మీయా 3:22; 17:14; 30:17; హోషేయా 5:13; 14:4
6. ''చూడకుండి వెళ్ళిపోవుట,'' עבר - BDB 372, KB 369, అది., లేవీ. 16:30; కీర్త. 51:7; సామె. 20:9; యెహె. 24:13; 36:25
7. ''కడుగుట,'' כבס – BDB 460, KB 459, అది., కీర్త. 51:2,7; యిర్మీయా. 2:22; 4:14
8. ''శుభ్రముచేయుట,'' טהר – BDB 372, KB 369, అది., లేవీ. 16:30; కీర్త. 51:7; Pro. 20:9; యెహె. 24:13; 36:25
9. ''వెనుకకు నెట్టివేయుట,'' שלך – BDB 1020, KB 1527, అది., యెషయా. 38:17; మీకా 7:19
10. ''కల్మషాన్ని తొలిగించడం,'' חטא – BDB 306, KB 305, అది., కీర్త. 51:7 (ఈ దేవుని శుభ్రత అనే ఈ శబ్దార్థము ఒక సహజమైన క్రియ, ఇక్కడమాత్రమే కనిపిస్తుంది)
11. ''నీ ముఖమును దాచుకొనుట,'' סתר – BDB 711, KB 771, అది., కీర్త. 51:9
12. ''జ్ఞాపకము'' (వ్యతిరేకము), זכר – BDB 269, KB 269, అది., యెషయా. 43:25
13. ''త్రొక్కివేయుట'' (అ.అర్థము ''స్వాధీనపరచుకొనుట''), כבש – BDB 461, KB 460, అది., మీకా 7:19

Copyright © 2014 Bible Lessons International

**38:20 ''యెహోవా నన్ను రక్షించువాడు''** 33:2 లోని ప్రత్యేక అంశము చూడుము

''రక్షణ'' అనేది ఇక్కడ మరణమునుండి విడుదల అనే భౌతికానికి చెప్పబడి ఉంది, దాని వలన దేవాలయములో ఆరాధనలో పాలుపంచుకొనే నిమిత్తమాగా ఇది ఉంది, చూ. 22వ. 22; 2 రాజులు 20:5, ఇది కీర్త. 23:6 లాగే ఉంది.

## NASB (సవరించబడిన) వాక్యము: 38:21-22

**[21]మరియు యెషయా అంజూరపుపండ్ల ముద్ద తీసికొని ఆ పుండుకు కట్టవలెను, అప్పుడు అతడు బాగుపడునని చెప్పెను. [22]మరియు హిజ్కియానేను యెహోవా మందిరమునకు పోయెదననుటకు గురుతేమని యడిగి యుండెను.**

**38:21-22** ఈ వచనాలు యెషయా యొక్క DSS లో లేవు కాని అవి LXX లో ఉన్నాయి. వాటి నిర్మాణము ముందుగా 2 రాజులు 20:7 వృత్తాంతాలలో కనుగొనబడ్డాయి. NJB వాటిని దాని తర్జుమాలలో 6వ. వచనము తరువాత ఉంచింది.

**38:21 ''యెషయా అంజూరపుపండ్ల ముద్ద తీసికొని ఆ పుండుకు కట్టవలెను''** ఇతర ప్రాచీన ఇశ్రాయేలీయుల నమోదుల నుండి అంజూరపు పండ్లు మందువలె ఉపయోగించేవారని మనము తెలుసుకొన్నాము (అలాగే Ugarit లో కూడా). ఇక్కడ మనకు హిజ్కియా యొక్క అసలైన

జబ్బు ఏమిటో తెలిసింది (అది., ఒక గడ్డ). ఇది ఒకవేళ కాన్సరుకు సంబంధించినదో లేక దుర్భలమైన స్థలములోని గడ్డ ఏమో మనకు తెలియదు.

గమనించండి, స్వస్థపరచువాడు యెహోవాయే, అయితే ఆస్థాన వైద్యులు మందు రాస్తున్నారు (అది., అంజూరపు పండ్లు). మళ్ళీ పూర్వికులు దైవకారణానికి మరియు ప్రకృతి కారణాలకు మధ్య తేడాని గమనించలేక పోయారు. అన్ని కారణాలు యెహోవాకు చెందినవే. ఆయనే చివరికి ఈ లోకంలో, తన నిబంధన ప్రజలు మరియు వ్యక్తుల విషయంలో జోక్యంచేసికొనేవాడు!

ఈ వచనానికి మూడు జస్సీవులు ఉన్నాయి.

1. వారు తీసికొనవలెను - BDB 669, KB 724, *Qal* అసంపూర్ణము ఒక జస్సీవు భావముతో ఉపయోగింపబడింది
2. వారు దానిని కట్టవలెను (అ. అర్థము, పూయవలెను) - BDB 598, KB 634, *Qal* అసంపూర్ణము, ఒక జస్సీవు భావంతో ఉపయోగింపబడింది.
3. ఆయన బాగుపడవలెను - BDB 310, KB 309, *Qal* జస్సీవు

# యెషయా 39

## ఆధునిక తర్జుమాలలో పేరాగ్రాఫ్ల విభజనలు

| NASB | NKJV | NRSV | TEV | NJB |
|---|---|---|---|---|
| హిజ్కియా తన సమస్త వస్తువులను చూపించుట | బబులోనీయుల రాబభారులు | మెరోదక్బలదాను యొక్క రాయభారము | బబులోను నుండి వార్తావహులు | బబులోనీయుల రాయభారము |
| 39:1-4 | 39:1-2<br>39:3-8 | 39:1-4 | 39:1-3a | 39:1-2<br>39:3-4 |
| | | | 39:3b<br>39:4 | |
| 39:5-8 | | 39:5-8 | 39:5-7<br>39:8 | 39:5-8 |

## చదివే చక్రం మూడు (పరిచయభాగములోని పే. xvi చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు (చదివే ఆవృతి #3, పే. xvi). నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్,
4. మొదలుగున్నవి.

### సందర్భానుచిత అంతృష్టి

ఈ రాయభారుల ఎప్పుడు వచ్చారు అనే సంభావిత కాలాల తర్కణకు Gleason Archer, *Encyclopedia of Bible Difficulties* (ఎన్సైక్లోపీడియా ఆఫ్ బైబిల్ డిఫికల్టీస్) 212-213 పేజీలు చూడుము.

### పదము మరియు పదబంధాల అధ్యయనం

**NASB (సవరించబడిన) వాక్యము: 39:1-4**

[1]ఆ కాలమందు బబులోనురాజును బలదాను కుమా రుడునైన మెరోదక్బలదాను హిజ్కియా రోగియై బాగు పడిన సంగతి విని పత్రికలను కానుకను అతని యొద్దకు పంపగా [2]హిజ్కియా దూతలు వచ్చిన మాట విని వారిని లోపలికి రప్పించి, తన యింటనేమి రాజ్యమందేమి కలిగిన సమస్తవస్తువులలో దేనిని మరుగు చేయక తన పదార్థములు గల కొట్టును వెండి బంగారములను గంధవర్గములను పరిమళ తైలమును ఆయుధశాలలను తన పదార్థములలో నున్న సమస్తమును వారికి చూపించెను. [3]పిమ్మట ప్రవక్తయైన యెషయా రాజైన హిజ్కియాయొద్దకు వచ్చిఆ మను ష్యులు ఏమనిరి? నీయొద్దకు ఎక్కడనుండి వచ్చిరి? అని యడుగగా హిజ్కియాబబులోనను దూరదేశమునుండి వారు వచ్చియున్నారని చెప్పెను. [4]నీ యింట వారేమేమి చూచిరని అతడడుగగా హిజ్కియానా పదార్థములలో దేనిని మరుగుచేయక నా యింటనున్న సమస్తమును నేను వారికి చూపించియున్నాననెను

**39:1 "మెరోదక్బలదాను"** ఈయన దక్షిణ బబులోనును ఆధీనంలో ఉంచుకొనిన బిట్-యాకిన్ యొక్క రాజు (క్రీ. పూ. 721-710, 703-702) మరియు రెండుసార్లు ఈయన రెండుసార్లు అష్షూరు మీద తిరుగుబాటు చేశాడు. 38వ. అద్యాయంలో ఉన్న సందర్భానుచిత అంతర్దృష్టి చూడుము.

▣ **"బబులోను రాజు. . .పత్రికలను పంపగా"** స్పష్టంగా ఈ బబులోనీయుల రాజు అష్షూరుకు విరోధంగా పొత్తుకొరకు చూస్తున్నాడు, అయితే దురదృష్టవశాత్తు హిజ్కియా యొక్క అహంకారము ఈయన చేత తన సంపద మరియు సామగ్రియంతా ఈ బబులోను రాయభారులకు బయలుపరచేటట్లు అవివేమైన పని చేయపించింది. బహుశా ఈయన ఒక క్రొత్త రాజకీయ పొత్తుకొరకు చూస్తూ ఉండచ్చు.

**39:2**

| | |
|---|---|
| **NASB, NKJV** | **"సంతోషపడి"** |
| **NRSV, TEV, REB** | **"ఆహ్వానించి"** |
| **NJB** | **"ఆనందించి"** |
| **LXX** | **"ఉత్సాహము నొంది"** |

MT లో ''ఉత్సహించి'' (BDB 970, KB 1333, *Qal* అసంపూర్ణము) అని ఉంది, ఇది సహజగా ఒక అహంకార భావముతో ఉపయోగింపబడుతుంది (చూ. యోబు 31:29; కీర్త. 35:15,19,24; 38:16; సామె. 24:17; యెహె. 25:6; మీకా 7:8).

▣ **"తన యింటనేమి రాజ్యమందేమి కలిగిన సమస్తవస్తువులలో దేనిని మరుగు చేయక . . .ఆయుధశాలలను తన పదార్థములలో నున్న సమస్తమును వారికి చూపించెను"** క్రియ ''చూపించెను'' (BDB 906, KB 1157) అనేది ఒక *Hiphil* సంపూర్ణముగా ఉంది. రాజు నిజంగా తన గొప్పతనానంతా చూపించాలను కొన్నాడు. ఆయన దగ్గరుండి మరీ పౌర మరియు పరిశుద్ధ స్థలాలన్నిటికి వారిని తీసికొనిపోయాడు (చూ. 4వ. వచనము).

**39:3-4** యెషయా సమాచారం కొరకు ఎదురుచూస్తున్నాడా? నేనైతే ఇది రాజుకు ఒక కుదుపు ఇవ్వడానికి వేసిన అలంకారిక ప్రశ్నయై ఉంటుందని భావిస్తున్నాను!

### NASB (సవరించబడిన) వాక్యము: 39:5-8

[5]అంతట యెషయా హిజ్కియాతో నిట్లనెనుయెహోవా సెలవిచ్చు మాట వినుము [6]రాబోవు దినములలో ఏమియు మిగులకుండ నీ యింటనున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమ కూర్చి దాచిపెట్టినది అంతయును బబులోను పట్టణమునకు ఎత్తికొని పోవుదురని సైన్యముల కధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. [7]మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్రసంతును బబులోను రాజు నగరునందు నపుంసకులగా చేయుటకై వారు తీసికొనిపోవుదురు. [8]అందుకు హిజ్కియా నీవు తెలియజేసిన యెహోవాఆజ్ఞ చొప్పున జరుగుట మేలే; నా

**దినములలో సమాధాన సత్యములు కలుగునుగాక అని యెషయాతో అనెను.**

**39:5** ఇది ఒక దైవ సందేశానికి ఒక సాహిత్య గుర్తు (''వినుము,'' BDB 1033, KB 1570, *Qal* ప్రార్థనార్థకము), స్పష్టంగా హిజ్కియా యొక్క తొందరపాటు కార్యానికి సంబంధించినదిగా ఉంది.

**39:6** ఈ వచనము నెబుకద్నెజరు II పరిపాలనలో రాబోతున్న బబులోనీయుల దేశ బహిష్కరణ యొక్క ప్రవచనముగా ఉంది (అది., క్రీ. పూ. 605, 597, 586, 582). చూడడానికి బైబిలుకు సంబంధించిన ప్రధాన అంశము కేవలం (1) హిజ్కియా యొక్క అహంకారము మాత్రమే కాక; (2) తన కుమారుడు, మనేష్షే యొక్క విగ్రహారాధన; మరియు (3) ప్రజల యొక్క నిరంతరము సాగుతున్న అవిశ్వాసము మరియు విగ్రహారాధనగా కూడా ఉంది. మళ్ళీ హిజ్కియా ఇంతకు మునుపు ఐగుప్తుతో వలె, ఒక రాజకీయ పొత్తు మీద ఆధారపడడం అనేది ఒక నిజమైన సమస్యగా ఉంది. 38వ. అధ్యాయంలో ఆయన ప్రార్థనకు ఇవ్వబడిన సమాధానం ఇలాంటి కార్యాన్ని బట్టి సిగ్గుపడేట్లు చేస్తున్నది అనుకోవడానికి వీలుంది.

**39:7** ఈ వచనము ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది, ఇది నిజమైన ప్రవచనము అని కాదు కాని యెషయా ఎప్పుడూ యెరూషలేము మరియు దావీదు వంశము ఎప్పటికి నాశనము చేయబడదనే ఆయన నమ్మకమును బట్టి (చూ. 2 సమూయేలు 7).

అలాగే హిజ్కియా దగ్గరకు వచ్చిన బబులోను రాయబారులు, నాలుగు బహిష్కరణలకు కారణమైన బబులోను కాదు, గుర్తించండి. ఈ కింది వాటికి సంబంధించి యెషయా యొక్క పద్యకావ్యము మరీ గజిబిజిగా ఉంది

1. అష్షూరు
2. బబులోను
3. క్రొత్త బబులోను
4. అంత్యకాల సంఘటనలు

▣ **''వారు తీసికొనిపోవుదురు''** ఇది రాజైన యెహోయాకీనుకు జరిగింది (చూ. 2 రాజులు 24:15).

▣ **''అధికారులు''** ఈ పదము (BDB 710) యొక్క అసలు అర్థము ''నపుంసకులు,'' అయితే ఇది పోను పోను అస్థాన న్యాయస్థాన అధికారులను సూచించడానికి ఉపయోగింపబడింది (చూ. పోతీఫరు వివాహము చేసికొన్నాడు, ఆది. 39:1). ఈ సందర్భములో ఈ పదము వీటిని సూచిస్తున్నది

1. బబులోను అధికారానికి ఒక చిహ్నము
2. ఒక రాష్ట్రానికి సంరక్షకుడు

**39:8 ''నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే''** ఇది ఒక విపరీతమైన వాజ్మాలము. ఇది తన గర్వము యెహోవా యొక్క తీర్పుకు కారణమైనదని హిజ్కియా తెలిసికొని ఉండచ్చు అని కాని, ఇలా అయితే మంచిదే, లేక 8b వచనము వలె, ఇది బహుశా తన జీవితకాలంలో తీర్పు జరగలేదని ఆనంపడతున్నట్లు అర్థానైనా ఇవ్వచ్చు. కొంతమంది రాజు సంతోషానికి తనకు ఒక కుమారుడు జన్మించ బోతాడనే కారణముని భావిస్తున్నారు.

## తర్కించుకొనుటకు ఇవ్వబడిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యయన మార్గదర్శిక వాఖ్యానము అంటే నీ సొంత బైబిలు విశ్లేషణకు నీవే బాధ్యత వహించవలసి ఉందని దీని ఉద్దేశము. మనలో ప్రతి ఒక్కరము మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వాఖ్యానములో నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. దీనిని ఒక వ్యాఖ్యాతకు విడిచిపెట్టకూడదు.

తర్కణ కొరకు ఇవ్వబడిన ఈ ప్రశ్నలు ఈ గ్రంధములోని ప్రధాన అంశాలను నీవు ఆలోచించుటకు సహాయపడాలని ఇవ్వబడ్డాయి. వీటి ఉద్దేశము నీ ఆలోచనలను ఉద్రేకపరచాలనే కానీ ఇవే సరైనవని చెప్పడానికి కాదు.

1. యెషయా 36 మరియు 37 లోని అష్షూరీయ అధికారి యొక్క చుట్టూ తిరుగుతున్న సందేశానికి ఈ నమ్మకము అనే అంశము ఎలా సంబంధించి ఉంది?
2. హిజ్కియా అష్షూరుకు పన్ను కట్టాడా మరియు ఐగుప్తుతో ఆయన ఒక మిలటరీ పొత్తు కలిగి ఉండినాడా?
3. ఎందుకని యెషయా 37:20 ప్రాముఖ్యమైనది?
4. దేవుడు ఎందుకు హిజ్కియాకు రెండు సూచనలు పంపాడు?
5. బబులోనీయ అధికారులకు తన ఖజానంతటిని చూపించనందుకు ఎందుకు హిజ్కియా అంత తీవ్రంగా శిక్షించబడ్డాడు?

## అనుబంధము ఒకటి

# హెబ్రీ పద్యకావ్యానికి పరిచయము

I. పరిచయము

A. పాతనిబంధనలో 1/3 వ వంతు ఈ సాహిత్యమే ఉంటుంది. ప్రాముఖ్యముగా ''ప్రవచనాలు'' (అన్నీ అయితే హగ్గయి మరియు మలాకీలు పద్యాలను కలిగి ఉంటాయి) మరియు ''రచనలు'' బాగాలు సహజముగా హీబ్రూ వాక్యాలు కలిగి ఉంటాయి.

B. ఇంగ్లీషు పద్యకావ్యానికి ఇది భిన్నముగా ఉంటుంది. ఇంగ్లీషు పద్యాలు గ్రీకు మరియు లాటిన్ నుండి పెంపొందాయి, ఇవి ప్రధానంగా శబ్ద ఆధారితాలు. హీబ్రూ పద్యకావ్యాలు ఎక్కువ కనానీయుల పద్యకావ్యాలతో పోలిక కలిగి ఉంటాయి. తూర్పు సమీప ప్రాంతాలలో ఉచ్చారణ వరుసలు లేక ప్రాసలు ఉండవు (అయితే తాళము ఉంటుంది).

C. యుగారితులో పురావస్తు శాస్త్రముచే కనుగొనబడిన ఉత్తర ఇశ్రాయేలు (Ras Shamra) పా.ని. పద్యకావ్యాన్ని అర్థము చేసికొనుటకు చాలా సహాయము చేసింది. క్రీ.పూ. 15వ. శతాబ్దములో నుండి ఉన్న ఈ పద్యకావ్యముకు బైబిలు పద్యకావ్యమునకు స్పష్టమైన సాహిత్య సంబంధము కలిగి ఉంది.

II. పద్యకావ్యము యొక్క సహజలక్షణాలు

A. ఇది సంఘటితము

B. ఇది సత్యాన్ని, భావాలను లేక అనుభవాలను ఊహారూపంలో వివరిస్తుంది

C. ఇది ప్రాథమికంగా వ్రాయబడింది, చెప్పబడింది కాదు. ఇది ఉన్నతముగా నిర్మించబడింది. దీని నిర్మాణము క్రింది విధంగా తెలియపరచబడింది.

1. సమతౌల్యము కలిగిన వరుసలు (సంవాదిత్వము)
2. పదవిన్యాసము
3. శబ్దవిన్యాసము

III. నిర్మాణము (R. K. Harrison, Introduction To The Old Testament [ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్], 965-975 పేజీలు)

A. Bishop Robert Lowth తన పుస్తకము, *Lectures on the Sacred Poetry of the Hebrew* (లెక్చర్స్ ఆన్ ది సేక్రెడ్ పొయెట్రీ ఆఫ్ ది హీబ్రూస్) (1753) లో ఆలోచనలను సమతౌల్య వరుసలలో ఉంచిన మొదటి బైబిలు పద్యకావ్యము వ్రాసాడు. అనేక ఆధునికి ఇంగ్లీషు తర్జుమాలు చూపించడానికి వరుస పద్యకావ్యాలను రూపనిరూపణ చేశాయి.

1. పర్యాయపదాలు – వివిధ రకాల పదాలను ప్రయోగించి ఒకే భావాన్ని తెలియజేసిన వరుసలు
   a. కీర్తనలు 3:1; 49:1; 83:14; 103:13
   b. సామెతలు 19:5; 20:1
   c. యెషయా 1:3,10
   d. ఆమోసు 5:24; 8:10

2. విరుద్ధమైనవి – వ్యత్యాసము లేక సానుకూల లేక ప్రతికూల ధోఱణుల ద్వారా వ్యతిరేక భావాలను తెలియజేసే వరుసలు:
    a. కీర్తనలు 1:6; 90:6
    b. సామెతలు 1:29; 10:1,12; 15:1; 19:4
3. సంయోగిత – తదుపరి రబోయే వరుసలు భావాన్ని పెంపొందిస్తాయి – కీర్త. 1:1-2; 19:7-9; 29:1-2
4. చియాస్మిక్ – సందేశాన్ని అవరోహణ మరియు ఆరోహణ క్రమంలో తెలియజేస్తున్న పద్యకావ్య రూపకల్పన. ముఖ్య విషయము రూపకల్పన మధ్యలో ఉంటుంది.

B. A. Briggs in his book, *General Introduction to the Study of Holy Scripture* (జనరల్ ఇంట్రొడక్షన్ టు ది స్టడీ ఆఫ్ హోలీ స్క్రిప్చర్) (1899) హీబ్రూ పద్యకావ్యము పరిశీలలో మరొక స్థాయికి వెళ్ళింది:
1. చిహ్నమైన – ఒక ప్రకరణము అక్షరాక్షరము, రెండవది సాదృశ్యము, కీర్త. 42:1; 103:3.
2. విశేషదశ లేక మెట్ల-లాగా-వాక్యాలు ఆరోహణ తీరులో చెప్పబడ్డాయి, కీర్త. 19:7-14; 29:1-2; 103:20-22.
3. అంతర్ముఖమైన – వరుస వాక్యాలు, సహజముగా కనీసము నాలుగు, 1 కి 4 మరియు 2 కి 3లతో అంతర్మిణాల ద్వారా సంబంధము కలిగి ఉంటాయి, కీర్త. 30:8-10a

C. G. B. Gray తన పుస్తకము, *The Forms of Hebrew Poetry* (ది ఫార్మ్స్ ఆఫ్ హీబ్రూ పొయిట్రీ) (1915) సమతౌల్య వాక్యాల విధానము క్రింది వాటి ద్వారా మరింది పెంపొందించింది.
1. పూర్తి సమతౌల్యత – మొదటి వరుసలో వచ్చిన ప్రతి పదము రెండవ వరుసలో ఒక పదము ద్వారా మళ్ళీ లేక సమతౌల్యముగా చెప్పబడడము – కీర్త. 83:14 మరియు యెషయా 1:3
2. వాక్యము ఒకే పొడవు లేనప్పడు అసంపూర్తి సమతౌల్యత, కీర్త. 59:16; 75:6

D. ఈ రోజులలో హీబ్రూ సాహిత్య నిర్మాణ విధానమునకు గుర్తింపు అధికమవుతూ ఉంది, దీనిని చియాజమ్ అంటారు. ఇది ఇసుకగడియార ఆకృతిలో రూపొందించబడిన బేసిసంఖ్యను తెలియజేస్తుంది, ఇక్కడ మధ్య వరుస విశేషించి చెప్పబడుతుంది.

E. సహజముగా శబ్ద నమూనా రకాలు ఉంటాయి, అయితే తూర్పు పద్యకావ్యములో ఇవి ఎక్కువగా కనిపించవు
1. అక్షరమాల పైన విన్యాసాలు (బంధకావ్యము, చూ. కీర్తనలు 9; 34; 37; 119; సామె. 31:10 సగము; విలాపవాక్యాలు 1-4)
2. హల్లుల మీద విన్యాసము (అనుప్రాస, చూ. కీర్త. 6:8; 27:7; 122:6; యెషయా 1:18-26)
3. అచ్చుల మీద విన్యాసము (స్వారవృత్తి, చూ. ఆ.కా. 49:17; నిర్గ. 14:14; యెహెజ్కేలు 27:27)
4. విభిన్న అర్థాలతో ఒక రకమైన శబ్దాలనిచ్చే పదాలను తిరిగి ప్రయోగించుట మీద విన్యాసము (వాక్యశ్లేష)
5. ఉచ్చరించినప్పుడు వాటికివ్వబడిన పేరుకు తక్కట్టు వినిపించే పదాల మీద విన్యాసము (శ్లేషార్థక శబ్దము)
6. ప్రత్యేక ప్రారంభము మరియు ముగింపు (సంఘటితము)

F. పాతనిబంధనలో అనేక రకాల పద్యకావ్యాలు ఉన్నాయి. కొన్ని అంశ సంబంధితాలు, కొన్ని నిర్మాణ సంబంధతాలు:
1. సమర్పణ గీతాలు – సంఖ్యా. 21:17-18

2. పనికి సంబంధించిన గీతాలు – (న్యాయా. 9:27లో సూచించబడింది కానీ వ్రాయబడలేదు); యెషయా 16:10; యిర్మీయా 25:30; 48:33
3. వీరగాథలు – సంఖ్యా. 21:27-30; యెషయా 23:16
4. తాగుడు పాటలు – వ్యతిరేకార్థక, యెషయా 5:11-13; ఆమోసు 6:4-7 మరియు సానుకూలార్థక, యెషయా 22:13
5. ప్రేమ పద్యాలు – పరమగీతాలు, వివాహ రహస్యాలు – న్యాయా. 14:10-18, వివాహ గీతాలు – కీర్తనలు 45
6. విలాపాలు/విషాదగీతికలు - (2 సమూ. 1:17; మరియు 2 దిన. 35:25; 2 సమూ. 3:33; కీర్త. 27:28; యిర్మీయా 9:17-22; విలాపవాక్యాలు; యెహెజ్కేలు 19:1-14; 26:17-18; నెహెమ్యా 3:15-19 లలో సూచించబడింది, వ్రాయబడలేదు)
7. యుద్ధగీతాలు – ఆ.కా. 4:23-24; నిర్గ. 15:1-18,20; సంఖ్యా 10:35-36; 21:14-15; యెహోషువా 10:13; న్యాయా. 5:1-31; 11:34; 1 సమూ. 18:6; 2 సమూ. 1:18; యెషయా 47:1-15; 37:21
8. నాయకుల ప్రత్యేక ఆశీర్వాదాలు లేక దీవెనలు – ఆదికాండము 49; సంఖ్యా. 6:24-26; ద్వితీయోపదేశకాండము 32; 2 సమూ. 23:1-7
9. దివ్యజ్ఞాన పాఠ్యాలు – బిలాము, సంఖ్యా. 24:3-9
10. పవిత్ర పద్యాలు – కీర్తనలు
11. బంధకావ్య పద్యాలు – కీర్తనలు 9; 34; 37; 119; సామె. 31:10 సగము మరియు విలాపవాక్యాలు 1-4
12. శాపాలు – సంఖ్యా. 21:22-30
13. ఎత్తిపొడుపు పద్యాలు – యెషయా 14:1-22; 47:1-15; యెహెజ్కేలు 28:1-23
14. యుద్ధపద్యాల గ్రంధము (Jashar) – సంఖ్యా. 21:14-15; యెహోషువా 10:12-13; 2 సమూ. 1:18

IV. హీబ్రూ పద్యకావ్యాన్ని విశ్లేషించడానికి మార్గదర్శకాలు

A. చరణము లేక శ్లోకము యొక్క కేంద్ర సత్యము కొరకు చూడుము (గద్యభాగములో ఇది ఒక పేరాగ్రాఫ్ లాంటిది). పద్యాలను చరణాలగా మొదట గుర్తించింది RSV. ఇది మొదటి ఆధునికి తర్జుమా. అంతర్దృష్టి తోడ్పాటుకు ఆధునిక తర్జుమాలను పోల్చిచూడండి.

B. అలంకారికి భాషను గుర్తించి, గద్యములో దీనిని తెలియజేయండి. ఈ రకమైన సాహిత్యము చాలా వరకు సంఘటితము, ఎక్కువ భాగము పాఠకుని పూరింపుకు వదిలివేయబడ్డాయని గుర్తించుకోండి.

C. నిడివైన అంశ-ఆధారిత పద్యాలను వాటి సహిత్య సందర్భాలతో (తరచూ మొత్తము గ్రంధము) మరియు చారిత్రాత్మక పరిస్థితులతో సంబంధింపజేయడానికి మరచిపోకండి.

D. న్యాయాధిపతులు 4 మరియు 5 అధ్యాయాలు పద్యకావ్యము ఎలా చరిత్రను తెలియజేస్తున్నదో తెలుసుకొనుటకు చాలా సహాయపడుతాయి. ఒక సంఘటనను గురించి న్యాయాధిపతులు 4వ. అధ్యాయం గద్యభాగముగాను 5వ. అధ్యాయం పద్యకావ్యముగాను ఉంది (అలాగే నిర్గమకాండము 14 & 15 పోల్చిచూడుము).

E. అంతర్లీనమైన సంవాదిత్వము యొక్క రకాన్ని, అవి పర్యాయపదాలైనా, విరుద్ధమైనవైనా లేక సంధితమైనవైనా గుర్తించడానికి ప్రయత్నించండి. ఇది చాలా ముఖ్యము.

